ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర - సంస్కృతి II

# తొలి చారిత్రక ఆంధ్రప్రదేశ్

◆ క్రీపూ.500 నుంచి క్రీ.శ. 624 దాకా ◆













సంపాదకుడు :
ఐ.కె. శర్మ

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సహకారంతో
ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్

### ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర - సంస్కృతి II

# తొలి చారిత్రక ఆంధ్రప్రదేశ్

◆ క్రీ.పూ.500 నుండి క్రీ.శ.624 దాకా ◆

చరిత్రకారులకు, చరిత్ర విద్యార్థులకు అత్యంత ప్రయోజనకరమైన గ్రంథం.


ప్రధాన సంపాదకులు : ఆచార్య వకుళాభరణం రామకృష్ణ

కార్యనిర్వాహణ సంపాదకులు : ఆచార్య కె.ఎస్. కామేశ్వర రావు

సమన్వయ కార్యనిర్వాహక సంపాదకులు : ఆచార్య ఎ. సత్యనారాయణ

సంపాదక వర్గం :

ఐ.కె.శర్మ, సంపాదకుడు

ఆచార్య సి. సోమసుందర రావు

ఆచార్య బి. రాజేంద్ర ప్రసాద్

ఆచార్య డి. భాస్కరమూర్తి

శ్రీ ఎమ్. సోమశేఖర రావు

తెలుగు సేత : ఆర్వియార్



పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సహకారంతో

ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్

Comprehensive History and Culture of Andhra Pradesh. Vol.II

***Early Historic Andhra Pradesh 500 B.C. - A.D. 624***

*Editor :* ***I.K. Sharma,*** *Translator -* ***R. Venkateswara Rao***

ప్రతులు : 1000

ప్రథమ ముద్రణ : జూలై, 2008

954-84

© **2008 - పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం & ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్.**

ముఖపత్రంపై చిత్రాలు : అమరావతి స్థూపం, డ్రమ్‌స్లాబ్, అమరావతి స్థూపం నమూనా, అమరావతి సైట్ మ్యూజియం, నుంచున్న బుద్ధ, నాగార్జున కొండ, టైబీరియస్ రోమన్ నాణేలు, గణేశ, కపోతేశ్వర దేవాలయం, చేజెర్ల, ముఖలింగం - ఆంధ్రప్రదేశ్ స్టేట్ గవర్నమెంట్ మ్యూజియం.

**వెల : రూ.195**

91,903

C 18196

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ : **విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్**
అబిడ్స్, హైదరాబాద్- 500 001.
ఫోన్స్: 24744580/24735905

ప్రతులకు : **పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,**
**హైదరాబాదు - 500 001.**

**విశాలాంధ్ర బుక్ హౌస్**
అబిడ్స్ & సుల్తాన్ బజార్ - హైదరాబాద్, విజయవాడ,
విశాఖపట్నం, హన్మకొండ, అనంతపురం,
గుంటూరు, తిరుపతి, కాకినాడ, కరీంనగర్, ఒంగోలు.
E-mail : visalaandhra ph@yahoo.com
www. visalaandhraph.com

**హెచ్చరిక:** ఈ పుస్తకంలో ఏ భాగాన్ని కూడా పూర్తిగా గానీ, కొంతగానీ ప్రచురణ కర్త & కాపీరైట్ హోల్డరు నుండి ముందుగా రాతమూలకంగా అనుమతి పొందకుండా ఏ రూపంగా వాడుకున్నా, కాపీరైట్ చటరీత్యా నేరం.

ముద్రణ : శ్రీ కళాంజలి గ్రాఫిక్స్, హైదరాబాద్.

# అంకితం

కొమర్రాజు వేంకట లక్ష్మణరావు

చిలుకూరు వీరభద్రరావు

మల్లంపల్లి సోమశేఖర శర్మ

గులాం యాజ్దాని

ఆంధ్ర ప్రదేశ్ ప్రాచీన చరిత్రకు

చేసిన అపూర్వ సేవలకు...

# ఆంధ్రప్రదేశ్ సమగ్రచరిత్ర - సంస్కృతి
# సలహామండలి సభ్యులు

డా॥ వి.కె.బావా
ప్రొ॥ ఆర్.చంపకలక్ష్మి
డా॥ పి.చిరంజీవినీకుమారి
డా॥ వి.వి.కృష్ణశాస్త్రి
ప్రొ॥ కె.వి.నారాయణరావు
ప్రొ॥ వెల్చేరు నారాయణరావు
డా॥ పి.వి.పరబ్రహ్మశాస్త్రి
ప్రొ॥ ఎమ్.రాధాకృష్ణశర్మ
డా॥ ఎ.రమాపతిరావు
ప్రొ॥ రోమిలాథాపర్
డా॥ ఐ.కె.శర్మ
ప్రొ॥ సువీరా జైస్వాల్
ప్రొ॥ సి. సుబ్బారావు
ప్రొ॥ కె.సి.రెడ్డి
ప్రొ॥ పేర్వారం జగన్నాథం
డా॥ ఎ.మంజులత
ప్రొ॥ ఎ.గురుమూర్తి
ప్రొ॥ ఎన్.భక్తవత్సలరెడ్డి
ప్రొ॥ టి.గౌరీశంకర్
ప్రొ॥ పి.చెన్నారెడ్డి
ప్రొ॥ డి.ఆర్.రాజు
ప్రొ॥ ఎ.బొబ్బిలి

కీర్తిశేషులు ప్రొఫెసర్లు సర్వేపల్లి గోపాల్, సరోజినీరేగాని, డా॥ బి.ఎన్.శాస్త్రి, డా॥ వావిలాల గోపాలకృష్ణయ్య, డా॥ ఎమ్.పి.ఆర్.రెడ్డి, డా॥ కె.రాజారామమోహనరావు సలహామండలి సభ్యులుగా సేవలందించారు.

# ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్

ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ 1976లో, శాస్త్రీయ, లౌకిక చరిత్రను ముందుకు తీసుకుపోయే లక్ష్యంతో స్థాపితమైంది. 2001లో రజతోత్సవం జరుపుకుంది. చిలుకూరి నారాయణరావు, కొమర్రాజు లక్ష్మణరావు, మల్లంపల్లి సోమశేఖరశర్మ, భావరాజు వెంకటకృష్ణారావు, నేలటూరి వెంకటరమణయ్య, మారేమండ రామారావు, సురవరం ప్రతాపరెడ్డి, హెచ్.కె.షేర్వాని, రావిప్రోలు సుబ్రహ్మణ్యం, గులాం యాజ్దాని వంటి ప్రముఖ చారిత్రక పరిశోధకుల, పండితుల సంప్రదాయానికి ఈ కాంగ్రెస్ వారసత్వ సంస్థ. వీరు గతం గురించిన అనేక పార్శ్వాలని తమ నిరంతరాయకృషితో ప్రోదిచేశారు. తన ముప్పై ఏళ్ల ప్రస్థానంలో ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ ఈ ప్రాంతం చరిత్ర, సంస్కృతుల అధ్యయన ఆవశ్యకతను గురించి చైతన్యం పెంపొందించింది. అంతేకాదు, చారిత్రక పరిశోధనను పెంపొందించే పటువైన ప్రాంతీయ సంస్థగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ నుంచి, కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రిసెర్చి నుంచి ఇతర జాతీయ సంస్థల నుంచి గుర్తింపు పొందింది.

డి.సి.సర్కార్, హెచ్.సి.సర్కార్, జి.ఎస్.దీక్షిత్, సర్వేపల్లి గోపాల్, రోమిలాథాపర్, ఆర్.ఎస్.శర్మ, బిపిన్‌చంద్ర, ఎన్.సుబ్రహ్మణ్యం, ఇర్ఫాన్‌హబీబ్, బరున్‌డే, షేక్ అలీ, సుమిత్ సర్కార్, ఎమ్.జి.ఎస్.నారాయణన్, కె.ఎన్.ఫణిక్కర్, రవీంద్రకుమార్, వై.సుబ్బరాయులు, ఆర్.చంపకలక్ష్మి, ఎ.కె.బాగ్చి, హెచ్.సత్తార్, సువీరా జైస్వాల్, కె.ఎమ్.శ్రీమాలి, డి.ఎన్.ఝా ప్రభృతులు ఈ సభలకు అధ్యక్షత వహించిన వారిలో వున్నారు.

ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర సంస్కృతులను ఎనిమిది సంపుటాలలో సంకలితంచేసి ప్రచురించడానికి 1998లో ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ తీర్మానం చేసింది. ఈ కృషి ఆవశ్యకత ఎంతైనావుంది. ఏమంటే, ఒక అంతస్సూత్రంలో, ప్రామాణికంగా, కాలక్రమరీత్యా వివిధ శాఖల దృష్టికోణం నుంచి, ఇప్పటిదాకా అందుబాటులోవున్న సమాచారాన్ని గుదిగుచ్చి వెలువడిన చరిత్ర లేదు. ప్రచురిత గ్రంథాలలో పుష్కలంగా సమాచారం వుంది. ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖ వారి పరిశోధన పత్రాలు, రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లోని పరిశోధన పత్రాలు అముద్రితంగానే వుండిపోయాయి. ఆంధ్రదేశ చరిత్ర గురించి జరిగిన కృషిలో ఎక్కువ భాగం రాజకీయ, వంశావళి దృష్టికోణం నుంచే సాగింది; సమాజంలోని విభిన్న అంశాల గురించి, ఆర్థిక సాంస్కృతిక అంశాల గురించి కొన్ని అధ్యయనాలు జరిగాయి.

ఇంగ్లీషు, తెలుగు భాషలలో ఒక కాలక్రమానురీతిలో 8 సంపుటాలుగా యీ చరిత్రను ప్రచురించాలన్నది కాంగ్రెస్ సంకల్పం. తమ, తమ రంగాల్లో నిష్ణాతులైన వాళ్లను ఎంపికచేసి ఈ సంపుటాలకు రాయించాలన్నది మా ఆలోచన. ఈ వరుస సంపుటాలకు సంపుటి సంపాదకుడు, ప్రధాన సంపాదకుడు, కార్యనిర్వాహక సంపాదకుడు, సమన్వయక సంపాదకుడు ఉంటారు, సంపుటిని కూర్చడంలో అనుసరించే ప్రణాళిక రెండు అంశాలమీద ఆధారపడింది. ఒకటి సేకరణ. ఇవాల్టికి అందుబాటులో, ప్రామాణిక, ధ్రువీకృతం అయిన సమాచారాన్ని మూలస్రోతస్సు నుంచి, ఉపస్రోతస్సు నుంచి సేకరించడం. రెండవది, ఈ సమాచారాన్ని శాస్త్రీయ, హేతుబద్ధ రీతిలో వివరించడం. ఈ సంపుటాల సంకలనానికి, ప్రచురణకు సిద్ధహస్తులైన చరిత్రకారులతో ఒక సలహామండలిని ఏర్పాటు చెయ్యడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర, సంస్కృతి వరుస క్రమంలో రెండో సంపుటం "ఆంధ్రప్రదేశ్ ప్రాచీన చరిత్ర క్రీ.పూ.500 నుంచి క్రీ.శ.624", ఎంతకాలంగానో కన్న కల సాకారమైందన్న తృప్తితో దీన్ని వివేచనాయుత ప్రజానీకానికి, పండితులకు, సామాన్యులకు వినమ్రంగా సమర్పిస్తున్నాం.

# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్

తెలుగు విశ్వవిద్యాలయాన్ని 1985లో (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చట్టం 27, 1985 ద్వారా) స్థాపించారు. బోధనాత్మక, అనుబంధ విశ్వవిద్యాలయంగా తెలుగుభాష, సాహిత్యం, సంస్కృతుల్ని పెంపొందించడానికి, ముందుకు తీసుకుపోవడానికి దీనిని స్థాపించారు. చట్టంలో చెప్పినట్టు, ఈ విశ్వవిద్యాలయం లక్ష్యాలు తెలుగు భాష, సాహిత్య, సంస్కృతీ రంగాలలో ఉన్నత ప్రమాణాల పరిశోధన కేంద్రంగా వుండడం; భారతదేశంలోనూ, బయటా వుంటూ తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతుల గురించి, సంబంధిత అంశాల గురించి అధ్యయనం చెయ్యదలచుకున్న వాళ్లకు శిక్షణ ఇవ్వడం; తెలుగు భాష, సాహిత్యం పునాదిగా వృద్ధిచెందిన కళలు, సంస్కృతి, సంగీతం, రంగస్థల నాటకాలు, చిత్రలేఖనం, శిల్పం, వాస్తుశిల్పం, పురావస్తు శాస్త్రం, భాష, సాహిత్యం, వ్యాకరణం, భాషాశాస్త్రం, చరిత్ర, మతం, తత్వశాస్త్రం, వైద్యం, ఇంజినీరింగ్ శాస్త్రాలు, చేతివృత్తులు మొదలైన వ్యాసంగాలలో అధ్యయనానికి దోహదపడడం, క్రమబద్ధం చెయ్యడం; తెలుగు భాష, సంస్కృతి చరిత్రలాంటి వాటికి సంబంధించిన శిలాశాసనాల్ని శోధించి, సంపుటీకరించడం; తెలుగు పదాలని, పలుకుబడ్లని, నానుడులను కూర్చి ప్రచురించడం. ఈ విద్వత్ కార్యక్రమాల్ని, అలాగే ఎమ్.ఫిల్., పిహెచ్.డి. పరిశోధనలకు అనుకూలించే శిక్షణా కార్యక్రమాల్ని ఆయా రంగాలలో లోతైన పరిశీలన జరిగేటందుకు తగ్గరీతిలో రూపొందించడం జరిగింది. అన్ని విద్యాపర శాఖలలో, కేంద్రాలలో పరిశోధన ప్రణాళికల్ని చేపట్టడం జరుగుతోంది. తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఆంధ్రరాష్ట్ర నిర్మాణంకోసం ఆత్మబలిదానం చేసిన మహానేత శ్రీ పొట్టిశ్రీరాములు స్మృత్యర్థం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంగా 1997లో తిరిగి నామకరణం చేశారు.

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రాష్ట్రవ్యాప్త విశ్వవిద్యాలయం. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో, కృష్ణా జిల్లా కూచిపూడిలో, కర్నూలు జిల్లా శ్రీశైలంలో, తెలంగాణా ప్రాంతం వరంగల్‌లో, హైద్రాబాద్‌లోని కేంద్రంతోబాటుగా, సంస్థలు వున్నాయి. తన లక్ష్యాన్ని, విశిష్ట ప్రయోజనాన్ని దృష్టిలో వుంచుకుని ఈ విశ్వవిద్యాలయం చతుర్విధ పంథాని అనుసరిస్తోంది. అవేమిటీ అంటే భాష, సాహిత్యం, సంస్కృతి రంగాల్లో బోధన, శిక్షణ, పరిశోధన, ప్రచురణ, విస్తరణ.

శ్రీశైలంలోవున్న విశ్వవిద్యాలయ విభాగంలో చరిత్ర, సంస్కృతి, పురావస్తుశాస్త్ర శాఖలున్నాయి. ఇందులో మూడు శాఖలున్నాయి. అవి 1. తెలుగు మాట్లాడే ప్రజల చరిత్ర, సంస్కృతి శాఖ, 2. పురావస్తు శాస్త్ర, భవన నిర్మాణశాఖ, 3. శిలాశాసన, లిఖితపత్రాల శాఖ. ఈ విభాగం ఎమ్.ఫిల్., పిహెచ్.డి. కార్యక్రమాల్ని నిర్వహిస్తూ అనేక పరిశోధనా ప్రణాళికలలో నిమగ్నమైవుంది.

గత ముప్ఫైఏళ్లుగా అనేక విద్యా సంస్థలు ఆంధ్రప్రదేశ్ ప్రామాణిక చరిత్ర, సంస్కృతి గురించి ప్రచురణ జరగాల్సిన అవసరం గుర్తిస్తూనే వున్నాయి; వ్యక్తం చేస్తూనే వున్నాయి. తెలుగు విశ్వవిద్యాలయంతో మిళితం అయిన అంతర్జాతీయ తెలుగు సంస్థ ఈ దిశలో కృషికి మొదట కంకణం కట్టుకుంది. ఇతర సంస్థలు అలాంటి ప్రయత్నాలు చేశాయిగాని ప్రయోజనం లేకపోయింది. చరిత్రకారులు, పరిశోధకులు, చరిత్ర అధ్యయనాశీలురు వున్న విఖ్యాత సంస్థ ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్. ఈ సంస్థ ఈ బృహత్కార్యాన్ని భుజానికి ఎత్తుకుని, ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర, సంస్కృతి అన్న ఎనిమిది సంపుటుల ప్రణాళికలో మొదటి సంపుటాన్ని వెలుగులోకి తెచ్చి చక్కని ఫలితాల్ని సాధించింది. ఇప్పుడు యీ రెండో సంపుటం వెలువడుతున్నది.

ఈ ప్రతిష్ఠాత్మక ప్రణాళికను పూర్తిచేసేందుకు ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్‌తో మా విశ్వవిద్యాలయం అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నందుకు మాకు మహదానందంగావుంది. ఈ సంపుటి వ్యాసకర్తలకి, సంపాదక వర్గానికి విశ్వవిద్యాలయం అభినందనలు తెలియచేస్తోంది.

**ఎ.మంజులత**
ఉపకులపతి

హైదరాబాద్,
జులై, 2008.

# విషయ సూచిక


| | | పేజి. |
|---|---|---|
| | అంకితం | III |
| | ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర - సంస్కృతి సలహామండలి సభ్యులు | V |
| | ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ | VI |
| | పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్ | VII |
| | ముందుమాట | XI |
| | కృతజ్ఞతలు | XIII |
| | ఈ సంపుటిలోని రచయితలు | XIV |
| 1. | శాతవాహనులు - సి. సోమసుందర రావు | 1 |
| 2. | శాతవాహనులనాటి సమాజం, ఆర్థిక వ్యవస్థ - పి.వి. పరబ్రహ్మశాస్త్రి | 14 |
| 3. | విజయపురి ఇక్ష్వాకులు - సి. సోమసుందర రావు | 26 |
| 4. | బృహత్ఫలాయనులు, సాలంకాయనులు, ఆనందులు - పి.వి. పరబ్రహ్మశాస్త్రి | 33 |
| 5. | విష్ణుకుండినులు - జె. కృష్ణప్రసాద్ బాబు | 41 |
| 6. | తొలి పల్లవులు - పి.వి. పరబ్రహ్మశాస్త్రి | 49 |
| 7. | మాఠరులు, పితృభక్తులు, వసిష్ఠులు, తూర్పుగాంగులు - సి. సోమసుందర రావు | 61 |
| 8. | శాతవాహన అనంతర కాలంలో సమాజం, ఆర్థిక వ్యవస్థ - కె.ఎస్. కామేశ్వర రావు | 70 |
| 9. | మతం - వి.వి. కృష్ణశాస్త్రి | 80 |
| | బౌద్ధచింతన అభివృద్ధికి ఆంధ్ర ఆలోచనాశీలుర దోహదం - ఎమ్.వి. రామకుమార్ రత్నం | 88 |
| | జైన మతం - జి. జవహర్‌లాల్ | 102 |
| | వైదిక మతం - సుగుణారాధన - కె.ఎస్. కామేశ్వర రావు | 109 |
| 10. | తొలి చారిత్రక ఆంధ్రలో భాష, సాహిత్యం, లిపి - పి.వి. పరబ్రహ్మశాస్త్రి | 119 |
| 11. | నాణేలు, చలామణి వ్యవస్థ - జి. కమలాకర్, ఎమ్. వీరేందర్ | 136 |
| 12. | కళ, వస్తు, ప్రతిమా లక్షణాలు | 150 |
| | పౌరభవనాలు, ప్రజోపయోగ నిర్మాణాలు - ఇ. శివనాగిరెడ్డి | 150 |
| | ప్రాచీన ఆంధ్రలో రక్షణ వాస్తు - ఎన్.ఎస్. రామచంద్రమూర్తి | 159 |
| | ధార్మికవాస్తు - బి. రాజేంద్రప్రసాద్ | 163 |
| | దేవతా ప్రతిమా లక్షణాలు - ఐ.కె. శర్మ | 183 |
| | సుధామృత్తిక కళ - వి.వి. కృష్ణశాస్త్రి | 194 |
| | తప్తమృత్తిక కళ - ఐ.కె. శర్మ, వి.వి. కృష్ణశాస్త్రి | 197 |
| 13. | పౌరపాలనా వ్యవస్థ పరిణామం : రాజ్య స్వభావం - బి. రాజేంద్రప్రసాద్ | 204 |
| 14. | చారిత్రక నైసర్గిక స్వరూపం - కె.ఎస్. కామేశ్వర రావు, కె. సత్యమూర్తి | 215 |
| 15. | ప్రాచీన కాలం నుంచి క్రీ.శ. 300 దాకా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక పటం - బి. రాజేంద్ర ప్రసాద్ | 221 |
| | * సంక్షిప్త అక్షర సూచికలు | 238 |
| | * పద పట్టిక | 239 |
| | * సూచిక (Index) | 242 |

# పట్టికలు - పటాలు - బొమ్మలు

**పట్టికలు :**


1. శాతవాహనుల వంశావళి 12
2. ఇక్ష్వాకు వంశవృక్షం 31
3. బృహత్ఫలాయన, సాలంకాయన, ఆనందుల వంశావళి 39
4. విష్ణుకుండినుల వంశవృక్షం 46
5. పల్లవుల వంశావళి 59
6. మాఠరులు, పితృభక్తులు, వసిష్ఠులు, తూర్పుగాంగుల వంశావళి 68
7. తెలుగు లిపి పరిణామం 123


**పటాలు :**


1. శాతవాహనుల రాజ్యం 11
2. ఇక్ష్వాకు రాజ్యం 30
3. బృహత్ఫలాయన, సాలంకాయన, ఆనంద రాజ్యాలు 34
4. విష్ణుకుండిన రాజ్యం 45
5. పల్లవ రాజ్యం 55
6. మాఠర, పితృభక్త, వాసిష్ఠ, తూర్పు గాంగుల రాజ్యాలు 67
7. ఆంధ్రదేశ సాంస్కృతిక పటం 225


**బొమ్మలు :**


1. కోటిలింగాల విద్ధాంక నాణేలు 138
2. గోభద నాణేలు 139
3. సమగోప నాణేలు 140
4. మహాతలవరస మజెసానికస శివసేవకస 140
5. శాతవాహన నాణేలు 141
6. వాసిష్ఠీ పులుమావి కోటిలింగాల నాణేలు 142
7. టైబీరియన్ రోమన్ నాణేలు 145
8. విష్ణుకుండిన నాణేలు 148
9. కోటిలింగాల బురుజు 161
10. అమరావతి స్థూపం (ఎడమవైపు) కొలతలు మేరకి, ఫలకం (కుడివైపు) 164
11. అమరావతి స్థల వస్తు ప్రదర్శనశాలలో పునర్ నిర్మించిన నమూనా 164
12. భట్టిప్రోలు స్థూపం 166
13ఎ. బవికొండ స్థూపం ప్రణాళిక 167
13బి. శాలిహుండం స్థూపం 167
14. నాగార్జున కొండ స్థూప, విహారాల నమూనా 167
15. పెద్దవేగి, స్థూపం నమూనా, విభాగం 168
16. గుంటుపల్లి - శిలలో తొలిచిన వలయం చైత్య గృహం 169
17. శంకరం - శిలలో తొలిచిన స్థూపం 170
18. అమరావతి - బోధివృక్ష అలంకరణ బుద్ధగయలో వజ్రసేన 171
19. జగ్గయ్యపేట - చక్రవర్తి ఉబ్బెత్తు చిత్రం 172

20. ధూళికట్ట ముచలింగ నాగబుద్ధుని పాదాల్ని పరిరక్షిస్తూ 172
21. అమరావతి – స్థూపదిబ్బపలక 172
22. అమరావతి – దిబ్బపలక 172
23. నాగార్జున కొండ – బుద్ధ 174
24. నాగార్జున కొండ – (ఎడమవైపు) చాంపేయ జాతక – (కుడి) శిబిజాతక 175
25. వడ్డమాను – శిఖరస్థూపం, దీర్ఘవృత్తజం నిర్మాణం 176
26ఎ. గుడిమల్లం – పరశురామేశ్వర దేవాలయం 177
26బి. గుడిమల్లం – శివలింగం 178
27. వీరాపురం – ఇటుక దేవాలయం ప్రణాళిక 179
28. నాగార్జున కొండ – పుష్పధస్వామి దేవాలయం ప్రణాళిక 180
29ఎ. చేజెర్ల, కపోటేశ్వర దేవాలయం (ఎడమ) ప్రణాళిక, విభాగం 181
29బి. ఉన్నతి (కుడి) ముందుభాగం 181
30. నాగార్జుని కొండ – కార్తికేయ వెనుక భాగం 182
31ఎ. నాగార్జున కొండ – లజ్జ గౌరి 183
31బి. కీసరగుట్ట – లజ్జ గౌరి 183
32. అమరావతి – సున్నపురాతి ఫలకం 185
33. అమరావతి – ముఖలింగం 186
34. చేజెర్ల – కార్తికేయ 187
35. చేజెర్ల – గణేశ 187
36ఎ. పెద్ద ముడియం త్రిమూర్తి వగైరాల్ని చిత్రించే రాతి ఫలకం 191
36బి. అద్దంకి పంచాయతన ఫలకం 191

***

# ముందుమాట

క్రీ.పూ. 500 – క్రీ.శ.624 దాకా ఆంధ్రప్రదేశ్ ప్రాచీన చారిత్రకదశ, మహత్తర ప్రాముఖ్యంవున్న పరిణామాలని సకల మానవ కార్యకలాప రంగాలలోనూ కలిగివున్న దశ – రాజకీయ, ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక రంగాలు. ఈ దశ తెగ స్థితినుంచి పౌర సమాజంగా పరివర్తన చెందేదశ. ఈ పరివర్తనలకు చోదకాలు అంతర్గతమైనవీ, బాహ్యామైనవీ కూడా. అనేక తెగలు నివశిస్తూవున్న ఆర్యేతర మండలంలోకి వైదిక, బౌద్ధ, జైన మత విశ్వాసాలు అహింసాయుతంగా, క్రమేపీ చొచ్చుకుపోవడం; మౌర్య నగర రాజ్యయంత్రం దాని సాంస్కృతిక సాధనాలతో విస్తరించడం, హలంసాగుమీద ఆధారపడి వ్యవసాయం విస్తరించడం, తద్వారా హాలిక గహపతి వంటి రైతు బృందాలు, అప్పటికే వున్న వేట, ఆహారసేకరణ, పశుపోషణ జీవనాధారంతోబాటు నూతనంగా ఆవిర్భవించడం; నిపుణ కార్మిక, వాణిజ్య కార్యకలాపాలమీద ఆధారపడి నూతన వృత్తులు, శ్రమ విభజన ఏర్పడడం; స్థూపాలు, చైత్యాలు, విహారాలు, దేవాలయాలు లాంటి నూతన నిర్మాణాలు, మతపర చిహ్నాలు పుట్టుకు రావడం; శెట్టి లేదా శ్రేష్ఠి లాంటి నూతన సామాజిక బృందానికి, వీళ్ల శ్రేణుల ఆవిర్భావానికి దోహదపడిన వర్తక వాణిజ్యాల వృద్ధిలాంటివి అంతర్గత కారణాలు. ఆంధ్రశిల్పుల, వాస్తుశిల్పుల ప్రతిభ సాంస్కృతిక చిహ్నాల్లో దేవాలయాల్లో ప్రతిఫలిస్తోంది. అమరావతి, నాగార్జునకొండ, గోలి, జగ్గయ్యపేట, భట్టిప్రోలు ఆనాటి నైపుణ్యానికి అత్యుత్తమ నమూనాలు. అప్పటికి సుధామృత్తిక కళ (stucco), తప్తమృత్తిక కళ (terracotta) నూతన శిఖరాల్ని అందుకున్నాయి.

విదేశీయులు నూతన శిష్టవర్గంగా ప్రవేశించారు. ఉపఖండం విభిన్న ప్రాంతాల్లో అధికార కేంద్రాలు స్థాపితమయాయి. ఈ కాలంలో సుదీర సీరాలకు నౌకా వాణిజ్యం సాగింది. ఇవన్నీ కూడా రాజకీయ – సామాజిక – సాంస్కృతిక, సంప్రదాయాలమీద ముద్ర వేశాయి. ఆంధ్ర సమాజం, సంస్కృతి ఆవిర్భావం చెందేందుకు ఈ కాలం కచ్చితంగా సన్నాహక సన్నివేశం అని చెప్పవచ్చు. వైదిక, బౌద్ధ, జైన సాహిత్య గ్రంథాలు, పురావస్తు ఆధారాలు, శిలాశాసనాలు, నాణేలు, తొలిచారిత్రక దశ కళావస్తువులు ఇందుకు దాఖలాగా వున్నాయి. రాజకీయ రంగానికివస్తే ఈ దశలో రాజ్యపూర్వ సమాజంనుంచి ఆంధ్ర, కళింగ, తమిళహం లాంటి నూతన ప్రాంతాల్లో ఉప రాజ్య నిర్మాణ దశకు పరివర్తన జరిగింది. ఆర్థికరంగంలో కూడా ఇది పరివర్తన దశేనని చెప్పాలి. వేట, ఆహారసేకరణ, పశుపోషణ లాంటి జీవన ఆర్థిక వ్యవస్థనుంచి సరకు ఉత్పత్తికి మారినదశ ఇది. తద్వారా లోహం నాణేల వాడకంమీద ఆధారపడిన ప్రాథమిక విపణి ఆర్థిక వ్యవస్థకు దారి ఏర్పడింది. ఆంధ్రదేశ అనేక ప్రాంతాల్లో రోమన్ నాణేలు లభ్యమవడం – కొండాపురం (మెదక్ జిల్లా), పెదబంకూర్ (కరీంనగర్ జిల్లా), ఏలేశ్వరం, అక్కినపల్లి, గూతిపర్తి (నల్గొండ జిల్లా), నాగార్జునకొండ, వీరాపురం, నంద్యాల (కర్నూలు జిల్లా) కోటపాడు, గుమ్మడ (శ్రీకాకుళం జిల్లా), బావికొండ, తోట్లకొండ (విశాఖపట్నం జిల్లా) – ఈ దశలో సుదూర నౌకా వాణిజ్యం వర్ధిల్లిందని స్పష్టంగా తెలియచేస్తుంది. ప్రాచీన ఆంధ్రకాలంనాటి నౌకా వాణిజ్యం పరిపాలనా యంత్రాంగానికీ, వాణిజ్య వర్గాలకూ, బౌద్ధ సంఘాలకూ మధ్య వున్న త్రివిధ సంబంధాల్ని వెల్లడిచేస్తుందని గుర్తించాలి. సుదూర నౌకా వాణిజ్య వ్యాప్తికి బౌద్ధమతం చేసిన దోహదం గణనీయమైంది. ఇక సామాజిక రంగానికివస్తే ఈ దశ సరళ తెగజీవితం నుంచి సంక్లిష్ట సామాజిక క్రమాలకూ పరివర్తన చెందినదశ. వృత్తుల ఆధారంగా నూతన సామాజిక బృందాలు ఆవిర్భవించిన దశ. బహుశా వర్ణాశ్రమ నమూనాకు తొలిదశ అయివుండవచ్చు. సాంస్కృతిక రంగంలో తెగ వంశలాంఛన చిహ్నాలకు ఒదిగివుండే దశనుంచి, వైదిక, బౌద్ధ, జైన మత ఆరాధనలకు పరివర్తన చెందిన దశ ఇది. ఈ మూడింటిలోనూ బౌద్ధమే అత్యంత ప్రజాదరణ పొందింది. ఆచార్య నాగార్జున, ఆర్యదేవ, బుద్ధపాలిత, భావవివేక, మైత్రేయనాథ, బుద్ధఘోష, దిగ్నాగ, ధర్మకీర్తి ప్రబోధిరాత్ బౌద్ధ విశ్వాసాలు, తత్వం, చింతన ఆంధ్ర ప్రాంతాన్ని బౌద్ధమతానికి పట్టుగొమ్మలని చేశాయి. కొత్తగా ప్రవేశించిన మత విశ్వాసాలకూ, నమ్మకాలకూ మధ్య మిత్రవైరానికి అనుకూల్యం వుండేది.

తొలి చారిత్రక దశ సకల మానవ కార్యకలాప రంగాల్లోనూ నిరంతరాయ చలన దశ అని వర్గీకరించవచ్చు. ఇది స్పర్థ, సర్దుబాటు, తెగలకూ, స్థిరజీవన విధానాలకూ మధ్య పరస్పర సాంస్కృతిక ఆదాన ప్రదాన క్రమం మీద ఆధారపడింది. ఈ స్పర్థ, సర్దుబాటు, పరస్పరం సాంస్కృతికం కావించుకోవడం మతాల ఆవిర్భావం, వాటి ఆచారాల పరిణామం నేపథ్యంలో

విభిన్న సామాజిక నిర్మాణ విభాగాలకు చారిత్రక దృక్కోణంలో రాజవంశ ఆదరణ, సమాజ ప్రాపకం లభించడాన్ని అర్థం చేసుకోవచ్చు. తాపట్టిన కుందేటికి మూడేకాళ్లు అనే మత విశ్వాసాల యుగంకాదు అది. శాంతియుత సహజీవనానికీ, ఉద్భూతమవుతూ వున్న సామాజిక, రాజ్య నిర్మాణాలకు చోదక శక్తిగా మతం ఒక సామాజిక అవసరం అని అటు రాజరికమూ, ఇటు సామాన్య ప్రజానీకమూ దాని ప్రాముఖ్యాన్ని గుర్తించారు. సామాజిక సామరస్యం భంగపడకుండా భిన్నమతాల్ని ఆదరించడంలో యుక్తిగా సమతూకం పాటించే విధానాన్ని ఉద్దేశ్యపూర్వకంగా రాచరికం అనుసరించినట్లు కనిపిస్తోంది. సామాజిక సామరస్యం దాని రాజకీయ అధికార స్థిరత్వానికి విధిగావుండి తీరాలి. పాలకులకు వాళ్లవాళ్ల నమ్మకాలు వుండివుండొచ్చు, కాని ఫలానాది ప్రభుత్వ మతం అని నిర్బంధించలేదు. సకల మతాలపట్ల నిష్పాక్షిక వైఖరి వుండాల్సిన అవసరం గురించే మధనపడ్డారు. సమాజం బాగోగుల మీద వాళ్లు సార్వభౌమాధికారంతో వున్నారు. అంచేత తమ ప్రయోజనాల దృష్ట్యా, రాజ్యం, సమాజం ప్రయోజనాలదృష్ట్యా ఓ ఫలానా మతంవైపు మొగ్గు చూపించే మొండివైఖరి పట్టుకుని వాళ్లు వేళ్లాడలేదు. సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక బృందాల వైవిధ్యభరిత ప్రయోజనాలని తాము సమన్వయ పరచాలన్న అవగాహన వాళ్లకి వుంది. అంచేత తమ పాలితుల ఆకాంక్షల్ని మనసా వాచా కర్మణా మన్నించారు. మొండివైఖరి బదులు కార్యసానుకూల వైఖరి నవలంబించారు. మొండిపట్టుతో వుండడంకంటే పట్టువిడుపులతో, సహనంతో వుండడమే పాలకుల తాత్విక పునాది అయింది. అదేవిధంగా మత ప్రచారకుల, అనుయాయుల తాత్విక పునాది అయింది. ఈ ధోరణి వైదిక కర్మకాండల నుంచి పౌరాణిక దైవచింతనకు జరిగిన పరివర్తన క్రమంలో, హీనయాన బౌద్ధంనుంచి మహాయాన బౌద్ధానికి జరిగిన పరివర్తన క్రమంలో ఒకళ్లకొకళ్లు, పరస్పరం ఇచ్చిపుచ్చుకునే వైఖరిలో ప్రతిఫలించింది. అదేవిధంగా జైనమతంలో చిన్నా చితకా మార్పుల విషయంలోనూ జరిగింది. మహత్తర సంప్రదాయ వాహిని దేవతలతో స్థానిక ఆచారాల సమ్మేళనం జరగడం ఇందులో మనకు కనిపిస్తుంది.

హైదరాబాద్,
జులై, 2008.

ఐ.కె. శర్మ
సంపాదకులు

# కృతజ్ఞతలు

ఈ సంపుటిని సిద్ధంచేసి, ప్రచురించడానికి సహకరించిన ఎంతోమందికి నేను కృతజ్ఞుణ్ణి. ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ నడుంబిగించిన బృహత్తర కృషిలో 'ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర - సంస్కృతి' ఎనిమిది సంపుటాల క్రమంలో ఇది రెండవ సంపుటి. ఇక్కడ ప్రస్తావిస్తూ వున్న ప్రతి ఒక్కళ్లకీ నా మనఃపూర్వక కృతజ్ఞతలు. వాళ్ల హృదయపూర్వక తోడ్పాటులేనట్లయితే ఈ చిరకాల స్వప్నం సాకారం అయివుండేది కాదు.

ఈ సంపుటి పరిపూర్ణం కావడానికి ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ కార్యనిర్వాహక మండలి తోడ్పాటునందించింది. ప్రముఖ చరిత్రకారులు, పండితులు సభ్యులుగావున్న సలహామండలి సరైన సమయంలో సలహా, సహకారాల్ని అందించింది.

ఈ సంపుటి సంపాదకులు డా. ఐ.కె.శర్మ, సంపాదకవర్గ సభ్యులైన ఆచార్య సి.సోమసుందరరావు, ఆచార్య బి.రాజేంద్రప్రసాద్, ఆచార్య డి.భాస్కరమూర్తి, శ్రీ ఎమ్.సోమశేఖరరావు ఎంతగానో శ్రమించి, దీనికి సంపాదకత్వం వహించడంలో విలువైన కాలాన్నీ, శక్తినీ వెచ్చించారు. సంపాదకవర్గంలో నా సహచరుడు, కార్యనిర్వాహక సంపాదకుడు డా॥ కె.ఎస్.కామేశ్వరరావు, కార్యనిర్వాహక సమన్వయకర్త సంపాదకుడు ఆచార్య ఎ.సత్యనారాయణ నాకు వెన్నుదన్నుగా నిలిచారు.

ఆచార్య సి.సోమసుందరరావు, డా. పి.వి.పరబ్రహ్మశాస్త్రి, శ్రీ జె.కృష్ణప్రసాద్‌బాబు, డా. కె.ఎస్.కామేశ్వరరావు, డా. వి.వి.కృష్ణశాస్త్రి, ఆచార్య ఎమ్.వి.రామకుమార్ రత్నం, డా. జి.జవహర్‌లాల్, డా. జి.కమలాకర్, శ్రీ ఎమ్.వీరేందర్, డా. ఇ.శివనాగిరెడ్డి, డా. ఎన్.ఎస్.రామచంద్రమూర్తి, ఆచార్య బి.రాజేంద్రప్రసాద్, డా. ఐ.కె.శర్మ, డా. కె.సత్యమూర్తి ఈ సంపుటికి చాలా విలువైన పరిశోధనాత్మక అధ్యాయాల్ని అందించారు.

పూర్వ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ శాశ్వత కార్యాలయ నిర్వాహకులు ఎమ్.సోమశేఖరరావు, ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్ ప్రస్తుత ప్రధాన కార్యదర్శి ప్రొ. ఎ.బొబ్బిలి మాతో సహకరించి సంపూర్ణ తోడ్పాటుని అందించారు.

ఆచార్య రోమిలాథాపర్, ఆచార్య సువీరా జైస్వాల్ ఆంగ్లంలో రాతప్రతిని ఆమూలాగ్రంచూసి, విలువైన మార్పుల్ని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఛాన్సలర్, గౌరవనీయులు శ్రీ ఎన్.డి. తివారి, ఉపకులపతి డా. ఆవుల మంజులత, పూర్వ రిజిస్ట్రార్‌లు ఆచార్య ఎ.గురుమూర్తి, ఆచార్య ఎన్.భక్తవత్సలరెడ్డి, ప్రస్తుత రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీశంకర్, విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు ప్రస్తుత సంపుటం ప్రచురణకు అవగాహనా ఒప్పందం కుదుర్చుకోడానికి సాయపడ్డారు.

ఆంధ్రప్రదేశ్ ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్ వారికి మా కృతజ్ఞతలు. తిరుపతి ఎస్.వి.యూనివర్సిటీ జియాలజీ డిపార్ట్‌మెంట్ శ్రీ కె.ఎస్.సాయిప్రసాద్‌కి పటాలు తయారుచేసినందుకు కృతజ్ఞతలు. మొవ్వ ప్రభుత్వ కళాశాల చరిత్రశాఖ రీడర్ డా. బి.రమేష్‌చంద్రబాబుకు పురాలిపిశాస్త్ర పట్టికలు తయారుచేసినందుకు కృతజ్ఞతలు. బిర్లా మ్యూజియం డైరెక్టర్ డా. కమలాకర్, వారి సహచరబృందం నాణేల గూర్చిన సమాచారం అందించారు వారికి కృతజ్ఞతలు. సాంస్కృతిక పటం అధ్యయనానికి విషయాన్ని అందించిన "కేవలబోధి" ప్రచురణకర్తలకి; మూల ఆంగ్ల గ్రంథాన్ని అనువదించిన శ్రీ ఆర్వియార్ గారికి, దాన్ని ఎడిట్ చేయడంలో శ్రమకోర్చి సహకరించిన ఆచార్య వి.రామకృష్ణారెడ్డి, డాక్టర్ వి.లలిత, శ్రీమాదరి రామ్‌చందర్ గార్లకు మా కృతజ్ఞతలు. ఈ తెలుగు సంపుటాన్ని తక్కువ వ్యవధిలో చక్కగా ప్రచురించి, మా మొత్తం కృషిలో ఎంతో బాసటగా నిలిచిన శ్రీ పి.రాజేశ్వరరావు, మేనేజర్, విశాలాంధ్ర ప్రచురణాలయం వారికి, విశాలాంధ్ర విజ్ఞాన సమితి వారికి మా కృతజ్ఞతలు. డా. జి.వెంకటరామయ్య, అసోసియేట్ ప్రొఫెసర్, తెలుగు విశ్వవిద్యాలయం అకడమిక్ కో ఆర్డినేటర్‌గా చేస్తున్న సహాయ, సహకారాలకు కృతజ్ఞతలు.

శ్రీ పి.మధుసూదనరావు (నెల్లూరు), కంప్యూటర్ కాపి తయారుచేశారు. వారికి కృతజ్ఞతలు. మా సమావేశాలకి నల్సార్ విశ్వవిద్యాలయం (NALSAR) వేదికను సమకూర్చినందుకు కృతజ్ఞతలు. హైద్రాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొఫెసర్ డా. కె.లక్ష్మినారాయణ ఈ పని పూర్తికావడానికి అడుగడుగునా మా వెన్నంటే వున్నారు. వారికి కృతజ్ఞతలు.

హైదరాబాద్,
జులై, 2008.

**వకుళాభరణం రామకృష్ణ**
ప్రధాన సంపాదకులు

# ఈ సంపుటిలోని రచయితలు

ఆచార్య సి.సోమసుందర రావు, ప్రొఫెసర్ (రిటైర్డ్) డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిస్టరీ, ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం.

డాక్టర్ పి.వి.పరబ్రహ్మ శాస్త్రి, డిప్యూటీ డైరెక్టర్ (రిటైర్డ్) డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్కియాలజీ అండ్ మ్యూజియమ్స్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.

శ్రీ జె.కృష్ణ ప్రసాద్ బాబు, హెడ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిస్టరీ, జవహర్‌భారతి, కావలి.

డాక్టర్ కె.ఎస్.కామేశ్వర రావు, హెడ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిస్టరీ (రిటైర్డ్) ఐడియల్ కాలేజి, కాకినాడ.

డాక్టర్ వి.వి.కృష్ణ శాస్త్రి, డైరెక్టర్ (రిటైర్డ్) డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్కియాలజీ అండ్ మ్యూజియమ్స్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.

ఆచార్య ఎమ్.వి.రామకుమార్ రత్నం, ప్రొఫెసర్, సెంటర్ ఫర్ మహాయాన బుద్ధిస్ట్ స్టడీస్, ఆచార్య నాగార్జున యూనివర్సిటి, గుంటూరు.

డాక్టర్ జి.జవహర్‌లాల్, (రిటైర్డ్) సంచాలకులు, ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.

డాక్టర్ జి.కమలాకర్, డైరెక్టర్, బిర్లా కల్చరల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్, హైదరాబాద్.

శ్రీ ఎమ్.వీరేందర్, డిప్యూటీకీపర్; సాలార్‌జంగ్ మ్యూజియం, హైద్రాబాద్.

డాక్టర్ ఇ.శివ నాగిరెడ్డి, ప్రొఫెసర్, టూరిజం మేనేజిమెంట్ అండ్ కల్చరల్ హెరిటేజ్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.

డాక్టర్ ఎన్.ఎస్.రామచంద్ర మూర్తి, డెప్యూటీ డైరెక్టర్ (ఎపిగ్రఫీ) (రిటైర్డ్), డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్కియాలజీ అండ్ మ్యూజియమ్స్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్.

ఆచార్య బి.రాజేంద్ర ప్రసాద్, ప్రొఫెసర్ (రిటైర్డ్) డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఏన్షియంట్ ఇండియన్ హిస్టరీ, కల్చర్ అండ్ ఆర్కియాలజీ, శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ, తిరుపతి.

డాక్టర్ ఐ.కె.శర్మ, డైరెక్టర్ (రిటైర్డ్), ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అండ్ డైరెక్టర్ సాలార్‌జంగ్ మ్యూజియం, హైద్రాబాద్.

డాక్టర్ కె.సత్యమూర్తి, హెడ్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిస్టరీ, ఎస్.జీ.డి.ఎస్, కాలేజి, హిందూపూర్, అనంతపురం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

అధ్యాయం - 1

# శాతవాహనులు

◆ సి. సోమసుందరరావు ◆

శాతవాహనులు వింధ్యపర్వత శ్రేణి ఇవతల ఉన్న ఆంధ్రగణశాఖ. ఆ శాఖ ఐతరేయ బ్రాహ్మణకాలం నుంచీ ఉంది. ఈ శాతవాహనుల పుట్టుపూర్వోత్తరాలు ఏమిటో, వారి తొలి నివాస ప్రాంతాలు ఎక్కడో, వాళ్ల వంశవృక్షం ఏమిటో, కాలక్రమం ఏమిటో చిక్కుముడివీడని సమస్యలుగానే మిగిలిపోయాయి. వీటికి పరిష్కారాలు ఇంకా తేలవలసి ఉంది. ఈ అధ్యాయంలో ఈ సమస్యలనన్నింటిని ఒక వరసక్రమంలో చూద్దాం. శాతవాహనుల చరిత్రను పునర్‌నిర్మించ ప్రయత్నిద్దాం.

చారిత్రకంగా శాతవాహనులకు పూర్వమే ఆంధ్ర ప్రాంతం తొలిసారిగా మౌర్య చక్రవర్తి అశోకుని పాలనాకాలంలో వెలుగులోకి వచ్చింది. కర్నూలు జిల్లాలోని ఎర్రగుడి శాసనం (ఇఐ II.246 XXX II : 1) రాజుల మందగిరి శాసనం (అదే ఆధారం xxxv:40) ఈ విశేషాన్ని వెల్లడి చేస్తున్నాయి. అలాగే గుంటూరు జిల్లాలోని అమరావతిలోని మరో శాసనాన్ని బట్టి యిది వెల్లడవుతోంది ఈ శాసనం శిథిలమైంది. బహుశా అశోకుడిదే అయి వుంటుంది (ఇదే మూలం xxxv:40). ఆంధ్ర ప్రాంతం మీద మౌర్య ప్రభావం విస్తరించు కున్నదనడంలో సందేహం లేనేలేదు. ఈ విషయం ఉత్తరాన నలుపు నగిషీపాత్రలు (ఎన్‌బిపి), విద్ధాంక నాణేలు వెల్లడవడంబట్టి తెలుస్తోంది. ఏమైనా అశోకుని కళింగ జైత్రయాత్ర గురించీ, దానివల్ల సంభవించిన ఉత్పాతం గురించీ మనకి తెలుస్తున్నప్పటికీ ఆంధ్రప్రాంతం మీద దండయాత్ర చేసినట్టు ఎలాంటి సమాచారమూ అందడంలేదు. అలాంటి సమాచారం లభ్యమై వుంటే అశోకునికి ముందే ఈ ప్రాంతం మౌర్యుల ఆధిపత్యం కింద ఉండేదనో, లేదా కళింగ జైత్రయాత్ర తర్వాత ఆంధ్రులు అశోకునికి లోబడి ఉన్నారనో తేల్చడానికి వీలుండేది. భువనేశ్వర్ దగ్గర ఖారవేలుని హథిగుంఫ శాసనం దొరికింది. నందులు కళింగ ప్రాంతాన్ని పాలించి ఉంటారని చెప్పడానికి తగ్గ ఆధారం కొంత ఇందులో ఉంది. ఈ కళింగ ప్రాంతంలో ఇవాళ్టి ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరకోస్తా జిల్లాలు కలిసి ఉన్నాయి. ఏది ఏమైనప్పటికీ 'ఆంధ్ర' అన్న పదం ఒక్క మౌర్యశాసనాల్లో మాత్రమే కనిపిస్తోంది. మౌర్యులకు పూర్వం వర్తకులు, మతప్రచారకులు ఉత్తరాది నుంచి వచ్చి ఉంటారనడానికి తగ్గ ఆధారమూ లభ్యమైంది. రోమిలాథాపర్ చెప్పినట్టు (2004:74) అశోకుని శిలాశాసనాలు ఉన్నచోటుల్లోనూ, కర్ణాటకలో తవ్వకాలు జరిపిన తావుల్లోనూ ఉత్తరాది వస్తు సముదాయం కనిపించింది. అయితే, ఇది ఎంత స్వల్పంగా ఉందంటే, మౌర్యపాలన స్థానిక సంస్కృతులు వర్ధిల్లడానికి తగ్గ స్వేచ్ఛని ఇచ్చిందనే తేటతెల్లం అవుతుంది. మౌర్యపాలన సుదూర వ్యాపారానికీ, బౌద్ధమత వ్యాప్తికీ అవకాశాలు కూడా కల్పించింది (రాజేంద్రప్రసాద్ 1994:9).

మౌర్యులు కృష్ణ, తుంగభద్ర లోయల్ని అధీనంలో వుంచుకుని పాలనాపర యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. దిగువ శ్రేణి పాలనాపర సోపాన శ్రేణిని స్థానికులకే వదిలిపెట్టి, పై నుంచి అజమాయిషీ చేసే పనినే తమ అధీనంలో ఉంచుకున్నారు. ఇందుకు కారణం కృష్ణ, తుంగభద్ర లోయల్లోని బంగారు గనులు, వజ్రాల లాంటి రత్నాలను వెలికితీయడం కావచ్చు. మౌర్య సామ్రాజ్యం స్థానిక ఏలికల నుంచి కప్పాలు తీసుకున్నట్టు కనిపిస్తుంది. కాని సుంకాల వసూళ్ళకు తగ్గ పాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసినట్టు కనిపించదు. రోమిలా థాపర్ చెప్పినట్టు (2004:71-73) "కొంతమంది స్థానిక ఏలికలు చుట్టుపక్కల వున్న అటవీ ఉత్పత్తుల్ని అందించి ఉండవచ్చు." అలాగే గనులలో పనికి, పనివాళ్లని సమకూర్చి ఉండవచ్చు" వర్తకులకు కావలసింది "ఆ ప్రాంతంలోని ఆర్థిక వ్యవస్థని పునర్వ్యవస్థీకరించడంకంటే ఆటవికులు సేకరించిన అటవీ ఉత్పత్తుల్లాంటి వాటిని మూటకట్టుకోవడం". మౌర్యుల పాలనాకాలంలో 'కుమారులు' (యువరాజులు) దక్షిణాపథంలోని ప్రాంతాలను పాలించి ఉంటారు. బ్రహ్మాణి, సిద్ధపుర, జతింగ - రామేశ్వర ప్రాంతాల్లో శిలాశాసనాలు దొరికాయి. వీటిల్లో సువర్ణగిరిలో వున్న ఆర్యపుత్ర గురించిన ప్రస్తావన ఉంది ఈ సువర్ణగిరి కర్ణాటకలోనో, దక్షిణ ఆంధ్ర ప్రాంతంలోనో ఉండి వుండాలి. అయితే, అలాంటి ప్రస్తావన ఏదీ ఆంధ్రలో దొరికిన అశోకుడి శాసనాల్లో లేదు. పదమూడో అశోక శిలాశాసనంలో (ఇఐ II : 246) ఆంధ్రుల గురించీ, భోజుల గురించీ, పులిందుల గురించీ ప్రస్తావన ఉంది. సామ్రాజ్యపు ఎల్లల్లో వీళ్లు ఉన్నట్టుగా వుంది. కర్నూలు జిల్లాలోని అశోక సాక్ష్యాధారాల బట్టి ఇది ధ్రువపడుతుంది.

# శాతవాహన పూర్వదశ

మౌర్యానంతరం, శాతవాహనులకు పూర్వం దశలో (క్రీ.పూ. రెండు, ఒకటి శతాబ్దాలలో) అనేక చిన్నాచితకా స్థానిక ఏలికల పాలన వచ్చింది. వీళ్ళల్లో కొంతమంది, శాతవాహనులు తీరస్థ ఆంధ్ర ప్రాంతాన్ని ఆక్రమించుకున్న తర్వాత కొనసాగే వుంటారు. వాసిష్ఠీపుత్ర పులుమావి తీర ప్రాంతాన్ని ఆక్రమించుకున్న శాతవాహన చక్రవర్తి. ఈ స్థానిక ఏలికల్లో ప్రముఖులైన వారిలో కుబిరకుడు (భట్టిప్రోలు అవశేష పేటిక శాసనం బట్టి తెలుస్తోంది), సోమకుడు (వడ్డమాను శాసనంలో ప్రస్తావితం) ఉన్నారు. ఈ ఏలికలు "రాజన్" అన్న బిరుదును స్వీకరించడం గమనార్హం. ఒకప్పుడది మహాచక్రవర్తి అశోకుని బిరుదు. కుబిరకుడు "నిగమ"తో అనుసంధించుకున్న అంశాన్ని గమనించాలి. ధాన్యకటక శాసనం "గోష్టుల" గురించీ, "నిగమాల" గురించీ ప్రస్తావిస్తుంది. దీన్నిబట్టి ప్రవర్ధమానంగా వున్న వాణిజ్య, ఆర్థిక కార్యకలాపాన్ని ఏలికలు ప్రోత్సహించినట్టు తెలుస్తోంది.

గుంటుపల్లి, వేల్పూరు శాసనాన్ని బట్టి విద్వాంసులు "సద" అన్న వంశాన్ని గుర్తించారు. ఈ వంశంవాళ్ల నాణేలు గుంటూరు, ప్రకాశంజిల్లాల నుంచి విజయనగరం దాకా లభ్యమయ్యాయి. శిలాశాసనాల ఆధారంగాను, నాణేల ఆధారంగాను "సదా"లు అయిదుగురు పాలకులని పి.అశోక్‌ప్రసాద్ (1994:22-25) అంటారు. వాళ్లు సిరిసద, మహాసద, అశోకసద, శివసద, శివమకసద. మొదటి ఆయన తప్ప మిగిలిన నలుగురు నాణేలు జారీ చేశారు. బహుశా వ్యవస్థాపకుడైన సిరిసద గురించి గుంటుపల్లి శాసనాన్ని బట్టి తెలుస్తుంది. ఆయన ఖారవేలు హాథిగుంఫ శాసనం బాణీలో మహారాజ, మహామేఘవాహన అని వ్యవహృతం అయినట్టు ఉంది. వేల్పూరు శాసనం బట్టి ద్వితీయ పాలకుడు మహారాజు అని తెలుస్తోంది. మూడో, నాల్గో ఏలికలు వేయించిన నాణేల బట్టి తెలుస్తున్నారు. అయిదో కడపటి ఏలిక నాణేల బట్టీ, అమరావతి శాసనం బట్టీకూడా తెలుస్తున్నాడు.

ఈ పాలకుల హోదాని వివిధరకాలుగా గణించారు. 'సదా' పాలకులు ఖారవేలుని విస్తృత భూభాగంలో రాజకీయ ప్రతినిధులుగానో, పాలక ప్రతినిధులుగానో ఉన్నారని వి.సుందరరామశాస్త్రి అభిప్రాయపడితే, ప్రసాద్ (ఇదే ఆధారం) వీళ్లు స్వతంత్ర పాలకులని అభిప్రాయపడ్డారు. సిరిసద (గుంటుపల్లి శాసనం), మహాసద (వేల్పూరు శాసనం) "మహారాజు"లుగా వ్యవహృతం అవడంబట్టి చూస్తే రాజ హోదా ఉన్నట్టు కనిపిస్తుంది. వాళ్లు ఖారవేలునికి సామంతులు అన్న వాదం నిలువదు. వాళ్ల పాలనాప్రాంతం శ్రీకాకుళం నుంచి ప్రకాశం, నెల్లూరు జిల్లాల దాకా విస్తరించుకుని వుందని, వాళ్ల కాలం మలిశాతవాహన దశకు ముందుదని (ఇదే ఆధారం : 24) ప్రసాద్ (ఇదే ఆధారం : 25) అంటారు. వాళ్ల పాలన క్రీ.పూ. మొదటి శతాబ్ది నుంచి క్రీ.శ. మొదటి శతాబ్దం దాకా సాగినట్టు, వాసిష్ఠీపుత్ర పులుమావి ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకునే దాకా సాగినట్టు రెడ్డిద్వయం (1985) అంటున్నారు. గుంటూరు జిల్లాలోని ధరణికోట – అమరావతి, వడ్డమాను ప్రాంతాల్లో చాలాభాగం 'సదా' వంశ నాణేలు లభ్యం కావడం రీత్యా చూస్తే ధరణికోట వాళ్ల రెండో రాజధాని అయినట్టు కనిపిస్తుంది. అది మలిశాతవాహనుల రాజధానిగా తర్వాత మారింది.

కృష్ణ, తుంగభద్ర ప్రాంతంలో ఈ దశకు చెందిన మహారథుల నాణేలు లభ్యమయ్యాయి. వీరాపురం తవ్వకాలలో మహాహస్తిన్, శివమహాహస్తిన్, శివస్కందహస్తిన్, ఖడపోరిహస్తిన్ పేర్లు బయటపడ్డాయి. (టి.వి.జి.శాస్త్రి ప్రభృతులు 1984: 98) ప్రతి పేరుకు ముందు "మహారథి" అని చేరి ఉంది. మహారథులు చంద్రవల్లి, కొల్హాపూర్ల నుంచీ విఖ్యాతులు. వీళ్లు శాతవాహనాత్పూర్వం వాళ్లు అని అంటారు. ఈ వంశావళి "హస్తిన్" అయి వుండవచ్చు. వీళ్ల నాణేల మీద ఏనుగు బొమ్మ ప్రస్ఫుటంగా ఉండడం గమనించదగ్గ అంశం. కొండాపూర్, హైద్రాబాద్‌లలో లభ్యమైన మహారథి నాణేలు మీద వృషభ, సింహముద్రలు ఉండడమూ కనిపించింది. కోటిలింగాల స్తరీకృత పొరలలో గోభద, సమగోప, నారనలాంటి ఏలికల నాణేలూ లభ్యమయ్యాయి (పి.వి.పి.శాస్త్రి 1997). ఇవి తొలిశాతవాహనుల నాణేలపైన ఉన్నాయి. ఈ మహారథులు క్రీ.పూ. ద్వితీయ, ప్రథమ శతాబ్దాలలో పాలించి వుంటారు.

తెలంగాణా ప్రాంతంలో గుర్రంబొమ్మ, కొన్నిచోట్ల వృషభ లాంఛనం వున్న నాణేలు వెలువడ్డాయి. వాటిమీద "మహా తలవర" అని ముద్రితనామం ఉంది. ఒక నాణెం మీద మహాతలవర బిరుదంతోబాటు శివసేవక అన్న నామమూ ఉంది. ఈ పదబంధం ఇక్ష్వాకుశాసనాల్లో పాలించే ఏలికలకూ, సైన్యాధిపతులకూ సంబంధించి ఎక్కువగా కనిపిస్తుంది. రెడ్డిద్వయం (1983 : 78-85) ఈ పదబంధాన్ని "తలారి" అన్న మాటతో అనుసంధిస్తారు. తలారి అంటే గ్రామస్థాయిలో శాంతిభద్రతల్ని పర్యవేక్షించేవాడు. ఈ మాటనే తలైవాన్‌గానూ చెప్పవచ్చు. అంటే తమిళంలో అధిపతి అని అర్థం.

ఈ అధిపతులు (ఇవాల్టి) ఆంధ్రప్రదేశ్‌లోని అనేక ప్రాంతాల్లో శాసనాన్ని, నాణేల్ని వెలువరించారని చెప్పవచ్చు. అంటే శాతవాహనుల ఆధిపత్యం కోస్తాఆంధ్ర ప్రాంతానికి విస్తరించక మునుపే వాళ్లు పరిపాలించారన్నమాట. ఏది ఏమైనా, తెలంగాణాలోని

కొందరు అధిపతులు చిముఖ, శాతవాహన, శాతకర్ణ ప్రభృతులకు సమకాలికులయి వుండవచ్చు ఏమంటే ఈ ఏలికల నాణేలు ఆ ప్రాంతంలో లభ్యమయ్యాయి. అదే విధంగా, శాతవాహనులు తీర ఆంధ్రప్రాంతాన్ని తమ అధీనంలోకి తెచ్చుకున్నాక కూడా కొంతమంది అధిపతులు వంశ పారంపర్యంగా వస్తున్న ప్రాంతాల్ని పాలించే ఉంటారు. ఏదో నామకః శాతవాహన సార్వభౌమత్వాన్ని మన్నించి వుంటారు.

## శాతవాహనులు, ఆంధ్రులు

శాతవాహనులు వింధ్యపర్వతశ్రేణికి దక్షిణానవున్న ఆంధ్ర తెగగా గుర్తించవచ్చు. ఐతరేయ బ్రాహ్మణ కాలంనుంచీ ఆ ప్రాంతంలోనే ఉందనీ మనకు తెలుసు అయినా, ఇంతకుముందే ప్రస్తావించుకున్నట్టు వీళ్ల పుట్టుపూర్వోత్తరాలు ఏమిటో తెలియకుండా మసక కమ్ముకుపోయాయి. ఈ రాజవంశాన్ని పురాణాల్లో ఆంధ్ర అనీ, ఆంధ్రజాతీయులనీ, ఆంధ్రభృత్యులనీ రకరకాలుగా వ్యవహరించారు. ఈ వంశంలోని మొట్టమొదటి రాజును ఆంధ్రజాతీయుడని పేర్కొన్నారు. తర్వాత వాళ్లను ఆంధ్రులన్నారు. కొన్ని సందర్భాల్లో ఆంధ్రభృత్యులనీ ఉంది. ఈ గందరగోళం చాలదన్నట్టు, ఈ నామాంకిత రాజుల్నే ఆంధ్రుల కిందా, ఆంధ్రభృత్యులకిందా పురాణాలు చేరుస్తున్నాయి ఈ రాజులలో మొదటి వాడు శిశుక లేదా శిప్రక లేదా సింధుక (నానేఘాట్ చిత్ర ముద్రిత శాసనంలోని శిముఖ) అని, సుశర్మను అంతమొందించి ఆంధ్ర రాజ్యాన్ని స్థాపించినవాడు అని చెబుతున్నాయి. ఈ సుశర్మ కాణ్వవంశంలో కడపటివాడు. బహుశా క్రీ పూ. తొలి శతాబ్దం అయి వుండవచ్చు (పర్గిటెర్ 1962 38). ఇక్కడ శిముఖుడు కాణ్వవంశ భృత్యుడని ఉంది (ఇదే గ్రంధం). బహుశా ఆంధ్రులు మొదట్లో కణ్వవంశీయులకు సామంతులై వుంటారని పురాణాలు చెపుతున్నాయి. అయితే ఆంధ్రప్రాంతం మీద కణ్వ సార్వభౌమత్వం సాగినట్టు చెప్పడానికి ఇతర ఆధారాలేవీ లేవు. ఆ రకంగా ఆంధ్రభృత్యులు అనేమాట "ఆంధ్ర సేవకులు" అన్న అర్థంలో వుండకపోవచ్చు. కాని ఆంధ్రులు ఆదిలో సామంతులు అని చెప్పవచ్చు (భండార్కర్ 1933 : 34). ఇక్ష్వాకులు (పురాణాలలో శ్రీపర్వతీయులుగా ప్రస్తావించినవాళ్లు), ఆభీరులు, తదితరులు ఆంధ్రులకు సామంతులు అనీ చెపుతారు (పర్గిటెర్ 1962 : 45). ఈ అంశాలనన్నింటినీ దృష్టిలో వుంచుకుని చూస్తే కణ్వుల తర్వాత వచ్చిన వంశాన్ని సమానార్థక పదాలు అయిన "ఆంధ్రులు" "ఆంధ్ర జాతీయులు", "ఆంధ్రభృత్యులు" అని సూచించినట్టు చెప్పవచ్చు దీని ఆధారంగా ఇవాళ చాలామంది పండితులు శాతవాహనులు, ఆంధ్రులు ఒకరేనని అంటున్నారు.

ఈ వాదాన్ని అంగీకరించకుండా వి.యస్.సుక్తాంకర్ (ఎబిఒఆర్ఐ 1 : 21-44) శాతవాహనులు ఆంధ్రులలో ఒక ఉపవంశం అని అంటారు. పురాణ ఆకరాలలోని రాజనామావళికి, అలాగే నాణేల ఆధారాలకూ, శాసన ఆధారాలకూ సారూప్యతలు ఉండడానికి కారణం పురాణాలలో ఆంధ్రుల గురించీ, ఆంధ్రభృత్యుల గురించీ ప్రస్తావించడం అనీ, ఇవి రెండూ రెండు వంశాలకు చెందినవనీ ఆయన భావన.

పురాణాలలోని ఆంధ్రులూ, శాసనాలలోని శాతవాహనులూ వేర్వేరు అని ఋజువు చెయ్యడానికి ఆయన, తొలిశాతవాహనులు ఆంధ్రప్రాంతాన్ని పరిపాలించలేదని దాఖలా చూపిస్తున్నారు. శాతవాహనుల గురించిన తొట్టతొలి ఆధారాలు మహారాష్ట్ర నుంచే వస్తున్నాయన్నది నిజం. శాతకర్ణి నాణేలు, కృష్ణ శాతకర్ణి శాసనాలు, పైఠాన్‌కి సంబంధించిన సాహిత్య ఉల్లేఖనాలు మహారాష్ట్ర ప్రాంతంమీద వాళ్ల ఆధిపత్యాన్ని సూచిస్తున్నాయి. పైఠాన్ వాళ్ల అధికారకేంద్రం అని ఆ ఉల్లేఖనలు తెలియ చేస్తున్నాయి. ఏమైనా, గౌతమీపుత్ర శాతకర్ణి తనయుడైన వాసిష్ఠీపుత్ర పులుమావి కాలం నుంచీ, వాళ్ల శాసనాలు ఆంధ్ర ప్రాంతానికి చెందినవే (బెర్గెస్ 1970 : 100) అందుచేత ఆది నుంచీ శాతవాహనులు ఆంధ్ర సార్వభౌములా కాదా అన్న విషయాన్ని అలా వుంచినా పురాణాలలోని ఆంధ్రులతో వాళ్ల సారూప్యతని కాదనడానికి లేదు బహుశా రాజవంశావళి పేరు శాతవాహన అనీ, గణనామం ఆంధ్ర అనీ చెప్పుకోవచ్చు సంప్రదాయానుసారం శాతవాహన నామాన్నే శాసనాల్లో వాడి వుండవచ్చు. గణనామం పురాణాల్లోని ఆంధ్ర అయి వుండవచ్చు ఆ రకంగా శాతవాహనులు ఆంధ్ర జాతీయులు, అంటే ఆంధ్రజాతి లేదా గణం అని చెప్పవచ్చు. అయితే ఆంధ్ర, శాతవాహన ఉభయుల పుట్టుపూర్వోత్తరాలు ఏమిటి?

ఐతరేయబ్రాహ్మణం ప్రకారం ఆంధ్రులు విశ్వామిత్రుని తనయుల ద్వారా ఆయన సంతతికి చెందినవాళ్లు. పైనే చెప్పుకున్నట్టు వాళ్లు వింధ్యశ్రేణి ఇవతలి ప్రాంత ప్రజలు. మహాభారతంలో వాళ్లు కౌరవపక్షంలో వున్నట్టు ప్రస్తావన ఉంది బౌద్ధసాహిత్యంలో వాళ్లని 'అంధకు' లని ప్రస్తావించారు. వాళ్ల నివాస ప్రాంతం 'అంధక రర' అనీ వుంది (ప్రాచీన భారతదేశం IV 19 · 20). తొలి పల్లవ కాలంనాటి మైదవోలు దానపత్రంలో ప్రస్తావితమైన "ఆంధ్రపథం" ఇదే (ఇఐ VI.86).

చంద్రగుప్త మౌర్యుని కాలంనాటికి ఆంధ్రులు మౌర్యుల తర్వాత అంతటి రాజకీయ ప్రాధాన్యం సంతరించుకున్నారు వాళ్లకి ముప్ఫై దుర్గాలు, లక్ష కాల్బలం, 2000 ఆశ్వికదళం, వెయ్యి ఏనుగులు వున్నట్టు మెగస్తనీస్ రాశాడు (మజుందార్

1960 : 342). వారసత్వ పోరులో అశోకుడు జయకేతనం ఎగరేశాక ఆయన కళింగను దండించాలని దృష్టి మళ్లించాడు. సింహాసనం అధిష్ఠించాక ఎనిమిదో సంవత్సరంలో ఆయన ఆ కర్తవ్యాన్ని పరిపూర్తి చేశాడు. కళింగ యుద్ధం తర్వాత తమకూ మూడుతుందేమోనన్న భయంతో ఆంధ్రులు అశోకునికి లొంగిపోయి ఉంటారు. అందుకే శిలాశాసనం XIII (ఇఇ II : 246) వెల్లడిస్తున్నట్టు ఆంధ్రులకు సామంత స్థాయి వచ్చి వుంటుంది. అదే విధంగా ఎర్రగుడిపాడులో (ఇదే ఆధారం XXXII : 1) రాజుల – మందగిరిలో (ఇదే ఆధారం XXXI : 211) అమరావతిలో శిథిలస్థితిలో (ఇదే ఆధారం XXXII : 1) లభ్యమైన అశోక శిలాశాసనాలను బట్టి ఈ విషయం వెల్లడవుతోంది.

ఇక శాతవాహనుల గురించి. శాతవాహనకు 'శత'స్వారి అశ్వం వుండేదని అభిధాన చింతామణి (క్రీ.శ.పన్నెండవ శతాబ్దం) తెలియజేస్తోంది. దీనికి ఒక శతాబ్దం ముందటిదైన "కథా సరిత్సాగరం", శాతవాహనుడు దీపకర్ణి పుత్రుడని తెలియచేస్తోంది. "కథా సరిత్సాగరం"లోని కథలు క్రీ.శ. మొదటి శతాబ్దానికి చెందిన గుణాఢ్యుని 'బృహత్కథ' నుంచి గ్రహించినవే. శాతవాహనుడు దీపకర్ణి అనేరాజు తనయుడని ఈ కథాసాగరం తెలియజేస్తుంది ఇది ప్రకటించే ఐతిహ్యం ప్రకారం ఆ రాజు పుత్ర సంతతికోసం ఆరాటపడ్డాడట. శివుడు ఆయన కలలో ప్రత్యక్షమై ఆ మరుదినం వేటకు వెళ్లమని ఆదేశించాడట. అలా వెళితే అడవిలో ఒక శిశువు దొరకవచ్చని చెప్పాడట. దీపకర్ణి స్వప్న ఆదేశాన్ని మన్నించి వేటకు వెళ్లాడు. అక్కడ ఒక సింహంమీద అటూ ఇటూ కాళ్లు వేసుకుని స్వారీ చేస్తున్న శిశువు కనిపించాడట. ఆ రాజు ఆ సింహాన్ని సంహరించి, ఆ పిల్లవాణ్ణి తన పుత్రునిగా స్వీకరించాడట. ఐతిహ్యం ప్రకారం అది సింహంకాదు. శాపవశాత్తూ సింహరూపం పొందిన ఒక యక్షుడట. ఆ యక్షుని పేరు శత. ఆ బాలకునికి శాతవాహనం స్వారీ జంతువు కావడంతో శాతవాహనుడన్న నామం స్థిరపడిందట. ఈ ఐతిహ్యం ఇలా వుంటే శాతవాహన అన్నపేరు సప్తవాహన నుంచి వచ్చిందనీ అంటారు. సప్తవాహనుడనేది సూర్యనామాల్లో ఒకటి. శాతవాహనులు సూర్య ఆరాధకులు కాబట్టి ఆ పేరు అలా వచ్చిందనీ వివరిస్తారు (ఎబిఒఆర్ఐ XXVII :260). శాతవాహన అంటే అశ్వికుడు లేదా రౌతు అనీ, శాతవాహనులకు పటిష్ఠమైన అశ్వికదళం వుండేదనీ శాస్త్రి (1998 : 20) భావన.

అయితే ఇంతకుముందే ప్రస్తావించుకున్నట్టు పురాణాలలో ఆంధ్రులవర్గంలో రాజుల క్రమం పేర్లతో ఉంది (అలాంటి పట్టికే ఆంధ్రభృత్యుల కిందా వుంది) కాని శాతవాహనుని పేరైనా పురాణాలు ప్రస్తావించలేదు. ఈ రాజులలో శిముక అగ్రస్థానంలో వున్నాడు. శాసనాలలో శాతవాహన కులం అన్న ప్రస్తావన ఉంది. ఒక్క నానెఘాట్ చిత్రముద్ర శాసనంలో మాత్రం కుమార లేదా శాతవాహన యువరాజు అన్న పేరు కనిపిస్తుంది (ఎఎస్‌డబ్ల్యుఐ V · 60) ఆయన రాజు అయినట్టు ఎక్కడా సమాచారంలేదు. 'శత', 'శతి' అనే మాటలు ఉన్న నాణేలు తెలంగాణ, మహారాష్ట్రలలో లభ్యమయాయి (జెఎన్ఎస్ఐ XX అనుబంధం). శత అన్నది శాతవాహనకో, శాతకర్ణికో హ్రస్వ సంకేతం అయి ఉంటుంది. ఈ నాణేలు వంశస్థాపకుడైన శాతవాహనునివని విజ్ఞులు అంటారు. అతను శిముక పూర్వుడనీ అంటారు. కొంచెం అంతరాలలో అవి "రాజు సిరిసద వాహనస" (రాజుశ్రీసదవాహన) అన్న గాథని తలపిస్తాయి (ఇదే అధారం VII.2)

శాతవాహనుడు ఈ వంశ వ్యవస్థాపకుడని, ఆయన పేరుమీదే ఈ రాజవంశం ఉందనీ మిరాశి (1954 : 205-206), రామారావు (1971) అంటారు. అయితే కతారె (ఐహెచ్‌క్యు XXVII: 210), పి.ఎల్.గుప్త (జెఎన్ఎస్.ఐ XVI : 86) ఇతను క్రీ.పూ. మొదటి శతాబ్దంవాడని అంటారు. మిరాశి, రామారావు నాణేలు ముద్రిత సూక్తులకు సంబంధించిన పురాలిపి శాస్త్ర అంశాల్ని, శాతవాహన శాసనాలతో పోల్చి, ఈ వంశస్థాపకుడు నానెఘాట్ చిత్రముద్ర శాసనాలలోని కుమార శాతవాహనుడే అని తీర్మానం చేశారు. భారతదేశంలో నాణేల చరిత్ర పరిణామక్రమాన్ని బట్టీ ఈ పధకాల మీద రాసిన దాన్ని బట్టీ రాజు పేరును, బిరుదును బట్టి ఇతని కాలం క్రీ.పూ. రెండు, ఒకటి శతాబ్దాలు మించదని గుప్త అంటారు.

ఈ వంశస్థాపకుడు శాతవాహనుడుకాదని ఇంతమంది పండితులు ఎన్ని వాదాలు ముందుకు తెచ్చినా నేవస తవ్వకాలని బట్టి (సంకాలియా ప్రభృతులు 1960 : 171) శాతవాహనుడు ఓ శాతకర్ణి వారసుడని వెల్లడవుతుంది. నాల్గో దశ పైపొరలో శాతవాహన రాజు నాణేలు లభ్యమయ్యాయి. శాతకర్ణి నాణేలు అదే దశలోని తొలిపొరలో లభ్యమయాయి. చిముక శాతవాహనుని నాణేలు లభ్యమవడంతో అతనే శాతవాహన నామం ధరించిన మొదటివాడని, అతనికి ముందు మరొకరు వుండే అవకాశంలేదని, నాణేల మీదవున్న శాతవాహను డితనేనని ఎ ఎమ్.శాస్త్రి (1998 . 50) భావిస్తున్నారు. అతనే వ్యవస్థాపకుడన్నది దీనివల్ల తేలకపోయినా ఒక విషయం ధృవపడుతుంది. అదేమిటంటే శాసనాలని బట్టి, పురాణాలని బట్టి శిముక తొలి పాలకుడని, అతనినే శాతవాహనునిగా వ్యవహరిస్తారని. నానెఘాట్ ప్రతిమాముద్ర శాసనంలో "రాయశిముక శాతవాహనో సిరిమతో" అన్న పేరు వుంది కులసంబంధ సూచనలేవీ లేవు కృష్ణ (శాతవాహనకులే) గౌతమీపుత్రశాతకర్ణి (శాతవాహన కుల యశ పరితపణాకర (శాతవాహన రాజవంశ వ్యవస్థాపకుడు) విషయంలో మాదిరికాక 'శిముక' నామమే శాతవాహనగా వ్యవస్థితమై వుండవచ్చు, ఆ రాజవంశం ఆయన పేరు మీదనే వర్ధిల్లి ఉండవచ్చు

# శాతవాహనుల స్వస్థానం

శాసనాల్లోని శాతవాహనులు, పురాణాల్లోని ఆంధ్రులు అభిన్నమైతే వాళ్ల జన్మస్థానం ఏమిటై వుంటుంది? వాళ్లు
ఆంధ్రదేశంలో ఒక రాజకీయ శక్తిగా ఆవిర్భవించారా? చాలామంది చరిత్రకారులు ఈ చిక్కుముడి విప్పడానికి ప్రయత్నించారు.
ఈ విషయంలో నాలుగు సిద్ధాంతాలు వచ్చాయి. ఓ ఫలానా స్థానమే వాళ్ల జన్మస్థానం అని ప్రతి సిద్ధాంతమూ ప్రతిపాదిస్తూ వుంటుంది.
**బళ్లారి :** ఈ వాదాన్ని సుక్తాంకర్ ఒక్కరే (ఎబిఒఆర్ఐ 1:21) ప్రతిపాదించారు. ఆయన తన వాదనకు రెండు శాసనాల్ని
ఆధారం చేసుకున్నారు. ఒకటి మైకదోని శాసనం (లోగడ మద్రాస్ రాష్ట్రంలోని బళ్లారి జిల్లా, ప్రస్తుతం కర్నూలు జిల్లాలోని
ఆదోని తాలూకా). ఇది కడపటి శాతవాహన చక్రవర్తి పులుమావికి (ఇఐ నిఖీ : 155) చెందింది. రెండో హీరహడగల్లి
తామ్రపత్రాలు. ఇవి నాల్గో శివస్కందవర్మవి (ఇదే ఆధారం 1.5). వీటిలో శాతవాహని హార శాత(వా?) హని రర్థలని ప్రస్తావన
ఉంది. ఇవి రెండు శాతవాహనుల పేరుమీద వెలసిన జిల్లా, రాష్ట్రాలు. ఓ ఫలానా రాష్ట్రంగానీ, ప్రాంతంగానీ ఆ ప్రజల
పేరుమీద చలామణీ అవాలంటే ఆ ప్రజలే అక్కడ మొదట్లో స్థిరవాసం కలవాళ్లై ఉండాలి. ఉదాహరణకు మాగధుల పేరుమీద
మగధ, కళింగుల పేరుమీద కళింగ, మత్స్యసంతతి పేరుమీద మత్స్యదేశం వగైరాలు ఏర్పడినట్టు.

సుక్తాంకర్ తన వాదనల్ని అరకొర సమాచారంమీద ఆధారపడి రూపొందించడం పొరబాటు. ప్రాచీనకాలంలో ఫలానా
ప్రాంతంలో తొలినివాసం ఏర్పరుచుకున్న ప్రజల పేరుమీద ఆ ప్రాంతాన్ని పిలవడం ఆచారమే. అయితే మైకదోని శాసనం
వేయించిన కడపటి రాజు దాకా అక్కడ శాతవాహన పరిపాలన వున్నట్టు ఆధారాలు లేవు. తమ పరిపాలన ఆవిర్భవించిన నాటి
నుంచీ శాతవాహనుల ప్రభుత అక్కడ వుందని చెప్పడం సాహసమే అవుతుంది. అంతేకాదు, సుక్తాంకర్ వాదనలో మరో
లొసుగూ ఉంది. ఆంధ్ర ప్రాంతం శాతవాహనుల తొలి ఆవాసం అయి వుండదని ఆయన దృఢంగా అంటున్నారు. ఏమంటే
గౌతమీపుత్రశాతకర్ణి తనయుడైన వాసిష్ఠీపుత్ర పులుమావి కాలం దాకా శాతవాహన ఏలుబడి వున్నట్టు సాక్ష్యాలు లేవని ఆయనే
అంటున్నారు. ఈ ప్రాంతం గౌతమీపుత్ర శాతకర్ణి కాలంలో శాతవాహనుల ఏలుబడి కిందకి వచ్చింది కాబట్టి, ఈ ప్రాంతం
వాళ్ల అసలు స్వస్థానం అయివుండదు. అంతేకాదు, ఆయన తీసుకువచ్చిన పోలిక కూడా దోషపూరితం. ఏమంటే ఈ సందర్భంగా
ప్రస్తావించిన ప్రాంతాలు ఆ తెగల/గణాల పేరుమీద విలసిల్లినవి, మరి "శాతవాహన" నామం పాలించే రాజవంశానిది.
**విదర్భ :** ఈ వాదాన్ని వి.వి. మిరాషి ప్రతిపాదించారు (జెఎన్ఎస్ఐ 11 : 92). ఆయన ఖారవేలుని విజయం గురించి
ప్రస్తావిస్తూ తన వాదానికి శ్రీకారం చుడతారు. ఈ విజయం గురించి హథిగుంఫ శాసనం తెలియజేస్తుంది. శాతకర్ణిని ఏమాత్రం
ఖాతరు చెయ్యకుండా అతను తన సైన్యాన్ని కన్హబెర్నునది దాకా నడిపించాడు. ఈ నది వైన గంగ ఉపనది అయిన కన్హన్ అని
మీరాశి అంటారు. ఈ నది విదర్భ ప్రాంతం గుండా ప్రవహిస్తుంది. అంచేత ఈ ప్రాంతమే వాళ్ల తొలి ఆవాసం అని ఆయన
వాదం. "బేనకటక సామి" అన్నది గౌతమీపుత్రశాతకర్ణి బిరుదు. అది ఈ ప్రాంతాన్నే సూచిస్తుంది, ఇదే ఆది నుంచీ వాళ్ల
ఆధిపత్యం కింద వుంది అని ఆయన ఊహ. ఈ ప్రాంతం మీద ఖారవేలుని దండయాత్రని సూచించడం అంటే ఈ ప్రాంతం
మీద శాతకర్ణి సార్వభౌమత్వాన్ని మాత్రమే సూచించడంగాని, ఇతర ప్రాంతాల మీద అతని సార్వభౌమత్వం లేదనడంకాదు.

గౌతమీపుత్రశాతకర్ణి బిరుదు బేనకటక అనేది ఒక నగరం. వెన్న లేదా వైన గంగ, అదీ ఒకటేననడం కుదరదు.
అయితే విదర్భ గౌతమీపుత్రశాతకర్ణి సామ్రాజ్యంలో భాగంగానే ఉంది. ఏమంటే అది ఆయన ఏలుబడి సాగిన ఇతర ప్రాంతాలతో
చేరివుంది. ఈ విషయాన్ని రాణి బాలశ్రీ వేయించిన నాసిక్ ప్రశస్తి (శాసనం) తెలియ చేస్తోంది. విదర్భకీ, శాతవాహనులకీ
సంబంధం వుండడం గురించి అంతకుముందు నుంచీ వాదాలున్నాయి. అవి నిలవడంలేదు. శాతకర్ణినాటి ఒకటి రెండు
నాణేలు తప్ప ఇతర ఆధారాలు లేవు.
**ఆంధ్ర :** ఈ సిద్ధాంతంపట్ల ఆర్.జి.భండార్కర్ (1933 : 28), వి.ఎ.స్మిత్ (1957 : 206), ఎమ్.రామారావు (1971 : 10),
జి.వి.రావు (యాజ్దానిలో 1960 : 77), ఎ.ఎమ్.శాస్త్రి (1998 : 11) మొగ్గు కనబరుస్తున్నారు. శాతవాహనులు ఒక రాజ్యాధికార
శక్తిగా ఆంధ్రలోనే ఆవిర్భవించారని, తమ పాలన తొలినాళ్లలోనే నాసిక్ దాకా విస్తరించుకున్నారనీ ఈ పండితులు అంటారు.
శాసనాల లభ్యస్థానం అంత ఆధారపడదగ్గది కాదని శాస్త్రి తప్ప మిగిలిన అందరూ భావిస్తారు. ఏమంటే తొలిశాతవాహన
చక్రవర్తులు ఇరవైరెండుమంది వుంటే, ఇంత సుదీర్ఘ వంశావళికాలంలో లభ్యమైనవి మూడు శాసనాలు మాత్రమే. అవి "లీలావతి"
అన్న ప్రాకృత కృతిని ప్రస్తావిస్తాయి. హాలునికీ, ఆంధ్ర ప్రాంతానికీ సంబంధం వుందని ఇది తెలియజేస్తుంది. ఆ చక్రవర్తి
వివాహం తూర్పుగోదావరి జిల్లాలో వున్న ద్రాక్షారామంలో జరిగిందట. గాథాసప్తశతిలో "హాలుని రాజ్యంలో గోదావరి ఆవిర్భవించి,
ప్రవహించి సాగరంలో కలుస్తుంది" అన్న ముక్క వుంది. దీన్ని బట్టి ఆయన ఆంధ్రప్రాంతం మీద ఎదురులేని ఏలిక అని
తెలుస్తోంది. (కాంట్ర; జెఐహెచ్ XLI : 749).

సాహిత్యపరంగా వున్న ఈ ప్రస్తావనలు తప్పిస్తే గౌతమీపుత్రశాతకర్ణి పాలనకు పూర్వం ఆంధ్రప్రాంతంలో శాతవాహనుల పాలన సాగినట్టు దాఖలాలు లేవు. తొలిశాతవాహనుల పాలన ఆంధ్రప్రాంతంలో వుండి వున్నట్లయితే మనకి శాసనాధారాలుగాని, నాణేల ఆధారాలుగాని లభ్యమై ఉండేవి. అశోకుని కాలం నుంచీ అమరావతి సుప్రసిద్ధ బౌద్ధక్షేత్రమే అయినా, తొలిశాతవాహన రాజు గురించి శాసనాలలో ప్రస్తావనలేదు. అతను పాలెగాడనిగానీ, ఓ అధికారి అని గానీ లేదా రాజప్రాసాదంలో మనిషి అని గానీ ప్రస్తావనలూ లేవు. వాళ్లకు సంబంధించిన ఆ కొద్దిశాసనాలు, నాణేలు, మహారాష్ట్ర, మాల్వ ప్రాంతాల్లో లభించాయిగాని తీరస్థ ఆంధ్రప్రాంతంలోకాదు. శాతకర్ణి, శాతవాహన, చిముకల నాణేలు తెలంగాణ ప్రాంతంలో లభ్యమయ్యాయి. కాని గోదావరి, కృష్ణానదుల దిగువ ప్రాంతాల్లో ఒక్కటీ దొరకలేదు. ఈ ప్రాంతాలే ఆంధ్రుల ప్రధాన ఆవాసాలని ప్రసిద్ధి. శిముకకి సంబంధించిన నాణేల్ని వ్యవస్థాపకుడైన శిముక నాణేలుగా పరిగణించి శాస్త్రి (1998 : 11) ఇవాల్టి ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా ప్రాంతం శాతవాహనుల తొలి ఆవాసం అని "ఆంధ్ర" ప్రాంతం తొలినాళ్లల్లో తెలంగాణా అంతర్భాగమేనని వాదిస్తారు.

**మహారాష్ట్ర :** వి.ఎస్.బాఖ్లే (జె.బిబిఒఆర్ఎఎస్ 1928 : 51), ఎస్.ఎ.జోగ్లేకర్ (ఎబిఒఆర్ఐ XXIII : 196), కె.గోపాలాచారి (1976 : 6) లాంటి చరిత్రకారులు శాతవాహనుల స్వస్థలం మహారాష్ట్ర అని భావిస్తారు. వాళ్ల ప్రధాన ఆధారం మహారాష్ట్రలోనే శాతవాహనుల తొలిపాలనకు చెందిన శాసనాలు, నాణేలు లభ్యమవుతున్న సాక్ష్యం. కృష్ణ (శిముక సోదరుడు, వారసుడు) వేయించిన నాసిక్ శాసనం, నానెఘాట్ శాసనాలు, కొంతమంది శాతకర్ణుల నాణేల లభ్యత, షైరాన్‌తో కొంతమంది శాతవాహన చక్రవర్తులకు సంబంధం వుందని చెప్పే సాహిత్యపర సంప్రదాయంలాంటివన్నీ మహారాష్ట్రలోనే తొలిశాతవాహనుల పాలన ఆవిర్భవించి వుండవచ్చని కచ్చితంగా తెలియజేస్తాయి అని వాళ్లు అంటారు.

శాతవాహనులు ఆవిర్భావస్థానం ఆంధ్రప్రాంతమేనని చెప్పడానికి తగ్గ సాక్ష్యాలేవీ లేవని వాళ్లు అంటారు. ఆంధ్రలో తొలి ఆధారాలేవీ దొరకడంలేదని వాళ్లు అంటున్నారు. ఆంధ్రలో కనిపించిన తొట్టతొలి శాసనం అమరావతి శాసనం. అది గౌతమీపుత్ర శాతకర్ణి తనయుడైన వాసిష్ఠీపుత్ర పులుమావికి చెందింది. దాంతో అతనే ఆంధ్రప్రాంత విజేత అని వాళ్లు పరిగణిస్తారు. అయితే తీరస్థ ఆంధ్రప్రాంతం నుంచి గౌతమీపుత్ర శాతకర్ణి నాణేలు, తెలంగాణా నుంచి శాతకర్ణి, శాతవాహన. శిముక నాణేలు ఇప్పుడు లభ్యమవుతున్నాయి (శర్మ 1980). అదీ కాకుండా గౌతమీపుత్ర ఏలుబడిలోని తూర్పుకనుమల పర్వతశ్రేణుల ప్రస్తావన నాసిక్ ప్రశస్తిలో వుంది. దీన్ని బట్టి చూస్తే గౌతమీపుత్ర శాతవాహన పాలనను తీరస్థ ఆంధ్రప్రాంతానికి విస్తరింప చేశాడనిపిస్తుంది. అంతేకాదు, క్రీ.శ. నాల్గో శతాబ్దానికి చెందిన పల్లవుల శాసనంబట్టి చూసినట్లయితే ఆంధ్రులు వసించిన ప్రాంతం "ఆంధ్రాపథం" అనీ తెలుస్తుంది. దీనికి తోడు "ఆంధ్ర" అన్నమాట గణసంబంధి అని పౌరాణిక ఆధారాలూ, ఇతర దాఖలాలూ, సూచిస్తున్నాయి. దీన్నిబట్టి చూస్తే ఆంధ్రప్రాంతంతో వాళ్లకు వున్న పేగు సంబంధం వెల్లడవుతుంది. కాని వాళ్ల అధికారం తూర్పునకంటే పశ్చిమప్రాంతంలోనే ఎక్కువగా వున్నట్టు వాళ్ల శాసనాలనిబట్టి తెలుస్తోంది.

## వంశవృక్షం, కాలక్రమం

శాతవాహనుల వంశవృక్షం గురించీ, కాలక్రమం గురించి విస్తృతమైన చర్చలు జరిగాయి. కాలక్రమం అంటే ఎంతమంది రాజులు, ఎంతకాలం పాలించేరు లాంటి విషయాలు. ఆ చర్చలతోబాటే అనేకరకాల జవాబులూ వచ్చాయి. శాసనాలు, నాణేలు ఇవాళ లభ్యమానంగా వున్నా, పౌరాణిక వృత్తాంతమే ఇంకా కీలకంగా వుంది. పురాణాలలో రెండు రకాల సమాచారం వుంది: (1) రాజులపేర్లు, విడివిడిగా వాళ్ల పాలనాకాలం, (2) ఇంతమంది రాజులు ఇన్ని ఏళ్లు పాలించారు అని కడపట్లో ఒక క్రోడీకరణ. ఇక దీన్ని విస్తరిస్తే : పురాణాలు పదిహేడు, పంథొమ్మిది మంది ఆంధ్రరాజులు మొత్తం 272 లేదా 300 ఏళ్లు పాలించేరని చెపుతున్నాయి. చాలావాటిల్లో ఇరవై అయిదు నుంచి ముప్పైమంది దాకా మొత్తం 456, 460 ఏళ్లు పాలించినట్టు వుంది. ఆఖర్న క్రోడీకరణ చేస్తూ పంథొమ్మిది మంది రాజులు 300 ఏళ్లు లేదా ఇరవై తొమ్మిది, ముప్పైమంది 411, 456, 460 ఏళ్లు పాలించినట్టు చాటుతున్నాయి. దాన్ని బట్టి రెండు సంప్రదాయాలు వున్నాయని తేలుతుంది. పదిహేడు, పంథొమ్మిది మంది 300 ఏళ్లయినా పాలించి వుండాలి లేదా ముప్పైమంది 411, 456, 460 ఏళ్లు పాలించి వుండాలి.

ఈ వివరాలకు (రాజుల గురించో, వాళ్ళ పాలనాకాలం గురించో) మరో పౌరాణిక ప్రకటనను జోడించాలి. అదేమిటంటే తొలి ఆంధ్ర చక్రవర్తి శిముకుడు సుశర్మ కిందనున్న కణ్వవంశాన్ని తొలగించేడన్నది. పురాణాలలో ఇచ్చిన వంశావళి క్రమంబట్టి ఆ తేదీల క్రమాన్ని పరిశీలించవచ్చు. మౌర్యులు 137 ఏళ్లు పాలించారు. వాళ్ల తర్వాత శుంగులు 112 ఏళ్లు పాలించారు. తర్వాత కాణ్వ వంశీకులు 45 ఏళ్లు పాలించారు. దరిమిలా కణ్వులు అధికారం కోల్పోయారు ఆంధ్రులు వచ్చారు. అంటే శిముక ఉత్థానం లేదా శిముకుడు కాణ్వుల్ని కూలదొయ్యడం మౌర్యసామ్రాజ్యస్థాపన తర్వాత 294 ఏళ్లకు జరిగి వుండాలి (137 + 112 + 45 = 294 ఏళ్లు). చంద్రగుప్తుని సారథ్యంలో మౌర్యులు క్రీ.పూ. 322 లో పాలకులయ్యారు. అంటే క్రీ.పూ. 28 నాటికి (సుమారుగా 322 క్రీ.పూ. నుంచి 294 తీసివేస్తే) ఆంధ్ర శిముకుడు కణ్వ అధికారాన్ని అంతం చేశాడన్నమాట.

శాతవాహనులు క్రీ.పూ.28 లో అధికారానికి వచ్చి వున్నట్లయితే మొత్తం వాళ్ల పాలనాకాలం ఎంతయి వుంటుంది? పైన చెప్పుకున్నట్టు 460 ఏళ్లా లేదా 300 ఏళ్లా? శాతవాహన పాలనాకాలం క్రీ.శ.225 దాటి ఇవతలికి రాదని చరిత్రకారులకి తెలుసు. దాంతో వాళ్ల ఆవిర్భావకాలం గురించి రకరకాలుగా చెపుతూ వస్తున్నారు - క్రీ.పూ.73 (ఆర్.జి.భండార్కర్, డి.ఆర్.భండార్కర్), క్రీ.పూ.60 (హెచ్.సి.రాయచౌదరి), క్రీ.పూ.30 (డి సి.సర్కార్), క్రీ.పూ.52 (ఎ.ఎమ్.శాస్త్రి) క్రీ.పూ.80 (పి.వి.బి.శాస్త్రి) పదిహేడుమంది వున్న చిన్నవంశావళి మొత్తం మూడు శతాబ్దాలకి మించని పాలనతో ఈ పరిమితికి అతిచేరువగా వస్తోందని వాళ్లు అభిప్రాయపడుతున్నారు. ఆ రకంగా శాతవాహన రాజ్యస్థాపన క్రీ.పూ.28 కచ్చితంగాకపోయినా క్రీ.పూ. మొదటి శతాబ్దంలో జరిగి ఉంటుందని ప్రకటిస్తున్నారు.

మొత్తం నాలుగు వందల సంవత్సరాల పాలనాకాలంలో ముప్పైమంది రాజుల పట్టికను అంగీకరించాలని మరో బృందం చరిత్రకారులు అంటారు. ఈ విధంగా కాలక్రమాన్ని విభజిస్తున్నారు. 240 – 30 క్రీ.పూ. (వి.ఎ.స్మిత్), 232 – 200 క్రీ.పూ. (ఇ.జె.రాప్సన్), 234 క్రీ.పూ. (కె.గోపాలాచారి), 235 క్రీ.పూ. (ఎమ్.రామారావు), 279 క్రీ.పూ. (జి.వి.రావు, ఒ. రామచంద్రయ్య), 230 క్రీ.పూ (ఐ కె.శర్మ, బిఎస్ఎల్ హనుమంతరావు), పురాణాలు ఆంధ్రుల ఏలుబడి నాలుగువందల సంవత్సరాలు వుందని చాటుతున్నాయి (ఒక్కచోట మాత్రం 300 ఏళ్లు అని వుంది). కొన్ని పురాణాల్లో కొందరు రాజులపేర్లు, వాళ్ల పాలనాకాలం లుప్తం అయ్యాయి (ముఖ్యంగా వాయుపురాణంలో, “పాధాన్యతాప్రవక్ష్యా మి” అని చెప్పుతుంది. ప్రముఖ నామాల్నే ప్రస్తావిస్తున్నట్టు). ఏమంటే అంత ముఖ్యంకాదు కాబట్టి మిగిలిన పేర్లన్నివ్వడంలేదు అని వుంది. అయినా ఈ వివరణలో అసంగతం అయింది ఏమీలేదని ఈ చరిత్రకారులు భావిస్తున్నారు. పేర్ల విషయంలోనూ, పాలనాకాలం విషయంలోనూ కొన్ని అంతరాలు వుండవచ్చు. రాయసగాళ్లు ఎంతోమంది కాలక్రమానుసారం తిరగ రాస్తూ వుండడంవల్ల ఇలా జరిగి వుండవచ్చు నాలుగు శతాబ్దాల పాలనాకాలం స్థిరమైతే గనక, ఆంధ్రులు కడపటగా వాళ్ల గురించి తెలిసిన క్రీ.శ.225 ముందు నాలుగు వందల సంవత్సరాలు పరిపాలించి వుంటారు. మౌర్యుల పాలన వుండగానే శాతవాహనులు అధికార స్థాయికి ఎదిగి వుంటారు. అంచేత ఈ చరిత్రకారులు విశ్వసించేది ఏమంటే ఆంధ్రులు మౌర్యులకి సామంతులు అని. అశోకుని తరవాత తమ అధికారాన్ని ప్రకటించుకుని వుంటారు. అంటే క్రీ.పూ.230, 220 ప్రాంతంలో ఈ చరిత్రకారుల ప్రకారం పులుమావి లాంటి శిముక వారసుడు, ఆ దీర్ఘ పట్టికలో పదిహేనవరాజు, క్రీ.పూ. 28 లో కణ్వసుశర్మను అంతమొందించినవాడై వుంటాడు. ఏమంటే నాలుగు శతాబ్దాల పాలన అన్న దానికి ఆంధ్రులు రాజ్యస్థాపన క్రీ పూ. మూడో శతాబ్దంలో జరిగి వుండడం అవసరం.

శాతవాహన రాజ్యస్థాపన కాలం గురించిన తేదీల్లో చాలా అంతరం వుందన్న విషయం గమనించాలి – క్రీ.పూ.271 నుంచి క్రీ.పూ.28 దాకా. ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందంటే చరిత్రకారులు పురాణాలలో వున్న రెండు విభిన్న అంశాలలో ఏదో ఒక్కదాన్నే ఆమోదించడంవల్ల. ఈ పండితులు నిర్ధారణకు వచ్చిన కాలానికి తూగేటట్టు శాతవాహనుల, ఛేతిరాజుల, క్షాత్రవుల శాసనాల్ని, నాణేల్ని దాఖలా చూపిస్తున్నారు ఏ సిద్ధాంతానికి ఆ సిద్ధాంతం మనల్ని చిక్కుల్లో పడేస్తుంది. వాటిని విడదియ్యడం తేలికకాదు.

మాటకు క్రీ.పూ.28 నే ఒప్పుకుందాం. శాతవాహన ఏలుబడికి అదే మొదలు అనుకుందాం. అప్పుడు కొన్ని సానుకూలాలూ వుంటాయి. ఆంధ్ర శిముక రాజు కాణ్వసుశర్మను హతమార్చేడని ముక్తకంఠంతో పురాణాలన్నీ చాటుతున్నాయి. అయితే విడివిడి రాజుల మొత్తం పాలనాకాలం విషయంలో అవి విభేదిస్తున్నాయి. దాంతో, పదిహేనోవాడైన పులుమావి కడపటి కాణ్వషరాజును చంపినవాడెలా అవుతాడు అని ఈ చరిత్రకారులు ప్రశ్నిస్తున్నారు. పురాణాలతోబాటుగా వాళ్లు శాతకర్ణి-ఖారవేల సమకాలీనత మీద ఆధారపడుతున్నారు. ఖారవేలుని హాథిగుంఫ శాసనం ప్రకారం (ఇఐ XX: 72) అతను పశ్చిమదిశగా సైన్యాల్ని నడిపించాడు. అతని పాలన రెండో సంవత్సరంలో అది జరిగింది ఓ శాతకర్ణి మీద దండయాత్ర అది. అయితే ఖారవేలుడు ఎప్పుడు రాజ్యానికి వచ్చేడో ఆ తేదీ తెలియదు. అంచేత యీ ప్రత్యేక సంఘటన అంత అక్కరకు రాదు. చరిత్రకారులు మరో సంఘటనను తీసుకుంటున్నారు. “తివశ – శత” తర్వాత రాజధానికి తన సులీయ జలాల్ని తీసుకురావడం సంఘటన అది. ఈ పదబంధంలో చెప్పిన సంవత్సరం 103 కావచ్చు. 300 కావచ్చు నందుల పాలనాకాలం ఇదేనని ఒక భావన. రెండోదే సంభావ్యం కాబట్టి చరిత్రకారులు ఖారవేలుని అయిదో సంవత్సరం క్రీ.పూ 22 అని అంటున్నారు (అంటే క్రీ.పూ.322 నుంచి 300 తీసివేయగా). ఆ రకంగా శాతకర్ణి – ఖారవేలుల సమకాలీనత క్రీ పూ. మొదటి శతాబ్దం అని తేలుతుంది శాతకర్ణి క్రీ.పూ. 22 అంత ప్రాచీనం అని చెప్పడం కొంచెం కష్టమే అయినా ఆ ఇద్దరు రాజులూ క్రీ.పూ. తొలి శతాబ్దం ఉత్తరార్ధంలో లేదా క్రీ.శ. తొలి శతాబ్దం పూర్వార్ధంలో సమకాలీకులయి వుంటారని పండితులు అంటున్నారు (రే. 1986 : 37) ఈ సమాచారాన్ని మరింత గట్టిగా నమ్మేవాళ్లు శాతవాహన వ్యవస్థాపనను క్రీ.పూ. 80 నాటికి తీసుకుపోతున్నారు (శాస్త్రి 1997 . 20). లేకపోతే క్రీ.పూ. 52 నాటికి (శాస్త్రి 1998 : 13) సమకాలీనతకు నప్పేటట్టు ఇలా మరింత వెనక్కి తీసుకుపోవడం జరుగుతుంది.

ఈ వాదంలో ఒకపెద్ద లోపం ఉంది. గౌతమీపుత్రశాతకర్ణి కాలం క్రీ.శ. 106 – 130 అని చరిత్రకారులు ముందు పెట్టినట్లయితే (ఆర్.జి.భండార్కర్, ఇ.జె.రాప్సన్), వాయుపురాణంలో ప్రస్తావితమైన రాజుల పట్టికలోని, పదిహేడుమందో, పంధొమ్మిది మందో ఈ వాదంలో ఇమడరు. అదీగాక శాసనాల్లోనూ, నాణేలలోనూ ప్రస్తావితంకాని రాజులందరి పేర్లనీ ఈ వాదం పక్కన పెడుతుంది. శాసనాలబట్టి, నాణేలబట్టి, గౌతమీపుత్ర శాతకర్ణికి ముందువున్న సాహిత్యపర సూచనలను బట్టి ఖరారుగా తేలిన రాజులే స్థానికులని, స్వతంత్రపాలకులుకాదని తమ వాదనకు అతికేటట్టు పరిగణన జరుగుతుంది (శాస్త్రి 1998 అనుబంధం III : 131, ఫుట్‌నోట్ 2). ఈ కాలక్రమ యోచనలో వేదసిరికి గౌతమీపుత్రశాతకర్ణి తక్షణ వారసుడు కావడం మరింత చకితం చేస్తుంది. వేదసిరి నానెఘాట్ శాసనంలోని (ఇదే ఆధారం) శాతకర్ణి తనయుడు.

ఇన్ని ప్రతికూల వాదాలు ఆటంకాలు వున్నా శాతవాహన రాజ్యస్థాపన క్రీ.పూ. మొదటి శతాబ్దంలో జరిగిందన్న సిద్ధాంతమే ప్రాచుర్యం పొందింది. పురాణాల వంశావళుల్లోని చాలామంది పూర్వచక్రవర్తులు తమ విజయాల గురించి శాసనాలు వేయించుకోలేదు. నాణేలు విడుదల చేసుకోలేదు. ఆ కారణంగా రచయితలు వాళ్లను పరిగణనలోకి తీసుకోలేదు. ఆ తెలియవచ్చిన రాజులసేనా క్రీ.పూ.28, క్రీ.శ. 106 (గౌతమీపుత్రశాతకర్ణి పూర్వం) సర్దుబాటు చెయ్యడం కష్టం. అయినా ఈ వాడుకనే అంగీకరిస్తున్నాం. ఏమంటే ఈ సిద్ధాంతమే బహుళ ఆదరణ పొందింది. ఈ వంశం క్రీ.శ. 220 లోనో, 225 లోనో అంతమైంది.

## రాజకీయ చరిత్ర

**తొలి శాతవాహనులు :** ఇంతకు ముందే చూసినట్టు క్రీ.పూ. 28 నాటికి శాతవాహనులు కణ్వాదాస్యం నుంచి విముక్తమయి, రాజకీయ ప్రాముఖ్యం సంతరించుకున్నారు. శిముక వ్యవస్థాపకుడు (నానెఘాట్ ప్రతిమ ముద్ర శాసనలేఖకుడు చెప్పినట్టు) ఆయన ఆంధ్ర తెగని ఐక్యంచేశాడు. శుంగ అధిపత్యాన్ని తొలగదోశాడు. దరిమిలా ఇరవై మూడేళ్లు పాలించాడు. తొట్టతొలి ఏలిక శాతవాహనుడనీ, శిముక తండ్రి అనీ (రామారావు 1971 . 26) ముందుపెట్టే వాదాలు నిలువవు. అలాగే శిముక నానెఘాట్ శాసనాల్లోని శాతకర్ణి వారసుడని (శాస్త్రి 1997 : 13) చెప్పే వాదం నిలువదు. అలాగే శిముక నాణేలు శిముక నాణేలు ఒకటేనని చెప్పడమూ నిలువదు. పురాణాలలో ఉన్న వంశావళిని ఎప్పుడూ తప్పుపట్టడం జరగలేదు. వాళ్లంతా తమ న్యాయమైన హక్కుగా పాలకులుగా వున్నారా అన్న విషయంలో భేదాభిప్రాయాలు వున్నాగాని పురాణాల వంశావళిని అంగీకరించడం జరిగింది. అయితే వంశ క్రమం వరకు పురాణాలని పరిగణిస్తాం.

శిముకుని తర్వాత అతని సోదరుడు కృష్ణ పాలకుడయ్యాడు. ఇతను పద్దెనిమిది ఏళ్లు పాలించాడు. ఒక శాసనాన్ని వేయించిన మొదటివాడు ఇతనే. అది నాసిక్ శాసనం. అక్కడ ఒక గుహను మలచినట్టు అందులో ఉంది. బౌద్ధభిక్షువుల కాపుదారుగా ఒక మహామాత్ర వున్నట్టు తెలియ చేస్తుంది. తర్వాత ప్రముఖుడైన పాలకుడు నానెఘాట్ శాసనంలో ప్రసక్తమైన శాతకర్ణి. ఆయన అశ్వమేధ, రాజసూయ యాగాల తరహా వైదికక్రతువులు చేసినట్టు ఈ శాసనంలో ఉంది. ఆ చక్రవర్తి ఆ యాగాలు చేశాడంటే అర్థం రాజకీయ విజయం సాధించినట్టు, తన రాజ్యానికి అదనంగా భూభాగాన్ని చేర్చినట్టు అర్థం. ఆయనకు మహారాష్ట్ర, మాల్వ, ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణా ప్రాంతాల మీద ఆధిపత్యం వుంది. ఆయన్ని 'దక్షిణాపధపతి' 'అప్రతిహత – చక్ర' అనీ కీర్తించారు. ఆయన తన ఏలుబడి తొలినాళ్లల్లో కళింగరాజు ఖారవేలుని చేతిలో ఓడిపోయి ఉండచ్చు. ఖారవేలుడు తనపాలన రెండో సంవత్సరంలో శాతకర్ణి మీద దండయాత్ర సాగించినట్టు అతని హధిగుంఫ శాసనం తెలియ చేస్తోంది (అతను కృష్ణా పరీవాహక ప్రాంతం గుండా సాగి, మూషిక నగరాన్ని ముట్టడించి వుంటాడు) శాతకర్ణి స్థానిక మహారథులతో వైవాహిక సంబంధం కుదుర్చుకున్నాడు కూడా. త్రణికయిరో మహారథి ప్రభువు. ఆయన కూతురు నాగనికను శాతకర్ణి పెళ్లి చేసుకున్నాడు. ఈ దంపతుల ప్రస్తావన, త్రణికయిరో పేరుతో సహా నానెఘాట్ ప్రతిమ శాసనంలో ఉంది. పురాణాల ప్రకారం శాతకర్ణి 56 ఏళ్లు పాలించాడు.

శాతకర్ణి వారసుడెవరో తెలియరాలేదు. నానెఘాట్ శాసనంలో వేదసిరి వారసుడని వుంది. దీన్ని బట్టి అతను శాతకర్ణి నాగనికల తనయుడని తెలుస్తోంది. తల్లిగా ఆవిడే కొడుకు తరపున రాజప్రతినిధిగా వ్యవహరించి వుండవచ్చు. అయితే అతని పేరు పురాణ వంశావళిలో లేదు. నానెఘాట్ ప్రతిమ ముద్ర శాసనంలో "కుమారుల" ప్రస్తావన వుంది. వాళ్లు శాతవాహన, హకుసిరి (శర్మ 1980 : 129). వీళ్ల నాణేలు లభ్యమయ్యాయి. మిగిలిన పాలకుల్లో అపిలవ పేరు వుంది. ఇతని నాణెం యీనాటి ఛత్తీస్‌గడ్ ప్రాంతంలో దొరికింది. కుంతల శాతకర్ణి పేరునుబట్టి అతను కుంతల లేదా కర్ణాటక ప్రాంతాన్ని పరిపాలించినట్టు తెలుస్తోంది. ఆయన తరవాత చాలామంది పాలకులు వచ్చారు. వాళ్ళల్లో, మత్స్యపురాణంలో పదిహేడవ రాజుగా ప్రస్తావితమైన హాలుడు వున్నాడు హాలుడు సాహిత్య కృషికి ప్రసిద్ధుడు. గాధాసప్తశతి కూర్చాడు. 23వ రాజు అయిన గౌతమీపుత్రశాతకర్ణి దాకా వున్న పాలకులు అంత చెప్పుకోదగ్గవాళ్లు కాదు. ఈ కాలంలోనే క్షహరత వంశ నహపన (ఇఐ VIII: 78) కర్లె (ఇదే

ఆధారం VII: 57) క్షహరిత వంశజన్నార్ (ఎఎస్‌డబ్ల్యుఐ IV : 103) శాతవాహన ప్రాంతాల్లోకి చొచ్చుకు వచ్చారు. నహపన శాసనాలు నాసిక్‌లో లభ్యమయ్యాయి. నాసిక్, పూణె, మాల్వ ప్రాంతాల్ని శాతవాహనుల నుంచి నహపన తన ఆధిపత్యం కిందకి తెచ్చుకున్నాడు. అతని అల్లుడు ఉషవదత్త గుజరాత్‌లోనూ, రాజస్థాన్ భాగాల్లోనూ దానాలు చేసినట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతాలు కూడా మలిశాతవాహన రాజు అయిన గౌతమీపుత్రశాతకర్ణి సాధించిన ఘనవిజయం.

**మలిశాతవాహనులు :** గౌతమీపుత్రశాతకర్ణి పాలనలో తొలి పదిహేడు సంవత్సరాలు సాదాసీదాగా వున్నాయనుకోవాలి. ఏమంటే ఆయన పాలనాకాలంలో పద్దెనిమిదో సంవత్సరానికి ముందు చెప్పుకోదగ్గ ఆధారాలు ఏమీలేవు బహుశా క్షహరాతాల మీద దాడికి తన అధికారాన్ని కూడగడుతూ వుంటాడు.

ఆయన పాలన పద్దెనిమిదో సంవత్సరంలో నాసిక్ శాసనం వెలువడింది. ఆయన సైన్యం సాధించిన విజయాల ప్రస్తావన అందులో ఉంది. నాసిక్‌లోనే చాలాభాగం నహపన శాసనాలు లభ్యమయ్యాయి. గౌతమీపుత్రశాతకర్ణి శాసనమూ నాసిక్‌ది కావడం బట్టి చూస్తే ఈయన నహపన మీద విజయం సాధించినట్టు తెలుస్తుంది. ఎవరో ఉషభదత్త ఆధీనంలో వుందన్న (లేదా దాన సమయం దాకా అతని కిందవున్న) భూమిని దానం చేసినట్టు ఈ శాసనంలో ఉంది. అతని ఆధీనంలో వుండడం దాని ప్రాముఖ్యాన్ని ఇది వెల్లడిస్తుంది. ఉషభదత లేదా ఉషభదత ఎవరో వ్యక్తి అయి వుంటాడని, నహపన అల్లుడైన ఉషవదత కాదని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. శాతకర్ణి మళ్లీ తిరిగి దాన్ని దానం చెయ్యడం (అతని పాలన పద్దెనిమిదో సంవత్సరంలో అని నాసిక్ శాసనం చెప్తున్నట్టు) నహపన, ఉషవదతల మీద ఆయన సాధించిన విజయాన్ని తెలియ చేస్తుంది. ఈ ప్రాంతాల్ని జయించిన వెంటనే ఉషవదత చేసిన దానాల్ని ధ్రువపరచమని గౌతమీపుత్రశాతకర్ణి ఆదేశించి వుండవచ్చు. తన పాలన పద్దెనిమిదో ఏట గౌతమీపుత్రశాతకర్ణి నహపన, ఉషవదతల నుంచి చాలావరకు భూభాగాన్ని స్వాధీనం చేసుకుని, వాళ్ల పతనం కళ్ల చూశాడు. రాణి బాలశ్రీ నాసిక్ శాసనం వేయించింది. అందులో తన కొడుకు గౌతమీపుత్రశాతకర్ణి "ఖాఖారతవశ నిరవశేనకర" అంటే క్షహారాతవంశ వినాశకర అని పేర్కొంది నహపన వేయించిన జోఘలతెంబి వెండినాణేల్ని గౌతమీపుత్రశాతకర్ణి తిరిగి పోత పోయించాడు. దీన్ని బట్టి శాతవాహనుల తిరుగులేని విజయం వెల్లడవుతోంది.

రాణి బాలశ్రీ వేయించిన నాసిక్ శాసనంలో గౌతమీపుత్రశాతకర్ణి సాధించిన మరో విజయం గురించిన ప్రస్తావన వుంది. అది శకుల (సిథియన్లు) విధ్వంసం, యవనుల (గ్రీకుల) విధ్వంసం, పహ్లవుల (పార్థియన్లు) విధ్వంసం. గౌతమీపుత్రశాతకర్ణి విజయం సాధించిన ఈ విదేశీ వంశాలేమిటో తెలియడంలేదు. వాస్తవానికి అతను రాజ్యానికి వచ్చేనాటికి యవనులు భారత రాజకీయ రంగం నుంచి అదృశ్యమయ్యారు – కొంతమంది యవనులు అపరంత ప్రాంతం చుట్టుపక్కల స్థిరపడినప్పటికీ, నాసిక్, కర్లె, జున్నార్‌లలోని కొన్ని శాసనాలు (లూడర్స్ 1912 . బ్రాహ్మీ శాసన్నాలు 1140, 1149, 1093, 1154, 1156, 1182) యవనులకి ఇచ్చిన కానుకల గురించి ప్రస్తావిస్తాయి. కాని రాజ్యంలో వాళ్ల స్థానం ఏమిటో తెలియడంలేదు. అంచేత వాళ్లు రాజకీయంగా అంత ప్రాముఖ్యంలోలేరని మనం నిబ్బరంగా చెప్పుకోవచ్చు.

ఇండోగ్రీకుల తర్వాత సిథో – పార్థియన్లు వచ్చేరు. సిథియన్, పార్థియన్ వంశాల మధ్య అంతరం ఎంతో చెప్పడం కష్టం. ఈ ఉభయ వంశాల రాజులకి సంబంధించీ చాలా అంశాలు ఉమ్మడిగా ఉన్నాయి. నహపన అల్లుడు ఉషవదత శకుడు. అలా అని ఒక శాసనం తెలియ చేస్తోంది అయితే నహపన ఏ జాతివాడో తెలియదు. అతను శక సంతతివాడేనని కొంతమంది పండితులు అంటారు. కొంతమంది అతని పేరునుబట్టి పార్థియన్ అంటారు. పురాణాల్లో శక, యవన వంశాల ప్రస్తావన ఉంది కాని రాజుల పేర్లు లేవు. తాము శకులమని, యవనులమనీ చెప్పుకున్న విడివ్యక్తుల గురించి శాసనాలు సమాచారం అందిస్తాయిగాని వాళ్లు రాజులా కాదా అన్నది తెలియదు. భారత వాయవ్య ప్రాంతంలో ఇండో – గ్రీకుల తర్వాత సిథో – పార్థియన్లు వచ్చారు. వాళ్ళు మధుర దాకా పురోగమించారు. పశ్చిమ భారతం దాకా వచ్చారు. క్రీ.శ. మొదటి శతాబ్దం నాటికే అది జరిగింది. మధుర నేలిన శక వంశంలో రాజుల, సోదశ ప్రసిద్ధి చెందిన ఏలికలు, వాళ్ల వారసులు హగన, హగమష శివదత్త అనేపేర్ల వాళ్లు. వాళ్లు గౌతమీపుత్రశాతకర్ణి ప్రత్యర్థులైన నహపన, ఉషవదతకి సాయం చేసి ఉంటారు

నహపన శాసనాల్లోనూ, నాసిక్ ప్రశస్తిలోనూ కొన్ని స్థలాల ప్రస్తావన ఉంది వీటిని పరీక్షగా చూస్తే గౌతమీపుత్రశాతకర్ణి జయించిన ప్రాంతాల్ని గుర్తించగలం (ఈ అంశాన్ని కింద చర్చించాం). ఇంతకు ముందే చెప్పుకున్నట్టు నహపన శాసనాలు నాసిక్‌లో, కర్లెలో (అతని అల్లుడు ఉషవదత వేయించినది), జున్నార్‌లో (అతని మంత్రి ఆయమ జారీచేసింది) లభ్యమయ్యాయి. అంటే ఈ ప్రాంతాలన్ని అతని ఏలుబడి కింద వున్నట్టు తేలుతుంది. ఉషవదత శాసనాల్లో అతను పుణ్యక్షేత్రాలకు చేసిన అనేక దానాల గురించి ప్రస్తావన ఉంది. ఆ పుణ్యక్షేత్రాల్లో సొరపరాగ (సోపర), బారుకచ్చ (బ్రోచ్), రామతీర్థ (సోకరలోది), గోవర్ధన (నాసిక్‌లో), దశపుర (మందనర్) వైభాస్ (వభోశ), నానామ్‌గోల వున్నాయి. ఈ దానాల్లో మూడులక్షల ఆవులు, బంగారం, వెండి, బ్రాహ్మణులకు దానం చేసిన అగ్రహారాలు వున్నాయి. తన మామ, రాజు అయిన నహపన ప్రోద్బలంతోనే ఉషవదత ఈ

దానాలు చేసి వుంటారు. నహాపన ప్రస్తావన, శాతవాహన పాలకుని చేతిలో అతని ఓటమి గురించిన ప్రస్తావన శాసనాల్ని బట్టీ, నాణేలనిబట్టీ తెలియ వస్తోంది. వీటినిబట్టి నహాపన ఆధిపత్యం కింద మాల్వా, సౌరాష్ట్ర, రాజస్థాన్, కొంకణ్ (అపరంత) వున్నట్టు చెప్పవచ్చు. గౌతమీపుత్రశాతకర్ణి ఈ ప్రాంతాల్ని అతని నుంచి వశం చేసుకున్నాడు అని శాసనాల్ని బట్టి, నాణేలనిబట్టి తెలుస్తోంది.

తనకు ఎంత బలం ఉన్నప్పటికీ నహాపన మీద విజయం కోసం గౌతమీపుత్రశాతకర్ణి కొన్ని జిత్తులు అవలంబించక తప్పలేదు. ఓ శాతవాహనుడు నహాపన రాజును ఓడించిన తీరు గురించి క్రీ.శ. పదిహేడో శతాబ్దంనాటి "ఆవశ్యక సూత్ర నిర్యుక్తి" వివరిస్తోంది. శాక నహాపన రాజధాని బారుకచ్ఛ (బ్రోచ్) అనీ అందులో వుంది. తన శక్తితో అతన్ని జయించడం శాతవాహనునికి సాధ్యంకాలేదు. దాంతో ఒక ఎత్తు ఎత్తి నహాపన మీద విజయం సాధించాడు. నహాపన శరణు వేడుతూ వెళ్లినట్టు ఒక మంత్రిని పంపాడు. కారణం శాతకర్ణి ఆ మంత్రిని అవమానించాడని. ఆ మంత్రి క్రమంగా నహాపన అభిమానాన్ని సంపాదించాడు. మోక్షసాధన కోసం దానధర్మాలు ఇబ్బడిముబ్బడిగా చెయ్యమని ఆ మంత్రి నహాపనను ప్రోత్సహించాడు. ఆ రకంగా నహాపన తన సంపదనంతట్నీ కైంకర్యం చేశాడు. కోశాగారం ఖాళీ అయింది. అప్పుడా విషయాన్ని ఆ మంత్రి శాతవాహన రాజుకి కబురు చేశాడు. అతను దాడి చేశాడు. ఆ తర్వాత జరిగిన యుద్ధంలో నహాపన హతుడయ్యాడు. ఈ గ్రంథంలో ప్రసక్తమైన కొన్ని విషయాల్ని నహాపన శాసనాలు ధ్రువపరుస్తున్నాయి.

గౌతమీపుత్ర శాతకర్ణి అధీనంలో ఉన్న ప్రాంతాల్లో కొన్నింటి గురించి నాసిక్ శాసనం తెలియ చేస్తోంది. అతను అసిక్, అశక, ములక, కుకుర, అపరంత, అనుప, విదర్భ, అకర – అవంతి, సురాత ప్రాంతం ప్రభువు అని వుంది. అతని రాజ్యం విజ్ఞ (వింధ్య) పరివేష్టిత ప్రాంతం దాకా, ఛావట, పరిచట, సహ్యా, కన్హగిరి, మచ (మత్స్య), శిరితన (శ్రీశైలం) మలయ, మహీద (మహేంద్ర) సేతగిరి (శ్వేతగిరి) చాకర పర్వత పరివేష్టిత ప్రాంతం దాకా విస్తరించుకుంది. ఈ ప్రాంతాలు పర్వతశ్రేణులు ఫలానా ఫలానావి అని గుర్తించడం విషయంలో చరిత్రకారుల మధ్య అభిప్రాయభేదాలు వున్నాయి. వింధ్య పర్వతశ్రేణి అనీ, ఆరావళి పర్వతాలు అనీ, తూర్పు పశ్చిమ కనుమలు అనీ రకరకాలుగా వివరించారు. అసిక బహుశా అశక దక్షిణాదిన అయి వుంటుంది. అశక అన్నది అశ్మక రూపాంతరం. బహుశా ఇందులో తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలు చేరి వుంటాయి. ఈ ప్రాంతం గురించి బౌద్ధసాహిత్యం తరచు ప్రస్తావిస్తుంది. దీని రాజధాని పొదన్య లేదా పోతన. ఇప్పటి నిజామాబాద్ జిల్లాలో వున్న బోధన్‌గా దీన్ని గుర్తించారు. మామూలుగా దీన్ని "ములక్"తో కలిపి చెపుతారు. దీని ముఖ్య పట్టణం పైథాన్, సురవ దక్షిణ కధియవార్ (పెరిప్లస్, టోలెమీలు చెప్పిన సిరాస్ట్రిన్). గుజరాత్‌లోని ఉత్తర భాగాలు, తూర్పు రాజస్థాన్‌లోని ప్రాంతం కుకుర అయి వుంటుంది. అపరంతలో ఉత్తర కొంకణ్, సోపర, నాసిక్ చుట్టుపక్కల వున్న ప్రాంతం చేరతాయి. "పెరిప్లస్"లోనూ టోలెమీ "జియోగ్రఫీ"లోనూ చెప్పిన అక్లక్ బహుశా ఇదే అయి వుంటుంది. అనుపమాల్వ దక్షిణ ప్రాంతం అయి వుంటుంది. దీని రాజధాని మాహిష్మతి. విదర్భ ఇవాల్టి బీరార్, ఆకర – అవంతి అయి వుండాలి. మాల్వ తూర్పు పశ్చిమ ప్రాంతాలు ఇందులో చేరి వుంటాయి. విదిశ, ఉజ్జయిని క్రమంగా వీటి రాజధానులు.

గౌతమీపుత్రశాతకర్ణి నహాపన ఏలుబడిలోని ప్రాంతాల్ని జయించడం శీఘ్రగతిన జరిగి వుంటుంది. తన పాలన పద్దెనిమిదవ ఏట అపరంత కచ్చితంగా ఆయన అధీనంలో ఉందని తేలుతుంది. ఆయన వైజయంతిని (బనవాసి) జయించాడు. నాసిక్‌లో బౌద్ధసన్యాసులకు ఉషవదత (నహాపన అల్లుడు) అంతకు ముందు చేసిన అగ్రహార దానాన్ని ఖాయం చెయ్యమని ఆదేశించాడు. అంటే నాసిక్, దాని పరిసర ప్రాంతాలు అప్పటికే ఆయన జయించాడన్న మాట. క్షహారార ప్రాంతాలు అయిన అపరంత, సురాత, ఆకర, అవంతి, కుకుర, అనుప భూభాగాల మీద సర్వం సహాధిపతి అయి వుంటాడు. అప్పుడు వైజయంతి మీదకు దండయాత్ర చేసి వుంటాడు. శాతవాహనులు సాధించిన ఈ విజయంతో క్షహారార అధికారం విస్మృతిలోకి జారిపోయింది. నహాపన వారసుల పేర్లే మిగలలేదు.

ఈ విజయాలతో శాతవాహన సామ్రాజ్యాన్ని గౌతమీపుత్రశాతకర్ణి సుస్థిరం చేశాడు. "శాతవాహన కులయశ కుశయన పటిత పానకార" అని రాణి బాలశ్రీ నాసిక్ శాసనం ప్రకారం ఆయనకి ప్రదానం చేసిన బిరుదుకు అన్నివిధాలా అర్హుడయ్యాడు. ఆయన తర్వాత తనయుడైన వాసిష్ఠీపుత్ర పులుమావి సింహాసనాధిష్ఠుడయ్యాడు. ఇంతకుముందే చెప్పుకున్నట్టు ఆంధ్ర ప్రాంతంలో శాతవాహనుల శాసనాలు లభ్యమవడం ఇతని కాలం నుంచే మొదలైంది (బర్గెస్ 1970:100). తెలంగాణా ప్రాంతంలో శాతవాహన, చిముక, శాతకర్ణుల నాణేలు లభ్యమయ్యాయి. గౌతమీపుత్ర నాణేలు తీరస్థ ఆంధ్ర ప్రాంతంలో లభ్యమయ్యాయి. పులుమావి విస్తార సామ్రాజ్యానికి వారసుడయ్యాడు. ఈ విషయాన్ని నాసిక్ ప్రశస్తి (ఇఐ VIII:60) ధ్రువపరుస్తోంది. అందులో "దక్షిణాపథేశ్వర" అని ఆయన బిరుదు ఉంది. పైథాన్‌కి చెందిన పులుమావి, ఉజ్జయినివాడైన ఛాష్టానల సమకాలీనతను టోలెమీ ధ్రువపరుస్తున్నాడు (మజుందార్ 1960:373, 378). ఉజ్జయినిలో ఛాష్టన ఆధిపత్యం వుందంటే అవంతిని కోల్పోయినట్టు. ఏమంటే దాని రాజధాని ఉజ్జయిని 11 (క్రీ.శ. 89, జెఐహెచ్ XLVIII:253), 52 (క్రీ.శ. 130, ఇఐ XVI:23) సంవత్సరాలున్న ఆంధ్ర శాసనం ఛాష్టన వేయించింది ఉంది. సౌరాష్ట్రలోని కచ్, పరిసర ప్రాంతాలు, అనుప, ఆకర, అవంతి, కుకుర భాగాలు క్రీ.శ. 130 ముందే అతని చేతుల్లోకి పోయాయన్నమాట. పులుమావి తన పాలన 19, 28 సంవత్సరాల మధ్య ఈ భూభాగాన్ని కోల్పోయి వుంటాడు. అతని తర్వాత శివశ్రీ రాజ్యానికి (వాసిష్ఠీపుత్ర శివశ్రీ పులుమావి) వచ్చాడు. యజ్ఞశాతకర్ణి ముందు శివశ్రీ రాజ్యానికి

# 1. శాతవాహనుల రాజ్యం




వచ్చాడు పురాణాలు ఈ క్రమాన్ని తెలియచేస్తున్నాయి. ఈ సందర్భంలో కన్హేరి శాసనంలో వున్న వాసిష్ఠీపుత్రశాతకర్ణిని చరిత్రకారులు గణిస్తారు. ఏమంటే అతను రుద్రదామనుడి కూతుర్ని పెళ్లి చేసుకున్నాడు.

ఒకే మాతృనామం - వాసిష్ఠీపుత్ర - వున్న పాలకులు సోదరులై వుంటారని శాస్త్రి (1998:131) అభిప్రాయం. పులుమావి అగ్రజుడై వుంటాడు. వాసిష్ఠీపుత్రశాతకర్ణి నానెఘాట్ శాసనం ఆయన పాలనకాలంలోని పదమూడో సంవత్సరానిది. దాన్ని బట్టి అతని గురించి తెలుస్తోంది తప్ప ఇతరుల గురించి వాళ్ల నాణేల వల్లా, పురాణాల వల్లా తెలుస్తోంది. ఈ సమయంలోనే యజ్ఞశాతకర్ణి రాజ్యానికి వచ్చి రుద్రదామన్‌తో యుద్ధం చేసి వుంటాడు. బహుశా రుద్రదామన్ రెండుసార్లు ఓడించి, విముక్తి

చేసిన "దక్షిణాపథపతి" ఇతనే అయి వుంటాడు. ఏదో దూరపు బంధుత్వం కాకపోవడం వల్ల (రుద్రదామన్‌కి మరీ సన్నిహితమూకాని, దూరమూకాని) విడుదల చేసి వుండాలి (ఇఐ VIII : 42). ఇతను రుద్రదామన్ అల్లుడైన వాసిష్ఠీపుత్రశాతకర్ణికి బంధువై వుంటాడు. రుద్రదామన్ దండయాత్ర తర్వాత, అపరంత ప్రాంతం కూడా క్షత్రప ఏలుబడిలోకి పోవడం ఈ సారూప్యత యుక్తం అనిపిస్తుంది. ఇది యజ్ఞశ్రీ పరిపాలన పదహారో ఏడు తర్వాత అయి వుండాలి. అప్పటిదాకా అతని నాసిక్, కన్హేరి శాసనాలు మనకు లభ్యమవుతున్నాయి. ఈ యజ్ఞశాతకర్ణి పరిపాలన సుమారుగానే కొంతకాలం సాగి వుంటుంది. అతని నాణేలు సౌరాష్ట్ర ప్రాంతంలో కూడా లభ్యమయ్యాయి. గౌతమీపుత్రశాతకర్ణి నాణేలు కూడా అక్కడ దొరకలేదు. మహారాష్ట్ర మీద అతని ఆధిపత్యం కొనసాగింది. వాణిజ్య సంబంధాలవల్ల లబ్ధిన పొందాడు. అతను మహాయానశాఖతత్త్వవేత్త నాగార్జునుని పోషకుడని అంటారు. అతని తర్వాతనే శాతవాహన సామ్రాజ్యం అంత్యదశ ఆరంభమై వుండాలి.

ఒక వైశాఖ పూర్ణిమనాడు నాగార్జున కొండ దగ్గర విజయశాతకర్ణి తన పాలన ఆరో సంవత్సరంలో ఒక శాసనం వేయించాడు (ఇఐ XXXVI : 273). అతని వారసుడు చంద్రశ్రీ కొడవలిలో ఒక శాసనం వేయించాడు (ఇదే ఆధారం 316). ఇది పిఠాపురం దగ్గర వుంది. ఇది ఇలా వుంటే పురాణాల ప్రకారం కడపటి పాలకుడైన పులుమావి మైకదోని శాసనం వేయించాడు (ఇదే ఆధారం XIV : 153). ఇది కర్నూలు జిల్లాలో ఉంది. వాళ్ల ఆధిపత్యం ప్రధానంగా దక్షిణ ప్రాంతంలోని తూర్పు భాగాలకే పరిమితమైంది. తర్వాత ఇక్ష్వాకులు ఈ ప్రాంతాన్ని వశం చేసుకున్నారు. పురాణాలలో శాతవాహన పాలన ఉత్తరభాగం (గౌతమీపుత్రశాతకర్ణి నుంచి చివరిదాకా) 111 సంవత్సరాలుగా ఉంది. క్రీ.శ. 130 దాకా గౌతమీపుత్ర పాలన సాగివుంటే శాతవాహనుల కడపటి సంవత్సరం క్రీ.శ. 241 అయి వుండాలి. అయితే శాతవాహనుల పాలన క్రీ.శ. 220 - 225 ప్రాంతంలో ముగిసి వుంటుందని చరిత్రకారులు ఏకాభిప్రాయంతో వున్నారు. వాసిష్ఠీపుత్రశాతకర్ణి, ఛాత్రపణ శాతకర్ణి, రుద్రశాతకర్ణి, కౌశికీపుత్రశాతకర్ణి వేర్వేరు ప్రాంతాల్లో ఏకకాలంలోనే పాలించి వుండవచ్చు. పురాణ పట్టికలో ప్రసక్తమైన కడపటి పాలకులతోబాటు అలా జరిగి వుండవచ్చు.

ఆ రకంగా శాతవాహనులు దక్షిణ ప్రాంతంలోని వేర్వేరు ప్రాంతాల్లో, మాల్వదాకా విస్తరించుకుని కనీసం మూడు వందల ఏళ్లు పాలించారు. రాజకీయ చరిత్రకు నానేఘాట్ శాసనంలో వున్న శాతకర్ణుల పాలన, గౌతమీపుత్రశాతకర్ణి పాలన, యజ్ఞశాతకర్ణిపాలన ప్రముఖమైనవని చెప్పాలి.

**శాతవాహనుల వంశావళి**

శిముక (సుమారుగా క్రీ.పూ. 50 - 30) | కృష్ణ
↓
శాతకర్ణి (ఖారవేలుని సమకాలికుడు)
↓
అపిలక
↓
కుంతలశాతకర్ణి

హాలుడు
↓
గౌతమీపుత్రశాతకర్ణి (సుమారుగా క్రీ.శ.80)
↓
వాసిష్ఠీపుత్రపులుమావి | వాసిష్ఠీపుత్రశాతకర్ణి
↓
శివశ్రీ
↓
శివస్కంద
↓
యజ్ఞశాతకర్ణి
↓
విజయశాతకర్ణి
↓
చందశాతకర్ణి
↓
పులుమావి (క్రీ.శ. 220)

## References


Bhandarkar, D.R. (1920), 'Deccan of the Satavahana Period', *Indian Antiquary*, Vol. XLVII: 69–78.

Bhandarkar, R.G. (1933), *Collected Works of Sir R.G. Bhandarkar*, Vol. III (Poona).

Burgess, James (1970), *The Stupas of Amaravati and Jaggayyapeta* (second edition, Varanasi).

Chakravarti, N.P. (1947–48), 'The Minor Rock-edicts of Asoka', *Ancient India*, Vol. IV: 19–20.

Durgaprasad, Pandit and Kasinath Pandurang Parab (eds) (1889), *Katha-saritsagara* (Mumbai).

Gopalachari, K. (1976), *Early History of the Andhra Country* (second edition, Chennai).

Hanumantharao, B.S.L. (1976), *Age of Satavahanas* (Hyderabad).

Majumdar, R.C. (1960), *Classical Accounts of India* (Calcutta).

Mirashi, V.V. (1954), 'Identification of King Satavahana of the Coins', *Journal of the Numismatic Society of India*, XVI.

Pargiter, F.E. (1962), *The Purana Text of the Dynasties of the Kali Age* (Varanasi).

Prasad, P.R.K. (1994), 'Coins of Siri Sada', in *Proceedings of the Andhra Pradesh History Congress* (18th Session): 22 ff.

Rajendra Prasad, B. (1994), 'Early Historic Andhra Desa – A Perspective', in *Proceedings of the Andhra Pradesh History Congress* (Presidential Address of Section 1): 8 ff.

Ramachandraiya, O. (1978), *Satavahanas and their Successors* (Chennai).

Ramarao, M. (1971), *Studies in the Early History of Andhradesa* (Chennai).

Rapson, E.J. (1908), *Catalogue of Coins of the Andhra Dynasty* (London).

Rao, G.V. (1960), 'Chapter on the Pre-Satavahana and Satavahana periods', in G. Yazdani (ed.), *Early History of the Deccan*, Vol. 1 (Oxford).

Raychaudhuri, H.C. (1972), *Political History of Ancient India* (seventh edition, Calcutta).

Ray, Himanshu Prabha (1986), *Monastery and Guild: Commerce under the Satavahanas* (Oxford).

Sankalia, H.D. *et al.* (1960), *From History to Pre-history at Nevasa* (Poona).

Sarma, I.K. (1980), *Coinage of the Satavahana Empire* (Delhi).

Sastri, T.V.G. (1992), *Vaddamanu Excavations* (Hyderabad).

——— *et al.* (1984), *Veerapuram – A Type Site for Cultural Study in the Krishna Valley* (Hyderabad).

Sastry, P.V.P. (1997), *Satavahana Epoch: A New Light* (second edition, Hyderabad).

Sen, Aloka Parasher (1996), 'Small Localities and the Writing of Regional History', in *Proceedings of the Andhra Pradesh History Congress* (20th Session) (Presidential Address of Section 1): 8 ff.

Shastri, A.M. (1998), *The Satavahanas and the Western Kshatrapas* (Nagpur).

Sircar, D.C. (1958), 'The Satavahanas and the Chedis', in R.C. Majumdar (ed.), *The Age of Imperial Unity* (Mumbai).

Smith, V.A. (1957), *Early History of India* (fourth edition, Oxford).

Subrahmanyam, R. (1968), *Guntupalli Brahmi Inscription of Kharavela (Andhra Pradesh Government Epigraphical Series No. 3)* (Hyderabad).

Sundararama Sastry, V. (1986), 'The Airas in Early Andhra Country', *Proceedings of the Andhra Pradesh History Congress* (10th Session): 45 ff.

——— (1993), 'Further Thoughts on the Aira-Sadas', *Proceedings of the Andhra Pradesh History Congress* (17th Session): 23 ff.

Reddy, D. Raja and P. Suryanarayana Reddy (1985), *Coins of Meghavahana Dynasty of Coastal Andhra* (Hyderabad).

Reddy, P. Suryanarayana and D. Raja Reddy (1983), *Coins of the Satraps of Satavahana Era* (Hyderabad).

Thapar, Romila (2004), 'Note on Some Aspects of Mauryan Contact with the Deccan', in *Kevala-Bodhi: Buddhist and Jaina History of the Deccan*, Vol. I (Delhi).

Yazdani, G. (ed.) (1960), *Early History of the Deccan*, Vol. I (Oxford).

అధ్యాయం - 2

# శాతవాహనులనాటి సమాజం, ఆర్థిక వ్యవస్థ

◆ పి.వి. పరబ్రహ్మశాస్త్రి ◆

శాతవాహన యుగం (సుమారు క్రీ.పూ. 50 నుంచి క్రీ శ.230) మంచి ఉద్భాసితంగా వున్న కాలం. జీవంతో తొణికిసలాడిన కాలం. ఆవేగ భరితమైన కాలం. శాతవాహనుల కాలం గురించి విభిన్న దృక్కోణాలు వున్న పండితులు వున్నారు. అది సంక్షుభితంగా వున్న కాలం అని కొందరు భావిస్తే, ప్రాచీన సంప్రదాయాల్ని అవిచ్ఛిన్నంగా కొనసాగించినకాలం అని కొందరు అంటారు ఆనాటి సాహిత్యం - బ్రాహ్మణ, బౌద్ధ, జైన మతాలకు చెందిన దాని ఆధారంగాను, పెరిప్లస్ (కృతికర్త అజ్ఞాతం) ఆధారంగాను, మెగస్తనీస్ రచనల ఆధారంగాను, పురావస్తు వనరుల ఆధారంగాను మనం శాతవాహన యుగంలో సమాజం ఎలా ఉందో, ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో వివరించుకోవచ్చు. కాని దానికి ముందు శాతవాహన పూర్వయుగంలో ఎలా ఉందో ఓసారి పరిశీలించడం అవసరం.

శాతవాహనులకు పూర్వం ఆంధ్రులు తెగలుగా, కృషీవలులుగా, పశుపోషకులుగా జీవించేవాళ్లు. ఈ విషయం రుజువు చెయ్యడానికి ఇనుప గొడ్డళ్ళు, కొడవళ్లు, పిండి విసరడానికి వాడే తిరుగుడురాళ్లు, దంపుడు రోకళ్లు, నాగలి కొర్రులు, మట్టితవ్వే తొల్లికలు లభ్యమవడమే ఆధారం. దీన్ని బట్టి వ్యవసాయంలో సాంకేతికత పురోగమించిందని చెప్పవచ్చు (కృష్ణశాస్త్రి 2003 : 135-36). ఆంధ్రులు అహింసాయుతంగా ఆర్య సంప్రదాయానుసరణ చెయ్యడం, స్థిరవాసాలు ఏర్పాటు చేసుకున్న గ్రామీణ జనాలకూ, స్థానికంగా వున్న ఆదివాసి తెగల మధ్య పరస్పర సంస్కృతీకరణ, మౌర్య నాగరిక రాజ్యయంత్రం చొచ్చుకురావడం అనే అంశాలు ఎన్నో దీర్ఘకాలిక, గణనీయ పరిణామాలకు ప్రోద్బలంగా పనిచేశాయి (థాపర్ 2004 : 67 - 74). గణం నుంచి సమాజం నాగరికం అయ్యే పరిణామం, రాజ్యంలేని దశ నుంచి రాజ్యానికి పరిణామం, ఆర్థిక విభాగానికి సంబంధించి జీవభరణ దశ నుంచి, విపణి ఆర్థిక ధోరణికి పరిణామం వచ్చాయి. మతం విషయంలో ఆటవిక తెగ చిన్న ఆరాధనల నుంచి వ్యవస్థీకృత మతానికి పరిణామం జరిగింది. యజ్ఞం, స్తూపం, విహార, చైత్యం, హసాది, దేవళం, విగ్రహం లాంటి సాంస్కృతిక చిహ్నాలు ఇందులో వచ్చి చేరాయి. ఆ రకంగా క్రీ శ. మొదటి శతాబ్దం నాటికే వ్యవసాయంలో మెరుగైన పద్ధతులు వచ్చాయి. కళకళలాడే వ్యాపారం వచ్చింది. (దేశీయంగా, నావికపరంగా) పరిశ్రమలు వచ్చాయి. దానికి సంబంధించిన కళలూ, వృత్తులూ వచ్చాయి.

ఓ సమాజం గురించీ, దాని ఆర్థిక వ్యవస్థ గురించీ క్షుణ్ణంగా తెలుసుకోవాలంటే అనేక అంశీభూత విషయాల్ని కలబోసుకొని పరిశీలించాలి, సామాజిక ఆర్థిక రంగంలో వ్యష్టి, సామూహిక అంశాల పాత్రని ఆ విలువల వ్యవస్థ నిర్ణయిస్తుంది. ఆ సమాజంలోని సాంస్కృతిక నైతిక పద్ధతుల్ని బట్టి అది పుడుతుంది (ఇవి ముందుతరం నుంచి సంక్రమించినవికావచ్చు, ఆ సమాజమే రూపొందించుకున్నవీ కావచ్చు). ఆ విధంగా విలువల వ్యవస్థ, సామాజిక కట్టుబాట్లు, రాజకీయతత్వం ఎంత గాఢంగానో పడుగుపేకల్లా అల్లుకుని వుంటాయి. ఒకదానితో ఒకటి అల్లుకుని వుండడమేకాక, మూలస్రోతస్సుతో కూడా అల్లుకునే వుంటాయి.

శాతవాహనులు పశ్చిమదక్షిణాపథంలో అధికారంలోకి వచ్చారు (పైఠాన్ వాళ్ల రాజధాని). తూర్పు దక్షిణాపథానికి తమ అధికారాన్ని విస్తరింప చేసుకున్నారు. యుక్తిగా వ్యవసాయాన్ని ఓ పక్క ప్రోత్సహిస్తూ, మరోపక్క వర్తక వాణిజ్యాల్ని ప్రోత్సహిస్తూ అలా విస్తరించుకున్నారు. వాళ్ల వనరుల ఆధారాన్ని ద్విగుణీకృతం చేసుకుందుకు కంకణబద్ధ ప్రయత్నం చేశారు (మనుగడకు, స్థిరత్వానికి, అధికారాన్ని సుస్థిరం చేసుకోవడానికి ఇవి అత్యవసరం). అవి రెండూ సర్వదా భౌగోళిక అంశాల మీద, ఆ ప్రాంతం వున్న స్థావరంమీద ఆధారపడి వుంటాయి. అటుపక్క నుంచి చూస్తే ఆ ప్రాంతంలోని సామాజిక వ్యవస్థ, దాని ఆర్థిక కార్యకలాపాలు వనరుల పునాది మీద ఆధారపడి వుంటాయి.

తమ అధికార హార్మ్యాన్ని స్థిరపరచుకుందుకు సామాజిక సంయోజనానికి, వైదిక, వైదికేతర మతాల్ని (ఇతర అంశాలతో బాటుగా) శాతవాహనులు ఉపయోగించుకున్నారు స్థానిక రాజకీయ శిష్టుల్ని, వ్యవసాయ వాణిజ్యాలవల్ల ఉద్భవించిన సామాజిక

ఆర్థిక బృందాల్ని సామరస్యంగా వుండేటట్టు చేసే కష్టతర బాధ్యతను వాళ్లు భుజాలపై మోశారు. ఈ సామాజిక ఆర్థిక బృందాలు ఆర్థికంగా పురిపుష్టం అయినటువంటివి. ఆనాడు ఘనీభవించి వున్న సామాజిక సోపాన శ్రేణిలో తమ వాటా కోసం తంటాలు పడుతూ వున్నవి. శాతవాహనులు మొండి వైఖరిని అనుసరించకుండా కార్యసాధక వైఖరిని అనుసరించి సమతౌల్యం సాధించే కార్యానికి నడుంకట్టారు. పట్టువిడుపులతో, సహనభావంతో సాగారు. ఆ రకంగా సామాజిక సమతౌల్యాన్ని నిలబెట్టారు.

శాతవాహన యుగ పరిణామదశ చలనశీలంగా వుంది. మనకు మౌలికమైన వర్ణాశ్రమ ధర్మవ్యవస్థ నెలకొని ఉంది. సామాజిక వ్యవస్థలో బౌద్ధ విభజన మన్నుతూ వుంది. బౌద్ధ ధర్మంలో వృత్తి ఆధారిత వ్యవస్థ సామాజిక ఆర్థికరంగాల్లో ఆమోదం పొందింది. వ్యవసాయం, వాణిజ్యం, పశుపోషణ హెచ్చుస్థాయి వృత్తుల హోదాని పొందుతూ వున్నట్టు ఆ నాటి బౌద్ధసాహిత్యం తెలియ చేస్తోంది.

మత సంస్థకు వ్యవసాయదారులు, వ్యాపారులు, వర్తకులు ధారళంగా దానాలు చేస్తూ ప్రముఖ పాత్ర పోషించారు. రాజలిజ (రాజ వైద్యులు), సేఠి (వడ్డీ వ్యాపార్లు), మణికారులు (నగలు చేసేవాళ్లు), లోహ కణిజ (ఇనుము వర్తకులు), మత్స్యకారులు, వనమాలులు లాంటి వృత్తులూ వున్నాయి (బర్గెస్, ఇంద్రాజి 1976, పిటల్‌ఖోర గుహ4, కార్లె గుహ 1, కుదా దగ్గర వున్న 5, 20, 21, 28, 29 గుహలు, కన్హేరి గుహ 20 లలో లభ్యమైన సమాచారం. నాసిక్ దగ్గర 8వ గుహలో లభ్యమైనది సెనర్ట్ 1905 – 1906). చాలామంది దాతలు తమ కులాన్ని ప్రస్తావించకుండా తమ వృత్తుల్నే చెప్పుకున్నట్టు శాసనాలబట్టి తెలుస్తోంది. ఆ కాలంనాటి గ్రంథ ఆధారాన్నిబట్టి వర్ణా శ్రమధర్మం ప్రసక్తం అయినా పట్టుగా దాన్ని ఆచరించినట్టు కనిపించదు.

బౌద్ధ సాహిత్యంలో జాతకగాథలు (500 పైబడిన బౌద్ధగాథల సంకలనం) ఉన్నాయి. వర్ణచక్రానికి అంటు గట్టిన విధులను ఆచరించడంలో పట్టువిడుపులు వుండాలని వాటిలో ఉంది. ధనార్జన కోసం బ్రాహ్మణులు, యువరాజులు (కుమారులు) వ్యాపారం చేసినట్టూ అవి తెలియ చేస్తాయి. (జాతక XXI : 537, 539). ఓ బ్రాహ్మణుడు జీవన భృతికి అడవి జంతువుల్ని వధించి సంపాదించుకున్నట్టు కూడా ఉంది (XXII : 453). అలాగే అంటరాని కులంలో పుట్టిన ఓ బోధిసత్త్వుడు (IV : 349) తన వివేకపూరిత భాషణం వల్ల రాజు అయినట్టూ ఉంది (V : 354). అలాగే బ్రాహ్మణ వడ్రంగి (VI : 369) గురించీ వుంది (III : 475). వీటిన్నిటికీ శిఖరాయమానంగా ఓ తోటమాలి కూతురు కోసలరాజ్య పట్టమహిషి అయిన గాథ ఉంది (VII : 415).

వీటన్నిట్నీ బట్టి చూస్తే సాంఘిక వ్యవస్థలో వర్ణధర్మం ఎన్నడూ క్రియాశీల సముదాయంగా వున్నట్టులేదని హెచ్.పి.రే (1986:192) చెప్పిన విషయాన్ని మనం అంగీకరించాలనిపిస్తుంది. సమాజంలో ప్రధానంగా అనువర్తించే అంశాలు కుటుంబం, వంశవృక్షం, తెగ, జాతి (కులాలు) లాంటివి. జాతుల, జాతి సముదాయాలు పై శ్రేణికీ దిగువ శ్రేణికీ పాకడం, దిగజారడం లాంటి సామాజిక చలనం వుందన్న మండెల్‌బామ్ (1972:23) అభిప్రాయంతో మనం ఏకీభవించవచ్చు. వర్ణం అనేది వర్ణవిభజనం ఆధారంగా వుందన్న అభిప్రాయమూ కనబడుతుంది. వృత్తి పనివాళ్ళ అదనపు విలువను వర్ణం స్వాయత్తం చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుంది. బ్రాహ్మణ సూత్రాల్లోనూ, ధర్మశాస్త్రాలలోనూ నిబంధించినట్టుగా వర్ణవ్యవస్థను తు.చ. తప్పకుండా అమలు పరచినట్టులేదని, ప్రతికూల సాక్ష్యం ఏదీ లేకపోవడంవల్ల దాన్ని సారభూతంగా పాటించనట్టు విశ్వసించలేమని శర్మ (1953:321) అంటారు. వర్ణ సంకరం గురించీ, అనులోమ, ప్రతిలోమ వివాహాల గురించీ వర్ణధర్మాన్ని ఆచరించాలన్న పాలకుల కోరిక (ఉదాహరణకు గౌతమీపుత్ర శాతకర్ణి) గురించీ ప్రస్తావనలు వున్నాయి. అలా ఎందుకు వున్నాయి అంటే వాస్తవంలో ధర్మశాస్త్రాలలో నిర్దేశితం అయిన నియమ నిబంధనలను సామాజిక సముదాయాలు పక్కకు మళ్లడమే. వైవాహిక సంబంధాల మీద ఆధారపడ్డ రాజకీయ దౌత్యనీతి, సమాజంలో నూతన అవసరాలు పెరగడం లాంటి ఒత్తిళ్ళవల్ల నూతన సామాజిక నిర్మాణాన్ని ఆమోదించవలసి వచ్చింది. బ్రాహ్మణులు బౌద్ధానుయాయి శిష్యులైనట్టు చెప్పే దృష్టాంతాలు, చైత్యాలకి దానాలు చేసిన దృష్టాంతాలు బోలెడు వున్నాయి (బర్గెస్, ఇంద్రాజి 1976; జాదవ్ 1981:108).

ఒక విషయం వ్యతిరిక్తంగా కనిపించవచ్చు. అదేమిటంటే బౌద్ధావలంబులయిన సాదా జనానికి బౌద్ధం తనదైన కర్మకాండలతో గుర్తింపు ఇవ్వడంలేదు. ఆ కారణంగా దైనందిన కార్యకలాపాలకుగాను లౌకికులు బ్రాహ్మణ కర్మకాండలనే అనుసరించారు అని చెప్పడం. ఈ పద్ధతి బౌద్ధ సంఘాలు సంపద్వంతం అయే దాకా బాగానే సాగింది. శాతవాహనులు, కుషాన్లు వాటికి భూదానాలు చేశారు. దాంతో లౌకికుల మీద సంఘాలు ఆధారపడే అక్కర అంతమైంది (రే 1977 : 10). అమరావతిలో ఒక శిలా శాసనం లభ్యమైంది. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన నాగుని తనయుడు విధకుడు. వృత్తిరీత్యా అతను చర్మకారుడు. అతను ఒక రాతిపలకను దానం చేసినట్టు ఆ శాసనంలో ఉంది (లూడర్స్ 1912 : బ్రాహ్మీ శాసనం 1273). అదే విధంగా కన్హేరి శిలా శాసనంలో ఒక వణిజుని ప్రస్తావన వుంది. అతను ఖాట్టీయ (క్షత్రియ) కుటుంబంలో పుట్టేడని ఉంది (ఇదే

ఆధారం : (బ్రాహ్మీ శాసనం 2098). అంటే వృత్తిని ఎంచుకోవడంలో వర్ణానికి ప్రాముఖ్యంలేదు అని పై దాఖలాల్ని బట్టి తెలుస్తోంది. బ్రాహ్మణులు తమ గోత్రాల్ని - గౌతమ, కాశ్యప, కౌండిన్య వగైరా నియతంగా శాసనాల్లో ప్రస్తావించేవాళ్లు.

వ్యవసాయాన్ని, వాణిజ్యాన్ని, పరిశ్రమల్ని, వ్యాపారాన్ని ప్రోత్సహించడం ద్వారా శాతవాహనులు ఐశ్వర్యం పెంపొందించారు. అది చేతివృత్తుల కళా సముదాయాలకూ చేరింది. గుహల్ని, రహదారుల్ని, జలాశయాల్ని చైత్యాన్ని దానం చెయ్యడం బట్టి ఈ విషయం తెలుస్తోంది (బర్గెస్, ఇంద్రాజి 1976; కుదదగ్గర వున్న 1, 8, 9, 16, 20 గుహలు; బర్గెస్ 1883: గుహలు 3, 10, 30 కన్వేరి దగ్గరివి. అలాగే జున్నార్‌లో వున్న 4, 23 గుహలు). 'శర్మ' అనేది బ్రాహ్మణునికీ, 'వర్మ' క్షత్రియునికీ, 'దత్త' వైశ్యునికీ వర్తిస్తాయని పరాశర గృహ్య సూత్రాలు చెపుతూవున్నా దక్షిణ ప్రాంత శిలా శాసనాలు ఈ నియమాన్ని పాటించినట్టులేదు. ఓ వ్యాపారి తల్లిని బోధిశర్మ అని పిలిచినట్టు వుంది (లూడర్స్ 1912 ; బ్రాహ్మీ శాసనం 1001). అదే విధంగా అమరావతిలో లభ్యమైన ఓ శిలాశాసనంలో ఓ బోధిశర్మ ఒక వణియ (వైశ్య) మూలాసిరి తండ్రిగా వుంది. (లూడర్స్ 1912; బ్రాహ్మీశాసనం 1213) పరాశరగృహ్య సూత్రాల ప్రకారం ఈ వర్తకుల్ని బ్రాహ్మణులుగానే పరిగణించాలి. ఏమంటే ఓ వృత్తిగాని, ఉద్యోగంగాని ఓ ఫలానా వర్ణం హక్కుభుక్తంగా లేదు. అధిక భాగం పేర్లు బౌద్ధసంబంధివిగానే ఉన్నాయి. అక్కడక్కడా సాంప్రదాయకంగానో, వైష్ణవనామాలుగానో వున్నాయి (సంకాలియా 1942).

స్థానిక తెగల్ని సమ్మిళితం కావించుకున్నట్టు తెలుస్తోంది. ఈ కాలంనాటి శాసనాల్లో చాలామంది పేర్లు నాగులతో సంబంధం వున్నట్టు సూచిస్తున్నాయి. నాగసిరి, నాగబుధిక, నాగరిక, స్కంధనాగ, నాగభూదేవి వగైరా. అలాగే నక్షత్రాలతో కలిసిన పేర్లూ కనిపిస్తున్నాయి : మూల, ములక, మేష, తిస్స, పుష్యమి వగైరా. శాసనాలలో నెలలకు అనుసంధించుకున్న నామాలూ కనిపిస్తున్నాయి (మాఘ, చైత్ర వగైరా). ఇదే విధంగా చంద్రనామంతో వున్నవీ కనిపిస్తున్నాయి : మహాచంద, చంద, చందుసిరి వగైరా. పౌరాణిక దేవతలబట్టి వున్న పేర్లూ మనుషులకు పెట్టడం కనిపిస్తుంది : శివ, శివనాగ, సిరికన్హ, కృష్ణ, విష్ణుసిరి, సిరిదత్త, స్కందగుప్త, సోమదత్త లాంటివి (రామచంద్రమూర్తి 1992 : 13, 18. ఈ పేర్లు తూర్పునవున్న దక్షిణాపథం శాసనాల్లో ఉన్నాయి. ఇరుగుపొరుగుల్లోని భాషల ప్రభావమూ శాసనాల్లో కనిపిస్తుంది. "మహావంశ"లోనూ, జాతకగాథల్లోనూ (మల్లశేకర 1937 : 1064) తమిళులని సూచించే (దమిల) అన్నలాంటి మాటలు. ఈ కాలంలో మహాభారత, రామాయణాలు చాలా ప్రాచుర్యంగా వుండేవి. భరత, జనక లాంటి నామాలు దీన్ని తెలియ చేస్తున్నాయి

శ్రీమంతులైన వ్యక్తులు బౌద్ధ సంఘానికీ దానాలు చేసేవాళ్లు, వాళ్లు ఏ వృత్తుల వాళ్లైనా కావచ్చు. అలాగే సేరులు, గహపతులు లేదా నిగమలు (బహుశా వర్తకులై వుండవచ్చు) దానాలు చేసేవాళ్ళు. స్త్రీలు, మరవాసినులు, సాదా మతానుయాయులు మత సంస్థలకు దానాలు చేసేవాళ్లు. నానెఘాట్ శాసనం (బాస్ 1883:60) నాగనిక వేయించింది. అందులో ఆమె చేసిన భూదానం గురించి వుంది. రాణి బాలశ్రీ బౌద్ధభిక్షువులకు ఒక గుహను దానం చేసింది. ఆవిడ మనవడు వాళ్లు చేపట్టిన సంస్థకు ఒక గ్రామాన్ని దానం చేశాడు (సెనర్ట్ 1905-06:60). స్మృతులు, ధర్మశాస్త్రాలు ప్రవచించిన వర్ణధర్మంవున్న సమాజమూ, మతసంస్థలూ కూడా విదేశస్థుల నుంచి దానాలు స్వీకరించాయి - శకులు, యవనులు లాంటి వాళ్ల నుంచి. ఈ విదేశీయులు శాసనాల్లో తమ వృత్తుల గురించి ప్రస్తావించుకోలేదు, అంచేత వీళ్ళంతా ప్రత్యేకం వర్తకులై వుండాలి (దహేజియ 1972 : 143).

వ్యవసాయదార్లు సమాజంలో సంఖ్య రీత్యా అధికంగా వుండేవాళ్లు. సామాన్యంగా కాపు, తెలింగ, తెలగ విభాగాల నుంచి తూర్పుప్రాంత దక్షిణాపథంలో వుండేవాళ్లు. తెలుగులో "కాపు" అంటే ఆహారధాన్యాల ఉత్పత్తి ద్వారా గ్రామానికి పోషణ కలిపించే వాళ్ళు అని అర్థం. వ్యవసాయదారుల్ని "సంసారిలు", "సంసారులు" అనీ పిలిచేవాళ్లు. బౌద్ధ వృత్తాంతాల్లో వ్యవసాయదారులే "గహపతి", అనీ "గృహ-పతి" అని పేరుపొందారు. రెండో బృందంలో అర్ధ - నాగరికం అయిన కురమ, బోయ, కొండ - కాపు వగైరా తెగలు వుండేవి. వీళ్లు అరణ్యాల శివార్లలో పాక్షిక వ్యవసాయదార్లుగాను, పశుపోషకులుగాను స్థిర అవాసాలు ఏర్పాటు చేసుకున్నారు. తృతీయ శ్రేణిలో ఆదివాసి తెగలు వుండేవి. గ్రామాలకు దూరంగా వెలివేసినట్టు ఉండేవి. అమరావతి, నాగార్జునకొండ ఆధారాల్లో పుణీయ, జాడికీయ, హిరణక, ముండా, ధనక, పుసిలీయ, నాగలాంటి తెగల ప్రస్తావన వుంది. తూర్పు దక్షిణ ప్రాంతం వైదిక, జైన, బౌద్ధశాఖల వల్ల ఆర్యమైంది. గ్రామీణ జనాభాలో వ్యవసాయదార్లు, చేతివృత్తులవాళ్లు, వృత్తి నిపుణులు వుండేవాళ్లు. వీళ్లు స్థానిక తెగ ఆరాధనల్నిగానీ, వైదిక, బౌద్ధ, జైనలాంటి ఆర్యమత శాఖల్నిగానీ అనుసరించేవాళ్లు. జనాభాలో అధిక భాగం చతుర్థకులజులు (నాలుగో వర్ణం) మిగిలిన వాళ్లు (రాజులు, వర్తకులు, బ్రాహ్మణులు) అల్పసంఖ్యాకులు. కాని తమ విద్వత్తువల్ల, వాణిజ్యంవల్ల, వ్యాపార నైపుణ్యాలవల్ల, అధికారంవల్ల గణనీయమైన స్థానంలో బావుండేవాళ్లు. తూర్పు దక్షిణపథ సమాజం మత సంబంధ అనుసంధానం ఆధారంగానూ విభజితమై వుండేది. అంటే గణచిహ్నాలు ఆరాధనతోబాటు బౌద్ధ, జైన, బ్రాహ్మణ మత ఆచారాలూ వుండేవి.

ఈ కాలంలో స్త్రీలకు పురుషులతోబాటు సమాన హోదా వుండేది. రాణివాసం స్త్రీలు, సాదా హోదా వున్న సమాజంలోని స్త్రీలు ధారాళంగా దానాలు చెయ్యడంలో పోటాపోటీలు పడినట్టు ఈ కాలం నాటి శాసనాలు తెలియజేస్తాయి. ఈ దానాల్ని ఉమ్మడి కుటుంబంలోని వాళ్లందరి పుణ్యం కోసం చేసేవారు. అధికుల జీవిత పరమార్థం పవిత్ర జీవితాన్ని గడపడం. బౌద్ధమతంలోని స్త్రీలు "ఉపాసికల" కింద, "అంతేవాసుల"కింద, భిక్షుణిల కింద, గహిణుల (గృహిణి) కింద, వర్తకుల భార్యల కింద (వనియణి) చేర్చుకునేవారు. మత సంస్థలకు స్త్రీలు దానం చెయ్యడం బట్టి చూస్తే తమ ఏదర (సొంత సొమ్ము) స్వతంత్రంగా వినియోగించుకునే హక్కు వాళ్ళకు వున్నట్టూ, ఆస్తిహక్కు వున్నట్టు భావించాలి. కర్మకాండ రీత్యా, సాంఘిక అంతస్తు రీత్యా తమ సంతతి హోదాను పొందడానికి స్త్రీలకు ప్రాముఖ్యం యిచ్చినట్టు మాతృనామాలతో వ్యవహరించడం తెలుస్తుంది. మాతృనామ వ్యవహారం రాజకుటుంబాలకే పరిమితం అయిందో, అందరికీ వర్తిస్తుందో తెలియడంలేదు.

క్రీ.శ తొలి శతాబ్దాల్లోనే కాల్చిన ఇటుకల వినియోగం, బెండడి గోడ కోటలు వున్నట్టు దాఖలాలు వున్నాయి. క్రీ శ తొలి శతాబ్దం నాటికి తూర్పు దక్షిణాపథం శాతవాహనుల ఏలుబడి కిందకు వచ్చింది. నూతన శిలాయుగ జీవితంనాటికి వ్యవసాయం ముఖ్య భాగం అయిందని పురావస్తు తవ్వకాలలో వెల్లడైంది. బృహచ్ఛిలాయుగం వచ్చేనాటికి అది వ్యవస్థీకృతం అయింది. నీటివనరుల స్థలాల్లో బృహచ్ఛిలా శ్మశానాలు కనిపించాయి. తొల్లికలు, నాగలికర్రులు, ఇనుప కొడవళ్లు లాంటి వ్యవసాయక పరికరాలు కూడా ఆ తావుల్లోనే లభించాయి. వీటిని బట్టి చూస్తే వ్యవసాయం వృద్ధి చెందిన దశకు చేరిందని, కొత్త భూముల్ని సాగులోకి తేవడం జరిగిందనీ ఘంటాపథంగా చెప్పవచ్చు (పెద్ద బంకూర్, నాగార్జున కొండ, ఏలేశ్వరం, వీరాపురం ప్రాంతాలు) (కృష్ణశాస్త్రి 2003 129-136). బృహచ్ఛిలా స్థావరాలు కృష్ణాతీరంలో సారవంతమైన భూభాగంలోకంటా విస్తరించుకోవడం బట్టి చూస్తే వనరుల ఆధారం వైవిధ్యభరితం అయినట్టు, ఖనిజ సంపద వినియోగంతోబాటు, వ్యవసాయంమీద ఎక్కువగా ఆధారపడడం జరిగినట్టు రే (1986 437) సహేతుకంగానే ప్రతిపాదిస్తున్నారు. మౌర్యుల కాలంలోనూ, మౌర్యుల తదనంతరం దిగువ కృష్ణలోయ మార్పులకు భూభాగ విస్తరణ కీలకం అయింది. లోతట్టు ప్రాంతాల్లో స్థిరావాసాలు వచ్చాయి అలాగే తీరప్రాంతంలోనూ వచ్చాయి. (సర్కార్ 1987.633) ప్రధాన నదీతీర ప్రాంతంలోనూ, లోతట్టు ప్రాంతాల్లోనూ ఇలాంటి స్థావరాలు గణనీయంగా పెరిగాయని కృష్ణశాస్త్రి (1983:123) కూడా అంటున్నారు

అడవుల్ని నరకడానికీ, రోజువారీ కలప, పనికి గొడ్డళ్లని, బాడిసల్ని, ఉలుల్ని వాడి వుండవచ్చని శర్మ (1969) అభిప్రాయపడుతున్నారు. బృహచ్ఛిలాయుగంనాటి పాదార్థిక సంస్కృతి రాజ్య వ్యవస్థకు, సమాజానికి, ఆర్థిక వ్యవస్థకు శాతవాహనుల కాలంలో దారి సుగమం చేసిందనీ ఆయన అంటున్నారు. (ఇదే ఆధారం)

శాసన ఆధారాలు, గాథా సప్తశతి, బృహత్కథలాంటి కృతుల ఆధారాలు వున్న ఈ నేపథ్యంలో అర్థశాస్త్రం, పశ్చిమ, తూర్పు దక్షిణాపథాల్లో వ్యవసాయ పరిస్థితి గురించి పుష్కలమైన సాక్ష్యాన్ని అందిస్తోంది. ప్రతి గ్రామంలోనూ ఓ వంద శూద్రకుటుంబాలు వుండేవని అర్థశాస్త్రం తెలియచేస్తోంది ఇవి వ్యవసాయ కృషిలో నిమగ్నం అయివుండేవి. ఓ గ్రామానికీ మరో గ్రామానికీ సరిహద్దులు గిరిగీసినట్టు వుండేవి (కాంగ్లె 1963). వ్యవసాయ కార్యకలాపాలన్నీ రాజ్యాధీనంలో వుండేవని జాతకగాథలు తెలియచేస్తున్నాయి. అర్థశాస్త్రంలోనూ, జాతకగాథల్లోనూ ప్రసక్తమైన అంశాలు ఆంధ్రదేశానికీ వర్తిస్తాయని రెడ్డి (1994 . 16-19) అంటున్నారు. పశ్చిమ దక్షిణాపథంలోని శాతవాహన, శకక్షాత్రప శాసనాల్ని బట్టిచూస్తే ఆ ప్రాంతంలో వర్ధిల్లిన వ్యవసాయ కార్యకలాపాల గురించి స్పష్టమైన దృశ్యం తెలుస్తుంది. నేలను ఓ పద్ధతి ప్రకారం వ్యవస్థీకరించడం, నేలని కొలవడం, భూమి వ్యవహారాలు జరపడం కనిపిస్తాయి. రెండు మూడు రకాల వరిసాగుకు నీటిపారుదలను నిర్వహించడం కనిపిస్తుంది. అలాగే వ్యవసాయంతో ముడిపడి వున్న ఇతర కార్యకలాపాలు తెలుస్తున్నాయి

పశ్చిమ దక్షిణాపథంలో మొత్తంమీద చూస్తే ఉత్పాదకత తగ్గుస్థాయిలో వుండడం చూసి శాతవాహనులు కలవరపడి వుంటారు దాంతో వాళ్లు కొత్తభూముల్ని సాగులోకి తెచ్చారు. వ్యవసాయ స్థిరవాసాల్ని ఏర్పాటు చేశారు. బంజరు భూముల్ని సాగులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేసి వుంటారు. దాతలకు చాలారకాల ప్రోత్సాహకాలు అందచేసి ఈ కార్యం సాధించి వుంటారు (రే 1983 : 21, సర్కార్ 1965 390, ఇ ఐ. VIII : 72 పుటల తర్వాత). దానంగా యిచ్చిన భూమిని సాగు చెయ్యకపోయినా, తగినంతగా వ్యవసాయ నిమిత్తం ఉపయోగించకపోయినా ఆ గ్రామంలో స్థిర ఆవాసం ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించరు అని చెప్పే శాసన ఆధారాలూ లభ్యమయ్యాయి (లూడెర్స్ 1912 బ్రాహ్మీ శాసనం 1124; ఇఐ VIII 73 పుట తరవాత వివరణలు)

గాథాసప్తశతిలో వివిధరకాల ధాన్యాల ప్రస్తావన వుంది. శాలి, వ్రీహి, శ్యామక రకాలు వాటిలో కొన్ని. అనేకరకాల పంటలు వుండేవి. జొన్నలాంటివి, వాణిజ్య పంటలైన చెరకు, హరిదార్ (పసుపు), కర్పశ లాంటివి వుండేవి వ్యవసాయ పనులకు సంబంధించిన ఋతువులు (పమర) వున్నాయి. ఎక్కువరకాల సాగునీటిపారుదల పద్ధతులు వున్నాయి (బసాక్ సం.1971, 8, 2.34 (రైతులకు) 1.9, 6.67, 68, 7 89 (శాలిరకం ధాన్యానికి) అలాగే కర్పశరకానికీనీ. 6 49; ఇఐ XVI

153 పుట. XXIII 106 XXXIV: 106; లూడర్ 1912 : బ్రాహ్మీశాసనం 963, అనుబంధం 99; లా 1954: 193; జె.ఐ.హెచ్; ఐఎ 1954-55-ఒక సమీక్ష : 22-23).

మామిడి, కొబ్బరి, తాడి, తమలపాకు లాంటివి వున్నట్టూ శాసనాలు, గాథసప్తశతి తెలియచేస్తున్నాయి (లూడర్ 1912: బ్రహ్మీ శాసనాలు 1133, 1163; ఇఐ VIII: 12, XXXIV: 203; బసాక్ 1971 : 9). కరంజ (కలప), కొబ్బరి తోటలు వున్నట్టూ దాఖలాలు వున్నాయి (బర్గెస్, ఇంద్రాజి 1976:48; సెనార్ట్ 1905-06:82-85). కొబ్బరి, దాని కలప, అలాగే దాని పీచు, ఆసవం, నూనె కొంకణ తీరాన్ని చాలా సంపన్నం చేశాయి (కోశాంబి 1981 : 189). నేపెసలో శాతవాహన స్తరాలలో పురావస్తు తవ్వకాలు జరిగాయి. గోధుమ, బార్లీ, వరి, జొన్నలు, కాయధాన్యాలు, పప్పుదినుసులు, బరానీ, జెజుబె (jejube) వున్నాయి (కజాలె 1976-77:91). వీరాపురంలో కోడోరకం జొన్నధాన్యం, బార్లీ, ధూమ్రనీలవర్ణ గంటాకారం పువ్వులు, చిక్కుళ్లు, ఉలవలు, వేరుశనగలు, వరి వున్నాయి (శాస్త్రి ప్రభృతులు 1984).

శాతవాహన శాసనాల్లో 'హల' ప్రస్తావన వుంది (సెనార్ట్ 1902-03, 66). భూమికి, సాగుక్షేత్రానికి కొలమానంగా ఈ మాట వుంది అని భావిస్తున్నారు. భూమిసాగు చేసే వ్యక్తిని 'హాలిక' అని పిలవడం తెలిసిందే. పెద్ద భూస్వాముల్ని 'గహపతి' అని పిలవడమూ తెలిసిందే (ఇంతకు ముందే చెప్పుకున్నట్టు బౌద్ధపత్రాల్లో వ్యవసాయదారుల్ని గహపతి అనీ, గృహపతి అనీ పిలవడం వుంది). కాలవల ద్వారా, తటాకాల ద్వారా, నూతుల (బావుల) ద్వారా నేలకి సాగునీరు అందించేవారు. కాలవల ద్వారా సాగునీరు పారించడం సాధారణంగా వుండేదని, చిన్నకమతాలకు బావుల నీటిని వాడేవారనీ సింగ్ (1971:715) అంటారు. కొల్హాపూర్‌లో లభ్యమైన తొలినాటి నాణేలు కొన్నింటిలో బొరుసు భాగంలో జలయంత్రాల సూచనలు వున్నాయి (అలస్, 1936 : XXXII). గాథాసప్తశతిలో రహత్తగదీయ, అంటే నీటిని ఎత్తిపోసే విధం, సూచన వుంది; జలయంత్రాల్ని తయారు చేసే వాళ్లని ఉదయాంతిక్‌లని ప్రస్తావించడమూ వుంది (సెనార్ట్ 1905-06:15). నీటి గృహాల్ని పర్యవేక్షించే "పానీయ గహారిక"ల గురించిన సూచనలు వున్నాయి. వీటన్నిట్నీ బట్టి చూస్తే సాగునీటి కార్యకలాపాలు సువ్యవస్థితంగా వుండేవనీ, సాగునీటి సరఫరా సౌకర్యాల మీద విడి యాజమాన్య అజమాయిషీ కూడా వుండచ్చనీ తెలుస్తోంది (రే 1986 : 93) అర్థశాస్త్రంలో (11:24.18) సొంత సాగునీటి ఏర్పాట్లు చేసుకోవడం గురించీ, వాటిని తనఖాపెట్టుకోవడం గురించీ రైతులకు హక్కు వున్నట్టు ప్రస్తావన వుంది. అయితే తూముల్నిగానీ, నూతుల్ని (బావుల్ని)గానీ నిర్మించి ఇతరుల భూమి మీద చొరబడే హక్కుమాత్రం వుండేదికాదు. అలాగే దానధర్మాల నిమిత్తం ఉద్దేశించిన జలవనరుల్ని అమ్మేహక్కుగానీ, తనఖాపెట్టే హక్కుగానీ వుండేవి కాదు (రే 1986:94)

జలవనరుల మీద సొంత యాజమాన్యం వుండడం అంటే ఆ భూమి ఎవరిది అన్న ప్రశ్న తలెత్తుతుంది. ఓ ఫలానా కాలంలో యావత్ దేశానికీ అనువర్తించే ఏకరీతి నియమాల్ని విధించడం కుదరదని రే అభిప్రాయపడుతున్నారు. భూమిని ఒక వినియోగ సరకుగా వాడుకునే ఆచారం ఓ ప్రాంతానికీ, మరో ప్రాంతానికీ తేడాగా వుండేదనీ అంటారు. అది ఆనాటి ఆర్థిక పరిస్థితిని బట్టి ఉండేది. అయితే ప్రభుత్వ భూములూ, సామూహికంగా యాజమాన్య హక్కులున్న భూములూ, సొంత భూములూ వుండేవని నిరాఘాటంగా చెప్పవచ్చు (అర్థశాస్త్రం III : 9.15-23). అర్థశాస్త్రంలో 'సిత', సితాధ్యక్ష (ప్రభుత్వ భూములు, అలాంటి భూముల మీద వరుమానం వసూలు చేసే వ్యక్తి), కర్షక్, ఉపవశ (వీళ్లని అర్థపతి, కౌలుదారు) లాంటి పేర్లూ ఉన్నాయి. భూమి యజమానిని 'క్షత్రక' అనేవారు. కర్షక భూస్వాముల్ని 'ఖెట్టపతి', 'ఖెట్టసామిక' అని పిలిచినట్టు పాళీగ్రంథాలు తెలియ చేస్తున్నాయి. పశువులతోబాటుగా భూమి కూడా గృహస్థు సొంత ఆస్తిగా పరిగణించేవారు. సాదా భక్తులు భూదానాలు చేసిన దాఖలాలు వున్నాయి (బర్గెస్, ఇంద్రాజి 1976, జున్నార్ గుహలు 9, 13, 14, 15, 17, 18; సెనార్ట్ 1905-06; నాసిక్ గుహ 77; బర్గెస్ 1883: కన్హేరిగుహలు 15, 18; బర్గెస్ 1964: మహద్‌గుహ 2002). అలాగే ఓ బ్రాహ్మణుని నుంచి భూమి కొనుగోలు చేసినట్టూ తెలియవస్తోంది (నాసిక్ శాసనం; సెనార్ట్ 1905-06 78-80). వీటిని బట్టి చూస్తే (1) భూమి మీద సొంత స్వామ్యం వుండేదని (2) దానం చెయ్యాలనుకుంటే రాజు కూడా భూమిని కొనుగోలు చెయ్యాల్సిందేనని తెలుస్తోంది. అంతేకాదు నేలను రైతే సాగు చేసుకోవచ్చు లేదా పనివాళ్లనో, బానిసల్నో అందు నిమిత్తం పెట్టుకోవచ్చు లేదా కౌలుకు ఇవ్వవచ్చు.

వ్యక్తి విడిగా ఆ మడిచెక్క యజమాని ఎలా అయిందీ విస్పష్టంగా మనుస్మృతి, అర్థశాస్త్రం ప్రకటిస్తున్నాయి. ఊరిపెద్ద గ్రామ వ్యవహారాలని చూడడమేగాక, సుంకాల్ని వసూలు చేసే బాధ్యతనీ కలిగి ఉండేవాడని సాక్ష్యం ఉంది (మనుస్మృతి VII: 115; మిళిందపన్హ, హార్నర్ అనువాదం . 206). పన్నులు వసూలు చేసే అధికారుల గురించి శాసనాలు తెలియజేస్తూ వున్నాగానీ, ప్రభుత్వం ఎంత మొత్తం వసూలు చేసేదో ఏ శాతవాహన ఆధారాల్లోనూ లేదు. గౌతమీపుత్రశాతకర్ణిని "ధర్మోపజిత-కర వినియోగాకరస" అని ప్రస్తావించడం కనిపిస్తుంది. అంటే ధర్మం ప్రకారం పన్నులు విధించేవాడని అర్థం (సెనార్ట్ 1905-1906 : 8).

గ్రామ ఆదాయాన్ని బౌద్ధారామాలకో, బ్రాహ్మణులకో దానంచేసే ఆచారాన్ని శాతవాహనులు ఆరంభించారు (బర్గెస్ 1883 · 60 పుట తరవాత). బహువిధ దానాల గురించి కృష్ణాజిల్లాలోని అల్లూరు శాసనంలో ఉంది. ఇందులో అనేక నవరత్నాలూ వున్నాయి (ఒక కొలమానం). అంటే గ్రామం, పార్శ్వశిలీయ తెగకు ఒక తటాకం వున్నాయి. తూర్పు దక్షిణాపథంలో ఇదొక్కటే భూదానం అని హనుమంతరావు అంటారు (1973 : 97). మొత్తం వరుమానాన్ని వసూలు చెయ్యగల పరిస్థితి వున్నప్పుడే ఇది వీలుపడుతుందని రే (1986 : 89) అభిప్రాయం. పులుమావి కొర్లె శాసనంలో పన్నుల వసూలుతో సహా గ్రామాన్ని దానం చెయ్యడం గురించి వుంది. స కరుకారో స దేయమేయ (వృత్తి వాళ్లకి విధించిన పన్నులు, నగదు రూపంలో, వస్తురూపంలో చెల్లింపులు) (సెనార్ట్ 1902-03 : 71). అయితే ఘోషాల్ వేరే అభిప్రాయం వెల్లడిస్తున్నారు. గ్రామాల మీద పన్నులు విధింపు గురించిన క్రమరీతి ప్రస్తావన లేదంటున్నారు (1973·44). ఈ సందర్భంలోని శాసనంలో లవణం తయారీ నిషేధితమవడమే కాకుండా పన్నుల హక్కునీ, పాలనా హక్కుల్నీ కూడా నిషేధిస్తున్నట్టు రే (1986 : 99) అంటున్నారు. అపవేశ, అనోమస లాంటి మినహాయింపుల గురించి గౌతమీపుత్రశాతకర్ణి నాసిక్ శాసనం (సెనార్ట్ 1905-06 : 4, 5), వాసిష్ఠీపుత్ర పులుమావి శాసనం (ఇదే ఆధారం 3) తెలియజేస్తున్నాయి. (అపవేశ అంటే రాజభటులు విధించే ఏ రకమైన సుంకం నుంచి అయినా మినహాయింపు. అనోమస అంటే ఆ గ్రామానికి సంబంధించి దేన్నయినా స్వాధీనం చేసుకోవడం నుంచి మినహాయింపు) అలాగే అలోనఖదక (ఉప్పు నిమిత్తం తవ్వడం), అరథ - సవినాయక (ఆ ప్రాంతపు రక్షకభట, న్యాయాధీశుల నుంచి మినహాయింపు) గురించీ తెలియచేస్తున్నాయి. గ్రామ దానాల విషయంలో శాసనాధారాల్ని జాతక గాథలూ ధ్రువపరుస్తున్నాయి (జాతక VI: 376, III 289, XX 11 : 546). పైన చెప్పిన శాసనాల్లో ప్రసక్తం అయిన మినహాయింపులు అధికారాన్ని ఉపసంఘాలకు బదలాయించడం సూచిస్తాయి అని ఆర్.ఎస్ శర్మ (2001·20) అంటున్నారు. అయితే ఆ కాలంలో విస్తృతమవుతూ వున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నేపథ్యంలో ఆరామాలకూ, బ్రాహ్మణులకూ చేసిన దానాలని చూడాలని హెచ్.పి.రే (1986 : 101) అంటారు. నూతన స్థిరావాసాల్ని, వాటి పురోగతినీ పర్యవేక్షించే ప్రభుత్వ అవసరాన్ని ఈ నేపథ్యంలోనే చూడాలనీ ఆయన అంటారు మత సంస్థలు - వీటిలో బౌద్ధారామాలే బాగా వృద్ధి చెందినవి - వ్యవసాయ స్థిరావాసాలకూ సాగునీరు అందించడానికి, సుసంఘటితం చెయ్యడానికి ఎంతో అనువైనవి ఏమంటే వాటికి సంసర్గం కావించే మార్గాల్ని రూపొందించే సామర్థ్యం ఉంది. వ్యవసాయంలో మెరుగైన పద్ధతుల్ని నలుగురికీ తెలియజెయ్యడానికి, అలాగే పంటల వసూళ్ల సమాచారం తెలియజెయ్యడానికి, ప్రభుత్వ అధికారం పటుతరం చేసుకోడానికీ ఈ మార్గాల్ని ఉపయోగించుకున్నారు మామూలు భక్తులు, భిక్షువులు చేసిన దానాల గురించి జున్నార్‌లో లభ్యమైన శాసనాలు తెలియచేస్తున్నాయి అంతేకాదు, శాశ్వత నిధుల (అక్షయ నిధి) రూపంలో దానాలూ వుండేవి. ఇవి 200 నుంచి 1600 కర్షపణాలు దాకా వుండేవి (బర్గెస్ 1883 : శాసనాలు 17, 21, 22, 26, 27, 28). కొన్ని భూదానాలూ ఉన్నాయి. భూదానాలని నమోదు చెయ్యడానికి శాతవాహన చక్రవర్తులు సవిస్తరమైన పద్ధతిని అనుసరించేవాళ్లు నోటిమాటగా దానాలు చేసేవాళ్లు (సెనార్ట్ 1905-06: నం 3, 4, 5) లేదా ఓ నిగమ సభలో వాటిని ప్రకటించేవాళ్లు (ఇదే ఆధారం · 82·85). దరిమిలా ఇందు నిమిత్తం బాధ్యతలు అప్పగించిన అధికారి ఆ దానాల్ని ఓ తామ్రపత్రం మీదనో, వస్త్రంమీదనో నమోదు చేసేవాడు. దీన్ని అమచ, అమాత్య పరిశీలించేవారు (ఇదే ఆధారం· 4); మహాసేనాపతి (ఇదే ఆధారం :3) లేదా ద్వారపాలకుడు (ఇదే ఆధారం : 5) పరిశీలించేవారు తరవాత ఆ పత్రం పూర్తయ్యేది, దాన గ్రహీతకు చేరేది. ఈ పత్రాలని భద్రపరిచే అధికారుల గురించీ కొన్ని శాసనాలు తెలియచేస్తున్నాయి (సెనార్ట్ 1902 - 03 69)

శాతవాహనులు ఈ వ్యవసాయక కార్యకలాపాల్ని, అభివృద్ధి చెందిన సాంకేతిక ప్రమాణాల్ని పశ్చిమదిశ నుంచి తూర్పుదక్షిణాపథానికి తీసుకువచ్చారని భావించడానికి తగ్గ ఆధారాలు వున్నాయని అమితా రే (1983 · 22) అంటారు. ఉదాహరణకు ధనకడ లేదా ధమ్మకడ అనే పట్టణ కేంద్రనామం వరిసాగు కేంద్రంగా ఉండేదని తెలుస్తోంది. అదే వ్యాపారకేంద్రం అనీ తెలుస్తోంది. అమరావతి, నాగార్జున కొండ శాసనాల్లో (బర్గెస్ 1887 · 86, 87, 91, 100, 103, 105) గహపతుల ప్రస్తావన ఉంది వీళ్లు పశువుల మందల యజమానులు. నాగార్జున కొండలోని ఒక శాసనంలో భూమికి, భూ వ్యవస్థకూ, సాగునేల కొలవడానికీ, వ్యవసాయానికీ సంబంధించిన కథలు వున్నాయి ఈ పత్రాల్లో గోవర్త అంటే పచ్చిక బీళ్ల ప్రస్తావనలూ (ఇఐ XXXIV. 203), తడక్ (తటాక) ప్రస్తావనలూ ఉన్నాయి (ఇదే ఆధారం XXXIV: 197 - 200, 203)

ఎధువల చాంతమూల (సర్కార్ 1965 : 239-40), నాగనిక (నానెఘాట్-శాసనం, ఇదే ఆధారం : 192-195) చేసుకున్న ప్రకటనలు అతిశయోక్తిగా కనిపించవచ్చు కాని వ్యవసాయానికి చిహ్నాలైన ఆవు, భూమిలాంటి వాటిని చాలా ప్రధానమైన ఆస్తిగా పరిగణించేవారనీ, స్థానికంగానూ సామాజిక ఆర్థిక స్థితి దృష్ట్యానూ అలా పరిగణించేవారనీ అమితా రే (1983 . 23) అభిప్రాయపడుతున్నారు అమరావతి, గోలి, నాగార్జున కొండ, ఘంటసాల, సన్నతి ప్రాంతాల్లోని ఉబ్బెత్తు

శిల్పాల్లో ఆవులూ, ఎద్దులూ ఉన్నాయి. ఇవి రెండూ వ్యవసాయానికీ, రవాణాకూ ఉపయోగపడేవే జాతక గాథల్లోనూ, అమరావతి శిల్పాల్లోనూ ఆనాటి గ్రామాలు ప్రతిబింబితమయ్యాయి. జాతకగాథల్లో మూడు రకాల గ్రామాలు వున్నాయి. (1) సంకీర్ణ గ్రామాలు – విభిన్న కులాలవాళ్లు, విభిన్న వృత్తులు వున్న గ్రామాలు; (2) అర్ధ – నగర గ్రామాలు – కొన్ని కులాలు లేదా వృత్తుల బృందాలు మాత్రమే వుండేవి; (3) శివారు గ్రామాలు. ఇక్కడ చెప్పుకున్న మూడు రకాల గ్రామాలు స్వయం సమృద్ధంగా వుండేవి కాదని సత్యనారాయణ (1999 : 129) అంటారు. శాతవాహన, ఇక్ష్వాకు శాసనాల్లో అసంఖ్యాక గ్రామ స్థిరావాసాల ప్రస్తావన ఉంది. దీన్ని బట్టి ప్రవర్ధమాన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మలిశాతవాహన కాలంలో తూర్పుదక్షిణాపథంలో విలసిల్లిందని తెలుస్తుంది (రాజేంద్రప్రసాద్ 1994).

ఈ కాలపు శాసనాలు, సాహిత్యం చేతివృత్తుల వాళ్ళ గురించి పుంఖానుపుంఖంగా సూచనలు చేస్తున్నాయి (పాణిని : 262; పతంజలి 1.1.1.48) జి.ఎమ్.బొంగార్డ్ (1978:199-227). వ్యవసాయం, చేతివృత్తులు గ్రామ జీవితానికి ప్రాచీన భారతంలో ప్రత్యేక లక్షణాలుగా వుండేవని చెప్పిన మాటలు శాతవాహన యుగానికీ వర్తిస్తాయి. అంతేకాదు, చేతివృత్తుల ఉత్పత్తిలో నిమగ్నం అయిన వాళ్లని "కరుసె స్త" అని వర్గీకరించారు. అంటే చేతివృత్తి నిపుణుడు. అలాగే "స్వవి టికన" అనీ వర్గీకరించారు. అంటే స్వతంత్ర వృత్తి నిపుణుడు అని నిపుణులైన వడ్రంగుల గురించీ, స్వర్ణకారుల గురించీ, పూలమాలలు చేసే వాళ్ళ గురించీ నావికుల గురించీ కూడా జాతక గాథల్లో ప్రస్తావన వుంది (కథ XII : 466, కథ VII : 415, కథ XI : 465). ఉమేదువారుల గురించీ ప్రస్తావనలున్నాయి. కుంభకర ఉమేదువారులు (కథలు XXII : 35, 31), గ్రామ నిమిత్తం పనిచేసే వృత్తి కళాకారులు, స్వతంత్రంగా కార్ఖానాల్లో పనిచేసే వాళ్ళు ఈ ఉమేదువారుల్లో ఉన్నారు. ఇతర వృత్తిపనివాళ్ళతో పోలికలు (నేత పనివాళ్లు), తిలపసకాలు (తెలకుల), ఇత్తడి పనివాళ్లు (కశకర), ఇనుము పనివాళ్లు (కమర), బంగారు పనివాళ్లు (స్వర్ణకారులు), నగల పనివాళ్లు (మణికర), రాతి పనివాళ్లు (సెలవధకిన్లు), రాతి నగిషీవాళ్లు (మిధిక), తోలు పనివాళ్లు (చర్మకారులు), సుగంధద్రవ్యం పనివాళ్లు (గధిక) వున్నారు

నగర కేంద్రాలు పెరగడంవల్లా, కళాత్మక, భోగవస్తువులకు గిరాకీ పెరగడంవల్లా వృత్తి పనివాళ్లు సంపన్నులయ్యారు. తమ పొదుపులో కొంత భాగాన్ని మత కార్యకలాపాలకూ, ధార్మిక కార్యకలాపాలకూ దానం చేసేవాళ్లు. అంతేకాక, వినిమయ వస్తువుల ఉత్పత్తివల్ల నిపుణులైన వృత్తి పనివాళ్ళ సంపద పెరిగింది. దాంతో వాళ్లు స్వతంత్ర వృత్తి కళాకారులయ్యారు. కొండాపూర్‌లో కళాఖండాలు, అనేకరకాల బంగారం నగలు లభ్యమయ్యాయి భట్టిప్రోలు, శాలికుండం, ఘంటశాల, గుమ్మిడెదుర్రు, అమరావతి, నాగార్జున కొండ లాంటి తావుల్లో సువర్ణ పుష్పాలు, నగలు లభ్యమయ్యాయి. స్వర్ణకారుల నైపుణ్యం ఎంతటిదో ఇవి తెలియ చేస్తాయి. ఇనుము ఉత్పత్తుల సాంకేతిక పరిజ్ఞానం గణనీయంగా పురోగమించింది. అబిసీనియన్ రేవుల్లోని దిగుమతులుగా 'పెరిప్లస్'లో భారత ఉక్కు, ఇనుము వస్తువుల ప్రస్తావన ఉంది

మరో ఆసక్తికరమైన పార్శ్వం ఏమిటంటే శ్రేణులు లేదా గిల్డులు రూపొందడం. సామూహిక ప్రయోజనాన్ని కాపాడుకుంటూనే, అందులోని సభ్యుల కార్యకలాపాన్ని నియంత్రించడం వాటి ప్రథమ కర్తవ్యం. 'శ్రేణి' అధిపతిని శ్రేష్ఠి లేదా శెట్టి అనేవారు. అతనికి మంచి పలుకుబడి వుండేది శాతవాహన శ్రేణులు కోగిలుగా (బేంక్‌లు) వుండేవి. సొమ్ము జమచేసిన వాళ్లకు వడ్డీలు యిచ్చేవి. శక సంవత్సరం 42 నాటి (క్రీ.శ. 119-120) నాసిక్ శాసనంలో ఉషవదత్త అనే సంపన్నుడు 2000 కార్షపణాల్ని చేనేత శ్రేణిలో గోవర్ధనం అనే తావులో దాచుకున్నాడని, 12 శాతం వడ్డీ అని, మరో చేనేత శ్రేణిలో 4000 కార్షపణాల్ని తొమ్మిది శాతం వడ్డీకి దాచుకున్నాడని వుంది స్థానిక భిక్షువులకు జీవితావసర వస్తువుల్ని అందించమని ఆ రెండు శ్రేణులనీ ఆదేశించాడనీ వుంది (ఇఐ VIII: 82). నాసిక్‌లోనే మరో శాసనం ఉంది. అది క్రీ.శ. 258 నాటిది. విష్ణుదత్త అనే మహిళ కుంభ కారశ్రేణిలో 1000 కార్షపణాల్ని మదుపు పెట్టినట్టు, జలయంత్ర నిపుణుల శ్రేణిలో 2000 కర్షపణాలు మదుపు పెట్టినట్టు, మరో శ్రేణిలో 500 కార్షపణాలు పెట్టినట్టు అందులో ఉంది. ఆ విధంగా శాతవాహన కాలంనాటి వృత్తి పనివాళ్లు శ్రేణుల్ని ఏర్పాటు చేసుకుని, స్వతంత్రంగా వ్యవహరించారు ఆ శ్రేణులకు ప్రజల విశ్వాసమూ, నమ్మకమూ దక్కినట్టే కనిపిస్తుంది. ఏమంటే వాళ్లు తమ కష్టార్జిత కర్షపణాల్ని శ్రేణుల్లో పెట్టడం, ఓ కాల పరిమితికి వడ్డీని, అసలు మొత్తానికి అందుకోవడం జరిగాయన్నదే దాఖలా. దురదృష్టం ఏమంటే దక్షిణాపథంలోగాని, పశ్చిమ భారతంలోగాని ఒక్క శ్రేణికి సంబంధించిన ముద్రలు కూడా ఏవీ ఇంతవరకూ లభ్యం కాకపోవడం (ఇఐ VIII : 13 – 19), వాటి గురించి శాసనాల్లోనూ, సాహిత్యంలోనూ ప్రస్తావనలు ఉన్నాగానీ.

శాతవాహనుల వనరుల పునాది పశ్చిమ, తూర్పు దక్షిణాపథంలో వర్ధిల్లిన వ్యవసాయం మీద ఆధారపడింది. దీనికి తోడుగా దేశీయ వాణిజ్యం, నౌకాయాన విదేశీ వాణిజ్యమూ ఉండేవి. ఓ ప్రాంతంలోని వ్యవసాయార్థిక స్థితి స్థిరమైన పునాదిని అందించ గలిగినప్పుడే లేదా ఆహారం కొనుగోలుకు తగినంత లాభశాతం మిగులు వున్నప్పుడే వాణిజ్యం వర్ధిల్లుతుందని రే

అంటారు. పశ్చిమ దక్షిణాపథానికి సంబంధించినంతవరకు జవార్, బజ్రీ, గోధుమ, వరిలాంటి ఆహారధాన్యాలు, పప్పు దినుసులు చక్కెర లాంటి వాణిజ్య పంటలు బాగా వున్నాయని మనకు తెలుస్తోంది

అనేక ప్రవర్ధమాన పరిశ్రమలూ వున్నట్టు ఈ కాలంనాటి శాసనాల బట్టి తెలుస్తోంది భూ సంపదకూ, వాణిజ్య పెట్టుబడికీ మధ్య వున్న సన్నిహిత బంధం గురించి రే (1986 : 197) తెలియ చేస్తున్నారు. ప్రవర్ధమానంగా వున్న వ్యవసాయం నుంచి సంపద పోగుపడుతుంది. దానివల్ల ప్రజా సౌకర్యార్థం భారీ మదుపులు పెట్టడం సాధ్యమవుతుంది. అలాగే కుసీద (వడ్డీ) వ్యాపారానికీ, వాణిజ్యానికీ మదుపులు పెట్టడమూ సాధ్యమవుతుంది సంపన్న గహపతుల గురించి (పనివాళ్ళని పెట్టుకుని నేల సాగుచేసుకునే వాళ్లు) బౌద్ధ సాహిత్యం తెలియచేస్తోంది ఈ సంపన్న గహపతులలో బ్రాహ్మణ గహపతులూ వున్నారు. వీళ్లు వాణిజ్యంలో మదుపు పెట్టేవాళ్లు. క్రమశః శ్రేష్ఠులయ్యారు (సమ్యుత నికాయ 1.74; అంగుత్తరనికాయ IV.282; మహావగ్గ 1.74; కుల్లవగ్గ IV4.1). నిగమగహపతులు చేసిన దానాల గురించీ, గహపతి పుత్తసేధి, గహపతి సార్థవాహ చేసిన దానాల గురించీ పశ్చిమ దక్షిణాపథశాసనాలు తెలియచేస్తున్నాయి (సెనార్ట్ 1905 – 1906, నాసిక్ 6; బర్గెస్, ఇంద్రాజి 1976, జున్నార్ 4, కోల్ 1, కుద 21, కుద 27) ఈ మూడు సందర్భాల్లోనూ గహపతికి ముందు నిగమ చేర్చడం కనిపిస్తోంది. రెండింటిలో 'సేధి' అని చివర చేర్చడం కనిపిస్తుంది ఒక దాంట్లో సార్థవాహ అని చివర వుంది. దీన్ని బట్టి చూస్తే భూ కామందులు, సంపన్న వాణిజ్యవేత్తలు తమ హోదాని, అంతస్తును సూచించేటట్లు ముందో వెనకో ఆ మాటల్ని చేర్చుకున్నట్టు, దాని తర్వాత భూస్వామి అనో, వాణిజ్యవేత్త అనో తమ వృత్తుల్ని చేర్చుకున్నట్టు తెలియవస్తోంది.

షెలారవాడిలో లభ్యమైన ఒక శాసనంలో సియాగుతనిక అనే వివాహిత ఒక గుహను దానం చేసినట్టు ఉంది. ఆవిడ హాలికుడైన కుదుబిక భార్య ఆవిడ తనయుడు గహపతినంద వాళ్లిద్దరితో కలిసి ఆమె ఆ దానం చేసింది. ఇక్కడ గమనార్హమైన అంశం ఏమిటంటే తండ్రిని హాలికుడనడం, తనయుణ్ణి గహపతి అనడం. అంటే ఒక (హోదా) దాన్నుంచి మరో దానికి (హోదాకు) మారే అవకాశం వుందన్న మాట. జాతకగాథల్లో "కుటుంబకుల" ప్రస్తావన వుంది (వ్యవసాయదార్ల కుటుంబం). అలాంటి ఒక దాంట్లో బోధిసత్వుడు జన్మించాడు. అతను తన జీవనాధారాన్ని ధాన్యం అమ్మడం ద్వారా సంపాదించుకున్నాడు (జాతకగాథలు 11: కథ 249). నిగమ గహపతులని ప్రసక్తం అయిన వ్యాపారస్తులు దక్షిణాపథంలో భూస్వాములని రే అభిప్రాయపడుతున్నారు.

ఆ రకంగా శాతవాహన ప్రభుత్వం వ్యాపార రంగానికి గణనీయమైన తోడ్పాటు నందించినట్టు కనిపిస్తోంది వ్యాపారస్తుల మీద విధించిన సుంకాలు ఏమిటో, పన్నుల ద్వారా లభించిన ఆదాయం ఎంతో ఏ శాసనమూ తెలియ చెయ్యకపోవడం దురదృష్టం అయితే పర్యవేక్షించడానికీ వర్తకుల నుంచీ, వాణిజ్యవేత్తల నుంచీ పన్నులు వసూలు చెయ్యడానికీ ప్రభుత్వం అధికారుల్ని నియమించే వుంటుంది. దీనికి స్ట్రాబొ (జాగ్రఫీ XV.1 50-1) అర్థశాస్త్రం (11.226) సాక్ష్యం యిస్తున్నాయి.

అనూచానంగా వస్తూ వున్న సామాజిక శ్రేణిలో ఈ వర్తకుల్ని, వణిజుల్ని వైశ్యులని పిలిచేవారు. సాధారణంగా వైశ్యులు నామాలకు గుప్త బిరుదాంకితంగా వుంటుంది. సాహిత్యం ఈ విషయాన్ని తెలియచేస్తోంది. 'అమాత్య' అని పేరు చివర తరచుగా వుండడంబట్టి వాళ్లు వైశ్యులని, అమాత్య పదవిని నిర్వహించిన వణిజులని శర్మ అంటున్నారు (1969:112) (అమాత్య బిరుదం శివగుప్త, వరిగుప్త, స్కందగుప్త లాంటి వారికి వుంది) శాతవాహనులు వైశ్యుల్ని బహుశా ముఖ్య అధికారులుగానో, మంత్రులుగానో నియమించి వుంటారు. వాళ్ల సహాయ సహకారాల్ని పొందడానికి అలా చేసి వుంటారు నిగమ అన్నమాటకు వర్తకుడు అన్న అర్థం వుండడం వల్ల నిగమ సభ (సభ) గురించిన ప్రస్తావనలు వున్నాయి. దీన్ని బట్టి వాళ్ళు పౌర పాలనతో కూడా సంబంధం కలిగి వున్నారని భావించవచ్చు. అయితే నిగమ సభలకు ప్రభుత్వం ఆమోదం వుందో లేదో తెలియదు క్రీ శ 119 – 120 నాటి నాసిక్ శాసనం వుంది (ఇదే ఉషవదత్త సంగతినీ ప్రస్తావిస్తుంది. ఇంతకుముందే ఈ విషయం గురించి విపులంగా చూశాం). ఓ నిగమ సభలో చేసిన భూదానం గురించి ఈ శాసనం ప్రస్తావిస్తుంది ఆ ప్రకటనను దరిమిలా ఒక పత్రంగా మార్చినట్టు "ఫలకపర"లో వుంచినట్టు తెలియ చేస్తోంది (సెనార్ట్ 1905 – 06 82-85) కరహాపకలోనూ, అమరావతిలోను జరిగిన నిగమ సభల గురించి శాసనాలు తెలియ చేస్తున్నాయి (లూడర్స్ 1912 బ్రాహ్మీ శాసనాలు 705, 8 91, చందా 1919 – 20: 258 పుటల తర్వాత)

పరిశ్రమలు వర్ధిల్లాయి. వీటిలో మృణ్మయపాత్రల తయారీ, వడ్రంగం, జౌళి, గనులు, లోహాలు, పరిశ్రమలు వున్నాయి సింహాసనాల మీద, కుర్చీలమీద, మంచాల మీద, బల్లమీద, పాత్రల మీద వున్న శిల్పాలంకృతుల్ని చూస్తే పనివాళ్ల నైపుణ్యాం వెల్లడవుతుంది. కళింగ, మైసాల ప్రాంతాల వస్త్ర పరిశ్రమ ఎంత నాణ్యంగా వున్నదీ అర్థశాస్త్రం, టాలెమీ తెలియచేస్తున్నాయి. వ్యవసాయాధారిత పరిశ్రమలూ బాగా ప్రవర్ధమానంగా వున్నట్టు కనిపిస్తుంది. గోధుమ, వరి, నెయ్యి, నువ్వులనూనె తేనె, వజ్రాలు, గరుడపచ్చ కురువిందం, దంతం, పట్టుదారం, తమలపాకులు, సుగంధ ద్రవ్యాలు ఎగుమతీ అవుతూ వుండేవని



గ్రంథాలయ 91,903

పెరిప్లస్ తెలియచేస్తోంది (రే 1983 : 27). ద్రాక్షాసవాలు, రాగి, తగరం, సీసం, పగడం, దుస్తులు, లవంగం, అంటిమనీ (పెళుసు అయిన లోహపదార్థం), బంగారం, వెండి నాణేలు దిగుమతి వస్తువుల్లో వున్నాయి (ష్కాఫ్ 1912 : 284-88) దేశంలోని విభిన్న ప్రాంతాల నుంచి బాటలు, రహదారులు బాగా అనుసంధించుకుని వుండడంవల్ల దేశంలో వాణిజ్యంలో, వర్తకంలో కళకళలాడే వృద్ధి సాధ్యమైంది. పైన ప్రస్తావించుకున్న ఎగుమతి, దిగుమతుల్ని బట్టి సముద్ర వాణిజ్యం అభివృద్ధి చెందినట్టు తూర్పు దక్షిణాపథంలో అనేక రేవు పట్టణాలు వున్నట్టు తెలియవస్తోంది. సముద్ర వ్యాపారం, వాణిజ్యం శాతవాహనుల కాలంలో ఎలా వుండిందీ, ఎలా విస్తరించుకున్నదీ చూద్దాం.

మూడు దిశల్లోనూ నీరు ఆవరించుకుని వున్నా ప్రాచీన భారతదేశంలో సముద్రయానం సామాజికంగా, మతపరంగా నిషేధం - సముద్రం అంటే ఆ రోజుల్లో సాంస్కృతిక అవగాహన ఎలా వుండేదీ ఇది ప్రతిఫలింప చేస్తుంది. ఆ వాణిజ్య పడవల, నౌకల పరిమాణం, వైశాల్యం చూస్తే ఆనాటి ఆర్థిక పరిస్థితి, సామాజిక పరిస్థితి, పౌరపాలన ఎలా వుండేవో తెలుస్తాయి ఇది ఆసక్తికరమైన అంశం (రే 1997 : 8.17). అంతేకాదు ఓ పడవ నౌకగా మారే క్రమంవల్ల సమాజం సాదాసీదా సరళస్థితి నుంచి సంక్లిష్టదశకు ఎలా మారిందీ తెలుస్తుంది (గ్రీన్ హిల్ 1995 : 9). శాతవాహనుల కాలంలో నౌకావాణిజ్య స్వరూపం, విస్తృతి ఎలా వుండేవో ఆ చిత్రం రూపొందించుకోవడానికి ప్రధాన ఆధారాలు సాహిత్యపరమైనవి - ప్లినీ, స్ట్రోబోల రచనలు, పెరిప్లస్, జాతక గాథలు. అలాగే నాసిక్, కన్హేరి, కర్ల, కుడ్డ్, భోగ, బౌదన, ఘంటసాలలో లభ్యమైన శాసనాలు (గోపాలాచారి 1976 . 307), రోమన్, శాతవాహన నాణేలు. దక్షిణాది నౌకావాణిజ్యం మౌర్య సామ్రాజ్యం రాక ఫలితమేనని కోశాంబి అంటారు (1956 : 240-42) అయితే హె.పి.రే మరోలా అభిప్రాయపడతారు. అది వర్తకుల సొంత చొరవతో వచ్చిందని ఆయన భావన (1986. అధ్యాయం IV). అదీగాక భారత ఉపఖండంలో తొలి వాణిజ్యాన్ని పరిపాలనా నిర్వహించలేదు, రాజకీయంగా నియంత్రించనూ లేదు అని రే అభిప్రాయపడుతున్నారు. వాణిజ్యం వర్తకుల చేతిలోనూ, శ్రేణుల ఆధిపత్యం కిందా వుండేదనీ, ప్రాచీనకాలంలో ప్రభువులు దాన్నుంచి ఆదాయాన్ని పొందేదని శాసనాలు తెలియచేస్తున్నాయి (ఇదే ఆధారం 179-89).

క్రీ.శ. తొలి నాలుగు శతాబ్దాల్లోనూ భారత సముద్ర తీరప్రాంతం ఒక సంకీర్ణ సముదాయంలో భాగంగా వుండేది. మూడు రకాల పింగాణీ వస్తువులు దీన్ని రుజువు చేస్తున్నాయి ఈ మూడు రకాలూ (రూలెటెడ్ పాత్రలు, గుబ్బవున్న పాత్రలు, ముద్రాంకిత, పోతపోసిన పాత్రలు) అలాగే పిడిచెక్కిన మృణ్మయ పాత్రలూనూ. ఇవన్నీ దిగువ బెంగాల్‌లోని తామ్లుక్ నుంచి ఉత్తర శ్రీలంకలోని స్థలాల దాకా భారతదేశ తూర్పుతీరంలో లభ్యమయ్యాయి (రి 1997 : 8.17). గౌతమీపుత్ర శాతకర్ణి, వాసిష్ఠీపుత్ర పులుమావి, శివస్కందశాతకర్ణి ఏలిన కాలంలో స్థిరావాసాల సంఖ్య పెరగడమే కాదు, మరింత విశాల తూర్పు తీర అల్లికలో ఆంధ్రదేశం సమీకృతం కావడమూ జరిగింది (రే 1994). తూర్పు తీర వాణిజ్య స్వరూపస్వభావాలు భట్టిప్రోలుస్థూపంలోని స్మృతిపేటికలో వున్న 62 ముత్యాలవల్ల (రే 1894 : 9-11) అమరావతి స్థూపంలో దొరికిన ముత్యాలవల్లా, బంగారు రేకులవల్ల (బర్గెస్ 1887 : 22) తెలియవస్తున్నాయి. ఈ ముత్యాలు మన్నార్ జలసంధి నుంచి వచ్చి వుంటాయని రే అంటారు. శ్రీలంక అనూరాధాపురంలో కురువిందం దొరికింది. అది అక్కడకు దక్షిణాపథం నుంచే వెళ్లి వుండాలి. ఏమంటే కురువిందం లభించే ఆధారం శ్రీలంకకు లేదు (సెనివిరత్నె 1981 : 522).

శాతవాహన కోశాగారానికి నౌకా వాణిజ్యం నుంచి అందిన ఆదాయం గణనీయమైన భాగంగానే వుందని అందుబాటులో వున్న సమాచారం వల్ల తెలుస్తోంది. నౌకా వాణిజ్యం స్థాపితమవడం దరిమిలా కొత్త వృత్తిపర బృందం ఆవిర్భవించింది. 'సాగర పాలగణాలు' అంటే నౌకా వాణిజ్యవేత్తల బృందం చేసిన దానం గురించి, నాసిక్, మహానావిక్‌లు చేసిన దానాల గురించీ బౌద్ధసాహిత్యం, కన్హేరి శాసనాలు (బర్గెస్ 1883 : 23) గుంటుపల్లి, ఘంటసాల శాసనాలు (శర్మ 1978 : 56) ప్రస్తావిస్తున్నాయి. ఆంధ్రదేశానికి వెయ్యి కిలోమీటర్ల తీరప్రాంతం వుంది. ఈ ప్రాంతంలో చాలామంది మత్స్యకారులు నివసించేవాళ్ళు. స్థానికంగా తయారు చేసుకున్న నిడుపాటి దోనెల్ని, పడవల్ని, 'అదవస్'లని, అస్థిపంజర నిర్మిత నావల్ని, 24 అడుగుల పడవల్ని వాళ్లు వాడుకునేవాళ్లు తూర్పు తీర ప్రాంతంలోని స్థావరాల్లో లభ్యమైన నాణేల మీద, ముద్రల మీద నౌకా చిహ్నం తరచుగా కనిపించడం మొదలైంది. తొలి నౌకాచిహ్నం దిగువ బెంగాల్‌లో లభ్యమైంది. అది విద్ధాంక నాణేల మీద కనిపించింది. వృషభం చిహ్నంతోబాటు వున్న అలాంటి నాణేలు 34 కోల్‌కతా అశుతోష్ మ్యూజియంలో వున్నాయి.

వినియోగంలోవున్న నౌకల రకాల గురించి ముఖ్యమైన సమాచారాన్ని శాతవాహనుల నాణేలు అందిస్తాయి. ప్రతిపార్శ్వంలోనూ కట్టిన తెరచాప కొయ్యల నౌకల్ని అవి చిత్రిస్తాయి. దానికి రెండు మూడు పట్టీలు, కొంచెంగా ఎత్తుచేసిన కమాను, పడవ వెనకభాగం వుంటాయి. చుక్కాని ఓడలో అంతర్భాగంగానే వుంటుంది. నడిపే తెడ్డులాగా చిత్రితమై వుంటుంది (నౌక వెనక తట్టున స్థిరంగా వుండే తెడ్ల బంధనం తర్వాతి కాలంలో వచ్చిన ఆవిష్కరణ)

నౌకల ఎత్తు వైశాల్యాల కొలతల గురించీ, వాటి రవాణా సామర్థ్యం గురించీ సమాచారం లభ్యమవడంలేదు. భారత నౌకల సామర్థ్యం 75 టన్నులని ప్లినీ భావన (నాచురల్ హిస్టరీ VI : 24). నౌకలోని వివిధ విభాగాల గురించీ జాతకగాథలు (XXII : కథ 539, 11 : కథ 91, X : కథ 442), అమరకోశం (163 – 97 పుటలు) ప్రస్తావిస్తున్నాయి. అలాగే ఓడని చెక్కలతో నిర్మించడం గురించీ ప్రస్తావిస్తున్నాయి. గుల్లపూస ఆకారంలోవున్న నౌక అరుదైన చిహ్నం కొండాపూర్‌లో లభ్యం కావడం చిత్రం (దీక్షిత్ 1952 : 13). 'నావసారథి' అన్నమాట జాతకమాలలో కనిపిస్తుంది. XIV రే (1986 : 119) అభిప్రాయం ఏమిటంటే మొత్తం ఓ నావికదళం యానంలో వుండే ఆచారాన్ని అది సూచిస్తుంది అని. ఈ అభిప్రాయాన్ని యజ్ఞశ్రీ నాణేల మీద వున్న రెండు నౌకల ముద్ర ధ్రువపరుస్తుంది. ఈ నాణెం బ్రిటిష్ మ్యూజియంలో వుంది (ఇదే ఆధారం : 119). మహానావ (పెద్ద ఓడ) సిబ్బందిలో శాసన్ (కెప్టెన్), చోదకుడు (నిర్మాత), తాళ్లని నేర్పుతో ఉపయోగించే మనిషి, 'ఉత్సేంత' (నీటిని తోడేవాడు) వుండేవారు. ఈ విషయాన్ని అర్థశాస్త్రం (11.28.13) తెలియచేస్తోంది. జాతకగాథల్లో "నివ్వమకజేత్థక (XI : కథ 163) ప్రస్తావన వుంది. నౌకా సిబ్బందిలో ఒకరుగా చేర్చినట్టు వుంది. తెడ్డువేసే వాళ్లతోబాటు (జాతకమాల XIV), కమ్మల్‌చరస్ (తెరచాపల మనిషి)తోబాటు (1 : 37 కథ 31) ఒకరుగా వుంది (రే 1994 : 162 – 88).

నౌకా వాణిజ్యం గురించి విశ్లేషణ చేశాక తొలినాటి ఆంధ్రలోని నౌకాచరిత్ర త్రిదిశాబంధంతో వుందని రే అంటున్నారు. పాలనా యంత్రాంగం, వాణిజ్య సంఘాలు, బౌద్ధసంఘాలు ఈ బంధంలో వున్నాయి (1997 : 8–17). బ్రాహ్మణ మతంలో జాతి స్వచ్ఛత, మ్లేచ్ఛ సంపర్కంవల్ల మైలపడిపోవడం లాంటి భావనలు వున్నాయి. వీటిని బౌద్ధం ఖండించింది. దానివల్ల సముద్రయానంపట్ల వైముఖ్యాన్ని తిప్పికొట్టడం జరిగింది. ఆ రకంగా సుదూర నౌకా వాణిజ్యం ముందుకు సాగడానికి తగ్గ సాంస్కృతిక వాతావరణాన్ని కల్పించడం జరిగింది (1983 : 272).

రే తన వాదాన్ని పటుతరం చేస్తూ, వర్ధమాన నగర కేంద్రాలు విస్తృతమవుతూవున్న వాణిజ్య మార్గాలు వున్న సమయంలో బౌద్ధం అభివృద్ధి చెందిందని అంటారు. ఒక 'సంఘ' నిర్మాణంలో వున్న మతం అదొక్కటేననీ అంటారు. 'దాన' అనే దానికి నూతన దిశానిర్దేశం చేసింది ఇదేనని అంటారు. నౌకాయానం చేసేవాళ్లు భయాల్ని తొలగించడానికి బౌద్ధులు బోధిసత్వ అవలోకితేశ్వరుణ్ణి సృష్టించారు. ఆయన నావికులనీ, నౌకా ప్రయాణికుల్ని కాపాడతాడు. దీనికి తోడుగా వ్యాపార మార్గాల బారునా కీలక స్థావరాల్లో బౌద్ధారామాలు వెలిశాయి. నాణేలకు, ముద్రలకు, మట్టిపాత్రలకు బౌద్ధ చిహ్నాలు వచ్చి చేరాయి. వీటిని చూస్తే దక్షిణాసియా, ఆగ్నేయాసియా పశ్చిమ దిశల సుదూర నౌకా వాణిజ్య బృందాలతో బౌద్ధమతం చెట్టాపట్టాలు వేసుకున్నట్టు వెల్లడవుతుంది, (రే 1994 : 153 – 154). ఈ వ్యాపారమూ, రోమన్ బంగారు నాణేలు దిగుమతి కావడమూ ఆంధ్రలో ఆర్థికవ్యవస్థని ప్రభావితం చేశాయి. వాణిజ్యం చేపట్టిన వాళ్లు సంపన్నులయ్యారు. దాంతో భోగవస్తువులకు గిరాకీ పెరిగింది. చెయ్యి తిరిగిన పనివాళ్లకు తన నైపుణ్యాన్ని చూపించుకోవడానికి పుష్కలంగా అవకాశం వచ్చింది. దాంతో వాళ్లూ శ్రీమంతులయ్యారు.

వ్యవసాయ కార్యకలాపాలు భారీస్థాయిలో విస్తరించాయి. దాంతో కొత్త స్థిరవాసాలు, వ్యాపారం, వాణిజ్యం – దేశీయంగా, విదేశీయంగా కూడా సుదూర నౌకా వాణిజ్యం వచ్చాయి. దీనివల్ల అనేక తెగలు ఏదో ఒకటిగా కలిశాయంటే కలిశాయన్న పరిస్థితి నుంచి మరింత సంయోజిత కలయికగా శాతవాహనుల కాలంలో పరిణామం చెందడం జరిగింది.

శాతవాహనులూ తమవైపు నుంచి రాజకీయ స్థిరత్వం కలిగించారు. బ్రాహ్మణ, బౌద్ధమత విశ్వాసాలు రెండింటినీ ఆదరించడం ద్వారా సామాజిక సయోధ్యనీ సాధించారు. తాత్కాలికంగానైనా క్షాత్రపుల్ని తిప్పికొట్టి శాంతిని స్థాపించారు.

రాజవంశీకులు, కమ్మరులు, ఇనుప పనివాళ్లు, వడ్రంగులు, మత్స్యకారులు లాంటి సంపన్న వృత్తి పనివాళ్లు, అలాగే ఓ 'అస్పృశ్యుడు' చేసిన విస్తృత దానాల గురించి శాసనాలు తెలియ చేస్తున్నాయి. ఆ దశలోని సామాజిక, ఆర్థిక పరివర్తనను ఇది సూచిస్తుంది. తొలి చారిత్రక దశలో ఆంధ్రప్రాంతంలో నగర కేంద్రాలు అభివృద్ధి చెందడం దీనికి ప్రబల తార్కాణం. ముఖ్యంగా మౌర్యుల కాలంలో ఇది జరిగింది. ఈ దిగువ ప్రస్తావించుకుంటున్న నగర కేంద్రాల గురించి పురావస్తు తవ్వకాలు తగినంత ఆధారాల్ని అందిస్తున్నాయి. (సర్కార్ 1987 : 631–42; రే 1989, 1994 ; రాజేంద్రప్రసాద్ (1994, 2004) ధమనకడ (ధరణికోట), పెద్దబంకుర్, ధూలికట్ట, పాలకొండ, విజయపురి, ఏలేశ్వరం, కోటిలింగాల, కొండాపూర్, సాతానికొండ, వీరాపురం, చందవరం, దంతపుర, శాలిహుండం, కళింగపట్నం, ఘంటసాల, చిన్నగంజాం, పెద్దగంజాం, గారికుట పుదూర్, గొట్టిప్రోలు, తొండమనాడు, కొత్తపట్నం, పెద్దచప్పల్లి, రామతీర్థం, మచిలీపట్నం, చేబ్రోలు, గూడూరు (కృష్ణా), నందయపాలెం, కొత్తూర్, గుడివాడ, నెల్లూరు, కేశన్నపల్లి (కృష్ణా), మాజేరు, తక్కెళ్లపాడు, దువ్వూరు (నెల్లూరు), భీమునిపట్నం, మోటుపల్లి లాంటివి ఎన్నో వున్నాయి.

**References**

Allan, J. (1936), *Catalogue of Coins of Ancient India* (London).

Basak, R.G. (ed.) (1971), *Prakrit Gathasaptasati* (Calcutta).

Bongard, G.M. (1978), *History and Society: Essays in Honour of Professor Nihar Ranjan Ray* (Calcutta).

Burgess J. (1883), 'Report on the Elura Cave Temples and the Brahmanical and Jaina Caves in Western India', *Archaeological Survey of Western India*, Vol. V (London).

——— (1894), 'List of Antiquarian Remains in Bombay Presidency', *Archaeological Survey of Western India*, Vol. II (Mumbai).

——— (1887), 'The Stupas of Amarvati and Jaggayyapeta', *Archaeological Survey of South India*, Vol. I (London).

Burgess and Indraji (1976) 'Inscriptions from the Cave Temples of Western India', *Archaeological Survey of Western India*, No. 15, 48 (reprint, Delhi).

Chanda, R.P. (1919–20), 'Some Unpublished Amaravati Inscriptions', *Epigraphia Indica*, Vol. XV: 258 ff.

Dahejia, Vidya (1972), *Early Buddhist Rock Temples* (London).

Dikshit, M.G. (1952), *Some Beads from Kondapur*, Hyderabad Archaeological Series, No. 16 (Hyderabad).

Ghoshal, U.N. (1973), *The Agrarian System in Ancient India* (second edition, Calcutta).

Gopalachari, K. (1976), *Early History of the Andhra Country* (reprint, Madras).

Hanumantharao, B.S.L. (1973), *Religion in Andhra* (Guntur).

Jadhav (1981), 'Rock and Cave Temples at Junnar – An Integrated Study', Ph.D. thesis, University of Poona.

Kangle, R.P. (1963), *The Kautilrya Arthasastra*, Vol. III (Bombay).

Kazale (1976), 'A Note on the Grain Remains from Excavations at Ter (Dt Osmanabad)', *Bulletin of Deccan College Research Society*, XXXVI: 51–61.

Kosambi, D.D. (1956), *An Introduction to the Study of Indian History* (Bombay).

——— (1981), *The Culture and Civilization of Ancient India* (sixth impression, Delhi).

Krishna Sastry, V.V. (1983), 'Megalithic Cultures: The Iron Age', in M.L.K. Murthy (ed.), *Pre- and Protohistoric Andhra Pradesh upto 500* BC (Hyderabad).

Law B.C. (1954), *Historical Geography of Ancient India* (Paris).

Luders, H. (1912), 'A List of Brahmi Inscriptions', *Epigraphica Indica*, X.

Malasekhara, G.P. (1937), *A Dictionary of Pali Proper Names* (London).

Mandelburn, D.G. (1972), *Society in India* (Bombay).

Rajendra Prasad, B. (1994), 'Early Historic Andhradesa: A Perspective', in *Proceedings of Andhra Pradesh History Congress* (Tenali).

——— (2004), 'Cultural Map of Andhradesa', in *Kevala Bodhi* (Delhi).

Ramachandramurthy, S.S. (1992), Sectional President's Address, in *Proceedings of Andhra Pradesh History Congress* (Karimnagar).

Ray, Amita (1983), *Life and Art of Early Andhra* (Delhi).

Ray, H.P. (1986), *The Monastery and the Guild: Commerce under the Satavahanas* (Delhi).

——— (1994), *The Winds of Change: Buddhism and the Maritime Links of Early South Asia* (Delhi).

——— (1997), 'Networks of Power – Maritime History and Archaeology of Early Andhra', in *Proceedings of Andhra Pradesh History Congress* (Gollalamamidada).

——— (2001), 'Early Historical Trade – An Overview', *The Indian Economic and Social History Review*, Vol. 26.

Rea, Alexander (1894), 'South Indian Buddhist Antiquities' *New Imperial Series*, Vol. 25 (Chennai: Archeological Survey of India).

Reddy, P.K.M. (1994), 'Agriculture in Andhradesa', in *Proceedings of Andhra Pradesh History Congress* (18th Session).

Sankalia, H.D. (1942), 'Cultural Significance of the Personal Names in the Early Inscriptions of the Deccan', *Bulletin of Deccan College Research Society*, III: 349–91.

Sarkar, H. (1987), 'Emergence of Urban Centres in Early Historical Andhradesa, in *Archaeology and History: Essays in Memory of A. Ghosh*, edited by B.M. Pandey and B.D. Chattopadhyaya, Vol. II (Delhi): 631–41.

Sarma, I.K. (1978), 'Epigraphical Discoveries at Guntupalli', *Journal of Epigraphical Society of India*, Vol. V: 49 ff.
Sastry, T.V.G. *et al.* (1984), *Veerapuram: A Type Site for Cultural Study in the Krishna Valley* (Hyderabad).
Satyanarayana, K (1999), *A Study of the History and Culture of Andhras* (reprint, Hyderabad)
Schoff, W.H. (1912), *The Periplus of the Erythraean Sea* (Philadelphia).
——— (1902–03), 'The Inscriptions in the Caves at Karle, *Epigraphia Indica*, VII: 47–74.
Senart, E. (1905–06), 'The Inscriptions in the Caves at Nasik', *Epigraphia Indica*, VIII: 59–96.
Seniviratne, S. (1981), 'Kalinga and Andhra: The Process of Secondary State Formation in Early India', in H.J.M. Classen and P. Skalnik (eds), *The Study of State* (The Hague).
Sharma, R.S. (1953), 'Politico-Legal Aspects of Caste System, *c.* 600 BC–500 AD', *Journal of the Bihar Research Society*, Vol. XXXIX: 306–30.
——— (1969), 'Satavahana Polity', in *Dr Satkari Mookerji Felicitation Volume* (Varanasi).
——— (2001), *Early Medieval Indian Society* (Hyderabad).
Singh, R.L. (1971), *India: A Regional Geography* (Varanasi)
Sircar, D C. (1965), *Select Inscriptions bearing on Indian History and Civilization* (Delhi).
Thapar, Romila (2004), 'Notes on Some Aspects of Mauryan Contact with the Deccan', in Aloka Parasher Sen (ed.), *Kevala Bodhi: Buddhist and Jaina History of Deccan* (Delhi).
Wheatley, P. (1971), *The Pivot of the Four Quarters* (Edinburgh).

* * *

అధ్యాయం - 3

# విజయపురి ఇక్ష్వాకులు

◆ సి. సోమసుందరరావు ◆

శాతవాహనుల పాలనాకాలంలో ఏకీకృతంగా వున్న విశాలదక్షిణాపథం తర్వాత ఊరూపేరూలేని కుటుంబాల ఏలుబడి కాంక్షలకి బలైపోయింది. చిన్నాచితకా పాలనా ప్రాంతాలుగా తయారైంది. శాతవాహనుల పాలనా వారసత్వంగా సంక్రమించిన దానికి కట్టుబడి ఇక్ష్వాకులు, చూటులు (ఇతరులతోబాటుగా) వాసిష్టీపుత్ర, మాధారిపుత్ర అంటూ మాతృనామాలతోనే కొనసాగారు. ఇక్ష్వాకులు కూడా ఉదారంగా బౌద్ధాన్ని ఆదరించారు (సాధారణంగా మహిళలు ముఖ్యం. రాజవంశ స్త్రీలు బౌద్ధ సంస్థలకు ఉదారంగా దానాలు చేసిన విషయాన్ని గమనించాలి). కొంతమంది ఇక్ష్వాకు పాలకులు వైదిక మత అనుయాయులుగా వుంటూ, తమ పాలన ఉత్తరదశలో దేవాలయాలు నిర్మించారు.

## ఆవిర్భావం

శాతవాహనులకు పూర్వం ఇక్ష్వాకులు ఆంధ్రలో ఎక్కడైనా పాలన చేశారా? అందుబాటులో వున్న సమాచారంబట్టి చూస్తే లేదు అని చెప్పాలి. లేక, వాళ్లు శాతవాహనులకు మంత్రులుగానో, సామంతులుగానో వున్నారా? ఆ హోదాలవల్ల అధిపత్య స్థానానికి వచ్చారా? వాళ్లు 'ఆంధ్రభృత్యులు' అనీ, 'ఆంధ్రులు'గా కూడా పేరున్న వాళ్లనీ, 'శ్రీపర్వతీయులు'గా కూడా వ్యవహృతులైన వాళ్లనీ పురాణాలు చెపుతున్నాయి. అసలు పురాణాల్లో వాళ్ల వంశం ప్రస్తావనకు రావడంవల్ల మనకో సూక్ష్మం తెలుస్తుంది. వాళ్లు ముఖ్యమైన అధికార స్థానాల్లో వుండి వుంటారు. తద్వారా అధికార సారధ్యం అందుకుని వుంటారు.

రామాయణంలో మాదిరిగానే - ఇక్ష్వాకువంశ ఛవుల్లో మహావిశిష్టుడు రాముడే - వైదిక సాహిత్యంలోనూ వాళ్ల ప్రస్తావన వుంది (కృష్ణారావు 1942 : 22 - 23). ఇక్ష్వాకులు కోసల, వైశాలి, మిథిల, దక్షిణాపథాల్ని ఏలినట్టు తరతరాలుగా నమ్మకాలు ఉన్నాయి. ఇక్ష్వాకులలో ఒక శాఖ దక్షిణాదిన పాదుకుని వుండవచ్చు. శాతవాహనుల కాలంలో ఒక హోదాని సాధించి వుండవచ్చు. న్యాయసేనుడి 'ధర్మామృత' (క్రీ.శ.1100 ప్రాంతం) గ్రంథం వుంది. అది మధ్యయుగంలో ఉంది (పై చెప్పిన ఆధారం 122). ఇక్ష్వాకులలో ఒకరు పాటలీపుత్ర నగరాన్ని స్థాపించదాన్ని అది తెలియచేస్తోంది. ఇదీ గుంటూరు జిల్లాలోని భట్టిప్రోలు. అది వాసుపూజ్య జైనతీర్థంకరుని కాలంలో జరిగింది. ఈయన కాలం క్రీ.పూ.5వ శతాబ్దం అంటున్నారు. 'ధర్మామృత' కృతికీ, ఇప్పుడు చెప్పుకున్న కాలానికీ మధ్య పదిహేనుశతాబ్దాలు తేడా వుందన్న విషయాన్ని మరువకూడదు. నాగార్జున కొండలోని ఒక శాసనంలో (ఇఐ XX : 22) బుద్ధుడు కూడా ఇక్ష్వాకు వంశంవాడేనని ప్రస్తావించిన విషయాన్ని గమనించాలి. తను విఖ్యాత సూర్యవంశ ఇక్ష్వాకుల సంతతివాణ్ణని మహారాజ ఏహవుల చాతముల చాటుకున్నాడు. మహారాజస్య సగర, దిలీప్ - అంబరీష యుధిష్ఠిరతుల్య, ధర్మవిజయ రామస్యేవ, సర్వజన - అభిరామస్య ఇక్ష్వాకూనామశ్రీ ఏహవుల చాంతమూలస్య (ఇక్ష్వాకుల ఏహవులచాంతముల, ధర్మవిజయంలో సగర, దిలీప్, అంబరీష యుధిష్ఠిరుల సముడు, ప్రజల అభిమానిగా రామునితో తూగగలిగినవాడు) (ఇఐ XXXIV : 17-20, 5-6 పంక్తులు).

## వంశవృక్షం, కాలక్రమం

శాతవాహనుల తర్వాత వచ్చిన వాళ్లని "ఆంధ్రు"లనీ, "శ్రీపర్వతీయుల"నీ పురాణాలు పేర్కొన్న దాని దగ్గరికి వద్దాం. దీని ఆధారంగా చూస్తే శ్రీపర్వతీయులకీ, ఆంధ్ర తెగకీ సంబంధం వుండి వుండాలి. వాళ్లు నాగార్జున కొండలోయలోని శ్రీపర్వతం దగ్గర ప్రభువులు. ఈ విషయాన్ని కింది పాదాలు తేటతెల్లం చేస్తాయి.

**మత్స్య వాయుపురాణాలు :** ఆంధ్రనామ సంస్థితేరాజ్యతేషాంభృత్యాన్వయ - నృపాః<br>
సప్తైవ - ఆంధ్ర భవిష్యన్తిదశ - అభీరాస్ తథాన్నృపాః

(ఆంధ్రను ఏలిన పూర్వరాజ్యంలో వాళ్ల భృత్యులు 7 మంది ఆంధ్రులు, తర్వాత 10 మంది ఆభీరులు వస్తారు)
(పర్గిటేర్ 1962 : 45)

**మత్స్యపురాణం :**

ఆంధ్ర శ్రీపర్వతీయాశ్చతేద్విపంచాశతమ్ సమాః

(ఆంధ్రులుగా కూడా ప్రశస్తి పొందిన శ్రీపర్వతీయులు 52 ఏళ్లు పాలిస్తారు) (ఇదే ఆధారం : 46).

మొదటి ఉల్లేఖనలో ప్రసక్తం అయిన ఆంధ్రవంశం మరింత విఖ్యాత ఆంధ్రవంశ శైథిల్యం తర్వాత వచ్చినటువుంటిది ఈ వంశమూ, శ్రీపర్వతీయ వంశమూ ఒక్కటే. ఈ వంశాన్నే రెండో ఉల్లేఖనలో ఆంధ్రవంశంగా చెప్పారు). ఇంతకుముందున్న పండితులు (గోపాలాచారి (1941), 1976:128; సర్కార్ 1939, 34-35) ఇక్ష్వాకు పాలనాకాలం గురించిన సమాచారాన్ని తీసుకుని "ద్విపంచాశతమ్ అంటే 52 ఏళ్లు అన్నారు. అయితే ఇక్కడ ఒక విషయాన్ని దృష్టిలో వుంచుకోవాలి. అదేమిటంటే ముగ్గురు ఇక్ష్వాకు రాజులే వున్నారని భావించిన రోజుల్లో వాళ్లు ఈ అభిప్రాయానికి వచ్చారు అన్నది. ఆ ముగ్గురూ మొదటి చాంతమూలుడు, వీరపురుషదత్తుడు, రెండో చాంతమూలుడు. వీరపురుషదత్తునికి ఇరవై ఏళ్లు, రెండో చాంతమూలుడు పదకొండేళ్లు పాలించేరని శాసనాలు చెపుతున్నాయి. మొదటి శాంతమూల శాసనాలు ఒక్కటీ లభ్యంకావడంలేదు. దాంతో అతను ఇరవై ఏళ్లు పాలించాడని ఓ లెక్క చెపుతున్నారు. అతడు అశ్వమేధయాగం, వాజవేమయాగం తన వంశంలో తొలి స్వతంత్రపాలకునిగా వున్నందుకు చేశాడన్నది ప్రధాన ఆధారం అంటే మొత్తం 51 ఏళ్లని (20 + 20 + 11) తేలుతున్నాయి. ఈ సంఖ్య పురాణాల్లోని సంఖ్యకు చాలా దగ్గరగా వుంది (52) అయితే, ఈ వాదన ఏడుగురు ఇక్ష్వాకుపాలకులు వున్నారన్న పురాణ ప్రస్తావనను దృష్టిలో వుంచుకోవడంలేదు. అంతేకాదు, ఇక్ష్వాకువంశ రాజులు ఎంతమంది అయినా కానీ, కచ్చితంగా 52 ఏళ్లు పాలించారని శాసనాలబట్టి మనకు తెలుస్తోంది.

ఆ రాజులు, వాళ్ల పాలనాకాలం మనకు తెలుస్తూ వున్నంతమేరకు

మొదటి చాంతమూల 13 (కేశనపల్లి శాసనం) (ఇఐ 1 146 - 49),

వీరపురుషదత్త 24 (నాగార్జునకొండ శాసనం) (ఐహెచ్ఆర్, 52, నం 7),

రెండో చాంతమూల 24 (నాగార్జునకొండ శాసనం) (ఇఐ XXXV 12-13)

రుద్రపురుషదత్త 11 (నాగార్జునకొండ శాసనం) (ఇఐ XXXIV : 20-22)

మొత్తం నలుగురు అధమపక్షం 72 ఏళ్లు పాలనాకాలం.

సాహిత్యాధారాలు, శాసనధారాలు ఏడుగురు ఏలికలని, యాభై రెండు ఏళ్లో, వంద ఏళ్లో పాలించారని లేదా నలుగురు రాజులే 72 ఏళ్లకి తక్కువ కాకుండా పాలించారని తెలియచేస్తూ వున్నా, ఇదేమంత అందివచ్చే సమాచారంకాదు. ఏమంటే వాళ్ళ పాలనాకాలం గురించిన జాడ ఏమీలేదు

నాగార్జునకొండ తవ్వకాలలో బయటపడ్డ సమాచారాన్ని సర్కార్ (ఐహెచ్క్యు XXXVI : 23-28) వివరించే ప్రయత్నం చేశారు. అది ఇక్ష్వాకు పాలనా కాల గణనకు సూక్ష్మం తెలియచేస్తోంది ఆయన వీరపురుషదత్తుని శాసనాల్ని పునఃక్రోడీకరించారు. వాటిని జె.పి.హెచ్. వొగెల్ మొదటగా ప్రకటించారు. సర్కార్ చేసిన వాదాన్ని చరిత్రకారులందరూ ఆమోదించలేదు (రామారావు 1971 · 63-65; వి.వి.మిరాషీ ఇఐ XXXVII : 70-73) కాని ఆ సమాచారాన్ని పునఃపరిశీలిద్దాం.

ఇక్ష్వాకు పాలనాకాలాన్ని గణించడానికి ఈ శాసనాలు ముఖ్యం.

1. నాగార్జునకొండ శాసనం, ఆభీరవాసుసేనునిది. సంవత్సరం 30 (పాలనాకాలం సంవత్సరమా లేక ఆభీరయుగందా?)
2. ఇదే స్థలంలోని రెండు శాసనాలు. ఇవి వీరపురుషదత్త, రెండో చాంతమూల వేయించినవి. విజయ నామసంవత్సరం నాటివి (చక్రీయ సంవత్సర గణన తొలిసారిగా తూర్పుచాళుక్యుల కాలంలోని ఆంధ్ర శాసనాల్లో కనిపించడం గమనార్హం).
3. ఆభీర శాసనం. నాగార్జున కొండలో అష్టభుజస్వామి ప్రతిమ ప్రతిష్ఠాపన గురించి ఇది తెలియచేస్తుంది. దీనికి ఆభీరవాసుసేనరాజు, అవంతి శకరుద్రమనరాజు, సంజయపురి యవన యువరాజులు, వనవాసి విష్ణురుద్ర శివలానంద శాతకర్ణి రాజు హాజరయ్యారు

తమ మిత్రులైన శక, యవన, బనవాసి చూటులతో కలిసి ఆభీరులు చేసిన దాడిని ఆభీర శాసనం తెలియచేస్తుందని సర్కార్ అంటారు. ఇది నిజమూ కావచ్చు. ఇక్ష్వాకులకీ, ఆ ప్రభువులకీ మధ్యవున్న స్నేహపూర్వక సంబంధాన్ని ఈ శాసనం ధ్రువపరుస్తున్నట్టు రామారావు భావిస్తారు అయితే ఈ భావనను కొట్టిపారెయ్యాలి ఆభీర శాసనంలో అప్పటి ఇక్ష్వాకు పాలకుడెవరో సూచనలేదు శకులతో, చూటులతో వైవాహిక సంబంధాలు వున్నట్టు ఇక్ష్వాకు శాసనాలు తెలియచేస్తున్నాయి అభీర శాసనంలో

ఇక్ష్వాకు పాలకుని పేరు వుంటుందని ఆశిస్తాం. ముఖ్యంగా ఈ శాసనం ఇక్ష్వాకు రాజధాని నాగార్జున కొండలో వుంది కాబట్టి. తన "బంధువులు" హాజరైన సందర్భంలో ఇక్ష్వాకు ప్రభువే అలాంటి దానికి వెళ్లకుండా ఉండి ఉండవచ్చు

సర్కార్ వాదన ఓ మేరకు సమంజసం అనిపిస్తుంది. ఆభీర దండయాత్ర గురించి ఆ శాసనం సూచిస్తుంది అన్న మేరకు ఆయన సబబే. అయితే అది వీరపురుషదత్త, రెండో చాంతమూల మధ్యకాలంలో జరిగిందన్న ఆయన అభిప్రాయం అంతసరైంది కాదనిపిస్తుంది. ఆ తావులో నిర్మాణ కార్యక్రమం ఏమీ కుంటువడలేదు ఇక్ష్వాకు భూభాగం మీద దండయాత్ర గురించి ఆభీర శాసనం ప్రస్తావించినట్లయితే (ఆ రూపేణా అప్పటి ఏలిక ఇక్ష్వాకునామం ప్రసక్తం కాకపోయి వుండవచ్చన్న విషయాన్ని సమర్థించినా), విరామం లేనట్లయితే, అది ఇక్ష్వాకుపాలన మలి సంవత్సరాలలో జరిగి వుండచ్చని భావించాలి.

ఈ శాసన కాలం 30. అది రాజు పాలనలోని సంవత్సరం అయితే ఇక్ష్వాకు కాలక్రమాన్ని గణించడానికి దీనివల్ల ఏమీ ఉపయోగంలేదు. వసుసేనుడు పట్టాభిషిక్తుడెప్పుడు అయ్యాడో తెలియదు. సర్కార్ సూచించినట్టు ఇది ఆభీర, ఛేది యుగం అయినట్లయితే అది క్రీ.శ.248 లో ఆరంభమైంది. అప్పుడు ఆ శాసనం వెలువడ్డ కాలం క్రీ.శ.278 అవుతుంది. ఇక్ష్వాకులు సుమారుగా క్రీ.శ.220 లో అధికారానికి వచ్చి వుంటే అది రెండో చాంతమూల పాలనాకాలం అయి వుండాలి.

ఇప్పుడు ఈ ఊహ వీరపురుషదత్త, రెండో చాంతమూల శాసనాల్లోని ఇతర సమాచారంతో తూగుతుందో లేదో చూడాలి. ఈ రెండు శాసనాల్లోనూ చక్రీయ సంవత్సరం "విజయ" సూచితమైంది. (మొదటి చాంతమూలుడు తన పాలన అయిదో ఏట వేయించిన శాసనం అని రెంటాల స్తంభ శాసనం చెబుతోంది (ఇఐ XXXVII: 29-32) విజయ సంవత్సరం పంచమమ్ అని విజయం సాధించిన అయిదో ఏడు పాలన అని 2-3 పంక్తుల్లో ఉంది. పాలన సంవత్సరకాలం మిగిలిన రెండు పత్రాల్లోనూ లేదు).

తండ్రి, తనయుల శాసనాల్లో ఒకటే సంవత్సరం గురించిన ప్రస్తావన వాళ్ల పాలనాకాలంలో 60 ఏళ్ల అంతరం వుండచ్చు అని సర్కార్ వాదిస్తారు. క్రీ.శ.273-274, క్రీ.శ.333-34 సంవత్సరాలకి సరితూగేటట్టు ఆయన గణన చేస్తారు. ఇక్కడో చిక్కు వుంది. శాసనాల నుంచి తన కడపటి పాలనా సంవత్సరం (ఇరవై నాలుగో సంవత్సరం) ఏమిటైంది రెండో చాంతమూలుని శాసనంబట్టి తెలుస్తోంది. అది ఇరవై ఏళ్ల దాకా సాగడం అనేది క్రీ.శ.నాల్గో శతాబ్దం రెండో, మూడో పాదాల్లో ఇక్ష్వాకుల పాలన తర్వాత వచ్చిన తొలి పల్లవుల, శాలంకాయనుల కాలంతో స్పర్ధిస్తోంది. వీళ్ల పాలన క్రీ.శ. నాలుగో శాతాబ్దం నాటిది అన్న విషయం సముద్రగుప్తుని అలహాబాద్ స్తంభ శాసనంవల్ల ధ్రువపడుతోంది. ఉభయ పాలనలూ ఒకే చక్రీయ సంవత్సరంలో సాగినట్టు భావిస్తే, ఇద్దరు అదే సంవత్సరంలో ఎవళ్లకి వాళ్లు స్వతంత్రంగా శాసనాలు వేయించారని భావిస్తే ఈ వివాదం సమసిపోతుంది. అలా కానట్లయితే, వీరపురుషదత్త కొంతకాలం పాలించి అదే ఏడు కాలం చేసినట్టు, వెంటనే రెండో చాంతమూలుడు రాజ్యానికి వచ్చినట్టూ అనుకున్నా సరిపోతుంది. వీరపురుషదత్త, రెండో చాంతమూల శాసనాల్లో చెప్పిన చక్రీయ సంవత్సరం "విజయ" అయితే రెండో చాంతమూలుడు పట్టాభిషిక్తుడైన సంవత్సరం క్రీ.శ.273 అవుతుంది ఆభీర శాసనంలోని సమాచారం ఆధారంగా చేసిన తీర్మానంలో ఇది పొసగదు. ఇందులో దండయాత్ర జరిగిన ఏడు క్రీ.శ 278 అని నిశ్చయంగా వుంది. ఈ సంవత్సరం రెండో చాంతమూలుని పాలనాకాలంలోది. అంచేత చక్రీయ విజయ నామ సంవత్సరాన్ని ఉపేక్షించడం మెరుగు. అప్పటి ఏలిక విజయవంత పాలన పేర్కొనడంగా పరిగణించడం మంచిది.

ఇక్ష్వాకు కాలక్రమానుసరణ ఇలా వుండచ్చు :

మొదటి చాంతమూలుడు (సుమారు క్రీ.శ 220-233)
వీరపురుషదత్త (సుమారు క్రీ.శ. 233-257)
రెండో చాంతమూలుడు (సుమారు క్రీ శ.257-281)
రుద్రపురుషదత్త (సుమారు క్రీ.శ 281-292)

## రాజకీయ చరిత్ర

ఆంధ్రలో ఇక్ష్వాకులు సర్వంసహాధికారాన్ని ఎప్పుడు అందుకున్నదీ స్పష్టంగా లేదు. ఈ వంశంలోని వాళ్లెవరూ శాతవాహనులకు సామంతులుగా వున్నట్టు శాసనాధారాలు ఏమీలేవు. ఆంధ్రదేశంలోనే వాళ్లు అనుసంధించుకుని వున్నట్టు అనూచానంగా వస్తూవున్న వృత్తాంతాలని బట్టి తెలుస్తోంది వాళ్ల ఉత్థానానికి ముందు ఏ స్థితిలో వున్నదీ తెలియచెప్పే కచ్చితమైన ఆధారల్లేవు వాళ్ల రాజధాని విజయపురి. వాళ్లు శ్రీ పర్వత ప్రాంతాన్ని పాలించారు. శాతవాహనుల కాలంలో ధనకటకం, అమరావతీలలాగా విజయపురి రాజకీయ కేంద్రం అయింది. శ్రీపర్వతం బౌద్ధకేంద్రం అయింది. విజయపురి అన్న పేరు శాతవాహన రాజు విజయుని పేరుమీద వచ్చి వుంటుంది. ఆయన శాసనం నాగార్జున కొండలో లభ్యమైంది ఆ రాజు ఓ

వైశాఖ పూర్ణిమనాడు నాగార్జున కొండ ప్రాంతంలో వున్నట్టు అది తెలియచేస్తోంది. బౌద్ధులకు పరమపవిత్రమైన దినం వైశాఖ పూర్ణిమ. సుప్రసిద్ధ మాధ్యమిక తత్వవేత్త ఆచార్య నాగార్జునుడు నివశించింది ఇక్కడే ఆయన యజ్ఞశ్రీశాతకర్ణి సమకాలికుడంటారు. యజ్ఞశ్రీశాతకర్ణి ఈ స్థలంలో ఎన్నో విహారాలు నిర్మించాడు.

శాసనాల్లో నలుగురు రాజులపేర్లు, ఒక యువరాజు పేరూ ఉన్నాయి. ఇతనూ తర్వాత రాజు అయి వుంటాడు. వాళ్లు మొదటి చాంతములుడు, వీరపురుషదత్తుడు, రెండో చాంతములుడు, రుద్రపురుషదత్తుడు, యువరాజు వీరపురుషదత్తుడు. ఈ రాజులు రాజకీయంగా సాధించింది ఏమిటో వాళ్ల శాసనాల్లో లేదు శాసనాల్లో కనబడే కొన్ని అంశాలు కొంత ఊహ చెయ్యడానికి వీలు కల్పిస్తున్నాయి.

ఈ వంశంలో తొలి స్వతంత్ర పాలకుడు మొదటి చాంతమూలుడు. ఆయన 'మహారాజు' బిరుదు స్వీకరించాడు. శాతవాహనుల కాలంలో ఆ బిరుదును చాలా అరుదుగా ఉపయోగించుకున్నారు. శక్తిమంతుడైన గౌతమీపుత్రశాతకర్ణి లాంటి వాళ్లు కూడా ఎక్కువగా దాన్ని వాడుకోలేదు. ఇవాళ మొదటి చాంతమూలుని శాసనాలు లభ్యమవుతున్నాయి - రెంటాల (ఇఐ XXXVII: 29-32), కేశనపల్లి (ఇఎ 1:146 149). అయినా ఆయన అగ్నిహోత్ర, అగ్నిష్టోమ, వాజపేయ, అశ్వమేధయాగాలు చేసినట్టు ఆయన కొడుకుల శాసనాలూ, మనవళ్ల శాసనాలూ తెలియచేస్తున్నాయి. చివరి రెండు యజ్ఞాలూ ఆ చక్రవర్తి రాజకీయ విజయాల్ని సూచిస్తున్నాయి. ఆయన ఎన్నో ప్రాంతాల్ని జయించి వుండాలి ఎంతోమంది సామంతులు కప్పంకడుతూ వుండి వుండాలి. ఈ సమయం నుంచీ చాలామంది రాజులు అదో నియమం అయినట్టు - స్వాతంత్ర్యం ప్రకటించుకున్న వాళ్లుగాని, విస్తార ప్రాంతాల్ని జయించిన వాళ్లుగాని - అశ్వమేధయాగం చేసేవాళ్లు అదే మరి శాతవాహన యుగంలో ఒక్క శాతకర్ణి మాత్రమే (నానెఘాట్ శాసనంలోని రాజు) అశ్వమేధయాగం చేశాడు. కడపటి శాతవాహనుని అనంతరం మొదటి చాంతమూలుడు తీరస్థ ఆంధ్రా ప్రాంతాన్ని ఆధీనంలోకి తెచ్చుకున్నాడు. ఈ యాగాలు నిర్వహించినప్పుడు మొదటి చాంతమూలుడు ఒక కోటి బంగారు నాణేల్ని, ఒక లక్ష గోవుల్ని, లక్ష హలాల్ని (నాగళ్లని) దానం చేశాడు. ఈ నాగళ్లు విస్తృత భూఖండాన్ని సాగులోకి తీసుకురావడానికి యిచ్చిన దానం. ఆయన కార్తికేయునికి పరమభక్తుడని ప్రశంస వుంది.

ఆయన యావత్ ఆంధ్ర తీర ప్రాంతాన్ని పాలించాడా లేదా అన్నది తేలలేదు ఆయన వేయించిన శాసనమే పల్నాడు తాలూకాలో (రెంటాల, కేశనపల్లి) లభ్యమైంది నాగార్జున కొండ నుంచి కాదు. బౌద్ధ చైత్యాల్లోనూ, విహారాల్లోనూ దాతల గురించిన ప్రస్తావనలున్నాయి. ఇక్ష్వాకులకు వైవాహిక బంధాలు వున్న కొన్ని కుటుంబాల పేర్లు వీటిల్లో వున్నాయి మొదటి చాంతమూలుని తనయ అడవి శాంతిశ్రీ ధనక వంశీయుడైన స్కంద విశాఖునికిచ్చి పెళ్లి చేశారు (ఇఐ XX, బి.2) ధనకవంశీయులు గుంటూరు జిల్లాలోని ధనకటక ప్రాంతంలో నివశించి వుంటారు.

మొదటి చాంతమూలుని సోదరి శాంతిశ్రీని పుణీయ కుటుంబంవాడైన స్కందశ్రీకి ఇచ్చి వివాహం చేశారు (ఇఐ XX బి-6, సి-3, సి-5, బి-5). భాషాపరంగా పుణీయ అన్నపేరు పుంగి (పుంగిరాష్ట్ర లేదా తర్వాత కాలంలో పుంగినాడుకి దగ్గర. ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రాంతం ఇంకా, హిరణ్యక, కులవాక వంశాలు ప్రస్తావనకు వచ్చాయి (ఇఐ XX, బి-4). వీళ్ల మధ్య వివాహ సంబంధాలు వున్నాయి. వీళ్లంతా ఇక్ష్వాకు ఆధిపత్యాన్ని మన్నించిన వాళ్లే. హిరణ్యక అనేది హిరణ్యక రాష్ట్రం ఇందులో కడప, కర్నూలు జిల్లాల ప్రాంతాలు వున్నాయి. ఈ వంశీయులు ప్రభువులుగా వున్నారు. రాజు కింద కొంత అధికారాన్ని అనుభవించారు ఈ వైవాహిక సంబంధాలవల్ల, స్థానిక కుటుంబాలతో స్నేహబంధాలవల్ల మొదటి చాంతమూలుడు కృష్ణానది దక్షిణ ప్రాంతం నుంచి నెల్లూరు, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల దాకా తన అధికారాన్ని సుస్థిరం చేసుకుని వుంటాడు.

మొదటి చాంతమూలుని తర్వాత అతని కొడుకు వీరపురుషదత్తుడు (క్రీ.శ.233-257) రాజ్యానికి వచ్చాడు. అతడ్ని 'శ్రీపర్వతాధిపతి' అని ప్రస్తుతించడం కనిపిస్తుంది. అతని ఏలుబడి ఇరవై నాల్గో సంవత్సరంనాటి ఓ పత్రంలో ఈ బిరుదు వుంది (ఐఎఆర్ 1967-68(7)·52) అతని పాలనాకాలంలోనే నాగార్జున కొండ సుందరంగా రూపుదిద్దుకుంది. నాగార్జునకొండలో ఎన్నో రాజ శాసనాలు లభ్యమయ్యాయి. అవి అతని పాలనాకాలానికి చెందినవే. అలాగే జగ్గయ్యపేట దగ్గర లభ్యమైనవీని (బర్గెస్ 1970 : 110) ఉప్పుగుండూరు (ఇఐ XXXIII 189-191).

చక్రవర్తి తనకి సన్నిహితులైన ఎంతోమంది స్త్రీలని పెళ్లి చేసుకున్నాడు అతనికి అయిదుగురు రాణులు. వాళ్లల్లో బాపిశ్రీ, చాతిశ్రీ అని పేర్లు వున్నవాళ్లు మేనత్త హమ్మశ్రీ పుత్రికలు మరొకావిడ చాంతిశ్రీ అనే మరో మేనత్త కూతురు. నాల్గో ఆవిడ భాతిదేవ, అయిదో ఆమె రుద్రాధర భట్టారిక, "ఉజేనిక్ - మహారాజ - బాలిక". అంటే ఉజ్జయిని రాజు కూతురు (ఇఐ XX బి-5). ఆ రాణి శకక్షాత్రప పాలకుల కూతురు అయి వుండాలి వాళ్లు శాతవాహనుల కాలంలో ప్రఖ్యాతి గడించిన ఛాత్సాన, రుద్రదమనుల సంతతివాళ్లు. రుద్రదమనుడి కూతుర్ని పెళ్లి చేసుకున్న శాతవాహన పాలకుడు వాసిష్ఠీపుత్ర శాతకర్ణి వున్నాడు ఈ విషయాన్ని కన్హేరి శాసనం తెలియచేస్తోంది (ఎఎస్‌డబ్ల్యుఐ V 78).

## 2. ఇక్ష్వాకు రాజ్యం




వీరపురుషదత్తుని కూతురు కొడబలిశ్రీ. ఆమెను వనవాస రాజుకి (బనవాసి చూటు ఏలిక) ఇచ్చి పెళ్ళిచేశారు. ఈ రాజు ఆభీరవాసుసేనుడి నాగార్జునకొండ శాసనంలో వున్న విష్ణురుద్రశైవలానంద శాతకర్ణికి పూర్వుడై వుండాలి (ఇఐ XXXIV: 197-204). వీరపురుషదత్తుని కాలంలో బౌద్ధం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లింది. అతని శాసనంలో తండ్రి వైదిక క్రతువుల గురించీ, కార్తికేయ ఆరాధన గురించీ ప్రసక్తం అయినా, తను బ్రాహ్మణ మతాన్ని ఆదరించలేదు బి.వి.కృష్ణారావు (1942:57-58), ఎమ్.రామారావు (1967:35; 1971:67) ఊహించింది నిజమే అయితే, నాగార్జునకొండ శిల్పాల్లో ఒకటి

అతని బౌద్ధమత స్వీకారాన్ని సూచిస్తుంది. కాళ్లతో శివలింగాన్ని తొక్కి బ్రాహ్మణమతాన్ని నిరసించాక అతను బౌద్ధమత స్వీకారం చేసివుంటాడు. శ్రీలంక నుంచి, కాశ్మీరం నుంచి, గాంధారంనుంచి, చైనానుంచి, తోసలి నుంచి, అపరాంత, వంగ, వనవాసి, యవన, దామిల, పాలూర మొదలైన ప్రాంతాల నుంచీ బౌద్ధ సన్యాసులు నాగార్జున కొండను సందర్శించారు. వీరపురుషదత్తుని పధ్నాల్గో పాలనా సంవత్సరంలో లౌకిక బౌద్ధనుయాయి బోధిశ్రీ శాసనం ఈ విషయాన్ని తెలియచేస్తోంది (ఇఐ XX, నం.ఎఫ్.22).

వీరపురుషదత్త తర్వాత అతని కొడుకు ఎహువల (బాహుబల) చాంతమూలుడు రాజ్యానికి వచ్చాడు. ఇతనే రెండో చాంతమూలుడు (క్రీ.శ. 257-281). అతని రాజకీయ సంబంధాల గురించిన వివరాలు అలభ్యం. అతడు ఏవో కొన్ని యుద్ధాలు చేశాడన్న అంశం తప్ప ఇతరం తెలియడంలేదు. ఎవరో ఎలిశ్రీ అనే తలవరి (అధిపతి) కొన్ని విజయాలు (తన ఏలిక చాంతమూలునికి) సాధించిపెట్టాడని నాగార్జునకొండలోని ఒక శాసనంవల్ల తెలుస్తోంది.

అభీర వసుసేనుని పాలనాకాలంలో, కొంతమంది సంజయపురి యువరాజులతో కలిసి అవంతి శకరుద్రమనుడు, విష్ణురుద్రశైవలానంద శాతకర్ణి మొదలైనవాళ్లు ఇక్ష్వాకు భూభాగం మీద దండయాత్ర చేశారు. ఇక్ష్వాకు రాజధాని నాగార్జునకొండలోనే ఒక శాసనం వేయించారు (ఇఐ XX: 197-204). అంతమంది వేర్వేరు పాలకుల కలయిక దక్షిణాదిలో ఎందుకు జరిగిందో కారణాలు తెలియడంలేదు. ఎమ్.రామారావు ఊహించనట్టు అది సౌహార్ద్ర సమ్మేళనంకాదు అని ఇంతకుముందే గమనించాం ఆ సమావేశంలో ఇక్ష్వాకురాజు లేకపోవడమే వైషమ్యానికి సూచిక. అది దీర్ఘకాలం కొనసాగిన దాడి అయి వుండదు. కాని యుద్ధంలో చనిపోయిన సైనికులకు నాగార్జునకొండలో స్మారక చిహ్నాలు (ఛాయా స్తంభాలు) వేయించారు (ఇఐ XXIV : 208-10, ఇఐ XXXV · 13-17). ఇక్ష్వాకుల కోసం ఆత్మార్పణం చేసిన వాళ్లల్లో కులాహకవంశ చాంతమూల వున్నాడు. అతడ్ని మహాసేనాపతి అని అన్నారు. శతృవుల మదం అణిచి వాళ్ల ఏనుగుల్ని దమించేడు. మరొకతను ఆర్యభృతి. అతను మహాసేనాపతి, మహాతలవర కూడా. ఈ స్తంభాల్ని ఎత్తించడంబట్టి చూస్తే ఆభీరులు, మిత్రపక్షాలు మొదట్లో విజయం సాధించినా, కొద్దికాలంలోనే వీళ్లని ఇక్ష్వాకు భూభాగం నుంచి తరిమెయ్యడం జరిగిందని తెలుస్తుంది.

రెండో చాంతమూలుని తర్వాత క్షీణదశ ప్రారంభమైంది. అతనికి ఇద్దరు కొడుకులు ఒకతను రుద్రపురుషదత్తు. అతని పాలనాకాలంలోని నాల్గో ఏట శాసనాలూ (ఇఐ XXVI: 123-25), పదకొండో ఏట శాసనాలూ (ఇఐ XXXIV. 20-22) క్రమంగా గురజాల దగ్గరా, నాగార్జునకొండ దగ్గరా లభ్యమయ్యాయి రెండో అతను వీరపురుషదత్త, అతడ్ని మహారాజకుమార అని వ్యవహరించారు (కిరీటాలంకృత యువరాజు) అతడు పుష్పభద్రస్వామి దేవాలయం నిర్మించాడు (ఇఐ XXXIV: 17-18). రుద్రపురుషదత్త క్రీ.శ. 281 నుంచి 292 వరకూ పాలించాడు.

క్రీ.శ. 292 తర్వాత వీరపురుషదత్తుడు అన్నగారి రాజ్యానికి వారసుడుగా వచ్చిందీ లేందీ తెలియదు. అతను స్వయంగా వేయించిన శాసనాలు అలభ్యం తండ్రి కాలంలో తను వేయించిన శాసనమే లభ్యమవుతోంది సుమారు క్రీ.శ. 292 ప్రాంతం నాటికి అమరావతి – నాగార్జున కొండ ప్రాంతం పల్లవుల చేతుల్లోకి పోయి వుంటుంది. పల్లవ సింహవర్మ మంచికల్లు శాసనం వుంది (ఇఐ XXXIII: 87). ఇది పల్నాడు ప్రాంతంలోది.

బృహత్ఫలాయన జయవర్మ కొండమీద పత్రాలు వున్నాయి. ఇవి కృష్ణాజిల్లాకు చెందినవి (ఇఐ VI : 315). ఇవి ఇక్ష్వాకు రాజ్యపతనాన్ని తెలియచేస్తాయి.

### ఇక్ష్వాకు వంశవృక్షం

1 మొదటి శాంతమూలుడు (సుమారు క్రీ శ.220-233)

↓

2 వీరపురుషదత్త (క్రీ శ 233-257)

↓

3 రెండో శాంతమూల (క్రీ శ.257-281)

↓

4 రుద్రపురుషదత్త (క్రీ శ 281-292) | యువరాజు వీరపురుషదత్త (పరిపాలన చేసిన దాఖలాలు లేవు)

**References**

Burgess, J. (1970), *The Stupas of Amaravati and Jaggayyapeta* (reprint, Varanasi).
Gopalachari, K. ([1941] 1976), *Early History of the Andhra Country* (second edition, Chennai).
Krishna Rao, B.V. (1942), *A History of the Early Dynasties of Andhradesa* (Chennai).
Pargiter, F.E. (1962), *The Purana Text of the Dynasties of the Kali Age* (second edition, Varanasi).
Ramarao, M. (1967), *Ikshavakus of Vijayapuri* (Tirupati).
——— (1971), *Studies in the Early History of Andhradesa* (Chennai).
Sircar, D.C. (1939), *The Successors of the Satavahanas in Lower Deccan* (Kolkata).

* * *

అధ్యాయం - 4

# బృహత్ఫలాయనులు, సాలంకాయనులు, ఆనందులు

◆ పి.వి. పరబ్రహ్మశాస్త్రి ◆

ఇక్ష్వాకుల తర్వాత అనేక చిన్నాచితకా రాజవంశాలు వచ్చాయి. ఏకైక బృహత్ఫలాయన రాజు ఈనాటి కృష్ణాజిల్లా ప్రాంతాన్ని, గుంటూరు జిల్లాలోని కొంత భాగాన్ని పాలించాడు. పల్లవులు గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లా ప్రాంతాల్లో పాలించారు. వాళ్ల రాజధాని కంచి. వాళ్లు నిరాఘటంగా క్రీ.శ.642 దాకానూ, ఆ తర్వాత కొంతకాలం వరకూ పాలించారు. కాని దరిమిలా ఆనందులకి, విష్ణుకుండినులకు కొంతకాలం లొంగిపోవలసి వచ్చింది. బృహత్ఫలాయన రాజును శీఘ్రకాలంలోనే సాలంకాయనులు తప్పించారు. వీళ్లకు కృష్ణ, గుంటూరు ప్రాంతాల్లో నూటయాభై ఏళ్లు ఆధిపత్యం ఉంది. శాతవాహన, ఇక్ష్వాకు వంశీయుల మాదిరి కాకుండా బృహత్ఫాలాయన రాజు, సాలంకాయనులు, ఆనందులు తమ గోత్రనామాల్ని ఉపయోగించారు. వాళ్లు తమ వంశనామాన్ని ఉపయోగించలేదు.

## బృహత్ఫలాయనులు*

ఇక్ష్వాకుల తర్వాత ఉత్తరాదిన ఏకైక బృహత్ఫలాయన రాజు జయవర్మ అధికారినికి వచ్చాడు. ఆయన తన పాలన పదో ఏట కొండమూడి పత్రాలు జారీచేశాడు (ఇఐ VI : 315). పామతూరు (గుంటూరు జిల్లా తెనాలి తాలూకాలోని పాటూరు) గ్రామాన్ని బ్రాహ్మణ పండితులకు దానం చేసిన వైనాన్ని ఈ పత్రాలు తెలియచేస్తాయి ఈ దానం కుదూర (మచిలీపట్టణం దగ్గర గూడూరు) నుంచి చేసినట్టు ఉంది. ఈ ఆదేశాన్ని రాజు "వ్యాప్రిత"కు చేసినట్టు, దాన్ని మహాతలవర మహాదండనాయక భవహానవర్మ అమలు జరిపించవలసినట్టు ఉంది. బిరుదనామాలవల్ల ఈ పరిపాలన మీద ఇక్ష్వాకుల ప్రభావం వున్నట్టు తెలుస్తుంది. ఈ రాజు పది సంవత్సరాలు పాలించినట్టు కనిపిస్తుంది. బహుశా క్రీ శ 292, క్రీ.శ.302 మధ్య అయి వుండవచ్చు. క్రీ.శ.300-302 ప్రాంతాల నుంచి సాలంకాయనుల పాలన ఆరంభమై వుంటుంది. వాళ్లు ఏలూరు దగ్గర పెదవేగి రాజధానిగా చేసుకొని పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలలో పాలించారు.

## సాలంకాయనులు

భారతదేశంలోని అనేక ఇతర రాజవంశాల మాదిరిగానే సాలంకాయనుల ఆవిర్భావ విశేషాలూ మబ్బుకమ్ముకుపోయి వుంటాయి. వాళ్లు గోదావరి, కృష్ణా నదులమధ్య వున్న తీరప్రాంతాన్ని పాలించారు ప్రస్తుతం వున్న పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల ప్రాంతంలోనన్నమాట. వాళ్లు క్రీ.శ.నాల్గో శతాబ్దం నుంచి క్రీ శ. అయిదో శతాబ్దం మధ్య దాకా పాలించారు. ఇటీవలి కాలంలో సాలంకాయనుల రాజధాని అయిన పెదవేగి దగ్గర తామ్రపత్ర శాసనాలు, ఒక శిలాశాసనం, కొన్ని నాణేలు, పురాతన వస్తువులు తవ్వకాలలో బయటపడ్డాయి. ఈ తామ్రశాసనాల్లో నాలుగు ప్రాకృతంలోనూ, అయిదు సంస్కృతంలోనూ వున్నాయి. శిలాస్తంభం సంస్కృతంలో వుంది. వాళ్ల చరిత్రను పునర్ నిర్మించడానికి ఇవే ముఖ్య ఆధారాలు.

---

* బృహత్ఫలాయనుల గురించి సి.సోమసుందర రావు రాశారు.

## 3. బృహత్పలాయన, సాలంకాయన, ఆనంద రాజ్యాలు



## బృహత్పలాయన, సాలంకాయన, ఆనంద రాజ్యాలు

సాలంకాయన ఈ పాలకుల గోత్రనామం. పాణిని, పతంజలి సాలంకాయనుల గురించి ప్రస్తావించారు. వాళ్లు కౌశాంబి, విదర్భ ప్రాంతాల్లో ప్రశస్తి గడించారు. అక్కడి నుంచి దక్షిణ కోసల, గోదావరి, కృష్ణా తీరాలకు చేరారు. క్రీ.శ.4 వ శతాబ్దంనాటికి తీరస్థ ఆంధ్రదేశంలో స్వతంత్ర పాలనను స్థాపించుకున్నారు. వేంగి వాళ్ల రాజధాని. క్రీ.శ. మొదటి శతాబ్దంలో భూతిల అనే సాలంకాయన మంత్రి కౌశాంబిలో వున్నట్టు తెలుస్తోంది (జెఇఎస్ఐ 1987 : 85-88). నాగపూర్ దగ్గరి ఆదమ్‌లో ఓ తప్తమృత్తిక (Terra-cotta) ముద్ర మీద సాలంకాయన నామం వుంది (జెఇఎస్ఐ 1996 : 94-96). నాలుగు సాలంకాయన నాణేలు ఘంటసాల దగ్గర లభ్యమయ్యాయి ఇవి సీసంతో, పోటితో చేసినవి (శర్మ 2000 : 185-90)

వేంగి హస్తివర్మ సముద్రగుప్తుని సుప్రసిద్ధ అలహాబాద్ ప్రశస్తిలో ప్రసక్తం అయిన పేరు. గుప్తచక్రవర్తి దక్షిణ దండయాత్రలో ఓడించిన వాళ్లల్లో ఇతనూ ఒకడు. ఈ ప్రస్తావనకు ప్రాముఖ్యం ఉంది. ఏమంటే దీన్నిబట్టి సుమారుగా హస్తివర్మ కాలం తెలుస్తుంది. ఇదే పేరుతో వున్న ఇద్దరు సాలంకాయనుల్లో ఎవరు ఎవరో దాన్ని బట్టి తెలుసుకోవచ్చు. సముద్రగుప్తుడు క్రీ.శ.360 ప్రాంతంలో కళింగ, ఆంధ్ర ప్రాంతాలు మీద దండయాత్ర చేశాడని చరిత్రకారులు భావిస్తున్నారు. ఆ దండయాత్ర కంచిదాకా సాగింది. వేంగి పాలకుల్లో ఇద్దరు హస్తివర్మలు వున్నారు. వాళ్లలో ఒకరు ప్రాకృతంలో పెనుగొండ శాసనాల్ని జారీ చేశారు (ఇఐ XXXV · 148) ఇందులో అతని తండ్రి పేరు లేదు. స్కందవర్మ కనుకొల్లు దానపత్రంలో ఇద్దరు హస్తివర్మలు వున్నారు. ఒకరు అతని తండ్రి, మరొకరు అతని ముత్తాత ఏలూరు ప్రాకృత శాసనాన్ని విజయదేవవర్మ వేయించాడు. ఇతను ప్రతిష్ఠాత్మక అశ్వమేధ యాగం చేశాడని అంటారు. దాన్నిబట్టి అతని సర్వంసహాధికారం ప్రకటితమవుతుంది. ఈ విశిష్టత వల్ల, శాసనంలో ప్రాకృత భాషని వాడడంవల్ల, విజయదేవవర్మ సాలంకాయన వంశ స్థాపకుడని భావిస్తున్నారు. అయితే, వంశంలోని ఇతరులతో అతని సంబంధాలు ఏమిటో ఏ ఆధారాన్నిబట్టీ తెలియడంలేదు. ప్రాకృతంలో శాసనాల్ని జారీచేసిన వాళ్లని ముందు, సంస్కృతంలో శాసనాల్ని జారీ చేసిన వాళ్లని తర్వాత వుంచి చూసినట్లయితే సాలంకాయన వంశ వృక్షాన్ని ఇలా రూపొందించవచ్చు

1 విజయదేవవర్మ (పాలనా సంవత్సరం 13)

↓

2 మొదటి హస్తివర్మ (డి సి సర్కార్ (ఇఐ XXXV 148) ఈ హస్తివర్మ సముద్రగుప్తుని సమకాలికుడంటారు సుమారు క్రీ శ.360)

↓

3 నందివర్మ (పాలన సంవత్సరాలు 14, 35))

↓ ↓

4 అశ చందవర్మ | 5 రెండో హస్తివర్మ (పాలన 2 ఏళ్లు)

↓ ↓

6 రెండో నందివర్మ (పాలన సంవత్సరాలు 7, 10 4 లేదా 44) | 7. విజయస్కందవర్మ (పాలన 1 సంవత్సరం)

ఈ వంశవృక్షంలో వున్న సప్త ఏలికలకీ మహారాజ బిరుదు వుంది. తక్కువ కాలం పాలనే అయినా స్వతంత్రులుగా పాలించినట్టు ఇది తెలియచేస్తుంది రెండో నందివర్మ (ఇఐ.XLII . 89) గుంటుపల్లి స్తంభశాసనం వుంది. పాలనా సంవత్సరం ఏమిటో స్పష్టంగా లేదు. 4 కావచ్చు, 44 కావచ్చు అంటే 40 ఏళ్ల సుదీర్ఘ విరామం అన్నమాట. ఈ వంశం సుమారుగా నూట యాభై ఏళ్లు పాలించిందని అనుకోవచ్చు చివరకు వాళ్లని విష్ణుకుండిన రెండో మాధవవర్మ అధికారచ్యుతుల్ని చేశాడు - సుమారుగా క్రీ శ.450 ప్రాంతంలో. ఇటీవల పాతగండిగూడెంలో తామ్రపత్ర శాసనం లభ్యమైంది అది మాధవవర్మ తనయుడైన విష్ణుకుండి విక్రమేంద్రవర్మది. పాలనకాలంలోని ఇరవై యారవ ఏట వేయించింది (బహుశా మాధవవర్మది అయివుండవచ్చు) విక్రమేంద్రవర్మను వేంగి, త్రికళింగ ప్రాంతాలకు రాజప్రతినిధిగా నియమించినట్లు అది తెలియచేస్తోంది అంటే వేంగి పాలకుణ్ణి రెండో మాధవవర్మ పాలన ఇరవై ఆరో ఏడుకి ముందు వేంగి పాలకుణ్ణి పదవి నుంచి తొలగించినట్టు. అతను సుమారుగా

క్రీ.శ. 440 ప్రాంతంలో అధికారానికి వచ్చినందున వేంగి మీద అతని దండయాత్ర క్రీ.శ.450 తర్వాత జరిగి వుండాలి. అతడు బహుశా కడపటి సాలంకాయన రాజు అయిన విజయస్కందవర్మను తొలగించి వుండాలి. ఇంతవరకూ స్కందవర్మకి చెందిన రెండు తామ్రపత్రాలు లభ్యమవుతున్నాయి. అవి కంతేరు పత్రాలు (ఇఐ XXV: 42), కనుకొల్లు పత్రాలు (ఇఐ XXXI : 4). అవి రెండూ అతని పాలన తొలి ఏట వెలువడ్డవే అతని పాలన ఎప్పుడు ఆరంభమైందో, అతను ఎంతకాలం పాలించాడో తెలియడంలేదు.

ఆంధ్రలో సంస్కృతంలో శాసనాలు వెలువడ్డం సముద్రగుప్తుని దండయాత్రతో మొదలయి వుండచ్చని చరిత్రకారులు భావిస్తున్నారు (సుమారుగా క్రీ.శ. 360). దీని ఆధారంగా సముద్రగుప్తుని సమకాలికుడైన హస్తివర్మ పాలనాకాలాన్ని లెక్కకట్టవచ్చు. పైన చెప్పుకున్నట్టు అతను మొదటి హస్తివర్మ అయినట్లయితే (సుమారుగా క్రీ.శ.355-360), అతని తనయుడు నందివర్మ చేసిన రెండు దానాల గురించి వివరించడం ఇబ్బంది. అతని పాలన పద్నాల్గో ఏట వచ్చిన కనుకొల్లు పత్రాలు (ఇఐ XXXI 1), ధరికటుర దానం (ఇఐ XXXVI: 146). ఇవి ప్రాకృతంలో వున్నాయి. అతని కొడుకు హస్తివర్మ పెనుగొండ పత్రాలూ (ఇఐ XXXV: 146) ప్రాకృతంలోనే వున్నాయి. గుప్తులతో వాళ్లకి నలభై ఏళ్ల సంబంధాలుంటే ఇది సహేతుకంగా కనిపించదు. పల్లవులు, కళింగపాలకులు అంతకుముందే ఎప్పుడో సంస్కృతానికి మారారు. అంతకుముందు వున్న ప్రాకృత శాసనాల్ని తిరిగి సంస్కృతంలో విడుదల చేసిన దృష్టాంతాలూ వున్నాయి. ఈ ఆధారంగా చూస్తే అలహాబాద్ ప్రశస్తిలో వున్న వైంగేయక హస్తివర్మ (వేంగి హస్తివర్మ) అదే పేరుతో వున్న వంశవృక్షంలోని మొదటి వ్యక్తి ఒకరేనని చెప్పడం తప్పు. రెండో హస్తివర్మే సముద్రగుప్తుని సమకాలికుడై వుంటాడు. అతని పెనుగొండ పత్రాలు ప్రాకృతంలోవున్నా, సంస్కృత ప్రభావం గాఢంగా కనిపిస్తుంది. దానప్రతిగ్రహీతలు మొట్టమొదటిసారిగా 60 మంది కనిపిస్తారు. వాళ్లు స్వాధ్యాయవేత్తలని, హోమవ్రతం ఆచరించేవాళ్లని, అంటే నిత్యాగ్నిహోత్రం చేసేవాళ్లు అని, వేదవేదాంగ, ఇతిహాస, ఆయుర్వేద, ఛందశ్శాస్త్ర విద్వాంసులనీ గుర్తింపు పొందిన వాళ్లని వాటిలో వుంది. వాళ్లు పురాణ వ్యాఖ్యాతలనీ, యజన, యాజన, అధ్యయన, అధ్యాపన, దాన, ప్రతిగ్రహషట్కర్మలనీ నిర్వర్తించేవాళ్లనీ వుంది. ఈ బ్రాహ్మణ పండితుల్ని పౌరాణిక బ్రాహ్మణమతాన్ని ప్రచారం చేసేటందుకు, గుప్త చక్రవర్తి అవలంబించిన మతాన్ని ప్రచారం చేసేందుకు ఉత్తరాది నుంచి రప్పించి వుంటారు. ప్రాకృతంలో రాసిన కడపటి శాసనం ఇదే. కాని దానిపై సంస్కృత ప్రభావం గాఢంగా వుంది. పైన చూసినట్టు ఆ రాజు ఎవరో గుర్తించి ఆమోదించినట్లయితే రెండో హస్తివర్మ పాలనాకాలం క్రీ.శ.355-375 మధ్య వుంటుంది. అదే విధంగా అతని అన్న అచందవర్మ ఒకటి రెండేళ్లు మాత్రమే పాలించి వుంటాడు. అతని తండ్రి ధరికతూర ప్రాకృత శాసనాల్ని తన పాలనాకాలం ముప్పైఅయిదో ఏట వేయించి వుంటాడని భావిస్తే మొదటి నందివర్మ క్రీ.శ.320, 358 మధ్య పాలించి వుంటాడు. అతని తండ్రి హస్తివర్మ (ఇతని గురించిన ఆధారాలు ఏవీలేవు) క్రీ.శ.315-320 మధ్య పాలించి వుంటాడు. విజయదేవవర్మ తన పాలనాకాలంలోని పదమూడో ఏట ఏలూరు పత్రం జారీ చేశాడు ఆ రకంగా నాల్గో శతాబ్దం తొలి దశాబ్దంలో సర్వంసహాధిపతి అయ్యాడు అతను అశ్వమేధయాగం చేశాడు.

ఈ ఊహను ఇక్ష్వాకురాజు ఎహువుల చాంతమూల సుదీర్ఘ పాలనాకాలం ఇరవై నాలుగేళ్లు వుండడం బలపరుస్తోంది. అతను పదకొండేళ్లు ఏలినట్టు ముందు అనుకున్నారు (ఇఐ XXXV : 12). రెండోది వేంగి ప్రాంతంలో అతని అధికారం వున్నట్టు ఇటీవల వెల్లడైన ఓ దానపత్రం తెలియచేస్తోంది. అతను బౌద్ధ సన్యాసులకు కొన్ని భూములు దానం చేశాడు. వాళ్లు అతనే స్థాపించిన పిధుండ నగరంలోని మహావిహారలో వుండేవాళ్లు (జెఇఎస్ఐ XXV: 114 పుటల నుంచి). అదే పత్రంలో ఎహువుల చాంతమూలుడు అశ్వమేధయాగం నిర్వహించినట్టు వుంది. బహుశా వేంగి ప్రాంతాన్ని తను జయించిన దానికి దాఖలా అయి వుంటుంది. ఇలా అశ్వమేధయాగం నిర్వహించినట్టు మరే ఇతర పత్రంలోనూ లేదు. ఇటీవల ఐ.కె. శర్మ పెదవేగిలో కొన్ని తవ్వకాలు జరిపారు. వాటిలో ఇక్ష్వాకు కాలంనాటి బౌద్ధ నిర్మాణం బయటపడింది దీని ఆధారంగా చూస్తే వేంగి ప్రాంతాన్ని ఎహువుల చాంతమూల జయించడం అతని పాలనకాలంలోని ఇరవై నాలుగో ఏట జరిగి వుంటుంది అతని కొడుకు రుద్రపురుషదత్తు పదకొండేళ్లు పాలించాడు. కొంచెం ఇంచుమించు ఈ కాలంలోనే సాలంకాయన విజయదేవవర్మ ఇక్ష్వాకు రుద్రపురుషదత్తుని ఆధిపత్యాన్ని ఎదిరించాడు. అశ్వమేధయాగం చేసి తన స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నాడు. అది నాల్గో శతాబ్దం తొలిదశాబ్దిలో జరిగింది. అతని తర్వాత బహుశా అతని తమ్ముడు మొదటి హస్తివర్మ రాజ్యానికి వచ్చి వుంటాడు ఇతని వారసులు తమపత్రాల్లో విజయదేవవర్మ ప్రస్తావన చెయ్యలేదు. ఒక్క మొదటి హస్తివర్మ గురించే ప్రస్తావించారు ఒక క్రమంలో తమ సోదరులు ఎవరు సింహాసనం అధిష్ఠించారో ప్రస్తావించడం, తర్వాత వాళ్ల పుత్రుల్లో ఎవరు అధికారం చేపట్టారో ఒక క్రమంలో ప్రస్తావించడం ప్రాచీన పాలక వంశాల్లో ఒక ఆచారంగా వస్తూ వుంది. ఈ మధ్యలో హక్కువున్నాగానీ కొంతమంది దివంగతులై వుండచ్చు. వాళ్ల కొడుకులకి బహుశా సింహాసనం అధిష్ఠించే అవకాశం లుప్తం అయి వుండవచ్చు. ఇప్పుడు చెప్పుకోదగ్గ విషయం ఏమిటంటే మొదటి హస్తివర్మ, అతని కొడుకు మొదటి విజయనందివర్మ సుమారుగా క్రీ.శ.360 ప్రాంతంలో

పాలించారు. ప్రాకృతంలో శాసనాలు ప్రకటించారు. విజయనందివర్మ కొడుకు హస్తివర్మ సముద్రగుప్తుడు దక్షిణ జైత్రయాత్ర చేసినప్పుడు సింహాసనంపై వున్నాడు. అంచేత సాలంకాయన, పల్లవ వంశాలు సంస్కృతంలో శాసనాలు ప్రకటించాయి పురాణాలు నిర్దేశించినట్టు బ్రాహ్మణ మత ప్రచారానికి అగ్రహారాలని స్థాపించారు. గుప్తుల కాలంలో పురాణాల్ని, బ్రాహ్మణమతాన్ని పునరుద్ధరించడం జరిగింది ఈ చర్చ సారాంశంగా సాలంకాయన పాలకుల పట్టికను ఇలా రూపొందించవచ్చు.

1 విజయదేవవర్మ (ఏలూరు పత్రంలో ఉన్నట్టు పాలనాకాలం 13 ఏళ్లు) సుమారుగా క్రీ శ 300-15.

↓

2. మొదటి హస్తివర్మ (ఏ పత్రాలు లేవు బహుశా విజయదేవవర్మ తమ్ముడై వుంటాడు) సుమారు క్రీ.శ.315-20

↓

3 మొదటి విజయనందివర్మ (కానుకొల్లు 14, ధరికంతూర్ 35) సుమారుగా క్రీ శ 320-55.

↓

4 అచండవర్మ (పత్రాలు లేవు సుమారు క్రీ.శ 355-58)

5 రెండో హస్తివర్మ (పాలన 2 ఏళ్లు) (సముద్రగుప్తుని సమకాలికుడు) సుమారు క్రీ.పూ.358-75

↓

6 రెండో నందివర్మ (పాలన సంవత్సరాలు 7, 10, 4 లేక 44 సుమారు క్రీ శ.375-420

7 విజయస్కందవర్మ (పాలన 1 సంవత్సరం) సుమారు క్రీ శ 420-440.

ప్రస్తుతం మనకి లభ్యమవుతూవున్న ఆధారాల్ని బట్టి క్రీ.శ.450 ప్రాంతంలో విష్ణుకుండిన రెండో మాధవవర్మ విజయస్కందవర్మనే తొలగించాడా లేక అతని వారసుణ్ణా అనేది తేల్చి చెప్పలేం. రెండో నందివర్మ అచండవర్మ పెద్ద (జ్యేష్ఠ) కొడుకు అని అతని పత్రాల్లో ఉంది. అంటే అతని వారసులు అతని సోదరుడే కావచ్చుగాని స్కందవర్మకాదు. అలాంటప్పుడు విష్ణుకుండిన మాధవవర్మ క్రీ.శ.450 తర్వాతనే వేంగిని జయించి వుండాలి.

**పరిపాలన :** రాజ్యాన్ని "విషయ"లుగా విభజించారు. కొన్ని "విషయ"ల గురించి మాత్రమే మనకి తెలుస్తోంది. కనీర్-ఆహార-విషయ (రెండో హస్తివర్మ పెనుగొండ శాసనాలు) కుదూరు-ఆహార-విషయ (రెండో నందివర్మ కొల్లేరు శాసనాలు) కుద్ర్-ఆహార-విషయ (స్కందవర్మ కానుకొల్లు శాసనాలు) పరిసర ప్రాంతాలతో కలిసి రాజధాని అయిన వేంగి మరో విషయ అయి వుంటుంది "విషయ"లు విషయపతుల పాలనకింద వుంటాయి. దిగువలో గ్రామం వుంటుంది స్కందవర్మ కానుకొల్లు శాసనంలో అధికార్ల గురించి వుంది. వీళ్లల్లో అమాత్య, ఆయుక్త, నియుక్త, రాజపురుష, వల్లభ లాంటి అధికార్ల పేర్లు వున్నాయి. అమాత్యుడు అంటే మంత్రి వేర్వేరు వ్యవహారాలు నిర్వహించడానికి వేర్వేరు అమాత్యులు వుండేవారు.

నియుక్తకీ, నియోగికీ తేడా ఏమిటో తెలియడంలేదు. ఓ ఆయుక్త నియుక్త మీదా, నియోగిమీదా అధికారం కలిగి వుండేవాడు. అశ్వ విషయాల్ని చూసేవాడు వల్లభుడు. కొన్ని పత్రాల్లో "భోజకు"లన్న అధికార పేరూ ఉన్నాయి వాళ్లు బహుశా గ్రామాల్లో పన్నులు వసూలు చేసేవాళ్లు అయి వుంటారు. మూలకుర-భోజకుడు ప్రధాన సుంకాల అధికారి అయి వుండాలి.

"గ్రామ" అనే పేరున్న సంస్థ ఆ వూరి వ్యవహారాలు చూస్తూ వుండేది. ఇందులోని సభ్యుల్ని గ్రామేయకులు అనేవారు. ఈ పౌరసంస్థ అధిపతిని "ముతుద" అనే వారు. అంటే గ్రామణి చాలా విధాలుగా పౌరసంస్థతో కలిసి "ముతుద" గ్రామం బాగోగుల్ని చూసేవాడు. గ్రామ సంస్థ హోదా తరతరాలుగా వస్తూ వుండడం వల్ల ఏలికలు దాన్ని మన్నించాల్సి వుండేది. అందుకనే రాజు ఓ గ్రామాన్నో, కొన్ని గ్రామాల్నో దానం చేసేటప్పుడు "ముతుద" నాయకత్వం కింద వున్న పౌర సంఘాన్ని సంప్రదించవలసి వుండేది. ఈ విషయం "ముతుద ప్రముఖోగ్రామోభనితవ్వాలి" (ముతుద నాయకత్వం కింద వున్న గ్రామసభకి సమాచారం ఇవ్వాలి) అన్నమాటల్ని బట్టి తెలుస్తుంది. ముతుద అన్నమాటకు తెలుగుపదం ఊరికాపు, అంటే గ్రామరక్షకుడు పైన చెప్పుకున్న రాజాధికారులు - భోజక, నియుక్త, ఆయుక్త, రాజ పురుష వగైరా - దానం చేసిన గ్రామాల వ్యవహారాల్లో జోక్యం చేసుకోరాదని నిర్దేశం ఉంది అగ్రహారాలుగా, దేవభోగాలుగా దానం చేసిన భూముల్ని ప్రతిగ్రహీతలు సగంసగం పంచుకునే నిబంధనలతో కౌలుదార్లకి ఇవ్వడం జరిగేది. "అద్ధియ మనుష" (అర్ధ భాగస్థులు) అన్నమాట వుంది ఇది విజయదేవవర్మ

ఏలూరు శాసనాల్లో ఉంది. అలాంటి సాగుదార్లకి నివేశన స్థలాల్ని (ఘరధానమ్) సమకూర్చేవారు. దానం చేసిన గ్రామాల్లోని భూసాగుదార్లు పంటలో వాళ్ల భాగాన్ని కోల్పోనవసరంలేదన్న విషయాన్ని ఇది తెలియచేస్తుంది.

అలాంటి గ్రామాలు ఏ సుంకాలు లేకుండానో లేదా నామమాత్రంగా సుంకాలు చెల్లిస్తూ వుండడమో హాజం "అరత్థ సాల్వనాయికమ్" అన్నమాటని చూస్తే పన్నులు వసూలు చెయ్యడానికి రాజాధికారులు ఆ గ్రామాలకి వెళ్లేవారుకాదని తెలుస్తుంది.

**మతం :** బౌద్ధమత క్షీణత ఈ దశలోనే ఆరంభమైంది. బ్రాహ్మణ మత కర్మకాండలు పుంజుకున్నాయి. గుప్తులు వైదిక, పౌరాణిక విద్యల్ని ప్రోత్సహించారు వైదిక క్రతువుల ఆచరణను ప్రోత్సహించారు శివ, విష్ణు, పార్వతుల ఆరాధన కోసం దేవాలయాల్ని నిర్మించారు. విష్ణువు అవతారాల్లో బుద్ధుడు ఒక అవతారంగా మారడం ఈ దశలోనే వచ్చింది. దీని ప్రభావం ఆంధ్ర ప్రజల మీదాపడింది.

సాలంకాయనులు చిత్రరథస్వామి (సూర్యుడు) భక్తులు, వాళ్ల లాంఛనం వృషభం. వేదవేదాంగాల్లోనే కాకుండా, శాస్త్రాలలో, పురాణాలలో ఇతిహాసాలలో, ఆయుర్వేదంలో కూడా నిష్ణాతులైన బ్రాహ్మణ పండితులకు దానాలు చేసినట్టు ఈ వంశపాలకులు పత్రాలు తెలియచేస్తున్నాయి.

చాలామంది రాజులు తాము "పరమ మాహేశ్వరుల"మని చాటుకున్నారు (పరమ శివభక్తులు). రెండో నందివర్మ అయితే "పరమ - భాగవత" (పరమ విష్ణుభక్తుడు) అని ప్రకటించుకున్నాడు శివ, విష్ణు ఆరాధనలతోబాటు, ఉపదేవత సూర్యుని ఆరాధనతోబాటు రెండో నందివర్మ బౌద్ధమతాన్నీ ఆదరించాడు. గుంటుపల్లి శాసనం ఈ విషయాన్ని వెల్లడిస్తోంది. పెదవేగి తవ్వకాలలో బౌద్ధ స్థూప అవశేషాలు బయటపడ్డాయి. ఆనాటి రాజుల మత సహనాన్ని ఇవి తెలియచేస్తాయి

## ఆనందులు *

సాలంకాయనులకు తర్వాతనో లేదా వాళ్లకి సమకాలీనంగానో ఆనందులు కృష్ణా జిల్లాలోని ప్రాంతాలనీ, గుంటూరు జిల్లానూ పాలించి వుంటారు. వాళ్ల చరిత్ర గురించి మూడు శాసనాలు తెలియచేస్తున్నాయి : (1) అత్తివర్మ గోరంట్ల శాసనాలు (ఐ.ఎ.IX : 102 పుటలు); (2) దామోదరవర్మ మట్టెపాడు శాసనాలు (ఇఐ XVIII . 327 పుటల తరవాత); (3) కందర మనుమడైన ఒకరు వేయించిన చెంజెర్ల శాసనం (ఎస్ఐఐ IIVI : నెం.594) మొదటి రెండు శాసనాల్లోనూ బ్రాహ్మణులకు గ్రామాలు దానం చెయ్యడం గురించి వుంది (పటం 3 చూడండి).

పైన చెప్పుకున్న రాజులలో అత్తివర్మ ముందా, దామోదరవర్మ ముందా అని దాని గురించి వివాదాలు వున్నాయి. అయితే కందరుని మనుమడు చివరివాడని ఆమోదించారు. కందర అనే అతను కందరపుర అనే పట్టణాన్ని స్థాపించి వుంటాడు. ఆ రకంగానే మట్టెపాడు శాసనాలు జారీ అయి వుంటాయి. ఈ రాజుల పాలనాకాలంలో కచ్చితంగా అంతరాలు వుండే వుంటాయి వాళ్లు క్రీ.శ. అయిదు, ఆరు శతాబ్దాలలో ఎప్పుడో పరిపాలించి వుంటారు. మరో కందర వున్నట్టు ఎమ్.రామారావు (1971:90 పుటలు) అభిప్రాయం. అతని మనుమణ్ణి గురించి చెంజెర్ల శాసనం తెలియచేస్తోంది. ఈ పాలకుల కాలం క్రీ.శ.375 నుంచి 560 మధ్య వుంటుందని ఆయన అభిప్రాయం అత్తివర్మకీ రెండో కందర పాలన కాలాలకీ మధ్య క్రీ.శ.475 నుంచి 525 దాకా అంతరం వుండి వుండాలనీ ఆయన అభిప్రాయం. అత్తివర్మకు ముందే దామోదరవర్మ వుండి వుంటాడని ఎమ్ రామారావు (పై ఆధారమే 91,93), కె.గోపాలాచారి (1976 : 194-95) అభిప్రాయడుతూ వుంటే అత్తివర్మ ముందువాడనీ, దామోదరవర్మకి తండ్రి అయి వుంటాడనీ డి సి సర్కార్ (1939 : 57) అభిప్రాయం అత్తివర్మకు హిరణ్యగర్భోద్భవ అనీ, దామోదరవర్మకు హిరణ్యగర్భోధవోద్భవ అన్న విశేషణాలు ఇందుకు దాఖలా అనీ ఆయన అంటారు ఈ రాజులు క్రీ.శ అయిదో శతాబ్దం మధ్యలో ఎప్పుడైనా వుండి వుండచ్చు. పల్లవులు గుంటూరు జిల్లాలో అనుభవించిన నష్టాల ఆధారంగా చరిత్రకారులు ఇలా కాలనిర్ణయం చేస్తున్నారు ఏమైనా పల్లవ వంశ కాలక్రమమే ఇదమిత్థంగా తేలలేదు. ఈ పాలకుల పాలనాకాలం ఫలానా అని కచ్చితంగా తేల్చి చెప్పలేం

ఈ వంశస్థాపకుడు కందర ఈ వంశమే ఆనందమహర్షితో ముడిపడి వుంది. చెజెర్ల శాసనంలోని కందర, వ్యవస్థాపక కందర ఒకరేనని భావించినట్లయితే అతను ధాన్యకటకంలో జరిగిన గజయుద్ధంలో విజేత అతనే. అది కృష్ణా ప్రాంత ఏలికకు ఆగ్రహం తెప్పించింది దానివల్ల చాలామంది ఆంధ్ర మహిళలు వైధవ్యం పాలబడ్డారు. అయితే కందర ఓడించిన రాజు ఎవరో, లేక వంశం ఏమిటో స్పష్టపడలేదు బహుశా విష్ణుకుండినులు గాని, తొలి పల్లవులుగాని అయి వుండాలి ఈ రాజు తన

---

* ఆనందులు గురించి సి.సోమసుందర రావు రాశారు.

పాలనాకాలంలో కందరపురం స్థాపించి వుంటాడు. తూర్పు చాళుక్యుల పత్రాల్లో "కుందేరు వాటి విషయ" ప్రస్తావనలు వున్నాయి. వీటి ఆధారంగా కుందేరుపురం గుంటూరు దగ్గర వున్న కంతేరు అని ఎమ్.రామారావు (1971:94-95) అంటారు. కందరుడు "త్రికూట పర్వత" ప్రభువు అని వర్ణన వుంది. ఇది త్రికూట మలయ అవుతుంది (మలయ అంటే పర్వతం) ఇలా విష్ణుకుండిన శాసనాల్లో ఉంది. సాధారణంగా ఇదే గుంటూరు జిల్లా నరసరావుపేట తాలూకాలోని కోటప్పకొండ అని భావిస్తున్నారు (కృష్ణారావు 1942:339).

కుందర తర్వాత అత్తివర్మ రాజ్యానికి వచ్చాడు. ఇది తక్షణమే అయినా జరిగి వుండవచ్చు కొంతకాల విలంబనా వుండి వుండవచ్చు గోరంట్ల పత్రాల్లో తాడికొండలో భూమిని, అంతుకూర గ్రామాన్ని బ్రాహ్మణులకు దానం చేసినట్టు వుంది దీన్నిబట్టి గుంటూరు జిల్లాలో కృష్ణాజిల్లాలోని ప్రాంతాల్లో వాళ్ల ఆధిపత్యం ధ్రువపడుతోంది. అతని తర్వాత అతని కొడుకు దామోదరవర్మ రాజ్యానికి వచ్చి వుండవచ్చు కంగూర అనే గ్రామాన్ని చాలామంది బ్రాహ్మణులకు దానం చేసినట్టు మట్టెపాడు శాసనాలు తెలియచేస్తున్నాయి చెంజెర్ల శాసనంలో వున్న కందర మనుమనికి "సత్యభామల్ల" (రాజాస్థాన మల్లుడు), "సకల కళా విశారదుడు" (సర్వ విద్యలలో నేర్పరి) అని బిరుదులు వున్నాయి కందర కూతురైన అవనీత లాంతవతి పుత్రుడని వుంది.

ఆ రకంగా ఆనందులకి కృష్ణ, గుంటూరు ప్రాంతాల్లోని భూభాగాల మీద అధికారం వుండేది క్రీ.శ.అయిదారు శతాబ్దాలలో వాళ్ల అధికారం సాగింది. ఆ విధంగా విష్ణుకుండినులదో, తొలి పల్లవులదో అధికారం తాత్కాలికంగా పరిమితమై వుంటుంది. వీళ్లు బృహత్ఫలాయనులలాగా, సాలంకాయనులలాగా బ్రాహ్మణ పండితుల్ని పోషించారు. అగ్రహారాలు, భూములు దానం చేశారు. వైదిక విద్యను ప్రోత్సహించారు. కొందరు ఏలికలు షోడశ (16) మహాదానాల్లోనూ హిరణ్యగర్భ అనే దానాన్ని చేశారు. ఇక వాళ్లు సొంతంగా అవలంబించిన మతానికి వస్తే అత్తివర్మ శివారాధకుడు. వంకేశ్వర శంభుని ఆరాధించాడు. దామోదరవర్మ బుద్ధుని ఆరాధించాడు.

ఇప్పటిదాకా చెప్పుకున్న దాన్నిబట్టి క్రీ.శ నాలుగు నుంచి ఆరు శతాబ్దాల దాకా ఆంధ్రలో వున్న రాజకీయ పరిస్థితి గురించి ఒక అవగాహన కలుగుతోంది. ఈ మూడు వంశాల్లోనూ సాలంకాయనులదే శక్తిమంతమైంది. క్రీ.శ. అయిదో శతాబ్ది మధ్యనాటికి విష్ణుకుండినులు వాళ్లని తప్పించారు.

**బృహత్ఫలాయన, సాలంకాయన, ఆనందుల వంశావళి**

బృహత్ఫలాయన

↓

జయవర్మ : సుమారుగా క్రీ శ 292-302

**సాలంకాయన**

1 విజయదేవవర్మ (పాలన పదమూడేళ్లు, ఏలూరు పత్రంలో ప్రస్తావితం) సుమారు క్రీ శ 300-315

↓

2. మొదటి హస్తివర్మ (పత్రాధారాలు లేవు బహుశా విజయదేవవర్మ తమ్ముడు) సుమారు క్రీ శ.315-320

↓

3. మొదటి విజయనందివర్మ (కానుకొల్లు 14 ధరిణికతూర్ 35) సుమారుగా క్రీ శ 320-355

↓ ↓

4. అచందవర్మ (ఆధారాలు లేవు. సుమారు క్రీ.శ.355-58)

5. రెండో హస్తివర్మ (పాలన 2 ఏళ్లు) (సముద్రగుప్తుని సమకాలికుడు) సుమారు క్రీ పూ 358-375)

↓ ↓

6 రెండో నందివర్మ (పాలన సంవత్సరాలు 7 10, 44 (సుమారు క్రీ.శ 420-440)

7 విజయస్కందవర్మ (పాలన 1 సంవత్సరం) సుమారు క్రీ.శ 375-420

**ఆనందులు**

క్రీ శ. 5 నుంచి 6 శతాబ్దాలు. విడిగా రాజుల గురించి తెలియదు.

1. కందర

↓

2. అత్తివర్మ ↓ 4 దామోదరవర్మ (సత్సభామల్ల)

3 అవనీతలాంతవతి

**References**

Gopalachari, K. (1976), *Early History of the Andhra Country* (second edition, Chennai).
Krishna Rao, B.V. (1942), *A History of the Early Dynasties of Andhradesa* (Chennai).
Ramarao, M. (1971), *Studies in the Early History of Andhradesa* (Chennai).
Sarma, I.K. (2000), *Numismatic Researches* (New Delhi).
Sircar, D.C. (1939), *Successors of the Satavahanas in Lower Deccan* (Kolkata).

* * *

అధ్యాయం - 5

# విష్ణుకుండినులు

◆ జె. కృష్ణప్రసాద్‌బాబు ◆

విష్ణుకుండినుల పుట్టుపూర్వోత్తరాలు స్పష్టంగా తెలియవు. విష్ణువు పేరుమీద వున్న అగ్నిగుండం నుంచి ఈ నామం వచ్చి వుంటుంది. ఈ వంశం అగ్నికుల సంభవులైన క్షత్రియులదని అంటారు (గోపాలాచారి 1976 :206). అయితే బి.వి కృష్ణారావు వాళ్లు బ్రాహ్మణులని భావిస్తారు (1942 : 123, 422-424). ఎన్.వెంకటరమణయ్య అభిప్రాయం (1975 :29) జన్మతః వాళ్లు బ్రాహ్మణులని తర్వాత క్షాత్రధర్మం అవలంబించారని.

ఈ ప్రాంతంలోని ఈ దశ గురించి తెలియచేసే ఆధారాలు తామ్రపత్రాలు, కొంతమేరకి నాణేలు. ప్రత్యేకంగా ఈ దశ గురించీ, ప్రాంతం గురించీ తెలియచేసే సాహిత్యకృతులు ఏవీలేవు. మొత్తం దొరుకుతూవున్న శాసనాలు పదహారు. వీటిలో తొమ్మిది ప్రధాన విష్ణుకుండిన వంశానివి. వీటిలో మొదటిది తుమ్మలగూడెం పత్రాలు (నల్గొండ జిల్లా రామన్నపేట తాలూకా), చివరిది పోలమూరు I ఫలకాలు (ఛార్ట్ ఐఎ). ఏడు శాసనాలు విష్ణుకుండినుల "సామంతు"లనే వాళ్లవి, వాళ్ల వారసులవి. వీటిలో గోదావరి I ఫలకాలు మొదటివి. చివరివి పోలమూరు II ఫలకాలులు (ఛార్ట్ ఐ.బి.). ఈ ఫలకాలను పరిగణనలోకి తీసుకోవడం (ఛార్ట్ ఐబిలో చేర్చినవి) ఎందుకంటే మధ్య దక్షిణభారతంలో కొనసాగిన ఆర్థిక సామాజిక పరిణామాల్ని అవి తెలియచేస్తాయి.

మన పరిశీలనలో వున్న ఈ కాలానికి సంబంధించి పురావస్తు సమాచారం వైవిధ్యభరితంగా వుంది. ఇందులో చిన్న వస్తు సముదాయం నుంచి నిర్మాణపర దొంతర్లదాకా వున్నాయి. వీటిని విష్ణుకుండినుల నివాస స్తరాలుగా గుర్తించారు. ఈ సందర్భంలో విష్ణుకుండినుల నాణేలకు సంబంధించి మరీ ముఖ్యంగా వుంది (ఎస్ఎస్ఐసి VI. 51-54, 59-60; ఎస్ఎస్ఐసి VII, అమరావతి నాణేలకి) అమరావతి, నాగార్జునకొండ, పెదవేగి తవ్వకాలలో ఇటీవలే నూతన ఆధారాలు లభ్యమయ్యాయి.

మన అధ్యయనానికి ఇక్కడ ఎంపిక చేసుకున్న మధ్య తూర్పు దక్షిణాపథంలో ఇవాల్టి ఆంధ్రప్రదేశ్‌లోని అధికభాగం వుంది. భౌగోళిక ఎల్లల రీత్యా ప్రస్తుత సందర్భంలో మధ్య దక్షిణాపథం ఉత్తరాదిన మంజీరా గోదావరి సంగమస్థలం నుంచి దక్షిణాదిన కృష్ణా తుంగభద్రా నదులదాకా విస్తరించుకుంది. తూర్పుదక్షిణ ప్రాంతం దిగువ గోదావరి కృష్ణా తీరాల ప్రాంతంగా వుంది

క్రీ శ. మూడో శతాబ్దం చివర ఇక్ష్వాకు అధికారం క్షీణించింది. ఆ తర్వాత శతాబ్దాలలో వంశాలు దక్షిణాదిన ఉత్థాన పతనాలు చవిచూశాయి వాళ్లల్లో విష్ణుకుండినులది అద్వితీయ స్థానం. క్రీ శ. నాలుగు నుంచి ఏడో శతాబ్దం వరకు ఆనాటి దక్షిణాది రాజకీయాలలో విష్ణుకుండినుల అధికారం, పలుకుబడి వాకాటకుల తర్వాత చెప్పుకోవలసినంత ఘనమైందే. వీళ్ల కేంద్రస్థానం మధ్య, తూర్పు దక్షిణాపథం. వాకాటకుల అధికారం మధ్య భారతంలో, దక్షిణాది ఉత్తర భాగంలో సాగింది.

## వంశావళి, కాలక్రమం

శాతవాహన దశకు సంబంధించి, శాతవాహనానంతర దశకు సంబంధించి ఎన్నో సమస్యలు వున్నాయి. అదే మాదిరి విష్ణుకుండినుల వంశావళి, కాలక్రమం వివాదాస్పదంగా వున్నాయి వాళ్లు సాలంకాయనుల తర్వాత, వేంగి చాళుక్యులకు పూర్వం తీరస్థ ఆంధ్ర ప్రాంతాన్ని పాలించారన్నది మాత్రం సత్యం. అయితే, ఎంతమంది రాజులు పాలించారు, ఎంతకాలం పాలించారు అన్నది వివాదాస్పదంగా ఉంది ముఖ్యమైన సమస్య మాధవవర్మ ఎవరో తేల్చడం అతను పదకొండు అశ్వమేధయాగాలు చేశాడట, వెయ్యి క్రతువులు జరిపించాడట అని శాసనాలు తెలియచేస్తున్నాయి. మరో సమస్య విష్ణుకుండినులు వేంగి చాళుక్యుల ఆవిర్భావం దాకా, లేదా రెండో చాళుక్య పులకేశి ఆంధ్రలో ప్రవేశించే దాకా పాలించిన అంశం.

బి.వి. కృష్ణారావు (1942 : 414), కె.ఎన్.ఎన్.శాస్త్రి (1954) లాంటి పండితులు పదకొండు అశ్వమేధయాగాలు, వెయ్యి క్రతువులు చేసిన మాధవవర్మలు ఇద్దరు వున్నారని అంటారు. వాళ్లమధ్య వున్న తేడా, వాళ్లల్లో ఒకర్ని "త్రిపుర వనితాదయితుడు"

అని కీర్తించడం లేదా త్రివర నగర వనితాదయితుడు. అతను హిరణ్యగర్భయాగం చేశాడట. ఈ కీర్తి రెండో అతనికి లేదు. "హిరణ్యగర్భ యాగకర్త" అయిన మాధవవర్మ ఇప్పూరు ఫలకాల్లో (తొలి సంకలనం ఇఐ XVIII, XVII : 34), పోలమూరు ఫలకాల్లో (జెఎహెచ్ఆర్ఎస్ VI : 19) కనిపిస్తాడు. ఇతను ఆ వంశంలోనే కడపటివాడు. ఏమంటే తర్వాతవాడైన మొదటి జయసింహ తన పాలనకాలం ఆరో సంవత్సరంలో (క్రీ.శ.646) పోలమూరు గ్రామాన్ని ఆ గ్రామనివాసి తనయునికి తిరిగి దానం చేశాడు.

దేవవర్మ తండ్రి ఈపూరు ఫలకాల్లో (ఇఐ XVII రెండవ సంకలనం) పేర్కొన్న మరో మాధవవర్మ తాత అయిన మాధవవర్మ ఒకరు. ఇతనే మొదటి విక్రమదేవవర్మ తండ్రి అనీ, ఇంద్రవర్మ తాత అనీ, చిక్కుళ్ల (ఇఐ IV : 196) తుండి (ఎపిజిఎఎస్‌నం.8) ఫలకాల్లోని రెండో విక్రమదేవవర్మ ముత్తాత అనీ ప్రస్తావించారు. ఇతను ఇదే పేరింటివాడైన మరో మాధవవర్మ మరొకరు అని ఈ పండితులు అభిప్రాయం. ఈ మాధవవర్మ గోవిందవర్మ తనయుడు. పోలమూరు ఫలకాల్లో ప్రసక్తమైన విక్రమేంద్రవర్మ మనుమడు. ఈ పండితులు చిక్కుళ్ల, తుండి ఫలకాల్లోని రెండో విక్రమదేవవర్మ, ఈ విక్రమేంద్రవర్మ ఒకరేనని అంటారు. కానట్లయితే ఈ రెండో పేరు అజ్ఞాతంగానే వుండేది. చాళుక్య రెండో పులకేశి వేంగిని జయించేదాకా విష్ణుకుండినులు పాలించారనీ అంటారు. ఆ విధంగా ఈ పండితులు (చిన్నచిన్న విభేదాలు తప్పిస్తే) వీళ్ల వంశవృక్షాన్ని కాలక్రమాన్ని రేఖాచిత్రం 1 లో చూపించినట్టు వివరించారు

ఈ అభిప్రాయానికి భిన్నంగా డి.సి. సర్కార్ (1939), కె.గోపాలాచారి (1976), ఎమ్.రామారావు (1971) వేరే అభిప్రాయం వెల్లడిస్తారు. ఒకే కుటుంబంలో పదకొండు అశ్వమేధయాగాల్ని, వెయ్యి క్రతువుల్ని చేసిన ఇద్దరు పాలకులు వుండి వుండరని వీళ్లు అంటారు. ఏమంటే విస్తారమైన భూభాగాన్ని జయించి, వంశస్థాపకులై అశ్వమేధయాగం చేసిన వాళ్లు ఒక్కరే వుంటారు. ఇక్ష్వాకులలో మాదిరిగా, సాలంకాయనులలో మాదిరిగా యజ్ఞయాగాలు చేసినవానిగా శాసనాల్లో ప్రసక్తమైన మాధవవర్మ ఒక్కరే. ఈపూరు ఫలకాల్లో (మొదటి సంకలనం), పోలమూరు ఫలకాల్లో కనిపించే ఇతర పాలకులతో నిమిత్తం లేదు. వీరి అభిప్రాయం ప్రకారం ఈ వంశవృక్షం, కాలక్రమం రేఖాచిత్రం 2 లో వివరించినట్టు చెప్పవచ్చు.

**రేఖాచిత్రం - 1 విష్ణుకుండినులు**

మొదటి ఇంద్రవర్మ (సుమారుగా క్రీ.శ.380)
↓
మొదటి మాధవవర్మ
↓
మొదటి గోవిందవర్మ
రెండో మాధవవర్మ (సుమారు క్రీ.శ 450)
11 అశ్వమేధాల్ని వెయ్యి క్రతువుల్ని చేసినవాడు)
↓

- దేవవర్మ
- మొదటి విక్రమదేవవర్మ
  ↓
  రెండో ఇంద్రవర్మ (సుమారు క్రీ.శ 528-555)
  ↓
  మూడో మాధవవర్మ
  ↓
  రెండో విక్రమదేవవర్మ (సుమారు క్రీ శ 555-569)
  (పొలమూరు శాసనంలోని విక్రమేంద్రవర్మ ఇతనేనని భావన)
  ↓
  రెండో గోవిందవర్మ
  ↓
  నాల్గో మాధవవర్మ (సుమారు క్రీ శ 589-616)

**రేఖాచిత్రం - 2 విష్ణుకుండినులు**

మొదటి ఇంద్రవర్మ (సుమారుగా క్రీ.శ 380)
↓
విక్రమహేంద్ర (మాధవవర్మ)
↓
గోవిందవర్మ
↓
రెండో మాధవవర్మ (క్రీ.శ.450)
↓ ↓

దేవవర్మ — మొదటి విక్రమదేవవర్మ
↓ ↓

మూడో మాధవవర్మ — రెండో ఇంద్రవర్మ (క్రీ.శ 528-555)
↓
రెండో విక్రమేంద్రవర్మ (క్రీ.శ.555-569)

మొదటి వర్గం పండితులు ఆంధ్రలో చాళుక్యులు వచ్చేదాకా విష్ణుకుండినులు పాలించారని అంటారు. రెండో వర్గం పండితులు విష్ణుకుండినుల పాలన క్రీ.శ.569 తో ముగిసింది అంటారు. రెండో విక్రమేంద్ర పాలన అంతమయ్యాక పృథ్వీమూల కుటుంబం రామకాశ్యప కుటుంబం స్వతంత్రంగా పాలించాయని అంటారు ఈ పరిగణనలో మాధవవర్మ పాలన చాళుక్య పాలనకు ఎంత సన్నిహితంగా వున్నదీ అన్న అంశం ఉపేక్షకు గురయింది. మాధవవర్మ, జయసింహ జారీ చేసిన పోలమూరు ఫలకాలు రెండు ఆ సాన్నిహిత్యం విషయాన్ని తెలియచేస్తాయి ఇంద్రవర్మ కొడుకు అయిన మాధవవర్మను విక్రమహేంద్ర అంటారనేదీ సంభావ్యంగా లేదు. అదే విధంగా ప్రాచీన లిపిశాస్త్రం రీత్యా కూడా పోలమూరు శాసనాలు విష్ణుకుండినుల పాలన ఆరంభంనాటివని చెప్పడానికి లేదు.

**రేఖాచిత్రం - 3 విష్ణుకుండినులు**

ఇంద్రవర్మ (సుమారుగా క్రీ శ 375-400)
↓
మొదటి మాధవవర్మ (సుమారు క్రీ శ 400-422)
↓
మొదటి గోవిందవర్మ (సుమారు క్రీ శ.422-462)
↓
రెండవ మాధవవర్మ (సుమారు క్రీ శ 462-502)
↓ ↓

దేవవర్మ — విక్రమేంద్రవర్మ (సుమారు క్రీ శ 502-527)
↓ ↓

మూడో మాధవవర్మ — రెండో గోవిందవర్మ
↓ ↓

రెండో ఇంద్రవర్మ లేదా ఇంద్రభట్టారక వర్మ (సుమారు క్రీ శ 527-555) — నాల్గో మాధవవర్మ (సుమారు క్రీ.శ.564-612)
↓

రెండో విక్రమేంద్రవర్మ (సుమారు క్రీ శ 555-57?)

ఆ వంశం క్రీ.శ. 569 లో రెండో విక్రమేంద్రవర్మతో ముగిసి వుండదని పండితులు అంటారు. ఏమంటే, ఒక మాధవవర్మ చాళుక్య పాలన శ్రీకారం చుట్టుకున్న సమయంలో వున్నాడు. ఈ విషయాన్ని ఇటీవలి సంప్రదాయం బట్టి ఆ రాజు క్రీ.శ.592లో పాలించినట్టు ధ్రువపడింది. ఈ సందర్భంలో కూడా ఎన్.వెంకటరమణయ్య (1975 : 16) ఎస్.శంకరనారాయణన్‌లు (1977 : 13-14) గోవిందవర్మ అతని కొడుకు మాధవవర్మలాంటి పాలకుల్ని ఇంద్రభట్టారకవర్మ, అతని కొడుకు రెండో విక్రమేంద్రవర్మలకు జ్ఞాతులుగా చెబుతున్నారు. ఎస్.శంకరనారాయణన్ రూపొందించిన వంశావళిని, కాలక్రమాన్ని కొద్ది మార్పులతో ఇక్కడ అంగీకరించవచ్చు. రేఖాచిత్రం 3 లో దాన్ని చూడవచ్చు.

శాసనాలని చూస్తే తొలి పాలకుడు మొదటి గోవిందవర్మ పాలన క్రీ.శ. అయిదో శతాబ్దం ఇరవైలలో మొదలైంది. అతను తన శక్తియుక్తులన్నింటినీ వినియోగించి గణనీయమైన సొంతరాజ్యాన్ని రూపొందించాడు. ఇరుగుపొరుగు రాజ్యాలమీద ఉధృతమైన దాడులుచేసి రాజ్య విస్తరణ విధానాన్ని అవలంబించాడు (ఇ.ఎ.II : 9, పాదాలు 4-6). మొదటి గోవిందవర్మ ఆ రాజులతో వైవాహిక సంబంధాలు కుదుర్చుకుని వుండవచ్చు. అతను ఒక విజేత, సచ్ఛీలి, బౌద్ధమతస్థుడు, మహా నిర్మాత విష్ణుకుండిన కుటుంబం గురించి తుమ్మలగూడెం ఫలకాలు స్పష్టమైన వంశావళి సమాచారాన్ని అందిస్తాయి (మొదటి గోవిందవర్మ వ్యవస్థాపకుడు, అలాగే రెండో విక్రమేంద్రవర్మాను). రాజ్యాదరణ అన్ని ప్రాంతాలకీ విస్తరించిందనీ, వర్ణాశ్రమధర్మాలకీ మన్నన దక్కిందనీ ఆ ఫలకాలు తెలియచేస్తున్నాయి. హైదరాబాదు నగరంలోని చైతన్యపురిలో ఎప్పుడో క్రీ.శ.అయిదో శతాబ్దంనాటికే ఒక విహారాన్ని గోవిందవర్మ నిర్మించాడని ప్రతీతి (జెఇఎస్ఐ XI: 95-99). హనుమంతరావు ప్రభృతులు 1998 : 196-210). తర్వాతి పాలకుడు రెండో మాధవవర్మ. అతను క్రీ.శ. అయిదో శతాబ్ది మధ్యలో రాజ్యానికి వచ్చాడు. మధ్య దక్షిణభారతంలో (దక్కను) వున్న పరిస్థితిని నూటికి నూరుపాళ్లు ఉపయోగించుకున్నాడు. ఉత్తరాదిన గోదావరి దాకా తన రాజ్యాన్ని విస్తరింప చేసుకున్నాడు. తూర్పు ప్రాంతంలో క్రీ.శ. 475 ప్రాంతానికి సాలంకాయన అధికారం క్షీణదశకు వచ్చింది. కడపటి సాలంకాయన పాలకుణ్ణి కూలదోసి అతని ఏలుబడిలో వున్న వేంగిని ఆక్రమించుకుని రెండో మాధవవర్మ ప్రతిష్ఠ పెంపొందించుకున్నాడు. ఆ రకంగా బంగాళాఖాతం, విష్ణుకుండిన రాజ్యానికి ఎల్ల అయ్యింది. రెండో మాధవవర్మ వాకాటక రాజవంశ స్త్రీని పెళ్లి చేసుకున్నాడు. వీళ్ల సంతానమే మొదటి విక్రమేంద్రవర్మ, రెండో మాధవవర్మ వినాయక భక్తుడు. తన ముప్ఫైమూడో పాలనా సంవత్సరంలో (క్రీ.శ.489) దంతిముఖస్వామి విగ్రహ ప్రతిష్ఠ చేశాడు (ఇఐ XXXVIII : 128-29). అతని పాలన క్రీ.శ. 502 లో ముగిసింది. అతని కొడుకు రెండో విక్రమేంద్రవర్మ తర్వాత రాజ్యానికి వచ్చాడు. బౌద్ధ విహారానికి చేసిన దానాల గురించి ఆజ్ఞాపత్రాలు జారీ చేశాడు. మూడో మాధవవర్మను గుంటూరు ప్రాంతానికి రాజప్రతినిధిగా నియమించారు. అతను త్రికూటకుల మీదా, మలయాలమీద వాకాటకులు చేసిన దాడిలో పాల్గొన్నాడు.

ఇంద్రభట్టారకవర్మ పాలనతో విష్ణుకుండినుల పాలనా వైభవం మెరిసింది. ఆనాటి శాసనాల వల్ల ఈ విషయం తెలుస్తోంది. అతని వారసులు అతని గురించి, అసంఖ్యాక యుద్ధాల గురించీ అతణ్ని శ్లాఘించారు. తన సైనికబలం వల్లా, సంఖ్యవల్లా అతను గాంగుల సమాఖ్యను, పృధ్వీమూలుని (దుర్జయుని) రామకాశ్యపుల్ని అణిచివేశాడు. తూర్పు గాంగులమీద అతను విజయకేతనం ఎగురవేశాడు. ఈ విషయం రామతీర్థం ఫలకాల ద్వారా తెలుస్తోంది. ప్లక్కిరాష్ట్ర అనే గ్రామాన్ని దానం చేసినట్టూ ఈ ఫలకాలు తెలియచేస్తున్నాయి (ఇఐ XII : 134).

రెండో విక్రమదేవవర్మ పాలన వివరాల్ని తుమ్మలగూడెం ద్వితీయ ఫలక సంకలనం తెలియచేస్తోంది. అతను పల్లవుల అధికారానికి సంకెళ్లు వేశాకే శక్రపురం తిరిగి వచ్చేడు. పైన చెప్పుకున్న ఆజ్ఞాపత్రాన్ని ఓ బౌద్ధాశ్రమానికి ఇచ్చేడు (ఇఎ II : 15-17). అతని వారసుడు నాల్గో మాధవవర్మ. ఇతనే ఆ వంశంలో కడపటి పాలకుడు. వాళ్ల పాలన క్రీ.శ. 612 ప్రాంతంలో ముగిసింది. అప్పటికి చాళుక్యులు రాజ్యానికి వచ్చారు. వాళ్ల రాజకీయ నేపథ్యాన్ని సింహావలోకనం చేసుకుంటే, వాళ్లు తమ స్వస్థావరమైన నల్గొండ - శ్రీపర్వత ప్రాంతం నుంచి తూర్పున వేంగి నాడు దాకా తమ భూభాగాన్ని విస్తరింప చేసుకున్నారని తెలుస్తుంది.

నాల్గో మాధవవర్మ పాలన ఉత్తరార్ధంలో రామకాశ్యప, పృధ్వీమూల వంశాలు అధికారానికి వచ్చినట్టు తమకు తామే స్వతంత్రంగా ఆజ్ఞాపత్రాలు జారీ చేసినట్టు కనిపిస్తుంది (ఇఐ XXIII : 96-97). రామకాశ్యప గోత్రం దుర్జయ వంశానికి చెందిన పృధ్వీమూలుని తండివాడ, గల్లవల్లి ఫలకాలు వున్నాయి (ఇఐ XXXV : 222 - 223). ఇతని తండ్రి విక్రమేంద్రుడని అవి చెబుతున్నాయి. అతనికి విష్ణుకుండిన వంశంవాడైన రెండో విక్రమేంద్రుని పేరు పెట్టి వుండాలి. ఈ రెండు దానాలూ పృధ్వీమహారాజు పాలనాకాలంలోని నలభై ఆరు, నలభై తొమ్మిది సంవత్సరాలలో వెలువడ్డాయి. అయినా అర్ధశతాబ్దంపాటు అతని స్వతంత్ర పాలన సాగిందని చెప్పడంలేదు. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో వాళ్ల పరిపాలన సాగినట్టు నిశ్చయంగానే ఈ దానాలు చెబుతున్నాయి. తూర్పు గోదావరి జిల్లాలో "పగునర విషయ" దానం గురించి ఇవి నమోదు చేస్తున్నాయి.

# 4. విష్ణుకుండిన రాజ్యం



గోదావరి నది
బోధన్
గోదావరి నది
హైదరాబాదు
తెలంగాణ
నేలకొండపల్లి
గుంటుపల్లి
వేంగి
విజయవాడ
ఉండవల్లి
మంచికల్లు
ఏలేశ్వరం
విజయపురి
శ్రీశైలం
తుంగభద్రానది
కృష్ణానది
ఆకివీడు
ద్రాక్షారామం
సూళ్ళూరు

పృధ్వీమూలుని వంశం గురించి గోదావరి ఫలకాల ద్వారా తెలుస్తోంది (జెబిబిఒఆర్ఎఎస్ XV: 116-117). అలాగే కొండవీడు ఫలకాల ద్వారా తెలుస్తోంది (కృష్ణశాస్త్రి 1992). అతని కొడుకు హరివర్మ వేయించిన కట్టు చెరువుల ఫలకాల ద్వారా తెలుస్తోంది (రామేశన్ 1962 : 241 పుటలు). కృష్ణా, గుంటూరు జిల్లాల్లో పృధ్వీమూలుని పాలన సాగినట్టు ఇవి ధ్రువపరుస్తున్నాయి. దానపత్రాల్లో దానం చేసిన గ్రామాలు ఈ విషయాన్ని తేటపరుస్తున్నాయి. గజయుద్ధంలో పృధ్వీమూలుడు, అధిరాజ ఇంద్ర విష్ణుకుండినుల సామంతులై వుండవచ్చు. రెండో పులకేశి ఆంధ్రను జయించినప్పుడు తమ ప్రభువులతోబాటే వాళ్లూ అంతమొంది వుండవచ్చు (క్రీ.శ. 616) లేదా ఆ తర్వాత, అంటే క్రీ.శ. 624 లో తెరమరుగై వుండవచ్చు. అప్పటికే వేంగి చాళుక్యులు పాలనకు వచ్చారు.

ఈ తర్వాత రాబోయే చర్చనీయ అంశాలలో విష్ణుకుండినుల రాజకీయ చరిత్ర, వాళ్ల పాలనలాంటి వాటికి సంబంధించిన సమస్యలు కీలకంగా వుండబోతున్నాయి విష్ణుకుండినుల గురించి పరిశోధన చేసిన పండితులెంతోమంది వాళ్ల పాలనా భౌగోళిక ప్రాంతాన్ని "సామ్రాజ్యం" అని వ్యవహరించారు. ఆ రకంగా అది కేంద్రీకృత పాలన అనీ "రాష్ట్రాలు"గా, "దేశాలు"గా, "విషయలు"గా పాలనా సౌలభ్యం కోసమని విభజించడం జరిగిందనీ అంటారు (శంకరనారాయణ 1977: 130-36) మరింత విస్తృత స్థాయిలో సామాజిక, ఆర్థిక పరిణామంతోబాటుగా ఈ రాజకీయ పరిణామాన్ని పరిశీలించినట్లయితే ఈ విభాజిత రాజకీయ దృశ్యం బాగా బోధపడుతుంది విష్ణుకుండినులు కొద్దికాలమే రాజకీయ సుస్థిరతను సాధించారు. ఆర్థిక, భావజాల పరిణామశక్తుల్ని ఆ దశలో చలనంలో పెట్టారు. అది మరింత విస్తృత చారిత్రకపరిణామ క్రమ చట్రంలో భాగం. ఆ రాజకీయ సుస్థిరత తాత్కాలికమే కావచ్చు. కాని ఆర్థిక సుస్థిరత్వం సాధించడానికి చేసిన ప్రయత్నంలో వాళ్ల కార్యకలాపాలనీ, కృషినీ మరింత లోతుగా అధ్యయనం చెయ్యాలి. దీని ఆధారంగా ఓ విషయాన్ని చెప్పవచ్చు. భూభాగ విస్తరణ రీత్యా విష్ణుకుండినులు తమ స్వస్థలం వదలి, అంటే పశ్చిమంగా ఇవాళ వున్న మహబూబ్‌నగర్ - నల్గొండ ప్రాంతం నుంచి తూర్పున వున్న వేంగి వేపు సాగారు.

విష్ణుకుండినులు : విష్ణుకుండినుల వంశవృక్షం

ఇంద్రవర్మ (సుమారు క్రీ.శ 375-400)
↓
మొదటి మాధవ వర్మ (సుమారు క్రీ.శ 400-422)
↓
మొదటి గోవిందవర్మ (సుమారు క్రీ.శ 422-462)
↓
రెండో మాధవ వర్మ (సుమారు క్రీ శ 462-502)
↓
దేవవర్మ | మొదటి విక్రమేంద్రవర్మ (సుమారు 502 - 527)
↓
మూడో మాధవవర్మ | నాల్గో మాధవ వర్మ (సుమారు క్రీ శ 564-612)
↓
రెండో ఇంద్రవర్మ లేదా ఇంద్రభట్టారకవర్మ (సుమారు క్రీ శ.527-555)
↓
రెండో విక్రమేంద్రవర్మ (సుమారు క్రీ శ 555-572)

### పట్టిక 1ఎ. విష్ణుకుండిన శాసనాలు దొరికిన స్థలాలు

| శాసనం పేరు, కాలం | స్థలం | తాలూకా/జిల్లా | ముద్ర | రిఫరెన్స్ | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| 1. మొదటి గోవిందవర్మ తొలి తుమ్మలగూడెం శాసనాలు (క్రీ శ.459) | తుమ్మలగూడెం | రామన్నపేట, నల్గొండ జిల్లా | మలయాకార ముద్రతో ఉంగరం సింహం బొమ్మతో | ఇ.ఎ II ·9-13 | బహుశా నకిలీది కావచ్చు |
| 2 రెండో మాధవవర్మ స్తంభ శాసనం (క్రీ శ 499) | వేల్పూరు | సత్తెనపల్లి, గుంటూరు జిల్లా | -- | ఇఐ XXXVII · 128-129 | ఆర్థిక హోదాలనే ముఖ్యంగా తెలియచేస్తుంది |
| 3 మొదటి ఈపూరు పత్రాలు రెండో మాధవవర్మ | ఈపూరు | తెనాలి, గుంటూరు జిల్లా | వలయం ముద్రతో ఉంగరం | ఇఐ XVII · 334 | ప్రాకృతంలో స్థానిక ప్రకటన |
| 4 రెండో మాధవవర్మ ఖానాపూర్ పత్రాలు (క్రీ శ 499-502) | ఖానాపూర్ ఈపూర్ | సతారా జిల్లా మహారాష్ట్ర | ఉంగరం ముద్రపోయాయి | ఇఐ XXV I 316-17 | బహుశా నకిలీ తొలిపత్రం లేదు. రెండోది శిథిలం |
| 5 మూడో మాధవవర్మ, రెండో ఈపూరు పత్రాలు (క్రీ శ 510) | రామతీర్థం చిక్కుళ్ల | తెనాలి గుంటూరు జిల్లా | -- | ఇఐ XV . 338 | ఏ హోదాలూ ప్రస్తావితంకాలేదు |
| 6 ఇంద్రవర్మ రామతీర్థం పత్రాలు | -- | విశాఖపట్టణం జిల్లా | గుండ్రటి ముద్ర ఉంగరం | ఇఐ XVII 134 | రెండోపత్రం రెండో వైపు లేఖనం శిథిలం |
| 7 రెండో విక్రమేంద్రవర్మ చిక్కుళ్ల పత్రాలు (క్రీ శ 565) | తుమ్మలగూడెం | తుని, తూ.గో.జిల్లా | సింహం బొమ్మతో వర్తుల ముద్ర ఉంగరం | ఇఐ IV 196-197 | -- |
| 8. రెండో విక్రమేంద్రవర్మ, తుమ్మలగూడెం రెండో పత్రాలు (క్రీ శ 566) | కందులపాలెం | రామన్నపేట, నల్గొండ జిల్లా | అలభ్యం | ఇ.ఎ II 10-12 | ఆర్థిక అంతస్తుల ప్రస్తావన లేదు |
| 9 రెండో విక్రమేంద్రవర్మ తుండి పత్రాలు (క్రీ శ 569) | -- | తుని తూ గో. జిల్లా | నుంచున్న మూపురం | ఇఐ XXXVI · 10-12 | -- |
| 10 నాల్గో మాధవవర్మ మొదటి పోలమూరు పత్రాలు (క్రీ శ 612) | పోలమూరు | రామచంద్రాపురం తూ.గో జిల్లా | ముద్రపోయింది | జెఎహెచ్ఆర్ఎస్ VI 19-2 | బహుశ నకిలీ |

### పట్టిక 1బి. విష్ణుకుండిన సామంతులు, వారసుల శాసనాలు

| | | | | |
|---|---|---|---|---|
| 11 పృధ్వీమూల గోదావరి మొదటి పత్రాలు (క్రీ శ 535) | -- | గోదావరి జిల్లా | ముద్రతో రాగి ఉంగరం పైన కొన్ని బొమ్మలున్నాయి ఇవిఅస్పష్టం | జెబిబిఆర్ఎఎస్ XVI 116-17 |
| 12 పృధ్వీమూల రెండో గోదావరి పత్రాలు (హరివర్మ కట్టుచెరువు పత్రాలు) | -- | గోదావరి జిల్లా | ముద్రతో, రాగి ఉంగరం పైన కొన్ని బొమ్మలున్నాయి ఇవి అస్పష్టం | ఎపిజిఎఎస్ నెం 6 241-242 |
| 13. గాంగ ఇంద్రవర్మ జిరింగి పత్రాలు | జిర్జింగి | టెక్కలి | రాగి ఉంగరం | ఇఐ XXV 286 |
| 14. పృధ్వీ మహారాజు తండివాడ దానపత్రం | -- | -- | అలభ్యం | ఇఐ XXIII 96-97 |
| 15 పృధ్వీ మహారాజు గాళ్లపల్లి దానపత్రం (క్రీ శ.616) | -- | -- | అలభ్యం | ఇఐ XXXV 22-23 |
| 16 రెండో పులకేశి మమతూర దానపత్రం (క్రీ శ 616) | -- | -- | అలభ్యం | ఎపిజిఎఎస్ నెం 6 36-38 |
| 17 తూర్పు చాళుక్య జయసింహ రెండో పోలమూరు పత్రాలు (క్రీ శ.646) | -- | రామచంద్రా పురం తూ గో.జిల్లా | వర్తులాకార ఉంగరం గుండ్రటి ముద్ర చిహ్నం మసకగా ఉంది | జెఎహెచ్ఆర్ఎస్ IV 74-75 |

**References**


Gopalachari, K. (1976), *Early History of the Andhra Country* (second edition, Chennai).

Hanumantharao, B.S.L. *et al.* (eds) (1998), *Buddhist Inscriptions of Andhradesa* (Hyderabad).

Krishna Rao, B.V. (1942), *History of the Early Dynasties of Andhradesa* (Chennai).

Krishna Sastry, V.V. (1992), *Three Grants of Prithivi Sri Mularaja from Kondavidu* (Hyderabad).

Ramarao, M. (1971), *Studies in the Early History of Andhradesa* (Chennai).

Ramesan, N. (1962), *Copper-plate Inscriptions of the A.P. Government Museum*, Vol. I (Hyderabad).

Sastri, K.A.N. (1954), Appendix to the Chapter on 'The Vishnukundins' in the *Age of Imperial Unity* (Mumbai).

Sankaranarayanan, S. (1977), *The Vishnukundis and their Times* (Delhi).

Sircar, D.C. (1939), *Successors of Satavahanas in the Lower Deccan* (Kolkata).

Venkataramanayya, N. (1973), *Vishnukundinulu* (Telugu) (Hyderabad).

Venkataramanayya, N. (1975), *The Vishnukundins* (Chennai).


* * *

అధ్యాయం - 6

# తొలి పల్లవులు

◆ పి.వి.పరబ్రహ్మశాస్త్రి ◆

ఇక్ష్వాకుల తర్వాత, అంటే క్రీ.శ.300 ప్రాంతం నుంచి 630 దాకా తొలి పల్లవులు దక్షిణ, పశ్చిమ ఆంధ్రదేశంలో మూడు శతాబ్దాలు పాలించారు. ఏడో శతాబ్దం దాటాక కూడా నెల్లూరు ప్రాంతంలో పాలించారు. ఈ వంశ చరిత్రను పునర్ నిర్మించుకోవడానికి ప్రధాన ఆధారాలు ఆ రాజులు జారీ చేసిన తామ్రపత్ర శాసనాలు. ఇవి ఇరవైకి పైబడి ఉన్నాయి. వీటికితోడు మలి బ్రాహ్మీ లిపిలో వున్న ఒక రాతి శాసనం, గుంటూరు జిల్లా మంచికల్లులో లభ్యమైన ప్రాకృత శాసనం వున్నాయి. మైదవోలు ఫలకాలు, హీరహడగల్లి ఫలకాలు (ఈ రెండూ శివస్కందవర్మవే) బ్రిటిష్ మ్యూజియంలో వున్న చారుదేవి ఫలకాలు మూడు తామ్ర దానపత్రాలు. ఇవి ప్రాకృతంలో వున్నాయి. మిగిలినవన్నీ సంస్కృతంలో వున్నాయి. వాళ్లు వేయించిన పత్రాలకి తోడుగా సముద్రగుప్తుని అలహాబాద్ ప్రశస్తి, కదంబశాంతివర్మ తలగుండ స్తంభశాసనం, పశ్చిమ గాంగరాజు రెండో మాధవ పెనుకొండ ఫలకాలు, విష్ణుకుండిన రెండో విక్రమేంద్రవర్మ తుమ్మలగూడెం ఫలకాలు (రెండో సంకలనం) "లోకవిభాగ" అన్న జైనకృతి కొంతమంది పల్లవ పాలకుల కాలం గురించి విలువైన సమాచారాన్ని అందిస్తాయి.

## ఆవిర్భావం

ఇతర రాజవంశాల మాదిరిగానే, పల్లవుల పుట్టుపూర్వోత్తరాల గురించీ అనేకమంది పండితులు రకరకాల ఊహాగానాలు చేశారు. మామూలుగా ఈ వంశంలోని చాలామంది మంత్రులుగా, సేనాధిపతులుగా, సామంతులుగా రంగ ప్రవేశం చేశారు. ఏ పెద్ద వంశం కిందో కొలువులు చేశారు. ఆ పెద్దవంశ ఆధిపత్యం పతనం చెందే దశలో వీళ్లు తమ శృంఖలాల్ని ఛేదించుకున్నారు. అశ్వమేధయాగం చేసి సార్వభౌమత్వాన్ని ప్రకటించుకున్నారు అలా జరగడం ఆనాటి హిందూ రాజనీతి ఆచారంగానే ఉంది. పల్లవులలో అశ్వమేధయాగం చేసినట్టు ప్రకటించుకున్న పల్లవరాజు శివస్కందవర్మ. అతని హీరహడగల్లి ఫలకాల్లో ఇది కనిపిస్తుంది. ఆ తర్వాత దశలో కుమారవిష్ణు కూడా అశ్వమేధం చేసినట్టు ఓమగోడు దానపత్రాల్లో (ద్వితీయ సంకలనం) వుంది. చోళుల్ని వెళ్లగొట్టి కంచి నగరాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని అలా జరిపించి వుండవచ్చు.

వాళ్లు ఆర్యరుషి భరద్వాజ గోత్రీకులు వాళ్లు పౌరాణిక ద్రోణ, అశ్వత్థామ సంతతి వాళ్లమని ప్రకటించుకున్నారు. వీటిని బట్టి పల్లవులు వర్ణంరీత్యా బ్రాహ్మణులనీ, అవలంబించిన ధర్మం రీత్యా క్షత్రియులనీ భావిస్తున్నారు ఆ రకంగా వీళ్లని బ్రాహ్మ, క్షత్రియులని అనవచ్చు. కాళ్ల మీదవాలి, మోరపై కెత్తుకున్న వృషభాన్ని అంటే "నంది"ని తమ రాజ లాంఛనంగా వాళ్లు స్వీకరించారు. అదే వాళ్ల ముద్రలమీదా, తామ్రపత్రాలమీదా వుంటుంది.

## వంశావళి

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశంజిల్లా, అద్దంకి తాలూకా బొబ్బెపల్లిలో (ఇఐ XLII : 44) పల్లవ తామ్ర దాన పత్రం దొరికింది. పల్లవుల వంశ స్థాపకుల గురించి అది షుమారైన సమాచారాన్ని అందిస్తుంది. దీని ఆధారంగానూ, ఇతర రికార్డుల ఆధారంగానూ ఈ వంశ మూలపురుషులకి సంబంధించి కొన్ని అంశాల్ని పునఃపరిశీలించే ప్రయత్నం చెయ్యవచ్చు.

మంచికల్లులో లభ్యమైన ప్రాకృత శాసనం (ఇఐ XXXII : 87) ఉంది ఇదే ఈ వంశానికి సంబంధించి లభ్యమైన తొట్టతొలి శాసనం. పల్లవ వంశీకుడు, భారద్వాజ గోత్రీకుడు అయిన సింహవర్మ జీవశివస్వామి దేవాలయ అర్చకులకి యిచ్చిన కొన్ని దానాల గురించి ఇందులో ఉంది పురాలిపి శాస్త్రం రీత్యా ఇది క్రీ.శ. నాల్గో శతాబ్దం పూర్వ భాగానిది అయి వుండాలి. అతను కంచి రాజు అని పరిగణించడానికి తగ్గ ఆధారాలేవీ ఈ రికార్డులో లేవు. సార్వభౌముడైనట్టు చెప్పడం సంగతి సరేసరి. అతని స్వతంత్ర స్థాయిని గురించి పరిశీలించడానికి తనపైన ఓ ప్రభువు వున్నట్టు ప్రస్తావించకపోవడం అవసరంలేదు. అదే కాలానికి చెందిన శాసనాలు నాగార్జున కొండ దగ్గర దొరికాయి. వీటిలో ఇక్ష్వాకు పాలకుల ప్రస్తావన లేదు మరీ స్పష్టంగా

కనిపించే విషయం ఏమిటంటే ఆ తర్వాత వచ్చిన పత్రాల్లో అతని పేరు లేకపోవడం. దాంతో పైన అనుకున్న దానికి బలం వస్తుంది.

మైదవోలు (ఇఐ VI: 84), హీరహడగల్లి (ఇఐ I: 5), బ్రిటిష్ మ్యూజియం ఫలకాలు (ఇఐ VIII: 143) శివస్కందవర్మవి. అవి ప్రాకృతంలో వున్నాయి. వీటిని బట్టి వంశావళిని తయారు చెయ్యడం కుదరదు. కారణం వాటిలో అతని తండ్రి పేరుగాని, తాతపేరుగాని లేకపోవడం. విజయస్కందవర్మ అని పిలిచినా, శివస్కందవర్మ అని పిలిచినా, స్కందవర్మా వాళ్లు ఒకరేనని భావించవచ్చు. అయితే బ్రిటిష్ మ్యూజియం ఫలకాల్లో విజయస్కందవర్మ కొడుకు బుద్ధవర్మ అనీ, ఇతని కొడుకు బుద్ధ్యంకుర అనీ వుంది. ఈ ముగ్గురిలోనూ మొదటి ఇద్దరి పేర్లు, సముద్రగుప్తుని ప్రత్యర్థి అయిన విష్ణుగోపని పేరూ వాయలూరు శాసనంలో కనిపిస్తాయి (ఇఐ XVIII: 147). ఈ శాసనం రెండో రాజసింహ నరసింహవర్మది (క్రీ.శ.690–730). అయితే, శివస్కందవర్మ అని కాకుండా స్కందవర్మ అని చిన్నమార్పు ఉంది. హీరహడగల్లి పత్రాల ప్రకారం అతను అశ్వమేధయాజి. అంటే గొప్ప సైన్యవిజయాలు సాధించినవాడని తెలుస్తుంది.

ఇక సంస్కృత శాసనాలు దగ్గరకి వద్దాం. పల్లవుల వంశావళి గురించిన తొలి ప్రస్తావన దర్శిలో దొరికిన ఒకే ఒక తామ్రపత్రంలో వుంది (ఇఐ I: 397). ఇది వీరకూర్చవర్మ మునిమనుమడు జారీచేసిన శాసనంలోని అవశేషం. ఈ లిఖిత ఆధారంలోని ఇతర ఫలకాలు లుప్తం అయ్యాయి. దాంతో దాత ఎవరో, అతని తండ్రి ఎవరో, తాత ఎవరో తెలియడంలేదు. ఆ దానం వివరాలు తెలియడంలేదు. అయితే ఒకటి, దీనివల్ల వీరకూర్చవర్మ చారిత్రకత మాత్రం నిర్ధారితం అయింది. సరే, అతని గురించి ఇతర ఆధారాల వల్ల తెలుస్తోంది. అవి రాజసింహ నరసింహవర్మ (క్రీ.శ.690–730) వాయలూరు శాసనం, రెండో నందివర్మ (క్రీ.శ.731–96) (ఎస్ఐఐ II . 348) కశకూడి ఫలకాలు, మూడో నందివర్మ (క్రీ.శ.846–69) వేలూరుపాలయం ఫలకాలు (ఎస్ఐఐ 11:508).

ఈ ఫలకాల్లో ఇతడ్ని వీరకూర్చ అని వ్యవహరించారు. మొదటి రెండు ఆధారాల్లోనూ అతని వంశపూర్వులతోబాటు కలిపి ఇతని ప్రస్తావన వుంది. అయితే వేలూరుపాలయం శాసనంలో నాగ రాజకుమారిని వివాహమాడిన మహత్తర సంఘటనతోబాటు రాజరికం సంపాదించుకున్నట్టు ఉంది. ఆ రకంగా శిథిలం అయి అరకొరగా వున్న దర్శి తామ్ర దానపత్ర ప్రకటనా, సాక్ష్యమూ ఈ వీరకూర్చవర్మ పల్లవ వంశ స్థాపకుడని మనం తిరుగులేకుండా చెప్పడానికి ఆధారం లభ్యమవుతోంది.

మంచికల్లు శిలాశాసనంలో ప్రసక్తమైన సింహవర్మ గురించి పై మూడింటిలోనూ ఎక్కడాలేదు. అవి, ఆ మాటకొస్తే, బ్రహ్మ, భరద్వాజ, ద్రోణ, అశ్వత్థామలాంటి పౌరాణిక వ్యక్తుల గురించి ప్రస్తావిస్తున్నాయి కూడా. అతను వీరకూర్చవర్మకు ముందువాడో, తర్వాతివాడో, ఆ వంశం వృక్షంలో అతని స్థానం ఏమిటో తేల్చి చెప్పడం కష్టం. అయితే, దర్శి ఫలకంలో వీరకూర్చ గురించి మహారాజుగా చెప్పడం, తగిన లాంఛనాలతో నాగరాజ్యాన్ని సాధించుకోవడం బట్టి చూస్తే సింహవర్మ వీరకూర్చ పూర్వుడే ననిపిస్తోంది. అయితే, ఇక్ష్వాకుల కాలంలో అతను సామంతుడే. కంచి నుంచి పాలించిన సార్వభౌముడు కాదనీ అనిపిస్తోంది, మహాలింగం భావించినట్టు (1969:36). మంచికల్లు శాసనంలో సింహవర్మకు మహారాజ బిరుదూ, రాజబిరుదూ లేవు. అతను కంచి సార్వభౌముడే అయి వుంటే, ఇక్ష్వాకు ప్రాంతంలో కొత్తగా లభ్యమైన అతని రికార్డులో "మహారాజు" బిరుదును వదలిపెట్టి వుండేవాడు కాదు.

బబ్బేపల్లి ఫలకాల్లో వీరకూర్చతోబాటు తొలి రాజుల వంశావళిలో మరో ఇద్దరు చారిత్రక వ్యక్తులు ప్రసక్తమయ్యారు. ఆ ఆజ్ఞాపత్రాన్ని జారీ చేసింది కుమార విష్ణు అతను స్కందమూలవర్మ కొడుకు కరళవర్మ మనుమడు. వీరకూర్చవర్మ ముని మనుమడు. దర్శి ఏకైక పత్రదాత, బబ్బేపల్లి పత్రాలదాత ఒక్కరే అయి వుండవచ్చు. వీరకూర్చవర్మకీ, లేక అతని కొడుకు కరళవర్మకీ, మనుమడు స్కందమూలునికీ మరో సమాంతర వంశం లేనట్లయితే ఇది సంభావ్యమే. ఆ రకంగా ఈ తామ్రపత్ర శాసనాలు వరసగా నలుగురి గురించి వెల్లడిస్తున్నాయి. వాయలూరు శాసనంలో వున్న పల్లవ వంశ దీర్ఘపట్టికలో ఈ నలుగురిలోనూ రెండో, మూడో వాళ్ల గురించి ప్రస్తావన మాత్రం వుంది. ఈ వంశవృక్ష క్రమంలో వాళ్ల చారిత్రక అస్తిత్వం ఇప్పుడు నిశ్చయమవుతోంది.

ఈ కొత్త ఆజ్ఞాపత్రంలోనూ, అలాగే దర్శి ఫలకంలోనూ, తొలివ్యక్తిగా వున్న వీరకూర్చ విషయానికి వస్తే అతనే మొదటి వాడా లేక వాయలూరు పట్టికలో ఆ పేరు వున్న రెండో వాడా అన్న శంకవస్తుంది. (కింద చూడండి) బ్రహ్మతో ఆరంభం అయి, మొదటి వీరకూర్చ ఇరవై మూడోవాడు. అదే పేరుతో వున్న రెండోవాడు ఇరవై తొమ్మిదో వాడు. ఇక్కడ మొదటి వీరకూర్చ చూతపల్లవకు తక్షణ వారసుడు. వీళ్లు తండ్రీ కొడుకులని వేలూరుపాలయం ఫలకాలు ధ్రువపరుస్తున్నాయి. ఆ రకంగా మొదటి వీరకూర్చ వంశ స్థాపకుడవుతాడు. ఇక కొత్త రికార్డులో వున్నట్టు ఆపేరింటి వాని దగ్గరకు వస్తే కరల, స్కందముల పేర్లు ఇరవై అయిదు, ఇరవై ఏడు స్థానాలలో కనిపిస్తాయి. అలా అని వాయలూరు పట్టికలో వుంది ఇక్కడ రెండో వీరకూర్చ ఇరవై

తొమ్మిదో స్థానంలో వున్నాడు. అంచేత, ఈ క్రమం తెలియచేసేది ఏమిటంటే కొత్తగా బయటపడ్డ దానపత్రంలోని వీరకూర్చ మొదటివాడని, అతను చూతపల్లవ కుమారుడు అని. చూతపల్లవ తనయుడైన వీరకూర్చ నాగ రాజకుమారితోబాటు రాజరికాన్నీ సంపాదించాడని వేలూరుపాలయం ఫలకాలు విస్పష్టంగా ప్రకటిస్తున్నాయి. అయితే, తగినంత చారిత్రక ఉపపత్తిలేదని మహాలింగం ఈ సమాచారాన్ని శంకిస్తున్నారు. అదీగాక ఆ అజ్ఞాపత్రం ఆ తర్వాత ఎన్నడనగానో వచ్చింది. మూడో నందివర్మ కాలంలో (క్రీ.శ.846-69). అంటే దగ్గర దగ్గర ఆరువందల ఏళ్ల తరవాత. ఆ కారణంగానూ ఆయన శంక వెల్లడిస్తున్నారు. కాని వంశవృక్షంలో పేరులేదు (మహాలింగం 1969 :19-20). దర్శి ఫలకంలో ఆయనకి మహారాజు బిరుదం వుంది. కాని బబ్బేపల్లి వాటిలో లేదు. రెండు రికార్డుల్లోనూ ఆయన పేరు కనీసం నాలుగు తరాలబాటు ఆ వంశవృక్షంలో వుంది. అతను ఏమంత ప్రముఖుడు కానట్లయితే దాత(లు) ఈ రికార్డుల్లో ఆయన పేరు ప్రస్తావన చెయ్యరుకదా. తర్వాతి కాలంలో ఆలస్యంగా వచ్చినదైనా వేలూరుపాలయం ఫలకాలు అతన్ని "విశృతాహ్వాయ" అని కీర్తిస్తున్నాయి, సుప్రసిద్ధుడు అని. ఖాయంగా వంశవ్యవస్థాపకునిగానే అయి వుండాలి. ఏమంటే సార్వభౌమాధికారాన్ని సాధించినవాడు అతనే. అంచేత అతను చారిత్రకంగా వున్నాడని చెప్పడానికి సందేహంలేదు. అయితే, కంచి నుంచి అతను ఏయే ప్రాంతాలు పాలించాడన్నది తేలలేదు. మంచికల్లు శాసనంలోని సింహవర్మకీ ఇతనికీ వున్న సంబంధం కూడా కచ్చితంగా తేలలేదు. కాబట్టి ఈ వంశావళిని సింహవర్మతో మొదలు పెట్టడం వీరకూర్చకీ అతనికీ మధ్య వున్న సంబంధం నిక్కచ్చిగా తేలకపోవడానికి ఆ ఇద్దరికీ మధ్య వచ్చిన అంతరాన్ని చూపించడం సహేతుకంగా వుంటుంది. ఇంతవరకూ ఇవి వీరకూర్చవి అంటూ వెలువడ్డ రికార్డులేవీ లభ్యంకాలేదు. దర్శి, బబ్బేపల్లి ఫలకాలు అతని గురించి ప్రస్తావిస్తాయి. పురాతత్వలిపి దృష్ట్యా అవి క్రీ.శ. అయిదో శతాబ్దం నాటివని చెప్పవచ్చు. నాలుగు తరాలు వెనక్కి వెళ్లి, అతని పాలనా కాలాన్ని కొంచెం అటూ ఇటూగా క్రీ.శ. నాల్గో శతాబ్దం తొలిప్రాంతాల్లోనిదని చెప్పవచ్చు. అయితే, ఈ రికార్డులు తొలి ప్రాకృత రికార్డులకి సంస్కృతీకరించిన పాఠాలు. ఇలాంటి ఆచారం ఆ రోజుల్లో సర్వసామాన్యం. ఒకవేళ అలాంటిదే జరిగి వుంటే, వీరకూర్చ పాలన మరింత వెనక్కి జరుగుతుంది.

అప్పటిదాకా కంచికీ, పల్లవులకీ వున్న సంబంధం రుజువు చెయ్యడానికి ఏ ఆధారమూలేదు. ఒకవేళ సింహవర్మ ఇక్ష్వాకులకి సామంతుడై వున్నట్లయితే నాగులతో వైవాహిక బంధం ద్వారా వీరకూర్చ ఏ ప్రాంతాన్ని ఆధీనంలోకి తెచ్చుకున్నదీ తేలక ఆ చిక్కు అలాగే ఉండిపోయింది. చూటులే నాగులని కొందరంటారు. వాళ్లకీ పల్లవులకీ మధ్యవున్న సంబంధం చూటపల్లవ అన్నపేరు వల్ల తెలుస్తుంది. అతను వీరకూర్చ తండ్రి అని వేలూరుపాలయం ఫలకంలో ఉంది. అలాంటప్పుడు సింహవర్మ పేరు ప్రస్తావనకు రాకపోవడమేమిటంటే సింహవర్మ మొదట చూటువంశ నాగ రాజకుమారి మరొకర్ని పెళ్లి చేసుకున్నాడన్నమాట. అతని కొడుకు వీరకూర్చ కూడా అలానే మరొకర్ని పెళ్ళి చేసుకుని వుండవచ్చు. రాజరికానికి వచ్చివుండచ్చు. ఈ చూటుల స్థావరం పశ్చిమంలోని వనవాసి ప్రాంతంలో వుందో, నెల్లూరు ప్రాంతంలో వుందో, కంచిలోనే వుందో తెలియదు.

కంచి గురించి మరింత తొలి ప్రస్తావన సముద్రగుప్తుని అలహాబాద్ ప్రశస్తిలో వుంది. గుప్త విజేత ఓడించిన రాజుల్లో విష్ణుగోప అనే అతను వున్నాడు. ఖాయంగా అతను కంచి పల్లవ రాజే (సిఐఐ III: 6). రాజధాని కంచి నుంచి శివస్కందవర్మ ప్రాకృతంలో ఆజ్ఞాపత్రాలు ప్రకటించాడు. ఆ ఫలకాల్లో (ఇప్పుడవి బ్రిటిష్ మ్యూజియంలో వున్నాయి) మనకి చారుదేవి ప్రస్తావన కనిపిస్తుంది. ఆవిడ విజయస్కందవర్మ కోడలు. ఈ విజయస్కందవర్మ మిగిలిన ప్రాకృత శాసనాల్లో ప్రసక్తమైన శివస్కందవర్మ ఒకరే. ఎవరో రోహిణీగుప్తుడు వాటి నిర్వాహకుడు (అనత్తి) సముద్రగుప్తుడు క్రీ.శ.350 తర్వాత కాలానికి కంచిని జయించాడు. ఆ తర్వాతనే స్కందవర్మ అధికారానికి వచ్చి వుంటాడని ఇది స్పష్టం చేస్తోంది. సముద్రగుప్తుడు పల్లవ రాజుకి పరిపాలనా విషయాల్లో అలాగే మత విషయాల్లో సాయపడేందుకుగాను తన ప్రతినిధిగా తన బంధువును అక్కడ నియమించి వుంటాడు.

వేలూరుపాలయం ఫలకాలు వ్యవస్థాపకునిగా వీరకూర్చని కీర్తిస్తాయి. ఆ తర్వాత ఓ స్కంద శిష్యుణ్ణి గురించి వివరిస్తాయి. అతను చంద్రవంశంవాడని ప్రకటిస్తాయి (అన్వవయ-నభస్-చంద్ర). అతను బ్రాహ్మణుల కోసమని ఎవరో సత్యసేనుని నుంచి ఘటికలను (బ్రాహ్మణ అధ్యయనాల వ్యవస్థ) స్వాధీనం చేసుకున్నాడని చెపుతున్నాయి (ఎస్ఐఐ II: 508). బ్రాహ్మణ మతాన్ని ప్రచారం చేసే కృషిలో భాగంగా అలాంటి సంస్థలను నిర్వహించడం ఆ రోజుల్లో రాజులకి కీర్తిప్రదాయినిగా వుండేది. ఆ శ్లాఘనీయ పత్రంలో అలాంటి ప్రశస్తి అవసరం ఏమిటనిపించవచ్చు. ఆ సత్యసేనుడు మత విశ్వాసాల రీత్యా బౌద్ధుడై వుండవచ్చు. బ్రాహ్మణ విద్వాంసుల్ని సముచితంగా ఆదరించి వుండకపోవచ్చు. దాంతో స్కందశిష్యుడు బలప్రయోగం ద్వారా ఘటికా నిర్వహణ చేపట్టి వుండచ్చు. స్కంద శిష్యుడు, శివస్కందవర్మ ఒకరేనని సాధారణంగా అంటున్నారు. బ్రాహ్మణ మతంపట్ల ఇతని అభిమానం ఇతర ఆధారాల వల్లా తెలుస్తోంది. ఇద్దరూ ఒకటే కావడం సందేహాస్పదమే. ఈ విషయం గురించి ముందు ముందు చూద్దాం. కాని శివస్కందవర్మ మధ్య యుగాలనాటి శాసనాల్లో కనిపించే ముక్కంటి లేదా త్రిలోచన పల్లవ ఒకరే కావచ్చు.



గ్రంథాలయ
91903

వేలూరుపాలయం ఫలకాలు స్కంద శిష్య గురించి వివరించాక, ఆ తర్వాతి శ్లోకంలోనే కుమారవిష్ణు కాంచీ నగరాన్ని వశం చేసుకున్నాడని చెబుతున్నాయి (ఎస్ఐఐ II : 508). అయితే ఆ వెనువెంటనే వున్న వివరణని బట్టి చూస్తే బుద్ధవర్మ "భూమండలాధీశ్వరుడు, చోళసైన్యానికి బడబాగ్ని (చోళ సైన్యార్ణవబడబాగ్ని)" అయ్యాడని వుంది. కుమారవిష్ణు, బుద్ధవర్మల సంయుక్త సైన్యాలు కంచిని చోళుల నుంచి తిరిగి స్వాధీనం చేసుకున్నట్టు ఊహించాలి. వాళ్ల పూర్వుడు త్రినేత్ర పల్లవగా వ్యవహృతం అయిన శివస్కంద వర్మ కంచి చోళుని చేతిలో ఓడిపోయాడని ఈ ప్రకటన ధ్రువపరుస్తుంది. అతనూ, అతని కొడుకు బుద్ధవర్మ రాజధాని కంచిని వదలిపెట్టి వాళ్ల రాజ్యపు ఉత్తర హద్దుల్లో తలదాచుకుని ఉండడం సంభావ్యం. ఈ ఘటన దరిమిలా కొద్దికాలానికే బహుశా శివస్కందవర్మ కీర్తిశేషుడై ఉంటాడు. ఇక కంచి చరిత్రకు వస్తే కుమారవిష్ణు నూతన పల్లవ వంశం వేలూరుపాలయం ఫలకాల్లో చెప్పినట్టు ప్రాముఖ్యం సంతరించుకుంది.

ఈ శాసనంలోని కుమారవిష్ణు ఎవరో నిర్ధారించాలి. ఈ విషయంలో రెండు ముఖ్యాంశాల్ని గమనించాలి. తొలి రోజుల్లో ఇద్దరే అంటే ప్రాకృత లిపి శాసనాల్లోని శివస్కందవర్మ, మొదటి ఒంగోడు శాసనంలోని కుమారువిష్ణు మాత్రమే అశ్వమేధయాగం చేశారని తెలుస్తోంది. మొదటి ఆయన ఘనత ఇప్పటికే ప్రతిష్ఠితమైంది. ఇక కుమారవిష్ణు గొప్పదనం, అతను చోళుల నుంచి కంచిని తిరిగి స్వాధీనం చేసుకున్నాడు. అదేమంత సాదాసీదా విషయం కాదు. ఏమంటే అతను పంకిలమైపోయిన కుటుంబ ప్రతిష్ఠను, అలాగే రాజధానిని పునఃస్థాపించాడు. ఇక రెండో అంశం వంశావళిలో అతని స్థానం. అతను మొదటి వీరకూర్చని మునిమనుమడని బబ్బేపల్లి ఫలకాలు తెలియచేస్తున్నాయి. అంటే కరికాల చోళునికి కంచిని ఓడిపోయి అప్పగించిన శివస్కందవర్మకు పిన్నవయస్కుడైనా సమకాలీనుడై వుండాలి. అతనూ అశ్వమేధయాగం చేసినట్టు బబ్బేపల్లి పలకాలు మరీమరీ చెపుతున్నాయి. "అప్రిహితానేక అశ్వమేధం పల్లవానామ్ పల్లవ" అని ప్రస్తావిస్తున్నాయి. ఇక్కడ పల్లవ నామం పునరుక్తం కావడం దాత కుమారవిష్ణుకీ అది వర్తించడాన్ని సూచిస్తుంది. కంచిని పల్లవ వంశానికి పునఃస్థాపించిన కుమారవిష్ణు, అదే పేరింటివాడైన చందలూరు దానపత్రంలో చెప్పిన తొలి రాజు ఒకరేనని ఎన్.వెంకటరమణయ్య అంటారు (1929:61). తండ్రి స్కందవర్మ ప్రాకృత లిపిలో వున్న శివస్కందవర్మ అని అంటారు. ఇప్పుడు మూడు ఆధారాల్ని పరిశీలించాలి :

| బబ్బేపల్లి | ఒంగోడు-1 | చందలూరు |
|---|---|---|
| (ఇఐ XLII : 44) | (ఇఐ XV : 249) | (ఇఐ VIII : 233) |
| వీరకూర్చ | కుమారవిష్ణు | స్కందవర్మ |
| కరాల | స్కందవర్మ | కుమారవిష్ణు |
| స్కందమూల | వీరవర్మ | బుద్ధవర్మ |
| కుమారవిష్ణు | విజయస్కందవర్మ | కుమారవిష్ణు |

ఇటీవల ఆవిష్కృతమైన బబ్బేపల్లి ఫలకాల నుంచి నలుగురి పేర్లు తెలియవస్తున్నాయి. వీరకూర్చ అతని కొడుకు కరాల, అతని కొడుకు స్కందమూల అతని కొడుకు కుమారవిష్ణు. వీటిని చూస్తే వెంకటరమణయ్య చేసిన సాధ్యశ్యాన్ని పునః పరిశీలించవలసిన అవసరం వుంది. మొదటిది : చందలూరు శాసనంలోని కుమారవిష్ణు స్కందవర్మ కొడుకు. ఈ ఇద్దరూ అశ్వమేధయాగం చేసిన కీర్తి సంపాదించలేదు. అయితే ప్రాకృత లిపి శాసనాల్లోని శివస్కందవర్మ, ఒంగోడు-1 శాసనంలోని కుమారవిష్ణు అశ్వమేధం చేసినట్టు వుంది రెండోది : కంచిని స్వాధీనం చేసుకున్న కుమారవిష్ణు స్కందశిష్య తనయుడు (వేలూరుపాలయం ఫలకం). ఈ కుమారవిష్ణు అశ్వమేధ యాగం చేసి వుంటాడు మళ్లీ బబ్బేపల్లి ఫలకంలోని ఇదే పేరింటివాడైన రాజు స్కందమూల కొడుకు. అతనూ ఈ యాగం చేసిన సూచనలు వున్నాయి. అతను తొలినాళ్ల వాడు కాబట్టి, కంచి శాసనం జారీ చేయించినవాడు కాబట్టి బహుశా శివస్కందవర్మకు వయసులో చిన్నవాడుగా సమకాలీనుడుగా వుండి వుంటాడు. ఈ శివస్కందవర్మ త్రిలోచన పల్లవుడు కావాలి. ఇతన్ని కరికాల చోళుడు సామంతునిగా దిగతొక్కి వుంటాడు. అలా చూస్తే ఆ బబ్బేపల్లి శాసనంలోని కుమారవిష్ణు వేలూరుపాలయం ఫలకాల్లోని ఆ పేరింటి అతనూ ఒకటే అవ్వాలి. ఆ రకంగా బబ్బేపల్లి ఫలకంలో అతని తండ్రిగా వున్న స్కందమూల, వేలూరుపాలయం ఫలకంలోని స్కందశిష్య ఒక్కరే అయి వుండాలి.

వేలూరుపాలయం ఫలకాలు తెలియజేస్తున్నట్టు పైన ప్రస్తావించుకున్న బుద్ధవర్మ విషయంలో కూడా వివరించాలి (ఎస్ఐఐ II : 508). అతని తర్వాత కుమారవిష్ణు "ఈ భూమండలాధీశ్వరుడు, చోళసైన్యానికి బడబాగ్ని" (చోళ సైన్యార్ణవ బడబాగ్ని). కుమార విష్ణు, బుద్ధవర్మ కంచిని స్వాధీనం చేసుకున్న చోళుల్ని సంయుక్తంగా తరిమివేశారనడానికి ఇది స్పష్టమైన సూచన. కుమారవిష్ణు, బుద్ధవర్మల మధ్యనున్న సంబంధం ఏమిటో వేలూరుపాలయం ఫలకాలు ఇదమిత్థంగా చెప్పడంలేదు. అతను గనక విజయ (శివ)స్కందవర్మ (బ్రిటిష్ మ్యూజియమ్‌లో వున్న ఫలకాల కర్త) అయినట్లయితే, అధికార వారసత్వం ఒక

శాఖ నుంచి మరో శాఖకు మూడుసార్లు జరిగిందని చెప్పాలి. అది సంభావ్యం కాదు. చందలూరు శాసనం రీత్యా బుద్ధవర్మ కుమారవిష్ణు కొడుకు, వారసుడు. ఇక్కడ తలెత్తే చిక్కు ఏమిటంటే కుమారవిష్ణు తండ్రికి మరో రెండు పేర్లు వున్నాయని అంగీకరించడం – స్కందశిష్య, స్కందమూల. ప్రత్యామ్నాయంగా మరో ఊహ చెయ్యాల్సి వస్తుంది. అదేమిటంటే స్కందశిష్య అనే స్కందమూల కొడుకు అయిన కుమారవిష్ణుకి బుద్ధవర్మ అనే పేరుతో కొడుకు వున్నాడని, ఒంగోడు-1 శాసనం చెప్పిన స్కందవర్మకంటే పెద్దవాడని, ఈ బుద్ధవర్మ వంశం అతనితోనే ముగిసిపోయిందనీ ఊహించడం.

వేలూరుపాలయం ఫలకాల్లో కుమారవిష్ణు సంతతిలోని తొలినాళ్ల వాళ్ల పేర్లే కొన్ని కనిపిస్తాయి. వరస క్రమంలో అవి: కాలభరత (కొడుకు) చూట పల్లవ (కొడుకు) వీరకూర్చ (తర్వాత) స్కంద శిష్య (తర్వాత) కుమారవిష్ణు. ఇతనే కంచిని స్వాధీనం చేసుకున్నాడు. తర్వాత బుద్ధవర్మ. ఇతనే "భూమండలాధీశ్వరుడు" ఏ కారణం వల్లనోగాని ఈ క్రమంలో వీరకూర్చ తర్వాత కరాలవర్మ ప్రసక్తం కాలేదు. బహుశా అకాలమరణం వల్ల కావచ్చు. అతని పెద్దకొడుకు విష్ణుగోపుడు అతని కొడుకు శివస్కంద పాలిస్తూ వుండగా స్కందశిష్య పేరున్న స్కందమూల ఘటికను స్వాధీనం చేసుకునే కార్యక్రమంలో రెండో పాత్ర నిర్వహించాడు.

వాయలూరు పట్టికలో మొదటి వీరకూర్చ సంఖ్య 23, అతని కొడుకు కరాల సంఖ్య 25. మొదటి విష్ణుగోప సంఖ్య 26. స్కందమూల సంఖ్య 27. ఈ వరసనే అనుసరించినట్లయితే మొదటి విష్ణుగోపుడు కరాల పెద్దకొడుకు అయి వుండాలి. మొదటి స్కందవర్మ (సంఖ్య 30) ప్రాకృతి లిపిలో కనిపించే శివస్కందవర్మ ఒకరే అయి వుండాలి. అంతకు పూర్వం వాళ్లతో అతనికి వున్న సంబంధం ఏమిటో తెలియదు. అయితే, మొదటి వీరకూర్చకి విష్ణుగోప (సంఖ్య 26) స్కందవర్మకీ (సంఖ్య 30) మధ్య కనీసం రెండు తరాల అంతరం వుండి వుండాలి. (శివ)స్కందవర్మ మొదటి విష్ణుగోపుని కొడుకు కావచ్చు.

ఈ వ్యూహాన్ని రూపొందించడంలో ఈ కింది అంశాల్ని పరిగణనలోకి తీసుకున్నాం.

1. మొదటి విష్ణుగోప (సంఖ్య 26) క్రీ.శ 350 తర్వాత ఎప్పుడో సముద్రగుప్తుని చేతిలో ఓడిపోయాడు.
2. శివస్కందవర్మ (సంఖ్య 30) త్రినేత్ర పల్లవుడే ఇతను క్రీ.శ. 375 ప్రాంతంలో కరికాల చోళుని సామంత స్థాయికి దిగజారాడు.
3. చందలూరు శాసనం కంటే ఒంగోడు-1 ముందరిది అనుకుంటున్నారు. అలా అయితే శివస్కందవర్మ (సంఖ్య 33) తరవాత మరో ముగ్గురు వచ్చి వుంటారు. వాళ్లు రెండవ కుమారవిష్ణు, రెండవ బుద్ధవర్మ, మూడవ కుమారవిష్ణు. వీళ్ల సంఖ్యలు క్రమంగా 34, 35. మూడవ కుమారవిష్ణు పేరు వాయలూరు పట్టికలో లేదు. ఈ పేర్లు చూస్తే వీళ్లు కుమారవిష్ణుకి దగ్గరి వారసులనీ, మహాలింగం భావిస్తున్నట్టు (1966 33) మరీ దూరంకాదనీ తెలుస్తుంది.
4. జైన కృతి "లోక విభాగ" పశ్చిమ గంగ సమకాలీనత ప్రమాణం ఆధారంగా సింహవర్మ (సంఖ్య 43) కాలం క్రీ.శ. 430-466 మధ్య నాటిది అయి వుండాలి. రెండో సింహవర్మ పరిపాలనలోని ఇరవై రెండో ఏటిని "లోక విభాగ" సూచిస్తోంది. ఇది శక సంవత్సరం 380 (క్రీ.శ 458) సమం. ఇదే విధంగా పశ్చిమ గంగ రాజు రెండో మాధవవర్మ పెనుకొండ ఫలకాలు (ఇఐ XIV : 331) అతనూ, అతని తండ్రీ అయ్యవర్మ, రెండో సింహవర్మ అతని కొడుకు కంచి స్కందవర్మ సమకాలీనులని తెలియచేస్తుంది.
5. శక సంవత్సరం 488, అంటే క్రీ.శ. 566 లో, ఓ పల్లవ రాజు సింహవర్మ మీద రెండో విష్ణుకుండిన విక్రమేంద్ర దాడి చేసినట్టు విక్రమేంద్ర తుమ్మలగూడెం ఫలకం (రెండో సంకలనం) తెలియచేస్తోంది. (శంకర నారాయణనన్ 1977 : 82,194).

కాలభరతకు పూర్వం బ్రహ్మతో మొదలై ఓ ఇరవై పౌరాణిక, అర్థ పౌరాణిక నామాల్ని వాయలూరు శిలా శాసనం అందిస్తోంది. మిగిలిన వాళ్లని చరిత్రలో చూపించవచ్చు.

21 కాలభరత
22 చూటపల్లవ
23 మొదటి విరకూర్చ
24 చంద్రవర్మ
25 కరాల
26 మొదటి విష్ణుగోప
27 స్కందమూల
28 కనగోప
29 రెండో వీరకూర్చ
30 మొదటి స్కందవర్మ
31 మొదటి కుమారవిష్ణు
32 మొదటి బుద్ధవర్మ
33 రెండో స్కందవర్మ
34 రెండో కుమారవిష్ణు
35 రెండో బుద్ధవర్మ
36 మూడో స్కందవర్మ
37 రెండో విష్ణుగోప
38 విష్ణుదాస
39 నాల్గో స్కందవర్మ
40 మొదటి సింహవర్మ
41 వీరవర్మ
42 అయిదో స్కందవర్మ
43 రెండో సింహవర్మ
44 ఆరో స్కందవర్మ
45 నందివర్మ
46 మూడో సింహవర్మ
47 నాల్గో సింహవర్మ

48 విష్ణుగోప 49 అయిదో సింహవర్మ 50 సింహవిష్ణు
51 మొదటి మహేంద్రవర్మ (మలి పల్లవులలో)

వీళ్లందరూ రాజ్యాన్ని పాలించారనికాదు. దానపత్రాలు వేయించినా, దాతలు సామాన్యంగా తమ పూర్వీకులైన మూడు తరాల తండ్రి తాతల్ని పేర్కొంటూ వుంటారు. వాళ్లల్లో కొంతమంది పూర్తి ఏలికలు కాకపోయినా, ఏ చిన్న యువరాజుకో ప్రతినిధులుగా వున్నా ఇదే సంప్రదాయం. 31,32,33,34,35,36 సంఖ్యల దగ్గర వున్న పేర్లు అదే క్రమంలో వున్నాయి. 46,47 సంఖ్యల పేర్లు రెండూ సింహవర్మ అనే వున్నాయి. అయితే మంచికల్లు శిలాశాసనంలో వున్న సింహవర్మ ఈ పట్టికలో లేదు. చూటపల్లవ అనే పేరు ఒక విశేషణం అని, రెండు కుటుంబాలమధ్య, అంటే చూటులు, పల్లవుల మధ్య, సంబంధాన్ని సూచిస్తుందని వెంకటరమణయ్య అభిప్రాయం. ఆ రకంగా అతను మంచికల్లు శాసనంలో వున్న సింహవర్మేనని ఆయన అంటారు. ఈ చిక్కులు చాలవన్నట్టు కొన్ని సంస్కృత శాసనాల్ని మూల ప్రాకృత పరివర్తనలని భావించడం ఒకటి.

## రాజకీయ చరిత్ర

తొలి పల్లవుల రాజకీయ కార్యకలాపాల గురించి పైన చెప్పుకున్న తామ్ర శాసన లిపులు ఏమంత పెద్దగా తెలియచెయ్యవు. ఈ వంశ చరిత్ర ఓ సింహవర్మతో మొదలవుతుంది. అతను భరద్వాజస గోత్రీకుడు అతని ఒకే ఒక శాసనం మంచికల్లు శాసనం. అందులో అతనికి సంబంధించి మరే విశేషణాలూ లేవు. జీవశివస్వామి దేవాలయ అర్చకులకి (త్రైర్థికులు) అతను కొన్ని కంబళ్లు దానం చేశాడు. మంచికల్లు పూర్వపు ఇక్ష్వాకుల రాజ్యం నడిగడ్డన వుంది. ఈ శాసనంలోని లిపి క్రీ.శ. మూడో శతాబ్దం చివరి దశనాటిది అప్పటికి ఇక్ష్వాకులు ఏలుబడి సాగిస్తున్నారు ఆ కారణంగా భారద్వాజస గోత్రీకుడైన పల్లవ సింహవర్మ ఇక్ష్వాకుల కింద సామంతుడైనా అయి వుండాలి లేదా పతనోన్ముఖమైన పాలకుల మీద దాడి చేసినవాడైనా అయి వుండాలి. ఈ రెండో అభిప్రాయమే సమంజసం అనిపిస్తోంది. ఏమంటే ఈ పల్లవ రాజు తనపైన ఆధిపత్యం చెలాయించే రాజు ఎవరి గురించీ ప్రస్తావించలేదు. ఇక రెండోది సామంతులు తిరుగుబాటు చెయ్యడం కారణంగానో, బయటి నుంచి వచ్చిన దాడి కారణంగానో ఇక్ష్వాకులు రాజకీయ రంగం నుంచి అదృశ్యమయ్యారన్న దాంట్లో విప్రతిపత్తిలేదు నాగార్జునకొండ లోయలో ఆ కాలంనాటివే అయిన అనేక వీరగల్లులు ధ్రువపరుస్తున్నాయి ఈ ప్రాంతంలో ఇక్ష్వాకుల తక్షణ వారసులు పల్లవులేనన్న వాస్తవాన్ని బట్టీ ఇలాంటి ఊహ చేయవచ్చు. మంచికల్లు శాసనంలో వున్న సింహవర్మ క్రీ.శ.300 ప్రాంతంలో స్వతంత్ర పాలన స్థాపించి వుంటాడన్న విషయం ఖాయం. అతని రాజధాని ధనకడ (ధరణికోట, అమరావతి) అయి వుండవచ్చు లేక దసనపుర (దర్శి), ప్రకాశంజిల్లా, అద్దంకి మండలం, అయి వుండవచ్చు ఈ చిన్న శాసనం ఆధారంగా వంశవృక్షంలో సింహవర్మది ఏ స్థానమో తేలదు. అలాగే మహారాజా, మహాసేనాపతా లేక మహామంత్రా అన్నదీ తేలదు.

## రాజ్య సంపాదన

ఈ విషయానికి సంబంధించీ మనకి ఆనాటి రికార్డులు ఏవీలేవు. ఒక్క వేలూరుపాలయం ఫలకాలే ఆధారం. అది మలిపల్లవరాజు మూడో నందివర్మది (క్రీ.శ 846-69). తమ పూర్వుడు వీరకూర్చవర్మ అనీ, అతను చూటపల్లవ తనయుడనీ, ఇతను కాలభరత పుత్రుడనీ. ఆ పూర్వుడే నాగరాజు ఫణీంద్ర తనయ రాజకుమారితోబాటు సకల రాజ్య సంపదల్ని ఆర్జించాడనీ ఇది తెలియచేస్తుంది. ఈ నాగరాజెవరో ఆ స్థలం ఏదో, ఆ సంఘటన ఎక్కడ జరిగిందో ఏమీ తెలియదు. ఈ శాసన ప్రకటన వల్ల తేలింది ఏమిటంటే ఆ వంశ మూలపురుషుడు వీరకూర్చవర్మ అనీ నాగ రాజతనయను పెళ్లి చేసుకోవడం ద్వారా రాజ్యాన్ని సంపాదించాడనీ మాత్రమే. అతని సన్నిహిత వారసుడైన స్కంద శిష్యుడు బ్రాహ్మణుల ప్రయోజనార్థం ఎవరో సత్యసేనుడి నుంచి ఓ "ఘటిక"ను ఆక్రమించినట్టూ ఈ పత్రంలో ఉంది. ఆ సంస్థ మొదట్లో ఓ బ్రాహ్మణేతర సంస్థకు (బౌద్ధులది కాని, జైనులదికాని) అనుబంధంగా వుండేదనీ, దాన్ని బహుశా ఓ నాగముఖ్యుడైన సత్యసేనుడు అజమాయిషీ చేసేవాడనీ ఆ ప్రకటననుబట్టి తెలుస్తుంది. ఈ సందర్భంలో కూడా ఆ ఘటిక ఎక్కడిదో ప్రస్తావనలేదు. ఇన్ని శంకలు తలెత్తుతూ వున్నాగానీ, ఆ సత్యసేన ఒక నాగ ముఖ్యుడనీ, ఆ ఘటిక కాంచీపురం సమీపంలో వుందనీ చరిత్రకారులు అభిప్రాయపడతున్నారు. ఈ వృత్తాంతాన్ని మరో విధంగానూ వివరించుకోవచ్చు. దీన్ని ఒక రాజకీయ సంఘటనగా కాకుండా ఒక విద్వత్ విజయంగా చూడాలి. అది పల్లవ స్కందశిష్యుడు మరో ప్రతిభా సంపన్నుడైన సత్యసేనుడి మీద విజయం బ్రాహ్మణులు నిర్వహించే ప్రతిష్ఠాత్మక ఘటిక పరీక్షలో సాధించిన విజయం అప్పుడు స్కందశిష్య అనేది ఒక నామంగా కాకుండా అతను పొందిన బిరుదు అవుతుంది. స్కందస్వామి అనే ఓ ఆచార్యునికి ప్రతిభా వ్యుత్పత్తులు శోభించే శిష్యుడు సాధించిన బిరుదు అవుతుంది. ఒక రాజకీయ సంఘటనగా దీన్ని

చూడ్డంకంటే ఇలాంటి వివరణే మరింత యుక్తియుక్తం అని తోస్తోంది. యదార్థానికి వాయలూరు శాసనంలోని పల్లవులు దీ
పట్టికలో స్కందశిష్య పేరు కనిపించదు.

## 5. పల్లవ రాజ్యం




కుమారవిష్ణు అనే తొలి సభ్యుడు కాంచీనగరాన్ని (గ్రహీత కాంచీనగరాః) వశం చేసుకున్నాడనీ వేలూరుపాలయం ఫలకాలు తెలియచేస్తున్నాయి. ఎవరి నుంచో లేదు. ఈ భాగంలోని తర్వాతి పాదంలోనే ఎవరో బుద్ధవర్మ ఈ వంశ ్వాడనీ, అతను చోళ సైన్యాలకి బడబాగ్ని లాంటివాడనీ వుంది. ఇంతకు ముందే ప్రస్తావించుకున్నట్టు కాంచీ నగరాన్ని స్వాధీనం చేసుకోవడం అనేది కుమారవిష్ణు, బుద్ధవర్మల సంయుక్త యత్నం అయి వుండాలి. అయితే, వీళ్ల తండ్రి కొడుకులా, సోదరులా, జ్ఞాతులా అనేది తేలలేదు. కాంచీ నగరాన్ని స్వాధీనం చేసుకోవడం మొదటి పర్యాయమా, లేక చోళుల చేతిలోపడ్డాక తిరిగి స్వాధీనం అయిందా అన్న విషయం తెలియదు. అలహాబాద్ ప్రశస్తి ప్రకారం క్రీ శ 350 తర్వాత కొంతకాలానికి సముద్రగుప్తుడు తన దక్షిణ దండయాత్రలో కంచి విష్ణుగోపుని ఓడించాడు. బహుశా అతడ్నే తిరిగి సింహాసనం మీద ప్రతిష్ఠించాడు.

మైదవోలు, హీరహడగల్లి తామ్రపత్రాలు ప్రాకృతంలో వున్నాయి. వీటినిబట్టి శివస్కందవర్మ గొప్ప చక్రవర్తి అని, తన తండ్రితో కలిసి మహా భూభాగాన్ని సంపాదించాడనీ, ఇందులో పశ్చిమ ఆంధ్ర, తూర్పు కర్ణాటకలతోబాటుగా మొదటే వున్న

దక్షిణ ఆంధ్ర కలిసి వుందనీ, కాంచీపురం నుంచి పాలన సాగించాడనీ తెలుస్తోంది. అంతేకాదు, తన రాజ్యంలో ఒక సువ్యవస్థిత పరిపాలన ఏర్పాటు చేశాడనీ ఈ పత్రాలవల్ల తెలుస్తోంది. ఇంతటి ఘనత వున్నా, తర్వాత వచ్చిన సంస్కృత రికార్డుల్లో అతని ప్రస్తావన లేదు. ఎందుకనీ అంటే స్కందశిష్య అని పిలిచే స్కందమూల నుంచి సమాంతర వంశం కొనసాగడంవల్ల. ప్రాకృత రికార్డుల్లో కనిపించే శివస్కందవర్మ నూటికి తొంభైతొమ్మిది శాతం త్రినేత్ర పల్లవుడు అయి వుండాలి. ఇతడ్నే త్రినయనుడనీ, త్రిలోచన పల్లవుడనీ అంటారు. 'అతను స్థానిక ప్రభువులలో కీర్తిగడించాడు. తమను సామంత ప్రభువులుగా, సైన్యాధ్యక్షులుగా నియమించినట్టు కృతజ్ఞతా పూర్వకంగా ఇటీవలి పద్నాల్గో శతాబ్దం దాకా స్మరించుకుంటూ కీర్తిస్తూనే వున్నారు. హీరహడగల్లి తామ్రపత్రాలు దాఖలా ఇస్తున్నట్టు అతను వనవాసి దాకా పశ్చిమ ఆంధ్రలో తన అధికారాన్ని విస్తరింపచేసుకుని అశ్వమేధయాగం చేశాడు. వాస్తవానికి క్రీ.శ. నాల్గో శతాబ్దంలో గణించవలసిన గొప్ప పాలకుల్లో అతను ఒకడు. స్కందవర్మ, త్రినేత్ర పల్లవ ఒకరేనన్న ప్రతిపాదనను అంగీకరించినట్లయితే అతడ్ని జీవన సంధ్యాసమయంలో చోళులు పదవీచ్యుతుణ్ణి చేశారు. అతని కొడుకు బుద్ధవర్మ, సమాంతర సంతతి కుమారవిష్ణు కలిసి సంయుక్తంగా చోళ శత్రువుల్ని ఓడించి కంచిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు. ఈ విజయాల తర్వాత బుద్ధవర్మ ఎక్కువ కాలం జీవించలేదు. దాంతో కుమారవిష్ణు రాజు అయ్యాడు.

## కాదంబులతో సంబంధాలు

పల్లవుల తొలి చరిత్రలో తర్వాత విఖ్యాతమైన సంఘటన కాదంబుల తిరుగుబాటుకు సంబంధించింది దీన్ని గురించి శాంతివర్మ తలగుండ శాసనంలో వుంది (ఇఐ VIII : 32). ఇతను కాదంబ మయూరశర్మ మునిమనుమడు. దీని ప్రకారం కాదంబు మయూరశర్మ మనస్ఫూర్తిగా కంచి ఘటికలో విద్యార్థిగా ప్రవేశించాడు. అతను అక్కడ వుండగానే అశ్వపాలకునితో ఘర్షణ తలెత్తింది. పనికిమాలిన బ్రాహ్మణ విద్యార్థివని ఇతడ్ని అతను చులకన చేశాడు (సర్కార్ 1965 : 476). దాంతో కష్టం కలిగి, ప్రతీకారం తీర్చుకుంటానని యువ మయూరశర్మ శపథం చేశాడు. అక్కడి నుంచి తన స్వస్థలానికి తిరిగి వెళ్లిపోయాడు (బహుశా వనవాసి దగ్గరకు అయి వుండవచ్చు). స్థానిక ప్రభువుల దగ్గర నుంచి కొంత సైనిక సాయాన్ని కూడగట్టుకున్నాడు ఆ ప్రభువుల్ని అంతకు పూర్వం పల్లవ శివస్కందవర్మ అణచివేశాడు. ఆ సాయంతో మయూరశర్మ పల్లవ సార్వభౌమాధికారం మీద తిరుగుబాటు బావుటా ఎగరేశాడు. శ్రీశైలందాకా వున్న ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నాడు. ఈనాటి చిత్తూరు, అనంతపురం ప్రాంతంలోని గొప్ప బాణుల నుంచి కప్పం వసూలు చేశాడు. పల్లవ రాజు మొదటి కుమార విష్ణు (క్రీ.శ. 375-95 ప్రాంతం) కాదంబ మయూరశర్మని అణచడానికి వచ్చాడు. యుక్తిగా అతనితో సంధి కుదుర్చుకుని వనవాసిలో అతడ్ని తన సామంతునిగా నియమించుకున్నాడు. ఆ తర్వాత మరో సందర్భంలో మయూరశర్మ మునిమనుమడైన శాంతివర్మను మరో పల్లవ రాజు కాదంబ సింహాసనం మీద కూర్చోబెట్టాడు. అంతేకాదు, శాంతివర్మ తమ్ముడు కృష్ణవర్మ పల్లవ సార్వభౌముని మీద తిరుగుబాటు చేసి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నాడు. దాని ఫలితంగా పల్లవులచేత నిహతుడయ్యాడు (సర్కార్ 1965: 479) ఆ విధంగా కాదంబుల మీద పల్లవుల సర్వం సహాధిపత్యం కొన్ని తరాలు సాగింది.

## పశ్చిమ గాంగులతో సంబంధాలు

పల్లవులు కొన్ని తరాలబాటు పశ్చిమ గాంగుల మీద సార్వభౌమత్వం కలిగి వున్నారు. రెండో మాధవవర్మ పెనుకొండ తామ్రపత్రాలని బట్టి తెలిసేది ఏమిటంటే పల్లవ సింహవర్మచేత తన తండ్రి అయ్యవర్మ సింహాసనాధిష్ఠుడయ్యాడు తననే స్కందవర్మ ప్రతిష్ఠించాడు (ఇఐ XXIV : 237). రెండో మాధవ వర్మకే సింహవర్మ అనే మరో పేరూ ఉండేది. అతని తండ్రి అయ్యవర్మేనని ఇది తెలియచేస్తుంది. ఇతడ్ని పల్లవ సింహవర్మ సింహాసనాధిష్ఠుణ్ణి చేశాడు. ఇతను తన కొడుకు రెండో మాధవవర్మకు సింహవర్మ అని పేరు పెట్టాడు. కృతజ్ఞత, విధేయత ప్రకటించుకుందుకు ఇలా పేరు పెట్టాడు. అయ్యవర్మ తమ్ముడు కృష్ణవర్మ కూడా ఇదే విధంగా తన కొడుక్కి సింహవర్మ అని పేరు పెట్టాడు. పల్లవ పాలకులైన సింహవర్మ, అతని కొడుకు స్కందవర్మ నుంచీ పల్లవ సామ్రాజ్యంలో వనవాసి, గంగావతి ప్రాంతాలు చాలాకాలం భాగంగా వుండేవి. పల్లవ సింహవర్మ వాలవల్లి అనే గ్రామాన్ని బ్రాహ్మణులకు దానం చెయ్యడం దీన్ని సూచిస్తుంది ఈ సింహవర్మ స్కందవర్మ కొడుకు, వీరవర్మ మనుమడు తన నలభై ఒకటవ పాలనా సంవత్సరంలో ఆ దానం చేశాడు. వాలవల్లి సేంద్రక రాజ్యంలోని భాగం; సేంద్రకరాజ్యం కర్నాటక రాష్ట్రంలోని షిమోగా జిల్లా ప్రాంతంగా గుర్తించారు (ఇఐ XXXVIII : 103).

## విష్ణుకుండినులతో సంబంధాలు

విష్ణుకుండినులు తెలంగాణా ప్రాంతంలో క్రీ శ నాల్గో శతాబ్దం చివర్లో రాజ్యానికి వచ్చారు. గోవిందవర్మ సార్వభౌముడిగా ఈ రాజ్యం అవిర్భవించింది ఉత్తరాదిన వాకాటక చక్రవర్తులతో వాళ్లు సత్సంబంధాలనే సాగించారు (శంకర నారాయణ 1977 :39). అతని కొడుకు, వారసుడు రెండవ మాధవ వర్మ అతను విజేత. అతను కృష్ణా నది దక్షిణ తీరం లోకి చొచ్చుకు వచ్చిన పల్లవ రాజ్యాన్ని తన రాజ్యం లోనే కలిపేసుకున్నాడు. ఇదే పల్లవుల నుంచి వేంగి ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నాడు. ఈ విషయాన్ని వేల్పూరు శిలాశాసనం, ఈపూరు ఫలకాలు తెలియజేస్తున్నాయి (ఇఐ XXXVII: 128-129, XVII: 332-34). వీటిని పల్లవ ప్రాంతం నుండి జారీ చెయ్యడం జరిగింది. ఈ సంఘటనకు కొంత కాలం ముందు, శాలంకాయన ఏలిక స్కందవర్మ లేక అతని వారసుల క్షీణదశను వాటంగా వాడుకుని, పల్లవరాజు సింహవర్మ క్రీ.శ.445 ప్రాంతంలో వేంగి దేశం మీద దూకుడుగా దాడి చేశాడు. దాని దక్షిణ ప్రాంతాన్ని పల్లవ రాజ్యంలో కలిపేసుకున్నాడు. వేంగి రాష్ట్రం లోనిదైన (ఆ రాజ్యం అనేక రాష్ట్రాలుగా విభజితమైంది మరో వెంగో-రాష్ట్రంతో సహా) మంగదురు గ్రామాన్ని దానం చేశారు (ఐఎ V : 154) ఈ దానాన్ని సింహవర్మ తన పాలనా కాలం ఎనిమిదో ఏట, అంటే సుమారుగా క్రీ శ. 470 ప్రాంతంలో చేశాడు. పైన చెప్పుకున్న దానికి ఇది తిరుగులేని సాక్ష్యంగా నిలుస్తుంది అయితే, వెంగో రాష్ట్రంలో పల్లవ అధికారం అర్థాంతరంగా ముగిసింది. ఎందుకంటే క్రీ.శ 470 ప్రాంతంలో తన పాలనా కాలం 26 వ ఏట విష్ణుకుండిన రెండో మాధవవర్మ దాడి చేసి, వేంగినుండి పల్లవ రాజును తరిమేశాడు. అతను కళింగ తీరం వెంబడే కళింగ లోకి చొచ్చుకుపోయాడు తన కొడుకు మొదటి విక్రమేంద్రవర్మను కొత్తగా వశం చేసుకున్న ప్రాంతాలకు రాజప్రతినిధిగా నియమించుకున్నాడు. వేంగి "విషయ"లో వున్న క్రోచెర్ల, క్రోయూరు అనే రెండు గ్రామాల్ని ఈ విక్రమేంద్రవర్మ దానం చేసినట్టు (హనుమంతరావు 2000·207-10) పత్రాలు వున్నాయి. అంటే, అతను వేంగి, త్రికళింగలను పాలిస్తున్నట్టే కదా.

రెండవ మాధవవర్మ కృష్ణా నది దక్షిణ తీరం వెంబడి పల్లవ రాజ్య ఉత్తర భాగాన్ని వశం చేసుకున్నాడు. దరిమిలా, అతను వేల్పూరు రామలింగేశ్వర స్వామి ప్రతిష్ఠను ఒక శిలాశాసనంతో జరిపించాడు మరో రామలింగేశ్వర ప్రతిష్ఠను చిలుమూరులో చేయించాడు. దానితోబాటు, పైన చెప్పుకున్నట్టు, ఈపూరు తామ్ర శాసనాల్ని వేయించాడు. ఈ రెండు వంశాల మధ్య శత్రుత్వం తరాల పాటు సాగింది. అమరావతి ప్రాంతంలో ఎక్కడనో పృథ్వీమూలరాజు జారీ చేసిన కొన్ని తామ్ర పత్రాలు బయట పడడంతో, గుంటూరు జిల్లా, నరసరావుపేట సమీపానగల చేజెర్ల, కృష్ణానదికి మధ్య తాము పోగొట్టుకున్న ప్రాంతాన్ని, పల్లవులు ఎన్నిసార్లు ప్రయత్నించినా, తిరిగి స్వాధీనం చేసుకోలేకపోయారనే విషయాన్నిగ్రహించొచ్చు పృథ్వీమూలరాజు (కృష్ణశాస్త్రి 1994) కడపటి విష్ణుకుండిన రాజు రెండవ విక్రమేంద్రవర్మకు తక్షణ వారసుడు. అతను మరో సింహవర్మ మీద, క్రీ.శ. 567 లో పృథ్వీమూల రాజుతో కలిసి, సైనిక దండయాత్ర చెయ్యవలసి వచ్చింది. తుమ్మలగూడెం తామ్రపత్ర రెండో సంకలనంలో ఈ ప్రసక్తి ఉంది (ఇ.ఎ.II: 15). ఇవి రెండవ విక్రమదేవవర్మవి. పల్లవ విక్రమ మహేంద్రవర్మ ఇంకా కర్మ రాష్ట్రంలో బ్రహ్మదేయంగా వున్న పెరువాటకూరు గ్రామంలో 2008 నివర్తనాల్ని 93 మంది బ్రాహ్మణులకు దానం చేశాడు. వీళ్లంతా విభిన్న గోత్రాల వాళ్లు, చరణాల వాళ్లు. వీళ్లు వేద, వేదాంగ, పురాణాలలో అందెవేసిన పండితులు. ఈ దానాన్ని అతని 23 పాలనా సంవత్సరంలో స్కంధావారం నుండి చెయ్యడం జరిగింది (ఐఎఆర్ 1987-88) అంటే, క్రీ.శ.623-24 ప్రాంతం. ఈ దానాన్ని తన స్కంధావారం నుండి చెయ్యడం వల్ల, ఆ సంవత్సరం మహేంద్రవర్మ చాళుక్య రెండవ పులకేశితో పోరులో వున్నాడని తెలుస్తుంది. చాళుక్య రెండవ పులకేశి క్రీ.శ 630-31 లో జారీ చేసిన కొప్పరం ఫలకాలు (ఇఐ XVIII · 257) వున్నాయి. వీటిని బట్టి, పల్లవ రాజ్యంలో ఈ భాగాన్ని వేంగీ రాజ్యానికి అనుసంధించినట్టు తెలుస్తుంది అతని తమ్ముడు కుబ్జ విష్ణువర్ధనుడు దాని ఏలిక.

ఆ రకంగా మలి పల్లవుల ఏలుబడిలో పోగొట్టుకున్న ఈ ప్రాంతాన్ని పల్లవులు తిరిగి స్వాధీనం చేసుకోలేకపోయారు. అయితే, చాళుక్యులు కర్మ రాష్ట్రం లోకి మరింత దక్షిణంగా చొచ్చుకు రాకుండా నిలువరించగలిగారు. మలి పల్లవులు కర్మ రాష్ట్ర దక్షిణ భాగాన్నీ, ముండా రాష్ట్రాన్ని, క్రీ శ. ఏడవ శతాబ్ది చివరి దాకా తమ ఆధీనంలోనే నిలబెట్టుకున్నారు ఈ విషయాన్ని మొదటి పరమేశ్వరవర్మ వున్న గురవాయపాలెం ఫలకాలు ధ్రువపరుస్తున్నాయి వీటి కాలం సుమారుగా క్రీ.శ.688 (ఇఐ XXXII: 91)

## పరిపాలన

పరిపాలనా సౌకర్యం నిమిత్తం, రక్షణ అవసరాల నిమిత్తం, రాజ్యాన్ని మూడు భాగాలుగా విభజించారు. అవి. కాంచీపురం, దాని పరసర ప్రాంతాలు; ధాన్యకడ, దర్శి రాజధానిగా గల దక్షిణాంధ్ర, పశ్చిమ ఆంధ్ర, కడప జిల్లాలోని పెదముడియంను

బహుశా రాజధానిగా గల తూర్పు కర్ణాటక. తను మూడు పల్లవ రాజ్య భాగాల్ని జయించినట్టు (త్రైరాజ్య పల్లవమ్) చాళుక్య యువ రాజు మొదటి విక్రమాదిత్య ప్రకటించుకున్నాడు. ఈ ప్రాంతాల్ని రాజ కుటుంబం వాళ్లే కాంచీ నగర ప్రభువుకు లోబడి ఏలుతూ వుండేవారు. ఈ కుటుంబానికి సంబంధించిన రాజ ఫర్మానాలు ఎన్నో వెలుగు చూశాయి. అయినా గానీ, ఈ వంశ తొలి పాలకుల వంశ వృక్షాన్ని, కాలక్రమ పట్టికను ఒక పద్ధతిలో రూపొందించడం తలకి మించిన పనిగా తయారవుతోంది. ఎందుకంటే, ఏక కాలంలో ఒకటి కంటే మించిన రాజ కుటుంబాల వాళ్లు ఈ భూభాగంలోని వేర్వేరు ప్రాంతాల్లో పాలించారు ఈ ఆజ్ఞాపత్రాలన్నీ రాజధాని కంచి నుండే వెలువడినవి కావు రాష్ట్రాల పాలన చూసే వాళ్లల్లో కొందరు, కొన్ని సందర్భాల్లో స్వతంత్రంగానే ఆజ్ఞాపత్రాలను జారీ చేసే అధికారాన్ని కలిగి వున్నారు. ఈ రాజ్యం రాష్ట్రాలుగా మరింతగా విభజితమైంది. కర్మ రాష్ట్ర, పూగి రాష్ట్ర, పల్లి రాష్ట్ర, ముండ రాష్ట్ర, వెంగో రాష్ట్ర, సేంద్రక రాజ్య (గంగావడి ప్రాంత) మంటూ విభజితమైంది. వీటినీ రాజ వంశీకుల చేతుల్లోనే వుంచారు. మళ్లీ ప్రతి రాష్ట్రాన్నీ "పల్లవ భోగ" మాదిరే "భోగాలు"గా విభజించారు. వీటి పాలనను భోజులు నిర్వహిస్తారు. వీళ్లు ఓ మాదిరి దుర్గాల్ని 'కొట్టం' అని పిలిచే తమ బస్తీల చుట్టూ నిర్మించుకున్నారు. ఇవి రక్షణ అవసరాల నిమిత్తం ఉద్దేశించబడినవి. ఈ కొట్టాలకు అధిపతులు, భోజులు లేదా బోయలు. వాళ్ల వాళ్ల కొట్టం పరిధిలోకి వచ్చిన ప్రాంతాల పాలనా బాధ్యత వాళ్ల చేతుల్లో వుండేది. ఆ విధంగా కొట్టాలు పాలనా, రక్షణా విభాగాలుగానూ పనికొచ్చాయి. రాజ్యంలో పాలనా పరంగా గ్రామం చివరి మెట్టు మీద వుంది. గ్రామ అధిపతి భోజకుడు. సుంకాలను వసూలు చెయ్యడం, శాంతిభద్రతల్ని కాపాడ్డం, ఇతర చిన్న అధికారుల ద్వారా ఈ పనులను నిర్వహించడం వీళ్ల బాధ్యత. కొన్ని సందర్భాల్లో ఈ అధికారుల్ని 'బోయలు' అనేవారు. భోజక్ అనే మాటకు భ్రష్ట రూపం ఇది. రాజు గారి భూముల్ని సాగుచేసే బాధ్యత కూడా వీళ్లదే. గ్రామంలోని భూస్వాముల నుండి బలవంతంగా చాకిరీ చేయించుకుని, ఇలా సాగు చేసేవారు. ఈ పద్ధతిని శాసనాల్లో "విష్టి" అనే వాళ్లు. అర్థశాస్త్రం చెపుతున్న ప్రకారం, ఈ పద్ధతి రాజకోశాగారానికి (వర్ల) ఆమోదించిన ఆదాయం వనరే. రాజు అధికారిగా వున్న భోజకుడే గాక, పూర్వం నుండీ వస్తూన్న గ్రామణి గ్రామానికి అధికారిగా వుండేవాడు. నిజానికి, అతనే మొత్తం అన్నిటికీ బాధ్యుడు. అధికార్లు గ్రామంలో అతని ద్వారానే పాలన కొనసాగించాలి.

శివస్కందవర్మ తన హీరహడగల్లి ఫలకాల్లో చాలా మంది అధికార్ల పేర్లను ప్రస్తావించాడు. వీళ్లల్లో ముఖ్యులు క్రింద పేర్కొనబడినవారు :

| | | |
|---|---|---|
| 1. | సేనాపతి | సైన్యాధిపతి |
| 2. | రాజకుమార | రాజకుమారుడు |
| 3. | రథక | జిల్లా పాలనాధికారి |
| 4. | మడబిక | కొన్ని గ్రామాలకు అధికారి |
| 5. | దేశాధికట | రాష్ట్ర పాలనాధిపతి |
| 6. | గామభోజక | గ్రామాధికారి (పన్నులు వసూలు చేసేవాడు) |
| 7. | వల్లవ లేదా రాజవల్లభ | అశ్వికుడు, సాధారణ అధికారి |
| 8. | మహామాత్ర | దిగువ స్థాయి సేనాని |
| 9. | అమాచ్చ | మంత్రి |
| 10. | అరఖ్ఖాధికట | రక్షణ ఏర్పాట్లు చూసేవాడు లేదా 'తలవర' గ్రామ కావలి |
| 11. | గోవల్లవ | గోవులు ఇతర పశువులను పర్యవేక్షించే అధికారి (పన్నుల విధింపు నిమిత్తం) |
| 12. | గుమిక(గౌల్మిక) | గ్రామ సరిహద్దున పనిచేసే అధికారి |
| 13. | తూథిక (త్రైధిక) | రేవు అధికారి |
| 14. | నేయిక | నాయక లేక గ్రామాధికారి |
| 15. | అన్నె | ఇతరులు |
| | అ) పేసనపయుత్తి | రాజ వార్తాహరుడు |
| | ఆ) సంచారాంతక లేదా శాసన సంచారాంతక | గ్రామాల్లో రాజాజ్ఞల్ని నివేదించేవాడు |
| | ఇ) భడమానుస | రక్షకభటులు |

స్థానిక రికార్డుల ప్రకారం, త్రినయనపల్లవుడు కొంత మంది సమర్థులైన పరిపాలనాధికారుల్ని ఆహ్వానించాడట. వీరిలో కోటనాయకులు, కొండపడుమటి నాయుడు, వెలనాడు దుర్జయులు ఉన్నారు. వీళ్లు పౌర, సైనిక పాలనలో ఆయనకు

చేదోడువాదోడుగా వుండేవారు. సమర్థులైన అధికార్లను బయట నుండి రాజు తన సహాయార్థం తెచ్చుకోవడం కొత్త సంగతేం కాదు.

ఆనందగోత్రీకులతో, విష్ణుకుండినులతో పోరాటాల వల్ల, రాజకీయ ఒడిదుడుకులు వున్నా, పల్లవులు నెల్లూరు జిల్లాలో తమ అధికారాన్ని పటిష్టంగా నిలబెట్టుకున్నారు. ఆంధ్రలో పల్లవుల పాలనా కాలం గణించదగ్గది. ఎందుకంటే మంచి పాలనా వ్యవస్థను ఏర్పాటు చేసింది ఈ కాలం లోనే. వాళ్లు అశ్వమేధ యాగాలను చేశారు. వైదిక క్రతువులను జరిపే వారికి, దేవాలయాలకు, భూదానాలను చేశారు. బౌద్ధ మత క్షీణత మొదలైంది. అమరావతి, నాగార్జునకొండలు వాటి ప్రాముఖ్యతను కోల్పోసాగాయి.

ఈ కాలంలోనే, క్రమంగా, అధికార భాషగా ప్రాకృత స్థానాన్ని సంస్కృతం ఆక్రమించింది. వేదశాఖల అధ్యయనానికి, శాస్త్రాల అధ్యయనానికి ఘటికలను పాలకులు స్థాపించారు. బ్రాహ్మణులకు అగ్రహారాలను దానం చేశారు. ఈ అగ్రహారాల్లో సాంప్రదాయక గురుకుల పద్ధతిలో వేదాలను, శాస్త్రాలను బోధించేవారు.

**పల్లవుల వంశావళి**

సింహవర్మ (?) (క్రీ శ.300)
↓
వీరకుర్చ
↓
కరాలవర్మ
↓ ↓

విష్ణుగోప (?) (క్రీ శ.350)

మొదటి స్కందవర్మ (క్రీ.శ.375)
↓
మొదటి కుమారవిష్ణు (క్రీ.శ 375-95)
↓
రెండవ స్కందవర్మ
↓ ↓

రెండవ కుమార విష్ణు
↓
బుద్ధవర్మ
↓
మూడవ కుమార విష్ణు (క్రీ శ 425-30)
↓
రెండవ సింహవర్మ (క్రీ శ 430-66)
↓
నాల్గవ స్కందవర్మ (క్రీ శ.466-85)
↓
నందివర్మ

వీరవర్మ
↓
మూడవ విజయస్కందవర్మ (క్రీ.శ.415-30)
↓
↓
యువ మహారాజు విష్ణుగోప
↓
సింహవర్మ
↓
విష్ణుగోప
↓
స్కందవర్మ
↓
సింహవర్మ (క్రీ.శ.566)
↓
సింహ విష్ణు
(మహా పల్లవ వంశం)

**References**

Hanumantharao, B.S.L. *et al.* (2000), *Buddhist Inscriptions of Andhra Pradesh* (Hyderabad).
Krishna Sastry, V.V. (1999), *Three Copper Plate Charters of Prithvimula-raja from Kondavidu* (Hyderabad).
Mahalingam, T.V. (1969), *Kanchipuram in Early South Indian History* (Mumbai).
Sankaranarayanan, S. (1977), *The Vishnukundis and Their Times* (Delhi).
Sircar, D.C. (1965), *Select Inscriptions Bearing on Indian Civilization*, Vol. I (Delhi).
Venkataramanayya, N. (1929), *Trilochana Pallava and Karikala Chola* (Chennai).

* * *

అధ్యాయం - 7

# మాఠరులు, పితృభక్తులు, వసిష్ఠులు, తూర్పుగాంగులు

◆ సి. సోమసుందరరావు ◆

ఖారవేలుని తరవాత కళింగ చరిత్ర మసక కమ్ముకుపోయింది. శాతవాహనులు ఉత్కృష్ట స్థితిలో వున్నప్పుడు గోదావ[illegible] ప్రాంతాన్ని పాలించారు. ఆ తరవాత ఏమయిందో ఊహించడం కష్టం "కళింగ" అన్న మాట అర్థమే మారిపోయింది. అశోకుని కాలంలోనూ, ఖారవేలుని కాలంలోనూ, కళింగలో ఒరిస్సా లోని అధిక భాగం చేరి వుండింది. మాఠరులని వసిష్ఠుల భాగ[illegible] ఎక్కువగా ఉత్తర ఆంధ్రకే పరిమితం అయింది.

## కళింగ, త్రికళింగ

గాంగ వంశీకుల పూర్వం శాసనాల్లో రాజులకు "కళింగాధిపతి", "సకల కళింగాధిపతి" లాంటి బిరుదులు వుండేవి. యావత్ కళింగ ప్రాంతం మీద వాళ్ల ఆధిపత్యాన్ని అవి సూచిస్తాయి. గాంగ యుగం 39 (క్రీ.శ.537) (జెఎహెచ్ఆర్ఎస్ III:49 పుటల తరవాత) జిర్జింగి ఫలకాల నాటి ఇంద్రవర్మతో మొదలైన తూర్పుగాంగుల శాసనాల్లో కనిపించే "త్రికళింగాధిపతి" అనే బిరుదుతో వీటికి సాదృశ్యం వుందో లేదో తెలియదు. కళింగ, త్రికళింగ ఎల్లలు వివాదాస్పదం. కొన్ని సందర్భాలలో కళింగ అంటే గంగా నది నుండి గోదావరి దాకా వున్న ప్రాంతం అనే అర్థం. చారిత్రకంగా చూసినట్లయితే, మౌర్య చక్రవర్తి పాలనా కాలం ఎనిమిదవ సంవత్సరంలో కళింగ విజయం ప్రాముఖ్యంతో వుంది. ఆయన శిలా శాసనాలు ఒరిస్సాలోని ధౌలి, జౌగడ ప్రాంతాల్లో లభ్యమయ్యాయి. అవి కళింగలో ప్రముఖ స్థానాలే అయి వుంటాయి. అమరావతిలో పాక్షికంగా లభ్యమౌతున్న శాసనం అశోకుని పాలనా కాలానికి చెందిందని కొందరు చరిత్రకారులు భావించుతున్నప్పటికీ, ఈ శాసనం కళింగ ప్రాంతంలోనిదని చెప్పలేం. ఎందుకంటే, భోజులు, పుళిందులతోబాటు ఆంధ్రులు కూడా అశోకుని ఏలుబడిలో వున్నట్లుగా చెప్పబడుతూంది. ఇంకా కళింగ ఖారవేలుని కాలం లోనే కళింగ ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది. అతని హాతిగుంఫ శాసనం భువనేశ్వర్‌లో లభ్యమౌతూంది.

ఇక మాఠరుల, వసిష్ఠుల కాలానికి వస్తే, కళింగ, లేక శకల కళింగ అంటే కోస్తా ఆంధ్ర ప్రాంతంలోని ఉత్తర భూభాగాలు అనే అర్థం. విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు ఇందులో వున్నాయి. ఈ ప్రాంతంలోనే వాళ్ల శాసనాలు లభ్యమయ్యాయి. వాళ్లు దానాలు చేసిన గ్రామాలూ ఉన్నాయి తూర్పు గాంగుల నాటి త్రికళింగ కూడా ఇదే ప్రాంతాలతో కూడి వుంది. అయితే, ఒరిస్సా దక్షిణ ప్రాంతాలు వీటితో చేరాయి. అవి గంజాం, పర్లాకిమిడి ప్రాంతాలు (గంగూలి 1975, 4-17). త్రికళింగలో మూడు భాగాలు చేరి వున్నాయని కొందరు పండితులు అంటారు. అవి ఉత్తర కళింగ, సింగుపురం ముఖ్య పట్టణం (శ్రీకాకుళం జిల్లాలోది. పత్రాల్లో వున్న సింహపుర); మధ్య కళింగ, దేవడ ముఖ్య పట్టణం (విజయనగరం జిల్లా శృంగవరపుకోట, దానపత్రాల్లోని దేవపుర); దక్షిణ కళింగ, బహుశా పిష్ఠపురం ముఖ్య పట్టణం (తూర్పు గోదావరి జిల్లాలోని పిఠాపురం). ఈ ఆఖరు దాని విషయం అంత నిక్కచ్చిగా చెప్పలేం. పిష్ఠపురం గురించీ లేదా తూర్పు గోదావరి జిల్లాలోని మరే గ్రామ దానం గురించీ చాలా కొద్ది శాసనాలే ప్రస్తావిస్తున్నాయి. ఏమైనా ఈ పద సంబంధాలు సూచించే ఏలిక ప్రాంతాలు వేర్వేరు కాలాల్లో వేర్వేరు అర్థాలతో స్ఫురించాయి.

ఈ వంశాలు క్రీ.శ.350 నుండి క్రీ.శ.498 మధ్యకాలంలో పాలించినట్టు కనిపిస్తుంది. మొదటిది సముద్రగుప్తుడు దక్షిణ దండయాత్ర చేసిన సంవత్సరం అని ఆమోదం పొందింది. రెండోది కళింగలో తూర్పు గాంగుల పాలనా స్థాపన, గాంగ యుగ ప్రారంభం జరిగిన ఏడు. దక్షిణాదిన సముద్రగుప్తుని శత్రువులుగా అలహాబాద్ స్తంభ శాసనంలో ఈ రాజుల పేర్లలో ఒక్కటీ లేదు. అంటే, వాళ్లు క్రీ.శ.350 తరవాత అధికారానికి వచ్చి వుంటారు. వాళ్ల అధికారం క్రీ.శ.498 ప్రాంతంలో అంతరించి వుంటుంది. ఎందుకంటే, గాంగ ఇంద్రవర్మ కాలం నుండి గాంగులు త్రికళింగ ప్రాంతాన్నీ, బహుశా యావత్ కళింగ ప్రాంతాన్ని పాలించినట్టు ప్రకటించుకున్నారు. ఈ ప్రాంతంలో ఈ వంశీకుల పాలన అంతకు పూర్వం సాగింది.

'పితృభక్త' అనే మాట మామూలుగా ఓ వంశ అంతస్తుని సూచించదు. ఈ బిరుదు నుపయోగించుకునే రాజులు మిగిలిన రెండు వంశాలతోనూ కలవరు. అంచేత వాళ్లు వేరే కుటుంబం వాళ్లై వుండాలి. నిజానికి మాఠర, వసిష్ఠ అనేవి గోత్ర నామాలు. శాతవాహన వాసిష్ఠీపుత్ర పులమావి అనే శాతవాహన వంశీకున్ని, వాసిష్ఠీపుత్ర మొదటి శాంతమూల, మాఢరీపుత్ర విరూపాక్ష అనే ఇక్ష్వాకు వంశీకుల పేర్లు మనకి కనిపిస్తాయి. ఈ గోత్రాలు వాళ్ల తల్లులవి. ప్రస్తుత సందర్భంలో ఈ గోత్రం వంశానిదే అవుతోంది. అందుకనే కొడుకులు, మనుమలు అదే గోత్రంతో వుంటారు.

తూర్పుగాంగులకు పూర్వం ఒక్క వంశమే, మాఠరులు, పాలించినట్టు కొంత మంది చరిత్రకారులు భావిస్తారు (రాజగురు 1958:IV). 'పితృభక్త' అనేది ఒక బిరుదు, వంశ నామం కాదు. ఇక వసిష్ఠులూ భిన్నం కాదు. ఏమంటే శక్తివర్మ అనే ఒక రాజు మాఠర వంశం వాడు, వాసిష్ఠీపుత్ర అనే బిరుదును తన పేరు ముందు ఉంచుకున్నాడు. అంటే ఈ రెండిటి మధ్య భేదం లేదన్న మాట. ఇక్కడనే మరో విషయాన్ని చెప్పుకోవాలి. ఈ కాలంలో తల్లి వైపు నుండి వచ్చే గోత్ర ప్రస్తావన కొనసాగినా, తండ్రి గోత్రాన్నే నిలబెట్టుకోవడం జరిగింది. శక్తివర్మ వారసుల్లో ఏ ఒక్కరు గానీ, లేదా ఆ కాలానికి చెందిన ఏ ఇతర రాజు గానీ, తల్లి గోత్రాన్ని ప్రస్తావించ లేదు. మాఠర వంశ పాలకులు ఇతర వంశ పాలకులను పూర్వమే పాలించినట్టు కూడా ఇది తెలియ చేస్తుంది. ఇదే విధంగా, వసిష్ఠులు తరవాత వచ్చారనీ అంగీకరిస్తున్నారు అనంతవర్మ సిరిపురం ఫలకాల్లో మహాశ్వయుజ ప్రస్తావన వుండడం బట్టి ఇలా అంగీకరిస్తున్నారు (ఇఐ XXIV: 47 పుటల తరవాత). మాఠరుల తక్షణ వారసులు వసిష్ఠులు అని స్నిగ్ధ త్రిపాఠీ (1997, సంపుటం 1:8-9), ఎమ్.రామారావు (1971:25) భావిస్తున్నారు. క్రీ.శ. అయిదవ శతాబ్దం ఉత్తరార్ధం నాటి ఓ గాంగ శాసనంలో కనిపించే మహాశ్వయుజ కాలమే ఇదనీ భావిస్తున్నారు. గుప్త శాసనాల్లో కనిపించే దానికి ఇది భిన్నం కావచ్చు కూడా. ఈ రెండు వంశాలకు నడుమ ఎప్పుడో పితృభక్తులనే వాళ్లు పాలించి వుంటారు.

## మాఠరులు

క్రీ.శ.350 తరవాత మాఠరులు కళింగ ప్రభువులు అయి వుంటారని ఇంతకు ముందే చెప్పుకున్నాం. ఈ రాజుల శాసనాలు ఈ క్రిందివి మనకు లభ్యమౌతున్నాయి.

1) రాగోలు శాసనాలు (ఇఐ XII: 1 పుట)
   వాసిష్ఠీపుత్ర శక్తివర్మ (13 వ ఏట)
2) నిన్‌గొండి దాన శాసనం (ఇఐ XXX: 112 పుట తరవాత)
   శంకరవర్మ, శక్తివర్మ, ప్రభంజనవర్మ (సంవత్సరం ఇవ్వబడలేదు)
3) అంధవరం ఫలకాలు (ఇఐ XXVIII. 175 పుట తరవాత)
   అనంత - శక్తివర్మ (14వ ఏట)
4) మద్రాస్ మ్యూజియం ఫలకాలు (ఇఐ 227 పుట తరవాత) (శకునక దాన శాసనం)
   అనంత - శక్తివర్మ (28వ ఏట)

పై శాసనాలని బట్టి చూస్తే, శంకరవర్మ ఈ వంశ స్థాపకుడని, అతని తదుపరి కొడుకు శక్తివర్మ పాలించాడనే తేలుతుంది. శంకరవర్మకు, ఈ శక్తివర్మకు ఉన్న బాంధవ్యం నిన్‌గొండి దాన శాసనంవల్ల తెలుస్తుంది. ఇతనే రాగోలు శాసనాల్లో వాసిష్ఠీపుత్ర శక్తివర్మ అయి వుండవచ్చు. నిన్‌గొండి దాన శాసనం (ఇఐ XXX: పాదాలు 2-3) ప్రకారం శక్తివర్మ కృష్ణా తీరం నుండి మహానది దాకా విస్తరించిన విశాల భూభాగానికి ఏలిక. ఇది అతిశయోక్తి అనిపిస్తుంది. ఎందుకంటే ఇతన్ని కళింగాధిపతి అని మాత్రమే వ్యవహరించారు గాని, సకల కళింగాధిపతి అని కాదు. ఇతని అధికారం గోదావరి దాక మాత్రమే చెల్లుబాటు అయిందని కొంత మంది చరిత్రకారులు అంటారు. ఎందుకంటే రాగోలు శాసనాలు తూర్పు గోదావరి జిల్లా పిష్టపురం నుండి జారీ చేయబడినాయి. ఉత్తర దిశలో అతని అధికారం శ్రీకాకుళం వరకు విస్తరించి వుండవచ్చు. ఎందుకంటే దానం చేసిన గ్రామం రాకని ఆ జిల్లాలో వున్న రాగోలు అని గుర్తిస్తున్నారు. అందుచేత, మహానదిగానీ, కృష్ణానదిగానీ అతని రాజ్య హద్దులు అయి వుండవు.

శక్తివర్మ తరవాత అతని కొడుకు ప్రభంజన వర్మ రాజ్యానికి వచ్చాడు. ఇతను నిన్‌గొండి దాన శాసనాన్ని (ఇఐ:112 పుట) వేయించాడు. తండ్రి ఘన కార్యాలను స్తుతించినా, తనకుగా తాను ఏ ఘనతనీ చెప్పుకోలేదు. అతను శ్రీకాకుళం జిల్లాను పాలించి వుంటాడు. అతని శాసనాలు సింఘపురం నుండి వెలువడ్డాయి. ఇదే ఇవాల్టి శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట తాలూకా సింగుపురం. దానం చేసిన గ్రామం హోనరమ కూడా, ఇదే జిల్లా లోనిది అయి వుండొచ్చు అయినా, ఇతని ఘనమైన బిరుదు "సకల కళింగాధిపతి" అని స్వీకరించాడు ఇదే నిజమై వుంటే, ఇతని తండ్రి జయించిన యావత్ ప్రాంతాన్ని పాలించి వుండాలి.

ప్రభంజనవర్మ తరవాత అనంత – శక్తివర్మ రాజ్యానికి వచ్చి వుంటాడు. ఇతని అంధవరం (ఇఐ XXXVIII : 175 పుట), మద్రాస్ మ్యూజియం శాసనాలు లభ్యమవుతున్నాయి. అంధవరం శాసనాల్లో అది శక్తిభట్టారకుని అసలు దానం అనీ, దానిని తిరిగి దానం చేశారనీ అనంత – శక్తివర్మ పేర్కొంటున్నాడు ఈ శక్తిభట్టారకుడు రాగోలు శాసనాల్లోని శక్తివర్మ అని చరిత్రకారులు భావిస్తారు. ఈ దాన శాసనం, అలాగే అతని మద్రాస్ మ్యూజియం శాసనాలు (ఇఐ 227). సింఘపుర లేదా సింహపుర నుండి వెలువడ్డాయి. అంతే కాదు, అతడు యుద్ధ రంగంలో విజేత అనీ, పైన చెప్పిన ఫలకాల్లో వుంది. ఆ రకంగా ఇరవై ఎనిమిది ఏళ్లు సాగిన అనంత – శక్తివర్మ పాలనా కాలం యుద్ధాలతోనూ, కళింగలో అధికారాన్ని స్థిరపరచుకోవడంతోనూ సాగి వుంటుంది. కొంత మంది చరిత్రకారులు అనంతవర్మే అనంత – శక్తివర్మ కంటే పూర్వుడంటారు. అది అనవసరం. అనంత అనే పూర్వసర్గ అతని తాత శక్తివర్మ నుండి వేరు చేస్తుంది. అంచేత, అనంతవర్మ అనే ఏలిక, అనంత – శక్తివర్మ కంటే ముందు అని చెప్పే అవసరం లేదు.

ఈ వంశ క్రమాన్ని శాసనాల ఆధారంగా, వాళ్ల పాలనా కాలాన్ని బట్టి నిర్ణయించవచ్చు శాసనాలు జారీ చెయ్యని రాజులకు పదిహేనేళ్ల వ్యవధి ఇవ్వవచ్చు. అంటే, శంకరవర్మ లాంటి వాళ్లు. అదే విధంగా ప్రభంజనవర్మలాంటివాళ్లు శాసనాలను జారీచేశారు గాని పాలనా కాలం ఎన్ని సంవత్సరాలో చెప్పలేదు.

శంకరవర్మ (క్రీ.శ.350–65) శక్తివర్మ (క్రీ శ.365–78, 13 ఏళ్లు)

ప్రభంజనవర్మ (క్రీ.శ.378–93) అనంత – శక్తివర్మ (క్రీ.శ.393–421, 28 ఏళ్లు)

## పితృభక్తులు

ఇంతకు ముందు సూచించినట్లు పితృభక్త అనేది వంశ నామం అయి వుండదు. ఇంతకంటే మెరుగైన నామం లేని కారణంగా ఉమావర్మ, అచండవర్మ, నందప్రభంజనవర్మ లాంటి రాజుల తామ్ర ఫలక ముద్రల్లో వాడిన బిరుదునే సౌకర్యవంతంగా మాఠరులనీ, వసిష్ఠులనీ విభేదించి చూపించేందుకు వాడుతున్నారు. అయితే, ఈ విషయంలో అభిప్రాయ భేదాలున్నాయి. ఆ శాసనాలు, ఒక రాజునే ప్రస్తావించే శాసనాలా లేక అదే పేరుగల ఇద్దరు రాజులవా అన్న విషయం. ఎవరి తరవాత ఎవరు పాలించారన్న విషయమూ సందిగ్ధంగా ఉన్నాయి. ఒక పాద సూక్తి లేక నాలుగు పాదాల సూక్తి ఆధారంగా కొంతమంది చరిత్రకారులు టెక్కలి ఫలకాలలోని ఉమావర్మ (ఇఐ XVIII : 298 పుట) మిగిలిన రెండు ఫలకాల్లోని ఉమావర్మ వేరువేరు అంటున్నారు. ఆ రెండు (ఇఐ XXVI : 132) బృహత్ ప్రోష్ఠ (ఇఐ XII: 4 పుట) శాసనాలు. ఇది చాలా స్వల్ప అంశం. ఫలితంగా, ఒక దాన్నుండి మరొకదాన్ని వేరుపర్చేందుకు ఇది మార్గాన్ని సూచించదు. అంచేత, డి కె.గంగూలీ చెప్తున్నట్టు, ఉమావర్మ అనే రాజు ఒక్కడేనని భావించొచ్చు (గంగూలీ 1975:222–24). ఈ రాజులలో కడపటి వాడు నందప్రభంజన వర్మ అని సాధారణంగా భావిస్తారు (ఆధారం 226). బొబ్బిలి, టెక్కలి ఫలకాల్లో వున్న అచండవర్మ తరవాత వచ్చిన పాలకుడని ఖచ్చితంగా చెప్పొచ్చు. అతడు నందప్రభంజనవర్మ తరవాత పాలించినవాడై వుండాలి. ఎలాగంటే ఉమావర్మ జారీ చేసిన బృహత్ప్రోష్ఠ, టెంబూరు ఫలకాల్ని, నందప్రభంజనవర్మ రాగోలు శాసనాల్ని, హరిదత్తుని కొడుకైన మాత్రివర లిఖించాడు. అచండవర్మ బొబ్బిలి ఫలకాల్ని మాత్రివర కొడుకైన రుద్రదత్తుడు లిఖించాడు. అంటే, అచండవర్మ ఆ ముగ్గురిలోనూ కడపటి పాలకుడని ఇది సూచిస్తుంది. అంచేత, ఆ క్రమం ఇలా వుండి వుండాలి :

ఉమావర్మ (క్రీ.శ.421–461)
నంద ప్రభంజనవర్మ (క్రీ.శ 461–485)
అచండవర్మ (క్రీ.శ.485–491)

మాఠరులు ఇవాల్టి ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా ఉత్తర జిల్లాలను పాలించారని ఇంతకు ముందే తెలియజేయబడింది వాళ్ల ఉచ్ఛ స్థితిలో పిష్టపురం కూడా ఇందులో కలిసి ఉంది. చాలావరకు వీటిని అనంత – శక్తివర్మను జయించాక, ఉమావర్మ స్వాధీనం చేసుకుని వుంటాడు. బృహత్ప్రోష్ఠ (ఇఐ XII· 4 పుట), టెంబురూ (ఇఐ XXXVII : 337 పుట) ఫలకాలు అతనివే. వాటిని సింహపురం (శ్రీకాకుళం జిల్లాలోని సింగుపురం) నుండి జారీ చేశాడు అక్కడి నుండే మాఠరులు నిన్గొండి (ఇఐ XXX : 112 పుట), అంధవరం (ఇఐ XXVIII 175). మద్రాస్ మ్యూజియం శాసనాలను (ఇఐ : 227) (శకునక శాసనం) జారీచేశారు. ఉమావర్మ టెక్కలి ఫలకాలు వెలువడిన (ఇఐ XXVIII : 298 పుట) స్థలం, వర్ధమానపురం. ఇది విజయనగరం జిల్లాలోని వదమగా గుర్తించబడింది. బరంగ, (రంగరాజు 1958 : 75 పుట), ధవళపేట ఫలకాల్లో వున్న సునగర ఎక్కడిదో సులభంగా గుర్తించలేకపోయినా, "మహేంద్ర భోగ"లో వున్న కుత్తూర ధవళపేట ఫలకాల్లోనీ దాన గ్రామం (ఇఐ XXVI: 132) కావడంతో శ్రీకాకుళం జిల్లా ఉత్తర అంచు దాకా అధికారం సాగిందన్న సూచన అందుంది. ఉమావర్మ టెక్కలి ఫలకాలను (ఇఐ

XXVIII: 298 పుట పాదం 18) చెక్కినవాడు కేశవదేవుడు. అతడు పిష్టపురంవాడని అవి తెలియజేస్తాయి. అంటే, పరోక్షంగా తేలేది ఏమిటంటే, మాఠర కాలంలో దక్షిణ భాగంలో పిష్టపురం దాకా విస్తరించిన కళింగ, పితృభక్త ఉమావర్మ ఆధీనంలో వుందనే. ఈ ప్రాంతాలన్నీ ఆధీనంలో వున్నాగానీ, ఉమావర్మను కళింగాధిపతి అని మాత్రమే చెప్పడం గమనార్హం.

ఉమావర్మ తరవాత నందప్రభంజనవర్మ రాజ్యానికి వచ్చాడు. అతడు చికాకోల్ ఫలకాలు (తేదీ లేదు, ఐఎ XIII. 48), బరంగ ఫలకాలు (పాలనా సంవత్సరం 15, రాజగురు 1958 : 78), రాగోలు ఫలకాలను (పాలనా సంవత్సరం 24 ముకుందరావు 1982:1) జారీ చేశాడు. తండ్రి మాదిరిగానే అతడు, తన శాసనాల్ని సింగుపుర (పై ఆధారం), వర్ధమానపుర (రంగరాజు 1958 : 78 పుటల తరవాత) స్థలాల్లో వేశాడు. అంటే, అతని బలం శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో వుందన్నమాట. చికాకోల్ ఫలకాలు (ఐఎ XIII: 48, రాజగురు 1958 : 40) వెలువడిన స్థానం సారపల్లి. ఇది విజయనగరం జిల్లాలోని ఇవాల్టి సరిపల్లి, అతడు ఇరవై నాలుగేళ్లు పాలించినాగానీ, సకల కళింగాధిపతి అని పెద్ద బిరుదు పొందినాగానీ, పిష్టపురం ప్రాంతాన్ని ఆధీనంలో వుంచుకున్నాడా లేదా అనేది తెలియదు

నందప్రభంజనవర్మ తరవాత అచండవర్మ వచ్చాడు. అతనికి చెందిన రెండు శాసనాల్లోనూ కళింగాధిపతి అనే ప్రసక్తమైంది. అవే బొబ్బిలి (ఇఐ XXVII: 33 పుటల నుంచి), కోమర్తి ఫలకాలు (ఇఐ IV: 142). ఈ రెండు కూడా సింహపుర, సింగపుర నుండి వెలువడ్డాయి. అతని పాలనా కాలం మొత్తం ఆరేళ్లు. దీన్ని బట్టి చూస్తే, అతడు మధ్య, దక్షిణ కళింగలను పోగొట్టుకున్నాడని అర్థమవుతుంది.

## వసిష్ఠులు

అచండవర్మ కాలంలో, పితృభక్తుల సమకాలీనులుగా, మధ్య, దక్షిణ కళింగ ప్రాంతాల్ని వసిష్ఠులు పాలిస్తూ వుండేవారు కావచ్చు. క్రీ.శ.498 లో తూర్పు గాంగ రాజ్యస్థాపన తర్వాత కూడా తమ పాలన కొనసాగించి వుండొచ్చు. అనంతవర్మ పేరు మీద రెండు శాసనాలే మనకు లభ్యం అవుతున్నాయి. అవి సిరిపురం ఫలకాలు, శృంగవరపుకోట ఫలకాలు (క్రమంగా ఇఐ XXIV: 47; ఇఐ XXIII: 56 పుట) పాలనా సంవత్సరాలు రెండు శాసనాల్లోను పేర్కొనబడలేదు. అయితే సిరిపురం ఫలకాల్లో "మహాస్వాయుజ" అని వుంది (జుపిటర్ గురుగ్రహం, పన్నెండేళ్ల కాలచక్రం రీత్యా గణించే పద్ధతి – ఇఐ XXIV: 48). ఇది క్రీ.శ. అయిదవ శతాబ్దం ఉత్తరార్ధానికి సరితూగుతుందని భావన. ఈ రెండు శాసనాల్లోనూ తండ్రి, తాతల పేర్లు ఉన్నాయి. తండ్రి ప్రభంజనవర్మ, తాత గుణవర్మ. శృంగవరపుకోట శాసనంలో ఇఐ XXIII: 56 పుటల తరవాత) గుణవర్మను దేవరాష్ట్రాధిపతి అని వ్యవహరించడం కనిపిస్తుంది దీన్ని బట్టి, అతని పాలన మధ్య కళింగలోని దేవరాష్ట్రానికి మాత్రమే (విజయనగరం జిల్లాలోని దేవడ ప్రాంతం) పరిమితమైనట్టు భావించాలి. దేవపుర (దేవరాష్ట్ర రాజధాని, శృంగవరపుకోట ప్రాంతంలోని దేవడతో సారూప్యంగా వుంది) నుండి సిరిపురం శాసనాలు జారీ కావడంతో ఇది సరితూగుతుంది. శృంగవరపుకోట ఫలకాలు పిష్టపురం నుండి వెలువడినాయి. అంటే, వసిష్ఠుల రాజ్య దక్షిణ హద్దు అక్కడి దాకా వుండవచ్చన్న మాట ఈ రెండింటినీ కలిపి చూస్తే వసిష్ఠులకు కళింగలోని ఉత్తర భాగాల మీద (శ్రీకాకుళం జిల్లా) ఎలాంటి అధికారమూ లేదని భావించొచ్చు. మనకు తెలిసిన రాజులు పాలించిన సంవత్సరాలకు తాత్కాలికంగా ఇలా చెప్పొచ్చు:

గుణవర్మ (క్రీ.శ. 461-476)
ప్రభంజనవర్మ (క్రీ.శ.476-491)
అనంతవర్మ (క్రీ.శ.491-506)

ఈ రకంగా గుణవర్మ, ప్రభంజనవర్మకు, నందప్రభంజనవర్మకు, పితృభక్త వంశీకుడైన అచండవర్మకు సమకాలికులై వుంటారు. దీనివల్ల వసిష్ఠుల పాలన క్రీ.శ. 498 దాటి సాగిందని చెప్పడానికి కుదురుతుంది. ఇదే గాంగ పాలన శ్రీకారం చుట్టుకున్న సంవత్సరం. ఇదేమంత సమస్య కాదు. ఎందుకంటే, గాంగ పాలన క్రీ.శ.498 లోనే ఆరంభమైనా తూర్పు గాంగుల తొలి శాసనం 39వ సంవత్సరానిదిగా (జెఎహెచ్ఆర్ఎస్ III : 49). అంటే, క్రీ శ. 537 కు సరితూగుతున్నది. అప్పటికి కళింగలోని అనేక ప్రాంతాలు ఇంద్రవర్మ ఆధీనంలోకి వచ్చి వుండొచ్చు. ఎందుకంటే అతనే త్రికళింగాధిపతి అన్న బిరుదును ధరించాడు.

కొరోషండ దాన శాసనంలో పేర్కొనబడిన (ఇఐ XXI : 23) ఓ రాజు విశాఖవర్మ, పైన ప్రస్తావించిన ఏ వంశాల క్రిందికి రాడు. అతనూ కళింగ పాలకుడే. ఏలికలు మారిపోతూవున్న గందరగోళ సమయంలో లేదా కొద్ది కాలం పాటు కళింగ ఉత్తర ప్రాంతంలో కొంత మంది రాజులను పదవీచ్యుతులను చేస్తే ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకుని వుంటాడు. అతను ఏడు సంవత్సరాలు పాలించాడు అతని దాన శాసనం శ్రీపురం నుండి వెలువడింది. ఇది శ్రీకాకుళం జిల్లాలోని సిరిపురంగా గుర్తించబడింది.

# తూర్పు గాంగులు

కళింగ ఏలుబడి ప్రాంతాల్లో వసిష్ఠుల తరవాత గాంగులు వచ్చారు. వీళ్ల పాలన క్రీ.శ. 498 లో ఆరంభమైందని సాధారణంగా అంగీకరిస్తున్నారు. అది క్రీ.శ. 1435 దాకా కొనసాగింది. అప్పటికి ఒరిస్సా సూర్యవంశ గజపతులు వీళ్లని కూలదోశారు. ఈ గజపతుల పాలన క్రీ.శ. 1538 దాకా సాగింది. గాంగుల పాలన దగ్గర దగ్గర వెయ్యేళ్లు సాగినా, వాళ్ల తొలి నాటి పాలన ఆంధ్రలోని ఉత్తర కోస్తా జిల్లాలకే పరిమితమైనట్లుగా కన్పిస్తూంది. ఈ జిల్లాలే విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం (అడపాదడపా ఒరిస్సా లోని గంజాం జిల్లా) వీళ్ల రాజధాని కళింగ నగరం (ముఖలింగంగా గుర్తించబడింది). అనంతవర్మ చోడగంగ (క్రీ.శ. 1078–1147) నుండి పాలకులు మలిగాంగులుగా వ్యవహరించబడుతూ ఒరిస్సా ప్రాంతం మీద అధికారాన్ని విస్తరించి, రాజధానిని కటక్‌కు మార్చారు ఈ భాగంలో గాంగుల చరిత్రను క్రీ.శ. 624 వరకు మాత్రమే చూద్దాం

దొరికిన శాసనాలు స్వల్పం. దాంతో వాళ్ల పాలన ఎప్పుడు మొదలైందో తేల్చడం దగ్గర నుండి వాళ్ళ ఆవిర్భావం, వాళ్ల చరిత్ర పునఃనిర్మాణం, వివాదాస్పదమైనాయి. వీటిని క్రమపద్ధతిలో ఇప్పుడు చర్చిద్దాం.

**పుట్టుపూర్వోత్తరాలు :** గాంగుల పుట్టుపూర్వోత్తరాలు స్పష్టంగా తెలియడం లేదు. వీళ్ళ పాలనారంభం నాటి శాసనాలు వీటి గురించి ప్రస్తావించడం లేదు. శాసనాల్లో బ్రాహ్మణ పండితులకు చేసిన దానాలు, వాళ్ల పేర్లు, కొన్ని సందర్భాల్లో మూడు తరాల పాలకుల గురించీ ప్రస్తావన వుంటుంది. వీళ్ల తొలినాటి సంబంధ బాంధవ్యాల గురించి, తదుపరి శాసనాల్లో మాత్రమే సమాచారం లభ్యమవుతూంది.

అనంతవర్మ చోడగంగకు చెందిన ముఖలింగం (ఇఐ IV : 33) కోర్ని (జెఎహెచ్‌ఆర్‌ఎస్‌ఐ : 106), వైజాగ్ పట్నం (ఇఎ XVIII . 165), చిన్న బాదాము (ఇఐ II · 56) ఫలకాలు, ఆయనకు ముందు పాలించిన రాజుల దీర్ఘ పట్టికను అందజేస్తున్నాయి ఈ దాన శాసనాలు, గాంగులు తమ వంశాన్ని చంద్రుని నుండి పొందారనే పౌరాణిక కథనంతో మొదలౌతున్నాయి. తమ వంశ ప్రతిష్ఠను ఘనంగా చెప్పుకోవడానికి చంద్రవంశీకులమనో, సూర్యవంశీకులమనో ప్రకటించుకోవడం చాలా వంశాల్లో తరచుగా కన్పించేదే ఈ ఆచారం మలి తూర్పు చాళుక్యుల నాటి నుండి ఆంధ్రలో ఆరంభమైంది. వేంగి చాళుక్యుల మాదిరిగానే, అనంతవర్మ చోడగంగ నాటి గాంగులు, చారిత్రక పాలకుల పేర్లను ఉదహరించడానికి ముందు చంద్రవంశోద్భవులమని చాటుకుంటూ వచ్చారు. పౌరాణిక వంశావళికీ, చారిత్రక వంశావళికీ మధ్య అసంపూర్ణ చారిత్రక వ్యక్తులను ప్రవేశపెట్టడం జరిగింది.

పైన చెప్పుకున్న శాసనాలు కొన్నింటిలో ఈ విభాగం కింద సమకాలీన కొంకణ, కేరళ, కర్ణాటక, పాండ్య పాలకులకు భయాన్ని కల్పించిన వీరసింహుడనే పాలకుడు పేర్కొనబడినాడు. ఇతడు జన్మించిన వంశంలో కోలాహలుడనే రాజు, గంగావడిలో కోలాహపురమనే పట్టణాన్ని ఏర్పర్చాడని చెప్పబడుతూంది. కర్ణాటక లోని కోలార్ అని దీన్ని సాధారణంగా అంగీకరిస్తున్నారు. ఆ రకంగా కళింగ గాంగుల వంశం, తలకాడ్‌కు చెందిన పశ్చిమ గాంగుల శాఖ అయి వుండాలి. అయితే, ఈ పట్టణం ఒరిస్సాలోని గంజాం జిల్లాలోని గుంసూరు తాలూకాలో వున్న "కులడ" అని ఎస్.ఎన్.రాజగురు (1958 : 343) అంటారు. ఇక్కడ తలెత్తే చిక్కు ఏమిటంటే, గంజాం జిల్లాలో గంగావడి అనేది లేకపోడవం. ఆవిర్భావం ఇలా జరిగిందని మనం ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా, కోలార్, గంగావడి రెండింటికీ కర్ణాటకతో సంబంధం వుందనే విషయాన్ని అంగీకరించాలి

ఇక అసంపూర్ణ చారిత్రక వ్యక్తులు తగులుతూనే వుంటారు వీరసింహ తనయులు అయిదుగురు వాళ్లు కమార్ణవ, దానార్ణవ, గుణార్ణవ, మారసింహ, వజ్రహస్త అనే పేర్లుగల వాళ్లు. వీళ్లలో అగ్రజుడైన కమార్ణవ తన తండ్రి తాతల దేశాన్ని వదలిపెట్టి, మహేంద్ర పర్వతానికి వెళ్లిపోయి అక్కడ గోకర్ణస్వామిని ఆరాధించి, రాజ లాంఛనాలను పొంది తన తమ్ములతోబాటు పరిపాలన చేశాడట. కళింగలో శబరాదిత్యను హతమార్చి, ఆ ప్రాంతాన్ని వశం చేసుకుని దంతపురాన్ని రాజధానిగా చేసుకున్నాడు అతను దానార్ణవుణ్ణి యువరాజుగా చేసి మిగిలిన తమ్ముళ్ళకి రాజ్యాన్ని విభజించి ఇచ్చాడు గుణార్ణవునికి అంబవడిని, మారసింహునికి సేదమండలాన్ని, వజ్రహస్తునికి కంరకనివర్తని అప్పగించాడు (ఇఎ IV : 26–29, 34–37). పేర్కొనబడిన కామార్ణవ, దానార్ణవ, గుణార్ణవ, వజ్రహస్త లాంటి కొంతమంది పాలకులు నిస్సందేహంగా చారిత్రక వ్యక్తులే. ఇంకా, దంతపురం రాజధానిగానో లేక ఒక ముఖ్య పట్టణంగానో ఉండి వుంటుంది. ఎందుకంటే, తూర్పు గాంగుల శాసనాల్లో కొన్ని ఇక్కడి నుండి వెలువడినాయి (ఇఐ XIV · 360 పుటలు జెఎహెచ్‌ఆర్‌ఎస్ IX : 23 పుట తరవాత).

అనంతవర్మ చోడగంగ శాసనాల్లో వున్న చారిత్రక వంశావళి, మూడవ వజ్రహస్త (క్రీ.శ. 1038- క్రీ శ.1070) శాసనాల్లో వున్న వంశావళి చాలా అంశాల్లో విభేదించడం దురదృష్టకరం. ఇవి గాంగ శాసనాలను జారీచేసిన పాలకుల పేర్లతో కలవడం లేదు ఇవి ముగ్గురు, నలుగురు ఇంద్రవర్మల్ని, అనేక మంది అనంతవర్మల్ని, దేవేంద్రవర్మల్ని, మూడో అనంతవర్మ,

వజ్రహస్తకు పూర్వం ప్రస్తావిస్తున్నారు (వంశావళి పట్టిక చూడండి. రాజగురు 1958 : 350). వారి పాలనారంభంలో ఇంద్రవర్మ, సామంతవర్మ, హస్తివర్మ మొదలైనవాళ్లు శాసనాలను జారీ చేసిన రాజులుగా కనిపిస్తారు. తూర్పు గాంగుల పాలన తొలి చరిత్రలో, విభిన్న కాలాల్లో వున్న రాజుల పట్టికకు సంబంధించి కొంత గందరగోళం వున్నట్టు కనిపిస్తోంది

**గాంగ యుగం :** గాంగ శకం (జిఇ) ఎప్పుడు ఆరంభమైందోనన్న అంశాన్ని గురించి చాలా చర్చ జరిగింది. కళింగలో గాంగ వంశ అధికార స్థాపనను అది సూచించేది క్రీ.శ. నాల్గవ శతాబ్దం నుండి ఎనిమిదవ శతాబ్దం మధ్యలో ఎప్పుడన్నా అది స్థాపితమై ఉండొచ్చని భావిస్తూ అనేక అభిప్రాయాలు వెల్లడైనాయి (ఇదే ఆధారం అనుబంధం 1 · 373). వీటిలో క్రీ.శ. 496, క్రీ.శ.498 మధ్య ఒక తేదీ చాలా సహేతుకంగా కనిపిస్తుంది ఎందుకంటే తూర్పు గాంగ శాసనాల్లో వున్న పలు ఖగోళ వివరాలు సరిపోలుతున్నాయి.

మూడవ వజ్రహస్త (క్రీ.శ. 1038–70) కాలం దాక శాసనాల్లో గాంగ శకం వాడుకలో వుండేది. గాంగ శకం నుండి శక సంవత్సర గణనకు మార్చిన మొదటి వాడు ఇతడే. గాంగ శకంతో వున్న కడపటి శాసనం మధు కామార్ణవకు చెందిన చికాకోల్ ఫలకాలేనని చాలా కాలంగా భావిస్తూ వచ్చారు. ఇది గాంగ శకం 526కు చెందినది (జెబిఒఆర్ఎస్ XXVIII : 272). ఇటీవలే అనంతవర్మ, మాలియపుట్టి దాన శాసనం, గాంగ శకం 550గా వెలుగు చూసింది (రావ్ 1982, అనుబంధం 2). ఈ సంవత్సరం, మూడో వజ్రహస్త శాసనాల్లోని శక యుగపు మొదటి సంవత్సరానికి సమం అయితే, (శక 960 క్రీ.శ. 1038) గాంగ శక స్థాపన క్రీ.శ. 488గా తీసుకోవాలి. ఇది క్రీ.శ. 496–49కి దగ్గరగా ఉంది. ఇది వి.వి.మిరాసి, డి.సి.సర్కార్, బి.వి. కృష్ణారావులు భావించినట్లుగా గాంగ పాలనా ప్రారంభ సంవత్సరమౌతుంది.

**తొలి చరిత్ర :** కళింగలో కామార్ణవ విజయానికి సంబంధించి మలి శాసనాల సమాచారాన్ని ప్రక్కన వుంచినట్లయితే, తూర్పు గాంగుల మొదటి రాజు ఇంద్రవర్మ అనిపిస్తుంది. గాంగ శకం 39 (క్రీ.శ.537)కు చెందిన జిర్జింగ్ ఫలకాలు ఇతడి ద్వారా తెలియ వస్తున్నాయి (జెఎహెచ్ఆర్ఎస్ III : 49). ఇతడు త్రికళింగాధిపతిగా వర్ణించబడినాడు. ఈ బిరుదునే ఇతని వారసులూ కొనసాగించారు. ఇదే బిరుదును ఇతర సమకాలీన రాజులూ ధరించారు. వాళ్లు గాంగులతోటి యుద్ధాల్లో విజయాన్ని సాధించినప్పుడు తమ విజయ ప్రాముఖ్యతకు సంకేతంగా ఆ బిరుదును ధరించేవారు.

ఇంద్రవర్మ అనేక యుద్ధాలలో విజేతగా ప్రస్తుతించబడినాడు. ఈ యుద్ధాల్లో గజ దళం ప్రముఖ పాత్ర నిర్వహించింది. విష్ణుకుండిన వంశస్థుడైన ఇంద్రభట్టారకునికి లేదా ఇంద్రవర్మకి రెండు కూడా పై నుదహరించబడిన బిరుదు ఆపాదించబడింది. విష్ణుకుండిన ఇంద్రవర్మ క్రీ.శ.528 – 555 మధ్య కాలంలో పాలించాడు. అతని పాలనా కాలం ఇరవై ఏడో సంవత్సరానికి చెందిన రామతీర్థం శాసనాలు (ఇఐ XV : 133). అలాంటి యుద్ధాల్లో అతడి విజయాన్ని నగ్నశర్మ అనే బ్రాహ్మణునికి ప్లకి రాష్ట్ర గ్రామాన్ని అగ్రహారంగా దానం చేశాడనీ, తెలియజేస్తున్నాయి. అంటే, ఆ బిరుదు ఏదో గొప్పకు కాదని, వాస్తవం అనీ ఆ గ్రామ దానం వల్ల తెలుస్తోంది (ఆ గ్రామం ఇవాల్టి విశాఖపట్టణం జిల్లాలో వుంది). ఇది విష్ణుకుండిన రాజ్య భాగాల ఉత్తరాగ్ర అంచును సూచిస్తుంది. గాంగ ఇంద్రవర్మ పాలన గాంగ శకం 39 నాటికి (క్రీ శ.537) అంతమై వుంటుంది. గాంగ ఇంద్రవర్మ, విష్ణుకుండిన రెండో ఇంద్రవర్మ మధ్యపోరు, క్రీ.శ.528–537 మధ్య జరిగుంటుంది. అంటే విష్ణుకుండిన రెండో ఇంద్రవర్మ పట్టాభిషిక్తుడైన క్రీ.శ.528, గాంగ ఇంద్రవర్మ చివరి పాలనా సంవత్సరం క్రీ.శ.537ల మధ్య జరిగినట్లుగా భావించబడుతూంది. ఈ ఇద్దరు రాజులు రెండు సార్లు యుద్ధం చేసుండొచ్చని, గాంగ ఇంద్రవర్మ మొదటి దాంట్లో నెగ్గి వుంటాడని, విష్ణుకుండిన ఇంద్రవర్మ రెండో దానిలో విజయాన్ని సాధించి వుంటాడని భావించబడుతూంది.

గాంగులు వేర్వేరు సమయాల్లో దంతపురం నుండి, కళింగ నగరం నుండి పాలించారు. ఇంద్రవర్మ జిర్జింగి శాసనాలు దంతపురం నుండి వెలువడగా తదుపరి శాసనాలు కళింగ నగరం నుండి వచ్చినట్టు చాటుతున్నాయి. తరవాత వచ్చిన కొందరు పాలకులు తమ రాజధానిని మార్చారో లేక దాన శాసనాలను జారీ చేసే నాటికి ఏదో ఒక నిర్దిష్ట ప్రదేశంలో ఉన్నారో స్పష్టంగా చెప్పలేం. రెండవ సూచనే నిజమైతే, ఆ దాన శాసనాలు వెలువరించబడిన స్థావరాలు, రాజధాని తరవాత ముఖ్యమైనవి అయి వుంటాయి. ఇంకా ఇవి ఆయా రాజులు యాత్రలకు వెళ్లినప్పుడు సందర్శించిన స్థలాలు అయి వుంటాయి. దంతపుర శ్రీకాకుళం జిల్లా లోని దంతవరపుకోట అనీ, కళింగ నగరం అదే జిల్లా లోని ముఖలింగం అనీ, మామూలుగా గుర్తించారు. ఈ పాలకులు ఆంధ్రప్రదేశ్‌లోని మూడు ఉత్తర జిల్లాలను పాలించారని చెప్పొచ్చు. ఒరిస్సాలోని గంజాం జిల్లా వరకు ఇవి విస్తరించాయి. మాఠరులు, వసిష్ఠుల మాదిరి తూర్పు గోదావరి జిల్లా లోని పిష్టపురం వరకు, తూర్పు గాంగులు తమ రాజ్యాన్ని అంతదూరం విస్తరింప చేయలేదు.

## 6. మాతృ, పితృభక్త, వాసిష్ఠ, తూర్పు గాంగుల రాజ్యం



గాంగ సింహాసనాన్ని ఇంద్రవర్మ తరవాత ఎవరధిష్ఠించారో తెలియదు. గాంగ శకం 64 (క్రీ.శ. 562) నాటి పొన్నుతూరు ఫలకాల్లో మహాసామంతవర్మ పేరు కనిపిస్తోంది (ఇఐ XXVIII: 216 పుట). అతడు దానశాసనాన్ని సౌమ్యవనం నుండి వెలువరించాడు. దీన్ని పాతపట్నం దగ్గర వున్న సోమరాజుపురంగా గుర్తించారు. అతని తరవాత హస్తివర్మ అనే అతడు వచ్చాడు. ఇతడు నరసింగపల్లి (ఇదే ఆధారం XXIII: 62) ఉర్లాం ఫలకాలను (ఇదే ఆధారం XVII. 330) జారీ చేశాడు. ఇవి గాంగ శకం 79, 80 లలో వచ్చాయి (క్రీ.శ.577-78) అతడు 'రణభీత' అన్న బిరుదుతో శాసనాలను జారీచేశాడు దీన్నే తన పేరులోనూ వాడుకున్నాడు (నరసింగపల్లి శాసనం 30 వ పాదం. ఉర్లాంశాసనం 26 పాదం).

హస్తివర్మ వారసుడు రెండవ ఇంద్రవర్మ. ఇతని అచ్యుతాపురం (ఇఐ III : 27 పుట), సంతబొమ్మలి ఫలకాలు (ఇదే ఆధారం XXV: 194 పుట) కూడా గాంగశకం 87 (క్రీ.శ.585) నాటివి కాగా, పర్లాకిమిడి ఫలకాలు (ఇఎ XVI : 131) గాంగ శకం 91 (క్రీ.శ.589)కు చెందినవి. గాంగశకం 128 నుంచీ మూడవ ఇంద్రవర్మ కనిపిస్తాడు. అతడు కళింగనగర నుండి శాసనాలను జారీ చేశాడు. ఈ పాలకులతో సమకాలీనంగా శ్వేతక, లేక శ్వేతక నుండి ఒక కుటుంబం పాలించినట్లు కనిపిస్తుంది. వీరి ప్రదేశాన్ని శ్రీకాకుళం జిల్లాలోని చీకటి లేదా శ్రీకూర్మం అయి వుంటుందని గుర్తించారు. వీరి దాన శాసనాల్లో గాంగ వంశ ప్రశస్తి చోటు చేసుకున్నందున ఉత్తరాగ్ర భాగం ఈ కుటుంబ అధీనంలో గాంగ శకం 100 నుండి (క్రీ.శ.598) వుందని భావించాలి.

మాఠరులు, పితృభక్తులు, వసిష్ఠులు లాంటి చిన్న వంశాల పాలన, ఆంధ్రతో సముద్రగుప్తుని సంబంధాలు (క్రీ.శ.350) క్రీ.శ.498 లో మూడు ఉత్తరాంధ్ర జిల్లాలతో కూడుకున్న కళింగ ప్రాంతంలో తూర్పు గాంగుల పాలనా స్థాపనల మధ్య ఉన్న అంతరాన్ని చాలా వరకు పూరించ గల్గుతుంది. చిన్న ప్రాంతంలోనే పాలన సాగించినా తూర్పు గాంగులు 600 ఏళ్లపాటు ఆ ప్రాంతానికి స్థిరత్వాన్నిచ్చారు. తదుపరి, తమ అధికారాన్ని ఒరిస్సా ప్రాంతానికి వ్యాపింపజేసి, అనంతవర్మ చోడగంగ కాలం నుండి కటక్ రాజధానిగా పాలించారు.

**పట్టిక : 6 మాఠరులు, పితృభక్తులు, వసిష్ఠులు, తూర్పు గాంగుల వంశావళి**

**మాఠరులు**

శంకరవర్మ (క్రీ.శ.350-365)
↓
శక్తివర్మ (క్రీ.శ. 365-378)
↓
ప్రభంజనవర్మ (క్రీ.శ.378-393)
↓
అనంతశక్తివర్మ (క్రీ.శ.393-421)

**పితృభక్తులు**

ఉమావర్మ (క్రీ.శ.421-461)
↓
నందప్రభంజనవర్మ (క్రీ.శ.461-485)
↓
అచండవర్మ (క్రీ.శ.485-491)

**వసిష్ఠులు**

గుణవర్మ (క్రీ.శ.461-476)
↓
ప్రభంజనవర్మ (క్రీ.శ.476-491)
↓
అనంతవర్మ (క్రీ.శ.491-506)

**గాంగులు**

ఇంద్రవర్మ (క్రీ.శ.537)
↓
మహాసామంతవర్మ (క్రీ.శ.562)
↓
హస్తివర్మ (క్రీ.శ.577-78)
↓
రెండో ఇంద్రవర్మ (క్రీ.శ.585; 589)

సమాంతర వంశమైన శ్వేతక గాంగులు చీకటి నుండి క్రీ.శ.598 నుంచీ పాలించారు.

**References**

Ganguly, D.K. (1975), *Historical Geography and Dynastic History of Orissa* (Kolkata).
Mukunda Rao, N. (1982), *Kalinga Under the Eastern Gangas (c.* AD *900–1200)* (Delhi).
——— (1982), *Three Grants from Ragolu* (Hyderabad).
Rajaguru, S.N. (1958), *Inscriptions of Orissa,* Vol. I, Part 2 (Bhubaneswar).
Ramarao, M. (1971), *Studies in the Early History of Andhradesa* (Chennai).
Tripathy, S. (1997), *Inscriptions of Orissa,* Vol. I (New Delhi).

* * *

అధ్యాయం - 8

# శాతవాహన అనంతర కాలంలో సమాజం, ఆర్థిక వ్యవస్థ

◆ కె.ఎస్. కామేశ్వర రావు ◆

శాతవాహనానంతర కాలంలో (క్రీ.శ.225–క్రీ.శ.624) మొదట బృహత్ఫలాయనులు, సాలంకాయనులు లాంటి చిన్న పాలకుల రాజ్యాలు వచ్చాయి. ఆ తర్వాత రెండు పెద్ద రాజ్యాలు వచ్చాయి. ఒకటి విష్ణుకుండినులది. వీళ్లు కృష్ణానది ఉత్తర ప్రాంతం మీద ఆధిపత్యం సాధించారు. రెండోది పల్లవులు. ఈనాటి ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంతం వీళ్ల ఆధిపత్యం కింద వుంది. ఇక తూర్పుగాంగులు కళింగ ప్రాంతాన్ని పాలించారు. చిన్న రాజుల పాలన వచ్చినప్పుడు వాళ్ల వనరుల ఆధారం పరిమితం అయి వుండేది. ఇండోరోమన్ వాణిజ్యం తగ్గుముఖం పట్టినందువల్ల నౌకా వాణిజ్యం దెబ్బతింది. ఫలితంగా పాలకులు వ్యవసాయాన్ని ప్రోత్సహించారు. తమ ఆదాయ వనరులని పెంచుకోవడానికి నౌకా వాణిజ్యాన్ని సాధించ ప్రయత్నించారు. తమ భూభాగాన్ని విస్తరించుకోవడం ద్వారా ఆదాయాన్ని, వనరుల్ని సంపాదించడానికి అవి దోహదపడ్డాయి.

ఈ దశనాటి సామాజిక, ఆర్థిక స్థితిగతుల్ని పునర్ నిర్మించుకోవడానికి మనం ఆనాటి సమాజపు సైద్ధాంతిక, భావాత్మక పారదర్శకత పరిశీలించడం విధాయకం. వీటిని బ్రాహ్మణ మత ధర్మశాస్త్రాలూ, బౌద్ధ జైనలాంటి వైదికేతర మత శాఖలు నిర్దేశించాయి. అలాగే శాసనాలూ నిర్దేశించాయి. సమాజం అనేది సర్వదా ఒక సంశ్లిష్ట సమస్యేనని, హిందూ సమాజం విషయంలో మరింత సంక్లిష్టం అనీ మల్లంపల్లి సోమశేఖరశర్మ అంటారు (1948:255). హిందూ సమాజం గురించి సవివరమైన, తేటతెల్లమైన చిత్రాన్ని రూపుదిద్దడం అంత తేలికైన పనికాదు. ఇది శతాబ్దాల తరబడి వృద్ధి చెందింది. అంతర్, బాహ్య వివాహాల విభజనలు ఎన్నో వున్నాయి. హిందూ సమాజాన్ని ఇది ఫలానా అని చిత్రించాలంటే రెండు పెద్ద వర్ణస్థాయిల్ని గుర్తించాలని సింధియాటాల్బొట్ (2001:50) అంటారు. ఇవి నాలుగు వర్ణాలు. అసంఖ్యాకంగా వున్న ఉపకులాలు లేక జాతులు, సామాజిక విభజనకు కచ్చితమైన వివరణగా నాలుగు వర్ణాలనే సిద్ధాంతం ఎన్నడైనా సరిపోయిందా? ఆయా ప్రత్యేక వర్ణాల్ని క్షత్రియ, వైశ్య, ఆ మాటకి వస్తే శూద్రులు అన్న విషయం వెయ్యేళ్లకి పైగా సందేహాస్పదంగా వుందని రోమిలా థాపర్ వెల్లడించారు (1974:103, 117, 120). ఈ ఉపఖండంలో కులాన్ని ఒక ఏకీకృత సామాజిక వ్యవస్థగా చూసే ధోరణి వుందనీ, ఈ సోపాన శ్రేణిని ఎలా నిర్వహించడం జరిగిందో తెలియాలంటే ప్రాంతీయంగా ఉన్న విభేదాల్ని పరిశీలించాలనీ కూడా ఆవిడ అంటారు. ఆదివాసుల నుంచి, వృత్తిపర బృందాల నుంచి, మతశాఖల నుంచి కులం ఆవిర్భావం చెందిందని, అనేక సంభావ్యతలని ఆవిడ ప్రతిపాదించారు. ఆ విధంగా కులం ఇంతకు పూర్వం భావించినట్టు అంత ఘనీభవించిన, పాతుకుపోయిన వ్యవస్థకాదు (థాపర్ 2002 : XXVII). మతశాఖలకీ భారత మతకులాలకీ సన్నిహిత సారూప్యతలు వుండేవని ఆవిడ అంటారు (ఇదే ఆధారం : XXIX).

భారతదేశంలో సామాజికం అని కనిపించేదంతా నిజానికి మతపరమైందేనని, మతపరమైందిగా కనిపించేది నిజానికి సాంఘికం అనీ లూయిస్ డుమాంటే అన్నారు. ఈ ముక్క ఆంధ్ర ప్రాంతానికీ వర్తిస్తుంది (1970:6). చాతుర్వర్ణంతోబాటు అనేక మిశ్రమ కులాలు ఉన్నాయి. ఆ సమకాలీన రాజకీయ ఆర్థిక పరిస్థితులు అనూచానంగా వస్తూవున్న వృత్తుల నుంచి మళ్లే ధోరణిని పెంపొందించాయి. ఆంధ్రదేశ తొలి చారిత్రక దశలోని సాంఘిక నిర్మాణాన్ని గురించి విశ్లేషించాక, నాగరక ఆర్య సాంఘిక నిర్మాణమూ, స్థానిక జాతులూ కలిసిన సంశ్లిష్ట నిర్మాణం వుండేదని శాస్త్రి అంటారు (పి.వి.బి.శాస్త్రి 1996:44). సాంస్కృతిక సమ్మేళన క్రమం వృద్ధి చెందుతూ వుంది. సామాజిక, వర్ణ నిర్మాణాలు గణించదగ్గ పట్టువిడుపులనీ, చలనాన్ని వెల్లడిచేశాయి (బిఎస్ఎల్ హనుమంతరావు 1995:46). మలి వేదకాలంలో చిన్నస్థాయి సమాజాల్లో వర్ణ విభాగాలు కుదించిపెట్టిన సారూప్యతలుగా వుండేవి. బ్రాహ్మణ సమాజం విస్తృతమయ్యే కొద్దీ నాలుగు వర్ణాల్లోని ప్రతిదాంట్లోనూ వైవిధ్యాలు పెరిగాయి. అదీగాక, ప్రతివర్ణంలోనూ అంతర్గతంగా సోపాన శ్రేణీ విభాగం అన్నది రాజకీయ, ఆర్థిక అధికారానికి అవకాశాలు సమంగా లేకపోవడం నుంచి ఎక్కువ అయింది. అంతస్తు, హోదా ప్రత్యేకతలు, అలాగే స్థిరీకరణ అనే వాటిని సంస్కృతీ సమ్మేళనక్రమం ఎలా సాగిందో అంచనా కట్టడానికి అర్థం చేసుకోవాల్సిన అవసరం వుంది. ఈ సమ్మేళనాన్ని ఆనాటి సమాజ అవసరాలకి,

ప్రమాణాలకి సరితూగేటట్టు నిరంతరం అనుసరించడం జరిగింది (జైస్వాల్ 1977:33 పుట, జైస్వాల్ 1979-80:29). ధర్మశాస్త్రాల్లో, పురాణాల్లో "వర్ణ సంకర", వర్ణాలు కలగాపులగంగా కంగాళీ అవడం గురించి చాటడం కనిపిస్తుంది. ఈ భావన పెరగడానికి కారణం ఉత్పత్తి చేసే వర్ణాలు నియమ నిబంధనల ఆంక్షల్ని అంగీకరించకపోవడం లేదా కలియుగ సాంఘిక సంక్షోభం అని చెప్పాలి (ఆర్.ఎస్.శర్మ 2001:19). యాదవ (IHR, Vol 5, No.31-63) విదేశీ దండయాత్రలు, సుమారైన పాలక విదేశీ సంపన్న వర్గం ఆవిర్భావం, కరువులు, కాటకాలు లాంటి త్రివిధోత్పాతాలు నగర జీవిత పతనంతోబాటు ఆర్థిక పతనం, నగదు, ఆర్థిక వ్యవస్థ క్షీణించడం చాతుర్వర్ణ పద్ధతిలో కల్లోలాలు (శూద్రులు ఉన్నతికి రావడం ద్వారా సూచితం), వైశ్యుల పతనం, పూర్వపు పాలక సంపన్న వర్గాల్లో సంక్షోభం, పురోహిత శిష్యాపర పతనం, పెచ్చరిల్లిన సామాజిక ఘర్షణలు, కొత్తగా రెక్కలు విప్పుకొంటూవున్న పాలకవర్గం చేసే దోపిడీ, వైదికేతర మతాల ప్రభావం, నైతిక పతనం సామాజిక సంక్షోభానికి, మిశ్రవర్ణాలు పెరగడానికీ హేతువులు. న్యాయశాస్త్ర గ్రంథాల్లో చెప్పినట్టు మిశ్రవర్ణాల సిద్ధాంతం అనే వింత ధోరణి సాంస్కృతిక సమ్మేళన ఫలితం అని సువీర జైస్వాల్ అంటారు. ఆ సమ్మేళన క్రమం వర్ణ నిర్మాణంలో ఆదివాసి పురోహితుడు బ్రాహ్మణుడయ్యేటట్టు దారి చూపింది. అతను తన తెగకు చెందిన స్త్రీని లేక శూద్రకుల స్త్రీని పెళ్లి చేసుకోవచ్చునీ అనుమతించింది (జైస్వాల్ 1979-80:29).

సామాజిక నిర్మాణం గురించి పైన చూపిన పరిశీలన, ఆంధ్రలో పరిస్థితిని చక్కగా బోధపరచుకోవడానికి ఉపయోగపడుతోంది. విష్ణుకుండినులు, పల్లవులు తాము బ్రాహ్మ, క్షాత్రహోదా కలవాళ్లమని చెప్పుకున్నారు. అనూచానంగా క్షత్రియుల విహితవృత్తి పాలన. దాన్ని బ్రాహ్మణులు అనుసరించారు. దీన్నిబట్టి వృత్తి మార్పువల్ల హోదాలో వచ్చే శాశ్వత పరిణామం తెలుస్తుంది. బ్రాహ్మ, క్షాత్రులు బ్రాహ్మణులకీ, క్షత్రియులకీ జరిగిన మిశ్రవివాహాల ఫలితం అని సర్కార్ (1939) అభిప్రాయపడతారు. పాలకులు క్షత్రియ హోదాకే మొగ్గు చూపారు. ఇటీవలి కాలంలో ఎస్.శంకరనారాయణ (1977 : 25) మరో వాదం ప్రవేశపెట్టారు. "విష్ణుకుండిన శాఖ" పూర్వుడు పురుసంతతివాడు, అంచేత బ్రాహ్మ-క్షాత్రులు. విష్ణుకుండినులు బ్రాహ్మక్షాత్ర ఆవిర్భావాన్ని ప్రకటించుకున్న తొలి పాలకులు (1977:24-6). పల్లవులు భరద్వాజ గోత్రాన్ని అనుసరించడంతో బ్రాహ్మ-క్షాత్రకులం మొదలైందనీ వాదించడం వుంది. పల్లవులు తాము బ్రహ్మ సంభవులమని, బ్రాహ్మణ యోధుడు అశ్వత్థామ సంతతి అనీ చెప్పుకున్నారు. కొంతమంది పల్లవ పాలకులు తమ పేర్ల చివర క్షత్రియ బిరుదు అయిన 'వర్మ' చేర్చుకున్నారు. రెండో నరసింహవర్మ, నందివర్మ తమను "క్షాత్ర చూడామణి" అనీ, "క్షత్రియ మల్ల" అని పిలుచుకునే దాకా వెళ్లారు (కనక్కాడ పత్రాలు ఎస్II, వాల్యూం 2, భాగం -3, నెం.73. ఇఐ XIX: 1:6).

పల్లవ దంతివర్మ బ్రాహ్మ, క్షాత్ర స్థాయిని చాటుకున్నాడు (ఎస్II XII 48, ఎఆర్ఇ 88, 1910 లో, 529, 1905 లో). పల్లవులు అసలు క్షత్రియులేననీ తర్వాత బ్రాహ్మణ స్థాయికి ఎదిగారనీ పిళ్లై అంటారు. జైస్వాల్ దీనికి అభ్యంతరం చెపుతారు (1977:31). ఇది శిలాశాసనాల సాక్ష్యానికి విరుద్ధంగా వుందని అంటారు. వాటిలో బ్రాహ్మణ వర్ణం నుంచి క్షత్రియ వర్ణానికి మారడం అనేది బ్రాహ్మణ ప్రమాణాలకి విరుద్ధం అని వుంది (ఇదే ఆధారం 31). తెగతో సంబంధాలు పెట్టుకోవడానికి తమ పుట్టుక గురించి ఇలా స్తుతించుకునే పుక్కిటి గాథల్ని కల్పించడం ఒక ఎత్తు. బ్రాహ్మ-క్షాత్ర భావన బహురీతుల్లో ఆవిర్భవించిందని జైస్వాల్ అంటారు. మనం దాన్ని అంగీకరించవచ్చు. తెగలోని అంతర్గత చలనశీలతవల్ల ప్రాంతీయ పాలకులైన తెగ పురోహితులకు ఇది సూచన కావచ్చు. తెగ అంశంతో సంబంధం పెట్టుకోవడం ద్వారా తెగల ప్రాంతం మీద అధికార స్థాపనలో విజయం సాధించిన ఓ బ్రాహ్మణ సాహసికుణ్ణి ఇది సర్దుబాటు చేసి వుండచ్చు. పాలక ముఖ్యునికి హోదాని. ప్రామాణికతను కట్టబెట్టడానికి ఇది కల్పన కావచ్చు. పాక్షికంగా బ్రాహ్మణీకృతం అయిన ప్రాంతంలో లేదా శివారులో తెగ ప్రాంతం వున్నచోట రాజ్యం ఏర్పడేక్రమంలో వాళ్ల ప్రాముఖ్యాన్ని నమోదు చేసే సాంప్రదాయిక కథకమూ అయి వుండచ్చు (ఇదే ఆధారం : 32). ఇది వర్ణవ్యవస్థలో బిఎస్ఎస్ యాదవ్ ప్రతిపాదిస్తున్నట్లు (1973:30) రెండు వర్ణాల మధ్య సాన్నిహిత్యాన్ని స్థాపించవచ్చు. ఇది ఒక పరివర్తనాంశమూ కావచ్చు. అక్కడ పుట్టుకని బట్టిగాక హోదాకి పెద్దపీట వుంటుంది. జైస్వాల్ దీన్ని ఒక ఫ్యూడల్ విలువగా పరిగణిస్తారు. ఏమంటే నేలమీద ఆధిపత్యాన్ని, రాజకీయ అధికారాన్నీ అందించే క్షత్రియ హోదాకే మొగ్గు వుంటుంది (జైస్వాల్ 1977: 32).

భారతీయ సామాజిక సన్నివేశంలో వర్ణం అనే మాట అర్థం గురించీ, అనువర్తన గురించీ దేశీయ, విదేశీయ విద్వాంసుల్లో వాడి, వేడి చర్చలు దీర్ఘంగా జరుగుతూ ఉన్నాయి. వర్ణం అనేది కులంకాదని, వర్ణమూకాదని, ఒక సామాజిక 'క్రమం' లేదా 'అంతస్తు' అని ట్రాట్‌మాన్ (1964:196-201), వెబర్ (1968) అంటారు. వర్ణ, కులం, వర్గం అనే వాటిని సమానార్థకంగా వాడుతున్నారు. కాబట్టి బ్రాహ్మణ నమూనా సాంఘిక సూత్రీకరణ, సోపాన శ్రేణి సామాజిక వ్యవస్థ మీద అంతస్తూ, హోదామీద, భారత సామాజిక ఆర్థిక నిర్మాణంలో విభిన్న కులాల, వర్ణాల పాత్రమీదా ఆధారపడిందని ఒక ఏకాభిప్రాయం ఏర్పడింది. అందుబాటులో వున్నా దాఖలాలను సవిమర్శకంగా పరిశీలిస్తే అలాంటి సాంస్కృతిక సమ్మేళనం నిరంతరాయంగా సాగే క్రమం

అని తెలుస్తుంది. ఫలితంగా, మౌలికమైన ఆర్యవర్ణ ఆకృతికి ఆంధ్రలోని ఆర్యేతర సామాజిక వ్యవస్థలో వున్న విభిన్న వృత్తుల నెన్నింటినో సర్దుబాటు చెయ్యవలసి వచ్చింది. ఈ క్రమం నిరంతరంగా సాగేది. అందుచేత కాలక్రమేణా వర్ణంతోబాటుగా జాతికూడా సామాజిక నిర్మాణంలో కీలకపాత్ర పోషించడం మొదలైంది. ఈ క్రమంలో వర్ణాలైతే నాలుగే ఉన్నాయి. కాని అనేక కులాలు, ఉపకులాలు పుట్టుకొచ్చాయి. ఇవి జాతి, వృత్తి, పుట్టుకలని బట్టి వచ్చాయి. ధర్మశాస్త్రాల్లో చెప్పినట్టు "కలియుగంలో వర్ణసంకరం" అనేది కొత్తగా పుట్టుకొస్తూవున్న ఉపకులాలనీ, వృత్తులనీ గురించి వివరించడమేగాక, వాటికీ సామాజిక ఆమోదాన్ని ప్రసాదించడం. సమాజం సాఫీగా సాగడానికి అది అనుకూలించింది. సాంస్కృతిక సమ్మేళన క్రమ ఫలితానికి మరో వివరణ మార్క్సిస్టు దృక్కోణంలో ఆ దశనాటి సామాజిక సంక్షోభం అనేది. దీనివల్ల, విభిన్న బృందాలకి ఓ ఫలానా స్థానాన్ని, వృత్తి నిర్వహణ పాత్రనీ అందించడంతో ఉత్పత్తి సంబంధాలు, సరకుల పంపిణీ, సామాజిక సంపద ప్రభావితం అయ్యాయి. ఈ పద్ధతివల్ల సమాజంలో సామాజిక ఉద్రిక్తతలు చాపకింద నీరులా పాకేందుకు వీలు కలుగుతుంది. ఇవి అంతరాల సంబంధాల నుంచి తలెత్తుతాయి. ఏమంటే ప్రతి బృందం సోపానశ్రేణి నిర్మాణంలో ఓ మర్యాదైన చోటుకోసం పాకులాడుతూనే వుంటాయి కాబట్టి. వర్ణం అనేది స్పర్థలులేని అంటే పోటీలు లేని, అంతస్తుల వ్యవస్థ. వనరుల్ని పంచుకోవడం విషయంలో తగినంత జనాభా ఒత్తిడి వున్నట్టు ఆధారాలు కనిపించక పోవడంవల్ల అలా భావించాలి. అంచేత, బహిరంగంగానే ముసుగులో తన్నులాట కాకుండా సై అంటే సై అనేటంతగా సామాజిక ఉద్రిక్తతలు తీవ్రతరం అయి వుండవు. లభ్యమై వున్న ఆధారాల్ని బట్టి చూస్తే కనిపించేది పరివర్తనలో వున్న సమాజం. ఇందులో సామాజిక పరిధిలోకి నూతన సాంఘిక బృందాల్ని, విదేశీయుల్ని ఆమోదించారు. అదీగాక బ్రాహ్మణ మత సిద్ధాంతానికో, వైదికేతర సిద్ధాంతాలకో కట్టుబడి వుండడం వల్ల అటు సాంఘిక బంధాలుగాని, ఇటు సాంస్కృతిక సంబంధాలుగాని పటుతరం అయినట్టులేదు. అంచేత ఈ కాలంనాటి ధర్మశాస్త్రాలు, సాంస్కృతిక సమ్మేళన ఫలితంగా వస్తూవున్న మార్పుల్ని ఆమోదిస్తూ, విభిన్న సామాజిక సాంస్కృతిక భాగాల్ని ఐక్యం చెయ్యడానికి వేగిరపడ్డాయి. ఒకడు బ్రాహ్మణుడు అని చెప్పడానికి జన్మ ఆధారంకాదు, విహితకర్మను నిర్వహించడం (గుణకర్మ) అన్న భావనను భగవద్గీత నొక్కి చెపుతుంది. ఆనాటి సామాజిక, ఆర్థిక నిర్మాణంలో బహుముఖ పర్యవసానాలతో వుండే మార్పులు సంభవిస్తూ వున్నాయి. అలాంటి దీర్ఘ పరివర్తన క్రమం సాగుతూ వుందని చెప్పడానికి మత్స్య, వాయు, విష్ణుపురాణాలు సాక్ష్యం.

సామాజిక పరివర్తన దీర్ఘక్రమ నేపథ్యంలో సమాజ నిర్మాణాన్ని బోధపరచుకోవాలి. సంప్రదాయ పండితులు ధర్మశాస్త్రాల మీదనే ఆధారపడతారు. అందువల్లనే చాతుర్వర్ణ పద్ధతి సమాజంలో వుందంటారు. అయితే, ఇవాళ దృష్టివేరుగా ఉంది. ఆర్యేతర దక్షిణ, తూర్పు ప్రాంతంలో రెండు వర్ణాలే వుండేవి. బ్రాహ్మణ, శూద్ర. క్షత్రియులు, వైశ్యులు అనే వర్ణాలున్నట్టు సాక్ష్యం కనిపించడంలేదు (జైస్వాల్ 1977:34).

బ్రాహ్మణులు సమాజంలో ఉన్నత స్థానాలు పొందినట్టు సామాన్యంగా భావిస్తూ ఉన్నారు. శాతవాహనానంతర కాలంలో బ్రాహ్మణుల స్థితిగతుల్లో క్రమంగా మెరుగుదల కనిపించింది (హనుమంతరావు 1995 :13). ఇక్ష్వాకుల స్వల్పకాల పాలనలో కూడా ఈ వర్ణానికి అనుకూలంగానే పరిస్థితి మారుతున్న ధోరణి కనిపించింది. శాతవాహనానంతర దశ పాలన బ్రాహ్మణ వర్ణ స్థితిగతుల్ని మెరుగుపరచడానికి త్రిముఖ వ్యూహాన్ని అనుసరించింది - పాలకులే వైదిక యజ్ఞయాగాదికాలు నిర్వహించడం, దేవాలయాలు నిర్మించడం, బ్రాహ్మణుల్ని ప్రభుత్వ యంత్రాంగంలో నిమగ్నం చెయ్యడం. ఎహువల చాంతమూల అశ్వమేధ, వాజపేయ, అగ్నిష్టోమ, బహుళసువర్ణ యాగాలు చేశాడు (ఇఐ XX నాగార్జున కొండ శాసనం బి2, సి3). నాగార్జునకొండలో అశ్వమేధ వేదిక ఆవిష్కృతమైంది. ఇక్ష్వాకులతో వైవాహిక సంబంధాలు వెల్లడయ్యాయి. శతసహస్ర హలదానం (లక్ష నాగళ్లు), గోహిరణ్యకోటి (లక్షల గోవులు, బంగారు నాణాలు) దానం జరిగాయి. పుష్పభద్ర (ఇఐ XXXIV:197-204), అష్టభుజ (ఇఐ XXXIII:147-49), సర్వదేవ (ఇఐ XXX :4-7), నోడగిరీశ్వర (ఇఐ XXVI: 123-25 పుట), హలంపురసాల (ఇఐ XXXII:182-85), భూతగృహ (ఇఐ XXXII:82 పుట), జీవస్వామి (ఇఐ XXXIV:17-22) లాంటి దేవాలయాలు, అలాగే హారీతిదేవత, యక్షకుబేర దేవాలయలు ప్రస్తావితం అయ్యాయి. వీటివల్ల బ్రాహ్మణుల ఆర్థికస్థితి మెరుగుపడింది. వైదిక పురోహితులతోబాటుగా దేవలకులనే ఒకొత్త పురోహితవర్గం ఆవిర్భవించింది. వీళ్లూ వైదిక యాగాల్ని జరిపించేవాళ్లు. ఆ రకంగా భక్తి కేంద్రీకృత దేవాలయాల నిర్మాణంవల్ల శ్రోత్రియ బ్రాహ్మణ్యానికే విహితమైన విధుల నుంచి పక్కకి మళ్లడం కనిపిస్తుంది. ఎహువల చాతముల భూదాన ఆచారాన్ని కొనసాగించాడు. ఓ దేవాలయానికి ప్రదోకేటం అనే గ్రామాన్ని దానం చేశాడు (సర్కార్ 1986). బోధిశ్రీ మేనమామలైన భద్ర, బోధిశర్మలని కోశాధిపతులుగా నియమించారు (ఇఐ XXX:19-20). భారద్వాజ గోత్రీకుడైన శివసేన ఆభీరుల కింద మహాగ్రామిక, మహాతలవర, మహాదండనాయక పదవులు నిర్వహించాడు (ఎమ్.రామారావు 1967). అలాగే, భారద్వాజ గోత్రీకుడైన బ్రాహ్మణ తిశ్యవాయ అమాత్య, అజ్ఞాపతి పదవులు నిర్వహించినట్టు దాఖలాలు వున్నాయి (హనుమంతరావు 1995:16). ధర్మశర్మ అనే అతను యుద్ధంలో హతుడయ్యాడు (ఎమ్.రామారావు

1967:29). ఇతనూ, ఆర్యభూతి అనే అతనూ మహాతలవర, మహాదండనాయక హోదా పొందినట్టు వుంది. శాసనాల్లో ప్రస్తావించినట్టు వాళ్లపేర్లని బట్టీ, గోత్రాలనిబట్టీ వాళ్లు బ్రాహ్మణులేనని భావిస్తున్నారు.

లేఖకుడైన భట్టిశర్మ కొలివెల గ్రామాన్ని దానం పొందినట్టూ, రాజుకి వ్యక్తిగత సలహాదారుగా వున్నట్టూ హీరహడిగల్లి శాసనం తెలియచేస్తోంది. అంతేకాదు, ఆత్రేయ, వత్స, కౌశిక, పారాశర్య, గౌతమి లాంటి వివిధ గోత్రాల బ్రాహ్మణులు అనేక మంది దానగ్రహీతలని మంగదూరు శాసనం తెలియచేస్తోంది (ఐఎ V:154-57). బ్రాహ్మణ పండితులకు అందిన దానాల గురించి పల్లవులకాలంనాటి అనేక శాసనాలు తెలియజేస్తాయి. యువరాజు శివస్కందవర్మ మయిదవోలు దానం (ఇఐ VI:1-10), కుమారవిష్ణు చందలూరు దానశాసనం (ఇఐ VIII:233-36), విజయస్కందవర్మ ఒంగోడు శాసనాలు (ఇఐ XV:49-52), నెదుంగరయ యువమహారాజైన విష్ణుగోపుని (భారతి, వాల్యూమ్ XVIII : 699 - 713), శివవర్మ ఒంగోడు శాసనం (ఇఐ XV: 252 : 55); సింహవర్మ పికిర దానశాసనం (ఇఐ VIII:159-163), సింహవర్మ మంగాదూర్ శాసనాలు (ఐఎ V:154-57), సింహవర్మ విలవట్టిశాసనం (ఇఐ XXIV: 296-303), విష్ణుగోపుని చూర శాసనాలు (ఇఐ XXIV: 137-43). వీటిలో మయిదవోలు, ఒంగోడు విలవట్టి, చూరదానాలు బ్రాహ్మదేయాలు. 432 "పట్టికలు" కొలమానం వున్న భూదానం గురించి చందలూరు పత్రంలో వుంది. చందలూరులో రాచరికం వారి సొంత భూముల నుంచి వీటిని తీసియిచ్చారు. శివారులతో, పన్నులతో కూడిన బ్రాహ్మదేయం గురించి విలవట్టి శాసనం తెలియచేస్తోంది. చూర దానపత్రంలో 100 నివర్తనాల గురించి, ఇంటి స్థలం గురించి, తోట గురించీ వుంది.

జయవర్మ (ఇఐ VI:84-89) వంటూర గ్రామాన్ని బ్రాహ్మదేయంగా యిచ్చాడు. దాన్ని ఎనమండుగురు బ్రాహ్మణులకు ఎనిమిది భాగాలు చేసి యిచ్చాడు. గౌతమీగోత్రీకుడైన సవగూటయ లేక సర్వగుప్తార్య; తనవ్యగోత్ర సవిగజ, కౌండిన్యగోత్ర భావనజ్జ, భరద్వాజ గోత్ర రుద్రవేరిహుజ లేదా రుద్రవిష్ణయ, ఖాంసనయన గోత్ర ఈశరదజ్జ, అనుపమాన్యగోత్ర రుద్రఘోషజ, కౌశిక గోత్ర కందరుజ లేక స్కందరుద్రమ, గోగినజ అనేవాళ్లు దానగ్రహీతలు. ఈ గోత్రాల్లో కౌండిన్య, గౌతమీ, భరద్వాజ కౌశిక అనే గోత్రాలు అసలుసిసలు బ్రాహ్మణ గోత్రాలుగా కనిపిస్తున్నాయి. తనవ్య, ఖాంసనయన, అనుపమస్య అనేవి సందేహాస్పదం. ఆనందగోత్ర రాజులూ, బ్రాహ్మణులకు భూదానాలు చేశారు. అనేకమంది బ్రాహ్మణులకు కంగూర గ్రామదానం చేసినట్టు దామోదరవర్మ మట్టెపాడు శాసనాలు (ఇఐ XVIII:327-30) తెలియచేస్తున్నాయి. అత్తివర్మ గోరంట్ల శాసనాలు కృష్ణానదీతీరంలోని అంటుకుర్ర గ్రామాన్ని కొట్టిశర్మకు దానం చేసినట్టు తెలియచేస్తున్నాయి. అతను "త్రివేది", కశ్యపగోత్రీకుడు, ఆపస్తంబ సూత్రుడు (ఐఎ IX :102-103). సాలంకాయనుల శాసనాలు బ్రాహ్మదేయ అగ్రహారాల దానం గురించి ప్రస్తావిస్తున్నాయి. విజయదేవవర్మ ఎల్లూరు శాసనాలు (ఇఐ IV), నందివర్మ కనుకొల్లు శాసనాలు (జెఎహెచ్ఆర్ఎస్ V:175-77), హస్తివర్మ పెనుగొండ శాసనాలు (ఇఐ XXXV:145-50) అచండవర్మ ధరణికటూర శాసనాలు (ఇఐ XXXVI), స్కందవర్మ కనుకొల్లు సంస్కృత శాసనాలు, నందవర్మ కంతేరు శాసనాలు (జెఎహెచ్ఆర్ఎస్ V:175-77), హస్తివర్మ పెనుగొండ శాసనాలు (ఇఐ XXXV:145-50), అచండవర్మ ధరికతూర శాసనాలు (ఇఐ XXXVI) స్కందవర్మ కనుకొట్టు సంస్కృత శాసనాలు, నందవర్మ కంతేరు శాసనాలు (జెఎహెచ్ఆర్ఎస్ V) విజయస్కందవర్మ కంతేరు శాసనాలు (ఇఐ XXV:42 పుట), విష్ణుకుండిన మాధవవర్మ పొలమూరు శాసనాలు (ఎస్.శంకర నారాయణన్ 1977; అనుబంధం, జెఎహెచ్ఆర్ఎస్ VI:17-24), పులింబూరు దానం గురించి ప్రస్తావిస్తాయి. నాలుగు నివర్తనల భూమిని మయిందవాటికలో దానం చేసినట్టు తెలుపుతాయి (గుద్దవాడి విషయ). ఇది గౌతమీపుత్రశివశర్మకు చేసిన బ్రహ్మదేయం.

మందిరసగోత్రీకుడైన నాగశర్మకు అగ్రహారంగా పెరువాటక గ్రామం గురించి (ఇఐ XII : 133) ఇంద్రవర్మ రామతీర్థం శాసనాలు ప్రస్తావిస్తాయి. విక్రమేంద్రభట్టారక దానపత్రం తుండి ప్రస్తావన చేస్తుంది. ఇది కౌండిన్యస గోత్రంవాడైన శివశర్మకు అగ్రహారంగా చేసినటువంటిది (ఎపిజిఎఎస్ నెం.8). ఆ విధంగా విష్ణుకుండిన శిలాశాసనాల్లో రెండు అగ్రహారాల ప్రస్తావన వుంది - పెరువాటక, తుండి. ఇవి బ్రాహ్మదేయాలు క్రీ.శ. నాల్గో శతాబ్దం నుంచి బ్రాహ్మణులకు అగ్రహారాలని దానం చెయ్యడం కనిపిస్తుంది. గ్రామాల్ని అగ్రహారాలుగా దానం చేసిన వైనం మొట్టమొదటిసారిగా ప్రాకృత శాసనాల్లో కనిపిస్తుంది. ఇవి పైన చెప్పుకున్న కనుకొల్లు, ధరణికటూర శాసనాలు. ఇవి సాలంకాయన మొదటి నందివర్మ, అతని కొడుకు అచండవర్మ జారీచేసినవి. క్రీ.శ. నాల్గో శతాబ్దం ఆఖరిపాదంలో జరిగిన దానాలు.

దేవాలయ నిర్మాణ కార్యకలాపాలు గణనీయంగా కుంటుపడ్డాయి. క్రీ.శ. 300 తర్వాత దేవాలయ దానాలు వేళ్లమీద లెక్క పెట్టినట్టు ఉన్నాయి. ఈ ధోరణికి బహుశా పాలక వంశీయుల అత్యుత్సాహభరిత వైదిక కర్మకాండలు కారణం కావచ్చు, స్మృతికర్తలైన మనువు, బృహన్నారద దేవదీయం పూజారుల్ని చిన్నచూపు చూడ్డం కారణం కావచ్చు. బ్రహ్మదేయాలు, అగ్రహారాలు అధ్యయన కేంద్రాలుగా ఆవిర్భవించడం గమనించదగ్గ అంశం. అక్కడ పండితులు వైదిక విద్యను బోధించేవారు (జెఎహెచ్ఆర్ఎస్

VI:17; ఐఎ X:244; ఐఎ XIII:107-38). తొలిపల్లవుల కాలంనాటికే వందలాది బ్రాహ్మణ కుటుంబాలు కోస్తా తీరప్రాంతంలో స్థిరపడ్డాయని శాస్త్రి అంటారు. కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఉత్తరాది నుంచి వచ్చి రైతు సమాజాల్లోకి వలసపోయారని, వాళ్లకి పురోహితులుగా, బోధకులుగా వున్నారనీ, వాళ్ళలో వర్ణభావాన్ని విస్తరింపచేశారనీ జైస్వాల్ అంటున్నారు. ఇది పల్లవ పూర్వకాలంలో జరిగింది. అయినప్పటికీ, అగ్రహార గ్రామాలు రాజుల, వాళ్ల సామంతుల కటాక్షంతో పల్లవుల కాలంలోనే వచ్చాయనీ ఆమె అంటారు (1977:35). అదే దశలో బ్రాహ్మణుల్ని కర్ణాటకకీ (లిసేరియా 1974:29), తమిళనాడుకీ కూడా పిలిచారు (కెన్నడీ 1976:3). వ్యవసాయ స్థిరవాసాలు విస్తృతమవడంలోనూ, వెనకబడ్డ వర్గాలలో సాంస్కృతిక సమ్మేళనం జరగడంలోనూ బ్రాహ్మణుల పాత్ర గురించి కోశంబి (1956), ఆర్.ఎస్.శర్మ (2001) ఉద్ఘాటిస్తారు. బ్రాహ్మణ దానగ్రహీతలందరూ ఉత్తరాదివారేనని చెప్పలేం అంటారు శాస్త్రి. ఏమంటే కటిశర్మ, గోలశర్మ, కోదండశర్మ, నఖరశర్మ లాంటి పేర్లు ఆ ప్రాంతానికి స్థానికమైనవనీ, స్థానిక దేవతలని ఆరాధించేవాళ్లనీ తెలియచేస్తాయి. తూర్పు దక్షిణాదికి బ్రాహ్మణుల రాక పౌరాణిక ధర్మప్రచారం కోసం జరిగిందని శాస్త్రి అంటారు. అయితే, వెనకబడ్డ ప్రాంతాల్లో వ్యవసాయ పనిపాట్లని విస్తరింప చెయ్యడానికి బ్రాహ్మణుల్ని తీసుకువచ్చారని డి.డి.కోశాంబి, ఆర్.ఎస్.శర్మ అభిప్రాయపడతారు. బహుశా వాళ్లు యీ ఉభయకార్యాలనీ నిర్వహించి వుండచ్చు. పరిణామానికి ప్రతినిధులుగా పాత్ర పోషించి వుంటారు. బ్రాహ్మణులు పరిణామాలకి నిమిత్తంగా వున్నారని చెప్పడానికి యీ దిగువ ఆధారాలు వున్నాయి. అగ్రహారాలు, బ్రాహ్మదేయాలు గొప్ప సామాజిక ఆర్థిక ప్రభావం చూపించాయి. సాంస్కృతిక సమ్మేళనాన్ని త్వరితం చెయ్యడంలో ఆ ప్రభావం కనిపించింది. అగ్రహారాలు వ్యవసాయ విస్తృతికి కేంద్రబిందువులయ్యాయి. అవి సమీపంలో వున్న అటవీ, పర్వత ప్రాంతాలకి, నాగరిక జీవిత కేంద్రాలకి సన్నిహిత సంబంధాలని కలిగించాయి. క్రమేణ సమాజంలోని భిన్న అంతరాలల్లోకి వాళ్లని ఇముడ్చుకోవడం జరిగింది. వాళ్లకి వాళ్ల తెగవ్యవస్థలో వున్న హోదానుబట్టి ఇది సాగింది. కొండముది శాసనంలో కనిపించే గోగినజ, (ఇఐ VI:86), మయిదవోలు శాసనంలో కనిపించే గండమడిజ (ఇఐ VI:84-89). పికీర శాసనంలో కనిపించే విలారశర్మ (ఇఐ VIII:159) లాంటి పేర్లూ తెగలుకి చెందినవి; సంస్కృతేతరమైనవీ. ఇక గోగినజ గోత్రం ప్రస్తావనకే రాకపోవడం ఈ అభిప్రాయానికి బలం అందిస్తుంది. అంతేకాదు, శిలాశాసనాలు కాశ్యపగోత్ర బ్రాహ్మణుల గురించి తెలియచేస్తాయి (విజయస్కందవర్మ ఒంగోడు శాసనాలు ఇఐ XV:249-52); విష్ణుగోపచూర శాసనం (ఇఐ XXIV:137-43); అత్తివర్మ గోరంట్ల శాసనం (ఐఎ IX:102-103); ఉమావర్మ టెక్కలి దానశాసనం (జెఎహెచ్ఆర్ఎస్ VI 53-54). హీనజన్మ వాళ్లకి పునరావాసం కల్పించడానికి కాశ్యపగోత్రాన్ని ఉపయోగించారని బౌధాయన అంటారు. (బౌధాయన సూత్రాలు, ప్రాణ్వర ప్రశ్న 54, బిఎస్ఎల్. హనుమంతరావు ఉల్లేఖన : 1995:36). అంతేకాదు, పృధ్వీ మహారాజు రామకాశ్యప గోత్రీకుడని చెప్పుకున్నాడు (ఇఐ XIII: 88-89). రేనాడ్ చోళులు తాము కాశ్యపగోత్రీకులమని చెప్పుకున్నారు (ఎఆర్ఇ 352, 1905, 466, 1906). శర్మ, ఆర్యలాంటి నామాంత చిహ్నాలు బ్రాహ్మణులలో శాఖలు కూడా వున్నట్టు తెలియచేస్తాయి. ఆ రకంగా మనకి బ్రాహ్మణులుగా మారిన తెగలవాళ్లు, ఉత్తరాది నుంచి దక్షిణాపథానికి వలస వచ్చిన బ్రాహ్మణులతోబాటుగా కనిపిస్తారు.

సమాజంలో అత్యంత అధిక సంఖ్యాకులు శూద్రులు. రకరకాల వృత్తుల్లో కుదురుకున్న శూద్రుల గురించి హీరహడగల్లి (ఇఐ 1:2-10). విలవట్టి (ఇఐ XXIV:296-303) శాసనాలు ప్రస్తావిస్తాయి. పనివాళ్లు చెయ్యి తిరిగిన నిపుణులుగా విభజితమవడం సామాజిక అవసరాలు ద్విగుణీకృతమయ్యాయని, సమాజానికి నిపుణులైన పనివాళ్లు అవసరమయ్యారని తెలియచేస్తుంది. సాలంకాయన నందివర్మ శాసనాలు "రథకర విధానం" గురించి చెపుతుంది. రథకరులు మిశ్రకులంవాళ్లు, వైశ్య పురుషునికీ, శూద్ర స్త్రీకి పుట్టినవాళ్లు. బౌద్ధాయనుడు వాళ్లకి ఉపనయన సంస్కారం వుంటుందన్నాడు. కాని ఆపస్తంబులు దాన్ని ఖండించారు. ఇవాళ కూడా రథకరులు విశ్వకర్మ సంతతి వాళ్లమని, విశ్వబ్రాహ్మణులమని ప్రకటించుకుంటారు. కృష్ణ యజుర్వేదం అధ్యయనం చేస్తారు, ఆపస్తంబ గృహ్యసూత్రాలని అనుసరిస్తారు. కంసాలి, కమ్మర, కంచర, కాశివడ్రంగి పంచాణం వాళ్లూ, రథకులు ఒకటేనని అంటారు (ఇఐ XXXI: 3-4). సాలంకాయన స్కందవర్మ కనుకొల్లు శాసనాల్లో రథకరులకు (జెహెఆర్ఎస్ XVII) చేసిన మరో దానం గురించి వుంది. రథకరులు జన్మతః బ్రాహ్మణేతరులైనా యజ్ఞోపవీతధారణ చెయ్యడం, విశ్వకర్మ సంతతి వాళ్లమని ప్రకటించుకోవడం చూస్తే సామాజిక పరివర్తన దశలో అలాంటి వాళ్లు ఇంకా చాలామంది వుండి వుంటారని అనిపిస్తుంది. దీనికి తోడు ఈ దశలోనే బ్రాహ్మణవర్ణం మూడు పెద్దశాఖలుగా విభజితమైంది. వేద పండితులు, దేవాలయ అర్చకులు, ప్రభుత్వ కొలువులో సేవకులు. కులం, వృత్తి బిర్రబిగిసి కూర్చోలేదని దీన్నిబట్టి తెలుస్తుంది. కులచ్యుతులైన వాళ్ల గురించి శాసనాధారాలు అలభ్యం కావడంతో వాళ్లకి సమాజ శ్రేణిలో కీలకపాత్రలేదని తోస్తుంది. అంతేకాదు, శాతవాహనుల కాలంలో మాదరి ఈ బహువృత్తుల గురించి శాసనాలు ఏమీ చెప్పవు. బహుశా అనాగరీకరణ కారణం కావచ్చు. ఈ దశలో అస్పృశ్య కులాలకి సమాజంలో వున్న స్థానం ఏమిటో కచ్చితంగా చెప్పలేం. మొత్తం మీద ఒక విషయం చెప్పవచ్చు. అది సమాజం పట్టువిడుపులతో చలనశీలంగా వుంది.

మనం పరిశీలిస్తూ వున్న ఈ దశలో ఆర్థిక వ్యవస్థ శాతవాహనుల కాలంలో మాదిరీ వ్యవసాయం మీద, చేతివృత్తులమీద,
వాణిజ్యంమీద ఆధారపడింది. ఈ దశలో దారుణమైన ఆర్థిక సంక్షోభం తలెత్తి ఉండాలి. ఇందుకు కారణం రోమ్‌తో నౌకా
వ్యాపారం పతనం కావడం (హనుమంతరావు 1995 : 45). ఈ పతనం క్రీ.శ. మూడో శతాబ్దంనాటికే వచ్చింది (యాజ్దాని
1960). ఫ్యూడలిజం పక్షంలో వాదించేవాళ్లు ఈ దశలో నగర పతనం కూడా జరిగిందంటారు (ఆర్.ఎస్.శర్మ 1987).
భారతదేశంలో ఫ్యూడలిజం తొలిదశ నగరపతనంతోబాటు వుందని, నాణేలు వాడకం తక్కువైందనీ, దూరప్రాంతాల వాణిజ్యం
క్షీణించిందని శర్మ అంటారు (2001:12). శాతవాహనుల పతనంతో వింధ్య దక్షిణాదిన నూతన ఆవాసాలు క్షీణించాయని,
పురావస్తుశాస్త్ర తవ్వకాలలో అనేక నగరాలని, పెద్దగ్రామాల్ని వదిలిపెట్టినట్టు బయటపడింది అని ధవలీకర్ అంటారు
(1999:1-18). శాతవాహనాంతర కాలంలో వాతావరణంలో మార్పులు వచ్చాయి, అది ఆర్థిక వ్యవస్థను దెబ్బకొట్టింది. ఆ
రకంగా క్రీ.శ. నాలుగు నుంచి పదో శతాబ్దందాకా ప్రతి మానవ కార్యకలాపంలోనూ పతనం గోచరమైంది. దాని పర్యవసానంగా
నగరీకరణ జరిగింది. నగరాలు పోయాయి. ఈ విషయాన్ని ఆనాటి సాహిత్యం తెలియచేస్తుంది. ఓ మేరకు విదేశీయాత్రకుల
రాతలు దీన్ని బలపరుస్తున్నాయి. ఆర్థిక క్షీణతకు ఫ్యూడలిజం కారణంకాదనీ, యావద్భారతంలోనూ దృశ్యమానంగా వున్న
ప్రతికూల వాతావరణమేననీ ధవళీకర్ (ఇదే ఆధారం) అంటారు.

ఆర్థిక వ్యవస్థలో పతనం మలిశాతవాహనుల కాలంలో ముఖ్యంగా వాసిష్ఠీపుత్ర పులమావి కాలంలో మొదలైంది.
అప్పటికి దక్షిణాది ఓడరేవుల మీద శాతవాహనుల అధికారం పోయింది. దాని పర్యవసానంగా తూర్పు నుంచి పశ్చిమానికి
సరకుల రవాణా మందగించింది. దేశీయ వాణిజ్యం, ఆదాయం క్షీణించడంతో శాతవాహనులు వ్యవసాయంమీద దృష్టి పెట్టక
తప్పలేదు. దాని వృద్ధి కోసం దృష్టిపెట్టక తప్పలేదు. ప్రజల జీవనాధారం, రాజ్యాధికారం నిలబెట్టుకోవడానికి ఇలా చెయ్యవలసి
వచ్చింది. అంచేత ఆర్థిక వ్యవస్థ గ్రామీణపరం అయింది. భూమి మీద ఒత్తిడి పెరిగింది. ఈ విషయం నాగార్జునకొండ, ఆ
పరిసర ప్రాంతాల్లో జరిగిన తవ్వకాలలో పరిశ్రమలు వృద్ధి చెందుతూ వున్నట్టు దాఖలాలేమీ లభ్యం కాకపోవడంవల్ల ధ్రువపడుతోంది
(సర్కార్ 1986). వ్యవసాయాన్ని వృద్ధిపరచవలసిన అవసరాన్ని గుర్తించి వాసిష్ఠీపుత్ర శ్రీచాంతమూల లక్షలాది హలాల్ని,
పశువుల్ని, బంగారాన్నీ దానం చేశాడు (అనేక హిరణ్యకోటి గోశతసహస్ర హల శతసహస పదయీశ) (ఇఐ XX నాగార్జునకొండ
శాసనం నెం.132). శ్రీచాంతమూలుడో అతని వారసులో నీటి సమస్య పరిష్కారానికీ చర్యలు తీసుకున్నారు. నాగార్జునకొండ
తవ్వకాలు 42, 66 స్థావరాల్లో వర్షపు నీటి సాగు ప్రయోజనాల కోసం నిలవ చేసుకోనే అనేక కట్టలు బయటపడ్డాయి. ఒక
కాలవ (స్థలం 19 ఎ) వెడల్పు 9.14 మీటర్లు, 1.82 మీటర్లు లోతు, ఒక కిలో మీటరు నిడివి వుందని హెచ్.సర్కార్,
బి.ఎస్.ఎల్.మిశ్ర (1966:24) చూపిస్తున్నారు. దాని రెండు గట్లూ గులకరాళ్లతో కూడిన ఏటవాలు భాగంతో ఉన్నాయి.
ఫిరంగిమోతుకొండ పాదపీఠం వారనే ఇలా వుంది. దీన్ని ఇక్ష్వాకుల కాలంలో తవ్వి వుండాలి. తొలినాటి పల్లవరాజుల్లో ఒకరికి
"కాడువెట్టి", అంటే అడవుల్ని నిర్మూలించేవాడనే బిరుదు ఉంది. సాగులోకి కొత్త భూభాగాల్ని తీసుకురావడం అనేది ఇందులో
గర్భితమై ఉంది (హనుమంతరావు 1995:45).

పల్లవరాజు మొదటి కుమారవిష్ణు బ్రాహ్మణులకు కోట్ల కొద్దీ బంగారాన్ని, లక్ష దుక్కిటెద్దుల్ని దానం చేశాడు (సత్యనారాయణ
1999:195). విష్ణుకుండిన పాలకుడు ఇంద్రభట్టారకవర్మ చేతికి ఎముకలేకుండా భూమినీ, గోవుల్నీ, బంగారం వగైరాలనీ
దానం చేశాడని అంటారు (ఇదే ఆధారం :195). ఈ ఆధారాలను చూస్తే ఆనాటి ముఖ్య పాలకవంశాలన్నీ సాగునీటి సౌకర్యాలు
కల్పించడం, ప్రభుత్వ బాధ్యతగా భావించి, వ్యవసాయాన్ని ముందుకు తీసుకుపోయాయని తేల్చవచ్చు. ప్రధానమైన పంట
ధాన్యం అనీ, వరి ముఖ్యమైన ఆహారం అనీ భావించవచ్చు. వరి, చక్కెర, లవణం, కాయగూరలు, దధి, పాలు, నెయ్యి, వెన్న
మొదలైన దినుసుల గురించి మయిదవోలు, కనుకొల్లు, హీరహడగల్లి శాసనాలు ప్రస్తావిస్తాయి (ఇఐ VI:84 పుట, 1:2, 10;
XXXI:1పుట). వ్యవసాయంతోబాటుగా పశుపోషణను కూడా రాజులు ఆదరించారు. శాసనాల్లో పశుదానాల గురించి వుంది.
భూభాగాన్ని విస్తరింప చేసుకునే ఆర్తితో విష్ణుకుండీనులు తమ స్వస్థలం అయిన పశ్చిమదిశ మహబూబ్‌నగర్ – నల్గొండ
జిల్లాల నుంచి తూర్పుదిశ వేంగికి వచ్చారు. ఈ రెండు మండలాలు సామీప్యంలోవే అయినా ప్రత్యేకమైన భౌగోళిక లక్షణాలు
వాటికి వున్నాయి (సుబ్బారావు 1958). మధ్య దక్షిణ ప్రాంతం ఎక్కువగా శిలామయం. కొండలూ, గుట్టలనూ. సాగుకి
సారవంతమైన నేలకాదు. ఖనిజ వనరులు, రాగి లాంటివి, పుష్కలంగా వున్నాయి. ఇందుకు భిన్నంగా తూర్పు దక్షిణప్రాంతం
చాలా సారవంతమైంది (అమితా రే 1983:15-16). తూర్పు దక్షిణ ప్రాంతంలో తమ స్థిరత్వం చాటుకోవడానికి విష్ణుకుండిన
పాలకులు విరివిగా భూదానాలు చేశారు. దాంతో వాళ్ల ఆర్థిక పునాది బలం పుంజుకుంది. చిన్నా, చితకా కమతాల్ని కాకుండా,
ఏకమొత్తంగా గ్రామాలకు గ్రామాల్నే వాళ్ల దానం చేశారు. మొదట్లో ఈ భూదానాల్ని బౌద్ధ ఆరామాలకి చేసేవాళ్లు, తర్వాత
బ్రాహ్మణులకు చేసేవారు. దీని ఫలితంగా బ్రాహ్మణులు, మత పీఠాలూ శక్తిమంతం కావడం జరిగింది. రాజుకీ, ప్రజలకీ మధ్య
భూస్వామి వారధులు ఏర్పాటయ్యాయి.

భూధానాలతో బ్రాహ్మణుల్ని ఆదరించడం ద్వారా రాజులు పరోక్షంగా వ్యవసాయానికి దోహదపడ్డారు. బ్రాహ్మణులకు పంచాంగం తెలుసు, ఋతువుల గురించి తెలుసు, విత్తనాల గురించీ, నేలల స్వభావం గురించీ తెలుసు. ప్రకృతి వైపరీత్యాల గురించి ముందే చెప్పగల జ్ఞానం వుంది. మత కర్మకాండలలో ప్రావీణ్యం వుంది. వీటన్నింటివల్లా వాళ్లకి ఆదరణ దక్కింది. కొత్తగా భూమిని సాగులోకి తీసుకురావడానికి పథగాములు అయ్యారు.

శాతవాహనానంతర వంశాలు కూడా అగ్రహారాలు, బ్రాహ్మదేయాలు రూపంలో భూదానాలు చేసే విధానాన్ని అనుసరించాయి. దేవభోగాలకి దానాలు చేశాయి. రాజు సొంత భూమి, ఉమ్మడి భూమి, స్వంత భూములు అనే విభజన గురించిన ప్రస్తావనలు కోకొల్లలుగా వున్నాయి. రాజుకి చెందిన భూమిలో కొన్ని పరిమాణాల్ని ఓ బ్రాహ్మణునికి దానం చేసిన వైనాన్ని పల్లవ కుమార విష్ణుచందలూరు శాసనాలు తెలియచేస్తున్నాయి. అందులో ఇలా వుంది : "నాలుగు దిశల్లోనూ రాజు ప్రాంతం 800 "పట్టికలు" వుంది. ఇందులో నుంచి 432 పట్టికల భూమిని బ్రాహ్మదేయంగా (దేవ భోగాన్ని మినహాయించి ఇచ్చాం. ఇది వ్యవసాయం నిమిత్తం ఇచ్చింది. అభిరూప నివాసి అయిన ఈ బ్రాహ్మణునికి సకల రాయితీలతోనూ ఇచ్చాం" (ఇఐ VIII 233-236) సి.మీనాక్షి (1977:142) భూమి అంతా ప్రభుత్వంకే చెందుతుందనీ, దాని అధిపతిగా గుర్తింపు పొందిన ప్రజా కార్యకలాపాల కోసం ఆదాయంలో కొంత భాగాన్ని భుక్తిని త్యజించే హక్కు వుంది అంటారు. ఈ కాలంలో "కుటుంబినులు" అనే సాగుదార్లు పన్నులు చెల్లించిన తర్వాతనే ఉత్పత్తిని అనుభవించవచ్చు. అమ్మే హక్కుగాని, పరాధీనం చేసే హక్కుగాని లేవు. ఆనందగోత్రరాజు దామోదరవర్మ కంగూర గ్రామాన్ని, బుద్ధభగవానుడి సాక్షిగా పధ్నాలుగు మంది బ్రాహ్మణులకు దానం చెయ్యడం ఆసక్తికరంగా ఉంది. అలాగే విష్ణుకుండిన రాజు గోవిందవర్మ ఒక బౌద్ధ విహార నిర్వహణ కోసం దానం చెయ్యడమూను (మట్టెపాడు శాసనాలు ఇఐ XVIII:327-30; తుమ్మలగూడెం శాసనాలు ఇఎ 11.9 పుట).

ఓ సాలంకాయన రాజు రథకరులకు చేసిన దానం గురించి ముందే చూశాం. రెండో నందివర్మ ఒక దేవాలయ నిర్వహణకుగాను ఆరొతూర్ గోపాలకులకు నాలుగు మడిచెక్కల్ని దానం చేసినట్టు పెదవేగి శాసనాలు తెలియచేస్తున్నాయి. పైన చెప్పిన రెండు సందర్భాల్లో తప్ప అధిక భాగం దానాలు బ్రాహ్మణులకే చేశారు.

నేలను నివర్తనాలు లేక పట్టికలు అనే ప్రమాణాలతో కొలిచేవారని శాసనాలు చెపుతున్నాయి (సంస్కృతంలో నివర్తన పట్టికతో సమం). 25 దండాలు ఒక నివర్తన అవుతుంది (హీరహడగల్లి శాసనాలు ఇఐ I:2-10. గుణపదేయ శాసనాలు ఐఎ IX:100-102. చందలూరు శాసనాలు ఐఎ VIII:232-36. చూరదానపత్రం ఇఐ XXIV:137-43, గోరంట్ల శాసనాలు ఐఎ IX:102-03). ఆ నేలలో పండిన పంటలో సగం కూలి చేసిన వాళ్ళకి వెడుతుందని హీరహడగల్లి శాసనాలు (ఇఐ 1:2 -10) చెపుతున్నాయి. గ్రామ వృత్తి నిపుణులకి ప్రతి ఏడూ వసూళ్ల రూపంలో వస్తు రూపంలో ముట్టచెప్పేవారు.

బ్రాహ్మణులకు భూదానాలకి ఎన్నో మినహాయింపులు లేదా పరిహారాలు వుండేవి. ఈ పరిహారాల ప్రభావం ప్రభుత్వంపై ఎలా వుండేదో అన్న అంశం గురించి, అలాగే రాజ్య సార్వభౌమాధికారం మీద ఎలా ఉండేదోనన్న అంశం గురించి చర్చలు సాగుతూనే వున్నాయి. శివస్కందవర్మ హీరహడగల్లి దానం శాసనంలోనూ (ఇఐ 1:2-10), పల్లవ వంశ శివస్కందవర్మ మయిదవోలు శాసనంలోనూ (ఇఐ-1) అనేక మినహాయింపుల గురించిన వివరణ వుంది. అనూచానంగా అలాంటి మినహాయింపులు పద్దెనిమిది వుండేవి. అయితే ఒక్క పత్రంలోనూ అన్ని పరిహారాల గురించీ లేదు. హీరహడగల్లి దాన శాసనంలో ఇవి వున్నాయి.

బ్రాహ్మణులకు చెందిన తోటకు పన్నులు వుండవు... మంచి పాల నుంచీ, విరిగిన పాల నుంచీ మినహాయింపు...వెట్టి చాకిరీ నుంచి విముక్తి... కాయగూరలు, పళ్లూ సేకరించడం నుంచి మినహాయింపు...వీటి నుంచీ పద్దెనిమిది రకాల ఇతర మినహాయింపులతో వాటిని వదిలెయ్యాలి. ఆ రాష్ట్రవాసులూ అలా వాటిని వదిలెయ్యాలి. అలాగే అపిత్తి (ఒక) వాసులు, "చెల్లేరక కొదుముక" వాసులూ వదిలెయ్యాలి. అదీగాక అపిత్తి (ఒక)లోని నివర్తనను, నూర్పుడు కళ్లంగా, ఒక నివర్తనను గృహ నిమిత్తం నలుగురు పనివాళ్లను (అద్ధిక లేక అర్థిక అన్నమాటను వాడారు. బహుశా బానిస అయి వుండాలి) పంటలో (అద్ధిక) సగం తీసుకోకుండా ఇద్దరు కోలికలను (ఇవ్వడం జరిగింది).

అద్ధిక లేక అర్థిక అన్న పదాన్ని బానిసలనో, భూస్వామ్యదాసుడు అనో తాత్పర్యం చెప్పడం తప్పు. ఏమంటే అద్ధిక పంటలో భాగాన్ని అందుకోవాలి. అలాంటప్పుడు ఓ బానిసో, భూస్వామ్యదాసుడో సగం పంటమీద అధికారం ఎలా కలిగి ఉంటాడు? విష్ణుకుండిన శాసనాల్లో "సర్వబాధా పరిహార", "సర్వ-కర పరిహార", "సర్వ-కరభారవిముక్త" లాంటి పదాలున్నాయి. పల్లవుల శాసనాల్లో మాదిరీ ఈ శాసనాలు వాటిని వివరంగా చెప్పవు. అయితే, ఓ బౌద్ధ ఆరామానికి గోవిందవర్మ చేసిన దానంలో "కర" అని వుంది. దీని ఆధారంగా దానగ్రహీత రైతుల నుంచి అనేక రకాల పన్నులు వసూలు చేసుకోవచ్చునని పిస్తోంది. శాసనాలు చాలా అస్పష్టంగా వున్నాయి. ఏ బాపతు పన్నులు చెల్లించాలో, ఎంత మొత్తం పన్నులు విధించాలో స్పష్టంగా లేదు. పైన చెప్పుకున్న శాసనంలో భాగ, భోగ అన్న మాటలు వున్నాయి. అంటే పన్నులు వసూలు చేసుకునే హక్కు ప్రభుత్వం నుంచి

దానగ్రహీతకు సంక్రమించిందని అనుకోవచ్చు. ఏమంటే "భాగ" అంటే మామూలుగా పంటలో రాజు భాగం అని అర్థం. అంతేకాదు, దానం గ్రహించిన వ్యక్తికి భూమిలోని సకల నిధి నిక్షేపాలూ భుక్తమని మొదటి గోవిందవర్మ తుమ్మలగూడెం పత్రాలు అధికారం ఇస్తున్నాయి. దీన్నిబట్టి ఇనుము, తదితర ఖనిజాలు లబ్ధిదారుల యాజమాన్యం కిందికి చేరాయని, రైతులకు వ్యవసాయ పనిముట్లు సరఫరా చేసే నియంత్రణ వాళ్ళ చేతుల్లో వుందని కొందరు తీర్మానించారు (ఆర్.ఎస్.శర్మ 1980:24). శాసనాల్లో "స-దండ" అన్నమాట వుంది. అంటే లబ్ధిదారునికి ప్రజల్ని దండించే అధికారమూ దక్కిందని భావిస్తున్నారు. అలాంటి అధికారం కేవలం రాజుదే కదా. పన్నెండుమంది బ్రాహ్మణులు ఇలా వారధులుగా, మధ్యవర్తులుగా వున్నట్టు విష్ణుకుండినుల శాసనాల్ని బట్టి తెలుస్తోంది. భాగ, భోగ, స-దండ, విష్టి లాంటి మాటల్ని చూస్తే దానగ్రహీతలకి ప్రజల్ని, రైతుల్ని పీడించేహక్కు వుందనిపిస్తోంది. ఆ శాసనాల్లోని శాపనార్థాల్నిబట్టి చూస్తే ప్రతిఘటన కూడా వున్నట్టు బోధపడుతుంది. అలాంటి అధికార, ఆచారాలకి ప్రత్యక్షంగా కాకపోయినా, కనీసం పరోక్షంగా ప్రతిఘటన వున్నట్టు కనిపిస్తుంది. లేదా ప్రజలను భయభ్రాంతుల్ని చేయడానికి, ఆ ఆచారాలకు ఎదురు చెప్పవద్దని, అది మహాపాతకం అని భీతి కలిగించడానికి రాజు ఉద్దేశించి వుండవచ్చు. ప్రజలు ఆ పద్ధతికి అలవాటుపడిపోయారు. బ్రాహ్మణులు రాజుకూ, భూ యజమానులకు, సాగుదార్లకి మధ్య వారధులు, మధ్యవర్తులు అయారన్న అభిప్రాయం ప్రాచుర్యంలో వుంది.

బ్రాహ్మణులు కొత్త భూస్వామ్య సంపన్నవర్గం అయ్యారని మార్క్సిస్టు చరిత్రకారులు అభిప్రాయపడతారు. బ్రాహ్మదేయాలకింద, అగ్రహారాల కింద చేసిన దానాల శాసనాల్ని సంపుటీకరించి చూస్తే అవి నలభైకి మించవు. నలభై మంది బ్రాహ్మణులు ఏం సాధించగలరు? తమ భూముల్ని దున్నించడానికి జీతగాళ్లని నియమించుకోవాల్సి వచ్చేది. మౌలికంగా వాళ్లు వేదపండితులు, అధ్యాపనంలో మునిగి వున్నవాళ్ళు. శాసనాల్లో ప్రసక్తమైన అన్ని పరిహారాలన్ని సుంకం మినహాయింపులుగా భావిస్తూ, రాజ్యం కొన్ని భాగాలమీద పాలనాధికారాన్ని వదులుకొని, సాగుదార్లనుంచి వెట్టి చాకిరీ పిండుకుందుకు దానగ్రహీతలని సమ్మతించిందని కె.సత్యనారాయణ రాశారు. (1999:120). భూమిని దున్నేవాళ్ళతోసహా, తమకు దానం చేసిన భూముల మీద వారసత్వపు హక్కులు దానగ్రహీతలకి దక్కాయనీ ఆయన రాశారు. ఈ అంశాలనన్నింటినీ దృష్టిలో వుంచుకుని, దుక్కి దున్నేవాళ్లు భూస్వామ్య దాసులయ్యారని సత్యనారాయణ అంటారు. అలా కాదనీ, పరిహారాలు అనీ పన్నుల మినహాయింపులుకావనీ, అగ్రహార, బ్రహ్మదేయసాగుదార్లు ప్రభుత్వాధికారుల దాష్టీకం నుంచి బయటపడ్డారని శాస్త్రి (1996:135) అంటారు. కె.సత్యనారాయణ చెప్పినదాంట్లో మరో వైరుధ్యం కూడా ఉంది. శూద్రులు బానిస చాకిరీ నుంచి వ్యవసాయదార్లుగా లేదా "కుటుంబి"లుగా ముందుకు సాగే మార్పు గణనీయమైన అంశం అని, అలాకాక సాగుదార్లు భూస్వామ్యదాసులు అయ్యారనీ ఆయన అంటారు. కుటుంబినులు కూలి చేసే పనివాళ్లు అవునో కాదో, లేక స్వతంత్ర రైతులే అవుతారో వివరంగా తెలియదు. ఈ దశలోనే గ్రామంలో భూస్వామ్య సంపన్నవర్గం పెరిగిందనీ, రాజుకూ, సాగుదారునికీ మధ్యస్త స్థానంలో భూస్వామ్య సంపన్నవర్గం వుందనీ హనుమంతరావు (1995 ఎ) అంటారు. ఏమైనప్పటికీ అర్ధసిరి (కౌలుదారు సగం పంటను పొందడం) పద్ధతి వల్ల కౌలుదారు ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. సభ్యూద్రుడయ్యాడు. పాలక శిష్టవర్గాలతో సమహోదాని పొందాడు. ప్రస్తుతం మనకి లభ్యమౌతున్న సమాచారం అరకొరగా వుండడంలో సాగుదార్ల పరిస్థితి గురించీ, కూలివాళ్ళ స్థితిగతుల గురించీ, నేలను నమ్ముకుని పనిచేసే గుత్తేదారు స్థితి గురించీ ఖాయంగా ఇదీ అని తేల్చిచెప్పలేం.

సాధారణ వృత్తి పనివాళ్ల మీదపడిన పన్నుల భారం గురించి రెండో సింహవర్మ విలవట్టి దానశాసనం (ఇఐ XXIV: 296 - 301) సమాచారం అందిస్తుంది. ఈ శాసనం విలవట్టి గ్రామదానం గురించి జారీ అయింది. ఈ విలవట్టి నెల్లూరు జిల్లాలో కోవూరు మండలంలో వున్న ఈనాటి విడవలూరు. అందులో ఇలా వుంది :

ఈ గ్రామాన్ని బ్రహ్మదేయం చెయ్యడంవల్ల ఈ గ్రామంలో లోహకారుల నుంచి, చర్మకారుల నుంచి, అంగళ్లకు పట్టాలు జారీ చేసేవాళ్ళ నుంచి (అపన పట్టకార), రజ్జుప్రతిహారుల (తాళ్లు తయారుచేసే వాళ్ళు) నుంచి – అంటే తాళ్ళతో నేలను కొలిచే పర్యవేక్షకుల నుంచి, కంబళ్ళ వ్యాపారుల నుంచి (ప్రవరణచారులు), అంగళ్ళ ద్వారా జీవనాధారం (అవణజీవిక) పొందే వాళ్ళ నుంచి, అలాగే నహల యుక్తధారకుల (రైతు కార్యక్రమ నిర్వాహకుల) నుంచి, (నే.వల రూపంలో) కూపదర్శకుల నుంచి (నూతులు ఎక్కడ తవ్వవచ్చో చెప్పగలిగేవాళ్లు), తంతువాయుల నుంచి వాయుల నుంచి (నేతవాళ్లు), ద్యూతం (జూదం) నుంచీ, వివాహం నుంచి, నపిత (క్షురకారులు) నుంచి అనూచానంగా వస్తూవున్న పన్నులు, హక్కుభుక్తంగా వున్న సకల సుంకాలు మీకు దత్తం అయ్యాయి.

ఈ శాసనం క్రీ.శ. అయిదో శతాబ్దంనాటిదంటారు. హీరహడగల్లి, మయిదవోలు శాసనాల్లో ప్రసక్తం అయిన "పరిహారాలు" ఇందులో లేవు. సకల వృత్తుల మీదా సుంకాలు వుండేవని దీనివల్ల తెలుస్తుంది. పన్ను మొత్తం ఎంతో నికరంగా లేకపోవడంతో అది భారమో కాదో చెప్పలేం. అయితే, ఒక విషయం మాత్రం నిశ్చితం. అదేమిటంటే వృత్తినిపుణ విభాగాలన్నింటిమీదా, నైపుణ్యం గల వృత్తులిన్నింటి మీద ప్రభుత్వం పన్నులు విధించేది అన్న విషయం. భూదానాల్ని బ్రాహ్మణులకి, దేవాయాలకీ చేసేవాళ్లు. బ్రాహ్మణుల నుంచి ఆశీస్సులని ఆశించేవాళ్లు. దేవాలయాలు చిరకాలం వుండాలని చేసేవాళ్ళు. రాజుకి పుణ్యప్రాప్తి, విజయం సిద్ధించాలని చేసేవాళ్లు, చిరకాలం వుండాలని చేసేవాళ్ళు రకరకాలు.

విలవట్టి దానపత్రంలోను (ఇఐ XXIV:296-30) కనుకొల్లు, చందలూరు శాసనాల్లోనూ వృత్తుల గురించిన ప్రస్తావన వుంది. వంశావాదివారు, నేతపనివాళ్ళు, సకల రకాల వృత్తి నిపుణులు, రథకరులు (విశ్వకర్మ ఉపకులంగా వీళ్లు ఎదిగిన వైనం పైన చూడిండి), కవచారకులు (కవచాలు తయారుచేసేవాళ్ళు), కుంభకరులు, తిన్నెల మీద పెట్టే పాత్రల తయారీదార్లు, గుల్లపిడి మూతలు తయారు చేసేవాళ్లు, గాజుతో, గుల్లలతో చేతిగాజులు తయారు చేసేవాళ్లు, ఇనపచీలల తయారీదార్లు, అభ్రకం పనివాళ్లు, రకరకాల పిచికారీ తయారుదార్లు, ఎఱ్రమట్టి బొమ్మల తయారీదార్లు, నాగార్జునకొండ తవ్వకాలలో బయటపడ్డలాంటి ఎఱ్రమట్టి తూనిక ఉపకరణాల వాళ్లు వగైరా వృత్తులు, పనివాళ్ళు ఇందులో కనిపిస్తారు. నాగార్జున కొండ తవ్వకాలలో అనేక రకాల బంగారు, వెండి కళాత్మక వస్తువులు బయటపడ్డాయి. ఆ పనివాళ్ళ నైపుణ్యం ఎంతటిదో అవి తెలియచేస్తాయి. అన్ని స్తూపాలలోనూ బంగారం, వెండి, రాగి, నగిషీ మృణ్మయపాత్రల అవశేష పేటికలు బయటపడ్డాయి. ఇక్ష్వాకుశాసనాల్లో రెండు శ్రేణుల గురించిన ప్రస్తావన వుంది. వర్ధికశ్రేణి అంటే తమలపాకు తోటవాళ్లు, పులికశ్రేణి అంటే తీపి పదార్థాల తయారీవాళ్లు. "కోలికపముక" అన్నమాట వుంది. బహుశా ఆ శ్రేణి అధిపతి అయి వుండాలి. ఇక్ష్వాకులు రోమ్‌తో వాణిజ్యం కొనసాగించారు. గొగ్గుల మృణ్మయ పాత్రలు, ఎఱ్రమట్టి ప్రతిమలు, నాణాలు ఇందుకు దాఖలాగా ఉన్నాయి. నాగార్జునకొండ మహాచైత్యంలో దొరికిన శాసనం ఒకటుంది. అందులో "దినారి-మస్కలు" అన్న ప్రస్తావన వుంది. దీన్నిబట్టి రోమ్‌తో వ్యాపారం ధ్రువపడుతోంది.

శాతవాహనుల కాలంలో మాదిరిగానే ఈ కాలంలోనూ ఆంధ్రదేశ తీరప్రాంతం దేశీయ, విదేశీయ వాణిజ్యానికి ప్రసిద్ధి పొందింది. ఇక్ష్వాకులు, మలిపల్లవులు కూడా ఆంతరంగిక, విదేశీ వాణిజ్యాన్ని ప్రోత్సహించారు. అయితే శాతవాహనుల కాలంతో పోలిస్తే వీళ్ల కాలంనాటి వ్యాపారం పరిమాణం తక్కువ. ఉరువపల్లి శాసనంలోనూ (ఇఎ V :50-53), హీరహడగల్లి శాసనాల్లోను (ఇఐ 11:10), రహదారి, సుంకం అధికారుల ప్రస్తావనలున్నాయి. కొండముది శాసనంలో (ఇఐ VI:315) "కుదుర" ప్రసక్తి వుంది. ఇది మచిలీపట్టణం దగ్గరి గూడూరు అంటారు. కోడూరు నుంచి సువర్ణ భూమికి నౌకలు రవాణా అయ్యేవని టోలెమీ రాశాడు. సముద్ర వాణిజ్యంలో ఆంధ్ర సంస్కృతి పై దేశాలకు పాకింది. ఇండో - చైనా హిందూపాలకుల పేర్లు దేవవర్మ, చందవర్మ లాంటివి సాలంకాయన పాలకుల పేర్ల మాదిరే వుంటాయి (ఆర్. సుబ్బారావు పిఐహెచ్‌సి XIII, నాగపూర్ విభాగం :63-64). త్రిలింగ (అరకాన్ ప్రాచీన నామం), కకూల (సయమ్ గల్ఫ్‌లోది, ఇప్పుడు థాయ్‌లాండ్) కాంతార (కొత్తూర్), సింహపుర (సింగపూర్), భోగ (భోజ), పాండురంగ, అమరావతి, విజయ, కళింగ మొదలైనవన్నీ ఆంధ్ర ప్రభావాన్ని సూచిస్తాయి. ప్రాచీన బర్మాలోని రెండు భాగాలకి కళింగ, ఉత్కళ అనేపేర్లు వున్నాయి. బర్మా తైలింగులు తెలంగాణకు చెందినట్టు భావిస్తారు. ఆంధ్రులకి మలయా ఇండోచైనాలతోనూ దగ్గర సంబంధాలున్నాయి. దక్షిణ ప్రాచ్య ఆసియాలో అతి ప్రాచీన శాసనాల లిపికీ, సాలంకాయనుల, తొలిపల్లవుల లిపికీ చాలా దగ్గర పోలికలు వున్నాయి. వాస్తు శాస్త్రం విషయానికొస్తే ఇండోచైనా కాంచీపురం పల్లవులకి ఎంతో రుణపడి వుంది. దశలవారీగా అంతస్తుల కప్పులతో విశిష్టంగా భాసించే "ఛామ్" దేవాలయశైలి నిర్మాణం ద్రవిడులదే. ఈ శైలి ఎప్పుడో క్రీ.శ. ఏడో శతాబ్దంలోనే భారతదేశంలో ఏర్పడింది. ఇండోనేషియాతో కలిసికట్టుగా "సుగంధ ద్రవ్యాల దీవులు" అని పిలిచే సుమ్రత, జావ, బోర్నియో, బాలి ద్వీపాల్లో ఆంధ్ర సాంస్కృతిక ప్రభావం కొట్ట వచ్చినట్టు కనిపిస్తుంది.

నగరాలు పతనోన్ముఖమయ్యే క్రమం తొంగి చూస్తూవున్నాగానీ, కొన్ని నగర కేంద్రాలు, రాజకీయ కారణాలవల్ల వర్ధిల్లాయి, కొన్ని పుట్టుకొచ్చాయి. రాజకీయ కారణాలవల్ల ఆవిర్భవించిన వాటిలో చాలా ప్రముఖమైంది వేంగి (ఐకె శర్మ 1988). రెండు కారణాలతోనూ వున్నవి : తూర్పు గోదావరి జిల్లా తాటిపాక దగ్గర గుణపాశపుర. ఇది పృధ్వీమూలుని రాజధాని (హనుమంతరావు 1998:219). కందరపుర- చేజెర్ల (ఇదే ఆధారం 194). ఇంద్రపాలనగర లేక శక్రపుర, తుమ్మలగూడెం శాసనం, నల్గొండ జిల్లా (ఇదే ఆధారం 197), గంజికూట-చినగంజాం, పెదగంజాం, విపణి కేంద్రం (ఇదే ఆధారం 187-188). నేలకొండపల్లి (ఇదే ఆధారం 182), బేతవోలు - జగ్గయ్యపేట (ఇదే ఆధారం 179), ఘంటసాల, నందపుర, నందాయపాలెం, భట్టిప్రోలు (ఇదే ఆధారం 127), శాలికుండం, వడ్డమాను, కళింగపట్నం, గోపాలపట్నం, శంకరం మొదలైనవి. ధాన్యకటకం కాకుండా ఇతర ముఖ్య పట్టణాలలో ఆశనపుర, పిష్టపుర (ఈనాటి పితాపురం). విజయవాడ, తొండమనాడు, వూదూరు, కొత్తపట్నం, విజయపురం, కళింగపట్నం, దంతపురం, కొండాపురం, గుంటుపల్లి, చేబ్రోలు మొదలైనవి వున్నాయి. అశనపురం గుంటుపల్లి దగ్గర అశనగుండం అని ఎన్.ఎస్.రామచంద్రమూర్తి గుర్తించారు (అలోక పరాశరనేన్ 2004:172).

శాతవాహనానంతర కాలంలో సమాజ పరిణామక్రమంలో, సాంస్కృతిక సమ్మేళనంతో ఉంది. కొన్ని సందర్భాల్లో భావిస్తున్నట్టు సామాజిక ఉపరితలం అంత ఘనీభవించుకుపోలేదు. ఇక గ్రామం విషయానికి వస్తే అది స్వయం పోషకం అయినా కాకపోయినా, పెద్ద చర్చ సాగుతూ వుంది. గ్రామం స్వయం పోషకం అయిందనీ కె.సత్యనారాయణ అంటారు (1999:236). ఈ దశను ఆయన ఫ్యూడలిజం ప్రారంభదశగా విశ్లేషిస్తారు. ఏమంటే రాజ్యాధికారం వికేంద్రీకృతం అయింది. రాజుకీ, పన్నులు చెల్లించేవాళ్లకీ నడుమ మధ్యస్థులు వచ్చారు. చేతివృత్తుల శ్రేణులు అదృశ్యమయ్యాయి. దేశీయంగా వాణిజ్యం క్షీణించింది. అయితే, ఈ దశ ఫ్యూడలిజం సింహద్వారంగా వుందన్న అంశాన్ని చరిత్రకారులందరి ఆమోదాన్ని సైద్ధాంతికంగా పొందాలి.

**References**


Dhavlikar, M.K. (1999), 'Golden Age and After: Perspectives in Historical Archaeology' *Proceedings of Indian History Congress* (Kolkata), pp. 1–18.

Dumont, Louis (1970), *Religion, Politics and History in India* (Delhi).

Hanumantharao, B.S.L. (1995), *Social Mobility in Medieval Andhra* (Hyderabad).

——— (1995), *Socio-Cultural History of Ancient and Medieval Andhra* (Hyderabad).

——— (1998), *Buddhist Inscriptions in Andhradesa* (Hyderabad).

Jaiswal, Suvira (1977), 'Sectional President's Address', *Proceedings of Indian History Congress* (38th Session, Bhubaneswar).

——— (1979–80), 'Studies in Early Indian Social History: Trends and Possibilities', *Indian Historical Review*, Vol. VI, Nos. 1–2, July 1979–January 1980.

Kennedy, Richard S. (1976), 'The King in the Early South India as Chieftain and Emperor', *Indian Historical Review*, Vol. III, No. 1, July.

Kosambi, D.D. (1956), *An Introduction to the Study of Indian History* (Bombay).

Liceria, Sister M.A.C. (1974), 'Emergence of Brahmanas as Landed Intermediaries in Karnataka: AD 1000–1300', *Indian Historical Review*, Vol. I, No. 1.

Meenakshi, C. (1977), *Administration and Social Life under the Pallavas* (Chennai), second edition.

Pillai, K.K. (1975), *A Social History of the Tamils* (Madras).

Ramarao, M. (1967), *Ikshavakus of Vijayapuri* (Tirupati).

Ray, Amita (1983) *Life and Art of Early Andhra* (Delhi).

Sankaranarayanan, S. (1977) *The Vishnukundis and Their Times* (Delhi).

Sarkar, H. and Mishra, B.N. (1966), *Nagarjunakonda* (New Delhi).

Sarkar, H. (1986) 'General Presidential Address' *Proceedings of Andhra Pradesh History Congress* (Guntur).

Sarma, I.K. (1988) 'Vengi Excavations' *Puratatva* Vol. XVII (Delhi).

Sastry, P.V.P. (1996) *Rural Studies in Early Andhra* (Hyderabad).

Satyanarayana, K. (1999) *A Study of History and Culture of Andhra* (Hyderabad)

Sen, Aloka Parasher (ed.) (2004) *Kevala Bodhi* Vol. I and II (Delhi).

Sircar, D.C. (1939) *Successors of Satavahanas in Lower Deccan* (Kolkata).

——— (1967) *Society and Administration in Ancient and Medieval India* (Kolkata).

Sharma, R.S. (1980), *Indian Feudalism*, second edition (Delhi).

——— (1987), Urban Decay in India (*c.* AD 300–*c.* 1000) (Delhi).

——— (2001) *Early Medieval Indian Society* (Hyderabad).

Somasekhara Sarma, M. (1948) *The History of Reddi Kingdoms* (Waltair).

Subbarao, B. (1958) *The Personality of India* (Baroda).

Talbot, Cynthia (2001) *Pre-Colonial India in Practice: Society, Religion and Identity in Medieval Andhra* (New Delhi).

Thakur, Vijaya Kumar (1998) 'Urban Decay, Ecological Imbalance and the Brihatsamhita' *Social Scientist*, No. 228–229: 13–32.

Thapar, Romila (1974), *A History of India.*

——— (2002) *Early India up to AD 1300* (New Delhi).

Trautmann, R. (1964) 'On the Translation of *Varna*' *Journal of the Economic and Social History of the Orient* VIII: 196–201.

Weber, Max (1968) *Religion in India: The Sociology of Hinduism and Buddhism* (New York).

Yadava, B.N.S. (1973) *Society and Culture in Northern India during the Twelfth Century AD* (Allahabad).

——— (1978) 'The Account of the Kali Age and the Social Transition from Antiquity to the Middle Ages' *Indian Historical Review* V, Nos. 1–2, 31–63.

Yazdani, G. (ed.). (1960) *Early History of the Deccan* (Oxford University Press).


* * *

అధ్యాయం - 9

# మతం

◆ వి.వి.కృష్ణశాస్త్రి ◆

చారిత్రక దశ ఆరంభం నుంచీ ఆంధ్రదేశంలో వచ్చిన మత పరిణామాల గురించి ఈ అధ్యాయం విహంగావలోకనం చేస్తుంది. బౌద్ధమతంతో మొదలయి జైనమతం, బ్రాహ్మణ మతానికి పరిణామం చెందిన తీరును పరిశీలిస్తుంది.

## బౌద్ధమతం

క్రీ.శ. 27లో పాటలీపుత్రంలో మూడో బౌద్ధ సంగీతి జరిగింది. అంతకు చాలాపూర్వమే బౌద్ధమతం ఆంధ్రదేశంలో ప్రవేశించిందని "సుత్తనిపాత" "విమానవతు" "కథావత్తు" లాంటి బౌద్ధ గ్రంథాలు ప్రస్తావిస్తున్నాయి. ఈ మూడో సంగీతిలో అంధకులు చర్చల్లో పాల్గొన్నారని "కథావత్తు" తెలియచేస్తోంది. దీనికితోడు బావరి వృత్తాంతం వుండనేవుంది. అతను అష్టక బ్రాహ్మణుడు. రాజగృహం దగ్గర బుద్ధుణ్ణి కలవడానికి తన శిష్యుల్ని పంపించాడు. బుద్ధునితో సమావేశం తర్వాత ఆ శిష్యులందరూ అర్హులుగా మారారు. పింగీయ అక్కడ నుంచి తిరిగివచ్చారు. మిగిలినవాళ్లు రాజగృహంలో దిగబడిపోయారు. (సుత్తనిపాత : 176 పుట). ఈ సంఘటనతో బుద్ధుని శిష్యులు అవడానికి ఇతరులకు ప్రేరణ కలిగింది. ఇలా వలసపోయినవాళ్లు "అంధకు"లయారు. తర్వాత వాళ్లు శ్రావస్తి, రాజగృహ ప్రాంతంలోనే స్థిరపడ్డారు. ఆ స్థిరావాసాల్ని "అంధకవన" "అంధకవింద" అని మహాయానంలో ప్రస్తావించడం జరిగింది.

అస్సక రాజుకు మహాకాత్యాయన దీక్ష ఇచ్చాడు. ఇతను బుద్ధునికి ప్రసిద్ధుడైన శిష్యుడు. విమానవతు వ్యాఖ్య ఈ విషయాన్ని తెలియచేస్తుంది (పి.యస్.శాస్త్రి ఐహెచ్క్యూ). బుద్ధుడు ఆంధ్రదేశాన్ని సందర్శించడం వగైరా జనశ్రుతి గాథల్ని అలావుంచినా, హ్యుయన్త్సాంగ్ రాసినట్టు, బౌద్ధమతం ఆంధ్రంలో సుమారు క్రీ.శ.400 ప్రాంతంలో అడుగుపెట్టినట్టు సాహిత్యాధారాలున్నాయి. అయితే అశోకుని కాలంలోనే ధాన్యకటకంలోని బౌద్ధసంఘం గొప్ప గుర్తింపు పొందింది. ఆయన "ధమ్మాథంబాని" స్థూపాన్ని నిర్మించి విస్తృతపరచాడు. బుద్ధుని అస్థికల్ని ప్రతిష్ఠించాడు. నల్లశాణంరాతి అడ్డకమ్మీ కట్టించాడు (శర్మ 1988). బౌద్ధంపట్ల ఆంధ్రులు మొగ్గు గమనించి అశోకుడు ఆంధ్రదేశంపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచేడని హనుమంతరావు ప్రభృతులు అంటారు (1993 : 57) (ఇథంరాజవిసయ- అంధ్రా - ధర్మమనుసరంతె). ధాన్యకటకం నగర కేంద్రం. బంగాళాఖాతానికి అందుబాటులోవుంది. దాంతో అది ఆంధ్రదేశంలో బౌద్ధ కేంద్రబిందువు అయింది. మలి శాతవాహనుల రాజధాని అయాక దాని ప్రాముఖ్యం ఇనుమడించింది. మహిసమండలం (నల్గొండ, మెదక్ ప్రాంతాలు) మహాదేవ సందర్శించిన అంశం గురించీ ప్రస్తావించుకోవాలి. అక్కడనుంచి వేలాదిమంది భిక్షువులతో అనురాధపుర స్థూప ప్రతిష్ఠాపనకు హాజరవడానికి మహాదేవ మత ప్రచారయాత్ర సాగింది (ఇదే ఆధారం : 62).

## బౌద్ధమత వ్యాప్తి

ఆంధ్రదేశంలో బౌద్ధమత వ్యాప్తి గురించి పురావస్తుశాస్త్ర, సాహిత్య ఆధారాలు స్పష్టమైన సమాచారాన్ని అందిస్తున్నాయి. పైన చూసినట్టు, ధాన్యకటకంలోని మహాచైత్యం అశోకుని ప్రాపకం పొందింది. శాలిహుండం, దంతపుర, దంతవరపుకోట అశోకుని కాలం నాటివే. మరో ముఖ్య స్థూపం, వాయవ్య దిశలోని మహిసి మండలం దగ్గరగా, కన్నతిలో వుంది. ఇది కర్నాటక రాష్ట్ర గుల్బర్గా జిల్లాలోది. అశోకుని కాలంనాటి స్థూపాల గురించి హ్యుయన్త్సాంగ్ రచనలు తెలియచేస్తాయి. ఇవి దంతపుర - దంతవరపుకోట, శాలిహుండం, ధాన్యకటకం స్థూపాలని చెప్పవచ్చు. అయితే, కొంతమంది పండితులు గుంటుపల్లి, చందవరం, భట్టిప్రోలు స్థూపాలు అశోకుని కాలం నాటివని అంటారు (హనుమంతరావు ప్రభృతులు : 1993 : 58 - 61). కాని ఆ ఊహకి తగినన్ని ఆధారాలు లభ్యం కావటం లేదు.

ఆంధ్రదేశంలో బౌద్ధమత వ్యాప్తికి అశోకానంతర దశ సంభ్రమాన్వితంగా వుంది. పురావస్తు పరిశోధనల్లో ఈ దిగువ కేంద్రాలు తెలియవచ్చాయి. భట్టిప్రోలు, కేశనపల్లి, గుంటువల్లి, వలవశల, అప్పికొండ, బలికొండ, భీమునిపట్టణం, గోపాలపట్టణం,

కొత్తూరు, ధూళికట్ట, చందవరం, టెక్కలపాడు, జగ్గయ్యపేట, తిమ్మవరం, ఆదూరు, మహాసాంఘిక శాఖకు అధికేంద్రం ఆంధ్రదేశంలోని ధాన్యకటకం. దాని రెమ్మలైన చైత్యకాలు, పూర్వశైలాలు, ఉత్తర శైలాలు గురించి సాహిత్యంలో, శాసనాల్లో ఉంది. వీటితోబాటు ఆ శాఖ వర్ధిల్లింది. చైత్యాలు మహాగౌరవాన్ని పొందాయి, పెద్ద శాఖగా నిలిచాయి. తర్వాత పూర్వ, అపర శైలీయులుగా కొమ్మలయ్యాయి. భౌగోళిక అధికేంద్రానికి ఇది సూచన. ధాన్యకటక ప్రధానంగా భౌగోళికం, వాళ్లు తూర్పు, పశ్చిమ అని వ్యవహరించుకున్నారు (పదిహేనవ అధ్యాయం, పటం 7 చూడండి).

క్రీస్తుశకం తొలి శతాబ్దాల్లో ఆంధ్రప్రదేశ్ అంతటా బౌద్ధారామాలు విస్తరించుకున్నాయి. రాజాదరణకంటే ఎక్కువగా ప్రజల, వ్యాపారవర్గాల తోడ్పాటువల్లనే ఇది జరిగింది. భౌగోళికంగా ఈ వ్యాప్తి అత్యధికంగా కృష్ణాలోయలోనూ, కళింగప్రాంతంలోనూ కేంద్రీకృతం అయింది (కళింగ బౌద్ధ కేంద్రాలకి ప్రసిద్ధిచెందింది). ఆంధ్రదేశంలో శాతవాహనులు విస్తరించడం, రాజధానిని ధాన్యకటకానికి మార్చడం క్రీ.శ. మొదటి శతాబ్దంలో ముఖ్యమైన పరిణామాలు. ఆంధ్ర తీరప్రాంతం రోమన్ వాణిజ్య కేంద్రం కావడం, వాణిజ్య సముదాయం ఆంధ్రతీరం నుంచి తామ్రలిపిని, దక్షిణ ప్రాచ్య ఆసియా దేశాలని విశ్లేషించుకోవడం ఇందుకు హేతువులు. ఈ పరిణామాలవల్ల సంపద పెరిగింది. శాతవాహన రాజధాని ధాన్యకటకంలోనూ, వెనకతట్టు వాణిజ్య మార్గాల్లోనూ బౌద్ధ సంఘాలు వెలిశాయి. దీనికి స్థానిక ప్రభువుల తోడ్పాటూ వుంది. కృష్ణాజిల్లాలోని ఘంటసాల, చేబ్రోలు, బుద్ధం, విజయవాడ, నందయపాలెం, కర్లపాలెం, బాపట్ల, గరికపాడు, పెదమద్దూరు, పెనుమాక, సీతానగరం, వైకుంఠాపురం, వేల్పూరు, నాగార్జునకొండ; గోదావరిలోయలోని పెదవేగి, అరుగొలను, కొడవలి, పిఠాపురం, ఆదుర్రు తదితర ప్రాంతాలు; శారద - వంశధారలోయల్లోని తోట్లకొండ, శ్రీకాకుళం, జామి, రామతీర్థం, కళింగపట్టణం మొదలైనవి; గుండ్లకమ్మలోయలోని దూపాడు, కుక్కట్లపల్లి మణికేశ్వరం; పెన్నలోయలోని రామతీర్థం, అదాపూర్ మొదలైనవి; కళింగ - స్వర్ణముఖిలోయలోని కొణథూర్, దామిరాయి; మధ్యగోదావరి లోయలోని కోటిలింగాల, పైషాగామ్, ఫజిరి; మూసీ నదిలోయలోని గాజులబండ, తిరుమలగిరి, కొండాపూర్ మొదలైనవి వీటిలో వున్నాయి (అధ్యాయం 15, 7వ పటం చూడండి).

ఆరామస్థలాలు వృద్ధి చెందడం, పైన చూసినట్టు దేశీయ, నౌకావాణిజ్యాలవల్ల జరిగింది; వాణిజ్య శ్రేణులు, విడిగా గహపతులు, వర్తకులు, మహానావికులు మొదలైనవాళ్లు ఈ సంఘాలకి ధారాళంగా విరాళాలు యిచ్చి తోడ్పడ్డారు (హనుమంతరావు ప్రభృతులు 1993 : 64 - 70). ఆంధ్రదేశంలో బౌద్ధ మతం జనాదరణ విశేషంగా పొందిందని ఎంతో సమాచారం ఆధారంగా హనుమంతరావు వివరిస్తారు. "బౌద్ధమతం రాజాదరణ లేకుండా" దానికి అదే వృద్ధి చెందిందన్న అంశాన్ని నొక్కి చెపుతారు. దీనికితోడు "దాన" అన్న భావన గొప్ప ఆదరణపొందింది. హెచ్.పి.రే (1994 : 195) వ్యాఖ్యానించినట్టు ...

దానంచేసే వస్తువుతోబాటుగా సంఘాలకి కానుకలు దానం చేసేందుకు వాడే పదబంధం కూడా పరివర్తనవల్లా, మార్పువల్లా విశిష్టం అయింది. దానంచేసే వస్తువుతోబాటుగా

సంఘాలకి కానుకలు దానం చేసేందుకు వాడే పదబంధం కూడా పరివర్తనవల్లా, మార్పువల్లా విశిష్టం అయింది.

కరితం అనే మాటను క్రీస్తు శకానికి పూర్వం వాడేవారు. భార్హూట్, సాంచిలలో ఆంధ్రదేశ శాతవాహన, ఇక్ష్వాకు శాసనాలలో దాన అన్నమాట తరచుగా క్రీ.శ. రెండు మూడు శతాబ్దాలలో కనిపిస్తుంది. దాన, దేయ ధమ్మ అనే రెండు మాటలు ఒక దానికొకటి పూరకంగా వుండేవి. దానమిచ్చిన వస్తువును ఇవ్వదగిన ఘనమైందిగా చూసేవారు.

'ధమ్మం'లో వచ్చిన మార్పులు - మహాయాన, బుద్ధుని విగ్రహాలని పెట్టడం, బోధిసత్త్వులు - ప్రజల్ని సంఘానికి చేరువచేశాయి. ప్రయాణంలో అష్టప్రమాదాలనుంచి రక్షించేవానిగా అవలోకితేశ్వర భావన వణిజుల్ని, నావికుల్ని ఆకట్టుకుంది (ఇదీ ఆధారం : పుట 153).

ఆంధ్రదేశంలో ఇక్ష్వాకుల కాలంలో రాజధాని విజయపురి బౌద్ధ కార్యకలాపాలకి నాడీకేంద్రం అయింది. అవరశైలీయులు, చౌతియులు, బాహుశ్రుతియలు, మహిషాసికాలు, స్థవీరులు లాంటి అనేక శాఖలు వచ్చాయి. విజయపురి, గోలి మొదలైనచోట్ల బౌద్ధ కార్యకలాపాలు తామరతంపరగా అల్లుకుపోవడానికి శ్రీపర్వతంతో ఆచార్య నాగార్జునునికి సంబంధం వుండడం, మహాయాన ఆదరణ పొందడం లాంటివి ప్రముఖమైన కారణాలు. విజయపురిలో బౌద్ధ ప్రాభవానికి చామితిశ్రీ, కొడుబలిసిరిలాంటి వాళ్ల రాజాదరణ, సామాన్య భక్తులు, వర్తకులు మొదలైనవి వాళ్ల ఆదరణకు కారణాలు. క్రీ.శ. నాల్గో శతాబ్దం నుంచి ఇక్ష్వాకు అనంతర దశలో కృష్ణానది ఉత్తరాన విష్ణుకుండినులు వచ్చారు, దక్షిణ ప్రాంతంలో పల్లవులు వచ్చారు, ఉత్తర తీరభాగంలో గాంగులు మొదలైనవాళ్లు వచ్చారు. దానివల్ల, బ్రాహ్మణ మతం వికసించడంవల్ల, రాజాదరణ లుప్తంకావడంవల్ల, ఇండో-రోమన్ వాణిజ్యం దిగజారడంవల్ల బౌద్ధకేంద్రాలు స్తబ్దం అయిపోయాయి.

ఈ దశలో ప్రముఖంగా వున్న కేంద్రాలు, ధాన్యకటకంతోబాటుగా విజయపురితో బాటుగా వున్నవి : గుంటపల్లి, శాలిహుండం, అల్లూరు, ఘంటసాల, శంకరం, నేలకొండపల్లి, కళింగపట్నం, ఇంద్రవలంగర, పసలపూడి, బుద్ధం, తాడికొండ, రామతీర్థం, చైతన్యపురి (హైదరాబాద్), జగ్గయ్యపేట (పదిహేనవ అధ్యాయం చూడండి).

అంతేకాదు, క్రీ.శ.400 ప్రాంతంనుంచి, ఉత్తర భారతంలో మాదిరే ఆంధ్రదేశంలో కూడా సామాజిక - ఆర్థిక కార్యకలాప కేంద్రంగా దేవాలయం ఆవిర్భవించింది. ఈ కాలంలో వ్యవసాయం అభివృద్ధిపైన ప్రధానంగా దృష్టిలగ్నమైంది. అనేక

బ్రహ్మదేయాలని కలిగించారు. రామ, కృష్ణ అవతారాలని ఆలంబన చేసుకుని భక్తి ఉద్యమం ఆంధ్రలో శైవ, భాగవత ఆరాధనల వృద్ధిమీద ప్రభావం కలిగించింది. బుద్ధుణ్ణి విష్ణువు అవతారంగా చేర్చుకోవడంతో బౌద్ధమత ప్రత్యేకతకి భంగం కలిగింది. విష్ణుకుండినులలో అధికశాతం మంది వైష్ణవులని, వాళ్ల శ్రీపర్వతస్వామి నారాయణ విష్ణు అవతారం అయిన బుద్ధుడని హనుమంతరావు ప్రభృతులు అభిప్రాయపడుతున్నారు (1993 : 25 పుట). బౌద్ధమతం రాజాదరణ పొందినట్టు విష్ణుకుండినుల నాటి శిలాశాసనాలు తెలియజేస్తున్నాయి. హైదరాబాద్ చైతన్యపురి దగ్గర గోవిందరాజ విహార గురించి క్రీ.శ.400 నాటి శాసనంలో వుంది. కడపజిల్లా పుష్పగిరి దగ్గరవున్న పుల్లేహగిరి థేరవాదుల నివాసంగా వుంది (జెఇఎస్ ఐ xi : 95).

ఇంద్రపురంలో విహారాలు నిర్మించినట్టు విష్ణుకుండిన మొదటి గోవిందవర్మ గురించి చెపుతారు. రణపాశపురం దగ్గర నిర్మించిన విహారాన్ని సిలోన్ బౌద్ధ సన్యాసులకి అర్పించారు. గుంటుపల్లిలోని బౌద్ధా ఆరామాలంతగా శంకరం దగ్గర మహాయాన చైత్య, విహారాలు తొణికిసలాడాయి. నేలకొండపల్లిలో క్రీ.శ.మూడో, నాల్గో శతాబ్దాల్లో వచ్చిన మహాయాన బౌద్ధ సంఘం గొప్ప నరంభ కేంద్రంగా వుండేది. మహాయానశాఖ ప్రాబల్యం పొందింది. తుమ్మలగూడెం శాసనంలో మొదటి గోవిందవర్మకి వాడిన విశేషణం 'ఉత్తవదిత మహాబోధిచిత్త'. మహాయాన బోధనల్లోని సారభూత అంశాన్ని ఇది తెలియచేస్తుంది. బోధనల ప్రకారం "బోధిచిత్తం" (వికాసహృదయం) సకల జీవరాశి సంక్షేమం కోసం సాధించిన ఎవరైనా దీర్ఘకాలంలో బుద్ధుడవుతాడు. దశబల, చతుర్వైశద్య, అష్టాఅవెనికధర్మ అని పత్రంలో కనిపించే త్రివిధ సూత్రావళి బుద్ధుని నిర్వచనం గురించి చెపుతుంది. ఇది మహాయాన మతం చెపుతున్న విషయం. బుద్ధుని ఇతర లక్షణాల గురించీ ప్రస్తావిస్తున్నాయి. వీటిలో కరుణ, ముప్పైరెండు మహాపురుష లక్షణాలు (మహాత్మ లక్షణాలు) వున్నాయి. వీటికితోడు 'ధర్మశూన్యత' భావన సూచన వుంది (శంకర నారాయణ 1978 : 142 – 43). ఆ కాలంనాటి అత్యంత విశిష్ట పార్శ్వం, "విహార"కు సంబంధించి తుమ్మలగూడెం పత్రంలో ప్రతిఫలించింది. ధర్మసంగ్రహం సంప్రదాయంలో అనుసరించే త్రివిధ "యానాల" గురించే కాకుండా, ఇంద్రభట్టారక మహావిహారంలో ఈ మూడు రకాల బౌద్ధ భిక్షువులూ వుండేవారని ఇది తెలియచేస్తోంది (ఇదే ఆధారం). మతపరిణామాలు చలన శీలంగావున్న కాలం అది. అలాంటి నేపథ్యంలో అశ్వమేధయాగంలాంటి క్రతువుల్ని చెయ్యడం, బోధిచిత్త భావనను విశ్వసించడం, సకల ప్రాణికోటికి భద్రత కలిగించే కార్యంగా బౌద్ధ ఆరామాలకి దానాలు చెయ్యడమూ రాజులకి సహజం. మొదటి విక్రమాంధ్ర దానపత్రం క్రీ.శ.488 నాటిది. అసనపురకి చెందిన మహావిహార సంఘానికి చేసిన దానం గురించి అది తెలియచేస్తుంది. జీలకర్రగూడెం దగ్గరవున్న అసనగూడెం ఇదేనని గుర్తించారు (సేన్ ప్రభృతులు 2004 : 172).

## వజ్రయాన

మహాయానం నుంచి సకల రీతుల్లోనూ వున్న తాంత్రిక బౌద్ధం పుట్టుకొచ్చింది. ఇదే వజ్రయానం. తాంత్రిక మతంలో సాధారణంగా మంత్ర, ధరణి, మార్త, దేవి దేవుళ్ల ఆరాధనలు మైథున, మద్యంలాంటి యోగాచారాలు మిళితమై ఉంటాయి. వజ్రయానానికి ప్రాచీన, ప్రాచుర్యంగల స్థావరం ఆంధ్రదేశం అని ఎల్.ఎమ్.జోషి (1967) భావిస్తారు. అనేక బౌద్ధ సంప్రదాయాల సమాచారాన్ని పోగుచేసి చూస్తే, ధాన్యకటకం వజ్రయాన కేంద్రంగా వుండేది. అక్కడ "కాలచక్ర" రీతిని బుద్ధుడు వివరించాడు. ధాన్యకటకమే ధరణికోట. ధరణులకోట. ఆ సాహిత్యం చెపుతున్నట్టు శ్రీపర్వత – ధరణికోట తాంత్రికాచారాల ఆవాసంగా వుండేది. సిద్ధనాగార్జునుడు శ్రీపర్వతం, ధాన్యకటకాల్లో నివశించేవాడు. తార దేవతను ఆరాధించి మహాకాల, కురుకుళ్ల తంత్రాలని పొందాడు. అతనికి రససిద్ధి, వజ్రయాన సిద్ధి ప్రాప్తించాయి. సిద్ధ నాగార్జునుడు శ్రీ పర్వత ధాన్యకటకంలో చురుగ్గా కార్యకలాపాలు నిర్వహించాడని, క్రీ.శ.ఆరో శతాబ్దం నుంచి తాంత్రిక బౌద్ధం పుంజుకుందనీ హనుమంతరావు ప్రభృతులు (1993 : 126) క్రీ.శ. ఆరో శతాబ్దంనాటి జగ్గయ్యపేట శాసనం ఆధారంగా అభిప్రాయపడుతున్నారు.

భారతదేశ మహత్తర చారిత్రక వ్యక్తుల్లో బుద్ధుడు ఒకరు. ఆయన కపిలవస్తులో క్రీ.పూ.563లో జన్మించాడు. అది మగధ మహాజనపథ కేంద్రం. భారత – నేపాల్ సరిహద్దుల్లో వుంది. ఆ కాలంలో దేశ మత తాత్విక భావనల్ని బ్రాహ్మణ మతం గుప్పిట్లో పెట్టుకుంది. నిర్భీతిగా, వారిమధ్య స్వేచ్ఛతవుండే లోకాయతులు వైదికమత సంప్రదాయక విశ్వాసాల్ని, సమాజంలో వాటి వినియోగాన్నీ ప్రతిఘటించారు. ఈ రెండు విపరీత ధోరణులూ పక్కపక్కనే వర్ధిల్లాయి. ఒక దాన్నొకటి సర్వదా ప్రతిఘటించుకుంటూనే వుండేవి. ఆ దశ 64లో విభిన్న తాత్విక సిద్ధాంతాలు వుండేవని బ్రహ్మజల సుత్త, దిఘానికాయ అంటున్నాయి.

## బౌద్ధమతం ప్రవేశించే నాటికి ఆంధ్రలో పరిస్థితులు

ఆంధ్రదేశం ఆర్యచింతనా ప్రభావం కిందికి కనీసం క్రీ.పూ. ప్రథమ సహస్రాబ్ది ఆరంభం నాటికే చేరింది. ఈ దశలో ఆంధ్రదేశం బృహచ్ఛిలాయుగ ఆచారాల్ని అనుసరిస్తూ వుండేది. మృతదేహాల్ని వెల్లడిగా వదిలెయ్యడమో దహనం చెయ్యడమో

జరిగేది. తర్వాత ముఖ్య శల్యాల్ని సంచయంచేసి, వాటిని లోతైన గోతుల్లో పాతడమో, రాతి శవపేటికల్లో పెట్టడమో చేసేవారు. ఆ దరిమిలా ఆ కంతచుట్టుతా, లేకపోతే శవపేటిక చుట్టూతా గండశిలల్ని వృత్తాకారంగా పేర్చేవారు. ఇవీ ఆనాటి ఆచారాలు. నిజానికి బుద్ధుని శారీరక అవశేషాల్ని ఒక తీరులో వుంచే పద్ధతి ఆనాడు వున్న బృహచ్ఛిలా ఆచారాన్ని గుర్తుకు తెస్తుంది.

మహాయాన బౌద్ధంలో స్తూప ఆరాధన మీదనే ఎక్కువ గురి. ఇందులో బుద్ధుని దైహిక అవశేషాలు లేదా అర్హతలు, పదిలపరుస్తారు. బౌద్ధులు ఆచరిస్తున్నట్టు సమాధుల్లో దైహిక అవశేషాల్ని ప్రతిష్ఠించడం అనేది క్రీస్తు పూర్వకాలంలో దక్షిణ భారతంలో కొత్తగా పుట్టుకొచ్చిన ఆచారమేం కాదు. బౌద్ధస్థూపాల్లోనూ, బృహచ్ఛిలా సమాధుల్లోనూ విగతజీవుల అవశేషాలు నిక్షిప్తం అవుతాయి. అవి గతించిన వాళ్లకి ఆరాధన అర్పించేందుకే ఉద్దేశించినవి. రెండింటికీ ప్రదక్షిణా మార్గాలు చుట్టూ వుంటాయి.

## భాష, లిపి

ప్రాచీన హిందూ పవిత్ర గ్రంథాలన్నీ – వేదాలు, బ్రాహ్మణులు, ఉపనిషత్‌లు, సూత్రాలు, పురాణాలు – సంస్కృతంలో కూర్చినదే. సామాన్యజనాలకి కష్టం, అందవు, అర్థంకావు. సూత్రానంతర కాలంలో, ముఖ్యంగా మనువు తర్వాత సంస్కృత అధ్యయనం "ద్విజ" వర్ణాలకే పరిమితం అయిపోయింది. దాంతో హిందూ సమాజంలో అధిక సంఖ్యాకులు దూరమవ్వడం జరిగింది.

క్రీ.శ. మూడో శతాబ్దంలో మౌర్య చక్రవర్తి అశోకుడు పెద్ద విప్లవం తీసుకువచ్చాడు, బ్రాహ్మీలిపిని ప్రమాణంచేసి, దాన్నే ప్రాకృత/ పాళీ భాషలలో దేశం ఈ మూలనుంచి ఆ మూలదాకా ప్రచారం చేశాడు. బౌద్ధుల సాహిత్యం యావత్తూ మొదట్లో పాళీ భాషల్లోనే వుంది. అదే ప్రజల భాష. స్థానిక భాషా పదాలు ఎన్ని సాధ్యపడితే అన్ని అందులో మిళితం అయ్యాయి. దీనివల్ల స్థానిక భాషలతో సన్నిహిత బంధం ఏర్పడింది. క్రీ.పూ. ఆరో శతాబ్దంలో తూర్పు భారతంలో మహావీరుడు, బుద్ధుడు స్థానిక భాషలోనే ఉపదేశం చేశారు. క్రీ.పూ. మూడో శతాబ్దంలో మౌర్య చక్రవర్తి అశోకుడు, దరిమిలా రెండు శతాబ్దాల తర్వాత ఖారవేలుడు పాళీనే ప్రజాసంబంధాలలో ఉపయోగించారు. బుద్ధుడు తన జీవితంలో ఎక్కువ కాలాన్ని మగధలోనే గడిపాడు. ఆ ప్రాంత భాషలోనే తన బోధనలు సాగించాడు. అంచేత బుద్ధుడు ప్రజలతో భాషించిన మగధ పాళీలోనే తొలి బౌద్ధ గ్రంథాలు వెలువడ్డం సహజం.

## ఆంధ్రలో బౌద్ధ శాఖలు

బుద్ధుని జీవిత కాలంలోనే బౌద్ధసంఘాలలో భిన్నాభిప్రాయాలు, చీలికలు తలెత్తినట్టు బౌద్ధ గ్రంథాల్లో వుంది (దత్తు 1945 : 34 – 47). వైశాలిలో జరిగిన రెండో బౌద్ధ సంగీతిలో మొదటిసారి పెద్ద చీలిక వచ్చింది. బుద్ధుని మహాపరి నిర్వాణం తర్వాత 116 ఏళ్ళకి, అశోకుని కాలంలో ఇది జరిగింది. ఉజ్జయిని బౌద్ధభిక్షువులు పది నూతన ఆచారాలలో – దశవత్తుని – నిమగ్నం అవడంవల్ల ఈ సంగీతి అగత్యం ఏర్పడిందని అంటారు. వాటిని సంప్రదాయానుసారులైన సన్యాసులు ఆమోదించలేదు. అయితే కారణం ఇది కాదనీ, మహాదేవ ప్రతిపాదించిన పంచసూత్రాన్ని గురించి చర్చించేందుకు సంగీతి ఏర్పాటైందని మరో భావన వుంది. దీన్ని భవ్య, వసుమిత్ర, వినీతదేవ, టిబెట్ చరిత్రకారుడు తారానాథ్ బలపరుస్తున్నారు. "దశవత్తుని" ఒక్టి క్రమశిక్షణాయుతమైంది, మహాదేవుని పంచసూత్రాలు సిద్ధాంతపరమైనవి. ఈ రెండు రకాల అభిప్రాయాల్ని ఒకలా వివరించవచ్చు. క్రమశిక్షణ సూత్రాలతో జీవిక ప్రారంభమైంది, త్వరలోనే సైద్ధాంతిక విభేదాలు చోటుచేసుకున్నాయి. మహాసాంఘికులు మహాసంగీతిలో గురుసిద్ధాంతాల్ని పునశ్శోధించడానికి సిద్ధమయ్యారు (దత్తు ఐహెచ్‌క్యు vi : 640).

మహాదేవ ఈ సంగీతిలో "అర్హతు"లకు సంబంధించి అయిదు సూత్రాల్ని ప్రతిపాదించాడు. వాళ్లు సంఘ రెండు శాఖలుగా చీలేటట్టు చేశారు. ఆ శాఖలు మహాసాంఘికాలు, స్థవిరవాదులు. మహాదేవుని ప్రతిపాదనల్ని ఉధృతంగా సమర్థించిన వైశాలి సన్యాసులు స్థవిర పెద్దల సంఘంనుంచి విడిపోయారు. ఓ కొత్త శాఖను ప్రారంభించారు. మహాసాంఘికుల శాఖ అని దానికి పేరు పెట్టుకున్నారు. అశోక చక్రవర్తి పాటలీపుత్రంలో మూడో సంగీతి ఏర్పాటుచేశాడు (లామోట్ 1962 : 272). ఆసంగీతిలో థేరవాదులు (లేదా విభజ్జవాదులు) ఆధిపత్యం సంపాదించారు. మొగ్గలిపుత్త తిస్స అధ్యక్షతన అది జరిగింది. మిగిలిన వాళ్లని సంఘం నుంచి బహిష్కరించారు.

స్థిరవాదులు తర్వాత పదకొండు శాఖలుగా చీలిపోయారు, హీనయాన అనుయాయులుగా వుంటూనే మహాసాంఘికులు సప్తశాఖలుగా విడిపోయారు. క్రమేణా హీనయాన సిద్ధాంతాలకి తిలోదకాలు ఇచ్చారు. ఆ రకంగా మహాయాన మతం ఏర్పడింది. "భిక్షు వర్షాగ్ర పృచ్ఛ" గ్రంథ రచయిత వినీత దేవుడు పద్దెనిమిది శాఖల పేర్లు సంకలనం చేశాడు. ఇందులో స్థవిరలు, మహాసాంఘికులు ఈ విభాగాలుగా వున్నారు (ఇదే ఆధారం : 530).

- పూర్వసేలియులు, అపరసేలియులు (నాగార్జున కొండ అపర మహాలిన సేలియులు) హైమవతులు, లోకోత్తర వాదినలు, ప్రజ్ఞాప్తి వాదినులు వున్న మహా సాంఘికాలు.
- మహాసారస్వత వాదినులు, కశ్యపీయలు, మహిషాశకులు, ధర్మగుప్తులు బాహుశ్రుతీయులు, తమరనతీయులు వున్న సర్వధివాదులు.
- కురుకువియకలు, అవంతికులు, వఫ్ఠిపుత్రాయులు వున్న సమ్మతీయులు.
- జీతవనియులు, అభయగిరివాసినులు, మహావిహార వాసినులతో కూడిన స్థవిరులు.

చైత్యక, పూర్వసేలియ శాఖలు మహాదేవ శాఖకు చెందినవని తారానాథ్ అంటారు (హనుమంతరావు ప్రభృతులు 1973 :78). చైత్రకులు, పూర్వసేలియలు ఆంధ్రలో మాత్రమే వుండడంవల్ల, అశోకుని సమకాలికుడైన మహాదేవునికి ఆంధ్రలో సంబంధం వుండి వుండచ్చు. మహా సాంఘిక శాఖలు మళ్లీ రెండు విభాగాలుగా ఉపవిభజితం అయాయి. మహాసాంఘికులు, చైత్యాలు (లేదా లోకోత్తరవాదులు). "కథావత్తు" వ్యాఖ్యలో రాజగిరిక, సిద్ధార్థిక, పూర్వసేలీయ, అపర సేలీయ శాఖలు అంధక శాఖలని వుంది. చేయిక లేదా చేతికియ (ఇదే ఆధారం : 79 - 80), పూర్వసేలీయ, అపరసేలీయ కూడా మహాసాంఘిక శాఖనుంచి ఉద్భవించినవే. బౌద్ధశాఖలు మొత్తం పద్దెనిమింటిలోనూ తొమ్మిది ఆంధ్రలో వున్నవే. (ఇదే ఆధారం 75). అవి :

1. మహాసాంఘిక లేక ఆర్య సంఘీయ (నాగార్జున కొండ)
2. పూర్వ సేలీయ (అమరావతి, అల్లూరు)
3. అపరసేలీయ (నాగార్జునకొండ, ఘంటసాల)
4. రాజగిరిక (అమరావతి)
5. చైత్రక (అమరావతి)
6. బహుశ్రుతీయ (నాగార్జునకొండ)
7. మహాశాసక (నాగార్జునకొండ)
8. ఉత్తరశైలీయ (బవికొండ, తోట్లకొండ మొదలైన కళింగ ప్రాంతం)
9. సిద్ధార్థిక

వీటి ముఖ్యస్థావరాలు ఎక్కడ వున్నాయో, ఆ శాఖల ప్రత్యేక సిద్ధాంతాలేమిటో చూద్దాం.

**మహాసాంఘికులు లేదా ఆర్యసంఘీయులు :** రెండో సంగీతి సమయంలో మహాసాంఘికశాఖ పుట్టుకొచ్చింది. ఇదే నేరుగా మూల సాంఘిక నుంచే వచ్చి వుంటుంది. అది ఉత్తరాది నుంచి పాటలీపుత్రం నుంచి ఒరిస్సాగుండా ఆంధ్రదేశంలోకి వచ్చింది. దాన్నుంచి ఆంధ్రశాఖలు పుట్టుకొచ్చాయి. నాగార్జునకొండలో స్తంభ శాసనం వుంది (ఇది xx : 17). అది సిరివీరపురుషదత్త భదంత ఆనందరాజు పాలనాకాలం ఎనిమిదో సంవత్సరం నాటిది. ఆ రాజు అవరశైల శాఖ మహాచైత్య పునరుద్ధరణ కార్యక్రమానికి అధ్యక్షుడు. ఇతను ఆర్య సంఘ దేశికుల అంతేవాసి అని ఆ శాసనంలో వుంది. నాగార్జున కొండ దగ్గరలోనే కాకుండా ఆర్య సంఘీయుల ప్రస్తావన వున్న శాసనాలు శ్రీకాకుళంజిల్లా శాలిహుండంలో, పశ్చిమ గోదావరి జిల్లా గుంటుపల్లిలో లభ్యమయ్యాయి (హనుమంతరావు 1998 : 118).

ఆదినుంచీ ఆంధ్రలో మహాసాంఘిక శాఖే ఆదరణ పొందింది. నాగార్జున కొండలో లభ్యమైన ఒక శాసనంలో "అరివహాఘున" (ఆర్యసంఘ) ప్రస్తావన వుంది (ఇదే ఆధారం : 112). కట్టుచెరువు శాసనంలో ఆర్యభిక్షు సంఘ ప్రస్తావన వుంది. శాలిహుండం కొండమీద మృణ్మయపాత్ర శకలాలు దొరికాయి. వాటిమీద శాసనం వుంది, అందులో ఆర్యానాఘునా, హనస, నాఘన అని రాసివుంది. పురాలిపి ఆధారంగా చూస్తే క్రీ.శ. ప్రథమ, తృతీయ శతాబ్దాల మధ్యనాటిది అయివుండాలి. సంస్కృతంలో ఆర్యసంఘ అంటే మహాసంఘ అనే అర్థం.

వినయగ్రంథాల చైనా శీర్షికలు మహాసాంఘిక అనే పదాన్ని సాంఘిక అని క్లుప్తీకరించారు (దత్తు ఇహెచ్క్యు vi). ధాన్యకటకంలో లభ్యమైన ఒక శాసనంలో (బర్గెస్ 1887 : 105) "హంఘిగహవతిప్రతస దుసికస" అని వుంది. దుసిక మామూలు లౌకిక ఆరాధకుడు, "గహపతివుత" అనే మాట దీన్ని తెలియచేస్తుంది. అతను ఒక 'హంఘి', అంటే సంఘసభ్యుడు అని. సంఘంలో లౌకికులకు స్థానాన్ని కల్పించింది మహాసాంఘిక శాఖలే. అంచేత దుసిక మహా సాంఘికుడై వుండాలి.

ఆంధ్ర బౌద్ధులకు వాళ్లదైన మత ధర్మసూత్రాలు వుండేవని అమరావతి నాగార్జునకొండ శాసనాలనుబట్టి తెలుస్తోంది. అమరావతి స్థూపంలో 'వినయధార', మహావినయధార అనే పదాలు వున్నాయి (ఇదే ఆధారం : 162). రెండో పదం చూస్తే మహా సాంఘికులు తమ "వినయ"ను మహావినయ అని పిలుచుకునే వారని తెలుస్తుంది. నాగార్జునకొండ శాసనాల్లో మహావినయ ననుసరించే "అపర మహావినసేలీయుల" గురించిన ప్రస్తావన తగులుతుంది. నాగార్జునకొండ శాసనం ఒకదాంట్లో దిఘూహొజ్జియ

నికాయధర, పంచమతికధర అన్న ప్రస్తావన వుంది (ఇఐ xx : 19). పాళీ సాధారణంగా థేరవాదానికి చెందింది. ఇందులో ధర్మధార, వినయధార, మతికధార ప్రస్తావనలున్నాయి కాని నికాయధార ప్రస్తావనలు లేవు (దత్తు ఐహెచ్‌క్యు vii : 636).

బౌద్ధసన్యాసుల్ని విభాగించేటపుడు బుద్ధఘోషుడు దిఘాచనకలు, మజ్జమచనకులు, సమ్యుత్త ఛనకులు, అంగుత్తర ఛనకులు అని విభాగం చేసేడు గాని నికాయధరుల ప్రస్తావన చెయ్యడు (ఇదే ఆధారం). అంచేత శాసనంలో వున్న నికాయధార అంటే థేరవాద శాఖకు చెందని బౌద్ధశాఖకు సంబంధించింది అనుకోవాలి. కాబట్టి అది మహాసాంఘిక శాఖే అయి వుండాలి.

మహా సాంఘికులకు వాళ్ల సొంత అభిధమ్మం వుండేదని, కాని అది పంచభాగాలుగా వుందని (పంచమంతిక) హ్యుయన్‌త్సాంగ్ రాశాడు (ఇదే ఆధారం). వాళ్ల "వినయ" కూడా అయిదు భాగాలుగానే వుంది (వాట్టర్స్ 1961 : 216 - 217). అసలు "వినయ" సముచిత స్థానం "నికాయ"ల తర్వాత. అంచేత పై శాసనంలోని పంచమతిక అంటే మహాసాంఘికుల వినయ అని మాత్రమే అర్థం.

తేరవాదులకీ, మహాసాంఘికులకీ మధ్య రెండు ముఖ్యమైన సిద్ధాంత విభేదాలు వున్నాయి. మొదటిది, థేరవాదులు అష్టదీప, అష్టశరగి నమ్ముతారు. అంటే స్వయందమనం (ఇదే ఆధారం : 649). అంధకులు పుణ్యాన్ని ధారపొయ్యడం భావాన్ని పెంపొందించారు. శాసనాలు దీన్ని ధ్రువపరుస్తున్నాయి (హనుమంతరావు ప్రభృతులు 1993 : 77). రెండవది, అంధకులు "నిర్వాణ" అంటే సానుకూల నిర్దుష్ట స్థితి అన్న భావనతో వుంటారని, "నిర్వాణ సంపత్తి సంపాదక" గురించి భాషిస్తారని "కథావత్తు" (ఇఐ xx : 19) చెపుతుంది. నిర్వాణం స్వయం సాధన అని, పరమ ఆనందాన్ని కలిగించే వస్తువుకాదని భావించే థేరవాదులకి ఇది ఎంతమాత్రం మింగుడుపడదు, అంచేత నిర్వాణ సంపత్తి సంపాదక అన్నదాన్ని మహాసాంఘికులు తప్ప మరే శాఖా ప్రకటించదు.

అమరావతి, నాగార్జునకొండ, ఇంద్రపాలనగర, ఆదుర్రు మహాసాంఘికుల కేంద్రాలు. కొన్నితావుల్లో, ముఖ్యంగా అమరావతి, నాగార్జున కొండలలో మహాసాంఘికులు వున్నట్టు, ఆరామాల నిర్వహణ చైత్యవాదుల పూర్వశైలుల, అపరశైలుల లేక అపరమహావనశైలుల అధీనంలోవున్నట్టు చెప్పే ఆధారాలు లభ్యమయ్యాయి. చైత్యవాదులు, పూర్వశైలులు, అపరశైలులు మహాసాంఘకుల నుంచి పుట్టుకొచ్చారన్న భావం సహేతుకం అని తోస్తుంది. వీటిలో చైత్యవాదులదే ప్రాచీనశాఖ, శైలశాఖలు స్థానిక అంతరాలు. ఈ అభిప్రాయాన్ని ఒక ముఖ్య ఆధారం బలపరుస్తోంది. అది వసుమిత్రుని పద్దెనిమిది శాఖల గ్రంథానికి చైనా అనువాదం. పదిహేనవ అధ్యాయంలో ఇలా వుంది :

> మహాదేవుని ధర్మవిరుద్ధ మతాన్ని సమర్థించే అనుయాయులు 200 ఏళ్ల మధ్యకాలంలో, మతసన్యాస దీక్షను తీసుకుని, మౌంట్ అబూ చైత్యంలో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. మహాసాంఘికుల నుంచి మళ్లీ మూడు ఇతర శాఖలు పుట్టుకొచ్చాయి. అవి చేతిక, అపర, ఉత్తర శైల శాఖలు. చైతికలే సేలియలనీ, అంధక శాఖలని ప్రసిద్ధి చెందాయి (బీల్ 1886 : 299 - 302).

**మహిశాసకశాఖ :** రాజగృహలో జరిగిన మొదటి బౌద్ధసంగీతి తర్వాత (క్రీ.పూ.483 గాని 487 గాని) మహిశాసక శాఖలు ప్రసిద్ధిపొందాయి. అంటే ఈ శాఖ ఆవిర్భావం మహాసాంఘికులకంటే ముందే జరిగిందన్నమాట. మహిశాసక "వినయ" పూర్ణ అనే వ్యక్తికి ప్రత్యేకించి పెద్ద పీట వేసింది (కుల్లవగ్గ xi : i : ii). ఆయన తన అనుయాయుల్ని మహిశాసిక శాఖగా నడిపించాడు. బుద్ధుణ్ణి కలుసుకోవడానికి బావరి పంపిన శిష్యుల్లో ఆయన వున్నాడు (పరయనవగ్గ, సుత్తనిపాట). బావరి పదహారుమంది శిష్యుల్ని బుద్ధుని కలవడానికి పంపించాడు. వాళ్లల్లో ఒక్క పింగియ మాత్రమే వెనక్కి తిరిగి వచ్చాడు. మిగిలిన వాళ్లు ఏమయ్యారో తెలియదు. పూర్ణశ్రీవస్తిలోనే దిగడిపోయివుంటాడు. దరిమిలా ఆ సోపాన శ్రేణిలో ప్రాముఖ్యం పొంది వుంటాడు. చాలామంది అనుయాయులతో ఒక శాఖను స్థాపించాడు. తన ప్రాంతం పేరుమీదనే దాన్ని వ్యవహరించి వుంటాడు. అది మహిశాసక. అంతముందు శాఖ సిలోన్ వెళ్లింది. ఆంధ్రదేశం గుండానే వెళ్లివుండాలి. నాగార్జునకొండ శాసనంలో ప్రస్తావితం అయిన (ఇవి xx) మహిశాసికులు, ఆ శాఖవారసులై వుండాలి.

గుంటుపల్లి దాన శాసనంలో భలగోమ మండప దానం చేసినట్టు వుంది. ఇతను కళింగ మహిషన్ ప్రభువైన మహామేఘవాహనం వంశమహారాజు సిరిసద రాయసగాడు. గుంటుపల్లిలోని బౌద్ధ ఆరామం విధుండనగరం కావచ్చని ఆర్.సుబ్రహ్మణ్యం (1968 : 21) అంటారు. దీని ప్రస్తావన ఇక్ష్వాకురాజు ఎహువల బాంతములు (క్రీ.శ. మూడో శతాబ్దం) కాలంనాటి తామ్రపత్ర దాన శాసనంలో వుంది. ఇటీవలే అది పంతగండిగూడెం దగ్గర లభ్యమైంది. ఇది నుంటుపల్లి పరిసరాల్లో వున్న కాళ్లచెరువు శివారు. గుంటుపల్లి, దాని పరిసర ప్రాంతాల్లో రాతిలో తొలుత బౌద్ధనహు, విహారసముదాయం వున్నాయి. ఇవి మహిశాసకుల రాజధాని అయిన విధుండనగరలో (టాలెమీ చెప్పిన పిద్యుండ) భాగం అయివుండాలి. దీన్ని జైన మతావలంబి అయిన ఖారవేలుడు నేలమట్టంచేసి గార్ధబాలతో దున్నించాడు. పురాణాల్లో ప్రస్తావితం అయిన దక్షిణాగిరి గుంటుపల్లి దగ్గర వున్న మహానగర పర్వతం ఒకటే కావచ్చు. ఇదే బహుశా మహిశాసకుల ముఖ్యపట్టణం అయివుండచ్చు.

మహిశాసకులు సారస్వతవాదుల "సబ్బంఅత్తి" సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తారు. వర్తమానం మాత్రమే అస్తిత్వంలో వుందని అంటారు. ఆ క్షణంలో సకల సంస్కారాలు నశించి పోతాయని, గర్భంలోకి ప్రవేశించడమే మానవ జీవితానికి ఆది, అంతం అని అంటారు. ఇంద్రియ పాదార్థిక అంగాలు, అలాగే చిత్త, చైతసిక మార్పులకు గురవుతాయని అంటారు. వేరేరకంగా చెప్పాలంటే నిజమైన అంశలు ఏమీ లేవు.

వాళ్లు బుద్ధుని విశేషణాల్ని సందేహించరు. బహుశా థేరవాదులలాగా ఆయనా మామూలు మానవమాత్రుడని భావిస్తారు. ఈ సిద్ధాంతాలు మహా సాంఘికుల సిద్ధాంతాల లాంటివేనని, సారస్వతవాదుల శాఖ అయినాగానీ అవీ ఇవీ ఒకటేననీ వసుమిత్ర అంటారు. వాళ్లపని చెపుతున్న సిద్ధాంతాలు యివి :

1. బుద్ధుడు సంఘంలోచేరివున్నా బుద్ధునికి అర్పించే కానుకలకన్నా సంఘానికి చేసే దానాలే మరింత పుణ్యప్రదాయకం. (ఈ దృష్టి మహిశాసకలు దానికి భిన్నంగా వుంది. అలాగే దక్షిన విభాంగసుత్త చెప్పిన దానికీ భిన్నంగా వుంది – బుద్ధుడే తనకి ఇవ్వచూపిన ఉడుపును సంఘానికి ఇమ్మని మహాప్రతి గౌతమునికి చెప్పినా).
2. స్థూపాలకి చేసే దానాలు పుణ్యప్రదం (ఇది శైల శాఖల అభిప్రాయానికి విరుద్ధం).
3. శ్రవకాయన, బుద్ధాయన విముక్తి (మోక్షం) ఒకటే. అయితే దానికి చేర్చే మార్గాలు భిన్నం కావచ్చు.(ఇది సారస్వతవాదుల సిద్ధాంతంతో ఏకీభవిస్తుంది).
4. పంచ అతీంద్రియ శక్తుల్ని మతభ్రష్టుడు సిద్ధింపచేసుకోలేరు.
5. అర్హత శరీరం పరిశుద్ధం (అనాస్త్రవ).
6. సత్యావిష్కరణ (అభిసమయ) క్రమశః కాదు, ఒక్కసారే జరుగుతుంది (ఇది సారస్వతవాదుల అభిప్రాయానికి భిన్నం. కాని థేరవాద సిద్ధాంతంతో ఏకీభవిస్తుంది (ఇది xv, No.55 : 274; లూడెర్ 1912 : బ్రాహ్మీ లిపులు 1244).

**చైత్యకశాఖ :** చైత్యకులు కొంతకాలంబాటు యావత్ దక్షిణాపథంలోనూ మహాప్రాభవంతో వెలిగారని అమరావతి, అజంత, నాసిక్, జున్నార్ శాసనాలు ధ్రువపరుస్తున్నాయి (హనుమంతరావు 1993 : 78). ఈ శాఖ బుద్ధుని మహాపరినిర్వాణం తర్వాత రెండువందల ఏళ్లకి ఆవిర్భవించిందని అంటూవుంటారు (బాపట్ సం.1956 : 117). ఓ రెండో మహాదేవుడు దీని ప్రవక్త అంటారు. మొదటి చీలికకు దారితీసిన పంచసూత్రాల ప్రతిపాదకుడు, ఇతను వేరు (ఇదే ఆధారం). కాని చైత్యాలు, వాటి ఉప విభాగాలు దాదాపు అన్ని పంచసూత్రాల్ని అంగీకరించాయి (ఇదే ఆధారం 118). ఈ శాఖ వ్యవస్థాపకుడైన మహాదేవుడు, అశోకుడు మహిషమండలానికి పంపిన మహాదేవుడేనని కొంతమంది పండితులు అంటారు (శివరామమూర్తి 1942 : 7).

చైత్యవాదంలో ప్రధానసూత్రం చైత్యాన్ని ఆరాధించడం. అందుకే ఆ పేరు వచ్చింది. "చైత్య" అన్న నామం అమరావతిలో ప్రతిష్ఠించిన చైత్య లేదా మహాచైత్యం వల్ల వచ్చిందని రామచంద్రన్ (1939) అంటారు. బుద్ధుని మహాపరినిర్వాణం తర్వాత ఆయన అవశేషాల మీద స్థూపాలు నిర్మితమయ్యాయన్నది ప్రసిద్ధమే. చైత్యాన్ని నిర్మించడం, ఆరాధించడం ప్రాచీనుల ఆరాధన పార్శ్వంగా ఎప్పటినుంచో వుంది. ఆంధ్రదేశ యక్షులు అలాంటి ఆరాధకులు. వాళ్లే తొలి బౌద్ధ అనుయాయులు. చైత్యకపదం అది పుట్టిన నాటినుంచీ ఆంధ్రలో వర్ధిల్లింది, ఈ గడ్డమీద తొలినాళ్లనుంచీ వున్న మహాచైత్యాలలో అమరావతి, భట్టిప్రోలు దగ్గరవున్నవి కొన్ని (హనుమంతరావు (1998 : 79).

**శైల శాఖలు :** చైత్యకులు శైలశాఖగా ఉపవిభజన చెందారు. వాళ్ల చైత్యాలు, మహారాజు కొండశిఖరాలమీద వుండడంవల్ల వాళ్లని పూర్వశైలులు, అపరశైలులు, ఉత్తర శైలులు, రాజగరికలు మొదలైన పేర్లతో వ్యవహరిస్తారు (వాట్టర్స్ 1961 : 64). వాళ్లు భారీచైత్యాల్ని ఆరాధించడంవల్ల తమనితాము శైలులమని పిలచుకున్నారని, ఈ భారీచైత్యాలు రాజగృహంలోవున్న వాటిని పోలివుంటాయని అంటారు. ఈ అభిప్రాయాన్ని సాహిత్యంలో చైత్యానికి పర్యాయపదం శైలు అనే పదాన్ని వాడడం బలపరుస్తోంది. వసుమిత్రుడు ఉత్తర చేతీయులు, అపరచేతీయులు అన్న పదాల్ని వాడారు. వీటినే భవ్య పూర్వశిల, అపరశిల అన్నాడు. అంచేత శైల, చైత్య అనే మాటల్ని సమానార్థకంగా వాడేవారు (రైస్ డేవిడ్స్ 1970 : xleii పుటలు).

"మహావంశ, దీనవంశ"ల ప్రకారం బుద్ధుని తర్వాత రెండో శతాబ్దంలో పూర్వశైల, అపరశైల శాఖలు పుట్టుకొచ్చాయి. బహుశా క్రీ.పూ.340 ప్రాంతంలో. క్రమంగా అమరావతి, శ్రీపర్వత వాటి కేంద్రాలు. ధాన్యకటకం తూర్పున, పశ్చిమాన వున్న వాళ్లమని వాళ్లు పిలుచుకున్నారు. ధాన్యకటకం బహుశా శాతవాహనుల రాజధాని. చైత్యకవాద కేంద్రం అది, అక్కడనే అది ఆవిర్భవించింది. ధాన్యకటక, శ్రీపర్వత బౌద్ధ సన్యాసులు క్రమంగా ఒకళ్లనొకళ్లు అపరశైలులనీ, సర్వశైలులనీ వ్యవహరించుకుని వుంటారు. కాలక్రమేణా ఆ పేర్లే స్థిరపడ్డాయి. ఈ రెండింటినీ గొప్ప బౌద్ధ కేంద్రాల్ని "మంజుశ్రీ మూలకల్ప" ప్రస్తావిస్తుంది (దత్తు, ఐహెచ్‌క్యు V 794 – 96).

చైత్యకులకి పుణ్యాన్ని ధారపోయడంపట్ల నమ్మకం వుంది. ఆ రకంగా బంధుమిత్రులు ఒకళ్లు చేసిన పుణ్యంనుంచి లబ్ధిపొందవచ్చు. స్థూపాన్ని ప్రతిష్ఠించడం ద్వారా, ఆరాధించడం ద్వారా పుణ్యాన్ని సంపాదించుకోవచ్చు. ప్రతిగ్రహీత బంధువుల పుణ్యంకోసం, సకల విశ్వశ్రేయస్సుకోసం చేసిన దానాల గురించి చాలా శాసనాలు తెలియచేస్తున్నాయి.

చైత్యాలు పర్వత శిఖరంమీద స్థాపితం కావడంవల్ల, వాటి వ్యవస్థాపకుడు మహాదేవ అక్కడ నివశించడంవల్ల, వాటి స్థాపన, అలంకరణ, ఆరాధనలమీద వాళ్లు పట్టుగా వుండడంచేత శాఖకు ఆ పేరు వచ్చింది (బాపట్ : 117 – 18). పశ్చిమ భారతంలో ఈ శాఖ గురించి నాసిక్ గుహలో ప్రస్తావన వుంది. ఓ ఉపాసకుడు ఆ గుహను తొలిపించాడని, అతను చౌతీయశాఖ (చౌతికుపాసక) వాడని వుంది. ధాన్యకటక (అమరావతి)లో వున్న మహాచైత్యం పూర్తిగా చౌతీయశాఖ ఆస్తి. మహాదేవుడే ఈ శాఖ వ్యవస్థాపకుడన్నది నిజమైతే, ఆయన ధాన్యకటకంలో నివశించే వుండాలి. ఇక్కడ మహాచైత్యం కొండమీదకాక మైదానంమీద వుంది. మొదట్లో మహాదేవ మహానగర పర్వతం దగ్గర వున్నది, తర్వాత ధాన్యకటకానికి మారాడు. అక్కడ తన సొంత శాఖనురూపొందించాడు. మహిషిమండలానికి మౌర్య చక్రవర్తి అశోకుడు మత ప్రచారం కోసం పంపించిన మహాదేవ (మహావంశ xii : 1 – 8) ఇతనూ ఒకరే అయితే ఈ ఊహ సహేతుకం అవుతుంది.

ఈ మూడు శైలశాఖలకీ ఈ కింది సూత్రాలు వున్నాయని వసుమిత్ర అన్నాడు (దత్తు 1978 : 115 – 16):

1. బోధిసత్త్వులు సామాన్యులు. దిగువ స్థాయుల్లోనూ జన్మించి వుండవచ్చు.
2. చైత్యానికి అందించే ప్రసాదాలు తప్పనిసరిగా మహాపుణ్యం కానక్కర్లేదు.

ఈ సూత్రాలు మహాసాంఘికులలోని ఒక శాఖవాళ్ల సూత్రాలకీ, పూర్వ శైల లేక చైత్యకుల సూత్రాలకీ శుద్ధ విభిన్నంగా వున్నాయి. వసుమిత్రుని దృష్టిలో తర్వాత వచ్చిన శైల శాఖలే వుండివుంటాయి, అంటే, అపరశైల, చైత్యశైల, ఉత్తరశైల, పూర్వశైల వుండివుండదు.

**కుక్కుటిక శాఖ :** కుక్కిటిలే గోకులికలుగానూ ప్రసిద్ధులు (కథావత్తు). యావత్‌లోకం భగభగమండేటట్టు (కుక్కులంలాగా, అంటే మండే బొగ్గో, కొరివో) వుందని వీళ్ల భావన. అంచేత దుఃఖమయం అని నమ్ముతారు (హనుమంతరావు 1998 : 42 – 43). ఈ శాఖవాళ్ల అభిప్రాయాల్లో చాలాభాగం, "కథావత్తు" ఆపాదించినట్టు అంధకుల (ఆంధ్ర)లో వున్నాయి. వీళ్లు మహాసాంఘికులలో బలమైన శాఖ. బుద్ధుని ఆ తర్వాత రెండో శతాబ్దంలో మహాసాంఘికశాఖ ఏ వ్యావహారిక, లోకోత్తర, కుక్కుట (గోకులిక, బహుశ్రుతీయ, ప్రజ్ఞాప్తివాదు వీటి తర్వాత కొంతకాలానికే శైల శాఖలు వచ్చాయి) శాఖలుగా చీలిందని బాపట్ అభిప్రాయం (1956 : 98).

**బహుశ్రుతీయ శాఖ (పాలీమూలాల ప్రకారం బాహులీయ) :** బౌద్ధంలోని శ్రావకాయన, మహాయాన శాఖలు రెండింటినీ పునరైక్యం చెయ్యడానికి బహుశ్రుతీయులు నడుం కట్టారని పరమార్థ అంటారు. దీన్ని వాళ్ల ప్రధాన సూత్ర గ్రంథం అయిన హరివర్మ "సత్యసిద్ధిశస్త్ర" బలపరుస్తోంది. ఇది ప్రాచీన నూతన సిద్ధాంతాల, విశ్వాసాల సమ్మిశ్రితం. హరివర్మ బుద్ధకాయ, ధర్మకాయ భావనలని అనుసరించాడు. బుద్ధుని సంపూర్ణ సర్వాతీతతత్వాన్ని అతను గుర్తించలేదు. అయితే, దశబల, వైశారద్యలాంటి ప్రత్యేక శక్తులున్నట్టు (చతుర్విధ ప్రగాఢ విశ్వాసాలు) నమ్ముతాడు. వీటిని సారస్వతవాదులూ అంగీకరిస్తారు.

వాళ్ల మఠంలో రెండు చైత్యగృహాలు ఉంటాయి. చైత్యగృహ భావనను వాళ్లు అంగీకరిస్తారు కాని, మొదట విగ్రహారాధనను వ్యతిరేకించారు. దరిమిలా వాళ్లూ ఒక కోలగా వుండే ఆరాధనా మందిరాన్ని నిర్మించారు. ముందు భాగంలో ఒక స్తంభంతో అలంకృతం చేశారు. అది ధ్వజస్తంభాన్ని పోలివుంటుంది. ఆసీనుడైన బుద్ధునిమూర్తి ఆ మందిరంలో వుంటుంది. ఆ విధంగా వాళ్లు అపర మహావనశైలుల పంథా అవలంబించారు.

నాగార్జునకొండ శాసనాల్లో ప్రస్తావితం అయిన మహాసాంఘికుల తర్వాతి శాఖవుంది (ఇఐ xx : 24, xxi : 62). వీళ్లు మహాయాన బోధనకు పథగాములు అంటారు. వాళ్లు మహాదేవ పంచసూత్రాల్ని కొన్ని సిద్ధాంత విషయాలలో ఇముడ్చుకున్నారు. ఆంధ్ర శైల శాఖలకీ, వీళ్లకీ చాలా ఉమ్మడి అంశాలున్నాయి. సాంప్రదాయిక, మహాయాన శాఖల మధ్య వీళ్లు వారసులని పేరుపొందారు. అయితే బహుశ్రుతీయుల్ని హరివర్మ సత్యసిద్ధి శాఖతో నీలకంఠదత్తు పోలుస్తాడు (1978 : 70). ఈ శాఖ కొంచెం ఇంచుమించుగా క్రీ.శ.మూడో శతాబ్దం నాటిది. బహుశ్రుతీయులు మహాయాన బోధనలకి పూర్వులే అయివుంటే వాళ్లు క్రీ.పూ. శకంలో ఆవిర్భవించి వుండాలి. హరివర్మ ఆ ప్రాచీన మతాన్ని పునరుద్ధరించి వుండాలి.

అయితే, బహుశ్రుతీయుల ప్రత్యేక సిద్ధాంతాల గురించి "కథావత్తు" ఏమీ తెలియచెయ్యదు. ఈ శాఖ మహాసాంఘిక బృందానికి చెందినాగానీ, ఇది సారస్వతవాదుల అభిప్రాయాలనెన్నింటినో అంగీకరించింది, అని వసుమిత్ర అంటాడు. అనిత్తత (శాశ్వతం కాకపోవడం) దుఃఖ (బాధ) శూన్య (అస్తిత్వం లేకపోవడం), అనాత్మ (ఆత్మలేకపోవడం), నిర్వేరీ (పరమగమ్యం) లాంటి బుద్ధుని బోధలు లోకోత్తరం అని, పైన చెప్పినవి కాకుండా ఇతరమైన బోధలు లౌకికం అని ఈ శాఖ భావిస్తుందనీ కూడా వసుమిత్ర అంటాడు.

"మగ్గల"తో, "పలాల"తో సంధించుకుని వున్న బోధలు, అభ్యాసాలు లోకోత్తరం అని సాధారణంగా పాళీ గ్రంథాలు పరిగణిస్తాయి. మిగిలినవి లౌకికం అంటాయి.

**ప్రజ్ఞాప్తివాదులు :** ప్రజ్ఞాప్తివాదుల సిద్ధాంతాలు యివి :

1. "స్కంధలు", దుఃఖ అనుషంగికం కావు.
2. పన్నెండు ఆయతనాలు యదార్థం కాదు.
3. మీకు ఆర్యమార్గం సిద్ధించినా, మృత్యువు ప్రాప్తించినా కర్మనుబట్టే అవి జరుగుతాయి.

"పిటకాల"లో పొందుపరచినట్టు బుద్ధుని బోధనల్ని నామమాత్రం (ప్రజ్ఞప్తి) అనుచానం (సంవృతి) అనీ, నిమిత్తం (హేతుఫల) అనీ ఏర్పాటుచేసి చూడాలి అని ఇది చెపుతోంది. ఈ శాఖబహుశ్రుతీయులతో విభేదిస్తుంది. అయితే, సారస్వతవాదుల భావాలతో కంటే ఎక్కువగా మహాసాంఘిక శాఖ భావాలతో సమసిస్తుంది.

**రాజగిరిక శాఖ :** బుధరక్షిత నామధేయుడైన రాజగిరి నివాసి ఒకర్ని గురించి అమరావతి శాసనంలో వుంది (హనుమంతరావు ప్రభృతాలు 1998 : 52). అతను బహుశా పునరుద్ధరణ పర్యవేక్షకుడై వుంటాడు (వేదిక నవకామకాశ). ఈ రాజగిరి కృష్ణాజిల్లా గుడివాడ అని కొందరు అంటారు. అయితే, దీని ప్రాచీన నామం గృధ్రవాటికగా వుంది.

కథావత్థులో ఈ రాజగిరిక, సిద్ధాతికలకు సంబంధించినవి అని భావించే కొన్ని ప్రత్యేక సిద్ధాంతాలు వున్నాయి. వసుమిత్ర ప్రస్తావనలో ఇవి లేవు.

1. మరోదానికి అనుసంధించుకునిగాని, అనుసరించుకునిగాని, గుణం అనేది ఏదీలేదు. ఉదాహరణకు ఆవగింజలో నూనె, గ్రహణలో అనుభూతి వగైరా, "నత్థిలేచి ధమ్మకేహిచి ధమ్మచిసంగహిత" లేదా "సంపయుత్త" (vii - 2).
2. పూర్వం వుండే దృష్టికి అనువృత్తి వుంటుంది. చిత్త (మనసు) ఒకటే విధి నిర్వహిస్తూ వుంటుంది. దీనికి అనుసంధించుకుని వున్న ఇతర మానసిక స్థితులు ఏవీ లేవు. నత్థి చేతసివోధమో (vii - 3).
3. ఓ దానం పాదార్థికం కాదు. అసలు ఆ దానం చెయ్యదలచిన చిత్తమే నిజమైన దానం ఇవ్వడం. చేతసికోధమ్మోదనంతి (vii - 4).
4. పుణ్యాలు సంచితం అవుతూ వుంటాయి. ఆ సంచిత ఫలాల్ని తదనంతర జీవితంలో అనుభవిస్తారు. ఇతో దిమేన తత్థ యాపెంతి (vii - 6).
5. పుణ్యాలు రాశ్ని వృద్ధి చెందుతూనే వుంటుంది (భిక్షువులకు ఉడువులు, ఇతర వస్తువులు వగైరా దానాలు పౌనఃపున్యంగా చేస్తూ వుండడంవల్ల) పరిభోగమయ పున్నం పద్ధతి (vii - 5).
6. అర్హతులు అమృత్యువు పాలబడకూడదు, అంటే వాళ్ల మృత్యువు కూడా కర్మ ఫలితమే. నత్థి అర్హత అకాలమచ్చు (xvii - 2).
7. ప్రతిదీ కర్మవశం, సబ్బం ఇదం కమ్మతో (xvii - 3).
8. అనంతకాలం జీవించాలని రాసిపెట్టివుంటే అలాగే జీవిస్తాడు. సంఘభేద కారకుడు పాపవిమోచన స్థానపరం అయినట్టు. కప్పత్థకప్పం తిత్థేయ్య (xiii - 1).

# బౌద్ధచింతన అభివృద్ధికి ఆంధ్ర ఆలోచనాశీలుర దోహదం

◆ ఎమ్.వి.రామకుమార్‌రత్నం ◆

గత అధ్యాయంలోబౌద్ధమతం గురించి సింహావలోకనం చేశాం. బౌద్ధతత్వం అభివృద్ధి చెందడానికి ఆంధ్ర చింతనాశీలురు చేసిన దోహదం గురించి అందులో పరిశీలించాం. రాజగిరికలు, పూర్వసేలీయులు, అపరసేలీయులు ఆంధ్రశాఖలు అని కథావత్తు వ్యాఖ్యలో వుంది. చేతిక లేక చేతికీయ (హనుమంతరావు ప్రభృతులు 1993 : 79 – 80) పూర్వసేలీయులు, అపరసేలీయులు కూడా మహా సాంఘికుల నుంచి వచ్చిన కొమ్మలే. బౌద్ధమతంలో పద్దెనిమిది శాఖలు వున్నాయి. వీటిలో తొమ్మిది ఆంధ్రదేశానికి చెందినవే. బౌద్ధమత అభివృద్ధికి సంబంధించి ఆంధ్రలో విఖ్యాతులైన ఆచార్యులు వర్ధిల్లారు. ఈ దిగువన ఆచార్యుల విశేషాల్ని వాళ్లు బౌద్ధతత్వశాస్త్రానికి చేసిన సేవల్ని విహంగావలోకనం చేద్దాం.

# ఆంధ్రదేశపు విశిష్ట బౌద్ధ ఆచార్యులు

ఆచార్య నాగార్జునుడు (2 క్రీ.శ. ఎ.డి) బ్రాహ్మణుడని, విదర్భప్రాంతంలో ఎక్కడో జన్మించాడని హ్యుయన్‌త్సాంగ్ అంటాడు. అయితే ఆయన దక్షిణాపథంలోని వేదలి నివాసి అని లంకావతార సూత్రం చెపుతోంది. వేదలి ఆంధ్ర గ్రామం అయివుంటుంది. నిజానికి ఆంధ్ర బ్రాహ్మణులలో వేదుల ఇంటి పేరున్నవాళ్లు ఇప్పటికీ వున్నారు. నాగార్జునాచార్యుడు శాతవాహనుల కాలంలో జీవించేడనీ బహుశా గౌతమీపుత్ర శాతకర్ణి సమకాలికుడై వుండవచ్చనీ సాధారణంగా విజ్ఞుల అభిప్రాయం (హనుమంతరావు ప్రభృతులు 1993 : 104 – 05).

అవతంసిక, ప్రజ్ఞాపారమిత, సద్ధర్మపుండరీక అనే మహాయాన గ్రంథాన్ని నాగలోకం నుంచి నాగార్జునుడు పునఃస్వాధీనం చేసుకున్నాడట (కృష్ణా నదీ ముఖ ద్వారాన్ని దేశంలోనూ, విదేశీ సమకాలీన సాహిత్యంలోనూ నాగలోక అనేవారు). ప్రజ్ఞాపారమిత అభివృద్ధితోనే కృష్ణాలోయలో శైలశాఖలు వచ్చాయంటారు.

ప్రపంచంలో అశేషశేముషీ గతితార్కికుడు నాగార్జునుడు. తన కాలంలో బౌద్ధమత స్థితి గురించి, అవసరాల గురించి వాస్తవదృష్టి కలవాడు. అప్పటికి వున్న సాహిత్యం గురించి పరిశీలనచేశాడు. దానికి మత ఆచారాల్ని జోడించాడు. దాంతో బౌద్ధం పునరుజ్జీవం పొందింది.

నాగార్జునుడి తత్వబోధన అస్తి, నాస్తి విపరీత ధోరణుల్ని తప్పించింది – అస్తి, నాస్తి. మూలద్రవ్యం లేదా ఆత్మ (భగవద్గీత చెప్పిన ఆత్మకాదు, వ్యక్తి అంతస్తత్వం అని ఇక్కడ చెప్పుకోవాలి. అను.) వుందనీ చెప్పదు, లేదనీ ఖండించదు. అస్తిత్వంలో వున్న దాన్నంతట్నీ సవిమర్శకంగా పరిశీలించాలని, వున్నవాటిని ఉన్నట్టుగా ఎరుకపరుచుకోవాలి. ఇది మధ్యే మార్గం లేదా మధ్య సిద్ధాంతం – వాస్తవిక వాదమూ కాదు, భావవాదము అంతకన్నా కాదు. అయితే నాస్త్యర్థక సిద్ధాంతం మాత్రం కాదు. దేనికది అస్తిత్వంతో లేదు, స్వతంత్రమైన ఉనికిలో లేదు. ప్రతీదీ మరో దాంతో సంబంధంతోనే వుంటుంది. "భావాః స్వతంత్రోనాస్తి". అదీగాక ఏదీ పరిపూర్ణ అస్తిత్వం గలదీ కాదు. మనకు గోచరమయ్యే వస్తువులు, మనం వ్యవహరించే వస్తువులు "ధర్మా"లతో కూడివుంటాయి. ఈ పరమ అంశీభూత భాగాలు కూడా సత్తాతో, "స్వ" అనే భావంతో వుండవు. వాటికి శాశ్వతత్వమూ లేదు, క్షణికత్వమూ లేదు. సకల వస్తువులూ పరస్పర ఆధారితంగా, సంబంధంతో వుంటాయి. ఈ పరస్పర అన్యాధీనత, అంతస్సంబంధం వాటిని అవి ఉన్నట్టుగా చేస్తాయి. అన్ని వస్తువుల స్వభావమూ కలిగించిన, నిబంధించిన దానిమీద వుండి – వాటి పరస్పర ఆధారితంబట్టి వాటి శూన్యతను, ఏమీలేదనే భావన లేదా విరహితత్వాన్ని కలిగిస్తాయి – శూన్యత ఆ రకంగా ప్రతీదీ అస్తిత్వరీత్యా సంబంధంతో నిశ్చితమై వుండడమే కాదు, దేనికీ దాని ఫలానా, అద్వితీయ స్వభావం వుందని, దాని అంతస్సారం ఇదనీ చెప్పలేనట్టు వుంటుంది. ఇదే "నైస్వభావ్య" అంటే స్వభావం (సొంత అస్తిత్వం) లేకపోవడం. లోకం నిరంతరాయచలనంతో వుంటుంది. ప్రతీదీ నిరంతరం మారుతూనే వుంది. వాటికి కారణమూ వుంది, కారకమూ వుంది. అవి చర్యను జరిపిస్తాయి, చర్యకు గురవుతాయి. అస్తిత్వం దాలుస్తాయి, అభావమూ అవతాయి. అంచేత దేనికీ కూడా దానిలోనూ ప్రపంచం మొత్తంలోనూ సొంత అస్తిత్వం లేదు, తన అంతస్సారం అంటూ లేదు, తనదైన శాశ్వత అద్వితీయ స్వభావం అంటూ లేదు. ఇలా నిబద్ధమైన, అస్తిత్వాన్ని పరస్పరాధారితంగా పొందిన వస్తువులు యదార్థం కాదు. ఇలా వస్తువులు ఆధారితంగా ఆవిర్భవించడం "సంవృత్తి" (కనిపించే ఆకారం) అంటారు. మతాలు ప్రపంచాన్ని ఏర్పరుస్తాయి. కాని సంబంధాలు బోధపడవు. సంబంధం అనేది సాదృశ్యమూ కాదు, విభేదమూ కాదు, దాన్ని త్యజించడమూ కుదరదు. సంబంధితమైనవి మిళితమయీ వుండవు, విడివడీవుండవు. మన అభివర్గాలు, మనం వ్యవహరించే భావాలు స్వవచోవ్యాఘాతంగా వుంటాయి, విశదీకరణకు లొంగవు.

నాగార్జునుని బోధనల్లోని ప్రధాన విషయం లోకంలోని దృగ్గోచర వస్తువులన్నీ భ్రమానిత్యం. అవి యథార్థమని భ్రాంతిచెందుతాం. సకల వస్తువులూ "శూన్యం" అని ఆవిష్కరింప చేసుకోవడమే పరమసత్యం. శూన్యత అనే ఈ గతితార్క పరికరాన్ని వాడుకుని నాగార్జునుడు ప్రత్యర్థుల సిద్ధాంతాలనన్నింట్నీ తీవ్రంగా ఖండించాడు. రెండు సత్యాల మధ్య అంతరం ఆయన చూపించాడు : "సాంప్రదాయిక", "పరమ". మొదటి దాన్ని ఆవిష్కరింపచేసుకుంటే రెండోది ఆవిష్కృతమవుతుంది. పరస్పర సంబంధంవల్ల, పరస్పరం ఆధారపడివుండే స్వభావంవల్ల దేనికీ దాని స్వభావం లేదనీ, స్వతంత్ర అస్తిత్వం లేదనీ నాగార్జునుడు వాదించాడు. అంచేత నిస్స్వభావత లేక శూన్యత వాటికి అంతర్లీనంగావున్న యదార్థం. అస్తి, నాస్తి అనే విపరీతాల్ని తప్పించుకుంటే దీన్ని బోధపరచుకోవచ్చు. అలాగే దృశ్యమాన ప్రపంచంలో వున్నవి శాశ్వతమూ కాదు, సత్తాతో వున్నవీ కాదు, అలాగని అశాశ్వతమూ కాదు, అస్తిత్వాకమూ కాదు.

నాగార్జునుని నీతిశాస్త్రం, రాజకీయ సిద్ధాంతం కూడా ముఖ్యమైనవే. సకల ప్రవర్తనకీ కరుణ, సత్యం ప్రేరకం కావాలి. సత్యమే సకల శ్రేయస్సునీ పరులకు కూరుస్తుంది. నైతికతమీద ఆధారపడిన రాజకీయాల్ని, కరుణతో మిళితమైన న్యాయసూత్రాన్నీ

ఆయన ప్రబోధించాడు. చట్టాన్ని అతిక్రమించే వాళ్ళకి, దోషుల్ని, పాపుల్ని సర్వమార్గాలా సంస్కరించాలి, ఏమంటే ఎవరూ నిష్కృతి లేకుండాపోరు; దండన ఎన్నడూ కఠినంగా వుండరాదు, అమానుషంగా వుండకూడదు. సర్వదా దోషిని సంస్కరించేటట్టూ, అతని నడవడికను మెరుగుపరచేటట్టూ వుండాలి. ఇవీ ఆయన వాదనలు. సర్వాత్మనా ఆధ్యాత్మిక జీవితానికే అర్పితమైన భిక్షువు కూడా నైతికత శాసించే వాటినన్నింటినీ సంపూర్తిగా నెరవేర్చలేడు, ఇహలోకవాసికి అది అసాధ్యం అని నాగార్జునుడు సుహృల్లేఖలో రాస్తాడు (118 పుట). అయితే నైతికంగా దోషపూరితమైనామనే భావనతో ఎవళ్ళూ తలపట్టుకుని కుంగిపోనక్కర్లేదు, ఆదర్శపూరిత సంపూర్ణత్వంతో పోల్చుకుని చింతపడక్కర్లేదు. శక్తిమేరకు ప్రతి ఒక్కళ్ళూ నైతిక ధర్మాన్ని త్రికరణశుద్ధిగా అనుసరించాలి. ఇతరుల సుగుణాల్ని, శ్రేష్ఠతని అభినందించాలి, బుద్ధత్వ సాధనకు కంకణం కట్టుకోవాలి.

నాగార్జునుడు బౌద్ధతత్వశాస్త్రంలో మాధ్యమిక శాఖను ప్రవచించాడు. ఇది భారతదేశంలోనేగాక, తూర్పు ఆసియా అంతటా ఆదరణ పొందింది. ఆయన రాసినవని చెప్పే గ్రంథాల్లో అతి ముఖ్యమైనవి : ప్రజ్ఞాపారమిత శాస్త్రాతిక, మాధ్యమిక కారిక, దశభూమి విభాశాస్త్ర సుహృల్లేఖ, కడపటిదాని అర్థం "మిత్రునికి లేఖ" అని దాన్ని తన పోషకుడైన దక్షిణ కోసల పాలకుడైన శాతవాహనరాజునుద్దేశించి రాశాడు. ఇత్సింగ్ అనే చైనా యాత్రీకుడు తను సందర్శించినపుడు (సుమారు క్రీ.శ.700) ఈ లేఖను పిల్లలు కంఠస్థం చేస్తున్నారనీ, పెద్దలు అధ్యయనంలో తలమునకలైవున్నారనీ రాశాడు.

మాధ్యమిక కారికలో ఆలంకారికులు, ఇరవైమూడు ప్రకరణాల్లో (400 కారికాల్లో) వున్నాయి. మాధ్యమిక శాఖకు ఇవి పునాదివేశాయి. ఈ కృతి ఒక్కటీ చాలు, నాగార్జునుని మేధను శేముషిని గ్రహించడానికి. ఈ దేశ బుధవర్గంలో అద్వితీయ వైభవంతో ఆయన ఎంతలా శోభించేదీ తెలుసుకోవడానికీ. గ్రంథస్థమైన మహాయాన సూత్రాల్ని నాగార్జునుడు పునరుద్ధరించాడంటారు. అవతంసిక, ప్రజ్ఞాపారమిత, సద్ధర్మపౌండరీక లాంటి గ్రంథాన్ని నాగలోకం నుంచి పునఃస్సంగ్రహించేశాడని అంటారు. సద్ధర్మపౌండరీకం అంటే "మంచిమతపద్మం" అని అర్థం. దప్పికగొన్న వాడికి తటాకంలాగా, దిగంబరునికి వెచ్చని మంటలాగా, వర్తక బిడారుకు నాయకుడిలాగా, కుల్యదాటడానికి నావలాగా, తమస్సును చీల్చే జ్యోతిలాగా ఇది వుంటుందని శ్లాఘించారు. ఆయన చాలా గ్రంథాలు రాశారు (సుబ్రహ్మణ్యం 1932 : 56). వాటిలో ఇరవై లభ్యమవుతున్నాయి. వాటిలో ప్రజ్ఞాపారమిత, ప్రజ్ఞామూల శాస్త్రాతిక, ప్రజ్ఞాప్రదీప శాస్త్రాతిక, మూల మాధ్యమిక శాస్త్ర, శూన్యసప్తతి, మధ్యాతనుగమశాస్త్ర, దశభూమి విభూషశాస్త్ర, ద్వాదశనికాయన శాస్త్ర, వివాదసమానశాస్త్ర, ఉపాయకేశల్య హృదయశాస్త్ర, విగ్రహవ్యావర్తినికారిక వున్నాయి.

**ఆర్యదేవ (క్రీ.శ.170 - 270) :** మాధ్యమిక శాఖలో అగ్రశ్రేణి తాత్వికునిగా ఆర్యదేవుడు ప్రసిద్ధి చెందాడు. నాగార్జునుని ముఖ్యశిష్యునిగా, ఇతనికి దేవ అనీ, కణదేవఅనీ, నీలనేత్రుడనీ కూడా పేర్లు వున్నాయి. ఇతను బ్రాహ్మణుడనీ, దక్షిణ భారతం వాడనీ కుమారజీవ, హ్యుయన్‌త్సాంగ్ అంటారు. ఇతను కృష్ణ, గుంటూరు ప్రాంతం వాడని, బహుశా శ్రీకాకుళంగాని ధాన్యకటకంగాని స్వస్థలం అని లభ్యమైన ఆధారాలు తెలియచేస్తున్నాయి. ఆంధ్రదేశమే అతని కార్యస్థానమన్న విషయం విప్రతిపత్తి లేనిది. బహుశా క్రీ.శ. మూడో శతాబ్ది వాడైవుండొచ్చు.

ఆర్యదేవ అనేక గ్రంథాలు రాశాడు. వీటిల్లో చాలా ప్రసిద్ధి పొందింది "చతుశ్శతక శాస్త్ర కారిక" ఇందులో 400 కారికలున్నాయి. మాధ్యమికశాఖ మౌలికకృతుల్లో ఒకటిగా దీన్ని పరిగణిస్తారు. హస్తబల ప్రకరణనామ, ఆర్యప్రజ్ఞాపారమిత మహాపరిపృచ్ఛనామ, స్ఖలితప్రమధానయుతిహేతుసిద్ధి, జననరనముచ్ఛాయ, మాధ్యమిక భ్రమామట, శతసాత్ర ఇతని ఇతర కృతులు. శతశాస్త్రంలో ఇతను సాంఖ్య, వైశేషిక సిద్ధాంతాల్ని తీవ్రంగా ఖండిస్తాడు. ఈ గ్రంథంలోని చిత్తవిశుద్ధి ప్రకరణంలో గంగానది పవిత్రతపట్ల హిందువుల అంధవిశ్వాసాన్ని తూర్పారపడతాడు.

అడవిలో తపస్సు చేస్తూ కూర్చుని అతనిలా అన్నాడట : ప్రతిదీ అసత్యం - పీడన, కర్కశత్వం ఎక్కడున్నాయి? ఎవరు మిత్రుడు, ఎవరు శత్రువు? హంతకుడెవడు, హతుడెవడు? సకల వస్తువుల స్వభావాన్ని గమనించినట్లయితే హంతకుడు లేడు, హతుడు లేడు.

ఆర్యదేవుడు మాధ్యమిక తాత్విక దృక్పథాన్ని మరింత ముందుకు తీసుకుపోయాడు. నాగార్జునుని శూన్యవాదాన్ని సమర్థిస్తూ ప్రత్యర్థుల సిద్ధాంతాల్ని, బ్రాహ్మణ మత, అన్ని బౌద్ధశాఖల సిద్ధాంతాలు రెండింటినీ ఖండించాడు. సాంఖ్య, వైశేషిక సిద్ధాంతాల్ని విమర్శించి మాధ్యమిక తత్వదృక్పథాన్ని స్థిరపరచాడు. సకల వస్తువుల అసలు స్వభావం శూన్యత అన్నాడు. ఒక దాని శూన్యత సకల వస్తువుల శూన్యతను ప్రతిబింబిస్తుందని ప్రకటించడం ద్వారా యీ వాదం చేశాచు. మరో గొప్ప రచయిత ధర్మత్రాత, ఆ దేవుని అంతేవాసి అంటారు. ఆర్యదేవుని శతశాస్త్రంమీద వసుదేవుడు వ్యాఖ్యానం రాశాడు.

**బుద్ధపాలిత (సుమారు క్రీ.శ.470 - 540) :** బుద్ధపాలిత ప్రాసంగిక మాధ్యమిక బౌద్ధమత వ్యవస్థాపకుడు. స్వస్థలం దంతపురం. ఇది శ్రీకాకుళం జిల్లా దంతవరపుకోటగా గుర్తించారు. ఇక్కడ క్రీ.పూ. రెండు, మూడు శతాబ్దాల్లో బౌద్ధ సంఘం

ఉండేది. (పదిహేనవ అధ్యాయం చూడండి). దంతపుర ఆరామంలో వుండగా అతను మాధ్యమిక సిద్ధాంతం గురించి అతను ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చాడు. ఇతను గుటికాసిద్ధి అభ్యాసం చేశాడని తారనాథుడు అంటారు. ఇది బహుశా ఒక తాంత్రిక క్రతువు అయివుంటుంది. విజయవంతంగా దాన్ని అభ్యాసం చేశాడు. అతను "ప్రవరాజ్య" పొందాడు. మత గ్రంథాలలో ఉత్కృష్ట పాండిత్యం సంపాదించాడు. నాగామృత శిష్యుడైన ఆచార్య సంఘరక్షిత నిర్దేశకత్వంలో ఆచార్య నాగార్జునుని మూల గ్రంథాల్ని అధ్యయనం చేశాడు. ఆర్యమంజుశ్రీ గురించి కఠోర తపస్సుచేసి అత్యున్నత జ్ఞానాన్ని సముపార్జించుకున్నాడు (తారనాథ్ 1980 : 186).

ఇతని పూర్వులైన నాగార్జునుని గురించీ, ఆర్యదేవ గురించీ ప్రస్తావిస్తూ బుద్ధపాలిత "పసంగ" అసలైన పద్ధతిగా పరిగణించాడనీ, అదే తన గురువుల నిజమైన దర్శన అనీ భావించాడనీ టిబెటిన్ పండితుడు ఖై - దుబ్ అంటారు (ఇదే ఆధారం : 388). బుద్ధపాలిత, చంద్రకీర్తి ప్రాసంగిక మాధ్యమిక శాఖకు ముఖ్య ప్రవర్తకులని బు - స్తాన్ (1931 - 32) అంటారు. బుద్ధపాలిత "మాధ్యమికావృత్తి" అని పేరు గడించిన మాధ్యమిక శాస్త్ర వ్యాఖ్యానం రాశాడు (మూర్తి 1955 : 95. పట్టుసడలని గతితర్కం పద్ధతిని అవలంబించడమే మాధ్యమిక శాఖ సారభూత అంశం అని అతని భావన. పరమసత్యం (పరమార్థ సత్య) అనుభవగ్రాహ్యం కానిదని, సాపేక్ష సత్యాన్ని ఎడతెగకుండా తిప్పికొట్టడం ద్వారానే (సంవృత్తి సత్య) ధ్రువపరచగలమనీ అంటాడు. "మాధ్యమికావృత్తి" గ్రంథంలో బుద్ధపాలిత కొత్త పద్ధతిని రూపొందించాడు. పరస్పర వాదం ద్వారా ప్రత్యర్థిని అసంబద్ధ స్థితికి తీసుకువెళ్లి, అతను తప్పు అని రుజువు చెయ్యడం.

**భావ వివేక (క్రీ.శ.490 - 570 ప్రాంతం) :** భావవివేక స్వాతంత్రిక మాధ్యమిక శాఖ వ్యవస్థాపకుడు, దాని అగ్రప్రచారకుడు. శీలభద్రునికి తక్షణ పూర్వుడైన ధర్మపాలునికి ఇతను సమకాలికుడని హ్యుయన్ త్సాంగ్ అంటాడు. ధాన్యకటక రాజధాని దక్షిణాన పర్వతశిఖరంమీద వుండేవాడు. అతను మలయగిరి క్షత్రీయ వంశంలో జన్మించాడు. ఈ మలయగిరి ఇవాల్టి మంగళగిరి అంటారు. ఇది ధాన్యకటకానికి 20 మైళ్లు దూరం, ఇతను సాధారణ మహాయాన గ్రంథాలను, ప్రత్యేకించి నాగార్జునుని మాధ్యమిక గ్రంథాన్ని సంఘరక్షిత ఆచార్యత్వంలో అధ్యయనం చేశాడు. దీక్షపొందిన తర్వాత జీవితంలో అధికకాలం ధాన్యకటకంలోనే జీవించాడు.

మాధ్యమిక వాదానికి గొప్ప ప్రవర్తకుడైన భారవ వివేకుడు ప్రాసంగిక పద్ధతిని తిరస్కరించాడు. ఇతను ఆరవ శతాబ్దం వాడని చాలామంది పండితులు అంటారు. ఇతను బహుగ్రంథకర్త - మహాయాన కరతాలారత్నశాస్త్రి, మాధ్యమిక హృదయ తారక జ్వాల, ప్రజ్ఞా ప్రదీప తదితర కృతులు - వీటిలో ఇతను మాధ్యమిక వాదాన్ని సమర్థించాడు. మాధ్యమిక వాదాన్ని విమర్శించే వాళ్లని ఒట్టి గతితర్కం ఆలంబంబున చేసుకుని ఓడించడమేగాక, స్వతంత్ర వాదనలతో మాధ్యమిక వాదాన్ని సమర్థించుకు రావాలని అతను వాదించేవాడు. ఆ ప్రకారంగా ఈ పద్ధతి స్వతంత్ర శాఖ అయింది.

భావవివేక గ్రంథాలుగా చెప్పేవి ఇవీ : (తారనాథ్ : 401) *ప్రదిపేద్యతన నామటీన్, పంక్రమ పంజీకనామ, ప్రజ్ఞాప్రదీపకుల మాధ్యమికావృత్తి, మాధ్యమిక రత్నప్రదీపనామ, మాధ్యమిక హృదయకారిక, మాధ్యమిక హృదయ వృత్తి తారకజ్వాల, మాధ్యమికార్థ సంగ్రహ, నియభేద విభాంగ వ్యాఖ్యాన.*

నాగార్జునుని తత్వదృక్పథాన్ని తార్కిక హేతుబద్ధత, స్వతంత్రవాదాలతో పునర్వ్యాఖ్యానిస్తు బుద్ధపాలితుని ప్రాసంగిక మాధ్యమిక దృక్కోణాన్ని ఇతను ఖండించాడు. తర్కంలో ఇతను సవిమర్శక వాస్తవికవాది, తత్వశాస్త్రంలో అతీత తత్వవేత్త. అతను క్రీ.శ. ఆరవ శతాబ్దంలో బౌద్ధ సంస్కృత సాహిత్యాన్ని ఈ కృతుల ద్వారా సుసంపన్నం చేశాడు. మహాయాన కరతల రత్నశాస్త్ర, మాధ్యమికార్థ సంగ్రహ, వజ్ఞాప్రదీప మాధ్యమిక శాస్త్రంమీద వ్యాఖ్య, మాధ్యమిక హృదయకారక. ఈ చివరిది తర్కజ్వాల అని ప్రసిద్ధి చెందిన దానికి స్వయంగా చేసిన వ్యాఖ్య. వీటికి తోడు నాలుగు టిబెట్ భాషకృతులు వున్నాయి. తర్కజ్వాలలో భారతతత్వ శాస్త్రంలోని విభిన్న శాఖల గురించి విశదీకరణ వుంది.

దిన్నాగుని మాదిరిగానే భవ్యునిమీదా సౌత్రాంతిక సిద్ధాంతాల, మనస్తత్వశాస్త్రాల ప్రభావం వుంది. అంచేత టిబెట్ సంప్రదాయం ఇతడ్ని మాధ్యమిక సౌత్రాలంత్రికుడని అంటుంది. ఇతన్ని ఖాయ్ - దుబ్, "మాధ్యమిక సత్యద్వయ" అనే మరో స్వతంత్ర మాధ్యమిక కృతికర్త అయిన జ్ఞానగర్భతోబాటు సౌతాంత్రిక మాధ్యమిక స్వతంత్రిక అని పిలుస్తాడు.

బుద్ధపాలితునితో విభేదిస్తూ భావవివేక ఓ వాదాన్ని ముందుపెడతాడు. ప్రతికక్షి వాదాల్ని అసంబద్ధంగా వుండేటట్టు చెయ్యడమే కాదు, వాళ్లనోళ్లు మూయించడానికి స్వంత తార్కిక వాదనలూ ముందు పెట్టాలంటాడు. భావ వివేకుడు మూల మాధ్యమిక దృక్కోణాన్ని అవయవ ఘటిత తర్కపద్ధతి (syllogistic) ద్వారా వ్యాఖ్యానించాడు. శూన్యత అనేది "అస్తిత్వం కరాఖండిగా వుంది అనడాన్ని తిరస్కరించడం" మాత్రమేనని "వస్తువుల అభావత్వాన్ని ధ్రువపరచడం" అని పొరబడకూడదని అంటాడు. సాపేక్ష జ్ఞానం వుందని గుర్తించే మొగ్గు చూపిస్తూనే, భావవివేక ప్రాసంగిక శాఖ దృక్పథాన్ని విమర్శించాడు. అంచేత దృగ్గోచరమైన

వాటిలో "పరమ"మైంది అంతస్థితంగా వుంటుందని ప్రకటించాడు. తర్కశాస్త్ర ఉత్కృష్టతమీద ఆధారపడడమేకాక, అతను బాహ్యప్రపంచ దృగ్విషయాల అనుభవధార యదార్థాన్ని (తత్వసంవృత్తి) అతను అంగీకరించినట్టు చైనా, టిబెట్ వృత్తాంతాల్నిబట్టేకాక, భావవివేకుని కృతులు నిర్ద్వంద్వంగా తెలియజేస్తాయి. "కరతలరత్న" లాంటి గ్రంథాల్లో అపరిమేయ దృక్కోణం నుంచి దృగ్గోచ్చర అస్తిత్వాన్ని అతను తిరస్కరించాడు.

చంద్రకీర్తిలాంటి ప్రాసంగిక బృందం అనుయాయులు భావ్యను తరచు విమర్శించారు. తర్కంపట్లా అతని కట్టుబాటు బట్టి, తత్వ సంవృత్తిబట్టి, సకారాత్మక సిద్ధాంతాన్ని అవలంబించడంబట్టీ విమర్శిస్తారు. ప్రాసంగిక వాద స్థానాన్ని నిక్కచ్చిగా రూపొందించలేకపోయాడని "ప్రసన్నవద" అన్న తన గ్రంథంలో చంద్రకీర్తి భావ్యను తీవ్రంగా తప్పుబడతాడు. అపరిమేయ దృష్టికోణాల నుంచి దృగ్విషయ ప్రపంచాన్ని స్వతంత్రిక తిరస్కరించలేదని, ఏమంటే అపరిమేయమైంది, దాని అనుభవాతీత స్వభావంవల్ల, మొదటి దాంతో ఏ సంబంధాన్ని కలిగించుకోలేదని చంద్రకీర్తి భావిస్తాడు.

ఇతర మహనీయ బౌద్ధ ఆచార్యుల మాదిరిగానే భావ్యకూడా బౌద్ధదేవుడు వజ్రపాణికి నమ్మిన భక్తుడు, ఆరాధకుడు. భావ్య వజ్రపాణి కొలువైవున్న ధాన్యకటకం సందర్శించాడని, దీర్ఘకాలం "వజ్రపాణి ధరణి" పారాయణం చేశాడని, దైవసాక్షాత్కారం కోసం, సందేహనివృత్తికోసం అలా చేశాడని హ్యుయన్‌త్సాంగ్ రాశాడు.

**మైత్రేయనాథుడు :** మైత్రేయనాథ, అసంగ, వసుబంధులాంటి బౌద్ధాచార్యుల చలవవల్లే బౌద్ధతర్కం వృద్ధిచెందింది. దిన్నాగ, ధర్మకీర్తి, శాంతిరక్షిత, కమలశీల వేసిన స్థిరమైన పునాదులమీద వీళ్లు తార్కిక వ్యవస్థ భవన నిర్మాణాన్ని జరిపించారు. అనేక గ్రంథాల్ని రాశారు. వీళ్లలో మైత్రేయనాథుడు యోగాచారబౌద్ధశాఖకు ఆద్యుడు. అతను క్రీ.శ.270 - 350 ప్రాంతంలో జీవించాడు. అతను పోతల లేదా పౌదన్యపురంలో జన్మించాడు. ఇది నిజామాబాద్ జిల్లాలోని బోధన్ అంటారు. బౌద్ధ సంప్రదాయం ప్రకారం మైత్రేయుడు తన శిష్యుడైన అసంగునికి గోప్యయోగపంథా దీక్ష ఇచ్చాడట. మహాయానోత్తర తంత్రశాస్త్రం, మహాయాన సూత్రాలంకార గ్రంథాలు రాశాడని అంటారు. నిగూఢ సిద్ధాంతాన్ని చొప్పించడం ద్వారా, అంటే కాముక నిగూఢత్వం, అంతర్గతంగా వున్న లేదా సహజకాయ భావన, మార్మిక భాషను లేదా సంధ భాషను వాడడం లాంటి వాటిని చొప్పించడం ద్వారా తంత్ర ఆవిర్భావ దిశగా గణనీయమైన దోహదం మైత్రేయనాథుడు చేశాడు. బౌద్ధతాంత్రిక తత్వం, మతం వీటిననుసరించి వచ్చాయి.

**బుద్ధఘోషుడు :** బుద్ధఘోషుడు ఆంధ్రదేశం వాడని సుమంగళ విలాసిని, తదితర కృత్యాలు తెలియజేస్తున్నాయి. ఆంధ్రదేశ భౌగోళిక స్వరూపం గురించి అతనికి చక్కగా తెలుసు. 'దక్షిణాపథం' గురించి అతను వర్ణించిన తీరు ఇందుకు దాఖలా. "సుత్తనివత" వ్యాఖ్యానంలో గోదావరి మధ్య ద్వీపం గురించిన వర్ణన యీ విషయం తెలియచేస్తాయి. "సుమంగళి విలాసిని"లో అస్సన్, అలక (మూలక అనేది ఇదే). అంధక భూభాగం అని తను ప్రస్తావించాడు. అస్మక, అలక భూభాగాల మధ్య గోదావరి చీలిక హద్దు అని అతను రాస్తాడు. ఇవే అస్మక, మూలక ప్రాంతాలు. గోదావరిలోయ ఉత్తర, దక్షిణాలుగా క్రమంగా నిర్మలశ్రేణికీ, బాలఘాట్‌శ్రేణికీ మధ్య వున్నదే అస్మిన్, ఇది ఇవాల్టి నిజామాబాద్ జిల్లాలోనూ, మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలోనూ సరితూగుతుంది. అలక లేదా మూలక్ దౌలతాబాద్‌కీ, గోదావరి నదికీ మధ్య వున్న భూభాగం. బుద్ధఘోషుడని ప్రస్తావించిన సమకాలికులు సహచరులు అందరూ దక్షిణాది వాళ్లే. అతను సింహగిరి (ఈనాటి శ్రీలంక) వీళ్లుముందు నివశించిన విహారాలన్నీ దక్షిణ భారతంలోనివే.

బుద్ధఘోషుడు అంధకుల (ఆంధ్రుల) గురించీ, దమిళుల గురించీ (ద్రావిడులు లేదా ఆర్యేతరులు లేదా మ్లేచ్ఛులు) వర్ణించాడు. మాగధి ఆర్యభాష అని, అది ఓడ్డ (ఒరియా), కిరాత, అందక (అంధకులభాష) యవన (అక్షరాలా భారతదేశంలోవున్న విదేశీయుల భాష) దమిళ (ద్రవిడులు లేదా తమిళులు మాట్లాడేభాష) భిన్నమనీ అన్నాడు. "అంగుత్తర అత్థుథ" గ్రంథంలో అతను ద్రవిడ, కిరాత, యవన భాషలు హల్లుల పుష్టి వున్నవని ప్రత్యేకత చూపించాడు. మానవశల్యాల్ని నిరంజనం చేసే చిత్రమైన తెలుగు ఆచారం గురించి సుమంగళవిలాసినిలో వర్ణిస్తాడు.

కృష్ణాతీరంలోని ధాన్యకటకం గురించీ, దంతపురం గురించీ అతను ప్రస్తావిస్తాడు. అతను మయూరసుత్త పట్టణంలోనూ, కంచిలోనూ వుండడంబట్టి తామ్రపర్ణి గురించీ అతను చేసిన వర్ణననుబట్టీ అతను దక్షిణాపథం వాడని చెప్పొచ్చు.

"విసుద్ధిమగ్గ" గ్రంథాంత గద్యలో తను మొరంద భౌతిక స్థానీయుణ్ణి (వత్తాచెన) అని అతను చెప్పుకున్నాడు. అతను కాంచీపురంలో, అంటే ఈ నాటి కంచిలో, కొంతకాలం వున్నాడనీ, కొంతకాలం మయూరసుత్త పట్టణంలో (ఇవాల్టి చెన్నైలోని మైలాపూర్) వున్నాడనీ మధ్యమనికాయ అట్టకథ గ్రంథాంత గద్యం తెలియచేస్తుంది. బుద్ధఘోషుని స్వస్థలం అని చెప్పే మొరంద భౌతిక గుంటూరుజిల్లాలోని పల్నాడు తాలూకా కొట్ట నెమలిపురి (సంస్కృతంలోని మయూరపురం, కోమత) గాని, గుండియాపురిగాని కావచ్చని ఆర్.సుబ్రహ్మణ్యం (బాపట్ 1956 : 188) అంటారు.

మొరకంద భౌతిక సమకాలీన నామం ఈ రెండుపేర్లకు సరితూగుతుంది. తెలుగుపదం 'నెమలి' ప్రాకృతపదం 'మురి', సంస్కృత 'మయూర' సమానార్థకాలు. తెలుగు పదం గుండ్ల లేదా గుండుపాలి 'అండ' లేదా అండం అనేదీ సమానార్థకం.

కొట్టనెమలిపురి, గుండియాపురి ప్రాంతాల్లో బౌద్ధ అవశేషాలు పుష్కలంగా వున్నాయి. కాని అవి ఉజాడుగా వున్నాయి. ఇవి నాగార్జునకొండకు 51 మైళ్ల దూరంలో, అమరావతికి 53 మైళ్ల దూరంలో వున్నాయి. ఇవి రెండూ ఆంధ్రలోని బౌద్ధకేంద్రాలే. నిజానికి బౌద్ధచింతనకు మహాకేంద్రాలైన ఈ రెండింటి ప్రభావమూ బుద్ధఘోషునిమీద వుండి ఉంటుంది. పై ఆధారాల్నిబట్టి చూస్తే బుద్ధఘోష్ ఆంధ్రుడనీ తన యాత్రలో బౌద్ధమతావలంబి అయివుంటాడు. బుద్ధఘోషునికి చాలా పూర్వమే మహాదేవ పల్నాడు నుంచి సిలోన్‌కి వెళ్లాడు. వెయ్యిమంది భిక్షువుల్ని తోడు తీసుకువెళ్లాడు. అనురాధపురంలో ఒక స్థూపావిష్కరణకు సిలోన్ రాజు దేవానాంపియతిస్స ఆహ్వానం మేరకు వెళ్లాడు.

బుద్ధఘోషుడు సింహళ వ్యాఖ్యానాల్ని మాగధిలోకి అనువదించడానికి ముందు అతని పరిజ్ఞానాన్ని, మేధ సామర్థ్యాన్ని పరీక్షకు పెట్టారు. తన వైదుష్యాన్ని ప్రదర్శించే దాఖలాగా "వసుధిమగ" అన్న మహత్తర కృతిని వెలయించాడు. అతను సింహళ వ్యాఖ్యానాల్ని ఆపోశనపట్టి, ఆచార్యుల సమకాలీన దృక్పథాల్ని బాగా అవగతం చేసుకుని, ముఖ్యంగా 'మహావీర' (గ్రంథకర్త అన్న గ్రంథాలయానికి ప్రసిద్ధి) సంబంధీకుల్ని బోధపరచుకుని అతనాకృతులు సాగించాడని ఆ గ్రంథాల అంతర్గత సాక్ష్యంవల్ల తెలుస్తోంది. "వసుధిమగ్గ" తరవాత వెంటనే అతను నాలుగు "నికాయ"లకూ వ్యాఖ్యానం రాశాడు. ఆ తరవాత సప్త అభిదమ్మ గ్రంథాలకు వ్యాఖ్యానాలు రాశాడు.

సంఘపాల అనురోధం మేరకు అతను "వసుధిమగ్గ" రాశాడు. నాలుగు "నికాయ"లోనూ "సుమంగళి విలాసిని" అనేదాన్ని సుమంగళ విహారకి చెందిన దత్‌బెనగ అభ్యర్థన మేరకు రాశాడు. "పపంచసుదాని" "మయూరసుత్తవత్తన" బుద్ధమిత్త కోరిక మేరకు రాసినకృతి. జోతిపాలకొనే హిల్లుర ప్రోద్బలంవల్ల "మనోరంజని పురజి" రాశాడు. ఓ అజ్ఞాత భిక్షు లేదా యతి విన్నపం మేరకు అభిధమ్మ వ్యాఖ్యానాలు వచ్చాయి. చల్ల బుద్ధఘోష్ అని గుర్తించిన బుద్ధఘోషుడు ఆ యతి. ఆ రకంగా అభిధమ్మ వ్యాఖ్యానాలతో బుద్ధఘోషుని సాహిత్య జీవితం ముగిసింది.

'నామరూప' అన్న అతని భావన సాంఖ్యల పురుష, ప్రకృతి భావన లాంటిదే. అతను అదే అంధ, ఫంగ ఉపమానాన్ని, ఆ రెండు భావనల్ని వివరించడానికి వాడతాడు. బుద్ధఘోషుడు అంతకుపూర్వం వున్న బౌద్ధ తాత్వికవేత్తల, ముఖ్యంగా నాగార్జున, అశ్వఘోషుల దృక్పథాల ప్రమాణాన్ని ఆధారం చేసుకునే తన భావనను రూపొందించాడనడానికి అణుమాత్రం సందేహం లేదు. నిజానికి అందుబాటులోవున్న సకల ఆధారాల్నిబట్టి ఎమ్.ఓల్తమేర్ చెప్పిన దాంతో ఏకీభవించక తప్పదు (రైస్ డేవిస్ 1932). అదేమిటంటే నామరూప అన్న బౌద్ధ భావన, కచ్చితంగా ఒకప్పటినుంచి, క్రయశః సాంఖ్య "పురుష, ప్రకృతి" భావనలవేపు మొగ్గుతూ సాగుతూవుందని. బౌద్ధ చింతనలో ఈ విశిష్ట ధోరణి గురించి బుద్ధఘోష్‌ని రచనల్లో మనకు జాడ అందుతుంది. అది అతని తాత్వికదృక్పథాన్ని ప్రభావితం చేసింది. అతని అభిధమ్మ సిద్ధాంతాలు, నానోదయ లేదా జ్ఞానజాగృతం, బౌద్ధప్రభావంవల్ల వచ్చినవే. మతంతోసహా యావత్ బౌద్ధతత్వం మనస్తత్వ పునాది మీద ఆధారపడింది. అయినా బుద్ధఘోషుని మాటలలో మనస్తత్వశాస్త్ర పురోగతిగా ముసుగుకమ్ముకుంది (ఇదే ఆధారం). బుద్ధుఘోషుడు అయిదు రూపాలుగా (ఖండాలు) తన మనస్తత్వ శాస్త్రాన్ని ప్రవచించాడు : పాదార్థిక గుణాలు, అనుభూతి, ఇంద్రియ గ్రాహ్యత,చైతన్య సంక్లిష్టతలు లేదా దాని సహకరణాలు, దానికిగా చైతన్యం. బౌద్ధమత తాత్విక భావనల గురించి బుద్ధఘోషుని అభిప్రాయాల్ని విహంగావలోకన చేసిచూద్దాం.

అతను త్రిపిటకాల మహావ్యాఖ్యాత, తన గురువు రేవతునితో వున్నపుడు తొలిగ్రంథం "నానోదయ" రాశాడు. తదుపరి కృతి అట్టశాలిని, అది "ధర్మసంగని" మీద వ్యాఖ్య. గురువు సూచనల మేరకు బుద్ధఘోషుడు సిలోన్ వెళ్లాడు. "గ్రంథకార" దగ్గర వున్నాడు. ఇది అనూరాధపుర దగ్గరున్న వరివేణమఠం ఆరాధన క్రమం. సింహళ వ్యాఖ్యానాల్ని మాగధిలోకి తర్జుమాచేసే కార్యక్రమాన్ని జయప్రదంగా పూర్తిచేశాడు.

ఇతని ఇతరకృతుల్లో (సుబ్రహ్మణ్యం ప్రభృతులు 1958 : 278 – 84) 'వినయ' మీద వ్యాఖ్యానం అయిన సామంత వళదిక్త శంఖవితరిగి సుమంగలవ వీశిని, పాపచ్చేసుదని, నరత్తప్రకాశిని, సుత్తవితాకం మీద వ్యాఖ్య మోనోరథ పురాణి వున్నాయి. ఖుద్ధకపుథ, పరమార్థబోతిక్‌గా ప్రసిద్ధి చెందిన సుత్తని పాత, ధమ్మపదం మీద వ్యాఖ్యలు ఇతను రాసేడంటారు. ఇతను అభిధమ్మపిటక, సమ్మోహవినదిన, పంచప్రకరణాత్థకథ అనే వాటికీ వ్యాఖ్యానాలు రాశాడు. బుద్ధఘోషుడు కూర్చిన కథావత్థు మీద వ్యాఖ్యానానికి రాసిన ఉపోద్ఘాతంలో చర్చించిన అభిప్రాయాలు, దక్షిణాది వలసివచ్చి అమరావతి నాగార్జునకొండ ప్రాంతాల్లో ఆంధ్రలో స్థిరపడిన మహాసాంఘికుల అభిప్రాయాలే అధికం అని నళినాక్షదత్తు (1930) అంటారు. వీళ్లు పూర్వసేలీయాలు, అపరసేలీయులు, సిద్ధాంతికులు రాజగిరికలు, చైత్యకులు.

**భదంత నాగార్జునాచార్య :** మాధ్యమిక తత్వవేత్త మాత్రమే కాకుండా మరో ముగ్గురు నాగార్జునులు ఆంధ్రలో వున్నట్టు సాహిత్యపర, శాసనపర ఆధారాలు ఉన్నాయి. కృష్ణాజిల్లాలోని జగ్గయ్యపేట బౌద్ధస్థూపం దగ్గర వున్న సంస్కృత శాసనంలో చంద్రప్రభ అనే అతను బుద్ధత్వం అందుకున్నందుకు బుద్ధభగవానుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్టు వుంది. ఇతను జయప్రభ

ఆచార్య శిష్యుడు. ఇతను మళ్లీ భదంత నాగార్జునాచార్యుని శిష్యుడు. పురాలిపిని బట్టిచూస్తే ఈ శాసనం క్రీ.శ. ఆరో శతాబ్ది నాటిది. ఈ శాసన కాలానికి ముందు రెండుతరాల పూర్వ భదంత నాగార్జునాచార్యుడు జీవించి వుండాలి. అంటే అయిదో శతాబ్దం చివరి పాదంలో లేదా కనీసం ఆచార్య నాగార్జునునికి రెండు వందల సంవత్సరాల తర్వాతనైనా అయివుండాలి. 'భదంత' అనే బిరుదును సాధారణంగా విభజయవద్, ప్రజ్ఞాప్తివాద ఆచార్యులు ధరించేవారు. ప్రజ్ఞాప్తివాదులు వారు బహుశ్రుత్రీయ విజ్ఞప్తి వాదులమని చెప్పుకునేవారు. నాగార్జునకొండ శాఖల్లో ఒకటి బహుశ్రుతీయశాఖ.

**సిద్ధనాగార్జున (క్రీ.శ. ఆరో శతాబ్దిప్రాంతం) :** గౌరన "నవనాథచరిత్ర" అన్న గ్రంథం రాశాడు. ఇది తెలుగు కావ్యం. క్రీ.శ. పదిహేనవ శతాబ్దం నాటిది. మాళవరాజు కూతురుకు, చంద్రవంశం వాడైన నరేంద్రజితాకా యువరాజు సిద్ధనాగార్జునుడు జన్మించాడని ఈ కృతిలో వుంది. అతను గోనేనాథుని శిష్యుడయాడు. సకలశాస్త్రాలు అధ్యయనం చేశాడు. యువరాజు నాగార్జునుడు తన పేరింటివాడైన శిష్యునికి శిక్షణ ఇచ్చాడు. రకరకాల ఔషధాలు తయారుచెయ్యడం అతనికి నేర్పాడు. వజ్రయాన, యోగశాస్త్రాలు, నవసిద్ధులు. ఈ సిద్ధుల్లో అణిమ, లఘిమ, గరిమ, మహిమలాంటివి వున్నాయి. రస వాదం కూడా నేర్పాడు.

ప్రస్తుతం లభ్యమానంగా వున్న రస రత్నాకరం, అంతరంగిక సాక్ష్యాల్నిబట్టి చూస్తే క్రీ.శ. ఏడో, ఎనిమిదో శతాబ్దాల నాటి కృతి అయివుండాలి. ఇందులో పరస్పర సంభాషణ రూపంలో దాన్ని రసాయన ప్రక్రియల గురించి చర్చించడం కనిపిస్తుంది. ఈ సంభాషణ "శ్రీశైలనివాసి, సకల వైభోగ, భాగ్య ప్రసాదితుడు, సకల ప్రాణికోటి శ్రేయఃకాముడు అయిన మహిత నాగార్జునునికీ రాజు శాలివాహనునికీ మధ్య జరిగింది" (మూర్తి 1971 : 36).

సిద్ధనాగార్జునునికి రసవాద ప్రవేశం వుంది. సువర్ణం తయారుచేసి గొప్ప రసవాదిగా విశ్వఖ్యాతి పొందాడు. శిష్యబృందంతో కలిసి, ప్రయోగశాల స్థాపనకు అనువైన తావు ఎక్కడా అని అన్వేషిస్తూ శ్రీపర్వతం దగ్గరకు బయల్దేరాడు. కడగా ఎల్లేశ్వరం దగ్గర స్థిరపడ్డాడు. ఈ నగరానికి తొమ్మిది కోటలున్నాయి; నవస్నాన ఘట్టాలున్నాయి; నవభైరవులు, నవనందులు కృష్ణానది పశ్చిమతీరంలో ప్రతిష్ఠితం అయివున్నాయి. చుట్టూతా పుష్కలమైన అటవి ఆవరించుకుని వుంది. ఇక్కడే అతను ప్రయోగశాల స్థాపించుకుని వుంటాడు. మందులు తయారు మొదలెట్టి వుంటాడు. పాదరసాన్ని బంగారంగా మార్చడం మొదలుపెట్టివుంటాడు. శిష్యబృందం తోడ్పాటుతో ఈ కార్యక్రమాలు సాగించివుంటాడు.

**దిన్నాగుడు (క్రీ.శ.400 - 485 ప్రాంతం) :** టిబెట్ సంప్రదాయం ప్రకారం బౌద్ధ తర్క పితామహుడు ఆచార్య దిన్నాగుడు దక్షిణాదిన సింహవక్త్రలో ఒక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడని టిబెట్ ఆధారాలనిబట్టి తెలుస్తోంది. సింహవక్త్రం విశాఖజిల్లా సింహాచలం అని గుర్తించారు. ఇక్కడ ప్రసిద్ధ వరాహనరసింహస్వామి ఆలయం వుంది. చుట్టుతా అనేక ప్రాచీన బౌద్ధ స్థావరాలు వున్నాయి.

వాత్సీపుత్రీయ శాఖకు చెందిన నాగదత్తనుంచి దిన్నాగుడు "ప్రవరాజ్యం" పొందాడని, నాగదత్తుడు "శైవక త్రిపిటక"వేత్త అనీ తారానాథులు (బీల్ 1986 : 217 - 20) అంటారు. తర్వాత దిన్నాగుడు నాగబంధుని వదలిపెట్టి వసుబంధు దగ్గరకు వెళ్లాడు. అతని శిష్యరికంలో దిన్నాగుడు (మహాయాన హీనయాన శాఖల) కలం సూత్రాలని ఆపోశన కట్టాడు. "ధరణుల"ని కూడా కరతలామలకం చేసుకున్నాడు. విద్యా మంత్రం (జ్ఞానాన్ని, మేధని ప్రసాదించే) జాతాంత్రికాచార్యుని దగ్గర నేర్చుకున్నాడనీ, ఆర్యమంజుశ్రీ ప్రత్యక్ష దర్శనం పొందేడనీ అంటారు. మొదట్లో దిన్నాగుడు, అతని గురువు వాసిష్ఠీపురీయహీనయాన మతస్థులట, వాసిష్ఠీపురీయ భిక్షువు దిన్నాగుని గురువు బహిష్కరించాడు. తరవాత మహాయాన శాఖను అవలంబించాడు. ఆచార్య వసుబంధ శిష్యుడయాడు. అతను మహాయాన శాఖవాలంబి అయి, తన యావజ్జీవితాన్ని తర్కశాస్త్రానికి యోగాచార సిద్ధాంతాల ప్రచారానికీ అర్పించాడు. దిన్నాగుడు ఆంధ్రదేశంవాడని, ఈ ప్రఖ్యాత తర్కవేత్త తూర్పుచాళుక్య రాజధాని వేంగిలో అధ్యయనం చేసి అక్కడ జీవించాడనీ హ్యుయన్‌త్సాంగ్ రాశాడు. వేంగి నైరుతి కొండ ఏకాంత శిఖరంమీద అతను "ప్రమాణ సముచ్చయ" గ్రంథాన్ని రాశాడట. అది అతను రాసిన విఖ్యాత తర్కశాస్త్ర గ్రంథం. వేంగిలో బౌద్ధస్థావరాలు వున్నమాట నిజమే కాని హ్యూయన్‌త్సాంగ్ వర్ణన ఆంధ్రప్రదేశ్‌లోని ఈనాటి గుంటుపల్లికి సరితూగుతుందన్న లాంగ్‌హర్ట్ అభిప్రాయంతో మనం ఏకీభవించవచ్చు. ఇక్కడ కొండలో దొలిచిన చైత్రాలు, విహారాలు వున్నాయి (మూర్తి 1980 : 23).

బౌద్ధతర్క వ్యవస్థాపకుడు దిన్నాగుడు. అతను బౌద్ధ సిద్ధాంతాలని పునర్ విశ్లేషించాడు. తర్కశాస్త్ర ఉద్గ్రంథాల్ని కూర్చేడు. ప్రమాణ సముచ్చయంతోబాటు ఆలంబన పరీక్ష, త్రికాల పరీక్ష, హేతుచక్రబమరు, న్యాయముఖ, ప్రజ్ఞాసారమిత సిందార్థ గ్రంథాలు రాశాడు. దిన్నాగుడు మహారాష్ట్ర, ఒరిస్సాలలో విస్తృతంగా పర్యటించాడు. తీర్థిక ప్రత్యర్థుల వాదాల్ని ఖండించాడు. తన తార్కిక నైశిత్యంతో నైయ్యాయిక తర్కసిద్ధాంతాల్ని విమర్శించాడు. ఒక ఒరిస్సా రాజు మంత్రిని తనవైపుకు తిప్పుకున్నాడు, పదహారు మహావిహారాల్ని స్థాపించాడు.

బౌద్ధతర్కానికి దిన్నాగుడి సేవ అమోఘం. పటిష్టమైనపునాదుల్నివేసి అభివృద్ధిచేశాడు. ప్రమాణాల (జ్ఞాన సముపార్జన సూత్రాలు) శాస్త్రీయ అధ్యయనం చేశాడు. దిన్నాగుడు యోగాచారి, విజ్ఞానవాది. అతని విజ్ఞానవాద తత్వం "ఆలంబన పరీక్ష" లాంటి కృతుల్లో ప్రతిబింబిస్తుంది. సారస్వతవాద అభిధమ్మతత్వ అభిమానం ఉండడంతో (దీన్ని రెండు ప్రమాణాల అనుభవ వాదాన్ని సమర్ధించుకుందుకు ఉల్లేఖిస్తాడు) అతనిలో సారస్వత వాదుల వాస్తవికత, యోగాచార వాస్తవికత మిళితమై కనిపిస్తాయి. దిన్నాగుడి యదార్ధవాద తర్కం స్వభావరీత్యా విమర్శనాత్మకం, గతితార్కికం. జ్ఞాన ఆధారాలు (ప్రమాణాలు) రెండేనని అంటాడు. అవి ఇంద్రియ గ్రహణశక్తి, అనుమానం. ఇంద్రియ గ్రహణం అనేది పూర్వమే ఏర్పరుచుకున్న అభిప్రాయం నుంచి స్వతంత్రంగా వుంటుంది. అదేపేరుతోగానీ, జాతి వగైరాలతోగానీ దానికి సంబంధం వుండదు. అంటే ఇంద్రియ గ్రహణం ద్వారా వచ్చిన జ్ఞానం అకలంకమైంది. ఏ మినహాయింపులూ లేని గ్రాహ్యతకి విశిష్ట లక్షణాలేమీ వుండవు. అయితే, అనుమానం ద్వివిధం. తనకు తాను చేసుకున్న అనుమానం, ఇతరులకోసం చేసే అనుమానం. మొదటిది ఓ వస్తువుకు సంబంధించి అందిన జ్ఞానం. అది మూడు చిహ్నాలలో దేని ద్వారానైనా లభించవచ్చు. ఈ మూడు కార్య, స్వభావ, అనుపలబ్ధి (అంటే ఇంద్రియగ్రహణ లేకుండా). దిన్నాగుడు "ప్రమాణ సముచ్చయంలో మొట్టమొదటిసారిగా "అపోహ" సిద్ధాంతం గురించి పరిశీలన చేశాడు. ఇది శుద్ధ నాస్తీకరణగా భావించాడు.

పరమ అద్వైత సిద్ధాంతం, భావవాదం, సవిమర్శనే వాస్తవికతా అనే సిద్ధాంతాలు దిన్నాగుని రచనల్లో చిత్రంగా మిళితమయాయి. ఇతను సవిమర్శనాత్మక వాస్తవ తర్కాన్ని ప్రతిపాదించాడు. అలా చేస్తూ ధమ్మ తార్కిక హేతుబద్ధ పరిధికి వచ్చే అంశంకాదని ఒప్పుకుంటాడు. తర్క ప్రయోజనం హద్దులలో వుంది. ఎలాగ అంటే ఇది వాస్తవ వాదుల్ని సరిచెయ్యడానికి, వాద వదనాల్లోని దోషాల్ని సవరించటానికి ఒక పరికరంగా మాత్రమే ఉపయోగపడుతుంది. సత్య నియమ సార్ధకతను, బుద్ధుని సర్వవ్యాపకత్వాన్ని గురించి ప్రత్యర్థులను ఒప్పించడానికి, వాటిని బలపరచడానికి తర్కం, గతితర్కం అవసరం అవుతాయని దిన్నాగుడు అభిప్రాయ పడతాడు. తార్కిక హేతువాదంవల్లనే పరమ సత్యం దక్కదని, ఏమంటే ఇది అనిశ్చితం అని, దీని పరిధి అనుభవ ప్రయోగాత్మక, అనూచాన సత్యానికి పరిమితం అయిందని అతను స్పష్టం చేశాడు. ద్వంద్వాతీత పరమం అనేది బుద్ధి శిఖరాయమానం అని "ప్రజ్ఞాపారమిత పిండార్థ"లో వాదిస్తాడు. ఈ బుద్ధి చింతనకు అతీతం, ఇది సకల దోషాల నుంచీ చర్చలనుంచీ విముక్తం. తథాగతుని గుర్తిస్తుంది. తథాగత, ప్రజ్ఞ అనేవి ఆ పరమసత్యానికి రెండు పార్శ్వాలు అనీ అతను అంటాడు.

దిన్నాగుడు మొదట్లో వాసిష్ఠీపుత్రీయ శాఖ హీనయానశాఖవాడు (తారానాథ్ : 181). తర్వాత విజ్ఞానవాది అయాడు. సరస్వతీవాద వాస్తవికతను, విజ్ఞానవాద భవవాదాన్ని సమ్మిళితంచేసే తత్వశాస్త్రాన్ని వృద్ధిచేశాడు. సంస్కృతాన్ని తను మాధ్యమంగా ఎంచుకున్న మహాయాన రచయితల్లో దిన్నాగుడు ఒకడు. బౌద్ధ తర్క స్థాపకునిగా ఉత్కృష్ట స్థానాన్ని అతను అధివసించాడు. మధ్యయుగాల న్యాయశాస్త్ర పితామహునిగా ప్రాచుర్యం పొందాడు.

దిన్నాగునివిగా చెప్పే రచనలు (తారానాథ్ : 400) : మిశ్రకస్తోత్ర, రత్నదాసకృత నవపర్యాంతస్తోత్రమ్ వ్యాఖ్యానం అయిన గుణ పర్యంత స్తోత్రటీక; ఆర్యమంజుఘోటీక, ఆర్యప్రజ్ఞాపారమిత సంగ్రహకారిక, యోగ అవతార, సామంతభద్రాచార్య ప్రణీధరనాథ సంగ్రహ, అభిధమ్మకోశ, ప్రమాణసముచ్చయ, ఆలంబన పరీక్ష, ఆలంబన పరీక్షావృత్తి, లోకల్య పరిఖ్యన్యాయ ప్రవేశనామ ప్రమాణ ప్రకరణ, న్యాయప్రవేశ నామప్రమాణశాస్త్ర, హేతుచక్రడమరు.

**ధర్మకీర్తి (క్రీ.శ.580 - 650 ప్రాంతం) :** ధర్మకీర్తి బౌద్ధతర్క సుప్రసిద్ధ ప్రవర్తకుడు. ఇతడు దక్షిణ భారత బ్రాహ్మణుడని టిబెట్ బౌద్ధులు అంటారు. చూడామణి రాజ్యంలోని తిరుమలైలో పుట్టాడు. ఇది ఇవాళ్టి తిరుమల, తిరుపతిగా గుర్తించారు (తారానాథ్ : 225). అతను కోరునంద అనే అతని తనయుడు. క్రీ.శ. ఏడో శతాబ్దం ఉత్తరార్థంలో జీవించాడు (జోషి 1967: 427). ధర్మకీర్తి సుప్రసిద్ధ మీమాంసకుడైన కుమారిలుని మేనల్లుడు. ధర్మకీర్తి కుమారిలుణ్ణి వాదంలో ఓడించి, అతని శిష్యులతోబాటు బౌద్ధానికి మారేటట్టు చేశాడు (ఇదే ఆధారం : 429). అతను ప్రమాణ వార్తిక, న్యాయబిందు మొదలైన గ్రంథాలురాశాడు. ధర్మకీర్తి స్పష్టత, సవిమర్శనాత్మక తార్కికత, ఆత్మవిశ్వాసభరిత విశ్లేషణలలో అద్వితీయుడనీ, ఎవరూ ఇతని సాటి చెయ్యరనీ అతని ప్రత్యర్థులు సైతం అంగీకరించారు. ఒక్క మాటలో చెప్పాలంటే, బుద్ధుని ఔత్సుక్యభరిత సిద్ధాంత శిఖరస్థాయికి ప్రతీక ధర్మకీర్తి.

అతనికి వసుబంధ దీక్ష ఇచ్చాడు. ఆచార్య ధర్మపాల దగ్గర విజ్ఞానవాదం అధ్యయనం చేశాడు. ఈశ్వరసేనుని నిర్దేశకత్వంలో ప్రమాణసముచ్చయం అధ్యయనం చేశాడు. బు-స్తాన్, తారానాథ్, సంపంఖన్‌లాంటి టిబెటన్ చరిత్రకారులు ధర్మకీర్తి కుమారిలభట్టు సమకాలికుడంటారు. టిబెటన్ చరిత్రకారులూ, మాధవాచార్య శంకరదిగ్విజయ లాంటి సాహిత్యకులు ఒక సంవాదంలో కుమారిలుణ్ని ధర్మకీర్తి ఎలా ఓడించిందీ వివరించడం జరిగింది. ప్రమాణవార్తిక అన్న అతని గ్రంథం అంతగద్యలతో తైర్థికుల

దోషాల్ని ధర్మకీర్తి ఎలా బట్టబయలు చేసిందీ వుంది. ధర్మకీర్తి గొప్ప యోగాచార సిద్ధాంత ప్రతిపాదకుడు, సవిమర్శనాత్మ హేతుబద్ధతలో ఎదురులేనివాడు. అంచేత ధర్మకీర్తి వ్యాకరణంలో చంద్రగోమిన్‌ని కూడా మించిపోయాడు. కవిత్వంలో ఆర్యశూరుణ్ణి దిగదుడుపు చేశాడు. భారతకాంట్‌గా ధర్మకీర్తి ప్రసిద్ధుడయాడు. ముఖ్యమైన ఏడు రచనలు అతనివని చెప్తారు. ప్రమాణవార్తిక, ప్రమాణ వాణిశ్చర్య, న్యాయబిందు, హేతుబిందు, సంబంధపరీక్ష, వాదన్యాయ, సంతానంత సిద్ధి.

ప్రమాణవార్తికలో (దిన్నాగుని ప్రమాణ సముచ్చయ మీద వ్యాఖ్యానం) దిన్నాగుని సిద్ధాంతాల్ని నాలుగు ప్రకరణాల్లో వివరించాడు. వివరించాక ధర్మకీర్తి తర్కం ముఖ్యాంశాల్ని, జ్ఞానం ప్రామాణికతను. అనగా హనగ్రహణ నిజనిర్ధారణ గురించి చెపుతాడు. బౌద్ధతర్కం ముఖ్యాంశాల్ని గురించి చెప్పే లఘుగ్రంథం. ప్రమాణ వార్తికలోని విషయాల్ని ప్రమాణ వినిశ్చియం క్లుప్తీకరిస్తుంది. హేతుబిందు తార్కిక హేతువుల్ని వర్గీకరిస్తుంది. ఇక సంబంధ పరీక్ష సంబంధం గురించి చర్చిస్తుంది. సంతానంతర సిద్ధి గ్రంథం, ఇతర మనస్సుల యదార్థాన్ని గురించి చర్చిస్తూ తనే సర్వస్వమనే దృష్టిని విమర్శిస్తూంది.

తార్కికదృష్టి కోణంనుంచి చూస్తే ధర్మకీర్తి సవిమర్శక వాస్తవికవాది. తాత్వికదృష్టినుంచి చూస్తే సర్వాతీత భావవాది. సవ్యమైన జ్ఞానం అనేది అనుభవంతో ప్రతిస్పర్థించనిది అని అతని అభిప్రాయం. ఇది నిర్మాణేతరం (కల్పనాపోఢ) భ్రమేతరం (అభ్రాంత) అయిన జ్ఞేయం. సవ్యమైన జ్ఞానం రెండు రకాలు. ప్రత్యక్ష అనుమాన. మళ్లీ ప్రత్యక్షజ్ఞానం చతుర్విధ విధాలు: ఇంద్రియజ్ఞానం, మానసకం (మనోవిజ్ఞాన); తనగురించిన చైతన్యం (ఆత్మసంవేదన); మార్మికలేదా యోగపర సహజాతం. ఈ నాలుగింటిలోనూ మొదటిది ఇంద్రియ గ్రహణద్వారా వచ్చే సంజ్ఞానాత్మకం. ఇది శుద్ధ అనుభూతి, గ్రహణ కలిగిన తొలిక్షణంలోనే వస్తుంది. భావనేతరం, నిర్మాణేతరం. ఇంద్రియగ్రహణ గురించి అతను చేసిన నిర్వచనం ధర్మకీర్తి సౌత్రాంత్రిక తార్కిక వివేచన ప్రభావాన్ని దర్శించవచ్చు. మనోవిజ్ఞానం దీని అనుసరించి వస్తుంది. మూడవది, అంటే కార్యపద్ధతి, ఆత్మసంవేదన ఆధారం అవుతుంది. నాల్గవది యోగసంబంధి. మార్మిక తపస్సు లేదా యోగముద్ర సంబంధి. ప్రత్యేక ఆధ్యాత్మిక శిక్షణ లభించిన తక్షణ, స్పష్టమైన సత్యదర్శనతో ఇది విశిష్టం అవుతుంది. "అద్వితీయ విశిష్ట అంశం" (స్వలక్షణ) ఈ ప్రత్యక్షజ్ఞాన లక్ష్యం. అపరిమేయ "అద్వితీయ విశిష్ట అంశాన్నే "న్వయం వస్తువు" అన్నారు. అదొక సర్వాతిశాయి యదార్థం. ఇదుగో, ఫలానా, అంటూ దాన్ని నిర్దిష్టంగా ప్రతిఫలింపచెయ్యలేం. ఇది ప్రతిసమర్థ అనుభవవాద వాస్తవంలోనూ ఆధారభూతంగా ఉంటుంది. ధర్మకీర్తి ప్రకారం, ఉన్న యదార్థం అంతా ఫలసాధకం - లక్షణం సద్యః (Instant) యదార్థం అనే దాని అంతస్సారం ఫలసాధకం మాత్రమేనని "న్యాయబిందు"లో అంటాడు. నిరుపమానమైందే పరమ యదార్థాన్ని ప్రతిబింబిస్తుంది. అంచేత అద్వితీయ విశిష్టం ఇంద్రియగ్రహణ ప్రత్యేక లక్ష్యం. దానికి భిన్నంగా సామాన్య (Universal) పరోక్షజ్ఞాన అనుమాన లక్ష్యం.

ధర్మకీర్తి తార్కిక సిద్ధాంతాల సౌత్రాంత్రిక, విజ్ఞానవాదాల సమ్మేళనం. విజ్ఞాన వాదులలాగా అతను స్వ సంవృత్తిని సంవేదన సిద్ధాంతాన్ని నమ్మాడు; బాహ్యవస్తువుల వాస్తవికతను తార్కిక ప్రమాణాలతో సమర్థిస్తూ అలా విశ్వసించాడు. ధర్మకీర్తి యోగాచారి మాధవ సవ్యదర్శన సంగ్రహం ప్రస్తావిస్తుంది. అతని బ్రమణవార్తికటని అనేక శ్లోకాలు "విజ్ఞాప్తిమాతర" (చైతన్యం మాత్రమే) అన్ని సిద్ధాంతాన్ని సమర్థిస్తాయి. అలాగే చిత్త లేదా చైతన్య "న్వసంవృత్తి"ని (స్వీయ జ్ఞేయం) సమర్థిస్తాయి. గ్రహించే వస్తువుకూ, గ్రాహ్య విషయానికి మధ్య సామాన్యత గురించి ధర్మకీర్తి ప్రత్యేకంగా నొక్కి చెపుతాడు. గ్రహించేదీ, గ్రహణ అనే ద్వంద్వం భ్రమాన్వితం అని అతని వాదం. దృగ్విషయాలలో లేదా బాహ్య వస్తువుల్లో వైవిధ్యం లుప్తం అయివున్న వ్యక్తి సంస్కారాలు, అజ్ఞానం ఆవరించుకోవడంవల్ల, అలాంటిది గోచరమవుతున్నట్టు భ్రమ కలిగిస్తాయి. అందుచేత చైతన్య సంజ్ఞేయమూ, సంజ్ఞానమూ, చిత్తమూ సంజ్ఞానమూ సాదృశ్యం అని అతను అంటాడు.

ధర్మకీర్తి సప్తగ్రంథాలలో (తారానాథ్ : 407) మూడు ప్రధాన కృతులు, నాలుగు అనుబంధాలూ వున్నాయి (పైన చూశాం). ఈ కింది గ్రంథాలు కూడా అతనివేనంటారు. ప్రమాణవార్తిక వృత్తి, సంబంధ వార్తిక వృత్తి, జాతక మాలటీక, బుద్ధపరి నిర్వాణ స్తోత్ర, హేవజ్ర మహాతంత్ర రాజస్య పంజీకనేత్ర విభాంగస్తోత్ర, సర్వదుర్గతి పరిశోధన మారహోమ మండలొపదీయ, వక్రదాకస్యస్తవ దండక. మలిబౌద్ధంలో అనుభప్రయోగాధార చింతన శిఖరాయమాన దశకి చిహ్నం అతని సాహిత్యకృతులు.

బౌద్ధానికి ఆంధ్ర గట్టి పట్టుగా వుంది. బౌద్ధ సిద్ధాంతాలకూ, శిక్షణకూ ఎంతగానో దోహదం చేసింది. అయితే దోహద ఔన్నత్యం, పరిమాణం అంచనా కట్టడానికి తగ్గంత ఆధారాలు లభ్యం కాకపోవడం దురదృష్టం. నాగార్జునకొండ బుద్ధపాలన శాసనం బౌద్ధభిక్షువులు శేముషీ దురంధురులని, బుద్ధుని నవవిధబోధనలు అర్థాన్ని వ్యాఖ్యానించడంలో అందెవేసిన చేతులనీ, బౌద్ధ భిక్షువుల చతుర్విధ వర్గాల ఆచార సంప్రదాయాల్ని హృదయగతం చేసుకున్న వాళ్లనీ చెబుతుంది. థేరవాదానికి బుద్ధఘోషుని సేవ ఎంతటిదైందీ ముందే చూశాం. వినయ పిటకం అభిధమ్మపిటకం, దిఘ, మజ్ఝిమనికాయ ఆంధ్ర బౌద్ధులలో చాలా ప్రాచుర్యం పొందాయి. శైల శాఖలలో అభిధమ్మ ప్రజ్ఞాపారమిత సాహిత్యంలో అమరావతి ఆచార్యుల వైదుష్యం ఎంతటిదైందీ హ్యూయన్‌త్సాంగ్ సాక్ష్యమే దాఖలా.

మతపర, తాత్విక అధ్యయనాలతోబాటుగా ఆచార్యులు తర్కం, పాలనాశాస్త్రం, వ్యాకరణంలాంటి లౌకిక విద్యలలోనూ ఆసక్తి చూపించారు. రత్నావళి (దీనికర్త ఆచార్య నాగార్జునుడంటారు) పరిపాలనా సంబంధి విషయాలనెన్నింటినో చర్చిస్తుంది. ఓ మంత్రి యోగ్యతలేమిటో రచయిత నిర్దేశిస్తాడు. కారాగార వాసులవల్ల దయ సానుభూతి చూపించమని రచయిత ప్రభువును అభ్యర్థిస్తాడు. పేదల, రోగుల, దుర్బలుల అవసరాల్ని రాజు పట్టించుకోవాలంటాడు. మరణదండనను రద్దుచెయ్యాలంటాడు. నిజానికి సంక్షేమరాజ్య భావనతో నాగార్జునుడు రాజ్యం గురించి ఊహ చేశాడు.

క్రీ.శ.450 ప్రాంతాలనాటిదని చెప్పే శాసనం నాగార్జునకొండలో దొరికింది (రామచంద్రన్ 1939 : 28). ఇందులో 'ధర్మకథిక' గురించి ఎలావుండాలో ఉంది. అతను సచ్ఛీలుడు దృఢమైన, నిప్పులాంటి, మచ్చలేని నడవడిక శీలం వున్నవాడు. తర్కం, రాజ్యపాలన, వ్యాకరణంలాంటి వాటిలో కఠోరశ్రమ చెయ్యవలసినవాడు. సంప్రదాయ సిద్ధాంతాల్ని, మతగ్రంథాల్ని, దీక్షను, గ్రంథాలను, వ్యాఖ్యలను ఆధారం చేసుకుని అతని విశ్వాసాలు వుండేవి. విధ్యుక్త కర్తవ్యాలనన్నిట్నీ సాంప్రదాయానుసారం యధావిధిగా నిర్వర్తించాలి. అతను ధర్మంగురించి మహానైపుణ్యంతో వివరించాలి లేదా చెప్పే వాడైవుండాలి. మిగిలిన వ్యాఖ్యాతలలో మణిపూసలా వుండాలి. అతను "జాతక చక్రనిర్మాణంలో లేదా పరిష్కారం"లో హరితకేతనం లేదా దీక్ష పుష్కలంగా సమకూర్చిన వాటిలో నిష్ణాతుడై వుండాలి. అదీ సాధారణంగా బౌద్ధ ఆచార్యుల శీలం, ప్రవర్తన వుండవలసిన తీరు.

## ఆంధ్ర బౌద్ధ శాఖలు బౌద్ధ చింతనకు చేసిన దోహదం

బౌద్ధచింతనకు ఆంధ్ర శాఖలు చేసిన దోహదం ఎంతటిదైందీ పాలీ గ్రంథం "కథావత్తు" అధ్యయనం ద్వారా, విశ్లేషణ ద్వారా అంచనాకట్టవచ్చు. ఈ గ్రంథంలో అనేక సమస్యల గురించి జరిగిన సంవాదాలూ, చర్చలూ ఏమిటో ఈ విభాగంలో చూద్దాం.

**అరహంత్ భావన :** అరహంత్ దోష బాధితుడు ఎలా అవుతాడో చెప్పే మహాయాన దృక్పథానికి అంధకులు సమర్థన అందించారు.

1. **అరహంతత్వం నుంచి అరహంత్ చ్యుతి చెందకూడదు :** అరహంతుల దోషభూయిష్టులవడం గురించి బుద్ధఘోషుడు, వసుమిత్రుడు భవ్య, వినీతదేవ చర్చించారు. ఈ సిద్ధాంతాలు మహాసాంఘికులకు, వాళ్ల అనుయాయులకు వర్తిస్తాయని చెప్పారు. బుద్ధఘోషుడు శైలశాఖల్ని ఈ ఉపవిభాగాలుగా గుర్తించాడు. ఇక్కడ వున్న ఆ నాలుగు సమస్యలూ: 1. అతను ఎక్కడైనా పతనం కావచ్చు, 2. సర్వవేళలా, 3. అరహంతతత్వం నుంచేగాక చతుర్విధవధ భోగానుభవాలనుంచీ అరహంతలందరూ పతనమయే అవకాశం వుంది. కామలోక పరిధిలో సోతవత్తి ఫలదాకా మాత్రమే అరహంత క్షీణగతి చెందవచ్చు. అదీగాక ఈ క్షీణగతి సమయ వియుత్త అరహంతలకి మాత్రమే పరిమితం అవుతుంది. అరహంతుల పతనం పూర్వజన్మ కర్మలవల్ల జరగవచ్చని సమ్మితీయులు, పూర్వశైలులు అభిప్రాయపడతారు. ఉదా: అరహంతగా పరిణితి చెందాక.
2. **అరహంతుల అపవిత్రత :** అరహంత కలుషితస్రావం (బీజస్థానం?) గురించే చర్చ కేంద్రీకృతమైంది. ఈ సిద్ధాంతం పూర్వశైలులది, అపరశైలులది అని బుద్ధఘోషుడు అంటాడు. అర్హంతతత్వం వాంఛించే వాళ్లల్లో ఈ బాపతుస్రావ సంఘటనల్ని అతను గమనించాడు. ఈ సిద్ధాంతం సర్వమహాసాంఘికులది, పూర్వశైలులది, అపరశైలులది అని వసుమిత్ర, భవ్య, వినీతదేవ అంటారు. మారవర్గ దేవతలు అరహంతులకు అలాంటి మాలిన్యాల గురించి చేరవేసినట్టు ఈ శాఖలు అంటాయి.
3. **అరహంతకి సంచయం వుంటుంది :** విచికిచ్ఛ (సంశయం), అనుసయస్స, అరహంతకు ఆపాదితమయాయి. అష్టఅంశాల గురించి అతనికి సంశయం వుండదు. బోధకుడు (సత్త) సిద్ధాంతం (ధమ్మ) మతం (సంఘ) వగైరా. అందుకు బదులుగా ఓ ఫలానా వ్యక్తి స్త్రీగానీ పురుషుడుగానీ, పేరు, కుటుంబంలాంటి వాటి గురించి కొన్ని అంశాలలో కచ్చితమైన తీర్మానికి రాలేము అని అతను భావిస్తాడు. రెండురకాల అరహంతల మధ్య విభేదం చూపించవచ్చు. సదమ్మకుశల అరహంత (తనక్షేత్రంలో సిద్ధహస్తుడైనవాడు), పరధర్మకుశల అరహంత్ (ఇతర విషయాల్లో ఆరితేరినవాడు). సంశయం గురించి పైన ఉద్ఘాటించింది మొదటి రకం అరహంతులకి సంబంధించింది. అంతేకాదు, అంధకులు సప్తసాక్షికతకు, అది బహిరంగంగా విరుచుకుపడడానికి మధ్య వస్తుతః మౌలిక విభేదం వున్నట్టు చెపుతారు. అంటే అర్థం సబ్బన్న తనయ (సర్వజ్ఞత్వం) కాదు, పరధర్మానన. ఇది ఉభాతభాగమిముత్త – అరహంతులు సాధించే ఒక బౌద్ధిక శక్తి. దీనివల్ల వాళ్లు తమకు బాహ్యంగావున్న వాటిని గురించి తెలుసుకుంటారు. ఆ రకంగా అంధకులు పన్న విముత్త అరహంతలు తమకు చెందని ఇతరమైన వాటికి, గుణాలకి సంబంధించి పామరులై వుండచ్చు.

4. **అరహంతల జ్ఞానం :** ఇక్కడ దీనికి సంబంధించి రెండు సిద్ధాంతాలున్నాయి. మొదటిది అరహంతుకి అజ్ఞానం వుండవచ్చు, అంటే అజ్ఞానం, రెండవది అతను గందరగోళపడిపోవచ్చు. అంచేత "కంఖ" అనే ఒక రకం, ఒక వర్గం శంక పొందవచ్చు. ఈ సిద్ధాంతం పూర్వశైలులది అని బుద్ధఘోషుడు అంటాడు. ఈ సిద్ధాంతం మహాసాంఘికులది అని భవ్య, వినీతదేవ, వసుమిత్ర అంటారు.

5. **ఇతరులు అరహంతులను మించిపోగలరు :** ఇతరులు అరహంతుల కంటే మించి శ్రేష్ఠులు కాగలరని పూర్వశైలులు చాటుతారు. ఈ సిద్ధాంతం కూడా మహాసాంఘికులదేనని వసుమిత్ర, భవ్య వినీతదేవ అంటారు. అరహంతుడు వీతమోహుడని, ధర్మకచ్చఖ్ఖు ప్రాప్తించినవాడనీ థేరవాదులు చూపిస్తారు. అంచేత అతనికి ఇతరుల నిర్దేశకత్వం అవసరం లేదు అంటారు. అరహంతులు త్రిరత్నాలపట్ల విశ్వాసం పెంపొందించుకున్న వాళ్లని ఈ శాఖలు వాదిస్తాయి. అవి సత్యం గురించిన జ్ఞానాలు. ఆ విశ్వాసం తమకితాముగా కాదని బోధకుల ద్వారా పెంపొందించుకున్న వాళ్లని అంటారు. అంచేత సద్ధమ్మకుశల, అరహంతుకు పరావితరణ అవసరం, అదే పరాధర్మ కుశలకి అవసరం లేదు.

6. **అరహంతుల విమోచన :** అరహంతల విమోచన గురించి చర్చసాగింది. బుద్ధఘోషుడు అజ్ఞానం గురించీ, సంశయం గురించీ మహాసాంఘికుల వైఖరి ఏమిటో చెప్పాడు. అరహంతు యావత్తు బౌద్ధజ్ఞానాన్ని సముపార్జించలేదు. ఇతరుల సాయం లేకుండానే అరహంతు విషయాల్ని దర్శించగలిగాడనీ, 'బోధి' సాధించాడనీ థేరవాదులు అంటారు. బోధి స్వభావం చాతుమగ్గన్నాన్ అనీ, సబ్బన్నుచూతన్న – బౌద్ధులబోధి కాదు. బుద్ధుని గురించి సంపూర్ణ పూర్వజ్ఞానంతో వచ్చే "జ్ఞేయత" అరహంతుకు లేకపోవడంవల్ల తమ సిద్ధాంతం నిలుస్తుందని ప్రతిపాదకులు అంటారు. నాలుగు సత్యాలు ఆవిష్కృతమయే కొద్దీ క్రమేణా కళంకాన్ని జయించడం జరుగుతుందని అంధకులు అంగీకరిస్తారు.

7. **అరహంతత్వం సముపార్జించడం :** సకల బంధనాల్ని "ఏకకాలంలో" తొలగించుకోవడమే అరహంతతత్వం అని అంధకులు ప్రతిపాదించారు. అరహంతమగ్గలోనే కాకుండా క్రమేణా సకలబంధనాలు నశిస్తాయని థేరవాదులు అంటారు.

8. **అరహంత పుణ్యం ప్రోదిచేసుకోవడం :** అరహంతు పుణ్యం ప్రోదిచేసుకుంటాడు అని అంధకులు అభిప్రాయపడతారు. తన పరిణిబ్బున కాలంలో కూడా సత్కర్మలు ఎన్నిట్నో ఆచరించిన అరహంతు అలా పుణ్యం ప్రోదిచేసుకుంటాడు. అలా సముపార్జించుకుని "కుశల చిత్తం'తో తనువు చాలిస్తాడు. థేరవాదుల పరిశీలన ప్రకారం, అరహంతుని చిత్తం పాప, పుణ్యాలు కుశల, అకుశలాలు, క్రియా, విపాకాలకు అతీతం. అంచేత వాళ్ళు పుణ్య, పాపాలు కలిగే వారనడం తప్పు. మహాసాంఘికులు అంధకులతో విభేదించి థేరవాదుల్ని బలపరుస్తారు.
అంధకుల దృక్పథం వల్ల ఒక ధర్మ సందేహం తలెత్తుతుంది. పరిజ్ఞాన సమయంలో కుశల చిత్తం ఉంటే కుశల చిత్తం పరిమితి విపాకం మాత్రమే కలిగించడమేం? ఈ సిద్ధాంతానికి హేతువు ఆంధకుల దేవాలయ ఆరాధన అయివుండచ్చు.

9. **అరహంతులు, అకాలమృత్యువు :** అరహంతు అకాల మృత్యువు పాలబడడని రాజగిరికలు, సిద్ధార్థకులు అంటారు. ఏమంటే తన అస్తిత్వం ఎలాగనేలోపునే అతను తన కర్మఫలాల్ని అనుభవించితీరాలి – లేనట్లయితే మృత్యువు అకాలం అవుతుంది. అయితే థేరవాదులు అరహంతు అపమృత్యువు అరహంత ఘటికర ద్వారా పొందవచ్చని అంటారు. అంటే అరహంతు హత్యద్వారా అతని దేహం విషానికి, ఆయుధానికి, అగ్నికీ మిగతా అందరిలాగానే గురికావచ్చు. ప్రధాన సమస్య పూర్వకృత కర్మప్రభావం అరహంతు మీద ఎంత వుంటుందీ అన్నది. అరహంత పునర్జన్మ పొందదన్న నమ్మకం మీద ఇది ఆధారపడింది. అందుచేత అరహంతు కర్మపరిపాకం పూర్తవకుండా మృతి చెందడు.

10. **మృత్యుసమయంలో అరహంతుచైతన్యం :** అర్రగ – బంధరాహిత్యం, అద్వేష – ద్వేషరాహిత్యం, అమోహ – మోహరాహిత్త చిత్తంలో వుండడంవల్ల అరహంత నైతికంగా చైతన్యయుతంగా వుంటాడని అంధకుల విశ్వసిస్తారు. ఉన్నవాటిని వున్నట్టు యదార్థంగా అతను గ్రహిస్తాడు. అంటే వాటి స్వభావాన్ని, అరహంతు సర్వదా విస్పష్టమైన చైతన్యంతో, దృష్టితో, ఎరుకతో వుంటాడు. మృత్యుసమయంలో కూడా. అర్హంతలు నైతికంగా తటస్థం అన్న విశ్వాసాన్ని ఆ రకంగా చేతన సుప్తంగా వుంటుందని, అతని సంజ్ఞానక్రమం కడపటి కదలిక ప్రతిఫలనం అని చెప్పే ప్రతిపాదకుల విశ్వాసాన్ని థేరవాదులు ఎత్తిచూపిస్తారు. అయితే నైతికంగా సత్ చింతన పుట్టుకను చూపించడానికి ఉద్దేశించింది కాదు ఇది.

## బుద్ధుని కీర్తించడం :

1. **బుద్ధుని సామాన్య భాషణ (వోహర) ఐహికాతీతం :** అంధకులు ఈ సిద్ధాంతాన్ని అంగీకరించారని బుద్ధఘోషుడు అంటాడు. "వోహర" అన్న పదాన్ని "వాదంలో భాషణ"గా, సాధారణంగా లౌకిక విషయాలకు సంబంధించిందిగా రైస్‌దేవిడ్స్, ఆంగ్ (1915) పరివర్తన చేశారు. బుద్ధుని ప్రవర్తనా సరళిని ప్రముఖం చేసే చర్య లేదా "ప్రవర్తన" అనీ

దాన్ని అను వాదం చేశారు. దీన్నిబట్టి కొన్ని శాఖలు ఇది ఐహికాతీతం అని భావించారు. పై ఉద్ఘాటనలో బుద్ధుని భాషణ ఆముష్మిక వాదులకే కాని ఐహిక నిమిత్తులకి లేదన్నది గర్భితమై వుందని థేరవాదుల దృష్టి. అదీగాక భక్తులేగాని లౌకిక బుద్ధిమంతులు (సామాన్యులు కాదు) దీనికి ప్రతిస్పందించరు. బుద్ధుడు అలౌకిక భాషణను లౌకిక, అలౌకిక సిద్ధాంతాల గురించి వక్తవ్యం చెయ్యడానికి వాడాడని అంధకులు అన్నారు.

బుద్ధుడు బోధించిన భాషణలు వాటికిగా అవి సంపూర్ణం (నితర్థ) అని మహాసాంఘికుల భావన అన్నాడు వసుమిత్రుడు. ఆయన ధర్మం గురించే భాషణ చేశాడు. ఆ రకంగా అవి పరమార్థసత్య సంబంధమైనవేకాని సంవృత్తి సత్యంకావు. అంతేకాదు, బుద్ధుడు ఒక్కభాషణలో సకల సిద్ధాంతాలనీ ప్రవచించగలడు.

2. **బుద్ధుడు ఒక మానవుడిగా ఎప్పుడూ జీవించలేదు :** బుద్ధులు అలౌకిక/ మానవాతీత (లోకోత్తర)మని, ఇలమీద గడిపిన జీవితకాలంలో కూడా తమకుగల కార్యకలాపాలలోనూ అంతేననీ అంధకులు వాదించారు. బుద్ధుడు ప్రతిపార్శ్వంలోనూ పరిపూర్ణత సిద్ధింపచేసుకున్నాడు. ఆ కారణంగా భూమిమీద వుండే సామాన్య జీవిత పరిమితులకు బద్ధుడుకాదు. భూమండలం మీద జీవితమంతా దౌష్ట్యంతో, దుఃఖంతో నిండివుంది. అంచేత బుద్ధుడు మనిషిగా ఎప్పుడూ జీవించివుండడు.
3. **బుద్ధుని శక్తులు :** బుద్ధుని శక్తులు ఆయన ప్రముఖ అంతేవాసులకు కలసికట్టుగా వుంటాయని అంధకులు భావిస్తారు. ఆయన అభిమాన శిష్యులు ఆయన విస్తృత శక్తులలో భాగాస్వామ్యం కలిగివుంటారు. అంతేకాదు దశ అంతర్దృష్టి అంశాలలోనూ, కడపటిదే కాకుండా (మాదకద్రవ్య వినాశక అంతర్దృష్టి), అంతకుముందేవున్న తొమ్మిదీకూడా అర్థమైనవే. అయితే బుద్ధుని శక్తులకూ, ఆయన అంతేవాసుల శక్తులకూ మధ్య అంతరం చూడాలని మహాసాంఘికులు అంటారు. బుద్ధుని మానవాతీత స్వభావంలో విశ్వాసం వుండడంవల్ల అంధకులు ఈ సిద్ధాంతావలంబులు కాలేరని వాళ్లు అంటారు. తథాగతుని దైవిక శక్తులు అపరిమేయం అని మహాసాంఘికుల భావన.
4. **బుద్ధుని కర్పించే దానాల గురించిన వివాదం :** దేన్ని బుద్ధునికి సమర్పించినా అది మహత్తర ప్రతిఫలాన్ని తిరిగి అందిస్తుందనడాన్ని వేతుల్యకులు ఎదిరించారు. వాళ్ళ ప్రకారం బుద్ధుడు దేన్నీ అనుభవించడు, అలా చేస్తున్నట్టు గోచరమవుతాడంతే; మరి ఇది లౌకకరీతి, అందుకు తగ్గట్టే అలా గోచరిస్తాడు. అంచేత దేనినీ ఆయనకు సమర్పించకుండా వుండడమే నిజంగా ఆయనకి దోహదకరం.
5. **బుద్ధుడు మానవలోకంలో ప్రత్యక్షం కావడం :** బుద్ధుడు తుషిత స్వర్గంలో జన్మించి జీవించాడని, ప్రత్యేకంగా సృష్టించిన ఆకృతిలోనే ఈ లోకంలో ఉన్నాడు అని వౌతుల్యకులు అంటారు.
6. **బుద్ధుడు సర్వవ్యాపి :** మహాసాంఘికులకు ఈ కింది సిద్ధాంతాల్ని బుద్ధఘోషుడు అనుసంధిస్తాడు. బౌద్ధుడు చతుర్విధ కాలమానాల్లోనూ అస్తిత్వం కలిగి వుంటాడు (ఎగువన, దిగువన, సకలపార్శ్వాలలోనూ). ఏకకాలంలోనే అలా ఉంటాడు. ఆయనలోగానీ, ఆయన పరిసరాల్లోగానీ ఏ మార్పుఅయినా అస్తిత్వ ప్రతి రంగంలోనూ ఏకకాలంలోనే జరుగుతుంది.
7. **మానవలోకంలో బుద్ధుని అవతరణ :** బుద్ధుడే ఆ ధర్మాన్ని బోధించాడనడం సవ్యంకాదని వేతుల్యకులు అంటారు. స్థాపిత బుద్ధమూర్తి ధర్మాన్ని స్తవనీయుడైన ఆనందునికి బోధించడం జరిగింది. మహోన్నతమూర్తి తుషిత స్వర్గంలోనే ఉంది. ఆయన ఆరూపాన్ని సృష్టించి, విడుదల చేశాడు. మహా సాంఘికులు, వేతుల్యకులు బుద్ధుని లోకోత్తరవాద భావన సమర్థకులు. వేతుల్యకులు బుద్ధుని సంభోగ కాయభావనను తమ సిద్ధాంతాలలో కాపాడుకున్నారు.
8. **బుద్ధుని సామాన్యాతీతశక్తి (ఇద్ధి) :** ఓ బుద్ధునికి ఆయన శిష్యులకు దేన్నన్నా సకలాతీతశక్తితో చెయ్యగల సిద్ధి ఉన్నదని అంధకులు ప్రతిపాదిస్తారు. ఈ సిద్ధాంతాన్ని థేరవాదులు తిరస్కరిస్తారు. "ఇద్ధి" అనేది కొన్ని ప్రత్యేక సందర్భాలలోనే ఇద్ధికి వస్తుందని బుద్ధ ఘోషుని అభిప్రాయం. "ఇద్ధి" ద్వారా అనిచ్చ; అనత్త లేదా తదితరనియమాల్ని నిరోధించడం కుదరదు. ఒక దాన్ని మరోదానిగా పరివర్తన చెందించడం, దాన్ని దాని స్వభావంలోనే దీర్ఘతరం చెయ్యడం కుదురుతుంది. "ఇద్ధి" ఇచ్ఛానువర్తిగా అభ్యసించడం జరగచ్చని అంధకులు అంటారు. ఇద్ధి ద్వారా ఎవ్వళ్లన్నా ఒక "కల్ప" కాలం జీవించవచ్చని (కల్ప లేక ప్రళయకాలందాకా; అనరేత) మహాసాంఘికులు అంటారు.
9. **బుద్ధుడు కరుణ :** శరీరం అనశ్వర ధర్మాలతో ఏర్పడింది అని మహా సాంఘికుల మౌలిక భావన. అంచేత ఓ బుద్ధుడు కరుణ కలిగి ఉండడు. అలాంటప్పుడు జాలి అనే ఒక్తి ఐహికానుభూతికి బుద్ధుడు ఎలా చేరువ అవగలడు? బుద్ధుని కరుణ సర్వాతిశాయి మహాకరుణ; ఇది "సర్వక" కరుణలాంటిది కాదు. ఈ మహాకరుణ ధర్మాలంబనకు చెందింది.
10. **బుద్ధుని విశిష్టత :** బుద్ధునికి చెందినదేదైనా సుగంధపరిమళభరితమే అని అంధకుల అభిప్రాయం. బుద్ధుని విశిష్టవ్యక్తిత్వాన్ని ఔన్నత్య పూరితం చెయ్యడానికి ఆయన విసర్జన కూడా సకల గంధాల్ని మించి ఉంటుందని వాళ్లు భావించారు.

11. **బుద్ధులలో తారతమ్యాలు :** ఏ నిర్దేశిత కాలంలోనో శారీరక, వయః పర, దీధితులకు సంబంధించిన అంతరాలు తప్ప బుద్ధుడు పరస్పరం ఒకళ్లకొకళ్లు పరస్పరం విభేదిస్తారు అని బుద్ధఘోషుడు అంటాడు. ఇతరగుణాల విషయంలో కూడా వాళ్లు అంతరాలతోనే ఉంటారు అని అంధకులు అంటారు. బుద్ధులు నతివత్థన, నమ్మప్పధమ వగైరాల సిద్ధికి సంబంధించి గాక కొన్ని ఇతర గుణాలలో బుద్ధులు ఒకళ్లనొకళ్లు విభేదాలతో ఉంటారు అని బుద్ధఘోషుడు వివరించాడు. బుద్ధులు శరీరం విషయంలో, ఆయః ప్రమాణవిషయంలో, ప్రభవ (దీధితి) విషయంలో విభేదించవచ్చుగాని పైన చెప్పుకున్నట్టు సాధనల విషయంలో కాదు అని సాంప్రదాయక శాఖ వాళ్లు అంటారు.

## బోధిసత్త్వ ఆదర్శం :

1. **బోధిసత్త్వ జీవన నియతి స్వయం నిర్దేశకం :** ఈ సిద్ధాంతాన్ని అంధకులు ధ్రువీకరిస్తారు; బోధిసత్త్వుడు కష్టాలనూ కడగండ్లనూ తలకెత్తుకున్నాడు. ఉదాహరణకు ఆయన 'దుష్టవిధి' పాలబడ్డాడు. జననీ గర్భంలోకి ప్రవేశించాడు. క్లేశభూయిష్ఠ కార్యాలు, పనులు నిర్వర్తించాడు. పరాయి దేశికుల దగ్గర ప్రాయశ్చిత్తం చేసుకున్నాడు. అన్ని తన స్వసంకల్పంవల్ల, ఇచ్ఛవల్ల. 'చాదంత' లేదా షట్ దంత జాతక గాధల ఆధారంగా, ఇతర గాధల ఆధారంగా పుట్టుకొచ్చిన ఈ విశ్వాసాన్ని అంధకులు అంగీకరించారు. చైత్యశైలీయులు, అవరశైలీయులు, ఉత్తరశైలీయులు జాతక గాథలు చెప్పేప్రకారం బోధిసత్త్వుడు ఆత్మపరకాయ ప్రవేశంలో దుర్గతి పాలుగాకుండా తప్పించకోలేక పోయాడని వసుమిత్రుడు అన్నాడు. బోధిసత్త్వులు దుష్టజన్మల పాలబడకుండా విముక్తులు కారని వినీతదేవుడంటాడు.
2. **అభయపథ ప్రవేశం :** "మోక్షం గురించి నైతికంగా స్థైర్యంగలవాడు అభయపథ ప్రవేశం చేసినట్టే"నన్న మాట మీద వివాదాలు రేగాయి. పూర్వశైలులు, అవరశైలులు ఈ భావనను అంగీకరించారు. నిర్దేశనం గురించిన అంతరం లేకుండా వాళ్లు 'అభయ' అనేదాన్ని గ్రహించారు. ఓ బోధిసత్త్వుడు తన చరమ జన్మలో సత్త్వంలోకి బేధించుకుని పోగలందుకు యోగ్యుడైవుంటాడని భావించారు. అంచేత అతనికి మోక్షం అప్పటికే స్థిరపడింది.

## ఆధ్యాత్మిక దశలు, సోపానశ్రేణి :

1. **నిరుపమాన విశ్వాస భావన :** చతుర్విధ ఫలాలున్నాయి. ఇవి ప్రవాహాన్ని జయించడం, ఒకసారి మళ్లీ వెనక్కిరావడం, ఎన్నిటికీ వెనుదిరిగి రాలేకపోవడం, అరహంత తత్వం. మత జీవితంలో ఈనాలుగింటినీ ఒక్క పథంద్వారానే సిద్ధిపంచేసుకోవచ్చు. ఇదీ అంధకులు ప్రతిపాదించిన సూత్రం. బుద్ధుడంటే వాళ్లకు వెనకా ముందూచూడని భక్తి. ఆ కారణంగానే బుద్ధుడు చతుర్విధఫలాలను ఏకైక ఆర్యమార్గం ద్వారా పొందాడని వాళ్లు విశ్వసిస్తారు. ఆయనకు నాలుగు దశల అంతరంలోకాదు. దశలలో ప్రతిదాన్ని వాళ్లు ఒక పథం అనే పిలిచారు.
2. **విశిష్ట బుద్ధి యోగ్యతలని నిలబెట్టుకోవడం :** అరహంతతత్వం సిద్ధింపచేసుకోవాలని సాధన చేసే వ్యక్తి స్థిరమైన విశిష్ట యోగ్యతగా, అంతకు ముందుఉన్న త్రిఫలాల్ని కలిగి ఉంటాడు. ప్రవాహవిజేత, ఒకసారి మళ్లడం, ఎన్నటికీ మళ్లకపోవడం. ఈ మూడుఫలాలనీ సాధించుకున్న గుణం (పట్టధమ్మివాసేన) కలిగి ఉంటాడని అంధకుల అభిప్రాయం.
3. **వంచ విధంగా మాత్రమే పథం :** ఆర్య కథ దీక్ష పొందే ముందు వాక్, కర్మ, జీవనా ధారాల్ని మలిన రహితం చేసుకోవాలని మహిశాసకులు అంటారు. అంచేత ఈ పథం యదార్థానికి పంచవిధం. వాక్కు, కర్మ, జీవనాధారం మిగిలిన అయిదింటిలాగా చైతన్యదశలు కావన్న పరిగణ మీదనే వాళ్ల ఈ పరిశీలన ఆధారపడింది.
4. **అంతేవాసి అంతర్దృష్టి :** కోరుకునే దాని సిద్ధిగురించి శిష్యుడు జ్ఞానం సంపాదించగలడని అంధకులు గట్టిగా చెపుతారు. "సర్వకు"లకు బుద్ధునికీ మధ్య ఉన్న అంతరానికి వారధి ఏర్పాటు చేసే మొగ్గనూ వాళ్లు చూపించారు. "మార్గ" దశల గురించీ సమకూరే ఫలం గురించీ అభ్యాసన ద్వారా జ్ఞానాన్ని సంపాదించుకోవడం ద్వారా శిష్యుడు విషయాల నిజస్వభావం గ్రహించగలడు. యదార్థ స్థితి గురించి అతని జ్ఞానం మరింత సర్వగ్రాహిగా నిశిత దృష్టితో ఉంటుంది.
5. **మార్గం, సంస్కృతి, ఇంద్రియాలు :** 'కంటితో ఒక వస్తువును చూసినా భావనలో దాన్ని గ్రహించలేదు" అన్న సూత్రకాలిక ఆధారంగా (అనత్తరని నామ పుటలు 103-104) పంచేంద్రియ గ్రహణలని అస్వాదిస్తూనే వాళ్లు మార్గ అభివృద్ధిని చేసుకోవచ్చని మహా సాంఘికులు ప్రతిపాదించారు.
6. **దేవతలతో ఉన్నత జీవితం :** దేవతలలో స్వయం నిగ్రహం ఉందని అంధకుల అభిప్రాయం. అంతేకాదు రూపరాగ, అరూపరాగ అనేవి రూపధాతు, అరూపధాతు అంశాలు.
7. **అరహంత తత్వం నుంచి అష్టదశ వ్యక్తి :** అష్టమదశలో ఉన్నవ్యక్తి దుష్టచింతనల నుంచి, శంకల నుంచి బయటపడిన వాడైవుంటాడు. ఇక రెండోది – నియంత్రించే పంచశక్తులు – విశ్వాసం, శక్తి, శ్రద్ధ, ఏకాగ్రత, అవబోధ (సంయుత్తనికాయ

iv ప్రతులు 174-75) అతనిలో లుప్తం అయివుంటాయి. పథం మొదటి దశలో ప్రవేశించిన మరుక్షణ అష్టదశవ్యక్తి సాధించే క్రమంలో ఉంటాడు, అయితే, అప్పటికింకా ఈ శక్తుల్ని సిద్ధింపచేసుకుని వుండదు అని అంధకులు విశ్వసించారు.

8. **ఝాన, సమాధి :** ఝాన నుంచి మరో దానికి వెళ్ళేందుకు మధ్యంతరంగా ఏ దశలూ లేవని మహాసాంఘికులు అంటారు. నన్నాహక దశ (ఉపాచార) అవసరం ఏమీ లేదని బుద్ధఘోషుడు అంటాడు. పంచఝానలకు బదులుగా నాలుగు ఝానల ప్రణాళికనే మహాసాంఘికులు అంటారు. ఝాన భోగ్యం అని (అనద్దేతి) అదే కోరికకు ఫలశ్రుతి అని (నిక్కింతి) అంధకులు వక్కాణించారు. అన్నద్ర నిక్కంతరఝాన అనే ప్రకటనలకు ధర్మశాస్త్రాల దన్ను ఉంది.

9. **నిరోధ :** దీని విషయంలో రెండు సూత్రీకరణలున్నాయి. సన్నవేదయ తరనిరోధ లౌకికమా (లోకేయ) పారలౌకికమా (లోకోత్తర) అసన్నిసత్తులలో పునర్జన్మకు నిరోధకారకం అవుతుందని హేతువాదుల సూత్రీకరణ. అయితే నిరోధ ఇహలోక సంబంధిగా (లోకేయ) స్వభావరీత్యా ఉంటుందన్నది గర్భితం. నిరోధను లోకీయం లని గానీ, లోకోత్తరం అని.గానీ వర్గీకరించేందుకు సాంప్రదాయక దృక్పథం తిరస్కరిస్తుంది. అది ఒక సకారాత్మక దశ, నాలుగు మానసిక "ఖండల"ని అణిచివేస్తుంది అని భావిస్తుంది. మరణం గురించి నియమం ఏదీ లేనందువల్ల సన్నవేద యితర నిరోధదశలో ఉన్న వ్యక్తి మరణించవచ్చుని రాజగిరిక వాదం. మృత్యువులో, సంబంధిత కారకాంశాలు అమలు జరగడం మానసిక ఘటనలు జరగడం గర్భితమై వుంటుంది కాబట్టి ఆ సందర్భంలో పూర్తిగా ఉపేక్షస్థితిలో పెట్టవచ్చుని థేరవాదులు అంటారు. ఒక పాదార్థిక వస్తువు గురించిన ఝాన క్రమేణ ఒక భావం గురించిన ధ్యానంగా పరిణమించడంవల్ల, అలాంటి ఝానభ్రమను సృష్టిస్తుందని అంధకులు అంటారు. ఈ అభిప్రాయం నిజానికి ఒక ముఖ్యమైన తాత్విక సమస్య. అంధకుల అభిప్రాయాన్ని తార్కికంగా కుదించి చూస్తే సకల భావనాత్మక, తీర్మానాత్మక జ్ఞానం దోష పంకిలం అవుతుంది. మహాయాన దృష్టిలో సమర్థన పొందిన స్థితి ఇది. దీన్ని రాజగరికలకు, సిద్ధాంతికులకు ఆపాదించిన నిష్కర్షపూరిత, మౌలిక సిద్ధాంతాలతో పోల్చిచూడవచ్చు. విభిన్నమైనవాటినన్నిట్నీ ఒకేజాతి భావన కింద వర్గీకరించడం అసాధ్యం అని వాళ్లు నొక్కిచెపుతారు. సామాన్య ప్రజల ప్రయోగాధార విశ్వాసాల నుంచి జ్ఞానం వృద్ధి చెందుతుంది. సాపేక్ష సత్తాన్ని ఇముడ్చుకుంటుంది. పరమసత్యాన్ని (పరమార్థ) సహజాతంగా గ్రహించడానికి సాగుతుంది.

10. **ఆధ్యాత్మిక నైశిత్యం (యాన పతిసంభిద) :** సామాన్యంగా ఉన్న ఈ ద్వైవిధ్యాన్ని అంధకులు ప్రశ్నిస్తున్నట్టే కనిపిస్తుంది. సకల జ్ఞానమూ 'పతి సంభిద' అనీ, ప్రాచుర్యంలో ఉన్న జ్ఞానంలో కూడా దానిలక్ష్యంగా సత్యం ఉంటుందని వాళ్ళ అన్నారు. ప్రకృతంలో అమలులో ఉన్న విశ్వాసాలనీ, అంతరాలనీ నిలదీసే ధోరణి ఆ అంధకులలో బాగా ఉందని ఈ ప్రతిపాదనలు ప్రస్ఫుటంచేస్తాయి. ఈ రెండింటిలోను మొదటి ప్రకటనలో అరహంతచిత్తంలో ఆధ్యాత్మిక అంతర్దృష్టికీ సామాన్యజ్ఞానానికీ మధ్య ఉన్న సంబంధం గురించిన విస్తృత సమస్య పథంలోకి నిశిత దృష్టిని పెట్టి ఆధ్యాత్మిక అజ్ఞానాన్ని తొలగించుకున్నవాడు ఏకకాలంలో మామూలు ఇంద్రియ గ్రహణను అనుభవంలోకి తెచ్చుకోలేదని మహాసాంఘికులు అంటారు. అరహంతకు చెందిన ఆధ్యాత్మిక నిశిత దృష్టి సాధారణ చైతన్యం తప్పకుండా పరస్పరాధారితులై ఉండాలని ఒక అడుగుముందుకు వేసి పూర్వశైలులు ప్రతిపాదించారు. అంధకులు ఇంకా మరో పరిష్కారాన్నీ ప్రతి పాదించారు – అరహంతకు ఇంద్రియ గ్రహణ ఉన్నప్పుడు అతని ఆధ్యాత్మిక అంతర్ దృష్టికి గమ్యం లేనట్టు భావించాలి. నాలుగు సత్యాల పన్నెండు అంశాలు ద్వాదశ ఐహికాతీత నైశిత్యం అవుతాయని (లోకోత్తరయాన) కూడా పూర్వ శైలులు సూచించారు.

11. **అసామాన్యమైన జ్ఞానం :** అంధకులు శుద్ధ చిత్త లేదా విన్నానజ్ఞానమే ఉంది. అంటారనీ, దూరస్థ భావ ప్రసారణ ఇంద్రియ వాహకం కాకుండా సాగే పరిధికిందికి చేరుతుందని చిత్తానికి గల నంప యుత్త ధమ్మలని తిరస్కరిస్తారని బుద్ధఘోషుడి వ్యాఖ్యానం వివరిస్తుంది. ఇది స్పర్శ జ్ఞేయమైన దోషం కాకపోయినా అంధకుల సిద్ధాంతాన్ని పూర్తిగా అప్రాముఖ్యం పాలబడేస్తుంది. అదీ గాక భవిష్యత్తు గురించి తెలుసుకునే సంభావ్యత తలెత్తింది. బుద్ధుని సుప్రసిద్ధ జోస్యం దృష్ట్యా చూస్తే అంధకులే నవ్యరీతిలో ఉన్నట్టు కనిపిస్తుంది. అయితే థేరవాదులు సమీప భవిష్యత్తును గురించి తెలుసుకునే కష్టం ముందుపెట్టారు, ఇది మొత్తంగా అస్పష్టం. తక్షణ భవిష్యత్తు గురించి ముందే చెప్పడం వాళ్ల భావనలో ఉండవచ్చు. (అనంతరేఏకాన్తేని ఎవనానం నత్థి) ఏమంటే తత్సంబంధిత కారణాలు, పరిస్థితులు అందుబాటులో ఉండవు. థేరవాదుల ఓ రకం హేతుబద్ధ సంభావజ్ఞానం గురించి విన్నవిస్తూ ఉండవచ్చు. అది తక్షణ సన్నివేశాల్లో అనిశ్చితం, దీర్ఘకాలంలోనే నిశ్చితత్వం పొందుతుంది. ఏమైతేనేం వాళ్ల ప్రత్యర్థుల మనసులో నవజాత జ్ఞానం ఉండి ఉంటుంది. ఈ సంవాదం ప్రత్యక్ష అంతశ్శోధన వేపు మళ్లినట్టు కనిపిస్తుంది. అంధకులు ఆ అంతర్ దృష్టి ఉందన్నారు. అది తాత్కాలిక దృగ్గోచర అంశం కాబట్టి, అంతర్దృష్టికి గమ్యం ఉండితీరాలి.



గ్రంథాలయ 91903

12. విమోచన : రాగసహిత చిత్తమే విమోచన పొందుతుంది అని అంధకులు భావించారు (నరాగం చిత్తం నర్గతావిముత్తి). సంప్రదాయక సిద్ధాంతంలో రాగం ఓ తొలిదశలో అంకురిస్తుంది. విముక్తి అంత్యదశ ఉంటే పునర్జన్మ నుంచి విమోచనం ఆ రెండింటికీ మధ్య విభేదాన్ని సాంప్రదాయక సిద్ధాంతం చూపిస్తుంది. అంధక సిద్ధాంతం "అనాగమి"కీ అరహంతాకూ మధ్య సాంకేతిక విభేదం చేస్తున్నట్టు కనిపించదు. ఆ సిద్ధాంతాన్ని సరళంగా, రమణీయంగా ప్రతిపాదించారు. బట్టమీది నుంచి మురికి తొలగించినట్టుగా మనసునుంచి కోరికకు తొలగించడమే విమోచన. "విమోచన గురించి జ్ఞానంలోనే విమోచనం సగం ఉంది"అన్నారు అంధకులు. విముత్తినాన నాలుగు 'నాన'లని సూచిస్తుందని బుద్ధ ఘృషుడు చెప్పాడు – విపాసన, మగ్గ, ఫల, వచ్చ వేఖన. వీటిలో విపాసన విముత్తి నాన, ఏమంటే దాంట్లో శాశ్వత వస్తువు అనేది లేదు. మగ్గ అంటే దౌష్ట్యాలనుంచి విడివడడం. అంచేతన ముచ్చేద విముత్తి, ఫల శాంతియుత విశ్రాంతి, అంచేత పతిపస్సద్ధి విముత్తివచ్చ శేఖన విముత్తి గురించిన సాలోచనాత్మక జ్ఞానం. అంచేత ఈ నాలుగు అర్ధంత విముత్త (నిప్పరియయేన) అంధకులు ఈ అంతరాలుగా విభజించరు. అన్ని విముత్తి నానలను విముత్త లేదా విమోచనగానే పరిగణిస్తారు.

**బౌద్ధసంఘం :**

1. **సంఘం కానుకలు స్వీకరించడం :** ఆధి భౌతిక అర్ధంతలో (పరమార్ధ) సంఘ అంటే మార్గం దాని ఫలాల అని వేతుల్యకులు భావిస్తారు. ఇది అపరిమేయభావన. అంచేత కానుకల్ని స్వీకరించకూడదు. సంఘం కానుకల్ని పరిశుద్ధం చేస్తుందని భావించరాదనీ వాళ్లు అంటారు. సంఘానికి అర్పించిన కానుక గొప్ప ప్రతిఫలాన్ని అందిస్తుందనరాదనీ వాళ్ల వాదం.
2. **దాన స్వభావం :** దానం చెయ్యడం అనేది ఒక మానసిక స్థితి అంటారు రాజగిరికలు సిద్ధాంతికులు. దానం చెయ్యడం కోరదగిన లేదా అంగీకరించలేని పర్యవసానాలకు దారితీయకూడదు. ఇంకాచెప్తే అందుకు విపర్యయంగా జరుగుతుంది. అంచేత ఇదొక మానసిక స్థితి.
3. **పుణ్యానికి కొలమానం ఉపయోగం :** ఉపయోగం అధికమయే కొద్దీ పుణ్యం పెరుగుతుంది, అని రాజగిరికలు, సిద్ధాంతికులు అంటారు.
4. **ఫలితప్రదానం :** ఇక్కడ ఇచ్చేదానికి ఎక్కడ్నో ఫలశ్రుతి కనబడుతుందని రాజగిరికలు సిద్ధాంతికలు ప్రకటిస్తారు. ఇక్కడ చేసిన దానాలు ఏ ప్రయోజనం నిమిత్తం అయినా తదనంతర జీవితంలో వాటి ఫలితం ఉంటుంది. భారతదేశంలో అనాది నుంచీ ఉన్న భావం ఇది. బౌద్ధులు తమ బంధువులవల్ల క్షేమం కోసం, పుణ్యం దానాలు చేస్తారు.
5. **విచ్ఛేదనం, దండన :** – చీలికలు కలిగించే వాళ్లకు కల్పాంతందాకా దండన ఉంటుందని రాజగిరికలు అంటారు.
6. **అశ్రద్ధ చిహ్నాలు :** ఏకీకృత సంకల్పంలో లైంగిక సంబంధాలు పెట్టుకోవచ్చని అంధకులు, వేతల్యకులు అంటారు. ఈ నిర్ణయ స్వభావం 'కర్మ' అని లేదా కలిపి సంసారం వుండే సంకల్పం అనీ బుద్ధఘోషుడు వివరించాడు. బోధిసత్వునికి సంబంధించిన గాథలో 'కరుణ' అన్న పదాన్ని వాడారు. ఒక స్త్రీపట్ల కరుణకొద్దీ బ్రహ్మచర్య దీక్షను ఆయన సడలించుకున్నాడు.

# జైన మతం

◆ జి.జవహర్‌లాల్ ◆

ప్రామాణిక జైనమతం మూలాలు నిర్గంధిత్వంలో ఉన్నాయి. సిద్ధాంతాల్ని విశ్వాసాల్ని, తాత్విక సూత్రీకరణాల్ని అనేక యత్నాల ద్వారా సమ్మిళితం చేసిన దాని ఫలితంగా అర్హంత పార్శ్వనాధశాఖ ఆవిర్భవించింది. (సుమారుగా క్రీ.పూ. 6, 5 శతాబ్దాలు) కఠోర దీక్షని మామూలు, ఆత్మ నైర్మల్యభావం (అత-ఆత్మ) దోషాలనుంచి పరిశుద్ధం కావడం అనేవి అర్హత వర్ధమానుని జైన మతంలోకి వచ్చాయి. ఈయనే జినమహావీరునిగా ప్రసిద్ధుడు (క్రీ.పూ. 549-677 ప్రాంతం, లేదా క్రీ.పూ (472-400 ప్రాంతం). జైనమతం అనేమాట జిన నుంచి (అంటే జయించిన వాడు) వచ్చింది. ఈ మతానుయాయులు జైనులు. ఇవాళ్టి ఆంధ్రప్రదేశ్‌లో జైనమతం వెనువెంటనే ప్రవేశించింది. సాహిత్యపర, పురావస్తుశాస్త్ర సాక్ష్యాల ఆధారంగా జైనమతం రాక గురించి చెప్పవచ్చు. ఈనాటి ఆంధ్రప్రదేశ్‌లో రెండు ప్రాచీన ప్రాంతాలు కలిసి వున్నాయి. ఆంధ్ర, కళింగ. నిర్గంధమతం కళింగలోకి సుమారుగా క్రీ.పూ. అయిదో శతాబ్దంలో ప్రవేశించిందని పండితులు అంటారు. వీళ్లకి ఆధారం హరిభద్రీయ వృత్తి, ఖారవేలుని శిలాశాసనం. మహావీరుడు కళింగను సందర్శించాడని ధర్మం బోధించాడని వాటిలో ఉంది (హనుమంతరావు ప్రభృతులు 1993 : 153).

భేద సూత్రాల ప్రకారం తొలి జైనమతవ్యాప్తి తూర్పున అంగ, మగధ ప్రాంతంలో దక్షిణాదిన కౌశాంబికి, పశ్చిమాన సౌరాష్ట్రకి, ఉత్తరాదిన కునాల ప్రాంతానికి పరిమితమైంది. మహావీరుడు కోసల, విదేహ, మగధ, అంగలాంటిచోట్ల మత ప్రచారంచేశాడని ఘట్గె అంటారు (మజుందార్ సం. 1960-411).

కొంత మంది పండితులు "ఆవశ్యకసూత్రం" మీద ఆధారపడతారు. అందులో మహావీరుడు మోషాలి సందర్శించినట్లుంది. ఇది టాలెమి ప్రస్తావించిన మైసోలియా అని గుర్తించారు (అంటే కృష్ణ – గోదావరి ప్రాంతం, ఆంధ్రప్రదేశ్). ఇది అవిమర్శకం. ఏమంటే ప్రస్తుతం ఉన్న ధర్మశాస్త్ర గ్రంథాన్ని క్రీ.శ. 5,6 శతాబ్దాలలో వాలభి మహాసభలో కూర్చారు. ఈ గ్రంథాలలో అంతకు పూర్వం నాటి సంఘటనలు, వృత్తాంతాలు లేవు. అయినా, వాటి చారిత్రకతను రుజువు చెయ్యడం దుర్లభం. ఏమంటే క్రీ.శ. 5, 6 శతాబ్దాలలో సంపుటీకరించి ఆ గ్రంథాలలో చాలా స్థలాలకు పవిత్రతను ఔన్నత్యాన్ని కల్పించడం జరిగింది.

ఆరకంగా జైన ధర్మశాస్త్ర గ్రంథాల్ని వివేచనాయుతంగా పరిశీలిస్తే జైనమతం కళింగలోకి క్రీ.పూ. నాల్గో శతాబ్దంలో ప్రవేశించిందని చెప్పచ్చు. (రంగరాజన్ సం.బి.ఎస్.ముకర్జీ 2001; xi - xv) ఖారవేలుని హాథిగుంఫా శాసనంలో "మగధనుంచి కళింగకు కళంగజిన (ఓ జైన తీర్థంకర ప్రతిమ) మూర్తిని తిరిగి తీసుకువచ్చాడు. దాన్ని నందరాజు అక్కడికి లాక్కుపోయాడు" అని ఉంది (ఇదే ఆధారం : xII).

ఇక ఆంధ్ర విషయానికి వస్తే ముఖర్జీ చెప్పింది అనిపిస్తుంది. క్రీ.పూ. నాల్గో శతాబ్దంనాటికి జైన మతం కళింగకు వచ్చింది. క్రీ.పూ. నాల్గో శతాబ్దంలో "నిర్గంధు"లు సింహళం (శ్రీలంకలో) ఉన్నారు. "సింహళానికీ, ఆంధ్రకు సన్నిహిత సంబంధాలున్నట్టు దాఖలాలు ఉన్నాయి. క్రీ.పూ. చివరి శతాబ్దాల నాటికే కోస్తా ఆంధ్ర సింహళంతో సంబంధం ఉంది. అంచేత అక్కడి నుంచి జైనమతం క్రీ.పూ. నాల్గో శతాబ్దం నాటికి ఆంధ్రలో ప్రవేశించి ఉండవచ్చు. మనం "మహావంశ" సాక్ష్యాన్ని పక్కన పెట్టినా ఆంధ్రలో జైన మతం క్రీ.పూ. మొదటి శతాబ్దం నాటికే ముక్కాలు మువ్వీసం వంతులు చేరి ఉంటుంది" (ఇదే ఆధారం:1110).

మౌర్యుల కాలంనాటికి వస్తే, లభ్యమవుతూ వున్న సమాచారం మరింత స్పష్టంగా ఉంది. పన్నెండు సంవత్సరాల దుర్భర కరువు కాటకాల తర్వాత భద్రబాహు తన శిష్యులతో కలిసి కర్ణాటకలోని శ్రావణ బెళగోళ చేరేదని సాంప్రదాయిక జైన వృత్తాంతాలు తెలియచేస్తున్నాయి. (ఘోష్ సం. 1974 : 26-27) ఈ వలస బిందుసారుని కాలంలో జరిగిందని రోమిలాథాపర్ అభిప్రాయం. అంటే క్రీ.పూ. 297 దరిమిలా (థాపర్ 1996:15) దీంతో దక్షిణాదిన జైనకార్యకలాపాలు, జైనమతం రాక మొదలయాయి.

వడ్డమాను తవ్వకాలలో మరిన్ని ఆధారాలు లభ్యమయ్యాయి. అనూచానంగా వస్తూ ఉన్న వృత్తాంతాలు వీటికి ఉపబలకం. శ్వేతాంబర జైనశాఖ వృత్తాంతాల ప్రకారం మౌర్య చక్రవర్తి చంద్రగుప్తుడు గొప్ప జైనుడు. జైనమత వ్యాప్తి ఘనత అతనిదే. సంప్రతి (క్రీ.పూ. 223-214) ప్రాంతం) ప్రాపకంలో జైన సంఘాలు అనేక కులాలుగా "గచ్ఛ"లుగా విస్తరించుకున్నాయి. భద్రబాహు శిష్యుడు గోదాన అన్న అంశం గమనార్హం. జైన సన్యాసులు ఆంధ్రకు వలస రావడం గోదాస్‌గణనాయకత్వంలో క్రీ.పూ. మూడో శతాబ్దిలో జరిగి ఉంటుంది. ఈ అంశం గురించి వడ్డమాను స్థూపం స్ఫుటం చేస్తుంది.

అమరావతి గుంటూరు జిల్లాలో సుప్రసిద్ధ బౌద్ధ కేంద్రం. దీనికి దగ్గర ఉన్న వడ్డమానులో తవ్వకాలు జరిగాయి. ఒక స్థూపం, మత నిర్మాణాలు, అనేక శాసనాలు ఇక్కడ వెలుగులోకి వచ్చాయి (శాస్త్రి 1992:323-26). క్రీ.పూ. 300 నుంచి క్రీ.పూ. 200 నాటివని భావించే శాసనాలలో, మృణ్మయపాత్ర శకలాలలో గణాలకు, గొంధారాలకు, సంఘాలకు, విహారాలు మొదలైన వాటికి చేసిన దానాల ప్రస్తావన ఉంది. వీటిల్లో ముఖ్యంగా గమనించదగ్గ శాసనం "సంప్రతి విహార" అనే పేరుతో ఉంది. మరో శాసనంలో గోదాసగణ నిర్మాతైన గోదాసుని పేరు పేర్కొనబడింది. క్రీ.పూ. మూడో శతాబ్ది శిలాశాసనం సాక్ష్యం, సంప్రతి విహార ప్రస్తావనలని బట్టి చూస్తే జైనమతం క్రీ.పూ. మూడో శతాబ్దంలోనే గోదాన నాయకత్వం కింద జైన స్థాపన జరిగి ఉంటుందని తెలియజేస్తున్నాయి. బహుశా మౌర్య చక్రవర్తి సంప్రతికాలంలో వర్ధమానుని పేరు మీద ఒక ఆవాసం వెలసి ఉంటుంది. అదే ఇవాళ వడ్డమానుగా అపభ్రంశం చెందింది. క్రీ.శ. అయిదో శతాబ్దం నాటి ఒక శాసనంలో రాజు మహామేఘుల వర్ధమాన విహారాన్ని స్థాపించినట్టు ఉంది (కృష్ణశాస్త్రి జె. ఇఎన్ఇ. iv.30). మహామేఘుల వర్మ క్రీ.పూ. మొదటి శతాబ్దంలో పాలించాడు. అంచేత ఈ విహారం అప్పటిది అయిఉండాలి. ఆ రకంగా, జైనమత మధ్య ఆంధ్రలో క్రీ.పూ. మూడో శతాబ్దంలో గాఢమైన ప్రభావం కలిగించింది ధాన్య కటకంలో బౌద్ధమతంలాగా.

శాసనంలో ప్రస్తావించిన సంఘాలు భోగ సంఘ, వర్ధమాన సంఘ మొదటిది వైశాలి దగ్గర భోగ అనే తావులో మహావీరుడు స్థాపించిన సంఘాన్ని సూచిస్తుంది. రెండోది వర్ధమానుని స్థానిక సంఘాన్ని సూచిస్తుంది. అంటే వడ్డమానులో.

జైనమతానికి ఆంధ్రులు, ఉత్తరాదిలో, తీరప్రాంతంలో, మధ్యప్రాంతంలో మాదిరి క్రీ.పూ. మొదటి శతాబ్దం సంఘటన భరితంగా కనిపిస్తుంది. సదాస పాలకుల కింద రాజాదరణతో ఈ మతం వృద్ధి చెందింది. గుంటుపల్లిలో సిరిసుద మహామేఘ

వాహన శాసనాలు లభ్యమయ్యాయి. ఆయన పర్వతశ్రేణి మీద మంటపస్థాపన చెయ్యమని మంత్రి భలగోకును ఆదేశించాదని అందులో ఉంది. అక్కడ ఓశతాబ్ది పూర్వమే కొండల్లో దొలిచిన చైత్యాలు, విహారాలు తవ్వకాలలో బయటపడ్డాయి. మెట్లమీద మరో పేరుఉంది. అది "సుయననాధ అన్న పేరు. అతను జైన సన్యాసి అయిఉండాలి (హనుమంతరావు ప్రభృతులు 1993 : 142 - 143), శాస్త్రి 2004 : 232 - 33). నదరాజ జోక్యం తాత్కాలికం అయిందనీ తర్వాత నిలబడలేదనీ పురావస్తు తవ్వకాలు తెలియచేస్తున్నాయి.

జైన సాహిత్యంలో "ఆవశ్యకసూత్రం" పైధాన్ రాజు శాలివాహన జైన భక్తుడని ఉంది. శాలివాహన రాజు ఆస్థానాన్ని సందర్శించిన కలకాచార్య "పర్యుసన" ఉత్సవాన్ని, రాజుకు అనుకూలంగా ఉండేటట్టు నాలుగు నుంచి అయిదవ రోజుకు మార్చాడు. ఆ రోజు "శిముక" అని గుర్తించారు. ఆయనకు జైన దేవళాలు, చైత్యాలు నిర్మించిన కీర్తి ఉంది. క్రీ.పూ. రెండో ప్రథమ శతాబ్దాలలో జైనమతం మహారాష్ట్రలో ఉన్నట్టు పురావస్తు సాక్ష్యాలు తెలియచేస్తున్నాయి. దీన్ని బట్టి గోదావరిలోయలో జైనమతం దక్షిణాదిన ఉన్నట్టు మనం ఊహించవచ్చు (శాస్త్రి 2004 : 230-33; షా 2004 : 243).

ప్రకాశం జిల్లా మాలకొండ సహజ గుహ, లేదా కరీంనగర్ జిల్లా కప్పారావుపేట మునుల గుట్ట జైనమతానివే నంటారు, కాని మరింత నమ్మకమైన సమాచారం ఇంకా లభ్యం కావలసి ఉంది. అక్కడి పరిసర ప్రాంతాల్లో తొలిచారిత్రక లేదా తొలి మధ్య యుగాల నాటి జైన పురావస్తువులు ఇవాల్టికీ ఉన్నాయి (పదిహేనో ప్రకరణం చూడండి).

ప్రథమ తీర్థంకరుని తనయుడైన బాహుబలి పోదన రాజధానిగా చేసుకుని రాజ్యాన్ని స్థాపించినట్టు జైన సంప్రదాయం ఉంది. ఈ పోదన ఇవాల్టి బోధన్ అని గుర్తించారు. ఇది నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోది. తొలి చారిత్రక గుట్టలతో, పురావస్తువులతో బోధన్‌లో పుష్కలమైన వారసత్వం ఉంది, జైన దేవళాలు ఉన్నాయి. అదీగాక శ్రావణ బెళగొళ శాసనంలో గోమఠుని మహాభారత విగ్రహం గురించిన ప్రస్తావన ఉంది. ఇది 525 బాణాల ఎత్తు (ఆనాడు ఎత్తు కొలిచే సాదాపద్ధతి). చాముండాచార్య దాంతు ప్రేరణపొంది శ్రావణ బెళగొళలో భారీ గోమఠవిగ్రహం ఏర్పరచాడు (ఘోష్ సం. 1974 : 157). అయితే క్రీస్తు పూర్వంగానీ అనంతరంగానీ తొలి శతాబ్దాల్లో బోధన్‌లో జైనం ఉన్నట్టు సొద్దులేని సాక్ష్యం కనిపించదు. అస్మక రాజధానిగా పోదన మీద జైన ప్రభావం ఉండొచ్చు.

ఆంధ్రప్రదేశ్‌లోని ఆగ్నేయ ప్రాంతాలకు వస్తే ప్రాచీన బసవాది జైనమతం ఇవాల్టి చిత్తూరు జిల్లాలోకి తమిళనాడు ఉత్తర ఆర్కాట్ జిల్లానుంచి క్రీ.పూ. తొలి శతాబ్దంలో ప్రవేశించింది. ప్రాచీన సహజ బిలాల్ని పంచపాండవుల శయ్యలనేవారు. వాటిల్లో జైన సన్యాసులు క్రీ.పూ. తొలి శతాబ్దాల్లో కన్నికాపురం, నగరి లాంటి తావుల్లో ఉండేవారు (ఇదే ఆధారం : 94 - 95).

క్రీస్తు శకం తొలి శతాబ్దాల్లో ఆంధ్రలో జైన కార్యకలాపాలు గణనీయంగా సాగాయి. భద్రబాహు నుంచి నాలుగోతరం వాడైన కుందకుందాచార్య కుందకుందపురం తన నివాసంగా చేసుకున్నాడు. ఇది అనంతపురం జిల్లా కొనకండ్ల. క్రీ.శ. మొదటి శతాబ్దంలో ఆయన ఉన్నాడు. ఆయన జీవితం, కార్యకలాపాలూ దక్షిణ భారతదేశ జైన మత చరిత్రలో ముఖ్యమైన ఘట్టాలుగా మిగిలిపోయాయి. ఆయన "మూల" సంఘ విరాట్టుగా ఆయన బలతారగణ, సారస్వతి గచ్ఛ స్థాపకుడయాడు. 'మూలాచార, సమయసార, 84 వహుదలు మొదలైనవి ఆయన కృతులు. ఇవి విశిష్టమైనవి. 'మూలాచార' ప్రాకృతంలో ఉంది. జైనమత కఠోరనియమ నిబంధనల సూత్రాల్ని, ఆచరణని ఇది ప్రవచిస్తుంది. ఇది పాక్షికాతీత దృష్టిలో విశిష్టం అయింది. అందుచేత శ్వేతాంబర, దిగంబర జైనులు దీన్ని ప్రామాణిక మూలగ్రంథంగా పరిగణిస్తారు. కుందకుందాచార్య ఆత్మత్వం గురించి చెప్పిన మహావ్యాఖ్యాత అరహంతల ఆరాధనను ఖండించాడు. ఐహిక జీవిత బంధనాల నుంచి, క్లేశాల నుంచి విముక్తం కావడమే ప్రతి మనిషికీ గమ్యం అని చాటాడు. ఆయనచేసిన యాత్రలు, తాత్విక సంవాదాలు ఎంతో ఉజ్జీవంగా ఔత్సుక్యంతో సాగాయి. ఆయన అనుచరగణం అసంఖ్యాకంగా ఉంది. ఆయన నివాసం మూల సంఘ కేంద్ర బిందువు అయింది. ఇది కర్ణాటక, ఆంధ్ర, తమిళనాడు సీమలలో విస్తరించింది. జనశ్రుతి ప్రకారం కుంద కుందనాచార్య మత ప్రచార కార్యకలాపం క్రీ.పూ. 58లో మొదలై క్రీ.శ. 44లో ఆయన తనువు చాలించేదాకా కొనసాగింది. అప్పటికి ఆయన వయసు 85 (జైన్ 1964:120-26 హనుమంతరావు ప్రభృతులు 1993 : 163).

**జైన శాఖలు :** ఆదిలో ఉన్న జైన సంఘం రెండు శాఖలుగా చీలిపోయింది. అవి శ్వేతాంబర, దిగంబర శాఖలు. శ్వేతాంబరుల, మరీ ముఖ్యంగా కుందకుందనాచార్య ఉదార దృక్పథం ధర్మమా అని, జైనమతం సుదూర ప్రాంతాల్లో కూడా వేళ్లు పాదుకుని విస్తరించింది. ఈ ఉభయ శాఖలూ జైనమత తత్వ దృక్పథాన్ని సమర్థిస్తాయి; సన్యాసుల నియమ అనుష్ఠానాలకు సంబంధించి, దిగంబరత్వం అంబరత్వ విషయాలకు సంబంధించి, విగ్రహారాధన, ధర్మశాస్త్రాల ఆరాధనలకి సంబంధించి శ్వేతాంబరులు మరింత పట్టు విడుపులతో ఉంటారు. వాళ్లు దేశంలో జైనమత ప్రవాహగతికి కంకణ బద్ధులై సాగారు.

శ్వేతాంబరులకు (ధవళ వస్త్రధారులు), దిగంబరులకూ (నగ్న) మధ్య విభేదాలు మౌలిక సూత్రాలకూ భంగకరం కాకపోయినా, నమ్మకాలకూ, ఆచార వ్యవహారాలకూ సంబంధించినవిగా ఉన్నాయి. దిగంబరులు మరింత కఠోర నియమాలతో ఉంటారు. నిష్ఠతో ఉంటారు. శ్వేతాంబరులు పట్టువిడుపులతో ఉంటారు. ధవళ వస్త్రధారణ, లేదా నగ్నత్వం అనే నియమాలు మఠాధిపతి స్థాయి సన్యాసులకే గాని, సాదాభక్తులకు దిగువస్థాయి సన్యాసులకు వర్తించవు. పైశ్రేణిలో ఉన్న సన్యాసులు తెల్ల ఉడుపులు వేసుకోవాలని శ్వేతాంబరులు అంటే, బట్టల్ని కూడా త్యజించాలి. దిగంబరులు అంటారు. పరిపూర్ణ సన్యాసికి (కేవలి) ఆహారం కూడా అవసరంలేదని దిగంబరుల వాదం. మరు జన్మలో మగవాళ్లుగా జన్మిస్తే తప్ప మహిళకు మోక్ష ప్రాప్తి లేదని వాళ్ల వాదం. మహావీరుని ఆదిబోధలు అలభ్యం అనీ అంటారు. శ్వేతాంబరులు ఈ వాదనలనన్నింటినీ తోసిరాజంటారు.

క్రీ.శ. మూడో శతాబ్దందాకా జైనమత ఆధారాలే మనకు కనిపించవు. ఆ సమయంలోనే సుమారుగా బౌద్ధమతం వ్యాప్తి చెందడంలో వడ్డమాను జైన వ్యవస్థకు తాత్కాలిక విఘాతం కలిగింది.

సింహనంది గురించి జనశ్రుతి, శాసన ఆధారాలు తెలియచేస్తున్నాయి. అతను కుందకుందాచార్య సారస్వతి గచ్ఛ అధిపతి. దిక్కుదివాణంలేని దాడిగ, మాధవ అనే ఇక్ష్వాకు యువరాజులకు కడపజిల్లా వేరూరులో ఆశ్రయంఇచ్చి, వాళ్ళకు శిక్షణ నిచ్చాడు. రాజ్యతంత్రంలో వాళ్లకి తర్ఫీదు ఇచ్చాడు. తర్వాత రాజరికానికి అవరోధంగా నిలిచిన రాతిని వాళ్లు దొలిచేటట్టు చేసి గంగరాజ్యస్థాపన చేయించాడు. "రాతిని దొలచడం" అనే అలంకారిక పరిభాష వాళ్లు జైన మతావలంబులు కావడాన్ని సూచించవచ్చు (అయ్యంగార్ 1998 : 109 పుటలు, ఎమ్ఎఆర్ 1921:28). సింహనంద క్రీ.శ. 295-350 ప్రాంతం వాడని పండితులు అంటారు. చాలాకాలం తర్వాత రాజాదరణ దక్కి జైనమతం పుంజుకుంది.

జైనమతం బహుశా రేవాడు ప్రాంతం నుంచి నెల్లూరు జిల్లాలోని దిగువ పెన్నాలోయకి విస్తరించి ఉండవచ్చు. అలాగే చిత్తూరు జిల్లాలో ప్రవేశించి, అప్పటికే మనుగడలో ఉన్న బనవాది జైనమతం నుంచీ వ్యాప్తి చెంది వుండవచ్చు.

సైదాపురం దగ్గర ఉన్న సిద్ధులయ్య కొండ సహజ గుహ అయిఉండాలి. అక్కడ మధ్య యుగాల నాటి జైన తీర్థంకర మూర్తులు ప్రతిష్ఠితమై ఉన్నాయి. ఇది తిరుమల - తిరుచానూరు నుంచి నెల్లూరు రాజపథంమీద ఉంది. దీన్ని బట్టి ఇది "జైన సంఘ ప్రాచీన పర్వత ఆవాసం"గా ఉండేదని చెప్పవచ్చు (రంగరాజన్ సంపాదకత్వంలో బి. రాజేంద్రప్రసాద్ 2001:241:43).

మధ్య ఆంధ్రదేశంలో వడ్డమాను ప్రముఖ జైనకేంద్రంగా ఉండేది. ఇది సరంభంగా కార్యకలాపాలతో విలసిల్లేదని, పృథ్వీయుల రాజు నుంచి క్రీ.శ. అయిదో శతాబ్దంలో రాజాదరణ పొందిందనీ పురావస్తు తవ్వకాలు సాక్ష్యం ఇస్తున్నాయి. ఇటీవల గుంటూరు జిల్లా కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో క్రీ.శ. నాలుగు, అయిదు, శతాబ్దాల నాటిదని భావించే అజితానందస్వామి కాంస్య విగ్రహం దొరికింది. జైన మతం ప్రాచుర్యంలో వుందని చెప్పదగ్గ ఆధారం ఇదొక్కటే (జవహర్‌లాల్ 2001 : 10) జైన మతం క్రీ.శ. ఏడో శతాబ్దం నుంచీ వేంగీ చాళుక్యుల ప్రాపకంలో శీఘ్రగతిన విస్తరించింది.

## తాత్విక సిద్ధాంతాలు

**అనేకాంతవాదం :** జైనమత అధిభౌతికవాదం, వాస్తవ జగత్తులో బహుళ సిద్ధాంతాల ఉనికి, సాపేక్షతను ప్రబోధిస్తున్నది. పదార్థం (ఉద్గల) ఆత్మ (జీవ) వ్యస్తమూ, స్వతంత్రమూ అయిన యదార్థాలు. అసంఖ్యాక పాదార్థిక అణువులు ఉన్నాయి. అసంఖ్యాక వ్యస్త ఆత్మలు (జీవులు) ఉన్నాయి. ఇవన్నీ వేటికవిగా విడిగా, స్వతంత్రంగా వాస్తవం. ప్రతి అణువుకూ, ప్రతి ఆత్మకూ దాని దాని అసంఖ్యాక అంశాలు ఉంటాయి. ఓ వస్తువుకి దాని సొంత అసంఖ్యాక లక్షణాలు ఉంటాయి. (అనయోగ) ప్రతి వస్తువులోనూ అసంఖ్యాక సానుకూల, వ్యతిరేక లక్షణాలు వుంటాయి. కొన్ని వస్తువులకు చెందిన కొన్ని లక్షణాలని మాత్రమే తెలుసుకోగలం. సకల వస్తువులకు గల సకల లక్షణాలనీ తెలుసుకోలేం. ఒక వస్తువుకు గల సకల లక్షణాలనీ తెలుసుకోవడం సర్వజ్ఞత్వం అవుతుంది.

పదార్థం (ద్రవ్యం) దానికిగా అది స్వతంత్రంగా వుంటుంది. దానికి ఎన్నో లక్షణాలు ఉంటాయి. ఇది సకల విశేషణాలలో, రీతుల్లో స్థిరమై ఉంటుంది (తత్వత సూత్ర వ్యా. 37). ఒక పదార్థంలో ఉన్న ఈ అసంఖ్యాక గుణాల్లో కొన్ని శాశ్వతమూ, మౌలికమూ అయి ఉంటాయి. మరికొన్ని పరిణామం చెందుతూ యాదృచ్ఛికంగా ఉంటాయి. మొదటివి విశేషణాలు (గుణాలు). రెండోది రీతులు (పర్యాయ). ఒక పదార్థమూ, దాని విశేషణాలూ అవిభాజ్యం. ఏమంటే అవిశేషణాలు ఆపదార్థానికి ఉన్న అంతస్సారం, అది లేకుండా ఇవి ఉండవు. పదార్థ రీతులు లేదా మార్పులు పరిణామం చెందుతూ ఉంటాయి. యాదృచ్ఛికంగా ఉంటాయి. వాస్తవం అనేది ఐకత్వం - భిన్నత్వం లేదా భిన్నత్వం - ఏకత్వం పదార్థం దృష్ట్యా చూస్తే ఓ వస్తువు ఏకం, శాశ్వతం, యదార్థం. రీతుల దృష్ట్యా చూస్తే ఇది అనేకం, క్షణికం, అవాస్తవికం. అందుచేత ద్రవ్యంలో ఈ త్రిగుణాలు ఉంటాయి. సృష్టి, వినాశనం, శాశ్వతత్వం (తత్వత సూత్ర V : 29).

**స్యాద్వాదం :** జ్ఞానం సాపేక్షం అని చాటే జైన సిద్ధాంతమే స్యాద్వాదం లేదా సప్త భంగిన్యాయం. సప్తభంగి న్యాయం అంటే "సప్తసోపాన గతి తర్కం" అని, "సప్తమార్గన్యాయం" అని అర్థం. "స్యాద్" అనే మాటను సాపేక్ష అనే అర్థంలో ఇక్కడ వాడారు. సాపేక్షలో అనంత పార్శ్వాలు ఉన్నాయి. ఇవన్నీ సాపేక్షమే. మనం వీటిలో కొన్ని పార్శ్వాలని గురించి మాత్రమే తెలుసుకోగలం. అంచేత మనంచేసే తీర్మానాలన్నీ విధాయకంగా సాపేక్షమే, చేదర్థకమే, పరిమితమే. సాపేక్షం చెప్పుకున్నట్లయితే విధాయకంగా మరో దృక్కోణంతో అనుసంధించుకుని ఉంది. సకల నిర్ణయాలకు పూర్వమే ఉండాలి. అపరిమేయంగా ప్రమాణీకరించడం, అపరిమేయంగా నాస్తీకరించడమూ రెండు దోషమే. సకల తీర్మానాలు సాపేక్షం. అలాగని ఇదిస్వవచోవ్యాఘాతం కాదు, ఏమంటే, యదార్థం ఫలానా అని దాని స్వభావం చెప్పడం అనిశ్చితం, వ్యక్తం చెయ్యలేనంత సంక్లిష్టం. అదీకాక ప్రామాణీకరణ, నాస్తీకరణ అనేవి ఒకే ప్రాతిపదికతో చేసినవి కావు. ద్రవ్యం వైపు నుంచి కర్త, అఖ్యాతం (Predicto) సారూప్యం అని చెప్పడం, రీతుల వైపు నుంచి భిన్నం అని చెప్పడం ఈ అఖ్యాత క్లేశాన్ని పరిష్కరిస్తాయి. అంచేత కుండబద్దలు కొట్టినట్టు నిశ్చయంగా చెప్పడం దోషభూయిష్టం అని కొట్టిపారెయ్యాలి. సకల తీర్మానాలు ద్వంద్వ నైశిత్యం కలవి. నిశితత్వంలో నాస్తీకరణ ఉంది. నాస్తీకరణలో నిశ్చితత్వం ఉంది. వ్యక్తం చెయ్యలేనంత సంక్లిష్ట యదార్థం (అనంతధర్మకం వస్తు) విభిన్న దృష్టి కోణాల నుంచి సకల ప్రతిస్పర్థి అఖ్యాతాలనీ ఇముడ్చుకుంటుంది. ఇది వాస్తవం, అలాగే అవాస్తవం (సదసదాత్మకం). ఇది సార్వత్రికం, అలాగే విశేషం (వ్యావృత్తనుగమాత్మకం). ఇది శాశ్వతం అలాగే క్షణికం (నిత్యానియస్వరూపం). ఇది ఏకం, అలాగే అనేకం (అనేకామే కాత్మకం) (అన్యయోగవ్యావచ్ఛేదిక 25).

ఒక వస్తువు గురించి త్రివిధాలుగా తెలుసుకోవచ్చు. అని దుర్నీతి, నయ, ప్రమాణాలు పాక్షిక సత్యాన్ని పూర్ణసత్యంగా, అపరిమేయ సత్యంగా పొరబడడం దుర్నీతి లేదా చెడ్డ నిర్ణయం (అన్న యోగ వ్యావచ్ఛేదిక 23). అది అపరిమేయం అనిగానీ, సాపేక్షం అని అనకుండా ఓ సాపేక్ష సత్యప్రకటన న్యాయం లేదా తీర్మానం అవుతుంది. అది పాక్షికం. అది సాపేక్షం, చేదర్థం భిన్న దృక్కోణాలనుంచి భిన్న వ్యాఖ్యానాలు చేసే అవకాశం ఉంది అని తెలిసి చేసే పాక్షిక సత్యప్రకటనను ప్రమాణ లేదా సుస్థాపిత తీర్మానం అంటారు (స్యాత్ సత్) (అన్యయోగవ్యావచ్ఛేదిక 28). ప్రతిన్యాయమూ ప్రమాణం కావాలంటే స్యాత్ గుణంతో ఉండి తీరాలి. స్యాత్ అనేది సత్య చిహ్నసూచిక (అప్త మీనాంశ X :112) ఇది సాపేక్ష, అవిచ్ఛేద జ్ఞానం (అప్తమీనాంశ X : X) భిన్న దృక్కోణాలలోని వైరుధ్యాన్ని ఇది తొలగిస్తుంది. (అప్తమీనాంశ I : 20) స్యాత్‌ని తిరస్కరించడం అంటే అనవసరమైన అపరిమేయతను ఆలింగనం చేసుకోవడమే. అనుభవం దీన్ని నేరుగా ఖండిస్తుంది (అప్త మీనంశ 1:1).

**తీర్మానానికి వుండే సప్తరూపాలు :**

1. స్యాద్ అస్తి – సాపేక్షంగా వాస్తవం
2. స్యాన్నాస్తి – అవాస్తవం సాపేక్షంగా
3. స్యాద్అస్తి, నాస్తి –సాపేక్షకంగా ఒకటి వాస్తవమూ, అవాస్తవముకూడా
4. స్యాద్‌వక్తవ్యం – సాపేక్షంగా ఒకటి వర్ణించలేనిది
5. స్యాదచ అవక్తవ్యం – సాపేక్షంగా ఒకటి అవాసవం, వర్ణనాతీతం
6. శ్యాదస్త చ అవక్తవ్యాం – సాపేక్షకంగా ఒకటి. అవాస్తవం, వర్ణనాతీతం.
7. స్యాదస్తిచ నాస్తిక అవక్తవ్యం : సాపేక్షంగా ఒకటి వాస్తవం అవాస్తవం, వర్ణనాతీతం

ఒకళ్ళ ద్రవ్యం దృష్టికోణం రీత్యా ప్రతీదీఉంది. ఇతరుల ద్రవ్యం దృష్టి కోణంరీత్యా ప్రతీదీ నాస్తి. మనం దేన్ని గురించి అయినా దాని పదార్థం, రూపం దేశం, కాలం దృష్ట్యానే వస్తుగత యదార్థంగా తెలుసుకోగలం. మరోదాంతో సాపేక్షంగా అయితే అది పదార్థం, రూపం, దేశం, కాలం దృష్ట్యా అస్తిత్వం లేనిది అవుతుంది. మనం అవిచ్ఛిన్నంగా రెండు భిన్నకోణాల స్థానాల్ని ధ్రువపరిస్తే మనకు తృతీయ తీర్మానం వస్తుంది. ఒకటి వాస్తవమూ, అవాస్తవమూ కూడా అవుతుంది. మనం ఏకకాలంలో దేని అస్తిత్వాన్ని గానీ, నాస్తిత్వాన్నిగానీ ధ్రువపరచడమో, తిరస్కరించడమో చేస్తే, మనం అస్తిత్వం నాస్తిత్వాలు కలిపి రెండు భిన్న పార్శ్వాల్ని ధ్రువపరచడమో, తృణీకరించడమే చేస్తే ఇక చెప్పేది ఏముంది, ఏవిధంగానూ చెప్పలేని గందరగోళం తలెత్తుతుంది. అది కోరదగింది కాదు, అంటే ఏకకాలంలోనే వాస్తవం, అవాస్తవం, అవాలి లేదా వాస్తవమూ, అవాస్తవమూ అని ఏదీ కాకుండా పోవాలి. ఇది చతుర్థ తీర్మానం. ఇక మిగిలిన మూడు నాల్గో దాని సంయోగం క్రమంగా ప్రథమ, ద్వితీయ, తృతీయలతో కలిసి.

**అభివర్గాలు :** ద్రవ్యానికి అవధిలేని లక్షణాలుంటాయి. అది సృష్టికి వినాశనానికి శాశ్వతత్వానికి (పైన వివరించుకున్నట్టు) బద్ధమై ఉంటుంది. యావత్ విశ్వమూ రెండు అభివర్గాల కిందికి వస్తుంది. అవి చిరస్థాయిగా వుంటాయి. ఎవరూ వాటిని

సృష్టించలేదు. అవి శాశ్వతం, కలిసి వుండేవనీ అవే జీవ, అజీవ అనేవి. జీవ అంటే చైతన్యయుత అస్తిత్వం, అజీవ అంటే చైతన్య రహిత అస్తిత్వం. అజీవలో ఉద్గల అనిపిలిచే పదార్థమేకాక, ఆకాశ ధర్మ (చలనం) విశ్రాంతి ఆకాశం అనేవాటిని అస్తికాయ ద్రవ్యాలని అంటారు. అంటే ఆకాశానికి విస్తరించిన అంశీభూతభాగాలు కలిగి ఉన్న ద్రవ్యాలు అని. ఇక కాలం ఒకటే ఆకాశానికి విస్తరించని' అనాస్తికాయద్రవ్యం.

జీవులు గుణాత్మకంగా ఒక్కలాగే ఉంటాయి, పరిమాణాత్మకంగానే భిన్నం. యావత్ విశ్వమూ వాటితో నిండి ఉంది. అవి మొదటగా ముక్త (విమోచనం) బద్ధగా విభజితం. బద్ధజీవులు మళ్లీ చలన (త్రస్), అచమన (స్థావర) అని విభజితం అయాయి. రెండో రకంవి మట్టిలో, నీటిలో నిప్పులో వృక్షరాజ్యంలో ఉంటాయి. ఒక్క గ్రహణమాత్రమే వీటికి ఉంది. స్పర్శ చలన జీవులు రెండు గ్రహణలో ఉన్న వనీ (ఉదా : క్రిములు) మూడు గ్రహణశక్తులున్నవనీ (ఉదా. చీమలు) నాలుగు గ్రహణ శక్తులున్నవనీ (ఉదా. కందిరీగలు, తేనెటీగలు) విభజితం అయాయి. ఇక అయిదు గ్రహణ శక్తులూ ఉన్నవిగానూ (ఉదా. పైస్థాయి జంతువులు, మనుషులు) విభజితమయాయి.

ఆత్మ అంతస్సారం చైతన్యం (చేతనాలక్షణోజీవాః) అతిహీన స్థాయినుంచి అత్యున్నత స్థాయిదాకా ఉన్న ప్రతి జీవికీ చైతన్యం ఉంటుంది. అయితే, కర్మపరిపాక అవరోధాలనిబట్టి అంతరాలు ఉంటాయి. అతిహీన ఆత్మలు పాదార్థిక అణువుల్లో ఉంటాయి. అవి నిర్జీవంగా చైతన్యరహితంగా కనిపిస్తాయి. కాని ఇక్కడ ప్రాణం, చైతన్యం నిద్రాణ స్థితిలో ఉంటాయి. పరిశుద్ధ చైతన్యం విముక్తి ఆత్మల్లో కనిపిస్తుంది. అక్కడ కర్మవాసనలు ఉండవు. సకల ఆత్మలూ ఏకతీరుగానే ఉంటాయి. కర్మపరిపాక అవరోధాలవల్లనే చైతన్యంలో తరతమస్థాయులు ఉంటాయి. ఆత్మకు సహజ సిద్ధ స్వభావంలో అనంతమైన విశ్వాసం, అనంతమైన జ్ఞానం, అపరిమితానందం, అపరిమేయశక్తి ఉంటాయి. బద్ధమైన ఆత్మల్లో ఈ లక్షణాలు కర్మబంధంతో పొరకమ్ముకుని ఉంటాయి. జీవుడే నిజమైన జ్ఞాత (తెలుసుకునేవాడు), నిజమైన కర్త (చేసేవాడు) నిజమైన భోక్త (అనుభవించేవాడు). ఇది తనకుగా ఒక ఆకారంలేని తేజస్సు లాంటిది. అది తను ప్రకాశింపచేసే శరీర రూపాన్ని ధరిస్తుంది.

పైన చెప్పుకున్నట్టు అజీవ పదార్థంగా (ఉద్గల) దేశ (ఆకాశం) చలనం (ధర్మ) విశ్రాంతి (అధర్మ) కాలం అని విభజితం అయింది. ఇవన్నీ జీవరహితం, చైతన్య రహితం. కాలం అనాస్తికాయ, ఏమంటే ఇది ఆకాశంలోకి విస్తరించలేదు. ఇది అనంతం. దీన్ని గ్రహించలేం. కానిదాని లక్షణాల వల్ల తెలియవస్తుంది. వీటివల్ల అవిచ్ఛిన్నత (యార్తన) మార్పు (పరిణామం) కార్యకలాపం (క్రియ), ప్రకృతం లేదా నవ (పరత్వ), అప్పుడు లేదా ప్రాచీన (అపరత్వ) ఏర్పడతాయి. ఇది ఏకం, అవిభాజ్యం. అంతేకాదు, యదార్థ (పారమార్థిక) ప్రయోగాత్మక (వ్యావహారిక) కాలం అని తేడాలు ఉన్నాయి. మొదటి దానివల్ల నిరంతరాయన లేదా కాల పరిమితి వీలుపడతాయి. ఇది అనంతం, ఏకం, అవిభాజ్యం. తరవాతి దాన్ని క్షణాలు ఘుడియలు, మాసాలు, సంవత్సరాలుగా విభజించవచ్చు. కాలావధి తప్ప మిగిలిన మార్పులన్నీ వీలుపడతాయి.

కాలం లాగే ఆకాశం కూడా అనంతం నిత్యం అగ్రహ్యం. విస్తృతికి ఇది నిబంధనగా భావిస్తారు. ద్రవ్యాలు అన్నీ, కాలంతప్ప విస్తృతిఉన్నవే. ఈ విస్తృతికి విఘాతం కలిగించేది ఒక్క ఆకాశమే. ఆకాశం దానికిగా విస్తృతిలేదు. ఇది విస్తృతికి కేంద్ర బిందువు. రెండురకాల ఆకాశం అని ఏర్పాటు చేయ్యవచ్చు. ఒకదాంట్లో చలనానికి అవకాశం ఉంది. లోకాకాశ (నిండిన స్థలం) రెండో దాంట్లో చలనానికి వీలులేదు (అలోకాకాశ (శూన్యస్థలం). మొదటి దాంట్లో జీవం, చలనం ఉన్న పదాలన్నీ ఉంటాయి. రెండోది మొదటి దాన్ని దాటి అనంతంగా విస్తృతమవుతుంది. ఇక్కడ ధర్మ, అధర్మ అనేవి చలనానికి, స్థావరత్వానికి నియమాలు. ఆకాశ, కాలాల లాగే ఇవి నిత్యం, అగ్రాహ్యం. ఇది చలనానికీ, విశ్రాంతికీ క్రమంగా నియమాలనీ భావించడం ఉంది. వీటికి రూపం లేదు, జడం, ధర్మం చలనాన్ని కలిగించలేదు, అధర్మ దాన్ని నిలువరించనూలేదు. అవి చలనానికి గాని, విశ్రాంతికి గానీ సానుకూలంగా వుంటాయంతే, తను ధరించే వాటికి భూమి అలంబనంగా ఉన్నట్టు.

జైనులు అణువుల్లో గుణాత్మక విభేదాలుంటాయని చెప్పరు. అణువులన్నీ గుణాత్మకంగా ఒకే లాగానే ఉంటాయి. వేర్పాటుచేసి విడిగా చెప్పలేం. రంగు, రుచి, వాసన, స్పర్శ, లాంటి గుణాలవల్ల అని విభిన్నమవుతాయి. పృథివి, జల, అగ్ని, వాయు భూతాల మధ్య విభేదరానుషంగికం. ఈ పదార్థాలు ఒక దాంతో వొకటి మార్పు చెందే వీలుంది. సూక్ష్మరూపంలో ద్రవ్యం కర్మ అవుతుంది. ఇది ఆత్మలలోకి చొచ్చుకుపోయి సంసార బంధనాల్ని కల్పిస్తుంది.

**బంధనం, విముక్తి :** ఆత్మను శరీరానికి బంధించివుంచే సూత్రం కర్మ. సత్యం గురించిన అజ్ఞానం, క్రోధ, లోభ, మనో, మాయలనే గుణాలు - వీటినే "కాశాయ"లు, బంధించి ఉంచే పదార్థం అంటారు, ఇక్కడ కర్మవాసనలు అంటిపెట్టుకుని ఉంటాయి. కర్మద్రవ్యాల్ని ఆత్మవైపు లాగుతూ ఉంటాయి. కర్మబంధనాలు ఆత్మవేపు వాస్తవంగా ప్రసరిస్తూ దాన్ని బంధించే స్థితిని అస్రవ - ప్రసారం - అంటారు. నిజంగా ఈ అంశాలు ఆత్మలోకి చొచ్చుకుపోయి దాన్ని బంధించినపుడు ఆ స్థితిని బంధనం అంటారు. దుష్టచింతన రాగానే ఆత్మభావ బంధం జరుగుతుంది. కర్మ ఆత్మలోకి నిజంగా ప్రవహించినపుడు ద్రవ్యబంధం

జరుగుతుంది. బంధనంలో కర్మద్రవ్యం సన్నిహిత చొరబాటుతనంతో ఆత్మతో సంయోగం చెందడం జరుగుతుంది. నీరు క్షీరంతో కలిసినట్టు, కణకణమండే ఇనుప గుండంలో నిప్పు కలిసినట్టు. ఈకారణంగానే శరీరంలోని ప్రతి భాగంలోనూ జీవం, చైతన్యం తొణికిస లాడడం కనిపిస్తుంది. సమ్యక్ విశ్వాసం, జ్ఞానం, ప్రవర్తన కలిగి ఉండడం. అభ్యాసం కొత్తగా కర్మ ప్రసరించకుండా నిరోధిస్తాయి. ఈ స్థితిని సంపర లేదా నిరోధం అని పిలుస్తారు. దరిమిలా, అప్పటికే పూర్వస్థితంగా ఉన్న కర్మ క్షాళనం పొందాలి. ఈ స్థితిని నిర్జర అంటారు. అంటే కరిగిపోవడం. కర్మ చిట్టచివరి మచ్చుకూడా ఆవిరైపోతే దేహానికీ, ఆత్మకూ మధ్యగల భాగస్వామ్యం మృగ్యమవుతుంది. అప్పుడు ఆత్మ అనంత విశ్వాసం జ్ఞానం, ఆనందం శక్తి ఉన్న సహజ స్వభావంతో ప్రకాశిస్తుంది. ఈ స్థితే మోక్షం లేదా విమోచనం. ఈ స్థితిలో కేవల జ్ఞానం లేదా సర్వజ్ఞత్వం సిద్ధిస్తుంది. విమోచన చెందిన ఆత్మ సంసారాన్ని అధిగమిస్తుంది. నిర్నిరోధంగాలేక శిఖరం మీద ఉన్న సిద్ధశిల చేరుతుంది. నిత్య జ్ఞానంతో ఆనందంతో అక్కడ స్థిరపడతుంది. అంచేత బంధనం అంటే ఆత్మ, ద్రవ్యంతో కలిసి ఉండడం. పర్యవసానంగా, మోక్షం అంటే ద్రవ్యం, ఆత్మ నుంచి విడిపోవడం మనం చైతన్యయుత జీవ ఆత్మలుగా కర్మద్రవ్యానికి బద్ధులమై ఉంటాం. మన జీవిత లక్ష్యం ఈ కర్మ సాంద్రతను తొలగించుకోవాలి. సహజ సిద్ధమైన స్వభావాన్ని తిరిగి సంపాదించుకోవాలి. ఆరకంగా జైనమతం అంతస్సారంలో నైతిక బోధన, దాని లక్ష్యం ఆత్మ పరిపూర్ణత్వాన్ని సిద్ధింపచేసుకోవడం. ద్రవ్యం ఆత్మవైపు ప్రసరించడం, అస్రవం బంధనాలకు, సంసారానికీ హేతువు. ఈ ప్రసారాన్ని నిరోధించడమే విమోచన. జైనమతంలో వున్న మిగిలిన ప్రతీదీ ఈ మౌలిక బోధన విపులీకరణమే. ఈ పంచదశలు, జీవ, అజీవాలతో కలిసి జైనమతంలోని సప్తసూత్రాలు అవుతాయి. కొన్ని సందర్భాలలో పుణ్య, పాపాలను ఈ ఏడింటికీ జోడించి జైనమత నవ అభివర్గాలు అని చెప్పడమూ వుంది.

వాంఛలు కర్మద్రవ్యాన్ని ఆత్మలలోకి ఆకర్షించడం వుంది. వాంఛలు అజ్ఞాన జనితాలు. అంచేత అజ్ఞానమే బంధనాలకు మూలకారణం. ఆ రకంగా జైన మతం, సాంఖ్య, బౌద్ధ, వేదాంతాలతో సమసిస్తుంది. జ్ఞానం ద్వారానే అజ్ఞానాన్ని తొలగించుకోగలం. అంచేత సమ్యక్‌జ్ఞానమే మోక్షం ప్రసాదిస్తుంది. సమ్యక్ జ్ఞానం సర్వజ్ఞులైన తీర్ధంకరుల బోధనలు విశ్వాసం నుంచి వస్తుంది. ఆరకంగా విజ్ఞానం అవసరం. సమ్యక్ ప్రవర్తన జ్ఞానాన్ని పరిపూర్ణం చేస్తుంది. ఆచరణ లేని సిద్ధాంతం రిక్తం, సిద్ధాంతంలేని ఆచరణ అంధం. సమ్యక్ ప్రవర్తనతో కర్మలన్నీ నశించినపుడు సమ్యక్ జ్ఞానం ఉదయిస్తుంది. అంచేత ఈ మూడు కలిసి విముక్తి పథం రూపొందిస్తాయి. ఈ పథం ఈ మూడింటి సంయుక్త ఫలితం. సరైన విశ్వాసం (సమ్యక్ దర్శన), జ్ఞాన, నడవడిక (చరిత) అనే మూడు జైన మత త్రిరత్నాలు. ఇవి అభేద్యంగా కలిసివుంటాయి. ఒక దాని పరిపూర్ణత్వం నుంచి మిగిలిన రెండింటి పరిపూర్ణత్వం వస్తుంది.

**నైతికత, మతం :** జైన సంఘంలో సన్యాసులు, సన్యాసినులు వుంటారు. లౌకిక సోదరులు సోదరీమణులు వుంటారు. పురోహితవర్గం, లౌకికవర్గం సంబంధం కలిగివుంటారు. వీళ్లమధ్య వుండే అంతరం అంతా తరతమభేదాలకి సంబంధించిందేకాని, గుణరీత్యా కాదు. లౌకికులు సన్యాసుల ఆధ్యాత్మిక అంతస్తుకు ఎదగగల అవకాశంతో వుంటారు. జైనమత బోధనలో ఒకే ఒక మౌలిక పంచవిధ ఆధ్యాత్మిక శిక్షణ వుంది. సన్యాసుల విషయంలో ఇది విపరీత నిష్ఠతో వుంటుంది, కఠినంగా వుంటుంది, అకలంక రీతిలో వుంటుంది. లౌకికుల విషయంలో మినహాయింపులు వుంటాయి. పురోహిత వర్గ పంచప్రమాణాలను "మహాప్రమాణాలు" (మహావ్రత) అంటారు. లౌకికులకు సంబంధించి లఘు ప్రమాణాలు (అను - వ్రత) అంటారు. ఆ అయిదూ ఇవీ :

- అహింస. మనసా వాచా కర్మణా అహింస పాటించడం. ఏ ప్రాణికీ హింసను కలిగించకుండా, వ్యతిరిక్త తాటస్థ్యంతో సహా, అలాగే బాధిత ప్రాణికి ఉపశమనార్థక సహాయం చెయ్యడమూనూ.
- త్రికరణశుద్ధిగా సత్యవ్రత పాలన.
- అస్తేయం. చౌర్యం చెయ్యకుండా వుండడం. అంటే మనసులోగాని, వాక్కులోగాని, చర్యలలోగాని ఆ భావనే వుండకూడదు. తనదికాని దానిమీద ఆ భావం కలగకూడదు.
- బ్రహ్మచర్యం. మనోవాక్కాయ కర్మలా లోలుత్వం పాలబడకుండా వుండడం.
- అపరిగ్రహ మనోవాక్కాయకర్మలా త్యాగం చెయ్యడం.

సన్యాసుల విషయంలో వీటిని తు.చ. తప్పకుండా నిష్ఠగా పాటించాలి. లౌకికుల విషయంలో వీటికి సవరణలూ, మినహాయింపులూ వుంటాయి. ఉదాహరణకు లౌకికులకు సంబంధించి బ్రహ్మచర్యం అంటే ధార్మిక గృహస్థ ధర్మం అనీ, అపరిగ్రహ అంటే సంతృప్తి అని అర్థం.

# వైదిక మతం - సగుణారాధన

◆ కె.ఎస్. కామేశ్వరరావు ◆

ఈ అధ్యాయంలో ఇప్పటిదాకా పరిశీలించిన విభాగాలలో ప్రజామోదం పొందిన సజీవ విశ్వాసంగా బౌద్ధమతం వర్ధిల్లడానికి గల కారణాల్ని ప్రోదిచేసి చూపించడం జరిగింది. బౌద్ధ సంఘాల్ని, వాటి ఆరామాల్ని ఆదరించి వృద్ధి చెయ్యడానికి రాచరికం, లౌకికులు, వృత్తికళాకారులు, వ్యాపార వర్గాలు, స్త్రీలు పోషించిన పాత్ర ఏమిటో తెలిసింది. ఒక నూతన సామాజిక వ్యవస్థనీ, రాజ్య నిర్మాణాన్ని సానుకూల పరచడంలో దానిపాత్ర గురించీ తెలిసింది. బౌద్ధంతో పోలిస్తే జైన మతం అంతగా జనంలోకి చొచ్చుకుని పోలేదు. అయినా, దాని ప్రభావాన్ని తక్కువగా అంచనా వెయ్యడానికి లేదు. ఈ విభాగంలో బ్రాహ్మణ మతం గురించిన పరిశీలన వుంటుంది. వైదిక కర్మకాండల నుంచి పౌరాణిక మతానికి పరివర్తన జరిగి విశిష్టం అయిన ఆ దశ గురించి వుంటుంది. అందుకు తగ్గ పూర్వరంగం ఏమిటి, విభిన్న మత విశ్వాసాలు, బృందాలు ఈ చారిత్రక క్రమంలో పరస్పరం గౌరవించుకుని శాంతియుత సహజీవనం కోసం తాపత్రయపడే మత దృక్పథాన్ని అవలంబించడానికి కారణాలు ఏమిటి అని పరిశీలించడం ఉంటుంది.

మానవాళి సృష్టించుకున్న అత్యంత ప్రాచీన సాంఘిక వ్యవస్థల్లో మతం ఒకటి. ఐహిక, ఆముష్మిక లోకాల మధ్య వారధిగా వుండడమే మతానికి ధ్యేయం. ఏదోరకమైన కర్మకాండలతో అన్ని సమాజాలలోనూ మతం సజీవశక్తిగా వుంది. మతానికి అనేక పార్శ్వాలు వున్నాయి. వాటిలో ఒక పార్శ్వం తొలి చారిత్రక దశలో, ఆంధ్ర చారిత్రక క్రమంలో దాని పాత్ర ఏమిటి అన్నది. జీవిత ధోరణుల్ని, విలువల్ని, సాంస్కృతిక నీతిని రూపొందించి, నిర్దేశం చేసే వైవిధ్యభరిత అంశాల్ని, శక్తుల్ని అధ్యయనం చెయ్యడం ద్వారానే ఏ మత చారిత్రక క్రమాన్నైనా అర్థం చేసుకోగలం. మతం గురించి అధ్యయనం చెయ్యడానికి సాంప్రదాయిక పండితులు కాలక్రమ, వివరణాత్మక, సూత్రబద్ధ వైఖరుల్ని అవలంబించారు. అయితే, మార్క్సిస్టు చరిత్రకారులు పదార్థిక సంస్కృతి అధ్యయనాన్ని అందుకున్నారు. ఇందులో ఆ సాంస్కృతిక, చారిత్రక క్రమంలో భాగంగా మతబోధలు, ఆచారాలు, ప్రతీకలు అవగతం చేసుకోవడానికి సామాజిక ఆర్థిక నేపథ్యం గురించి ప్రత్యేక దృష్టి పెట్టడం వుంది (కోశాంబి, 1962; జైస్వాల్ 1981; థాపర్ 2002).

ప్రాక్ చారిత్రక దశలో ఆంధ్రప్రాంతంలో ప్రాకృతిక ఆరాధన, వంశలాంఛన ఆరాధన (totemism), జంతురూప దేవతారాధన ఏక కాలమందే వుండేవి. బౌద్ధమతానికి, జైనమతానికి, సనాతన ధర్మ లేదా వైదికమతానికి పరివర్తన సాగింది. ఈ దశ రాజ్యపూర్వ సమాజం నుంచి గణమండళ్లు, ఆ తరవాత శాతవాహన రాజ్యం ఆవిర్భావం జరిగాయి. శాతవాహనాత్పూర్వ గణమండళ్లు బౌద్ధ, జైనమతాలను ఆదరించినట్టు తిరుగులేని దాఖలాలు వున్నాయి.

శాతవాహనులు ఆంధ్రలో తమ రాజకీయ అధికారాన్ని స్థాపించే నాటికి ఆంధ్రప్రాంతం వైదిక కర్మకాండలకు, బౌద్ధ జైన మత ప్రభావాలకు ఆటుపట్టు అయింది. ఉత్తర భారతంలో వైదిక యాగాది క్రతువుల సంప్రదాయం పునరుద్ధరణ జరిగిన సమయంలో శాతవాహన రాజ్యం స్థాపితం అయింది. వైదిక కర్మకాండలతోబాటు, జైన, బౌద్ధమతాలతోబాటు వినాయక/గణేశ్, హనుమాన్, నరసింహలాంటి స్థానిక గణదేవతల ఆరాధనా వుండేది. వీటితోబాటు వృక్షతటి సమీపంలో, గ్రామం మొగలో ఓ మర్రిచెట్టు కింద కొలువై వున్న గ్రామ దేవతల్ని ఆరాధించేవారు (హెచ్.కె.నరసింహస్వామి, ఇఐ xxix : 137). ఈ స్థానిక దేవతల్లో చాలా ప్రాచుర్యం పొందిన దేవత మాతృదేవత సంప్రదాయానికి చెందిన లజ్జగౌరి.

శాతవాహనులు వైదిక మతాన్ని ఆదరించారు. ఈ అంశాన్నిచూసేముందు ఆంధ్రలో వైదికమత కర్మకాండల ఆవిర్భావం గురించి చూద్దాం. ఆర్యావర్తం నుంచి దక్షిణాపథానికి వైదికమతం విస్తరించిందని చెప్పడానికి బ్రాహ్మణాలలాంటి పవిత్ర ధర్మగ్రంథాలు, రామాయణం సాక్ష్యంగా నిలుస్తాయి. వైదికమత విస్తరణలో ముని అగస్త్యుడు, ఇక్ష్వాకువంశ ఇతిహాస నాయకుడైన శ్రీరాముడు, తదనంతర కాలంలో ఆపస్తంబులు కీలకమైన పాత్రపోషించారు. ఆంధ్రదేశంలో వైదికమతం స్థిరంగా పాదుకుందని "భీమసేన జాతక" కూడా చెప్తోంది (కావెల్ సం.1937 : 203). సంధానోపాయ ప్రయోగం ద్వారా, సర్దుబాటు ద్వారా సంయోజనం ద్వారా క్రమంగా, మందగమనంతో దక్షిణాపథం ఆర్యకృతం కావడం జరిగింది. దీంతో ఆంధ్ర సంస్కృతిలో, సమాజంలో మతపర, సాంస్కృతిక అనేకత్వం విశిష్ట అంశం అయింది. వైదికమతం ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందినా శాతవాహనుల కాలం దాకా ప్రాచుర్యం పొందలేదు. శాతవాహనానంతర కాలంలో ఓ మేరకు జనాదరణ పొందింది. అయితే ఇప్పుడొక ప్రశ్న తలెత్తుతుంది. శాతవాహనులు, ఇక్ష్వాకులు జనంలో ఆదరణ పొందిన బౌద్ధమతాన్ని గాక వైదిక మతాన్ని ఎందుకు ఆదరించారు అన్నది. తమ పాలనకు సామాజిక ఆమోద ప్రామాణీకరణ వాళ్లకి అవసరం అయిందా లేదా వైదిక

విశ్వాసాల్ని తలకెత్తుకోవడం వల్లనా? వాళ్లకి మూలభూతంగావున్న క్రతువుల, సాంఘిక అంతస్తుల గురించి సాహిత్య గ్రంథాలుగాని, శాసన ఆధారాలుగాని, నాణేల సాక్ష్యాలుగ గానీ నిర్దిష్టంగా ఏమీ చెప్పవు. అయితే, అందుబాటులోవున్న ఆధారాల్నిబట్టి నిశితంగా పరిశీలించి చూస్తే శాతవాహనుల ఒక ప్రాచీనగణం అనీ, ప్రధానంగా వ్యావసాయికులనీ, మొదట్లో జైనమతాన్ని అనుసరించబట్టి పాలక బృందాలలోకి ప్రవేశించారని తీర్మానం చెయ్యవచ్చు (హనుమంతరావు ప్రభృతులు 1993 : 156; జెబిబిఓఆర్ఎఎస్ XVI : 200 – 20). గణమండలి నుంచి రాజ్యం వేపు సాగిన పరివర్తన క్రమంలో తమ అధికారాన్ని స్థాపించుకున్నారు. అప్పట్లో దక్షిణాదిన వైదిక కర్మకాండల వర్ణాశ్రమ ధర్మ నమూనా వేళ్లూనుకోలేదు. జాతికీ, వర్ణానికీ మధ్య సమ్మేళనం సాగే క్రమంలో వుంది. అంచేత అత్యధిక భాగం శాసనాలు వృత్తినే ప్రస్తావిస్తున్నాయిగానీ వాళ్ళ వర్ణం గురించిగానీ, గోత్రాల గురించిగానీ ప్రస్తావించడం లేదు. శాతవాహనుల కులం ఏమిటో చెప్పడం కష్టం. మిశ్రకులాలు ముందుకు వస్తూన్న కాలం అది. ఈ విషయాన్ని ధర్మశాస్త్రాలు తెలియచేస్తున్నాయి. అదొక సంక్షోభకాలం. ఈ సంక్షోభం విదేశీయుల రాకవల్ల తలెత్తింది. శకులు, పహ్లవులు, యవనులు ఆ విదేశీయులు. వీళ్లు ఒక కొత్త రాజకీయ శిష్టశ్రేణిగా వచ్చారు. వాళ్లు అటు వైదిక మతాన్ని, ఇటు బౌద్ధమతాన్ని అవలంబించి భారతీయులు కావాలని ప్రయత్నాలు చేశారు (హనుమంతరావు 1995 ఎ : 102, ఇఐ xxxiv : 197). శాతవాహనులు ఒక రాజకీయ శక్తిగా ఉదయించే సమయానికి ఇప్పుడు చెప్పుకున్న విషయమంతా పూర్వరంగంగా వుంది.

వైదిక కర్మకాండలలో ప్రధాన అంశీభూత భాగంగా వుంది యజ్ఞం. దీంతోబాటు భాగవత మతం పుట్టుకొచ్చింది. ఇది మోక్షసాధనకు భక్తి మార్గంమీద ఎక్కువ గురిపెట్టింది. భక్తి, భాగవత, అనే మాటలకు సంస్కృత మూల ధాతువు 'భజ్'. అంటే ఆరాధించడం అని అర్థం. భాగవత, భగవత్ అనే మాటల్ని "ఒకర్ని ఆరాధించడం" అని, "ఆరాధ్యనీయుని కొలిచేవాడు" అని అర్థం చెప్పవచ్చు. భక్తునికీ పరమేశ్వరునికీ మధ్య అనుబంధం గురించి భాగవత్ మతం చెప్పింది. భక్తుడు భగవదారాధనతో మాత్రమే అవిష్కారం పొందుతాడు అనీ, యజ్ఞ యాగాది క్రతువుల వల్లకాదనీ చెపుతుంది. ఉపనిషత్‌లు వైదిక కర్మకాండల్ని తృణీకరించకపోయినా, యజ్ఞం చెయ్యడమే మోక్షసాధనకు సరిపోదని అవి చెపుతాయి. ఆరకంగా ఉపనిషత్తులు పరమాత్మతో, అంటే నిరాకార బ్రహ్మతో, ఆత్మఐక్యం కావాలని చెపుతున్నాయి. భాగవత మత అంకురాలు శ్వేతశ్వతర ఉపనిషత్‌లో, భగవద్గీతలో వున్నాయి. ఉపనిషత్తుల నిరాకారబ్రహ్మ, పరమోత్కృష్ట దైవం నారాయణవిష్ణు ఒకటేనని భగవద్గీత అంటోంది. ఈ నారాయణ విష్ణు నూతనంగా ఆవిర్భవిస్తూ వున్న ఆస్తికత్వ ఆరాధనకు కేంద్రం అయాడు. ముఖ్యంగా వాసుదేవకృష్ణ అవతారంలో ఇలా జరిగింది (జైస్వాల్ 1981 : 324 – 25). చిత్రం ఏమిటంటే భాగవతమత ప్రవర్తకుడైన కృష్ణవాసుదేవుడు క్షత్రియునిగా పరిగణన పొందిన యాదవుడు. భాగవత మతం భగవంతుడొక్కడే అని చెప్పేమతం. కృష్ణవాసుదేవుడు పరమాత్మ అపరిమేయం, నిత్యం, కరుణారస పూరితం అనిచెప్పడం దీనికి దాఖలా. పరమాత్మ సాన్నిధ్యం శాశ్వత ఆనందాన్ని, మోక్షాన్ని సాధించి పెడుతుంది.

కాలక్రమేణా భాగవత మతం వైష్ణవ మతంగా రూపుచెందింది. ఇది హిందూమతంలో ఒక శాఖ. ఇంకా, మహాభారతం పన్నెండో పర్వం ఐన నారాయణీయం యొక్క చివరిభాగం, భాగవత పురాణాన్ని, భాగవత వాదులు పవిత్ర సారస్వతంగా గుర్తిస్తున్నారు. అదీగాక మహాభారతంలోని పన్నెండో పర్వం నారణీయాన్ని భాగవత పురాణాన్ని భాగవత మతం పవిత్ర గ్రంథాలని భాగవతాదులు భావిస్తారు. తర్వాతి కాలంలో ఈ ఐకాంతిక భాగవతమతం విష్ణుమూర్తి అవతారాలని ఇముడ్చుకుని పరివర్తన చెందింది. దాంతో, స్వభావంలో, వస్తువులో మార్పువచ్చి బహుదేవతారాధనగా మారింది. ఆ రకంగా పౌరాణిక సిద్ధాంతంలో భాగం అయింది. కృష్ణవాసుదేవుడు, సంకర్షణ బలదేవుడు వైదిక దేవుడైన నారాయణ విష్ణు అవతారాలుగా సాదృశ్యం అయారు. ఈ సాదృశ్యం చాలా ముఖ్యంగా గమనించవలసిన అంశం. ఏమంటే మౌలిక పార్శ్వం అవిచ్ఛిన్నంగా కొనసాగడాన్ని ఇది సూచిస్తుంది. నూతన సామాజిక సాంస్కృతిక జీవస్థితి ఆవిర్భావం దృష్ట్యా మారుతూవున్న అవగాహనలని ఇది గుర్తించినట్టు అయింది. జనసామాన్యంలో సామూహిక నైతికత సంబంధి బ్రాహ్మణ భావజాలాన్ని ప్రచారం చెయ్యడానికి భాగవత మతం అనువైన వాహిక అని వైదికమత అనుయాయులు భావించారు. ఈ దశలో మహాభారత, రామాయణంలాంటి ఇతిహాసాలు ధర్మశాస్త్ర స్థాయికి ఎదిగాయి. పవిత్ర గ్రంథాలయాయి. భాగవత మతం వైష్ణవమతంగా పరివర్తన చెందడం బ్రాహ్మణ మత పరిణామంలో ముఖ్యమైన ఘట్టం. తెగల ఆరాధనల్ని, స్థానిక, ప్రాంతీయ ఆరాధనల్ని సమ్మిళితం చేస్తూ ఒక విశాల సాంస్కృతిక చట్టం రూపొందడానికి ఈ నూతన ఉద్యమం దోహదపడిందని సువీరజైస్వాల్ అభిప్రాయం. దీని ఫలితంగా వచ్చిన సహజీవన విధానం బ్రాహ్మణ మతస్వభావాన్నే మార్చివేసింది. ఏమంటే ఇది ఇష్టదైవత్వాన్ని భక్తితో కొలవడం మీద ఆధారపడింది కాబట్టి (జైస్వాల్ 1981). మారుతూవున్న సాంఘిక వ్యవస్థ, మతస్థాయిలో ఎదురయ్యే సమస్యల్ని పట్టించుకోవాల్సిన అవసరం దృష్ట్యా, వైదిక సంప్రదాయంలో "భక్తి" ముందుకు చొచ్చుకు రావడం ఈ నేపథ్యంలో జరిగాయి. అంతేకాదు, బ్రాహ్మణ మతం కర్మకాండలతో వుంటుంది, దీనిలో దేవతాగణం ఇబ్బడిముబ్బడి అయింది. ఇది బ్రాహ్మణమతం, సమానంగా ప్రతిస్పందమానమైన సాంస్కృతిక సంప్రదాయాల్ని సమ్మిశ్రితం చేసుకోవడంవల్ల లభించిన ఫలితం. దీనివల్ల గణాల, జనసామాన్యాల

అంశలని మూకుమ్మడిగా వాతాపిజీర్ణం అన్నట్టు ఆకళింపు చేసుకోవడం జరిగింది. దీంతో వైదిక పరంపర నిర్మాణం, వైశిష్టం చిరస్థాయిగా ప్రభావితం అయాయి (విజయనాథ్ 2001 : 334 – 335).

శాతవాహనులు అనుసరించిన కర్మకాండల ఆచారాలు ఏమిటో ఇపుడు చూద్దాం. శాసనాధారాలు; లిఖిత గ్రంథాలు ఈ పరిశీలనకు ఆలంబన. "అవశ్యక సూత్రం" అని ఒక జైన కృతి వుంది. శాతవాహన వంశ స్థాపకుడైన శాతవాహనుడు జైన మతావలంబి అని ఇది తెలియచేస్తోంది (జెబిబిఒఆర్ఎస్ xvi : 2000 - 01). వైదిక భావజాలం పునరుజ్జీవనం పొందడంతో ఈ శాతవాహనుడు సింహాసనచ్యుతుడయాడు. అతనికి ఇద్దరు కొడుకులు – శిముక్, కన్హ. ఒకళ్ల తరవాత ఒకళ్లు రాజ్యాధికారం అందుకున్నారు. అలా అని నానెఘాట్ శాసనం తెలియచేస్తోంది. శాతకర్ణి పట్టపురాణి నాయమిక లేదా నాగనిక ఈ శాసనం వేయించింది. శాతవాహన రాజు తన పాలన ఉత్తరార్ధంలో వైదిక మత స్వీకారం చేసి వుంటాడని శాస్త్రి (1995) అంటారు. ఆరకంగా జైనులకు దుష్టరాజు అయాడు. శాతవాహనుడు చారిత్రక వ్యక్తే అయినా అతని కొడుకు శ్రీముక లేదా శిముక ఆంధ్రశాతవాహన రాజ్యానికి అసలు స్థాపకుడు అంటారు. శిముక తనయుడు మొదటి శాతకర్ణి పినతండ్రి కన్హవేదాకృష్ణ తర్వాత రాజ్యానికి వచ్చాడు. శాతకర్ణి "అప్రతిహత", "దక్షిణపీఠాధిపతి" అన్న బిరుదులు ధరించాడు. ముఖ్యమైన "రాజసూయ" యాగం, రెండు అశ్వమేధ యాగాలతోబాటు అగ్న్యదేయ, అనవరంభనీయ, గవమాన్య, అంగీరస త్రిరాత్ర, అప్తోర్యామ, అంగీరవమయామ, గర్గత్రిరాత్రి, ఛాందోగవమాన, అతిరాత్రి త్రయోదశరాత్రి, దశరాత్రిలాంటి అనేక యాగాలు చేశాడు (గోపాలాచారి 1957 : 300 – 12).

పైన చెప్పుకున్న అన్నియుగాల్లోనూ శాతకర్ణి 42,700 గోవుల్ని, 1000 గుర్రాల్ని, 10 ఏనుగుల్ని, 12 సువర్ణాభరణాల్ని, 2 వెండి ఆభరణాలు, 19 సువర్ణపాత్రల్ని, 13 గ్రామాల్ని, 401 వస్త్రాల్ని, ఒక అశ్వసహిత రథాన్ని, తొమ్మిది కళ్లెపు పగ్గాల రెండు రథాల్ని, 68000 కర్షాపణాల్ని దానం చేశాడు (పైన చెప్పిన ఆధారం 308-12). సుదీర్ఘ బౌద్ధ ప్రాభవం తరవాత దక్షిణాదిన వైదికమత పునరుద్ధరణ జరిగిందనడానికి ఈ యాగాలు దాఖలా అని గోపాలాచారి అంటారు (ఇదే ఆధారం 302). నానెఘాట్ శాసనం మొదటి శాతకర్ణి, అతని భార్య నాగానికలది అంటారు కాని, "నానెఘాట్ యజ్ఞశాసనంలో మొదటి శాతకర్ణి పేరుగాని, రాణి పేరుగాని, ఆవిడ తండ్రిపేరుగాని లేకపోవడం వెలితి" అంటారు గోపాలాచారి (ఇదే ఆధారం 302). అయితే తదనంతరం నాగనిక చేసిన యజ్ఞాల గురించి ఈ శాసనం ప్రస్తావిస్తుందని బూలర్ అంటారు. చేసిన బహుయాగాలనుబట్టి, శాతకర్ణికి వున్న అసంఖ్యాక బిరుదుల్నిబట్టి, "రాయస(య)నహి విధమ్" అన్న మాటల్నిబట్టి చూస్తే శాతకర్ణి, ఆయన రాణి ఉభయులూ ఈ యాగాలు చేసినట్టు కనిపిస్తుందని గోపాలాచారి అభిప్రాయపడతారు (ఇదే ఆధారం 301 – 302). కొత్తగా స్థాపించిన రాజ్యం సాంఘికంగా అనుమోదం పొందడానికి ఉద్దేశ్యపూర్వకంగానే మొదటి శాతకర్ణి వైదిక కర్మకాండల బావుటా ఎగరేసినట్టు తోస్తోంది. మొదటి శాతకర్ణి పట్టపురాణి నాగనిక మహారథి త్రణకయిణ తనయ. తాను "యజ్ఞహుతధూప సుంగధియో" (యజ్ఞకుండం నుంచి వచ్చిన సుగంధంతో పునీతను) అని సగర్వంగా చాటుకుంది. రాజు, రాణి ఉభయులూ తాము నిజమైన వైదిక మతావంబులమైనట్టు ప్రకటించుకోవాలన్న తాపత్రయంతో వున్నారని దీన్నిబట్టి తీర్మానించవలసి వస్తుంది.

బ్రాహ్మణులను ఆకట్టుకోవాలని చేసిన తొలి ప్రయత్నాలు, తమ సాంఘిక, అనుష్ఠానహోదాను మన్ననార్థం చేసుకోవాల్సిన రాజవంశ ఆవశ్యకతనీ, రాజ్యాధికారానికి దన్నుగోడ ఏర్పాటు చేసుకోవడాన్ని సూచిస్తాయని చెప్పవచ్చు. సమాజం గణనిర్మాణం నుంచి వర్ణ నిర్మాణానికి పరివర్తనచెందే దశ అది. అలాంటపుడు అందరి ఆమోదం పొందడం అవసరం, అది కీలకం కూడా. వైదిక కర్మకాండలకీ బద్ధులవడం అధికారిక భావజాలాన్ని గమనార్హం చేస్తోంది. మారుతూవున్న సామాజిక అంతరాల్ని సమర్థిస్తుంది. ఇలాంటి వ్యవస్థలో మాత్రమే సామాజిక చలనాన్ని దర్శించారు. ఉన్నతస్థాయి నాశించినవాళ్లు సామాజిక వ్యవస్థ పరిమితులకు లోబడే అలా చేశారు. దాన్ని మార్చాలని, పునర్వ్యవస్థీకరించాలనిగాని చూడలేరు. ఏమంటే ఆ వ్యవస్థను నిలబెట్టాలి కాబట్టి పైకి వచ్చినవాళ్లు "ప్రతీకాత్మక సమర్థన" అని పిలిచే కొన్ని ఆచారాలలో మునిగిపోయారు (మాండెల్‌బామ్ 1972 : 455). ఫలితంగా, శాతవాహనులు బ్రాహ్మణ స్థాయి ఆశించడంవల్ల, శాతవాహనులు ఆనుషంగికంగా అనుష్ఠాన పవిత్రతని నొక్కిచెప్పారు, మాలిన్య రాహిత్యం గురించి నొక్కి చెప్పారు (రే. 1986 : 175 – 76). నానెఘాట్ శాసనం సంకర్షణ, వాసుదేవుల ఆవాహనతో ఆరంభమవుతుంది. వీళ్లు భాగవతమత ఆరాధ్యదైవాలు. మొదటి శాతకర్ణి కొత్తగా స్థాపించిన రాజ్యం స్థిరంగా వుండాలని భాగవత మతావలంబకుల సహకారాన్ని లేదా సామాజిక మన్ననను ఆశించాడని దీన్నిబట్టి తెలుస్తోంది. భాగవత మతంతో సంపూర్తిగా కలిసిపోవడం ద్వారా ఈ వైదికనుష్ఠాన కేతనధారులు తమ కాఠిన్య శిష్టవర్గ దృక్పథానికి నీళ్లు వదిలిపెట్టారనీ ఇది సూచిస్తుంది. అప్పట్లో మతం స్వభావరీత్యా తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్టు వుండేది కాదని, మత విషయకంగా సామరస్యం, సవరింపులు గల విధానం వుండేదనీ ఇది వెల్లడిచేస్తుంది. శాతకర్ణి, నాగనికల సంతానం ఐదుగురు కొడుకులు. ఒకళ్లకి వేదిశి అని పేరు పెట్టారు "దైవపీఠ ప్రశంస" అని భావం (గోపాలాచారి 1957 : 302). మొదటి శాతకర్ణి కొడుకులెవరూ యజ్ఞాలు చెయ్యలేదు, దానాలూ ఇవ్వలేదు. ఇదీ చిత్రం. శాతవాహనులు రుషి గోత్రాలను ప్రస్తావించలేదు. అంటే సమాజం వాళ్ల పాలనను ఆమోదించిందనీ, మొదటి శాతకర్ణి, నాగనికల కృషి ఫలించిందనీ తేల్చిచెప్పవచ్చునన్నమాట.

పైన చెప్పుకున్న నానెఘాట్ శాసనానికీ, పులుమావి కాలందాటి నాసిక్ శాసనానికీ మధ్య 150 ఏళ్ల విరామం వుంది (ఇఐ vii : నాసిక్ శాసనం, నం. 2). నానాఘాట్; నాసిక్ శాసనాలు రెండింటి మధ్య కాలవిరామం 150 ఏళ్లల్లో భారతదేశంలోని ఇతర ప్రాంతాల్లో చోటు చేసుకున్న పరిణామాలూ గమనార్హం, సమాచారపుష్టం అని చెప్పాలి. విదేశీయులు – క్షహారతాపాలకులైన శకులు, తర్వాత కర్దమకులు – తమ పాలనకు ప్రజామోదాన్నీ, స్థిరత్వం శక్తి సంపాదించడాన్ని రెండు లక్ష్యాలుగా పెట్టుకున్నారు. అంచేత ఒక విధంగా అన్ని ప్రముఖ మతాలనీ మన్నించడం మొదలు పెట్టారు. శకులు శివభక్తులయారు, ఆభీరులు విష్ణుభక్తులయారు. శాతవాహనులకూ, శకులకూ మధ్య వైవాహిక సంబంధాలు పటిష్టం అయాయి. అంటే స్థానిక రాజకీయ శిష్టులు శకుల్ని సాంఘిక, అనుష్ఠానిక హోదాల్లో తమతో సమానంగా అంగీకరించారని రుజువవుతుంది. మరో ముఖ్య విషయం వైదిక మత కర్మకాండల నుంచి ఈ కాలంలో పౌరాణిక దైవభక్తికి పరిణామం సాగడం.

పౌరాణిక దైవభక్తికి ముఖ్యాధారాలు పురాణాలు, అంటే పురాణగాథలు. ఇవి గాథలతో, మతబోధలతో నిండివుంటాయి. ఇవి మొత్తం పద్దెనిమిది. వీటిలో అతిముఖ్యమైనవి వాయు, విష్ణు, అగ్ని, భవిష్య, భాగవత పురాణాలు. వైదిక వాఙ్మయంలో భాగంగానే వాటికీ పరిగణనవున్నా, అంత ప్రాచీనమైనవి కావు. పురాణాలు క్రీ.శ. మొదటి సహస్రాబ్దిలో వెలువడ్డాయి. మారుతూవున్న సామాజిక సాంస్కృతిక జీవనవిధానానికి ప్రతిఫలంగా వచ్చాయి. సాంస్కృతిక సమ్మేళనం పొందుతూ వున్న విద్యాగంధంలేని, గణబృందాలలో వైదిక భావజాలాన్ని ప్రచురంచేసే ఉపకరణాలుగా ఇవి పనికివస్తాయన్న ప్రత్యేక లక్ష్యంతో వీటిని వెలువరించారు. పురాణాల వృద్ధిలో రెండు దశలున్నాయని హజ్రా (1975) అభిప్రాయం. మొదటి దశలో మను, యాజ్ఞవల్క్య స్మృతుల్లాంటి సృతుల హక్కుల గురించీ, ఆచారాల గురించీ చర్చిస్తాయి. తర్వాతి దశలో దాన, తీర్థయాత్ర, వ్రత, పూజ, విగ్రహప్రతిష్ఠ, గ్రహశాంతులు, భక్తిలాంటి వాటిని గురించి చర్చిస్తాయి (ఇదే ఆధారం, అధ్యాయం 2,4). పౌరాణిక ధర్మాన్ని నిశితంగా పరిశీలిస్తే దైవపర, శాఖాపరబహుళత్వం, తాంత్రికాచార మేలిముసుగు, భక్తి గురించి పదే పదే నొక్కి చెప్పడం కనిపిస్తాయి. దిశానిర్దేశంలో వైదిక భావజాలంకంటే ఈ పౌరాణిక దైవభక్తి ప్రాచుర్యం పొందింది, పట్టువిడుపులతో వుంది. శూద్రులు, స్త్రీలు దాన, భక్తి, వ్రత, తీర్థయాత్రల ద్వారా ఎక్కువ పుణ్యం సంపాదించుకోవచ్చని పౌరాణిక బోధ తెలియచేసింది. విష్ణువును కరుణార్ద్ర స్వరూపునిగా ముందుకు తీసుకువచ్చింది. కులం, నమ్మకం అనే వాటితో ప్రమేయం లేకుండా సర్వులూ సామూహిక సమావేశాల్లో వాటిని వినవచ్చు. వాటిని "సామాన్యజనుల ధర్మశాస్త్ర గ్రంథాలని" అన్నారు. కాలక్రమేణా పౌరాణిక తత్వంలో విష్ణు, శివులతోబాటుగా "శక్తి" కూడా చేరింది. త్రిమూర్తులని వాళ్ల దేవేరులతో సహా ఆరాధించడం అధికమైంది. ఇక హనుమాన్, భీమ, నరసింహ, గణేశ, కార్తికేయ మహాసేనగా స్కంద ఆరాధన పౌరాణిక తత్వంలో ఇమిడిపోతుంది. ఈ దేవతల ప్రతిమా మూర్తులు శిలతో, కంచుతో, ఎర్రమట్టితో రూపుదిద్దుకోవడం మొదలైంది. శివప్రతిమ రూపం గణ, స్థానిక ఆచారాల్ని ఇముడ్చుకోవడాన్ని ప్రతిబింబిస్తుంది. బలరామ, వాసుదేవ, దత్తాత్రేయలాంటి దేవతలు సంఖ్యలో పెరుగతూ దేవతాగణంలోకి వచ్చిచేరారు.

ఈ చారిత్రక నేపథ్యంలో, గౌతమీ బాలశ్రీ నాసిక్ శాసనంలో గౌతమీపుత్ర శాతకర్ణి చిత్రీకరణ (పులుమావికాలం) చాలా ప్రాముఖ్యం సంతరించుకుంది. అనూచానంగా వస్తూవున్న పదబంధాలలో గౌతమీపుత్ర వర్ణన ఇలా సాగుతుంది.

**అనేక యుద్ధాలలో విజేత. ఈతని విజయకేతనం అవనతం కాదు. ఇతని రాజధాని సోద్దుపెట్టలేనిది. శౌర్యంలో రామ, కేశవ, అర్జున, భీమసేనులకు సముడు. నాభాగ, నహుష జనమేజయ, నగర, యయాతి, అంబరీషులకు తీసిపోడు. శత్రువుల్ని జయించడంలో ఎంత స్థిరుడో, అంత అక్షయుడు, అలంఘనీయుడు. వాయు, గరుడ, సిద్ధ, యక్ష, రాక్షస, చారగి, చంద్ర, సూర్య, నక్షత్ర సమూహ గ్రహాలతో యుద్ధంలో అద్భుతశూరుడు. తనమత్తగజం పార్శ్వంమీద నుంచి తనే ఆకాశంలోకి చొచ్చుకుంటూ వస్తున్నట్టు కనిపించాడు (గోపాలాచారి 1957 : 313).**

అంతేకాదు, గౌతమీపుత్ర "దిజవర కుటుంబ వివర్ధన" (ద్విజ, శూద్ర కుటుంబాల వృద్ధి కలిగించినవాడు) అనీ, "ఏకబ్రాహ్మణ" (అద్వితీయ బ్రాహ్మణ) అనీ, "వినివర్తిత చతుర్వర్ణ సంకర" (నాలుగు వర్ణాలు కలగాపులగం కాకుండా నిలిపిన వాడు) అని, "ఆగమ నిలయ" (ఆగమాలలో నిష్ణాతుడు) అనీ, ఖతీయదాపమన మర్దన" (క్షత్రియ గర్వ, అతశయాలని అణచినవాడు) అనీ ఈ శాసనం వర్ణిస్తుంది (సెనర్ట్ 1905 – 06; 60–62; ఇఐ vii : నాసిక్ శాసనం. 2). అంటే ఆ విధంగా గౌతమీపుత్ర శాతకర్ణి వైదిక అనుష్ఠాన ఆచరణకంటే ఎక్కువగా పౌరాణిక మతావలంబి అని తెలుస్తుంది. శాసనాలే కాదు, నాణేలు కూడా పౌరాణికమత వ్యాప్తికి దాఖలాగా వున్నాయి. శాతవాహనుల నాణేలమీద శంఖ, స్వస్తిక్‌చిహ్నాలు వున్నాయి (శర్మ 1980). నాణేల ఆధారంగా, గౌతమీపుత్ర వైష్ణవుడని హనుమంతరావు ప్రభృతులు ప్రతిపాదిస్తారు (1993 : 246 – 47).

"గాథాసప్తశతి" అనేది హాలుడు కూర్చిన ప్రాకృత కావ్యం. అతను క్రీ.శ. మొదటి శతాబ్దం నాటివాడు. ఇందులో విష్ణు అవతారాల ప్రస్తావన పుష్కలంగా వుంది. త్రివిక్రమ (శ్లోకాలు 6, 11, 25), రామ (1,33) కృష్ణ, యశోద గోపిక (11, 12, 14), సముద్రమథనం (1, 42, 11, 17), శివపార్వతుల పరిణయం (1, 69), గణపతి, గ్రామదేవతల దేవళాలు (1, 64, 11, 72, 90) గౌరి, పశుపతుల ప్రస్తావన వున్నాయి. ఇవికాక శివపాలిత శివఖండిత, శివదత్త, కుమారలాంటి పేర్లు శివ, స్కందుల ఆరాధన వున్నట్టు సూచిస్తాయి. విష్ణుపాలిత, విష్ణు, లక్ష్మిలాంటి పేర్లు విష్ణు ఆరాధనను తెలియజేస్తాయి (గోపాలాచారి

1957 : 321). హరి లేదా త్రివిక్రమం ఇతర దేవుళ్లకంటే ఓ మెట్టుపైన వున్నట్టు గాథాసప్తశతి తెలియచేస్తోంది (ఇదే ఆధారం). పౌరాణిక మతం ప్రాచుర్యంగా వున్నట్టు శాసన, నాణాలు, సాహిత్య సాక్ష్యాలేగాక పురావస్తు తవ్వకాల్లో లభ్యమైన సమాచారమూ ధ్రువపరుస్తోంది.

## శైవమతం

గుడిమల్లం తవ్వకాలలో ఒక విశిష్టమైన శివాలయం బయటపడింది. ఇది క్రీ.పూ.రెండు, మూడు శతాబ్దాలది (శర్మ 1982). శైవమతం గురించి ఆనాటి శాసనాధారాలు ఏవీలేవు. ఆ పాలకుడెవరో తెలీదు. అంచేత ఫలానా వంశానికీ, ఆ ప్రాంతంలో వున్నవాళ్లకో అది చెందిందని చెప్పడం అసాధ్యం అని శర్మ అంటారు. శివలింగం వ్యక్తావ్యక్త రూపంలో వుంది. రెండు వృత్తాకార అర్ధపీఠాల్లో ప్రతిష్ఠితమైవుంది. నలుచదరం వేదిక పరివేష్టించివుంది. వాస్తుశిల్పంబట్టి యావత్ భారత్ లక్షణంతో వుందని చెప్పవచ్చు. దీనికి సంబంధించిన అభిషేకాదులేమీ లేకుండా బహిరంగంగానే లింగ ఆరాధనా జరిగినట్టు ఉంది (ఇదే ఆధారం 1-2. ప్లే.1). లింగం చుట్టుపక్కల జంతువుల అవశేషాలు వున్నాయి. అంటే శివారాధనకు జంతుబలులు ఇచ్చే ఆటవిక మూలాలు వున్నాయన్నమాట. పర్వత అటవీనాథుడైన దేవుణ్ణి సూచించే కొయ్య స్తంభానికి దైవత్వారోపణ చేసినటు వంటిది ఈ లింగం అనీ, సాఫల్యత ఆరాధనకు (fertility cult) మానవత్వారోపిత చిహ్నం అనీ చెప్పుకోవడం ఇక్కడ అప్రస్తుతం కాదు (చౌదరి 1998 : 1-16).

పతంజలి నాటికి శివభాగవతాలు దర్శనమిచ్చాయి. దక్షిణాదిన తొలి శైవమతవ్యాప్తికి ఇది హేతువు కావచ్చు. మలి శాతవాహనుల కాలం నాటికి శైవమతం విస్మయం కలిగించేటట్టు వ్యాప్తిచెందింది. వీరాపురం, సిద్ధేశ్వరం అమరావతిలాంటి చోట్ల శివాలయాలు వుండడమే దీనికి దాఖలా (శర్మ 1982). క్రైస్తవ శక తొలి శతాబ్దాలలో ద్రాక్షారామం, పిఠాపురం, రాజమండ్రిలాంటి తావుల్లోకూడా శివాలయాలు వెలిశాయి. వీటిలో ద్రాక్షారామంలోని శివక్షేత్రం ప్రసిద్ధి చెందింది. సప్తగోదావరిని తీర్థంగా మహాభారతం పేర్కొంటుంది. అంటే క్రీ.శ.మూడో శతాబ్దం నాటికే ద్రాక్షారామం శివక్షేత్రంగా వాసికెక్కిందన్నమాట (రెడ్డి 2001 : 29). అమరావతిలో ఒక చతుర్ముఖలింగం దొరికింది. దీన్నిబట్టి మహేశ్వర ఇష్టలింగ ఆరాధన వుండేదని తెలుస్తోంది. పైవిషయాలనిబట్టి గుడిమల్లం, అమరావతి రెండుచోట్ల సదాశివుని బహిరంగ, వ్యక్తిగత ఆరాధనలు వుండేవని ఐ.కె.శర్మ తీర్మానించారు (శర్మ 1982 : 93). దిగువకృష్ణా లోయలో క్రీ.శ. మొదటి, రెండు శతాబ్దాలలో శివుణ్ణి సదాశివునిగా ఆరాధించేవారు.

అమరావతి మహాచైత్యంలో కట్టడం తలరాయి (coping stone) మీద గణేశ శిల్పం వుంది. ఇది గమనించదగ్గ విషయం. అంటే గణేశ ఆరాధన ఎప్పుడనగానో అవతరించిందని, ప్రాచుర్యంలోవుందనీ తెలుస్తుంది. తర్వాత కాలంలో దైవారాధనలో భాగం అయింది (శర్మ 1982 : 102). అంతేకాదు ఈ కట్టడం తలరాతిమీద దక్షిణ భారతంలో తొట్టతొలి వినాయక, అలాగే శ్రీలక్ష్మి ఆకృతులు వున్నాయి. ఇది చాలా ఆసక్తికర విషయం. నిజం చెప్పాలంటే ఈ ఉబ్బెత్తు శిల్పాల్ని ప్రతిమాశాస్త్రరీత్యా ప్రతిమలుగా పరిగణించలేం. అయినా, అమరావతిలో బౌద్ధ సన్నివేశంలో గణేశునీ, శ్రీలక్ష్మినీ మాలా వాహకులుగా మలచడం జరిగింది. వీరాపురం తవ్వకాలలో క్రీ.శ. మొదటి శతాబ్దంనాటిది అయిన గణేశమూర్తి దొరికింది. గణేశ ఆరాధన వున్నట్టు ఇది తెలియచేస్తుంది. అమరేశ్వర దేవాలయ శిఖర పునరుద్ధరణ సమయంలో సున్నపురాయి నంది లభ్యం అయింది. ఇది శాతవాహన దశనాటిది అయివుండచ్చు. నందికి చేసిన అలంకారంబట్టి చూస్తే పవిత్రమైందనే అనిపిస్తుంది. బహుశా దేవాలయం గర్భగృహం ముందు ప్రతిష్ఠించి వుండాలి. మలిశాతవాహన కాలంలో వీరాపురం, సిద్ధేశ్వరం, అలంపూర్, కుడవేలి రంగాపురం, గుమ్మకొండలాంటి కృష్ణాజిల్లా ప్రాంతాల్లో ఉధృతంగా దేవాలయ నిర్మాణ కార్యకలాపం సాగివుంటుంది. ఇక దిగువ కృష్ణాలోయలో అమరావతి, ధాన్యకటకం, చేజెర్లలాంటి చోట్ల శైవమత ఉత్థానం జరిగినట్టు వుంది. ఇది శాతవాహన రాజాదరణకింద, మహారథి సంపన్న వర్గాల ఆదరణకింద జరిగింది. శ్రీశైలం కూడా ఒక శైవక్షేత్రంగా ఈ కాలంలోనే ఆవిర్భవించి వుంటుంది (శర్మ 1982; రాజేంద్రప్రసాద్ 2001; 69-70) (పదిహేడో అధ్యాయం చూడండి).

ఇక్ష్వాకుల కాలంలో శైవమతానికి రాజాదరణ లభించింది. కార్తికేయుడు ఇలవేల్పు. దరిమిలా శివ, కార్తికేయులకు విజయపురిలో అనేక దేవాలయాలను నిర్మించారు.

విష్ణుకుండిన పల్లవ, గాంగ పాలనలో శైవమతం కళకళలాడింది. చాలామంది ఏలికలు పరమ మహేశ్వర అభిధేయం ధరించారు. విష్ణుకుండినుల కులదైవం శ్రీపర్వతస్వామి. శ్రీశైల మల్లికార్జునుడే ఈ శ్రీపర్వతస్వామి అంటారు. అయితే, బుద్ధుడు నారాయణ విష్ణు అవతారం అని బి.ఎస్.ఎల్.హనుమంతరావు ప్రభృతులు భిన్నాభిప్రాయం వెల్లడిస్తారు (1993 : 259 : 63). అప్పటికే శ్రీశైలం ప్రసిద్ధి చెందిన తీర్థం. సాహిత్యాధారాల్నిబట్టి చూస్తే, పాశుపత, కాపాలిక, సిద్ధులకూ గొప్ప కేంద్రం అయిందని తెలుస్తుంది (బి.రాజేంద్రప్రసాద్ 2001 : 69) అంచేత శ్రీశైలం మల్లికార్జునుడే శ్రీపర్వతస్వామి అని చెప్పడం న్యాయం.

పాశుపతమతం ప్రధానశాఖగా ఆవిర్భవించింది, ఈ అంశాన్ని ఉపేక్షించడానికి లేదు. ఉమామహేశ్వర ఆరాధనగా సోమగిరీశ్వర ఆరాధన వుందని శంకరనారాయణ సూచిస్తున్నారు (1978). చేజెర్ల కపోతేశ్వరుడే ఉమామహేశ్వరుడని కూడా శంకరనారాయణ అంటారు (ఇదే ఆధారం 140 – 41). ఉమాసమేతుడైన శివుని మూర్తులు బేతవోలు, మాడుగుల, పెదవేగిలలో దొరికాయి. పెద్దకొండూరు, గంగకుదురు స్థలాల్లో ఆనందీశ్వర దేవాలయాలు వున్నాయి. అర్ధనారీశ్వరసహిత లింగం ప్రతిష్ఠితమై వున్నాయి. అలాగే బేతవోలులోను వున్నాయి. ఇవి క్రీ.శ. అయిదో శతాబ్దం నాటివి. దీన్నిబట్టి పశుపతి ఆరాధన ప్రాబల్యం తెలుస్తుంది. పాశుపత ఆశ్రమాలు ఆలంపూర్ దగ్గర చిన్న మార్టూరులో, సిద్దేశ్వరంలో, శ్రీశైలంలో, రామతీర్థంలో, తదితర తావుల్లో వర్ధిల్లాయనీ ఈ సందర్భంగా మనం గమనించాలి (బి.రాజేంద్రప్రసాద్ 2001 : 70).

## త్రిమూర్తి ఆరాధన

శాతవాహనానంతర దశలో హిందూ త్రిమూర్తి ఆరాధన – బ్రహ్మ, విష్ణు, శివత్రయం – ఆవిర్భవించింది. ఇటీవలి కాలంలో అనేక త్రిమూర్తి ఫలకాలు వెలుగుచూశాయి. కీసరగుట్ట, కొజిగెన, దువ్వూరు మొదలైనచోట్ల లభ్యమైనవి. ప్రస్తావనార్హమైనవి (శర్మ 1995 : 88 : 90; రాజేంద్రప్రసాద్ 2001 : 169 – 170). త్రిమూర్తి ఆరాధనకు సంబంధించిన దేవాలయాలు కనిపించలేదు. అయితే త్రిమూర్తికి అంకితం అయిన దేవాలయం విజయవాడలో కనిపించింది. దీన్ని కొండలో తొలిచారు. ఇది క్రీ.శ. ఆరో శతాబ్దం నాటిది. తర్వాత రాతిలో తొలిచిన దేవాలయాలు భైరవకొండలో కనిపించాయి. విశ్వాసాలకు సంబంధించి అన్ని దృక్పథాలలోని శ్రేయస్కరమైన దానిని ఆకళింపు చేసుకునే దశ అది. శివ, విష్ణు ఆరాధనలను సమైక్యం చెయ్యడానికి కృషి జరిగింది. దీని పర్యవసానంగానే హరిహరనాథ ఆరాధన వచ్చింది. షాన్ హవిష్క నాణేలలో ఈ ఆరాధన మనకు కనిపిస్తుంది (బెనర్జీ 1966 : 23 – 24). హరిహర అభేదత్వాన్ని పురాణాలు ప్రతిపాదించాయి (ఇహెచ్‌డి ప్లే.7 – XI : 610), శర్మ ఉల్లేఖన (1982 : 130). ఈ పరిణామానికి ప్రోద్బలమైనవి మహాయాన బౌద్ధం ప్రాచుర్యంగా వుండడం, భారత సమాజంలో విదేశీ అంశాలు ప్రత్యక్షం కావడం అయివుండచ్చు.

సర్వమత శ్రేయోదాయక అంశాలను ఆకళింపు చేసుకునే ఈ వైఖరి అనేక ఫలకాలలో ప్రతిఫలించింది. దేవీ, దేవుళ్ల కలగూర గంపని ఇవి చిత్రిస్తున్నాయి. బ్రహ్మ, శివ, విష్ణు, శక్తి, వినాయక, శివ, స్కంద, నరసింహ, దుర్గ మొదలైన మూర్తులు కొణిదెన్న, మాడుగుల, పెద్దముడియం, పెదవేగి, దువ్వూరు మొదలైన చోట్ల కనిపించాయి. ఇవి క్రీ.శ. నాలుగు నుంచి ఆరో శతాబ్దం దాకా వున్న కాలానివి (అధ్యాయం 15, పటం 7).

## వైష్ణవమతం

తొలి భాగవత మతంలో విష్ణువుకి సంబంధించి విభావ ఆరాధనకంటే "వ్యూహ" ఆరాధనా ముందు వుంది.

భాగవతమతం శాతవాహనానంతర దశలో వర్ధిల్లింది. వాసుదేవ ఆరాధన కొండమోతు పటంలో కనిపించింది (క్రీ.శ. నాల్గవ శతాబ్దం). ఇందులో ప్రద్యుమ్న, విష్ణు, నరసింహ, వాసుదేవ, సంకర్షణ, అనిరుద్ధుల చిత్రాలు వున్నాయి (హనుమంతరావు ప్రభృతులు 1993 : 257). వృష్టి తెగవీరులు "వర" వాసుదేవ సంభవులుగా దైవత్వం పొందారు. క్రీ.శ. నాల్గో శతాబ్దం నాటికి గాథాసప్తశతి కృష్ణభగవానుడి చుట్టూ అల్లుకున్న గాథల్ని, త్రివిక్రమ, వామన అవతారాల్ని వివరిస్తుంది. అభీరరాజు వసుసేనుడు విజయపురిలో అష్టభుజ నారాయణ మూర్తిని ప్రతిష్ఠించాడు. అది క్రీ.శ.270లో జరిగింది. ఈ శాసనంలో ప్రసక్తమైన అష్టభుజస్వామి అష్టభుజనారాయణుడని అన్నారుకాని శర్మ ఈ దేవుడు శివుడని అంటారు.

తెలంగాణా ప్రాంతం నుంచి విష్ణుకుండిన కాలం క్రీ.శ. నాలుగు, అయిదు శతాబ్దాలకు చెందినవని చెప్పేవి ఎలాల్ గోవిందరావుపేటలో లభ్యమైన భూవరాహ, నరసింహమూర్తులు, ఎల్లేశ్వరంలో లభ్యమైన విష్ణుప్రతిమ మాత్రమే. విష్ణుకుండినులు ప్రధానంగా శైవమతస్థులు. పల్లవులు కోస్తా మైదాన ప్రాంతాన్ని, కృష్ణా నదీతీర దిగువ ప్రాంతాల్ని పాలించారు. ఈ కాలంలో వైష్ణవ మతవ్యాప్తి జరిగినట్టు రాసిన, వాస్తుశిల్ప ఆధారాలు లభ్యమయ్యాయి. పల్లవ పాలకులు "పరమభాగవత" అభిధేయులు. ఆ తర్వాత శాసనాల్లో దలూరకులిమహాతకర దేవాలయం గురించీ, విష్ణుహర దేవాలయం వగైరాల గురించీ ప్రస్తావనలు వున్నాయి. మోతదకలోని కేవల నరసింహ, దువ్వూరు, పెద్దముడియం మొదలైన చోట్ల విష్ణుశిల్పాలు గుర్తించదగ్గవి (హనుమంతరావు ప్రభృతులు 1993 : 258).

## దేవి

దేవి ఆరాధన ప్రాక్ చరిత్ర దశనాటిది. ప్రాక్ చరిత్ర కాలంలో శిరసుకు బదులు పద్మం వున్న నగ్నదేవి, కాళ్లు వెడల్పుగా చాచుకుని వుంది. ఇది ఆ దేవత సంతానప్రాప్తి అంశాన్ని ప్రతీకం చేస్తుంది. ఈ దేవత లజ్జగౌరిగా ప్రసిద్ధం. చారిత్రక దశలోనూ జనసంస్కృతిలో ఆవిడ కేంద్రస్థానంలో వుంది. తొలి చారిత్రక శాతవాహన కాలంలో అనేక ఎర్రమట్టి ప్రతిమలు ఎల్లేశ్వరం, నాగార్జునకొండ, కొండాపూర్, పెద్దబంకూర్‌లాంటి చోట్ల కనిపించాయి. ఇక్ష్వాకు దశ నాటి నగర నేపథ్యంలో

రాణిని, ఆవిడ కుటుంబాన్ని పూజించడం గురించి నాగార్జున కొండ శాసనం తెలియచేస్తుంది. ఇక్ష్వాకు అనంతర దశలో లజ్జాగౌరి ఆరాధన త్రిమూర్తి ఆరాధనలో సమ్మేళనం పొందింది. కొణిదెన, దువ్వూరు మొదలైన చోట్ల దొరికిన శిల్ప ఫలకాలు ఈ విషయాన్ని ధ్రువపరుస్తున్నాయి (రాజేంద్రప్రసాద్ 2001 : 70; శర్మ 1982 : 154 - 59).

మాడుగుల, పెద్దముడియం ప్రతీకలలో దేవత మానవాకృతిలో వుంది. ఆ రకంగా జానపద దేవతలు సంస్కృతీకరణం కావడం క్రీ.శ. అయిదు, ఆరు శతాబ్దాల నాటికి పూర్తయింది అని బి.రాజేంద్రప్రసాద్ అభిప్రాయం. అంచేత ఆ దేవత ప్రతీకాత్మక చిహ్నాన్ని శక్తిగా భావించాలి. ఆమె మాతృ దేవత. మానవత్వారోపిత రూపంలో ఆవిడే పార్వతి అని చెప్పవచ్చు. ఏమంటే అప్పటికి పౌరాణిక సాహిత్య పరిష్కరణం పూర్తయింది (రాజేంద్రప్రసాద్ 2000; 70 పుట).

బాణుడి హర్షచరిత, మత్తవిలాస ప్రహసనాల్లో కాపాలికుల పాశుపతుల నిలయం అయిన శ్రీపర్వతం గురించి అనేక ప్రస్తావనలు వున్నాయి. చండికను దుర్గ, మహిషాసురమర్దనిగా ఆరాధించడం వుంది. పౌరాణిక ఇతివృత్తంలో ఇది దేవాసురయుద్ధం, తత్సంబంధిత క్రతువులు అని జనశ్రుతి దీన్ని ధ్రువపరుస్తోంది.

**References**


*Annual Report on Indian Epigraphy* (1969).

Ayyangar, M.S.R. (1988), *Studies in South Indian Jainism* (Delhi, reprint).

Ayyangar, M.S.R. and Seshagiri Rao (1922), *Studies in South Indian Jainism*, Vol. I–II (Vijayanagaram).

Banerjea, J.N. (1966), *Puranic and Tantrik Religion* (Calcutta).

Bapat, P.V., ed. (1956), *2500 Years of Buddhism* (New Delhi).

Beal, S. (1886), 'The Age and Writings of Nagarjuna – Bodhisattva', in *Indian Antiquary*, Vol. XV, pp. 353, 356. [Beal thinks Kanishka's Council met in AD 70 or 75.]

Bhattacharya, B. (1932). *Introduction to Buddhist Esoterism* (Oxford University Press).

——— (1958), *The Indian Buddhist Iconography* (Calcutta).

———, ed. (1929), *Two Vajrayana Works* (Baroda).

Burgess, J. (1882), *Notes on Amaravati Stupa* (Madras).

——— (1883), *Report on the Buddhist Cave Temples and their Inscriptions, ASWI*, X, reprint 1964.

——— (1887), *Buddhist Stupas of Amaravati and Jaggayyapeta* (London).

Chowdhary, Kiran Kanth (1998), 'Saivism in Early Andhra', Dr G.R. Chowdary Memorial Lecture (Ramachandrapuram).

Chowdhary, Kiran Kanth and P. Hema (2004), 'Advent of Jainism in Andhra', in Aloka Parasher Sen *et al.*(eds), *Kevala Bodhi: Buddhist and Jaina History of the Deccan* (Delhi).

Conze, E. (1967), *Thirty Years of Buddhist Studies* (Oxford).

Cowell, E. ed. (1937), *The Jataka* (London).

Cunningham (1924), *Ancient Geography of India*, edited by S.N. Majumdar (Calcutta).

Debala Mitra (1971), *Buddhist Monuments* (Calcutta).

Deo, S.B. (1956), *History of Jaina Monasticism* (Poona).

Desai, P.B. (1957), *Jainism in South India and some Jaina Epigraphs* (Sholapur).

——— (1968), *Basavesvara and His Times* (Dharwar).

Dutt, Nalinaksha (1930), *Aspects of Mahayana Buddhism and Relation to Hinayana* (London).

——— (1945), *Early Monastic Buddhism* (Calcutta).

——— (1978), *Buddhist Sects in India* (Calcutta).

Eliot, Sir Charles (1957), *Hinduism and Buddhism*, 3 parts, third edition (London).

Gaurana (1984), *Navanatha Charitra* (Hyderabad).

Geiger (1912), *Mahavamsa* (London).

Ghosh, A., ed. (1974), *Jaina Art and Architecture* (Delhi).

Gopalachari, K. (1941), *Early History of the Andhra Country* (Madras).
——— (1957), 'The Satavahana Empire', in K.A.N. Sastri (ed.) *A Comprehensive History of India* (Bombay).
Gopalakrishna Murthy, S. (1963), *Jain Vestiges in Andhra*, Andhra Pradesh Government Archaeological Series 12 (Hyderabad).
Hanumantha Rao, B.S.L. (1993), *Religion in Andhra*, second edition (Hyderabad).
——— (1995a), *Social Mobility in Medieval Andhra* (Hyderabad).
——— (1995b), *Socio-Cultural History of Ancient and Medieval Andhra* (Hyderabad).
——— (1997), *Buddhism and Jainism in Andhradesa* (Hyderabad).
——— *et al.* (1998), *Buddhist Inscriptions of Andhra Pradesh* (Hyderabad).
Hardayal (1932), *The Boddhisattva Doctrine in Buddhist and Sanskrit Literature* (London).
Hazra, R.C. (1975), *Studies in the Puranic Records on Hindu Customs* (Delhi).
Jacobi, Hermann (1946), *Studies in Jainism*, Part I (Ahmedabad).
Jain, J.P. (1964), *The Jaina Sources of the History of Ancient India* (Delhi).
Jaiswal, Suvira (1981), *Origin and Development of Vaishnavism*, second edition (Delhi).
——— (2000), 'Change and Conformity in Brahminical Religion with reference to Vaishnava Bhakti' *Social Scientist*, Vol. 28, Nos 5–6 (May–June), pp. 3–23.
Jawaharlal, G. (1994), *Jainism in Andhra* (Hyderabad).
——— (2001), *Jainism and Its Impact on Socio-Religious Life of the Andhras* (Ramachandrapuram).
Joshi, L.M. (1967), *Studies in Buddhistic Culture in India* (Delhi).
*Journal of Mahabodhi Society* (Calcutta).
*Journal of the Numismatic Society of India*, Vol. XXXVII, 1956, reprint 1964, pp. 6–11.
Kane, P.V. (1973), *History of Dharmasastras* (Poona).
Kapadia, H.R. (1944), *Jaina Religion and Literature* (Lahore).
*Kathavatthu* (1915), from the *Abhidhammapitaka* translated under the title *Points of Controversy' or Subjects of Discourse* by Shew Zan Aung B.A., and Mrs Rhys Davids (Oxford University Press).
Kern, H. (1962), *Manual of Indian Buddhism*, Vol. I (rpt London).
Kosambi, D.D. (1962), *Myth and Reality* (Bombay).
Krishna Rao, G.V. editor and translator, *Vigraha Vyavartani* (Tenali).
Krishna, Ryukan (1927), *A Historical Study of the Terms – Hinayana and Mahayana and the Origin of Mahayana Buddhism* (Calcutta).
Krishna Sastry, V.V. (1983), *The Proto and Early Historical Cultures in Andhra Pradesh* (Hyderabad).
——— (1992), 'Three Grants of Prthvi Sri Mularaja from Kondavidu', *Journal of Epigraphcal Society of India*, Vol. IV, pp. 2–10.
Lamotte, E. (1962), *Lenseignement de Vimalakirti* (Louvain).
Longhurst, A.H., *Memoirs of Archaeological Survey of India*, No. 74 (Nagarjunakonda).
Longhurst, H. (1924), *Pallava Architecture, I* (Simla).
——— (1928), *Pallava Architecture, II* (Calcutta).
Majumdar, R.C., ed. *History and Culture of the Indian People*, Vols. I to V (Bombay).
Majumdar, R.C., ed. (1960), *History and Culture of the Indian People*, Vol. III: *The Age of Imperial Unity* (Bombay).
Mandelbaum (1972), *Society in India* (Bombay).
*Manual of Indian Buddhism* (1962), Vol. I (rpt, London).
Murthy, KS. (1971), *Nagarjuna* (New Delhi).
——— (1980), *S. Radhakrishnan Memorial Lecture* (Hyderabad).
Murthi, T.V.R. (1955), *The Central Philosophy of Buddhism* (London).
*Mysore Archaeological Report* (1921) (Mysore).
Nagarjun Acharya (1934), *Ratnavali*, translated and published by Giuseppe Tucci, *Journal of Royal Asiatic Society*.
Nilakanta Sastri, K.A. (1966), *A History of South India* (Madras).
Oldenburg (1882), *Buddha, his life, his Doctrine and his Order*, English translation by Hoey (London).
Pande, G.C. (1957), *Studies in the Origin of Buddhism* (Allahabad).
Radhakrishnan, S. (1940), *The Hindu View of Life* (London).

——— (1940), *Indian Philosophy*, 2 vols. (London).
Rajendra Prasad, B. (1980), *Art of South India, Andhra Pradesh* (New Delhi).
——— (2000), 'Early Pallava Stone Reliefs from Duvvuru, Nellore District, A.P.', in I.K. Sharma, ed., *Narasimha Priya* (New Delhi).
——— (2001), 'Some Aspects of Jainism in Pakanadu: A Review', in Haripriya Rangarajan, ed., *Jainism: Art, Architecture, Literature and Philosophy*, pp. 240–44.
——— (2001), 'Evolution of Pilgrimage Network in Krishna–Tungabhadra Valley, Alampur: A Perspective', *Journal of Anantacharya Indological Research Institute*, Vol. IV, pp. 67–80.
——— (2004), 'Cultural Map of Andhradesa', in Aloka Parasher Sen *et al.*, *Kevala Bodhi* (New Delhi).
Rama Rao, M. (ed.) (1950), *Satavahana Sanchika* (Guntur).
Rama Rao, M. (1956), *Buddhism in Andhradesa* (Hyderabad).
Ramachandran, T.N. (1929), *Buddhist Sculptures from a Stupa near Goli Village, Guntur*
*District*, Madras Govt, Museum Bulletin, New Series, General Section, Vol. I, Part I.
——— (1939), *Memoirs of Archaeological Survey of India*, No. 71 (Nagarjunakonda).
——— (1965), *Nagapattanam and other Bronzes in the Madras Govt. Museum, Madras Govt. Museum Bulletin*, Vol. VII, No. 1.
Ramana, K.V. (1966), *Nagarjuna's Philosophy* (Rutland and Tokyo).
Ramarao, M., ed. (1950), *Satavahana Sanchika* (Guntur). [Two or three princes of this dynasty known to have been local rulers at different places at later dates are not Satavahana kings.]
Rangarajan, Haripriya, ed. (2001), *Jainism: Art, Architecture, Literature and Philosophy* (New Delhi).
Ray, H.P. (1986), *The Monastery, the Guild and Commerce under the Satavahanas* (Delhi).
Ray, Himanshu Prabha (1994), *The Winds of Change, Buddhism and the Maritime Links of Early South Asia* (Delhi).
Rea, Alexander (1894), *South Indian Buddhist Antiquities: Stupas of Bhattiprolu, Gudivada, Ghantasala and other Ancient Sites*, ASI, New Imperial Series, Vol. 25 (Madras).
Reddy, N. Krishna (2001), 'Draksharama: A Saiva Pilgrimage Centre in the Godavari Valley', *Journal of Anantacharya Indological Research Institute*.
Rhys Davids (1932), *Buddhism* (London).
——— (1970), *Buddhist India* (rpt, Delhi-Varanasi).
Rhys Davids and Aung, Shew Zan (1915), *Kathavatthu: from the Abhidhammapitaka*, translated under the title *Points of Controversy or Subjects of Discourse* (Oxford University Press).
Robinson, R.H. (1967), *Early Madhyamika in India and China* (Madison).
Sankalia, H.D. (1975), 'Early Epigraphical Evidences of the Prevalence of Jainism in Gujarat and Andhra Pradesh', *Prachya Pratibha*, Vol. III.
Sangharakshita (1957), *A Survey of Buddhism* (Bangalore).
Sankaranarayanan, S. (1978), *The Visnukundins and their Times* (Delhi).
Sarkar, H. (1966), *Studies in Early Buddhist Architecture of India* (New Delhi).
Sarma, I.K. (1988), *Studies in Early Buddhist Monuments and Brahmi Inscriptions of Andhradesa* (Nagpur).
Sastri, K.A.N. (1958), *A History of South India* (London).
——— (1966), *A History of South India* (Madras).
Sastri, P.S., 'Nagarjuna and Aryadeva', in *Indian Historical Quarterly*, Vol. XXXI, No. 3 (Calcutta). [For a more detailed argument, G.V. Krishna Rao, ed. & tr., *Vigraha Vyavartani*, Tenali.]
Sastry, P.V.P. (1995), *Rural Studies in Early Andhra* (Hyderabad).
Sastry, T.V.G. (1989), 'Early History of Jainism', *Arhatvacana*, Vol. I, Nos. 3–4.
——— (1992), *Vaddamanu Excavations, (1981–85)* (Hyderabad).
——— (2004), 'An Unwritten Chapter in the History of Early Deccan', in Aloka Parasher Sen *et al.*, *Kevala Bodhi* (New Delhi), pp. 229–41.
Satyanarayana, K. (1997), *A Study of the History and Culture of the Andhras* (Hyderabad).
*Satavahana Commemoration Volume* (1946), (Guntur).
*Satavahana Sancika* (1946), (Guntur).

Sen, Aloka Parasher, *et al.* (2004), *Kevala Bodhi: Buddhist and Jaina History of the Deccan* (Delhi).
Senart, E. (1905–06), *Epigraphica Indica (EI)*, VIII.
Shah, Viraj (2004), 'Jainism in Maharashtra: History and Development', in Aloka Parashar Sen *et al.*, *Kevala Bhodhi*, pp. 242–65.
Sharma, C.D. (2003), *A Critical Survey of Indian Philosophy* (Delhi).
Sharma, I.K. (1980), *Coinage of the Satavahana Empire* (Delhi).
——— (1982), *The Development of Early Saiva Art and Architecture* (Hyderabad).
——— (1995), 'Brahminical Architecture during the Satavahana period in Andhra', *Journal of Archaeology*, Vol. III, No. 2.
Sircar, D.C. (1930), *Successors of the Satavahanas in Lower Deccan* (Calcutta).
Sivaramamurti, C. (1942), Amaravati Sculptures in the Madras Government Museum, *Bulletin of the Madras Govt. Museum*, New Series, General Section, Vol. IV (Madras).
——— (1957), Early Eastern Chalukya Sculpture, Bulletin of the Madras Govt. Museum, New Series, General Section, Vol. VII, No. 2 (Madras).
Subrahamanyam, K.R. (1932), *Buddhist Remains in Andhra and the History of Andhra between 225–610 AD* (Madras).
Subrahamanyam, R. (1964), *Salihundam: A Buddhist Site in Andhra Pradesh*.
——— (1968), *The Guntupalli Brahmi Inscription of King Kharavela* (Hyderabad).
Subrahmanyam, R. and Nayyar, S.P. (1958), 'Buddhaghosha, His place of Birth', *Journal of Oriental Research*, Vol. xix: 52–6 (Madras).
Suzuki, B.L. (1959), *Mahayana Buddhism* (London).
Taranatha (2003), *History of Buddhism in India* (Calcutta).
Thapar, Romila (1973), *Ashoka and The Decline of the Mauryas*, second edition (Delhi).
——— (2002), *Early India* (New Delhi).
'The Life of Nagarjuna from Tibetan and Chinese Sources' (1923), Asia Majo, Birth Anniversary Volume (London).
Venkataramanayya, N. (1953), *The Chalukyas of Vemulavada* (Hyderabad).
Vijayanath (2001), 'From "Brahmanism" to "Hinduism": Negotiating the Myth of the Great Tradition' *Social Scientist*, Vol. 29, Nos. 3–4 (March–April), pp. 18–46.
Waheed Khan, Abdul (1969), *A Monograph on An Early Stupa at Kesanapalli*.
Watters, T. (1905), *On Yuan Chwang's Travels in India*. London, Vol. II.
——— (1961), *On Yuan Chawang's Travels in India* (Delhi).

* * *

అధ్యాయం - 10

# తొలి చారిత్రక ఆంధ్రలో భాష, సాహిత్యం, లిపి

◆ పి.వి.పరబ్రహ్మశాస్త్రి ◆

## భాష, సాహిత్యం

మనం పరిశీలిస్తూవున్న ఈ కాలంలో ఆంధ్రదేశంలో మూడు ప్రధాన భాషలు ప్రాచుర్యంలో వుండేవి; స్థానిక తెలుగు/ఆంధ్ర; బౌద్ధమత ప్రచారకుల ప్రాకృతం; విద్వత్ బ్రాహ్మణుల, అలాగే బౌద్ధ, జైన ఆచార్యుల సంస్కృతం. ఏవో కొన్ని స్థలనామాల్ని, నదులపేర్లనీ, దేవీదేవతల పేర్లనీ, పర్వతాల పేర్లనీ, వ్యక్తి, జంతునామాల్ని, కొన్ని వ్యవసాయ పనిముట్ల పేర్లనీ, వృత్తి పనిముట్ల పేర్లనీ (ఇవి ఇప్పటికీ వ్యవహారంలో వున్నాయి) పక్కన పెడితే లిఖితకృతుల రూపంలో ఏరకమైన ఆధారాలూ లేవు. గ్రామీణ ప్రాంతాల్లోనూ, గణసమూహాల వ్యవహారంలోనూ కనబడే కొన్ని, ఆ కాలం నాటివేననడం ఊహ మాత్రమే.

ఆ దశనాటి సాహిత్యం విషయంలో తెలుగు అని చెప్పదగింది ఏమీ లేదు. లేకుంటే ఒక కృతిగానీ, రచయిత పేరుగానీ ఇంతవరకూ వెలుగు చూడలేదు. బౌద్ధధర్మ కృతులు కొన్ని, ముఖ్యంగా మహాయాన శాఖకి చెందినవి ప్రాకృతంలో వున్నాయి. అవి ఈ కాలం నాటివని చెప్పవచ్చు. బౌద్ధశాఖలు - శైలీయులు, వేతుల్యకులు, చైత్యకులు - సాధారణంగా అంధక అని వ్యవహృతం అవుతున్నాయి. అంటే ఈ శాఖలు ఆంధ్రలో ఆవిర్భవించాయి, వర్ధిల్లాయి. మహాయాన మతం అభివృద్ధి చెందడానికి ఇవే మూలం. ఇంకోలా చెప్పుకోవాలంటే ఆ శాఖ తత్వశాస్త్రానికి సంబంధించిన కృతుల్లో అధికభాగం క్రీస్తుశకం తొలి శతాబ్దాలలో ఆంధ్రదేశంలోనే రూపు తీసుకున్నాయి. అష్టసహస్రిక అని ఓ కృతి వుంది. తొలినాళ్లలో వెలువడిన గ్రంథం అది. అది ప్రజ్ఞాపారమితలో భాగం అని అంటారు. దాన్ని క్రీ.పూ. మొదటి శతాబ్దంలో కూర్చారు. ప్రజ్ఞాపారమితలో మహాయాన దృక్పథం గురించిన అధిక భాగాన్ని అంధక (ఆంధ్రశ్రీ) శాఖకు చెందిన అనేకమందికర్తలు విపులీకరించారు. ఆచార్య నాగార్జునుడు టీక, టిప్పణులు, వ్యాఖ్యలు కూర్చి పారమితను ఎంత ప్రాచుర్యంలోకి తెచ్చాడంటే అవి బుద్ధుని మూలబోధనలనే భావిస్తారు. "ప్రజ్ఞ" అంటే అత్యున్నత లేదా పరిణతి చెందిన జ్ఞానం అని అర్థం. పారమిత అంటే అలాంటి జ్ఞానం ద్వారా సిద్ధించే పరమ ఆనందం. నాగార్జునుని రెండోకృతి మూలమాధ్యమిక శాస్త్రం. ఇది కారికలలో వుంది. బౌద్ధ తాత్విక చింతనలో అది మాధ్యమిక మార్గాన్ని స్థాపించడంవల్ల అయన స్వోపజ్ఞ మణిపూసగా దాన్ని పరిగణిస్తారు.

ఈ కృతిలో నాగార్జునుడు శూన్యత సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఈ దృశ్యమాన ప్రపంచం అస్తి (యదార్థం) కాదు, నాస్తి (అయదార్థం) కాదు. శాశ్వతమూ కాదు, క్షణికమూ కాదు. పరమాత్మ కాదు, నిర్జీవ పదార్థాల సమాహారమూ కాదు. ఏ నిరవధికమైన, నిర్నిబంధ యదార్థమూ లేని సాపేక్ష అస్తిత్వం మాత్రమే దీనికి వుంది. నాగార్జునుని ఇతర కృతుల్లో రత్నావళి, సుహృల్లేఖ వున్నాయి. ఈ రెండూ ఓ శాతవాహన పాలకుని సంబోధిస్తూ రాసినవే. ఈ రెండూ పౌరపాలనా వ్యవస్థ గురించి చర్చించేవే. విగ్రహ వ్యావర్తిని అని మరో గ్రంథం వుంది. 70 శ్లోకాలు వున్న చిన్న గ్రంథం ఇది. ఇది తార్కిక పూర్వపక్ష పద్ధతుల గురించి పరిశీలిస్తుంది. ఇదీ నాగార్జునకృతమే అంటారు. అతని స్వంత వ్యాఖ్యానంతో వుందంటారు. బుద్ధుని అపరావతారమే నాగార్జునుడనీ భావిస్తారు.

నాగార్జునుని శుశ్రూష చేసిన అంతేవాసి ఆర్యదేవుడు. ఆయన రెండు కృతులు రాశాడు. అవి చతుశ్శతక, శతశాస్త్ర. సంస్కృతంలో వున్నాయి. బౌద్ధమత ఆంధ్రశాఖలో ప్రాదుర్భవించిన మరో ఉత్కృష్ట బౌద్ధుడు భవ్యుడు లేదా భావవివేకుడు. ఆయన సుమారుగా క్రీ.శ.490-570 మధ్య జీవించాడు. ఆయన నాగార్జునుని మూల మాధ్యమికశాస్త్రం మీదా, మరో రెండు ఇతర కృతుల మీదా వ్యాఖ్యానం రాశాడని అంటారు. బౌద్ధధర్మంలో మరో శిఖరాయమాన మహనీయుడు దిగ్నాగుడు. వేంగి ప్రాంతంవాడు. బహుశా గుంటుపల్లి కావచ్చు. ఆయన విఖ్యాతిగాంచిన తార్కిక - తత్వవేత్త. తర్కశాస్త్రం గురించి ప్రమాణసముచ్చయం అన్న గ్రంథం రాశాడు. ఆ దశలో ప్రసిద్ధి చెందిన మరో బౌద్ధ తత్వవేత్త ధర్మకీర్తి. విఖ్యాత హీనయాన బౌద్ధ రచయిత బుద్ధఘోషుడు. ఆయన చాలా సంవత్సరాలు ఆంధ్రదేశంలో గడిపాడని అంటారు. పిటకాలని అంధక భాషనుంచి

సంస్కృతంలోకి అనువాదం చేశాడు, లేదా పాళీలోకి. అలాగని ఆయనే పపంచసూదని, మజ్ఝిమనికాయ వ్యాఖ్యానాల అవతారికలలో చెప్పుకున్నాడు. అంధకభాషలో వున్న వీటి మూలకృతులు అలభ్యం.

ఆంధ్రలో తొలినాళ్లకి చెందిన సంస్కృత కృతుల్లో ఆపస్తంబ కృతుల్ని చెప్పుకోవాలి. ఆయన మూడు గ్రంథాలు రాశాడు. శ్రౌత సూత్రాలు. ఇవి వైదిక అనుష్ఠాన నియమాల గురించి తెలియచేస్తాయి. గృహ్యసూత్రాలు. ఇవి గైహిక కర్మకాండల గురించి తెలియచేస్తాయి. ధర్మసూత్రాలు. సాధారణ ధర్మం గురించి, జీవన విధానం గురించి తెలియచేస్తాయి. ఈ కృతుల్లోని విషయాలని ఇవాల్టికీ ఆంధ్రలో చాలామంది బ్రాహ్మణులు అనుసరిస్తూ వున్నారు. ఆంధ్ర వేద పండితులు మననం చేసిన వైదిక సంహితనే తను అనుసరించినట్టు ఆపస్తంబులు చెప్పారు.

ఇవాల్టి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు వ్యవహారభాష. దీనికి వాయవ్య దిశలో మరాఠీ, పశ్చిమాన కన్నడం, దక్షిణాన తమిళం, ఆగ్నేయ దిశలో ఒరియా భాషా సరిహద్దులుగా వున్నాయి. ఈ భాషను తెనుగు, తెలుగు, తెనుంగు, తెనుఁగు అని వివిధ నామాలతో వ్యవహరిస్తారు. ఆంధ్ర, ఆంధ్రి అనీ వ్యవహారం వుంది. ఈ భాషకు రెండు ప్రత్యామ్నాయ నామాలు వుండడం గమనార్హం. తెలుగు, ఆంధ్ర. వీటికి మళ్లీ వాటి ఉపనామాలు వున్నాయి. రెండూ ప్రాచుర్యంలో వున్నవే, ప్రామాణికమైవే. ఒకే ప్రజకు, ఒకే భాషకు ద్వంద్వ నామాలుండడం చూస్తే ఒక విషయం బోధపడుతుంది. ప్రాక్ చరిత్ర కాలంలో ప్రాచీన వ్యావసాయిక జాతులు అంటే బహుశా తెలుగువాళ్లు/ త్రైలింగులు అనే వాళ్లు స్థానిక ప్రజలు. ఆంధ్రులు ఉత్తరాదినుంచి దక్షిణాదికి సౌకర్యవంతమైన నివాసప్రాంతాన్ని అన్వేషిస్తూ బృందాలుగా వలసివచ్చిన వాళ్లు అయివుంటారు. ఈ రెండు జాతులూ ఒకళ్లతో ఒకళ్లు మిళితం అయి, రెండు భాషలు సమ్మిశ్రితం అయిన భాషను మాట్లాడే ఏకప్రజగా కలిసిపోయారు. వీళ్లు ఫలానా, వాళ్లు ఫలానా అని ఎత్తి చూపించే భౌగోళిక, భాషాపర లేదా సాంస్కృతిక సంబంధి - లక్షణాలు ఏవీ లేవు, అంగాంగిగా కలిసిపోయిన ఈ రెండు తెగల్ని విడదీసి చెప్పడానికి ఔత్తరాహులు, బౌద్ధులలాగా, ఈ సమ్మిళిత ప్రజల్ని ఆంధ్రులు అన్నారు, చంద్రగుప్తమౌర్యుని ఆస్థానంలో గ్రీకు రాయబారి మెగస్థనీస్ పిలిచినట్టు పురాణాల్ని రాసినవాళ్లు శాతవాహనుల్ని "ఆంధ్ర జాతీయులు" అన్నారు. వ్యవసాయ కుటుంబాలలో అత్యధిక సంఖ్య "తెలింగ" అని పిలిచే స్ఫుటమైన శాఖగా మారారు. వీళ్లు స్థానికులు అని పేరు పొందారు. ఆంధ్రులు తమతోబాటు ఆర్య లక్షణాల్ని తీసుకువచ్చారు, వందలాది ప్రాకృత పదబంధాలతో సహా.

భాషకు సంబంధించి ఈ దశలో కనిపించే విశిష్ట లక్షణాలలో అనేక ప్రాకృత, సంస్కృత పదబంధాలు జనసామాన్య పదసంచయంలో ప్రవేశించడం, అవి తత్సమాలు, అంటే అవే మాటలు నేరుగా వుండడం; లేదా తద్భవాలు అంటే మౌలిక పదాలలో చిన్న చిన్న మార్పులతో వుండడం.

తత్సమాలకి ఉదాహరణ :

*నాగ, నాగము (పాము)*
*గృహ, గృహము (ఇల్లు)*

తద్భవాలకి ఉదాహరణలు :

*అగ్ని, అగ్గి (నిప్పు)*
*ఆర్య, అజ్జ, అయ్య (తండ్రి, గౌరవ వాచకం)*

వందలాది పదాలు వచ్చి చేరే క్రమంలో తెలుగు పదసంచయం సుసంపన్నం అయింది. ఎంతలా అంటే మూల సంస్కృత, పాలి పదాల్ని కొన్నింటిని ఆంధ్రలోకి పరివర్తన చెయ్యడానికి తగినంతగా (ఆంధ్రి మూల తెలుగు ప్రాకృత సమ్మిశ్రితం). క్రీ.శ. మొదటి శతాబ్దం నాటి శాతవాహన రాజు పేరు పులుమావి. ఇది సంస్కృత శరజన్మన్ అన్న దానికి తెలుగు పరివర్తన. శరజన్ముడు అంటే కార్తికేయుడు లేక కుమారస్వామి. ఈ దేవుడు రెల్లుగడ్డిలో, శరాలలో, జన్మించాడని పురాణాలు చెపుతున్నాయి. తెలుగులో పులు అంటే నిడుపాటి రెల్లు అని. పుల్లరి అనే మాటలో ఇది కనిపిస్తుంది (పులు - అరి) అంటే ప్రభుత్వ భూముల్లో రైతులు పశువులు మేస్తూవుంటే వాళ్లు చెల్లించవలసిన పన్ను అని అర్థం. ఆ రకంగా పులుమావి, పులు (గడ్డిలో) ఏర్పడ్డ మావి (అండం) నుంచి పుట్టిన వాడు అని. దేవసేనాని కార్తికేయునికి తెలుగు పేరు కూడా పులుమావి. ఈ రెంటికీ మరే రకమైన రూపనిష్పన్నత లేదు. "స్కంద"ను తెలుగులో రెల్లు చూలి అని ఇదే అర్థంలో వాడతారు. తర్వాత కాలంలో శాతవాహనులు జారీ చేసిన కొన్ని నాణాలు రెండు భాషల ఐతిహ్యాలనూ కలిగి వుంటాయి. బొమ్మ భాగంలో ప్రాకృతం, బొరుసు భాగంలో తెలుగు (శర్మ 1980, 107).

ప్రాకృతం : రాణో వసిత్థి పుతస సిరి పులుమావిశ
తెలుగు : అరహనకు వహిత్తి మకనాకు తిరుపులు మావికు
అరహంకు అంటే రాజుకు చెందిన. మకనాకు అంటే తనయునికి చెందిన. "కు" అనేది రెండింటిలోనూ సంబంధ సూచక తెలుగు ప్రత్యయం. తరవాతి కాలం నాటి తెలుగులో "యొక్క" అనేది ఇదే.

ఆ రకంగా క్రీస్తు శకం తొలి శతాబ్దాల నాటినుంచీ రాతలో తెలుగు వ్యవహారం నాణాలమీద రాసిన సూక్తులలో గోచరమవుతుంది. తెలుగు స్థలనామాల ప్రస్తావన ఇంకాపూర్వం నుంచీ కనిపిస్తుంది. తుళ్ళూరుకు తురులూర అనడంలాగా (ఇఐ X; లూడర్స్ 1912 : బ్రాహ్మీశాసనం నం.1209), కొవురూర (ఇదే : నం 1213), వీరపుర (ఇదే : నం. 1224); మందర (ఇదే నం.1234), వగైరా. ధన – కడ (ధాన్యం నిలవచేసే తావు); నల్లబెన్న (నల్లనది) కృష్ణానదికి. దీన్ని చేజెర్ల శాసనంలో సి-తేతర. బెన్న (ఎస్ఐఐ vi : 594) అని పరివర్తనచేశారు. విహ – వాద తెలుగులో వాణిజ్య కార్యకలాపాల స్థానం. ఇది సంస్కృతంలో విజయవాడగా మారింది. అర్జునుడి తపస్సుతో సంధించుకున్న తావు – ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. దగ్గర దగ్గర సహస్రాబ్ది దీర్ఘకాలంలో తెలుగు భాషా సంస్కృతాల మీదపడిన బౌద్ధమత ప్రభావం అంత తక్కువదేం కాదు. ఎన్నో పాలి పదాలు తెలుగులోకి ప్రవేశించాయి. చాలా సందర్భాల్లో మూలపదాలు పోయి వాటిస్థానే అవి వచ్చాయి. ఈ నూతన మతం తమ మతంకంటే మరింత నాగరకం అయిందని ప్రజలు నమ్మారు. దాంతో పాలి లేదా ప్రాకృతం నుంచి వీలైనన్ని పదాల్ని తమభాషలోకి తెచ్చుకున్నారు. బ్రిటీష్ కాలంలోనూ, ఆ తర్వాత కాలంలోనూ ఇంగ్లీషు మాటల వాడకంలాగా ఇదీ నాగరికతకు చిహ్నం అని భావించారు. అమ్మ అనే మాట సంస్కృత పదం "అంబ" నుంచి వచ్చింది, అయ్య అన్నమాట తండ్రి అన్న అర్థంలో సంస్కృత పదం ఆర్యనుంచి వచ్చింది. స్త్రీ నామాలన్నీ "అమ్మ" అనే మాటలో వుంటాయి. సీతమ్మ, వెంకమ్మ, పోచమ్మ వగైరా. పురుష నామాలు అయ్యతో వుంటాయి. రామయ్య, కృష్ణయ్య, పోచయ్య వగైరా. నిజానికి గౌరవనీయులైన స్త్రీ పురుషులిద్దర్నీ సంబోధించడానికి అమ్మ, అయ్య అనేవి సాధారణంగా వాడే మాటలు. అమ్మలార, అయ్యలార తల్లికీ తండ్రికీ మూల తెలుగు పదాలు అవ్వ, నాయన. ఇవి దాదాపు తెరమరుగైపోయాయి. లాంగల (సంస్కృతం) లాంగలి (ప్రాకృతం) అనే మాటల నుంచి తెలుగుమాట నాగలి వచ్చింది. 'ల' 'న'గా మారింది. ఏమంటే ఈ రెండు అక్షరాలూ దంత్య, అను, పూర్ణ నాసికాలుగా ధ్వనిరీత్యా సంబంధం వున్నవి. ఇదే విధంగా...

తస్కర (సంస్కృతం) టక్కర (ప్రాకృతం) – టక్కరి తెలుగు, దొంగ.
స్థాన (సంస్కృతం) – తాన (ప్రాకృతం) – తాన (తెలుగు), తావు (స్థలం).
కోష్ఠ (సంస్కృతం) – కోఠ (ప్రాకృతం) – కొట్టు (తెలుగు), గది, కొట్టు
కావ్య (సంస్కృతం) – కబ్బ (ప్రాకృతం – కబ్బము (తెలుగు) సాహిత్య కృతి.

తద్భవ, తత్సమ, దేశిమాటల మిశ్ర భాష అంధక అని బౌద్ధులు అంటారు. బుద్ధఘోషుడు "సామంత పసదిక" అనే "వినయ పిటిక" వ్యాఖ్యలో, ఇతర వ్యాఖ్యలతోబాటుగా "అంధక అట్టకథ"నూ ప్రస్తావిస్తాడు. పాలి నుంచి సంస్కృతంలోకి "పిటకా"లని పరివర్తన చేసేటప్పుడు శోధించవలసిన వాఖ్యానాలు అవి (వెంకటావధాని 1960 : 16).

క్రీ.శ. నాల్గో శతాబ్దం ఉత్తరార్ధంలో సముద్రగుప్తుడు ఆంధ్రమీద దండెత్తి వచ్చాడు. ఆంధ్రదేశ సాంస్కృతిక చరిత్రలో అదొక ముఖ్య ఘట్టం. బౌద్ధమతాన్ని నెమ్మదిగా తప్పించి పౌరాణిక బ్రాహ్మణమతం వచ్చింది. దీనికితోడు తెలుగు భాషమీద బ్రహ్మాండమైన సంస్కృత ప్రభావం పడింది. ఉత్కృష్ట ధర్మాశాస్త్ర గ్రంథాలకు – మాధ్యమిక కారిక, రత్నాళి, సుహృల్లేఖ (నాగార్జున) ప్రమాణ సముచ్చయ (దిగ్నాగుడు), తర్కజ్వాల (భావవివేక), ఇంకా అనేకమంది ఇతర కృతుల రచయితలు – తమ పవిత్ర పాళీ భాషకు బదులు ఇంకా అంతకుముందే సంస్కృతంపట్ల మొగ్గు చూపించారు. చిత్రం ఏమిటంటే, ప్రాకృతం నుంచి సంస్కృతంలోకి పరివర్తన చేశాక కొన్ని తామ్రపత్ర శాసనాల్ని తిరిగి జారీ చెయ్యడం. ఆ రోజుల్లో స్థలనామాల సంస్కృతీకరణ సర్వసామాన్యం. ఉదా: నల్లమల పర్వత శ్రేణికి "శ్రీపర్వతం" అని, మరో కొండకు మంగళగిరి అని వ్యవహరించడం. గుంటూరు జిల్లాలలోని "యనమదల" అనే తెలుగుపేరు సంస్కృతంలో మహిష (ఎనుము : గేదె), శిర (తల) అయింది. నల్లచెరువు అనే తెలుగుమాట సంస్కృతంలో కృష్ణా తటాకం అయింది. నల్లబెన్న అనే నది కృష్ణవేణి అనీ పైన చెప్పుకున్న చేజర్ల శాసనంలో సితేతర బెన్న అనీ సంస్కృతంలో దర్శనమిచ్చింది.

ప్రాకృత, సంస్కృత ప్రభావం వున్నాగానీ జన వ్యవహారంలో ఎన్నో తెలుగు పలుకుబళ్లు నిలిచాయి. ముఖ్యంగా గ్రామనామాలు, నదుల నామాలు, కొండల పేర్లు, రంగుల పేర్లు, వృక్షజంతుజాలం పేర్లు, పరికరాల పేర్లు వగైరా. మున్నంగి, రేలంగి, చొల్లంగి, అద్దంకి, తాడంకి, తొర్రూరు, పిడపర్రు, పాలకుర్తి, ఇక్కుర్తి – ఇలా అంగి, అంకి, పర్రు, కుర్రు, ఊరు అని

అంతమయే పేర్లన్నీ - మూల ఆవిర్భావం తెలుగు అని తెలియచేస్తాయి. ఇదేవిధంగా కృష్ణానదికి నల్లబెన్న అనీ, గోదావరికి తెల్లబెన్న అనీ నదుల పేర్లు వ్యవహార దూరం అయినా నది నామంగా "పెన్నా" అనేది ఇంకా వ్యవహారంలో వుంది. వెలిగొండ, నల్లగొండ, ఎర్రగొండ మొదలైన కొండలపేర్లు పూర్వం వున్నట్టే వున్నాయి. అత్యధిక భాగం వృక్ష, జంతుజాల నామాలు మూల రూపాలతోనే వున్నాయి.

దక్షిణాది "దేశి" పలుకుబళ్ళలో ఒకటిగా "ఆంధ్రి" అన్న ప్రస్తావన భరతుని నాట్యశాస్త్రంలో వుంది (క్రీ.పూ.200 - క్రీ.శ.200 మధ్య కాలంలో ఎప్పుడో ఒకప్పుడు జీవించిన కర్త). అలాగే వాత్సాయన కామసూత్రాల్లో వుంది (కృష్ణమూర్తి 1994 : 70, 99). వీటితోబాటు బుద్ధఘోషుడి "అంధరట్ట కథ" గ్రంథంలో ఆంధ్ర ప్రస్తావన వుంది. ఇవన్నీ కూడా ఆంధ్రభాష అనేది ప్రాచీన కాలంలో వుండేదనడానికి దాఖలాగా నిలుస్తాయి. ఇది తెలుగు, ప్రాకృత, ద్రవిడ సమ్మిశ్రితం. గాథాసప్తశతి 700 ప్రాకృతశ్లోకాల సంకలనం. శాతవాహనచక్రవర్తి హాలుడు దీన్ని మార్చాడు (క్రీ.శ. మొదటి శతాబ్దం (రామచంద్ర 1988 : 1 - 29). ఇందులో స్పష్టమైన తెలుగు మాటలు వున్నాయి. ఈ కథల్లో కొంతమంది తెలుగు మాట్లాడే ప్రాంతం వాళ్లయి వుండొచ్చు. తెలుగు అని గుర్తించిన పదాలుగా ఈ సంకలనంలో వున్నవి. అత్త (తండ్రి సోదరి), పొట్ట (కడుపు) అద్ద - అద్దము (అద్దం), మైల (కలుషితం కావడం), తీరే లేదా తీరదు (వ్యవధానం లేదు), అవ్వా, అవ్వ (తల్లి); కై (తెలుగులో చతుర్థీ విభక్తి), చోజ్జం (ఆశ్చర్య, శుద్ధ తెలుగుమాట), రంప లేదా రుంప (రంపం), ఇలాంటి మాటలన్నిట్నీ హేమచంద్రుని నిఘంటువు "నామమాల"లో దేశిపదాలుగా వర్గీకృతం అయాయి.

## తెలుగు లిపి పరిణామం

భారతదేశంలోని అనేక ఇతర భాషల లిపుల మాదిరిగానే తెలుగు లిపికూడా బ్రాహ్మీ లిపి నుంచి వచ్చింది. రెండవ లిపి ఖరోష్ఠి. ఇది వాయవ్య భారతంలో ప్రాచుర్యంలో వుండేది. తొట్టతొలి తెలుగు అక్షరాలు చాలా తక్కువ సంఖ్యలో వుండేవి. వీటిని భట్టిప్రోలు శాసనంలో చూడవచ్చు (ఇ ఐ II : XXV; కాలనిర్ణయం, అక్షర స్వరూపం కోసం జెఇఎస్ఇ IX : 23 - 25 చూడండి). ఈ శాసనం క్రీ.పూ.మూడవ శతాబ్దం నాటిది. క్రీ.పూ., క్రీ.శ. ఉదయించిన తర్వాత అమరావతి, నాగార్జునకొండ తదితర బౌద్ధ కేంద్రాల్లోని స్థూప నిర్మాణాలమీద వేర్వేరు పార్శ్వాల్లో కట్టడాలకు రాతిపలకలు వుండేవి. వాటిమీద గణనీయమైన సంఖ్యలో స్థలనామాలు, వ్యక్తుల నామాలు చెక్కడం జరిగేది. ప్రస్తుతం మనకు అవసరమైంది క్రీ.పూ. మూడో శతాబ్దం నాడు అశోక శాసనాల మీదవున్న బ్రాహ్మీవర్ణాలు 800 సంవత్సరాల దీర్ఘకాలంలో, అంటే క్రీ.శ. 5, 6 శతాబ్దాల దాకా వున్న కాలంలో ఎలా రూపాన్ని మార్చుకోవడం జరిగిందీ అన్న అంశం. అంటే అప్పటికి రాతిశాసనాల్లో తెలుగు, కన్నడ భాషల్ని వాడడం వచ్చింది.

పదవ శతాబ్దం దాకా తెలుగు, కన్నడ అక్షరాలు ఒకలాగే వుండేవి. అంచేత ఆ లిపిని తెలుగు - కన్నడ అనేవారు. పదకొండవ శతాబ్దం నుంచీ ఈ రెండు లిపులూ సూక్ష్మ విభేదాలతో కనిపించాయి, ఇవాల్టికీ ఆధునిక వర్ణరూపాలు రెండు లిపులలోనూ చాలా దగ్గరి పోలికలతో వున్నాగానీ, ఇక నిజానికి రెండు భాషలలోనూ అనేక మాటలు ఒక్కలాగానే వుంటాయి, ఒక్క నామవిభక్తుల ప్రత్యయాలలో మాత్రమే తేడా కనిపిస్తుంది.

తెలుగులో తలకట్టు కొన్ని వర్ణాలమీద వచ్చి చేరడం తొలి పరిణామం. ఈ లక్షణం తొలి శాతవాహన పాలకులైన శాతకర్ణి, శిముక వేయించిన నాణేలమీది సూక్తులలో కనిపించింది. వీళ్లు క్రీ.పూ. మొదటి శతాబ్దం ఉత్తరార్ధంలో పాలించారు. ఇపుడిక్కడ అనుబంధంగా ఇస్తూవున్న రేఖాపటంలో అశోకుని నాటి'క' శాతవాహన కాలం నాటికి ఎలా మారిందీ చూడవచ్చు (క్రీ.శ. ప్రథమ, ద్వితీయ శతాబ్దాలు). అశోకుని కాలంనాటి లిపిలో గ, త అనే వాటి కోసు రూపాలు గుండ్రంగా వంపు తిరగడం శాతవాహన కాలంలో వర్ణాలలో వచ్చిన మరో గమనీయ మార్పు. ప, మ, వ, చ అన్న వర్ణాల గుండ్రటి దిగువ భాగాలు సమతలం అవుతూ వస్తున్నాయి. అ, క, ర లాంటి వర్ణాలు శీర్షిక కోణాల దిగువ అంచులు ఎడమవైపు వొంగడం, అలాగే సు, ము, బు లలోని మధ్యస్థ ఉ మార్పు చెందడం గమనించదగ్గ పరిణామాలు. ఇక్ష్వాకు, తూర్పు చాళుక్యుల దశ తరవాతి విపుల దస్తూరీలో ఈ ప్రత్యేక ధోరిణి ఒక అలంకార కోణం అయింది. ఇదే భావి పరిణామానికీ ఆధారం అయింది. చాలా తెలుగు, కన్నడ అక్షరాలకు గుండ్రటి రూపాన్ని ఇచ్చింది.

# తెలుగు లిపి పరిణామం



అక్షరం
అశోక క్రీ.పూ. 3 వ శతాబ్దం
భట్టిప్రోలు క్రీ.పూ. 3 వ శతాబ్దం
శాతవాహన క్రీ.పూ. 1 వ శతాబ్దం- క్రీ.శ.2 వ శతాబ్దం
శాతవాహన క్రీ.పూ.1 వ శతాబ్దం క్రీ.శ.2 వ శతాబ్దం
తెలుగు - కన్నడ
క్రీ.శ. 4 వ శతాబ్దం
క్రీ.శ. 7 వ శతాబ్దం
అచ్చులు
a
ā
i
ī
u
ū
e
o
హల్లులు
ka
kha
ga
gha
ṅa
cha
chha

# తెలుగు లిపి పరిణామం


అక్షరం
అశోక క్రీ.పూ. 3 వ శతాబ్దం
భట్టిప్రోలు క్రీ.పూ. 3 వ శతాబ్దం
శాతవాహన క్రీ.పూ. 1 వ శతాబ్దం -క్రీ.శ. 2 వ శతాబ్దం
ఇక్ష్వాకు క్రీ.శ. 3 వ శతాబ్దం
తెలుగు - కన్నడ
క్రీ.శ. 4 వ శతాబ్దం
క్రీ.శ. 7 వ శతాబ్దం
ja
jha
ña
ṭa
ṭha
ḍa
ḍha
ṇa
ta
tha
da
dha
na
pa
pha

# తెలుగు లిపి పరిణామం


అక్షరం
అశోక క్రీ.పూ. 3 వ శతాబ్దం
భట్టిప్రోలు క్రీ.పూ. 3 వ శతాబ్దం
శాతవాహన క్రీ.పూ. 1 వ శతాబ్దం - క్రీ.శ.2 వ శతాబ్దం
ఇక్ష్వాకు క్రీ.శ.3 వ శతాబ్దం
తెలుగు - కన్నడ
క్రీ.శ. 4 వ శతాబ్దం
క్రీ.శ.7 వ శతాబ్దం
ba
bha
ma
ya
ra
la
va
śa
sha
sa
ha

# తెలుగు లిపి పరిణామం


అక్షరం
అశోక క్రీ.పూ. 3 వ శతాబ్దం
భట్టిప్రోలు క్రీ.పూ.3 వ శతాబ్దం
శాతవాహన క్రీ.పూ. 1 వ శతాబ్దం - క్రీ.శ.2 వ శతాబ్దం
ఇక్ష్వాకు క్రీ.శ.3 వ శతాబ్దం
తెలుగు - కన్నడ
క్రీ.శ. 4 వ శతాబ్దం
క్రీ.శ.7 వ శతాబ్దం
a
i
ī
u
ū
ṛ
e
ai
o
au
aṁ
aḥ
Dr.B.R.Chandra

# తెలుగు లిపి పరిణామం



నానాఘాట్ ఆధారిత నాగనిక
కొండముది పత్రాలు
అక్షర పరిమాణం
నానాఘాట్ ఆధారిత నాగనిక
1
2
3
4
5
6
7
8
9
10
20
40
100
200
400
1000
4000
10000
Dr.B.R.Chandra

అశోకుని శిథిల స్తంభశాసనం, అమరావతి (క్రీ.పూ. మూడవ శతాబ్దం)



నకలు : (1) పరిత అభి (ఖ్య)..........

(2) .........(ద) ఉఖాలిఖితె (కు) మె...........

(3) జనెరజాబని..........

(4) అనునయమ్తిన

(5) (సమ) రబిజితివిజయ

(6) మాంపి.............

(7). .......(ప) ఇతత(త)అ...........

భట్టిప్రోలు పేటిక శాసనం, కుబేరకునిది (క్రీ.పూ. మూడు, రెండు శతాబ్దాల ప్రాంతం)



నకలు : అరహాది ననామ్ గోఠీయ మజుషశ ష(మ) ఉగోచ(1) తెనకామయేన కుబీరకోరాజా అమ (క) ఇ(11)

భాష, సాహిత్యం, లిపి. విజయశాతకర్ణి నాగార్జున కొండ శాసనం (సుమారు క్రీ.శ.2 వ శతాబ్దం)



నకలు : 1. నామొ భాగవతా అగపొగలన్, 2. రాణో గోతమీపుత్రస సిరి విజయన్, 3. తకన్నిన్ సవలిగిప 4 దివవేశ, 4. ఖపూణిమ

వీరపురుషదత్త నాగార్జున కొండ శాసనం క్రీ.పూ. 3 వ శతాబ్ద ప్రాంతం



నకలు :
1. సిద్ధం నమోభగవతు దేవరాజ - శకతస సమ్మ - సమ్మ - శంభుదాస ధాతువర
2. పరిగహితస మహాచేతియె మహారాజ విరూపాఖపతి మహాసేవ పరిగపి తస
3. అగిహొత అగిదోగిధామ వాజపె - అమేధా యాజిషా హరాణ కోటి గోశత
4. సతశాహల శతసహస వదాయిన సవతేషు అపతి హాత సంకపస
5. వాసిష్ఠీపుతస ఇఖా కుశ సిరిచాతముల సోద్వరాయ భాగీ నీయహమ్మ
6. సిరి ఖ్టికాయ బాలిక రామ్జొసిరి వీరపురుష దాతస భాయ మహాదేవి చాపిసిరిణిక
7. అపనో మాతర హమ్మ సిరిగితమ్ పరిణమితిన అత్మనెచ నివాణ సంపతి సంపాదకె (ఐ)ఇమామునేల
తంభం పతి తపితం అచారి (యా) నామ అపర మహావినాస తీయాకామ్ సుపరిగ్రహిత(మ్*)ఇ
9. ఇమమ్ మహాచేతియ నవకామమ్ సమ్మగావాధావానామ్ దిఘ - మఘిమపన్నమ(యా) తుక్క - దేశ (క్స - వజ) చకానమ్
10. అర్యాణ(ం) అయిర్ హఘవ (మ్) అంతేవాసికాన దిఘామణిగయా ధారేణబాధతమ్
11. నిధపిత (మ్) ఇమా(మ్) నవకామ (మ్) మహాచేతియం (మ్) ఖంభచ తాపితా తి రామ్జొసరి - విరిపురిశ దతస
12. సంవ 6 వాప 6 దివ 10

పల్లవ సింహవర్మ వేసంత పత్రాలు (క్రీ.శ. 4 వ శతాబ్దం ప్రాంతం)




పఠలు : 1. జితం భాగవతాశ్రీ విజయ కాంచీపురత్ బ్రాహ్మణస్య విధివిహితసర్వమా
2. ర్యాదస్యక్షితి తవావ తీరబ్ధ త్రిదాసపతి తుల్య ప్రభవస్య ప్రతాపోపనత
3. సర్వరాకయం డలసతా అభ్యుచ్ఛిత శక్తి సిద్ధి సంపన్నస్య మహారాజ
4. స్య శ్రీవిజయ వివరమన్న వేతాశ అమృత విష సంప్రసాద్‌కోవస్య
5. లోకోవచయ ప్రవృత్త సర్వారంభస్య వసంత మాశైత సర్వజనవయద

హరివర్మ కట్టుచెరువు పత్రాలు (క్రీ.శ. 5, 6 శతాబ్దాలు)




పఠలు : 1. మహారాజస్య సుమారుమ్మత పితృపాదానుధ్యాతాశ్రుతి, స్మృతివిహిత
2. వదు - అర్థ - అవబోధ జనిత ప్రజ్ఞావివేక నిరవగీతానుపాతి
3. తాశేష వర్ణాశ్రమ ధర్మాః పరానుగ్రహపాత్ర ప్రయోజన
4. ప్రతిపణ విశ్వర్య - గురుభారః అనేక బారుదంత సమరసంఘట్ట - వి(జయ)....

తెలుగు – కన్నడ అక్షరాలు తర్వాత దశ పరిణామం ఎలా జరిగిందీ అని చూసేముందు గుంటూరుజిల్లా భట్టిప్రోలుకు చెందిన నగిషీ పేటిక శాసన వర్ణాల్ని పరిశీలించడం సముచితం. ఏమంటే అవి స్థానికంగానూ లేదా మూల వర్ణాలుగానూ కనిపిస్తాయి. ఉత్తరాది బ్రాహ్మీకంటే భిన్నంగా వుంటాయి. ఈ తావులోని స్థూప శిథిలాలలో బయటపడ్డవి ఈ స్మారక చితాపేటికలు. వీటిమీద శాసనాలు లిఖితమై వున్నాయి. వీటిలోని అక్షర రూపాలు, ప్రాచీన అవశేషాలు క్రీ.పూ. మధ్య మూడో శతాబ్దం నాటివని పురావస్తు తత్వవేత్తలు భావిస్తున్నారు. నిజానికి భట్టిప్రోలు శాసనంలో కనిపించే లిపి విధానం మౌలికంగా భిన్నంగా వుందని, అది అశోకుని కాలంలోనో లేదా అంతకు పూర్వమే ఉత్పన్నమై వుంటుందనీ బూలర్‌లాంటి శాసన పరిశోధకులు అభిప్రాయపడుతున్నారు. చంద్రగుప్త మౌర్యుడు పాటలీపుత్ర సింహాసనాధిష్ఠితుడు కావడానికి పూర్వమే భారతదేశంలో లేఖన కళ అభ్యాసంలో వుండేదని భావించే వాళ్లకు అవి చాలా దోహదపడతాయి (ఇఐ II : 325; ఇ.ఎ. IV : 1 - 8). అయితే బూలర్ అభిప్రాయాన్ని డి.సి.సర్కార్ (1965) ఖండిస్తారు. ఈ శాసనాలు క్రీ.పూ.100 ప్రాంతం నాటివి అంటారు. ఏదిఏమైనా ఒకటి మాత్రం నిజం. అదేమిటంటే భట్టిప్రోలు వర్ణాలు అశోక లిపికంటే భిన్న తరహావి అని స్పష్టంగా కనిపించడం. దీన్నిబట్టి ఏదో ఒకరకమైన స్థానిక లిపి వుండేదన్నమాట. దానిలోని కొన్ని రూపాల్ని అశోక లిపికి తూగేటట్టు మలచుకోవడమో, మార్పులు చెయ్యడమో జరిగివుంటుంది. భట్టిప్రోలు శాసనంలోని కొన్ని విశేషాల్ని చూద్దాం. 'ద' కుడివైపున వెల్లడిగా వుంటుంది. 'ఘ' అనే అక్షరాన్ని 'గ'తో సూచించారు. కుడివైపు భాగంలో కింద వంపుతో ఇలా సూచించారు. 'జ' బిందుస్థానంలో సమతలంగా కాకుండా కోసుగా వుంటుంది. 'మ' తలకిందులుగా వుంటుంది. 'త' శీర్షభాగంలో లంబరేఖకు కుడివైపున వాలినగీత వుంటుంది. 'ష' 'క' లాగా కనిపిస్తుంది. లంబరేఖ మధ్య సమతలం ఖండిస్తూ వుంటుంది. 'త' 'ప'లాగా వుంటుంది. లంబానికి కుడివైపున మధ్యస్థ సమతల గీత వుంటుంది. ఈ వర్ణాలలో మరో ప్రత్యేకత వుంది. 'క', 'గ', 'వ', 'య' మొదలైన హల్లులోని నడుమ "అ"ని ఆ వర్ణాల తలభాగంలో సమతలంతో సూచించడం, అనుస్వారం అనుకరించి రానప్పుడు తప్ప. దీన్ని "భట్టిప్రోలు" కింద 2వ విభాగంలో రేఖాపటంలో చూపించడం జరిగింది. ఇదేవిధంగా దీర్ఘ మాధ్యమం 'సంధి'కి 'అ' చిహ్నం చివర వంపులంబంతో రాయడం జరిగేది. ఈ లక్షణం మౌర్య లేఖకులకి తెలియనే తెలియదు. మధ్యస్థ హ్రస్వ 'అ', దీర్ఘ 'అ' అనే వాటికి సంబంధించిన ఈ రెండు గుర్తులూ తరవాత వచ్చిన అదే తెలుగు, కన్నడ రూపాలకు ఒకలాగే వున్నాయి. 'డ', 'త' అనే వర్ణాల కుడిభాగం వెల్లడిగా వుండడం ఒక విశిష్ట లక్షణం. ఇది అదే వర్ణాల తర్వాత రూపాలకి కచ్చితమైన మొగ్గును తెలియచేస్తుంది. ఇలాంటి ప్రత్యేకతలనిబట్టి ఒక స్థానిక లిపి వుండేదని తెలుస్తుంది. అది భట్టిప్రోలు వర్ణాలు ఆవిర్భావానికి రూపం ఇచ్చింది. ఇది ఉమ్మడి లిపికి స్థానిక రూపాంతరం అయివుండొచ్చు. రెండో రూపం ప్రాచుర్యంలోవున్న మౌర్యలిపి.

అంతేకాదు భట్టిప్రోలు లిపి కొనసాగిందని చెప్పడానికి తగ్గ హేతువు వుంది. అశోక బ్రాహ్మీలిపిలో మాదిరి పరిణామాత్మక మార్పులు చెందుతూనే వుంది. కడగా దాంతో మిళితమైపోయింది. ముఖ్యంగా ఆంధ్ర, కర్నాటక ప్రాంతంలో ఇలా జరిగింది. గ్రంథ, వట్టెలుట్టు అనే తమిళ లిపులు భట్టిప్రోలు లిపి నుంచి ఆవిర్భవించాయని కొంతమంది పండితులు భావిస్తారు. ఆ రకంగా, కనీసం కొన్ని దక్షిణాది లిపుల పుట్టుక, ఆవిర్భావాలకు సంబంధించి, ముఖ్యంగా తెలుగు – కన్నడ లిపులకు సంబంధించి, భట్టిప్రోలు లిపికి ఒక ప్రత్యేక స్థానం వుంది. ఈ ప్రాంతంలో లభ్యమైన అశోకానంతర శాసనాలన్ని ఆవిర్భావం రీత్యా బౌద్ధ, జైనాలకి చెందినవే. వాటి లేఖకులకు ఆయా మత సన్యాసులు నిర్దేశకత్వం వహించేవాళ్లు. ఆ సన్యాసుల మూల దస్తూరి (చేతిరాత) ప్రకారమే చెక్కవలసి వచ్చేది. అంచేత ఈ ప్రాంతంలో భట్టిప్రోలు లిపి పరిణామ దశలు అరుదుగా కనిపిస్తాయి. ఏమైనప్పటికీ, క్రీ.శ. మూడవ శతాబ్దం ఇక్ష్వాకుదశ లిపికీ ఉత్తరాది గుప్తపూర్వ దశ లిపులకూ మధ్య అంతరం వుంది. భట్టిప్రోలు లిపికీ, మౌర్యలిపికీ మధ్యగల మౌలిక అంతరాలే దానికి కారణంగా చెప్పవచ్చు.

తెలుగు – కన్నడ అక్షరాల పరిణామంలో తొలిదశ, అంటే ప్రాచీన బ్రాహ్మీ వర్ణాల నుంచి, క్రీ.పూ. మొదటి శతాబ్దంలో ఆరంభమైంది. తెలుగు కన్నడ లిపుల పరిణామంలో పైన చెప్పుకున్నట్టు, రెండు ముఖ్య పరిణామాలు మౌలిక మార్పులు జరగడం – హల్లుల శీర్షంలో గీత, లంబమైన వాటి దిగువ భాగంలో ఎడమవైపు వంపు. ఆ హల్లుల్ని అంత్య అచ్చుతో సహా ఉచ్చరించాలని ఆ గీతని ఉద్దేశించారు. దీన్ని భట్టిప్రోలు శాసనంలో గుర్తించారు. ఇవాల్టికీ తెలుగు వర్ణక్రమాన్ని నేర్చుకుందుకు శ్రీకారం చుట్టినవాళ్లు "క"కు దీర్ఘమిస్తే 'కా', "క"కు గుడి ఇస్తే 'కి' అంటూనే మొదలెడతారు. హల్లుల్ని సాధారణంగా 'అ'తో అంతమయేటట్టు ఉచ్చరిస్తారు, రాస్తారు. ఏమంటే అచ్చు లేకుండా వాటిని స్పష్టంగా ఉచ్చరించడం కుదరదు. ఈ 'అ' మాధ్యమాన్ని తెలుగులో తలకట్టు అంటారు. మొదట్లో ఆ వర్ణముఖ భాగంలో అగ్రస్థానంలో ఒక చుక్కపెట్టి సూచించేవారు. అవి 'క', 'చ', 'ప', 'య', 'ర', 'హ', 'వ' లాంటి లంబ తలస్థానంలోనే, లేదా వంపు తిరిగిన తలగల 'గ', 'శ' లాంటి వాటిమీదగాని, 'మ్', 'య్', 'ఫ్', 'శ్' లాంటి వాటి ఆంగిభాగంలో కాని ఆ చుక్కపెట్టి చూపించేవారు. అయితే 'ఘ', 'ణ', 'బ', 'ల', 'ర' లాంటి కొన్ని హల్లులు తలకట్టు లేకుండానే ఇంకా వున్నాయి, వాటిని 'అ' అంతమయేటట్టు ఉచ్చరించినా, 'క్', 'గ్', 'త్', 'న్' మొదలైన హల్లులు లేక స్పష్టమైన ధ్వని చెయ్యని వాటిని తలకట్టు లేకుండానే రాసేవారు. లంబతలాన్ని దీర్ఘం చేస్తూ కొంచెంగా కుడివైపువాల్చి అలా రాసేవారు.

రెండో పరిణామం లంబ మట్టం ఎడమవైపు వొంపు తిరగడం. బ్రాహ్మీ వర్ణాల నుంచి తెలుగు - కన్నడ వర్ణాల పరిణామంలో ఇది ముఖ్యమైంది. నిజానికి ఇదే మౌలిక అంశం. దీనివల్ల ప్రకృతం లిపి గుండ్రటి దస్తూరిగా రూపొందింది. ఈ మౌలిక పరిణామానికి గల రెండు కారణాలు ఏమిటో చెప్పటం కష్టం. వర్ణంలోని మొదటి భాగాన్ని పూర్తి చెయ్యగానే లేఖకుని హస్తం వాని రెండో భాగాన్ని మొదలుపెట్టడానికి సాగుతుంది. హస్తవేగంవల్ల లంబమట్టంలో వొంపుని కలిగిస్తుంది. ఆ రకంగా బ్రాహ్మీ వర్ణాలు ఏకీకృత రూపంలో కొన్ని మార్పులకు లోనవుతాయి. ఈ దశలో రెండో పార్శ్వం మనముందుకు వస్తుంది. ఖరోష్ఠిలిపిలాగా కాకుండా బ్రాహ్మీ వర్ణాలు, దాన్నుంచి నిష్పన్నం అయినవి ఎడమ నుంచి కుడికి సాగుతాయి. అంచేత ఎడమనుంచి కుడికి వర్ణం చివరి భాగాన్ని రాసేటప్పటికి దానికి ప్రకృతం వున్న ఆకారం వస్తుంది. తెలుగు కన్నడ భాషల్లోని చాలా అక్షరాలకు సంబంధించి ఇదే మార్పు. తాటిపత్రం నునుపైన తలంమీదనో, బట్టమీదనో పైకెత్తకుండా ఏకబిగిని రాసేటప్పుడు లేఖకుని హస్తవేగం వర్ణాల రూపాల్ని ప్రామాణికం చేసింది. దాన్నుంచే రాయసగాళ్లు రాతిమీదనో, లోహ ఉపిరితలంమీదనో చెక్కేవారు. ఈ మార్పు క్రీస్తుశకం రెండు శతాబ్దాల ప్రాంతాల్లో మొదట ఆరంభం అయింది. అంటే శాతవాహన కాలంలో. నాగార్జునకొండ లేఖకుని కుశల హస్తం అలంకారయుత నిమ్న, ఊర్ధ్వ గీతాలలో, వొంపుల వక్రతతో అక్షరాలను మలచి అందంగా తీర్చిదిద్దింది. ఈ మార్పులన్నింటి వెనకా లేఖకుని ఉద్దేశం ఏమిటంటే అక్షరాన్ని పూర్తిచేసేదాకా వీలైనంతవరకూ చేతిని ఎత్తకుండా వుండడం. రెండు మూడు అక్షరాలను కలపడం విషయంలో తప్ప చాలా మౌలిక వర్ణాలకు సంబంధించి వచ్చిన పరిణామాత్మక మార్పులకూ ఇదే ప్రాథమిక సూత్రం.

హ్రస్వ 'ఇ' అనే వర్ణానికి వచ్చిన మార్పు చిత్రంగా వుంది. అసలు మొదట్లో ఇది మూడు చుక్కలుగా వుండేది. తర్వాతి దశలో మూడు గీతలు అయింది. తర్వాత మూడు కమాను వొంపులుగా మారింది. శాతవాహన, ఇక్ష్వాకు విద్యలో మనకు ఇలా కనిపిస్తుంది. ఇక్కడ రాతగాడు మూడుసార్లు చేతిని ఎత్తవలసి వచ్చేది. దీన్నితప్పించుకుందుకు శీఘ్రలేఖకుడు, అన్ని భాగాల్ని రెండు దశలలో రాయాలని చూస్తాడు. మొదట్లో పై రెండింటినీ కలపడం ద్వారానూ, కిందిదాన్ని పక్కల్లో రెండు చుక్కలతోనూ సూచిస్తూ రాస్తాడు. మళ్లీ కొన్ని శతాబ్దాల తర్వాత ఆ రెండు చుక్కల్నీ మరో కమాను వొంపుని పైన వెల్లడిగా వుండేటట్టు కలపడం వచ్చింది. కింది భాగాన్ని వాలుగావుండే సమాంతర రేఖతో స్పష్టంగా విడదీయడం వచ్చింది. ఈ సమాంతర రేఖ కుడివైపు వున్న లంబ పార్శ్వాన్ని అడ్డగిస్తుంది.

దీర్ఘ 'ఈ'ని మొదట్లో నాలుగు చుక్కలతో చూపించేవారు తర్వాత లంబరేఖ వచ్చింది. ఇరు పార్శ్వాల్లోనూ లంబరేఖలు వుండేవి. మూలరూపాన్ని సూచించేందుకు, రెండు బిదువులని తెలిపేందుకు ప్రధాన కూజాలాంటి లంబభాగాన్ని అడ్డగిస్తూ ఒక సమాంతర రేఖ వుండేది. తలకట్టు వున్న అచ్చు ఇదొక్కటే. హ్రస్వ 'ఉ', దీర్ఘ 'ఊ' అనే అచ్చులు కూడా చిన్న లంబం రూపంలో గీత వున్నవే.

అశోక వర్ణాలలో 'త' అనే అక్షరానికి ఒక లంబం, కుడివైపు ఒక వంపు వుండేవి. ఇది లంబం మధ్య బిందువు నుంచి మొదలయేది. రాను రాను రెండో భాగం చతురస్ర వంపుగా మారింది. ఆ తరువాత దాన్ని ఒక వక్రం, కింద వొంపు తిరగడం రెండో దశలో వచ్చాయి.

"న" అనే అక్షరం మొదట్లో ఒక సమతలంమీద నిటారుగా పైకి లేచిన గీతతో వుండేది, "T" అనే ఇంగ్లీషు అక్షరాన్ని తిరగేసినట్టు  రెండో దశలో లంబగీతని ఎడమవేపు దిగువున వొంపు తిరిగేటట్టు, సమతలాన్ని కలం ఎత్తకుండానే కుడివైపు సాగదీసేటట్టు వుండేది. ఆరకంగా ఎడమవేపు కింద వృత్తం ఏర్పడేది. ఇక "మ" విషయం. రెండో పార్శ్వాన్ని దిగువకి వొంపుగా వాలేటట్టు రాసేవారు. లంబాన్ని మధ్యభాగంలో వలయం లేకుండా. అడ్డగించడం జరిగేది. రెండో దశలో 'త' అనే వర్ణానికి మూల లక్షణాలు నిలబడే వుండేవి. రెండో భాగానికి ప్రాముఖ్యం ఇచ్చేవారు. మూలరూపం నుంచి వచ్చిన "న" అనే వర్ణం "త" అనే వర్ణం నుంచి స్పష్టంగా విడిగా వుండేందుకు మళ్లింది. దిగువ ఎడమవేపున వక్రాన్ని కలిగించకుండా, ఆ అక్షరమే ఎడమవైపు దిగువన సమతలంతో మొదలై కుడివైపున సమకోణం నుంచి లంబంగా మారి, కొంచెంగా కిందికి వాలుతుంది. ఇది పైకి సాగి తలకట్టుతో కలుస్తుంది. ఆఖరికి ఇది ఈ నాటి రూపంగా మారుతుంది. రెండో దశలో ఈ 'త', 'న' రెండక్షరాల కలియకలో వీటి రూపాలు నిలిచే వున్నాయి.

క్రీ.శ. నాల్గో శతాబ్దం దాకావున్న ప్రాకృత, సంస్కృత లిపిని వ్యవహార సౌకర్యార్థం మలి బ్రాహ్మీ అన్నారు. ఇదే లిపిని తెలుగు, కన్నడలకు ఉపయోగించారు. మలిబ్రాహ్మీవర్ణమాల మొత్తాన్ని సంస్కృత పత్రాల్లో గ్రహించినా తెలుగు శాసనాల్లో అదనంగా కొన్ని అక్షరాలు వుండడం కనిపిస్తుంది. బహుశా తెలుగు కన్నడలలో వున్న సంస్కృతేతర ధ్వనుల నిమిత్తం అయివుంటుంది. ఈ అదనపు వర్ణాలు 'ఱ', 'ళ', 'ఁద్ర', 'ల'. సంస్కృతంలో హ్రస్వ 'ఇ' లేదు. మొదట్లో తెలుగులో కూడా హ్రస్వ, దీర్ఘ 'ఇ' మధ్య తేడావుండేదికాదు. తరవాత కాలంలో వాటిని విడిగా రాశారు. దీర్ఘ 'ఈ'ని రాయడానికి 'ఇ' మీద చిన్నలంబ గీతచేర్చి అలా సూచించేవారు. 'ఒ' అనే అక్షరానికి సంబంధించీ ఇదే జరిగింది. అదనంగా వున్న నాలుగు వర్ణాల్ని కొంచెం వివరంగా చూద్దాం.

వర్ణం ‘ఱ’ (శకట రేఫ, బండి ‘ఱ’) ఇంకా వ్యవహారంలో వుంది. కాని ఈ ఆధునిక తెలుగులో మెల్లగా తప్పుకుంటోంది. సాధు‘ర’నే వాడుతున్నారు. ‘ఴ’ అనే అక్షరాన్ని తెలుగులో పదకొండో శతాబ్దం దాకా వాడేవారు. మల్లియరేచన (పదోశతాబ్దంనాటి పంపడి సమకాలికుడు), నన్నయభట్టు (పదకొండో శతాబ్దం) ఉన్నట్టుండి దాన్ని వదిలేశారు. ఆ సమయంలోనే అది శాసనాల్లో కనిపించకుండాపోయింది.

“ఱ్ణ” అనేది ప్రాచుర్యంగా వుండేది. దీన్ని అసలు ఎలా ఉచ్చరించేవారో తెలియదు. దంత్య అధిలిఖిత‘ణ’గా సంయుక్తాక్షరంలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది, “రేగొఱ్ణ” (ఒక స్థలనామం). “వాఱ్ణు” (వాళ్లు) లోలాగా, తెలుగులో ఇది తొమ్మిది, పది శతాబ్దాలదాకా వుండేది. తర్వాత “న్ద”, “న్డు”లలో కలిసింది, ‘రేగొన్ద’, “వాన్డు” (వాడు) మొదలైన మాటలలోలాగా. ఆ రకంగా ఆ వర్ణం దంత “వాఱ్ణు” నుంచి మూర్ధన్యాక్షరం ‘వాన్డు’గా, ఆ తర్వాత “వామ్డు”గా అనుస్వారంతో వుండేటట్టు ‘వాండు’ అని అర్థానుస్వారంతం వుండేటట్టు, కడగా ‘వాడు’ అనీ మారింది. ఈ మార్పుల్నిబట్టి తేలేది ఏమిటంటే ఆ వర్ణాల్ని తప్పించేందుకు, మూర్ధన్యాక్షర ‘ణ్డు’, కడగా “ఁడు” వచ్చింది అని, అసలు మొదట్లో అది సంయుక్తాక్షరంలో అధి లిఖిత దంత్య ‘ణ’గా వున్నాగానీ. ఇదీ ‘ఱ’ అన్న వర్గం ఒకటే కాదని ప్రకాశం జిల్లా తారుమెళ్ల శాసనంబట్టి తెలుస్తోంది. ఇందులో ఆ నాలుగు వర్ణాలూ ‘ఱ’, ‘డ’, ‘ఴ’, ‘ణ్డ’ స్పష్టంగా విడివిడిగా వున్నాయి. కడపజిల్లా పెదముడియం నుంచి తొమ్మిది, పది శతాబ్దాల నాటి శాసనం లభ్యమైంది. ఇందులో ఈ అక్షరం ‘ఱ్ణ’ పరుష ‘ర’ లోనే కలిసి సంయుక్తాక్షరంలో కనిపిస్తుంది, “బొఱ్ణ ఱ్ఱి ఇడ్డ నరువంబున” (కాయాన్ని గోతిలో పూడ్చే) అన్న వాక్యంలోని ‘ఱ్ణ’లాగా. అరుదుగా కనిపించే ఈ అక్షరం ‘ర’ కంటే భిన్నంగా వున్నా దీన్ని శాసన పరిశోధకులు “ఱ”గానే తేల్చి చూపిస్తారు. కానైతే కచ్చితంగా ఇది భిన్న వర్ణమే. దీన్ని ఇప్పుడు ఉచ్చారణలోనూ ప్రాముఖ్యంరీత్యానూ విస్మరించారు. ‘ఴ’ ద్రవిడవర్ణం. దీనిబదులు తరవాత ‘ల’ గాని ‘డ’ గాని వచ్చాయి. రేనాటి చోళశాసనాల్లో “చోళ మహారాజ” అనే మాటని “చోడమహారాజ” అనో “చోళ మహారాజ” అనో మలిపత్రాల్లో రాశారు.

ఆ రకంగా ‘ఱ్ణ’, ‘ఴ’ అనే వర్ణాల్ని మూల తెలుగు వర్ణమాల నుంచి తప్పించడానికి ఉద్దేశ్యపూర్వకంగానే ప్రయత్నం జరిగింది. వాటిని ద్రావిడ అని పిలిచినా, మరోలా పిలిచినా అవి లాంఛనంగా తెలుగు, కన్నడాల్లో వున్నాయి. జనం వాటిని స్పష్టమైన విడిధ్వనుల్లాగానే ఉచ్చరిస్తున్నారు. ఈ రెండు వర్ణాలనీ పదకొండో శతాబ్దం నాటికే తప్పించారు. వాటి బదులు ‘ఱ’, ‘డ’, లేక ‘ఴ’ వచ్చాయి. ఇవాళ ‘ఱ’ బదులు సాధురేఫం ‘ర’ వచ్చింది. భట్టిప్రోలు శాసనంలో మొదట కనిపించిన ‘ఴ’ ఇంకా తెలుగు, కన్నడ వర్ణమాలల్లో వుంది.

తెలుగు, కన్నడ భాషల్లో కనిపించే ఇతర బ్రాహ్మీ వర్ణాలు వున్నాయి. తద్భవాలుగా, తత్సమాలుగా సంస్కృతం నుంచి ఎక్కువ మాటలు వచ్చి చేరడంతో ఇలా జరిగి వుంటుంది. క్రీ.శ.నాల్గో శతాబ్దం నుంచీ తెలుగు, కన్నడ భాష ప్రాంత శాసనాల్లో వున్న అక్షర రూపాలు అనూచానంగా తెలుగు – కన్నడ లిపి అని వ్యవహృతం అయింది. వేంగి సాలంకాయనుల శాసనాలు, కమ్మరాష్ట్ర తొలినాటి పల్లవ పత్రాలు, తూర్పున తొలి కళింగ పాలకుల శాసనాలు, తొలి కాదంబుల శాసనాలు ఈ లిపిలోనే వున్నాయి. పరిణామాత్మక మార్పులు కూడా ఏకకాలంలోనే జరిగాయి, స్వల్ప భేదాలతో పదకొండో శతాబ్దం దాకా కొనసాగాయి. దరిమిలా తెలుగు, కన్నడ లిపులు విస్పష్టమైన లక్షణాలతో విడిపోయాయి. తలకట్టు, మాధ్యమం, ‘ఇ’, ‘ఒ’, అచ్చు ‘ఉ’, హల్లులు ‘ణ’, ‘హ’ లాంటి వాటిలో ఈ మార్పులు వచ్చాయి. అయినాగానీ, ఈ రెండు ఆధునిక లిపులూ చాలా దగ్గరి పోలికలతో వుంటాయి, భాషలో భేదాలు వున్నప్పటికీ మొదట్లో కొన్ని అక్షరాలు తిన్నని గీతలతో కోసుగావున్న తెలుగు, కన్నడ లేఖకులు వాటిని గుండ్రంగా మలిచారు. ఆ విధంగా మూడో శతాబ్దంనాటి ‘అ’, ‘క’, ‘త’ మొదలైన మూల అక్షరాలు కోణాకృత నుంచి వొంపు తిరిగిన వలయాలుగా మారాయి. మొదట్లో ‘జ’ అనే అక్షరం ఇంగ్లీషు పెద్దబడి అక్షరం 'E' లాగా వుండేది. భట్టిప్రోలు లిపిలో అలాగే వుంది. అశోక లిపిలో అది కొద్దిగా మారింది. ఆరకంగానే చిన్న మార్పుతో వెయ్యేళ్లకి పైబడి వుంది. అది కూడా కొన్ని సందర్భాలలోనే జరిగింది.

మహాప్రాణ ‘ఘ’ రూపం మొదట్లో వెల్లడిగా వుండే తొట్టిలాగా, ఎడమ వేపున కిందికి వాలే లంబంతో వుండేది. చాలా కాలం అలానే వుంది. తొలి బ్రాహ్మీలిపిలో బోర్లించిన తొట్టిలాగా, కోణంగా వుండేట్టు కలయికతోనూ, కుడివైపున పైకి తగిలించిన లంబంతో “భ” అనే అక్షరం వుండేది. తర్వాత క్రీ.శ. నాల్గో శతాబ్దం నాటికి తలకట్టు నుంచి వేలాడే రెండు ఉంగరాలుగా దీన్ని రాసేవాళ్లు. ‘మ’ అనే వర్గం మొదట్లో ఒక వలయంలాగా, పై భాగంలో అర్ధవృత్తంలో వుండేది. క్రీ.శ. మూడో శతాబ్దం నాటికి దీన్ని వొంపులతో, ఉంగరాలుగా, ఎడమవైపున తలకట్టుతో రాయడం వచ్చింది. ‘వ’ అనే అక్షరం మూలరూపం వృత్తంలాగా వుండేది. పైభాగం లంబ గీత వుండేది. అక్కడనుంచి అది మారింది. తరవాత దానికి వచ్చిన మార్పులు చాలా సరళం. ‘ల’ వర్ణం మార్పు చిత్రంగా జరిగింది. మొదట్లో అది పైకి తిరిగిన వొంపుతో వుండేది. దాన్ని ఎడమవైపు చిన్న సమతలానికి జతచేసేవారు. క్రీ.శ. నాల్గో శతాబ్దం నాటికి దాని లంబం శీర్షభాగంలో ఎడమవేపు తిరిగింది. దిగువన వెల్లడిగావుంటూ

వృత్తరూపంతో మరింత పరచుకుంది. కోసుభాగం ఆరంభం వొంపు తిరిగింది. ఆరకంగా మూలం రూపం వున్న కనీస స్థాయికి తగ్గింది లేదా మొదటికే మోసం వచ్చేటట్టు తొలగిపోయింది. తర్వాత పరచుకున్న వొంపు మాత్రమే చివరికి మిగిలింది. అయితే రెండు అక్షరాల కలయికలో దీన్ని ఉప లిపిగా వాడడం వుంది, అది కూడా ప్రస్తుతం వొంపురూపంలో. మూర్ధన్య 'ళ' మొదట్లో భట్టిప్రోలు శాసనంలో వుంది. ఇది వొంపురూపంలోనే మూడు నుంచి ఎనిమిదవ శతాబ్దం దాకా అసలు రూపాన్ని నిలబెట్టుకునే వుంది. ఆ దరిమిలా, అదే రూపంతో వుండే 'డ'కి తేడాగా వుండేటట్టు వలయాన్ని వదిలేశారు.

ఈ దశలో వచ్చిన ముఖ్యమైన మార్పు ఎక్కువ వర్ణాల్ని గొలుసు రూపంలో రాయడం. అంటే అక్షరాలకు వుండే లంబ, సమతల భాగాలు వలయాలుగా మారడం, వాటిని పొందికైన వలయంలాంటి చేర్పులతో కలిపి రాయడం. తొలి బ్రాహ్మీ "ఉ" అర్ధవలయంగా మారింది. కుడివైపున వెల్లడిగావుంటూ, మధ్యలో సమతలగీతతో 'త' నుంచి విడిగా సూచించేటట్టు రాయడం వచ్చింది. అదేవిధంగా 'ఒ' అన్న మూల అక్షరాన్ని ఇంగ్లీషు Z లాగా రాసేవారు, నిలువుగావున్న గీతలో. తరవాత దిగువ సమతలం ఆకారంలో వొంపు తిరిగింది. తొలి 'చ' తలకట్టునుంచి లంబంగా వేలాడే రెండు ఉంగరాలుగా మారింది. ఈ సందర్భంలో కూడా కోణాకృతి వంపు స్థానంలో రెండు ఉంగరాలు వచ్చాయి. వీటిని పైకి తిరిగిన, చిన్న వలయంలాంటి గీతలు సంధించారు. పై భాగాల్ని తలకట్టుతో వేర్పాటు చేశారు.

**మధ్యాచ్చులు :** హ్రస్వ 'అ', దీర్ఘ 'ఆ'. తొట్టతొలి 'అ' మధ్యాచ్చురూపం శాతవాహనుల కాలం నాటికే కనిపించింది. క్రీ.పూ. మొదటి శతాబ్దంలో నాణాలమీద ముద్రించిన సూక్తుల్లోనూ శాసనాల్లోనూ కనిపించింది. అక్షరం మీద తలకట్టుగానో చుక్కగానో వుండేది. తెలుగు మాట్లాడే ప్రాంతాల్లో ఈ లక్షణం ఎన్నడో క్రీ.శ. మూడో శతాబ్దం నాటికే ఆవిర్భవించింది. ఇది భట్టిప్రోలు పేటిక లిపిలో కనిపిస్తుంది. తెలుగు పరిభాషలో ఈ మధ్యాచ్చు రూపాన్ని తలకట్టు అంటారు. భట్టిప్రోలు అక్షరాలలో హ్రస్వ, దీర్ఘ 'అ', 'ఇ' అనే వర్ణాలు ఆ హల్లు జీర్ణానికి జతచేసిన సమతల గీత ద్వారా సూచితం అయాయి. క్రమంగా చిన్న దిగువ వొంపులో సూచితమయాయి. అయితే బ్రాహ్మీలిపిలో అవి ఆ హచ్చుకీ తలభాగంలో జతచేసిన చుక్క, గీతలతో కనిపిస్తాయి. తెలుగు, కన్నడ లిపుల్లో అవి భట్టిప్రోలు లిపిలో వున్నట్టు కనిపిస్తాయి.

హ్రస్వ 'ఇ', దీర్ఘ 'ఈ' మధ్య 'ఇ' అక్షరం తలపైన సమచతురస్ర వొంపుగా వున్నా క్రీ.పూ. మొదటి శతాబ్దం నాటికి దాన్ని అర్ధవృత్తం వొంపుగా చూపించనారంభించారు. తెలుగులో దీన్ని 'గుడి' అంటారు. దీర్ఘ 'ఈ' రెండో రూపం ఈ గుడి దీర్ఘంగానే వుండేది. దీన్నే గుడిదీర్ఘం అంటారు. అయితే అశోక లిపి వర్ణాలలో దీన్ని ఆ హల్లు కుడి శీర్షంలో చిన్న సమతలం మీద రెండు చిన్న లంబగీతలు వుంచి సూచించేవారు.

**హ్రస్వ ఉ, దీర్ఘ ఊ :** ఈ అచ్చుల మధ్యస్థ రూపాల్ని అశోక లిపిలో ఆ హచ్చుకింద ఒకటి రెండు సమగీతలతో సూచించేవారు. ఆ దరిమిలా ఈ చిహ్నాల్నే మెలితిరిగిన వొంపులుగా చూపించారు. వాటిని మళ్లీ 'ఉ' లాంటి వొంపులాగా, దాని విలోమ రూపంగా గొలుసుకట్టులో రాశారు.

**హ్రస్వ ఋ, దీర్ఘ ౠ :** ఈ అచ్చుల మధ్యస్థ రూపాల్ని 6 అనే అంకె తలకిందులు రూపంగా రాసేవారు. హల్లుకింద ఒకటి రెండు సమతల గీతల్ని చేర్చేవారు. మొదటిది ఇవాల్టికీ వుంది, ఆ వర్ణం నుంచి విడిగావుంది.

**ఎ, ఐ :** మొదటి దాని మధ్యస్థం హల్లుకు ఎడమవైపున తలమీద సమతల గీతతో దీన్ని సూచించేవారు. రెండవదాన్ని అలాంటి రెండు గుర్తులతో సూచించేవారు. ఈ రూపాలు ఇప్పటికీ ఉత్తరాది బ్రాహ్మీలిపిలో వున్నాయి. తెలుగు కన్నడాల్లో అలాంటి గుర్తు ఒకటి తలమీద, రెండవది కింద వున్నాయి. 'ఎ' గుర్తు తల కుడిభాగంలో 'ఐ' గుర్తు దిగువ భాగంలో ఆ హల్లుకు వుంటాయి. వీటికి ఏత్వ అని, క్రిందైత్వ అనీ క్రమంగా అంటారు.

**ఒ, ఔ :** 'ఒ' మధ్యస్థ రూపాన్ని రెండు భాగాలుగా రాసి కూరుస్తారు. అంటే దీర్ఘ 'ఆ' మధ్యస్థం కుడివైపున, 'ఎ' మధ్యస్థం ఎడమవైపున వుండి, రెండు హల్లు తలకట్టుపైన వుంటాయి. ఆ తర్వాత రెండు గుర్తుల్నీ ఏకబారున రాశారు. అలా వాటి ప్రస్తుతరూపం వచ్చింది. కొంతమంది రెండు చిహ్నాల్ని విడివిడిగా రాస్తారు. ఒకదాన్ని 'ఆ' గుర్తుతో, రెండోదాన్ని 'ఎ' గుర్తుతో. 'ఔ' మధ్యస్థ గుర్తు కూడా 'అ', 'ఎ' గుర్తుల మిళితమే, కాని వేర్వేరుగా వుంచడం జరిగింది. మధ్యస్థ 'ఒ' విషయంలో దీర్ఘ 'అ' చిహ్నం 'ఎ' గుర్తు కింద వచ్చింది. 'ఔ' విషయంలో దీర్ఘ 'అ' గుర్తు 'ఎ' పైన వచ్చింది. ఒకదానిపైన ఒకటిగా వాటిని రాశారు. రెండు సందర్భాలలోనూ హ్రస్వ 'అ' మధ్యస్థం అన్ని హల్లులకూ విధాయంగా వుండవలసిన అనుబంధంగా, దీర్ఘ 'అ' మధ్యస్థం వుంటుంది.

అనుస్వారం తొమ్మిది పది శతాబ్దాల నాటిదాకా అక్షరంపైన ఒకచుక్కపెట్టి సూచించేవారు. విసర్గను కూడా తొలి దశలో ఇదే విధంగా సూచించేవారు. అక్షరంపైన కుడివైపున ఒకదానిపైన ఒకటిగా రెండు చుక్కల్నిపెట్టి సూచించేవారు. ఆ తర్వాత రెండు వృత్తాలతో సూచించేవారు, ఈనాటి తెలుగు లిపిలోవున్నట్టు, ఉపధ్మనీయ గుర్తు, అంటే, 'ప', 'ఫ' లననుసరించి వచ్చే విసర్గను మూర్ధస్వరంతో సూచించేవారు.

సంఖ్యాసంజ్ఞలు చాలా తొలినాళ్ల నుంచే వున్నట్టు పుష్కలమైనా సాహిత్యాధారాలున్నా, శాసనాల్లో వాటిని ఉపయోగించడం చాలా తర్వాత కాలంలో వచ్చింది. క్రీ.పూ. మూడో శతాబ్దం నాటి అశోక శాసనాల్లో 4, 6, 50, 200 సంఖ్యా సంజ్ఞలు వున్నాయి. వాటిని అలా వుంచితే, క్రీ.పూ/ క్రీ.శ. మొదటి శతాబ్దంలో మొదటి శాతకర్ణి పట్టమహిషి నాగనిక వేయించిన నానెఘాట్ శాసనంలో ఈ దిగువ సంజ్ఞలు వున్నాయి. వీటిని పండిట్ భగవాన్‌లాల్ ఇంద్రాజి విడమర్చి చెప్పారు. అలాగే మరికొన్ని సంజ్ఞల్ని వివరించి చెప్పారు. అవి కార్షపణాలు లేదా గోవులు రూపంలోవున్న యజ్ఞదానాలను చేసే సందర్భంలో వున్నాయి.

తమ వృత్తుల్లో క్షాత్రపులు కూడా కొన్ని గుర్తుల్ని వాడారు. అలాగే ఆంధ్రదేశంలో మూడు, నాలుగు శతాబ్దాలలో ఇక్ష్వాకులు, సాలంకాయనులు, ఇతర చిన్నాచితకా వంశాలవాళ్లూ వాడారు. ప్రాచీన భారతీయులకు దశాంశ పద్ధతి తెలుసునని చెప్పడానికి ఆధారాలు వున్నాయి. ఏకాదశ, ద్వాదశ, ఏకవింశతి, ద్వత్రింశత, చతుష్షష్టి, షన్నావతి మొదలైన వ్యవహారాలు దీన్ని తెలియచేస్తున్నాయి. అలాంటి అన్ని సందర్భాలలోనూ స్థానగణనం కుడినుంచి ఎడమవేపు సాగేది. ఆ రకంగా చతుష్షష్టి అంటే 64. నాలుగు గణనాంశ స్థానంలో వుండేది, ఆరు అరవై అని సూచిస్తూ పదోస్థానంలో వుండేది. తొలి శతాబ్దాల నాటి శాసనాల్లో పదికిమించిన సంఖ్యల్ని కొంత వ్యవధి ఇచ్చి చూపించేవారు. అప్పుడు పది తర్వాత సంఖ్య వచ్చేది - 10 1 అని పదకొండు సంఖ్యకు, 10 2 అని పన్నెండుకు, 30 7 ముప్పై ఏడుకు అలా వుండేది. దశాంక పద్ధతినీ అంకానాలు వామనోగతిః అనీకాకుండా.

బృహత్ఫలాయన రాజు జయవర్మ కొండముది పత్రాలే తొలినాటి శాసనాల్లో సంఖ్యలతో వున్నాయి. (క్రీ.శ.నాల్గో శతాబ్దం తొలిభాగం) దానశాసనాల్లో భాగాల్లో పత్రాలకు సంఖ్య ఇవ్వడం ఇక్కడ జరిగింది. వీటిలో 1 నుంచి 8 దాకా, 10, 20 సంఖ్యలు వున్నాయి (ఇఐ VI : 315, బొమ్మ 6).

మొదటి మూడు సంఖ్యల్ని - , = అనీ ≡ అనీ సూచించారు. తర్వాత వాటికి ఒకటి, రెండు, మూడు సమాంతర గీతలతో సూచించారు. సమాంతర గీతలు రెండు, మూడు వరసల్లో కలిపితే 2, 3 అనే తెలుగు సంఖ్యలు వస్తాయి. మూడు సంఖ్య కోసం కొన్ని సందర్భాల్లో మూడు వంపులు తిరిగిన చిహ్నాలు సమాంతర గీతల కలయికతో రాశారు. సమాంతరంగా 1 సంఖ్యను మూడుసార్లు రాసి ఇలా చేశారు. కాని దాని లంబరాతే తెలుగులో స్థిరపడింది. '4' సంఖ్యను మొదట్లో ఇంగ్లీషు చిన్నబడి అక్షరం j తో గాని y తో గాని సూచించేవారు. మధ్యయుగాలలో ముందునాటి ఎడమవేపు సమతల వంపుని వదిలేశారు. 5 అనే గుర్తు సాలంకాయన కాలంలో, తొలి పల్లవ కాలంలో రూపు తీసుకుంది. తర్వాతి కాలంలో దానిరూపం ప్రస్తుతం వున్నట్టు మారింది. నాలుగు, అయిదు శతాబ్దాలలో సాలంకాయన, పల్లవుల కాలంలో ఇంగ్లీషు పెద్దబడి అక్షరం G మాదిరిగా 6 అనే సంఖ్యను సూచించారు. కింది లంబం కుడివైపు తిరిగి క్రమేణా అది ఇప్పుడువున్న రూపానికి వచ్చింది. 7 చిహ్నం శాతవాహన, క్షాత్రప పత్రాల దాకా వెడుతుంది, దాదాపు 7 అని. అరి అలాగే నాల్గో శతాబ్దం కొండముది పత్రాల్లో కొనసాగింది. గొలుసుకట్టు రాత రూపంలో లంబం కుడివైపు తిరిగి చివరికి ఈనాటి ఆకారం పొందింది. 8 సంఖ్య తొలి ఫలకాల రూపం అదే కాలం నాటికే చెందిన 7 తలకిందులు రూపంగా వుండేది. చివరికి అది అర్ధవృత్తంగా పైన వెల్లడిగా, దాని తలభాగంలో సమతలం అనుసంధించుకుని వుండేది. తొలి పత్రాల్లో 9 గుర్తు అరుదు. 10వ శతాబ్దం నాటి పత్రాల్లో తెలుగు సంఖ్య 6 తిరగేస్తే వుండే రూపంలో కనిపించింది. 'O' తొలి పత్రాల్లో బిందువుతో సూచితం అయింది.

**References**


Gupta, P.L. (1958), *Punchmarked Coins in the Hyderabad Museum* (Hyderabad).

Kane, P.V. (1968), *History of Dharmasastras*, Vol. I and II (Pune: Bhandarkar Oriental Research Institute).

Krishna Murthy, Salva (1994), *History of Telugu Literature*, Vol. I (Chennai: Institute of Asian Studies).

Ramachandra, Tirumala (1988), *Gatha Sapta Satilo Telugu Padalu* (Telugu) (Hyderabad).

Sarma, I.K. (1980), *Coinage of the Satavahana Empire* (Delhi).

Sircar, D.C. (1965), *Select Inscriptions bearing on Indian History and Civilization* (Delhi).

Venkatavadhani, Divakarla (1960), *Andhra Vangmaya Arambhadasa* (Telugu), Vol. I (Hyderabad).

Satchidananda Murty, K. (1980), *Bauddha-Tattva-Chintana-Andhrula Seva* (Telugu) (Hyderabad).

——— (1983), *Nagarjuna* (New Delhi).


* * *

అధ్యాయం - 11

# నాణేలు, చలామణి వ్యవస్థ

◆ జి.కమలాకర్, ఎమ్.వీరేందర్ ◆

భారతదేశంలో నాణేలు పుట్టినప్పుడే ఆంధ్రదేశంలోనూ నాణేలు వచ్చాయి. ఈ ప్రాంతంలో ఎరుకలోకి వచ్చిన నాణేలు విద్ధాంకనాణేలు క్రీ.పూ.600 నుంచి వున్నాయి. మౌర్యపాలనతో సంబంధం వున్నవి. అక్కడనుంచీ నాణేలు ఆంధ్రదేశంలో, ఆకారంలో మార్పులుఉన్నా విరివిగా వాడుకలోకి వచ్చాయి. ఆ మార్పులు లోహాలనిబట్టీ, చిహ్నాలని బట్టీ, పరిమాణంబట్టీ, ఆనాటి పాలకుల రాజుల, అధికారుల, వర్తకుల ఇష్టానిష్టాల్ని బట్టి వుండేవి. అనేక రాజవంశాలు రకరకాల నాణేలు ముద్రించారు. ఆ నాణేలగురించీ, నాణేల వ్యవస్థ గురించీ వివరాలు చూసేముందు ఆంధ్రదేశం అని మనం వ్యవహరించుకునే ఈ ప్రాంతం ఎల్లలు ఏమిటో చూడాలి.

ఆంధ్ర అనే పదం పురాణాల నాటిది (స్వార్జ్‌బెర్గ్ చెర్స్.నెం.ఈ 1992) ఎప్పుడో క్రీ.పూ నాల్గో శతాబ్దంలోనే "అందరాయ్" అనే ప్రజల గురించి గ్రీకులు ప్రస్తావించారు (ఇదే ఆధారం). అయితే చరిత్ర కాంతులు ఈ ప్రాంతం మీద శాతవాహన పాలన ఆరంభంలోనే ప్రసరించాయి. వాళ్లు ఆంధ్ర శాతవాహనులుగా ప్రసిద్ధులు. ఈనాటి యావత్ ఆంధ్రదేశమూ, కర్ణాటక, మహారాష్ట్ర మధ్యప్రదేశంలాంటి పొరుగు ప్రాంతాలూ కలిసి వాళ్ల ఏలుబడి కింద ఉండేవి. అయినా ఆంధ్ర దేశం హద్దులు ఇవీ అని గిరిగీసి చెప్పడం ఇవాల్టి పండితులకు కూడా మించినపనే. కాని ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ ఆనాటి ఆంధ్రదేశంలో ముఖ్య భాగంగా వుండేదని ప్రతి వాళ్లు ఒప్పుకున్నారు. ఇక ఆంధ్రదేశంలో జారీ అయి, చెలామణీలో ఉన్న నాణేలకు సంబంధించి, అప్పుడు పాలించిన వేర్వేరు రాజుల రాజధానులు ఈనాటి ఆంధ్రప్రదేశ్ భౌగోళిక పరిధులలోకే వస్తాయి.

ఈ అధ్యాయంలో ఆంధ్రదేశంలో కనిపించిన నాణేలు, నాణేల వ్యవస్థకంటే ఆంధ్రదేశంలో జారీ అయిన వాటి గురించే పరిశీలిద్దాం.

ఆంధ్ర నాణేల ముద్రణ వంశాల వారీ కాలక్రమ వర్గీకరణ ఇలా ఉంటుంది :

1. మౌర్య
2. మౌర్యానంతర/ ప్రాక్ శాతవాహన
3. శాతవాహన
4. శాతవాహన సమకాలికులు
5. రోమన్
6. ఇక్ష్వాకు
7. సాలంకాయన
8. విష్ణుకుండిన
9. శ్రీరామ కాశ్యపగోత్రికులు

ఈనాటి ఆంధ్ర ప్రదేశ్‌లో ఇప్పటికీ ఉన్న అశోక శాసనాలు (సరిహద్దు కర్ణాటక జిల్లాల్లో దొరికిన వాటితో సహా) లభ్యమైన స్థలాలు ఎర్రగుడి, రాజుల - మందగిరి, అమరావతి, మాస్కి, సన్నతి మొదలైనవి. మౌర్యులు ఒకప్పుడు ఆంధ్రదేశాన్ని పాలించారు అని చెప్పడానికి ఇవి తిరుగులేని సాక్ష్యాలు. విద్ధాంక వెండి, రాగి మౌర్యనాణేలు అనేక పొరల్లో దొరికాయి. కొన్ని సందర్భాల్లో స్తరీకృత పొరల్లోనూ లభ్యమయాయి. 1950 నుంచీ ఇటీవలి కాలం దాకా జరిపినా దాదాపు అన్ని తవ్వకాలలోనూ ఇవి లభ్యమయాయి. ఈ నాణేలు అనేక ఇతర తావులతోబాటు అమరావతి, చందవరం, వీరాపురం, వడ్డమాను, కోటిలింగాల, మాస్కి, కొండాపూర్ లాంటి చోట్ల లభ్యమయాయి. స్తరీకృత స్థలాల్లోనూ, ఉపరితలంలోనూ మాత్రమే ఇవి లభ్యమయాయని అనుకోనక్కర్లేదు. కరీమ్‌నగర్, నుస్తులాపూర్‌లలో కూడా విద్ధాంక నాణేల పోగులు లభ్యమయాయి, వూరికే రెండు స్థలాల పేర్లని మాత్రమే చెప్పుకుంటే (గుప్త 1960, శర్మ 1987 : 93-101). ఆంధ్రదేశం అంతటా అనేక రజిత, తామ్ర విద్ధాంక

నాణేలు బయటపడ్డ వైనం చూస్తే ఏదో అక్కడ ఇక్కడా ఒకటి రెండు చోట్ల సీసం విద్ధాంక నాణేలు బయటపడ్డ రెండు ఘటికలు కల్పితం అనో, దొంగ సృష్టి అనో చెప్పాల్సి వస్తుంది.

శాతవాహనులు తమ పాలనకు మాత్రమే ప్రసిద్ధులు కాదు, భిన్నరకాల నాణేలకు ముద్రణకు పేరు గడించారు. సీసం, వెండి, పొటిన్ (సీసం, రాగి మిశ్రితం) నాణేలు ముద్రించి శాతవాహనులు మౌర్యుల జాడలోనే వెళ్లారు. ఉత్తర ఆంధ్రదేశంలో దొరికిన నాణేల బట్టి చూస్తే పాలక శుంగ వంశం ఉందని తెలుస్తుంది.

ఇటీవల కోటిలింగాలలో పురాతత్వ తవ్వకాలు జరిగాయి (1979-84). స్తరీకృత్ర పొరల్లో రకరకాల ముద్రిత నాణేలు దొరికాయి. వీటిని బట్టి శాతవాహన కాలక్రమం గురించేకాక, ఉత్తర ఆంధ్రదేశంలో గోభద, సమగోప, కంవాయ మొదలైన చిన్న వంశాలు వాళ్లకు సమకాలీనంగా ఏలినట్టు కొత్త తీర్మానాలు వచ్చాయి (శాస్త్రి1994). అయితే, కొత్తగా దొరికిన ఈ ఆధారాలనుబట్టి ఈ వంశాల కాలక్రమం మీద కొత్త వెలుగు ప్రసరించినా, శాతవాహనులకు సంబంధించి ఇప్పటిదాకా నిలదొక్కుకున్న వంశక్రమ వివరాలు గందరగోళంలో పడిపోయాయి. ఈ వంశస్థాపకుడు శిముకుడని తీర్మానించే పౌరాణిక ఆధారాలతో సహా! అయినా శాతవాహనుల వంశక్రమం సంగతి ఏమయితేనేంగాక, ఆంధ్రదేశంలో శాతవాహనుల ఏలుబడి క్రీ.శ. మూడవ శతాబ్ది తొలి పాదం దాకా సాగింది. వాళ్లకు సమకాలికులైన ఇతర పాలకులు సామంతులు సేనానాయకులూ కూడా నాణేలు జారీ చేశారు. వీటిల్లో ఉత్తరప్రాంతం మహాతలవరులు, మహాసేనాపతులు, దక్షిణ ప్రాంతం మహారథులు, సదలు మొదలైన వాళ్లు జారీచేసినవీ ఉన్నాయి.

శాతవాహన పాలన అంత్యదశలో, అంటే క్రీ.శ. 225 ప్రాంతంలో ఇక్ష్వాకు సిరిచాంతమూలుడు (అతను కింది స్థాయి ఉద్యోగంలోనో, స్థానిక అధిపతిగానో వుండిఉంటాడు) కృష్ణాతీర మాచెర్ల ప్రాంతంలో స్వాతంత్ర్యం ప్రకటించుకున్నాడు. ఇక్ష్వాకు వంశ తదనంతర పాలకులు విజయపురి (ఈనాటి నాగర్జునకొండ) రాజధానిగా చేసుకుని పరిపాలించారు. వాళ్ల కాలం షుమారు 80 ఏళ్లు సాగింది. ఆ కాలంలో చాంతములుడు, సిరి వీరపురుషదత్తుడు, ఎహవలచాంతమూలుడు, రుద్రపురుష దత్తుడు నాణేలు ముద్రించారు (ఎస్ఐఎస్‌సి IV : 63 : 79). ఈ నలుగురు పాలకులూ ఏకరీతిగా వుండే, చిన్న పరిమాణం సీసం నాణేలు జారీచేశారు. బొమ్మభాగంలో ఏనుగు ప్రతిమ, బొరుసుభాగంలో ఉజ్జయినీ గుర్తువుండేవి. వీటిల్లో కొన్ని నాణేల మీద ఓ సూక్తి ముద్రితమైఉంది.

ఇక్ష్వాకుల పతనం తరవాత వాళ్ల సామంతులు, లేదా స్థానిక అధిపతులు తరతరాల ఆచారం జాడలో స్వాతంత్ర్యం ప్రకటించుకున్నారు. వీళ్లల్లో ప్రముఖులు పల్లవులు వాళ్ల దక్షిణ ప్రాంతాన్ని తమ వశం చేసుకున్నారు. తరవాత చెప్పుకోవలసినవాళ్లు సాలంకాయనులు. వీళ్లు ఉత్తర ప్రాంతం తమ అధీనంలోకి తెచ్చుకున్నారు. విష్ణుకుండినులు నాగార్జునకొండతో సహా మధ్యప్రాంతాన్ని తమదిగా చేసుకున్నారు. చిత్రం ఏమిటంటే ఈ మూడు వంశాలవాళ్లు తమ పేర్లకు వర్మ అనే ఆదేశాన్ని తగిలించుకున్నారు. వాళ్లు బ్రాహ్మణులు.

ఇక్ష్వాకుల ఏలుబడిలోని దక్షిణ ప్రాంతాల్లో (ఈనాటి గుంటూరు, ఒంగోలు, నెల్లూరు జిల్లాలు) స్వాతంత్ర్యం ప్రకటించుకున్నాక తొలి పల్లవ పాలకులు తర్వాత కాంచీపురానికి మారారు. అక్కడ ఒక సువిశాలమైన రాజ్యాన్ని స్థాపించారు. ఆ రాజ్యంలో దాదాపు ఇవాల్టి తమిళనాడు మొత్తం ఉంది. వివరాలు అంతగా అందడం లేదుగాని కొన్ని నాణేలు మాత్రం లభ్యమవుతున్నాయి. వాటి మీద నంది బొమ్మవుంది. ఒకసారి ఎప్పుడో వాళ్లు సాలంకాయనుల మీద దాడిచేశారన్నది యదార్థం.

సాలంకాయనులు క్రీ.శ. నాలుగు అయిదు శతాబ్దాల మధ్య పాలించారు. ఈనాటి వేంగి ప్రాంతంలో వాళ్లు తమ రాజ్యం స్థాపించారు. వాళ్లు సీసం నాణేలు (శర్మ 1989:313-17). రాగినాణాలు (వాళ్ల పూర్వులు అయిన ఇక్ష్వాకులు సీసం నాణేలు మాత్రమే వేయించారు) జారీ చేశారు. సాలంకాయన నాణేల మీద నంది బొమ్మ భాగంలో ఉంటుంది. (పల్లవ నాణేల మాదిరి) బ్రాహ్మీలిపిలో ఓ సూక్తి ఉంటుంది. బొరుసుభాగంలో సింహవ (సింహవర్మ) అని ఉంటుంది (ఛట్టోపాధ్యాయ 1977).

పూర్వపు శాతవాహన రాజ్యంలో ఓ చిన్న భాగాన్ని తమదిగా చేసుకున్న మూడో వంశం విష్ణుకుండినులు. వీళ్లు శ్రీపర్వత ప్రాంతాన్ని పాలించారు (క్రీ.శ. నాలుగు నుంచి ఆరవ శతాబ్దందాకా). వీళ్లు ఇనుము - రాగి పూత నాణాల్ని జారీచేశారు. బొమ్మ భాగంలో సింహం బొమ్మ ఉండేది. బొరుసు భాగంలో ఒక కూజానో, శంఖమో ఉండేవి. వీటికి రెండు పార్శ్వాల్లోనూ ఒక త్రిశూలం ఉంటుంది. వీటి చుట్టు కాంతిమేఖల ఉంటుంది (ఎన్‌డి16:95-111, ఎస్ఐఎస్‌సి VI : 49-52).

విష్ణుకుండినుల పాలన చివరి దశలోను, తొలి చాళుక్యరాజు రెండవ పులకేశి ఉత్తర కోస్తా ఆంధ్రప్రాంతాన్ని జయించడానికి ముందు శ్రీరామకాశ్యపగోత్ర అనే వంశం ఉన్నట్టు తెలుస్తుంది. వాళ్లు స్వతంత్రంగా విష్ణుపురప్రాంతాన్ని పాలించారు (శంకర నారాయణ 1977). ఈ కుటుంబంలోని పృథ్వీ మహారాజు విష్ణు కుండినులు జారీచేయించిన లాంటి నాణేలనే జారీచేయించాడు. బొమ్మ భాగంలో "శ్రీరామ" అని ముద్రించి ఉంది.

రెండవ పులకేశి విజయ యాత్ర తరవాత ఆంధ్రదేశం తూర్పు చాళుక్యుల ఏలుబడికిందికి, శ్రీరామ కాశ్యప గోత్రీకుల ఏలుబడి కిందికి వెళ్లింది.

## ఆంధ్రదేశంలోని నాణేల ముద్రణా రీతులు

**విద్ధాంక నాణేలు** : ఇంతకు ముందు ప్రస్తావించుకున్నట్టు అధిక సంఖ్యలో విద్ధాంక నాణేలు ఆంధ్రదేశంలో లభ్యమయాయి. కొన్ని నేల ఉపరితలంలో దొరికాయి. కొన్ని పురావస్తు తవ్వకాలలో లోతు స్తరాల్లో దొరికాయి. కొన్ని నిధులూ దొరికాయి.

ఈ నాణేలు వెండిలో, రాగితో తయారైనవి. అయినా సువర్ణనాణేలు లేదా విద్ధాంక బంగారు నాణేలు కూడా ఉండేవని కొంతమంది పండితుల అభిప్రాయం. అయితే ఇవి ఒక్కటీ దొరకలేదు. వెండి నాణేల కంటే రాగినాణేలు తక్కువ ఉన్నాయి. విద్ధాంక నాణేలు అనేక రకాల పరిమాణాల్లో ఉన్నాయి. చదరం, దీర్ఘచతురస్రం, వర్తులం, కోలకడ్డీలు వగైరా కావలసిన బరువు తూకంతో (తూకాలు మారుతూ ఉంటాయి కాబట్టి) లోహపు రేకుల నుంచి వాటిని కోసేవారు. వాటి మీద సంజ్ఞలని విద్ధాంకం చేసేవారు. ఈ కిందివాటిలో అయిదు చిహ్నాలు మామూలుగా బొమ్మ భాగంలో ఉంటాయి. పదహారు రేకల వృత్తం, శౌదరచక్ర (అరుభుజాల వృత్తం), నంది, కుందేలు, పర్వతం, మానవరూపాలు, మత్స్యం, నీటిలో చేప, వృషభం, కమ్మిలు ఆవృతం అయిన పత్రసహిత పత్రరహిత వృక్షం, అశ్వం, శునకం, త్రిశీర్షావతారం, వ్యాయామంలో వాడే కమ్ములు. నెలవంక, శంఖం వగైరా. బొరుసు భాగంలో ఈ గుర్తులలోనివి ఒకటి రెండు ఉండేవి. రాజదూత దండం, ట్రిస్కేలియన్ (ఒక మధ్యస్థతావునుంచి పుట్టుకొచ్చే మూడు పాదాలు, బాహువులు లేదా శాఖలు గల చిహ్నం) సాముగరిడీ, మత్స్యం, కొండ. కొన్ని సందర్భాల్లో బొరుసు భాగం ఖాళీగా ఉండేది.

తొలినాళ్లల్లో కోలకడ్డీలు జారీ అవుతూ ఉండేవి. వృత్తాకార, చతురస్ర దీర్ఘచతురస్ర నమూనాలు తర్వాతి కాలంలో వచ్చినవి (బొమ్మను చూడండి).



**1. కోటిలింగాల విద్ధాంక నాణేలు**

## మౌర్యానంతర, శాతవాహన పూర్వం

మౌర్యసామ్రాజ్య పతనోన్ముఖదశలో సామంతులు, పాలెగాళ్లు స్వాతంత్ర్యం ప్రకటించుకోవడం మొదలు పెట్టారు. దానికి గుర్తుగా తమ స్వంత నాణేల్ని జారీ చెయ్యడం మొదలైంది (ఇవ్వాళ్టి కరీంనగర్ - ఆదిలాబాద్ సరిహద్దు జిల్లా ప్రాంతాల్లో లభ్యం).

అయితే ఆంధ్రప్రదేశ్ పురావస్తు శాఖ కోటిలింగాలలో జరిపిన తవ్వకాలలో (కరీంనగర్ జిల్లా గోదావరి కుడిగట్టు మీద ఉన్నతావు) అనేక రకాల నాణేలు దొరికాయి. ఇవి స్థిరీకృత పొరల్లో ఉన్నాయి. వీటివల్ల అంతకు ముందు తెలిసిన దానికంటే ఎంతో పుష్కలమైన సమాచారం ప్రాక్ తొలి శాతవాహన పాలకుల గురించి తెలియవచ్చింది.

నిజంగా ఇక్కడ లభ్యమైంది ఒక నిధి అనే చెప్పాలి. ఇందులో విద్ధాంక నాణాలు, ఏమీ చెక్కని నాణేలు, గోభద, శ్రీకంవయ, సమగోప, సిరినారన సిరిశాతవాహన, సిరిశాతకర్ణి - 1, శిముఖ శాతవాహన, సిరిశాతకర్ణి - 2, సిరిపులుమావి, సిరివాయ జారీచేసిన శాసనాలు; మహాతలవర చిత్రిత నాణేలు కూడా ఉపరితలంలో కనిపించాయి (శాస్త్రి1994). కోటిలింగాల నిధి భారత చరిత్రకు ఎంత సాంప్రదాయకంగా ఉన్న ప్రాచీన చారిత్రక ఆధారాల్ని, పురాణాల్ని, తలకిందులు చేసింది. శాతవాహనులలో శిముక లేదా సిరిసిముక శాతవాహన ప్రథముడనీ, ఇరవైరెండేళ్లు పాలించాడనీ అవి చెబుతున్నాయి. ఇప్పుడు తవ్వకాలు జరిగిన ఫలితాలు, ఆ తావు అతిప్రాచీన శాతవాహన పాలిత స్థలాల్లో ఒకటని పరిగణించి చూస్తే నిస్సందేహంగా ఇద్దరు పాలకులు సిరి శాతవాహన, మొదటి శ్రీశాతకర్ణి - శిముకశాతవాహనుని పూర్వం ఉన్నారని చెబుతున్నాయి. ఇప్పటిదాకా ఇతడే మొదటివాడని భావించారు (ఇదే ఆధారం).

ఈ ప్రాంతాన్ని మొదట్లో గోభద, తర్వాత సిరికామయ, సమగోప సిలినారన పాలించినట్టు తర్వాత సిరిశాతవాహన మొదలైన వాళ్లు వచ్చినట్టు తెలుస్తోంది. కోటిలింగాల తవ్వకాలలో బయటపడ్డ నాణేల గురించి శాస్త్రి (1994) అధ్యయనం చేశారు. మౌర్యసామ్రాజ్యంలో గోభద, సమగోప సామంతులు గానీ, సైన్యాధిపతులుగానీ అయివుంటారని ఆయన అభిప్రాయం. తర్వాత వచ్చిన పాలకులు తమ పేర్లకు సిరి అనీ రాణా అని ముందుపెట్టుకునేవారు. వాళ్లు అదే తరహా పాలెగాడితోనో లేదా అనుషంగిక స్వాతంత్ర్యాన్ని అనుభవించేవారు. శాతవాహనులకి పూర్వం ఉన్న రాజులు జారీచేసిన నాణేల వివరాల్ని పరిశీలిద్దాం (ఇదే ఆధారం, శాస్త్రి. 1999 : 3 -79,341-49).

గోభద ఎక్కువగా రాగినాణేన్ని విడుదల చేశారు. వీటిమీద విల్లంబులు కమ్మీలు, పరివేష్టించిన వృక్షం, మూడుకొండలు, వృషభం లాంటి చిహ్నాలు బొమ్మ భాగంలో ఉండేవి. బొరుసుభాగం ఖాళీగా ఉండేది (బొమ్మ2). సిరికామవయ కూడా అచ్చు దిమ్మపోత నైపుణ్యంతో రాగి చదరపునాణేల్ని జారీ చేశారు. బొమ్మ భాగంలో విల్లంబులు, నిడుపాటి అంచుల స్వస్తిక్ ఉండేవి. బొరుసు భాగంలో సంక్లిష్ట నందిపాదం వుండేది. ఇందులో నాలుగు ద్వంద్వ రేఖల నందిపాదం, ఒక ద్వంద్వ రేఖలు వృత్తం చిత్రితమై ఉండేవి. సిరనారన పల్చని రాగి నాణేల్ని జారీచేశాడు. అవి చదరంగా ఉండేవి. బుడిపెలతో కొమ్మలతో ఉండేచెట్టు, త్రికోణ శీర్ని విలక్షణ పతాకం, ఓ సింహం బొమ్మ భాగంలో ఉండేవి. బొరుసుభాగంలో త్రిరత్నపరివేష్టితమైన పర్వతం ఉండేది. అది ద్వంద్వరేఖల చదరంలో ఉండేది. కనుగోవ అధికంగా చదరంగా నాణేలని రాగి, సీసం, పోటిన్‌లాంటి లోహాలతో వేయించాడు. విల్లంబులు, త్రికోణ శీర్షవిలక్షణ వాహకం, స్వస్తిక్, షట్చక్ర కమ్మిలు చుట్టూతాఉన్న వృక్షం, శృంగసహిత వృషభం, కొండ, ఉజ్జయిని చిహ్నం, మందమైన బిందువు నెలవంకలూ మొదలైనవి. బొమ్మ భాగంలో ఉండేవి. ఇక బొరుసు భాగంలో సంక్లిష్ట నంది పాదం వుండి తీరవలసిందే.



2. గోభద నాణేలు

కోటి లింగాల తవ్వకాలలో "మహాతలవర" అని రాసిన నాణేలు కూడా బయటపడ్డాయి. ఈ విషయాన్ని ముందే చూశాం. మహాతలవర అనేది ఓ వ్యక్తి నామం అయివుండదు. పాలనలో ఒక కీలక శాఖ ఉద్యోగం అయిఉండాలి. మహాతలవర అభిదానం ఉన్న నాణేలు, ముద్రలుచూస్తే, మౌర్య సార్వభౌమ పాలనలో వాళ్లు స్థానిక పాలనాధికారులై ఉండాలని చెప్పవచ్చు. ఈ నాణేలు, ముద్రలు దొరికిన స్థలాల ఆధారంగా చూస్తే మహాతలవర అధికారం కృష్ణా గోదావరి మధ్యప్రాంతాల్లో ఉందని చెప్పవచ్చు. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాల ప్రాంతం ఇది. ఈ జిల్లాలు ఇవాల్టి తెలంగాణ ప్రాంతంలో ఉన్నాయి (రెడ్డి, రెడ్డి 1983). ఇలాంటి సూక్తులతోనే కనిపించే కొన్ని నాణేలు చందవరం, వినుకొండ (గుంటూరు జిల్లా), కల్యాణదుర్గం (అనంతపురం జిల్లా) ప్రాంతాల్లో దొరికాయి (ఇదే ఆధారం).

మౌర్యసామ్రాజ్య చివరి దశలో మహాతలవరులు కూడా ఉత్తర తెలంగాణ ప్రాంతంలో కొన్ని భూభాగాల్లో పాలించారని పిస్తోంది. కోటిలింగాల తవ్వకాలలో (శాస్త్రి 1994) గోభద, కామవయ నాణేలతో చాయగా మహాతలవర నాణేలు కూడా కనిపించడం ఈ ఊహకి ప్రోద్బలకంగా ఉంది. మహాతలవరులు, శాతవాహన పూర్వులు (గోభద, కామవాయ) సమకాలికులై వుండవచ్చని ఇది సూచిస్తోంది.

ఇక్కడ దొరికిన నాణేలమీద బొమ్మభాగంలో 'మహాతలవర' అని ఉండడంతోబాటు అశ్వం, గజం, నందిపాద ముద్రితమై ఉన్నాయి. మూడు రేఖలు, తరంగగీత, పిడుగు, లంబంగా ఉన్న వేత్తనం, వృషభసంబంధి చిహ్నాలు బొరుసు భాగంలో ఉన్నాయి. నందిపాదం రకం నాణేల సూక్తిరచనలో తొలి బ్రాహ్మీలిపి అక్షరాలు ఉన్నాయి.

ఇతర తావుల్లో దొరికిన మహాతలవర నాణేల మీద కొన్ని తదనంతరం లక్షణాలు కనిపిస్తాయి. అవి నమూనాలకూ, పురాలిపికీ సంబంధించినవి. శాతవాహన పాలన శ్రీకారంచుట్టుకున్నాక కూడా ఈ పాలకులు స్వతంత్ర హోదాతో సామంతుల స్థాయిలో కొనసాగి ఉంటారు. మహారథిలు మొదలైన సామంతస్థాయి వాళ్లల్లాగా తమ తమ ప్రాంతాల్లో కొనసాగిఉంటారు (శాతవాహనుల సమకాలికులు అన్న విభాగంలో ఈ పాలకుల వివరాల్ని చూడవచ్చు).

సీసం, రాగి, వెండి లోహాలతో జారీచేసిన మహాతలవరనాణేలు ధూళికట్ట, పెదబంకూరు, ఫణిగిరివర్ధమానుకోట, జనగాం, నేలకొండపల్లి, కొండాపూర్ లాంటి ఇతర ప్రాంతాల్లోనూ కనిపించాయి. వాటి మీద బొమ్మ భాగంలో "శివ సేబకస' అని రాత, అశ్వం, బొరుసులో చదరంలో కొండ లేదా ఉజ్జయిని చిహ్నం ఉంటాయి.

చందవరం, వినుకొండ మొదలైన చోట్ల సీసం నాణేలు దొరికాయి. బొమ్మభాగంలో వృషభం ఉంటుంది. బొరుసు భాగంలో ద్వంద్వరేఖల చదరంలో ఒక కొండ ఉంటాయి (రెడ్డి, రెడ్డి 1983). ఈ నాణేల మీద రాసిన దాంట్లో కోటిలింగాల వాటితో పోలిస్తే బ్రాహ్మీలిపి తరవాతి లక్షణాలు కనిపిస్తాయి.



3. సమగోప నాణేలు



4. మహాతలవరస మజెసానికస శివ సేవకస

**శాతవాహనులు :** వేర్వేరు శాతవాహన పాలకులు రకరకాల నాణేల్ని జారీచేశారు. (బొమ్మలు నాణేలతో సహా), అవి వెండి,రాగి, సీసం, పొటీన్ లోహాలతో ఉండేవి. శాతవాహన నాణేల మీద మౌర్య ప్రభావం ఉన్నట్టనిపించదు కాని విదేశీ ప్రభావం లేదని

కొట్టి పారెయ్యలేం. ముఖ్యంగా బొమ్మల నాణేలకు సంబంధించి అది ఉందని చెప్పవచ్చు. ఆంధ్ర దేశంలో అప్పటిదాకా పాలకులు సాదాగా ఉండే చిహ్నలే వాడేవారు. రోమనుల ప్రతిరూప చిత్రణ నాణేలు దానితో పోలిస్తే చాలా ముందు ఉన్నట్టే. ఆప్రభావం శాతవాహనుల మీద పడింది. నాగరికత పురోగమించడంవల్ల, దూరస్థదేశాలతో సాంస్కృతిక వాణిజ్య సంబంధాలు వృద్ధి చెందడంవల్ల ఇలాంటి ప్రభావాలు సర్వసాధారణమే. ఆ విధంగా నాణేల ముద్రణ శాతవాహన రాజులు కొత్తదారులు తెరిచారు. ఆ దరిమిలా వచ్చిన వంశీకులు ఈ కళలో మరింత నైపుణ్యం సాధించారు.

మలిశాతవాహనుల కాలం నాటికి రోమనుల బంగారు నాణాలు చలామణిలో ఉన్నాయి. అయినా సువర్ణలోహం వాళ్ల దృష్టిని ఆకట్టుకున్నట్టు లేదు. ఏమంటే బంగారు నాణేలు ఏవీకూడా తవ్వకాలలో గానీ, ఉపరితల అవిష్కరణల్లో గానీ, గుప్తనిధుల్లో గానీ లభ్యంకాలేదు.

శాతవాహన నాణేలు రకరకాల ఆకారాల్లో జారీ అయేవి. వృత్తాకారం, చదరం, దీర్ఘచతురస్ర, పత్రం కలరూపం, నాణేల పరిమాణంకూడా ఒకోరకానికిగూడా మారుతూఉండేది. ఈ వంశ తొలిపాలకులు వృషభం, శ్రీవత్సం, స్వస్తిక్, ఏనుగు బొమ్మ భాగంలో ఉండే నాణేల్ని జారీచేశారు. అశ్వం, సింహం, కొండ, ఉజ్జయినీ, చక్ర, నౌక మొదలైన వాటిని తరవాతి తరంరాజులు జోడించారు (బొమ్మలు 5, 6). గౌతమి పుత్రశాతకర్ణి, వాసిష్ఠీ పుత్రశాతకర్ణి, వాసిష్ఠపుత్ర పులుమావి, యజ్ఞశ్రీ శాతకర్ణి వెండినాణేలు ప్రకటించారు. బొమ్మ భాగంలో వాళ్ల ప్రతిరూపాలు ఉండేవి. దానిమీద ఏదో ఒక సూక్తి ఉండేది. ఇక బొరుసు భాగంలో కమ్మీలు పరివేష్టించిన చెట్టు, కొండ నందిపాదం, తరంగరేఖ, ఉజ్జయినీ చిహ్నం లాంటి గుర్తులు (ఏకకేంద్రం గల వృత్తాలు వృత్తంలో బిందువులు, వృత్తాల్లో స్వస్తికలు మొదలైన సంక్లిష్టరూపాలలో) ఉండేవి.




**5. శాతవాహన నాణేలు**



**6. వాసిష్ఠపుత్ర పులుమావి కోటిలింగాల నాణేలు**

శాతవాహన నాణేల్ని పోతపొయ్యడం ద్వారా, అచ్చుముద్రించడం ద్వారా తయారు చేసేవారు. పోతనాణేలలో వాళ్ళు వేయించిన ప్రతిమల ముద్రికలున్నవి శ్రేష్ఠం. సీసం నాణేలలో అధికభాగం అచ్చు ముద్రితాలే. ఈ అధ్యాయం అనుబంధంగా శాతవాహననాణేల పట్టిక ఉంది (శర్మ 1980).

## శాతవాహనుల సమకాలికులు

ఇంతకు ముందే చెప్పుకున్నట్టు మౌర్యసామ్రాజ్య పతనం తర్వాత సామంత స్థానిక అధినాయకులు – మహాతలవరులు, మహాసేనాపతులు, మహాగ్రామికులు, సెబకులు, మహారథులు, సదసలు (మహామేఘవాహన) మొదలైనవాళ్లు – స్వాతంత్ర్యం ప్రకటించుకుని తమ సొంత నాణేల్ని జారీ చెయ్యడం మొదలు పెట్టారు. ఈ పాలకులు ఆంధ్రదేశంలోని అనేక ప్రాంతాలలో శాతవాహనులకు సమకాలికులు. వాళ్లనాణేలు లభ్యమైన తావుల్ని బట్టి ఈ విషయం తెలుస్తుంది.

**మహాసేనాపతులు :** మహాతలవరులలాగానే మహాసేనాపతులూ క్రీ.శ. తొలి శతాబ్దంలో సామంతపాలకులు. వీళ్ల నాణాలు ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తర జల్లాలోనే దొరికాయి. కొండాపూర్, పెదబంకూర్, దూళికట్టు, కోటిలింగాల ప్రాంతాలతో జరిపిన తవ్వకాలలో ఈ పాలకులకు చెందిన కొన్ని నాణాలు దొరికాయి. వీళ్లనాణేలు హైదరాబాద్, సంగారెడ్డి లాంటి స్థలాల్లోనూ దొరికాయి (రెడ్డి, రెడ్డి 1983). వీళ్ల నాణేలు సీసంతో, రాగితో చేసినవి. కొండాపూర్‌లో దొరికిన నాణేలు చదరం, దీర్ఘచతురస్రం, వృత్తాకారాలలో ఉన్నాయి. వాటిమీద స్వస్తిక్ సూక్తి బొమ్మ భాగంలో ఉంటాయి. వజ్రాయుధం, బాణం బిందువు సహిత వృత్తంలో బొరుసు భాగంలో ఉంటాయి.

కోటిలింగాలలో దొరికిన రాగినాణేలు చదరం ఆకారంలో ఉన్నవి. బొమ్మభాగంలో స్వస్తిక్, సూక్తి ఉంటాయి. మూడు కొండలు, ద్వి, త్రిరేఖలకమ్మీలలో చెట్టు మొదలైనవి బొరుసు భాగంలో ఉంటాయి. ఆ నాణేలమీద 'మహాసేనాపతి సగమనస' అని రాసిఉంది (శాస్త్రి 1994). పెదబంకూరులో దొరికిన నాణేలు కొండాపురంలో దొరికిన లాంటివే (రెడ్డి, రెడ్డి 1983).

సంగారెడ్డి, హైదరాబాద్ లాంటి చోట్ల దొరికిన నాణేలు సీసంతో, రాగితో చేసినవి. బొమ్మభాగంలో స్వస్తిక్, బొరుసు భాగంలో కొండ, వజ్రాయుధం, బాణం, ఉజ్జయినీ గుర్తు ఉంటాయి. వాటిమీద "మహాసేనాపతి" అని రాసి ఉంది.

**మహారథులు :** మహాతలవర, మహాసేనాపతుల మాదిరిగా మహారథులూ సామంతపాలకులు. వీళ్లనాణేలు, ఆంధ్రదేశంలోని కరీంనగర్, మెదక్, కర్నూల్, అనంతపూర్, హైదరాబాద్, ,ఖమ్మం లాంటి స్థలాల్లోనూ, కర్ణాటకలోని చంద్రవల్లి, బ్రహ్మగిరి ప్రాంతాల్లోనూ లభ్యమయాయి. ఎంతమంది పాలకులు నాణేలు జారీచేసినట్టు కనిపిస్తూవున్నా అన్నిటిమీదా 'మహారథికా' అనే సూక్తి ఉంది. ఆకారంలో ఇవి వర్తులం గానీ, చదరంగా గానీ ఉన్నాయి. బొమ్మభాగంలో చిహ్నాలు ఉన్నాయి. వీటిని బట్టి ఆ నాణేలు దొరికిన స్థలాల బట్టి అవి జారీ అయిన తావుల్ని ఊహించవచ్చు. ఉదాహరణకు వృషభ చిహ్నం ఉన్న నాణేలు కరీంనగర్, కర్నాటక ప్రాంతాలవి. సింహం గుర్తుఉన్నవి మెదక్ ప్రాంతానివి. ఏనుగు చిహ్నం ఉన్నవి కర్నూల్‌కి చెందినవి. ఈ పాలకులందరూ సమకాలీనులు కాకపోయినా వాళ్లందరూ శాతవాహన సార్వభౌమత్వం కిందనే పాలించారు. అంతేకాదు, ప్రాంతం, కులం అనే వాటితో సంబంధం లేకుండా ఈ పాలకులందరూ సీసం తయారీ నాణేల్నీ విడుదల చేశారు.

కొండాపూర్‌లో దొరికిన నాణేలమీద వృషభం, సింహం, ఏనుగు లాంటి చిహ్నాలు 'కదకాన కానస' లేదా 'సదకాన కాలలయ మహారథిస' అని రాత బొమ్మవైపు ఉంటాయి. నెలవంక, కమ్మీలు చుట్టూతావున్న వృక్షం, తరంగరేఖ బొరుసువైపు ఉంటాయి (రెడ్డి, రెడ్డి, 1983).

వీరాపురంలో బిర్లా 'పురావస్తుశాస్త్ర', సాంస్కృతిక సంస్థ తవ్వకాలు జరిపించే ఈ తవ్వకాలలో నమూనాలలో వైవిధ్యం కనిపించింది. అంచేత ఈ నాణేలు మహారథులలో వేరేశాఖ వాళ్లు జారీచేసినవి అయివుండచ్చు. క్రీ.శ. మొదటి, ద్వితీయ శతాబ్దాలలో వాళ్లు పాలించి వుండవచ్చు. ఈ ప్రాంతంలోని స్తరానుక్రమాణికని చూస్తే ఈ ప్రాంతం నిరంతరాయంగా నవీన శిలాయుగకాలం నుంచీ ప్రాచీన చారిత్రక దశదాకా అంటే, క్రీ.శ. మూడు నుంచి నాలుగు శతాబ్దాలదాకా నివాస ప్రాంతంగానే ఉండి ఉండాలి (కమలాకర్, వీరేందర్ 1991).

వీరాపురంలో లభ్యమైన నాణేల మీద ఏనుగు, శ్రీవత్స చిహ్నాలు బొమ్మభాగంలో ఉన్నాయి. కొండ, నెలవంక, తరంగరేఖ, కమ్మీలు చుట్టుతూ ఉన్న చెట్టు, అన్న ద్వంద్వ రేఖా చదరంలోపల బొరుసువైపు ఉన్నాయి. ఈ నాణేల మీదున్న రాతను బట్టి ఆరుగురు పాలకులు ఈ ప్రాంతాన్ని పాలించినట్టు తెలుస్తుంది; మహారథి మహాహథి, మహారథి వశాహథి, మహారహథి శివమహాథి, మహారథి ఖదపోరిహాథి, మహారథి శివఖద, శ్రీఫలమానిస,

**సబక :** కృష్ణా, గోదావరి నదీ లోయల్లోని చాలా ప్రాంతాల్లో సబక నాణేలు దొరికాయి. (పైఠాన్; తీరస్థ ఆంధ్ర, వడ్డమాను, హైదరాబాదు ప్రాంతం) అయితే సబక పాలిత ప్రాంతం ఫలానా అని చెప్పడం కుదరలేదు. అదేరకంగా సబక అనేది ఒకరాజు పేరో లేదా ఎక్కువమంది వాడుకున్న వంశ నామమో తేలలేదు. వీళ్లు రెండు మూడురకాల నాణేల్ని జారీచేశారు. ఎక్కువ భాగం నాణేలు చదరంగా ఉన్నవే, రాగి తయారీవే, "రాణోసేబకస" అని నాణెం బొమ్మ భాగంలో చెక్కిఉంది. దాంతోబాటు నిలుచున్న వృషభం స్వస్తిక్, కమ్మీలు చుట్టూతా ఉన్న చెట్టు ఉంటాయి. బొరుసు భాగంలోనూ, ఓ వృషభం నందిపాద చిత్రితమై ఉన్నాయి (శాస్త్రి ప్రభృతులు 1990).

**సదస :** 'సద' అని పేర్ల చివరి ప్రత్యయహిత ఉన్న నాణేలు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో దొరికాయి. పండితులు మొదట్లో ఈ నాణేలు శాతవాహనులవని భావించారు. కాని హైదరాబాద్ బిర్లా సంస్థవారు (1981-85 మధ్య) వడ్డమానులో తవ్వకాలు జరిపారు (సుప్రసిద్ధ బౌద్ధక్షేత్రం అమరావతికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉంది). వాటిలో వేర్వేరు సదా రాజులున్నట్టు బయటపడింది. రాణామహాసద, శ్రీశివ మకసద (అమరావతిలోని ఓ పైరాతి శాసనంలో కూడా శిమకసద పేరు ప్రసక్తం - ఎన్.డి. XV : 23) శ్రీ అశకసద. ఇతర పేర్లూ వెలుగుచూశాయి. పశ్చిమగోదావరిజిల్లా గుంటుపల్లి శాసనంలో మహామేఘ వాహన వంశ రాజు సిరిసద దానం ఒకటి చేసినట్టు ఉంది. గుంటూరు జిల్లా వేల్పూరు శాసనంలో మహామేఘవాహన వంశరాజు ఐర మహాసద ప్రస్తావన ఉంది (సుబ్రహ్మణ్యం 1968; జెఇ ఎన్. ఐ. V : 48-61). అదేరకంగా వడ్డమాను, గారపాడు, అమరావతి, మొదలైన చోట్ల దొరికిన నాణేలు చాలామంది సద పాలకుల పేర్లని తెలియచేస్తున్నాయి. వడ్డమాను ఏరాతా లిఖించని నాణేలు కొన్ని ఉన్నాయి. ఇవికూడా "సదస" పాలకులకు చెందిన సూక్తుల నాణేలని పోలిఉంటాయి. ఇవి పరిమాణంలో చిన్నవి. బహుశా అదే వంశం జారీచేసిన తక్కువ విలువ రకానివి అయిఉంటాయి. ఇవి సీసం, రాగినాణేలు. వీటి మీద స్వస్తిక్, శ్రీవత్స, తరంగగీత, పదకొండురేకుల పుష్పంమీద శ్రీవత్సచిహ్నాం వగైరాలు వీటిమీద ఉన్నాయి. బొమ్మభాగంలో ఒక్క సింహం చిహ్నాం మాత్రమే ఉంది (శాస్త్రి ప్రభృతులు 1990).

అమరావతి, వడ్డమాను, గారపాడులో లభ్యమైన సీసం, రాగినాణేల మీద నుంచున్న సింహం కుడి వేపునో, ఎడమవేపునో ఉంటుంది. చుట్టూ కమ్మలు ఉన్న చెట్టు ఉంటుంది. ఇవి బొమ్మవైపు, బొరుసుభాగంలో ద్వంద్వ చదరం మీద కొండ ఉంటుంది. కొన్ని సందర్భాలలో బొరుసువైపు ఖాళీగా ఉంటుంది.

వేల్పూరు శాసనంలో కనిపించే అయిరమహాసద (ఝూ, వీరేందర్ 1991) అమరావతి శాసనంలో కనిపించే శివమకసద (బర్గెస్ 1970), వడ్డమాను తవ్వకాలలో బయటపడ్డ నాణేల మీద కనిపించే ఆ ఇద్దరు రాజులలో సంబంధించినవేనన్న సూచనీ వచ్చింది (రాణో మహాసద, శ్రీ శివమకసద).

సదవంశపాలన క్రీ.శ. తొలిశతాబ్దం నాటిదని నిర్ణయించారు. నాణేల సాక్ష్యం, పురాలిపిశాస్త్రం వాళ్లు క్రీ.పూ. మొదటి శతాబ్దం, క్రీ.శ. రెండో శతాబ్దం మధ్యలో ఉండి ఉంటారన్న భావన కలిగిస్తున్నాయి. తవ్వకాలలో బయటపడ్డ కాలక్రమం కూడా పైన చెప్పుకున్న కాలానికికొంచెం ఇంచుమించులో తూగుతోంది. దీన్ని ఆధారం చేసుకుని చూస్తే "సదస"లు శాతవాహనులకు సమకాలీనులై ఉంటారు. వంశక్రమం ప్రకారం సిరిసద (గుంటుపల్లి శాసనంలో పేరు) తర్వాత మహాసద (వేల్పూరు శాసనం, వడ్డమాను తవ్వకాలలో స్తరీకృత పొరల్లో చాలా ప్రాచీనమైన వాటిలోనే కనిపించనిపేరు), శివమకసదస (వడ్డమాను తవ్వకాలలో, అమరావతి కస్తరాతి శాసనంలో కాలక్రమం రీత్యా ద్వితీయుడు), కడగా అశకసద.

పైన చెప్పిన సద నాణేలేకాకుండా అమరావతి తవ్వకాలలో ఇతర రాజుల నాణేలు బయటపడ్డాయి. అని పి.ఆర్.కె. ప్రసాద్ అంటారు (ఎస్ఎస్ఐఐ III : శాస్త్రి 1972 : 332 – 37). అమరావతి తవ్వకాల గురించిన నివేదిక వస్తే ఈ వంశం గురించి మరిన్ని వివరాలు వెలుగు చూస్తాయని ఆశ.

## రోమన్ నాణేలు

రోమన్ నాణేలు అధికారికంగా గుర్తింపు పొందాయో లేదో తెలీదు. చలామణీ విషయానికి వస్తే వాటిని దక్షిణ భారతదేశంలో విస్తారంగా వాడేవారని ముఖ్యంగా ఆంధ్రదేశంలో చలామణిలో వుండేవనీ తెలుస్తోంది. క్రీ.శ. తొలిశతాబ్దంలో వాటిచలామణి వుండేదని తవ్వకాలలో బయటపడ్డ ఆధారాల్ని బట్టి తెలుస్తుంది. ఈ తవ్వకాలలో బయటపడ్డ ఆధారాల్ని బట్టి దక్షిణ భారతదేశానికీ పాశ్చాత్య దేశాలకూ మధ్య వాణిజ్య సంబంధాలు ఉండేవని ధ్రువ పడుతుంది. ఈ అంశాన్ని చాలా మంది విదేశీయాత్రీకులూ ప్రస్తావించారు. క్రీ.శ. మొదటి శతాబ్ది నుంచీ రోమన్లకు భారతదేశంతో, ముఖ్యంగా దక్షిణ భారతదేశరాజులతో సంబంధాలు ఉండేవన్న విషయమూ ధ్రువపడింది. దక్షిణాదికి చెందిన శాతవాహనులు చోళులు, పాండ్యులు,చేరలు సముద్రమార్గం గుండా పశ్చిమ ఆసియా గ్రీస్, రోమ్ ఈజిప్టులతో వాణిజ్యాన్ని వృద్ధిచేశారు, చైనా తదితర ప్రాచ్య దేశాలతో సరేసరి.

ఇదివరదాకా, భారతదేశంలో ప్రాచీనకాలంలో రోమన్ వాణిజ్యానికి తమిళనాడు కేంద్ర బిందువుగా ఉండేదని భావించేవారు. అయితే అనేక చారిత్రక స్థలాల్లో రోమన్ నాణేలు లభ్యమవడంతో ఈ భావన సత్యదూరమని తేలింది. వీటిని బట్టి ఆంధ్ర దేశానికి రోమన్లతో వాణిజ్య సంబంధాలు మరింత మెరుగ్గా వుండేవని రుజువైంది. ఆంధ్రదేశపాలకులు బౌద్ధమతాన్ని ఆదరించడం ఇందుకు ముఖ్యకారణం.

క్రీ.పూ. మొదటి శతాబ్దం నుంచి క్రీ.శ. నాల్గో శతాబ్దందాకా సాగే కాలం అని భావించే తవ్వకాల పొరలలో .రోమన్ నాణేలు బయట పడ్డాయి. ఇవి కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, బీహార్ తదితర ప్రాంతాలలో కూడా ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలతో బాటు లభ్యమయాయి. పాండిచ్చేరి లోని అరికమేడు, ఆంధ్రప్రదేశ్‌లోని పుదూరు, కొత్త పట్టణం లాంటివి అలాంటి తావుల్లో కొన్ని మాత్రమే. ఈ స్థలాల్లో ఇతర వస్తువులూ లభ్యమయాయి. వీటిలో రోమన్లు వాడే రెండు చెవుల పాత్రలు, రోమన్ నగిషీ పాత్రలు, ముఖ్యంగా నిడుపాటి మూతిగల కూజాలు మొదలైనవి ఉన్నాయి. అంటే తొలి శతాబ్దాల్లో భారతదేశంలో రోమన్ వాణిజ్యం బాగా ఉండేదన్నమాట. భారతదౌత్య సిబ్బంది రోమ్‌ని సందర్శించినట్టు ప్రత్యేకమైన ప్రస్తావనలు ఉన్నాయి (వాషింగ్టన్ 1974:274). పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రేయన్‌సీ అనే గ్రంథం అజ్ఞాత కర్త, ప్లిని, టోలెమీ, ఇంకా ఇతర రచయితలు భారతదేశ భౌగోళిక స్వరూపం గురించి విలువైన సమాచారం అందిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో రోమన్ నాణేలు, ఇతర సంబంధిత వస్తువులు ఈ దిగువ తావుల్లో లభ్యమయాయి.

కొండాపూర్ (మెదక్‌జిల్లా) : భారతదేశ పురావస్తు పరిశోధక శాఖ తవ్వకాలు జరిపింది. అగస్టిస్ రాజు బంగారు నాణెం ఒకటి, యూరప్ శిల్పాల్లో కనిపించే లక్షణాలతో ఎర్రమన్ను బొమ్మలు లభ్యమయాయి (యాజ్దాని 1914 : 32).

పెదబంకూర్ (కరీంనగర్‌జిల్లా) : రాష్ట్ర పురావస్తు మ్యూజియమ్‌ల శాఖ జరిపిన తవ్వకాలలో అయిదు రోమన్ వెండి నాణేలు (మూడు అగస్టస్‌వీ రెండు టైబీరియస్‌వి) దొరికాయి. బంగారుపూత పెట్టిన సీసపు కృత్రిమ రోమన్ నాణేలు నాలుగు దొరికాయి. ఈ నకళ్లకి పైభాగంలో రెండు బెజ్జాలు ఉన్నాయి. వీటిని వేలాడే పతకాలుగా వాడివుంటారు.

నుస్తులాపూర్ : ముప్పైతొమ్మిది రోమన్ వెండినాణేలపోగు మోయతుమ్మెద తీరంలో దొరికింది. ఇది మానేరు నదికి ఉపనది. ఇది నుస్తులాపూర్ గ్రామ హద్దుల్లో ప్రవహిస్తుంది (గుప్తా 1960). వీటిలో పదమూడు అగష్టిస్‌వి క్రీ.పూ. 27–క్రీ.శ. 14). ఒకటి కృత్రిమ సీసం నాణెం. ఇరవై ఆరు టైబీరియస్‌వి. (క్రీ.శ. 14–37) ఒకటి కృత్రిమ సీసం(?) నాణేం.

కోటిలింగాల (కరీంనగర్ జిల్లా) : ఇది నదీ తీరంలో ఉంది. శాతవాహనుల తొలి పెద్ద దుర్గం. అంచేత ఇక్కడ చాలా రకాల వస్తువులు బయటపడ్డాయి. ఇక్కడి తవ్వకాలలో రోమన్ నాణేలు ఏవీ బయటపడలేదు. కాని ఒక గ్రామస్థుడికి అగస్టన్ వెండి నాణెం ఒకటి దొరికిందని తెలిసింది (ఎ.కె.ఝా,ఎమ్.వీరేందర్ ఇచ్చిన సమాచారం).

ఎలేశ్వరం (నల్గొండజిల్లా) : పురావస్తు, మ్యూజియం శాఖ కృష్ణానదీ తీర ఎడమ గట్టున ఆరు రుతువుల బాటు తవ్వకాలు జరిపింది. అది కూడా నాగార్జున సాగర్‌లో మునిగి పోక ముందు ఆ తవ్వకాలలో రోమన్ చక్రవర్తి సెప్టిమియన్ సెవరస్ (క్రీ.శ. 193–211) బంగారు నాణెం బయటపడింది. మృణ్మయ పాత్రలతో బాటు అది దొరికింది (వహీద్‌ఖాన్ 1963–13).

అక్కెనపల్లి (నల్గొండజిల్లా) : 1531 రోమన్ వెండి నాణేలు ఇక్కడ కనుగొన్నారు. వీటిలో అగస్టస్‌కు చెందినవి722, టైబీరియస్‌కు 711, కలిగులావి 2 (క్రీ.శ.33–41), క్లాడియస్‌వి 12 (క్రీ.శ.41–54), నీరో చక్రవర్తివి 2 (క్రీ.శ.54–68) ఉన్నాయి. మిగతా 82 అనుకరణలు (గుప్తా 1960 : 73).

గూతిపర్తి (నల్గొండజిల్లా) : క్లేడియన్, ఫ్లోటినా, ఆంటోనినస్ సుయన్ రాజులకు చెందిన నాణేల పొద 1,531 బయటపడింది. (మహోఘనత వహించిన నైజాం ప్రాంతాల పురావస్తుశాఖ సాంవత్సరిక నివేదిక (1933 : 7,37).
నాగార్జున కొండ (విజయపురి, గుంటూరు జిల్లా) : భారతపురావస్తు శాఖ జరిపిన తవ్వకాలలో టైబీరియస్ రోమన్ బంగారు నాణేలు, హడ్రియన్, ఫాస్టినాల బంగారు నాణెలు దొరికాయి. ఫాస్టినా అంటోనియన్ పయన్ పట్టపురాణి, వీటితోపాటు బంగారు నగల రాశి లభ్యమైంది (కంఠహారంలాగా వాడే రోమన్ నాణేలు).



7. టైబీరియన్ రోమన్ నాణేలు

వీరాపురం (కర్నూలు జిల్లా) : తవ్వకాలలో వెండిపూత, సీసంతో రోమన్ బుల్లె లభ్యమయ్యాయి. ఇవి రోమన్ ఔరేయి (ఓ బంగారు నాణెం) నకళ్లు. టైబీరియన్‌వి రాజుల బొమ్మలు, రోమన్ వర్గాల్లో సూక్తులు ఉన్నాయి (కమలాకర్, వీరేందర్ 1991).
నంద్యాల (కర్నూలు జిల్లా) : 52 బంగారు నాణేల రాశి దొరికింది. ఇవి ఆంటోనియస్ పయస్‌కి చెందినవి (మద్రాస్ ప్రభుత్వ మ్యూజియం సాంవత్సరిక నివేదిక 1935).
కూడవెల్లి : కూడవెల్లి సంగమేశ్వరం తుంగభద్ర, కృష్ణానదుల సంగమ స్థానంలో ఉంది. 'ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా" వారు అక్కడి ప్రాచీన దేవాలయాన్ని మరింత సురక్షితమైన తావుకి తరలించేప్పుడు బెజ్జాలుఉన్న రెండు బంగారు నాణేలు దొరికాయి. ఒకటి కాన్‌స్టాంటియస్‌కిచెందినవి (క్రీ.శ. 337-61). రెండోది బైజాంటైన్ పాలకుడు అనస్తేషియస్‌ది (క్రీ.శ. 491-518) (ఐఎ ఆర్ 1978-79 : 39).
వినుకొండ (ప్రకాశం జిల్లా) : 1989లో పదిహేను రోమన్ బంగారు నాణేల నిధి దొరికింది. ఇందులో రెండు టైబీరియస్‌వి. మూడు ఫాస్టినా భర్త ఆంటోనియస్ పయస్‌వి. రెండు మార్కస్ ఔరీలియస్‌వి, ఒకటి కమ్మోడస్‌ది, ఒకటి కారకల్లాది (జెహెచ్ ఆర్ఫ్స్ 1904-367).
ధర్మవారిపాలెం (ప్రకాశం జిల్లా) : 1983లో ఇక్కడ 26 రోమన్ బంగారు నాణేల నిధి దొరికింది (వి.వి.కృష్ణశాస్త్రి, గార్గ్ సంపాదకత్వంతో 1995: 436).
పాలేరు (ప్రకాశంజిల్లా) : 1908లో హాడ్రియన్‌గా నీరో రోమన్ బంగారు నాణేల పోగుదొరికింది (గుప్తా 1960:58).
నెల్లూరు : బంగారు నాణేల పోగు దొరికింది. వీటిలో ముప్పై ఆరింటిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటిని హాడ్రియన్, పెద్దఫాస్టినా, ఆమె భర్త ఆంటోనియన్ పయస్, ట్రజన్ జారీ చేశారు (థర్‌స్టన్ 1894:22).
శాలిహుండం : తీరస్థ ఆంధ్రప్రాంతంలో ఇది ఒక ముఖ్య పురావస్తు స్థలం. ఇక్కడ టైబీరియన్‌కి చెందిన 11 దెనారీ (రోమన్ వెండినాణేలు) లభ్యమయ్యాయి (సుబ్రహ్మణ్యం 1964, 174 - 76).
కోటుపాడు (శ్రీకాకుళం జిల్లా) : అగస్టస్, టైబీరియస్‌ల నాలుగు దీనారీలు లభ్యమయ్యాయంటారు. (మద్రాస్ మ్యూజియం - ఒక నివేదిక 1915: 5-6).
గుమడ (శ్రీకాకుళం జిల్లా) : మొత్తం ఇరవైమూడు రోమన్ బంగారు నాణేలు దొరికాయి. ఇవి కాన్‌స్టాంటయిన్‌వి (పై ఆధారం).

బావికొండ (విశాఖపట్నం జిల్లా) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పురావస్తు, మ్యూజియాల శాఖ 1982, 1986 సంవత్సరాల్లో తవ్వకాలు జరిపింది. ఈ తవ్వకాలతో ఆగస్టస్, టైబీరియస్‌ల మూడు రోమన్ వెండినాణేలు లభ్యమయాయి (వి.వి. కృష్ణశాస్త్రి సంపా. ఎఆర్‌డిఎమ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం).

తొట్లకొండ: ఇది విశాఖ పట్టణం దగ్గర ఉన్న ప్రసిద్ధ బౌద్ధస్థలం. తవ్వకాలల్లో టైబీరియస్‌కి చెందిన అయిదు వెండినాణేలు దొరికాయి.

విద్యాధరపురం (విజయవాడ) : ఇక్కడ ఒకే ఒక టైబీరియస్ నాణెం దొరికింది (సీవెల్ 1982).

పెదకొండమగుండ (గుంటూరు జిల్లా) : 1976లో నాలుగు రోమన్ బంగారు నాణేలు దొరికాయి. ఒకటి నీరో చక్రవర్తిది, ఒకటి ఆంటోనియస్ పయస్‌ది, ఒకటి హాడ్రియన్‌ది. వీటిని హైదరాబాద్ ప్రభుత్వ మ్యూజియంలో భద్రపరిచారు.

నాగవరపుపాడు (ఖమ్మంజిల్లా) : 1983 రోమన్‌నాణేల రాశి గ్రామస్థుల కళ్లబడింది. అయినా అధికారులు 57 నాణేల్ని మాత్రమే స్వాధీనం చేసుకోగలిగారు. వీటిని ప్రభుత్వ మ్యూజియమ్‌లో భద్రపరిచారు. వీటిలో అగస్టస్, టైబీరియన్; క్లాడియస్, డ్రూన్స్, నీరోల నాణేలు ఉన్నాయి.

వీటన్నింటిని బట్టీచూస్తే ప్రముఖ తవ్వకాలలో దొరికిన నాణేలు ఏదో చెదురు మదురుగా దొరికినవికాదనీ చలామణీలో ఉన్న ద్రవ్యంలో భాగంగా ఉన్నాయనీ స్పష్టమవుతంది. వీటిని ఇక్కడ జారీ చెయ్యకపోయినా వర్తకులు వాటిని భారతదేశంలో చలామణీలో ఉంచారు. వీరాపురంలోనూ, ఇతర తావుల్లోనూ దొరికిన నాణేల మీద ద్విభాష, ద్వంద్వప్రతిమ నాణేలు/ బుల్లా ఉండడం బట్టి ఇవి అధికార ఆమోదం పొందినట్టుఉంది. వీరాపురం "బుల్లా" రోమన్ రాజు టైబీరియస్ ప్రతిమను, ఓ సూక్తితో బొమ్మభాగంలో చిత్రిస్తూ ఉంది. ఆగస్టస్ రొమ్ముభాగం, బ్రహ్మీలిపితో సూక్తి బొరుసు భాగంలో ఉన్నాయి. బ్రాహ్మిలిపిలో "రాజణో సతకనస" అనిపేరు ఉంది. శాతవాహన చక్రవర్తులకు రోమన్ సామ్రాజ్యానికి ఉన్న సన్నిహిత సంబంధాల్ని ఇది స్పష్టంగా తెలియజేస్తుంది. శాతవాహన చక్రవర్తి రోమన్ చక్రవర్తి గౌరవార్థం సౌభ్రాతృత్వ సంబంధాలకి గుర్తుగా, ఈ నాణేన్ని విడుదల చేశాడని ఊహించవచ్చు.

**నాణేల ముద్రణ :** రోమన్ నాణేల్ని బంగారం, వెండి, ఒరికాలుమ్ (అసలు అర్థం బంగారు తామ్రం అని బహుశా బంగారు తామ్ర మిశ్రం అయిఉండవచ్చు). మిగిలిన జింక్ లాంటి లోహాలు ఉండవచ్చు. ఇది ప్రస్తుతం విస్మృతం. రాగిలోహాలతో చేసినప్పటికీ భారతదేశంలో ఎక్కువ బంగారు, వెండి నాణేలే లభ్యమయ్యాయి. 70 రకాల నాణేలు ఉండేవి. బొమ్మవైపు భాగంలో రోమన్ రాజుల పేర్లు ఉండేవి. వీటిలో అగస్టస్, టైబీరియస్, కాలినలో, సీజర్; క్లాడియస్ మొదలైన పేర్లు ఉండేవి. మధ్యమధ్యన దేవుళ్లవీ, దేవీమూర్తులవీ బొమ్మలు ఉండేవి. అపోలో, జూనో, జూపిటర్, మార్స్, డయానా, వీనస్, నెప్ట్యూన్, మెర్క్యురీ మొదలైన దేవతలవి బొరుసు భాగంలో ఉండేవి. బొరుసు భాగంలో మామూలుగా బొమ్మభాగంలో ఉన్న మహామహుని నామం, బిరుదు ఉండేవి. కొన్ని సందర్భాల్లో బొమ్మ భాగంలో ఉండేదే నాణెం బొరుసు భాగంలో కొనసాగేది. కొన్ని నాణేల్లో బొరుసు భాగంలో ఏమీ వుండేది కాదు.

బంగారు, వెండి, రాగి నాణేల వర్ణనామం ఇతర నాణేలలో మాదిరి విభేదించి ఉండేది. మనకు దొరికిన నాణేలలో ఔరియస్, డెనేరియస్ మాత్రమై ఉన్నాయి. ఇవి బంగారం, వెండి నాణేల ప్రమాణాలు మాత్రమే. బహుశా నూటికి తొంభై పాళ్లు మారకం విలువ ఆలోహం విలువకు చెందిందే అయి వుండచ్చు, ప్రమాణానికి కాకపోవచ్చు.

## ఇక్ష్వాకులు

ఆంధ్రదేశంలో శాతవాహనుల తరవాత వచ్చిన పెద్ద వంశం ఇక్ష్వాకులది. వీళ్లు విజయపురి నుంచి (ఈనాటి నాగార్జున కొండప్రాంతం) 80 ఏళ్లు పాలించారు. వీళ్ల నాణాలు ప్రత్యేకం సీసంతో చేసినవే. శాతవాహనుల నాణేలతో పోలిస్తే పరిమాణంలో చిన్నవి. శాసనాల్లో సువర్ణల గురించి ప్రస్తావన ఉన్నా ఇంతవరకూ ఇక్ష్వాకుకాలం నాటి బంగారు నాణేలు ఏవీ దొరకలేదు. ఈ పాలకుల నాణేలు నాగార్జున కొండలో, అమరావతిలో, వడ్డమానులో, నేలకొండపల్లిలో, తెనాలిలో, తుళ్లూరులో, ఒంగోలులో, ఏలేశ్వరం మొదలైన తావుల్లో దొరికాయి. వీళ్ల రాజ్యాభాగం ఈనాటి ఖమ్మంజిల్లా నుంచి నెల్లూరు జిల్లా దాకా విస్తరించి ఉండేది.

ఇక్ష్వాకుల అన్ని నాణేల మీదా బొమ్మభాగంలో సూక్తి సహితంగానో, సూక్తిరహితంగానో, ఏనుగు బొమ్మ పూర్తిగానో, పాక్షికంగానో ఉండేది. బొరుసు భాగంలో ఉజ్జయనీ చిహ్నం ఉండేది. ఆ నాణేలు ఈ రాజుల పేర్లు కనిపించాయి: సిరిచత అని శ్రీచాంతమూలునుకి, 'సిరివీర' 'సిరివీరపు' 'సిరివీర పురుషదత్తు'నికి, 'సిరిఏహ' అని సిరి ఎహువుల చాంత మూలునికీ, 'సిరరుద' అని సిరిరుద్రపురుషదత్తునికీ వర్తిస్తూ పేర్లు ఉన్నాయి.

## సాలంకాయన

సాలంకాయనులు (క్రీ.శ. నాలుగు, అయిదు శతాబ్దాలు) ఈనాటి వేంగి ప్రాంతంలో ఇక్ష్వాకుల పతనానంతరం తమ రాజ్యాన్ని స్థాపించారు. వాళ్లు బ్రాహ్మణ మతావలంబులై ఉంటారు. వాళ్లనాణేల మీద వాళ్లు తమ పూర్వులు చిత్రించిన అదే చిహ్నాల్ని ముద్రించలేదు. కాని బొమ్మ భాగంలో వృషభం, బొరుసు భాగంలో సిరి చందవ (శ్రీచంద్రవర్మ) అనీ తామ్రనాణాల్ని ముద్రించారు. ఇక్ష్వాకులతో పోలిస్తే సాలంకాయనుల నాణేలు పరిమాణంలో పెద్దవిగా, సొగసుగా ఉండేవి. అయితే ఈ వంశీకుల నాణేలు చాలా తక్కువ లభ్యమయాయి.

## విష్ణుకుండినులు

ఇక్ష్వాకుల తరవాత ఈ వంశం శ్రీపర్వతప్రాంతంలో పాలించింది. క్రీ.శ. నాలుగునుంచి ఏడో శతాబ్దం దాకా పాలించింది. ఈ వంశంలో చాలామంది పాలకులు ఉన్నారు గాని, వాళ్లపేరు మీద విడుదల అయిన నాణేలు తక్కువ. ప్రధానంగా రాగి నాణేలే విడుదల అయాయి. సీసంతో, హీనరజితం వెలువడ్డ నాణేలు చాలా తక్కువ ఉన్నాయి. రాగి నాణేలలో ఎక్కువ ఇనుము ఉండేది. దాంతో త్వరగా తుప్పుపట్టేది. ఈ వంశం నాణేలు పద్ధతి ఏకరీతిగా వుండేవి. బొమ్మ భాగంలో జూలు సింహం ఉండేది బొరుసులో ఒక పీఠం మీద కూడా ఉండేది. దానికి అటూ ఇటూ త్రిశూలం ఉండేది. ఇవి రేఖల వృత్తంలో ఉండేవి. బొరుసు భాగంలో ఉన్న ఈ చిహ్నాలు శంఖం అనీ, దీపం స్తంభాలు ఇరువైపులా ఉన్నాయనీ కొంత మంది పండితుల వాదం (వనజ 1983). విష్ణుకుండిన నాణేల మీద సింహం ప్రతిమలు అధికం, వృషభ లాంఛనాలతో ఉన్నవి కొన్ని వున్నాగానీ సింహం ప్రతిమ నాణేలు నాగార్జున కొండ, ఏలేశ్వరం, టంగుటూరు, వడ్డమాను, తేలేకుంట, ధరణి కోట, పెదవేగి, కీసరగుట్ట మొదలైన తావుల్లో లభ్యమయాయి (బొమ్మ 8).




**8. విష్ణుకుండిన నాణేలు**

ఈ పాలకుల నాణేలు రెండు పరిమాణాలలో వేర్వేరు తూకాలతో ఉన్నాయి. బహుశా వాటివిలువల అంతరాల్ని తెలియచేసేందుకు అలా ఉన్నా యనిపిస్తుంది. వృషభ రకం నాణేలు ఆంధ్రదేశంలో చాలాచోట్ల మహారాష్ట్రలోనూ లభించాయి (పై ఆధారం).

## శ్రీరామకాశ్యపులు

శ్రీరామకాశ్యపు గోత్రీకులకు విష్ణుకుండినులతో ఫ్యూడల్ సంబంధాలు ఉండేవి. శ్రీరామ కాశ్యప్ గోత్ర వంశ మొదటివాడైన రణ దుర్జయుడు విష్ణుకుండిన ఇంద్ర భట్టారక వర్మ సమకాలికుడై ఉంటాడు. ఈ వంశం ఫ్యూడల్ స్థాయినుంచి స్వతంత్ర స్థాయికి ఎప్పుడు ఎగబాకిందో తెలియదు. క్రీ.శ. 616లో రణ దుర్జయుడి మనుమడైన పృధ్వీమహారాజు నుంచి రెండో పులకేశి

పిష్టపురాన్ని స్వాధీనంచేసుకున్నాడన్నది ధ్రువపడిన విషయం. ఆంధ్రదేశ ఎగువ తీరస్థప్రాంతంలో విష్ణుకుండినుల ఏలుబడి కడపటి దశలో పృథ్వీ మహారాజు స్వాతంత్ర్యం ప్రకటించుకున్న విషయాన్ని గమనించాలి. సరిగ్గా అదేరకం నాణేలు పరిమాణంలో చిహ్నాలలో ఉన్నాయి. బ్రాహ్మీవర్ణాలలో "శ్రీరామ్"అని బొమ్మ భాగంలో అదనంగా ఉన్నాయి. దీన్ని బట్టి ఇవి శ్రీరామ గోత్రీకులవి అని పండితులు అన్నారు (కమలాకర్, వీరేందర్ 1991). ఈ నాణేల మీద ఉన్న బ్రాహ్మీవర్ణాలు ఇవి క్రీ.శ. ఆరో శతాబ్దం ఉత్తరార్ధం నాటివో, ఏడో శతాబ్దం తొలిదశవో అని సూచిస్తున్నాయి.

**అనుబంధం శాతవాహననాణేలు వర్గీకరణ**

| రాజుపేరు | లోహం | బొమ్మవైపు చిహ్నం | బొరుసువైపు చిహ్నం |
|---|---|---|---|
| మొదటి శాతకర్ణి | సీసం | వృషభం | కమ్మీలు ఆవరించిన చెట్టు నెలవంక త్రికోణ శీర్షపతాకం, వృషభచిహ్నాలు శ్రీవత్స, స్వస్తిక, తరంగరేఖ |
| శాతవాహన | సీసం, రాగి | వృషభం, ఏనుగు, నెలవంక త్రికోణ శీర్షపతాకం, | కమ్మీలు ఆవరించిన చెట్టు, తరంగరేఖ ఉజ్జయినీ చిహ్నం. |
| సతిసిరి | సీసం, రాగి పొటిన్ | ఏనుగు, మానవకృతి | ఉజ్జయినీ చిహ్నం, నందిపాద, మూడు కొండలు, కమ్మీలు చుట్టూఉన్న చెట్టు, ఏనుగు |
| కౌశికీపుత్ర | రాగి, పొటిన్ | ఏనుగు | చెట్టు ఉజ్జయినీ గుర్తు, త్రివర్ణ, త్రికోణ శీర్షపతాకం, శ్రీవత్స |
| రెండవ శాతకర్ణి | సీసం, రాగి, కంచు, పొటిన్ | ఏనుగు, వృషభం, కొండ, గృహం, సింహం, చక్రం | కమ్ములమధ్య చెట్టు, త్రికోణ శీర్షపతాకం, నెలవంక, ఉజ్జయినీ గుర్తు శ్రీవత్స, కొండ |
| శ్రీ అపాలిక | రాగి | ఏనుగు | --- |
| చిముక | రాగి, పొటిన్, సీసం | ఏనుగు | నెలవంకతో ఉజ్జయినీ చిహ్నం, స్వస్తిక్, శ్రీవత్స |
| పులుమావి 1 | సీసం | కొండ | నెలవంకతో ఉజ్జయిని గుర్తు |
| గౌతమీపుత్ర శాతకర్ణి | రాగి, పొటిన్, సీసం,వెండి | కొండ, ఏనుగు, గుర్రం, చిత్రం | కమ్మీల మధ్య చెట్టు, ఉజ్జయినీ గుర్తు, కొండ, స్వస్తిక్, శ్రీవత్స |
| వాసిష్టీపుత్ర రెండవ పులుమావి | సీసం పొటిన్, రాగి, వెండి | ఏనుగు, కొండ, సింహం, చక్రం, ఓడ, గుర్రం, చిత్రం | నెలవంకతో ఉజ్జయిని గుర్తు కొండ, తరంగరేఖ |
| నాల్గవ వాసిష్టిపుత్ర శాతకర్ణి | సీసం, పొటిన్, రాగి, వెండి | ఏనుగు, కొండ, సింహం, గుర్రం, చిత్రం | ఉజ్జయిని గుర్తు, కొండ, కమ్మీల మధ్యచెట్టు, తరంగరేఖ |
| వాసిష్టీపుత్ర శివసిరిపులమావి | సీసం, పొటిన్, రాగి, వెండి | ఏనుగు, కొండ, బొమ్మ | ఉజ్జయినీ గుర్తు |
| వాసిష్టీపుత్ర శ్రీఖడ శాతకర్ణి | సీసం, పొటిన్, రాగి, వెండి | ఏనుగు, కొండ బొమ్మ | ఉజ్జయిని చిహ్నం, నెలవంక |
| గౌతమీపుత్ర యజ్ఞశ్రీ శాతకర్ణి | సీసం, పొటిన్, వెండి | ఏనుగు, కొండ, సింహం, ఓడ, గుర్రం, బొమ్మ | ఉజ్జయినీ గుర్తు |
| విజయశాతకర్ణి | సీసం | ఏనుగు, బొమ్మ | ఉజ్జయినీగుర్తు |
| చండశాతకర్ణి | సీసం | కొండ, గుర్రం | ఉజ్జయినీ గుర్తు |
| నాల్గవ పులమావి | సీసం | ఏనుగు | ఉజ్జయినీ గుర్తు |
| రుద్రశాతకర్ణి | సీసం | ఏనుగు, కొండ | ఉజ్జయినీగుర్తు |
| శకశాతకర్ణి | సీసం, తగరం | ఏనుగు | ఉజ్జయినీగుర్తు |
| కర్ణ | పొటిన్, సీసం | ఏనుగు | ఉజ్జయినీ గుర్తు |
| కుంభ | సీసం | ఏనుగు | ఉజ్జయినీ గుర్తు |

**References**


Burgess, J. (1970), *The Buddhist Stupas at Amaravati and Jaggayyapeta* (Delhi).

Chattopadhyaya, B.D. (1977), *Coins and Currency Systems in South India* (New Delhi).

Gupta, P.L. (1960), *Punchmarked Coins in the Andhra Pradesh Government Museum* (Hyderabad).

Jha, A.K. and M. Veerender (1991), 'Velpuru Inscription, Mahasada', *Numismatic Digest*, Vol. 15, pp. 23–30.

Kamalakar, G. and M. Veerender (1991), *Coins from Veerapuram Excavations* (Hyderabad).

Krishna Sastry, V.V. (1992), *Roman Gold Coins* (Hyderabad).

——— (1995), 'Indo-Iranian Trading Centres in A.P.', in A.K. Jha and Sanjay Garg (eds), *Ex Monita: Essays on Numismatics, History and Archaeology* (Nasik).

Reddy, D. Raja and P.S.N. Reddy (1983), *Coins of the Satraps of Satavahana Era* (Hyderabad).

Sankaranarayanan, S. (1977), *Vishnukundins and their Times* (Delhi).

Sarma, I.K. (1980), *Coinage of Satavahana Empire* (Delhi).

——— (1987), 'Punch Marked Coins from Recent Excavations: A Review of the Finds from South India', in P.L. Gupta and A.K. Jha (eds), *Numismatics and Archaeology* (Nasik).

——— (1989), 'Salankayana Coins from Ghantasala, District Krishna, A.P.', in Devendra Harida (ed.), *Ajaya Sri* (Delhi).

——— (1996), 'Coins from Pedavegi Excavations 1985–87', in A.V.N. Murthy (ed.), *Studies in South Indian Coins*, Vol. I (Madras).

Sastry, P.V.P. (1994), *Satavahana Epoch: A New Light* (Hyderabad).

Sastry, T.V.G. *et al.* (1990), *Vaddamanu Excavations (1981–85)* (Hyderabad).

Schwartzberg, Joseph (ed.) (1990), *A Historical Atlas of South Asia* (New York).

Sewell, Robert (1882), *List of Antiquarian Remains in Madras Presidency* (Madras).

Shastri, A.M. (ed.) (1972), *Coinage of the Satavahanas and Coins from Excavations*.

——— (1999), *The Age of the Satavahanas*, Vols I and II (New Delhi).

Subramanyam, R. (1964), *Salihundam: A Buddhist Site in Andhra Pradesh* (Hyderabad).

——— (1968), *Guntupally Inscription-Brahmi Inscription of Kharavela* (Hyderabad).

Thurston, Edgar (1894), *Roman Indo-Portuguese and Ceylon* (Madras).

Vanaja, R. (1983), *Indian Coinage* (New Delhi).

Waheed Khan, A. (1963), *A Monograph on Yeleswaram Excavations* (Hyderabad).

Warmington, E.H. (1974), *The Commerce between the Roman Empire and India* (Delhi).

Yazdani, Ghulam (1914), *Proceedings of the Hyderabad Archaeological Society*.


* * *

అధ్యాయం - 12

# కళ, వాస్తు, ప్రతిమా లక్షణాలు

ప్రాచీన చారిత్రక ఆంధ్రదేశంలో కళ, వాస్తు, ప్రతిమా లక్షణాలు పరిణామం చెందిన తీరును ఈ అధ్యాయంలో పరిశీలిస్తాం.

## పౌరభవనాలు, ప్రజోపయోగ నిర్మాణాలు

◆ ఇ.శివనాగిరెడ్డి ◆

'లౌకిక' (పౌర) అనే పదాన్ని ఇక్కడ వాడడంలో ఉద్దేశ్యం "మతానికి సంబంధించినవి కావు" అని తెలియచేసేందుకే. మతేతరమైన కార్యకలాపాలకీ ప్రయోజనాలకీ, వాడే భవనాలనన్నిట్నీ ఈ అర్థంలోనే కలిపి చర్చించడం జరుగుతుంది. పౌర స్థలాన్ని నివాస ప్రాంతాలనీ, ప్రజోపయోగకట్టడాలనీ స్వదేశీయ గ్రంథాలు భావిస్తాయి. ప్రాచీన బ్రాహ్మణ మతగ్రంథాలు అలాంటి కట్టడాలను, గృహ/ నివాస అని సాదావాస యోగ్యనిర్మాణాలకి వర్తించే పదాల్నివాడతాయి. గిడ్డంగులకు శాలాగారాలు అనీ, ధాన్యం కొట్లకి కోష్ఠాగారాలని, విశ్రాంతి గృహాలకు మిషద్య అని, గోవుల కొట్టాలకి గోశాలలనీ, జలాశయాలకి సేతుబంధ అనీ, చెరువులకి తటాక, నూతులకు కూప అనీ పదాలు ఉండేవి. అంతేకాకుండా, ప్రాచీన బౌద్ధ గ్రంథాలు లౌకికవాస్తు వివిధ రకాల కట్టడాలతోపాటు పెద్దపట్టణాలకి నగర అనీ, తోటలకి ఆరామ అనీ, నివసించే ఇంటికి నివేశనగేహ అని, దుకాణానికి అపణ అనీ, క్రీడా మందిరానికి క్రీడాగారం అనీ, నూతికి ఉపదాన అనీ, తూములకి నిద్దమన అని (వేరే విభాగంలో ఉండే రకరకాల భవనాలకి) వ్యవహరించేవారు.

మన చర్చలో మొదటిభాగం వివిధ రకాల నివాస భవనాల గురించీ, ప్రజోపయోగ కట్టడాల గురించీ పరిశీలిస్తుంది. ఈ భవనాలు సొంతంగా వాడుకునేవీ కావచ్చు, సమూహం మీద వాడకంలో ఉండేవీ కావచ్చు. నివాసాలకి, సామూహికంగా నలుగురికీ ఉపయోగపడేవీ అయి వుండచ్చు. నివాస ఆవాసాలకు తోడుగా వంట పొయ్యిలు, చెత్తగోతులు, పశువుల దొడ్లు, గాదెలు లేక పశుగ్రాస నిలవస్థానాలు, కంచెలు, దుకాణాలు, రాకపోకల దార్ల లాంటివి ఉంటాయి. ఆంధ్రదేశంలోని అనేక తావుల్లో నవీన శిలాయుగ, బృహచ్ఛిలాయుగ, ప్రాచీన చారిత్రక, తొలిమధ్యయుగ స్థాయుల ఆవాసాల్లో ఇవి కనిపిస్తాయి.

ఆంధ్రదేశంలో ప్రాచీన చారిత్రక దశలో భవన నివాసం, ప్రజోపయోగ కట్టడాల పరిణామం లోహాల గురించిన పరిజ్ఞానంతో అనుసంధించుకుని ఉంది. ఈ పరిజ్ఞానం వల్ల రకరకాలలోహం పనిముట్ల ఉత్పత్తి వచ్చింది. ఆ పనిముట్లు రకరకాల పరిమాణాల్లో, ఆకారాల్లో ఉండేవి. తొలి చారిత్రక కాలంలో భారీస్థాయిలో ఉత్పత్తి అయేవి (శర్మ1990 :110) పంటలు పండించడానికి కళలతో వృత్తులూ విస్తరించడానికీ ఇనుము సాంకేతిక పరిజ్ఞానం, రాజకీయ వ్యవస్థకంటే మిన్నగా (ఇదీ బహుశ అంతో ఇంతో పాత్ర పోషించివుండవచ్చు, అది వేరే విషయం) అవసరమైన పరికరాల్ని అందించింది (త్రిపాఠి 1990 : 195). చాలప్రాచీన చారిత్రక స్థిరవాసాలు మొదట్లో చరిత్ర సంధి యుగం నాటి గ్రామీణ నివాసాలకంటే పెద్ద తేడాగా ఉండేవి కాదు. కాని తర్వాత తర్వాత పట్టణాలుగా మారేయి. ధరణికోట, కోటిలింగాల, సాతానికోట, వీరాపురం, నాగార్జునకొండ లాంటి స్థావరాలు పెద్ద నదుల సమీపంలో ఉన్నాయి. మరి ధూళికోట, పెద్దబంకూరు, కొండాపురం, నేలకొండపల్లి లాంటివి లోతట్టు ప్రాంతాల్లో చిన్ననదుల గట్టునా లేదా ఆపరిసరాల్లోనే ఉన్నాయి. ఆ రకంగా ఒంద్రుమట్టి చేరి నేలలు రానురాను వ్యవసాయం అభివృద్ధి చెందడానికి దోహదం చేశాయి. దాంతో ఈ స్థావరాలకి అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందింది. అనేక వృత్తులు, సాంకేతిక నైపుణ్యాలు విస్తరించడానికి దోహదం కలిగింది.

ఈ దశలోనే ఈ కేంద్రాలు ఒక క్రమరీతిలో భవన నిర్మాణకార్యకలాపాలకీ పెద్ద కార్యస్థలాలు అయ్యాయి. వీటిలో కొన్ని ముఖ్యమైన వాణిజ్యమార్గాల్లో ఉండేవి. అంటే అవి మొత్తంగా ఆ ప్రాంతంలోని అభివృద్ధి చెందిన స్థలాలలో అల్లుకుని వుండేవన్నమాట. మెరుగైన సంవర్గ మార్గాల గురించీ, విస్తారమైన గని పనులు, నగదు ఆర్థిక వ్యవస్థ మెరుగుదల, స్థానిక

పాలనా స్థావరాల ఏర్పాటు బౌద్ధ మత ప్రవేశం ఈ నేపథ్యంలో జరిగేయని అమితారే అంటారు. వీటన్నిటిలో ఒక రకమైన సామాజిక పరిస్థితి రూపుదిద్దుకుంది. దీని వల్ల తొలినాటి ఆంధ్రదేశంలో నగర కేంద్రాలు మరింత పెరగడానికి పునాది ఏర్పడిందనీ ఆవిడ అంటారు (రే. 1978 : 35, సర్కార్ 1987 : 631-41).

ధరణి కోట - అమరావతి, కోటిలింగాల, ధూళికట్ట, నాగార్జున కొండ లాంటి చోట్ల అభివృద్ధి చెందిన పట్టణ ప్రణాళికలున్నట్టు కనిపిస్తుంది. అర్ధనగర ఆవాసాలు కొన్ని సాంప్రదాయకంగా ఉన్నా వ్యవసాయ స్వభావాన్ని నిలబెట్టుకున్నాయి. మరికొన్ని సువ్యవస్థీకృత, దుర్గ పరిరక్షిత పట్టణాలుగా, నగరాలుగా వెలిశాయి.

ఈ నేపథ్యంలో రకరకాల నివాస భవనాలని పరిశీలించాలి. క్రీ.పూ. సుమారుగా నాల్గో శతాబ్దం నుంచి క్రీ.శ. నాల్గో శతాబ్దం దాకా మధ్య ఉన్న కాలంలో వీటి తీరు పరిశీలించాలి. అప్పుడే చరిత్ర సంధియుగంలో నిర్మాణానికి నివాసభవనాలకి ఉపయోగించిన సాంకేతికాభివృద్ధి స్థాయి ఎంతటిదో, ఏమేరకు ముడి సరుకుల్ని వాడేరో మనం బోధపరచుకోగలం. మొత్తంమీద చూస్తే ప్రాచీన చారిత్రక స్థావరాలలో చక్కగా తీరైన ఉమ్మడి నివాసాలు, కర్మాగారాలు, రహదార్లు, చుట్టూతా కంచెల ఆవరణ ఉన్న భవన సముదాయాలు, నీటిసరఫరా, పారిశుద్ధ్య నిర్మాణాలు ఉండేవి. వీటికితోడు ప్రజోపయోగార్థం నిర్మించిన కట్టడాలు అంటే వలయాకార రంగస్థలం, విశ్రాంతి మందిరాలు, సామూహిక స్నానఘట్టాలు ఉండేవి.

ఆంధ్రప్రదేశ్‌లో జరిపిన తవ్వకాలు ప్రాచీన చారిత్రక దశ నాటి పౌరనిర్మాణాల గురించి చాలా ఆసక్తికరమైన అంశాల్ని వెలుగులోకి తెచ్చాయి. శిల్ప రూపాలు ముఖ్యంగా అమరావతి లాంటివి, ఆనాటి సాహిత్యం పుష్కలమైన సమాచారాన్ని అందిస్తాయి. శిల్పంలో కనిపించే సమాచారాన్ని, సాహిత్యంలో ఉన్న వర్ణనల్నీ పరస్పర సాదృశ్యంతో పరిశీలించడానికి వీలుకలుగుతుంది. నివాస కట్టడాలలో సాదాకుటుంబాల నుంచి అంగరంగ వైభవంగా ఉండే భవంతులదాకా ఉన్నాయి. వీటికి తోడుగా అదనపు కట్టడాలు ఉన్నాయి. బంకమట్టి పూత తడికలతోనో, మట్టితోనో, ఇటుకలతోనో, రాతితోనో గోడలు కట్టేవారు. ఇంటిపైకప్పు రెల్లుగడ్డితో వేసేవాళ్లు. లేదా ఇటుకలతో, రాతితో వేసేవాళ్లు. దానికి చెప్పా చేసేవాళ్లు లేకపోతే పెంకులు కప్పేవాళ్లు. నేల మట్టి దిమ్మసాతో ఉండేది. లేకపోతే సున్నం పూతతో ఉండేది. సున్నం మలామాతోఉండేది. కాకపోతే ఇటికలు, పెళ్లల రాళ్లు కలిపిన చప్టా ఉండేది. కంకర రాళ్ల సాదా పునాదులు మీద నిర్మాణాలు లేచేవి. భూమిలోకంటా తవ్విన నూతుల్లోనుంచి నీళ్లు తోడుకునేవాళ్లు.

ఇళ్లలోపలే నిలువ తొట్లు, ఇటుకల నీటి తొట్లు ఉండేవి. వ్యర్థాలు తూములగుండా బయటికి పోయేవి. అవి పైన మూతతోనూ ఉండేవి, వెల్లడిగానూ ఉండేవి. నడవడానికి సాఫీగా దారులు, సులభంగా రవాణాకి సులభంగా మార్గాలు ఉండేవి. ఒకదానితో ఒకటి అనుసంధించుకునే దారులు చాలాఉండేవి. మొత్తం స్థావరాన్ని చుట్టుకునేటట్టు వాటిని ఏర్పాటు చేసుకునే వాళ్లు. కార్ఖానాలు, చక్రాకారపు ప్రేక్షకాగారాలు, ఉమ్మడి స్నానఘట్టాలు లాంటి ప్రజోపయోగ కట్టడాల్ని ఈ దశలోనే నిర్మించడం జరిగింది. చక్కని ప్రణాళికలో నిర్మించిన పట్టణాలకి మంచి ఉదాహరణలు ధూళికట్ట, నాగార్జున కొండలు. దాదాపు సకల సౌకర్యాలతో వీటిని నిర్మించారు.

"మిళిందపన్హ" అని ప్రాచీన బౌద్ధ గ్రంథం ఉంది (పేజీలు 1-34). కొత్త పట్టణాన్ని, నగరాన్ని నిర్మించడానికి అతిముఖ్యంగా అవసరమయిన లక్షణాలు ఏమిటో ఇది వివరిస్తుంది. మొదటగా స్థలం ఎంపిక చెయ్యడంనుంచి చివరిగా దారులు ఏర్పాటు చెయ్యడం దాకా వివరాలు ఉన్నాయి.

నగరాన్ని నిర్మించదలచిన స్థపతి మొదట ఆహ్లాదకరమైన స్థలంకోసం వెతుకుతాడు. అది దోషరహితంగా ఉండాలి. దానితో గుట్టలు, గొంతులు వుండకూడదు. నేల మెరకపల్లాలతో వుండకూడదు. రాళ్లు రప్పలు వుండకూడదు. ఎవరైనా దాడిచేసేటట్టు వెల్లడిగా వుండకూడదు. రికాబులతో, కూచిపరికరాలతో సన్నద్ధమై అక్కడ ఒక చక్కటి తీరైన నిర్మాణం కోసం సాగుతాడు. అది కానాలుగా విభజితం అయివుంటుంది. అగడ్తలు తవ్వి వుంటుంది. దానికి ప్రాకారాలు ఉంటాయి. పటిష్టమైన ద్వారాల గృహాలతో, బురుజులతో ఉంటుంది. విపణి స్థలాలు, శృంగాటాలు, వీధిమొగలు ఉంటాయి. ఆరామాలు చక్కగా పొందికగా ఉంటాయి. తోటలు, సరస్సులు, పద్మ వనాలు, నూతులు ఉంటాయి. అనేక దేవతల ఆలయాలు ఉంటాయి. అలా నగరం వైభవోపేతంగా అమరేక, అతను మరో తావుకి వెడతాడు.

ఆంధ్రదేశంలో తవ్వకాలు జరిపిన నగర కేంద్రాలలో ఈ లక్షణాలు చాలామట్టుకు కనిపించాయి. అంచేత అలాంటి గ్రంథస్థ సాంప్రదాయాలు స్థపతులకు, నగర యోజకులకు, నిర్మాణ నిపుణలకు (ఇంజనీర్లు) అందు బాటులో ఉండే ఉంటాయి. అవి తరతమ భేదాల అస్తిత్వంతో మనకు అందుబాటులో ఉన్నాయి. కోటిలింగాల (కృష్ణశాస్త్రి 1983, 126), ధూళికట్ట (ఇదే ఆధారం 136-138), పెద్దబంకూరు (ఇదే ఆధారం 139-43), కప్పారావు పేట (ఇదే ఆధారం 125-126), పాలకొండ (ఇదే ఆధారం 129-130), కొండాపూర్ (యాజ్దాని 1941 : 1971 -85; సేన్ 1984), పెద్ద మరూర్ (బి. సుబ్రహ్మణ్యం 1986 : 338), క్యాథూర్ (ఇదే ఆధారం 338), నాగార్జునకొండ (ఆర్.సుబ్రహ్మణ్యం1987:13), వీరాపురం (టి.వి.జి.శాస్త్రి 1984 : 1-6), ధరణికోట (శర్మ 1982 : 8), అమరావతి (ఇదేఆధారం : 9), సాతానికోట (ఎస్.సి. ఘోష్ 1986:98-99) లాంటి తావుల నుంచి ఇందుకు తగ్గసమాచారం లభ్యమైంది.

రకరకాల నివాస కట్టడాల ప్రణాళికలు వుండేవి. వృత్తాకార కట్టడాల నుంచి చదరం, దీర్ఘచతురస్రాకారం దాకా వైవిధ్యంగా ఉండేవి. చతుర్భుజాకృతి ఆశ్రమాలని, నివాసాల్ని, సత్రాల్ని, ఉశవదత్తదానం చేసినట్టు నాసిక్ శాసనం ప్రస్తావించడం గమనార్హం (శివరామమూర్తి 1977). కోటి లింగాల కొండాపూర్; సాతానికోట, పెద్దమరూర్, కాతూర్, వీరాపురం, నాగార్జునకొండ లాంటి చోట్ల దీర్ఘచతురస్ర నమూనా నివాసాలు కనిపించాయి. కోటిలింగాల సాతానికోట, కప్పారావుపేట, నాగార్జున కొండలాంటి చోట్ల, చతురస్ర నమూనాలో నిర్మించిన ఇళ్లు ఉన్నాయి. ధరణికోటలో అసలైన 'చతుశ్శాల' రకం కనిపించింది (కృష్ణశాస్త్రి 1983 : 136-38). అలాగే నాగార్జునకొండలోనూ కనిపించింది (ఆర్.సుబ్రహ్మణ్యం 1987 : 13-15). అమరావతిలో ఉద్భావి శిల్పాలు ఉన్నాయి. ఆనాడు అమలులో ఉన్న అసలైన ఇళ్ళకి సంబంధించి ఇవి కొంత సమాచారాన్ని అందిస్తాయి. 'మత్తవిందక, కవికుమార, సోమనస్స, జాతక' ఫలకాలు వృత్తాకార, చదర, దీర్ఘచతురస్ర కుటీరాల్ని చిత్రిస్తాయి (శివరామమూర్తి 1977 ప్లే XVLII.2). గుమ్మాలు, కిటికీలు, మేడమీద వసరాలు, ప్రహరీగోడలు ఉన్న రెండంతస్తుల, మూడంతస్తుల రాజప్రాసాదాలుకూడా కనిపిస్తాయి.

ఆనాటి స్థపతి నివాసయోగ్యమైన స్థలాల్ని ఎంపిక చేసేవాడు. కొన్ని ఇళ్లని ఏకాఏకి నేలమీద ఆధారశిల (bed - rock) మీద కట్టేసేవారు. కొన్నింటికి నేలలో గట్టి పునాది వేయడం జరిగేది. భారాన్ని కింద ఉన్న భూమి మీదకు చేరవేసే పద్ధతిలో ఇది వుండేది. స్థావరాలలో ఎగుడుదిగుడు మట్టాలు నివారించడానికీ కట్టడాల దృఢత్వాన్ని బలోపేతం చెయ్యడానికీ ఇలాచేసేవారు. కొండాపూర్ (యాజ్దాని 1941 : 171 - 85), ధరణికోట (శర్మ 1982 : 8) లాంటి చోట్ల ఉన్న నిర్మాణాలు నేరుగా నేలమట్టం మీద నుంచి లేచినవే. వీటికి నేల లోపల ఏ పునాదులూ లేవు. ధూళికట్టలో ఇళ్లు బాగా దట్టించిన మట్టి మీద కట్టారు. నేలమీద ఏకాఏకీ నిర్మించిన ఆవాసాలు అవుకుగా ఉండడం ఆవాస్తు శిల్పులు గమనించి ఉంటారు. అంచేత తగినంత గట్టి పునాదులు ఏర్పాటు చెయ్యాలని భావించివుంటారు (కృష్ణ శాస్త్రి 1983: 137). ఇటుక కట్టడాలకి పునాదుల్ని నేలలోపల ఒకటి రెండు వరసల్లో బంకమన్ను మీద కంకరతో నింపి వేసేవారు. కోటిలింగాల, ధూళికట్ట, కప్పారావుపేట, పొలకొండ, పెద్దబంకూర్, క్యాతూర్, నాగార్జునకొండలలో కంకర రాళ్ల గానుగ సున్నం పునాదులు కనిపించాయి. క్యాతూర్‌లో పునాదుల్ని సహజ మొరం మట్టానికి వేసేవారు. పెద బంకూరు, సాతానికోటలలోని సహజ ఆధారశిలవాసం పునాదిగానూ పనికి వచ్చేది, భవనాల మట్టంగానూ పనికి వచ్చేది. సాతానికోటలో ఓ భవన సముదాయం ఉంది. 0.44 మీటర్ల లోతులోఉంది. మెర్రంతో, కంకర చిన్నరాళ్లతో నింపి ఉంది. దిమ్మిసా చేసిన అడుగు గట్టి పునాదిగా పనిచేస్తూ భారీ ఇటుక గోడలని తట్టుకునేటట్టు ఉంది.

భవనాల పునాదులు ఎక్కువగా రెండు మూడు పొరల కంకరాళ్లతో ఉండేది. అవి బంక గిలాబాతో ఉండేవి. దాని మీద ఇటుకలగోడల్ని కట్టేవారు - నాగార్జున కొండలో మాదిరీ (ఆర్.సుబ్రహ్మణ్యం 1987:13-21). కోటిలింగాల ధూళికట్ట,పెద్ద బంకూర్, పొలకొండ, కప్పారావుపేట, సాతానికోట, నాగార్జునకొండలాంటి చోట ఇటుకల ఇళ్లు కనిపించాయి.

## గోడలు

అమరావతి తవ్వకాలలో బంకమన్ను పూత తడికల గోడలున్నట్టు తెలిసింది (శర్మ 1982 :8) బంకమన్ను పూసిన తడికకు "సుధామట్టిక లేపన" అనే మట్టితో వెల్లవేసినట్టు బౌద్ధగ్రంథం "చుల్లవగ్గ" (వాల్యూం. VI 3:11) ప్రస్తావిస్తోంది. పెద్దబంకూరు, కొండాపురం, కోటిలింగాల, నాగార్జునకొండలలో తడిమట్టి ముద్దల్ని గమ్మగా పేర్చి ఎండపెట్టి కట్టిన గోడలు ఉన్నట్టు తెలిసింది. కొయ్యగుంజలు, గుంతలు ఈ గోడల పరిధిలో కనిపించాయి. రెల్లు పరచే కప్పులకి అనువుగా ఉండే కొయ్యచట్రాలకిగాను గుంజలు పాతడానికి అవి అవసరం.

పోలకొండలో దిగువ ఇటుకల వరసకి పదిసెంటిమీటర్ల వెడల్పుగల దాటువొంపువుంది. అది గోడలనుంచి ఇవతలకి పొడుచుకువచ్చినట్టు ఉంది. అదొక అరుగులాగా, కుడ్యపాదంలాగా ఉంది. ఈ ఏర్పాటు వల్ల పునాది మీద పడే బరువు ఒక్కచోటనే కూరుకుపోదు. గోడల మందం కూడా 0.50 నుంచి 0.90 మీటర్లదాకా మారుతూ ఉండేది. సాతానికోట, పొలకొండలలో వెడల్పు 0.50, 0.55 మీటర్లు ఉంటే, ధూళికట్ట, కోటి లింగాలలో ఆ మందం 0.80 మీటర్లు ఉంది.

ఓ గదినో, గదిలో భాగాన్నో మరోదాని నుంచి వేరుచేస్తూ భారాన్ని తగ్గించే విభాజక గోడలు ఉండేవి. ఈ గోడలు ఒంటి ఇటుక మందంతో నిర్మించినవి. సాతానికోటలో ఈ విభజన వెడల్పు 0.40 ఉంది. సాతాని కోటలో ఇటుకల్ని రెండు వరసలుగా దగ్గరగా బిగించడం దానిమీద లంబంగా ఇటికను పెట్టడం ఉంది. దాంతో గోడమందం, దాని 'బెందడి'తో సున్నం, ఇసుకల మిశ్రమం (morter) కలిపి 0.90 మీటరు తేలింది. ధూళికట్ట, నాగార్జునకొండలందు చతురస్ర దీర్ఘచతురస్రాకార గదులు ఉంటాయి. ఇవి 4 × 4 మీటర్లనుంచి 12 × 17 మీటర్ల వైశాల్యంతో ఉంటాయి.

(కృష్ణశాస్త్రి 1983 : 136). నాగార్జునకొండలో (అర్.సుబ్రహ్మణ్యం1987 : 15). చతుశ్శాల అని పిలిచే విలక్షణమైన ప్రణాళిక కనిపించింది. నాలుగు దీర్ఘచతురస్రాకార శాలలు (చావిళ్లు) నాలుగు ప్రధాన దిశలలోను ఉంటాయి. మధ్యలో వెల్లడిగా ఉండే పెరడు ఉంటుంది. కొంచెం మార్పులతో ఇదే నమూనా నాగార్జునకొండలో ఉంది (అర్.సుబ్రహ్మణ్యం 1987: 5). ఇక్కడ మధ్యలో ఒక సువిశాల మైన చదరపుశాల, దానికి నాలుగు మూలల్లోనూ నాలుగు గదులు ఉన్నాయి. మొత్తం నిర్మాణం చుట్టూతా అన్ని వేపులా అయిదు అరల వరసలు ఉన్నాయి. మరో భవనం ఉంది, ఇందులో ఒకటి రెండు గదులు ఉన్నాయి. ఇరుకుగా ఉండే ముందు భాగం, వసారా ఉన్నాయి. వెనక తట్టున తగినంత వెల్లడి జాగా ఉంది. అది బహుశా వంట కోసం కేటాయింపై ఉండాలి (ఇదే ఆధారం, 12).

నాగార్జున కొండలో సంపన్నుల ఇళ్లు ఇటుక గోడలతో కట్టినవి. కడపరాళ్లు చుట్టూతా పేర్చి ఉంటాయి (ఇదే ఆధారం). గోడలు చెమ్మగిల్లిపోకుండా వేసుకుందుకు ఇలా చేసిఉంటారు. తర్వాత ఆ గోడల్ని సున్నంతో, గోడలలోపల ఉబ్బెత్తు చెక్కడాలు ఉన్నాయి. కొన్ని చోట్ల గోడలపైన గుంజ గుంతలు, పొలకొండలో ఉన్నట్టు, కనిపించాయి (కృష్ణశాస్త్రి 1983 :130). ధరణికోట (శర్మ 1982 : 8-9), సాతానికోట (ఎస్.సి. ఘోష్ 1986 : 941), నాగార్జునకొండ (అర్. సుబ్రహ్మణ్యం 1987 : 12) లాంటి చోట్లా ఇలా కనిపించాయి. కప్పు కొయ్యచట్రాలని పట్టుకుని వుంచేందుకు ఇవి ఉన్నాయి. అయితే, ఈ దశనాటి భవన నిర్మాణంలో చాలా సామాన్యంగా ఉండేపద్ధతి భారాన్ని మోసే ఇటుకగోడల నిర్మాణమే .

క్యాతూర్, నాగార్జునకొండలాంటి తావులలో కంకరతో బంక మట్టి పెళ్ళలతో కట్టిన గోడలు ఉన్నాయి. క్యాతూర్‌లో (అర్. సుబ్రహ్మణ్యం 1987 : 315) పదునుచేసిన ఎర్రకంకరలదిమ్మలలో నిర్మాణాలు ఉండేవి. ఈ దిమ్మలు మధ్యస్థ పరిమాణంలో ఉండేవి. వీటిని చెందడిలో ముక్కలు చేసిన బంకమట్టి పెళ్లలతో గులకరాళ్లలో మిశ్రితం చేసేవారు. నాగార్జున కొండ స్థలంలో రెండు మీటర్ల మందం గోడలతో కంకరరాళ్లతో కట్టిన ఇళ్లు ఉన్నాయి (ఇదే ఆధారం 4-7) . ఈ గోడల్ని వడంబం సరి కొలతతో కట్టి ఉంటారు. నిటారు గీతని కావలసిన మేరకు ఎత్తు తీసికెళ్లేవి ఈ సాధనాలు. ఏలేశ్వరం తవ్వకాలలో ఎర్రమన్ను వడంబాలు (Plumbbobs) లభ్యమాయయి. సంపన్నుల గృహాలు, రాజభవంతులు స్థిరత్వం, దృఢత్వం, మన్నిక అనే జీవయోగిక అవసరాల్ని దృష్టిలో ఉంచుకుని నిర్మించారు. అంతేకాదు ఆ గోడలు అదాహ్యంగా (fire - resistans) వాతావరణ మార్పుల్ని తట్టుకునేటట్టు వుండేవి. సాదాసీదా జనాల ఇళ్లల్లో అలా వుండేవికాదు. మామూలు జనుల ఇళ్లు అగ్నిప్రమాదాలకి, ఇంకా అలాంటి ప్రమాదాల ఆటుపోట్లకి గురవుతూ ఉండేవి. లేకుంటే వాటిని కట్టిన సరకులు అలాంటివి, నశ్వరమైనవి దాంతో తడవ తడవకి బాగుచేతలు అవసరం అయేవి.

మట్టి బెందడిని గోడల వరసలలో సమాంతరంగా పరచేవారు. ఇటుకనో రాతినో, బంకమన్నునో చాలా గోడలకి అడుసుగా విధాయకంగా వాడేవాళ్లు. సున్నం బెందడిని గోడకట్టడానికి వాడిన ఒకే ఒక సందర్భం సాతాని కోటలో కనిపించింది (ఎస్.సి. ఘోష్ 1986 :99). సమతల పీతకలయిక దగ్గర మరింత వటువైన చెందడిని వాడడం ద్వారానో, బలాన్ని చేర్చడం ద్వారానో విడి ఇటుకల బిగుతు సామర్థ్యం పెంచవచ్చని రానురాను బేలుదార్లు గుర్తించారు. అందుచేతనే గట్టి సున్నపు బెందడిని సాతానికోటలో వాడి ఉంటారు. సున్నం బెందడికి పరచుకునే సామర్థ్యము ఉంటుంది. ఇటుకలు నీటిని పీల్చుకుండానూ చేస్తుంది. ఇటుకల్ని గట్టిగా పట్టిఉంచుతుందికూడా. అదీగాక బీటలు వారకుండా అదుపు చేస్తుంది. వాననీరు ఇంకకుండానూ చేస్తుంది (హెండ్రీ 1987:31).

## ఇళ్ల పైకప్పులు

ఇళ్లపైకప్పులు అర్థిక స్తోమతని బట్టి ఉండేవి. పేదలు సాదారెల్లు గడ్డికప్పుతో తృప్తిపడేవారు. శాకాలతోగాని గడ్డితో తయారైన పదార్థాలని ఇందుకు వాడేవాళ్లు. సంపన్నులు రకరకాల పెంకుల్ని వాడేవాళ్లు (అర్.సుబ్రహ్మణ్యం. 1987 : 1-21). పాతిన గుంజలకి కొయ్యదంతెలు వేసి రెల్లుకప్పువేసేవారు. దంతెలమధ్య కొయ్యపలకల్ని పెట్టేవారు. ఏమంటే దూలాలు మధ్య ఎడం ఎక్కువ ఉండేది. అప్పుడా కొయ్యపలకలమీద రెల్లు గడ్డిని పరిచేవారు. దానిమీద నీరు ఇంకకుండా అదుసుపొరని కప్పేవారు.

కప్పులు చదునుగానో, శంకువు ఆకారంలోనో, అర్ధగోళంగానో రకరకాలుగా ఉండేవి. చివరి రెండు ఆకారాల్లోనూ ఒకదానిమీద ఒకటిగా గడ్డిమోపుల్ని పెట్టి పరచేవారు. వాననీటిని హరించేటట్టు ఈ బాపతు కప్పు నిర్మాణం ఇవాల్టికీ ఆంధ్రదేశపు తీరస్థ ప్రాంతాల్లో చూడవచ్చు (రే1964: 1-5). నాగార్జున కొండలో కొన్ని ఇళ్లకి చదును రాతిపలకల కప్పులు కొయ్యదూలాల మీద ఉన్నాయి. సరైన వాలులో ఉన్నాయి (అర్.సుబ్రహ్మణ్యం 1987 :12).

అమరావతిలో కవికుమార, సోమనస్స, మత్తవిందక జాతక పలకలు వృత్తాకార, దీర్ఘచతురస్ర, నలుచదరం ఇళ్లు ఉన్నట్లు తెలియచేస్తున్నాయి. వీటికి అర్థగోళాకారపు కప్పులు, పీపావంపు కప్పులు వక్రరేఖల కప్పులు, క్రమంగా ఉన్నాయి

(శివరామమూర్తి 1977 పేట్ల XLIII.I. XLVIII.2). నాగార్జునకొండలోని శిల్ప ఫలకాలలో శంకువు ఆకారంలో, వర్ణాలతో (ఆకులు) కప్పిన కుటీరాలు, పర్ణశాలలు ఉన్నాయి (రామచంద్రన్ 1938 :ప్లే.XX.ఎ; గోలి 1929 : ప్లే VI. ఎఫ్). తమిళ నాడు మహాబలిపురంలో శిలలో తొలచిన శిల్పపు రెల్లుకప్పునకలు యత్నం కనిపిస్తుంది. ఇది క్రీ.శ. ఏడో శతాబ్దం నాటిది (శ్రీనివాసన్ 1958:12)

ప్రాచీన బౌద్ధ గ్రంథం" "మహావచిగ"లో రకరకాల రెల్లుకప్పుల గురించిన ప్రస్తావన తేటతెల్లంగాఉంది. అసలు కప్పు "చదన" అనేది పణ అని పిలిచే పత్రాలలో గాని, తృణ అనిపిలిచే గడ్డి, రెల్లుతోగాని ఉండేది వేదా 'గిణియక' అనిపిలిచే పెంకులతో ఉండేది. అదీకాదు అంటే తోళ్లతో కూడా కప్పి ఉండేది. కుటీరాల్ని ఓ మేరకు కలపతో (దారుకుటిక) రెల్లుతో (నలగర) గడ్డితో (తినగర, తినకుటిక) పత్తాలతో (వణ్ణికుటిక) నిర్మించేవారు. 'సుధాచందన' కప్పు సున్నంతో ఉండేది. ఇస్తక చందన కప్పు ఇటుకలతో ఉండేది. 'శిలాచ్ఛదన' కప్పు రాతితో ఉండేది.

ధరణికోట (ఐఎఆర్ 1964-65 :3-4), సాతానికోట (ఎన్.సి. ఘోష్ 1986; 98-99), పెద్దబంకూర (ఎఆర్ఎపి 1971-72), నాగార్జున కొండ (ఆర్.సుబ్రహ్మణ్యం 1987-39) లాంటి చోట్ల ఎర్రమన్ను పెంకుల కప్పు ఇళ్ళూ కనిపించాయి. ఈ పెంకులు రెండు, మూడు గాడులతో ఉండేవి. కొన్ని సందర్భాల్లో బెజ్జాలు పెట్టి వుండేవి. వర్తుల మూలలో ఉండేవి. దీర్ఘచతురస్రం పెంకులకి దిగువ ఉపరితలంలో గాడులు ఉండేవి. బిగింపు పనులకీ లేదా పక్కనున్న పెంకువంపు అనడానికీ ఇవి ఉండేవి. కప్పు కొయ్య దూలాల లోపలికంటా పైభాగంలో నిడివి బారునా బెజ్జాల్లోకి సీలలు దిగగొట్టి కప్పు ఇటుకల్ని వాటి స్థానాల్లో అమర్చేవారు (ఎ.ఘోష్ 1989 : 126). నాగార్జున కొండలో పెంకుల్ని పైన చెప్పినట్టు బిగించనేనా బిగించేవారు లేదా పురికొసతోనో, రాగి తీగలోనో వాటిని దూలాలకి కట్టనేనా కట్టేవారు (ఆర్.సుబ్రహ్మణ్యం 1987-13). నాగార్జున కొండ స్థలంలో విశ్వవిద్యాలయ ప్రాంతం సమీపాన ఇటుకలు పెంకులూ తయారుచేసే బట్టీలు తవ్వకాలలో బయటపడ్డాయి (ఇదే ఆధారం 24). గడ్డి కొంతమెరుగు చేర్చి పెంకుల్ని ముచ్చటగా చేసేవాళ్లు. వాటిని మూసలలో పోతపోసి, తర్వాత బట్టీలలో బాగా కాల్చేవాళ్లు.

అయితే, విభిన్న రకాల ఇళ్లు ఏయే కాలాల్లో వచ్చేయన్న కాలక్రమం దశలు అందడం లేదు. కొన్ని బహుళ అంతస్తుల భవనాల్ని చాలా మెరుగైన సాంకేతిక పరిజ్ఞానంలో కట్టేరు. సకల సౌకర్యాలనీ సమకూర్చారు. అమరావతి పలకల్లోనూ నాగార్జున కొండలో ఇంకా మిగిలిఉన్న అవశేషాలని బట్టీ ఈ విషయం గమనించివచ్చు. ఇటుపక్క పెద్ద భవనాలతో బాటే సాదాగా కట్టిన కుటీరాలూ ఆ వారనే ఉండేవి. చాలాతక్కువ మందికి ఆవనరులు అందుబాటులో ఉండేవి. స్వాయత్తమయేవి అంచేత వాళ్లు ధగదాగాయమానంగా ఉండే భవనాల్ని ఆ సాంకేతిక పరిజ్ఞానంతో కట్టుకునేవాళ్లు. సాదాసీదా జనం నివాసం వుండడానికి ఇళ్లు ఎక్కువ ఉన్నాయని చెప్పడానికి కుటీరాల పరిధుల గుంజగుంతలు ఉన్న పురావస్తు సాక్ష్యమే దాఖలా.

జనాభాలో అధికశాతం తమ నివాస గృహాల కట్టడానికి సాదా సాంకేతిక పరిజ్ఞానాన్నే వినియోగించుకునేవారు. ఏదో అందుబాటులో ఉన్న వస్తువులలో వాతావరణ సానుకూల సామాన్యత తమ ఇళ్లని నిర్మించుకునేవారు. మొదట్లో అమరావతిలో కుటీరాలు కనిపించాయి. తర్వాతి దశలో, సాతానికోట, వీరాపురం, నాగార్జున కొండలాంటి చోట్ల కనిపించిన మరింత మెరుగైన కట్టడాలు వచ్చాయి. చివరిదశలో, అంటే క్రీ.శ. మూడో శతాబ్దంలో పూర్వ ఆవాసాల శిథిలాల మీద కుటీరాలు వచ్చాయి. ఇది పొలకొండ, ధూళికట్టలలో కనిపించింది. అంటే ఆదశ చివర్లో నగర పతనం వచ్చిందన్నమాట.

ఆ ఇళ్ళల్లోకి గాలీ, వెలుతురూ గుమ్మాలనుంచీ, కిటికీల నుంచీ వచ్చేవి. కిటికీలు మూడు రకాలుగా ఉండేవి. వేదికావాతాయాన, జలవాతాయన, శిలాక్విచితాయన అని. అమరావతి, నాగార్జునకొండ, శిల్ప ఫలకాలని బట్టి ఈ విషయం తెలుస్తుంది. ఇక సౌకర్యాల విషయానికొస్తే గదుల్లో సమతల నేలలు ఉండేవి. పొయ్యిలు ఉండేవి. గాదెలు ఉండేవి. నీటి సరఫరా ఉండేది. పారిశుధ్య సౌకర్యాలు ఉండేవి. బావులు ఉండేవి.

## నేల (ఇంట్లో)

ఇంట్లో గదుల్లో వసారాల్లో నేలలు రకరకాల పదార్థాలతో అమరి వుండేవి. నాగార్జున కొండలో దిమ్మిసా చేసిన మట్టి నేలలు ఉన్నాయి (ఆర్. సుబ్రహ్మణ్యం 1987:15). ఇక్కడ రెండు, మూడు అంగుళాలమేర నేలలోపలికి కంకర పరచే వారు. దానిమీద సున్నం గచ్చు చేసేవారు. ఇలాంటి రకాల నేల మన్నిక తక్కువ. దాంతో మరింత మెరుగైన పద్ధతులు వచ్చాయి. ఇటికల పేర్పు నేలలు ఉండేవి (పెద్దబంకూర్, ధూళికట్ట, కొండాపూర్.-నాగార్జున కొండలలో కనిపించాయి) లేదా రాళ్లు పేర్చిన నేలలు ఉండేవి (సాతానికోట, నాగార్జునకొండలలో కనిపించాయి). నాగార్జునకొండలో గులకరాళ్లుపేర్పు నేలలు, ధూళికట్టలో సున్నపు దిమ్మిసావి కనిపించాయి. ఆరకంగా నేల పరుపు సాంకేతిక పరిజ్ఞానంలో సాదాసీదా మట్టి దిమ్మిసానుంచి కంకర సున్నం మిశ్రమాల దాకా క్రమరీతి మెరుగుదల వచ్చింది.

సాతానికోట, ధూళికట్టులలో ఇటుకలతో కట్టిన ధాన్యాగారాలు ఉండేవి. అవి తిరగేసిన గరాటా ఆకారంలోనో, పిరమిడ్ ఆకారంలోనో ఉన్నాయి. అవి గట్టి పునాదులమీద కట్టినవి (కృష్ణశాస్త్రి 1983 : 136-38). మరోతావులో ఈ ధాన్యాగారాలు కానాలతో ఉన్నాయి. కప్పులు పెంకులను సాతానికోట దగ్గర ఇలాంటి గాదెల పరిసరాల్లో సీలలు, పెంకులు దొరికాయి (ఎన్.సి.ఘోష్ 1986 : 96 : 99).

ఇళ్లల్లో మంచి పారిశుద్ధ్య ఏర్పాటుతో బాటు సాఫీ నీటి సరఫరా వుండేటట్టు ఆ కాలం నాటి వాస్తు శిల్పులూ, సాంకేతిక నిపుణులూ తగినన్ని జాగ్రత్తలు పాటించారు. శుభ్రమైన ఆరోగ్య ప్రదాయకమైన నీటికోసం నేలలో బావుల్ని తవ్వారు. ఇలా కొత్త పుంత తొక్కడం ఈదశలోనే వచ్చింది. అంతకు ముందు దశలో ప్రజలు ప్రకృతి సిద్ధ నీటివనరుల మీదనే ఆధారపడేవారు.

నిజానికి కొన్ని అవాస ప్రాంతాలు నదీతీరాలలోనే వెలిశాయి. కాని జల గృహ వినియోగం కోసం దగ్గర్లో తవ్విననూతులే ఆధారంగా ఉండేవి. ప్రతి నివాసానికీ దాని నుయ్యి ఉండేది. పెద్ద బావులూ వుండేవి. వీటికి దిగుడు మెట్లు ఉండేవి. ఇవి ప్రజాబాహుళ్యం కోసం. ఆ నూతులకి చుట్టుతా నడకబాటలు ఉండేవి. పునాదులు కదిలిపోకుండా నీరు ఇంకిపోకుండా జాగ్రత్తలు తీసుకునేవాళ్లు. కోటిలింగాల (కృష్ణశాస్త్రి 1983:126), ధూళికట్ట (ఇదే ఆధారం 137:138), పెద్దబంకూర్ (ఎఆర్ఎపి 1970 - 71:1, 1971-72 1-2), 1972-73; 4, 1974 -75:1, కృష్ణశాస్త్రి 1986 : 139-41), నాగార్జున కొండ (ఆర్. సుబ్రహ్మణ్యం 1987: 39) తావుల్లో నీళ్లకోసం నేలలో తవ్విన నూతులు ఎక్కువగా కనిపించాయి.

ఇప్పుడీ విషయాలన్నిటినీ గుదిగుచ్చి చూస్తే ఈక్రమం ఇలా సాగివుంటుందని చెప్పచ్చు. ఒక ఇంటి నిర్మాణం పూర్తయాకనో, లేదా ఇక అవుతుందనగానో ఆ ప్రాంగణంలో నుయ్యి తవ్వడం కోసం నప్పే స్థలాన్ని జల జోస్యుల సలహామేరకు ఎంపిక చేసుకునేవారు. లేదా అక్కడ నీటి నిలవల అనుపానులు తెలిసిన వాళ్లని సంప్రదించేవారు. అప్పుడు ముగ్గురు, నలుగురు బృందం గునపాలతో, పారలతో పనికి నడుం కట్టేది. నీటిజల తగిలేదాకా ఆ తవ్వకం సాగేది. నూతి ముఖద్వారాన్ని తగినంత వెడల్పువుండేలా ఏ లోహం లాంటి దాన్నో చొప్పించి, పరిధిని కురచచేసేవారు. అప్పుడు దానికి ఇటుకలతో వృత్తాకారం ఎర్రమట్టి వరలో మెట్లు బిగించేవారు. మట్టి గోడకీ ఆ ఇటుకలకీ లేదా వరలకీ మధ్య బిగుతుగా కట్టివుండేటట్టు దిమ్మిసా మట్టి కూరేవారు. నుయ్యిపైభాగంలో కాపుదల కోసం పిట్టగోడలు ఉండేవి. చివరగా నూతికి ఓవైపున కొయ్య గుంజల్ని పాతేవారు. ఒకొమ్మిని బిగించేందుకు తగ్గ బలం వుండేటట్టు చూశేవారు. నీటిని బొక్కెన తాళ్లతో తోడుకోవడానికి ఉసులుగావుండే టట్టు అలాంటి ఏర్పాట్లు చేసేవాళ్ళు.

ఇంకిపోకుండా ఉండేందుకు, నివాస ఉపరితలం మలినం కాకుండా ఉండేందుకు నూతుల పునాదుల్ని దున్నని నేలల్లోనే తవ్వేవారు. గసిక ఆకారం ఇటుకలు అనూతిని వర్తులంగా వుండేటట్టు చేసేవి. (కోటిలింగాల, పెద్ద బంకూరు, ధూళికట్ట) అయితే ధూళికట్టలో నలుచదరం ఇటుకల నుయ్యి ఒకటి కనిపించింది. ఈ నూతికి ఆనుకునే ఒక తిన్నె వుండేది. దానిమీద రెండు స్తంభం గుంతలు ఉన్నాయి. బహుశా ఓ కడవకు తాటినికట్టి, లేకపోతే లోహపాత్రను తాటికి తగిలించి కప్పీద్వారా నీటిని తోడుకుందుకు గాను గుంజల్ని పాతడానికి వీటిని తవ్వివుంటారు. గాంధార శిల్ప ఫలకం మీద ఇటుకల బావి అద్వితీయ చిత్రం ఉంది. ఓ అమ్మాయి బావిలో నీటిని తోడుతున్నట్టు అది చిత్రిస్తోంది (ఇంగ్‌హోల్ట్) (1957:103).

కొన్ని సందర్భాల్లో నూతులకి ఎర్రమట్టి వరలు ఉండేవి, పెద్దబంకూర్‌లో కనిపించినట్టు (ఎఆర్ఎపి 1971-72: 1-2; 1972-73 : 4). అక్కడ ఒక నూతిని 4.10 లీటర్ల లోతు తవ్వినట్టు ఉంది. ఇలాంటి నూతులే మాజేరు చేరువలోనూ ఉన్నట్టు తెలుస్తోంది (ఆర్.సుబ్రహ్మణ్యం 1992-93). ఇటికలతో అమర్చినంత బాగాలేకపోయినా ఎర్రమన్ను వరలు చవక. ఆ వరలు కుంభాకారంగా వుండేవి. వ్యాసం 76 సెంటీమీటర్లు, నిడువు 38 సెంటీమీటర్లు మందం 25 సెంటిమీటర్లు, మొత్తం మీద పైనుంచి కింది నేలదాకా నుయ్యి కూలి పడిపోకుండా ఇరవై ఒక్క వరల్ని పెట్టేరు. భద్రతకోసం పిట్టగోడ పైభాగాన్ని తలరాతితో నిర్మించేవారు. అరకంగా అది వర్షపునీరు చొరకుండా నిలువరిస్తుంది కూడాను. నూతి చుట్టుతా గట్టి కంకర్ని దిమ్మిసా చేసేవాళ్లు.

ఈ నూతుల దగ్గర తీనెల దగ్గర, తొట్టెల దగ్గర, దొన్నెల దగ్గర ఇటుకలతో కట్టిన స్నానగృహాలు బయటపడ్డాయి. వాడకం నీరుపోవడానికి పెద్ద బంకరులో మాదిరీ 5 తూములు వున్నాయి. ఇవి వెల్లడిగానూ వుండేవి, మూతలు కప్పే వుండేవి. నాగార్జున కొండలో రాతితో వృత్తాకార, చదర, దీర్ఘచతురస్ర బావులు వున్నాయి (ఆర్.సుబ్రహ్మణ్యం 1987 : 20).

పైన చెప్పుకున్న దాన్నంతటినీ పరికించి చూస్తే, ఆ కాలం నాటివాళ్లు పరిశుభ్రమైన తాగునీటికోసం తపన పడ్డారని, ఆ కారణంగా బావుల్లోకి మరే రకమైన నీరూ పారకుండా జాగ్రత్తలు తీసుకున్నారనీ తెలుస్తుంది. ఈ కాలంలో నూతులు తవ్వకం సాంకేతిక పరిజ్ఞానం కరతలామలకం అయిందనీ, క్రీ.శ. అయిదవ శతాబ్దం దాకా దాన్ని నిలబెట్టడం జరిగిందనీ తెలుస్తోంది.

ఇక భవన నిర్మాణ సాంకేతిక పరిజ్ఞానానికి వస్తే ఈ దశలోవున్న మరో ముఖ్యాంశం పారిశుద్ధ్యం ఏర్పాట్లు. సురక్షితమైన, ఆరోగ్యప్రదమైన వాతావరణాన్ని కల్పించుకోవడం. నగర కేంద్రాల్లో ఇంట్లో మంది పెరిగితే, ఆరోగ్య ప్రమాణాలపట్ల ఎక్కువ

దృష్టి పెట్టడం వచ్చింది. మనుషులు నివశించే ప్రాంతాల నుంచి మురుగునీరు బయటకి పోవడానికి ఏర్పాట్లు వున్నాయి. క్రీ.పూ. మూడవ శతాబ్దం నాటికే కప్పులేని మురికి కాల్వల్ని ఏర్పాటు చేసుకున్నారు. అమరావతిలో ఇది కనిపిస్తుంది (శర్మ 1982 : 8 - 9). మూతలేని మురికి కాల్వలు అనారోగ్యకరంకాదని జనం తెలుసుకున్నారు. దాంతో క్రమంగా ఇటుకలతోనో రాళ్లతోనో మూసివుంచే తూముల్ని కప్పడం మొదలైంది. ఈ మూతుల్ని ఎప్పుడు కావాలంటే అప్పుడు తీయవచ్చు. ఒకవేళ ఏదన్నా అడ్డంపడితే శుభ్రపరచుకోవచ్చు. పెద్ద బంకూరులో తేమ ఇంకిపోయే గుంతలు కనిపించాయి. నిజానికి, ఇళ్లల్లోని తూముల్ని ఈ ఇంకుడు గుంతలకి కలపడం జరిగింది. ధూళికట్టలో ఇలా కలపడం కనిపించింది. అది రెండుగా విభజితం అయింది. మట్టి కాలవలు కూలి పోతూ వుండబట్టి వాటిని ఇటుకలతో బందోబస్తు చేసేవారు. పెద్ద బంకూరులో 1.9 మీటర్లలోపల దిగువ మామూలుగా వుండే మట్టిలోకి లోతైన గుంత వుండడం కనిపించింది. ఇంకుడు గుంతతో కలిపిన తూము కనిపించింది. దానికి ఎర్రమన్ను వరలు బిగించారు. వ్యర్థాలు నేలలోకంటూ దిగకుండా ఎంతటి జాగ్రత్తలు తీసుకున్నారో ఈ ఏర్పాట్లు తెలియజేస్తాయి.

ధరణికోట, అమరావతి, కోటిలింగాల, పెద్దబంకూరు, నాగార్జునకొండలాంటి చోట్ల ఇళ్లకి స్నానాలగదులకి, నూతులకి, ఆవరణలకి కలిపివున్న తూములు కనిపించాయి. పెద్ద బంకూరులో ఇటుకలతో కట్టిన 13.3 మీటర్ల పొడవైన మూత మురికి కాలవ కనిపించింది (కృష్ణశాస్త్రి 1983 : 139 : 141). పక్కగోడల్ని మూడు వరసలు ఇటుకల పేర్పుతో కట్టారు. మధ్య మధ్య అనేక తావుల్లో పక్క బహిర్ మార్గాలు వున్నాయి. 1.7; 2.2, 2.9 మీటర్ల ఎడంలో ఆ మార్గాలు వున్నాయి. నీరు ఎక్కువైనప్పుడు వాటిగుండా పోతుందన్నమాట. చివర దాన్ని లోతైన గుంతకి కలిపేరు. నాగార్జునకొండలో ప్రధానమైన తూముకి కలిపిన గృహం తూము కనిపించింది (ఆర్.సుబ్రహ్మణ్యం 1987 : 39). బహుశా ఆ ప్రధానమైన మురుగునీటి ఏర్పాటే నగరం ముఖ్యమైన మురుగు కాల్వ అయివుంటుంది. మురుగునీటి కాలవను, తూమును జాతకగాథల్లో "నిద్ధమమగ్గ" అని పిలిచారు (కోవెల్, జాతకగాథలు 1 : 425, 495). ఇదే స్థలంలో ఓ ప్రహరీ గోడవుంది. దానికి 2 మీటర్ల వెడల్పు, 7 మీటర్ల లోతువున్న బహిర్మార్గాలు చాలాచోట్ల వున్నాయి. బహుశా వర్షం నీరు పోవడానికి ఈ ఏర్పాటు జరిగివుండొచ్చు (ఆర్.సుబ్రహ్మణ్యం 1987 : 6).

ధూళికట్టలో కమ్మరం పనివాళ్లకి, శిల్పులకి, కుంభకారులకి, చేతి కడియాలు, పూసలు తయారుచేసే వాళ్లకీ చెందిన కర్మాగారాలు వున్నాయని తెలుస్తోంది (కృష్ణశాస్త్రి 1983 : 198). ఇలాంటివే కొండాపూర్‌లో (యాజ్దాని 1941 : 171 - 185), నాగార్జున కొండలలోను (ఆర్.సుబ్రహ్మణ్యం 1987 : 16, 223 - 26, 34) వున్నాయి. కొండాపూర్‌లో ఆసక్తికరమైన అంశం ఒకటి బయటపడింది. అదేమిటంటే భూగర్భంలో మందిరం వున్న ఇల్లు. ఈ భూగర్భమందిరం 1.52 నుంచి 7.62 మీటర్ల లోతుకు వుంది. అదొక కార్ఖానా ప్రాంతంగా గుర్తించారు. రకరకాల ఆకారాల్లో పరిమాణాల్లో వున్న పూసలు, నాణేల మూసలు, ఇనుము కొలుములు వేదికతో వున్నవి, తొట్టెలు ఈ భూగర్భ మందిరంలో కనిపించాయి. అంటే అదొక రకం కర్మాగారం అన్నమాట. నాగార్జునకొండ రాతితో కట్టిన కర్మాగారాలు కనిపించాయి. కంసాలి పనివాళ్లకి, ఇనుము పనివాళ్లకి, కుంభకారులకి, శిల్పులకి చెందినవి అవి. అవి గృహవసతులకి ఆనుకుని వున్నాయి. బంగారు నగల అచ్చులు, ఇనుప కొలుములు, నీటి తొట్టెలు, ఎర్రమన్ను గొట్టాలు, కుంభకరుల బట్టీలు, అనేక దశల్లో మలచడానికి తీరిన శిల్పాలు వుండడంబట్టి అవి కర్మాగారాలు అని తెలుస్తోంది.

ఈ కాలంనాటి లౌకిక కట్టడాల ప్రామాణిక ముద్ర ఏమిటంటే నివాస స్థలాలకి చుట్టూతా ప్రహరీగోడలు వుండడం. రక్షణ, భద్రతల కోసం వాటికి కట్టివుంటారు. దీర్ఘ చతురస్ర ప్రాకారాలు ధూళికట్ట, పెద్దబంకూరు, వీరాపురం, నాగార్జునకొండలలో కనిపించాయి. ఆ గోడల్ని కంకర పునాదులమీద కట్టారు. వాటి మందం 0.065 నుంచి 2 మీటర్ల వరకూ వుంటుంది. వీరాపురం, నాగార్జున కొండలలో ఈ ప్రాకారాల్ని రాతితో కట్టేరు. భవన నిర్మాణంలో ఇదొక ముందడుగు. రాతి గోడల్ని కట్టడం చిక్కుతో కూడుకున్నవని, ఏమంటే తవ్వితీసిన రాళ్లని వడంబం లంబ సూత్రానికి నప్పేటట్టు మలచాలి. ఇదే ఇటుకలతో అయితే తేలిక. ఏమంటే ఇటుకల్ని చేసేటప్పుడే వాటి మూస కొలతలకు లొంగేటట్టు వుంటుంది. జాతకగాథలో ప్రహరీగోడ నిర్మాణం గురించి వుంది (IV : 229). అమరావతి, నాగార్జునకొండల శిలాఫలకాల్లోనూ కనిపిస్తుంది (కృష్ణమూర్తి 1987 : బొమ్మ X - 2).

అలాంటి భవనాల్ని నిర్మించాలంటే ముందుగా వాస్తు శిల్పులు నమూనా రూపొందించుకోవాలి. తర్వాత తగ్గస్థలాన్ని ఎంచుకోవాలి. ఆ నమూనానిబట్టి పెద్ద కందకం తప్పుకోవాలి. పై నుంచి కిందిదాకా మధ్య మధ్య చదునుభాగం వుండేటట్టు మెట్లు కట్టుకోవాలి. ఎక్కడన్నా ఖాళీలు వుంటే వాటిని మట్టితోనో, రద్దు పదార్థాలతోనో పూడ్చాలి. నేలనీ, మెట్లనీ క్రమపద్ధతిలో కట్టాలి. లేకపోతే కోతకు గురై కూలిపోవచ్చు (కృష్ణమూర్తి 1993 : 260).

నాగార్జునకొండ తవ్వకాలలో వేషధారణ గదికి (green room) అనుకునివున్న స్తంభాల మంటపం కనిపించింది (ఆర్.సుబ్రహ్మణ్యం 1987 : 20). దాని చుట్టుతా ప్రహారీగోడవుంది. "విస్సమనశాల" లేదా పుణ్యశాల అని పిలిచే (జాతక గాథలు వాల్యూం 1 : 200) విశ్రాంతి గృహాల్ని అదే సమయంలో నిర్మించారు. నాగార్జునకొండ సందర్శించడానికి వచ్చేవాళ్ల సౌకర్యార్థం వాటిని కట్టారు. నాగార్జునకొండ బౌద్ధ విద్యకు ఆలంబన కదా. వీటిని సున్నపురాతి స్తంభాలతో కట్టారు. కప్పునేల సాఫీ పలకలతో వున్నాయి. ఎప్పుడూ సందర్శకులు వస్తూపోతూ వుంటారు కాబట్టి దాన్ని దృష్టిలో పెట్టుకుని నేలని గులకరాళ్లతో, మిశ్రమంతో కట్టే దూరదృష్టిని వాస్తుశిల్పులు చూపించారు. అప్పుడా నేలమీద గచ్చు చేసేవాళ్లు. దాంతో మన్నిక బాగా వుండేది. తడవ తడవకూ బాగుచేతల అవసరం వుండేది కాదు.

ఘాట్‌లు లేదా స్నానం రేవుల్ని చక్కని సోపానాలతో కట్టేవాళ్లు. దిగడానికి ఎక్కడానికి సులువుగా వుండాలని ఏర్పాటు చేసేవాళ్లు. పండక్కో పబ్బానికో నలుగురూ వచ్చి పుణ్యస్నానాలు చేస్తారు కదా. కృష్ణానదికి అటు గట్టునా, ఇటు గట్టునా వున్న నాగార్జునకొండ, ఏలేశ్వరం లాంటి స్థలాల్లో ఈ ఏర్పాట్లు కనిపించాయి (ఖాన్ 1963 : 24). ఇటీవలనే చందవరంలో మరో స్నానఘట్టం కనిపించింది. ఉమ్మడి స్నానఘట్టం వుంది. బాగా చదును చేసిన వేదిక వుంది. వీటితో బాటుగా ఓ నీళ్ల తటాకం చీడీలు, నీటితొట్టె ఓ నివాసస్థానంలో వున్నాయి (ఆర్.సుబ్రహ్మణ్యం 1987 : 5). కొన్ని కొన్ని రుతువుల్లో నీటిమట్టం హెచ్చుతగ్గులతో వుండేది. అలాంటప్పుడు కూడా స్నాన సౌకర్యాలకి భంగం కలగకుండా వుండేటట్టు మెట్లతో, మధ్య మధ్య చదునుగా వుండేటట్టు కట్టిన భారీ నిర్మాణాలు వున్నాయి. ఆ దశనాటి భవన నిర్మాణ పరిజ్ఞానంలో ఇదొక ముఖ్యమైన అంశం. దాన్నిబట్టి నది ఒడ్డుల్ని నీటి ప్రవాహానికి కోత పాలపడకుండా వుండేటట్టు మెట్లు కట్టడం అభ్యాసం ఆ తాపీ పనివాళ్లకి వుండేదని తెలుస్తోంది.

రవాణా సాధనాలు రకరకాలుగా పెరిగాయి. దాంతో బావులు, దారులు నిర్మించవలసిన అవసరం కలిగింది. ధూళికట్ట, సాతానికోట, నాగార్జునకొండలలో దారులు తీర్చిదిద్దినట్టు, నున్నగా వుండేవి. నాగార్జునకొండలో అయిదు సమాంతర బాటలు వున్నాయి. అవి కృష్ణానదికీ, తూర్పున ఫిరంగిమోటుకీ మధ్య వున్నాయి (అమితరే 1983 : 181). ఆ బాటలకి రెండువైపులా కంకర పరిచారు. భారీ రవాణా రద్దీ కాబట్టి పక్కభాగాల్లో తాకిడి తట్టుకుందుకు ఇలా ఉద్దేశించారు. ఆ దారులకు పక్కసందులూ వున్నాయి. ఇవి నివాస ప్రాంతాల్ని, మత భవనాలనీ, ప్రజాభవనాలనీ కలుపుతూ వుండేవి. అసలీ బాటల్ని ఎలా నిర్మించేవారో తెలియచేసే వివరమైన సమాచారం లభ్యం కాకపోవడం దురదృష్టం. ప్రధాన మార్గాన్ని రాజమార్గం అనిపిలిచినట్టు సాహిత్యకృతులు తెలియచేస్తున్నాయి. అలాగే మహాపథ, తోరణమగ్గ అనే మాటలూ రాజమార్గాన్ని ఉద్దేశించినవే. మామూలు వాటిని వీధులు అనేవారు. సందుల్ని అంతర్వేదులు అనేవారు (జాతక 1 : 189, 199, 200; ఇదే III : 217). బాట వెయ్యడానికి ముందుగా ఆ దారిని చదును చేసేవాళ్లు. బండరాళ్లని, గులకరాళ్లనీ తొలగించేవాళ్లు. (మొదట) బాటను మట్టితో వేసేవాళ్లు.

రాజప్రసాదాలు బహుళ అంతస్తులవి. వాటికి మందిర వసారాలు, కిటికీలు, మెట్లు, ద్వారబంధాలు, ప్రహారీగోడలు వుండేవి. కార్ఖానాలు వాటికి అవసరమైన హంగులతో వుండేవి. అంటే పనిచేసుకునే వేదికలు, నీళ్లతొట్లెలు, కొలుముల లాంటివన్నమాట. నివశించే గృహాలని ఇటుకలతోనో, రాతితోనో కట్టేవాళ్లు. వాటికి చుట్టూతా ప్రహారీగోడలు వుండేవి. కార్ఖానాలు ప్రజోపయోగ నిర్మాణాలు. మామూలుగా వృత్తి నిపుణులు, వర్తకబృందాలూ వాటిని వాడుకునేవారు. వీళ్లు సాధారణంగా నగర శిష్టవర్గ శ్రేణివాళ్లు. అర్ధగోళ ప్రేక్షకాగారాలు, క్రీడారంగ స్థలాలు, ప్రజాస్నానఘట్టాలు ఆరామగృహాలు స్థిరంగావుండే భవన నిర్మాణ సామగ్రితో నిర్మించినవి. విశ్రాంతి వినోదాలకి గ్రామజనులు వాటిని వాడుకునేవారు. తొలినాటి మట్టి దిమ్మిసా నేలల్ని సున్నం మిశ్రమం వాడి గచ్చుచేసి మెరుగుపరచడం వచ్చింది. ఇటుకలతో, వాళ్లతో వాటిని దిమ్మిసా చెయ్యడమూ వచ్చాయి.

ఈ కాలంనాటి లౌకిక నిర్మాణాలకి, ప్రజోపయోగ భవనాలకి వున్న విశిష్ట లక్షణాల్ని ఇలా క్రోడీకరించి చెప్పవచ్చు. సాదానివాస నిర్మాణాలకి మట్టిపూసిన తడిక గోడల స్థానంలో మరింత మెరుగైన సామగ్రిని వాడడం వచ్చింది. ఇందులో మట్టిపూత వుంది. తర్వాత నిర్మాణానికి ఇటుకల్ని రాళ్లని వాడడం వచ్చింది. వీటివల్ల నివాస గృహాల ఆయం పెరిగింది, పటుత్వం వచ్చింది. తొలి చారిత్రక దశలో ఇళ్లకప్పులు రెల్లుగడ్డి కప్పివుండేవి. క్రమేణా ఇటుకలు, రాళ్లు, పెంకులు ఇళ్ల కప్పులకి మంచి సామగ్రి అయాయి. అంతమాత్రాన రెల్లు కప్పులు పోలేదు, అవీ పక్కపక్కనే వున్నాయి. పెంకుల్ని గాదులుపెట్టి, బెజ్జాలుపెట్టి చేసేవాళ్లు. వాటిని బట్టీలలో తయారు చేసేవాళ్లు. కొయ్యచట్రాలకి బిగించేవాళ్లు. ఇటుకల్ని దీర్ఘచతురస్రాకారంగా తయారుచేసి బాగా కాల్చేవాళ్లు, బావుల వృత్తాకార పరిధికి నప్పేటట్టు గసిక ఆకారం ఇటుకల్ని మొదటిసారిగా తయారు చెయ్యడం వచ్చింది. నేల తీరునుబట్టి గట్టి పునాదులువేసి ఇటుకలతో, రాళ్ళతో గోడల్ని కట్టడం వచ్చింది. కొన్ని నిర్మాణాల్ని ఏకాఎకీ ఆధారాలమీద కట్టేవారు. ఇటుక, రాతి గోడల్ని విధాయకంగా మట్టి చెందడంతో కట్టేవాళ్లు. గోడల్ని, నేలల్ని గట్టిచెయ్యడానికి సున్నంపూతను వాడేవాళ్లు.

క్రీ.శ. మూడో శతాబ్దం దాకా నిర్మాణాల్ని ఇటుక గోడలతో మాత్రమే కట్టేవాళ్లు. క్రీ.శ. మూడో శతాబ్దం ఉత్తరార్థం నుంచీ సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగుదల వచ్చింది. ఇటుక గోడల్ని రాతి పలకలతో కప్పి, దృఢతరం చెయ్యడం జరిగింది. దీనివల్ల నిర్మాణానికి మంచి పటుత్వం వచ్చింది. వాన నీళ్లు జారి చెమ్మగిల్లడం ఆగింది. ఇళ్లకి ముందు వసారాలు వుండేవి. కానా గోడలు వుండేవి. వీటిని ఒంటి ఇటుక మందంతో కట్టేరు. భవన నిర్మాణ పరిజ్ఞానంతో ఇది ఆర్థికాంశాన్ని తెలియచేస్తుంది. కానా గోడలమీద పెద్దగా బరువేం పడవు కాబట్టి, తాపీ వాళ్లు ఒంటిపొర ఇటుకల్ని వాడేవాళ్లు. ఇలాటి తాపీల మందిరాలు ఆ రకంగా గదులుగా ఉపయోగపడేవి.

భద్రతా ఏర్పాట్లలో భాగంగా ఇళ్లకి ప్రహరీగోడలు, మెరుగైన దారులు వుండేవి. చక్కటి బాటలు తీరుగా అమరి సందులతో కలిసేవి. భవనం సమాజానికీ సాంకేతిక పరిజ్ఞానానికీ కూడలి స్థానం అయింది. నేల స్వరూప స్వభావాల గురించీ పరిసరాల గురించీ వాస్తు శిల్పులకి క్షుణ్ణమైన అవగాహన వుండేది. అన్నిరకాల భవనాల నమూనాల్ని, పథక పటాల్ని చూస్తే రకరకాల ప్రయోజనాలకోసం స్థలాన్ని సద్వినియోగం చేసుకున్న తీరు కనిపిస్తుంది. అవి రకరకాల నియమాలకి తూగేటట్టు వుండేవి. ప్రజల అవసరాలకి, విలువలకీ, కోరికలకీ ప్రతిబింబాలుగా వుండేవి. వాస్తు శిల్పి భవన పరిజ్ఞానం వున్న అనేక రకాల సలహాదారుల్ని, నిపుణుల్ని వృత్తి పనివాళ్లని సమాధాన పరచుకుంటూ సాగాల్సి వచ్చేది. మొత్తంమీద నమూనాని, నిర్మాణాక్రమాన్ని తనే నియంత్రించేవాడు. అలాగే వెలుతురు, నీటి సరఫరా, పారిశుధ్యం లాంటి వాటినీ, ఆ మాటకొస్తే శ్రవణ సౌకర్యాలనీ అతనే చూసుకునేవాడు.

ఆవిధంగా ప్రాచీన భవన నిర్మాణ పరిజ్ఞానంలో ముఖ్యమైన పరిణామాలు కనిపించాయి. నివాసగృహాలకి సంబంధించీ, ప్రజోపయోగ నిర్మాణాలకి సంబంధించీ సాక్ష్యాధారాలు తిరుగులేకుండానే లభ్యమవుతున్నాయి. వీటిని బట్టి ఈ దశ చివరినాటికి ఒక స్థాయికి అది చేరిందని తీర్మానించవచ్చు. ఈ దశ తరవాత ఇలాంటి సమాచారం అంతగా తగలలేదు. పైన చెప్పుకున్న ఇళ్లు నమూనాలకి సంబంధించిన వర్ణనలూ, వాటి నిర్మాణానికి వాడిన ముడి పదార్థాల సమాచారం ఇవాల్టికీ విలువైనవిగానే వున్నాయి. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఇవి కొనసాగుతున్నాయి. పురావస్తు శాస్త్రంలో అలాంటి నైపుణ్యాలకి ఇంకా చెల్లుబాటులో వున్నందుకు పాదార్థిక సాక్ష్యాలు కనిపిస్తున్నాయి. దీన్నిబట్టి కాలాన్ని తట్టుకుని నిలబడేశక్తి ప్రజల సమష్టి అనుభవం పరిజ్ఞానం కలబోసి వాటిని నిలబెట్టడం జరిగిందని మదింపు చెయ్యవచ్చు.

మధ్యయుగాలలో నివాసగృహాలు ఎలావుండేవి, ప్రజోపయోగ నిర్మాణాలు ఎలావుండేవి అనే విషయాలకి సంబంధించిన సమాచారం అంతంతమాత్రంగానే వుంది. ఇంతవరకూ చేపట్టిన పురావాస్తు తవ్వకాలలోనూ ఏవీ తెలియరావడంలేదు. సాక్ష్యాధారాలు లుప్తం కావడంవల్ల నగర అభివృద్ధికి సబంధించీ, పతనంగురించీ మధ్యయుగాల్లో పరిస్థితి ఎలా వుందనే విషయంలో విజ్ఞులు వాదోపవాదాలు చేసుకుంటున్నారు. వాణిజ్యం దిగనాసిల్లిపోవడంతో నగర పతనం ప్రారంభమైందని కొందరు అంటున్నారు (శర్మ 1987 : 132 - 41). వాణిజ్యం తగ్గుముఖం పట్టడం దేశీయంగానూ, విదేశీయంగానూ కూడా జరిగిందని ఆయన అభిప్రాయం. స్థిరమైన సామ్రాజ్యాలు, మతం కుప్పకూలిపోవడంవల్ల ఇలా జరిగిందని కొందరంటారు (యాజ్దాని 1941 : 175 : 85). తొలిదశలో ఈ అంశాలు డబ్బును సృష్టించాయి. దానివల్ల తొలి చారిత్రక నగరీకరణతో కలిసి అదనుచేసేటట్టు రకరకాల భవన నిర్మాణాలు విస్తారంగా పుట్టుకురావడం జరిగింది.

మధ్య యుగాలనాటి సమాచారం మొత్తంమీద అలభ్యంగావున్నా, ఆంధ్ర దేశంలోని కొన్నిస్థలాల్లో నివాస స్థలాల గురించిన సమాచారం అందుతుంది. దాన్ని గురించి ఇక్కడ చర్చించాం. కీసరగుట్ట తవ్వకాలలో (ఎఆర్ఎపి 1975-76 : 11 - 12) త్రిశాల వాస్తురీతి నివాస సముదాయాలు బయటపడ్డాయి. ఇవి క్రీ.శ.నాలుగు, అయిదు శతాబ్దాల నాటివి. ఈ నిర్మాణాలన్నిటికీ భారి ప్రహరీ వుంది. వీటిల్లో ఒక ఇటుక నిర్మాణం వుంది. దీంట్లో అయిదు కానాలు వున్నాయి. వాటికి ముందు ఒక ఉమ్మడి వరండా వుంది. దానికి నలుచదరం స్తంభాల మంటపం ముందు భాగంలో వుండి దానిపైకి ఎక్కడానికి మెట్ల వరస వుంది. ఆ గోడలమందం బట్టి చూస్తే అది బహు అంతస్తుల భవనం అయివుండాలి. చదునుకప్పుమీద ఎర్రమన్ను పెంకులు కప్పారు. నాటి మీద సున్నం గిలాబా చేశారు. కొయ్యగుంజల గుంతలు వున్నాయి. అంటే ఆ కప్పుకి అనుగా కొయ్య స్తంభాలు వున్నాయి. ఇటుకల మందం 46 × 23 × 7 సెంటిమీటర్లు వుంది. ఇక్కడ మూడు గదుల నిర్మాణమూ కనిపించింది. దీనికీ స్తంభాల మండపం, మెట్ల వరస వున్నాయి. వీటన్నిటికీ ఉమ్మడిగా ఓ చంద్రకాంతశిల వుంది. గోడల బయటి భాగం సున్నపు పూతతో వుంది. ఈ స్థలంలో కొన్ని ఇళ్ళకి కంకర పునాదులు, కానాగోడలు వున్నాయి. ఈ గోడలు మందంలో 0.75 మీటర్లు వున్నాయి. నేల ఇటుకల పేర్పుతో వుంది. దీనికి దగ్గర్లోనే మహారాష్ట్ర వార్ధాజిల్లా పౌనార్ వుంది. అక్కడి తవ్వకాలలో ఒట్టి ఇటుకల నిర్మాణాలు వున్నాయి. వీటికి పెంకులు, ఇంకడానికి వరల బావులు వున్నాయి. ఇళ్ళు చక్కగా కట్టి వున్నాయి. క్రీ.శ. నాలుగు, అయిదు శతాబ్దాల నాటి పునాదులు వున్నాయి (ఐఎఆర్ 1966 - 67 : 27). "బెంగాల్ నగరీకరణ" అని అమితారే (1987:

1 – 48) అధ్యయనం చేశారు. ఇక్కడ క్రీ.శ. ఆరో శతాబ్దినుంచీ గుర్తించదగ్గ నగర స్వభావం వున్న స్థలాలు వృద్ధి చెందాయి. ఇందుకు సామాజిక ఆర్థిక పురోగతి కారణం. అది వ్యవసాయ పునాది వృద్ధిని వేగవంతం చేసింది. రే రెండు పురావస్తు స్థలాల గురించి ఈ సందర్భంలో ఉల్లేఖిస్తారు. అవి పుంద్రనాపూర్ కోటివర్ష. ఇవి రెండూ కూడా దుర్గదృఢత్వంలో వున్నాయి. ఇక్కడ ప్రాసాదం, మతసంస్థ వున్నాయి (ఇదే ఆధారం 39 – 40). ఆ రకంగా ఆ దశ నాటి స్థావరాల్లో ఆంధ్రలో ఒకటి కీసరగుట్ట. క్రీ.శ. మూడవ శతాబ్దం తర్వాత మిగిలిన కేంద్రాలలాగా ఇది పతనం కాలేదు.

పై విషయాల్నిబట్టి చూస్తే, ప్రాచీన చారిత్రక దశనాటి భవన నిర్మాణ పరిజ్ఞానం కొంచెం ఇంచుమించులా మధ్యయుగాల తొలిదశదాకా కొనసాగింది. అయితే కచ్చితమైన ఆధారం కీసరగుట్టలోనే లభ్యమైంది. అయితే, మఠాలు, దేవాలయాలకు జతచేసిన వైద్యాలయాలు లాంటి లౌకిక భవనాల గురించి, ప్రజోపయోగ సంబంధి నిర్మాణాల గురించి ఆంధ్రదేశంలో జరిపిన తవ్వకాల నుంచే రేఖామాత్రంగా గోచరం అవుతోంది. ఈ దశనాటి నివాసగృహాల గురించి, ఇతర కట్టడాల గురించి ఒక చిత్రాన్ని రూపొందించుకోవాలంటే ఆనాటి సాహిత్యాన్ని, పురావస్తు ఆధారాల్ని చేతిలోకి తీసుకోవాల్సిందే.

**వివరణలు :**

1. ఏలేశ్వరం తవ్వకాలలో ఎర్రమన్ను వడంబాలు బయట పడ్డాయి. ఇప్పుడివి ఏలేశ్వరం విభాగంలో, హైద్రాబాద్ గన్‌ఫౌండ్రిలోవున్న పురావస్తు ప్రదర్శనశాలలో వున్నాయి. అయితే వీటిగురించి తవ్వకాలు జరిపిన ఎ.డబ్ల్యు.ఖాన్ తన నివేదికలో ప్రస్తావించలేదు.
2. ఇది ఇవాళ ఆంధ్రప్రదేశ్ తీరప్రాంతాల్లోని రెల్లుకప్పుల గుడిసెలని చూశాక నేను పరిశీలించిన అంశం.
3. బావుల్ని తవ్వడం, నేలలోని నీటిని తోడడం గురించి నేను చేసిన పరిశీలన ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ కోస్తా గ్రామాల్లో ఈ నిర్మాణం చూశాక తట్టిన అంశం.
4. అనేక స్థావరాల్లో నేను చేసిన క్షేత్ర పరిశీలనలమీద ఆధారపడిన వృత్తాంతం ఇది.
5. ఈ విషయాన్ని గురించి రాసేటప్పుడు, తవ్వకాల నివేదికలని ఆధారం చేసుకుని నేను చేసిన పరిశీలనల అనుభవాన్ని వినియోగించుకున్నాను.
6. డి.ఎల్.ఎన్.శాస్త్రి, అసిస్టెంట్ డైరెక్టర్ (రిటైర్డ్) డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్కియాలజీ అండ్ మ్యూజియమ్, హైద్రాబాద్ వారి వివరణ.
7. బి.డి.ఉపాధ్యాయ "అర్బన్ సెంటర్స్ ఇన్ ఎర్లీ మిడీవల్ ఇండియా : ఆన్ ఓవర్ వ్యూ" అని, ఎస్.భట్టాచార్య, రోమిలాథాపర్ (సంపాదకులు) "సిచ్యుయేటింగ్ ఇండియన్ హిస్టరీ" అన్న సంకలనంలో వ్యాసం రాశారు (ఢిల్లీ 1986 : – 33). తొలి మధ్యయుగదశలో కచ్చితమైన పురావస్తు ఆధారాలు లేకపోవడంవల్ల శాసనాల ఆధారంగా నగర కేంద్రాల పతనం పునరుజ్జీవనం క్రమం గురించి అవగాహన చేసుకునేందుకు ప్రయత్నం ఈ వ్యాసంలో ఆయన చేశారు. అందుకు విపణి ఆర్థిక వ్యవస్థబలమైన గ్రామీణ స్థావరాలు వున్న విషయాన్ని సమర్థకంగా చూపించారు. ఇది ఆర్.ఎస్.శర్మ అభిప్రాయాలకి విభిన్నంగా వుంది. క్రీ.శ. మూడవ శతాబ్దం దరిమిలా నగరాలు పతనం అయి, శిథిలం కావడానికి సంబంధించి ఆయన అభిప్రాయాలు "అర్బన్ డికే ఇన్ ఇండియా" (ఢిల్లీ 1987, 132 – 41, 167 – 83) అన్న గ్రంథంలో వివరించారు.

# ప్రాచీన ఆంధ్రలో రక్షణ వాస్తు

◆ ఎన్.ఎస్.రామచంద్రమూర్తి ◆

రక్షణ అన్నమాట దాడి ఎదురైనప్పుడు కాపుదలకేగాక ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణకి కూడా వర్తిస్తుంది. అంటే ఉనికిని కాపాడుకోవడం అన్నది ఇందులో గర్భితమై ఉంది. నివాసస్థానాల్లో, ఆవాసాలని పరివేష్టించి పాదార్థిక అవరోధాల్ని ఏర్పాటు చేసుకోవడంలో ఇది వెల్లడవుతుంది. 'దుర్గం' అనే మాట. రక్షణకు ఎత్తుగా నిర్మించింది అని అర్థం. ఇది శక్తివంతమైన కోట. అక్కడ రక్షణ నాశించి చేరేవాళ్లకి కాపుదలనీ భద్రతనీ ఇది కలిపిస్తుంది. సంస్కృతంలో కోటను దుర్గం అని వ్యవహరిస్తారు. అంటే చొరబడడానికి దుర్ఘటం అయింది లేదా దుర్భేద్యం అయింది అని అర్థం.

దుర్గాల్ని శాంతి సమయాల్లోనే నిర్మించుకుంటారు. రాజకీయ, పారిశ్రామిక, రవాణా, సమాచార కేంద్రాల్ని కాపాడుకోవడానికని నిర్మిస్తారు. వీటికి కీలక ప్రాముఖ్యం వుంది. అది ముఖ్యం. ఒక స్థావరాన్నో, స్థానాన్నో బలోపేతం చేసే లక్ష్యంతో వీటిని నిర్మించుకుంటారు. దుర్గాలు రెండు రకాలు. స్థిరదుర్గాలు, క్షేత్రదుర్గాలు, స్థిరదుర్గాలనే భారీదండు నిలవగలిగిన దుర్గాలని నగరాలని అంటారు. జనాభావున్న కేంద్రాన్ని రక్షించడానికి, పరివేక్షించి వుండడానికి ఉద్దేశించినవి ఇవి. క్షేత్ర దుర్గాలు సైనికులు వుండేవి. వాళ్లు ప్రధానంగా ఆయువుపట్టు స్థానాల్ని కంటికిరెప్పలా కాపాడుతూ వుంటారు. వేలుపెట్టి చూపించడానికి వీలులేకుండా వుండే దుర్గాలకి బయట కోటలు వుంటాయి. శత్రువును అల్లంత దూరంలోనే అవి నిలువరిస్తాయి. వాటికి దుర్గరక్షక దళాలు వుంటాయి. అసలు దుర్గం దారులకి ఇవి పహారాగా వుంటాయి. అంటే ఓ దుర్గం అతి ముఖ్య లక్షణం రక్షణ అని తేలుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో ముచ్చట్ల చింతమానుగవి అనే తావులో ఇటీవల తవ్వకాలు జరిగాయి. బృహచ్ఛిలాయుగంనాటి మనుషులు భూగర్భంలోని గుహల్లో దీర్ఘకాలం నివాసం వున్న గుర్తులు బయటపడ్డాయి (ఎమ్.ఎల్.కె.మూర్తి 1974 : 196 – 239). ఆ తర్వాతి దశలో నవీన శిలాయుగం ప్రజలు స్థిరావాసాలకోసం కొండలమీద చదును ప్రదేశాలని చూసుకున్నారు. రానురాను వాళ్లు భూబిలాల్లో నివాసం వున్నారు. అడవి మృగాల నుంచి కాపుదలకోసం అలా వుండేవారు. ఉట్నూరు, నాగార్జునకొండ (ఆల్చిన్ 1961 : 65), గుండ్లూర్, వీరాపురం (ఆర్.సుబ్రహ్మణ్య 1975 : 98) లాంటిచోట్ల జరిపిన తవ్వకాలలో ఇందుకు దాఖలా చూపిస్తున్నాయి. ఆ దాఖలాలు స్తంభం గుంతలరూపంలో వున్నాయి. వాటిని కర్రలు పాతిన కంచెలకోసం ఉద్దేశించి వుంటారు. పశువుల కొట్టాలన్నిటికీ దళ్లువుండేవని దీన్నిబట్టి తెలుస్తోంది. చిన్న మన్నూరు, వలిగొండ లాంటిచోట్ల నివాస స్థలాలకి చుట్టుతా, శ్మశాన సముదాయాల చుట్టుతా ఇలాంటి నిర్మాణాలు వుండేవి. అంటే నవీన శిలాయుగం నాడేకాకుండా, బృహచ్ఛిలా యుగంలో కూడా ఆంధ్రదేశంలో జనం రక్షణకీ, భద్రతకీ ఇలా కాట్రగడలు నిర్మించుకునేవారన్నమాట. తర్వాత చాగతూర్‌లోవున్న పొడిమట్టిగోడలు వచ్చాయి (బి.సుబ్రహ్మణ్యం 1997 : 137). దాన్నుంచి కోటలు, దుర్గాలు తొలి చారిత్రక దశలో వచ్చాయి. వీటన్నిటినీబట్టీ చూస్తే అది ఓ గుహకావచ్చు, కొండ శిలావాసం కావచ్చు, కుటీరం కావచ్చు, రక్షణ అనేదే ప్రావసరంగా వుండేదని తెలుస్తుంది. వీటినుంచి క్రమేణా ఇళ్ల నిర్మాణాల్లాంటివి వచ్చాయి. రానురాను గ్రామాలు, బస్తీలు, నగరాలు వచ్చాయి. ఆ రకంగా ఒక నిర్మాణంగా దుర్గబీజాలు ప్రాక్ చరిత్ర ఆవాసాల్లోనే కనిపించాయి.

ఆంధ్రలో కోటల గురించీ, దుర్గనగరాల గురించీ తొట్టతొలి ప్రస్తావన మెగాస్తినీస్ చేశారు. తరవాత ప్లీనీ రాతల్లో కనిపించింది (మజుందార్ 1960). "ఆంద్రై"లకి (ఆంధ్రులకి) 30 కుడ్య పట్టణాలు, అనేక గ్రామాలు వున్నాయని ప్లీనీ రాశాడు. అలాగే 100000 కాల్బలం, 2000 అశ్వికదళం, 1000 ఏనుగులు వున్నాయనీ రాశాడు. ఈ దుర్గాలలో కొన్ని బహుశా కోటలింగాల, ధూళికట్ట, బోధన్, బుడిగెపల్లి, వడ్లూరు, నేలకొండపల్లి, వీరాపురం, ఏలేశ్వరం, నాగార్జునకొండ, ధరణికోట, దంతపురం, కోటమిట్ట, పుదూరు, సాతానికోటలలో కనిపించినలాంటివి కావచ్చు. వీటిని మట్టితో, ఇటుకలతో, రాతితో కట్టారు.

ఈ దశలో కోటల్ని ప్రధానంగా అడుసుతో కట్టారు. ప్రాకారాలు మట్టివి. ఆ మట్టిగోడలకి ఇటుకల మరుగుగోడలు వుండేవి. అవి చదరం నుంచి దీర్ఘ చతురస్రందాకా, అండాకార వృత్తంనుంచి వృత్తాకారందాకా ఆకారాల్లో రకరకాలుగా వుండేవి. దీర్ఘచతురస్ర దుర్గాలు కోటిలింగాల, ధూళికట్ట, వీరాపురం, నాగార్జునకొండలాంటిచోట్ల వున్నాయి. ధరణికోటలో చతురస్రంగా వుంది. సాతానికోటలో అండాకార ద్వారం, కోటమిట్టలో వృత్తాకారంది వున్నాయి. ఇక నిర్మాణ సామగ్రి విషయానికివస్తే తడిమట్టి, కంకర తొలి దశల్లో వున్నాయి. కోటిలింగాల, ధరణికోట, బోధన్, వడ్లూరు, బుడిపల్లె, దంతపురం, నేలకొండపల్లి లాంటిచోట్ల వున్నవి అలాంటివే. కోటిలింగాల, ఏలేశ్వరం, వీరాపురం, పుదూరులాంటి చోట్ల ఇటుకలు వాడినట్లు కనిపించింది. అంత ఎక్కువగా కాకపోయినా రాతి వాడకమూ కనిపించింది. సాతానికోట, నాగార్జునకొండలో ఇవి కనిపించాయి.

ఈ కాలంనాటి దుర్గాలకి కందకాలు వుండేవి. వాటిని నేలలోనే తవ్వేవారు లేదా శిలతో దొలిచి నిర్మించేవారు. కొన్ని సందర్భాలలో నదులు ఒకటి రెండు పార్శ్వాల్లో కందకాలకి జోడింపుగా వుండేవి. ఈ మాదిరిగా వుండడం కోటిలింగాల, నాగార్జునకొండ, సాతానికోటలాంటి చోట్ల కనిపించింది. ధూళికట్ట, ఏలేశ్వరం, సాతానికోటలలో మాదిరీ కోట గుమ్మాలూ వుండేవి. రాకపోకల్ని అదుపు చెయ్యడానికి అయివుండచ్చు. మధ్యయుగాల కోట గుమ్మాలలో వంపులు, వంకర తిరగడాలు వుంటే ఇక్కడ ఇవి నేరుగా, తిన్నగా వున్నాయి. కావలి వాళ్ల మందిరాలు వుండేవి. ధూళికట్ట, ఏలేశ్వరం, సాతానికోటలలో వున్నట్టు. కోటిలింగాలలో దన్నుగోడలు లేక బురుజులు కనిపించాయి. కోటిలింగాలలో మట్టిప్రాకారాల పునాదులు కంకరమీద కట్టేరు. సాతాని కోటలలోనూ, నాగార్జునకొండలోనూ వాటిని ఎకాఎకీ దృఢమైన శిలమీద నిర్మించారు. ఈ కాలంలో దుర్గాల్ని ముఖ్యంగా మైదాన ప్రాంతంలోనూ, నదిగట్లమీద నిర్మించేరు. ఇవి కౌటిల్యుని స్థల, జల రకాలకి సరితూగుతాయి. క్రీ.శ. మూడో శతాబ్దం ఉత్తరార్థంలో అంటే శాతవాహనానంతర దశలో, నాగార్జున కొండలో పర్వతదుర్గాల నిర్మాణం వచ్చింది. ఇలాంటి చోట్ల ఎగుడుదిగుడు నేలను ముందు చదును చేసేవాళ్లు. ఖాళీగా వుండే తావుల్ని పూడ్చేవాళ్లు. అందుకు చిన్న రాళ్లముక్కల్ని వాడేవాళ్లు. దానిమీద తీరుతెన్నూలేని, భారీ శిలలు వుండేవి.

ఇక్ష్వాకు అనంతర దశలో చిన్న పాలనా రాజ్యాలు వచ్చాయి. అవి ఫ్యూడల్ పాలన తరహావి. ప్రజల ఆర్థిక సౌభాగ్యం అడుగంటింది. భూకమతాలు నానాటికి తీసికట్టు నాగంభట్టు అన్నట్టు దిగజారాయి. వాణిజ్యం వన్నెతగ్గింది. ఆ పట్టణాలు కునారిల్లాయి. దాంతో కొత్త వ్యవసాయ స్థావరాలు పుట్టుకొచ్చాయి. భారీస్థాయిలో స్థావరాలు కనిపించకపోయినా కొత్త స్థలాల్లో సాక్ష్యాలు లభించాయి. కీసరగుట్ట, తుమ్మలగూడెం, పెదవేగిలాంటి చోట్ల అవి కనిపించాయి. ఇవి క్రీ.శ. నాలుగు, అయిదు శతాబ్దాల నాటివి. వీటిలో పెదవేగి, తుమ్మలగూడెం కోటలు వృత్తాకారంలో వున్నాయి. కీసరగుట్టలో దీర్ఘచతురస్ర దుర్గం వుంది. కీసరగుట్ట, పెదవేగి దుర్గాల్ని ఇటుకలతో కట్టారు. కీసరగుట్ట పర్వత దుర్గాల కోవలోది పెదవేగి స్థల దుర్గం బాపతుది.

**కోటిలింగాల :** కరీంనగర్‌కి 60 కిలోమీటర్ల దూరంలో, లక్సెట్టి మార్గంలో కోటిలింగాల వుంది. ఇది గోదావరి నది కుడిగట్టున వుంది. దీనికి ఆనుకుని చిన్న నది వుంది. 100 ఎకరాలు పరచుకున్న భారీ మట్టి దిబ్బవుంది (తూర్పు పడమరలుగా). వెయ్యి మీటర్లు వుంది (ఉత్తర దక్షిణాలుగా) 300 మీటర్లు వుంది. ఇది కోసుగా వుంది. తవ్వకాలలో రెండు దశల రక్షణలు వున్నాయి. మొదటిది మట్టి బురుజు. నేలనుంచి 9, 10 మీటర్ల ఎత్తులో ఇది వుంది. దీని వెడల్పు 70 మీటర్లు. పూడికలో రెండు రకాల ముడిసరులు వున్నాయి. వాటిని ఒక దాని తర్వాత ఒకటిగా వాడారు. నల్లరేగడి బంకమన్ను, కంకరతో కలిపిన పసుపుమట్టి. ఈ దశలోని ప్రధాన మృణ్మయ వస్తువులు నిరలంకర ఎరువు పాత్రలు వీటికి ఏ రకమైన షోకులూ లేవు. కంకర మీద నిర్మాణం మౌర్యానంతర, శాతవాహన పూర్వదశనాటిది.



**9. కోటిలింగాల బురుజు**

కోటిలింగాల దుర్గం ఇటుకల గోడ పందొమ్మిది మీటర్ల నిడివి (తూర్పు పడమరలుగా) వుంది. ఎత్తు 1.10 మీటర్లు. పదకొండ రాతివరసలు కింది నుంచి పైకిపోనుపోను మందం హెచ్చే తీరులో వున్నాయి. ఇటుక పరిమాణం 60 × 30 × 8 సెంటిమీటర్లుగా వుంది. ఈ కాలం నాటి మరో ముఖ్య నిర్మాణం కోటబురుజు. ఇది ఆగ్నేయ మూలలో వుంది. నమూనా దీర్ఘచతురస్రంగా వుంది. కొలతలు 11.65 మీటర్లు (తూర్పు – పడమరలుగా) 10.55 మీటర్లు వైశాల్యం (ఉత్తర – దక్షిణాలు). ఆంధ్రప్రదేశ్‌లోని దుర్గాలలో బురుజుల గురించి ఇదే తొలి సాక్ష్యం. ఈ దశనాటివే తొలి శాతవాహన పాలకుల నాణేలు. అంటే సిరిశాతవాహన, సిరిశతకనిశ, సిరిచిముక శాతవాహన పాలకులవి. వీళ్లు క్రీ.పూ. మొదటి శతాబ్దంవాళ్లు (కృష్ణశాస్త్రి 1983 : 124 – 26, బొమ్మ 9).

**ధాన్యకటకం (ధరణికోట) :** శాసనాలలోనూ, సాహిత్యంలోనూ ధమ్మకడ, ధనకడ, ధరణికోట అని రకరకాల పేర్లతో వ్యవహృతం అయిన ఈ ధాన్యకటకం గుంటూరు జిల్లా అమరావతి దగ్గర కృష్ణానది దక్షిణ తీరంలోవుంది. కర్నల్ కాలిన్ మెకంజీ దాన్ని "దర్న – కొట్ట" అన్నాడు. "నాలుగు దిక్కులలోనూ భారీ మట్టిగట్టులో వుంది. ఆటువేపు, ఇటువేపు 650 గజాలమేర విరిగిన ఇటుకలతో, రాళ్లలో వుంది. పశ్చిమవైపున కొంచెం కురచగా వుంది; తిన్నగాలేదు; కుడిగట్టున వొంపు రావడంతో ఇలా వుంది", అని వర్ణించాడు (బర్గెస్ 1887 : 13). ఒకప్పుడు నగర దుర్గంగా వుండిన ప్రాచీన కుడ్యాలే ఈ గట్టుగా అయివుండాలి. ఈ ప్రాచీన నగరం ఆరు కిలోమీటర్లు విస్తరించి వుండేది. మెకంజీ రాసిందాన్ని అమరావతి చెక్కడాలు, కుడ్యంతో కందకంతో చిత్రించిన మరో ప్రాచీన నగర వర్ణన బలపరుస్తోంది (ఘోష్ సర్కార్ 1964 65). అమరావతి శిల్పంలో శీర్షక శిల నగర శివారుల్ని చిత్రిస్తుంది. ఈ చిత్రణలోని నగరానికి ద్వారం మీద గది వుంది. చుట్టుతా ఇటుకల గోడవుంది. సరిగ్గా ఇలాంటి దృశ్యమే ఒక పతకం మీదా కనిపించింది. ఈ దృశ్యంలో వెల్లడిగా వున్న ప్రాంగణం దాని చుట్టుతా ముందుకు చొచ్చుకు వచ్చిన

రెండు బురుజులు, ప్రవేశద్వార మార్గం వున్నాయి. ఈ నగరాలు కూశినార, బెనారస్‌లని కుమారస్వామి పోల్చారు. విశిష్ట లక్షణాలైన కందకం, ఇటుకల గోడలూ వృత్తాకారంలో వున్నాయి. ఇవి అమరావతి శిల్పంలో కనిపించాయి.

నిర్మాణంలో రెండు దశలు వున్నట్టు తవ్వకాలలో బయటపడింది. మొదటి దశలో మట్టి బురుజు కనిపించింది. ఇది క్రీ.పూ. నాల్గో శతాబ్దం నాటిది. నీలి మృణ్మయపాత్రలు, ఎరుపు పాత్రలు, ఇనుప వస్తువులు వున్న దశ. వీటిలో బాటుగా కొన్ని ఇటుక నిర్మాణాలు వున్నాయి. ఇవన్నీ నగర నిర్మాణంలో భాగమే. రెండో దశలో ఈ మట్టి బురుజు స్థానంలో ఇటుకల బురుజు వచ్చింది.

**ధూళికట్ట :** కరీంనగర్ జిల్లా పెద్దపల్లి తాలూకాలోని హుస్సేన్ మియ్యావాన ఒడ్డున ధూళికట్ట వుంది. ఇక్కడ 30 ఎకరాల నేలలో విస్తరించుకున్న భారీ మిట్ట వుంది. తవ్వకాలలో ఒక మట్టికోట బయటపడింది. దాన్ని ఇటుక గోడలతో కట్టారు. ఆరు వరసలుగా కంకర వున్నది. పునాదిమీద కట్టారు. ఆ గోడ ముఖద్వారంలోని భాగమని తవ్వకాలు జరిపిన వాళ్లు అన్నారు. ఇటుకలు 53 × 30 × 10 సెంటిమీటర్ల కొలతలవి. నిర్మాణాలమీద గుంజలు, గుంతలు కూడా కొన్ని కనిపించాయి. వాన తూము ఎడమవేపున ఏడు దొంతర్ల ఆవాస స్థావరాలు వున్నాయి, భూమిపొరల మన్నుకూడా వుంది. 2, 3 దొంతరలో నమూనా శాతవాహన పాత్రలు కనిపించాయి. ఆగ్నేయ దిశలో తవ్వకాలలో ఆ కోటదగ్గర మూడు మీటర్ల లోయలో ఓ కందకం వుంది. మరిన్ని తవ్వకాలు జరపగా దక్షిణ ద్వారం కళ్లకు కట్టింది, మధ్యనడవతో పహారావాళ్ల గదులు వున్నాయి. బురుజు మధ్యలో, ద్వారానికి ఉత్తరాన 100 మీటర్ల దూరంలో, ప్రాసాద సముదాయం కనిపించింది. దీనికి చాలా దగ్గర్లోనే వడకపూర్ అనే బౌద్ధ స్థావరం వుంది. అక్కడ స్థూపం వుంది. సన్నని తెరలాగా పలకలు చుట్టూతా పెట్టిన బోధివృక్షం చిత్రం వుంది. ఆ స్థూపం, బుద్ధపాదాల ఆరాధన, ముచిలింద నాగ మొదలైనవి క్రీ.పూ. రెండో శతాబ్దం నాటివి. ఆ రకంగా ధూళికట్టకోట తొలి శాతవాహన దశ నాటిది. అంటే క్రీ.పూ. రెండో శతాబ్ది నాటిది. అది క్రీ.శ మూడో శతాబ్దంగాకా వుంది (కృష్ణశాస్త్రి 1983. 124).

**సాతానికోట :** సాతానికోట కర్నూలు జిల్లా నందికొట్కూరు తాలూకాలో వుంది. శాతవాహన కోట అనే దానికి ఇది అపభ్రంశ రూపం అయివుండాలి. అంటే అది శాతవాహనకాలంలో దుర్గం అయిందన్నమాట. తవ్వకాలలో ఓ నగరం రూపురేఖల్లాంటివి బయటపడ్డాయి (ఘోష్. 1988 : 92 – 100). పశ్చిమగుట్టమీద తవ్వకంతో ఎస్‌కెటి 1, ఓ భారీ దుర్గం గోడ, కందకం వెలుగుచూశాయి. ఇదే విధంగా ఎస్‌కెటి 3, 4 పశ్చిమ, దక్షిణ పరిధుల్ని బయటపడ్డాయి. అక్కడ ఒక విశాలమైన సముదాయం బయటపడింది. ఎస్‌కెటి దుర్గాలు 1, 11 దశలవి. క్రీ.పూ. మొదటి శతాబ్దం మధ్యనాటివి. ఇది అండాకారంలో వున్నాయి. ఇటుకలతో రాళ్ళలో కట్టారు. ఈ దుర్గానికి లోతైన కందకం కాపుదలగా వుంది. దీన్ని ఆధారశిలదాకా లోతుగా తవ్వేరు. ఆ కందకం మీద కదిలే వంతెన వుంది. ద్వారం పక్కలవున్న గుంజ గుంతలు అలా అని తెలియచేస్తున్నాయి.

**విజయపురి :** ఈ విజయపురే ఇవాల్టి నాగార్జునకొండ. కృష్ణానదీ తీరంలో గుంటూరు జిల్లాలో వుంది. ఇక్కడి తవ్వకాలలో ఒక దుర్గం, దృఢమైన రక్షక కుడ్యంతో బయటపడింది. ఒక కందకం, ద్వారాలు, పటాలం విడిది స్థావరాలు కూడా బయటపడ్డాయి. దుర్గంగోడ కృష్ణానది కుడిగట్టున 3000 × 2000 అడుగుల నిడివితో విషయసమాంతర చతుర్భుజ స్థలాన్నిచుట్టి ఉంది. గోదావారనే కందకాలు తవ్వివున్నాయి. ఇవి రెండు దశల్లో నిర్మితమైనట్టు వుంది – మొదటిది దిగువది. 2 బంధ, మట్టి బురుజుతో వుంది. 80 అడుగుల వెడల్పు పునాది మీద వుంది. అది నేలలోని మట్టిమీదనే నిలిచింది. రెండోది ఇటుకల గోడతో వుంది. 9 నుంచి 14 అడుగులు మందంతో వుంది. చుట్టుతా ఓ అగడ్త వుంది. అది పన్నెండు అడుగుల లోతువుంది. వెడల్పు 74 నుంచి 132 అడుగుల దాకా వుంది. దానికి రెండు ద్వారాలు వున్నాయి – ఒకటి తూర్పుభాగంలో, రెండోది పశ్చిమ భాగంలో. ఉత్తరంలో ఓ ఇరుకైన పక్కగుమ్మం వుంది. ద్వారమార్గం బయట రక్షక దుర్గం బాహ్య రూపం వుంది. గట్టి ఇటుకల గోడ, ఎత్తులో 6, 7 అడుగులు వెడల్పు, 3, 4 అడుగులు వుండడం బట్టి అలా అనిపిస్తోంది. దుర్గ నిర్మాణ నాలుగు దశలలో రెండోది ఇక్ష్వాకులకి చెందింది.

**వేంగి :** పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు దగ్గర ఈనాడువున్న పెద్ద వేగి ప్రాచీన తూగేటట్టు వేంగి సాలంకాయనుల రాజధానిగా వుండేది. క్రీ.శ. రెండో శతాబ్దంలో సాలెకోనోయ్ దేశంలో బెనాగౌరాకగా టోలెమీ దీన్ని గురించి ప్రస్తావించాడు. దాన్ని అన్-టూ-లో, అంటే ఆంధ్ర రాజధాని పింగ్-కి-లూ అని హ్యుయన్‌త్సాంగ్ వ్యవహరించాడు.

కోటదిబ్బలు అనే చోట ఇటీవల ఐ.కె.శర్మ తవ్వకాలు జరిపించారు. ఇక్కడ విస్తారంగా శిథిలాలు బయటపడ్డాయి. వీటిలో ఒక నగరం కోట దగ్గరలో పరివేష్టించి వున్న కుగ్రామాల శిథిలాలు బయటపడ్డాయి. ఇవి ఆరు కిలోమీటర్ల మేర వ్యాపించి వున్నాయి. ఈ శిథిలాలలో చదరం కిలోమీటరు మీరు ఆవరించుకున్న కంకర దుర్గాలు వున్నాయి. ఈ కంకర దుర్గాల వారనే పశ్చిమ దిశలోవున్న కందకాలు, నీటితో, పూడిక మట్టితో నింపినట్టు కనిపించాయి. పక్క ద్వారాలు వున్నట్టు సూచించే ఇటుకల వరసలు దుర్గం వాయవ్య దిశలో, దక్షిణ దిశలో ఉపరితలం మీద కనిపించాయి అని శర్మ చెప్పారు (1988 : 15 – 21). ఇటుకల పరిమాణం బట్టి, మృణ్మయ పాత్రలబట్టి చూస్తే సాలంకాయన కాలంలో వాడకంలో వున్నవేనని తేలింది.

**కీసరగుట్ట :** కీసరగుట్ట హైద్రాబాద్‌కి తూర్పున నలభై కిలోమీటర్ల దూరంలో వుంది. ఇది విష్ణుకుండినుల నగరం. వి.వి.కృష్ణశాస్త్రి దీన్ని కనిపెట్టి తవ్వకాలు జరిపారు. కొండమీద చదును తావుల్లో పరిధి చుట్టుతా కోటగోడని నిర్మించారు. ఇది సుమారు 3, 4 కిలోమీటర్ల మేర చుట్టుకుని వుంది. కంకర పునాదిమీద ఆ కుడ్యాన్ని నిర్మించారు. ఉపరినిర్మాణం 56 × 25 × 8 సెంటిమీటర్ల కొలతల ఇటుకలతో నిర్మించింది. ఈ కోట నెలవంక ఆకారంలో వుంది. దీనికి తూర్పున, పడమటన, ఉత్తరాన మూడు ప్రధాన ద్వారాలు వున్నాయి. వాటికి ముందు భాగాల్లో వ్యూహాత్మక ద్వితీయ శ్రేణి గోడలు వున్నాయి. కొండశిఖరాలే సహజ కాపుదల తావులుగా వాడుకున్నారు. ఇక రక్షణకు లొక్కుగా వుంటాయోమోనని తోచినచోట్ల కట్టడాలు, బురుజులు పెట్టిమూశారు. అక్కడ దొరికిన మృణ్మయ పాత్రలనిబట్టి ఈ అభిప్రాయానికి బలం కలుగుతోంది. ఈ మృణ్మయపాత్రల్లో నలుపు, వెలిబూదిరంగు, మసక – ఎరుపు, ఎరుపు, ఎరుపు – బంకమన్ను, నలుపు బంకమన్ను పాత్రలు వున్నాయి. అనేక విష్ణుకుండిన నాణేలు దొరికాయి. వాటిమీద బొమ్మభాగంలో కూర్చున్న సింహం, బొరుసు భాగంలో రెండు దీపం సమ్మెలు అటూ యిటూ వున్న పూర్ణఘట ముఖ్యభావం చిత్రితమై వున్నాయి. ఇవి క్రీ.శ. నాలుగు, అయిదు శతాబ్దాల నాటివి (కృష్ణశాస్త్రి 1978 : 97 – 103).

**పిష్ఠపుర :** ఇవాల్టి తూర్పు గోదావరిజిల్లా పిఠాపురమే ఈ పిష్ఠపురం. ప్రాచీన ఆంధ్రలో ఇదొక దుర్గ నగరం. సముద్ర గుప్తుని అలహాబాద్ స్తంభం శాసనంలో మొదటిసారిగా దీని ప్రస్తావన వుంది. తర్వాత దీని ప్రస్తావన రెండో పులకేశి ఐహోల్ శాసనంలో వుంది. అతను దీన్ని దుర్జయుల నుంచి స్వాధీనం చేసుకున్నాడు. రెండో పులకేశి దీన్ని వశపరచుకున్నట్టు మారుటూరు పత్రాలు చాటుతున్నాయి.

పైన ప్రస్తావించుకున్నవి స్థలదుర్గాల్లో కొన్ని (మైదానాల్లో కట్టినవి). అంటే సంప్రదాయ వర్గీకరణలో చెప్పినట్టు ఆ బాపతువి. వీటికి తోడు మనకి జలదుర్గాలూ కనిపిస్తాయి (అంటే నీటిమధ్యలో తిన్నెలమీద కట్టినవి). పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు దగ్గరవున్న కొల్లేరు లాంటి చోట్ల వున్న బాపతు. అలహాబాద్ స్తంభశాసనం దీన్ని కుణాల అని పేర్కొంది. ఐహోల్ శాసనం అక్కడొక జలదుర్గం వున్నట్టు ప్రస్తావించింది.

ఇప్పటిదాకా సాగిన అధ్యయనంబట్టి దుర్గనిర్మాణం మౌర్యకాలంలో మొదలైందనీ, శాతవాహన, శాతవాహనానంతర దశలగుండా కొనసాగిందని చెప్పాలి. సాహిత్యంలోగాని, శాసనాల్లోగాని దుర్గాల ప్రస్తావన లేకపోయినా, పురావస్తు తవ్వకాలు వాటి ఉనికిని గురించి ఆధారాలు అందిస్తున్నాయి.

దుర్గాలకి జతగా కోట బురుజులు, బురుజులు, గోపురాలు, ద్వారాలు, పిట్టగోడలు, సందులు వగైరా వగైరాలు వుండడంబట్టి ముట్టడి యుద్ధాల్లో ఎకాఎకీ దాడులు ఓ రకంగా చూస్తే అంతగా లేదనే చెప్పవచ్చు. అప్పట్లో కనిపించే సర్వసాధారణ దృశ్యం ఓ యుద్ధభూమినో, మైదానాన్నో ఎంచుకుని యుద్ధం చెయ్యడం. అంటే దుర్గాలమీద దాడి తక్కువ వుండేదన్నఊహకి ఇది ఆస్కారమిస్తోంది. అంచేత దుర్గ రక్షణ సరంజామా, యంత్రాంగం తక్కువ వుండేవి. అదే మధ్యయుగాలలో అయితే దుర్గ సముదాయాల్లో అవి భారీగా, సంరంభంగా వుండేవి. అందుకనే గిరి దుర్గాలు దాదాపుగా మృగ్యం. దీనికి భౌగోళిక పరిసరాలు, భూగర్భ పరిజ్ఞానం, యుద్ధంలో సమకాలీన మెళుకువలు లాంటి అంశాలెన్నో వున్నాయి. ఇక నిర్మాణ సామగ్రిలో అడుసు, భూగర్భం మట్టి, ఇటుకలు ముఖ్య పదార్థాలుగా వుండేవి. అదీగాక, పౌరపాలనలో దుర్గాల స్థానం తక్కువే వుండేదనీ చెప్పాలి. ఏమంటే ఈ కాలంలో కోటలు రాజకీయ అధికార స్థానాలుగా వుండేవి కాని సైనిక అధికార కేంద్రాలుగా వుండేవికావు (యుద్ధతంత్రం నగరాల చుట్టుతా, రాజధానులచుట్టూతా వుండేది). దుర్గాల అజమాయిషీ, వాటినుంచి వచ్చే ఆదాయం గురించీ "అంతపాల" కార్యాలయం అధికారి గురించి కౌటిల్యుడు ప్రస్తావించాడు. దుర్గాల నుంచి వచ్చే ఆదాయం సుంకాలని వరసగా ప్రస్తావిస్తూ ఈ విషయం తెలియచేశాడు. శాతవాహన, శాతవాహనానంతర దశల్లో రాజ్యం విస్తీర్ణం తక్కువ కాబట్టి దుర్గ పర్యవేక్షణకు సంబంధించి విడి కార్యాలయం అవసరం లేదనే వాళ్లు భావించినట్టు వుంది.

# ధార్మిక వాస్తు

◆ బి.రాజేంద్రప్రసాద్ ◆

## బౌద్ధ కళలు

క్రీ.శ. మూడో శతాబ్దం నుంచి క్రీ.శ. నాల్గో శతాబ్దం దాకా బౌద్ధకళలు, వాస్తు వైభవోపేతంగా ఆంధ్రదేశంలో వర్ధిల్లాయి. బౌద్ధవాస్తులో 'స్థూప' ఆరాధన, చైత్యగృహాలు వున్నాయి. వీటి భావనలో స్మారకచిహ్నాలు, భక్తి మిళితం అయాయి. స్థూప 'స్తుప్'

అనే (పోగుచేయు) ధాతువు నుంచి వచ్చింది. ఇది ఒక మిట్టను లేదా సమాధి దిబ్బను సూచిస్తుంది. దీనికి అంత్యక్రియల సంబంధం వైదిక వాఙ్మయం నుంచీ వుంది. స్థూపాల్ని అస్థికలమీద, కాలిన అవశేషాల మీదా నిర్మించేవారు. జనంలో ఆచారంగా వున్న ఈ పద్ధతి బౌద్ధులు అనుసరించారు. దాన్ని వాస్తుశిల్ప సృష్టిగా పరిపుష్ఠం చేశారు. బహుశా అశోకుని కాలంలో ఇలా ఆరంభమై వుండాలి.

బౌద్ధ సాహిత్యంలో చతుర్విధ స్థూపాల గురించిన ప్రస్తావన వుంది. 1. శారీరక, 2. పారిభోగిక, 3. ఉద్దేశిక, 4. మొక్కుబళ్లు. ఆంధ్రదేశంలోస్థూపాల్ని ఎక్కువగా చైత్యాలనే వ్యవహరించారు. ఇది చితి లేదా శవదహన అగ్ని నుంచి వచ్చింది. దీన్ని సాధారణంగా స్థూప అనే మాటకు సమానార్థకంగా వాడేవారు. బుద్ధుని జీవిత, బోధల్ని, పరంపరగా వచ్చిన బౌద్ధదేశికులని స్మారకంగా ఆరాధించడానికి నిర్మించిన స్మృతిచిహ్నాలే స్థూపాలు. ఇందులో విశ్వవృత్తాకార రూపం ప్రతీకగా వుంటుంది. మూల అక్షరేఖ. ఇది భూమధ్యం నుంచి ఉద్భూతమవుతుంది. అది మనుషుల భూమండలంలాగా, ఆకాశంలాగా ఉత్థానం అవుతుంది.

స్థూపానికి అనుకుని మఠసముదాయం వుంటుంది. ఇది వాస్తుశిల్పంలో భాగంగానే పరిణమించింది. ఈ సముదాయాల్ని "విహార" అనీ "సంఘారామా"లనీ ఎక్కువగా వ్యవహరించేవారు. ఇవి సన్యాసుల బసలు. ఆంధ్రదేశంలో బౌద్ధవాస్తు శిల్పంలో రాతితో, ఇటుకలతో కట్టిన ఈ రూపాల పరిణామం ఆసక్తికరంగా వుంటుంది.



**10. అమరావతి స్థూపం (ఎడమవైపు) కొలతలు మేరకి, ఫలకం (కుడివైపు)**



**11. అమరావతి స్థల వస్తు ప్రదర్శనశాలలో పునర్ నిర్మించిన నమూనా**

ధనకడ (అమరావతిలో) మహాసాంఘికలు, గోష్ఠి ఆనుదన్నుతో స్థూప, విహారాల్ని స్థాపించారు. బహుశా అశోక ప్రాపకం కూడా వుండొచ్చు.

అమరావతిలోని స్థూప, మహాచైత్యాలు క్రీ.పూ. మూడో శతాబ్దం నాటివి. అసలు మట్టితో కట్టినవి. అశోకుని కాలంలో దానికి నల్లరాతి కైవారం వచ్చింది. దానికి రెండు ద్వారాలు వుండేవి. అశోక శాసనం చెక్కిన స్తంభం వుండేది. అశోకానంతర కాలంలో నల్లరాతి కట్టుస్థానంలో సాదా సున్నంరాయి వచ్చింది. వాటిమీద విరాళ ఫలకాలు వుండేవి. అవి క్రీ.పూ. ఒకటి, రెండు శతాబ్దాలవి. స్థూపం పరిణత ఆకారం క్రీ.శ. మొదటి, రెండు శతాబ్దాల్లోరూపు తీసుకుంది. స్థూపం వ్యాసం 349.30 మీటర్లు వుండేది. ఆయక వేదికలు 7.20 × 2.10 మీటర్లు వుండేవి. అండ వ్యాసం 42 మీటర్లు, ఎత్తు రమారమి అందులో సగం వుండేవి. ప్రదక్షిణ పథం, స్థూపం, కైవారము మధ్య వెడల్పు 3.70 నుంచి 4.0 మీటర్లు వరకూ వుండేది (బొమ్మ 10, 11 చూడండి).

వాస్తుపరంగా ఆయక వేదికలు ముఖ్యమైంది. ప్రతి ఒక్కదానికీ అయిదు ఆయక స్తంభాలుండేవి. ఇవి బుద్ధుని జీవితంలోని పంచదశలని సూచించేవి – జననం, మహాభినిష్క్రమణం, జ్ఞానోదయం, తొలి ధర్మబోధ, నిర్యాణం – ఇవి ఒక ఆచారానికి బీజం వేశాయి. దాంతో ఆంధ్రలోని స్థూపవాస్తులో నిరంతర లక్షణం అయాయి. ఈ లక్షణం వైశాలిలో లేకపోలేదు. కాని అది ఉత్తర భారత స్థూప నిర్మాణ నమూనాలో అంతర్భాగం కాలేదు, దక్షిణాదినా కాలేదు. ఆంధ్రలో మహాసాంఘికులే ఈ స్థూపనిర్మాణ నమూనాకి శ్రీకారం చుట్టడంవల్ల ఈ ధోరణి వచ్చింది. పుణ్యప్రాప్తికోసం చైత్యాల్ని నిర్మించి ఆరాధించడానికి పెద్దపీటవెయ్యడంవల్ల ఇది వచ్చి వుండాలి.

స్థూపాన్ని పటువైన ఇటుకలతో నిర్మించారు. సున్నపురాయి పలకలతో మేధి, అండ పైభాగాలను అవి కమ్మి వుండేటట్టు నిర్మించేవారు.

అండ స్థూప ఫలకాలు, వాటినానుకొని స్తంభాలతో చిత్రితమైంది. (గోడలో కలిసేటట్టు చతురస్రాకార స్తంభాలు వరస తప్పించి వరసలో వుంటాయి) జాతక గాథలు, బుద్ధుని జీవిత విశేషాలు, మధ్యమధ్యలో ప్రేమికుల జంటలు అగ్రభాగాన చెక్కారు. అండ దిగువ అమరికల సూచీలలో త్రిరత్నాలు, పూర్ణఘటాలు, లంఘించే జంతువులు, జాతక గాథల చిత్రాలు వుంటాయి. పై భాగంలో మాలా నగిషీ, బహుశా సర్కరకల్కలో వుంటుంది.

చుట్టూవుండే ఆవరణ కట్టడం 3.57 మీటర్లు ఎత్తు వుంటుంది. తీవి ఉట్టిపడే ద్వారాలు వుంటాయి. ఇవి 7.5 మీటర్ల వెడల్పు వుంటాయి. ఈ తావులో ఆవరణ కట్టడం అర్ధవ్యాసంలో బయటికి 4.8 మీటర్లు ముందుకు వస్తుంది. సమకోణాల్లో 1.9 మీటర్లు తిరిగి 2.5 మీటర్ల వరకూ సమకోణం ఇంకా ముందుకు చొచ్చుకు వుంటాయి. ముందు ప్రవేశమార్గం మూలల్లోనూ, వెనకతట్టున సింహం బొమ్మలు చెక్కివుంటాయి. ఆవరణ కట్టడం కూడా జాతకగాథల దృశ్యాలు, బుద్ధుని జీవిత ఇతివృత్తాలు చెక్కి అద్భుతంగా వుంటుంది. సాంచీ స్థూపం లాగా కాకుండా అమరావతి స్థూపంమీద తోరణాలు లేవు. కాని భక్తులకు ప్రవేశం దగ్గరే తీవిగల వున్న బుద్ధమూర్తి లేక బుద్ధచిహ్నాలు "మేధి" గూడులోని కళ్లకు గోచరమవుతాయి.

భట్టిప్రోలు స్థూపం పరిమాణంలో, వైభవంలో, ప్రాచీనతలో అమరావతి స్థూపంతో పోటీపడుతుంది. పటువైన ఇటుకల తరహాకి ఇది మరో ఉదాహరణ. మేధి దగ్గర దీని వ్యాసం 47 మీటర్లు, అండ వ్యాసం 3.4 మీటర్లు. మేధి ఎత్తు 2.40 మీటర్లు. శారీరక స్తూపంలో చెక్కిన రాతి పాత్రల నిక్షేపాలు వున్నాయి. ఇవి కేంద్రస్థానంలో అనేక ఎత్తుల్లో వున్నాయి. వీటిల్లో బుద్ధుని అస్థికల అవశేషాలు వున్నాయి. ఈ స్థూపం ప్రాముఖ్యం దాని చక్రాకారపు నమూనాలో వుంది. ఏమంటే స్థూపనిర్మాణంలో ఈ మాదిరి కట్టడాలకి ఇది పథగామి అయింది. చక్రాకారపు ప్రణాళిక తక్షశిల, మధుర, పెషావర్ మొదలైనచోట్ల వున్న లక్షణం. అయితే వాటి కాలం ఎప్పటిదో తెలీదు. ఈ నమూనా ఉత్తర భారతంలో బాగా విస్తారంగా వుంది. ఆంధ్రలో మాత్రం స్థూపాలలో ఇది క్రీ.శ. తొలి శతాబ్దంలో విశిష్ట అంశం అయింది (రాజేంద్రప్రసాద్ 1980 బొమ్మ 12).

క్రీ.పూ. రెండో శతాబ్దం నాటి స్థూపాలలో జగ్గయ్యపేట, కేశనపల్లి, గుడివాడ, ధూళికట్ట, చందవరం ప్రాంతాల్లో వున్నవి స్థిరాకృతి ఇటుక రకానివి. వీటికి ఆయక వేదికలు వున్నాయి. వీటిల్లో నిర్మాణ రీత్యా చందవరం స్థూపం అద్భుతంగా వుంటుంది. ఇటుక గోడల చుట్టి, కంకర దట్టించి కూరిన దాని మేధి వ్యాసం 24 మీటర్లు. ఆరు అడుగుల మేధి అండ అవశేష మట్టిదిమ్మ వుంది. 5–4 మీటర్ల ఎత్తు వుంది. స్థూపం చుట్టూవున్న ప్రదక్షిణ పథం ముందురాతి ఆవరణ కైవారము వుంది. వాస్తు రీత్యా కొట్టవచ్చినట్టు కనబడే అంశం ఇటుకలతో నిర్మించిన టెర్రెస్ ముందుభాగం అనేక స్థాయుల్లో రాతికప్పుతో వుంటుంది (ఇదే ఆధారం).

గోదావరి నదికి ఆవల ఆంధ్రదేశ కోస్తా తీరంలో బౌద్ధ కేంద్రాలు దంతపురం, శాలిహుండం, తోట్లకొండ, భీముని పట్నం, పాలవలస, అపికొండ, బవికొండ, గోపాలపట్నం, కొత్తూరులాంటి తావుల్లో వెలిశాయి. శాలిహుండం మహాస్థూపం స్థిరాకృతి ఇటుకల తరహాది. కాని ఆయక వేదిక లేదు. ఈ ప్రాంతంలో స్థూపాల్ని ఎత్తైన భరంతు వేదికల మీదకట్టేరు. ఏమంటే

వాటిలో అధిక భాగం తీరప్రాంత పర్వత శ్రేణిలో చెదరివున్నాయి. వాస్తు చక్రాకారం నమూనా, ఆయక వేదికలు వున్నాయి. ఇవి ఆంధ్రస్థూప విశిష్ట లక్షణం. కళింగప్రాంతంలో మారిన లక్షణాలు కనిపిస్తాయి (బొమ్మ 13, ఎ, బి).




12. భట్టిప్రోలు స్థూపం

మలి శాతవాహన దశలో స్థూపనిర్మాణం పరిణతి చెందింది. క్రీ.శ. మొదటి శతాబ్దం నుంచి ఇది కనిపించింది. ఘంటశాల మహాచైత్యం పాదపీఠం వ్యాసం 67 మీటర్లు. అండ చుట్టూతా 33.8 మీటర్లు వుంది. 3 మీటర్ల చదరపు స్థిరమైన ఇటుకల మధ్యభాగం వుంది. ఇది అండ ఎత్తుదాకా వుంటుంది. దీన్ని 5.7 మీటర్ల బాహ్య చదరం ఆవరించుకుని వుంటుంది. దీన్ని అడ్డగోడలు విభాగిస్తాయి. అవి బాహ్యపరిధితో కలుస్తాయి. ఏక కేంద్రం గల ఇటుకలగోడ వ్యాసంలో 56 మీటర్లు వుంది. మరో ఇటుకల ఏకకేంద్ర భారీ కుడ్యం వుంది. ఇది 5.58 మీటర్లు మందంతో వుంది. మళ్లీ అది కేంద్రం నుంచి విస్తరించుకునే అడ్డగోడలతో వుంది. పదహారు కానాలుగా విభజితం అయింది. ఇది అండ అడుగుమట్టానికి తూగుతుంది. దీని ఆవల వున్న భాగం అండాకారపు దిబ్బ పునాదిగా అవుతుంది. ఆ రకంగా గోడల సముదాయం నలభైరెండు గదులు ఏర్పాటుచేస్తుంది. మట్టితో వాటినినింపారు. ప్రదక్షిణ పథం ఆ దిబ్బ చుట్టూవుంది. ఇటుకలు పరచివుంది. ఆయకవేదిక 5.42 × 1.52 మీటర్లు వుంది. స్తూపం చక్రాకారపు నమూనాని, శిల్ప ఉద్భూతి రూపాల్నిబట్టి దీన్ని అమరావతి స్థూపంలాగానే అలంకారం చేశారని కనిపిస్తుంది. చాలా శోభాయమాన ఆవరణ కైవారము లాంటిది కూడా వుంది. ఈ స్థూపం క్రీ.శ. రెండో శతాబ్దం నాటిది.

అల్లూరు, గుమ్మడిదుర్రు, పెద్దగంజాం మొదలైనచోట్ల నిర్మించినస్థూపాలు చక్రాకారం నమూనాతో, ఆయక వేదికలతో, ఆవరణలతో వున్నాయి.

శాతవాహనుల పతనంతో ఆంధ్రకళలు, వాస్తుశిల్పం అంతరించలేదు. ఇక్ష్వాకులకాలంలో వాళ్ల రాజధాని విజయపురి ఆ దశ కళకి ముఖ్యమైన కేంద్రం అయింది. క్రీ.శ. మూడో శతాబ్దం నుంచీ (బౌద్ధక్షేత్రం) అయింది. ఆచార్య నాగార్జునుని సన్నిధిలో ఈ నగరం కళల వృద్ధిని దర్శించింది. బౌద్ధమతంలో మూడో శతాబ్దంనుంచీ వచ్చిన మార్పుల్ని దర్శించింది. మంచి ప్రాబల్యంలోవున్న అపర మహావినశైలీయశాఖ, మహావిహారవాసిని, మహిశాసిక, బహుశృతీయశాఖలు విజయపురి కళ లేదా వాస్తుశిల్పంమీదా ప్రభావం కలిగించాయి. ఈ శతాబ్దంలోనే ముప్పైకిపైగా ధార్మిక సంస్థల జాడలు పుట్టుకొచ్చాయి. స్పష్టంగా వైవిధ్యం కనిపించే సంస్థలు ఇవి. 1. మఠం వున్న స్థూపం, 2. స్థూప, మఠం, స్థూపాన్ని స్మారక చిహ్నంతో పవిత్రం చేసే మహాచైత్యం, 3. చైత్యగృహంలో బుద్ధుని మూర్తి వున్నవి, 4. మఠం, స్థూపాన్ని పావనం చేసే చైత్యగృహం. విజయపురికి ముందే మఠం, చైత్యగృహం వున్న స్తూపాలు చాలాచోట్ల లేకపోలేదు గాని, ఒక క్రమరీతిలో, ముచ్చటగా ఏర్పాటుచేసిన ఘనత మాత్రం విజయపురి వాస్తుశిల్పులకే దక్కుతుంది. ఇటుకల కట్టడం స్థూపాలకే ఎక్కువ మొగ్గు కనిపించినా, కంకరతో నిర్మించడమూ జరిగింది. వాటికి అక్షం కమ్మీలు, ఆయక వేదికలు చూలాధమ్మగిరి, మహావిహారవాసిశాక స్థూపాలలో వున్నట్టు లేవు. మహిశాసకశాఖ స్థాపనలో చైత్యగృహం లేకపోవడం గమనార్హం.



13 (ఎ). బవికొండ స్థూపం ప్రణాళిక



13 (బి). శాలిహుండం స్థూపం

స్థూపాల్ని ఎత్తైన వేదికలమీద కట్టేవారు. చక్రాకారం నమూనాలే ఎక్కువగా ఆదరణీయంగా వుండేవి. ఆయక వేదికలకు స్తంభాలు వుండేవి కాదు. ఆవరణ కైవారము కూడా విధాయకంగా వుండాలనీ లేదు. స్థూపాల్లో చాలా సౌందర్యాత్మక ప్రణాళిక వుండేది. రెండు గోళాకారపు కప్పుగల చైత్యగృహాలు ఒకదానికి ఒకటి ఎదురుగా వుండేవి. ఇవి దీర్ఘచతురస్రాకార విహారంలో భాగంగా వుండేవి. ఇది బహుశ్రుతీయ శాఖ కల్పనగా ప్రసిద్ధి. ఏహువల చాంతమూల పాలనలో మొక్కుబళ్లు సమర్పించే స్థూపాలు ప్రాచుర్యంలోకి వచ్చాయి (బొమ్మ 14).



14. నాగార్జున కొండ స్థూప, విహారాల నమూనా

ఆంధ్రప్రదేశ్‌లో గోలి, చందవరం, దూపాడు, నంబూర్రు, ఉప్పు గుండూరు, రెంటాల మొదలైన తావుల్లోనూ, ఇతర తావుల్లోనూ క్రీ.శ. మూడో శతాబ్దంలో వచ్చిన స్థూపాలు, విజయపురిలో కనిపించిన వాస్తుశిల్ప ధోరణుల్నే కొంచెం అటూ ఇటూగా అనుసరించాయి.

ఇక్ష్వాకుల అనంతరం కాలంలో అతి ముఖ్య స్థావ స్థలం నేలకొండపల్లిలో వుంది. ఒక మహాస్తూపం, చతుశ్శాల రకం విహారాలు, నిలువెత్తు బుద్ధ శిల్పాలు అనేకం కనిపించాయి. నాగార్జునకొండలోని మహా స్థూపాన్ని ఇవి స్ఫురింపచేస్తాయి. ఈ స్థలంలోని కళాత్మక కార్యకలాపాలు క్రీ.శ. మూడో శతాబ్దం ఉత్తరార్థం నుంచి ఆరో శతాబ్దం దాకా సాగాయి. మహాస్థూపాలు, మఠసంస్థలు క్రీ.శ. నాల్గో శతాబ్దంనాటి పూర్ణ వాస్తుశిల్ప రూపాన్ని సంతరించుకున్నాయి. అప్పటికేవున్న స్థూపాలకి విహారకట్టడాలు జతఅయ్యాయి. ఇక్ష్వాకు అనంతర దశలోని నూతన స్థానాల్లో అవి ఒక ముఖ్య అంశీభూత భాగాలు అయాయి.

పెద్దవేగి (ప్రాచీన వేంగిపురం)లో ఓ స్థూపం వుంది. ఇది అపర మహావిన శైలీయ శాఖది. సాలంకాయన రెండో నందివర్మ పాలనాకాలం నాటిదని (క్రీ.శ.400-430) అంటారు. ఈ స్థూపం ఒక చతురస్ర వేదిక మీద వుంది. నమూనాలో మేధి మౌలిక ప్రణాళిక నమూనాలో చతురస్రంగా వుంది. ఘంటశాలలో మాదిరిగా మెట్లరకం ఇటుకల కానావుంది. మేధి చుట్టూ ప్రదక్షిణ పథం, అలాగే అండాకారపు పథం పదిలంగా వున్నాయి. ప్రాకారం మూలల్లో దీర్ఘచతురస్ర మందిరం వుంది. స్థూపసముదాయానికి ప్రవేశద్వారం వుంది. ప్రణాళిక, ముఖభాగం గాంధార స్థూపాల్ని స్ఫురింపచేస్తాయి.




15. పెద్దవేగి, స్థూపం నమూనా, విభాగం

**శిలావాస్తు :** బౌద్ధ శిలావాస్తు ఆంధ్రప్రదేశ్‌లో తొలినాళ్లల్లోనే ఆరంభమైంది. విహారాలు అనిపించే సన్యాసుల నివాసాలు ఆరామాలలో ముఖ్యభాగాలు అయాయి. వీటి సాధారణంగా సంఘారామాలు అంటారు. ఆంధ్రదేశంలో శిలా నిర్మిత వాస్తు సంప్రదాయం బీజాలకి గుంటుపల్లి సంఘారామం ఉదాహరణ ప్రాయంగా వుంటుంది. మహానగ పర్వతాలు అని పిలిచే పర్వతశ్రేణిలో రెండుస్థాయిల్లో విహారాల్ని తొలిచారు. ఇరుకు నడవ త్రిపార్శ్వాలలో మూడు అరలు వుంటాయి. వీటికి ముఖభాగంలో వరండా వుంది. ఈ కానాలకి గుమ్మం వుంటుంది. కొన్నింటికి కిటికీలు కూడా వున్నాయి. ముఖ్య భాగాలకి గుమ్మం వుంది. గుర్రపు నాడా ఆకారంలో కమాన్లు పైన వుంటాయి. చాలామట్టుకు కుట్టుసందువే. అల్లికబుట్ట నమూనాల్లో అలంకృతం అయినవి. శైలిరీత్యా, శాసన ఆధారంగా ఇవి క్రీ.పూ. రెండు, ఒకటి శతాబ్దాలకి చెందినవి. ఈ ఆరామం క్రీ.శ. పన్నెండో శతాబ్దం దాకా పనిచేస్తూనేవుంది.

అనకాపల్లి దగ్గర శంకరం వుంది. ఇక్కడ స్థూప పవిత్రస్థల పర్వతం తూర్పు, దక్షిణ, ఉత్తరముఖాల్లో శిలలో దొలిచిన గుహలు వున్నాయి. ఇవి నిరాడంబరంగా వున్నాయి. సాదా గుమ్మాలు వున్నాయి. కొన్నింటికి కానా గోడలు వున్నాయి, బల్లలు వున్నాయి. కొన్నింటికి స్తంభాలు వున్నాయి. ఇవి క్రీ.శ. మూడో శతాబ్దం నాటివి.

**రాతిలో మలచిన దేవాలయాలు :** శంకరంలో శిలలో తొలిచిన గుహాలయాలు గమనించదగ్గవి. ఏమంటే వాటి ప్రతిమాశాస్త్రంలో మహాయాన సంప్రదాయం కనిపిస్తుంది. అంతేకాదు ఆంధ్రదేశంలోని శిలావిద్ధ వాస్తుశిల్ప సంప్రదాయ పటుత్వాన్ని తెలియచేస్తాయి. మొదటి గుహాలయం దీర్ఘచతురస్రంగా వుంది. నాలుగు వరసల స్తంభాలు వున్నాయి. గోడలో కలిపి మలచిన చతురస్రాకార స్తంభం చేరోవైపునా వున్న ద్వార బంధం వుంది. ఇది మకరతోరణానికి అనుగా వున్నట్టుంది. ఇది సుమారైన ఎత్తుతో వుంది. పైన చైత్య కమానువుంది. దానిమీద ఉబ్బెత్తు బుద్ధ ప్రతిమ, ధ్యానముద్ర ఆసీనుడైనట్టు వుంది. గుమ్మం ఇవతల భారీ ద్వారపాలక విగ్రహం వుంది. వదనం పూర్తిగా విరూపం అయింది. లోపల స్తంభాలకి నలుచదరం పీఠాలు వున్నాయి. అష్టభుజకమ్మీ వుంది. దానిమీద కుంభం వుంది. దానిపైన ఆయా కమ్మీల మీద తరంగ వున్నాయి. కప్పు భాగంలో పద్మపతకం వుంది. మొక్కుబడుల స్తూపం చక్రనాభి వెనకభాగంలో దొలిచివుంది.

మొదటి గుహాలయం పక్కన పై భాగాన రెండో గుహాలయం వుంది. దీనికి గుమ్మం వుంది. దానికి చైత్య కమానువుంది. అందులో బుద్ధుడు, బోధిసత్త్వుడు బొమ్మలున్నాయి. లోపల వెనకగోడ ద్వారపాలక పరివేష్టిత బుద్ధుని మూర్తివుంది. ఆరాధన ప్రతిమ అది. పక్కగోడమీద ధ్యానముద్రలో ఆసీనుడైన బుద్ధుని ప్రతిమవుంది.

మూడో గుహాలయం రెండు అంతస్తులతోవుంది. దీర్ఘచతురస్రాకారం, ముఖ ద్వారం చట్రం శిథిలమైంది. రెండో అంతస్తులోని ముఖద్వారం చైత్య తోరణం వుంది. ఇందులో ధ్యానముద్ర బుద్ధుని ప్రతిమవుంది. లోపల చెక్కిన ధ్యానబుద్ధులు, బోధిసత్త్వులు విశేషంగా వున్నాయి. ఓ మందిరంలో ధర్మచక్ర ప్రవర్తముద్రలో ఆసీనుడైన బుద్ధుడు మధ్యలో వున్నాడు.

నాల్గో గుహాలయం సాదాగా వుంది. వెనగోడమీద ఆసీన బుద్ధుడున్నాడు. అయిదు, ఆరు స్తంభ విశిష్టంగా వున్నాయి. వాటి పాదం ఎత్తుగావుంది. శంకువులాగే పైకి లేచిన వృంతం వుంది. దాన్ననుసరించి ఘటం, అర్ధవలయ పార్శ్వరేఖ, కమాను ఆధారంగా వుండేటట్టు గోడలోకి అమర్చిన గుహాలయం స్తంభాగ్రం. ప్రతిమాశాస్త్ర లక్షణాలు, స్తంభాల రకాలు, ముఖభాగం అన్నీకూడా క్రీ.శ.నాలుగు, అయిదు శతాబ్దాల నాటివనిపించేటట్టు వున్నాయి. ఈ సముదాయం ప్రాముఖ్యం, ఏమంటే వెనక్కిమళ్ళేది రెండంతస్తుల గుహాలయంకోసం ఇక్కడ ప్రయత్నం జరిగింది. ఇదే స్తంభాల రకాలు తర్వాతి శతాబ్దాలలో విజయవాడ, ఉండవల్లి లాంటిచోట్ల కనిపించాయి (రాజేంద్రప్రసాద్, 1980 : 62 - 64).

**స్థూపాలయాలు :** బౌద్ధమత శిల్పరీతుల్లో చైత్యగృహాలు, గృహస్థూపాలు స్మారక ఆరాధనకు ప్రతీకలు. తొట్టతొలి ఉదాహరణ క్రీ.పూ. రెండో శతాబ్దంనాటిది. అది గుంటుపల్లిలో కనిపించింది. ఇక్కడ నెలవంక ఆకారం నడవ, వృత్తాకార మందిరంలోకి దారితీస్తుంది. రెండింటికీ మధ్య సన్నని కుడ్యం వుంది. వృత్తాకార ఆరాధన మందిరం దూలాల కప్పు పాతకాలపు కొయ్య వాస్తుశిల్ప సంప్రదాయంలో వుంది. ఇది స్తంభాలు లేని మందిరం. దీని ముఖద్వారం మీద నిరాడంబరమైన గుర్రపునాడా ఆకారం తోరణం వుంది.



16. గుంటుపల్లి - శిలలో తొలిచిన వలయం చైత్య గృహం

క్రీ.పూ. రెండు, ఒకటో శతాబ్దాలనాటి చైత్యగృహాలు గుంటుపల్లి, శాలిహుండం, కొండాపూర్‌లలో వున్నాయి. ఇవి వృత్తాకారంగా వున్నాయి. క్రీ.పూ. మొదటి శతాబ్దం ప్రాంతంనుంచీ గోళాకారపు కప్పు చైత్యగృహాలు ప్రాచుర్యంలోకి వచ్చాయి, శాలిహుండం, కేశనపల్లి, చందవరంలాంటిచోట్ల వున్నట్టు. అయితే, క్రీస్తు శకం తొలి శతాబ్దాల నుంచీ అవి ప్రతిచోటా విస్తరించుకున్నాయి. శాలిహుండం, శంకరం, నాగార్జునకొండ, గుంటుపల్లి ఇందుకు ప్రముఖ స్థలాలు. బుద్ధని ప్రతిమ

ఆరాధన మందిరాల ఆవిర్భావం క్రీ.శ. మొదటి, రెండు శతాబ్దాల నుంచి వుంది. అవి రామతీర్థం, గుంటుపల్లి మొదలైన చోట్ల వున్నాయి (సర్కార్ 1966 : 93).



17. శంకరం - శిలలో తొలిచిన స్థూపం

ముగించేముందుగా శంకరంలో క్రీ.శ. అయిదు, ఆరు శతాబ్దాలనాటి అద్వితీయ ఉదాహరణను చూద్దాం. లింగాలకొండను పూర్తిగా విభిన్న దొంతర్లలో సూక్ష్మాకృతి స్థూపాలుగా తొలచడం జరిగింది. వేదికపైభాగంలో వరసగా సప్తస్థూపాల్ని తొలిచారు. మరో భారీ స్తూపం శిలలో వుంది, ఇటుకలతో కట్టిన చిన్న అండను పదిలంగా వుంచుతుంది (మిత్ర 1971 : 220, పటం 17).

**కళ :** ఆంధ్రలో మొదట్లో తప్పటడుగులు వేస్తూ నడక మొదలు పెట్టిన కళ అమరావతిలో వున్న సంపన్న వేదికుల పోషణవల్ల, శ్రేణుల ఆదరణవల్ల ఒక శోభాయమానమైన సౌందర్యయుతమైన కళాశాఖగా, ఎంతో సృజనాత్మక శాఖగా పరివర్తన చెందింది. అనేక స్థూపాలకి అందమైన శిల్పాలు పనులు అమిరాయి. శ్వేత సున్నపురాతిమీద లేతరంగు ఆకుపచ్చ నగిషీలు వచ్చాయి. దురదృష్టం ఏమంటే ఈ అలంకారాలతో శోభించే స్థూపాలు ఒక్కటీ దక్కకపోవడం. మొగ్గదశనుంచి వికసించే ముచ్చటైన ఈ కళాశాఖ జడలు అమరావతిలో మొదలయాయి. అక్కడినుంచి కేశనపల్లి, చందవరం, ధూళికట్ట, జగ్గయ్యపేట మొదలైన ప్రాంతాలకి విస్తరించాయి.

అమరావతిలో మహాస్థూపం వుంది. కళ తొలియత్నం కైవారపు కమ్మీ నిటారు నల్లరాతిమీద మొదలైంది. ఇందులో స్ఫుటమైన ఉబ్బెత్తు రీతిలో 'త్రిరత్న' చిత్రితం అయింది. చెక్కిన అధకమ్మిమీద స్తూపరేఖాచిత్రం, వృక్షచైత్యం వున్నాయి. క్రీ.పూ. మూడో శతాబ్దం నాటి లేఖనం వుంది. ఇవి ఎక్కువగా కళ్లకు కట్టినట్టున్నాయి. కనిపించే కళాస్వభావంతో వున్నాయి. స్థూప సముదాయాన్ని చిత్రించడంలో వేర్వేరు ప్రణాళికల్ని వూగిసలాటతో నిర్వహించినట్టు వెల్లడి చేస్తున్నాయి (ఘోష్, సర్కార్ 1969: 68 – 67). ఈ దశనుంచి అమరావతి కళ క్రీ.పూ. రెండో శతాబ్దంలో వికసించింది. సున్నపురాయి స్థాణికం, యక్ష బొమ్మలు ఈ అంశాన్ని రుజువు చేస్తున్నాయి. ఇవి ప్రస్తుతం అమరావతి ప్రభుత్వ ప్రదర్శన శాలలో పదిలంగా వున్నాయి.

స్థాణిక (stele సమాధి ఫలకం) మీద బుద్ధుని జీవిత సంఘటనలు వున్నాయి – వైశాలిలో ఆయన బసచేసిన సందర్భం నుంచి కూశినగరంలో పరినిర్వాణందాకా, ఆరుదృశ్యాలు – వాటి ఫలక లేఖనాలు వున్నాయి. ఈ స్థాణికం రెండో పార్శ్వంలో శ్రావస్తిలోని నిర్మాణసముదాయం వుంది. సంపన్న వర్తకుడు అనంతపిండిక, యువరాజుచేత నుంచి జేతవనం కొనుగోలు చెయ్యడం వుంది. మూడో పార్శ్వంలో మహా ఆసక్తిదాయకం అయింది. "ధమ్మేకడ వందనమేగోష్ఠి" (ధాన్యకటకంలో వంద అనే గోష్ఠి) అని రాసివుండడం కృష్ణా తరంగాలకి అభిముఖంగా ఒక బహు అంతస్తుల భవనం మెట్లతో వుంది. దానికి కుడివైపున రెండు భారీ స్తంభాలతో విలుపంపు సరంబీ వుంది. వీటికి ఆవల చైత్య కమానులత, మంటపంతో నిర్మాణాలు వున్నాయి. ప్రతిదానికీ చుట్టూతా కైవారం ఆవరణ వుంది. ఈ నిర్మాణ సముదాయం పైన ప్రస్తావించిన గోష్ఠికి చెందినదై వుండాలి. ఈ

స్థాణిక కళ శుంగదశ బార్హుత్ ఉబ్బెత్తు చిత్రాలని ముక్కాలు మువ్వీసం పోలివున్నాయి. అయితే అదేసమయంలో పురోగతీ వున్నట్టు కనిపించింది. అంటే సమాన మాపనం కలవిగా నిర్మాణాల్ని ప్రదర్శించడంలో బార్హుత్ కంటే ముందడుగు అని. ఏనుగు బొమ్మ ఉబ్బెత్తుగా వుంది. స్థూప, యక్ష బొమ్మలు వున్నాయి. ఇవి క్రీ.పూ.రెండో శతాబ్దం నాటివి. ఇవి బాహ్యాకృతుల్ని, కోణాకృతుల్ని వెల్లడిచేస్తాయి. శుంగదశనాటి ఉబ్బెత్తు శిల్పాల్ని గుర్తుకు తెస్తాయి.



18. అమరావతి - బోధివృక్ష అలంకరణ
బుద్ధగయలో వజ్రాసిన

క్రీ.పూ. రెండో, ప్రథమ శతాబ్దాల శిల్పాల్ని అమరావతి స్థల మ్యూజియంలో, చెన్నై ప్రభుత్వ మ్యూజియంలో, లండన్ బ్రిటిష్ మ్యూజియంలో భద్రపరిచారు (శివరామమూర్తి 1942 : బారెట్ 1954). చుట్టు కమ్మీల శీర్షశిలలు పరిగెత్తే జంతువులతో, వృషభాలతో, రెక్కల సింహాలతో, జింకలతో, మనుషులతో అలంకృతమయాయి - అన్నీ కూడా అల్ప ఉల్బణంతో - ఇవి చదును చెక్కడాన్ని ప్రదర్శిస్తాయి. ఈ సందర్భంలో రేఖలే మొత్తం నడిపించే అంశంగా వుంటాయి. అమరావతిలో క్రీ.పూ. మొదటి శతాబ్దం ఫలాకా లున్నాయి. బుద్ధగయలో బోధివృక్షాన్ని అలంకరించుకున్నలాంటివి, మహాభి నిష్క్రమణ సన్నివేశ దృశ్యంలాంటవి వాటిమీద వున్నాయి. ఇవన్నీ అల్ప ఉల్బణ శైలిలో సమరీతిలో, బొద్దు శరీర భాగాలతో, మందస్మిత వదనాలతో, మడతల తలపాగాలతో, భారీ జవహరీతో ఉన్నాయి. బర్హూత్, సాంచిలాంటి శుంగదశ శిల్పాల రీతిలో వున్నాయి (బొమ్మ 18).

కళలో సూక్ష్మఛాయలు, శైలీరీత్యా శుంగదశనాటి కళాశైలికి సంబంధించినవి, జగ్గయ్యపేటలో దివ్యంగా కనిపిస్తాయి. అమరావతి ఉల్బణ రీతికి భిన్నంగా ఇక్కడి ఆకారాలు మరింత పొడగరిగా, మరింత నాజూగ్గా, చలాకీగా కనిపిస్తాయి. అయితే అల్ప ఉల్బణం చెక్కడాలు, కోణాకృతి కలిసినవి, రేఖాచిత్రితం అయినవీ లాంటి అమరావతి లక్షణాలు వుండకపోలేదు. ఈ ఉబ్బెత్తు చిత్రాల్లో కనిపించే స్త్రీ పురుషుల జాతి లక్షణాలు ఆదిమ చెంచులని పోలివున్నాయి. వాళ్లు కృష్ణాలోయలో నివశించేవాళ్లు.

చక్రవర్తి ఉబ్బెత్తు చిత్రం విశ్వసార్వభౌమ భావనకు ప్రతీక. ఆదర్శ రాజరికం ఎలావుండాలో బౌద్ధ భావనలో పరిపుష్టి చెందిన భావం. మొదటగా దీన్ని ఆంధ్రలో జగ్గయ్యపేటలో ప్రతిమా రూపంలో చూపించారు. ఈ ఫలకంలోని విశిష్ట అంశాలు పురుషరూపం, చక్రవర్తి ఆయన సార్వభౌమత్వానికి సూచికగా సప్తచిహ్నాలు వున్నాయి - చక్రం, రాణి, గుర్రం, నక్షత్రం, మంత్రి, సైన్యాధిపతి, ఏనుగు. అంతేకాదు రాజు, రాజ భంగిమలో నుంచుని వుంటాడు. ముష్టిబిగించిన ఎడమచెయ్యి ఛాతీమీద వుంటుంది.' కుడిచెయ్యి పైకి చాచివుంటుంది. విద్ధనాణేల పంచప్రవాహాలు ఫలకంనుంచి కిందికి జారుతూవుంటాయి. ధర్మప్రభువు తన ఇచ్ఛానువర్తిగా నాణేల వర్షాన్ని కురిపిస్తాడని, నగల్ని, ఆహారాన్ని, వస్త్రాల్ని ధారాళంగా ఇస్తాడని చెప్పేందుకు ఇది సూచన. ధర్మపాలన లాభాల్ని ఇది సూచిస్తుంది (బొమ్మ 19). అయితే, మరోశాఖ వాళ్లు మరోలా వివరిస్తారు. చక్రవర్తి మాంధాత జాతకగాథలోని మాంధాత అని, ఆయన పతనానికి దారితీసిన దురాశని చిత్రిస్తుందనీ అంటారు. అంచేత దురాశను విసర్జించాలి, ఈ ఫలకం చక్రవర్తి కోణాకృతి భంగిమలో వుంది. చేతులు బార్ల చాచివుంటాయి. కాళ్లు అతిగా వుంటాయి. దేహభాగం చదును నిర్మాణంలో అనేక అంశాలకి సంబంధించి వైశాల్య స్పష్టతలేదు (బాఖోఫర్ 1973 : 36).

క్రీ.పూ. రెండు, మొదటి శతాబ్దాల నాటి అమరావతి శిల్పాలని స్ఫురింపచేస్తూ, బోధివృక్ష ఆరాధన, రామ గ్రామ స్థూప మొదలైనవి చందవరం స్థూపంలో వున్నాయి. బుద్ధుని పాదాల్ని పరిరక్షించే ముచలింద నాగ, స్తూప ఆరాధన, మహాభినిష్క్రమణ ధూళికట్ట స్థూపంలోవున్నాయి. ఇవి గమనించదగ్గవి (కృష్ణశాస్త్రి 1983 : 186). కేశనపల్లి స్థూపంలో ఉల్బణ చిత్రాలు శ్రీవత్స చిహ్నాన్ని ప్రదర్శిస్తుంది. అందులోనుంచి అనేక పద్మపత్రాలు విరుస్తూవుంటాయి. మధ్యభాగాల్లో పూర్తిగా వికసించిన పద్మదళాలు, ఏకబిందు పరివేష్టిత వృత్తాలు వున్నాయి. చెక్కడం అల్పంగా చదునుగావున్న ధారాళంగాసాగినరేఖ అమరావతి ఉబ్బెత్తు చిత్రాల శైలికి దగ్గర ఈరీతి వర్ణచిత్రాల్ని స్ఫురింపచేస్తుంది (ఖాన్ 1969 : 1 - 4) (బొమ్మ 20).

మలి శాతవాహనుల కాలంలో మహాస్థూపం మేధి సున్నని తెర ఫలకాలతో అలంకృతం అయింది. అండంలోనూ, అమరకంలోనూ ఇలా వుంది. పాతకాలపు కైవారం స్థానంలో కొత్త తరహాది వచ్చినట్టువుంది. వాజనం ఉట్టిపడేటట్టు, పూర్తిగా



19. జగ్గయ్యపేట - చక్రవర్తి ఉబ్బెత్తు చిత్రం



20. దూళికట్ట ముచలింద నాగ బుద్ధుని పాదాల్ని పరిరక్షిస్తూ

అలంకృతం అయివుంది "శివశ్రీ" అనిరాసివుంది. అంటే శివస్కంద శాతకర్ణి. అమరావతిలో పరిణతి చెందిన ఈశైలి వాశిష్ఠీపుత్ర పులుమావి (క్రీ.శ. 30-59, శివశ్రీ (క్రీ.శ.159-66), యజ్ఞశ్రీ శాతకర్ణి వేయించిన శాసనం వీరి రాజ్య కాలాన్ని సూచిస్తుంది (సర్కార్, నాయనార్ 1972 : 30).



21. అమరావతి - స్థూప దిబ్బపలక



22. అమరావతి - దిబ్బపలక

ఈ దశలలో శీర్షిశిల పూర్తి అలంకార స్వభావాన్ని సంతరించుకొంది. రెండు పార్శ్వాల్లోనూ చెక్కివుంటుంది. శీర్షశిల బాహ్యముఖం మెలికలు తిరిగే మాలతో అలంకృతం అయింది. దాన్ని యువకులు, యువతులు భుజాలమీద మోస్తున్నారు. చెట్టు, చక్రం, స్తూపం లాంటి ప్రధాన భావాలు ఖాళీజాగాల్లో అమరివుంటాయి. చతుర్భుజ అంచుల్లో మరుగుజ్జులు, మకరాలు, భీకర పిశాచాలు ఆ మాలను కక్కుతున్నట్టు చూపించేరు. జాతకగాథలు, బుద్ధుని జీవిత ఘట్టాలు శీర్షశిల అంతర్భాగ ముఖాల్లో వున్నయి. నిటారుగా వున్నవి. అర్ధ లేక పూర్ణ పద్మపతాకలతో వున్నాయి. పూర్ణకుంభం వుంది. దాన్ని బుద్ధుని జీవిత ఘటనల్ని, జాతక గాథల దృశ్యాల్ని, చిహ్నాల్ని చిత్రిస్తాయి. ద్వారాల దగ్గర ఈ శీర్షశిలలకి మకుటాయమానంగా ఆసీనసింహాలు వున్నాయి. ద్వారంవేపు ముఖభాగంవున్న అండాకారపు భాగం ఆరాధ దృశ్యంతో వుంది – అది చక్రంతోగాని, బుద్ధపాదాలతోగాని వుంటుంది. అండాకారపు మట్టిదిబ్బ అనేక రకాల స్థూపఫలకాలతో అలంకృతం అయివుంది. మధ్యమధ్య చక్రం నగిషీచెక్కిన స్తంభాలు, నాలుగు మహాద్భుతాలు వున్నాయి. ఆయక వేదికలమీద అయిదు స్తంభాలు వున్నాయి. వీటిని ఆయక ఖంబాలు అంటారు (బొమ్మలు 21, 22).

స్తూపపు అండ అలంకరణ మూడు వరసలగా అమరి వుంది. కింద జంతువులు పరిగెడుతూ వున్నాయి. అగ్రభాగంలో త్రిశూలాలు వున్నాయి. మధ్య అమరికంలో శిల్పం చెక్కిన ఫలకాలు వున్నాయి. చక్రవర్తి చిత్రాన్ని ప్రదర్శిస్తాయి. బుద్ధుని మొదటి బోధ, రామగ్రామ స్థూపాన్ని ఆవిష్కరించడానికి అశోకుని ప్రయత్నం, స్థూప ఆరాధన మొదలైనవి వున్నాయి. ప్రతి అమరుకం జాలువారే తీగల అలంకారంలోవుంది. మహాస్థూపంమీద జాతకగాథలు, బుద్ధుని జీవిత ఘటనలు వున్నాయి. ఇవి బుద్ధుని ధార్మిక ప్రవచనాల్ని అందిస్తాయి.

ఈ కాలంనాటి శిల్ప శైలిలో బ్రహ్మాండమైన మార్పులు వచ్చాయి. రేఖలు చదును, సరళమైన చెక్కడాలు లోతైన చెక్కడాలకి బదులు వచ్చాయి. చిత్రాలు సందేహంగా, ఆందోళనాభరిత స్త్రీ పురుషులతో యౌవన బౌద్ధత్వంతో అలరారుతున్నాయి. ఒక ప్రముఖ వ్యక్తి చుట్టూతా తీర్చినట్టు చేరిన చిత్రాలగమిపోహాళింపు నదురైన లక్షణంగా వుంది. ఆ దృశ్యానికి ఒక ప్రవేశద్వారంతోనో, రాజప్రాసాద అంతర్భాగంతోనో, వీధితోనో రూపుకల్పించడం వచ్చింది. వీటన్నింటిలోనూ స్తంభమో, నిర్మాణం గోడలు, ద్వారమో వుంటాయి. స్త్రీ పురుషులను బొమ్మల్ని పోగుచేసి చూపించే పద్ధతి స్థలాన్ని వినియోగించుకునే కుశలతను తెలియజేస్తుంది. అందరూకూడా మధ్య మధ్య స్త్రీ పురుషులు బొమ్మలేసే వుంటారు. మూడో వంతు పార్శ్వస్థ భంగిమలో కనిపిస్తారు. ముందుకూర్చున్న ప్రజల వెన్నుభాగాలు కనబడతాయి లేదా వొంపు తిరిగినట్టు వుంటాయి. కటిభాగాలు పూర్తిగా గోచరమవుతూ, బొమ్మభాగం పార్శ్వస్థంగా కనిపిస్తాయి. కొన్ని'సందర్భాల్లో ముందుభాగం పూర్తిగా గోచరమవుతూవుంటాయి. ఆరకంగా అమరావతిలో కనిపించే ఆంధ్రశైలి రకరకాల వొంపుభంగిమలతో, దేహం మెలికలతో అపరిమిత కొలతలలో విశిష్టం అయింది. మానవ అకృతుల్ని భిన్నభిన్న భంగిమలలో ప్రదర్శిస్తూ గొప్ప, చెయ్యి తిరిగిన కౌశల్యాన్ని ఆంధ్ర శిల్ప వణ్యులు చూపించారు. సాంచి, తదితర శాఖల కళకీ ఆంధ్ర కళకీ అంతరం వుంది. అది బొమ్మల్ని, నేపథ్యాల్ని అనేక ఫలకాలలో ప్రదర్శించే సొగసులో వుంది. ఇది రోమన్ ప్రభావంవల్ల వచ్చిందంటారు. ఏమంటే క్రీ.శ.మొదటి శతాబ్దంనుంచీ రోమన్ వాణిజ్యానికి మైసోలియా తెరవెనక తట్టు కేంద్రంగా వుంది.

పరిశీలనలో కనిపించిందేమంటే నిర్మాణంలో తరచుగా వినియోగించే సూత్రాలు. అవి : 1. పౌనఃపున్యంగా వచ్చే వృత్త, అర్ధవృత్త నియోగం. అవి గుండ్రటిబిళ్లలో లేదా దీర్ఘచతురస్రానికి వుండే బాహ్యపరిమితులు అనేదాకా వుంటాయి. 2. పరావలయం వొంపు ఉధృతగతిని తీవ్రం చేయడం.

స్ఫుటమైన ఉల్బణ రీతిలో వొంపు తిప్పడంవల్ల ప్రతిమలు వదురుగా కనిపిస్తాయి. నాజూగ్గా, బస్కీపటం వేసుకున్నవాళ్లు, జీవంతో తొణికిసలాడే భంగిమలు ఆంధ్ర దేశశైలి విశిష్టతలు. బుద్ధుని జీవిత దృశ్యాలు, బుద్ధుని భిక్షపాత్ర నగిషీలు, నాలగిరి శరణువేడడం, తనకి కాబోయే భార్యను గౌతముడు కలుసుకోవడం, గోప, విధుర పండితాలు, వెస్సంతర, చాంపేయ, జాతకగాథలు వగైరాలన్ని పారమిత బౌద్ధ మతం గురించి తెలియచేస్తూ వుంటాయి, ఇవే శిల్ప ఫలకాల మీద వున్న ఇతివృత్తం అవుతున్నాయి.

క్రీ.శ. రెండో శతాబ్దంలో మహాసాంఘికులలో శాఖ అయిన చైత్యకాలు బుద్ధ మూర్తిని ఆరాధించే సంప్రదాయానికి వచ్చినట్టు వుంది. బుద్ధుని ప్రతిమను మలచే సంప్రదాయానికి అంకురార్పణ క్రీ.శ. రెండో శతాబ్దం మధ్యనాటికి వచ్చివుండాలి. బుద్ధుని విగ్రహాలని. రూపొందించడంతోబాటుగా, ఈ దశలోనే, ప్రతీకాత్మక రూపకల్పనలు వచ్చేయా అంటే ఒక పుష్పఘటం నుంచి వికసిస్తూన్న పద్మం, సింహం అగ్రభాగంలో వున్న స్తంభం, ఓ వృక్షం కింద పాదచిహ్నాలు వున్న సింహాసనం, శీర్షభాగంలో చక్రంవున్న స్తంభాలు, ఓ స్తూపం, ఓ అగ్నిస్తంభం లాంటివి. ఇక ప్రధాన భావనల్లో ధ్యాన నిమగ్నులైన బుద్ధునితో బాటుగా దివ్య జ్వాల సాంచీలోఉంది. అమరావతిలోని బుద్ధుని సన్నిధి ఒక జ్వాలాస్తంభంతో సూచితమైంది. బుద్ధుడు శోధిమండమీద ఆసీనుడయ్యాడు. సూర్యుని ప్రభావంలో భాగంగా అగ్ని పుట్టుకొచ్చింది అని సూచించే చిహ్నాం ఇది.

అమరావతి కళలో ధర్మచక్ర ముద్రతో ఉన్న బుద్ధుని రూపాన్ని ప్రదర్శించలేరు. ఈ దశలోనే తొలి బోధన మానవాకృతి చిహ్నం ఈ దశలోనే ఆచారంలో ప్రవేశించింది. చక్రం శీర్షంలోవున్న స్తంభం దీన్ని సూచిస్తుంది. అది ఒక ముఖమల్ ఆసనంమీద ప్రతిష్ఠితం అయింది. చామరధారులు, భక్తుల సమూహం స్తంభం చెరోవైపు ఉంటాయి. సింహాసనం మట్టంలో లేడి, పైన సింహాలు ఉంటాయి. లేనిదల్లా బుద్ధుని ప్రతిమ మాత్రమే. ఆప్రణాళికాంశాల్ని ఉభయరీతులో సూచితమవుతూ తోద్పడుతు ఉన్నాయి.

బుద్ధుని విగ్రహాలు దేహ పుష్టితో వుంటాయి. స్ఫుటమైన సర్దిమడతలలో భారీ ఉడుపు ఆచ్ఛాదన ఉంటుంది. విశిష్ట లక్షణం ఏమిటంటే ఆ ఉత్తరీయం ఉడుపు ఎడమభుజాన్ని కప్పుతూ వుండడం, ఎడమచెయ్యి అభయముద్రతో వుండడం. ఆ భాగంలో ఉడుపు ఎడమ ముంజేతి మీద నుంచి వాలుతూ ఉంటుంది. కుడిచెయ్యి శరీరం నుంచి దూరంగా ఉంటుంది. భుజం స్థాయిలో అభయ ముద్ర భంగిమలో ఉంటుంది. వేరే రకంలో కనిపించే సందర్భాలూ ఉన్నాయి. ఉడుపు రెండు భుజాల్నీ కప్పుతూ ఉంటుంది. రోమన్లు పౌరత్వ చిహ్నంగా ధరించే ఉడుపు టోగాతో బుద్ధుని ప్రతిమలతో ఉన్న శైలి కొట్టువచ్చినట్టుగా రోమన్ ప్రభావాన్ని తెలియజేస్తుంది.

అనేక ఫలకాల మీద బోధిసత్వులు ఉన్నారు. కలివేషం ఆవరించుకున్న ఉన్నత సంజాత వ్యక్తులుగా వాళ్ళని చిత్రించడం ఉంది. ఆ మూర్తులు ఆసీన భంగిమలోనో, నుంచున్న భంగిమలోనే ఉంటాయి. ఇందుకు ఉదాహరణ ప్రాయంగా బోధివత్సాన పద్మపాణి ప్రతిమను చెప్పుకోవచ్చు. ఇది క్రీ.శ. రెండో శతాబ్దంనాటిది (రాజేంద్రప్రసాద్ 1980, 39-40). 'గోలి'లో ఇదే మాదిరి బోధిసత్వ పద్మపాళి ప్రతిమ ఉంది. ఇది మధుర నాసిక్‌లలో ఉన్న మూర్తులని గుర్తుకు తెస్తుంది.

ఇక్ష్వాకుల కాలంలో నాగార్జున కొండ అనేక శిల్పాలకి నెలవు అయింది. అవి పెద్ద స్థూపాల అలంకరణ సామగ్రిలో అంగాంగంగా కలిసి పోయాయి, ప్రతిమలుగానే ఉన్నాయి. బుద్ధుని విగ్రహాల రూపంలో చిత్రించడం అంతకు పూర్వం ఇష్టపడేవారు కాదు. కాని అపర మహావినశాలియ శాఖనుంచి, ఇతర మతశాఖల నుంచీ మంచి ఉత్సాహ భరిత ఆదరణ లభించింది. వర్ణనాత్మక ఫలకాలలో బుద్ధుణ్ణి చిత్రించడమేకాదు, బుద్ధుని దేవాలయాలు వచ్చాయి.



23. నాగార్జుని కొండ - బుద్ధ

బుద్ధుని ప్రతిమలు 2 నుంచి 4 మీటర్ల ఎత్తుదాకా ఉంటాయి. ఎడం చేత్త ఉడుపు కుచ్చెళ్ల భాగాన్ని పట్టుకున్న భంగిమలో నుంచుని ఉంటాయి. ఇక కుడి చెయ్యి అభయ ముద్రలో ఉంటుంది. అమరావతిలో ఉన్న ప్రతిమలు నాజూకు దేహంతో ఉన్నట్టు కనిపించవు. రెండు భుజాల్ని ఉడుపు కప్పి వుండడం అంత ఇష్టపడేవాళ్లుకాదు.

మాంధాత, ఘట, శిబి, మహాకపి, దశరథి, చాంపేయక, కోశల, హంస, వెస్సంతర, చాద్దంత మొదలైన జాతక గాథలు చెక్కిన ఫలకాలు వున్నాయి. ఇవి బుద్ధుని జీవిత ఘట్టాలతోబాటుగా చెక్కినవి. శైలికి సంబంధించి క్రీ.శ. రెండో శతాబ్దం నాటి అమరావతి శిల్పం నుంచి వచ్చింది. అసామాన్యంగా, ప్రతిమలు, చిత్రాలు మరింత సజీవంగా వున్నాయి. బొమ్మలు మంచి స్థితిలో, నాజూగ్గా వున్నాయి (అమితారే, 1983; సేన్ ప్రభృతులు 2004 ప్లేట్లు V-VIII, బొమ్మ 24).

నాగార్జునకొండలో కృష్ణాలోయలో, విజయపురిలో శకుల ఉనికి శిల్పాల్లో ద్యోతకం అయింది. ప్రేక్షకుల్ని, సందోహాన్ని, శృంగారదృశ్యాల్ని, ద్రాక్షాసవ పానాన్ని, మల్లయుద్ధ విశేషాల్ని చిత్రించడంలో వీరు కనిపిస్తారు. కాపలావాళ్లు గడ్డాలతో వున్నారు. నిడుపాటి కేశపాశం వుంది. కరాచి శిరస్త్రాణం వుంది. భారీ కురచజుబ్బాలు వున్నాయి. పొడుగులాగులు, పాదరక్షలు ఉన్నాయి. విజయపురి ప్రాసాదంలోని స్తంభాల మీద చెక్కిన ఇండో - సిథియన్ బొమ్మలలో అలాంటి శిల్పాలు చెప్పుకోదగ్గవిగానున్నవి.

ఇక్ష్వాకుల కాలంలో ఆంధ్రకళ అనేక బౌద్ధ కేంద్రాల్లో దర్శనీయంగా వుంది. గోలి, ఉప్పగుండూరు, చందవరం, గుమ్మడిదుర్రు, గుంటుపల్లి, నేలకొండపల్లి, అల్లూరు, నంబూరు, పెనుగంచిప్రోలు, విద్యాధరపురం, ముప్పాళ్ళ, జగ్గయ్యపేట, ఘంటశాల, చినగంజాం, బుద్ధం, దూపాడు, రెంటాల,

పెద్దగంజాం, గరికపాడు, రామతీర్థం మొదలైనవి (మిత్ర 1971). ఆంధ్రలో ఇక్ష్వాకుల అనంతరం వచ్చిన కళ నేలకొండపల్లి, బుద్ధం, శంకరం, అమరావతి, జగ్గయ్యపేట, శాలిహుండం, గుంటుపల్లి మొదలైనచోట్ల కనిపించింది. ఇక్కడ రాతితో, కంచుతో చేసిన బుద్ధ, బోధిసత్త్వుల ప్రతిమలు వున్నాయి. నాగార్జునకొండలో సిద్ధార్థ, అవలోకితేశ్వర కంచు విగ్రహాలు బుద్ధం, నేలకొండపల్లి బుద్ధప్రతిమలు చక్కని ఉదాహరణలు.



24. నాగార్జున కొండ - (ఎడమవైపు) చాంపేయ జాతక - (కుడి) శిబి జాతక

కృష్ణాలోయలోని బుద్ధకళ ఆంధ్రకళాశైలికి చెందింది. ఇతర శిల్పశైలులమీద దీని ప్రభావం వుంది. క్రీ.శ. రెండు, మూడు శతాబ్దాలనాటి కనగమనహల్లి స్థూప ఉబ్బెత్తు చిత్రాల్లో అమరావతి, నాగార్జునకొండ కళాశైలి కనిపిస్తుంది. కనగనహల్లి శిలాశాసనాల్లో ధాన్యకటకం ప్రస్తావన అనేకసార్లు వస్తుంది (నేన్ ప్రభృతులు 2004; 142, 44; ప్లేట్లు X - XX అజంతా వర్ణచిత్రాల్లో తీరు, భంగిమలు, సామూహిక చిత్రాలు అమరావతి, నాగార్జునకొండల ఆంధ్రకళా ప్రభావం చాలా ఎక్కువ కనిపిస్తుంది.

దక్షిణ ఆసియా బౌద్ధకళ మీద తొలిప్రభావం క్రీ.శ. రెండు, మూడు శతాబ్దాలనాటి అమరావతి, నాగార్జునకొండల ఆంధ్రకళదే. నిలువెత్తు నుంచున్న బుద్ధ ప్రతిమ అమరావతిలో వృద్ధి చెందినటువంటిదే. అలాగే స్థూపాల్ని, చైత్యాలయాల్ని అలంకరించిన శిల్పమూనూ. వీటిప్రభావం దక్షిణ ఆసియా కళమీద వుంది. బుద్ధుని భారీవిగ్రహం, ముంజేతిని ఉడుపు కప్పడం, కుడిచెయ్యి అభయ ముద్రలో వుండడం, ఛాతీదగ్గర ఉడుపు ముడతల్ని ఎడమచెయ్యి పట్టుకోవడం, వదనం వృత్తాకార చిహ్నం, శిఖముడితో ఉంగరాలు తిరగిన జుట్టువుండడం అమరావతి బుద్ధప్రతిమ ప్రామాణిక లక్షణాలు అయ్యాయి. సెలెబెస్‌లో కమరనదితరంలో, మలయాలో (సుందబుజంగ్ కూడా, క్రీ.శ. నాలుగు, అయిదు శతాబ్దాల నాటివి), క్రీ.శ. అయిదు, ఆరు శతాబ్దాల నాటి థాయ్‌లాండ్ పొంగ్‌టుక్ కంచు విగ్రహాలు అమరావతి బుద్ధుని స్ఫురింపచేస్తాయి. సింహళంలోని తొలి బౌద్ధకళకూడా ఆంధ్రకళనుంచే ఎంతో సంగ్రహించింది. అనురాధపురం రుణవేలి స్థూపంలో అమరావతి శైలిలోనే బుద్ధుని ప్రతిమలు వున్నాయి. క్రీ.శ. అయిదు ఆరు శతాబ్దాలనాటి సింహగిరి వర్ణలేఖనం మళ్లీ ఆంధ్రకళ తీరులో, శైలిలో వుంటుంది (రాసన్ 1966 : 84 - 85).

## జైన శిల్పం

వడ్డమాను గుంటూరుజిల్లా అమరావతికి 9 కిలోమీటర్ల దూరంలోనే వుంది. దీని రాజు సంప్రతి పోషణ కింద ఆంధ్రలో జైనమతం ప్రవేశించింది. ఈ స్థలమే జైనమత కార్యకలాపాలకి కేంద్రబిందువు అయింది. టి.వి.జి.శాస్త్రి (1992 : 323 - 36) ఈ స్థూపాన్ని గుర్తించారు. ఇక్కడ సహజ పర్వతగుహ, మఠం నిర్మాణాలు వున్నాయి. ఇవి జైనమత సంబంధివే. ఇవి క్రీ.పూ. మూడో శతాబ్దం నాటివి. మొక్కుబళ్ల స్థూపాలు క్రీ.శ. మూడో శతాబ్దం నాటివని ఆయన అంటారు. అక్కడ రాసిన శాసనాల ఆధారంగా ఇలాకాల నిర్ణయం చేశారు. శాసనాల్లో 1. గోదసగణ వ్యవస్థాపకుడు గోదాస ప్రస్తావన, 2. సంప్రతివిహార ప్రస్తావన, 3. సదాఏలికల దానాలు, నాణేలు, ప్రస్తావన, 4. బౌద్ధప్రధాన పోషకులు లేకపోవడం కనిపిస్తాయి.

వడ్డమాను (పెద్దకొండ పర్వతం) తొట్టతొలి నిర్మాణాలకు 1. గండశైలస్థూప, 2. శిఖరస్థూప, 3. ప్రధానమైన మెట్లవరస, 4. శిలలో దొలిచిన గుహలు, 5. దీర్ఘవృత్తజం నిర్మాణాలు వున్నాయి (ఇదే ఆధారం : బొమ్మలు 1, 2, 3, 4, 5, 7, 8).

**గండశిల స్థూపాలు :** అప్పటికేవున్న కొండనిర్మాణాన్ని, వంపుల్ని స్థూప నిర్మాణంలో వాడుకున్నారు. ఇందులో ఏకకేంద్ర వృత్తాల గండశిలలు మూడువున్నాయి – వీటిని మలిచి, ఇటుకలపేర్లుతో మూడు దొంతర్లుగా చేశారు. ఈ స్థూపం వ్యాసం 13.60 మీటర్లు 47 × 31 × 8 సెంటిమీటర్ల ఇటుకల్ని గర్భభాగాన్ని, గుమ్మటాన్ని నిర్మించడానికి వాడేరు.
**శిఖరస్థూపం :** నైరుతి దిశలో అంతకుముందే స్థూపం వుంది. దాని అభిముఖంగా ఈ స్థూపం వుంది. దీని వ్యాసం 9.30 మీటర్లు. దీనికి రాతివేదిక వుంది. దానిమీద "మోధి" వుంది. "అండ" మట్టం, స్థూపం చెక్కుచెదరకుండానే వున్నాయి. కాని "హార్మికం" "ఛాత్రం" కనిపించడం లేదు. శిఖరం వేపు తీసుకెళ్లేందుకు ప్రదక్షిణ పథానికి రెండు సోపాన పంక్తి పట్టుకొమ్మలు వున్నాయి. అండం, హార్మిక ఇటుక నిర్మితం. రాతి చేయిదారీపని వుంది. మిగిలిన ఇతర భాగాలన్ని రాతితో వున్నవే (బొమ్మ 25).




25. వడ్డమాను - శిఖర స్థూపం, దీర్ఘ వృత్తజం నిర్మాణం

**శిలలో దొలిచిన గుహలు :** పెద్దకొండ దక్షిణ వాలుమీద అయిదు గుహలు తవ్వారు. ఇవి ఒకదానిమీద ఒకటిగా వున్నాయి. అప్పుడు గుహలు ఒక సహజ ఊట జలధారవుంది. దానిపైన సోమకరాజు శాసనం వుంది. అన్ని గుహలు సాదాగావున్నాయి.
**దీర్ఘవృత్తజ నిర్మాణాలు :** శిఖరస్థూపం కింద ఒకదానికభిముఖంగా రెండు వున్నాయి. ఇవి 9.20 × 2.20 మీటర్లు వున్నాయి. వీటి అంతర్భాగం మూడు కానాలుగా విభజితం అయింది. లోపల చెరోవేపునా ఇలా విభజిస్తున్నాయి. అలాగే వెనక భాగంలో, ముందు భాగంలోనూ ప్రవేశద్వారాలు తూర్పునుంచీ, పడమటి నుంచీ వున్నాయి. పశ్చిమ మందిరం గర్భ గుడిలాగ కనిపిస్తోంది. అక్కడ ఇటుకల నిర్మాణం వుంది. రాతి వేదికమీద అది వుంది.
**విహారాలు :** విహార సముదాయంలో 2.6 × 2.3 మీటర్ల కానాలు వున్నాయి. అంతర్‌బహిర్ భాగాల్లో గోడలు పైకి పోయేకొద్దీ మందంపూత హెచ్చుతూ వున్నాయి. ఇవి ముఖ్యంగా ఇటుకల కట్టడాలు. తర్వాత వాటిని పునఃస్థాపించారు.

జైన స్థూపాలకి "మేధి" వుంది. వాటి కైవారం వున్నచోట వుండేవి, లేనిచోటలేవు, "అండ" పూలగుత్తులలో లేదా ఎంతో కౌశల్యంతో చెక్కిన పువ్వులతో లతలు వగైరాలతో సింగారించి వుండేవి. ఛాత్రనందు మూడు సమాంతర పట్టీలు వున్నాయి. ఇవి సోపానశ్రేణిలో అమర్చినట్టు వున్నాయి. ఇవి జైన తీర్థంకర మూర్తుల త్రిఛాత్రాల మాదిరేవుండేవి. హార్మిక చామరలతో చెక్కినవి. స్థూపం ఆకారం ఇంతకుముందే వర్ణించుకున్నట్టు శిల్పం చెక్కిన ఫలకాలతో సంగ్రహించినవి. ఇవి అక్కడ దొరికాయి.

క్రీ.పూ. మొదటి శతాబ్దంలో గుంటుపల్లి శాసనంలో మహామేఘవాహన రాజు సిరిసద దాతృత్వ కార్యాల గురించి ప్రస్తావన ఉంది. అచ్చట అచ్చట దొలిచిన గుహలు ఒక్కటే జైన మత సంబంధివి కాదు. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ జైనకళ గాని, శిల్పసంపద గాని ఉన్నట్టు దాఖలాలు లేవు.

కన్నికాపురం, నగరి (చిత్తూరుజిల్లా) ప్రాంతాల్లో కీ.పూ. మొదటి శతాబ్దానికి చెందిన గుహలు, "పంచపాండవశయ్యాల"లో కనిపించాయి. ఈ శయ్యల్ని శిలలో దొలిచారు. సన్యాసుల విశ్రాంతి నిమిత్తం వీటిని ఉద్దేశించారు. దీని వెనక ఐతిహ్యం ఏమిటంటే రాజ్య బహిష్కృతులై తిరుగుతూ ఈ గుహలో విడిది చేశారట. ఆరకంగా పంచ పాండవ శయ్యలు అయ్యాయట.

పైన ముందుకు చొచ్చుకు వచ్చినట్టున్న శిలను లోపలికి వాన నీరు చొరబడకుండా మలిచారు. నీరు బయటకు పోవడానికి గుహ ముఖ భాగంలో చిన్నగాడిని నేలమీద తవ్వారు. గుహలో ప్రతిమలు గాని ప్రధాన భావ సూచక చిహ్నాలు గాని లేవు (ఎ.ఘోష్. 1969 : 103).

ప్రకాశం జిల్లా మాలకొండలో ఒక సహజ గుహ, దాని మీద శాసనం ఉంది. అది క్రీ.పూ. రెండు, ఒకటి శతాబ్దాలది. ఇది జైన మందిరం అని కొందరు పండితులు భావిస్తారు. అయితే, ఇందుకు తగ్గ వాస్తుశిల్ప ఆధారాలుగాని, శాసనాల ఆధారాలుగాని దొరక లేదు. (అంటే క్రీ.శ. తొమ్మిదో శతాబ్దం అప్పటికీ అలాంటి ఆధారాలు వస్తూఉన్నాయి). అయితే క్రీ.పూ. మూడునుంచి రెండు శతాబ్దాల దాకా బౌద్ధ సంబంధివి ఉన్నట్టు తెలిసింది. అంచేత మాలకొండ సారంగం బౌద్ధులది అని చెప్పవచ్చు. ఏమంటే ఇది ముఖ్యంగా పెద్దచప్పలి కంచి ప్రధానమార్గం మీద ఉంది కాబట్టి (రాజేంద్ర ప్రసాద్ 2001:241).

కొనకొండ్ల కుంద కుందాచార్య నివాసం. అనంతపురంజిల్లా గుంతకల్లుకు దగ్గర్లో ఉంది. ఇక్కడొక సహజ గుహ ఉంది. కాని వాస్తు శిల్ప లక్షణాలు ఏవీ లేవు. క్రీ.శ. మొదటి శతాబ్దంలో ఇక్కడ జైన సన్యాసులు ఉండేవాళ్లు (గోపాల కృష్ణమూర్తి 1962 : 13).

జైనుల సహజ గుహలు కర్నూలు జిల్లా చిప్పగిరిలో (క్రీ.శ. ఏడో శతాబ్దం) కడప జిల్లా పెంచికలపాదు (క్రీ.శ. ఆరో శతాబ్దం) దగ్గర ఉన్నాయి (జవహర్ లాల్ 2001 : 135; గోపాల కృష్ణమూర్తి 1962 : 73:74).

## బ్రాహ్మణ మత వాస్తు శిల్పం

ప్రాకృతిక, అధిభౌతిక శక్తుల ఆరాధన బీజాలు నవీన శిలాయుగ, తామ్ర శిలాయుగ కాలం నాటివి. ప్రజలలో ప్రాచుర్యంగాఉన్న మతం లక్షణాలలో మనుగడలో ఉన్నవి కొన్ని ఉన్నాయి. ఓ చెట్టుకింద చిన్న వితర్ది ఉంటుంది. ఓ ప్రతిమో మరోటో అక్కడ ఉంటాయి. నిటారుగా రెండు రాతిపలకలు ఉంటాయి. దాని మీద ఓ రాతి పలక కప్పి ఉంటుంది. ఇవే ఆ ప్రాచీన అవశేషాలలో మిగిలినవి. చెంచు, బోయ, శబర జాతుల్లో చెట్లని ఆరాధించడం పాతుకుని ఉంది. దీన్ని గురించి ప్రస్తావించుకోవాలి..




26(ఎ). గుడిమల్లం - పరశురామేశ్వర దేవాలయం

వృక్ష చైతన్యాన్ని బోధి ఘర (వృక్షదేవళం) సంప్రదాయం క్రీస్తు పూర్వం నాటిది. అమరావతిలో క్రీ.పూ. రెండో శతాబ్దం శిల్పాల్లో ఈ సంప్రదాయం ఉంది. అలాగే ఇతర రూపాలు ఉన్నాయి. వీటికి నలుచదరం ప్రణాళిక ఉంటుంది. స్తంభాల మీద వితానం ఉంటుంది. మరొకటి వృత్తాకార ప్రణాళికది. ఇందులో ఆనుగా ఉండే స్తంభాలు ఉంటాయి. వాటిపైన రెండు అంతస్తులు ఉంటాయి.

బౌద్ధేతర అనుబంధ దేవళాల్ని రుక్షచైత్య అంటారు. ప్రాచీన భారతదేశంలో పైన కప్పులేని తరహా దేవళాలుండేవి. ఇందుకు రేణిగుంట దగ్గర ఉన్న గుడి మల్లం క్రీ.పూ. రెండో శతాబ్దం నాటి 'లింగ' ఆరాధనకు ప్రామాణిక దాఖలా అందిస్తుంది. శివ చిహ్నం నునువు చేసిన రాతి వలయం మీద ఉంది. దాన్ని ఆవరించుకుని సున్నపురాయి కమ్మి ఏర్పాటు ఉంది (శర్మ 1982:44:64). లింగం శివుని మానవత్వారోపిత, లింగ రూపాల్ని ప్రతిబింబిస్తుంది. సహజంగా చిత్రించిన లింగం మీద ప్రతిమ ఓ మరుగుజ్జు మీద చిత్రితం అయింది. ఓ అటవిక లేక మరుగుజ్జు భ్యూత భ్రాంతి. ఇదే తర్వాత కాలంలో అపస్మర అని పేరు పొందింది. శైలీ రీత్యా, వదన లక్షణాలు, కుచ్చెళ్లతో వేలాడే బట్టలు అన్నీ కూడా శుంగదశ నాటి బార్హుట్ స్థూపాన్ని స్ఫురణకు తెస్తాయి. ప్రతిమా శాస్త్ర రీత్యా శివుడు ఒక పొట్టేలునో, జింకనో వాటి వెనక కాని కుడిచేత్తో కట్టుకుంటాడు. ఎడమచేత్తో నీళ్లకడవ ఉంటుంది. భుజం మీద గొడ్డలి ఉంటుంది. తర్వాత కాలంలో శివ ప్రతిమలకు ఇవే ప్రామాణిక చిహ్నాలు అయ్యాయి.

క్రీ.శ. రెండో శతాబ్దం నాటిది అయిన ఒక గోళాకారపు కప్పు ఇటుకల నిర్మాణం తవ్వకాలలో బయటపడింది. ఒక మూర్తిని ప్రతిష్ఠించిన కట్టడం ఇది. నేల మట్టాన్ని రెండు దొంతరల అడుగుమట్టం పైకి లేచేటట్టు ఆ మొత్తం జాగాని నింపినటువంటిది. గోళాకారపు కమాను నిర్మాణం కేవలం బౌద్ధ సంప్రదాయానిదే కాని, బ్రాహ్మణమత నిర్మాణాలకీ వాడేవారనీ దీన్ని బట్టి తెలుస్తోంది. దేవాలయ నిర్మాణ రూపాల శిల్పచిహ్నాలు - విమానం నమూనా - ఘంటశాల ఫలకం మీద, జగ్గయ్యపేట, ధరణికోట లాంటిచోట్ల కనిపించాయి. ఒక రెండంతస్తుల ఉపరి నిర్మాణం చిత్రంలో ఉంది. దీనికి మూసివేసిన కిటికీలు, కూటాలు సింగారించి ఉన్నాయి. అష్టకోణ శిఖరం స్తూపి శీర్ష అలంకారంగా ఉన్నాయి. మొదటి అంతస్తులో మందిర నమూనాలు ప్రదర్శితం అయ్యాయి. ప్రతిదానికీ ఒక పునాది, మూసివేసిన గోడమీద గూడువున్నాయి. పైన అగ్రభాగంలో నిడుపైన చైత్యకమాను ఉంది. మధ్య భాగాలు మూసివేసిన ద్వారాలుగా తీర్చినట్టున్నాయి. వెనక తట్టు రెండో అంతస్తులో నాలుగు దేవళ నమూనాలు ఉన్నాయి. మధ్య జాగాల్లో ఒక అష్టకోణ స్తంభం ఉంది. బోర్లించిన గంటలాంటి దాని నాలుక, మెట్లు ఉన్న స్తంభాగ్రం పార్శ్వస్థ భాగాల్లో చెక్కి ఉన్నాయి. మధ్య భాగంలో రెండు స్తంభాలు ఉన్నాయి. మెద భాగంలో దేవళ నమూనా ప్రతి పార్శ్వంలోనూ చిత్రితం అయింది. అత్యధికంగా పిరమిడ్ తరహా నిర్మాణం ఉంది. అష్టభుజి సమ్మటపై భాగంలో స్థూపి ఉంది. (రాజేంద్రప్రసాద్ 1980: 46). జగ్గయ్యపేటలో గజ పృష్టాకార తరహా నిర్మాణం ఉంది. దంతపు ముద్రమీద 'కుటాకార' మందిరం చిత్రించిన తరహాది ధరణికోటలో కనిపించింది. ఇవి క్రీస్తు పూర్వపు నిర్మాణాలని తొలి క్రైస్తవ యుగ నిర్మాణ నమూనాల్ని వెల్లడిచేస్తాయి. క్రీ.శ. రెండో శతాబ్ది నుంచీ దేవాలయాలమీద ఉన్న పరిభాషాసంబంధి శాసన ఆధారాలు మండప ప్రాసాద, దేవకుల, ప్రాసాద అని తెలియచేస్తాయి (ఇదే ఆధారం : 47).



26 (బి). గుడిమల్లం - శివలింగం

అనేక దేవాలయాలు అవశేషాలు వీరాపురం, విజయపురి, కూడవెల్లి, రంగాపురం, గుమ్మయండ, సిద్ధేశ్వరం, ఏలేశ్వరం లాంటిచోట్ల బయట పడ్డాయి. ఇవి క్రీ.శ. ఒకటి నుంచి నాలుగు శతాబ్దాల దాకా చెందినవి. కృష్ణా తుంగభద్ర అంతర్వేదిలో కృష్ణాతీరం వీరాపురంలో శైవాలయాల సముదాయం, ప్రాకార పరివేష్టితమై బయటపడింది. క్రీ.శ. మొదటి శతాబ్దంలో మంచక తరహా అధిష్టానాలతో పది చతురస్రాకార దేవాయాలు బయటపడ్డాయి. మధ్యలో గులకారాళ్ల లింగం పక్క గోడలకి వారి మార్గం. ఇవి బయటి నుంచి ఈ చతురస్రానికి అనుసంధానమయ్యాయి. క్రీ.శ. మూడవ శతాబ్దంలో దేవాలయాలకి నేల మట్టాల్ని పెంచడంతో బాటు మండపాన్ని, మరో రెండు మందిరాల్ని, ప్రాకార కుడ్యాన్ని జత చెయ్యడం వచ్చింది (బొమ్మ 27).

దేవాలయ నిర్మాణ పథకంలో, నిర్మాణంలో మెరుగుదల విజయపురి దేవాలయాల్లో కనిపిస్తుంది. (సుబ్రహ్మణ్యం 1981: 13 - 27). దుర్గం పరిసరాలలో, కృష్ణానదీ తీరంలో ఓ డజనుపైగా దేవాలయాలు బయటపడ్డాయి. వాటిల్లో చాలా మట్టుకు శివ, కార్తికేయుల దేవాలయాలే. సాధారణంగా ఈ నిర్మాణాల్ని ఏక, బహు గర్భాలయాల దేవాలయాలుగా వర్గీకరించవచ్చు. ఈ నిర్మాణాల మౌలిక ప్రణాళికలు చదరం, గజపృష్టాకార, దీర్ఘ చతురస్రం, సమకోణ చదరపు రకాలవి. బ్రాహ్మణ మత గజపృష్టాకార దేవాలయాలు వైశాల్యం, పొడవు, ఎత్తు కొలతలు 1:1:4 నుంచి 1:1:8 దాకా ఉంటూ ఉంటాయి. గర్భగుడిని, అంతరాళం ఇటుకలతో నిర్మించారు సున్నపురాతిస్తంభాలని (విశాల మహాకోణ చతరస్ర ఆకారం లంబకోణరేఖ మీద దూలాల్ని

నిలవడానికి చెక్కి ఉంటుంది). స్తంభాలకు, మండువాలకు వాడారు. పుష్పభద్రపాల స్వామి దేవాలయంలో గజపృష్టాకార నిర్మాణం లోపల కమానుకి సున్నపురాయిని స్తంభాలకు వాడడం కనిపిస్తుంది.



27. వీరాపురం - ఇటుక దేవాలయం ప్రణాళిక

దేవాలయ కప్పు నిర్మాణానికి ఇటుకలు, సున్నం యిటుక ముక్కల మిశ్రమాన్ని వాడారు. దేవాలయాలు చాలావరకు ఎత్తైన అధిష్టానం మీద కట్టారు. గోడలు సాదాగా వున్నాయి. మండపంపై ఉపరితల నిర్మాణం లేదు. గర్భగుడిపై నిర్మాణం గజపృష్టాకరపు ఆకృతిలో వుంటే అదే ఆకృతిలో పై నిర్మాణం వుంది; చతురస్రాకారపు గర్భగుడి అయితే ఘంటశాల శిల్పంలోలాగ ఎక్కువ అంతస్తుల శిఖర నిర్మాణం జరిగింది. దీర్ఘచతురస్రాకార, సమకోణ చతురస్రాకార ఆలయాలు వేగన్ పోలిన (wagartoppred superstructure) ఉపరి నిర్మాణాకృతి జగ్గయ్యపేట శిల్పంలో లాగా వున్నాయి. యివే పిరమిడ్ ఆకృతిలో అంతస్తులపై విన్యాసం ఒకదానికి మరొకదానికి తగ్గతూ వున్నవి. కనిపిస్తాయి.

ఈకాలంనాటి ప్రముఖ దేవాలయాలలో పుష భద్రస్వామి, నొడగీస్వర, సర్వదేవలకు అర్పితమైన దేవాలయాలు ఉన్నాయి. ఈ మూడింటినీ ఎహువల చాంతమూలుని కాలంలో కట్టారు. సర్వదేవదేవాలయ నిర్మాణ పరంగా ఆసక్తికరంగా ఉంది. దీన్ని మండప ప్రాసాదం అంటారు. తవ్వకాలు జరిపిన బృందం బహు అంతస్తుల మహా దేవాలయం అని భావించింది (శర్మ 1982:126 పేజీలు) (బొమ్మ 28).

దేవాలయ సముదాయం ఈ దశలోనే ఆవిర్భవించింది. ఇది ఉదాహరణ ప్రాయంగా పుష్పభద్రస్వామి దేవాలయంలో కనిపిస్తుంది. ఇందులో గజపృష్టాకార దేవాలయం ఉంది. విడిగా మండపం, ధ్వజస్తంభం ప్రాకారానికి అన్ని వేపులా ప్రవేశద్వారాలు వున్నాయి. ఒక రాతికట్టడపు తటాకం ఉన్నాయి. ఈ దశనాటిదే అయిన ప్రముఖ దేవసేన దేవాలయంలో రాతికట్టడం తటాకం వుంది. కనిపించలేదు. ఇక గుర్తించదగ్గ ఇతర దేవాలయాల్లో కార్తికేయ, అష్టభుజస్వామి దేవాలయాలు (ఇక్కడి దేవుడు విష్ణువనీ, శివుడనీ రకరకాలుగా చెపుతారు) మాతృదేవతల దేవళాలు కార్తికేయ దేవళాలతో బాటుఉన్నాయి.

గుంటూరుజిల్లా చేజెర్ల కపోతేశ్వర దేవాలయం ఇటుకల నిర్మాణానికి చక్కని ఉదాహరణ. ఈ దేవాలయం క్రీ.శ. మూడో శతాబ్దం నాటిదని ఇటీవలి పరిశోధనల్లో వెల్లడైంది. పండితులు లోగడ భావించినట్లుగ ఇది బౌద్ధ ఆలయం కాదని, బ్రాహ్మణ మతానిది అనీ తేలింది.




28. నాగార్జునకొండ - పుష్పభద్రస్వామి దేవాలయం ప్రణాళిక

క్రీ.శ. మూడో శతాబ్దంలో గజపృష్ఠాకార గర్భగుడి ఉన్న దేవాలయాలు మొదట్లో అధిష్ఠానంతో ఉండేవి. ఉపాన, జగతి, పట్టిక లాంటి అలంకారయుత నిర్మాణాలతో ఉండేవి. సాదాగోడలకి అగ్రభాగంలో భారీకపోత అలంకారాలు వుండేవి. పైన ఉన్న గజపృష్ఠాకార విమానం రాజసం ఉట్టి పడుతూ ఉంది. లోపల కమానుగోడవారనే రాతి స్తంభాలు అమర్చి ఉన్నాయి. అవి సరంబీ వాసాలకి అనువుగా ఉన్నాయి. వొంపు తిరిగిన కప్పు ఇటుకల శిఖరం నిలువు స్తంభాలమీద ఆనుకుంది. దీని గర్భగుడికి ఒక మహా మండపాన్ని క్రీ.శ. అయిదో శతాబ్దంలో చేర్చారు. దరిమిలా గోపురాన్ని జతచేశారు క్రీ.శ. ఆరవ శతాబ్దంలో (బొమ్మలు 29, ఎ.బి.).

పల్లవులు, విష్ణుకుండినులు, సాలంకాయనులు మొదలైన ఏలికలు బ్రాహ్మణ మత పోషకులు. వాళ్ల ప్రాపకంలో ఈ మతం వృద్ధిచెందింది. అనేక దేవాలయాల నిర్మాణం జరిగింది. కాని ఒక్కటి కూడా ఈనాడు నిలబడి లేవు. క్రీ.శ. రెండు, అయిదు శతాబ్దాల మధ్య దేవాలయాల గర్భగుళ్లలో పాలరాతి ప్రతిమలు ఉండేవన్న విషయం మనకి ఇతర శిల్ప, సాహిత్య ఆధారాల వల్ల తెలుస్తోంది. వాటిల్లో చేబ్రోలు, ద్రాక్షారామం, పిఠాపురం, ధరణికోట, కొండమోటు, కోటప్పకొండ, మాడుగల, మంచికల్లు, వెంకేశ్వరం, వేల్పూరు, శివదేవుని, చిక్కాల, పెదవేగి, కీసరగుట్ట, తిరుమల, శ్రీకాళహస్తి, దువ్వూరు, పాటూరు, రామతీర్థం, కొండపాడు, అద్దంకి, బూదవాడ, చందలూరు, కొణిదెన, గంగలకూరు మొదలైనవి ఉన్నాయి (పదిహేనో అధ్యాయంలో చూడండి).

విష్ణుకుండినుల కాలంలో విజయవాడ, ఉండవల్లి లాంటి చోట్ల శిలలో దొలిచిన బ్రాహ్మణ మత దేవాలయాలు ఉన్నాయి. శిలావిద్ధ శిల్పసంస్కృతి అవిచ్ఛిన్న సంప్రదాయానికి ఇవి నిదర్శనం. ఇంతకు ముందు ఇలాంటిది శంకరం దగ్గర ఉంది (సౌందరరాజన్ 1981 265 : 88; రాజేంద్ర ప్రసాద్ 1980 : 64-67).

ఉండవల్లిలో ఉన్నది అనంతశయన గుడి శిలలో దొలిచిన అయిదంతస్తుల దేవాలయం. ఈ ఆలయం అట్టడుగు అంతస్తు అసంపూర్తిగా ఉంది. భారీ స్తంభాలతో ఉంది. అద్దపు అమరికలో ఏడు మధ్యభాగాలు స్తంభాల మధ్య ఉన్నాయి. మూడు మధ్యభాగాలు లోతుకి ఉన్నాయి. మొదటి అంతస్తులో విశాలమైన స్తంభాల మందిరం ఉంది. వెనుక తట్టున గర్భగుడులు ఉన్నాయి. రెండో అంతస్తులో దక్షిణం చివర గర్భగుడి ఉంది. ఉత్తరం చివర అనంత శాయి విష్ణు ప్రతిమ చెక్కి ఉంది. పై

అంతస్తులో అసంపూర్తిగా ఉన్నాయి. స్ఫుటంగా కనిపించే అంశాలు పాదబంధ అధిష్ఠాన చారునాసిక ఉన్న భారీ కపోతం, కూటహార, సాల, పంజర, గుమ్మంలో చతురస్రాకార స్తంభం మీద మకర తోరణం. విజయవాడలో ఉన్న ఈ శిలావిద్ధ దేవాలయాన్ని (కింద చర్చించడం జరిగింది) శైలీరీత్యా పరీక్ష చేసి చూస్తే, ఇది విష్ణుకుండిన దశనాటిదని తెలుస్తుంది. అంటే క్రీ.శ. ఆరు, ఏడో శతాబ్దం తొలి భాగం నాటిది (రాజేంద్రప్రసాద్ 1980:66-67).




29 (ఎ)(బి). చేజెర్ల, కపోతేశ్వర దేవాలయం (ఎడమ) ప్రణాళిక, విభాగం ఉన్నతి (కుడి) ముందుభాగం

మొగల్రాజపుర గుహల్లో మరో అయిదు గుహల సముదాయం బయట పడింది. ప్రతిదానికీ ఒక గుడి ఉంది. కొన్ని సందర్భాల్లో మూడు ఉన్నాయి. ముఖభాగంలో మండపం ఉంది. మొదటి గుడికి వరండాతో మూడు గుడులు ఉన్నాయి. రెండో గుహకి ఒక కానాయే ఉంది. మూడో గుహలో ఒక చదరం గుడి, మండపం ఉన్నాయి. ముందటి వాటికంటే మెరుగైనట్టు పైన ఒక కపోతం నాసిక, లూపాలు, పట్టికల అలంకారంతో ఉంది. ఈ దేవాలయంలో అర్ధనారీశ్వర శివ శిథిలమూర్తి ఉంది. దాన్ని గర్భగుడి వెనక తట్టు గోడమీద మలిచేరు. నాల్గో గుహలో కప్పులేని ఆవరణ పక్క భాగాలు శిలవాలుగా నున్నవి; మండపం, దాని వెనుక మూడు గర్భాలయాలు వున్నవి. ముందుభాగం పాదబంధ అధిష్ఠానంతో, రెండు స్తంభాలతో, కపోతంతో, వ్యాలదరి శివ నటరాజు ఉంది. అవి మధ్యలో వేలాడుతున్న శిలపై ఉన్నాయి. ఈ రీతి నూతనం. అష్టకోణిమధ్య విభాగంతో భారీస్తంభాలు ఉన్నాయి. మిశ్రశిల్పాలలో స్తంభశీర్షాలపైన చెక్కిన వలయాకార అలంకారాలున్నాయి. ఇవి దక్కను సంప్రదాయాన్ని స్ఫురింప చేస్తాయి. గుళ్ళు మండపం నేలమట్టంపైన పునాదితో అమర్చి ఉన్నాయి. అయిదో గుహ ఒకే ఒక గర్భాలయం ఉంది. మండపం ఉంది. భారీ స్తంభాల మధ్య మూడు అంకణాలున్నాయి. గర్భాలయ ద్వారానికి తోరణం ఉంది. దానికి తానుగా గోడలో కలిసేటట్టు చతురస్రాకార స్తంభాలు ఉన్నాయి. చెక్కిన ద్వారపాలకులు పార్శ్వభాగాల్లో ఉన్నారు.

అక్కన్న, మాదన్న గుహలు ఉన్నాయి. వీటిలో ప్రతిదానికీ మండపం మూడు గర్భాలయాలు ఉన్నాయి. మండపాన్ని మూడువరసల స్తంభాలు అంకణాలు విభజిస్తున్నాయి. పోతిక అష్టకోణంగా ఆస్తంభాలు భారీగా ఉన్నాయి. వాటికి చతురస్రపు వాలు ఉన్నాయి. ముందుపెరట్లో నందిఉంది. అది గుడిలో అంతర్భాగంగానే ఉంది. పై మట్టంలో గుట్టమీద మరో గుహ ఉంది. శివ, బ్రహమ విష్ణువులు అక్కడ ప్రతిష్ఠితం. బహుశా ఇవి తర్వాత కాలానికి చెందినవి అయివుంటాయి. విజయవాడ గుహలు దక్కను సాంప్రదాయానికి చెందినవి. అజంతా, ఎల్లోరా, ఆంధ్రదేశంలోని శంకరంలోను ఈ సంప్రదాయం కనిపిస్తుంది.
శిల్పం: క్రీస్తు పూర్వదశలో నిలిచిన ఉన్న శిల్పం అధిక భాగం బౌద్ధస్మారక చిహ్నాలకు సంబంధించిందే. బ్రాహ్మణ మత శిల్పం మేరకు ఉన్న ఉదాహరణ గుడిమల్లం శివలింగమే. అది క్రీ.పూ. రెండో శతాబ్దం నాటిది. ఇందులో శుంగకాలం నాటి బార్హుట్ శిల్ప కళాశైలి పాలుఉన్నా, ఆంధ్రదేశంలో శిలా ప్రతిమకు సంబంధించి ఏకైక చిహ్నం ప్రస్తుతానికి ఇదే.

ఇక్ష్వాకుల కాలం నుంచే విజయపురి దేవాలయాల్లో శిల్పాలు ప్రధాన ఘట్టం కాజొచ్చాయి. కార్తికేయ, మన్మథ, కుబేర, విద్యాధర, నంది శిల్పాలు బౌద్ధక శైలిని, ధాతువును పంచుకున్నట్టు ఉంటాయి. ఇవి అండాకార ముఖంతో, నాజుకైన దేహాలతో, ఇసుకగడియారం ఛాతీ జగన భాగంతో, నిడుపాటి అవయవాల విశిష్టం అయాయి. అష్టభుజస్వామి కొయ్యప్రతిమ ఇవాళ ఆలభ్యం అయినా అప్పట్లో తయారుచేసిన దేవుళ్ల దేవతల బహుబాహు మూర్తుల గురించి తెలియచేస్తాయి. మాతృదేవత

లజ్జగౌరి శిలాప్రతిమ ఉంది. నగ్నబొమ్మ భాగం, శీర్షం బదులు పద్మం, కాళ్లు విడజాపుకుని వుండడం సంతాన సాఫల్యతను ప్రతీకం చేస్తూ ప్రజాబాహుళ్యం కొలిచే దేవత – దీనికి రాజాదరణ ఉంది (బొమ్మ 30).



30. నాగార్జుని కొండ - కార్తికేయ, వెనుక భాగం

క్రీ.శ. మూడో శతాబ్దం మలిదశనుంచీ త్రిమూర్తుల్ని చిత్రించే రాతి ఫలకాలు ఉన్నాయి. బ్రహ్మ విష్ణు, మహేశ్వరులు త్రిమూర్తులు. ఈ ఫలకాలు కొణిదెన, కొండ మోటు, మాదుగల, పెద్దముడియం, దువ్వూరు మొదలైన చోట్ల దొరికాయి. ఆనాడు సంభవించిన మత పరిణామాల్ని ఇవి తెలియచేస్తాయి. ఇవి విజయపురి, అమరావతికి చెందిన పెద్ద కళాకృతులకి ముఖ్యంగా మానవ మూర్తి చిత్రానికి సంబంధించి, వస్త్రధారణ విశేషాలకి సంబంధించి, జవహరికి సంబంధించి పోలి ఉన్నా ఒక విషయాన్ని సూచిస్తూ ఉన్నాయి. అదేమిటంటే దైవత్వభావనలో త్రిమూర్తులకు ప్రాముఖ్యం, ఆరాధనా ఉన్ముఖత పెరుగుతుంది అని. విజయపురిలో ఉమ్మడి మండపంలో మూడు గర్భాలయాలు వున్నాయి. ఆ తర్వాత శిలలో మలచిన గుళ్లు వచ్చాయి. దక్షిణ దేశంలో శివ, విష్ణు భాగవతుల మధ్య సయోధ్య కుదిరినట్టు ఇవి వెల్లడిచేస్తాయి. ఫలకాల మీద దేవుళ్ల బృందం మారుతూ ఉండడం కనిపిస్తుంది; త్రిమూర్తి స్థిరం, మిగిలిన దేవుళ్లల్లో గణేశ, నరసింహ, దుర్గ, కార్తికేయ, లక్ష్మి కనిపిస్తూ ఉంటారు శర్మ (1982, 1994). విజయవాడ, కొణిదెన, మాదుగుల, సామర్లకోట, కీసరగుట్ట ఫలకాలగురించిన వివరమైన అధ్యయనం చేశారు.

దువ్వూరు త్రిమూర్తి ఫలకం మీద, బ్రహ్మ, లింగ, మాతృదేవత ఉన్నాయి. గుడి ప్రతిమ శిథిలం అయింది. బహుశా ఈ శిథిల మూర్తి విష్ణువుది కొణిదెన ఫలకం మీద ఉన్నట్టు వుండచ్చు. (అధ్యాయం 15) చూడండి. దిగువభాగంలో నంది మీద అసీనమైన శివలింగం ఉంది. నంది మొత్తం వేదిక నావరించుకుని ఉంటుంది. లింగం "బ్రహ్మసూత్ర" రేఖల్ని స్పష్టంగా అలవరచుకుంది. మధ్యభాగం మీద ఉన్న అలంకరణ సామాన్యంగా ఉండేది కాదు, ఏమంటే ఇది ఒక స్థూపం అండాకారాన్ని స్ఫురణకు తెస్తుంది. పైభాగంలో పూర్తి వికసిత పద్మ అలంకార ముద్ర, రెండు తామర తూండ్లు, పద్మమాల అంచులు అలంకరణలో భాగంగా ఉన్నాయి. అంతకు పూర్వం లింగాలుకాని తరవాతవి గాని ఆంధ్రదేశంలో అలాంటి అలంకారంతో లేవు.

ఫలకం వామ భాగం చివర్లో మాతృదేవత చిత్రించి ఉంది. ఈ దేవతా ఒక పీఠం మీద ముడచుకున్న భంగిమలో ఉంటుంది. మానవ శిరంబదులుగా ఈ దేవతకు పద్మం ఆ ఆస్థానంలో ఉంది. పీనపయోధరాలు, అన్ను నడుము వున్నాయి. హారం అలంకరించుకుని ఉంటుంది. దానికి పుష్ప ఆకృతి పతకం, సదా ఉండే రత్న మేఖల ఉన్నాయి. మోకాళ్ల భాగంలో ఉన్న దళసరి గీతలు రొండి వస్త్రాన్ని సూచిస్తాయి. పీఠం మీద ముకుళిత హస్తాలతో ఓ పురుషభక్తుడు ఎదురుగా ఉన్నాడు. ఈ శిల్పం నాజూకుగా ప్రదర్శితం అవలేదు.

ఇక్కడ చిత్రించిన మాతృదేవత కొణిదెన ఫలకం మీద చిత్రంచిన దానితో సారూప్యంగా ఉంది. నిజానికి ఐ.కె.శర్మ ఈ చిత్రం "గుహ్యంమీద కానదంలో వున్న పద్మ శీర్ష పార్వతి స్త్రీరూపం" (పురాణాల్లో ఐతిహ్యాల్లో స్వయంభువులైన ఆదిమజీవులతో సారూప్యం ఉన్నటువంటివి). ఆమె ఇక్కడ ప్రతీకాత్మక మాతృమూర్తి "శ్రీ" "కూడా" అని అంటారు. మాడుగల, పెద ముడియంలలో పార్వతి మానవాకృతిలో ఉండటం విశేషం (బొమ్మ 31 ఎ, బి.).

క్రీ.శ. అయిదు, ఆరు శతాబ్దాల చివరినాటికి గ్రామదేవతల్ని సంస్కృతీకరించే క్రమం పూర్తయిందని ఇక్కడ గుర్తించాలి. అప్పటికి పౌరాణికసాహిత్యాన్ని తిరగరాయడం జరిగింది. అప్పుడు మాత్రమే గ్రామదేవతలు, పార్వతి మొదలైన నామాలతో వ్యవహృతం కావడం జరిగింది. అంచేత అప్రతీకాత్మక రూపాన్ని ప్రదర్శించినపుడల్లా అదిగ్రామ దేవతలను చిత్రిస్తోందని చెప్పడం సహేతుకం.



31 (ఎ). నాగార్జున కొండ - లజ్జ గౌరి



31 (బి). కీసరగుట్ట - లజ్జ గౌరి

**విష్ణు :** దువ్వూరు ఫలకం (సోప్‌స్టోన్ 12×6 సెం.మీ) ఈ మూర్తి వాతావరణం ఆటుపోట్లకి పూర్తిగ అరిగిపోయి చక్కని రేకాకృతి మాత్రమే నిలిచింది. అయితే రూపం విషయానికి వస్తే ప్రాచీన పల్లవ చతుర్భుజవిష్ణువు. కొండమోటు, ఏలేశ్వరం మొదలైన చోట్ల ఉన్న విష్ణువు ప్రతిమల్ని స్ఫురింపచేస్తుంది. వాస్తవానికి విష్ణువు మూర్తి రూపకల్పన చేసిన పద్ధతి కొండ మోటు ఫలకం మీద చిత్రించిన విష్ణువు మూర్తితో చాలా పోలికలతో ఉండడం కనిపిస్తుంది (రాజేంద్రప్రసాద్ 1980 : 68-70కూడా చూడండి). తొలి చారిత్రక దశకి చెంది, లభ్యమానంగా ఉన్న శివలింగాలు ఎన్నో క్రీ.శ. మొదటి, అయిదు శతాబ్దాల మధ్యకాలం నాటివే.

అమరావతి నాగార్జునకొండ కళాశైలి అవిచ్ఛిన్నంగా కొనసాగడం అయిదో శతాబ్దం నాటి "సూర్య" శిల్పాల్లో ఉత్తమంగా కనిపిస్తుంది. చేజెర్ల, కొణిదెన, మాడుగుల ప్రాంతాల్లో ఇవి ఉన్నాయి. అలాగే ఏలేశ్వరం, విజయవాడ గుహలు, ఉండవల్లి లాంటి చోట్ల ఉన్న ఆరో శతాబ్ది బొమ్మల్లో కూడా కనిపిస్తుంది (ఇదే ఆధారం 68-72). ఒడువులో, భంగిమలో, అలాగే నాజూకైన ఎత్తైన దీర్ఘచిత్రాల్లో అలంకారంతో గొప్ప సారూప్యం ఉండడం ఈ విషయానికి గొప్ప దాఖలా.

# దేవతా ప్రతిమా లక్షణాలు

◆ ఐ.కె.శర్మ ◆

**యక్షులు**, యక్షిణులు, గణాలు, గుహ్యులు స్వయంభువులైన ఆదిమ జీవులు. వీళ్లని పంచభూతాల భావనతో చూస్తారు. వాళ్ల ఆవాసాలు లేదా సదనాలు ఆకాశం, నీరు, వృక్షాలు. వీళ్లకి అతి మానుష శక్తులు ఉంటాయి. ఈ శక్తులు ఔదార్యమైనవీ కావచ్చు, దుష్టమైనవీ కావచ్చు. వీళ్లు ఆరాధన దేవతలు లేదా లౌకిక దేవతలుగా ప్రజల మతంలో ఉన్నారు. భారతదేశంలోని అన్ని మత విశ్వాసాల వాళ్లకీ వీళ్లే అతిప్రాచీన కాలం నుంచీ ప్రతిమా రూపాల్లో ఉన్నారు. యక్షులు, యక్షిణులు వాళ్లకిగా వాళ్లు

దేవతలైతే గుహ్యులు, గణాలు హెచ్చు స్థానంలో ఉన్న ఆరాధనీయ దేవతా గణాలకి పురుషా కృతిలో చెక్కిన స్తంభ శిల్పాలు గానో, స్త్రీ ఆకృతిలో చెక్కిన స్తంభాకృతులుగా ఉంటారు. ఈ అంశాన్ని ప్రాచీన భారతదేశంలో బౌద్ధ, జైన, బ్రాహ్మణ మత ప్రతిమాలక్షణాల పరిణామంలో చూడవచ్చు. ఆంధ్రదేశంలో గుహ్యులు, గణాలు ఉన్నట్టు బ్రాహ్మణ మత ప్రతిమాలక్షణంలో ఆధారాలు ఉన్నాయి.

బ్రాహ్మణమత నేపథ్యంలో తొలి ఉదాహరణ గుడిమల్లం పరశురామేశ్వర గుడిలో ఉంది. అక్కడ సూక్ష్మ పరిశీలన చేస్తే "లింగం" చుట్టూతా గుహ్య చిత్రం (మరుగుజ్జు) ఉంది. సూటిగా, పత్రరూప విశాల కర్ణాలు, దీర్ఘమైన చెవి తమ్మెలు ఉన్నాయి. ఈ చెవి తమ్మెలకి అచ్చుపోసిన శంకువు లాంటి ఆభరణాలు ఉన్నాయి. వాటికి విలువైన రాళ్లు పొదిగిఉన్నాయి. కళ్లు మిర్రిమిర్రి చూస్తున్నట్టు విప్పారి వున్నాయి. ఆ గుహ్యద మోకాళ్ల మీదవాలి కూర్చుని, అరచేతుల్ని పెదాల మీద పెట్టుకున్నాడు. కంఠహారం మెడలో వేలాడుతూఉంది. ఆ హారాన్ని సన్నని పోగులతో చేశారు. దానిమధ్యలో పీపా గొట్టం లాంటి పతకం ఉంది. దాన్ని రెండు రుద్రాక్ష పూసల మధ్య సాదాకంకణాల మధ్య అమర్చారు. కింది ఉదుపుల కుచ్చెళ్లు కాళ్లమధ్య జారుతున్నట్టున్నాయి. గుహ్య చిత్రం శిరోవేష్టనంతో ఉంది. దాన్ని పూలగుత్తితో సింగారించారు. మడిచిన ఎడమ కాలు, ముఖ్యంగా ఆ ఊపు, ప్రతిమ అంత్యలక్షణాలు ఓ మత్స్య పురుష వాలాన్నో, తిమింగలం వాలాన్నో, మిమివాజి లేక మాతంగనక్ర స్ఫురణకు తెస్తాయి. నుదిటిమీద గాటు పెట్టిన గుర్తు, తిలకం, గమనించదగ్గది. ఈ గుహ్య చిత్రంలోని చాలా లక్షణాలు ధూళికట్ట యక్షుణ్ణి. బార్హుత్ గుహ్యుణ్ణి గుర్తుకు తెస్తాయి (శర్మ 1994 : 29–34). గుడిమల్లం లింగం క్రీ.పూ. మూడు, రెండు శతాబ్దాల నాటిది. గుహ్యచిత్రం మూడింట రెండు వంతులు ఉల్బణ రీతిలో చెక్కినట్టుఉంది. అది లింగం అధోభాగంలో ఉంది. దీర్ఘముఖబ్రాహ్మభాగ ఆశయంతో సరితూగేటట్టు ఉంది. దానిమీద అగ్నిరుద్రుడు నుంచుని ఉన్నాడు.

పురుషాకృతిలో చెక్కిన స్తంభ శిల్పంగా గాణ ధూళికట్టి స్థూపం తూర్పు ఆయక వితర్ది సున్నం ఫలకం మీద చిత్రితమై కనిపిస్తుంది (కృష్ణశాస్త్రి 1983: 144–45). ఇది క్రీ.పూ. రెండో శతాబ్దానిది. స్తంభం పాద పీఠం దగ్గర చిత్రితమైన గణ దానికదేసాటి. ముఖం చదరంగా ఉంది. కళ్లు మిటకరించి ఉన్నాయి. చప్పడి నాసికం, బూరెల్లాంటి బుగ్గలు, చిన్న చుబుకం, మందంగా పెద్ద పెదవులు. పత్రాకారంలో పెద్దపెద్దచెవులు, జారినట్టున్న చెవితమ్మెలు భుజాల్ని తాకుతున్నాయి. వాటికి చుట్టు తిరిగిన ఉంగరాలో ముత్యాలో అలంకరించివున్నాయి. జుట్టు కురుచుగా కత్తిరించివుంది. అది అర్ధవలయాకారంలో ఉంది. ఇవీ ఈ చిత్రివదనంతో కొట్టవచ్చినట్టు కనిపించే లక్షణాలు. ద్విధావిభక్తం అయిన పొక్కిలి, నదురైన గుమ్మడికాయ ఆకారంబొజ్జ గమనించదగ్గవి. చెయ్యి పైకి ఎత్తి వుంది. స్ఫుటంగా కనిపించేటట్టు మలచలేదు. అది మానవ ఆకారందే ననిపిస్తుంది. గుండ్రటిపాదం, స్పష్టంగా కనిపించే ఏనుగు కాలివేళ్లతో సామ్యంలేనట్టు వుంది. కనుబొమల మధ్య గంటువుంది. ఇది మధ్య లంబ గీతకు చెరోవైపూ రెండు లంబరేఖలతో వుంది. అది నాసిక దూలం సదృశంగా వుంది. పార్శ్వాల్లోని రెండురేఖలు పైభాగాలూ పైకి వచ్చినట్లు వున్నాయి.

మరుగుజ్జు 'భారవాహకులు" బౌద్ధగ్రంథాల్లోగాని, బ్రాహ్మణమత సన్నివేశంలో గాని స్వతంత్ర ప్రతిపత్తిగల దేవుళ్లని చెప్పలేం. ఊహారీత్యా గుడిమల్లం గుహ్యలక్షణాలైన ఏకపుండ్ర, మత్స్యపురుషలాంటి పాదాలు గుహ్యరి పాతాళ సంబంధం వున్నట్టు నొక్కిచెపుతాయి. వైదిక రుద్రుడు భూతప్రేతపిశాచాల అధిపతి (రుగ్వేదం 1.114.6) అంటే భూత అధిపతి. పురాణాల్లో యక్షులు మహాదేవగణ సంతతి (వాయు పురాణం – అధ్యా.8.106). భూతాధికాలు శివసంభూతం అని, ఆయనే ద్వంద్వం సృష్టికర్త అనీ ప్రతీతి. ధూళికట్ట, బార్హూత్ గణాల ఊర్ధ్వ త్రిపుండ్రకాలు వైష్ణవ మూలాల్ని ప్రతీకం చేస్తాయి. పాదాలు గజం తీరులో కనిపించడంవల్ల ఇంద్రుని మత్తగజం శ్వేత ఐరావతంతో సంబంధం తీరులో కనిపిస్తుంది.

బౌద్ధనేపథ్యంలోని ఉదాహరణలబట్టి వాళ్లని మాలవాహకస్థాయికి లేదా స్త్రీ విగ్రహ ఆకారంలో స్తంభం స్థాయికి తగ్గించడం కనిపిస్తుంది. ఏమైనప్పటికీ బౌద్ధమతంలో యక్షకుబేరుడు, ఇంద్రుడు, లక్ష్మి మరింత సమున్నత హోదా అనుభవించారు. పరశురామేశ్వర దేవాలయ గర్భగృహంలోని మానుషలింగం రెండు వృత్తాకార "అర్ఘపిట"లలో స్థాపితం అయింది (శర్మ 1994). ద్విహస్త రుద్రయజమాన పొంగివున్న మీనపాద యక్షునిమీద నుంచున్న భంగిమలో, తృతీయ నేత్రం, యజ్ఞోపవీతం లేకుండా, కుడిచేత్తో మేకను (యజ్ఞపశు), ఎడమచేత్తో ఆజ్యపాత్రను కటిస్థాయిలో పట్టుకున్నట్టు వుంది. ఈ భారీ లింగానికి అభిషేకం ఏర్పాటు లేదు. కాని వృషభశల్యాలు, మేకల, పందుల ఎముకలు భారీగా వుండడంబట్టి క్రమపూర్వక నైవేద్యాల్ని అపక్వ మాంసం రూపంలో అర్పించినట్టు తెలియవస్తోంది. దీన్నిబట్టి ఈ ఆరాధన ఆటవిక స్వభావం వెల్లడవుతుంది.

## గణేశ

అమరావతి మహాస్తూపం మీద మదురు రాతిపలకవుంది. ఇది క్రీ.పూ. మొదటి శతాబ్దం నాటిది. గణేశ ప్రతిమా లక్షణ పరిణామంలో దీనికి ప్రాముఖ్యం వుంది (శర్మ 1982 : 74 - 79). శీర్షశిల కుడివైపున ఒక ఏనుగుముఖం బొమ్మవుంది. చెవులు చేటల్లా వున్నాయి. భారీ బొజ్జ, 'విలో' ఆకులాంటి పొక్కిలి తొండం కుడివైపు తిరిగి వుంటుంది. చిన్నదంతం వుంది. స్థూలకాయం స్త్రీ భారీ మాలను భుజంమీద పెట్టుకుని వుంది. ఆమెకు పక్కన మరో మగ మరుగుజ్జు బొమ్మ వుంది. గడిప్రతిమ ఒక స్త్రీ. భారీగా అలంకృతమైన పద్మంమీద ఆసీనురాలై వుంటుంది. ఈ ప్రతిమ బార్హూత్, సాంచిలాంటిచోట్ల చిత్రితమైన వాటికి సారూప్యంగా వుంది. ఈ స్త్రీ ప్రతిమ మకర ముఖస్తయాలను లేదా తన వాహనమైన మరోదానినుంచీ మాలను తీస్తున్నట్టు వుంది. ఇంకా గమనార్హం అయింది గుడ్లగూబ. అది వాహనం. ఆ ఫలకం విభాగం మీద చిత్రించి వుంది. మొదటి బొమ్మ గజానన అని (గణేశ నామాల్లో ఒకటి), తరువాయి భాగంగా, గణేశుని (గణేశ స్త్రీ రూపం, ఇప్పుడు కనిపించదు) గడిప్రతిమ లక్ష్మి. అయితే, ఇక్కడ శ్రీ (లక్ష్మికి మరోపేరు) సర్వలక్షణశోభిత అయి మాలావాహకురాలిగా వుండడం (భారీ మాలతోవున్న స్థూలకాయ స్త్రీమూర్తి సారూప్యం) లక్ష్మీదేవికి నప్పని అంశంగా వుంది (సి.శివరామమూర్తి 1979 : 82 : 83, ప్లేట్ 158; ఐఎఆర్ 1958 - 59 : 6) (బొమ్మ 32).

వీరాపురంలో ఎర్రమట్టి గణేశప్రతిమ వుంది. ఇది క్రీ.శ. మొదటి శతాబ్దినిది. బ్రాహ్మణమతంలో గణేశ ప్రాభవాన్ని ఇది తెలియజేస్తుంది (శాస్త్రి 1984 : 25, 41 ప్లేట్ IX). వృషభంతో, ఎర్రమట్టి నమూనా తటాకం వగైరాలలో గణేశ లభ్యంకావడం ఓ కర్మకాండలో భాగం అయివుండాలి. గణేశ ఆకారం దృఢగాత్రంతో, బొజ్జ, కుడివైపు తిరిగిన తొండం, శీర్షంమీద వేష్టనంతో వుంది. ఈ ద్విబాహు ప్రతిమకు యజ్ఞోపవీతం లేదు.



32. అమరావతి - సున్నపురాతి ఫలకం

మలిశాతవాహన దశలో శైవాలయ కేంద్రాల వికాసం జరిగింది. ముఖ్యంగా కృష్ణ - తుంగభద్ర లోయలో, అలంపూర్, వీరాపురం నుంచి రాజధాని ధాన్యకటకం దాకా ఈ వికాసం కనిపిస్తుంది. వీరాపురం, సిద్ధేశ్వరం, అలంపూర్‌లాంటి చోట్ల ఈ ప్రాచీన దేవళాలు తవ్వకాలలో బయటపడ్డాయి. వీటిలో చతురస్రం లింగ ఈ ప్రాచీన దేవళాలు తవ్వకాలలో బయటపడ్డాయి. వీటిలో చతురస్రం లింగ పీఠాలు వున్నాయి. గులకరాళ్లలాంటి వాటితో లింగం ఏర్పడ్డవి. నిర్మాణానికి సంబంధించిన కర్మకాండలు, విధానాలు గురించిన ఆధారాల్ని ఇవి అందిస్తాయి. ఉత్తరం గోడ దగ్గర అభిషేక జలానికి (లింగస్నానానికి నీరు) ఏర్పాట్లు వున్నాయి. ఆ రకంగా అర్ఘ, అభిషేక, అర్చన శ్రీకారం చుట్టుకున్నాయి. దేవళం ముందు భాగంలో ఉత్సవాలకోసం నందిమండపం ఏర్పాటు వుండడం గమనించదగ్గ అంశాలు (శర్మ 1982 : 99 - 130). ఓ నందిమండపం వుందని నిక్కచ్చిగా చెప్పలేం కాని అది గర్భగృహ అభిముఖంగా మండపంలో ప్రతిష్ఠితం అని ఘంటాపథంగా చెప్పవచ్చు. నంది విషయమై ప్రముఖ ఉదాహరణ (1.30మీటర్ల ఎత్తునంది) అమరావతిలో వుంది. ఇది క్రీ.శ. రెండో శతాబ్దం నాటిది (శర్మ 1982 : 77-78; 1994 : 80 - 83). నంది నిజమైన నందిలాగా, దర్పం ఉట్టిపడేటట్టు వుంది. వక్రరేఖల అలంకార గొడ్డుదారం పట్టాలు తోరణాలుగా వున్నాయి. చతురస్ర, వలయాకార పుష్పపతకాలు దేహం చుట్టూ, మెడచుట్టూ వేలాడుతూ వున్నాయి. ఇవి శాతవాహన కళ విశిష్ట లక్షణాలు.

## ముఖలింగం

ధాన్యకటకంలో ముఖలింగం లభ్యమైంది. ఇది ప్రస్తుతం హైద్రాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మ్యూజియంలో వుంది. సదాశివ ఆరాధన, రాజధానిలో ప్రాచుర్యంలో వున్న వైదిక సంప్రదాయం దీన్నిబట్టి ధ్రువపడుతున్నాయి (శర్మ 1982 : 74 79), బొమ్మ 33).

ఆంధ్రదేశంలో ఇక్ష్వాకు దశ శైవమతానికి ఉత్కృష్టమైంది. వాసిష్ఠీపుత్ర ఎహువలచాంతమూల (క్రీ.శ. 275-340) రాజ ఆదరణలో ఇది కళకళ లాడింది. సంస్కృతం ఆస్థానభాష అయింది. కృష్ణానది ఉత్తర వాహినిగా ప్రవహించడంవల్ల విజయపురికి తీర్థం (యాత్రాస్థలం) స్థాయి దక్కింది. ఇక్కడ నదీతీరంలో నాలుగు పెద్ద దేవాలయ సముదాయాలు ఉన్నాయి. కోటకు దగ్గరలో పది గుళ్ళు ఉన్నాయి. వీటిలో ఏడు దేవాలయాలు మహాదేవ, పుష్పభద్ర, నోడగీశ్వర, అష్టభుజ, కార్తికేయ, దేవసేనలవి (శర్మ 1982 : 100 పుటలనుంచి).



33. అమరావతి - ముఖ లింగం

**లింగం :** పుష్పభద్రస్వామి దేవాలయంలో ప్రతిష్ఠితం అయిన లింగం స్థూపాకార సున్నపురాతిది. 1మీటరు 20 సెంటీమీటర్లు ఎత్తు ఉంది. పూజభాగాన్ని లేదా రుద్ర భాగాన్ని (పూజించే స్థానం) ప్రత్యేకించి చూపించడానికి "సూత్రా"లు చెక్కి ఉన్నాయి. నోడగీశ్వర దేవాలయం స్తంభాల మందిరంలో ఒక వేదిక మీద "బాణలింగా"లకు ఏర్పాట్లు ఉండడం గమనించవలసిన విషయం. లింగం పరిమాణం బట్టిచూస్తే ఇది అర్చ లేక ఇష్టలింగం అని స్పష్టమవుతుంది. ఇది అనుచాన మానుషలింగం (మానవకృతం). రుద్ర భాగంలేదా పూజాభాగం వదనాలు చెక్కిఉన్నాయి. ఇవి సదా శివుని వివిధ అంశల్ని తెలియజేస్తాయి. అవి :

1. తత్పురుష లేదా ప్రాచ్యవదనం. ఇది వాయుదేవుణ్ణి సూచిస్తుంది. పంచభూతాల్లో వాయువు ఒకటి. ముఖంలో కళ్లు విప్పారివుంటాయి. స్మితవదనం. దట్టమైన కనుబొమలు, దీర్ఘమైన వాలుచెవితమ్మెలు, కుడి కర్ణానికి ఘటాకార కుండలాలు. ఎడమవైపు తమ్మెకి ముత్యాలపోగు. కేశపాశం కొణిదెన ఆకారం జటామకుటంతో ఉంది. దానికి ముకుళిత పద్మాలు పార్శ్వాల్లో ఉంటాయి.
2. దక్షిణ ముఖం అగ్నిరూపం. అంటే అఘోర అంశం. తెరచుకున్ననోరు, ఉగ్రరూపం. అంచేత సర్వాణి సౌమ్యరూపాణి దక్షిణం వికటం ముఖం, ఘోర, ఘోరతర రుద్ర విశేషణాలు.
3. పశ్చిమ ముఖం. ఇది సద్యోజాత లేక నదీవక్త్ర అంశం. భూమికి చిహ్నం. పెదాలు బలంగా ఉంటాయి. మందహాస వదనం. తలమీద కరండమకుటం. ఇవి సద్యోజాత అంశలో ఎంతో ప్రాముఖ్య ఉన్నవి.
4. ఉత్తర ముఖం వామదేవ చిహ్నం. నీటికి ప్రతీక. ఇదే ఎంతో ఆకర్షవంతమైన ముఖం. ప్రశాంతంగా, సుందరంగా మనసులకి ఆహ్లాదకారకంగా ఉండే వదనం. కపర్దిజటలు, నిమీలిత నేత్రాలు ఈవదనాన్ని ఉమావక్త్ర, మనోన్మన సర్వభూత దమనంగా చేస్తున్నాయి.
5. **పంచముఖం. దీన్ని ఈశాన లేదా సదాశివ అంటారు. దీనికి రూపంలేదు. ఆకాశంవైపు నిర్దేశించి వుంటుంది. సర్వవిద్యానాం- ఈశ్వర, సర్వభూతానాం ఈశ్వర అని ఈశుని వాహనం చేస్తారు. ఈ చిత్రణ వేద విభుడైన బ్రహ్మ, అగోచర సంకేతంగా భావిస్తారు.**

కార్తికేయుడు ఎంతో మన్ననలందుకున్న దేవుడు. విజయపురిలో మిగిలిన దేవతల అన్ని దేవాలయాలకంటే ఎక్కువ దేవాలయాలు ఉన్న దేవుడు. కార్తికేయుడు కులదేవత. ఆరు దేవాలయాల గర్భగృహాలలో ఆరు మూర్తులు దాదాపు నిలువెత్తుఉన్నాయి. అన్నింటికీ రెండేసి చేతులు తప్ప అధికంలేవు. దక్షిణ హస్తం శక్తి ధ్వజం లేదా దండంతో ఉంటుంది. వామహస్తం నడుంమీద అని వుంటుంది. కటి ఎత్తులో కుక్కుటాన్ని పట్టుకుని ఉంటుంది. యజ్ఞోపవీతం లేకపోవడం గమనించదగ్గ విషయం.

దేవసేన కూడా ద్విహస్త మూర్తిగానే ఉంది. సున్నపురాయి మూర్తి. కుడిచేతిలో త్రిశూల దండం ఉంటుంది. ఎడమచేతిలో శంఖం ఉంటుంది. రాజలాంఛనం అయిన ఛత్రం శిరస్సుపైన ఉంటుంది. ధ్వజం ఉంది. నెమలి ఈకల అలంకారంతో దాని వామభాగం చివర్లో 'కేతు" కలిసి ఉంటుంది. కోట ఆగ్నేయ దిశలో దేవిమూర్తి ఉంది. ఈ మూర్తి విజయపురి రక్షక దేవత, "కుమారు"ని శక్తికి మూర్తీభవించిన రూపం. దేవసేన దేవాలయ సైన్యాధిపత్య వ్యావహారిక లక్షణానికి చిహ్నం.

విజయపురిలో ఇతర ప్రతిమలూ లభ్యమయాయి. వీటిలో ముఖ్యమైవి యక్ష, యక్షిణుల, యక్షకుబేరులవి.



34. చేజెర్ల - కార్తికేయ



35. చేజెర్ల - గణేశ

ఫలప్రద ఆరాధన సంకేతంగా ప్రాచీన మాతృదేవతా సంప్రదాయం ఉంది. ఇది కొండాపురం, ఏలేశ్వరం, నాగార్జునకొండ నగ్న మాతృదేవత ఎర్రమట్టి ప్రతిమల్లో కనిపిస్తుంది. విజయపురి (నాగార్జునకొండ) శిలలో దీని ప్రతిఫలనం ఉంది (శర్మ 1982 : 109 - 12). లజ్జగౌరి ఆరాధనకు రాజాదరణ ఉంది. ప్రతిమ శిలా శాసనంలో దాన్ని ఎహువల చాంతమూల పట్టమహిషి మహాదేవి ఖండావుల కల్పించినట్టు నమోదైంది. తన భర్త సంతానం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని కోరుతూ ఆవిడదాన్ని ప్రకటింప చేసింది. ఈ ప్రతిమ నగ్నంగా శిరసు లేకుండా ఉంది. ఉదరం, గర్భం 'పూర్ణ'ఘటం ఆకారంలో అమర్చి ఉన్నాయి. కూర్చున్న భంగిమలో ఉంది. పుష్పఫల పత్ర అలంకృతంగా ఉంది (బొమ్మలు 31 ఎ, బి).

ఇక్ష్వాకు అనంతరకాలంలో చేజెర్ల కపోతేశ్వరాలయం ఇక్ష్వాకు సంప్రదాయాల కొనసాగింపును సూచిస్తుంది. చేజెర్లలో కార్తీకేయారాధన (మహాసేన) విజయపురిలో మాదిరీ దేవాలయాల సంస్థాపన కనిపిస్తాయి. ఇందుకు ఉదాహరణ ద్విబాహు, నిలువెత్తు కార్తికేయ మూర్తి సున్నపురాతితో ఉండడం విశిష్టం. వదనం మురిపింపచేసే పడుచు తనంతో అలరారుతుంది. మందస్మిత వదనం. మృదువుగా ముడిచిన పెదవులు. విశాలంగా స్ఫుటంగా ఉన్న కనుబొమలు ఈ 'కుమార' (యువరాజు)

మూర్తి నిడుపాటి శూల ధ్వజం పట్టుకుంది. మామూలుగా ఉండే శక్తి ధ్వజం కాదు. నాగార్జున కొండలోని కార్తికేయ మూర్తులకి భిన్నంగా వుంది (శర్మ 1982 : 137-45) (బొమ్మ 34).

ప్రాముఖ్యం రీత్యా తరవాత చెప్పుకోవలసింది గణేశ ప్రతిమ. ఇప్పుడిది కపోతేశ్వరాలయం మొగసాలలోవుంది. మొదట్లో అది ఒక పరివార దేవళంలో వుండేది, తెచ్చి ఇక్కడ వుంచారు. ఈ దేవుడు ద్విబాహువు. అర్ధపర్యంకాసనంలో ఆసీనుడై ఉన్నాడు. కుడి అరచేతిలో ఏదో వస్తువు ఉంది. బహుళ ఖండిత దంతం అయి ఉంటుంది. అది మోకాలిమీద ఉంది. ఎడమ చేతిలో మోదకం ఉంది. వినాయకునిగా గణేశ ఆరాధన చాలా ప్రాముఖ్యం సంపాదించుకుంది. క్రీ.శ. 485 నాటిదైన విష్ణుకుండిన రెండో మాధవవర్మ వేల్పూరు శాసనంలో ఒక దేవాలయంలో వినాయకుణ్ణి ప్రతిష్ఠించడం గురించి పూజించడం గురించీ ప్రస్తావన ఉంది. ఈ వినాయకుణ్ణి "మూలబేర"గా వ్యవహరించారు: దంతి ముఖ స్వామినః ప్రతిమ ప్రతిష్ఠాపితః శ్రీ వినాయకం నమస్యంతి (బొమ్మ 35).

అచ్చుముచ్చు ఉత్తరాది సంప్రదాయ దుస్తులని ప్రదర్శిస్తూ ఉండేదానికి అమోఘమైన ఉదాహరణ నాగేశ్వరస్వామి దేవాలయంలోని సూర్య విగ్రహం. ఈ వేషధారణలో మోకాళ్ల దాకా పొట్టి జుబ్బా ఉంటుంది. అది చల్లడం దిగువకు ఉంటుంది. మెత్తలు అమర్చిన పాదరక్షలు ఉంటాయి. పొడవాటి కిరీటం ఉంటుంది. బిగిసినట్టు నుంచున్న భంగిమలో ఆ దేవుడు పైకి ఎత్తిన ప్రతిచేతిలోనూ తూడుతో సహా పద్మాన్ని పట్టుకుని ఉంటాడు.

పెదవేగి (వేంగి)లో శివపార్వతుల ప్రతిమలు ఉన్నాయి. అవి సున్నపు రాయి ఫలకం మీద ఉన్నాయి (12×9×2.1. సెంటీమీటర్లు). ఇది క్రీ.శ. మూడు. నాలుగు శతాబ్దాల మచ్చు. ఇది క్రీ.శ. అయిదో శతాబ్దంలో మాదుగల, కొణదినె, పెద్దముడియం లాంటి చోట్ల కనిపించిన కుటుంబ ఉల్బణచిత్రానికి కచ్చితంగా దారివేసి ఉంటుంది. ఈ ప్రతిమ మంచక పీఠం మీద ఆసీనమై ఉంది. భంగిమలో, శిరోవేష్టనంలో, చిత్రీకరణశైలిలో శక - కుషాన్ మధుర నమూనాల్ని స్ఫురణకు తెస్తుంది (శర్మ 1987 : 47 - 49).

గుంటూరు జిల్లా పెద్దకొండూరు, అమలాపురం మండలం గంగలకుర్రు (తూ.గో.జిల్లా) కృష్ణాజిల్లా బేతవోలు ప్రాంతాల్లో కొన్ని సాటిలేని, ఆసక్తికారక సున్నపురాయి లింగాలు ఉన్నాయి. ఇవి శైలిరీత్యా క్రీ.శ. నాలుగు, అయిదు శతాబ్దాల నాటివి. పెద్దకొండూరు లింగం (60 సెంటీమీటర్లు) ఆనందేశ్వర దేవాలయంలో ఉంది. దాని ముందరి భాగం విష్ణు భాగం అనే చోట 30.5 సెంటిమీటర్ల మానవాకృతి లోతు ఉల్బణంతో ఉంది. ఈ ప్రతిమ చతుర్భుజి మకరకుండల అలంకారాలు కుడికర్ణం మీద ఉన్నాయి. ఎడమకర్ణం మీద పుష్పం ఉంది. అభంగ భంగిమ సొగసుగా ఉంది. వక్షస్థలం, కర్ణాలమీద ఆభరణాలు ఉన్నాయి. వీటిని బట్టి ఎడమ పార్శ్వం పడుచు ప్రాయపు స్త్రీ అని తెలుస్తోంది. అర్ధనారీశ్వర (శివశక్తుల్ని చిత్రించే మూర్తి. శక్తి మాతృదేవత. ఆ బొమ్మ దక్షిణపార్శ్వం పురుషుడు, వామభాగం స్త్రీ) ప్రతీకగా దాన్ని చెప్పవచ్చు. పైన చెప్పుకున్న దేవాలయాల్లోని ఇతర ఉదాహరణలు చిన్నవే అయినా, అర్ధనారీశ్వర మూర్తికి సంబంధించి తొలిచిహ్నాలు అని చెప్పవచ్చు (ఐఎఆర్ 1987-88:9; భారతి 1988: 47-49, దాశరథి 2000).

ఇక్ష్వాకు కళా సంప్రదాయానికి మచ్చు ఉదాహరణ ఆసీన భంగిమలో ఉన్న సున్నపురాయి శివుడు (విక్టోరియా మ్యూజియం, విజయవాడ). ఇది క్రీ.శ. నాల్గో శతాబ్దం నాటిది. రెండు బాహువులు ఉన్నాయి. కుడిచేతిలో గొడ్డలి ఉంది. ఎడమ చేతిలో పరశు ఉంది. కొట్టవచ్చినట్టు కనిపించేది జట (కేశం). ఇది ఉష్ణీషరీతిలో అమర్చి ఉంది.

కొండూరు పొదలో రెండు సున్నపురాతి మహిషాసుర మర్దని ఫలకాలు లభించాయి. ఇవి క్రీ.శ. నాల్గో శతాబ్దం నాటివి. మహిషాసురమర్దని ఆరాధన ప్రాచుర్యం పొందిందని దీనివల్ల తెలుస్తోంది. ఫలకం (18 సెం.మీ ఎత్తు, 8 సెం.మీ వెడల్పు పైభాగంలో 9.5 సెం.మీ వైశాల్యం 2.5 సెం.మీ మందం) చతుర్భుజ దేవతను చిత్రిస్తోంది. ఆవిడ పై కుడిచేతిలో త్రిశూలం ఉంది. పై ఎడమచేతిలో ముసలం ఉంది. ఎడమచెయ్యి కటి భాగం దాకా ఎత్తుకు లేచింది. కుడిచేతిలో పిడితో కత్తివుంది. ఆమె ఒక కుళ్లాయి ధరించింది. ఆమె కేశాలు దీర్ఘంగా కిందికి జారుతూ ఉన్నాయి. ఆమె ఆభరణాల్లో చక్రం, కుండలాలు, మేఖలలు, కంకణాలు, కేయూర బాహువలయాలు, కంఠికలు ఉన్నాయి. బిగుతైన దట్టీవుంది. ఆమె ఎడమకాలిమీదకు మహిషుడు వొంగివున్నాడు. ఆమె కుడికాలు మహిషుని ముఖాన్ని అణగదొక్కుతోంది. దగ్గర దగ్గర ఇంతే పరిమాణం ఉన్న మరోఫలకంలో కూడా ఇలాంటి లక్షణాలే కనిపిస్తున్నాయి (శర్మ 1994: 92-95).

పెదవేగి తవ్వకాలలో ఒక అండాకారపు అంతఃపాతి చెక్కడం నమూనా (2×2.26సెం.మీ) ఉంది. ఓ యువతి అభంగ భంగిమలో కనిపిస్తుంది. అంపే, లేక అంపదేవతను గుర్తుకు తెస్తుంది. అంపె గాంధార పుష్కలావతి లేక కపిస నగర ప్రసిద్ధ దేవత. ఈ దేవత కుడి చేతిలో నల్లకలువ ఉంది. ఎడమచెయ్యి కటి ఎత్తుదాకా పైకి ఉంది. ఆమె చక్రం, మకర పుష్పకుండలాలు ధరించింది. గోపురం లాంటి కిరీటం పట్టులా కనిపించే కుట్రపు దట్టీ ఉన్నాయి. కికురించే భంగిమ, నదురైన గ్రీకు లక్షణాలు,

అదృష్టదేవత టైఛె పోల్చగలిగేటట్టు ఉన్నాయి. ఈ దేవతను పార్థియా నాణేల మీద చిత్రించారు. జేతవన మఠంలోనూ, శ్రీలంక అనురాధా పురంలోనూ కనిపించిన వాటిని పోలి ఉన్నాయి. ఇవి క్రీ.శ. మూడో శతాబ్దం నాటివి. మన దేశంలో శైలీరీత్యా నాగార్జున కొండ దేవసేన ప్రతిమకు దగ్గరగా ఉన్నాయి. ఓ నగరాన్నో మఠాన్నో రక్షించే దేవతను ఆరాధించడం చిత్రించడం చాలా ప్రాచుర్యం ఉన్నట్టూ, అదొక యావత్ భారత సంప్రదాయంగా ఉన్నట్టూ తెలుస్తోంది (పురాతత్వ, సం. 17:15).

## లజ్జగౌరి

కర్లపాలెం (గుంటూరు జిల్లా) లభ్యమైన లజ్జగౌరి ప్రతిమ ప్రస్తుతం విజయవాడ విక్టోరియా మ్యూజియంలో ఉంది. ఇది నాగార్జున కొండ ప్రతిమను గుర్తుకు తెస్తుంది. ఇది సున్నపురాతి అల్పోల్బణ శిల్పం (27.5×29.5 సెం.మీ). క్రీ.శ. నాల్గో శతాబ్దం నాటిది. దిగంబర దేవత. ఉత్తాన పాద భంగిమలో ఉంటుంది. కాళ్లు పక్కలకు బార్లాచాపి ఉంటాయి. పూర్తివికసిత పద్మం (శిరసుబదులు) మొండెం మీద ఉంటుంది. ఉదరం 'పూర్ణ'ఘట ఆకారంలో ఉంటుంది. మేఖలతో అలంకృతం అయివుంటుంది (శర్మ 1982:109, ప్లేట్).

## త్రిమూర్తి ఆరాధన ఫలకాలు

ఈ ఫలకాల్లో మొండెం దీర్ఘంగా ఉంటుంది. చేతులుపైకి ఎత్తి ఉంటాయి. ఇతరదేవతలు అరచేతుల్లో ఉంటారు. పలకరాతి నొకదాన్ని కీరసరగుట్ట గర్భగుడి తవ్వకాలలో తీశారు. ఇది తొమ్మిది సెంటిమీటర్ల చదరం ఉంది. కీసరగుట్ట ఇటుక దేవాలయాలకీ, ఆరాధనా మూర్తులకీ ప్రసిద్ధిచెందింది. ఈ పలకరాయి క్రీ.శ. తొలినాలుగు అయిదు శతాబ్దాల నాటిది (శర్మ 1994 : 88 : 90). దీని మీద మలచిన ఉల్బణచిత్రం ఉంది. మధ్యస్థానంలో ఉన్న స్త్రీ మొండెం అది. తుంటె మీద అనుకుని కూర్చున్న భంగిమ. కాళ్లు మడం వేసుకుని ఉన్నాయి. పైకి ఎత్తిన చేతులు మోకాళ్లమీద ఆన్చివున్నాయి. అరచేతిలో పట్టుకున్న దేవతారూపాల భారంవల్ల ఈ తీరు వచ్చి ఉంటుంది (పైన చెప్పుకున్న దేవతలు). తల పూర్తిగా వికసించిన పద్మంలా ఉంది. దాని నదురైన బీజకోశం ఉంది. ఆమె వక్షస్థలం నదురుగా ఉంది. నడుము, ఉదరం అనువగా, మృదువుగా ఉన్నాయి. ఆమె ఓ కటివస్త్రంతో ఉంది. దానికి నీవి బంధం మధ్యలోఉంది. ముత్యాల రేఖల మేఖల బంధించి ఉంది. కుడి అరచేతిలో మంచక తరహా చతురస్ర వేదిక మీద పెట్టిన శంఖు ఆకారపు కొయ్యకాలు లింగం ఉంది. రుద్రభాగ ముందరి భాగం సూత్రరేఖలతో ఉంది. ఎడమ చేతిలో సింహం తలుంది. దానిచెవులు నిటారుగా ఉన్నాయి. జూలు ఉంది. ఉబ్బిన నేత్ర శుక్ల మండలం, ఉబ్బురించిన వక్త్రం స్పష్టంగా గీసి ఉన్నాయి. కుడి పార్శ్వంలో కింది భాగాన ఒరిగిన పొట్టి కొమ్ముల ఎద్దుఉంది. దాని ముఖం లింగం వేపు చిత్రించివుంది. ఆ జంతువు చెవులు రిక్కించిఉన్నాయి. ఆరాధ్యకేంద్రం మీద శ్రద్ధను లగ్నం చేసినట్టు ఇది సూచిస్తుంది. ఎడమవైపు కింది భాగాన మోకాళ్ల మీద వాలిన పురుషభక్తుడు ముకుళిత హస్తాలతో ఉన్నాడు. అతను నరప్రతిరూపం. నారసింహ విష్ణువును ప్రకటించే మూర్తీభవరూపం. ఒకమట్టిపాత్రతోబాటుగా ఈ ఫలకం ధర్మకార్యాలలో అంతర్భాగంగా ఉన్నాయి. ఇటుక దేవాలయ తవ్వకాలలో బయటపడ్డ కీసరగుట్ట గర్భవిన్యాస కర్మకాండలకి ఈ ధర్మకార్యాలకి సంబంధం ఉంది (బొమ్మ 31 బి).

కొణిదెనలో ఓసున్నపురాయి (26.7×19.1 సెంటీమీటర్లు) త్రిమూర్తుల్ని చిత్రిస్తూవుంది. ఎడమవైపు త్రిముఖ బ్రహ్మ వాఖ్యాన ముద్రలో పద్మం మొగ్గ మీద ఆసీనుడై ఉన్నాడు. త్రిముఖాల్లోనూ ఒకటి అభిముఖంగా ఉంటుంది. చెరోవైపునా చెరొకటీ ఉంటాయి. తరవాత శివలింగం (ఇక్కడ పురుషప్రతీక); కింద నంది ఉన్నాయి. ఎడమ వైపు నుంచి మూడోది పార్వతీ స్త్రీ రూపం. ఓ గుహ్యుని మీద పర్యంకాసనంలో పద్మశిరసుతో ఉంటుంది. ఇక్కడ ఆవిడ ప్రతీకాత్మక మాతృదేవత. కార్తికేయుడు ఈటెతో (శక్తిధర) సామభంగంలో యజ్ఞోపవీత రహితంగా నుంచుని ఉన్నాడు. కార్తికేయుడు నాగార్జున కొండలో దొరికిన రాతి, తామ్ర కుమార మూర్తుల్ని పోలివున్నాడు. కుడి ఆ చివర ఆసీనుడైన నారసింహుడున్నాడు. (సింహం తల, మానవ శరీరం ఉన్న ప్రభువు) చిత్రంగా వినాయకుడుగాని, మహిషాసురిమర్దిని దుర్గగాని ఇక్కడ కనిపించరు. రాతి మాధ్యమం, మలిచే శైలి చిత్రించిన లక్షణాలు చూస్తే క్రీ.శ. మలినాలుగో శతాబ్దం నాటిదిగాని, తొలి అయిదవ శతాబ్దం నాటిదిగాని అయివుండాలి (శాస్త్రి 1978 : 16 -22).

మరో చక్కని ఉదాహరణ గుంటూరు జిల్లా మాడుగులలో లభించింది. ఇక్కడ శివుడు కుటుంబ సహితంగా ఉన్నాడా చతుర్భుజశివుడు రాజలీలాసనంలో కూర్చున్నాడు. ఆసీనుడైన పద్మసింహాసనాన్ని కిందనుంచి భూతగణాలు పైకి ఎత్తుతున్నాయి. కుడివైపు పై చేతిలో ఓ పాము ఉంటుంది. కిందికుడిచెయ్యి మోకాలిమీద అరచెయ్యి వాల్చి ఉంటుంది (లోలహస్త). దీనికి అజిన - కేయూర ఉంది. అటుపక్క ఎడమ వేపు కిందిచెయ్యి నాగభుజకీర్తితో అలంకృతమై వృషభశిరస్సు మీద ఆన్చివుంది.

ఎడమపై చేతిలో భారీ త్రిశూలం దండం ఉంది. ఎత్తు శిఖజటాజూటం, పద్మమకుటం ఉన్నాయి. కుడివైపున నెలవంక ఉంది. మెడలో ఏకావళి ఉంది. ఎక్కువ పోచలు ఉన్న యజ్ఞోపవీతం ఉంది. ఉదరబంధం ఉంది. చల్లడం ఉంది. ఇవీ ఇతర అలంకార వివరాలు. పార్వతి శివుని దక్షిణ భాగంలో ఉంది. చిన్న పిల్ల వాణ్ణి వక్షస్థలం మీద ఎత్తుకుని (కుమార లేక కార్తికేయ) నుంచుంది. ద్విముఖ వినాయక లేక గణేశుడు ఎడమవైపు చివర ఎత్తైన వేదికమీద ఆసీనుడై ఉన్నాడు. అతని తలమీద కొన్ని బొమ్మలు – పురుషభక్తుడు, ఎగిరే గంధర్వులు – ఉన్నాయి. ఈ ఫలకం క్రీ.శ. అయిదో శతాబ్దం నాటిది అయివుండచ్చు, అంతకు పూర్వంది కాకపోయినా (శివరామమూర్తి 1958–12–13 ప్లేట్ 2 బి).

కొంటిదెన వాటికి సమంగా ఉండే మరోరెండు సున్నపురాతి నమూనాల్ని (ఇపుడివి తిరుపతి శ్రీవేంకటేశ్వర ఇన్స్టిట్యూట్‌లో ఉన్నాయి) కృష్ణా ప్రాంతం ముత్యాలలో క్రీ.శ. వేటూరి ప్రభాకరశాస్త్రి సంపాదించారు. ఒక దాంట్లో లింగం విష్ణుభాగం వరాహంతో ఉంది. వరాహం నేలను దొలుస్తోంది. ఇది విష్ణువు ప్రతీక. ఇక్కడ బ్రహ్మ హంసలాగా ఉన్నాడు. ఆరకంగా లింగోద్భవం సూచితం. రెండవ ఫలకంలో త్రిమూర్తి ప్రతీకలు ఉన్నాయి. అయితే అసంపూర్తిగా ఉంది.

వాటికాలం, అవి విస్తరించుకున్న పద్ధతీ కూడా ఆసక్తికరంగానే ఉంటాయి. పెదముడియం నమూనా ఆధారంగా అవి పల్లవ పూర్వం నాటివని శివరామ మూర్తి అంటారు. ఇక్కడ ప్రదర్శితం అయిన దేవతాగణం దక్షిణ భారత హైందవ ప్రతిమాశాస్త్రం అతిప్రాచీనమైనవని అలాగే ఆకాలంలో అత్యంత ప్రాచుర్యం ఉన్నవనీ ఆయన అభిప్రాయం. గణేశుడు ఒక జత చేతులతోనే కనిపిస్తాడు. అలాగే బ్రహ్మ, నరసింహ, విష్ణు, మాతృదేవతలు కూడా. శివలింగం, సోమస్కందం ఉభయమూ ఇక్కడ కనిపిస్తాయి. శ్రీ లేక లక్ష్మి అర్ధప్రతీకాత్మక రూపంలో కనిపిస్తుంది. అలాగే మహిషాసుర మర్దని కూడా. ఇక్కడ ఉన్న శ్రీవత్సముద్ర తర్వాతి పల్లవ మూర్తి ఆవిర్భావాన్ని వివరిస్తుంది. ప్రతీకకు మధ్యగీత ఏర్పరుస్తుంది. అమరావతిలోనూ, పల్లవ శిల్పాల్లోనూ ఉన్నట్టు ఈ ఫలకం చాలా పాతకాలం నాటిదని, ఏమంటే తొలి పల్లవులు, విష్ణుకుండినులు, రేనాడు – చోళ వంశాలు ఏలిన ప్రాంతాల్లో అవి లభ్యమయాయనీ సి. శివరామమూర్తి అభిప్రాయంతో మనం ఏకీభవించవచ్చు.

దువ్వూరులో (నెల్లూరుజిల్లా) ఓ త్రిమూర్తి ఫలకం లభించింది. అది స్నేహశిల (సబ్బురాయి soap stone) (21 × 20 × 3 సెంటీమీటర్లు) దానిమీద ఉల్బణంగా బొమ్మలు చెక్కివున్నాయి. బ్రహ్మ ప్రద్మాసనుడు, లింగం, ఇతర మాతృదేవతలు ఉన్నారు. గడి ప్రతిమ విష్ణువు, బ్రహ్మ ఉత్కుటి కాసనంలో ఉన్నాడు. (కుడికాలు ముందు పైకి ఎత్తివుంది, ఎడమకాలు కుడివైపు తిరిగింది) ఎడమ చేయి మోకాలి మీద ఉంది. ఆయన పూసల హారం ధరించాడు. యజ్ఞోపవీతం, కురుచ కటివస్త్రం ఉన్నాయి. తర్వాత శివలింగం ఉంది. అది స్తంభ పీఠం పైన ఉన్న నంది మీద అమర్చివుంది. ఈ లింగం బ్రహ్మసూత్రంలోని రేఖల్ని స్పష్టంగా ప్రదర్శిస్తుంది. రుద్రభాగంలో ఉన్న ప్రసాధాన సామగ్రి మామూలుగా ఉన్నట్టు లేదు. దానికి పైభాగంలో ఓ పద్మం, రెండు వరసల తామరతూండ్లు, పద్మమాల అంచువున్నాయి. మూడోబొమ్మ మతృదేవత స్తంభం పీఠం మీద పురుష భక్తుడు ఉన్నాడు. ముకుళిత హస్తాలతో కుడివేపు అభిముఖుడైఉన్నాడు.

తొలి పల్లవరాజు సింహవర్మ ప్రకటించిన తామ్ర పత్ర శాసనాల్లో 26 గోత్రాలకి చెందిన 170 మంది వేద పండితులకు బ్రహ్మదేవదానాలు ఇచ్చినట్లు వుండడం గమనార్హం. తొలిపల్లవరాజులు ఏర్పరచిన బ్రహ్మేశ్వర – విష్ణు – లక్ష్మీతాయనాలు, గృహావరణ త్రిమూర్తి ఆరాధన ప్రజారాధనగా క్రీ.శ. అయిదో శతాబ్దం నాటికి పరివర్తన చెందింది (రాజేంద్రప్రసాద్ 2000 : 169–70).

**పంచాయతన ఫలకాలు :** ఆంధ్రలో ఉపరిభాగంలో లభ్యమైన అనేక ఫలకాల గురించి కింద చూద్దాం. రెండు గోధుమ రంగు ఇసుకరాయి ఫలకాలు (15 × 10 × 3.5 సెంటీమీటర్లు) ప్రాముఖ్యం ఉన్నాయి. కనకదుర్గ దేవాలయం (విజయవాడ) అగ్రమండప దేవళం ముంగిట్లో ఉంచినవి ఇవి. అయితే ఇప్పుడు ఒకటి మాత్రమే లభ్యం అవుతోంది. రెండోది ఏమయిందో తెలియదు. పోనీ ఆలభ్యమైందేనా బాగుందా అంటే అదీ లేదు. చాలా విరూపం అయింది. ఈ ఫలకాలకి పసుపు కుంకుమ రాసి ఉన్నాయి. ఖాయంగా వీటని ఆరాధించే ఉంటారు (బొమ్మ 36 ఎ, బి). హిందూ మూర్తిత్రయ ఆరాధనను సూచించే అతిప్రాచీన రూపం ఇదే. కొండ తూర్పు పాద పీఠం దగ్గర గుహదేవాలయం ఈ అవశేషాన్ని అనుసరించి కాలగమనంలో వచ్చింది.

ఈ ఫలకం మీద మిశ్రిత సమూహంగా దేవతలు ఉన్నారు. ఎడమనుంచి కుడికి అల్ప ఉల్బణంలో చెక్కి ఉన్నాయి. ఎత్తైన వేదిక మీద వినాయకుడితో· మొదలై చతురస్ర పీఠం మీద శివలింగం, కింద అమర్చిన నంది, శూలంతో నుంచున్న స్కంద, నరసింహ, కడగా కుడివేపు చివర దుర్గ మహిషాసురమర్దిని చిత్రాలు ఉన్నాయి. ఈ ఫలకం తక్షణం మనకి శివరామమూర్తి ప్రస్తావించిన దాన్ని గుర్తుకు తెస్తుంది జితేంద్ర బెనర్జీ దాన్ని కావేరి పాక్కందని తప్పుగా చెప్పారు. అది ఖాయంగా పెద్ద ముడియంది (కడప జిల్లా). ఈ తావులో ప్రాచీన తెలుగు చోడ, చాళుక్యుల నాటి గొప్ప దేవాలయాలు కొన్ని ఉన్నాయి. పలక, ఇసుకరాయి వివిధ మత ఫలకాలు విడిగా గట్టుమీదనో, కోదండరామ దేవాలయం కుడ్యముఖాల మీదనో తరచూ కనిపిస్తూ



36 (ఎ). పెద్ద ముడియం త్రిమూర్తి వగైరాల్ని చిత్రించే రాతి ఫలకం

వచ్చాయి. దేవుళ్లని ఫలకం మీద చిత్రించడమూ వైవిధ్యంగా ఉంది. ఏమైనా చిత్రించిన దేవుళ్లలో పద్మాసనుడైన త్రిముఖ బ్రహ్మ మానవాకృతిలోనో, సింహాంతల జూలుతో నరసింహరూపంలోనో నుంచున్న విష్ణువు, వేదిక మీద శివలింగం, లేక పోతే మంచు తరహా పడక మీద పార్వతితో బాటు ఆసీనుడైన శివుడు, దేవసేన పక్కన నుంచున్న స్కంద. లేదా ఓ గుహ్యుని మీద నుంచున్న పార్వతి. ఆమె తల దళాలతో ఉన్న పద్మం, దీనికి నదురైన పుష్పహారం ఉంటుంది. లేదా రకరకాల అర్ధప్రతీకాత్మకరూపం. దీనికి శ్రీవత్స శరీరం, మానవ వదనం ఉంటాయి. పద్మంమీద శ్రీవత్సం ఉంటుంది. ఇక చివరి మూలల్లో ఓ వేదికమీద కుడివైపున వినాయకుడు. ఎడమవేపు చివర దుర్గ మహిషాసుర మర్దని రాక్షసుణ్ణి సంహరిస్తూ ఉంటుంది.

కల్పలతతో శ్రీవత్సం ఉన్న రూపం నిజానికి అపురూప చిత్రణ్ణి. శివరామమూర్తి చెప్పినట్టు పద్మం సౌభాగ్యానికి ప్రతీక. శుభాలకి, మంచి సందపకీ అంతస్తత్వం. తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట, భీమవరంలో ఉన్న సుప్రసిద్ధ భీమేశ్వర దేవాలయం మరో నమూనా ప్రాయంగా ఉంది. ఇది సబ్బురాయి. మండపం గోడ ముఖం మీద అమర్చివుంది. దేవాలయం పైఅంతస్తుకి వెళ్లే మెట్ల ప్రవేశం దగ్గర ఉంది.

ప్రస్తుతం విస్తరించిఉన్న స్థితిని బట్టి చూస్తే ఈ ఫలకాలు తీర ఆంధ్రదేశంలో కడప, కర్నూలు జిల్లాల్లో (హిరణ్యరాష్ట్ర) తొండమండలాల్లో ఉన్నాయి. ఇవి శివపంచాయతన ఆరాధనని పోలి ఉన్నాయి. ఇదే స్మార్తంగా ప్రసిద్ధం. ఆగామికులు శ్రీకారం చుట్టిన పంచకం ఆరాధన.



36 (బి). అద్దంకి పంచాయతన ఫలకం

ఇది వైదిక ఆరాధన నమూనాల మీద ఆధారపడింది. తర్వాత వచ్చిన స్మార్తగ్రంథాలు ప్రతి గృహస్తు పంచదేవతల్ని (పంచదేవతోపాసన) జరపాలని విధిస్తున్నాయి. ఈ పరిణామం అద్వైత ప్రవక్త ఆదిశంకరుల రాకకు ముందే నిస్సందేహంగా రూపం తీసుకుంది.

**వైష్ణవ ఆరాధనా మూర్తులు :** తొలినాటి భాగవతమతంలో విష్ణువు అంశ అయిన విభవ (అవతార) ముందే వ్యూహ (పంచవీర) ఆరాధన ఉన్నట్టు కనిపిస్తోంది. ఇది భాగవతుడు డయోన్ తనయుడు అయిన హేలీయోడరస్ వాసుదేవగౌరవార్థం స్థాపించిన గరుడ ధ్వజంకంటే వేరు. అలాగే సంకర్షణ వాసుదేవ ఆరాధనను వెల్లడించే నాగనిక నానెఘాట్ సహా శాసనం కంటే వేరు.

బ్రాహ్మణ మతం గురించి ఎంతో కొత్త సమాచారాన్ని అందించే అనేక ఉదాహరణలు ఆంధ్రదేశంలో వెల్లడయ్యాయి. ఇవి శిల్ప చిత్రాలు. ఎక్కువగా అల్పోల్బణంలో ఉన్నాయి. పల్నాడు ఆకుపచ్చరాతి మీదనో, సున్నపురాతిమీదనో, మెత్తని పలక మీదనో ఉన్నాయి. మరి శాతవాహన ఇక్ష్వాకు రీతి కళా సంప్రదాయాల్ని కొనసాగించడం ప్రతిఫలిస్తుంది.

**కొండమోటు పంచవీరఫలకం :** కొండమోటు (పిడుగురాళ్ళ గ్రామం) గుంటూరు జిల్లాలో ఉంది. ఇక్కడ లభ్యమైన ప్రముఖ నమూనా సున్నపురాయి పలక 1.5 × 6.1 మీటర్ల కొలతలలో ఉంది. దీనిమీద ఆరు బొమ్మలు ఉన్నాయి. ఇవి ఒక వరసలో అల్పోల్బణంతో చిత్రితమయాయి. నాగార్జున కొండ బౌద్ధఫలకాలలో మాదిరిగానే ఉన్నాయి (ఖాన్ 1964: 1–5).

మొదటి బొమ్మ ప్రద్యుమ్నుడిది. శ్రీకృష్ణ రుక్మిణుల తనయుడు. ఈ బొమ్మ అభంగ తీరులో ఉంది. చెరకు విల్లు (ఇక్షు–చాపం) కుడిచేతిలో ఉంది. ఎడమచేతిలో మకరధ్వజం (మొసలిజెండా).

రెండో బొమ్మ సమపాదం భంగిమలో నుంచుని ఉంది. కుడిచెయ్యి అభయ ముద్రతో ఉంది. ఎడమచేతిలో శంఖం కట్యావలంబిత భంగిమలో ఉంది. శిరసు కిరీట ముకుటం భంగిమలో ఉంది. ఇది ఇక్ష్వాకు శిల్పాలలో శక్రలాగా, కుషాన్, తొలిగుప్త కళల్లో విష్ణువులాగా ఉంది.

మూడో బొమ్మ చాలాముఖ్యం అయింది. ఇందులో శరీరభారం కాళ్లమీద మోపి తలపైకెత్తిన సింహం ఉంది. కాళ్లు బిర్రుగా, బిగువుగా ఉన్నాయి. వక్షస్థలం స్ఫుటమైన శ్రీవత్సంతో జాలు మీద పడుతున్నట్టు ఉంది. శ్రీవత్సవం విష్ణువు లాంఛనం. రెండుచేతులు మెడ ఎత్తుకుఉన్నాయి (రెండు పైకి ఎత్తి ఉన్నాయి. కుడి చేతిలో గద, ఎడం చేతిలో చక్రం ఉన్నాయి). ఈ రూపం నరలేక పురుష ఆకారం. ఇకపోతే మిగిలిన దేహ భాగమంతా సింహందే. మేఢ్రంనిగుడించిఉంది. ఈ భంగిమ యోగ నరసింహమూర్తి అని కొందరు పండితుల భావన. కాని ఆ జంతువు తుంటిమీద ఆనికూర్చుని చాలా సహజంగా ఉంది.

నాల్గో బొమ్మ అతిభంగ రీతిలో నుంచుంది. కుడిచేతిలో వేణువు ఉంది. అది కటి ఎత్తులో ఉంది. ఎడమ చేతిలో విల్లువుంది. నిస్సందేహంగా వాసుదేవ కృష్ణ రూపమే. ఇక అయిదో బొమ్మ కుడిచేతిలో మధుపాత్ర ఉంది. ఎడంచెయ్యి కటిమీద ఆన్చిఉంది. ఇది బలరామ చిత్రం. ఆరవ బొమ్మ కుడిచేత్తో కరవాలం ధరించింది (లేదాఖుఖ్రి). ఎడమచేతిలో ఖేటకం ఉంది. ఇది వాసుదేవ పౌత్రుడు అనిరుద్ధుని బొమ్మ. వేషధారణ, నగల తీరు, శిరోవేష్టనం, దీర్ఘంగా వేలాడే చెవితమ్మెలు కుండలాలతో అలరావడం, అవి భుజం మీద పడుతూ వుండడం, సాధారణ శరీర ఆకృతి అన్నీ కూడా కొట్ట వచ్చినట్టు ఇక్ష్వాకుశైలిలో ఉన్నాయి.

భక్తి ఆరాధన ఇక్కడ క్రమబద్ధం అయినట్టు ఉంది. సాత్వతవ వీరుడు వాసుదేవ కృష్ణ ఆరాధన, ఇతర పరివారంలో కలిసి వుండడం ఆంధ్రదేశంలో క్రీ.శ. నాల్గవ శతాబ్దంలో ప్రాచుర్యంగా ఉంది.

**ఎల్లేశ్వరం విష్ణు :** ఇది సున్నపురాయి మూర్తి. తల, మోకాళ్ల కింది భాగం శిథిలం అయాయి. ఇది దశ 4 నాటిది. క్రీ.శ. నాలుగు, అయిదు శతాబ్దాల నాటిది (ఖాన్ 1963 : 14 ప్లేట్లు XXVI - XXVIII).

ఈ దశలో ఎల్లేశ్వరంలో అనేక ఇటుక నిర్మిత శైవాలయాలు చాలా ఉన్నాయి. సాదా లింగ పీఠం ప్రతిచతురస్ర ఫలకం గడిమధ్యలో ఉంది. ఇవి ఎక్కడ ఉద్భవం చెందాయో కచ్చితమైన ఆధారాలు లేవు. అంచేత ప్రకృతంలోఉన్న మూర్తి విడిగా ప్రతిష్ఠితం అయిందో (మూలబేర) లేక కుడ్యంలో పూరికే అమర్చిందో తెలియదు. అయితే మూర్తి వెనక భాగం బట్టి చూస్తే కోష్ఠంలో అమర్చినట్టే ఉంది. ఈ మూర్తి ద్విబాహువు. కుడి చేతిలో పొడవాటి దండం ఉంది. దీనికి రెండు చివళ్లూ లేవు. ఎడమచెయ్యి కటిఎత్తుకుఉంది. చేతిలో శంఖం ఉంది. ముడుతలు పడిన వస్త్రం మోకాళ్లమీదకి జారుతోంది చేతులకీ, మణికట్లకీ వలయాలు అలంకృతం అయిఉన్నాయి. బొమ్మ భాగం తీరు స్పష్టంగా ఇక్ష్వాకులక్షణాల్ని కనిపింపచేస్తోంది.

**ఎలాల్, గోవిందరావు పేటల్లోని ప్రాచీన భూవరాహ, నరసింహమూర్తులు :** ఎలాల్, గోవిందరావుపేట అనే పేరున్న జంట గ్రామాలు తాండూరు రైల్వేస్టేషన్ దగ్గర ఉన్నాయి. అక్కడ ఒక పురాతన నది కక్రవేణి (ప్రస్తుతం ఎండిపోయింది) గోవిందరావుపేట ఉత్తర శివార్లలో పారేది. ఈ గ్రామాల్లో శిథిల దేవాలయాలు, ఇతర ప్రాచీన లక్షణాలు ఉన్నాయి (శర్మ 1991:549–55).

గ్రామం మొగలో నిలువెత్తు ద్వారపాల విగ్రహం ఉంది. ఇది ప్రత్యేక విష్ణుకుండిన లక్షణాలతో ఉంది. ఓ మర్రి చెట్టు కింద ఉంది. స్తంభాకృతిలో ఉంటూ శిథిలం అవడానికి సిద్ధంగా ఉన్న భారీ లింగాలు, వృత్తాకార లేక చతురస్రం పీఠాల మీద ఉన్నాయి. మధ్యయుగాలలో చాలా శైవాలయాలు ఉన్నట్టు ఇవి సూచిస్తాయి.

ఉత్తరం చివర్లో వరాహస్వామి దేవాలయం ఉంది. ఇది శిథిల అవాసాల మధ్య ఉండడం గమనార్హం. చాలా ఆసక్తికరమైన మూర్తి దాదాపు చెక్కు చెదరకుండా ఉన్న భూవరాహ మూర్తి (0.7 × 1 మీటర్లు). ఇది గర్భగృహంలో ఉంది. దీన్ని మెత్తని వెలిబూది రంగు సున్నపురాతిలో చేశారు. తాండూరులో స్థానికంగా దొరికే పలకలతోనే చేశారు. ఇవి పల్నాడు వెలిబూదిరంగు లేదా ఆకుపచ్చ సున్నపు రాయిని పోలి ఉంటుంది. ఈ దేవుని చిత్రించిన తీరు మలి శాతాహన ఇక్ష్వాకు కళారీతి కచ్చిత లక్షణాలతో ఉంది. మానవాకృతి నరవరాహం ఉంది. తల వరాహంది. మిగిలిన భాగం నుంచుని కుడివైపు తిరిగిన మనిషి లాంటిది. రిక్కిరించిన చెవులు, తేరిచూసే కళ్లు, వరాహానికి సహజంగా ఉండే వక్త్రం ఎడమ దవడ దగ్గర ముట్టె ఉండి జంతులక్షణాలు ఖాయంగా తెలుస్తున్నాయి. యజ్ఞోపవీతం ఉంది. ఉదరబంధం, నాగ బంధువలయాలు ఉన్నాయి. వీటితో బాటుగా మెడలో ద్వంద్వ కంఠికలు ఉన్నాయి. ఇవి చుట్లుగా ఉన్నాయి. వక్షస్థలంలో వేలాడే వతకరం ఉంది. ఇవి ప్రాచీన శైలిని సూచిస్తున్నాయి. ఈ దేవత చతుర్భుజి. కుడి వైపు పైచెయ్యి భూదేవి మీదకు చాచుకుని ఉంటుంది. ఆమె కుడిభుజాన్ని తాకుతూ ఉంటుంది. కింది కుడిచెయ్యి ఆసీన భూదేవిని ఎత్తుకుని ఉంది. మూడో చెయ్యి వొంగి దేవుని కుడిమోకాలిమీద అన్చివుంది. ఎడమపైచేతిలో శంఖం ఉంది. కుడి కిందచెయ్యి వస్త్రం ముడిమీద కటిపట్టుకుని ఉంది. ఆ వస్త్రం మూడు మడతల వస్త్రమేఖల కింద బిగిముడితో ఉంది. వరాహ విష్ణువు భూదేవిని ఎత్తుకున్నట్టు ఉంది. ఆమెని కుడిభుజంమీద మోస్తున్నట్టు ఉంది. కుడికాలు చుట్టలు చుట్టుకున్న శేషసర్పం మీద పెట్టివుంది. శేషులు నాగలోకం నుంచి పైకి వస్తున్నట్టు ఉంది. అతని కుడిచెయ్యి పైన ఉన్న దేవునికేసి చూపిస్తూ ఉంది. ఈ పాతాళనాగ త్రివిక్రమ శిల్పం లక్షణాల్ని పోలి ఉంది. దేవిమూర్తి ముచ్చటగా ఉంది. అన్నువడుము, నగలు ధరించింది. మేఖలధారి – భువలయధారి. త్రికంఠికధారి కేశం చక్కగా ధమ్మిలంగా తీర్చి ఉంది. దీర్ఘ కుండలాలు ఉన్నాయి. అవి భుజాల్ని తాకుతూ ఉన్నాయి. ముఖం, చేతిలో కొంత భాగం, కాలు ఖండితమై ఉన్నాయి. మృదువైన ఇక్ష్వాకు శైలివల్ల ఈ మూర్తికి గొప్పభౌతిక శోభ సమకూరింది.

ప్రస్తుతం చెప్పుకుంటున్న ఉదాహరణలో గొప్ప ప్రాముఖ్యం ఉంది. అదేమిటంటే విడిప్రతిమా ప్రదర్శనే కాకుండా, కుడ్య స్తంభాలలో నాలుగింట మూడు వంతులు ఉట్టణం తీరులో భాగించడం. ఇది ఖాయంగా వరాహస్వామి నామంతో వ్యవహరించే మూలబేర. శాస్త్ర ప్రకారం దేవాలయంలో ప్రతిష్ఠితం అయి వుంటుంది. దక్షిణ భారతదేశంలో రాతిలో మలచిన తొట్టతొలి వరాహ విష్ణు ప్రతిమ ఇదే. చాలా అపురూపమైన ప్రతిమ. చిత్రణలో సరళత్వం ఉంది. స్పష్టత ఉంది. కుచ్చెళ్లు వేలాడే వస్త్రాలు, బట్టల ముడతలు, భారీకంఠికల లాంటి జవహరి, బొమ్మ భాగం యౌవన శోభితంగా మలచడం, వేలాడే చెవి తమ్మెలు క్రీ.శ. నాల్గో శతాబ్దం నాటి ఇక్ష్వాకు శిల్పాల్ని గుర్తుకు తెస్తాయి.

**నారసింహ మూర్తి :** నరసింహమూర్తి సున్నపురాతితో చేసినటువంటిది. ఇది కూడా ఇక్కడ లభ్యమైన అద్భుత ఖండమే. ప్రస్తుతం లభ్యమానంగా ఉన్న భాగం 15 × 11 × 7.5 సెంటీమీటర్లు ఉంది. దురదృష్టవశాత్తూ ఉదర బంధం కింద ఉన్న భాగం పోయింది. స్థానికులు దాని కల్వం రాతిగా తీసుకుపోయారు. తల, చేతులు మంచి పట్టు ఇస్తాయి. వామ వృత ఉంగరాలు తలని కప్పుతున్నాయి. మెడను చుట్టుకుంటున్నాయి అలంకారంగా ఉండే కంఠిక స్థానంలో ఉన్నాయి. ఈ ఉంగరాలు సీతాఫలం పండు త్వక్కు భాగాన్ని పోలిఉన్నాయి. మలిశాతవాహన – ఇక్ష్వాకు దశ నాటి బుద్ధుని ప్రతిమల్ని స్ఫురింపచేస్తున్నాయి. శిఖ శంకువు ముడితో వుంటుంది. మాడు వెనక భాగంలో ఉంది. లలాటం ముందరిభాగం అష్టదళ పద్మంతో అలంకృతమై ఉంది. వదనం సింహం. వక్త్రం వెడల్పుగా ఉంది. జంతువులకు వుండేటట్టు విశాలంగా ఉంది. కురుచ కోరపళ్లు ఉన్నాయి. చెక్కిళ్లు బూరెల్లా, కనుగుడ్లు గుండ్రంగా ఉన్నాయి. మొండెం కురచగా ఉంది. ఇవన్నీ జంతు రూపదేవతను విపులీకరిస్తున్నాయి. నడుం అన్నవ, ఉదరబంధం ఉంది. మొండెం మీద యజ్ఞోపవీతం ఉంది (కొక్కెంకట్టు అలంకారంలాగా). చేతులు ఆరంభస్థానంలో దృఢంగా ఉన్నాయి. విశాలవక్షస్థలంమీద పరచుకున్నాయి.

వదనం సౌమ్యంగా అభివ్యక్తంచేసే తీరులో ఉంది. జవహరీ తక్కువ. అనుసంధించుకుని మరే ఇతర చిత్రణలేదు. వీటన్నిటితోనూ ఈ ప్రతిమ కేవల నరసింహమూర్తికి సాటిలేని ఉదాహరణగా ఉంది. పరమాణం బట్టి చూస్తే ఇది ఇష్టదేవతలాగా కనిపిస్తోంది. ఇంట్లో పూజకో లేదా ఉత్సవబేరగానో ఉండి ఉండాలి. దీని స్థావరం ఎక్కడిదో సమాచారం లేదు. దురదృష్టవశాత్తూ దిగువభాగం కూడా పోయింది. కాని ఈ మూర్తిని ఆసీన యోగనరసింహగా వర్గీకరించవచ్చు.

**మోతాడక కేవలనరసింహ :** గుంటూరు జిల్లా మోతాడకలో గరుడాకుపచ్చ సున్నపురాయి లభించింది. ఇది చదునుగా దీర్ఘ చతురస్రంగా ఉంది. నిలువుగా పాతివుంది (70 సెం.మీ. ఎత్తు, 34 సెం.మీ వెడల్పు, 5 సెం.మీ మందం ఉంది). దీని మీద

చెక్కిన బొమ్మ నాలుగింట మూడువంతులు ఉల్బణంలో ఉంది. కింది భాగం చెక్కకుండానే ఉంది. గరుకుగా ఉంది. 25 సెం.మీ ఉంటుంది. బహుశా బొమ్మను అమర్చేందుకు తగ్గస్థితిలో పెట్టాలనుకుని ఉంటారు. ఇది క్రీ.శ. రెండవ శతాబ్దంనాటిది అయి వుండవచ్చు. ప్రస్తుతం ఈ బొమ్మ అమరావతి ప్రభుత్వ మ్యూజియంలో ఉంది (ఏసిసి.నం. 1053).

రాజైలాసనంలో (రాజలాంఛన ఆసనం) మంచక తరహా పీఠం మీద ఉంది. దీనికి రెండుచేతులు ఉన్నాయి. కుడిచేతిలో ప్రయోగచక్రం ప్రదర్శితం. దాన్ని బొటన వేలుకీ, చూపుడు వేలుకీ మధ్య కట్టుకున్నట్టు ఉంది. నిటారుగా ఉన్న మోకాలి మీద ఆనివుంది. ఎడమచెయ్యి మడిచిన కాలి ఊరువు మీద ఉంది (శర్మ 1996: 323 - 25. ప్లేట్ 23).

వదనం సింహాకృతిలో ఉంది. జూలు ఒత్తుగా ఉంది. "ప్రభావళి"లాగా పొంకమైన వలయాకారంలో ఉంది. కేశరేఖలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. శిరోవేష్టనంలో కేంద్ర బంధం (కుడిమి) ఉంది. సింహవక్త్రం, కురుచ కోరపళ్లు (హ్రస్వదంష్ట్ర) మీసకట్టు ఆ జంతువు రూపాన్ని కల్పిస్తున్నాయి. నరసింహావతారమ్ నర, సింహ కలిసిన అవతారం. కనురెప్పలు పెద్దవి. కనుగుడ్లు గుండ్రంగా ఉన్నాయి. నాసిక కొనదేలి ఉంది. నాసికా పుటాలు స్ఫుటంగా ఉన్నాయి. చెవులు రిక్కించి ఉన్నాయి. కనుబొమల మధ్య స్ఫుటమైన తిలకం ఉంది అయితే ఎడమచేతివేళ్లు, మణికట్టు, రెండుకాళ్లు అడవి జంతువు లక్షణాలతోనే ఉన్నాయి. మణికట్టు హారాలు, సాదాకేయురాలు మొండెం భాగం మీద యజ్ఞోపవీతం, ఉదరబంధం, మధ్య పోకమడితో కింది వస్త్రం, కటిచుట్టూ బంధితమైన వస్త్రరేఖల లాంటి వన్నీ మానవాకృతిని స్పష్టంగా ప్రదర్శిస్తున్నాయి.

స్తంభపీఠం మామూలు తరహాది కాదు. చదునైన పలకను చుట్టిన మెత్తమీద పెట్టారు. చూడ్డానికైతే ఈ మూర్తి "మూలబేర" (ప్రధానమూర్తి) ఆలయంలో ఉన్నట్టు కనిపిస్తుంది. ఆ ప్రశాంత భంగిమ, రాజ లీలాసనం విష్ణువు మహావతారాన్ని విశిష్టం చేస్తున్నాయి. కేవలనరసింహం అద్వితీయమే కాదు. దక్షిణ భారతదేశంలో వెల్లడైన తొట్టతొలి నరసింహ ప్రతిమకూడా. అసలు మొదట్లో అది ఒక 'ధ్రువబేర" అయిఉంటుంది. వర్ణ శోభితంకూడా. రంగుల జాడలు ఇప్పుడేవి మిగలకపోయినా ఒరుసుకుపోయిన ఉపరిభాగం అలా అనిపింపచేస్తోంది. కనీసం పండక్కో పబ్బానికో రంగులు వేస్తూ ఉండేవారేమో. తర్వాతి కాలం నాటి సప్త నమూనాల్లో ఆసీనమైన నాలుగుచేతుల బొమ్మలు మనకి కనిపిస్తాయి. అనేక విశేషణాలు కనిపిస్తాయి. ఇవి గోడల్లో అలంకారంగా ప్రతిమలు ఉండే గూడుల్లోనో, చైత్య కిటికీలలోనో ఉంచేందుకు ఉద్దేశించినవి, దేవఘర్ గుప్తదేవాలయంలో మాదిరీ. తొలిచాళుక్యదశలో గుహ 1, గుహ 3, లలోని చతుర్భుజ నరసింహ, బాదామి ఎగువ శివాలయం ఆంధ్రదేశంలోపైన చెప్పుకున్న నమూనాలకి తరవాతవి.

**దువ్వూరు (నెల్లూరుజిల్లా) విష్ణువు :** దువ్వూరులో సబ్బురాయి ఫలకం దొరికింది. ఇది 12 × 6 సెం.మీ ఉంది. దీనిమీద ఉల్బణం బొమ్మవుంది. ఇది చతుర్భుజ విష్ణువుది. కొండమీది ఫలకం మీద ఉన్నలాంటిది. క్రీ.శ. అయిదో శతాబ్దం నాటికి చెందింది కావచ్చు (రాజేంద్రప్రసాద్ 2000: 169-70).

# సుధామృత్తిక కళ

◆ వి.వి.కృష్ణశాస్త్రి ◆

గోడలకి సాదారక్షణ కవచం ఏర్పాటు చెయ్యడానికీ, నున్నగా వుండేందుకు పూత పూయడానికి కుడ్యచిత్రాలకు ఉపాధిగా ఉండేందుకో, లేదా ఉల్బణంలోనో వృత్తంలోనో శిల్పాలకి నమూనాలు గీసుకుందుకు వాడేదాన్ని సుధామృత్తిక పని అంటారు. సుధామృత్తికను మూటలుగా తేమ సున్నం లేదా నీటిలో కలిపిన సిమెంటు తయారు చెయ్యడానికి వాడతారు. దీన్ని తడి ఉపరితలం మీద పూస్తారు. ఇది నెమ్మదిగా కుదురుకునే సుధాపిష్టం (Plaster) సున్నపునీరు ఇసుక, జిపకులను అనేకపరిమాణాల్లో మిశ్రితం అయింది. కళామాధ్యమంగా ఇది సునాయాసంగా అనువర్తిస్తుంది. అంచేత భారతదేశంలో చాలా తావుల్లో ఇది ఉన్నట్టు తేలింది. అయితే స్వతహాగానే దీనికి శిథిల స్వభావం ఉంది. ఆ కారణంగా కోరుకోదగ్గ మాధ్యమం కాలేక పరిమిత ఉపయోగంతోనే ఉంది.

శర్కర అంటే మామూలు అర్థం చక్కెర. కాని సున్నపురాయి అనీ అర్థం ఉంది. శర్కర కల్క అనేది సన్నపురాతితో చేసిన పిష్టం. దీన్ని తయారు చెయ్యడానికి శర్కర లేదా సున్నపురాళ్లని నదుల నుంచీ, తటాకాలనుంచీ, బావులనుంచీ, వరి క్షేత్రాల నుంచీ, నీరుపారే ఇతర తావుల నుంచీ సంపాదించాలి. సున్నపురాయి గట్టిదై ఉండాలి. స్వచ్ఛమైన నీటిలో ఉద్భూతం అయిందై ఉండాలి. పలుకులుగా ఉండాలి. చూర్ణం తయారు చెయ్యడానికి ఈ రాళ్లని కడగాలి. ఆరబెట్టాలి. దరిమిలా విసరురాతితో చక్కని చూర్ణంగా తయారుచేసుకోవాలి. దాన్ని త్రిఫల లేదా ఉసిరికాయవంటి పళ్లతోనో చేసిన మరగకాచిన కషాయంతో

తడుపుతూ ఉండాలి. ఇవి టెర్మినాలియా చెబుల (Terminaliya chebula), టెర్మినాలియ బెల్లెరిక్ (Terminalia belleric), ఫిలాంథస్ ఎంబ్లిక్ (Philanthus emblik). ఈ చూర్ణాన్ని ఉండలుగా చేసుకోవాలి. ఈ చూర్ణానికి గట్టిదనం రావడానికి కపిత్థ వృక్షం (Feromia elephantum) జిగురును నీటిలో కలిపి జోడించాలి. ఈ జిగురును, ఉండల్ని పొడిచేశాక అది వెన్న ముద్దలాగా కనిపించాలి. తర్వాత మేలైన పత్తిని కొంత చేర్చాలి. అప్పుడా మిశ్రమాన్ని మళ్లీపొడి చేసుకోవాలి. ఆ విధంగా చక్కని బంకలాంటి పిష్టం తయారవుతుంది.

ప్రాచీన ఈజిప్టులో, ప్రాచీన క్రేట్‌లో అల్పోల్బణంలో భారీకృతుల్ని చెయ్యడానికి సుధామృత్తికను వాడినట్టు దాఖలాలు వున్నాయి. గ్రీకులోని మైసెనిమె (Mycenae), ఆక్రోపోలిస్ (Acopolis) లలో దీన్ని వాడినట్టు ఆధారాలు వున్నాయి. ఇవి క్రీ.పూ. ఆరో శతాబ్దం నాటివి. ఇక మన దేశానికి వస్తే ఆఫ్ఘనిస్తాన్ బెగ్రామ్‌లో సుధామృత్తిక పని రాశులు కనిపించాయి. ప్రస్తుతం పాకిస్తాన్‌లోవున్న తక్షశిలలో చాలా సుధామృత్తిక బొమ్మలు లభ్యమయాయి.

తొలి చారిత్రక దశలో మొట్టమొదటి సున్నపుగారపూత బౌద్ధస్థూపాలలో కనిపించింది. నందలూరు, బలికొండ, పోషిగాం, ధూళికట్ట, చందవరం లాంటిఅనేక చోట్ల సున్నపు పూతపెట్టినవో, గారపెట్టినవో కనిపించాయి. క్రీస్తు పూర్వం దశలోనే శ్రేష్ఠమైన సున్నపురాతి మిశ్రమం వాడకం వుంది. ఈ పని స్థూపాలలో, చైత్యాలలో ప్రదక్షిణ నడవలలో, మఠాల మందిరం నేలమీద, సభామందిరాలలో కనిపిస్తుంది. మరీ ముఖ్యంగా పునాదిమట్టంలో కనిపిస్తుంది. వాననీరు ఇంకకుండా వుండేందుకు దీన్ని వాడేవారు.

ఆంధ్రదేశంలో అనేక తవ్వకాలలో లభించిన సుధామృత్తిక అలంకార చిత్రకళ మంచి ఉదాహరణల్ని అందిస్తుంది. ముఖ్యంగా విశాఖపట్నం జిల్లా బలికొండ, తొలికొండలలో, శ్రీకాకుళం జిల్లా శాలిహుండంలో, మహబూబ్‌నగర్ జిల్లా, గొల్లతగుడిలో, కర్నూలు జిల్లా సిద్దేశ్వరంలో, రంగారెడ్డిజిల్లా కీసరగుట్టలో, నల్గొండజిల్లా ఎల్లేశ్వరంలో ఇవి లభ్యమయాయి.

**బావికొండ :** బావికొండ తవ్వకాలలో సుధామృత్తిక పుష్ప అలంకారాలు చాలా బయటపడ్డాయి. ముఖ్యంగా సమావేశమందిరం శిథిలాల్లో ఇవి వున్నాయి. ఇవి "అచంతు" పత్రాల అలంకారంతో, బహుదళ పుష్పాల అలంకారంతో, మధ్యగుబ్బతోవున్న సప్తదళ గులాబీల అలంకారంతో, రెండు వరసల దంతాకార దళం పద్మాలు మొదలైన వాటి అలంకారంతో వున్నాయి.

**తోట్లకొండ :** తోట్లకొండ తవ్వకాలలో ముచ్చటగా మలచిన లతలు, పద్మం పతకాలు సుధామృత్తికతో బయటపడ్డాయి. ఇవి సభామందిరంలో మఠాల్లో కనిపించాయి. ఈ నిర్మాణాల బాహ్యకుడ్యాలు సుధామృత్తిక పనితో నగిషీ చేసివుంది, అలంకారంగా.

**శాలిహుండం :** ఇక్కడి సుధామృత్తిక వస్తువులు ఎంతో పనివాడి తనంతో ఉన్నాయి. వీటిలో మానవా కృతులు, జంతు ఆకృతులు, పద్మపతకాలు, పుష్పనగిషీలు ఉన్నాయి. కుండలాలతో నదురైన శిరోవేష్టనంతో బోధిసత్త్వుని ప్రతిమ ఉంది. నోరు వెడల్పుగా తెరచుకున్న వికృత ఆకార రూపం ఒకటి ఉంది. నాగఫణి, సింహం ఉన్నాయి. ఇవీ లభ్యమైన ఉన్న వాటిలో ముఖ్యమైనవి.

**గొల్లధగుడి :** గొల్లధగుడిలో మధ్యయుగాలనాటి దేవాలయం ఉంది. ఈ దేవాలయ పరిసరాల్లో జరిపిన తవ్వకాలలో అంతకు పూర్వమే ఉన్న దేవాలయం బయట పడింది. బహుశా శివాలయం అయి వుంటుంది.

ఈ ఇటుక దేవాలయం శిథిలాలలో అనేక సుధామృత్తిక చిత్రాలు వెలుగు చూశాయి. వీటిలో యక్షులు, యక్షిణులు, గణాలు, అర్ధదేవతల (గంధర్వులు), పత్ర పుష్పశోభిత అలంకారయుత స్తంభం నగిషీ భాగాలు ఉన్నాయి. ఈ చిత్రాల పరిమాణాలు రెండు అడుగుల నుంచి నాలుగు అంగుళాల దాకా రకరకాలుగా ఉన్నాయి. ఈ బొమ్మల నమూనాలకి వాడిన సున్నం ఇసుక రేణువులులేకుండా చాలా ఎక్కువగా పొడి పొడి చేసినట్టు ఉంది. పెద్ద బొమ్మలు తయారుచెయ్యడానికి అనువుగా ఉండేందుకు ఇటుక ముక్కల్ని వాడారు. ఈ బొమ్మల్ని విడిగా తయారుచేసి అవసరం అయిన చోట్ల తర్వాత బిగించి వుంటారు. మొదట్లో ఇటుకలకి ముతక సుధా పిష్టం వాడివుంటారు. దానిమీద ఒకటి రెండు పొరల సున్నం పూసి వుంటారు. అప్పుడు అలంకార ప్రతిమను అతికించి వుంటారు. ఆ బొమ్మలకి నునుపు ఉపరితలం అందించడానికి, చక్కని సున్నపు బంకను పూసి వుంటారు. వదనాలని, శరీరంలోని ఇతర భాగాల్ని తయారుచెయ్యడానికి మూసల్ని వాడినట్లు తెలుస్తోంది. అలాగే ఇతర అలంకార రీతులకని అనిపిస్తోంది. కొన్ని చోట్ల ఈ బొమ్మలకి ఎరుపు జేగురు శాక సంబంధి పచ్చరంగులో రంగులు వేశారు.

ఇక కళా విషయకంగా చెప్పుకోవాలంటే ఈ బొమ్మలు అద్భుతంగా ఉన్నాయి. చాలా చక్కగా తీర్చి ఉన్నాయి. త్రిలోకప్రాణులు- దేవ, మనుష్య, భూతలోకాల - గుదిగుచ్చి తెచ్చినట్టు ఉన్నాయి. భక్తుడు దేవాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మికానుభూతి సంతరించుకునేటట్టు సంసిద్ధం చెయ్యడానికి అన్నట్టు ఉన్నాయి. స్త్రీ పురుష మానవరూపాలు కొనదేరిన నాసికలతో ఉన్నాయి. బుడగల్లాంటి కళ్లలోఉన్నాయి. శిల్ప విన్నాణం ఉట్టిపడేటట్టు తీరి ఉన్నాయి. గణాలని వంకర వదనాలతో,

భీకర దృక్కులతో, రోమాంచిక కేశాలతో - ఏ అజ్ఞాత లోక వాసులననే రూపాలతో - చిత్రించడం జరిగినా, శిల్పకారుడు విజయం సాధించాడు. చిత్రించిన లక్షణాలు సహజంగా, జీవంతో ఉన్నాయి. భూత రూపాల చిత్రణలో కళాకారుడి లక్ష్యం వక్రశరీరభాగాల్ని, వికృత రూపాల్ని ప్రదర్శించడం.

మానవ స్త్రీ, పురుషులు ఒకేరకమైన అలంకరణతో ఉన్నారు. వాళ్ళు చుట్లు తిరిగిన కంఠాభరణాల్ని గాని, బిళ్ల ఆకారం వాటిని గాని ధరించారు. కేశం పైన సిగముడితో ఉంది. లేకపోతే విసనకర్రలా ఉంది. నిడుపాటి చెవి తమ్మెలు ఉన్న కొందరు స్త్రీలు రంపం అంచులాంటి అంచులువున్న కుండలాల్ని ధరించారు.

చాలా సన్నివేశాల్లో చెవుల్ని చేతుల్ని వేరుగా తయారుచేసి తర్వాత ప్రధాన దేహభాగంతో అతికించినట్టు కనిపించింది. భూతం ఆకారంతో ఉన్న బొమ్మని తయారు చేసే ఆసక్తికర నైపుణ్యం ఒకటుంది. అదేమిటంటే మూసను తడి సున్నంతో నింపడం, తరవాత దాన్ని తీయడం, వెంటనే కావాల్సినరూపం వచ్చేటట్టు తలనీ పెదాల్ని వంకర తిప్పడం. నేత్రాలు, నాసిక, పెదాలు లాంటి వాటి నిశితలక్షణాలని సూదులతోనో, రంగుసామాన్లు కలియబెట్టే కత్తిలాంటి ఉపకరణంతోనో కల్పించేవాళ్లు. అంచుల్ని గుంటచెయ్యడం ద్వారా కళ్లు ముందుకు పొడుచుకొచ్చినట్టు కనిపింపచేశారు. నుదుటిపైన సన్నని పట్టీలు, సింగారింపు ఉండేవి. నిడుపాటి ముడిలో, పువ్వులతో ఉండేవి. వీటిని విడిగా తయారుచేసి శరీరానికి అంటుకట్టేవారు. ముంజేతి కంకణాలనీ ఇదే విధంగా తీర్చిదిద్దేవారు.

గొల్లథగుడి "అలసకన్యలు' చాలా ముచ్చటగా కనిపిస్తారు. యౌవనం తొణికిసలాడుతూ, కికురించే వొంపులతో, దివ్యనిష్కల్మషత్వంతో ఆసక్తికరంగా ఉంటారు. తమ స్త్రీ సహజ వైరణలతో వాళ్లు నాట్యం చెయ్యరు, తరవాతి కాలం శిల్పాల్లో మాదిరీ. కాని త్రిభంగరీతిలో లావణ్యంగా నుంచుంటారు. ఓ పూలగుత్తినో, చెట్టుకొమ్మనో పట్టుకుని ఉంటారు, బౌద్ధపరి వారం సాలభంజికల మాదిరీ. దురదృష్టవశాత్తూ ఇవాళ చాలా బొమ్మలు శిథిలం అయాయి. ఏవో తునకలు లభ్యమవుతున్నాయి. మరుగుజ్జులు, అలసి కన్యలు, గంధర్వులు, పక్షి, జంతు చిత్రాలు, యాళులు (పక్షిజంతులక్షణ మిశ్రిత కల్పిత మిశ్రమూర్తులు), కీర్తి ముఖులు మొదలుగాగల వన్నీ దర్శనీయమే.

**సిద్దేశ్వరం :** సిద్దేశ్వరం తవ్వకాలలో సుధామృత్తికళ వస్తువులు చాలా లభ్యం అయాయి. ఇవి క్రీ.శ. అయిదో శతాబ్దంనాటివి, వీటిలో ఫలకాల తునకలు ఉన్నాయి. మానవాకృతులు గాణాలు, భూతాలు, వ్యాలులు, పత్రపుష్ప జంతుపతి సంబంధివి ఉన్నాయి.

ఈ తవ్వకాలలో బొమ్మల భాగాలు మాత్రమే లభ్యం కావడం దురదృష్టం. వీటిలో తలలు, చేతులు, కాళ్లు ఉన్నాయి. వీటితో అలంకారలతలు, పుష్పనమూనాలు ఉన్నాయి. ఈ సుధామృత్తిక వస్తువులలో గమనించవలసిన లక్షణం ఏమిటంటే వాటిలో అధికభాగం భీకరంగానేనా ఉన్నాయి, ఏహ్యంగానేనా ఉన్నాయి. మాటకి, ఓ బొమ్మకి ఎత్తైన కనుబొమలు ఉన్నాయి. తెరచుకున్న పెద్దకళ్లు ఉన్నాయి. ముందుకు ముందుకు పొడుచుకువచ్చిన నాలుక ఉంది. కురచనాసిక కొంచెం తెరిచిననోరు. ఏమీ పట్టనట్టు ఉపేక్షాయుత భంగిమలో ఉంది. అయితేనేం, ప్రభువును కొలుచుకుందుకు ఆప్రాంగణం లోకి వచ్చే భక్తులని కనిపెడుతూ ఉన్నట్టే ఉంది. శిరోవేష్టనం స్ఫుటంగా ఉంది. దానికి రత్నాలు పొదిగి ఉన్నాయి. మకుటాయామానంగా మధ్యలో ఒక వజ్రం ఉంది.

గణాలలో పౌగండవాలకంతో ఓ బొమ్మ ఉంది. ఆ బొమ్మ ఉంగరాల జుట్టు మధ్యలో ఒక కట్టెతో కట్టి ఉంది. కనుబొమలు నాసికపైన కలుస్తున్నాయి. స్ఫుటమైన నేత్రాలు అమాయకత్వం ద్యోతకమయేటట్టు ఉన్నాయి. నాసిక చివర వర్తులంగా ఉంది. నాలుక పొడుచుకు వచ్చింది. తుంటరుల్ని వెక్కిరిస్తున్నట్టుగానేమో. జుట్టుచుట్లు తిరిగి చెంపల మీద సర్దుకుని ఉంది. ఇవి చెక్కిన గీతల్లో ఉన్నాయి. నుదుటి మీద బొప్పి ఉంది. కనిపించీ కనిపించని గురుకోణం గీతలు ఉన్నాయి. మరో గణ బొమ్మ ఉంది. దీనికి ఎడమకన్ను కుడి కన్నుకంటె ఎత్తులో ఉంది. స్ఫుటమైన నాసిక మధ్యలో చప్పిడిగా ఉంది. పెదాలు వంకర తిరిగి ఉన్నాయి. ఈ లక్షణాల వల్ల ఈ గణ మనుష్యరూపం కంటే ఎక్కువ జంతురూపాన్నే పోలివుంది. బహుశా విరుపాక్ష పార్శ్వాన్ని నొక్కి చెప్పడం కోసమనేమో.

**కీసరగుట్ట :** కీసరగుట్ట రంగారెడ్డి జిల్లాలో ఉంది. ఇది సుప్రసిద్ధ శివాలయం. క్రీ.శ. అయిదో శతాబ్దంనాటిది ఇక్కడ దొరికిన వాటిలో బొమ్మల చిన్న సంచయం ఉంది. ఇవి చాలా నిగ్గుతేలిన, సహజ లక్షణాలతో ఉన్నాయి. ఉదాహరణకు కీర్తిముఖుల బొమ్మలు. ఇవి గొల్లతగుడి, సిద్దేశ్వరంలలో వాటికంటే తక్కువ సాంప్రదాయకంగా, క్రమబద్ధీకరించి ఉన్నాయి. అదే విధంగా యాళీలు గొల్లతగుడి కంటే అమరావతి కళకు దగ్గరగా ఉన్నాయి. కీసరగుట్ట వ్యాళులకు మేకకు ఉన్న లాంటి రెండు కొమ్ములు ఉన్నాయి. ముట్టె రాబందు ముక్కులాగా ఉంది. మరో సింహం బొమ్మ ఉంది. మరింత సహజలక్షణాలతో ఉంది. అంచేత మరింత తక్కువ భీకర ఆకారంతో ఉంది. ఈ సంచయంలో పక్షి తలలు, ముక్కులు వగైరాల తునకలు బాగానే లభించాయి. మానవకృతులన్నీ ప్రశాంత వదనాలలో ఉన్నాయి. ఇవి అమరావతి, నాగార్జునకొండలలోని బుద్ధ మూర్తులులాగా ఉన్నాయి.

**ఏల్లేశ్వరం :** ఎల్లేశ్వరం దగ్గర శివాలయం ఉంది. ఇది ఇక్ష్వాకుల నాటిది. ఇక్కడ ఎన్నో సుధామృత్తిక బొమ్మలు ఉన్నాయి. కొన్నింటి గురించే ఇక్కడ ప్రస్తావించుకుంటున్నాం. ఒక రుషి బొమ్మ ఉంది. కొటేరేసిన ముక్కు ఉన్న బొమ్మ. ధ్యానమగ్ననేత్రాలు. తలకి ఆచ్ఛాదన ఉంది. ఇది చాలా ఆసక్తికరంగా ఉంది గాణ బొమ్మఉంది. కనుబొమలు నొక్కినట్టు ఉన్నాయి. దీనికి తోడు వక్త్రం వంకర తిరిగి ఉంది. నుదుటి మీద కట్టూ ఉంది. శివుని బొమ్మ ఉంది. దీనికి బండపెదవులు ఉన్నాయి. వర్తులనాసిక ఉంది. మెల్ల, కాని చాలా ఒడుపుగా మలచినట్టు ఉంది. ఈ బొమ్మనెత్తిమీద లింగం ఉంది. అది గుండ్రటి స్తంభపీఠం మీద ఉంది. చుట్టూతా లతలు, పువ్వులు, చెదపుట్టలు. ఇవన్నీ ఆ దేవుని వన్యసీమానుబంధాన్ని సూచిస్తున్నాయి. దురదృష్టవశాత్తూ ఈ బొమ్మ నేత్ర రేఖ కడ్డంగా శిథిలం అయివుంది.

# తప్తమృత్తిక కళ

◆ ఐ.కె.శర్మ, వి.వి.కృష్ణశాస్త్రి ◆

మట్టి ఒక్కటే సులువుగా ఎలాపడితే అలా మలచుకోగల రీతిలో ఉండే బహువిధ మాధ్యమం. కుండలు, చట్టిలు లాంటి ఉపయోగకర వస్తువుల తయారీకే కాదు, ధార్మిక, సౌందర్యాత్మక కళావస్తువుల తయారీకీ ఉపయోగపడుతుంది. ఈ వస్తువులు చిన్నవేగాని పుష్కలంగా ఉన్నాయి. వీటికి సంబంధించిన వైదుష్య పరిశోధన, సువిమర్శక విశ్లేషణ కొరతగా ఉన్నాయి. అదీగాక ఉపరితలం మీదా తవ్వకాలలోను బయటపడ్డ ఎన్నో వస్తువుల సమూహానికి స్థలం గురించిన వివరాలు లేవు. ఎక్కడ లభ్యమయ్యాయో తెలియదు. వాటి సాంస్కృతిక నేపథ్యం గురించి తెలియదు. అయినా అవి గతించిన కాలపు చిన్న సంప్రదాయాలకి సాక్షులుగా నిలుస్తాయి. ఆనాటి సమాజపు ధార్మిక, లౌకిక అవసరాలు ఏమిటైందీ ప్రతి ఫలింపచేస్తాయి.

గోధుమ కెంపు కలసినట్టు ఉండే ఈ మట్టి (తప్తమృత్తిక – terracotta) బొమ్మలు చేసే సంప్రదాయం దక్షిణ భారతదేశంలోకి ఉత్తర భారతంలో అది శ్రీకారం చుట్టుకున్న సమయంలోనే వచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాయచూర్ జిల్లా పిక్లిహాల్‌లో తవ్వకాలు జరిగాయి. ఈ తవ్వకాలలో ఒక వృషభం బొమ్మ దొరికింది. ఇది తామ్ర శిలాయుగం నవీన శిలాయుగం నాటిది. ఈ మట్టితో చేసిన బొమ్మల్ని నిక్షిప్తం చెయ్యడం, అందించడం, ముఖ్యంగా లేడి బొమ్మల్ని చేసే సంప్రదాయం ఇనుప యుగం నాటికే ఉంది. నిజామాబాద్ జిల్లా పోచంపాడులో ఇటీవల జరిపిన తవ్వకాలలో లేడి బొమ్మలు కనిపించాయి.

పురావస్తు మ్యూజియమ్‌ల శాఖ, భారతదేశ ఆర్కియాలజికల్ సర్వేశాఖ ఇటీవల తవ్వకాలు నిర్వహించాయి. ఈ తవ్వకాలలో రకరకాల తప్తమృత్తిక బొమ్మలు లభ్యమయాయి. పెద్దబంకూరు, ధూళికట్ట, కోటిలింగాల, కరీంనగర్ జిల్లాలో ఉన్నాయి. ఇక్కడ దొరికిన ఆ బొమ్మల్ని మౌర్య, శాతవాహన స్థాయులవి ఉన్నాయి. ఈ బొమ్మల్లో మానవాకృతులు ఉన్నాయి. జంతువు ఆకృతులవి ఉన్నాయి. వీటిలో కొన్ని చేత్తో చేసినవి. కొన్ని రెండు మూసల పోతవి. చేత్తో చేసినవి ముతకగా ఉన్నాయి. లాంచన (totem) చిహ్నాల్లాగా ఉన్నాయి. పురావస్తు శాస్త్రవేత్తలు వీటిని మామూలుగా పాతగిల్లిన లేదా "కాలం లేని"వి అని పిలుస్తూ ఉంటారు. ఏమంటే ఇవి ఫలానా కాలానివి అనిగానీ, శైలివి అనిగానీ తేల్చి చెప్పలేం. చిత్రమేమిటంటే, ఈ బాపతుది దాదాపు యావద్భారతంలోనూ దొరికాయి. ముఖ్యంగా భీటా, కౌశించి, పాటలీపుత్ర, అహిచ్ఛాత్ర, మధుర మొదలైన చోట్ల. ఆంధ్రదేశంలో కొన్ని చోట్ల ఇవి బయట పడ్డాయి. ఏల్లేశ్వరం, నాగార్జునకొండ, కొండాపూర్ మొదలైన చోట్ల లభ్యమయాయి. ప్రాచీన తప్త మృత్తికా వర్గంలో మానవాకృతులూ, జంతువు ఆకృతులూ కూడా ఉన్నాయి. ఇంతకు ముందే చెప్పినట్టు ఇవి చేత్తో చేసినవి. తడిమట్టిని కావాలసిన ఆకారంలో పిండి ముద్దచేసి తయారుచేసినవి. చాలావాటికి ఆకారంలోనూ లైంగికం గానూ (స్త్రీ) సారూప్యత ఉంది. అంటే ఫలప్రద ఆరాధనను సూచించేవి కావచ్చన్నమాట. తలలు కూచి ముద్దల్లాగా నొక్కినవి. వక్షోజాలు ముందుకు పొడుచుకు వచ్చి, కూచిగా ఉన్నాయి. బక్కపలచని నడుం తుంటి భాగాన్ని వెడల్పుగా కనిపింప చేస్తుంది. చాలా సందర్భాల్లో స్త్రీ మర్మావయవం ప్రముఖంగా కనిపిస్తుంది. ముఖం ఏ భంగిమాలేని ముద్దలా ఉంటుంది. అడపాదడపా పరివేషం లాంటి జుట్టు ఉంటుంది. కొన్ని సందర్భాల్లో తలపైన పరివేషం తరంగాలుగా ఉంది. కొన్ని సందర్భాల్లో మకుటంలాగా ఉంది. ఈ బొమ్మలు తర్వాత కాలంలో రాబోయే నగ్నదేవత, లజ్జగౌరిగా ప్రసిద్ధమైన దేవతకు వైతాళికలు అని చెప్పవచ్చు. నాగార్జునకొండలో ఇలాంటి బొమ్మే ఒకటి సున్నపురాతిది ఉంది. దానికింద శాసనం రాసిఉంది. ఆ దేవత "అవిధావయ" అని అది ప్రస్తావిస్తోంది. అంటే స్త్రీలు సుమంగళిగా వుండాలని ప్రార్థించే దేవత అయిఉండాలి. కొన్ని ప్రాచీన బొమ్మలు మౌర్య శాతవాహన దశలకు చాలా పూర్వం నాటివేం అయివుండవు. బహుశా వాటి సమకాలం నాటివీ అయి వుండవచ్చు.

## జమిలిసంయానం (Double Moulds)

జమిలిసంయానం (రెండుమూసలపోత)లో చాలా బొమ్మలు పెద్దబంకూరు, ధూళికట్ట, కోటి లింగాల, కొండాపూర్‌లలోనే గాక నాగార్జునకొండ, ఎల్లేశ్వరంలలో కూడా కనిపించాయి. నిజానికి ఈ బొమ్మలు అత్యధిక సంఖ్యలో దాదాపు వేలాదిగా నల్గొండజిల్లా ఎల్లేశ్వరంలో కనిపించాయి. ఇప్పుడది నాగార్జునసాగర్ డామ్‌లో మునిగి పోయింది. ఎల్లేశ్వరం చరిత్ర సంధియుగం నుంచి, మలి మధ్యయుగందాకా ముఖ్యమైన బ్రాహ్మణ మత కేంద్రం కావడంవల్ల ఇది సంభవం అయి వుండచ్చు. అయితే నాగార్జున కొండ తవ్వకాలలో అద్భుతమైన నమూనాలు లభ్యమయాయి. బ్రాహ్మణ మతస్థావరాల్లో మానవాకృతులు, జంతువులు ఉన్న రెండు రూపాలలో బయటపడ్డాయి.

ఎల్లేశ్వరం తవ్వకాలలో ఎన్నో మూస పోతలు బయటపడ్డాయి. ప్రత్యేకించి మలిశాతవాహన, ఇక్ష్వాకు స్థలాల్లో ఇవి బయటపడ్డాయి. వీటిలో పొట్టేలు మూసపోతలు, దేవి బొమ్మలు, సిథియన్ సైనికుల బొమ్మలు ఉన్నాయి. చక్కని నమూనా ఉన్న సూక్ష్మరూప కుండల తయారీ మూసలు కూడా ఉన్నాయి. అనేకరకాల నమూనాల మూసలున్నాయి. బహుశా పెద్దకడవలమీద అచ్చుకొట్టడానికి ఉద్దేశించినవి అయివుంటాయి.

ఈ బొమ్మలలో దేవి బొమ్మలు, వానరాలు, అశ్వాలు, ఏనుగులు వగైరాలున్నాయి. నగ్న దేవత బొమ్మలూ ఉన్నాయి. ఆసక్తికరంగా వుండే బొమ్మ ఒకటి పార్వతీదేవిది. ఆవిడ ఒక వృషభం పక్కన ఆసీనురాలైఉంది. వృషభం బహుశా శివుని ప్రతీక కావచ్చు. శివుని నామాల్లో ఒకటి బహ్యా లేదా బభ్రు. భారతదేశంలోని కొన్ని ప్రాంతాల్లో శివుణ్ణి వృషభరూపంలో ఆరాధించి వుండవచ్చు. ఈ దేవి వదన కవళికలు మృదువుగా ఉన్నాయి. నేత్రాలు కోసుదేలి ఉన్నాయి. నాసిక, పెదవులు కోసుగా ఉన్నాయి. ఆభరణ అలంకరణ పుష్కలంగా ఉంది. చాలా సన్నివేశాల్లో మగువలు మకరిక తరహా కేశపాశంతో ఉంటారు. కొన్ని సందర్భాల్లో కేశం వెనక భాగంలో జడ అల్లికలో ఉంటుంది.

పెద్దబంకూరులోని మాతృదేవత బొమ్మల్ని స్థూలంగా మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. మొదటిరకం తలలేని నగ్నదేవత చాచుకున్న కాళ్లతో ఉంటాయి. బాహ్య జననాంగం స్ఫుటంగా ఉంటుంది. రెండవరకం మామూలు మాతృమూర్తి, శిశువు ఉన్నది. మూడవరకం లలితాసన భంగిమలో ఆసీనులరాలైన దేవత. ఒక చిలుక ఆమె భుజం మీద కూర్చుని, వక్షస్థలాన్ని పొడుస్తూ ఉంటుంది. తరవాతికాలం ప్రతిమారూపాల్ని చిలుకతోఉన్న దేవతను సామాన్యంగా కుమారిదేవత అని వ్యవహరించారు. చిలుక మన్మథుని వాహనం. మధ్యయుగం నాటి ప్రతిమల్లో చిలుకను సతి ప్రతిమలతో సూచించారు.

## వీరాపురం, పెద్దవేగి తవ్వకాలలో తప్తమృత్తిక కళ - గణేశ బొమ్మలు

మరీ ఇటీవల కర్నూలు జిల్లా వీరాపురంలో తవ్వకాలు జరిగాయి. తప్తమృత్తికలో చేసిన ఆసీన గణేశ బొమ్మ కనిపించింది. ఈ గణేశుడు చిన్న లింగ దేవళంలో దొరికాడు. గణేశుడు మట్టి ఎద్దుతో ఉన్నాడు. తప్తమృత్తికా నమూనా తటాకం (పుష్కరిణి) మొదలైనవి ఉన్నాయి. బహుశా వస్తువుల్ని ఓ మతక్రతువులో మొక్కుబడిగా ఇచ్చి ఉంటారు. ఇక్కడి గణేశుడికి చక్కని గాత్రం ఉంది. నదురైన బొజ్జ ఉంది. తొండం ఎడమవైపు ఉంది. ద్విబాహువు. గజ శిరసుమీద మకుటం ఉంది. అయితే యజ్ఞోపవీతంలేదు. ఈ వస్తువులు, అలాగే ఆ దేవళం క్రీ.శ. తొలిశతాబ్దం నాటివి అయివుండచ్చు.

రెండు తప్తమృత్తిక వినాయక అరుదైన నమూనాలు ఆవాసాల నిక్షిప్తాల్లో లభ్యమయాయి. ఇవి క్రీ.శ. నాలుగు, అయిదు శతాబ్దాల నాటివి. ఇవి పెద్దవేగి తవ్వకాలలో, ధనమదిబ్బ గుట్ట ప్రాంతం ప్రాచీన వేంగిపుర నిక్షిప్తాల్లో లభ్యమయాయి. రెండు కూడా కూర్చున్న భంగిమలలోనే ఉన్నాయి. పరిమాణంలో ఒకలాగానే ఉన్నాయి. ఒకటి చేత్తో పోతపోసినది. ఎత్తు 7 సెంటిమీటర్లు, వెడల్పు 6.2 సెంటిమీటర్లు ఉన్నాయి. వదులు ఆచ్ఛాదనం లేదు. ఏమంత నాజూగ్గాలేదు. ఈ బొమ్మకి రెండు చేతులు ఉన్నాయి. నమూనా ప్రాయపు ఏనుగు తల, చెవులు ఉన్నాయి. విశాలంగా పరచుకున్న జంతువు తుంటిభాగం మీద కులాసాగా కూర్చున్న భంగిమలో ఉంది. ఇది చదును పీఠం మీద ఉంది. ఈ పీఠం 6 సెంటిమీటర్లు చతురస్రంగా ఉంది. కురచగా దిట్టంగా ఉన్న కాళ్లు అర్థపర్యంకాసనంలో ఉన్నాయి. నమూనా ప్రాయపు ఏనుగుతల, చెవులు ఉన్నాయి. విశాలంగా పరచుకున్న జంతువు తుంటి భాగం మీద కులాసాగా కూర్చున్న భంగిమలో ఉంది. ఇది చదును పీఠ: మీద ఉంది. ఈ పీఠం 6 సెంటిమీటర్లు చతురస్రంగా ఉంది. కురచగా దిట్టంగా ఉన్న కాళ్లు అర్థ పర్యం కాసనంలో ఉన్నాయి. తొండాన్ని చేత్లో పట్టుకున్నట్టు ఉంది. ఎడంచెయ్యి మోకాలిమీద ఉంది. ఆచేతిలో మోదకం ఉంది. నుదుటి మీద ముడిచిన బట్ట (శిరస్త్రక), నడుం పట్టి (వస్త్రమేఖల) తప్ప మరే ఆభరణాలు లేవు. యజ్ఞోపవీతమూ లేదు. మూషికమూ (గణేశుని వాహనం) లేదు. ఈ బొమ్మ బాల గణేశ

అయివుండవచ్చు. పునాది దగ్గర పక్కస్థానంలో కలసి బిగించే రంధ్రం ఉంది. ఇది 2.5 సెంటిమీటర్ల లోతు ఉంది. దేవుణ్ణి ప్రతిష్ఠించడానికి లేదా గుంజను పాతడానికీ దీన్ని ఉద్దేశించి ఉంటారు. లోపల గరుకు భాగం ఈ లక్షణానికి అనువుగా ఉంది.

ఈ నమూనాకి భిన్నంగా రెండో బొమ్మ ఉంది (రిజిష్టర్డ్ నం 176). అంతే ఎత్తు, వెడల్పు ఉన్నాయి. దీని పీఠం 5.3 సెంటిమీటర్ల చతురస్రం. పీఠాన్ని స్థాపించ గలిగేటట్టు కుసి బిగించే రంధ్రం ఉంది. ఇది మరింత నాజూగ్గా ఉంది. నల్లని వస్త్రంతో మొత్తం కప్పివుంది. జంతువుల కళ్లలాంటి కళ్లు బాగా తీర్చిఉన్నాయి. అలంకార వస్త్రం (శిరస్త్రక) కాక ఏనుగు చెవులు చెక్కివున్నాయి. మణికమ్మకి వలయాలు, మూడుపోగుల యజ్ఞోపవీతం మామూలు ఉపవీత భంగమలో ఉన్నాయి గణేశుడు ప్రౌఢ (పరిణతి చెందిన) ఆకారంలో ఉన్నట్టు, ఉపనయన సంస్కారం జరిగిన వాడైనట్టు తెలియచేస్తున్నాయి. కాలివేళ్లు ఏనుగు కాలివేళ్లు. అవి నుదురుగానే కనిపిస్తున్నాయి. నాభి, ఛాతీ అనుయోజనం (appleque) గుళికల్తో విశిష్టంగా ఉన్నాయి. చుక్కలు పొడిచి ఉన్నాయి. మట్టితో గణేశ ప్రతిమల్ని తయారు చేసే ప్రాచుర్య ఆరాధన ఇవాలున్న తీరులోనే క్రీ.శ. అయిదవ శతాబ్దంలోనూ ఉండేదన్నమాట. కాల్చిన ఎర్రమట్టితో చిన్న బాలగణేశులు, అలాగే సుధామృత్తికతో చేసిన గణేశులు, పత్నిలేకుండా ఉన్నాయి. కాని యజ్ఞోపవీతం ఉంది. ఇవి ఆంధ్రలో, మహారాష్ట్రలో మలిశాతవాహన కాలంనుంచీ వచ్చాయి. అంటే క్రీ.శ. రెండవ శతాబ్దంనుంచీ ఇలాంటి నమూనాలే కొండాపూర్, కోల్హాపూర్, తేర్,నాగార్జునకొండలలోనూ ఉన్నాయి.

గుంటూరు జిల్లా వేల్పూరులో స్తంభ శాసనం ఉంది. రెండవ మాధవవర్మ తన పాలన ముప్ఫై మూడవ ఏట, అంటే క్రీ.శ. 489తో సరితూగే సంవత్సరంలో దంత ముఖస్వామి ప్రతిమను ప్రతిష్ఠించాడని (దంతంవున్న గణేశుని) ఈ శాసనం తెలియ చేస్తోంది. ఈ వర్ణన ప్రభువు సంకీర్తనతో ముగుస్తుంది. ఇక్కడ 'వినాయక' అన్న సంబోధనుంది; **'వినాయక నమస్యంతి'**. గణేశునికి విడిగా గుడివుండడం (స్వయం ప్రధానమూర్తి) ఒక్టి కోష్ఠదేవత (గూటిదేవుడు) కాకుండా ఉండడం సూచించే అతిప్రాచీన శాసన ఉల్లేఖన ఇదే. సామాన్యంగా రెండవ రకం వినాయకుడే భారత్ లోని చాలాప్రాంతాల్లో తెలుసు.

## పెద్దవేగి ఆరాధనాదైవం

సింహవదనంతో ఉన్న సుధామృత్తిక బొమ్మ ఉంది. నాగభూషణలు ఉన్నాయి (సర్పభూషణలు). పడగ విప్పిన పాముమీద కాళ్లు చాచి కూర్చున్న భంగిమ ఉంది. రెండు చేతుల్లోనూ కలువలు ఉన్నాయి. ఈ బొమ్మ ఆరాధన మూర్తి. కొంతమంది పార్థియన్ దైవాలతో సంపర్కం ఉన్నట్టుంది. కలువలు, స్ఫుటమైన వక్షోజాలు ఈ బొమ్మ కన్యా లక్షణాల్ని ప్రతీకం చేస్తోంది. ఈదైవం శివదూతి. వైష్ణవ మోహినికి శైవ ప్రతిరూపం. ప్రతిమ లక్షణం ప్రకారం (అధ్యాయం73, శ్లోకాలు 31-32) శివదూతి నక్కలా కూస్తుంది. భైరవ శిరసు వుండంటారు (సృంగాల వదన). ఈ నమూనా ఈ తరహాలో మొట్ట మొదటిది. ఇది క్రీ.శ. నాలుగు అయిదు శతాబ్దాల నాటిదై ఉంటుంది.

## శ్రీకాకుళం జిల్లా వనిత మండలంలో అరుదైన బొమ్మ

వనిత మండల కుంభకారుల గ్రామం. వంశధార నదికి ఉత్తరం ఒడ్డున ఉంది (శాలిహుండం ప్రసిద్ధ బౌద్ధ స్థావరం ఎదురుగా). ఇది తొలిచారిత్రక దశలో తప్తమృత్తిక కళకి ముఖ్యమైన కేంద్రంగా ఉన్నట్టు కనిపిస్తోంది. ఈ స్థలంలో ప్రాచీన మిట్ట మీద అనేక ఎర్రమట్టి బొమ్మలు చెదరి ఉన్నాయి. మానవుల, (జంతువుల బొమ్మలు ఉన్నాయి. వీటితో బాటు ఆ వస్తువులు, మృణ్మయపాత్రలూ చెల్లాచెదురుగా ఉన్నాయి. చాలా వస్తువులు ఉన్నాయి. వీటిలో నుంచున్న స్త్రీ ప్రతిమ అద్వితీయంగా ఉంది (24సెం.మీఎత్తు, 12 సెం.మీ వెడల్పు ఉంది). ఇది పోతపోసిన బొమ్మ, కిందికి జాలువారే కురచ లంగాలాంటి వస్త్రం ఉంది. విస్తరించిన రెక్కలు ఉన్నాయి. బిగుతైన చేతుల్లేని కంచుకం ఉంది. నగలు అట్టహాసంగా లేవు. ఓ కంఠిక, సాదా ముత్యాల శిరోవేష్టనం ఉంది. జుట్టు ఒత్తుగా ఉంగరాలలో ఉంది. రెండు పాయలుగా కట్టి ఉండి, అవి వక్షస్థలంమీద వాలి ఉన్నాయి.

బాగా శోభితమైన దట్టీ నుదటి పైన చుట్టి ఉంది. కేశబంధం ఉడుపుల శైలి, నుంచున్న భంగిమ మౌర్యానంతరకాలంలో తక్షశిల - సర్కార్ నమూనాలని ఒకవైపు, బులందిబాగ్ (బీహార్) సమీపంలోని బెంగాల్ తీరప్రాంతాలైన తామ్లుక్, చంద్ర కైతుఘర్ నమూనాలని మరోవైపు పోలివున్నాయి. ఇవి క్రీ.పూ. రెండ ఒకటి శతాబ్దాల నాటివి అయి ఉండాలి.

గాథాసప్తశతిలో ఉన్న కథ ఒకటి మరింత ఆసక్తికరంగా ఉంటుంది. ఈ ప్రాంతానికి చెందిన కుంభాకార బాలుడొకడు ఎన్నో మట్టి బొమ్మలు చేశాడట. బొమ్మరథాలు, జీనువేసిన గుర్రాలు, ఏనుగులు, కాల్బలసైనికులు. శాతవాహన రాజు విక్రమార్కుడు తన సైన్యంతో ఈ ప్రాంతం మీద దండయాత్ర చేశాడట. అప్పుడీ బొమ్మల సైన్యం నిజమైన సైన్యం అయిపోయి పోరులో తలపడిందట. దాడిచేసిన వాళ్లని జౌడు కరపించిందట. అదీ ఈ కథ. హాలుని గాథాసప్తశతి ప్రకారం శాతవాహన చక్రవర్తి

మట్టితో సుందరాంగుల్ని తయారుచేశాడు. వాటికి ప్రాణం పోశాడు. వాటినుంచి మహాదానందాన్ని పొందాడు. ఇందులోని నిజానిజాలెలా ఉన్నా, ఈ స్థలాల్ని తవ్వవలసిన అవసరం ఉంది. ఏమంటే ఉపరితల ఆధారాలు తప్తమృత్తికా కళా అకారాల్ని పుష్కలమైన వైవిధ్యంలో అందిస్తాయన్న ఆశవుంది. ఆ కేంద్రాలు సుదూర వాయవ్య దిశ కేంద్రాలవల్ల ప్రభావితం అయిన ప్రమాణాలు ఏమిటో తెలుస్తాయి. అదేవిధంగా దగ్గర్లోని బెంగాల్ తీర కేంద్రాల ప్రభావమూ తెలియవస్తుంది (చంద్రకేతుఘర్ తామ్లుక్‌లాంటి కేంద్రాలు).

**శాతవాహన, ఇక్ష్వాకు క్రీ.శ. ప్రథమ నుంచి చతుర్థ శతాబ్దాలు) తప్తమృత్తిక కళ :** ఈదశలో తప్తమృత్తికా వస్తువులు, ముఖ్యంగా అలంకృతమైన చిన్న మానవ రూపాలు, ఆధిపత్యంలో ఉన్నాయి. వీటిని రెండు మూసల పోతతో చేశారు. గుండ్రటి, అండాకార వదనాలలో చాలా భావస్ఫోరకంగా ఉన్నాయి. స్త్రీరూపాలు చాలా ఎక్కువగా అలంకృతమై ఈ దశనాటి ఉల్బణ శిష్ట రీతుల్ని ఉత్తేజితం చేశాయి. ప్రత్యేకించి ముఖకవళికలు, శిరోవేష్టనం, జవహరి కళాప్రతిపాదన సంప్రదాయాంలోని మూస చేతుల్ని కాళ్లని కమ్ముకుంటాయి. ద్వంద్వ మూస (లేదా మూసఖండం)ని ప్రధాన మూసలో వుంచేవారు. ఈ గుండ్రటి తప్తమృత్తిక వస్తువుల్ని భారీస్థాయిలో తయారు చెయ్యడానికి ఈ పద్ధతిని వాడేవారు. నల్గొండజిల్లా ఎల్లేశ్వరంలో చక్కని మూసలు లభ్యమయాయి. వీటిలో మాతృదేవత బొమ్మలు, సిథియన్ సైనికుల బొమ్మలు, పొట్టేలు మొదలైనవి ఉన్నాయి. శాతవాహనకాలం నాటి అతి చక్కని నమూనాలు కొండాపురం, పెద్దబంకూరు, తేర్, కొల్హాపూర్, నేవస, పైదాన్, అమరావతి నాగార్జునకొండ లాంటి చోట్ల లభ్యమయ్యాయి. ఉదాహరణ ప్రాయంగా చెప్పుకోదగ్గ స్థలాల్లో ఇవి కొన్ని మాత్రమే. శాతవాహన స్తరంలో ఈ చిన్న స్త్రీ శిరసులు యావత్ దక్షిణ ప్రాంతం లోనూ లభించాయి. దాదాపు దక్షిణాది కాంచీపురందాకా లభ్యమయాయి.

ఈ బొమ్మల్ని చెయ్యడానికి కావొలిన్ (Kaoline) అనే ప్రత్యేక తరహా మట్టిని వాడారు. బహుశా రోమన్ ప్రభావం వల్ల అయివుండచ్చు. అదీ గాక స్థానికంగా చక్కని మట్టి అలభ్యంగా ఉండడం వల్ల కావచ్చు. కొల్హాపూర్, నేవస్, తేర్, కొండాపురం, ఎల్లేశ్వరం, హరితి లాంటి తావుల్లో శిశువును ఎత్తుకున్న మాతృదేవత బొమ్మలు సర్వసామాన్యంగాఉన్నాయి. శిరోవేష్టనంలో ప్రధానంగా నుదుటిమీద లలాటికం, శిల్పం నడిమి ఉబ్బెత్తు భాగం. చెరోవైపునా పుసల అలంకృత పట్టీచుట్టుకుని ఉంటుంది. నేవసలో మందహాసంచేసే బాలుని మట్టి శిరసు దొరికింది. ఇది చక్కని నమూనా. ఇది తక్షశిలలో దొరికిన వాటికి లాగా ఉంది.

తప్తమృత్తికత చేసిన వేలాడే దీపం మానవాకృతి రొమ్ముభాగంతో (తేర్ దగ్గర లభ్యం) చాలా నిరుపమానంగా ఉంది. తేర్, కొండాపురం, నాగార్జునకొండ మొదలైన చోట్ల ఆసీన నగ్నదేవతను చిత్రించే ఫలకాలు దొరికాయి. వీటి శిరసులు లుప్తమయో, పద్మవదనాలు అలంకృతమయో ఉన్నాయి. లోలకం మరీధాటిగా ఉంది. ఇవి గ్రీకు – రోమన్ సంభూతం అంటారు. చిన్నబుద్ధ దేవళం ఉంది. ఇది కదల్చడానికి వీలుగా ఉంది (అంతర్భాగం బోలుగా ఉంది) – సాలంభజికలతో పద్మశిలలతో పెద్ద తరహాలత, కంచెకమ్మీలతో అలంకృతం అయింది – ఇది నేవస్‌లో దొరికింది. రకరకాల వేలాడే పతకాలు, దండపట్టీలు కొండాపురం, తేర్‌లలో దొరికాయి. వీటిమీద స్వస్తిక్, శ్రీవత్స, మకర, మీన లాంటి శుభప్రద చిహ్నాలు ఉన్నాయి. వీటి ద్వంద్వ మూసలలో పోతపోశారు.

ఇక దేవుళ్ల విషయానికి వస్తే చిన్న ద్విబాహు వినాయకులు తేర్‌లో లభ్యమయాయి. శాతవాహన కాలంలో గణేశ ఆరాధన, గణేశపూజ ఎంత ప్రాచుర్యంగా ఉండేదీ ఇవి తెలియచేస్తాయి. ఇక్ష్వాకులు కూడా శాతవాహన సంప్రదాయంలో భాగసంయానం (piece - mould) తప్తమృత్తికా వస్తువుల్ని తయారు చేశారు. అనేక రకాల నమూనాల్లో తప్తమృత్తికా జవహరీ వస్తువులు ఉన్నాయి. ఇక్ష్వాకు స్వర్ణకారుల నైపుణ్యం ఎంతటిదో ఇవి తెలియచేస్తాయి. నాగార్జున కొండలో వాళ్లకి విశాలమైన నివాస సముదాయమే ఉంది.

**కీసరగుట్టలో స్త్రీ దేవతామూర్తులతో మట్టి కలశాలు :** కీసరగుట్టలో మలిశాతవాహన, విష్ణుకుండిన దశల నాటి ఇటుకదేవాలయాలు, ఆరాధనా వస్తువులు దొరికాయి. తప్తమృత్తిక బొమ్మలో ఉన్న పోత పోసిన కుండ నిరుపమానంగా ఉంది. దీనికి గొప్ప ధార్మిక కర్మల ప్రాముఖ్యం ఉంది. గోళాకారపు కూజా, దీనికి చదురైన చుట్టుకుదురు ఉంది. చదునైన అంచు, నిడుపాటి సన్నని మెడ, రెండు అంచుల పట్టీ దాని భుజభాగంలో ఉన్నాయి. ఇది ఇటుక దేవాలయం అర్ధమండపం వాయవ్య మూలలో ఉంది. ఈ కూజాకి సీల తరహా బిగుతైన మూత ఉంది. దాని పైభాగంలో, భుజందగ్గర ఉన్న బొమ్మలు పాములు మాదిరిగా. ఇది అద్వితీయంగా ఉంది. తవ్వకాలు జరిపిన పరిశోధకులు "దేవాలయం శిఖరాన్ని ఎత్తేటప్పుడు ప్రతిష్ఠాపనకోసం దాన్ని వాడి వుంటారని అభిప్రాయపడుతున్నారు (శర్మ 1987 : 237). ఈ కలశాన్ని చక్రంమీద తయారు చేశారు కాని బొమ్మలన్నింటినీ అనుయోజనం (applique) నైపుణ్యంతో చేశారు. చేత్తో నగిషీ చేశారు. ఈ కూజా ఉపరితలం ధూమ్రవర్ణం నుంచి గోధుమ రంగు దాకా ఉంది. మట్టి పూతతో నునుపు చేశారు. కాల్చీకాల్చనట్టు కాల్చారు.

మొత్తంమీద ఆరు స్త్రీ బొమ్మలు ఉన్నాయి. అయిదు కూర్చున్న భంగిమవి. ఇవి కూడా భుజం మీద ఉన్నాయి. గాడి చెక్కిన అంచుపైననారవది మూతమీద ఉంది. వక్షోజాలు, కనురెప్పలు, చెవులు, కంఠాభరణాలు మణికట్టుకంకణాలు, కేశబంధం (కరండిక తరహా) లాంటి భౌతిక లక్షణాలన్నీ బంకమన్ను పట్టీలతో మట్టి పెళ్లలతో మలచారు. చేతివేళ్లు, కాలివేళ్లు ముతకగా ఉన్నాయి. మిగిలిన శరీర భాగాలు ఒక సమతూకంలో లేవు. అన్ని బొమ్మలూ ఒక్క లాగే కూర్చుని ఉన్నాయి. కాళ్లు ముడుచుకున్న భంగిమలో ఉన్నాయి (ప్రలంబపాద). చేతులు మోకాళ్ల మీద ఆన్చుకుని ఉన్నాయి. ఉదరం దీర్ఘంగా ఉంది. నాభి కొట్టు వచ్చినట్టు కనిపిస్తోంది. నగ్నత్వం లేదు.

ఇవికాక మొత్తం సప్తనాగులు పడగలు విప్పి ఉన్నాయి. ఇవి స్ఫుటమైన ఉల్బగంలో ఉన్నాయి. కూజాకి బంకమన్నుతో పూసివున్నాయి. పడగలు అంచుభుజం ఎత్తుదాకా వ్యాపించి ఉన్నాయి. దిగువ శరీర భాగాలు కుడివేపు కదలికను సూచిస్తున్నాయి, ప్రదిక్షణ లాగా లేదా గడియారం దిశలాగా. రెండు సందర్భాల్లో మాత్రం ఇలా లేదు. దక్షిణ ప్రధాన భాగంలో మాదిరి ఇక్కడ కుడివైపు ఉన్న నాగు కూజా పై భాగం మొత్తం పరచుకుంది. మరోపెద్దది భుజంపైభాగంలో మధ్యస్థానంలో ఉంది. దక్షిణ ప్రధాన భాగంలో స్త్రీమూర్తి లేదు. దానికి బదులుగా పెద్ద పాము ప్రత్యేకించి భుజం మీద ఉంది. బహుశా పాతాళలోకాన్ని సూచిస్తున్నదేమో.

తూర్పు అభిముఖంగా ఉన్న అగ్రభాగం బొమ్మ మూతపైన అష్టదళ పద్మంమీద ఉంది. స్త్రీమూర్తి పాము చుట్టుకున్న చుట్లమీద కూర్చున్నట్టు ఉంది. ఆ బొమ్మ కాళ్లు ముందరి దళాలమీద ఆనుకుని ఉన్నాయి. కాళ్లదగ్గర పడగలు శిథిలమయ్యాయి. బొమ్మ వికృత ఆకారంలో ఉంది. నుదురు వెనక్కి నొక్కుకు పోయింది. కనుగుడ్లు మిటకరించి ఉన్నాయి. చెవులు నిడుపు. దంష్ట్ర ఓమేరకు తెరుచుకున్నాయి.

భుజం మీద మరో రెండు బొమ్మలు ఉన్నాయి. ఒకటి ఆగ్నేయదిశలో మరొకటి ప్రతిగా ఈశాన్య దిశలో. ఈశాన్య దిశలో ఉన్న బొమ్మ పాముపడగ మీద కూర్చుంది. ఆగ్నేయ దిశబొమ్మ వదనం కవళికలతో ఉంది. దర్జాగా కుడివైపు తిరిగి ఉంది. ఈ నమూనాలో శిరోవేష్టనం, కంఠాభరణం, కర్ణాభరణం స్పష్టంగా అనుయోజన పట్టీలతో ఉన్నాయి.

కుడివైపు నుంచి చూస్తే మానవాకృతిలేదు. బదులుగా భుజం మీద ఒక పాము మధ్యలో ఉంది. దాని శరీరం చుట్లు తిరుగుతుంది, కూజాచుట్టు. ఎత్తిన పడగను కనిపించేటట్టు తాకుతుంది. అంచుపైన ఉన్న పడగల పాములు తోకలు చాచుకుని ఎదురెదురుగా కూజాని ఆవరించుకుంటున్నాయి. నైరుతిదిశ నుంచి చూస్తే భుజంమీద స్త్రీమూర్తి ఉంది (మోకాలికింద భాగం శిథిలం అయింది). రెండు కోణాల నుంచి పాముల శరీరాలు మాత్రమే ఈ బిందువు దగ్గర కలుస్తాయి. వెనక నుంచి చూస్తే మూతపైన మకుటంగాఉన్న బొమ్మకి ప్రతిగా ఉంది. కింది భాగంలో, భుజంపైన స్త్రీ ప్రతిమ మధ్యస్తంగా, సుఖాసీనంగా ఉంది. పాముపడగ ఎడమవైపు ప్రముఖంగా ఉంది. రెండు సందర్భాల్లోనూ కుడివేపు పాకుతున్నట్టే ఉంది. ఎడమవైపునుంచీ స్త్రీ సౌమ్య భంగిమలో కూర్చున్నట్టు ఉంది. కాళ్లు పై అంచు మీద ఆనివున్నాయి. కింద, పాము శరీరం కుడివైపు కదులుతున్నట్టు ఉంది. తవ్వకం పరిశోధకుడు భావించినట్టు కలశం పై భాగాన్ని నిధి కలశంగానో, గర్భపాత్రగానో అనుకోవడానికి లేదు. నాగులు, దేవతలు, ప్రధానతత్వానికి మూలలకీ కూడా అభిముఖమై ఉన్నాయి. అధిదేవతలకీ, ప్రత్యాధిదేవతలకీ కూడా ప్రతీకలుగా ఉన్నాయి.

సంబంధిత ఇతర ఆరాధనా వస్తువులతో బాటుగా ఈ ఆధారాలు ఆగమశాస్త్ర కర్మకాండల అంతర్భాగంగానే గుర్తించాలి. ఇవి క్రీ.శ. మూడు నాలుగు శతాబ్దాలనాటివి. మొట్టమొదటి సారిగా పురావస్తుశాస్త్ర రీత్యా ఆధారాలతో రుజువు అయాయి.

**References**


Allchin, F.R. (1961), *Utnoor Excavations* (Hyderabad).

—— (1964), *Villages, Towns and Secular Buildings in Ancient India* (Kolkata).

—— (1978), 'Beginning of Urbanization in Early Andhra*desa*', in J.S. Grewal and Indu Banga (eds), *Studies in Urban History* (Amritsar).

—— (1983), *Life and Art of Early Andhra*desa (Delhi).

—— (1987), 'Urbanization in Bengal', Presidential Address, *Proceedings of the Indian History Congress (PIHC)*, 48th Session (Goa).

*Annual Report of Andhra Pradesh* (1970–71, 1971–72, 1972–73, 1974–75, 1975–76).

Barrett, D. (1954), *Sculptures from Amaravati in the British Museum* (London).

Burgess, J. (1887), *The Buddhist Stupas of Amaravati and Jaggayyapeta*, Chapter II, p. 13; see the Coping Stone P1 XXI: 2 and gateway medallion ph XVII No. 2: Ibid Pl XXV; also 'Amaravati Sculptures in the Madras Government Museum', pp. 128–30.

Cowell, E.B. (ed.), *Jataka*, Vol. I.




91903

Dasarathi, S. (2002), 'A Unique Iconographical Form of Anandesvara', *Subramanya Smruti*, Professor R. Subrahmanyam Commemoration Volume, (New Delhi), pp. 47–49.
Ghosh, A. (ed.) (1969), *Jaina Art and Architecture*, Vol. I (Delhi).
——— (1989), *Encyclopedia of Indian Archaeology*, Vol. I (Delhi).
Ghosh, A. and H. Sarkar (1964–65), 'Beginnings of Sculptural Art in South-east India: A Stele from Amaravati', *Ancient India*, Vol. XX-XXI: 168-77.
——— (1969), 'Beginnings of Sculptural Art in South-east India, A Stele from Amaravati'. *Ancient India*, pp. xx–xxi.
Ghosh, N.C. (1986), *Satanikota Excavations* (Delhi).
——— (1988), *Excavations at Satanikota*, pp. 92–100 (Delhi).
Gopalakrishnamurthy, S. (1962), *Jaina Vestiges in Andhra* (Hyderabad).
Hanumantharao, B.S.L. (1998), *Buddhist Inscriptions of Andhradesa* (Secunderabad).
Haripriya Rangarajan *et al.* (eds) (2001), *Jainism, Art, Architecture, Literature and Philosophy* (Delhi).
Hendry, A.V.V. (1987), *Load-bearing Brick Work Design* (Clinchester).
*Indian Archaeology: A Review* (*IAR*), (1964–65,1966–67).
*Indian Archaeology: A Review 1957–58*: 5–9.
Ingholt, H. (1957), *Gandhara Art in Pakistan* (New York).
*Jataka*, Vols I, III and IV.
Jawaharlal, G. (2001), 'Jain Caves in Andhradesa', in Haripriya Rangarajan *et al.* (eds), *Jainism, Art, Architecture, Literature and Philosophy*, pp. 133–39.
Khan, A.W. (1963), *A Monograph on the Yeleswaram Excavations* (Hyderabad).
——— (1964), *An Early Sculpture of Narasimha, Andhra Pradesh Government Archeological Series*, No. 16 (Hyderabad).
——— (1969), *A Monograph on Early Buddhist Stupa at Kesanapalli.*
Knox, Robert (1992), *Amaravati, Buddhist Sculpture from the Great Stupa* (London).
Krishna Murthy, K. (1987), *Early Indian Secular Architecture* (Delhi).
——— (1993), 'Early Recreational Architecture', in *Sri Ramachandrika* (Delhi).
Krishna Sastry, V.V. (1978), *Journal of Archaeology.*
——— (1983), *The Proto and Early Historical Cultures of Andhra Pradesh* Hyderabad).
Luders, H. (1912), *List of Brahmi Inscriptions*, Inscription Nos 1205–1225, 1271.
Mackenzie, C. (1883), *Krishna District Manual* (Madras).
Mahavcigga.
Majumdar, R.C. (1960), *Classical Accounts of India* (Calcutta).
Milindapanha I. 34.
Mitra, Debala (1971); *Buddhist Monuments* (Kolkata).
Murthy, M.L.K. (1974), 'A Late Pleistocene Cave in Southern India', *Proceedings of American Philosophical Society*, No. 2, I: 118.
Murthy, Ramachandra, N.S. (1996), *Forts of Andhra Pradesh* (Delhi).
Prasad, N.R.V. (1978–79), 'Excavations at Chagatur' *Annual Report of Andhra Pradesh*, p. 12.
Rajendra Prasad, B. (1980), *Art of South India, Andhra Pradesh* (Delhi).
——— (2000), 'Early Pallava Relics from Duvvuru, Nellore District, Andhra Pradesh', in I.K. Sarma (ed.), *Narasimha Priya*, (New Delhi), pp. 239–37.
——— (2001), 'Some Aspects of History of Jainism in Pakanadu – A Review', in Haripriya Rangarajan *et al.* (eds), *Jainism, Art, Architecture, Literature and Philosophy*, pp. 240–44.
Ramachandran, T.N. (1929), *Buddhist Sculptures from a Stupa near Goli* (Chennai).
——— (1938), *Nagarjunakonda*, Memoirs of Archaeological Survey of India (MASI), No. 71 (Delhi).

Ramesan, N. (1962), 'Copper Plate Inscriptions in Andhra Pradesh Government Museum', in *Epigraphica Indica*, Vol. I: 31–39 and Vol. VI: 2.

Rawson, Philip (1966), *Indian Sculpture* (London).

Ray, Amita (1983), *Life and Art of Early Andhradesa* (Delhi).

Sarkar, H. (1966), *Studies in the Early Buddhist Architecture* (Delhi).

——— (1987), 'Emergence of Urban Centres in Early Historical Andhradesa', in B.M. Pande and B.D. Chattopadhyaya (eds), *Archaeology and History*.

Sarkar, H and B.N. Misra (1972), *Nagarjunakonda* (New Delhi).

Sarkar, H and S.P. Nainar (1972), *Amaravati* (New Delhi).

Sarma, I.K. (1982), *The Development of Art and Architecture* (Delhi).

——— (1982), *The Development of Early Saiva Art and Architecture* (New Delhi).

——— (1987), 'Brahmanical Brick Temples and Cult Objects from Keesaragutta', in *Kusumanjali*, Sri C. Sivarama Murthy Commemoration Volume, (Delhi), pp. 233–39.

——— (1988a), 'Worship of Ganesa at Vengipura', in *R.K. Trivedi Felicitation Volume*, (Lucknow), pp. 125–28.

——— (1988b), 'Anandesvaralayamu', *Bharati* (Telugu), June 1988, pp. 47–49.

——— (1990), 'Historical Archaeology of Ancient Andhra in the Light of Recent Excavations at Amaravati, Nagarjunakonda and Pedavegi', in Amita Ray and Samir Mukherjee (eds), *Historical Archaeology of India* (Delhi).

——— (1991), 'Early Bhuvaraha and Narasimha Images from Elal–Govindaraopet, Rangareddy District, Andhra Pradesh', in C. Margabandhu *et al.* (eds), *Indian Archaeological Heritage*, (New Delhi), pp. 549–55.

——— (1992), *Vaddamanu Excavations* (Hyderabad).

——— (1994), *The Parasurameswara Temple at Gudimallam: A Probe into its Origins* (Nagpur).

——— (1998), 'New Light on Vengipura: Excavations at the Ancient Historical City of Andhradesa', *Purattatva*, No. 17: 15–21.

Sastry, T.V.G. (1978), 'A Stone Relief from Konidene, Guntur District', *The Journal of Indian Society of Oriental Art*, Vol. II, pp. 16–22.

——— (1981), 'Excavations at Veerapuram', *Birla Archaeological and Cultural Research Institute*, (Hyderabad).

——— (1984), *Veerapuram: A Type Site for Cultural Study in the Krishna Valley* (Hyderabad).

Sen, Aloka Parasher (1984), 'Kondapur: Forgotten City', *Proceedings of the Indian History Congress (PIHC)*, 44th Session, Annamalainagar.

——— *et al.* (2004), *Kevala Bodhi: Buddhist and Jaina History of the Deccan* (Delhi).

Sharma, R.S. (1987), *Urban Decay in India* (Delhi).

Sivaramamurti, C. (1942), *Amaravati Sculptures in the Madras Government Museum* (Madras).

——— (1977), *Amaravati Sculpture in Madras Government Museum*, New Series (Chennai).

——— (1979), *Amaravati Sculptures in the Madras Government Museum*, New Series, Vol. VII (reprint) (Madras).

Soundararajan, K.V. (1981), *Cave Temples of the Deccan* (Delhi).

Srinivasan, K.R. (1958), 'The Pallava Architecture of South India', *Ancient India*, Vol. 14.

Straith, H. *Treatise on Fortification and Artillery*.

Subrahmanyam, B. (1986), *Pre, Proto and Early Historical Cultures of Mahabubnagar Region*, Ph.D. Thesis (Karnataka University, Dharwar)

——— (1992–93), 'Excavations at Majeru, Krishna District', *Annual Report of Andhra Pradesh*.

——— (1997), *Pre, Proto and Early Historical Cultures of Krishna–Tungabhadra Valley* (Delhi).

Subrahmanyam, B.R. (1985), 'Excavations at Gandlur', *Annual Report of Andhra Pradesh 1982–83* (Hyderabad).

Subrahmanyam, R. (1975), *Nagarjunakonda* I (1954–60) (Delhi).

——— (1981), 'Brahmanical Structures at Nagarjunakonda', *Itihas*, Vol. 8, pp. 13–27.

——— (1987), 'Secular Remains at Nagarjunakonda', *Journal of Andhra Historical Research Society (JAHRS)*, Vol. 38.

Tripati, Vibha (1990), 'Impact of Metal Technology on Economic Development, Historical Archaeology of India', in Amita Ray and Samir Mukherjee (eds), *Historical Archaeology of India* (Delhi).

Williams, Monier, *Sanskrit-English Dictionary*, p. 487.

Yazdani, G. (1941), 'Excavations at Kondapur: An Andhra Town (200 BC–AD 200)', *Annals of Bhandarkar Oriental Research Institute (ABORA)*, Vol. XXII (Pune).

అధ్యాయం - 13

# పౌరపాలనా వ్యవస్థ పరిణామం : రాజ్యస్వభావం

◆ బి. రాజేంద్రప్రసాద్ ◆

మౌర్య పూర్వదశలో ఆంధ్రదేశం లోహాన్ని వినియోగించే తామ్ర శిలాయుగ, ఇనుముయుగ స్థావరాలతో (settlement) ఉండేది. ఇనుపపనిముట్లని, పరికరాల వాడకం వచ్చింది. క్రీ.శ. 1000 నాటికే అవి విస్తారంగా వాడుకలో ఉన్నాయి. కృష్ణ గోదావరి, పెన్న మొదలైన నదీలోయ ప్రాంతాల్లో వరిలాంటి పంటలసాగు వచ్చింది. జొన్నలు, కాయధాన్యాలు, పత్తిలాంటి వాటి అర్ధఅనార్ద్ర మండలాలలో సాగుచెయ్యడం వచ్చింది. వీటివల్ల కొన్ని ప్రాంతాల్లో గణనీయమైన మార్పు వచ్చింది. విశిష్ట ప్రాంతాలుగా పెద్ద ప్రాంతాలు ఆవిర్భవించాయి. నీటి పారుదల సౌకర్యాల మీద సాగునీటి తటాకాల పారుదల సామర్థ్యం పెరగడం వల్ల వ్యవసాయ ఉత్పాదకత పెరగడం వల్లనేకాక, ముమ్మరంగా హస్తకళల ఉత్పత్తి, ప్రభువుల ఆదరణ వల్ల కూడా ఇది జరిగింది (ఛటోపాధ్యాయ 1987, వాల్యూం 11 : 728, సేన్ ప్రభృతులు సంపా. 1993: 67–93, రాజేంద్రప్రసాద్ 1994). మధ్య గోదావరిలోయలో స్థిరవాసాలు ఏర్పడిన తీరును కృష్ణశాస్త్రి జరిపిన అధ్యయనాల నుంచి ఊహించవచ్చు (కృష్ణశాస్త్రి 1983; 103–04, 123–30). మధ్య గోదావరి లోయలో కదంబాపూర్, పోచంపాడు పెద్దబంకూరు, కోలకొండ మొదలైన తావుల్లో ఇనుపయుగం బృహచ్ఛిలా స్థావరాలు ఎత్తైన, రాళ్లనేల మీదనో, గుట్టలకు చేరువలోనో దరిమిలా సాగునీటి తటాకాల దగ్గరో, ప్రవాహాలదగ్గరో ఉన్నాయని శాస్త్రి వివరించారు.

లోహం పనివాళ్లుగా, వడ్రంగం పనివాళ్లుగా, వ్యవసాయదార్లుగా, రాతిపని వాళ్లుగా, జౌళిఉత్పత్తిదార్లు వగైరాలుగా శ్రమ చేసేవాళ్లని వ్యవస్థీకరించడం వల్ల సామాజిక నిర్మాణం నిర్దిష్టోపయోగబృందాలుగా రూపు దిద్దుకుంది. వరిని పండించడం జొన్నల్ని, పత్తిని సాగుచెయ్యడం, సాగునీటిపారుదల తటాకాలని నిర్మించడం, నీటి యాజమాన్య నిర్వహణ లాంటి వాటివల్ల వర్ధమాన సమాజంలో జనసాంద్రత ఒత్తిడి వల్ల స్థావరాల విభజన వచ్చింది. జనాభా పెరుగుదలవల్ల అనేక కొత్త స్థావరాలు విస్తరించాయి. ఇవి మధ్య గోదావరి లోయలో, ఆ నది ఉపనదుల సమీపంలో పుట్టుకొచ్చాయి. బృహచ్ఛిలాయుగంలో ఇనుమును ఉపయోగించిన ప్రజలు వరి, రాగి పంటల్ని పండించడమేకాక ఇనుప ఆయుధాల్ని, పరికరాల్ని కూడా ఉత్పత్తి చేశారు (సుబ్రహ్మణ్యం 1997:155–156; శర్మ 1990. 4–5; కృష్ణశాస్త్రి 1983 : 94–98; 154–56). బృహచ్ఛిలాయుగం నాటి అశ్వఅవశేషాలు ఇనుప ఆయుధాలు బయటపడ్డాయి. ఇనుప ఆయుధాల్ని ఉత్పత్తిచేసి, స్వామ్యం కలిగిన వాళ్లు నాయకులుగా, పరిరక్షకులుగా పైకి రావడం జరుగుతుందని ఇవి సూచిస్తున్నాయి. వాళ్ల స్థానిక వినిమయ సముదాయాల మీద పెత్తనం చెలాయించడమేకాక, తమ తెగల్ని, అంతర్గత సంఘర్షణలనుంచీ విస్తరిస్తూవున్న తెగల వ్యవస్థలో దోపిడీ దాడులనుంచీ అదుపు చేసే వాళ్లు. ఆ విధంగా రథికుల (రథసారథుల) పెత్తనం ముఖ్యులు ఆవిర్భవించడానికి దారి తీసింది. ఇనుప ఆయుధాల మీద అజమాయిషీ వుండేది. గుర్రాల మీద అజమాయిషీ ఉండేది.దాంతో పశుపోషక, వ్యవసాయ వర్గాలమీద అధికారం చెలాయించేవారు.

శ్రమజీవుల్ని లోహపనివాళ్లుగా, వడ్రంగం పనివాళ్లుగా వ్యవసాయదార్లుగా వ్యవస్థీకరించడం – నవీన, తామ్రశిలా యుగం నాటి నుంచీ కొనసాగుతూ ఉన్న లక్షణం – వైవిధ్యభరిత బృందాలుగా సోపాన శ్రేణిలో వుండేటట్టు సమాజాన్ని మార్చింది. దీంతో ఇనుప యుగంలో లోహకార్మికులకి హెచ్చు గుర్తింపు వుండేది. రథికుల నుంచి మహాతలవర, మహారథి వచ్చారు. మొదటి వాళ్లు కేంద్ర స్థానంలో ఉన్న పెద్ద గ్రామాధిపతులు. ముడిపదార్థాలనీ, తయారైన సరుకుల్ని సేకరించి క్రమబద్ధీకరించి పంపిణీచేసే బాధ్యతలు వీళ్లకి వుండేవి. ఈ స్థలాల్లో వాణిజ్య నియంత్రణకు నాణేలు సాధనంగా వుండేవి. నుతలాపురం, కరీంనగరం, పెద్ద బంకూరులలో విద్ధాంక నాణేల సంచయాలు లభ్యమయాయి. ఇవి క్రీ.పూ. అయిదో శతాబ్దం నాటివి (గుప్త 1960; 4 – 33; కృష్ణశాస్త్రి 1983 : 200 – 02). ఆ విధంగా ఓ కేంద్రస్థానమో, నగర కేంద్రమో వచ్చాయి. ఇవి ఆర్థికాంశాల వల్లనేగాక వాణిజ్య స్థాయిలకి సంబంధించీ, మిగులు ఉత్పత్తికి సంబంధించీ, దోపిడీనుంచి కాపుదల చూసే బాధ్యతనుంచీ, అధిపతి లేని హక్కును ప్రకటించుకోవడంవల్ల కూడా వచ్చాయి. ఆ రకంగా మధ్య గోదావరి ప్రాంతంలో మౌర్య విస్తరణ నాటికి, నిగమ, గోష్ఠులు ఈ అధిపతుల అజమాయిషీలో ఉన్న సంస్థలు అయాయి. తర్వాత "రాజ" రాక జరిగింది. "మౌర్య బొరబాటు వల్ల ఒక వ్యవస్థితం కాని రాజకీయ ఆధిపత్యం ఆవిర్భవించింది" అన్న గణన వచ్చింది.

అశోకుని కాలంలో సువర్ణగిరిలోనూ, ధమ్నకడలోనూ రాజకుటుంబానికి యువరాజు "కుమార"ను నియమించారు (ఘోష్ 1970:101; సర్కార్ 1965 : 213 – 21). ఆయన ప్రధాన కర్తవ్యం కప్పాలు వసూలుచేయడం, సుదూర వాణిజ్య పర్యవేక్షణ, బైద్ధమతవ్యాప్తిని ముందుకు తీసుకుపోవడం. స్థానికంగా ఉండే 'నిగమ' అధికార స్రోతస్సు. ఈ విషయం శాసనాలని బట్టీ, నాణేలనుబట్టీ తెలుస్తోంది. నిగమకీ, వాణిజ్య మార్గాలలో వ్యాపార కేంద్రాల ఆవిర్భవం మధ్య పరస్పర సంబంధం రాజకీయ అధికారం పెరగడానికి దోహదపడింది. సుదూరప్రాంతాల వాణిజ్యమూ, విపణి ద్వితీయశ్రేణి రాజ్యాలు ఏర్పడ్డానికి, సామాజిక నిర్మాణకారిగా మనకీ కీలక అంశాలు అయ్యాయి. దీనికి ఉపరితల నిర్మాణం జత అయింది. అంటే సామూహిక భావజాలం దీనివల్ల అధికారం, హోదా ధర్మసమ్మతం అయాయి – అవి ధార్మికంగానీ, ఇతరంగానీ.

మౌర్యానంతరం, శాతవాహన పూర్వదశను గణరాజ్యం అని పి.వీరబ్రహ్మశాస్త్రి అభివర్ణించారు (1989–72). "ఆంధ్రులు, ఆంధ్రజాతీయులు అన్న పేరు మీద గణరాజ్యం మాత్రమే ఉండేది. ఈ పదాలు జాతివాచకమూ, రాజకీయ ప్రమాణము కూడా", ఆంధ్రులకి ముప్పై కుడ్యనగరాలున్నాయని మెగాస్తనీస్ అన్నాడు. మహాభారతంలో ఆంగ్రాశ్చచాహవ అని ఉంది. వీటిని ఆధారంచేసుకుని మౌర్యదశనాటి ఆంధ్రదేశాన్ని గణ రాజ్యం అని అన్నారు. అది ముప్పైమంది ముఖ్యుల కింద వుందనీ, ముఖ్యంగా క్రీ.పూ. 200, క్రీ.శ. 100 మధ్య పరిస్థితి శాసనాల ఆధారంగా ఉందనీ, ఆ ముఖ్యులే రాజులనీ పరబ్రహ్మశాస్త్రి అన్నారు. మౌర్యుల పొరబాటు నాటికి 'సుత్తనిపాల్' ఆధారంగా వూహించగలిగినట్టు అస్సక, మూలక, జనపద, సేబక్, మహిసలు గోదావరి – కృష్ణ మధ్యప్రాంతాల్లో ఉండేవాళ్లు. ఈ ప్రాంతాల్లోని కుడ్యపట్టణాలు పురనిగమాలు. ఇవి నగర రాజ్యాలుగా మారాయి. వీటి గురించే మొగస్తనీస్ ప్రస్తావించి ఉంటాడు (సుందరామశాస్త్రి 1996 : 34 : 35).

నవీన, అయోయుగంలో దిగువ కృష్ణాలోయలో నదీ తీరంవార, దాని ఉపవాహికల వార వ్యవసాయం స్థిరంగా పాదుకుంది (డేవిడ్‌రాజు 1990 –45). తొలిచారిత్రక దశ ఆరంభంలో గండ్లూరు, గరికపాడు మొదలైనవిపెద్ద స్థావరాలు. బహుశా ధరణికోట కూడా. మౌర్య పూర్వ, తొలిమౌర్య మౌర్యానంతర దశలు క్రీ.పూ. నాలుగునుంచి మొదటి శతాబ్దం దాకా సాగాయని ధరణికోట పురావస్తు ఆధారాలు తెలియజేస్తున్నాయి. తొలి ఆవాసాలు క్రీ.పూ. అయిదో శతాబ్ది నాటివి కావడంతో, ధరణికోట అభివృద్ధి చెందిన ఇనుప యుగస్థావరం అని మనం భావించవచ్చు (అల్చిన్, ఎర్డోసి 1995 : 137; ప్రసాద్ 1996 : 29–31). మౌర్య ప్రభావం, రాజకీయ ఆర్థిక కారణాలు ఈ కేంద్ర స్థానం నగరకేంద్రంగా శీఘ్రగతిన వృద్ధి చెందడానికి దోహదపడి ఉండాలి. ప్రముఖ తొలి చారిత్రక స్థలాలైన భట్టిప్రోలు, చేబ్రోలు, కేశనపల్లి మొదలైనవి గ్రామీణ స్థావరాలతో అల్లుకొని ఉన్నాయి. క్రీ.పూ. మూడో శతాబ్దంలో ప్రాముఖ్యం సంతరించుకున్న భట్టిప్రోలు గోష్ఠి, ధమ్నకడ నిగమ ఆర్థిక రాజకీయ కార్యకలాపాల్ని నడిపించే కీలక మూలాలు అయాయి.

మౌర్యకాలంనాటి అమరావతి శాసనంతో 'కుమార' ప్రస్తావన ఉంది. అక్కడ కప్పాలు రాబట్టడానికి సుదూర వాణిజ్యం సాఫీగా సాగేటట్టు చూడ్డానికీ ఒక మౌర్య యువరాజుని నియమించినట్టు దీన్ని బట్టి తెలుస్తోంది. ఏమంటే ఈ ప్రాంతం వరిధాన్యానికి, జౌళికి, వజ్రాలు మొదలైన వాటికీ ప్రసిద్ధి చెందింది (ఘోష్ 1970). ఆరకంగా తొలి చారిత్రక దశనుంచీ రాజకీయ అధికారానికీ, నిగమ గోష్ఠికీ మధ్య ఉన్న సంబంధాన్ని ఊహించ వచ్చు. భట్టిప్రోలు కుబేరకరాజ, వడ్డమాను సామకరాజ– ఇలా అన్ని శాసన ప్రస్తావనలో రెండో శతాబ్దానివి; రాజకీయ ఏర్పాటును వెల్లడించేవి (పరబ్రహ్మశాస్త్రి 1989).

స్థావరాలలో సోపాన శ్రేణి వుండేది. గమ, నిగమ,పుర, వాడ, వోలు వగైరా. సామాజిక నిర్మాణంలో గణపతి, కుటుంబిన్, హమిని, వణిజ, శెట్టి వుండేవాళ్లు. ఇవి గణసంఘ నిర్మాణానికి నడిపించాయి. ఉత్తర భారతంలో ఉన్నట్టు ఇవే తరవాత గణ రాజ్యాలు అయాయి. తర్వాత కాలం నాటి శాసన ప్రస్తావనల ఆధారంగా ఈ ఊహ న్యాయమే ననిపిస్తుంది. దీని మనుగడ గహపతుల వల్ల సిద్ధించింది. పాలన వ్యవస్థలో, ముఖ్య శాంతి భద్రతలకి సంబంధించి వాళ్ల ఐశ్వర్యం పెద్ద అంశం అయింది. తొలినాటి గణ సంఘాలు వాణిజ్యం వృద్ధి చెందడంవల్లా వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థవల్లా బతికి బట్టకట్టివుండవు. శ్రేణి, పుగ అనే మాటలు శాసనాల్లో కనిపిస్తాయి. గంగా లోయ నిర్మాణం తీరులో ఇవి ఉన్నాయి. ఇవి గణసంఘ వ్యవస్థలో అంతర్భాగం. అమరావతి మొదలైన చోట్ల లభ్యం అయిన విద్ధాంకనాణేలు విలువ పరిమాణంగానే కాక, న్యాయ సమ్మతం కూడా. ఇవి చెల్లుబాట్లో వ్యాపారస్తుల ప్రతీకలు.

మౌర్యకాలంనాటి గహపతుల, శేఠ్‌ల, బ్రాహ్మణుల, సామనుల లిపి సాహిత్యాలు ఒక భావజాలం ఆవిర్భవిస్తున్నట్టు తెలియజేస్తాయి. గణసంఘ వ్యవస్థ గురించి వ్యాఖ్యానిస్తూ రోమలాథాపర్ (1984 : 78–83) ముఖ్య పదవులకో, ప్రముఖుల పాలనకో ఉపకరిస్తాయని అభిప్రాయపడ్డారు. ఇక్కడ పాలక గణాలు క్షత్రియేతరులకి విభిన్నం. ఇక్కడి సభ్యుల్ని రాజ, రాజకుల లేదా పవిత్రీకరించిన క్షత్రియులు. ఇక్కడ అధికారం వంశంలోనే వాళ్లల్లో వాళ్లే చేసుకునే వివాహాల వల్ల నిలబడుతూ ఉంటుంది. వంశంలో కొత్త సభ్యులు కొత్త భూభాగాల్ని సంపాదించడంతో జనపదం విస్తరణ జరిగి దానివల్ల మూలజనపదానికి సర్వాధికారయుత

ప్రభుత్వ హోదా దక్కి వుంటుంది. భట్టిప్రోలు స్థూప ప్రతిష్ఠ సందర్భంలో వేయించిన శాసనం ఉంది. ఇందులో మాత్రమే గోష్ఠి గురించిన సుదీర్ఘ వివరణ ఉంది. వజ్జియన్ గణ సంఘ ప్రజాస్వామిక స్వభావం పలుకుబడిని ఇది తెలియజేస్తుంది. ఇక్కడి నుంచే మహాసాంఘికులు దిగువ కృష్ణాలోయకి వలస వెళ్లారు (సర్కార్ 1966 : 100). అశోకుని కాలంలో బౌద్ధ మతం ప్రచారం అయింది. తర్వాత అది ముమ్మరం అయింది. దీనివల్ల గుహావతుల, శేఠ్‌ల, ఇతర విభిన్న వర్గాల, జనంలో దిగువ శ్రేణుల అక్షరాస్యత పెరిగి సమాజంలో తమ స్థానాలను ధ్రువ పరచుకోవడం జరిగింది. దక్షిణాదిన భాగవత సంప్రదాయం అంధక వంశీయుల వలస వల్ల వచ్చింది. కోటిలింగాలలో దొరికిన నాణేలు మీద పేర్లు దీన్ని వెల్లడిస్తాయి. నారన, నారాయణ, సమగోప, శ్యామగోప, గోభవ, గోభద్రిందుకు ఉదాహరణలు (వరబ్రహ్మశాస్త్రి 1997 : 3 : 7). అశోకుని పూర్వం ఈ బౌద్ధ మతం రావడం. మౌర్య ఆదరణ. అశోకుని కాలంలో కుమార, మహామాత్రులు వుండడం, వాణిజ్య బృందాలైన నిగమ, గోష్ఠులు ఉండడం మౌర్యానంతర కాలంలో మార్పులు తీసుకువచ్చాయి.

పెన్నార్ లోయలో మౌర్య పూర్వ పరిస్థితి మౌర్య ప్రభావం చవిచూసింది. ఈలోయలో, కడప, కర్నూలు మండలంలో, అనంతపురం జిల్లాలో, దిగువ పెన్నా లోయలో, నెల్లూరు జిల్లాల్లో బయటపడ్డ మౌర్య శాసనాలు దాఖలా యిస్తున్నాయి (రాజేంద్రప్రసాద్ 1994; సుబ్రహ్మణ్యం 1997-225). అయితే, స్థానిక పరిస్థితి ఎలా వుండేదో చెప్పడం గాని, వూహించడంగాని కష్టం. దిగువ గోదావరిలోయకి సంబంధించీ ఇదే పరిస్థితి ఉంది. అయితే గోదావరికి ఆవల, తీరప్రాంత ఆంధ్ర ఉత్తర మైదానాలు వ్యవసాయం, వాణిజ్య, సముద్రయానం కార్యకలాపాలలో ప్రముఖంగా ఉన్నాయి. వంశధార నదీలోయలో దంతపురం, కళింగపట్నం క్రీ.పూ. అయిదో శతాబ్దం నాటికే పెద్ద పట్టణాలు. దంతపురం ఓడరేవు. దీన్ని గురించి బౌద్ధ సాహిత్యంలో ప్రస్తావన ఉంది (అల్చిన్; ఎర్డోసి 1995, సుబ్రహ్మణ్యం 1997 : 36 పుటలు తరవాత). నందులు, తర్వాత మౌర్యులు ఈ ప్రాంతంలో చక్రం తిప్పడం సుప్రసిద్ధం. తోశాలి, సమప, దంతపుర, కళింగపట్నం పెద్దపట్నాలు, బహుశా నగర, రాజ్యాలు కూడా. ఐరవంశీయుల ఆధిపత్యంలో ఉండేవి. క్రీ.పూ. రెండో శతాబ్దం నుంచి మహామేఘవాహన వంశీకుడైన ఖారవేలుడు పెద్ద అధికార శక్తిగా ఆవిర్భవించాడు. జనసాంద్రత వ్యవసాయం, వాణిజ్యం ఉన్న మండలంగా కళింగ, శాసనాల్లోనూ, సాహిత్యంలోనూ గుర్తింపు పొందింది.

ఈ సందర్భంలో ఆంధ్రదేశంలో మౌర్యుల ఉనికి, ప్రభావం గురించిన అంశాలని మనం చూడచ్చు. ఉత్తర భారతంలోని మహానగర రాజ్యాలు, నందులు, మౌర్యులు, తమ పరిధిని విస్తరించుకుందుకు, ముఖ్యంగా బంగారం, ఇనుము, ముత్యాలు, సుగంధద్రవ్యాలు వగైరా ముడి పదార్థాలకి సంబంధించి వాణిజ్య మార్గాల్ని, కీలక ప్రాంతాల్ని అదుపులోకి తెచ్చుకునే ప్రయత్నం చేశారు. కళింగను, తామ్రలిప్తి నుంచి దాని తీరస్థ మార్గాన్ని, స్థానిక ముఖ్య పట్టణం అయిన తోశాలిని, పెద్దఓడరేవు అయిన దంతపురాన్ని అధీనంలోకి తెచ్చుకోవడం నందులకీ, మౌర్యులకి అవసరం.

ధరణికోట, ఎర్రగుడి ఏలికగా 'కుమార'ఉండేవాడు. కప్పాల వసూలు, వాణిజ్య నియంత్రణ మహామూర్తులు, రాజుకలు, ప్రాదేశికులు చూసుకునేవారు. బౌద్ధ మతవ్యాప్తివల్ల, అశోకుని ఆసక్తి వల్ల ధమ్మమహామాత్తులనే అధికార వర్గం వచ్చింది. 'ధమ్మ' ప్రచారం సానుకూలమయే దోహదం కలిగింది. బాహ్యసీమ మండలాల్లో మౌర్య ప్రభుత్వ కర్తవ్యం "సామంతునిగా ఉండడం కప్పం కట్టడం" అని పేరు బడింది (సుదర్శన పే.నెలిరా, ఐ.హెచ్.ఆర్. వాల్యూం VII : 62; థాపర్ 1995 : 123 పుటలు). నిగమ ఉన్న ముఖ్యుల ప్రాంతాలు వనరుల్ని, మిగులు ఉత్పత్తుల్ని సేకరించే వాహికలు అయాయి. ఈ తావుల్లో 'కుమార' బహుశా ముఖ్యునితోనే వ్యవహారం నడిపి ఉంటాడు. మౌర్యదశలో ఈ ముఖ్యుల నుంచే పాలక శిష్టశ్రేణి ఆవిర్భవించిందని సరిగానే చెప్పారు. వీళ్లు, పాకోటక, ఐర మొదలైన తెగలకి చెందిన వాళ్లు (సుదర్శన సె.సెనిరత్నం ఇదే ఆధారం 63).

క్రీ.పూ మొదటి శతాబ్దం మధ్యనుంచి క్రీ.శ. మూడో శతాబ్దందాకా శాతవాహనులు పెద్ద అధికార శక్తిగా పాలించారు. బౌద్ధ మతకార్యకలాపాల వల్ల, అలాగే బ్రాహ్మణ గురుకుల వ్యవస్థవల్ల విద్యావంతులైన శిష్ట శ్రేణి వృద్ధి చెందిన తావుల్లో గణనీయమైన మార్పులు కనిపించాయి. శాతవాహనులకి పూర్వం గోదావరి లోయలో ధూళికట్ట, కొండాపూర్‌లలో స్థూపాల ప్రతిష్ఠాపనలు జరిగాయి. దిగువ గోదావరి లోయలో గుంటుపల్లి; తీరస్థ వంశధార లోయలో దంతపురం, శాలిహుండం, కళింగపట్నం, తట్లకండ, బనికొండ; దిగువ కృష్ణాలోయలో ధాన్యకటకం, భట్టిప్రోలు, జగ్గయ్యపేట, గుండ్లకమ్మ లోయలో చందవరం, జొన్నగిరి లాంటివన్నీ సామాజిక రాజకీయ క్రమాలకి దోహదపడి ఉంటాయి (15 అధ్యాయం చూడండి).

బ్రాహ్మణ మత వ్యవస్థ గురించిన ఆధారాలు అలభ్యం. కాని విద్యావంతులైన బ్రాహ్మణులు క్రీ.పూ. మొదటి శతాబ్దానికి ముందే అన్ని పాలనాపర, వాణిజ్య సంస్కృతిక కేంద్రాల్లో ఉన్నారని ఊహించవచ్చు. బ్రాహ్మణ గహపతులుగా, నిగమ గహపతులుగా స్థానిక శిష్టులు వ్యవసాయాన్ని అభివృద్ధి చెయ్యడానికి దోహదపడి ఉండచ్చు. మతవ్యాప్తికి కృషి చేసి ఉండచ్చు. ఈ వాతావరణంలో స్థానిక శిష్ట శ్రేణుల నుంచే ముఖ్యులు అవిర్భవించి ఉంటారు. మౌర్యుల కోటి రథికులు, భోజులు, మహారథులు, మహాభుజులు

అయ్యారు. బ్రహ్మగిరి "కుర'లలాగా, వీరాపురం చంద్రవల్లి హస్తినులులాగా, భట్టిప్రోలు కనేరకులులాగా , వడ్డమాను సోమకులులాగా, గోభద్రసమగోపి మొదలైన వాళ్లు వచ్చివుంటారు. మధ్య గోదావరిలోయలో వీళ్లు వచ్చారు (గుప్త 1990 : 237-310).

వివిధ రకాల విలువలు ఉన్న నాణేల్ని విడుదల చేశారు. గణరాజ్యాల రాకను ఈ పద్ధతి సూచించింది. ఇది శాతవాహనులు ఒకపెద్ద శక్తిగా అవతరించి దక్షిణాదిన విభిన్న స్థానిక ప్రాంతాల్ని సంఘటితం చెయ్యడానికి ముందే జరిగింది. దిగువ కృష్ణాలోయ గౌతమిపుత్ర శాతకర్ణి కాలం నుంచీ శాతవాహన ఛత్రం కిందికి వచ్చింది. దక్షిణ ప్రాంతంలో అంటే దక్షిణ భారతంలో, ఆంధ్రులతో బాటుగా సరిహద్దు ప్రజలుగా రధికులు, భోజులు ఉన్నట్టు గిర్నార్ శాసనం తెలియచేస్తోంది. ఆరకంగా మహా భోజుడు లేదా భోజులు వున్నట్టు గిర్నార్ శాసనం తెలియచేస్తోంది. మహా భోజుడు లేదా భోజులు కూడా ప్రాంతంలో ఉన్నారు. కర్ల-పూనాప్రాంతం మహారధుల భూభాగం. సోపరహన, గోవర్ధనహర, మామలహర, శాతవాహనిహర, కుదరహరల గురించి శాసనాల్ని బట్టి తెలుస్తోంది (గోపాలాచారి 1976 : 91-92; శర్మ 1991 : 275 - 90). మహారధి అనేది కొన్ని గణాల బిరుదు. శాతవాహన రాజ్యతంత్రంలో ఇది ప్రముఖ పాత్ర వహించింది. వాళ్లకి సామంతస్థాయి, శాతవాహనులతో వైవాహిక సంబంధాలు ఉండడంవల్ల సామంతులలో వాళ్లకి సమాన హోదా వచ్చింది. వాళ్లు ద్రవ్య మినహాయింపులతో గ్రామాల్ని దానం చెయ్యడమే గాక నాణేలు కూడా జారీచేశారు. ఈ తెగలు గోదావరి, కృష్ణ, తుంగభద్రలోయల్లో ఉన్నాయి. వాళ్లు నగర రాజ్యాలకి రాజులు. ఆంధ్రదేశంలోని గణరాజ్యాలు శాతవాహనుల నాటి మహాభోజులు పశ్చిమ దక్షిణాదికి విదర్భ ప్రాంతానికి గౌతమీపుత్ర శాతకర్ణి దాకా పరిమితమయ్యారు. ఉత్తర తీర ఆంధ్రలోని కొడవలి శాసనం చినగంజాం శాసనం చెవుతున్నట్టు శాతవాహనుల తమ ఆధిపత్యాన్ని దక్షిణాదిన దిగువకంటా పెన్నాలోయదాకానూ, ఉత్తరాదిన వంశధార దాకానూ విస్తరించుకున్నారు.

ఆంధ్రలో మౌర్య ప్రభావం వల్ల వాణిజ్యం, శ్రేణి కార్యకలాపాలు పెరిగాయి. పౌరపరిపాలనా వ్యవస్థలో మౌర్యపాలనా లక్షణాలు కొనసాగాయి. రాజ్యాన్ని "ఆహార" లకింద విభజించారు. మహాసేనాపతి దీని పాలకుడు. గ్రామస్థాయిలో గ్రామిక ఉండేవాడు. చాలామంది విద్వాంసులు గమనించినట్టు పురోహితునికి రాజ్యపాలనలో ఏ ప్రముఖ పాత్రలేదు. మహామాత్రులు మరోస్థాయి అధికారులు. మౌర్యుల పాలనలో ఉన్నారు. వీళ్లు శాతవాహన రాజ్యపాలనలోనూ కనిపిస్తారు. అయినా మహామాత్రులు శాతవాహన రాజ్యంలో మరీ విస్తరించుకునీ లేరు, మరీ అంతముఖ్యులు కారు అని ఆర్.ఎస్. శర్మ అభిప్రాయపడతారు (1991:276-77). ఈ హోదాస్థాయి బదులు అమాత్యులు లేదా అమాచ్చ, అంటే మంత్రి, సలహాదారు వచ్చారు. ఈ పదవి వంశపారంపర్యంగా సంక్రమించేదికాదు. వాళ్లు భూదానాలకి, ఖజానానికి పర్యవేక్షకులు, నిర్వాహకులూనూ. రాజ ఫర్మానాలను లిఖించే అధికారులు అమాత్యులు, ప్రతిహారులు, మహాసేనాపతులు. ఈ రాజాజ్ఞల కోశాన్ని పత్రిక, పాలక అనేవారు, ప్రాదేశికులు, ప్రతివేదికలు, పురుషులు, యుక్తలు అనే మరోశ్రేణి అధికారులు శాతవాహన శాసనాల్లో కనిపించారు. అయితే వాళ్ల ఉనికి సందేహించనక్కర్లేదు. అమాత్యపదవుల్ని, ఇతరపెద్ద అధికార పదవులన్ని వర్తకులు పొందేవారు. శాతవాహన రాజ్యంలో అసంఖ్యాకంగా నగర కేంద్రాలు ఉండాలి. నిగమ సభ అనే వ్యవస్థ పట్టణాల మీద, నగరాలమీద అజమాయిషీ చేసేది. దీన్ని బట్టి శ్రేణుల నికాయలు, నిగమస భలపాత్ర తెలుస్తుంది. ఇందులో శేఠ్‌లే కాకుండా, గహపతులు కూడా పౌరపాలనలో పాలుపంచుకునేవారు.

గ్రామస్థాయిలో పాలన గుల్మిక అధీనంలో ఉండేది. అతను 500, 300, 200 లేక 100 గ్రామాల మీద పర్యవేక్షకుడు. అలాగని క్రీ.శ. తొలిశతాబ్దాల నాటి సాహిత్యాధారలు తెలియచేస్తున్నాయి (ఇదే ఆధారం : 285). తొమ్మిది రథాలు, తొమ్మిది ఏనుగులు, ఇరవైఏడు గుర్రాలు, నలభై అయిదు మంది కాల్బలం ఉండడం బట్టి ఈ కార్యాలయ సైనిక లక్షణం తెలుస్తోంది. అయితే, శాతావాహన కాలంలో ఇదొక సైనిక పటాలం అయివుండవచ్చు. శాతవాహన రాజ్య సరిహద్దుల్లో దండుల సైన్యలక్షణాన్ని క్రీ.శ. మూడో శతాబ్దంలో కొంత అర్థం చేసుకోవచ్చు. అంతకు ముందు దశలో అయితే మహాసేనాపతులు ఉండేవారు. వాళ్ల పేర కార్యాకలాపాలు చూసేవాళ్లు. ఓ ప్రాంతంనుంచి మరో ప్రాంతానికి వాళ్లని మార్చినట్టు దాఖలాలు లేవు. అయితే, ఇది ఆ ప్రాంత పాలనా బాధ్యత చూపే పౌర అధికార "రాజుక" అయి వుండదు.

ధార్మిక సంస్థలకు ఇచ్చే గ్రామదానాలు, భూదానాలు ఏరకమైన రాజకీయ సైనిక జోక్యం లేకుండా వుండేవని ఒక శాసనం స్పష్టంగా తెలియ చేస్తోంది. దోపిడీ దాడులనుంచీ, కొల్లలనుంచీ గ్రామాల్ని పరిరక్షించాల్సిన బాధ్యత రాజాధికారులదే. అంతేకాదు, అధికార నిమిత్తం, అమలు జరపడం నిమిత్తం కోట లేదా కటన్ అధికారానికి ప్రతీకగా ఉండేది. మనకి ఇలాంటివి ఎన్నో తగులుతాయి. ధేనుకటక, ధనకటక, దంతపుర, సాతానికోట, ధూళికోట, కోటిలింగాల, చేదకటక మొదలైనవి. రాజులు సైన్యాధికారాన్ని నిర్వర్తించడమేకాక అనేకమత శాఖల మధ్య, విశ్వాసాల మధ్య, జాతుల మధ్య శాంతిని స్థాపించడానికి మత సంస్థల మీదా ఆధారపడేవారు. ఈ విషయంలో బౌద్ధ మఠాలు ముఖ్యమైన పాత్రను పోషించి వుంటాయి. బ్రాహ్మణుల యజ్ఞయాగాది సందర్భాల్లో ఇతర సందర్భాల్లో భూదాన గ్రహీతలు. వర్ణ వ్యవస్థలో వాళ్లమాటకి తిరుగులేదు. వాళ్ల సామాజిక పరివర్తనతో

సర్దుబాటు కావలసివచ్చింది. విదేశీ అంశాలు భారతీయం అయ్యే క్రమంతో సర్దుబాటు కావలసి వచ్చింది. స్థానిక రాజుల్ని ఆ జాతి పురోహితుల్ని వర్ణ వ్యవస్థ చట్రంలో క్షత్రియులుగా, బ్రాహ్మణులుగా, సంపన్న భూస్వాముల్ని వైశ్యులుగా, మిగిలిన వాళ్లని శూద్రులుగా చేర్చుకున్నారు. ఆరకంగా వర్ణవ్యవస్థ ఘనీభవించకుండా ఉండింది. చేతివృత్తుల నిపుణులు, శ్రేణుల సభ్యులు తమ ఆర్థిక సామాజిక హోదా పెరడగడం వల్ల వర్ణసోపాన శ్రేణిలో పైకి ఎగబాకి రావడం బౌద్ధమతావలంబన వల్లనే అధికంగా జరిగింది.

శాతవాహనులు క్షత్రియులు కారు, బ్రాహ్మణులుకారు. కాని జాతి వర్గీయులు. వాళ్లు వర్ణవ్యవస్థను అనుసరించారు. గోత్ర పద్ధతిని అనుసరించారు. పై వర్ణాలు వారితో వైవాహిక సంబంధాలు పెట్టుకున్నారు. సాంఘికహోదా సాధించుకున్నారు. ఆ విధంగా వాళ్ల కుటుంబాలకి లౌకిక, ధార్మిక హోదా సంపాదించుకున్నారు. ఆత్రేయులు, హారీతులు, భరద్వాజులు మొదలైన వాళ్లలాగా శాతవాహనులు అగ్రవర్ణ హోదాని పొందారు. మహారథులతో, భోజులతో మాల్వ ప్రాంతంవారి ఇతర క్షత్రియ కుటుంబాలతో వివాహాలు కుదుర్చుకున్నారు (గోపాలాచారి 1976 :80 పుట).

ఈ దశలో రాజు ప్రధాన కర్తవ్యం హోదా, పాత్రలని గమనించాలి. అప్పటికి రాజు, రాజ్యం హోదాలు ఇంకా పరిణామదశలో ఉన్నాయి. సమాజంలో మార్పులు జరుగుతూ ఉన్నాయి. అంటే గణ నిర్మాణం నుంచి వర్గ నిర్మాణానికి; బ్రాహ్మణమత నమూనాని అనుసరించే దశలో ఉంది.

మొదటిగా ఏలికలు తమని రాజులుగా ప్రకటించుకున్నారు. ఒక్క గౌతమి బాలశ్రీమాత్రం తన కొడుకునీ, మనుమణ్ణీ మహారాజు అని పిలిచింది. అయితే, శాతవాహన శాసనాల్లో పాలకుని ఏకరీతిగా రాజు అనే పిలవడం జరిగింది. ముఖ్యంగా వాళ్లు దృష్టి పెట్టిన విషయం స్థిరమైన సాంఘిక వ్యవస్థను నిలబెట్టడం, బ్రాహ్మణ వర్ణవ్యవస్థలో గుర్తింపును, ధర్మబద్ధతనూ సాధించడం. ఇది వాళ్లను వైదిక కర్మలు నిర్వహించేటట్టు చేసింది. వాళ్లు బ్రాహ్మణమత భావజాలాన్ని, ఆచారాల్ని ఆమోదించినట్టు దీనివల్ల స్పష్టం అయింది (రే 1986:175-76). ఏకబ్రాహ్మణ (ఏకైకబ్రాహ్మణ) క్షత్రియ దర్పమన మర్దనస్య (క్షత్రియులు మదమాత్సర్యాన్ని అణచిన వాడు) అనే బిరుదులు రాజుల ఘనకార్యాలని సాధించినట్టు గర్భితం. ఆగమజ్ఞానం (ఆగమకు నిలయాః) వినివర్తిత చాతుర్వర్ణ సంకర" అన్నది వర్ణవ్యవస్థలో హెచ్చుహోదాని అన్వేషించేవాళ్లు. అది కర్మకాండల పరిశుద్ధతనీ, కళంకాన్ని తొలగించుకొనే అవసరాన్ని నొక్కి చెపుతాయి. ఈ అర్థంలో రాజు బ్రాహ్మణుణ్ణి మించిపోయాడు. గౌతమీపుత్రకి ఉన్న ఇతర బిరుదుల్లో ద్విజవర కుటుంబ వివిధన లేదా శాతవాహన కులస్య పతిత పంకర అనేవి ఉన్నాయి. వర్ణ ధర్మ పద్ధతిని, కర్మకాండలు పరిశుద్ధతనీ కాపాడవలసిన అవసరాన్ని ఇవి తెలియచేస్తాయి. వృత్తి ఎంపిక విషయంలో వర్ణం కీలకమైన పాత్ర పోషించడం లేదని శాసనాలు చెప్పే సమయంలో ఇది జరిగింది. బౌద్ధ సంస్థలకి, మఠాలకి, దానాలు చేసిన దాతల్లో ఛండాలులనుంచి బ్రాహ్మణులదాకా, అన్ని వృత్తులవాళ్లు సెట్టి, గహపతులు, నిగమలు, స్త్రీలు ఉన్నారు.

ఏకచ్ఛత్రాధిపత్య రాజ్యవ్యవస్థ ఆవిర్భవిస్తోంది. ఇందులో రాజు చక్రవర్తిగా, సర్వం సహాధిపతిగా రాచరికం గురించిన బౌద్ధ ఆదర్శాలని పెంపొందించాడు. అలాంటి చక్రవర్తి ప్రజాదరణ పొందుతాడు. ఆంధ్రదేశ బౌద్ధకళలో ఇది ప్రతిఫలించింది. ధర్మప్రభువు తన న్యాయ పరిపాలన ద్వారా ప్రజల సంక్షేమాన్ని కాపాడుతాడు (రాజేంద్రప్రసాద్ 1980:32). ఈదశలోనే ఉత్తర భారతంలో రాజును సంబోధించటంలో మార్పులు ఉండేవి. ఉదాహరణకు, కుషాన్లు మహారాజ, రాజాధిరాజ లాంటి బిరుదుల్ని ధరించడమే గాక, ప్రముఖంగా దేవపుత్ర (దేవుని తనయుడు) అన్న బిరుదునూ ధరించారు. రాజుకి దైవత్వారోపణ వచ్చింది. దేవకులాలు (అంటే దేవుళ్లతో సంబంధం కలిగిన వంశావళులు) వచ్చాయి. ఇవన్నీ రాచరికపు తిరుగులేని అధికారాన్ని సుస్థిరం చేసుకునే లక్ష్యంతో ఉన్నాయి. దైవత్వం భాసిస్తూ, ప్రజలు నోరుమెదపకుండా విధేయంగా పడివుండేటట్టు చేసేవి (శర్మ 1991: 301 - 04). గణరాజ్యం నుంచి శాతవాహన రాజ్యందాకా రాజకీయ నిర్మాణం పిరమిడ్ నిర్మాణం మాదిరి పరిణామం చెందింది. శాసనాలు తెలియ చేస్తున్నట్టు మహాభోజులు, మహారథులు, హస్తినలు, సదసులు ఈ నిర్మాణంలో ఉన్నారు (సేన్ 1993). యుక్తిగా వివాహ సంబంధాలు కుదర్చుకోవడం వల్లా, అంతస్తు సూచించే కానుకల పంపిణీ వల్లా ఇది సాధ్యపడింది. మౌర్యపాలనా లక్షణాలు కొనసాగే తీరులో శాతవాహన రాజ్య అనువర్తన జరిగిందనీ, అయితే ఇక్కడ కొత్త అంశాలకీ బీజావపనం జరిగింది. అవి తర్వాత శతాబ్దాల పాటు సాగేయనీ ఆర్.ఎస్. శర్మ (1991) అంటారు. నూతన పాలనా వ్యవస్థలో కీలక అంశాలు సైనికపాలనా లక్షణం, బలవంతంగా ద్రవ్యం పిండుకోవడం నుంచి మినహాయింపు (ఇదే ఆధారం : 289 : 290) ఏర్పడింది.

తర్వాత వచ్చిన ఇక్ష్వాకుల రాజ్యంలో కూడా ఇదే లక్షణం ద్యోతకమైంది. తక్కువ హోదా శిష్టులతో వివాహ సంబంధాలు వచ్చాయి. మేనరిక వివాహాలు గ్రామీణ శిష్టుల్ని ఒక తాటిమీదకు తీసుకురావడంలో నిమిత్తం అయ్యాయి. విజయపురిలో స్త్రీలు ఎన్నో దానాలు చేసినట్టు ఇక్ష్వాకుల శాసనాలు తెలియచేస్తున్నాయి. స్త్రీలు, పుకియ, హిరమ్మక, చూటులు, తరగతుల వాళ్లు. ఆంధ్రదేశం మొత్తంలో సంపన్న కుటుంబాలకి చెందినవాళ్లు. లౌకిక స్త్రీలు సంపన్న గహపతికుటుంబాల వాళ్లై ఉంటారు. ఇక్ష్వాకు పాలకుడు రాజ బిరుదు గ్రహించాడు. శాసనాల్లో ఇది తరచూ కనిపిస్తుంది. చాంతమూలుడైతే మహారాజు అనే

చాటుకున్నాడు. అతను యజ్ఞాలు చేశాడు. అగ్ని హోమం, అగ్నిహోత్ర అశ్వమేధ, వాజపేయం (గోపాలాచారి 1976 : 137). రాజు శ్రీరామచంద్రుడంతటి వాడన్నారు. అనేకదానాలు చేశాడని ప్రకటించారు. ఈ దానాల్లో హిరణ్య దానం, గోదానం, భూదానం లాంటివి ఉన్నాయి. ఈ రకంగా దాన, దక్షిణ లాంటి పౌరాణిక భావాలకి ప్రాముఖ్యం వచ్చింది. దేశంలో బౌద్ధ మత సంస్థల కమానుస్తంభాలు, మఠాల విస్తరణ జరిగిన సందర్భంలో దేవాలయ నిర్మాణాలు వ్యాప్తి చెందడం గమనించ వలసిన అంశం.

రాజ్యపరిపాలనలో శాతవాహన అంశాలు కొనసాగడం గమనార్హం. రాష్ట్రం పెద్ద భూభాగ విభజనగానే ఉంది. మహాతలవర దీనికి నాయకుడు. అట్టడుగుది గ్రామం. దీనికి గామిక అధిపతి. మహాసేనాపతి (సైన్యంలో అందరి కంటే అధికం కాకపోయినా అధికం), మహాదండనాయక (పెద్ద న్యాయాధికారి), కోష్ఠ సేనాపతి (ఖజానాపెద్ద) లాంటి పదవుల గురించి శాసనాలు ప్రస్తావిస్తున్నాయి. సిరి చాంతమూలుని అల్లుడు మహాసేనాపతి మహాతలవర, మహాదండనాయక బిరుదులతో ఉన్నాడు. ఇతరులకు ఈ బిరుదుల్లో రెండు ఉన్నా అవి వాళ్ల హెచ్చుస్థాయి హోదాని తెలియజేస్తాయి.

అంతకు పూర్వం నాటి వ్యవస్థ మాదిరిగానే ఇది ఒక ఏకీకృత రాజ్య యంత్రాంగంగా లేదు అని ఈదశనాటి సమాచారం వెల్లడిచేస్తోంది. పన్నులుగాక కప్పాలే రాజ్యంలో కీలకాంశం. నగరకేంద్రాల్లో "నిగమ"ల ద్వారా వాణిజ్యాన్ని నియంత్రించడం, పన్నులు వసూలు చెయ్యడం పరిపాలనకు గీటురాయి. శాతవాహన పూర్వం నుంచి ఇక్ష్వాకు దశదాకా రాజ్యానికి అంశ స్వభావమే ఉంది. అది గణముఖ్యులు చెలాయించి రాజ్యాధికారం, స్థానిక సంస్థలు దాంట్లో పాలుపంచుకోవడం క్రీ.శ. మొదటి శతాబ్దం నుంచీ దేవాలయాలు బహుళం అయాయి. పూర్తి ధర్మం వ్యాప్తి చెందింది. వాతావరణంలో మార్పులు వచ్చాయి. ఇక్ష్వాకు అనంతర దశలో వీటన్నిటివల్లా నూతన దృశ్యం అవతరించింది.

## ఇక్ష్వాకు అనంతర దశ

ఇక్ష్వాకు అనంతర దశలో చిన్న ఏక వంశ రాజ్యాలు కేంద్ర మండలాల్లో ఏర్పడ్డాయి. వేటికవే స్వతంత్రం. ఏ కేంద్ర అధికారమూ వాటి మీద లేదు. ఇక మాట వరసకేనా తల ఒగ్గి వుండడం సంగతి సరేసరి. గొప్ప ఆర్థికాభివృద్ధికి అవకాశాలు ఉన్న ఆయువు పట్టు ప్రాంతాలు ఇవి. కేంద్ర స్థానంలో కేంద్రీకృత పరిపాలన ఉండేది. అది పరిసర మండలాలకి విస్తరించేది. ఆ ప్రాంతాలు ఆర్థికంగా గాని, సాంఘికంగా గాని అభివృద్ధి చెందినవి కావు లేదా మరింత ఆర్థికాభివృద్ధి అవకాశాలు, వాణిజ్య మార్గాల్ని ఇముడ్చుకుని ఉన్న ఇతర కేంద్రస్థానాలూ కావు. ఇక్ష్వాకు అనంతర కాలంలో రాజ్యాల ఆవిర్భావ తీరు పైన చెప్పుకున్నట్టు సాంఘిక ఆర్థిక రంగంలో వాతావరణ పర, కారణ చోదిత పరిణామాలవల్ల నిర్దేశితం అయ్యాయి. స్థావరాల్ని కొంతకాలంపాటు వదలిపెట్టడం జరిగిందని ఆంధ్రదేశంలో తవ్వకాలు జరిగిన పురావస్తు పత్రాలు తెలియచేస్తున్నాయి (శర్మ 1987 : 65 పుట). క్రీ.శ. 300 నాటికి తొలి చారిత్రక నగరీకరణ అంతమైంది. ఏదో చెదురుమదురుగా కొన్ని నగర కేంద్రాలు బతికి బట్టకట్టి వృద్ధిచెందినా,రోమన్ వాణిజ్యం క్షీణించదంవల్ల జరిగిన పరిణామం కాదిది. ఎక్కువగా వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల జరిగింది అని దీవాలీకర్ వాదిస్తారు (1991:984 - 87). వాస్తవానికి మౌర్యానంతర దశలో, మరీ ఎక్కువగా ఆంధ్రదేశంలో దేశీయ, సముద్రం ఆవల ఆగ్నేయ ఆసియాతో సంబంధాలు ఏర్పరుస్తూ మార్గాలు వృద్ధి చెందడం గురించి హెచ్.పి.రే (1994: 136 - 43, 151 - 61) వివరించారు. ఆర్థికరంగంలో నాణేల చెలామణీ దేశీయ నౌకాయాన వాణిజ్యం ఉన్నట్టు సూచిస్తుంది.

పై పరిణామాల దృష్ట్యా పాలకుల ఆందోళన అనుకూల వాతావరణంలో వ్యవసాయాన్ని విస్తరింపచెయ్యడం, ముమ్మరం చెయ్యడం గురించే ఉండేది. వర్షపాతం తగ్గుతుంది. కాబట్టి ఈ లక్ష్యాన్ని ఎలా సాధించాలి అన్నది వాళ్లని వేధించింది. దాంతో వాళ్లు సకల మినహాయింపులతో బ్రహ్మదేయాల పేరుతో భూదానాల్ని పెంచారు. ముఖ్యంగా తీరమైదాన ప్రాంతాల్లో ఇలాచేశారు. అనార్ద్ర ప్రాంతాల్లో భూదానాలు ఈ దశలో తక్కువగా ఉన్నట్టు శాసనాలు తెలియచేస్తున్న అంశం గమనార్హం.

సాంస్కృతిక రంగంలో బ్రాహ్మణ భావాలు, సంప్రదాయం పెరుగుతూ వుండే ధోరణి స్పష్టంగా వ్యక్తమైంది. తెగల పరస్పర సాంస్కృతిక వినిమయ ధోరణి ఈ దశలో కొనసాగింది. దీంతో నూతన కూటాలు ముందుకు వచ్చాయి. ఈ క్రమంలో భాగవత శైవ శాఖలు పెద్ద పాత్ర పోషించాయి. 'పూర్తి ధర్మం" ప్రకారం దేవాలయ వ్యవస్థను వ్యవస్థాపించాయి. బౌద్ధ మత సంస్థలు దిగనాసిల్లాయి. ఇందుకు కారణం ఆర్థిక, సిద్ధాంతపరమైన అంశాలు. అలాగే బ్రాహ్మణ మతం ప్రతికూల వైఖరి తీసుకోవడమూ ఒక కారణం. ఈ పరిసర సన్నివేశంలో వంశపార్య పరిపాలన, రాజ్యనిర్మాణం జరిగాయి.

ఇక రాజకీయ రంగానికి వస్తే పల్లవ, విష్ణుకుండిన వంశాలు పెద్దవి. ఇతర రాజ్యాలు సాలంకాయనులు, మాఠారులు, పితృభక్తులు, కళింగ గాంగులు - ఈ రెండిటిలో ఎవళ్లకో ఒకళ్ళకి సామంతులుగానే ఉన్నారు. రాజును లేదా పాలకుణ్ణి మహారాజ అనీ బప్ప భట్టారకపాదభక్త అని వ్యవహరించారు. తీరప్రాంత భూముల్లో ఇది చాలా సామాన్యంగా కనిపించింది (శంకర నారాయణ, 1977 : 31). వాళ్లు అశ్వమేధం, అగ్నిహోత్రం, అగ్నిష్టోమం, వాజపేయం లాంటి వైదిక యజ్ఞాల్ని

నిర్వహించారు. అయితే, వాళ్లల్లో కొంతమంది రాజులు బౌద్ధంవైపు మొగ్గారు. ఈ దశలో గుర్తించదగ్గ మార్పు ఒకటి వచ్చింది. అదేమిటంటే "కలియుగ పాపంలో కూరుకుపోయిన ధర్మాన్ని ఉద్ధరించడం" అని ప్రకటించడం, రాజు ధర్మ మహారాజాధిరాజు అన్న బిరుదును ధరించడం.

ఈ పాలకులు క్షత్రియులు కారు, పల్లవులు, విష్ణుకుండినులు, శాలంకాయనులు మొదలైన వాళ్లలాగా. కాని వాళ్ల బ్రాహ్మ, క్షాత్ర హోదాని కోరుకున్నారు. వాళ్లల్లో ఒక్కళ్లు కూడా చంద్రవంశ వారసత్వానికి అనువుగా లేరు. (మజుందార్ 1981: 744). ఈ పరివర్తన చెల్లుబాటు కావడానికి యజ్ఞం, దానం, దక్షిణ. పాలక ముఖ్యులు వర్ణవ్యవస్థలో క్రతుపూర్వక ద్విజస్థాయిని పొందడానికి దైవాంశ సంభూతులం అని చాటుకోవడానికి ఇది సాధనం అని కోశాంబి అన్నారు. రాజుకి దైవత్వం ప్రసాదితమైనా, తిరుగులేని హోదా దక్కినా దేవకులాలు (దేవుళ్లనుంచి ఆవిర్భవించామని చెప్పుకునేవాళ్లు) పైకి వచ్చాయి. రాజు దేవుడు కాలేదు. మాధవవర్మకు దేవాధిదేవ (ప్రభువులకు ప్రభువు) అన్న బిరుదు ఉంది. ఇది రాజాధిరాజు (రాజులకు రాజు) లాంటిదే అయిందిగాని సర్వాధిదేవుడన్నది కాలేదు. రాచరికం మాత్రమే దైవస్థాయిని సంతరించుకుంది, "నా విష్ణు పృథ్వీ పతి" అన్న సూక్తిలో సూచితమైనట్టు. ఇక పాలకుడు అయిన ప్రతివాడు బ్రాహ్మ క్షాత్ర హోదాని పొందేశాడు. వర్ణధర్మ సమాజం దాన్ని ఆమోదించింది (శంకరనారాయణన్ 1977; 220-21).

పాలకులు, ప్రధానంగా లబ్ధిపొందిన వర్ణాలు, బ్రాహ్మణులు ఇక్ష్వాకు అనంతరకాలంలో సాంస్కృతిక, సామాజిక వ్యవస్థకు దిశానిర్దేశం చేస్తూ నిర్మించడానికి యత్నించారు. దేవాలయాలకు అంటే ఘటికులకు బ్రహ్మదేయాలకు భూదానాలు చెయ్యడం ద్వారా ఈ కృషి కొనసాగించారు. పల్లవులు తీర ఆంధ్రదేశంలో రాజకీయ రంగప్రవేశం చేసి వుంటారు. వాళ్లు అసలుకి పహ్లవులు. ఇక్ష్వాకుల కింద పల్నాడు ప్రాంతంలో ముఖ్యుల స్థాయికి ఎదిగారు. సింహవర్మ ఏలుబడి కాలంలో పెద్దవంశగా ఎదిగారు. వాళ్లు మైసోలియా ప్రాంతంలోని నాగులతో వివాహసంబంధాలని కలుపుకోవడం ద్వారా భారతీయులు అనే గుర్తింపు పొందారు. ఒకపల్లవుని తల్లి నాగి అనడం బట్టి ఈవూహ చెయ్యచ్చు (మజుందార్ 1981 : 315).

బప్ప భట్టారక పాదభక్త పితృభక్త నుంచి దేవాధిదేవ, ధమ్మమహారాజాధిరాజుగా పాలకుని రూపం మారడం ప్రాచీన ఆరాధన నుంచి నైతిక, సాంఘిక వ్యవస్థను పరిరక్షించడానికి మారడం. నాయకుడు విష్ణు, శివులతో సమస్థాయి పొందడం. రాజ్యాన్ని రాష్ట్రం, దేశం, విషయం అని విభజించారు. వీటిని రాజవంశ యువరాజుల అధీనంలో ఉంచారు. అయితే రాజు మంత్రి మండలి గురించి గాని, పాలనా యంత్రాంగం కూర్పు గురించి గాని మనకి తెలియదు (శంకర నారాయణన్ 1977: 131). అయితే, శిలాశాసనాల్లో పదబంధాలు ఉన్నాయి. రాజకుటుంబీకులు వాటిలో కనిపిస్తారు. ఉదాహరణకి కందర్ప పురం ప్రాంత అధిపతిగా మూడో మాధవవర్మలాగా.

రాష్ట్ర విషయాలలో అధికార సోపానశ్రేణిలో రాష్ట్ర కూటులు, విషయ మహామాత్రులు క్రమంగా ఉన్నారు. ఇక గ్రామస్థాయిలో గ్రామవృద్ధ ప్రస్తావన ఉంది. అంటే బహుశా గ్రామపెద్దో గ్రామ మండలి సభ్యుడో అయిఉండాలి. సంధి విగ్రహ అనే పదాన్ని అధికార పత్ర లేఖకుడని అనువాదం చేశారు. కాయస్థ రాయసగాడు అధికార పురుషుడు రాజు కొలువులో ప్రాడ్వివాకుడు.

**గ్రామపరిపాలన :** గ్రామ,ఊరు, వాడ, వాటు (బస్తీ) గ్రామీణ పరిపాలనా కొలమానాలు అయాయి. గ్రామ నిర్మాణంలో ప్రధానంగా నివాసప్రాంతం అనీ, సాగుప్రాంతం అనీ పశువుల గ్రాస ప్రాంతం అనీ ఏర్పాట్లు వుండేవి. వీటికి తోడుగా మధ్యం విక్రయాల వీధి (shandy), వర్తకుల వీధి, ధార్మిక ప్రాంగణం, ఉత్పత్తి కర్మాగారాల ప్రాంతం ఉండేవి. బహుశా చివర ఛండాలులకు ఇళ్లు ఉండేవి. కొన్ని గ్రామాలు దేవభోగాలుగానో, బ్రహ్మదేయాలుగానో ఉండేవి. భూదాన పత్రాల్లో రెవెన్యూ పాలన వివరాలు ఉండేవి. ఆగ్రామం మొత్తాన్ని బ్రాహ్మణులకో, దేవాలయాలకో, బౌద్ధసంస్థలకో దానంగా ఇచ్చినపుడు ఈ వివరాలు నమోదై ఉండేవి.

విష్ణుకుండిన పత్రాల్లో నమోదైన ఆర్థిక హక్కులు ముఖ్యమైనవి (శంకర నారాయణన్ 1977 : 132 - 33). గుప్తనిధులు, ఉపనిధులు ప్రభుత్వ ఖజానానికి చెందుతాయి. దానం చేసిన గ్రామాలకి కర (పన్నులు) మినహాయింపు వుండేది అంటే సర్వకార పరిహార సుంకం నిర్మాణం. ఏయేరకాలకి ఏయే పన్నులు అన్న వివరంలేదు. రాజు భోగ, భాగ్యాల్ని దానగ్రహీతకు బదలాయించే వాడు. అంటే సకల పరిధుల్లోనూ రైతులు లోబడివుండడం, అలాగే 'విష్టి' (వెట్టి) బలవంతంగా శ్రమ చేయించుకోవడం వుండేవి. గ్రామస్థ దానగ్రహీతకు లొంగి ఉండాలని కొన్ని శాసనాలు విధిస్తున్నాయి. అంటే దానగ్రహీతలకు ఆగ్రామం మీద సర్వాధికారాలు ఉండేవన్న మాట. అంతేకాదు, ఛాతలు, భాతలు, దూతలు, రాజపురుషులు సందర్శించడానికి వీల్లేదు. కప్పాలు రాబట్టడానికి వీల్లేదు. బహుశా ఇదే పద్ధతి దేవాలయాలకి, మఠాలకి, ఘటికలకి కూడా వర్తిస్తుంది.

ఈ కాలంలో చిన్నా చితకా పాలనా ప్రాంతాలూ ఉండేవి. వీటిలో శాలంకాయనులు ముఖ్యంగా చెప్పకోవలసిన వంశీయులు, వీళ్లు గోదావరి లోయలో పైకి వచ్చారు. రాజుకి మహారాజ, బప్పభట్టారకపాదచక్ర బిరుదులు ఉండేవి. వాళ్లు అశ్వమేధయాగ

ఆచారాన్ని కొనసాగించారు. బహుశా ఓ యువమహారాజు రాష్ట్ర బాధ్యతలతో వుండేవాడు. విషయాధిపతి ఓ జిల్లాస్థాయి ప్రాంతం చూసేవాడు. అధికారి రాజవంశీయుడో కాదో ఖాయంగా చెప్పలేం. అజ్ఞాపతి అనే అధికారి రాజు ఆజ్ఞల్ని అమలు జరిపించేవాడు.

రెవెన్యూ పాలననూ విషయపతి దేశాధిపతి చూసేవాడు. ఆయుక్త, వల్లభ రాజపురుషలాంటి అధికార్లు పన్నులు వసూలు చేసేవాళ్లు. 'నియోగ' అనేది మరో శాఖలో ఉన్న అధికార ఉద్యోగం. ప్రైవాటిలో రాజపురుష, రహస్యాధికృతరాజ ప్రతినిధులు. వల్లభ పెద్దహోదా అధికారి. ఇతను రాజపత్రాల్ని తయారుచేసేవాడు. అనేక విధుల్ని నిర్వర్తించేవాడు. నియుక్త అన్నమాటను బట్టి మంత్రి మండలి వుండేదని ఊహించవచ్చు.

"హత్రప్రగ్రహ" అన్న ప్రస్తావన ఉంది. అంటే రక్షకభట శాఖ ఉండేదన్న మాట. శాలంకాయన పత్రాల్లో "ముతుడ' అంటే గ్రామ పెద్ద అన్న ప్రస్తావన ఉంది. ఇతను శిష్టశ్రేణి నాయకుడై ఉంటాడు. శాలంకాయన పత్రాలన్నీ విధిగా "ముతుడ"ను సంబోధించి రాసినవే. కొన్ని పత్రాల్లో 'భోజక' అని ఉంది. ఇక్ష్వాకు అనంతరదశలో బృహత్ఫలాయన రాజ్యంలోనూ అవే పాలనా విభాగాలు కొనసాగాయి. వ్యావర్త కింద ఆహార (అమాత్యకు సమానార్థకమైనా పదం ఇది. శాతవాహనుల నాటిది ఇక్ష్వాకు అనంతర కాలంలో విషయపతికి సమానార్థకం) అని వాడబడేది.

బ్రహ్మదేయ సందర్భంలో రాజ ద్రవ్య, పాలనాపర మినహాయింపుల్ని ప్రదానం చెయ్యడం జరిగేది అని గోపాలాచారి అన్నారు (1976 :166). ఇవి బిల్లిహల సరితూగుతాయి. అయితే పల్లవ కాలంలో భిన్నంగా ఉన్నాయి. మైదవోలు, హీరహడగల్లి తామ్ర పత్రాల్లో ప్రస్తావితం అయిన సుంకం మినహాయింపులు ఇలా ఉన్నాయి (మజుందార్ 1982 : 739 -40; ఇ.ఐ. వాల్యూం 1:5 వాల్యూం 7- 84-89).

ఆనందగోత్రరాజ్యం కొంచెం అటూఇటూగా కర్మరాష్ట్రం కలిసి ఉంది. ఇక్కడి రాజులకి రాజన్, మహారాజ బిరుదులు ఉండేవి. పాలన స్వతంత్ర స్థాయిలో వుండేది. సకల సామంత మండల హోదా వుండేది. అంచేత మహారాజ బిరుదం న్యాయంగానే కనిపిస్తుంది. అత్తివర్మ ఆ బిరుదు ధరించాడు. ధాన్యకటక రాష్ట్రం గురించి ఒకేఒక్క ప్రస్తావన కనిపిస్తుంది. ఇక్కడ అత్తివర్మ అల్లుడు రాజప్రతినిధిగా ఏలికగా ఉండేవాడు.

కృష్ణానది - దక్షిణ పెన్నార్ మధ్య ఆగ్నేయ ఆంధ్రలో పల్లవ ఆధిక్యం ప్రాముఖ్యం సంతరించుకుంది.

రాజ ధర్మ వ్యవస్థాపకుడని శిలాశాసనాధారాలు తెలియచేస్తున్నాయి. రెండో విజయస్కందవర్మ చేసిన మహాదానాలు దీన్ని ధ్రువ పరుస్తున్నాయి. ఇలాంటి దానాలు అంతకు పూర్వం కొందరు పాలకులు చేసిన వైదిక యాగాది క్రతువులలాంటివే. తమని ధర్మమహాధిరాజులు అని వాళ్లు వ్యవహరించుకున్నారు. వాళ్లు సగర్వంగా తాము "కలియుగ పాపకూపంతో కూరుకుపోయిన ధర్మాన్ని ఉద్ధరించడానికి నడుంకట్టిన వాళ్లు"గా ప్రకటించుకున్నారు (మజుందార్ 1981 : 744). బహుమత విశ్వాసాలు ఉన్న ఈ సమాజంలో ఈ బాపతు రాజాదరణ అన్ని విశ్వాసాల వాళ్లకీ సమంగా ఉండడం గమనార్హం. అదికూడా వర్ణాశ్రమధర్మ పరిరక్షణ తమ కర్తవ్యంగా భావించిన సందర్భంలో, బ్రాహ్మణ మత భావజాలం ప్రాచుర్యంగా ఉన్న సందర్భంలో, బ్రాహ్మణ పరిరక్షణ కర్తవ్యంగా ఉన్న సందర్భంలో పై ప్రకటన చేశారు.

అంతేకాదు రాజు లోకపాలసముడు. అయిదో లోకపాల ఎత్తుకు తీసుకు వెళ్లడం జరిగింది. అంతకు పూర్వం శాతవాహన యుగంలో దిక్పాలకుల్ని ఆవాహన చేసేవాళ్లు (ఐ.ఎ. వాల్యూం: 51). ఇదంతా కూడా పౌరాణిక మతాన్ని పాటించడం గురించి తెలియచేస్తుంది. రాజు ఎలాంటి వాడై ఉండాలన్న దాన్ని తెలియచేస్తుంది. సింహాసనం అధిష్ఠించడం వంశపారంపర్యంగా జరిగేది. యువరాజు హోదా రాజు తర్వాతది. రాజ్యం పగ్గాలు అతని చేతిలో ఉండేవి. కొన్ని సందర్భాల్లో యువరాజుగా రాష్ట్రానికి రాజప్రతినిధిగా, ఆజ్ఞాపతిగా ఉండేవాడు.

రాజ్యపాలనలో రాజు మంత్రిమండలి ముఖ్యస్థానంలో ఉండేది. అయితే, అందులో వుండేసంఖ్య ఎంతో తెలియదు. ధర్మమహామాత్ర, మహామాత్ర, వ్యాప్త్ర, రహస్యాధికార, సేనాపతి మొదలైన ప్రస్తావనలు శాసనాల్లో ఉన్నాయి. మౌర్యకాలంలో మహామాత్యులు ఒక ప్రాంత మండలిలోనో, నగర మండలిలోనో సభ్యులు. సైనిక యంత్రాంగంలోనో, నిర్వాహకులుగానే వుండేవారు. లేదా అంతఃపుర కాపలాదార్లుగా ఉండేవారు. రాజాస్థానంలో సభ్యులని కొన్ని దానాల్లో ఉంది. లేదా ధనకటక కార్యాలయ అధికారిగా ఉంది. విదేశాంగ శాఖ, దేశీయ వ్యవహారాలకో మంత్రి వుండేవాడు. రాజ్యపాలనలో మంత్రులు కీలక పాత్ర పోషించేవారు. సంక్షోభ సమయాల్లో మంత్రిమండలి, ఘటిక, మూలప్రకృతి సభ్యులు రాజ్యవిధానాలని నిర్దేశించేవాళ్లు.

ఇక సైనిక నిర్మాణం గురించీ, ఆశ్వికదళం గురించీ (గజదళంతో సహా) నౌకాదళం గురించీ - ఇవి సైనిక బలగంలో ముఖ్య అంశాలు - ఏమీ తెలియదు. అయితే అమరావతి స్తంభ శాసనంలో ఆశ్వికదళం గురించీ, గజబలం గురించీ ప్రస్తావనలు వున్నాయి.

రక్షణలో దుర్గాలే కీలకం. ధనకటక, తమ్రప, చిప్పిలి, దువ్వూరు, పుదూరు మొదలైన వాటిగురించి శాసనాల ద్వారా, పురావస్తు శాస్త్రం ద్వారా తెలుస్తోంది (శర్మ 1987 : 276-77). "గుమిక' గురించి ఒకే ఒక ప్రస్తావన కనిపిస్తోంది. దుర్గం రక్షణ చూసే అధికారి. ఈ స్థానాల నుంచి సైన్యం పశువుల దాడులని, ముఖ్యుల మధ్య ఘర్షణలన్ని అణచడానికి జోక్యంచేసుకునేది. సైన్య శిక్షణలో ఘటికల పాత్ర ముఖ్యం. వర్తకుల మీద దాడులు జరగకుండా, నౌకాస్థావరాల మీద దాడులుజరగకుండా రాజ్యాన్ని నావికాదళం కీలకపాత్ర పోషించేది.

రాష్ట్రీయ పరిపాలన రాష్ట్ర, నాడు, విషయ అని భూభాగ విభజనల మీద ఆధారపడసాగేది. వ్యాప్త్ర ముఖ్యకార్య నిర్వహణాధికారి. అధికారికంగా రాజ ప్రతినిధి తరవాత స్థానం ఇతనిదే. సభా పెద్దల గురించి "నాట్టుర్‌ల" గురించి పెద్దగా ఏమీ తెలియదు. అధికార సోపాన శ్రేణిలో రాజకుమార, సేనాపతి, రధిక, మదచిక దేశాధికత, గామభోజక, పల్లవ, గోవల్లవ, అమాచ అరకాధికత, గుమిక, తూతిక, నౌయిక, సనచరంతక, బాధమనుసి లాంటి పదవులు ఇతర అధికారులతోబాటు ఉండేవి. ఈ అధికారులు రాష్ట్ర స్థాయిలో రాజుకి ప్రతినిధులు. స్థానిక భూభాగవిభజన అధికారాల సూచకంగా రాష్ట్ర, మదంబు, దాస్, గ్రామం ప్రమాణంగా వుండేవి. రెవెన్యూ పాలనకు సంబంధించి పల్లవులు, గోపల్లవులు, అమాచలు వుండేవాళ్లు. అరకధికత, నమిక, మాతిక, నెయినే రక్షణ దళంవాళ్లు, సంచరాంతకులు, భాదనుషులు రాజ ఆజ్ఞల్ని ప్రకటించడం వాటిని అమలు పరచడం విధులు నిర్వహించేవారు.

న్యాయపాలన "ధర్మాసను"లో "అధికరణ"లో జరిపించేవారు. ధర్మాసన భట్టు (న్యాయమూర్తి) అధ్యక్షత వహించేవాడు. సాక్ష్యం రాబట్టడానికి హింసపెట్టేవారు. పాత్తవిలాస ప్రహసనంలో పేర్కొనట్టు న్యాయస్థానాలు అవినీతికి అతీతంకాదు.

గ్రామీణ పరిపాలనలో గ్రామమే సర్వమూ అయి ఉండేది. గ్రామం (నివాస ప్రాంతాలతో పచ్చికబీళ్ళలో, సాగుభూములతో బంజర్లతో, అడవులతో ఉండేది) స్థావరాలతో ఉండేది. గ్రామాన్ని భూమికొలతలు జరిపి పత్రాలు పదిలపరచేవారు. 200 నిరవర్తన గ్రామ హద్దుల్ని ఉరువపల్లి దాన శాసనం వివరించింది. గ్రామ సభ నిర్ణీత కాలవ్యవధిలో సమావేశమయ్యేది. గ్రామపాలన నిర్వహించేది. మహా జనులతో ఉన్న గ్రామసభ కూడా ప్రాచుర్యంగా ఉండేది. గ్రామాధికారి, గ్రామభోజక, వెట్టు, గ్రామేయక లేదా గ్రామేయన్ – గురించిన ప్రస్తావన పల్లవశాసనాల్లో ఉంది. బహుశా గ్రామం పరిమాణాన్ని, గ్రామస్వరూపాన్ని కూడా తెలియచేస్తుంది. అదిగ్రామమో, మహాగ్రామమోనన్న విశేషాల్ని. తర్వాతి కాలంనాటి 'నాయక'లుగా, శాలంకాయన భూభాగం 'ముతుడ'లాగా గ్రామాధికారి నాయకుడు తెలియజేస్తాడు.

పన్నుల ఆదాయంలో రాజు భాగాన్ని ఆయుక్త చూసుకునేవాడు. గ్రామానికి దాని ధర్మాసనం ఉండేది. దాన్ని రచ్చ అనేవారు. ఇవాల్టికీ ఈ పదం రచ్చబండ (గ్రామానికి చెందిన) అన్న దాంట్లో నిలిచేవుంది (మజుందార్ 1981 : 741పుట ఎఆర్‌ఇ 1920 నం 151). భూదానాల సందర్భంలో కనిపించే ఛాటస్ – భాటస్ అనేమాట రక్షక భటులని ఉద్దేశించింది.

ఉప్పు తయారీ లేదా ఉత్పత్తి, ఆదికాలంనుంచీ ప్రభుత్వ స్వామ్యంలోనే వుండేది. అయితే మినహాయింపు దక్కిన గ్రామాలకి వెళ్లవద్దని ముఖ్యంగా బ్రహ్మదేయాలకు వెళ్లవద్దని, రాజాధికారులకు ఆదేశాలు ఉండేవి. వాటికి చక్కెర ఉత్పత్తికి కూడా మినహాయింపు ఉండేది. మినహాయింపు పొందిన గ్రామాలు రాష్ట్ర / నాడు అధిపతి పాలన నుంచీ మినహాయింపు పొంది వుండేవి. ఇలా మినహాయింపు పొందిన గ్రామాల్లోకి అడుగుపెట్టవద్దని భట – భటులకీ ఆదేశాలు ఉండేవి. స్థానికంగా సరఫరా అయ్యే అనేక రకాలు వస్తువులకి మినహాయింపులు ఉండేవి. ఈ గ్రామాలు పన్నులు చెల్లించనక్కర్లేకుండా మినహాయింపు వుండేది. ఇవి కర (పన్ను చెల్లించనక్కరలేదు), ఏమీ చెల్లించనక్కరర్లేని చాకిరీ (వెట్టి) వాళ్లకి దక్కేది. పైన చెప్పుకున్న 'పరిహారాలు' భూమి ఉండే మధ్యవర్గాలకి చెందినవి. వీళ్లు సామాన్యంగా బ్రాహ్మణులే అయి వుండేవాళ్లు. గ్రామంలో భూముల్ని లేదా మొత్తం గ్రామాన్ని పొందేవారు. బ్రాహ్మదేయాలు "సంపూర్ణాధికారంలో సంపూర్ణాధికారం లాంటివి. వీటిలో దానగ్రహీతకు సకల విధాలా సర్వాధికారాలూ ఉండేవి". అనుచానంగా వస్తూవున్న పరిహారాలు సంఖ్యకి పద్దెనిమిది. ఇవి రాష్ట్రంలో అమల్లో ఉండేవి. అలాగని పత్రాల్లో ప్రస్తావితం అయాయి. ఇలా అనుగ్రహం పొందిన గ్రామవాసులు తమస్థానిక యజమానులకే సర్వత్రా లొంగివుండేవారు.గ్రామస్థులు తమ కొత్త యజమానుల మాటనే శిరోధార్యంగా భావించాలని ఇతర పత్రాలూ స్పష్టంగా ప్రకటిస్తున్నాయి.

తొలిచారిత్రక దశలో రాజ్యం ఏర్పడే క్రమం సూక్ష్మ వాతావరణ మండలాల నిర్మాణం ద్వారా జరిగింది. ఇవి క్రీ.శ. నాల్గో శతాబ్దం నాటికి, ఇక్ష్వాకుపాలన ముగిసే నాటికిసమగ్రమయ్యాయి. ఆనాటి ప్రముఖ రాజకీయ పరిణామం విష్ణుకుండిన రాజ్యం. కృష్ణా–గోదావరి నదీ వ్యవస్థలోని సూక్ష్మ వాతావరణ మండలాల్ని ఇముడ్చుకోవడం జరిగింది. క్రీ.శ. నాల్గో శతాబ్దం నుంచి పల్లవులు అధికారం కూడగట్టుకోవడం మొదలుపెట్టారు. కృష్ణానదికి దక్షిణాన, పెన్నానది వ్యవస్థల మధ్య ఉన్న సూక్ష్మ వాతావరణమండలాల రాజ్యపూర్వ సమాజాల నెన్నిటన్నో ఇముడ్చుకుంటూ వాళ్లు దీన్ని నిర్వహించారు. దిగువ కృష్ణాలోయలోఉన్న

ముఖ్య పర్యావరణ మండలం దీర్ఘకాలంగా వివాదాస్పదంగా ఉంది. అదే విధంగా కళింగ పర్యావరణ మండలమునూ. పెద్ద రాజ్యాలు చిన్న రాజ్యాలతో ఉన్న సాంఘిక, ఆర్థిక పరస్పర చర్యలవల్ల వాటిని సలీనం చేసుకోవడం జరిగింది. దిగువ కృష్ణా గోదావరి మండలంలోని బృహత్పలాయనులు, ఆనందగోత్రీకులు క్రీ.శ. ఆరో శతాబ్దంనాటికి పల్లవ పానలలో మిళితం అయారు. శాలంకాయనులు, పృథ్వీమూలాలు, గాంగులు, రామ కౌశ్యపులు కళింగ ప్రాంత విష్ణుకుండినులకు సామంతులయారు. వాళ్లను లోబరుచుకోవడం ద్వారా ఇది సాధించారు. తద్వారా ఆర్థిక వనరుల పునాది సమకూరింది. రాజ్య నిర్మాణం క్రమంలో మరో అంశం – తెగలతో పరస్పర సాంస్కృతిక ఆదాన ప్రదానం జరగడం, కులాలు ఏర్పడ్డం, వాళ్ల అరాధనలు, సాంస్కృతిక సమ్మేళనం జరగడం.

పల్లవుల లోయలు, రాయలసీమ అనార్ద్ర మండలంలో నల్లమల, వెలిగొండల ప్రాంతంలో విస్తరించుకుని ఉన్నారు. గొల్లలు, కురువలు, చెంచులు, యానాదులు, పశుపోషక జాతులు వ్యవసాయం చేసేవాళ్లు. వీరు చేపలు పట్టేవారు. వీళ్లు వెనకతట్టు భూభాగంలోనూ, తీరప్రాంతంలోనూ వుండేవాళ్లు. వీళ్ళంతా సాంస్కృతిక పరివర్తనకు గురవుతూ ఉన్నారు. పల్లవుల దాన పత్రాల్లో సంస్కృతేతర ఆదిమ తెగనామాలు కనిపిస్తాయి. వీళ్లు వర్ణవ్యవస్థలోకి వస్తూవున్నట్టు అదొక నిరంతర ప్రక్రియగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ వర్ణాలలో ఆరాధనలు వాళ్ల దేవతల పేర్లని బట్టి తెలుస్తాయి. చెంచుమల్లన్న, కాత్రేడు – శివ. చెంచునరిసింహ మొదలైనవి ఇవే. వెనక తట్టు హద్దుల్లో ఉన్న ఈ వర్గాలు సమాజంలో సమ్మేళనంచెందే క్రమం సాగుతున్నట్టు తెలుస్తోంది.

అటవీ ప్రాంత శివార్లలోనూ, అర్ధమండలాల్లోనూ బ్రహ్మదేయాలు ఆవిర్భవించాయి. రాజ్యంలేని ఆ పూర్వ సమాజం సంస్కృతీకరణ కావడానికి, సమ్మేళనం జరగడానికి ఇవి సానుకూల పడ్డాయి. అడవుల్ని కొట్టి వ్యవసాయాన్ని విస్తరింప చేశారు. ఇది పల్లవుల కాలంలో జరిగినట్టు శాసనాలు తెలియచేస్తున్నాయి. దీనివల్ల సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక సమ్మేళన క్రమానికి దారి ఏర్పడింది.

ఆ విధంగా తొలి చారిత్రక దశ ముగింపు శతాబ్దాలలో నూతన సామాజిక నిర్మాణం రూపు తీసుకుంది. అప్పటికే సమాకలనం విదేశీ అంశాలు అధిక్యత వహించాయి. వీళ్లల్లో పల్లవులు, శకులు, ఆధిపత్య వంశ బృందాలు, కుటుంబినులు లేదా గహపతులు ఉన్నారు. వీళ్లు అస్థిరంగా వుండే శూద్ర వర్ణం నుంచి బ్రహ్మ క్షాత్ర హోదా సంపాదించుకున్నారు. బ్రాహ్మణ గహపతులు బ్రహ్మదేయాలకి చెందిన వాళ్లు సేనాపతులుగా, అమాత్యులుగా కొలువులో చేరారు. వీళ్లు కృష్ణా, గోదావరి నదీవ్యవస్థల పశ్చిమమండలాల్లోని ప్రబలబృందాల నుంచి పాలక ప్రభువులుగా అవతరించారు. ఆరకంగా రాజ్య నిర్మాణంలో బ్రహ్మదేయాలు, భక్తి ఆరాధన కులాలు స్థిరపడడం, దేవాలయ వ్యవసాయం మీద ప్రధానంగా ఆధారపడిన వ్యవసాయం లాంటివి ముఖ్య అంశాలు అయ్యాయి.తెలుగు భాష ఆవిర్భవించింది. ఆంధ్రులన్న ప్రత్యేక గుర్తింపు వచ్చింది. బలమైన ఆర్య సంస్కృతీ ముద్రపడింది. వీటివల్ల ఈ ప్రాంతానికి తనదైన ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ పరిణామక్రమాలు చలనశీలంగా ఉన్నప్పుడు, సమాజ వ్యవస్థీకరణ ప్రబలంగా ఉన్నప్పుడు రాజ్యంలేని సమాజాల పరిణామం సమ్మేళనం జరిగింది. సామంత అస్థిర రూపంవల్ల పరిపాలన కేంద్రీకృత స్వభావం వల్ల తొలి చారిత్రక దశ రాజ్యాన్ని "ప్రాచీన రాజ్యం" అని వర్గీకరించవచ్చు.

ప్రాచీనరాజ్యం అనేది సంక్లిష్ట సమాజంలో సాంఘిక సంబంధాల్ని వ్యవస్థీకరించడానికి కేంద్రీకృత సామాజిక, రాజకీయ వ్యవస్థ ఈ స్థితి సమాజం రెండు ముఖ్య వర్గాలుగా లేదా ఆవిర్భవిస్తూ ఉన్న వర్గాలుగా పాలించేవాళ్లు, పాలితులు కింద. విభజితం అయివుంటుంది. వీళ్ల సంబంధాలు పాలించేవాళ్ల అధిపత్యం, పాలితులు విధేయంగా లొంగి వుండడం మీద నడుస్తాయి. ఒక ఉమ్మడి భావజాలం ఈ సంబంధాల్ని న్యాయ సమ్మతం చేస్తుంది. పరస్పరం కలసి మెలగడం అనేదే దీని మౌలిక సూత్రం అని క్లానెన్, స్కాల్నిక్‌లు అభిప్రాయపడ్డారు (క్లానెన్, స్కాల్నిక్, సంపా. 1976 : 640). రాజ్యానికి ఆధారమైన వ్యవసాయం విస్తరించే క్రమంలో వుండడం, స్థానిక స్థాయిలో రాజకీయ శిష్ట ఆవిర్భావం సంపూర్తిగా స్థిర రూపురేఖలు ఏర్పరచుకోకపోవడం వల్ల ఈ సూత్రీకరణ సరిపోతుంది. ఇతిహాస – పురాణ సంప్రదాయం రూపుదిద్దుకుంటుంది. బ్రాహ్మణ మత భావజాలం ఏర్పడుతుంది. సంస్కృతీకరణ జరుగుతుంది. ఆ భూభాగంలోని భాష ద్వారా సాంస్కృతిక ప్రత్యేకత సిద్ధిస్తోంది. ఇవన్నీ ఆంధ్రదేశంలో ప్రాచీనరాజ్యాన్ని విశిష్టం చేసే ప్రబల అంశాలు అవుతున్నాయి. తొలి మధ్యయుగంనాటి ఆంధ్రదేశ రాజ్యమే పరాకాష్ఠకు చేరి, చారిత్రక పరిణామానికి నడిపించింది.

**References**


Allchin, F.R. and G. Erdosy (1995), *The Archaeology of Early Historic South Asia: The Emergence of Cities and States* (Cambridge).

Chattopadhyaya, B.D. (1987), 'Transition to the Early Historical Phase in the Deccan: A Note', in B.M. Pande and B.D. Chattopadhyaya, *History and Archaeology* (New Delhi).

Classen, H.J.M. and Peter Skalnik (eds) (1976), *The Early State* (The Hague).

David Raju, B. (1990), 'The Settlement and Subsistence Pattern of Neolithic Culture of the Lower Krishna Valley', *Man and Environment*, Vol. 15.

Dhavalikar, M.K. (1991), 'Culture Environment Interface: A Historical Perspective', *PIHC*.

Ghosh, A. (1970), 'The Early Phase of the *Stupa* at Amaravati', *South-East Asia Ancient Ceylon*, No. 3.

Gopalachari, K. (1976), *Early History of Andhra* (Chennai).

Gupta, P.L. (1960), *Punch-marked Coins in AP Government Museum* (Hyderabad).

——— (1990), *Coins from Archaeological Excavations in Deccan* (Hyderabad).

Krishna Sastry, V.V. (1983), *The Proto and Early Historical Cultures of Andhra Pradesh* (Hyderabad).

Majumdar, R.C. (1981), *A Comprehensive History of India* (New Delhi).

Parabrahma Sastry, P.V. (1989), 'Political Systems in Early Coastal Andhra', in Devendra Handa (ed.), *Ajayasree, Recent Studies in Indology* (Delhi).

——— (1997), *Satavahana Epoch – A New Light* (Hyderabad).

Prasad, P.R.K. (1996), 'New Light on Early History of Andhra*janapada* in South-East Asia', *PAPHC* (20th Session, Guntur).

Rajendra Prasad, B. (1980), *Art of South India, Andhra Pradesh* (Delhi).

——— (1994), 'Early Historic Andhra*desa* – A Perspective', *PAPHC* (18th Session, Tenali).

Ray, H.P. (1986), *Monastery and Guild: Commerce under the Satavahanas* (Delhi).

——— (1994), *Winds of Change* (Delhi).

Sircar, D.C. (1965), *Select Inscriptions Bearing on Indian Civilization* (Kolkata).

Sarkar, H. (1966), *Studies in Early Buddhist Architecture of India* (Delhi).

Sankaranarayanan, S. (1977), *The Vishnukundis and Their Times* (Delhi).

Seneviratne, Sudarshan (1981), 'Kalinga and Andhra: The Process of Secondary State Formation in Early India', *IHR*, Vol. VII, pp. 54–69.

Sen, Aloka Parashar (ed.) (1993), *Social and Economic History of Early Deccan, Some Interpretations* (Delhi).

Sharma, R.S. (1987), *Urban Decay in India* (Delhi).

——— (1990), 'General President's Address', *PAPHC* (14th Session, Warangal).

——— (1991), *Aspects of Political Ideas and Institutions in Ancient India* (Delhi).

Subrahmanyam, B. (1997), *Pre and Proto Historic and Early Historic Cultures of Krishna and Tungabhadra Valleys* (New Delhi).

——— (1997), *Andhradesamlo Buddhadhatu Petikalu* (Telugu) (Hyderabad).

Sundararama Sastry, V. (1996), 'Socio-Cultural Dynamics in the Emergence of the Andhras', *PAPHC* (20th Session, Guntur).

Thapar, Romila (1984), *From Lineage to State* (Delhi).

——— (1995), 'The First Millennium BC in Northern India', in Romila Thapar (ed.), *Recent Perspectives of Early Indian History* (Mumbai).


* * *

అధ్యాయం - 14

# చారిత్రక నైసర్గిక స్వరూపం

◆ కె.ఎస్.కామేశ్వరరావు, కె.సత్యమూర్తి ◆

ఈ అధ్యాయంలో ఆంధ్రదేశ చారిత్రక నైసర్గిక స్వరూపాన్ని రెండు విభాగాల కింద అధ్యయనం చేస్తాం: రాజకీయ, సాంస్కృతిక.

శ్రీకారం చుట్టే ముందు ఆంధ్రకళింగ అనే మాటలు అర్థాన్ని స్థిరపరుద్దాం. ఇవాల్టి ఆంధ్రప్రదేశ్ ($76^0$45 తూర్పునుంచి $84^0$45 తూర్పుదాకా; $12^0$38 ఉత్తరం నుంచి $19^0 55^0$ ఉత్తరందాకా) ప్రాచీన భూగోళ విభజనల్ని అవరించుకుని ఉంది. ఇక ఆంధ్ర అనే పదానికి వస్తే అమాట, దాని అర్థం విషయాలకు వస్తే ప్రాచీనకాలంలో దాన్ని వాడుక చెయ్యడం వుందని వి.వి. పరబ్రహ్మశాస్త్రి వివరించారు (ఎమ్.ఎల్.కె. మూర్తి 2003: 145-146). పునరుద్ఘాటించుకోవాలంటే ఆంధ్ర దక్షిణాదిన అర్ని/ కుశస్థల నదులు, వెంగడం పర్వతశ్రేణినుంచి ఉత్తరాన గోదావరి నది దాకా విస్తరించుకుంది. తూర్పున బంగాళాఖాతం ఉంది. వాయువ్య హద్దుల్లో బాలఘాట్ పర్వత శ్రేణులు ఉన్నాయి. దక్షిణ అనంతపురం జిల్లాలో శేషాచలం పర్వత శ్రేణి ఉంది. పరబ్రహ్మశాస్త్రి మాటల్ని పునరుద్ఘాటించడం బాగుంటుంది (ఇదే ఆధారం : 146) (ఎఫ్ఎస్ఆర్ మూర్తి 1985 : 9-10 కూడా చూడండి).

అయినప్పటికీ, ఇవాళ ఉన్నట్టు ఆంధ్రప్రదేశ్ భాషారాష్ట్రం ద్వీపకల్ప అంతర్భాగంలో భౌగోళిక, రాజకీయ, సామాజిక సాంస్కృతిక ఎల్లల్ని దాటి ఉన్న ప్రాంతం. ఇది దక్షిణ మహారాష్ట్ర, పశ్చిమ పల్లపు కర్నాటక పీఠభూములతో కలుస్తుంది; తమిళనాడు మెట్ట/ పల్లం తీర ప్రాంతంలో కలుస్తుంది. ఆగ్నేయ భూభాగం ఒరిస్సా తూర్పు కనుమలకు బాహిరంగా, మధ్యప్రదేశ్ నానుకున్న ప్రాంతాలతో ఉంటుంది.

## కళింగ

అశోక శాసనాల్ల, హథి, గుంఫశాసనంలో ప్రస్తావించిన (ఇఐ XXVIII : 67) ప్రాచీన భూగోళ ప్రాంతం కళింగం గోదావరి, మహానది మధ్య ఉన్న ప్రాంతాన్ని ఇది సూచిస్తుంది. ఇది ఒరిస్సా నుంచి గోదావరిదాకా కోస్తా మైదాన ప్రాంతంలో, పశ్చిమాన మహేంద్రగిరి కొండల దాకా విస్తరించుకుంది.

రాజకీయ చరిత్ర సందర్భంలో గమనించవలసిన మరో పదం త్రికళింగ (ఇఐ XXIII : 69-70). ఈ మాట క్రీ.శ. అయిదారు శతాబ్దాల నాటి తొలి తూర్పుగాంగుల బిరుదుల సందర్భంలో, విష్ణుకుండిన పాలకుడు మాధవవర్మ బిరుదులో కనిపిస్తుంది. త్రికళింగ అనేది 1. దక్షిణ కోసల, కళింగ మధ్య ప్రాంతంగా కొందరు 2. కళింగ పశ్చిమ పర్వత భూఖండంగా కొందరు 3. కళింగ ఉత్తర, మధ్య దక్షిణ భూభాగంగా కొందరు (ఇఐ XXIII : 69-70) రకరకాలుగా ప్రత్యేకించి చూశారు. కడపటిదే సంభావ్యంగా కనిపిస్తుంది; ఏమంటే ప్లినీ కళింగ త్రివిభాగాల ప్రస్తావన చెయ్యడం బట్టి. అంటే, గంగారైడ్స్ కళింగ, మాక్కోకలింగ, కళింగ అని మాక్కోకళింగకు మోదద/ మోదగె - లింగ రూపాంతరాలు. ఇవి త్రికళింగను సూచిస్తాయి. ఇక రాజకీయ పరిణామాలకు వస్తే మఠారసుల నశుల బస్తర్ - కోరాపుట్ ప్రాంతాన్ని ఆక్రమించుకున్నపుడు దాన్ని త్రికళింగగానే గుర్తించారు. కాని త్రికళింగను కళింగ మూడు స్థూల విభాగాలుగా గుర్తించడమే ధర్మం. ఏమంటే కళింగ పర్వత ప్రాంతానికి సంబంధించి గిరికళింగ అనీ, కళింగ విషయ అనీ ప్రస్తావించడం కనిపిస్తుంది. అంతేకాని త్రికళింగను పర్వత భూభాగంగా పరిగణించడం సమంజసం కాదు (ఎన్.ఎస్. రామచంద్రమూర్తి, సేన్ ప్రభృతులు సంపాదకత్వంలో 170-171).

"అహనానురు" అన్ని తమిళకృతి ఉంది. ఇది క్రీ.శ. తొలి శతాబ్దాలనాటి సంగం కాలపు సంకలిత గ్రంథం. చిత్తూరు ప్రాంతాన్ని వెంగడం అని ఈ గ్రంథం ప్రస్తావిస్తోంది. గ్రీకు భూగోళ శాస్త్రవేత్త టోలెమీ ఈ ప్రాంతాన్ని "అరువనోయి" అని పిలిచాడు (సంపత్ 1985:2).

## నదులు, కొండలు

ఈ కాలం నాటి శాసనాల్లో ఆంధ్రా ప్రాంతం ఉన్న నదులు గురించీ, కొండల గురించీ ప్రస్తావనలు వున్నాయి. మాధవవర్మ (రెండవ లేదా నాల్గవ) గోదావరి నది దాటినప్పుడు జయించాలన్న కోరిక పుట్టింది. ఆ నేపథ్యంలో గోదావరి నది

ప్రస్తావన పొలమూరు పత్రాల్లో ఉంది (జిఎహెచ్ ఆర్ ఎస్ VI : 19 19 పుట). కృష్ణానది ప్రస్తావన ఎప్పుడో ఖారవేలుని కాలంనాడే వుంది. ఆయన హథిగుంఫ శాసనంలో తన దండయాత్రలలో కన్వ – బెమ్న తీరం దారినే వెళ్లినట్టు చెప్పుకున్నాడు (ఇఐ XX : 71 పుట). దీన్ని వెయిన్ – గంగ ఉపనది కృష్ణానదిగా సాదృశ్యం చెయ్యడానికి వి.వి. మిరాశి చూశారు. గాని అది కృష్ణానదే కాని వేరేది కాదని పండితులు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో క్రీ.శ. అయిదో శతాబ్దం మలిశాసనాల్లోకూడా ఇది కృష్ణా –పెన్నా లేదా కృష్ణవేణి గానే ప్రసిద్ధం. మఠార రాజు శక్తివర్మ రాజ్యం సరిహద్దుగా ఇది ఉందని అతని తనయుడు ప్రభంజన వర్మ నింగోడి దాన పత్రంలో చెప్పాడు (ఇఐ XXX : 112 పుటలు). పల్లవ తొలి దాన పత్రం ఒక దాంట్లో సుప్రయోగ నది ప్రస్తావన ఉంది. ఇది పెన్నార్ నదిగా గుర్తించారు. (జె.ఎమ్.యు XII : 135).

శాసనాల్లో ప్రసక్తమైన పర్వతాల్లో కొన్ని ఈ ప్రాంతంలోవేనని చెప్పవచ్చు. గౌతమీ పుత్ర శాతకర్ణి "నాసిక ప్రశస్తి"లో తను చకోర ప్రభువునని చెప్పుకున్నాడు, అది మహేంద్ర. సీతగిరి శ్రీపర్వతం అని (కర్నూలు జిల్లా శ్రీశైలంగాని, నాగార్జునకొండ శ్రీపర్వతంగాని) కొందరంటారు. శ్రీపర్వత స్వామి విష్ణు కుండినుల ఇలవేల్పు. ఈస్వామి శ్రీశైలం శివమల్లికార్జునుడని కొందరు పండితులు భావిస్తారు (శంకరనారాయణన్ 1977–141). కొందరు శివుడనీ, కార్తికేయుడనీ లేదా బుద్ధ అవతారంలో విష్ణువు అనీ భావిస్తారు (హనుమంతరావు 1995 : 184పుట; వెంకటరమణయ్య 1975 : 28). చకోరం తూర్పు కనుమలలోని పర్వతశ్రేణుల్లో ఒకటి కావచ్చు. మహేంద్ర మరింత ప్రసిద్ధం. ఏమంటే గోకర్ణస్వామి, కళింగ తూర్పుగాంగుల కులదైవం, ఇక్కడ ప్రతిష్ఠితం అయాడు. ఈ కొండ ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లాకు ఒరిస్సా గంజాం జిల్లాకు సరిహద్దులో వుంది. ఈ పర్వత శ్రేణులేకాక త్రికూటమలయ ప్రస్తావనా వుంది. ఈ ప్రస్తావన విష్ణుకుండిన పాలకుడు మూడో మాధవవర్మ ఈపూరు పత్రంలో (11 సంకలనం) ఆయన పాలనా ప్రాంతంగా వుంది (ఇఐ XVII : 337 పు.). ఇది ముక్కాలు ముప్పేసం గుంటూరుజిల్లా నరసరావుపేట తాలూకా కోటప్పకొండే అయివుంటుంది. ఇక్కడ శివుణ్ణి త్రికూట స్వామిగా కొలుస్తారు (కృష్ణారావు 1942 : 430 – 32).

## పాలనా విభాగాలు

రాజ్యాన్ని ప్రాంతాలవారీగా విభజించారు. ఈ విభాగంపేరు, మరో విశేషణం కలిసి ఈ విభాగాల పేర్లుగా వుండేవి. కాలక్రమేణా ఆ పేర్లలో మార్పువచ్చింది. శాతవాహనుల నాటి హార, రఠ క్రీ.శ. నాల్గో శతాబ్దందాకా కొనసాగాయి. కాని హారంబదులు రఠ్ఠ, రఠ, రాష్ట్ర అని వచ్చాయి. అంటే పెద్ద విభాగం. హార అసలు ప్రాముఖ్యం కోల్పోయి విషయంలో అంతర్భాగంగా మారింది. గుద్ర – వార (హార) విషయలాంటి ఉదాహరణల్లో ఇది కనిపిస్తుంది (ఎస్.ఎస్.ఆర్.మూర్తి 1985 : 26).

రఠ్ఠ, రఠ అన్నది రాష్ట్రాన్ని సూచిస్తుంది. పెద్ద భూభాగ విభజన. ఈ పదం ఇక్ష్వాకుల కాలంనుంచి తొలిపల్లవుల నుంచి, మఠారసులు వగైరాల నుంచి వ్యవహారంలోకి వచ్చింది. భూఖండ విభాగాలకి ఈ మాట వాడడానికే ఎక్కువ మొగ్గు చూపేవాళ్లు. రాష్ట్ర ఉపవిభాగాలు విషయ, భోగ – ఇవి క్రీ.శ. అయిదో శతాబ్దం నుంచీ వాడుకలోకి వచ్చాయి (ఇదే ఆధారం : 27).

కొన్ని మాటలు, "పథ" లాంటివి పెద్ద ఎక్కువగా వాడకంలో లేవు. క్రీ.శ. నాల్గో శతాబ్దంనాటి మైదవోలు శాసనంలో అమ్మపథ లేక దేశ (ఇఐ VI : 84) ప్రస్తావితం అయింది. క్రీ.శ. అయిదో శతాబ్దం నాటి విష్ణుకుండిన పత్రాల్లో వేల్పూరు దేశ అని వుంది (ఇఐ XXXVII : 125).

అయితే "భోగ" కళింగ ప్రాంతంలోనూ, గుంటూరు జిల్లాలోనూ కనిపిస్తూనే వుంది. క్రీ.శ. ఏడో శతాబ్దం తర్వాత కనుమరుగైంది. "విషయ" అలా కాకుండా మధ్య యుగాలలో కూడా వాడుకలో కనిపిస్తూనే వుంది (ఇవాళ్టి జిల్లాలలాగా కొంచెం ఎక్కువ భూభాగానికి వర్తించే మాట ఇది).

తొలి చారిత్రక దశలో క్రీ.శ. ఆరో శతాబ్దంలో భూభాగ అంత్యప్రత్యయంగా "నాడు" అనే మాట కనిపించింది (ఇఐ XXVII : 233 హెచ్). తెలుగు చోళుల కాలంలో రేనాడు అన్న మాటని ప్రస్తావించుకోవచ్చు. చిత్తూరు, నెల్లూరు జిల్లాల దక్షిణ మండలాల్ని ఏలిన పల్లవుల నాటి "నాడు" ఉపవిభాగాలుగా కోట్టం, అర్రూర్, నాడు, తిరువేంగడకొట్టం అని పేర్కొనడం జరిగింది (ఎన్.ఎస్.ఆర్.మూర్తి 1985 : 29).

కళింగప్రాంతంలో "మదంబ" అన్న పదం వుంది. ఇందులో పదకొండు గ్రామాలు వుంటాయి. ఇదో చిన్న ప్రమాణం (ఇదే ఆధారం 28). కళింగకు మాత్రమే పరిమితం అయిన మరో నామం "వర్తని". నదికి దగ్గరగానో లేదా జంతుజాలం వున్న ప్రాంతానికి సంబంధించో వున్న ప్రాంతాన్ని ఇలా వ్యవహరించేవారు (ఇదే ఆధారం : 90).

ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర – కళింగ ప్రాంతాల్ని పాలించిన వంశాలకింద వున్న రాజ్యాల గురించీ, వాటి భూభాగాల విస్తరించుకున్న వివరాల గురించీ మౌర్య, శాతవాహనుల కాలం నుంచి విష్ణుకుండినుల దాకా ఆయా అధ్యాయాల్లో చెప్పుకోవడం జరిగింది. పాలనా విభాగాలు ఏమిటేమిటో వాటిగురించే ఇకముందు చెప్పుకోబోతున్నాం.

**రర్థ/ రాష్ట్ర :** శాతవాహన శాసనాల్లో ప్రస్తావించిన అతి ప్రాచీన విభాగం శాతవాహనహార. మహారథులు హార విభాగాల అజమాయిషీ చూసేవారు. వాటిలో ఆంధ్ర ప్రదేశ్‌కు బయట చాలా వున్నాయి (ఇఐ XIV : 153, ఎస్.ఎస్.ఆర్.మూర్తి 1985 : 26). తరవాత శతాబ్దాల్లో కూడా హార కొనసాగింది. అయితే ఇక్ష్వాకు పాలనతో మొదలై శాతవాహన అనంతర కాలంలో రర్థ/ రాష్ట్ర అనే మాట ఎక్కువ వాడకంలోకి వచ్చింది. హార, రర్థ/ రాష్ట్రలో ఉప విభజన అయింది.

**శాతవాహన హార :** మలి శాతవాహన దశలో, క్రీ.శ. రెండో శతాబ్దం నాటి మైక్‌దోని శాసనంలో (ఇఐ XIV : 153) శాతవాహనహార అన్న విభాగం ప్రస్తావన వుంది. ఇది ఆగోడి పరిసరాల్లోని కృష్ణా – తుంగభద్ర అంతర్వేదికి, కర్ణాటకలోని ఈనాటి బళ్లారిజిల్లా భూభాగానికి చెందిందని గుర్తించారు. క్రీ.శ. నాల్గో శతాబ్దం (ఇఐ 1:1–5) నాటి పత్రాల్లో ప్రస్తావితం అయిన శాతహని రర్థ పైన చెప్పుకున్న ప్రాంతాలే.

క్రీ.శ. మూడో శతాబ్దం పత్రాల్లో కమ్మనక రర్థ ప్రస్తావన వుంది (ఎ.ఎస్.ఎస్.ఐ 1 : 110). రర్థ ఉప విభాగాన్ని కవచక్ర భోగ అనేవారు. కమ్మనక రర్థ క్రీ.శ. అయిదో శతాబ్దం నాటికి కరమ్మ రాష్ట్రగా పరివర్తన చెందింది (ఇఐ XV : 248). కరమ్మ రాష్ట్ర ప్రస్తావన వున్న శాసనాలు కృష్ణానదీ దిగువ ప్రాంతం జగ్గయ్యపేట మండలం, దక్షిణాన తీరమైదానాల్లో గుండ్లకమ్మ నది భూభాగాల్లో విస్తరించి వున్నాయి.

**ముండారాష్ట్ర (ఇఐ XXIV : 296 పుట) :** క్రీ.శ. అయిదో శతాబ్దంనాటి పల్లవ పత్రాల్లో మొట్టమొదటగా దీని ప్రస్తావన కనిపిస్తుంది. తర్వాత పల్లవ సింహవర్మ శాసనాల్లో కనిపిస్తుంది (క్రీ.శ.711). ఇందులో మేల్‌ముండ రాష్ట్రం ఉత్తరాదిన గుండ్లకమ్మనది మైదానాల్ని, దక్షిణాన పెన్నార్ నదీ ప్రాంతాన్ని, పశ్చిమాన వెలిగొండలు భాగాన్ని, తూర్పున బంగాళా ఖాతాన్నీ తెలియచేస్తుంది ఎస్ఎన్ఆర్‌మూర్తి (1985 : 103). ముండా గురించి విష్ణుపురాణ ప్రస్తావనను ఉల్లేఖించారు. ఈ రాష్ట్రానికి ముండా అనే ప్రజల్నిబట్టి ముండారాష్ట్రం అని పేరు వచ్చిందని చెప్పారు. ఈ ప్రజలు ఖారియ, జాంగ్, సవర, గడబ లాంటి ముండా భాషలు మాట్లాడేవాళ్లు (కె.ఎ.ఎన్.శాస్త్రి 1988 :161).

**వెంగోరాష్ట్ర :** పల్లవ సింహవర్మ అనే అతని మంగదూర్ శాసనంలో దీని ప్రస్తావన వుంది (ఐఎ V : 154 పుట). ఇది వెంగి ప్రాంతం అని కొన్ని సందర్భాల్లో సాదృశ్యం తెచ్చినా ఇది వేంగడం ప్రాంతం అని భావించడమే న్యాయం. ప్రసిద్ధ తమిళ సాహిత్యంలో తమిళనాడు ఉత్తరాది చివరి భాగాల ప్రాంతం ఇది. చిత్తూరుజిల్లా తిరుపతి ప్రాంతంగా దీన్ని చెప్పవచ్చు (కృష్ణారావు 1942 : 236 – 237).

**ప్లక్కిరాష్ట్ర :** క్రీ.శ. ఆరో శతాబ్దం నాటి విష్ణుకుండిన శాసనంలో (ఇఐ VII : 133) ప్లక్కి రాష్ట్ర ప్రస్తావన వుంది. విజయనగరం
జిల్లాలోని బొబ్బిలి ఉత్తరాదిన, విశాఖపట్టణంజిల్లా అనకాపల్లి దాకావున్న భాగం ఇది. దీనిముఖ్యపట్టణం ప్లక్కి బొబ్బిలి మండలంలో ప్లక్కి
**దేవరాష్ట్ర :** దీని ప్రస్తావన సముద్రగుప్తుని అల్లహాబాద్ శాసనంలో వుంది (సిఐఐ III. నం. 1 : 7). ఇందులో విశాఖపట్నంజిల్లా
గోలుగొండ ఏజన్సీ నుంచి తూర్పుగోదావరిజిల్లా పిఠాపురందాకా విస్తరించిన భూభాగం వుంది. దేవపుర ప్రధానపట్టణం,
బహుశా ముఖ్యపట్టణం కూడా. కళింగరాజు అనంతవర్మ శాసనంలో దీని ప్రస్తావన వుంది.

దేశ సాధారణం పెద్దభాగం. విష్ణుకుండినుల కాలంలో చిన్న ప్రాంతాలకు వాడేరు.
**వేల్పూరు దేశ :** గుంటూరుజిల్లా శావల్యాపురం మండలంలోని వేల్పూరులో రెండో మాధవవర్మ శాసనం లభ్యమైంది. ఇందులో
వేల్పూరుదేశ ప్రసక్తి వుంది. అంచేత క్రీ.శ. అయిదో శతాబ్దంలో వేల్పూరు పరిసర ప్రాంతాన్ని వేల్పూరు దేశ అన్నారు (ఇఐ
XXXVII : 125).

**కుదురుహార విషయ :** దీని అతిప్రాచీన. ప్రస్తావనలు క్రీ.శ.మూడు నుంచి అయిదు శతాబ్దాలదాకా వెలువడిన శాసనాల్లో
కనిపిస్తాయి. దీన్ని కుద్రహార అనీ, తర్వాత కాలంలో క్రీ.శ. ఏడో శతాబ్దంలో గుద్రహర అనీ రాసేవారు (ఇఐ VI : 315, XXXI:
7; ఐ.ఎ. XIII : 137). దీని ముఖ్యపట్టణం కృష్ణాజిల్లా గూడూరు మండలంలోని గూడూరుగా గుర్తించారు. ఇది దక్షిణాదిన
కృష్ణానది నుంచి ఉత్తరాన పశ్చిమ గోదావరి జిల్లా కొల్లేరు సరస్సుదాకా విస్తరించుకుంది.

**గుడ్డవాడి విషయ :** క్రీ.శ. అయిదో శతాబ్ది నుంచి విష్ణుకుండిన శాసనాల్లో ప్రస్తావితం అయింది (జెఎహెచ్ఆర్ఎస్ VI : 17;
ఇఐ XIX : 25). గుడ్డవాడి విషయ తూర్పు గోదావరి జిల్లాలో గోదావరి, ఏలేరు మధ్య భూభాగానికి వర్తిస్తుంది.

**పగునార విషయ :** పృథ్వీ మహారాజు దండివాడ దాన శాసనంలో ఆ గ్రామం పగునో విషయలో వున్నట్టు పసక్తం అయింది
(ఇఐ XXIII : 96 - 97). ఈ ప్రాంతం ఈనాటి పశ్చిమగోదావరిజిల్లా భీమవరం, నరసాపురం, తణుకు ప్రాంతం, కృష్ణాజిల్లా
కైకలూరు ప్రాంతం చేరివున్న భూభాగం అని బి.వి.కృష్ణారావు అంటారు (కృష్ణారావు 1942 : 551 – 52).

**పరువి విషయ :** పరు/ పరువి విషయ ప్రస్తావన బాణుల అయిదో శతాబ్దినాటి పత్రాల్లో వుంది. అనంతపురం జిల్లా వలిగ మండలంలోని పరిగి దీని ముఖ్య పట్టణం. పెన్నానది పర్వతశ్రేణి నుంచి దక్షిణాన హిందూపురం మండలం దాకా వున్న భూభాగం దీనికిందకి వస్తుంది (ఇఐ XXIV : 234 ఎన్.ఎస్.ఆర్.మూర్తి, 1985 : 118).

**నత్రివతి :** ఒక్కి నత్రిపతిగా ప్రస్తావితం అయిన (ఇఐ IV : 192) ఈ ప్రాంతం విషయ అయివుండొచ్చు. ఏమంటే క్రీ.శ. అయిదు నుంచి ఆరు శతాబ్దాల దాకా విష్ణుకుండినుల రాజ్యంలో పాలనా విభాగంగా వున్నది విషయ అనేదే. ఇది కృష్ణాతీరంలో వుంది. ఈనాటి కంచికచర్ల మండలం, జగ్గయ్యపేట, వతవి మండలాలు. ఇవి కృష్ణాజిల్లాలో, ఖమ్మంజిల్లా మధిరలో వున్నాయి (ఎన్.ఎస్.ఆర్.మూర్తి 1985 : 104 - 106).

**నలవాది విషయ :** నల అనే పాలక వంశం ఉండేది. వాళ్లు కర్నూలు జిల్లా తుంగభద్ర నది దక్షిణప్రాంత ప్రభువులు. తూర్పున నందికోట్కూరు మండలం నుంచి దక్షిణాన ఆలూరు, డోన్ మండలం దాకా, పశ్చిమాన ఆదోని దాకా ఉన్న భూభాగానికి పాలకులు. ఆ రకంగా ఈప్రాంతం నలవాది అని పేరు పొందింది. నలుల్ని చాళుక్య మొదటి కీర్తివర్మ క్రీ.శ. 597-98లో జయించాడు (జెబిబి ఆర్ ఎఎస్ XVI : 225; ఇఐ XXII : 24).

**పెడెకల్ విషయ :** క్రీ.శ. ఏడో శతాబ్దంలో చాళుక్యుల బాదామి శాసనంలో పెడికల్ విషయ ప్రస్తావన ఉంది. ఇది కర్నూలు జిల్లా నంద్యాల, పాణ్యం, మహానంది, సిరివేల్, కోయిలకుంట్ల, ఔక్, బనగానపల్లె, ధోన్, బేతంచెర్ల మండలాల్ని ఆశ్లేషించుకుని ఉంటుంది (జెఒఆర్ X : 27; ఇఐ XXXIII : 31). "ఈ భూభాగానికి పేరునిచ్చిన పెడెకల్ లేదా పెదకల్ బహుశా ధోన్ తాలూకాలోని మెడెకల్లు అయివుండాలి" అని ఎన్.ఎస్.ఆర్.మూర్తి అభిప్రాయం (ఎన్ఎస్ఆర్ మూర్తి 1985 : 120). ఇప్పుడిది కర్నూలు జిల్లా బేతంచెర్ల మండలంలో ఉంది)

**ప్లక్కివిషయ :** ప్లక్కిరాష్ట్రమే ప్లక్కివిషయగా క్రీ.శ. ఐదో శతాబ్దినాటి శాసనాల్లో ఉంది (ఇదే ఆధారం : 124).

**తెల్లవల్లి విషయ :** క్రీ.శ. ఆయిదు, ఆరు శతాబ్దాల ఉత్తరార్థంలో తూర్పుగాంగుల శాసనాల్లో తేళ్లపల్లి విషయ ప్రస్తావన ఉంది. దీని ముఖ్య పట్టణం తేళ్లపల్లి. ఇవి విజయగనరం జిల్లా శృంగవరపు కోట మండలంలోని కొండపాలెం దగ్గరున్న తేళ్లగముడిగా గుర్తించారు. ఈ విభాగం పరిధి విశాఖపట్నం జిల్లా అనంతగిరి, దేవరపల్లి మండలాల దాకా ఉంది (ఇ.ఐ.XXIII : 57).

**తూరుమార విషయ :** క్రీ.శ. ఏడో శతాబ్దంనాటి చాళుక్య శాసనంలో దీని ప్రస్తావన ఉంది (ఎస్ఐఐ X, నం.23). ఇది అనంతపురం జిల్లా గుత్తి, తాడిపత్రి, యాడికి, పెద్దవదుకూర్, పెద్దవప్పూర్ సింగనమల మొదలైన మండలాలు ఉన్న ప్రాంతం.

**వరాహావర్తని విషయ :** క్రీ.శ. ఏడో శతాబ్దం (ఎఆర్ఇ 1924, నం.2) నాటి తూర్పుగాంగ శాసనాల్లో ప్రస్తావితం. ఇది వరాహ నది భూభాగంగా గుర్తించారు. అంటే గోలుగొండ కొండలనుంచి బంగాళాఖాతం దాకా ఉన్నప్రాంతం (ఇఐ XI : 149).

**చాళుక్య విషయ :** ఈ విషయ ప్రస్తావన చాళుక్య రెండో పులకేశి దశలో కనిపిస్తుంది. (ఎపియస్ 6:40) ఇది కృష్ణా తుంగభద్ర అంతర్వేది ప్రాంతం అయివుండాలి. ఈనాటి మహబూబ్ నగర్, కర్నూలు జిల్లాలు ఇందులో ఉంటాయి.

**దంతీయవాగుభోగ :** ఆరో శతాబ్దంలో దీని ప్రస్తావన కనిపిస్తుంది. శ్రీకాకుళం జిల్లా పెద్ద సౌలాపురం పరిసర ప్రాంతంగా గుర్తించారు (ఎస్ఎన్ఆర్ మూర్తి 1985 : 57).

**మహేంద్రభోగ :** క్రీ.శ. అయిదో శతాబ్ది శాసనాల్లో కనిపిస్తుంది (ఇఐ XXVI : 132). ఇవి విశాఖపట్నం జిల్లా గోలుగొండ మండలం ప్రాంతం. మహేంద్రగిరి శ్రేణి పేరు మీద ఈ పేరు వచ్చి ఉంటుంది.

**పట్టణ భోగం :** క్రీ.శ. ఆరో శతాబ్దంనాటి శాసనాల్లో పట్టణ భోగం ఖరపురి మదంబలో భాగంగా ప్రస్తావితం అయింది. ముఖలింగం ప్రాంతంగా గుర్తించవచ్చు (ఎస్.ఎస్.ఆర్ మూర్తి 985 : 119).

**కవచకారభోగ :** కరమ్మ రాష్ట్రం విభాగం అంటే కమ్మనక రక్తభాగం. కవచకార వృత్తిని బట్టి ఈ నామం వచ్చి ఉంటుంది. ఇది చెందులూరు పరిసర ప్రాంతం అని చెప్పవచ్చు. అంటే అద్దంకి దిగువనుంచి గుండ్లకమ్మ నదీతీరం దారినే ఒంగోలు దాకా ఉన్న మైదాన ప్రాంతం. ప్రకాశం జిల్లాలో ఉంది (ఇఐ XII : 233 పుటలు).

**క్రోష్టుకార రూప, వరాహ :** కళింగ ప్రాంతంలో ఈ విభాగాలు శ్రీకాకుళం జిల్లా వరాహ నదికి దగ్గరగా ఉన్నాయి. వరాహవర్తని అనేపేరు వరాహ నది నుంచి వచ్చిందని మూర్తి అభిప్రాయం. దీనికితోడు ఆపరిసరాల్లో అడవి పందులూ ఎక్కువే. క్రోష్టకార అనేది నక్కలవేరుని బట్టి వచ్చింది. రూప అంటే అడవి జంతువులు. అంచేత సమీప విభాగాలు, శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం, నరసన్నపేటమండల విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండల స్థానిక భౌగోళిక పరిసరాల్ని విశిష్టం చేస్తున్నాయి (ఎన్.ఎస్.ఆర్.మూర్తి 1985:90-92)

## స్థావరాలు (Settlements)

ద్వితీయ శ్రేణి పాలక ప్రాంతాల/ రాజ్యాల రాజధానుల గురించి శాసనాల్లో ప్రస్తావనలు ఉన్నాయి. అవేమిటి అన్న అంశాన్ని చూద్దాం.

**ధమ్మకడ, ధమ్మకటక :** క్రీ.పూ. మూడవ శతాబ్దం శాసనంలో ధమ్మకడ ప్రస్తావన ఉంది. క్రీ.పూ. మొదటి శతాబ్దం నుంచీ ధమ్మకటక, ధాన్యఘట అనే పదాలు కనిపిస్తున్నాయి (ఎస్ఎస్ఆర్ మూర్తి 1985:261). ఇది గుంటూరు జిల్లా అమరావతి మండలంలోని ధరణికోటగా పోల్చారు. ఇదొక నగర కేంద్రం. మలిశాతవాహన రాజధాని. నగర కేంద్రంగా ప్రభుత్వ ధాన్యాగారాలు ఉన్న వ్యవసాయకేంద్రంగా ఉంటూనే వచ్చింది.

**కందరపుర :** ఆనందగోత్రపాలకుల రాజధాని. గుంటూరు జిల్లా నకరికల్లు మండలంలోని చేజెర్లగా గుర్తించారు (ఎస్ఐఐ 6, నం.594).

**వేంగిపుర :** శాలంకాయనుల రాజధాని. ప్రాచీన చారిత్రక దశలో గుర్తింపు పొందిన నగరం పశ్చిమ గోదావరిజిల్లా పెద్దవేగి మండలంలోని పెద్దవేగి అని అంటున్నారు.

**కళింగనగర :** కళింగను పాలించిన తూర్పుగాంగుల రాజధాని, శ్రీకాకుళంజిల్లా జూలుమూరు మండలంలోని లింగం అంటున్నారు (ఇఐ XII : 1 పుటలు).

**విజయపురి :** ఇక్ష్వాకుపాలకుల రాజధాని. ఇవాల్టి విజయపురి నాగార్జునకొండ ప్రాంతం . ఇది నాగార్జునసాగర్ ఆనకట్ట నీటిలో మునిగిపోయింది (సర్కార్ 1980 ఇఐ XXXVI : 273).

**కాంచీపుర :** తమిళనాడులోని ఈనాటి కంచి. పల్లవ పాలక వంశీయుల రాజధాని (మహాలింగం 1969:2)

**పిష్టపుర :** మధారసుల ముఖ్య పట్టణం. ఇవాల్టి తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం మండలం పిఠాపురంగా గుర్తించారు (ఇఐ XXXIII : 56).

**సింహపుర :** పితృభక్త కుటుంబం సింహపుర రాజధానిగా పాలించింది. ఇది శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం మండలంలోని సింహపురం అని గుర్తించారు (ఎన్.ఎస్.ఆర్.మూర్తి 1985 : 14).

**దేవపుర :** మధ్యకళింగను పాలించిన వసిష్ఠ కుటుంబ రాజధాని దేవపుర. విశాఖపట్నం/ విజయనగరం జిల్లాల్లోని దేవద అంటున్నారు. (ఇదే ఆధారం 58).

**దంతపుర :** తొలిగాంగ రాజుల ద్వితీయ రాజధాని దంతపురం. శ్రీకాకుళంజిల్లా కోటబొమ్మాళి మండలంలోని దంత ఇదేనని అంటారు (ఇదే ఆధారం : 17).

**చిప్పిలి :** క్రీ.శ. ఆరో శతాబ్దం మధ్య నుంచీ రేనాడు చోళుల రాజధాని చిప్పిలిలో ఉండేది. కడపజిల్లా కమలాపురం మండలంలోని పెద్దదాచేపల్లి ఇదే నంటారు (పరబ్రహ్మశాస్త్రి 1974 : 9-10).

**పోదన :** తొలిసాహిత్యంలో పోదన అస్మక జనపద రాజధానిగా ప్రస్తావితం అయింది. ఇది నిజామాబాద్ జిల్లా బోధన మండలంలోని బోధన్ అంటారు (ఇఐ VIII : 62 జె.ఒ.ఆర్ XII : 260 పుటలు).

**ప్లకి :** ప్లాకి రాష్ట్ర లేక విషయ ముఖ్యపట్టణం ప్లకి. ఇది విజయనగరంజిల్లా బొబ్బిలిమండలంలోని వక్కి అని గుర్తించారు (ఇఐ VII : 133 పుటలు).

**సాతానికోట :** ఇటీవల జరిపిన తవ్వకాలలో సాతానికోట గ్రామంలో శాతవాహన కాలంనాటి దుర్గనగరం వెలుగులోకి వచ్చింది. ఇది క్రీ.శ. మొదటి శతాబ్దం నాటిది. ఇది (ఏఆర్ఇ 1961 : బి 86; గోష్ 1986) మ్యాకదాని శాసనంలో ఉన్న శాతవాహన హార రాజధాని అయివుండచ్చు.

**అసనపుర :** ఇదే పిష్టిపురం/ పిఠాపురం/ అన్నవరం, ఆచళ్లపురం అంటూ రకరకాలుగా చెపుతూ వచ్చారు. ఇది జీలకర్ర గూడెం దగ్గరున్న అసినగూడం అని ఎన్.ఎస్.రామచంద్రమూర్తి వాదిస్తారు. ఇక్కడ ఆర్య సంఘానికి చెందిన మహావిహారాన్ని విష్ణుకుండి విక్రమేంద్రవర్మ స్థాపించాడు. మహానగర పర్వతం ఈ నాటి గుంటుపల్లి ఆర్య సంఘ మహా చైత్యాలతో, విహారాలతో అప్పటికే నిండిపోయి ఉంది. ఇది అసనగూడెం దగ్గర ఉంది. అదీగాక విష్ణుకుండిన విక్రమేంద్రవర్మ దాన పత్రం లభించిన చోటు పతంగి గూడెం, కాళ్ల చెరువు శివారులో ఉంది. ఇది అసనగూడేనికి బాగా దగ్గర్లో ఉంది. వీటన్నింటిని బట్టి చూస్తే అసనగూడెమే ప్రాచీన అసనపురం అనిపిస్తుంది. ఇక్కడనే విష్ణుకుండిన విక్రమేంద్రవర్మ ఆర్యసంఘ మహావిహారాన్ని స్థాపించాడు. తర్వాత క్రీ.శ. ఏడో శతాబ్దంలో ఇది ప్రఖ్యాత ఘటక స్థానంగా మన్నన పొందింది (రామచంద్రమూర్తి : 172 :73. నేన్ ప్రభృతుల సంకలనంలో 2004).

**References**


Hanumantharao, B.S.L. (1995), *Socio-Cultural History of Ancient and Medieval Andhra* (Hyderabad).

Dutt, K. Iswara (1965), *Prachinandhra Caritrika Bhugolamu* (Hyderabad).

Krishnarao, B.V. (1942), *History of the Early Dynasties of Andhradesa* (Chennai).

Mahalingam, T.V. (1969), *Kanchipuram in South Indian History* (Bombay).

Mangalam, S.J. (1986), *Historical Geography and Toponyms of Andhra Pradesh* (New Delhi).

Murthy, M.L.K. (ed.) (2003), *Pre and Proto-historic Andhra Pradesh up to 500* BC (Hyderabad).

Murthy, S.S.R. (1985), *A Study of Telugu Place Names* (Delhi).

Nilakanta Sastri, K.A. (1988), *History of South India* (New Delhi).

Parabrahma Sastry, P.V. (1974), 'Pedacheppali Plates of Srikantha Chola', *Epigraphia Andhrica*, Vol. IV, pp. 9–10.

Ramachandra Murthy, N. (2004), 'Pattagandigudem Grant of Vishnukundi Vikramendra Varma', in Sen *et al.*, *The BSL Commemoration Volume.*

Sankaranarayanan, S. (1977), *The Vishnukundins and Their Times* (New Delhi).

Sampath, M.D. (1985), *Chittoor through the Ages* (Delhi).

Sarkar, H. (1980), *Nagarjunakonda* (Delhi).

Sen, Aloka Parasher, *et al.* (2004), '*Kevala-Bodhi*, Buddhist and Jain History of the Deccan', *The BSL Commemoration Volume.* (Delhi).

Somasekhara Sarma, M. (1938), 'The Butchireddipalem Plates of Pallava Simhavarman II', *Journal of the Madras University*, Vol. XII, p. 135.

Venkataramanayya, N. (1975), *The Vishnukundins* (Chennai).


* * *

అధ్యాయం - 15

# ప్రాచీన కాలంనుంచి క్రీ.శ. 300 దాకా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక పటం

◆ బి.రాజేంద్రప్రసాద్ ◆

వేదకాలం ముగిసే నాటికి మధ్య గోదావరి ప్రాంతంలో ఆంధ్రుల, అస్మకుల ప్రస్తావన రావడమే ఆర్యధర్మం ఆశ్లేషించుకున్న దానికి సూచన. దీనికి సంబంధించిన పురావస్తు శాస్త్ర ఆధారలేమీ దొరకలేదు. గోదావరి ప్రాంతంలో బౌద్ధమతవ్యాప్తి బావరి ఐతిహ్యంతో సంధించుకుని ఉంది. అతను కోసల బ్రాహ్మణుడు, బుద్ధుని శిష్యుడు. శ్రావస్తి వదలి అస్మక ప్రాంతంలో స్థిరపడాలని వచ్చాడు. జైనమతం క్రీ.పూ. నాల్గో శతాబ్దంలో ఆంధ్రలో ప్రవేశించింది. చంద్రగుప్త మౌర్యుని గురించిన అనుచాన వృత్తాంతానికీ దీనికీ సంబంధం ఉంది. అతను భద్రబాహుతో కలసి శ్రావణ బెళగోళకి వలస వచ్చాడు. శ్రీశైలానికి ఎదురుగా చంద్రగుప్తపట్టణం ఉంది అన్నగాథ, బహుశా క్రీ.పూ. నాల్గో శతాబ్దం నాటిది అని సూచిస్తుంది (హనుమంతరావు 1993 : 152: 153).

ప్రాచీన చారిత్రక దశ ఉషోదయంలో సంస్కృతిని రూపొందించిన అంశాలు ఆవిర్భవించనారంభించాయి. ఇనుప యుగపు సాంస్కృతిక లక్షణాలు: జంతుఆరాధన, పితృదేవతారాధన, కర్మకాండలు, మృతులకు స్మారక చిహ్నాలు స్థాపించడం, మరణానంతర జీవితం పట్ల విశ్వాసం, మాంత్రిక - ధార్మిక ఆచారాలు, ఆత్మసూచిక మొక్కుబడి ప్రతిమలు. అంటే గేదె, పొట్టేలు, ఏనుగు మొదలైనవి. ప్రతీకాత్మక వస్తువులు. అంటే శూలం లాంటివి. శూలాలు త్రిశూలాలు; మానవత్వారోపిత రూపాలు మాతృదేవతలు, లజ్జగౌరి, ఫలదాయక ఆరాధనలు ఇవన్నీ ఆవిష్కృతమై, ఇవాల్టికీ స్పష్టమైన ఆధారాలతో ఉన్నాయి.

ధనకడలో (అమరావతి) గోష్ఠి తోడ్పాటుతో, బహుశా అశోకుని అండదండలతోకూడా, స్థూపాలు, విహారాలు నిర్మించడం ద్వారా మహాసాంఘికను స్థాపించడం జరిగింది. లోతట్టు ఓడరేవు దగ్గర స్థాపించడం చూస్తే వాణిజ్య పరంగా బాగా లబ్ధికలుగుతుందన్న భావన వుండి వుండాలి. ఉత్తరాదిన తీరస్థ తోశాలి రాష్ట్రం ఉంది. అది బలమైన కేంద్రంగా రుజువైంది. లోతట్టు ప్రాంతంలో భట్టిప్రోలు, చందవరం లాంటిచోట్ల ప్రాచీన బౌద్ధ సంస్థలు వచ్చాయి. అవి సువర్ణగిరి వాణిజ్య మార్గం మీద ఉన్నాయి. గోదావరిలోయలో తీరం వారనే గుంటుపల్లి దగ్గర ఓ ఆరామాన్ని స్థాపించారు. అది కోసల రాజపథంమీద ఉంది. ఇంకా ఎగువకు, కళింగ తీర భాగంలో, క్రీ.పూ. మూడో శతాబ్దంలో దంతపుర శాలిహుండం, తోట్లకొండ లాంటి చోట్ల ప్రసిద్ధ బౌద్ధ కేంద్రాల్ని స్థాపించారు. కొంచెం తర్వాత క్రీ.పూ. ద్వితీయనుంచి ప్రథమ శతాబ్దాల దాకా భీమునిపట్నం, పోలవలస మొదలైన ప్రాంతాలు బౌద్ధ కేంద్రాలుగా వృద్ధిచెందాయి.

ధాన్యకటకం దక్షిణాన చిప్పిలికి వెళ్లే వాణిజ్య మార్గంలో మాలకొండ ఉంది. ఇక్కడ సహజమైన గుహలు ఉన్నాయి. క్రీ.పూ. రెండో శతాబ్దంలో బౌద్ధభిక్షువులు అక్కడ నివాసం వుండేటట్టు అవి ఆకర్షించివుంటాయి.

కర్నూలు జిల్లాలో ఎర్రగుడ్డ లేదా జొన్నగిరి, రాజుల మందగిరి ప్రాంతాల్లో మౌర్య శిలాశాసనాలు ఉన్నాయి. అక్కడ కనిపించిన విస్తృత మిట్టలవల్ల అవి ప్రసిద్ధం అయినా బౌద్ధ అవశేషాలు ఏవీ ఉన్నట్టు లేదు. అయితే వుండవచ్చునన్న విషయాన్ని కొట్టి పారెయ్యలేం.

మౌర్యుల కాలంలో, మౌర్యుల అనంతరం బౌద్ధ సంస్థలు విస్తరించుకుని ఉన్నాయి. అంటే బౌద్ధ మత వికాసానికి శ్రేణులకు (guilds), స్థానిక ప్రభువుల ఆదరణ ఉండేదన్నమాట.

సాహిత్యంలో కనిపించినట్టు జైనుల సన్నిధి కూడా ఇటీవలి పురావస్తు శాస్త్ర ఆధారాలవల్ల ధ్రువపడింది. అయితే, దీని గురించి రకరకాల వ్యాఖ్యానాలు ఉన్నాయి. వడ్డమానులో కనిపించిన అవశేషాలు జైనమతానికి చెందినవేనని టి.వి.జి.శాస్త్రి అన్నారు. తర్వాత దొరికిన ఒక శాసనం దీన్ని ధ్రువపరచింది. వడ్డమాను విహారాన్ని మహామేఘవాహన నిర్మించినట్టు అది తెలియచేస్తోంది. అక్కడ భిక్షువులు ఆర్య భిక్షు సంఘం వాళ్లు. మౌనధ్యానకర్మని, అనుష్ఠానాన్ని చతుర్విధ పర్యాయాలని వాళ్లు అభ్యాసంచేసేవాళ్లు. శాసనంలో ఉన్న వర్ధమానపురానికి వడ్డమాను అపభ్రంశరూపం (కృష్ణశాస్త్రి, 1992 : 2-10; టి. వి.జి.శాస్త్రి 1992; హనుమంతరావు 1993; (49-51).

క్రీ.శ. మొదటి శతాబ్దంలో మూలసంఘ జైన మతాధిపతి కొండకుంద ఆచార్యులు అనంతపురంజిల్లా కొనకొండ్లలో నివశించాడు. కుందుకుందాన్వయ వ్యవస్థాపకుడు ఈయనే. ఇది దక్షిణ భారతం అంతా వ్యాపించింది (హనుమంత రావు 1993: (60-63). తర్వాత ప్రముఖంగా చెప్పుకోవలసింది గుంటుపల్లి ఖారవేల శాసనం. గుంటుపల్లిలో, కనీసం స్వల్పకాలమే అయినా, జైనవిహారం వుందని దీని అంతరార్థం (ఇదే ఆధారం 147-149). కప్పారావు వేట దగ్గర మునులగుట్ట ఉంది. ఇది జైనుల ఆవాసం అని పండితుల భావం. అయితే, కచ్చితంగా చెప్పడానికి తగ్గ సహేతుక సాక్ష్యం లభ్యంకావడం లేదు. (జవహర్‌లాల్ 2001 : 134).

దక్షిణాదిన క్రీ.శ. తొలిశతాబ్దాలలో తొండైనాడు నుంచి బనవాసి జైనమతాన్ని స్వాగతించాడు. నగరంలోని సహజ గుహలే ఇందుకు దాఖలా (ఎ.ఘోష్. సంపాదకత్వంలో చంపకలక్ష్మి 1974:103).

క్రీ.శ. ఆరంభం నుంచి శాతవాహన, ఇక్ష్వాకు రాజులు ఆంధ్రను ఏలినపుడు బౌద్ధమతం ప్రబలంగా ఉండేది. అది అద్భుతంగా విస్తరించింది. అయితే, క్రీ.శ. తొలిశతాబ్దంలో పౌరాణిక బ్రాహ్మణ మతం పలుకుబడి పెరిగింది. దేవాలయాలు, బ్రహ్మదేయాల లాంటి వ్యవస్థలు ఇందుకు దోహదం చేశాయి.

అయినా, కృష్ణాలోయలో బౌద్ధమతాలు క్రీ.శ. ప్రథమ, ద్వితీయ శతాబ్దాలలో అద్భుతంగా స్థాపితమవడం తప్పకుండా గమనించవలసిన అంశం. రోమన్ వ్యాపారం ఆంధ్రతీరానికి మారడం వల్ల, తూర్పు తీరంలో శ్రీలంక నుంచి తామ్రలిపి దాకా సమాచార, నావిక సముదాయం వృద్ధి చెందడంవల్ల ఇది సంభవం అయింది (రే. 1994 : 70పు. 136-43). తూర్పుతీరంలో తామ్రలిప్తినుంచి ఆంధ్రతీరప్రాంత స్థలాలదాకా వాణిజ్య సముదాయం వల్ల కృష్ణాలోయలో మాదిరిగానే కళింగ ప్రాంత స్థలాలు పెరగడానికి చోదకత కలిగింది. నూతన నీలమృణ్మయ పాత్రలు, గుబ్బల వస్తువులు, చక్రికపాత్రలు శాలిహుండంలో, తోట్లకొండలో, దంతపురం మొదలైన తావుల్లో కనిపించాయి. క్రీ.శ. తొలినాళ్లల్లో తూర్పు తీర లోతట్టు భాగంలో ఉన్న వాణిజ్య సంబంధాల్ని వెల్లడిచేస్తున్నాయి. అదీగాక రాజకీయ నాడీకేంద్రంగా ధాన్యకటకం ఉండేది. ఈ అంశాలవల్ల, వాణిజ్య మార్గం వార, స్థానిక ప్రభువుల కేంద్రాల్లోనూ అనేక బౌద్ధ సంస్థలు ఆవిర్భవించాయి. కృష్ణా లోయలోని ఘంటసాల, చేబ్రోలు, బుద్ధం, విజయపురి మొదలైనవి ఇలాంటివే. గోదావరి లోయలో పెద్దవేగి, ఆరుగొలను, కొడవలి, పిఠాపురం, తిమ్మవరం మొదలైనవి ఇలాంటివే. వంశధారలోయలో శ్రీకాకుళం, జామి రామతీర్థం ఇలాంటివే. శారదలోయలో తోట్లకొండ మొదలైనవి ఇలాంటివే. గుండ్లకమ్మ లోయలో దూపాడు, కుక్కుటపల్లి, మామికేశ్వరం, రామతీర్థం మొదలైనవి ఇలాంటివే. పెన్నార్ లోయలో రామతీర్థం, అదాపూర్, పెద్దచెప్పల్లి, పుష్పగిరి ఇలాంటివే. కాళంగి- స్వర్ణముఖిలోయలో కొణధూరు, దామరాయి ఇలాంటివే. మధ్యగోదావరి లోయలో కోటిలింగాల, వైష్‌గావ్, కొండాపురం ఇలాంటివే. మూసీనదీలోయలో ఫణగిరి, గాజులబండ, తిరుమలగిరి మొదలైనవి ఇలాంటివే.

కొణతూర్, దామరాయి మొదలైన చోట్ల బౌద్ధకేంద్రాలు ఉద్భవించాయి. ఏమంటే వీటికి రోమన్ సంబంధాలు, అలాగే ఆగ్నేయ ఆసియా సంబంధాలు అండదండలందించే ఆధారంగా ఉన్నాయి. కొత్త పట్టణం, గొట్టిప్రోలు, పుదూరు, తొండమనాడు మొదలైన ఓడరేవుస్థలాలు ఇందుకు దాఖలా (రామచంద్రమూర్తి ప్రభృతుల సంకలనంలో కె.పి.రావు. 2000 7-18).

క్రీ.శ. మూడో శతాబ్దంలో ముందు పీఠీనవున్న బౌద్ధకేంద్రాలు అమరావతి, విజయపురి. ప్రసిద్ధ అధ్యయనకేంద్రాలు ఇక్కడ ఉండేవి. మొత్తం దక్షిణ ఆసియాప్రాంతాలనుంచి "భిక్కు"లు వచ్చేవాళ్లు (రే 1994). ఇక్ష్వాకుల కాలంలో పైకి వచ్చిన ప్రముఖ బౌద్ధకేంద్ర నేలకొండపల్లి (ఏఎఆర్ఏఎమ్ 1986, 1992 - 94). మహాయానం ఆవిర్భవించింది. ఆచార్య నాగార్జునుడు ప్రసిద్ధుడవుతున్నాడు. ఆయన శ్రీపర్వత వాసి. వీటన్నిటివల్ల ఆంధ్రదేశం మహాయాన సిద్ధాంతాన్ని అనుసరించింది. ధాన్యకటకం, శ్రీపర్వతం అసలు సిసలైన మహాయాన కేంద్రాలని మహాయానగ్రంథాలు చాటుతున్నాయి.

ఆంధ్రలో ఆదినుంచీ మహాసాంఘికులు చైత్రకులుగా గణనపొందారు. దరిమిలా శైల శాఖలు ఆవిర్భవించాయి. (బహుశా బౌద్ధమత కీలక కేంద్రం అయిన ధాన్యకటక సన్నివేశంలో) మౌలికంగా ఆంధ్రబౌద్ధమతం సిద్ధాంతపరంగా ధాన్యకటకంలోని పుబ్బశైలీయుల చుట్టూ కేంద్రీకృతం అయింది. వాళ్లకి సంబంధించిన మరోకేంద్రం అల్లూరులో ఉంది. అపరశైలీయుల ముఖ్యకేంద్రం శ్రీపర్వతం. ఇతర కేంద్రాలు ఘంటసాల, వేంగి. ఆకాలంనాటి శాసనాలను బట్టి తెలియవచ్చే బౌద్ధ శాఖలు విజయపురి కేశానపల్లెలోని బహుశ్రుతీయులు; విజయపురి మహాశాసకులు; జగ్గయ్యపేట. ఉత్తర శాలీయులు, గుంటుపల్లి, ధాన్యకటకాల సిద్ధార్థికలు: ధాన్యకటక, గుడివాడల్లోని రాజగరికలు. జనసామాన్య ఆదరణవల్ల, శ్రేణుల అండదండలవల్ల, స్థానిక ప్రభువుల ప్రాపకం వల్ల బౌద్ధమతంలోని ప్రధాన శాఖలన్నీ ఆంధ్రప్రాంత మంతటా విస్తరించుకున్నాయి. దాంతో క్రీ.శ. తొలిశతాబ్దాలలో మహాయాన సిద్ధాంతం ఉజ్జ్వలంగా వర్ధిల్లింది. అంతేకాదు, బౌద్ధ విశ్వాసాలూ మహాప్రాచుర్యం పొందాయి (హనుమంతరావు 1993 : 94-106; హనుమంతరావు ప్రభృతులు 1998: 6-11).

శైవమతవ్యాప్తి ఉంది ఇందుకు తగ్గ పురావస్తు శాస్త్ర ఆధారం క్రీ.పూ. రెండో శతాబ్దంలో గుడిమళ్ళంలో నిర్మించిన వ్యసి లింగ ఆరుబయట ఆలయమే. కృష్ణా తుంగభద్ర లోయల్లో శైవాలయాలు మహారథుల పోషణలోకి వచ్చాయి. క్రీ.శ. మొదటి శతాబ్దంలో ఇవి వీరాపురం, సిద్దేశ్వరాలలో వచ్చాయి. ఇక్ష్వాకుల ప్రాపకం కింద విజయపురి పెద్ద శైవకేంద్రం అయింది. శివునికీ మహాసేనకీ గుళ్లు వెలిశాయి.ఎల్లేశ్వరం మరో శైవ కంద్రం అయింది. ఇది ప్రత్యేకం పాశుపత, కాలముఖకేంద్రంగా ఇక్ష్వాకుల కాలంలో పేరుపొందింది (శర్మ 1982-199).

ఆలంపూర్ మరో కేంద్రం. ఇక్కడ హలంపురస్వామి ఆలయం ఉంది (ఇఇ XXVI : 123 - 25). బహుశా శాతవాహనుల కాలంలో ధాన్యకటకం శైవమతానికి అవకాశం కల్పించింది. వృషభం (నంది) రాతి శిల్పాలు, ఇతర ఆధారాలు శైవ ఆలయాల ఆవిర్భావానికి సూచకం. చేబ్రోలులో శైవాలయాలున్నాయి. ఇవి ప్రముఖంగా మహాసేన ఆలయాలు. తర్వాతి శతాబ్దం పత్రాల్లో దీన్ని స్కందపురి అని వ్యవహరించారు. ఈ స్థలంలోని ప్రధాన వేలుపు పేరుమీద ఈ వ్యవహారం వచ్చింది.

ప్రాచీన కందర్పపురం అయిన చేజెర్ల క్రీ.శ. రెండో శతాబ్దంనుంచీ శైవక్షేత్రంగా భాసిల్లింది. కపోతేశ్వర ప్రతిష్ఠ జరిగింది. కృష్ణాలోయలో ప్రసిద్ధి చెందిన ఇతర శైవకేంద్రాలు వామకేశ్వరం, మంచికల్లు, పెద్దకొండూరు, శ్రీశైలం. నిజానికి నల్లమల పర్వశ్రేణిలో క్రీ.శ. తొలి శతాబ్దాల్లో అడవి ప్రాంతం. ఇది శైవశాఖలకి కేంద్రబిందువు అయింది. కృష్ణా తుంగభద్ర లోయలో పరిణామంవల్ల పూర్తి ధర్మంమీద దాన, దక్షిణ భావాల మీద ఎక్కువ ఉనికి వుండడంతో దేవాలయం సాంస్కృతిక ఆర్థిక కార్యకలాపాల కేంద్రంగా, గ్రామజీవన నాడిగా ఆవిర్భవించింది. దీంతో సమంగా బౌద్ధమత మహాయానం కూడా ఆరాధనాది కర్మకాండల్ని పెంపొందించింది. బుద్ధుని దేవుడుగా ఆరాధించడం ప్రారంభమైంది. బోధిసత్వ భావనలు మొదలైనవి వచ్చాయి. ఆరకంగా బౌద్ధమత స్వరూపం మారింది. దేవాలయ సంస్థలు వృద్ధిచెందడానికి ఇక్ష్వాకుదశ పునాది వేసింది. సమాజంలోని అన్ని వర్ణాలవాళ్లు ఆకర్షితులయారు, ఉన్నతశ్రేణితోసహా.

క్రీ.శ. తొలి శతాబ్దాలనాటి నుంచీ లజ్జగౌరి ఆరాధనతో సహా స్థానిక ఆరాధలను గుర్తింపు పొందాయి. ఇందుకు తగ్గ పురావస్తు సాక్ష్యం నాగార్జునకొండ మొదలైన చోట్ల లభించింది. అంతకు పూర్వం నాటి బృహచ్ఛిలా నమూనాలో పితృదేవతారాధన ఛాయా స్తంభాలతో, అంటే స్మారక స్తంభాలలో పునరుజ్జీవం పొందింది. నాగార్జునకొండలో ఇది కనిపించింది.

వీరాపురం, కొండాపురం, అమరావతి లాంటి ప్రాంతాల్లో ఆరాధనా మూర్తులుగా గణేశ, లక్ష్మి ఆరాధన కనిపిస్తుంది. క్రీస్తు పూర్వయుగంలోనే ఆంధ్రలో భాగవత మత శాఖ ఉంది. పైన చెప్పుకున్నట్టు అంధక వంశీయుల పేర్లు భాగవత సంప్రదాయాన్ని వెల్లడిస్తాయి.

## క్రీ.శ. 300 నుంచి క్రీ.శ. 624 దాకా ఆంధ్రదేశ సాంస్కృతిక పటం

ఆంధ్రలో ఇక్ష్వాకు అనంతరదశ పౌరాణిక బ్రాహ్మణమతం రూపు తీసుకుంటున్నదశ. పైచెయ్యి సాధించేదశ. అలాగే వైవిధ్య భరితంగా ఉన్న స్థానిక ఆరాధనల్ని ఇముడ్చుకుంటున్నదశ. ఒక వ్యవస్థగా దేవాలయం, బ్రాహ్మణమత సంస్కృతి వ్యవస్థగా బ్రహ్మదేయం, శాలంకాయన, విష్ణుకుండిన, పల్లవ, గాంగ, మథారస పితృభక్త మొదలైన రాజవంశాల ఆదరణతో ఆంధ్రదేశమంతటా ఆవిర్భవించాయి. ఈరెండు వ్యవస్థలూ కృష్ణా తుంగభద్ర, గోదావరి లోయల్లో కేంద్రీకృతం అయాయి. బ్రాహ్మణ మతంలో శైవమే ప్రబలమతం. శైవకేంద్రాలు శ్రీశైలం, విజయపురి, సిద్దేశ్వరం, వీరాపురం కూడవెలి, ఆలంపూర్, గుమ్మడం, రంగాపురం, కీసరగుట్ట, చేజెర్ల, వేంగి, ధాన్యకటకం, చేబ్రోలు, మాడుగుల, మంచికల్లు, విజయవాడ, ఉండవల్లి, వంకీశ్వరం, వేల్పూరు, శ్రీకాళహస్తి, రామతీర్థం, దువ్వూరు, కొండ్రుపాడు, అద్దంకి, గుడిమల్లంలాంటి చోట్ల విలసిల్లాయి (శర్మ 1982, 1999, రాజేంద్రప్రసాద్ 1980, 1991, 2001; చౌదరి 1991 రామేశన్ 1981).

క్రీ.శ. మూడో శతాబ్దంలో లజ్జగౌరి ఆరాధన ప్రాచుర్యంగా ఉన్నట్టు కనిపిస్తుంది. నాగార్జున కొండ శాసనంలో ఉన్నట్టు సమాజంలోని శిష్ట వర్గాలమీదా ఈ ఆరాధన ప్రభావం ఉంది. ఇలా ఆరాధనా సంప్రదాయం మహత్తర సంస్కృత సంప్రదాయంతో సంలీనమైంది. ఇది భావనాత్మకంగా క్రతువుల రీత్యాకూడా జరిగింది. కొణిజెన, అద్దంకి, మాజేటి, విజయవాడ, దువ్వూరు, పెద్దముడియం మొదలైన స్థలాల్లోని రాతిఫలకాలు దీన్ని తెలియజేస్తున్నాయి. సింహంతల, లింగంలో ఉన్న మాతృదేవత (లజ్జగౌరి) చాలా వికాసదాయకంగా ఉంది. ఇది నరసింహ, విష్ణు, శివ ఆరాధనల సమ్మేళనాన్ని తెలియచేస్తుంది. గణేశ, స్కంద, గజలక్ష్మి ఆరాధనలు విస్తృతంగా ఉన్నాయి. క్రీ.శ. అయిదో శతాబ్దం నాటికి సంస్కృత సంప్రదాయంలోలాగా త్రిమూర్తి ఆరాధన, అంటే బ్రహ్మ, విష్ణు, శివ ఆరాధన దేవాలయాల్లో కనిపించింది. విజయవాడ, దువ్వూరు మొదలైనచోట్ల కనిపించినట్టు ఫలకాలలో సూర్య ఆరాధన ప్రాచుర్యంగాఉంది (శర్మ -1982, 1994, 2000).

ఆంధ్రదేశంలో పశుపతి ఆరాధన ప్రవేశం క్రీ.శ. మూడో శతాబ్దంనుంచి దానిపలుకుబడి వృద్ధిచెందడం దేవాలయ కేంద్రాలు పెరగడానికి హేతువు. ఈ పరిణామం నౌకా వాణిజ్యం దిగనాసిల్లి పోవడంవల్లా గ్రామీణ ఆర్థికవ్యవస్థ స్థంభించిపోవడం

వల్ల వచ్చింది. వాతావరణంలో మార్పులవల్ల, పరిసరాల ప్రభావంవల్ల ఈ పరిస్థితులు వచ్చాయి (ధవాలీకర్ పిఐఇపిచ్‌సి 1991–92).

అడవిప్రాంతంలో శ్రీశైలం మకుటాయమానంగా ఉన్న కృష్ణ తుంగభద్రలోయ పాశుపతాలకి దివ్యమైన తావుగా దొరికింది. వాళ్లకి ఇపారుక్మర్ – అలంపూర్, శ్రీశైలంలలో ఉన్నాయి. వాటివల్ల భావనాత్మకంగా ప్రవృత్తి, నివృత్తి కీలక కేంద్రాలుగా ఇవి తయారయాయి. ఈ కేంద్రాలు చుట్టూ అనేక దేవాలయాలు వెలిశాయి. ఇవి మైదానాలనుంచి మహాశైవస్థానం శ్రీశైలందాకా ఉన్నాయి. దిగువ కృష్ణాలోయలో ధాన్యకటకం, ఎల్లేశ్వరం. విజయవాడ, లంకేశ్వరం చాలా ప్రభావం కల కేంద్రాలు. గోదావరి లోయలో వేంగి ముఖ్యమైన శైవకేంద్రం అయింది. కళింగ ప్రాంతంలో ముఖలింగం పాశుపత కేంద్రమే అయివుండాలి. పెన్నార్‌లోయలో రామతీర్థం ఒక ప్రముఖ పాశుపత కేంద్రం అయింది. స్వర్ణముఖిలోయలో గుడిమల్లం, శ్రీకాళహస్తి తొండమనాడులతో బాటుగా ఇక్ష్వాకుల అనంతరం ప్రముఖ కేంద్రంగా భాసిల్లింది (చౌదరి 1991:32–34).

ఆంధ్రప్రదేశ్‌లో వైష్ణవదేవళాల ప్రస్తావన చాలా తక్కువగా ఉంది. విజయపురి, కొండమోటు, దలూర, తిరుమల – తిరుచానూరు మొదలైనవి (హనుమంతరావు 1993:256–64).

శాక్తభక్తి, శైవమత కాపాలిక శాఖల ముఖ్యకేంద్రాలు శ్రీశైలంలో ఉన్నాయి. ఇది ఇక్ష్వాకు కులానంతర స్థితి (లోరెన్‌జెన్ 1972:18–20; హనుమంతరావు 1988:29,30–32). భ్రమరాంబ, శ్యామలదేవి, కాళి, మల్లయ్య లేదా మల్లన్న శివచెంచుల ఇలవేల్పులు. తాంత్రిక పూజలు, కాపాలిక ఆచారాలు – అన్నీ తాంత్రిక శైవమత ఆవిర్భావానికి దోహదపడ్డాయి.

పౌరాణిక బ్రాహ్మణమతం మెట్టు ఎక్కడానికి ముఖ్యకారణం రాజప్రాసాదాల ప్రాపకం. ఇది దేవాలయాల నిర్మాణం ద్వారా బ్రహ్మదేయాల ద్వారా వ్యవస్థీకృతం అయింది. బ్రహ్మదేయాల స్థాపన, పంచాయతన ఫలకాల లాంటి కళాత్మక ఆధారాలు, త్రిమూర్తి మొదలైనవి స్థానిక ఆరాధనా మూర్తులు సంస్కృతీకరణ చెందిన తీరును తెలియచేస్తాయి. ఇవి మహత్తర సంస్కృత సంప్రదాయంలో కేంద్రస్థానం పొందాయి. అదే సమయంలో వ్యవసాయం ముమ్మరం కావడానికి, విస్తరించడానికి దోహదపడ్డాయి (రాజేంద్రప్రసాద్ 2000 : 210; శ్యామలమ్మ 2000 : 47–52).

ఇక్ష్వాకు అనంతర దశలో బౌద్ధ కేంద్రానికి రాజాదరణ కుంచించుకు పోయింది. బ్రాహ్మణమత దేవాలయాలకి భూమి, గ్రామాలు దానాలు సిద్ధించి ప్రోద్బలం లభించింది. ప్రముఖ బౌద్ధ కేంద్రాలు ధాన్యకటకం, గుంటుపల్లి, వేంగి, శంకరం, శాలిహుండం, రామతీర్థం, విజయపురి మొదలైనవి. విష్ణుకుండిన ఆధిపత్యంలో నేలకొండపల్లి, చైతన్యపురి, ఇంద్రపుర, గుజ్జనపుర, తాడికొండ మొదలైనవి, మహాయాన బౌద్ధం వృద్ధిచెందుతూ ఉన్నగానీ, వర్ధిలాయి. అయితే ఆంధ్రలో థేరవాదశాఖ కొనసాగింది. చైతన్యపురి, విజయపురి, గుజ్జనపుర మొదలైనవి ఇందుకు దాఖలా (హనుమంతరావు ప్రభృతులు 1990).

జైనులుకూడా ఉన్నట్టు గుర్తించ దగ్గ ఆధారం కొనకొండ, గంగువేరూరు, వడ్లమాను, పెరలి ప్రాంతాల్లో కనిపిస్తుంది. సుప్రసిద్ధ జైన పీఠాధిపతి, వక్రగచ్ఛ వ్యవస్థాపకుడు కొండకుందనాచార్య క్రీ.శ. నాల్గో శతాబ్దంలో సింహనంది జైన మఠాధిపతి (హనుమంతరావు 1993 : 160 పుటలు జవహర్‌లాల్ 1994 : 125–28).

మొత్తం మీద చెప్పుకోవాలంటే చారిత్రక దశలో పాశుపతశైవం విస్తారంగా వ్యాపించింది. తాంత్రికశైవం ఆవిర్భవించింది. భాగవత మతం మందగమనంలో పైకి వస్తూవుంది. దీనికి ఆదరణగాని, పెద్దస్థాయిలో వ్యవస్థాపర తోడ్పటుగాని లేవు. మహాయాన బౌద్ధం ప్రబలంగా ఉంది. థేరవాదం నిలబడిందిగాని ఆదరణరీత్యా ప్రజల తోడ్పాటురీత్యా కుంచించుకుపోయింది. తాంత్రిక బౌద్ధం ఆవిర్భవించింది (క్రీ.శ. నాల్గో శతాబ్దంనుంచీ). కానీ అధికశాతం బౌద్ధ కేంద్రాలు క్రీ.శ. ఏడో శతాబ్దం నాటికి కనుమరుగైపోయాయి.

**ఈ వ్యాసం రాయడానికి మిత్రులు, విద్యార్థులు అందించిన సహాయానికి కృతజ్ఞతలు, అభినందనలు తెలియచేస్తున్నాను. డా॥ బి.సుబ్రహ్మణ్యం. డా॥ ఇ.శివనాగిరెడ్డి, శ్రీ కె.సాయిభక్తకేశవ, హైదరాబాద్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆర్కియాలజీ అండ్ మ్యూజియం అధికారులు. డా॥ ఎన్. వెంకట రమణారెడ్డి, ఎఐహెచ్‌సి ఎ డిపార్ట్‌మెంట్, ఎస్.వి.యూనివర్సిటీ తిరుపతి పి.హేమ.**

# 7. ఆంధ్రదేశ సాంస్కృతిక పటం



### ప్రాచీన కాలంనుంచి క్రీ.శ. 300 దాకా సాంస్కృతిక పటం. మతకేంద్రాలు : బౌద్ధ, జైన, బ్రాహ్మణ మతాలకు చెందినవి

| స్థలం | స్థల స్వభావం | కాలం | రిఫరెన్స్ |
|---|---|---|---|
| <u>**అనంతపురం జిల్లా**</u> | | | |
| కొనకొండ (వజ్రకరూర్ మండలం) | జైన | క్రీ.శ. మొదటి శతాబ్దం | బి.ఎస్.ఎల్.హెచ్.రావు 1963, 160-61 |
| శాసనకోట (పరిగి మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | ఎఎఆర్ఎఎమ్‌డి 1993-94డిఎమ్ఎఆర్ఎపి వాల్యూం. 1, 1993:4 |
| **గమనిక :** 1954-55 భారతపురావస్తు సింహావలోకనంలో లింగరాజుపాలెం బౌద్ధస్థలంగా ఉంది. తరవాత తవ్వకాలలో అది బౌద్ధస్థలంగా పొరపాటున పేర్కొన్నట్టు వెల్లడైంది. | | | |
| <u>**కడప జిల్లా**</u> | | | |
| అదాపూర్ (నందలూరు మండలం) | థేరవాద బౌద్ధ | తొలి క్రీ.శకం | ఎఎఆర్ఎఎమ్‌డి 1978 బి.ఎస్.ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు 1998:125 ఐ.కె. శర్మ 1988:111 |
| పెదదాచేపల్లి (కమలాపురం మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | ఎఐఆర్ 1967-68:51 ఐఎఆర్1967-68:51 ఐఎఆర్1997-78:76 |
| పుష్పగిరి (వల్లూరు మండలం) | బౌద్ధ | ఐ.కె.శర్మ 1988 :111 తొలిక్రీస్తు శకం | పి.ఆర్.రావు 1984 : 110 ఐ.కె.శర్మ 1988 :111 |
| **గమనిక :** పెనుకంచిపాడు భారతపురావస్తు సింహావలోకనం 1975-76లో ఇది బౌద్ధస్థలంగా ఉంది. తరవాత పరిశోధనల్లో అది లేదని తేలింది. పెంచికపాడును కృష్ణాజిల్లా పెనుకంచిప్రోలుగా పొరపడ్డారు. | | | |
| తాళ్లపాక (రాజంపేట మండలం) | థేరవాదబౌద్ధం | తొలిక్రీస్తు శకం | పి.ఆర్.రావు 1984:109, మళ్లీ మాపరిశోధనలు |
| <u>**చిత్తూరు జిల్లా**</u> | | | |
| నగరి (నగరి మండలం) | జైన సహజగుహలు | తొలిక్రీస్తుశకం | ఎ.ఘోష్ 1974:103 |
| గుడిమల్లం (ఏర్పేడు మండలం) | బ్రాహ్మణమతం : శైవ పరశురామేశ్వర దేవాలయం | క్రీ.పూ.రెండో శతాబ్దం | ఐ.కె.శర్మ 1982 44-64) |
| శ్రీకాళహస్తి (శ్రీకాళహస్త మండలం) | బ్రాహ్మణమత, శైవ శ్రీకాళహస్తీశ్వర దేవాలయం | కేంద్రం తొలి క్రీస్తుశకం నాటిది | ఎఎహెచ్‌సి వాల్యూం 15 1981:94-97 |
| <u>**తూర్పుగోదావరి జిల్లా**</u> | | | |
| ఆదుర్రు (మామిడికుదురు మండలం) | థేరవాదబౌద్ధ | క్రీ.పూ. మొదటి శతాబ్దం నుంచి తొలి క్రీ.శ.దాకా | ఐఎఆర్ 1962-63 పి.ఆర్‌రావు 1984 100-101 |
| కొడవల్లి (గొల్లప్రోలు మండలం) | బౌద్ధ | క్రీ.శ.2-3 శతాబ్దాలు | ఎమ్ఎఆర్ 1907-83; బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు 1998-189 |
| కోరుకొండ (కోరుకొండ మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తు శకం | జెఎహెచ్ఆర్ఎస్ 111:2 పు. జెఎహెచ్ఆర్ఎస్ V.153 |
| పి.జగన్నాధపురం (ప్రత్తిపాడు మండలం) | కొండదొలచిన గుహలు | తొలిక్రీస్తుశకం | ఎఎఆర్ఎమ్‌డి : 94-95 |
| కాపవరం (కోరుకొండ మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | జెఎహెచ్ఆర్.ఎస్ 111.2 |
| పిఠాపురం (పిఠాపురం మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తు శకం | జె.ఎహెచ్ఆర్.ఎస్ V.153 పి.ఆర్.రావు 1984:100 పి.వి.పి.శాస్త్రి 1996:11 |
| తిమ్మవరం (పిఠాపురం మండలం) | బౌద్ధ | క్రీ.పూ. మొదటి శతాబ్దం నుంచి క్రీ.శ. 3 శతాబ్దం | ఐ.ఎ.12 :34 బి.సుబ్రహ్మణ్యం 1997:68-69 |
| వెలగపూడి (సీతానగరం మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తు శకం | ఐఎఆర్1954-55;2 |
| ఎర్రంపాలెం (గోకవరం మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తు శకం | జెఎహెచ్ ఆర్ఎస్ 111:2పు జె.ఎహెచ్ ఆర్ఎస్ V 153 పి.ఆర్.రావు. 1984 · 100 |

| | | | |
|---|---|---|---|
| ఎఱ్రవరం<br>(ఎల్లేశ్వరం మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | డా.ఇ.శివనాగిరెడ్డి సమాచారం |

## <u>గుంటూరు జిల్లా</u>

| | | | |
|---|---|---|---|
| అమరావతి<br>(అమరావతి మండలం) | క్రీ.శ. 3 శతాబ్దం నుంచి మహాసాంఘిక శాఖ<br>చైత్యకాలు, పూర్వశైల విభాగాలు సంస్థలు<br>కలిగి వుండేవి. మహాయానశాఖ క్రీ.శ. 2వ<br>శతాబ్దం నుంచీ వర్ధిల్లింది. 1998 39-94<br>వజ్రయాన క్రీ.శ. 6శతాబ్దినుంచి యధ్య<br>యుగాలదాకా ఉంది. | | హెచ్.సర్కార్, ఎస్పినాయర్ 1972<br>దేబలమిత్ర 1971:213-15<br>బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు |
| బాపట్ల<br>(బాపట్ల మండలం) | బౌద్ధ అవశేషాలు | తొలిక్రీస్తు యుగం | ఆర్.సీవల్ 1882, 82, ఐ.కె.శర్మ 1988:113 |
| బుద్ధం<br>(కర్లపాలెం మండలం) | మహాయాన సంస్థ | క్రీ.శ. 2-3 శతాబ్దాలు | ఎ.రియా 1884 బిఎస్ఎల్‌హెచ్‌రావు, ప్రభృతులు<br>124; పి.ఆర్‌రావు 1984 90-91; |
| భట్టిప్రోలు<br>(భట్టిప్రోలు మండలం) | మహాసాంఘిక,<br>తర్వాత మహాయనశాఖ | క్రీ.పూ. 2 శతాబ్దం | డి.మిత్ర 1971 213-15. బెస్ఎల్<br>హెచ్‌రావు ప్రభృతులు |
| చేబ్రోలు<br>(చేబ్రోలు మండలం) | బౌద్ధబ్రాహ్మణమత<br>సంస్థలు వర్ధిల్లాయి<br>మొదటి దాని గురించి<br>కొందరికి శంకలు<br>ఉన్నాయి. | తొలిక్రీస్తు శకం | ఐఎఆర్60-61 62-63, పిఎపిహెసి 11:45,<br>పిఆర్‌రావు 1984 :105 |
| చేజెర్ల<br>(నకరికల్లు<br>మండలం) | శైవ, కపోతేశ్వర<br>అచలేశ్వర దేవాలయాలు<br>కొంతమంది పండితులు<br>బౌద్ధమత అనుసరణ<br>ఉందన్నారు. కాని లేదు. | క్రీ.శ.3-4 శతాబ్దాలు | ఐ.కె.శర్మ 1982, 137-ఐఎఆర్ 76-77 |
| ఎంద్రాయ్<br>(అమరావతి మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తు శకం | బి.ఎస్ఎల్‌హెచ్‌రావు 1993-82 |
| కేశనపల్లి<br>(రాజేపల్లి మండలం) | బౌద్ధమూలవాసి<br>బహుశ్రుతీయశాఖ | క్రీ.పూ. రెండవ శతాబ్దం<br><br>1998-177-79 | ఐఎఆర్1965-66 డబ్ల్యూఖాన్ 1969<br>బి.ఎస్.ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు |
| మంచికల్లు<br>(రెంటచింతల మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తు శకం | ఐఎఆర్1981-82 పిఆర్ రావు 1984:106 |
| నందాయపాలెం<br>(కర్లపాలెం మండలం) | మహాసాంఘిక,<br>మహాయాన ప్రాబల్యం | క్రీ.శ.1-2 శతాబ్దాలు | ఎపిహెచ్‌సి XX : 24-27; బిఎస్ఎల్‌హెచ్ రావు<br>ప్రభృతులు 1998 : 125 - 28 |
| నందూరు<br>(పొన్నూరు మండలం) | బౌద్ధ | క్రీ.శ.3 శతాబ్దం | బిఎస్ఎల్‌హెచ్ రావు ప్రభృతులు 1988 - 188 |
| కర్లపాలెం<br>(కర్లపాలెం మండలం) | బౌద్ధచిహ్నాలు | తొలి క్రీస్తుశకం | ఎఎపిహెచ్‌సి XX 24-27 |
| ఎంట్రావారిపాలెం<br>(కర్లపాలెం మండలం) | బౌద్ధచిహ్నాలు | తొలిక్రీస్తు శకం | ఎఎపిహెచ్‌సి XX 24-27 |
| నంబూరు<br>(పెదకాకాని మండలం) | బౌద్ధం, క్రీ.శ.<br>2వశతాబ్దం నుంచి<br>మహాయానం | క్రీ.శ.1-2 శతాబ్దాలు | బిఆర్‌ప్రసాద్ 1980 జెఎహెచ్‌ఆర్<br>ఎన్XXXVII:7981 |
| గరికపాడు<br>(తాడికొండ మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తు శకం | ఎమ్ఎఆర్ 1809:2 ఎమ్ఇఆర్198:59 |
| గ్రంథసిరి<br>(అచ్చంపేట మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తు శకం | పిఆర్‌రావు 1984:103 పిఆర్‌రావు 1984:103 |
| గోలి<br>(రెంటచింతల మండలం) | మహాయానసంస్థ | క్రీ.వ.మూడో శతాబ్దం | డి.మిత్ర1971:210-12 బిఎస్ఎల్‌హెచ్‌రావు<br>ప్రభృతులు (1988 :188) |
| పెద్దమద్దూరు<br>(అమరావతి మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | ఎమ్ఎఆర్ 1889:2 |
| పెద్దకొదమగండ్ల<br>(కారెంపూడి మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | ఐఎఆర్1981-82 ఎఎఆర్ఎఎమ్‌డి 1990-91 |

| | | | |
|---|---|---|---|
| పెదకొండూరు (దుగ్గిరాల మండలం) | బ్రాహ్మణమత.శైవ ఆనందేశ్వర దేవాలయ సున్నపురాతి లింగక్రీ.శ 3వ శతాబ్దానిది కావచ్చు. | క్రీ.శ. మూడో శతాబ్దం | ఐ.కె.శర్మ, కె.టి.రెడ్డి సంకలనం 1994 117పు. ఐ.కె.శర్మ 1994:79:80 |
| పెనుమాక (తాడేపల్లి మండలం) | బౌద్ధ | | డా. శివనాగిరెడ్డి సమాచారం |
| రెంటాల (రెంటచింతల మండలం) | మహాయానసంస్థ | క్రీ.శ.మూడో శతాబ్దం | పిఆర్‌రావు 1984:105ఇఐXXVII 29-32 బిఎస్ఎల్ హెచ్‌రావు ప్రభృతులు 1998.186 |
| శేకూరు (చేబ్రోలు మండలం) | మహాయానసంస్థ | క్రీ.శ.2-3శతాబ్దాలు | కె.ఎస్.బి.కేశవ సమాచారం |
| సీతానగరం (తాడేపల్లి మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | ఎఎఆర్ఎఎమ్‌డి 1990-91 |
| వడ్డమాను (తుళ్ళూరు మండలం) | జైన | క్రీ.పూ.తొలి2శతాబ్దం | టి.వి.జి.శాస్త్రి 1992 బిఎస్ఎల్‌హెచ్ రావు ప్రభృతులు 102-8 |
| వైకుంఠాపురం (అమరావతి మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | ఐఎఆర్1974-75:2 |
| వంకేశ్వరం (దుర్గి మండలం) | బ్రాహ్మణమత శైవ వంకేశ్వర దేవాలయం క్రీ.శ.3వ శతాబ్దం నుండి వర్ధిల్లింది | క్రీ.శ.3శతాబ్దం | ఐ.కె.శర్మ 1987:149 |
| వేల్పూరు (శావల్యాపురం మండలం) | బౌద్ధ, బ్రాహ్మణ మతసంస్థలు క్రీ.శ.2-3 శతాబ్దాలనుంచీ వర్ధిల్లాయి | క్రీ.శ.2-3 శతాబ్దాలు | ఎమ్ఎఆర్18882: ఇఐ 46:24-24; |
| నాగార్జునకొండ విజయపురి (మాచెర్లమండలం) | బౌద్ధవాద మహాయాన ఇదే ప్రబలం, బ్రాహ్మణమత దేవాలయములు శైవ పుష్పభద్రస్వామి, నోడగీశ్వర, కార్తికేయ, సర్వదేవ, వైష్ణవ అష్టబద్రాపురి, లజ్జగౌరి | క్రీ.శ.మూడో శతాబ్దం | మూడో హెచ్‌సర్కార్ 1966 : 76-96 ఐ.కె.శర్మ 1982 93-33, బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు 1998, 133-77; డి.మిత్ర. 1971 : 204-10. |
| **<u>పశ్చిమగోదావరి జిల్లా</u>** | | | |
| ఆరుగాల (తాడేపల్లిగూడెం మండలం) | హీనయానసంస్థ | తొలిక్రీస్తుశకం | ఎమ్ఎఆర్ 1893:2 |
| కొండప్రోలు (తాడేపల్లిగూడెం మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | డా. ఇ.శివనాగిరెడ్డి సమాచారం |
| పెదవేగి వేంగి | బౌద్ధ | క్రీ.శ.2-3 శతాబ్దాలు 190-1 | బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు 1998 : (పెదవేగి మండలం) |
| గుంటుపల్లి (కామవరపుకోట మండలం) | క్రీ.పూ. రెండో శతాబ్దం హీనయాన ప్రభావం కిందికి క్రీ.శ.2వ శతాబ్దం నుంచీ మళ్ళింది. వజ్రయానం క్రీ.శ.ఆరో శతాబ్దం నుంచి వచ్చింది. క్రీ.పూ రెండో శతాబ్దం నుంచి జైనం ఉన్నట్లు మహా మేఘవాహన సద పత్రాలు సూచిస్తాయి. | క్రీ.శ.2-3 శతాబ్దాలు | బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు 1998 190-1 |

| | | | |
|---|---|---|---|
| జిలకర్రగూడెం | కొంతమంది పండితులు బౌద్ధసంస్థలు అన్నారు. వాస్తవానికి అవి గుంటు పల్లివి. | | పిఆర్‌రావు 1984:101 |
| <u>కర్నూలు జిల్లా</u> | | | |
| సిద్దేశ్వరం (కొత్తపల్లి మండలం) | బ్రాహ్మణమత, శివాలయం | తొలిక్రీస్తుశకం | ఐ.కె.శర్మ 1982, 90-91 |
| శ్రీశైలం (శ్రీశైలం మండలం) | బ్రాహ్మణమత, శైవ | తొలిక్రీస్తుశకం | శంకరనారాయణన్ 1977: 36-37 |
| వీరాపురం (పగిద్యాల మండలం) | బ్రాహ్మణమత శైవ. ఇటుక దేవాలయ సముదాయం | రెండుదశలు క్రీ.శ.1-3 శతాబ్దాలు | టి.వి.జి. శాస్త్రి 1984ఐ.కె.శర్మ1982 88-89 |
| <u>కృష్ణా జిల్లా</u> | | | |
| అల్లూరు మండలం) | బౌద్ధపూర్వ శైలశాఖ | క్రీ.శ.రెండో శతాబ్దం | ఇ.మిత్ర1971:213.బి.ఎస్ఎల్‌హెచ్ రావు (ముదినేపల్లి ప్రభుతులు1998184-6 |
| ఏటూరు (చందర్లపాడు మండలం) | బౌద్ధతొలిచారిత్రక దశ, బుద్ధుని విగ్రహం | విగ్రహం క్రీ.శ.ఎనిమిదో శతాబ్దం | టి.వి.జిశాస్త్రి 1963:40-41 |
| ఘంటసాల మండలం) | మహాయాన, పూర్వశైల | క్రీ.శ. రెండో శతాబ్దం | డి.మిత్ర 1971; 215:16; బిఎస్ఎల్‌హెచ్‌రావు (ఘంటసాల ప్రభుతులు 1998:129-31 |
| గుడివాడ (గుడివాడ మండలం) | హీనయానసంస్థ | క్రీ.పూ.రెండో శతాబ్దం | డి.మిత్ర 1971:216 ఐకెశర్మ1988:117 బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభుతులు 1998 : 131 |
| పెనుగంచిప్రోలు హీనయానసంస్థ రామిరెడ్డిపల్లిగా వ్యవహరించారు. | సంస్థ | | ఐకెశర్మ1988 :117 బిఎస్:ఎల్‌హెచ్‌రావు మండలం ప్రభుతులు 1998:131 |
| జగ్గయ్యపేట (జగ్గయ్యపేట మండలం) | క్రీ.పూ. 2శతాబ్దం నుంచి మహాయాన ప్రభావం. క్రీ.శ.6 శతాబ్దం నుంచి వజ్రయాన ప్రభావం. | | డి.మిత్ర 1971210-12బిఎస్.శ్రీల్‌హెచ్‌రావు 1998:177-82 |
| పెనుకంచిప్రోలు (పెనుకంచిప్రోలు మండలం) | మహాయానసంస్థ | తొలిక్రీస్తు శకం | ఐఎఆర్1975-76 ఐకెశర్మ 1988:117 |
| తక్కెళ్లపాడు (జగ్గయ్యపేట మండలం) | హీనయానసంస్థ మహాయానప్రభావం | క్రీ.పూ.ఒకటో శతాబ్దం క్రీ.శ. రెండో శతాబ్దం | ఐఎఆర్1956-57 ఎఎఆర్, ఎఎమ్‌డి 1987-88; బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభుతులు 1998:123-24 |
| విజయవాడ (విజయవాడ మండలం) | మొగల్రాజపురంలో మహాయాన సంస్థ, అక్కన్న-మాదన్నకొండ విద్యాధరపురం ప్రాంతాలు | క్రీ.శ.రెండో శతాబ్దం | ఐఎఆర్ 1975-76 ఐకెశర్మ1982 155; ఎమ్ఎఆర్ 1888: 2-4 |
| <u>నెల్లూరు జిల్లా</u> | | | |
| కొణతూరు (సూళ్లూరుపేట మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | డా.ఇ.శివనాగిరెడ్డిసమాచారం |
| బుద్దపాడు (మర్రిపాడు మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | ఆర్.సివెల్ 1882 : 143 |
| దామరాయ (సూళ్లూరుపేట మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | కె.ఎస్.బి.కేశవ 1994:63 |
| రామతీర్థం మండలం) | బ్రాహ్మణమతం. శైవ రామలింగేశ్వర దేవాలయం కేంద్రం. | | ఐ.కె.శర్మ 1982-146 జెఎహెచ్‌ఆర్ (విడవలూరు వాల్యూం XXXVIII పార్ట్ 1 47-60 |

| | | | |
|---|---|---|---|
| | క్రీస్తు శకంతొలిశతాబ్దం నాటిది (గొల్లపల్లె (చేజెర్ల మండలం), కామకూరు (బాలయపాలెం మండలం) దగ్గర బౌద్ధస్థలాలు ఉన్నాయని వార్త (ఎఎఆర్ఎమ్‌డి 1992-93) అయితే ఈ స్థల బౌద్ధ స్వభావం అనుమానాస్పదం) | | |
| **ప్రకాశం జిల్లా** | | | |
| చందవరం (దొనకొండ మండలం) | హీనయానసంస్థ | క్రీ.పూ.రెండో శతాబ్దం | ఇఎఆర్1972-73,74-75-76 ఎఎఆర్ఎఎమ్‌డి 1994 - 95; |
| చినగంజాం | మహాయానసంస్థ | తొలిక్రీస్తు శకం | బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు 1998:123 ఎమ్ఎఆర్ 1988-8-10 (చినగంజాం మండలం) . |
| దూపాడు (త్రిపురాంతకం మండలం) | మహాయానసంస్థ | తొలిక్రీస్తుశకం | బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు 1998-128 ఐఎఆర్ 1973-74, 76-77 |
| కనుపర్తి మండలం) | మహాయానసంస్థ | తొలిక్రీస్తుశకం | బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు 1988 :124 ఎమ్ఎఆర్ 11-13 (నాగులుప్పలపాడు ఐ.కె.శర్మ, 1988 : 179 |
| కుక్కట్లపల్లి (బలికరువ మండలం) | హీనయానసంస్థ | తొలిక్రీస్తుశకం | ఐఎఆర్1977-78 |
| మాలకొండ (ఓలేటివారిపాలెం) మండలం) | సహజగుహలు, బౌద్ధభిక్షువులు వాడుకునిఉంటారు. | క్రీ.పూ.రెండో శతాబ్దం శాసనం | ఎఆర్ఇఎస్ఐఎస్ 1937-38. పార్ట్ II:77 బిఎస్ఎల్‌హెచ్ రావు ప్రభృతులు 1998 : 94 |
| మణికేశ్వరం (అద్దంకి మండలం) | ఇక్ష్వాకుపాలరాతి స్తంభం మొదలైనవి. బౌద్ధ సంస్థ | క్రీ.శ.2-3 శతాబ్దాలు బౌద్ధమతం నుంచి రామ రామలింగేశ్వర దేవాలయానికి భూదానం బదలాయించినట్లు ప్రస్తావన | స్వంతంగా సేకరించిన క్షేత్రవివరాలు |
| ముప్పాళ్ల (పొన్నలూరు మండలం) | మహాయానసంస్థ | క్రీ.శ.రెండో శతాబ్దం | ఎఎడిఎఎమ్ఆర్ 1997-98 |
| నిర్మిపల్లి (త్రిపురాంతకం మండలం) | బౌద్ధశిల్పాలు | క్రీ.శ.రెండో శతాబ్దం | ఎఎడిఎఎమ్ఆర్ 19976-97 |
| పెద్దగంజాం మండలం) | మహాయానసంస్థ | తొలిక్రీస్తుయుగం | ఎమ్ఎఆర్ 1889 2-12, డి.మిత్రా (చిన్నగంజాం 1971:9-12 |
| రామతీర్థం (చీమకుర్తి మండలం) | మహాయానసంస్థ | తొలిక్రీస్తుశకం | ఐఎఆర్ 1981-82 |
| ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు | మహాయానసంస్థ | తొలిక్రీస్తుశకం | ఇ.ఐ.వా, XXX III . 189, ఐఎఆర్1959-60బిఎస్ఎల్‌హెచ్‌రావు మండలం) |
| మైలవరం (అద్దంకి మండలం) | మహాయానసంస్థ | తొలిక్రీస్తుశకం | ప్రభృతులు 1998 :186 పిఆర్‌రావు 1984:108 |
| కొణిదెన (బల్లకరువు మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | ఐఎఆర్ 1977-78 |
| వెల్లాల చెరువు (సంతమాగులూరు మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | ఐఎఆర్1977-78 |
| **మెదక్ జిల్లా** | | | |
| కొండాపురం (కొండాపురం మండలం) | హీనయానసంస్థలు | తొలిక్రీస్తుశకం | ఎబిఒఆర్ఐవాల్యూం XXII : 171-85 |
| **నల్గొండ జిల్లా** | | | |
| గాజులబండ (తిరుమలగిరి మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | ఎబిసం11:5 ఐఎఆర్ 1971-72వి.వి.కృష్ణశాస్త్రి1983: 146-47 |

| | | | |
|---|---|---|---|
| ఫణిగిరి (తిరుమలగిరి మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | ఎబినం.11.5 వి.వి.కృష్ణశాస్త్రి 1983-147 . |
| తిరుమలగిరి (తిరుమలగిరి మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | వి.వి.కృష్ణశాస్త్రి 1983, 147 |
| వర్ధమానకోట (జాజిరెడ్డిగూడెం మండలం) | మహాయానసంస్థ | తొలిక్రీస్తుశకం | పి.ఆర్ .రావు 1984:111 |
| ఎల్లేశ్వరం (ఇపుడు సాగర్‌లో మునిగి పోయింది) నాగార్జున కొండ ఎదురుగా | బ్రాహ్మణమత శైవ తవ్వకాలు జరిపిన వాళ్లు బౌద్ధ సంప్రదాయం అన్నారు. కాని హెచ్.సర్కార్ కాదన్నారు. ఇక్ష్వాకు కాలం నాటిది అన్నారు. | క్రీ.శ.మూడో శతాబ్దం | ఘోష్ 1974:468 దబ్ల్యు.ఖాన్ 1963 |
| **కరీంనగర్ జిల్లా** | | | |
| ధూళికట్ట మండలం) | హీనయానం | క్రీ.పూ.రెండో శతాబ్దం | వి.వి.కృష్ణశాస్త్రి 1983, బిఎస్ఎల్‌హెచ్‌రావు (పెద్దపల్లి ప్రభృతులు 1998 114-15 |
| కప్పారావుపేట మండలం) | జైనశిలా ఆవాసాలు మానులగుట్ట | | వి.వి.కృష్ణశాస్త్రి 1983 125, పివిపిశాస్త్రి (వెలగతూర్ జెఇఎస్ఒఐIV:136 పుట జి.జవహర్‌లాల్ 2001:134 |
| **ఖమ్మం జిల్లా** | | | |
| నైషగాల్ (వెలగటూరు మండలం) | హీనయానసంస్థ | తొలి క్రీస్తుశకం | వి.వి.కృష్ణశాస్త్రి 1983:126 |
| కోటిలింగాల (వెలగటూరు మండలం) | హీనయానసంస్థ | క్రీ.శ.ఒకటో శతాబ్దం | వివికృష్ణశాస్త్రి 1983 :126 బి.ఎస్.ఎల్.హెచ్.రావు ప్రభృతులు 1998, 115-6 |
| నేలకొండపల్లి (నేలకొండపల్లి మండలం) | మహాయానసంస్థ | క్రీ.శ.నాల్గో శతాబ్దాలు | బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు 1998:182 |
| **మహబూబ్‌నగర్ జిల్లా** | | | |
| అలంపూర్ (అలంపూర్ మండలం) | బ్రాహ్మణమత, శైవ | క్రీ.శ.మూడో శతాబ్దం | ఇఐ XXVI : 123-25 |
| **శ్రీకాకుళం జిల్లా** | | | |
| దంతవరపుకోట మండలం) | ప్రాచీన దంతపుర బౌద్ధ సంస్థ | క్రీ.శ.3-2శతాబ్దాలు | ఎఎఆర్‌మీడి 1993-94బి.సుబ్రహ్మణ్యం (నరుబుజ్జిలి 1977:36-43 |
| కళింగపట్టణం మండలం) | బౌద్ధ | క్రీ.పూ.రెండోశతాబ్దం | ఐఎఆర్ 1955-56 1958-59, 1961-62 (గార 1976-77 |
| పాలవలస (రణస్థల మండలం) | బౌద్ధసంస్థ, పాండవుల కొండ అనేచోట పాల వలసకు 2 కి.మీ తూర్పున ఉంది. | క్రీ.పూ.3-2శతాబ్దాలు | ఎన్‌ఆర్‌వి.ప్రసాద్ 1993;8, ఐఎఆర్ 1977-78 |
| శాలిహుండం (గార మండలం) | క్రీ.పూ. 3 శతాబ్దం బౌద్ధసంస్థ. కట్టహారవంలో క్రీ.శ.ఒకటో శతాబ్దంలో హీనయాన కార్యకలాపాలు. క్రీ.శ.నాల్గో శతాబ్దం దాకా మహాయానం. క్రీ.శ.ఎనిమిదో శతాబ్దం దాకా వజ్రయానం. | | ఆర్.సుబ్రహ్మణ్యం1964; డి.మిత్ర 1971 221-22, బిఎస్ఎల్ హెచ్‌రావు ప్రభృతులు 1988, 117-122 |
| శ్రీకాకుళం (శ్రీకాకుళం మండలం) | బౌద్ధ | తొలిక్రీస్తుశకం | ఐఎఆర్1977-78 |

| | | | |
|---|---|---|---|
| **విజయనగరం జిల్లా** | | | |
| జామి (జామి మండలం) రామతీర్థం సంఘం,బౌద్ధ ప్రతి | బౌద్ధ బౌద్ధ చైత్యకశాఖశైల మల్లో మహాయాన ప్రభావం. క్రీ.శ. 2 శతాబ్దం అమరావతి శైలి | తొలిక్రీస్తుశకం | జెహెచ్ఆర్ఎస్ 1976 వాల్యూం 35:374 డి.మిత్ర 1971 : 220-21 (విజయనగరం మండలం) బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు 1988-128 |
| **విశాఖపట్నం జిల్లా** | | | |
| అమలాపురం (నక్కపల్లి మండలం) | బౌద్ధ రాకాసి విష్ణువు | తొలిక్రీస్తుశకం | ఎఎఆర్ఎమ్‌డి 1996-9. |
| అప్పికొండ (మునగపాక మండలం) | బౌద్ధ | క్రీ.పూ.11వ శతాబ్దం | డా.ఇ.శివనాగిరెడ్డి సమాచారం |
| బంగారమ్మపేట (గోలుగొండ మండలం) | బౌద్ధ | క్రీ.శ.2-3 శతాబ్దాలు | ఎఎఆర్.ఎమ్‌డి1993-94 |
| బావికొండ (భీమునిపట్నం మండలం) | బౌద్ధ | క్రీ.పూ. మూడో శతాబ్దం క్రీ.శ.రెండో శతాబ్దం | ఎన్ఆర్‌విప్రసాద్ 1993; 2-7 |
| బోయపాలెం (ఆనందపురం మండలం) | బౌద్ధ | క్రీ.శ.ఒకటో శతాబ్దం | డా.ఇ.శివనాగిరెడ్డి సమాచారం |
| భీమునిపట్నం మండలం) | పావురాళ్లకొండ బౌద్ధసంస్థ | క్రీ.పూ.రెండో శతాబ్దం | ఎఎఆర్ఎమ్‌డి 1990-91బిఎస్ఎల్ హెచ్‌రావు భీమునిపట్నం ప్రభృతులు 1998 95;96 |
| ధారపాలెం (గోలుగొండ మండలం) | బౌద్ధసంస్థ సింహాచలం వాయువ్యంలో | క్రీ.శ.1-2 శతాబ్దాలు | బి.సుబ్రహ్మణ్యం 1997-69-70 |
| గోపాలపట్నం (గోలుగొండ మండలం) | హీనయానసంస్థ | క్రీ.పూ. 2 శతాబ్దం నుంచి క్రీ.శ4శతాబ్దందాకా | ఎఎఆర్ఎఎమ్‌డి 1992-93 బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు 1998, 124-45 |
| కొత్తూరు (ఎలమంచిలి మండలం) | హీనయానసంస్థ | క్రీ.పూ.రెండో శతాబ్దం | బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు 1998-114 |
| లింగరాజుపాలెం మండలం) | హీనయానసంస్థ తరవాత క్రీ.శ3వ శతాబ్దంలో మహా యానప్రభావం, బుద్ధ ప్రతిమలు దాఖలా | తొలిక్రీస్తుశకం | ఐఎఆర్ 59-60 జెఎహెచ్ఆర్ ఎస్ వాల్యూం (ఎలమంచిలి 35 : 147-48 |
| శంకరం (అనకాపల్లి మండలం) | తొలిసంఘారామం కేంద్రం; మహాయాన శాఖ బొజ్జనకొండ | క్రీ.శ.3శతాబ్దం | డి.మిత్ర 1971 218-20 |
| వీరాలమెట్టు (గోలుగొండ మండలం) | మహాస్తూపం, విహారం గోపాల పట్నంనుంచి 2కి.మీ దూరంలో కొండమీద | తొలిక్రీస్తుశకం | ఎఎఆర్ఎఎమ్‌డి 1990-91 |
| మంగమారిపేట (భీమునిపట్నం మండలం) | తోట్లకొండ, హీనయానసంస్థ | తొలిక్రీస్తుశకం | ఎన్ఆర్‌విప్రసాద్ 1993,10-11 బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు 1998 : 94 |
| వేమవరం (గోలుగొండ మండలం) | హీనయానసంస్థ | తొలిక్రీస్తుశకం | డా.బి. సుబ్రహ్మణ్యం సమాచారం |
| పెల్లికొండ (ఆనందపురం మండలం) | హీనయానసంస్థ | తొలిక్రీస్తుశకం | డా.ఇ.శివనాగిరెడ్డి సమాచారం |
| **అనంతపురం జిల్లా** | | | |
| కొనకొండ్ల (వజ్రకరూర్ మండలం) | జైనసంస్థ జైన ఆచార్య కుందకుంద, మూల సంఘ వంశ కేంద్ర స్థానం | | బిఎస్ఎల్‌హెచ్‌రావు 1993; 160-161 |

**<u>కడప జిల్లా</u>**

| | | | |
|---|---|---|---|
| దేవగుడి (జమ్మలమడుగు మండలం) | శైవకేంద్రం | క్రీ.శ. నాల్గో శతాబ్దం | కె.ఎస్.బి. కేశవ సమాచారం |
| గంగపేరూరు (ఒంటిమిట్ట మండలం) | జైనసంస్థ ఆచార్య సింహనంది పీఠం | | బిఎస్ఎల్‌హెచ్‌రావు 1993:160-61 |
| పెద్దముడియం మండలం) | జైన బ్రాహ్మణమత | | ఎఎస్ఐఎఆర్ 1905-06 120-27; (పెద్దముడియం పి.బి.దేశాయ్ 1957:17 |
| సిద్ధవటం (సిద్ధవటం మండలం) | శైవ జైన కేంద్ర | | బిఎస్ఎల్‌హెచ్‌రావు 1993; 163-64 |

**<u>తూర్పుగోదావరి జిల్లా</u>**

| | | | |
|---|---|---|---|
| పసలపూడి (మామిడికుదురు మండలం) | గుణపాశపురబౌద్ధ మతంగా గుర్తింపు తామ్రవర్గీయ సన్యాసులమఠం. లోకవిఖ్యాత మహా విహార, పృథ్వీమూలుడు (నిర్మించింది) | మలి 6వ తొలి7వ శతాబ్దాలు క్రీ.శ | ఎపిజిఎఎస్ 6 : 241 పుట |
| ద్రాక్షారామం (రామచంద్రపురం మండలం) | శైవకేంద్రం సప్తగోపాదవర | తొలిక్రీస్తుశకం | ఎన్ఎమ్‌భరద్వాజ 1973; 54-55 ఎన్.కృష్ణారెడ్డి 2001 |
| పిఠాపురం (పిఠాపురంమండలం) | శాక్తపీఠ, శైవ కుక్కుటేశ్వర | | పి.వి.పి.శాస్త్రి 1996:21 |

**<u>గుంటూరు జిల్లా</u>**

| | | | |
|---|---|---|---|
| బుద్ధం (కర్లపాలెంమండలం) | బహుశా బుద్ధారామంగా ప్రసిద్ధం ఈ దశమహాయాన ప్రాచర్యంగా ఉంది | | జె.ఆర్.ఎ.ఎస్ 1895:617 ఐ.కె.శర్మ 1988, 113 బిఎస్ఎల్‌హెచ్‌రావు ప్రభృతులు 1998 :124 |
| చేబ్రోలు (కర్లపాలెం మండలం) | ఇక్ష్వాకుల నాటి సున్నపురాతి శిల్పాలు, ఇటుకల నిర్మాణాలు వగైరా. బ్రాహ్మణమతం, బహుశా శైవ, స్కందపురి స్థాన అని ప్రసిద్ధం. కాదువెట్టేశ్వరం అనే పల్లవదేవాలయం | | ఐఎఆర్62-63 ఐకెశర్మ 1988, 113 ఎస్ఐఐ VI : 101-04; ఇఐ V : 149 |
| చేజెర్ల (నకరికల్లు మండలం) | బ్రాహ్మణమత, అచలేశ్వర దేవాలయం శైవకపోతేశ్వర దేవాలయాలు, అష్టాంగ భైరవదేవళం | క్రీ.శ.3-4, 5-6 శతాబ్దాలు | ఐ.కె.శర్మ1982 ఐఎఆర్ 76-77 |
| ధరణికోట (అమరావతి మండలం) | ధాన్యకటక, బౌద్ధబ్రాహ్మణమత వజ్రయాన ఆవిర్భావం | క్రీ.శ. 4 తరవాత | బిఎస్ఎల్‌హెచ్‌రావు 1993 : 18పు, 129-30 ఐ.కెశర్మ 1988-112 |
| కొండమోటు (దాచేపల్లి మండలం) | బ్రాహ్మణమత,శైవ పంచవీరఫలకం | క్రీ.శ.నాల్గో శతాబ్దం | డబ్ల్యు.ఖాన్ 1964 |
| కోటప్పకొండ (నరసరావుపేట మండలం) | త్రికూటేశ్వర, లేదా త్రికూటేశ్వర దేవాలయం | క్రీ.శ.ఐదో శతాబ్దం | జెఎహెచ్ఆర్‌కె XI 45 |
| మాదుగుల మండలం) | బ్రాహ్మణ, శైవ దేవాలయాలు | క్రీ.శ.ఐదో శతాబ్దం | సి.శివరామమూర్తి 1962; ఐకె.శర్మ 1982;12, (గురజాల 157 |
| మంచికల్లు మండలం) | బౌద్ధ, బ్రాహ్మణ మత శైవ, జీవ శివస్వామి | క్రీ.శ.నాల్గో శతాబ్దం | ఐఎఆర్1962-63, 81-82 ఇఐవాల్యూం (రెంటచింతల XXXII · 82పుట |

| | | | |
|---|---|---|---|
| పెరలి (కర్లపాలెం మండలం) | జైనజాడలు, అజితానంద స్వామి కాంస్య విగ్రహం | క్రీ.శ.4-5 శతాబ్దాలు | జి.జవహర్‌లాల్ 2001:10 |
| తాడికొండ మండలం) | బౌద్ధసంస్థ తాడికొండ మహావీర భిక్షు సంఘాల నిమిత్తం | క్రీ.శ.మలి ఆరో శతాబ్దం | జె.ఇఎస్ఒఐ 16 1990:74 ఐ.కె.శర్మ (రెంటచింతల 1988 : 174 |
| ఉండవల్లి (తాడేపల్లి మండలం) | బౌద్ధ, మొక్కుబడి స్థూపాలు బ్రాహ్మణ మత, శైవశిలలో దొలిచిన దేవాలయాలు | క్రీ.శ.మలి ఆరో శతాబ్దం క్రీ.శ.ఏడో శతాబ్దం | కె.వి.సౌందర్‌రాజన్ 1981:265-88 బి.ఆర్.ప్రసాద్1980 65-66 |
| వంకేశ్వరం (దుర్గి మండలం) | బ్రాహ్మణమత,శైవ కేంద్రం | క్రీ.శ.నాల్గో శతాబ్దం | ఐ.కె.శర్మ1982 149, ఐఏ.వాల్యూం IX 102-103 |
| వేల్పూరు (శావల్యాపురం మండలం) | బౌద్ధ,బ్రాహ్మణ మతశైవ, వినాయక దేవాలయాలు భూతగృహక(యమ) దేవాలయం | క్రీ.శ.ఐదో శతాబ్దం | బిఎస్ఎల్‌హెచ్‌రావు 129-30 |
| నాగార్జునకొండ, విజయపురి(మాచెర్ల మండలం) | విజయపురి ఇక్ష్వాకు అనంతర కాలంలో గొప్ప బౌద్ధ, బ్రాహ్మణమత కేంద్రం | | ఐ.కె.శర్మ1982 126; 1988 :114 |
| **శ్రీకాకుళం జిల్లా** | | | |
| శాలిహుండం (గార మండలం) | ప్రసిద్ధమహాయాన కేంద్రం క్రీ.శ. 4శతాబ్దంలో వజ్రయానం వర్ధిల్లింది. | | ఆర్.సుబ్రహ్మణ్యం 1964 |
| **విశాఖపట్నం జిల్లా** | | | |
| గోపాలపట్నం (గోలుగొండ మండలం) | బౌద్ధసంస్థ లజ్జగౌరి | | ఎన్ఆర్‌విప్రసాద్ 1993 |
| శంకరం మండలం) | బౌద్ధసంస్థ,శిలలో దొలిచిన విహారాలు, చైత్యాలు, మొక్కుబడి స్తూపాలు వగైరా. క్రీ.శ.2-3 శతాబ్దాల్లో బౌద్ధకేంద్రంగా ఆవిర్భావం. కాని శిలలో దొలిచిన దేవాలయాలు మొదలైనవి క్రీ.శ. 4-5 శతాబ్దాలవి | క్రీ.శ.ఒకటో శతాబ్దం | డి.మిత్ర1971 219 పుట బిఆర్‌ప్రసాద్ 1980 (అనకాపల్లి 62-64, ఐ.కెశర్మ 1988 :121 |
| **విజయనగరం జిల్లా** | | | |
| రామతీర్థం (విజయనగరం మండలం) | తొలిమధ్యయుగం దాకా నిలిచిన బలమైన మహాయాన సంస్థ | క్రీ.శ.రెండో శతాబ్దం | డి.మిత్ర1971; ఐకె.శర్మ 1988 :121 |
| **పశ్చిమగోదావరి జిల్లా** | | | |
| శివదేవుని చిక్కాల (పాలకొల్లు మండలం) | సున్నపురాతిలింగం | క్రీ.శ.నాల్గో శతాబ్దం | ఐ.కె.శర్మ 1994 84-81 |
| గుంటుపల్లి (కామవరపుకోట మండలం) | బౌద్ధఆరామం, పెద్దయాత్రాస్థలం అయింది. యోగాచార | | బి.ఎస్.ఎల్‌హెచ్‌రావు 1993 : 107; ఐకెశర్మ జెఇఎస్ఒఐ 10 : 57-84 |

| | | | |
|---|---|---|---|
| | శాఖ ప్రవర్తకుడు<br>దిన్నాగ ఇక్కడ<br>వుండివుంటాడు | | |
| మోర్త<br>(ఉంద్రాజవరం మండలం) | శివక్షేత్రం, శివ,<br>లింగాలు | క్రీ.శ.6-7 శతాబ్దాలు | పిఎపిహెచ్‌సి11 49-51 |
| ఎ.పెదవేగి, వేంగి<br>బౌద్ధసంస్థ అపరశైల | ప్రాచీనవేంగిపురం,<br>శాఖ, శైవ, శాక్త<br>శౌర్య గణేశ<br>అరాధనలు, చిత్రరధ<br>స్వామి (సూర్య) విష్ణు<br>దేవాలయాలు | క్రీ.శ.4-5, క్రీ.శ.4.7 | బి.ఎన్ఎల్‌హెచ్‌రావు, ప్రభృతులు 1998 :<br>190-1; ఐ.కెశర్మ 1988 : 122 |
| <u>రంగారెడ్డి జిల్లా</u> | | | |
| హైదరాబాద్<br>(ప్రాంతం)<br>మహావిహార ధేరవాద,ఉత్తరార్ధం | బౌద్ధసంఘు, గోవింద<br>రాజ విహార పుధగిరి<br>పిండపాతకశాఖలు | క్రీ.శ.నాల్గో<br>శతాబ్దం<br>21-22 115; ఐకె.శర్మ 1994:84-91 | జెఇఎన్‌ఓఐXI : 95; బిఎన్ఎల్‌హెచ్‌రావు (చైతన్యపురి<br>ప్రభృతులు 1998 : 196-7 ఐకెశర్మ1988; |
| కీసరగుట్ట<br>(కీసర మండలం) | శైవక్షేత్రం, ఇటుక<br>దేవాలయం, కొండ<br>మీద నాలుగు వరసల్లో<br>70 లింగాలు; లజ్జగౌరి<br>రామలింగేశ్వర దేవాలయం | క్రీ.శ.4-5 శతాబ్దాలు | ఐ.కె.శర్మ 1982 : 147-48 |
| <u>చిత్తూరు జిల్లా</u> | | | |
| తిరుమల-తిరుపతి<br>-తిరుచానూరు<br>(తిరుపతి మండలం) | వైష్ణవ శ్రీవేంకటేశ్వర<br>ఆలయం | క్రీ.శ.తొలిశతాబ్దాలు | ఎన్.రామేశన్ 1981 |
| శ్రీకాళహస్తి<br>(శ్రీకాళహస్తి మండలం) | శైవ, శ్రీకాళహస్తి<br>ఆలయాలు, కేంద్ర<br>కాలం తొలి క్రీస్తు<br>శకం. శాతవాహన<br>అనంతరం ప్రసిద్ధ<br>కేంద్రం అయింది. | తొలిక్రీస్తుశతాబ్దాలు | పిఎపిహెచ్‌సి, వాల్యూం 19 పు.96 |
| <u>నెల్లూరు జిల్లా</u> | | | |
| దువ్వూరు<br>(సంగం మండలం) | త్రిమూర్తి మొదలైన<br>చిత్రాలతో సున్నపు<br>రాతి ఫలకం | క్రీ.శ.5 శతాబ్దం | ఐ.కె.శర్మ ప్రభృతుల సంకలనంలో బిఆర్‌ప్రసాద్<br>2000 : 239 - 47. |
| పాటూరు<br>70 మంది | 26 గోత్రాల<br>బ్రాహ్మణులకు<br>బ్రహ్మదేయ<br>భూదానం.<br>ఈదానానికి పూర్వం<br>ఓ బ్రాహ్మణ మత<br>దేవాలయం వుండేది. | క్రీ.శ.5శతాబ్దం<br>పిఎపిహెచ్‌సి XV | జి.వి.రావు (సంపా) 1994:244 - 49 (కోవూరు మండలం) |
| రామతీర్థం<br>మండలం) | బౌద్ధ, శైవ సంస్థలు<br>పాశుపతశైవకేంద్రంగా<br>క్రీ.శ.7 శతాబ్దంలో<br>ప్రాచుర్యం పొందింది. | | ఐ.కె.శర్మ 1982 146; పిఎపిహెచ్‌సిXV (విడవలూరు<br>261-62 |
| <u>మహబూబ్‌నగర్ జిల్లా</u> | | | |
| గుమ్మకొండ<br>(పెచ్చెరు మండలం) | శైవనిర్మాణాలు | క్రీ.శ.3-4 శతాబ్దాలు | ఐ.కె.శర్మ 1982:90 |
| కూడవెల్లి (అలంపూర్<br>మండలం) | శైవనిర్మాణాలు | క్రీ.శ.3-4 శతాబ్దాలు | ఐకెశర్మ 1982:90 |

| | | | |
|---|---|---|---|
| రంగాపూర్ (పెబ్బేరు మండలం) | శైవనిర్మాణాలు | క్రీ.శ.3-4 శతాబ్దాలు | ఐ.కెశర్మ 1982 89-90 |
| <u>కర్నూల్ జిల్లా</u> | | | |
| సిద్దేశ్వర (కొత్తపల్లి మండలం) | శైవ ఇటుక దేవాలయం | క్రీ.శ.4 శతాబ్దం | ఐకెశర్మ 1982, 90-92 |
| శ్రీశైలం (కొత్తపల్లి మండలం) | పాశుపత, కాపాలిక శాఖల కేంద్రం మల్లిఖార్జున దేవాలయం | క్రీ.శ.2-3 శతాబ్దాలు | పి.వి.పిశాస్త్రి 1990 |
| <u>ఖమ్మం జిల్లా</u> | | | |
| నేలకొండపల్లి మండలం) | మహాయానసంస్థ | క్రీ.శ.4 శతాబ్దం | ఎఎఆర్ఎమ్డి 1986: 92-94 పిఎపిహెచ్సి (నేలకొండపల్లి వాల్యూం XIII : 1993 46-48 |
| కారుకొండ (ఖమ్మం మండలం) | మహాయానశిలలో దొలిచిన గుహలు | | |
| <u>కృష్ణాజిల్లా</u> | | | |
| కొండ్రపాడు (చందర్లపాడు మండలం) | బ్రాహ్మణ, పంచాయతన మహిషాసురమర్దని ఫలకాలు | క్రీ.శ.4 శతాబ్దం | ఐ.కె.శర్మ 1994, 92-95 |
| జగ్గయ్యపేట (జగ్గయ్యపేటమండలం) | మహాయాన వజ్రయాన కేంద్రం | క్రీ.శ.2 శతాబ్దం | బిఎస్ఎల్హెచ్రావు 1998, 179-82 |
| ఘంటసాల మండలం) | మహాయాన కేంద్రం | క్రీ.శ.2 శతాబ్దం | బిఎస్ఎల్హెచ్రావు 1998 129-31, (ఘంటసాల ఇ.ఎ వాల్యూం11 ఐ.కెశర్మ 1988 |
| విజయవాడ (మొగల్రాజపురం) అక్కన్నమాదన్న కొండలు విద్యాధరప్రాంతాలు) | మహాయాన సంస్థలు శిలలో దొలిచిన దేవాలయాలు బ్రాహ్మణమత | క్రీ.శ 2 క్రీ.శ.6 శతాబ్దాలు | బిఆర్ప్రసాద్ 1980 64-72, కె.వి.సౌందరరాజన్ 1981 265-88 |
| <u>ప్రకాశం జిల్లా</u> | | | |
| అద్దంకి (అద్దంకి మండలం) | పంచాయతన ఫలకం | క్రీ.శ.4 శతాబ్దం | ఐ.కె.శర్మ 1994 |
| బూదవాడ (జనకవరం, వంగులూరు) | బ్రహ్మ, లింగ, పార్వతి ఉన్న సున్నపురాతి ఫలకాలు | క్రీ.శ.5 శతాబ్దం | ఎఎఆర్ఎఎమ్డి 1994-95 |
| చందలూరు (జనకవరం, వంగులూరు) | బ్రహ్మ, లింగ, పార్వతి ఉన్న సున్నపురాతి ఫలకాలు | క్రీ.శ.5శతాబ్దం | ఎఎఆర్ఎఎమ్డి 1994-95 |
| కొడిదినె (బల్లికరువ మండలం) | బ్రాహ్మణమతం, శైవ ఫలకం. లజ్జగౌరితో త్రిమూర్తి. | క్రీ.శ5శతాబ్దం | టివిజిశాస్త్రి జెఇఎస్ఒఎ11 16-22 |

**References**


Bharadwaj, S.M. (1973), *Hindu Places of Piligrimage in India (A Study of Cultural Geography)* (New Delhi).

Champakalakshmi, R. (1974), in A. Ghosh (ed.), *Jain Art and Architecture* (New Delhi).

Choudary, D.K.K. (1991), 'Evolution of Sri Kalahastiswara Temple', *PAPHC*, Vol. 15.

Dhavalikar, M.K. (1991-92), 'Culture-Environment Interface, A Historical Perspective', *Proceedings of the Indian History Congress* (New Delhi).

Ghosh. A (ed.) (1974), *Jain Art and Architecture* (New Delhi).

Ghotge, Vishwas D. (1999), 'The Chandraketugarh-Tamluk Region of Bengal: Sources of the Early Historic Rouletted Ware, from India and South East Asia', *Man and Environment*, Vol. 10.

Hanumantha Rao, B.S.L. (1988), *Srisailam History and Culture* (Hyderabad).

——— (1993), *Religion in Andhra* (Hyderabad).

Hanumantha Rao, B.S.L. *et al.* (1998), *Buddhist Inscriptions of Andhradesa* (Secunderabad).
Heitzmann, J. (1984), 'Early Buddhism, Trade and Empire', in K.A.R. Kennedy and G.L. Possehl (eds), *Studies in Archaeology and Paleoculturipology of South Asia* (New Delhi).
Jawaharlal, G. (1994) *Jainism in Andhra* (Hyderabad).
——— (2001), *Jainism and its Impact on Socio-Religious Life of the Andhras* (Ramachandrapuram).
Khan, Abdul Waheed (1969), *A Monograph on an Early Buddhist Stupa at Kesanapalli* (Hyderabad).
Krishna Reddy, N. (2001), 'Draksharama: A Saiva Piligrimage Centre in the Godavari Valley', *Journal of Anantacharya Indological Research Institute*, Vol. IV (Mumbai).
Krishna Sastry, V.V. (1992), 'Three Grants of Pruthvi Sri Mula Raja from Kondavidu', *JESI.*
Krishna Sastry, V.V. *et al.* (1992), *Totlakonda – A Buddhist Site in Andhra Pradesh* (Hyderabad).
Lorenzen, D.N. (1972), *Kapalikas and Kalamukhas* (New Delhi).
Mitra, Debala (1971), *Buddhist Monuments* (Kolkata).
Parabrahma Sastry, P.V. (1996), *Rural Studies in Early Andhra* (Hyderabad).
——— (1990), *Srisailam: Its History and Cult* (Srisailam).
Prasad, N.R.V. (1993), *Recent Buddhist Discoveries in Visakhapatnam District, A.P.* (Hyderabad).
Rajendra Prasad, B. (1980), *Art of South India* (Delhi).
——— (1983), *Chalukyan Temples of Andhradesa* (New Delhi).
——— (1991), 'Growth of Nellore as an Urban Centre', *PAPHC.*
——— (2000), 'Early Paliava Stone Reliefs from Duvvuru, Nellore district, Andhra Pradesh', in *Narasimha Priya* (Prof. A.V.N. Murthy Felicitation Volume), (Delhi), pp. 239–47).
——— (2001), 'Evolution of Pilgrimage Network in Krishna-Tungabhadra Valley, Alampur – A Perspective', *Journal of Anantacharya Indological Research Institute*, Vol. IV.
Ramachandra Murthy, S.S. *et al.* (2000), *Sankaram, Recent Researches on Indian Culture* (Professor Srinivasa Sankaranarayanan Festschrift) (New Delhi).
Ramachandra Rao, P. (1984), *Andhra Sculptures* (Hyderabad).
Ramachandhraiah, O. Jami (1971), 'A Summary of Excavation Results', *JAHRS*, Vol. 35.
Ramesan, N. (1981), *Tirumala Tirupati Temples* (Tirupati).
Rao, K.P. (2000), in S.S. Ramachandramurthy *et al.*, *Sankaram – Recent Researches on Indian Culture* (Professor Srinivasa Sankaranarayana Festchrift) (New Delhi).
Ray, Himansu Prabha (1994), *The Winds of Change, Buddhism and the Maritime Links of Early South Asia* (New Delhi).
Rea, A. (1894), *South Indian Buddhist Antiquities* (Chennai).
Sarma, I.K. (1979), 'Epigraphical Discoveries at Guntupalli', *SIE*, Vol. V.
——— (1982), *The Development of Early Saiva Art and Architecture* (New Delhi).
——— (1986), 'New Light on Vengipura, Excavations at the Ancient Historical City of Andhradesa', *Puratattva*, Vol. 17.
——— (1988), *Studies in Early Buddhist Monuments and Brahmi Inscriptions of Andhradesa* (Nagpur).
——— (1994), 'A Unique Sivalinga from Peddakonduru, Guntur District', in K.T. Reddy (ed.), *Saivism* (Hyderabad).
——— (1994), *Parasurameswara Temple at Gudimallam* (Nagpur).
——— (2000), *Narasimha Priya* (New Delhi).
Sastry, T.V.G. (1983), *Vaddamanu Excavations and Explorations in Krishna Valley* (Hyderabad).
——— (1992), *Vaddamanu Excavation Report (1981–85)* (Hyderabad).
Sewell, R. (1882), *List of Antiquarian Remains in Madras Presidency*, Vol. I.
Sircar, H. (1966), *Nagarjunakonda* (New Delhi).
Sircar, H. and S.P. Nainar (1972), *Amaravati* (New Delhi).
Sivarama Murthy, C. (1952), *Early Eastern Chalukyan Sculpture* (Chennai).
Soundararajan, K.V. (1981), *Cave Temples of the Deccan* (New Delhi).
Subramanyam, B. (1998), *Buddhist Relic Caskets in South India* (Secunderabad).
Subramanyam, R. (1964), *Salihundam* (Hyderabad).
Syamalamma, K. (2000), 'The Distribution of *Agraharas* in the Andhra Country (From AD 200–c. 1500), in S.S. Ramachandra Murthy *et al.*, *Sankaram, Recent Researches on Indian Culture.*
Venkateswararao, G. (1994), *A Comprehensive History of Nellore District* (Nellore).

# సంక్షిప్త అక్షర సూచికలు

ఏ బి : ఆర్కియలాజికల్ బులెటిన్
ఎబిఓఆర్ఐ : ఆనల్స్ ఆఫ్ భండార్కర్ ఓరియంటల్ రిసెర్చి ఇన్స్టిట్యూట్
ఎపిఏఆర్ఇ : ఆంధ్రప్రదేశ్ యాన్యువల్ రిపోర్ట్ ఆన్ ఎపిగ్రఫీ
ఎపిజిఎఎస్ (ఎపిఎఎస్) : ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఆర్కియాలజికల్ సిరీస్
ఏఆర్ఏడిహెచ్ఇహెచ్ఎన్డి : యాన్యువల్ రిపోర్ట్ ఆఫ్ ఆర్కియలాజికల్ డిపార్ట్మెంట్ ఆఫ్ హెచ్ ఇ హెచ్ నైజామ్స్ డొమినియన్స్
ఏఆర్ఎపి : యాన్యువల్ రిపోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్
ఏఆర్డిఏఎమ్ : యాన్యువల్ రిపోర్ట్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ ఆర్కియాలజీ అండ్ మ్యూజియమ్స్ (గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైద్రాబాద్)
ఏఆర్ఇ : యాన్యువల్ రిపోర్ట్ ఆన్ ఇండియన్ (సౌత్) ఎపిగ్రఫీ
ఏఆర్ఇపి : యాన్యువల్ రిపోర్ట్ ఆఫ్ ఎపిగ్రఫీ
ఏఎస్ఐ : ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా
ఏఎస్ఐఏఆర్ : ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా – యాన్యువల్ రిపోర్ట్
ఎస్ఎస్ఐ : ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ సదరన్ ఇండియా
ఏఎస్డబ్ల్యుఐ : ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ వెస్టర్న్ ఇండియా
బిఏసిఆర్ఐ : బిర్లా ఆర్కియలాజికల్ అండ్ కల్చరల్ రిసెర్చి ఇన్స్టిట్యూట్
బిడిసిఆర్ఐ : బులెటిన్ ఆఫ్ డెక్కన్ కాలేజి రిసెర్చి సొసైటీ
సిఐఐ : కార్పస్ ఇన్స్క్రిప్షినమ్ ఇండికారమ్
డిఎమ్ఎపి : డైరెక్టరీ ఆఫ్ మాన్యుమెంట్స్ ఆఫ్ అనంతపూర్, ఆంధ్రప్రదేశ్
ఇఎ : ఎపిగ్రాఫియా ఆంధ్రికా
ఇఐ : ఎపిగ్రాఫియా ఇండికా
ఐఎ : ఇండియన్ ఆంటిక్వరీ
ఐఏఆర్ : ఇండియన్ ఆర్కియాలజీ – ఎ రెవ్యూ
ఇహెచ్క్యు : ఇండియన్ హిస్టారికల్ క్వార్టర్లీ
ఐహెచ్ఆర్ : ఇండియన్ హిస్టారికల్ రెవ్యూ
జె.ఎ. : జర్నల్ ఆఫ్ ఆర్కియాలజీ
జెఎహెచ్ఆర్ఎస్ : జర్నల్ ఆఫ్ ఆంధ్రా హిస్టారికల్ రిసెర్చి సొసైటీ
జెఎఐఆర్ఐ : జర్నల్ ఆఫ్ అనంతాచార్య ఇండలాజికల్ రిసెర్చి ఇన్స్టిట్యూట్
జెబిబిఆర్ఎఎస్ : జర్నల్ ఆఫ్ బాంబే బ్రాంచ్ ఆఫ్ రాయల్ ఏషియాటిక్ సొసైటీ
జెబిఒఆర్ఎస్ : జర్నల్ ఆఫ్ బీహార్ అండ్ ఒరిస్సా రిసెర్చి సొసైటీ
జెఇఎస్ఐ : జర్నల్ ఆఫ్ ఎపిగ్రాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియా
జెఐహెచ్ : జర్నల్ ఆఫ్ ఇండియన్ హిస్టరీ
జెఐఎస్ఓఎ : జర్నల్ ఆఫ్ ఇండియన్ సొసైటీ ఆఫ్ ఓరియంటల్ ఆర్కియాలజీ
జెఐఎస్ఓఎ : జర్నల్ ఆఫ్ ఇండియన్ సొసైటీ ఆఫ్ ఓరియంటల్ ఆర్ట్స్
జెఎమ్యు : జర్నల్ ఆఫ్ మద్రాస్ యూనివర్సిటీ
జెఎన్ఎస్ఐ : జర్నల్ ఆఫ్ న్యూమిస్మాటిక్ సొసైటీ ఆఫ్ ఇండియా
జెఓఆర్ : జర్నల్ ఆఫ్ ఓరియంటల్ రిసెర్చి
జెఆర్ఎఎస్ : జర్నల్ ఆఫ్ రాయల్ ఏషియాటిక్ సొసైటీ
ఎమ్ఏఆర్ : మైసూరు ఆర్కియలాజికల్ రిపోర్ట్
ఎమ్ఎఎస్ఐ : మెమోయిర్స్ ఆఫ్ ఆర్కియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
ఎమ్ఇఆర్ : మద్రాస్ ఎపిగ్రాఫికల్ రిపోర్ట్
ఎన్బిపి : నార్దరన్ బ్లాక్ పాలిష్డ్ వేర్
ఎన్డి : న్యూమిస్మాటిక్ డైజెస్ట్
పిఎపిహెచ్సి : ప్రొసీడింగ్స్ ఆఫ్ ది ఆంధ్రప్రదేశ్ హిస్టరీ కాంగ్రెస్
ఎఏపిఎస్ : ప్రొసీడింగ్స్ ఆఫ్ ది అమెరికన్ ఫిలసాఫికల్ సొసైటీ
పిహెచ్ఎఎస్ : ప్రొసీడింగ్స్ ఆఫ్ ది హైద్రాబాద్ ఆర్కియలాజికల్ సొసైటీ
పిఐహెచ్సి : ప్రొసీడింగ్స్ ఆఫ్ ది ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్
ఎస్ఐఇ : సౌత్ ఇండియన్ ఎపిగ్రఫీ
ఎస్ఐఇ : స్టడీస్ ఇన్ ఇండియన్ ఎపిగ్రఫీ
ఎస్ఐఐ : సౌత్ ఇండియన్ ఇన్స్క్రిప్షన్స్
ఎస్ఎస్ఐసి : స్టడీస్ ఇన్ సౌత్ ఇండియన్ కాయిన్స్

* * *

# పద పట్టిక

అభంగ : నిశ్చలంగా నిలుచున్న భంగిమ
అభయ : భయంలేదన్న హస్తముద్ర
అభిషేక : మంత్రాదులతో స్నానం చేయించడం
అధిదేవత : అధిష్ఠాన దేవత
అధిష్ఠాన : ఆశ్రమం, దేవాలయంలో దిగువన మలచిన మూల ఆధారం
అఘోర : (శాంతియుత) భీకరంలేని
అగ్రహార : బ్రాహ్మణులకు అనుభవం నిమిత్తం పన్నులులేని దానగ్రామం
అగ్రమండప : ముందు వున్న మండపం
అహార : పాలనా విభాగం
అకుశల : క్షేమంకాని
అమాత్య : మంత్రి/ అధికారి
అనాగమి : తిరిగిరాకపోవడం, బౌద్ధధర్మం నాలుగింటిలోను మూడవది
అనత్త : ఆత్మలేని, అహంలేని
అండ : స్థూపం అర్థవలయాకారపు గుమ్మటం
అంగుత్తర భాణకాః : బౌద్ధగ్రంథం అంగుత్తరనికాయ చర్చ
అనిచ్చ : స్థిరంలేని, అశాశ్వత
అణిమ : అణువంతసూక్ష్మం అయే అతీతశక్తి
అనులోమ : అగ్రవర్ణపు పురుషుడు తక్కువ జాతి స్త్రీని వివాహము చేసుకొనుట
అనసాయ : ఫలితంత సన్నిహితంగా వుండేది, శోచనీయం, ద్వేషం
అనుష్ఠాన : మతకర్మకాండను అనుసరించడం, విహితకర్మను చెయ్యడం
అనుస్వార : గీతమీద చుక్కలు నాసిక శబ్దం, ముందువున్న అచ్చుకే సర్వదా వుంటుంది
అర్చన : పూజావిధాన
అర్ధపర్యంకాసన : మోకాలు పీఠం మీద, ఒక కాలు ఆన్చి కూర్చునే భంగిమ
అరూపధాతు : రూపరహిత అంశం
అరూపరాగ : రూపానికి సంధించుకోకపోవడం
అసన్నిసత్త : తెలియని భయం, అదుపులేని
అసన్నిసత్త : మిళితంకాని, కలసివుండని, సమాజానికి అర్పించని
అష్టదళపద్మ : ఎనిమిదిదళాల పద్మం
అతిభంగ : ఎక్కువగా ఒరిగి నుంచున్న భంగిమ
ఆజ్ఞప్తి : శాసనాన్ని అమలుపర్చు అధికారి
ఆజ్యపాత్ర : నెయ్యిపోసిన పాత్ర
ఆయుక్త : అధికారి
ఆంధ్రశ్చబహవః : ఆంధ్రులు అనేకులు
ఆర్హంతమగ్గ : అర్హంత మార్గానుసారి
ఆర్యసంఘ : బౌద్ధ మతశాఖ
బెశయస్ : వంగిన, ఉన్ముఖతకలిగిన
బలస్ : శక్తి, అధికారం, ఒత్తిడి
బసది : జైన దేవాలయం
భాగ : పాలనా విభాగం
భాగవతులు : విష్ణుభక్తులు
భారవాహక : బరువును మోసేది
భట : సైనికుడు
భోజక : సామంత బిరుదు
భూతగణ : మరుగుజ్జు ప్రతిమల్ని ప్రదర్శించే అలంకార ప్రధాన భావం
బౌద్ధారామ : బౌద్ధ విహారం
బ్రహ్మభాగ : లింగం అట్టడుగు భాగం, చదరం
బ్రహ్మదేయ : బ్రాహ్మణులకు దానంగా ఇవ్వబడినది
బ్రహ్మేశ్వర విష్ణు లక్షితాయతనాలు : బ్రహ్మ, విష్ణువు, శివులకు ఉద్దేశించబడిన దేవళాలు
చైతిశకలు మేధోసంపత్తి : చైత్యబౌద్ధమఠంలో ఆరాధనా స్థలం
చామర : విసనకర్ర
చక్రకుండలాలు : చక్రాల్లాంటి ఆకారంలో వుండే కర్ణాభరణాలు
చక్రం : చక్రం - గుండ్రంగా వుండే ఆయుధం

ఛట : అవసరం పడితేవచ్చే సైనికుడు
ఛత్ర : గొడుగు
చతుమగ్గన్నన : చతుర్విధ సమ్యక్ మార్గాల్లో నిపుణుడు
చిత్త : మనసు, ఆత్మ
దంతిముఖస్వామి : ఏనుగుతల గల దేముడు, గణేశుడు
దేశ : భూభాగం, ప్రాంతం
దేవభోగ : దేవాలయానికి ఇవ్వబడిన శిస్తులేని భూమి
ధమ్మచక్ర : విశ్వబోధక నియమానికి వర్తించే చక్రం
ధమ్మచక్కు : ధమ్మచక్రంలాంటిదే, నియమచక్రం, అర్హంతకువున్న దర్శన.
అతనికి వున్న ధర్మజ్ఞానంవల్ల ఆయా వస్తువుల అసలు స్వభావాన్ని
తెలుసుకోగలడు.
ధమ్మదార : ధమ్మపద అధిపతి
ధమ్మతంభాని : బౌద్ధ స్తంభాలు
ధర్మచక్ర ప్రవర్తనముద్ర : నియమచక్రాన్ని తిప్పే భంగిమ
ధర్మకథిక్ : ధర్మాన్ని బోధించేవాడు
ధాతు : మౌలిక పదార్థం, ద్రవ్యం
ధ్వజస్తంభ : దేవాలయం ముందు భాగంలో వుండే పతాక స్తంభం
ధ్యానముద్ర : ధ్యాన ముద్రలో భంగిమ. కాళ్లు ముడుచుకుని, నేత్రాలు నిమీలితం చేసుకున్న భంగిమ
దేఘమఝిమ నికాయధార : దీర్ఘ మఝిమనికాయములలో నిపుణుడు, (ఒక బౌద్ధగ్రంథం)
దిఘా భాణకాలు : దిఘాకాయ ఉపన్యాసాలు
దిక్పాలులు : అష్టదిక్కులకు అధిపతులు
దినారి మస్క : దినారి, దినార్, మస్క ప్రాచీన భారత నాణెముల పేర్లు
దూత : వార్తాహరుడు
ఏకపుండ్ర : నుదుటిమీద వుండే ఏకగీత లేదా రేఖ
ఏకావళి : ముత్యములతోగాని; పూసలతోగాని పుష్పాలతోగాని యుండే వకేవరుసగల హారం
గచ్ఛులు : జైనమతంలోని ఒక శాఖపేరు
గజపృష్ఠ : ఏనుగు వెనక భాగంలాగా వుండే "U" ఆకారంలో వుండే దేవళం, గోళాకారంగా కూడా వుండొచ్చు
గణసంఘ : వర్తక సంఘము, శ్రేణి నిర్వాహక వర్గం
గరిమ : భారం, సిద్ధులలో ఒకటి
గరుడధ్వజ : గరుడు చిహ్నంగల కేతనం
ఘట : కలశము కుంభం
ఘటిక : దేవాలయానికి అనుసంధించుకునియున్న విద్యాకేంద్రం
ఘోర : భీకర, భీతావహ
గో-హిరణ్య-కోటి : ఒక కోటి బంగారు నాణెములు, ఆవులు
గోష్ఠి : సభ, ఒక వ్యాపార సంస్థ
గోత్ర : వంశం, తెగ
హగస : సంఘము యొక్క
హర : గ్రాది లేదా ఒక ఉపరితల నిర్మాణంలో మూసిన ప్రహారీ
హర్మిక : బౌద్ధ స్థూపంలో మీదగల కట్టడం
హిరణ్యగర్భ : షోడశ (16) మహా దానములలో యొకటి
ఇంద్రకంట : పదహారుపార్శ్వాల స్తంభం
ఇందుమండల : వృత్తాకార పతకం
ఇష్టదేవత : భక్తుడి అభీష్టదైవం, కులదైవం
జ్ఞాన : తపస్సు, ధ్యానం, పరమ ఉత్కృష్ట ఆధ్యాత్మిక దృష్టిని ప్రసాదించే ధార్మిక క్రతువు మృత్యువు తరవాత ఓ బ్రహ్మలోకంలో పునర్జన్మ కల్పిస్తుంది
కలియుగ : నాలుగు యుగములలో ఆఖరిది, కలియుగం
కల్పలత : తీగ, కామనల వృక్షదశ
కామలోక : కోరికల లోకం
కంకణాలు : చేతులకు ధరించే ఆభరణాలు
కంఠిక : మెడహారం

కపర్దిజటులు : మేటలు కట్టిన శివుని జటాజూటం
కపోత : దేవాలయంలో అధిష్ఠానంపైన వుండే భాగం
కరండిక : కపోత శంకువు ఆకారంలో శిరోవేష్టనం, పైకిపోయేకొద్దీ
కోసుగా వుంటుంది
కారికలు : ఒక కృతి, స్మృతిగీతం, వ్యాఖ్య
కటివస్త్ర : మొల చుట్టుగా ధరించే బట్ట
కటి : మొల భాగం
కట్యావలంబిత : ఒక చెయ్యి వేలాడుతూ, మరొకటి నడుంమీద ఆనుకునే
భంగిమ
కేతు : దుష్టం, దురదృష్టం, రుద్రతనయుడు
కేయూరబాహువలయాలు : దండకడియాలు
కేయూరాలు : చేతి ఆభరణాలు
ఖండాలు : విరిగిన, భిన్నమైన
ఖండాలు : దామాషా, రూప (ఆకారం) వేదన (అనుభూతి) నన్న (గ్రహణ) సంస్కార
(వాసనలు) విన్నన్న (చైతన్యం). ఇవి బౌద్ధతత్వంలో మనిషికి వుంటాయి
ఖేటక : కవచం
కిరీటమకుట : రత్నఖచిత మకుటం
క్రియ : చర్య
క్షాత్రచూడామణి : క్షత్రియుల మణిమకుటం
క్షత్రియమల్ల : క్షత్రియులలో ప్రముఖుడైన మల్లుడు
కుడ్యస్తంభిక : దేవాలయ గోడలో యుండే గోడస్తంభాలు
కుక్కుట : కోడి
కుల : వంశం
కుశలచిత్త : స్వస్థచిత్తం, మంచిమనసు
కుశల : క్షేమం
కూట : దేవాలయ విమాన అంతస్తుల్లో చదరంగాయుండే శోభిత మందిరాలు
లఘిమ : ఇచ్ఛానువర్తిగా అతి తక్కువ బరువును పొందగలిగే అతీత విద్య
లలాట : నుదురు, దేవాలయంలో గర్భగృహ ద్వారంపై యుండే పలకం
లలితాసన : విశ్రాంతిగా కూర్చున్న భంగిమ. ఎడమకాలు ఆసనం మీద
వుంటుంది, కుడికాలు కిందికి వేలాడుతూ వుంటుంది
లాంఛన : చిహ్నం, గుర్తు
లింగపీఠం : లింగవేదిక
లింగోద్భవ : శివుడు లింగం నుంచి ఉద్భవించడం
లోక పాలురు : నాలుగు దిక్కుల్ని కాపాడే దేవతలు
లూపాలు : దంతెలు
మర్గాలు : సమ్యక్‌పథం, సమ్యక్‌దృష్టి, సమ్యక్‌కామన
మహానావిక : ముఖ్య నావికుడు
మహామండప : పెద్ద ఉత్సవ మందిరం
మహామాత్ర : ముఖ్య కార్యనిర్వహణాధికారి, మంత్రికూడా
మహారథి : శాతవాహనుల సామంతులు
మహా తలవరి : నగర ప్రధాన రక్షకభట అధికారి లేదా అత్యున్నత రాజాధికారి
మహిమ : ఆకారాన్ని ఇచ్ఛానువర్తిగా పెంచుకునే అతీతవిద్య
మహిషమర్దని : దుర్గ, మహిషాసురుణ్ణి చంపిన దేవత
మఝిమభాణకాలు : మఝిమనికాయ ఉపన్యాసాలు
మకర కుండలాలు : మొసలి ఆకారంలో యుండే చెవుల పోగులు
మకరతోరణాలు : మొసలి ఆకారంలో యుండే తోరణాలు
మాలావాహక : దండల్ని తీసుకువెళ్లేవారు
మంచక : కుముద, కపోత మూసల్ని వాడని ఆధారం
మహోన్నతి : దుర్గ అవతారం
మతిక ధర : మతిక పాత్రాన్ని కాపాడే వ్యక్తి
మేధి : బౌద్ధస్తూపం వడిగట్టు
మేఖల : కటి ఆభరణం, వడ్డాణం
ముద్ర : ఒక చేత్తోగాని, రెండు చేతులతోగాని చేసే విక్షేపం
ముఖమండపం : దేవాలయం ముందుభాగంలో యుండేస్తంభాల మందిరం
మూలబేర : గర్భగుడిలో మూలవిరాట్టు
ముసల : కల్వం
ముతుడ : గ్రామ ముఖ్యుడు
నాడు : పరిపాలన/ భూఖండ విభాగం

నాగభుజకీర్తి : చుట్ట చుట్టుకున్న పాము ఆకారంలో యుండే చేతి ఆభరణం
నైయోగిక : పరిపాలనా విభాగ అధికారి
నామరూప : పేరు, ఆకారం; మనసుదేహం, వ్యక్తి
నాసిక్, గవాక్ష, చైత్య : ఇంటివాలు కప్పునానుకుని ముందుకు వచ్చే కిటికీ,
ప్రధానభాగం
నవభైరవ : తొమ్మిది భైరవులు. శివుని తొమ్మిది భీకర రూపాలు
నావిక : ఓడ కళాసి
నిగమ : నగరం
నివర్తన : భూమికొలత, వ్యవసాయభూమి పరిధి
నీవిబంధ : పోకముడి, కట్టుకున్న బట్టకు నడుందగ్గర వేసేముడి
నీవి : నాభి
నివృత్తి : వెనక్కిమళ్లటం, తగ్గడం
నియమాలు : నిబంధనలు, నియమాలు
నియుక్త : అధికృత అధికారి
పడవ : నీళ్ళల్లో ప్రయాణించే పడవ
పద్మదళ : కమలపత్ర రూపం
పద్మమకుట : కమలం ఆకారం కిరీటం
పద్మశిల : పద్మంలాంటికప్పు
పంచభూతాలు : భూమి, ఆకాశం, నీరు, గాలి, అగ్ని అనే అయిదు భూతాలు
పంచాణంవారు : అయిదు రకాలచేతి వృత్తులవాళ్లు, ఐద్దాయులు (లోహ,
కమ్మరి, వడ్రంగి మొదలైనవారు)
పంచరత్నటీకధార : పంచమటిక గ్రంథమునందు నిష్ణాతుడు
పంచవీర : భాగవతంలో యాదవుల అయిదు (వృష్ణి) విభాగాలు
పాంచయతన : అయిదు దేవాలయాలు
పంజర : అలంకార ప్రధాన, దేవాలయ విమానంలోని ఒక వాస్తు విభాగం
అర్ధగోళకారపు దేవళ ముందుభాగం
పన్నవిముక్త : జ్ఞానవంతుడు, శంకరహితుడు
పన్నశాల : పర్ణశాల, రెల్లుకప్పు కుటీరం
పన్నవిముత్త : ఒదిగిన, భారం దింపుకున్న
పరమార్థసత్య : అతీత సత్యస్థాయి
పారామిత : పరమానందస్థితి, జ్ఞానం ద్వారా సిద్ధించేది
పరశు : గండ్రగొడ్డలి
పరవితరణ : తనకి ఉన్నదాన్ని ఇతరులతో పంచుకోవడం, విశాలంగా
వ్యాపించడం
పరినిభణ : మహామోక్షం, పునర్జన్మ నుంచి విముక్తం
పరివార దేవత : ఉపదేవతలలో దేవుడు
పరివారాలయ : దేవాలయంలో ఉపవిభాగం
పర్యంకాసన : ఆసనంమీద నుంచి కాళ్లు వేళ్ళాడేటట్టు సింహాసనం మీద
కూర్చోవడం
పట్ట : పెద్ద దీర్ఘచతురస్రపు సన్నటి కట్టు (తలమీద జుట్టును కట్టుకునే
రిబ్బనులాంటిదన్నమాట)
పట్టణ : రేవుపట్టణం
పత్త ధమ్మావసేన : భిక్షాపాత్రతో భిక్ష సేకరించి జీవించేవాడు
పట్టిక : దేవాలయంలో పట్టీ మూస
ఫల : ఫలితం, కార్యఫలం
ఫలకవర : పలకల వరస
పీఠ : పీఠం, వేదిక
ప్రభావళి : ప్రభ, తోరణ అలంకార సింగారం. మధ్యలో మొసలి నోరు
తెరుచుకుని వుంటుంది
ప్రాకార : దేవాలయ ప్రహరీగోడ
ప్రమాణ : కొలత, ప్రమాణం
ప్రాసాద : రాజభవనం
ప్ర్యాది : తక్కువ జాతి స్త్రీ ఉన్నత వర్ణపు పురుషుని వివాహము చేసుకొనుట
ప్రతి ప్రతిష్ఠాపీఠ : ప్రతిష్ఠించి యుండే మూర్తి
ప్రవృత్తి : సహజ లక్షణం
పురనిగమ : విపణినగరం
పూర్ణఘట : అలంకార ప్రధాన భావం, పుష్పాలతో నిండిన పూర్ణకుంభం
పూర్తధర్మ : పురాణాల్లో ప్రవచించినట్టు దేవాలయాలని, చెరువుల్ని,
ప్రజోపయోగ నిర్మాణాల్ని కట్టడం

పురుష : ఆదిమానవుడు, ప్రకృతికి ప్రతిగా చైతన్యసూత్రానికి వర్తించే ఆధ్యాత్మిక భావన. ప్రకృతి చైతన్యేతరం. సాంఖ్యదర్శన సూత్రం ఇది.
పుష్పకుండల : పువ్వు ఆకారంలోవున్న కర్ణాభరణం
పువికశ్రేణి : రొట్టెల వరస
రాగ : బంధం, మారుని తనయల్లో ఒకరు
రాజవిలాసనం : రెండుకాళ్లు ముడుచుకుని, దగ్గరగా పెట్టుకుని పీఠంమీద కూర్చోవడం
రాజపురుష : రాజప్రతినిధి/ అధికారి
రాజసిద్ధి : రసవాదం
రాష్ట్ర : దేశం, పరిపాలనా విభాగం
రత్నాకర విధాన : చేతివృత్తి నిపుణుల పరిభాష, వజ్రాలకి చెందింది
రత్నమేఖల : రత్నాలు పొదిగిన వడ్డాణం
రుద్రభాగ : లింగం పైన గుండ్రంగా యున్న భాగం
రుద్రయజమాన : శివ
రూపధాతు : రూపం మూలపదార్థం
రూ పరాగ : ధూపానికి, ప్రతిమకు, బొమ్మకు అనుసంధించుకోవడం
సబ్బన్ను : సర్వజ్ఞత్వం, బుద్ధునికి మామూలుగా వుండే విశేషణం
సగాస : సంఘానికి చెందిన
శక్తిధ్వజ : ఈటె ధరించిన (కుమారస్వామి) స్కందుడు
సాలభంజిక : సాలవృక్షాన్ని ధరించినదేవి
సమభంగ : సమంగా (వంపులు లేకుండా) నుంచోవడం
సమనులు : బౌద్ధ భిక్షువులు
సమయవిముత్త : కాలంనుంచి విముక్తుడైన, స్వేచ్ఛాయుతస్థితి
సంభోగకాయ : శరీరం, కలిసిజీవించడం; నాలుగు కాయాలు వున్నాయని అభి సమయాలంకారిక తెలియచేస్తోంది. వీటిల్లో స్వభావ కాయం నిజం. ధర్మకాయ (స్వస్థంభోగకాయ), సంభోగకాయ (పరసంభోగకాయ), నిర్మనకాయ అనే మిగిలిన మూడు అనృతం.
సమ్యకధనం : సమ్యక్ కృషి
సంవృత్తి సత్య : అనుభవాత్మక, జాగృత సత్యం
సంయుక్త భంక : బౌద్ధగ్రంథం సంయుక్త నికాయ గురించిన వ్యాఖ్య
సర్వబాధాపరిహార : అన్ని బాధల నుండి విముక్తం
సర్వభూత దమన : సకలభూతాల్ని ధ్వంసం చెయ్యడం
సర్వభూతానం ఈశ్వరాః : సకల ప్రాణికోటికి ప్రభువు
సర్వకార పరిహార : అన్ని సుంకాల నుంచి విముక్తం
సర్వవిద్యానాం ఈశ్వర : అన్ని రకముల విద్యలకు అధిపతి
సర్వభార విముక్త : సకల సుంకాల భారం నుంచి మినహాయింపు
సర్వాణి : సౌమ్యరూపానికి దక్షిణం
వికటం : సకల శాంత రూపాలలోనూ దక్షిణం అశుభం
సతపత్తిఫల : నిబ్బన (నిర్వాణం) వైపు నడిపించే పథం. నాలుగు దశలతో వుంటుంది. వీటిలో మళ్లీ ప్రతి ఒకటీ ఉన్నతం, నీచం అని,మార్గపథం అనీ, ఫలశ్రుతి అనీ విభజితం. మొదటిది శ్రోతపన్న, సన్యాసి పథంలోకి ప్రవేశించడం. మానవ త్రివిధ కామనలనుంచి, మానసిక భ్రమలనుంచి విముక్తం (సంయోజన) సత్కార్య దృష్టి, విచికిత్స (సంచయం), శీలావ్రమర మార్య (మూఢ ఆరాధనల) నుంచి బయట పడదు
శతసహస్రహాల : వందవేల నాగళ్లు
శతి పత్థాన : చైతన్యాన్ని లగ్నం చెయ్యడం
షాండి : గ్రామంలోని సంత
సిద్ధులు : అతీతశక్తులు వున్న అర్థ – దానవులు
శిఖర : దేవాలయం గర్భగుడిమీద యుండే భాగం
స్కంధావర : సైనిక విడిది
స్కంధ : అనుభూతి, గ్రహణ
స్మార్త : అద్వైత సిద్ధాంత శాఖ
శ్రావక : సకల మౌలిక క్లేశ విముక్తుడైనవాడు అందుకున్న దశ దోషా (పగ), మోహ (స్తబ్ధత), మూన (అతిశయం), దిఠి (తప్పు), విచ్చికిత (సంశయం), దినం (ఊహించే అభిప్రాయం) లోభ (దురాశ), ఉద్దచ్చం (దృష్టిమళ్లడం), అహిరిక్య (పొగరు), అనత్తప్పం (ఫలితం గురించి భయం లేకపోవడం).
సలుక్కో : చూర్ణలేపనం, సుధామృత్తిక

స్థూపి (స్థూపిక) : దేవాలయ శిఖరం, ఘాట
శూలధ్వజ : శూలధారి, శివ
శూలం : ఈటె
సూత్రకారులు : ధర్మనిర్దేశకులు
తరంగ : స్తంభం అగ్రభాగంలో అలలుగా యుండే శిల్ప విన్యాసం
తథ్య సంవృత్తి : యదార్థానికి చెందిన, అస్తిత్వం, సత్యం
టెర్రకోట : మట్టి, తప్తమృత్తిక, ఎర్రమట్టి
తురీయ : రేవు దాటడం
తీర్థ : పుణ్యస్థలం
తోరణ : ద్వారమార్గం
త్రివేది : మూడు వేదమును అధ్యయనం చేసినవాడు,
త్రిరత్న : బౌద్ధంలోని మూడు రత్నములు : బుద్ధ, ధర్మ, సంఘ
త్రిరత్న : అనిచ్చ, అనత్త, దుఃఖ
త్రివిక్రమ : విష్ణువు యొక్క అవతారం
తుషిత : నాల్గవ దేవలోకంలో దేవతలు నివశించే నగరం
ఉభాతభాగ విముత్త : రెండు విధాలుగా విముక్తుడవడం, అంటే అరూపజ్ఝహానేన ద్వారా, అరియమగ్గ ద్వారా
ఉదరబంధ : నడుం దగ్గర ముడి
ఉపధ్మానీయ : ప, ఫ అక్షరాలను ఉచ్చరించే విసర్గ
ఉపాన : అధిష్ఠానం క్రింది భాగం
ఉపరితల : పై అంతస్తు
ఊర్ధ్వపుండ్ర : వైష్ణవులు నుదుటిమీద ధరించే నిలువుగీత
ఊరు : గ్రామం
ఉష్ణీత : నుదుటిమీది ఉంగరాల ముంగురులు
ఉత్సవభేర : ఉత్సవమూర్తి, ఊరేగింపు విగ్రహం
ఉత్త్రనుపాద : చాపుకున్న కాళ్లు
వాడ : పట్టణ విభాగం
వైశారద్య : బౌద్ధులు, నలుగురు
వజ్రయానసిద్ధి : వజ్రయానంలో పరమలక్ష్యం సాధించినవాడు
వల్లభ : ప్రభువు
వామన : మరుగుజ్జు
వరిమార్గ : నీటికాలవ
వర్ణసంకర : వర్ణాలు (కుల) సంకరం అవడం
వసంత మండప : ఉత్సవాల మందిరం
వస్త్రమేఖల : నడుంచుట్టూ యుండే బట్ట
వాతాయన : కిటికి
వేది : బలితర్పివేదిక
వేదిక : స్థూపం చుట్టూ ఇసుకట్టడం, ఎత్తైన వేదిక, పవిత్ర స్థానం
విభతఖాగ వినూత్త : విముక్తం, ఇవతలికి లాగిన
విభవ : శక్తివంతమైన, సంపన్న, సమున్నత మనస్క
విమాన : దేవాలయంలో దేవళం భాగం, ఉపరితల నిర్మాణం
వినయధర : వినయశాఖ నిపుణుడు (రక్షకుడు)
విపాక : సంక్షోభం, విపత్తు
విసర్గ : సంస్కృత వ్యాకరణంలో చిహ్నం
విషయం : భూభాగ పరిమాణం
విష్ణుభాగ : లింగంలోని మధ్యభాగం
వీతమోహా : మోహరాహిత్యం
వృత్త : గుండ్రటి
వ్యాఖ్యానముద్ర : వివరించే భంగిమ, హస్తభంగిమ
వ్యక్తావ్యక్తా : వెల్లడైన, వెల్లడికాని
వ్యాళావళి : మిశ్రజంతువుల గుంపు
వ్యాపృత : రాజప్రతినిధి
వ్యూహం : వెల్లడికావడం
యజ్ఞోపవీతం : జందెం
యక్ష : ప్రకాశించే, అర్ధదేవత
యతి : సన్యాసి, ముని, లఘిమ, గరిమ, మహిమ, అణిమ అనే అష్టసిద్ధులలోని కొన్నిటి పేర్లు

* * *

# సూచిక (Index)


<u>పేరు, పేజి నెం.</u>

అనకాపల్లి 169
అమరావతి 152, 155, 157, 166, 171
అరికేడు 145
అశోకుడు 165
అశ్వమేధ యాగాలు 41, 42, 49, 52
అపరమహావినశైలీయ 168
ఆంధ్ర 132
ఆర్యదేవ 90
ఇక్ష్వాకులు 42, 49, 54, 148
ఉండవల్లి 170, 180
ఉట్నూరు 161
ఎహావుల చాంతమూలుడు 138
ఏలేశ్వరం 145, 158
కప్పారావుపేట 152
కర్నాటక 132
కుసినారా 162
కీసరగుట్ట 159, 160, 161, 164
కొల్లేరు 164
కేశనపల్లి 166
కొండముది136
కొండాపూర్ 137, 142, 144, 145, 152
కోటిలింగాల 137, 138, 140, 142, 156, 161, 162
గుడిమల్లం, 178, 184
గుంటుపల్లి, 85, 169, 170
గౌతమీపుత్ర శాతకర్ణి, 12, 89
ఘంటసాల, 167, 168
చంద్రగుప్త మౌర్య, 132
చందవరం, 158, 166, 168
చేజెర్ల, 179, 187
జగ్గయ్యపేట, 81, 171, 178, 179
మొదటి జయసింహ, 42
జాతకగాథలు, 15
జైనమతం, 16, 132
తారానాథుడు, 91
ధనకడ (ధరణికోట), 166
ధమనకడ, 23
ధాన్యకటకం, 80, 81, 162
ధరణికోట, 151, 152, 155, 157, 161, 178
దిన్నాగుడు, 94
దంతపురం, 65, 166
దంతవరపుకోట, 66
ధర్మకీర్తి 95
దూపాడు, 168
ధూళికట, 23, 81, 142, 152, 155, 156, 157
తూర్పుగాంగ, 65, 68, 70
తొట్లకొండ, 147, 166
నాగనిక, 136
నాగార్జున కొండ, 17, 133, 155, 158, 161, 163
నేలకొండపల్లి, 161, 168
పల్లవులు, 49, 59, 70
పాణిని, 20
పిష్టపురపు, 164
పుళిందులు, 1
పులుమావి, 141
పులుమావి వాసిష్టీపుత్ర, 2
పులుమావి శివశ్రీ వాసిష్టీపుత్ర, 11
రెండవ పులుమావి వాసిష్టీపుత్ర, 149
నాల్గవ పులుమావి, 149
పెద్దమారూరు, 152
పెద్దబంకూర్, 17, 152, 156
పెద్దవేగి, 188, 198, 199
పెద్దముడియం, 134
బృహత్ఫలాయనులు, 70
బావికొండ, 147
భావవివేక, 91
బుద్ధఘోషుడు, 92
బోధన్, 161
బోధిసత్వుడు, 169
భదంత నాగార్జునాచార్య, 93
భట్టిప్రోలు, 132, 134, 135, 166
బౌద్ధశాఖలు, 97, 98, 99,100, 101, 102
మల్లియరేచన, 134
మహాబలిపురం, 155
మైత్రేయనాథుడు, 92
టాలెమి, 163
రామకాశ్యప గోత్రీకులు, 44
రామతీర్థం, 171
రుద్రపురుషదత్తుడు, 138
లింగాల కొండ, 171
వడ్డమాను, 137, 144, 175
వట్టెలట్టు (తమిళలిపి), 132

విజయపురి 81, 138, 163, 174, 178, 187
విష్ణుకుండినులు, 70
వీరాపురం, 17, 137, 144, 146, 151, 155, 161
వీరపురుషదత్తుడు, 29
వేంగి, 134, 148, 163
వేంగి చాళుక్యులు, 41
శాతవాహన, 81, 133, 135, 136, 137, 138, 140, 142, 145
<u>శాసనాలు</u>
అచండవర్మ ధరిక తూర 73
అమరావతి 137
అశోకుని 1
ఆభీర 28
ఇక్ష్వాకు 2
ఈపూరు ఫలకం 42
ఉప్పుగుండూరు 29
ఉరువపల్లి 78
ఎఱ్ఱగుడి 1, 137
ఒమనోదు 49, 57
కంతేరు 36
కానుకొల్లు 36
కన్హేరి 22
కార్లే 9, 19, 22
కృష్ణశాతకర్ణి 3
కేశనపల్లి 29
కొండముది 33
కొల్లేరు 37
గురజాల 31
గుంటుపల్లి 2, 80, 85, 144
గోరంట్ల 74
ఘంటసాల, 22
చందలూరు 52, 53, 73
చేజర్ల 121
చిక్కుళ్ళతుండి 2
జగ్గయ్యపేట 29
జటింగ శిలా 1
జిర్జింగ్ 66
జున్నార్ 9
టెక్కలి 63
తలగొండ, 49
తుమ్మలగూడెం, 1, 4
తూర్పుగాంగుల, 61, 66
దర్శి, 51
నానేఘాట్, 3, 36, 111
ధవళపేట, 63
నాగార్జునకొండ, 72
నాసిక్ ప్రశస్తి, 5
పర్లాకిమిడి, 68
పెనుగొండ, 36, 37
పొలమూరు, 41, 42
బొబ్బెరపల్లి, 49, 52
బ్రాహ్మణి, 1
భట్టిప్రోలు, 2
భోగ, 22
మంచికల్లు, 31, 49, 51, 54
మందగిరి, 1, 4, 137
మాస్కి, 137
మైదవోలు, 3, 49, 55
మాఠరుల, 62
రెంటాల, 29
వడ్డమాను, 2
వాయలూరు, 53
విలవటి, 74
విష్ణుకుండిన 47
వేలూరుపాలయం, 51, 52
వేల్పూరు, 2
శ్రీపుర, 64
సంతబొమ్మళి, 68
సన్నతి, 137
సముద్రగుప్తని అలహాబాద్, 49, 51, 55, 61
సిద్ధపుర, 1
హాతీగుంఫా, 1
కటచెరువుల, 46
హిరహడగళ్ళి, 48, 49, 56, 58, 73 (శాసనాలు పూర్తి)
సిరితన (శ్రీశైలం), 10
శిముక శాతవాహన, 140
శాతకర్ణి వాసిష్ఠీపుత్ర, 142
యజ్ఞశ్రీ శాతకర్ణి, 142
మొదటి శాతకర్ణి, 149
రెండవ శాతకర్ణి, 149
శాలిహుండం, 80, 146, 166, 170
శంఖారం లేక శంకరం, 169
శ్రీపర్వతీకులు, 66
శ్రీపర్వతం, 81
సమగోప, 140
సాలంకాయనులు, 1, 2, 4, 70, 148, 163, 168
సిరిశాతవాహన, 140
సాతానికోట, 152, 153, 155, 156, 163
సాంచి, 171




గ్రంథాలయ 91,903

## పుస్తకం గురించి...

ఆంధ్రప్రదేశ్ సమగ్ర చరిత్ర, సంస్కృతి సంపుటాల క్రమంలో ఇది రెండో సంపుటి. క్రీ.పూ. 500 నుంచి క్రీ.శ. 624 దాకా ప్రాచీన చారిత్రక దశను ఇది సమీక్షిస్తుంది. సకల మానవ కార్యకలాపాల రంగాల్లోనూ అద్భుతమైన నిరంతర చలనాన్ని దర్శించిన చారిత్రక దశ ఇది. ఒకసారి ప్రతిఘటన, ఒకసారి సర్దుబాటు, పరస్పర సంస్కృతీ సమ్మేళనం ఈ దశను విశిష్టం చేశాయి. మతాలూ, ధార్మిక ఆచారాలూ పరిణామం చెందిన దశ ఇది. ఒక అవగాహన ఆధారంగా ఇది జరిగింది. రాజ వంశాలూ, సామాన్య ప్రజలూ ఒకటిగా భాగస్వాములై– శాంతియుత సహజీవనానికి మతం ఒక ఆవశ్యక సాంఘిక వ్యవస్థగా రాజ్య ఆవిర్భావానికి చోదకశక్తిగా ఆ అవగాహన వుంది.

1960 నుంచి పరిశోధకులు సాధించిన అధ్యయనాల ఫలితాలను ఈ సంపుటి అందిస్తోంది. అప్పుడు గులాం యాజ్దాని సంకలనం చేసిన ప్రసిద్ధ దక్కన్ ప్రాచీన చరిత్ర వెలువడింది. ఈ ప్రాంతంలోని రాజకీయ, సామాజిక, సాంస్కృతిక చరిత్ర గురించి అధ్యయనాలు సాగాయి. తొలి చారిత్రక దశలో ఆంధ్రదేశంలో పాలన సాగించిన అనేక రాజవంశాల గురించిన అంశాలు వున్నాయి. వీటిలో శాతవాహనులు, ఇక్ష్వాకులు, బృహత్ఫలాయనులు, శాలంకాయనులు, ఆనందులు, విష్ణు కుండినులు, తొలి పల్లవులు, మాఠరులు, పితృభక్తులు, వాసిష్ఠులు, తూర్పుగాంగులు వున్నారు. మతం గురించిన సుదీర్ఘ వ్యాసం వుంది. చారిత్రక స్థలాల తవ్వకాలలో బయటపడ్డ నూతన సాక్ష్యాల మీద రూపు తీసుకుంది. బౌద్ధమత వ్యాప్తి, నాగార్జున, బుద్ధఘోష్ లాంటి బౌద్ధ తత్వవేత్తలు చేసిన సేవ గురించి, అమరావతి, నాగార్జునకొండలలో దర్శనీయంగా వున్నట్టు కళ, భవన నిర్మాణాల విజ్ఞానాల మీద బౌద్ధమత ప్రభావం గురించి, జైనమతం వ్యాప్తి గురించి, వైదిక బ్రాహ్మణమత పౌరాణిక పరిణామాల గురించి, సంస్కృతీకరణ జరిగిన క్రమం గురించి చర్చిస్తుంది. ఇక ఈ సంపుటిలో పరామర్శించిన ఇతర అంశాలలో భాష, సాహిత్యం, లిపి వున్నాయి. నాణేల వ్యవస్థ, చెలామణీ ద్రవ్యం, కళ, వాస్తుశిల్పం, ప్రతిమాశాస్త్రం, పాలనా వ్యవస్థ ఆవిర్భావం, రాజ్యం రూపురేఖలు, చారిత్రక భూగోళం, ఈ ప్రాంత సాంస్కృతిక పటం వున్నాయి.

**చరిత్రకారులకు, చరిత్ర విద్యార్థులకు అవశ్య పఠనీయ గ్రంథమిది.**

## సంపాదకులు...

**ప్రధాన సంపాదకులు : వకుళాభరణం రామకృష్ణ,** హైదరాబాద్ విశ్వ విద్యాలయంలో చరిత్ర ఆచార్యులుగా పని చేశారు. ఆంధ్ర, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయాల్లో అధ్యయనం చేశారు. ఆధునిక భారత సాంఘిక – సాంస్కృతిక చరిత్రను ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌ను నిర్దేశికంగా చేసుకొని అధ్యయనం చేశారు. "ఆంధ్రదేశంలో సాంఘిక సంస్కరణలు (1848–1919)" అన్న గ్రంథం రాశారు . ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్ వ్యవస్థాపక సభ్యులు. దానికి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌కు కూడా కార్యదర్శిగా సేవలు అందించారు.

**కార్యనిర్వాహక సంపాదకులు : కె.ఎస్. కామేశ్వరరావు,** ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఏ., పి.హెచ్‌డి. పట్టా చరిత్ర విభాగంలో అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్ర కాంగ్రెస్‌తో ఆవిర్భావం నుంచి క్రియాశీల సంబంధాలు కలిగి వున్నారు. దాని ప్రధాన కార్యదర్శిగానూ పని చేశారు. కాకినాడ ఐడియల్ కళాశాలలో చరిత్ర శాఖ రీడర్‌గా పదవీ విరమణ చేశారు.

**సమన్వయ కార్యనిర్వాహక సంపాదకులు : ఎ. సత్యనారాయణ,** ఉస్మానియా యూనివర్సిటీ చరిత్ర శాఖ ఆచార్యులు. ఆధునిక భారతదేశ చరిత్ర గురించి ప్రత్యేకంగా అధ్యయనం చేశారు. సామాజిక ఉద్యమాల గురించి ప్రత్యేక పరిశోధన, సారూప్య రాజకీయాలు, విదేశీ వలసలు వీరి విశిష్ట అధ్యయన అంశాలు. ఇటీవల వీరు ప్రచురించిన పుస్తకాలలో "దళిత్స్ & అప్పర్ క్యాస్ట్ : ఎస్సేస్ ఇన్ సోషియల్ హిస్టరీ & ఎకానమీ; సొసైటీ & పాలిటీ; స్టడీస్ ఇన్ అగ్రేరియన్ హిస్టరీ" అనే గ్రంథాలు వున్నాయి. ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ మహాసభలలో ఆధునిక భారతీయ విభాగానికి అధ్యక్షత వహించారు.

**సంపాదకులు : ఐ.కె. శర్మ,** పూణె విశ్వవిద్యాలయం నుంచి పురావస్తు శాస్త్రంలో పి.హెచ్‌డి. పట్టా పుచ్చుకున్నారు. నాగార్జునకొండ, కాళిబంగన్, పైయాన్‌పల్లి, పౌని, సర్కోటాడ తవ్వకాలలో పాల్గొన్నారు. గుడిమల్లాం, అమరావతి, గుంటుపల్లి తవ్వకాలకు నిర్దేశకత్వం వహించారు. ఈయన ప్రసిద్ధ ప్రచురిత గ్రంథాలలో 'ద కాయినేజ్ ఆఫ్ ద శాతవాహన ఎంపైర్;' 'ద డెవలప్‌మెంట్ ఆఫ్ ఎర్లీ శైవ ఆర్ట్ & ఆర్కిటెక్చర్'; 'సైన్స్ ఆఫ్ ఆర్కియాలజీ ఇన్ ఇండియా' వున్నాయి. డా।। శర్మ ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు డైరెక్టర్‌గా, హైదరాబాద్ సాలార్‌జంగ్ మ్యూజియం డైరెక్టర్‌గా పని చేశారు.